ఏఎస్పీగా హేమంత్ బాధ్యతల స్వీకరణ

చింతూరు: చింతూరు ఏఎస్పీగా హేమంత్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన పంకజ్ కుమార్ మీనా అదనపు జిల్లా ఎస్పీ (ఆపరేషన్స్)గా బదిలీ అయ్యారు. గ్రేహౌండ్స్‌లో అసిస్టెంట్ కమాండర్‌గా ఉన్న హేమంత్ ఇక్కడకు వచ్చారు. సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆయనకు స్వాగతం పలికారు.

'బిలాస్‌పూర్' రైలు సమయాల మార్పు

విశాఖపట్నం: ఈనెల 8 నుంచి బిలాస్‌పూర్-తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్టుల సమయాలను మార్పుచేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. తెల్లవారుజాము 4 గంటలకు బయలుదేరి, రాత్రి 8.05 గంటలకు తిరుపతి చేరుతుంది.

ఆదమరిస్తే అంతే

పాడేరు మండలం మినుములూరు కాఫీ బోర్డు ఎదురుగా రోడ్డు గట్టు కుంగి ప్రమాదకరంగా మారింది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పక్కన కాలువ నీటి ప్రవాహం పెరిగి గట్టు సుమారు ఐదు మీటర్ల మేర దూరం కుంగిపోయింది. పాడేరు- విశాఖ ప్రధాన రహదారి కావడంతో వాహన చోదకులు ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే ముప్పు ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– పాడేరు, న్యూస్‌టుడే

నిర్మాణాలకు నిధుల కళ

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల్లో పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఎనిమిది పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 12 లక్షల చొప్పున మొత్తం రూ. 48 లక్షలు, ఒక్కో పంచాయతీ కార్యాలయానికి రూ. 32 లక్షల చొప్పున రూ. 2.56 కోట్లు కేటాయించారు.

★ రాజవొమ్మంగి మండలం బడదానంపల్లి, మల్లిమెట్ట, బోయపాడు గ్రామాలతోపాటు దేవీపట్నం మండలం పూడిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు సమకూరనున్నాయి. పూడిపల్లి గ్రామం పోలవరం ముంపులో ఉండటంతో మరో చోట భవనం నిర్మించనున్నారు. దీంతో గర్భిణులు, పిల్లలకు అవస్థలు తప్పనున్నాయి.

★ మారేడుమిల్లి మండలం పుల్లంగి, కుండాడ, రంపచోడవరం మండలం మర్రివాడ, గంగవరం మండలం ఎండపల్లి, దొరమామిడి, అడ్డతీగల మండలం డాకోడు, పాకలు, రాజవొమ్మంగి మండలం కిర్రాబులో పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శిరీషాదేవి ఇటీవల శంకుస్థాపన చేయించారు. పంచాయతీరాజ్ డీఈఈ వెంకటరమణ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

మర్రివాడలో పంచాయతీ భవన నిర్మాణానికి కొలతలు ఇస్తున్న అధికారులు

ప్రెజెంట్ సార్.. పట్టించుకోండి

కొత్త గురువులకు హాజరు నమోదే పరీక్ష

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ కొలువులో చేరిన ఉపాధ్యాయులకు విధి నిర్వహణ ఓ సవాల్‌గా మారింది. కొత్తగా ఉద్యోగం వచ్చిందనే ఆనందంతో విధుల్లో చేరిన వారికి ఆదిలోనే పలు సమస్యలు ఎదురవుతున్నాయి. కొండకోనల్లో.. మారుమూల ప్రాంతాల్లో పోస్టింగ్‌లు పొందడంతో రోజూ గుట్టలు ఎక్కిదిగుతూ అష్టకష్టాలు పడుతూ బడులకు చేరుకుంటున్నారు. ఇదిలా ఉంటే అంతర్జాల సమస్యలతో ముఖ ఆధారిత హాజరు సకాలంలో నమోదు కాకపోవడంతో వారికి మరో సమస్య వచ్చి పడింది. తాజాగా పాఠశాల కమిషనరేట్ విడుదల చేసిన ముఖ హాజరు నివేదికలో నూటికి తొంభై శాతం ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరు కావడం లేదనే వెల్లడైంది. ముఖ ఆధారిత హాజరు నివేదిక ఆధారంగా పాఠశాల విద్యాశాఖ ఎటువంటి కీలక నిర్ణయం తీసుకుంటుందో అనే భయాందోళన వారిలో నెలకొంది.

తొలిరోజు నుంచే

మెగా డీఎస్సీ ద్వారా ఎంపీపీ, ప్రభుత్వ బడుల్లో అతి తక్కువ ఖాళీలు భర్తీ అయ్యాయి. చాలామందికి ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న జీపీఎస్‌లోనే (ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల) పోస్టింగ్‌లు దక్కాయి. ఒక్కో పాఠశాల మండల కేంద్రం నుంచి 30 నుంచి 40 కిలోమీటర్లు దూరంలో ఉండటం గమనార్హం. ఇవన్నీ రోడ్డు, రవాణా సదుపాయాలు లేని ప్రాంతాల్లో ఉండడంతో వారంతా రోజూ బడులకు చేరేందుకు ముప్పుతిప్పలు పడుతున్నారు.

★ ఎన్నో ప్రతికూల పరిస్థితులు ఉన్న జిల్లాలో సాంకేతిక, అంతర్జాల సమస్య అధికంగా ఉంది. అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా విధుల్లో చేరిన మొదటి రోజు నుంచే ముఖ ఆధారిత హాజరు పాఠశాల విద్యాశాఖ అమలులోకి తీసుకొచ్చింది. సెల్‌టవర్లు, అంతర్జాల సేవలు అందుబాటులో లేనిచోట్ల ముఖ ఆధారిత హాజరు నమోదు కావడం దుర్లభంగా మారింది. మండల కేంద్రాల్లోని గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లోని వారికి మాత్రమే హాజరు సకాలంలో హాజరు నమోదవుతోంది. మిగిలిన వారు బడులకు గైర్హాజరవుతున్నట్లు నమోదవుతుండటం గమనార్హం.

మారుమూల గ్రామంలోని జీపీఎస్ పాఠశాల

జిల్లాలో మెగా డీఎస్సీ ఉపాధ్యాయులు	: 1058
❖ పాడేరు డివిజన్‌లో పనిచేస్తున్నవారు	: 489 మంది
❖ రంపచోడవరం డివిజన్ పరిధిలో	500కు పైగా
❖ శతశాతం హాజరు నమోదు చేసినవారు	: సుమారు 56 మంది
❖ పదిరోజులకు పైగా గైర్హాజరైన వారు	: 200
❖ పదిరోజుల లోపు హాజరు నమోదుకానివారు	: 800 వరకు

28 రోజుల్లో పరిశీలిస్తే..

కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరి 28 రోజులు గడిచింది. విద్యాశాఖ వీరి ముఖ ఆధారిత హాజరును పరిశీలించింది. ఇందులో పది శాతం ఉపాధ్యాయులు కూడా అన్ని పనిదినాలు హాజరు నమోదు చేసినట్లు లేకపోవడం గమనార్హం. అడ్డతీగల, అనంతగిరి మండలాల్లో శతశాతం హాజరు నమోదైన వారు మండలానికి ఒకరు మాత్రమే ఉన్నారు. అరకులోయ మండల పరిధిలో ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. గూడెంకొత్తవీధి, చింతపల్లి, కొయ్యూరు, పెదబయలు, ముంచంగిపుట్టు, చింతూరు, మారేడుమిల్లి, జి.మాడుగుల మండలాల పరిధిలో ఉపాధ్యాయులు అధిక శాతం మందికి పదిరోజుల లోపే ముఖ హాజరు నమోదైంది.

శాసనసభకు ముగ్గురు విద్యార్థినులు

దేదీప్య, నవ్యశ్రీ, సాయిరమ్య

పాడేరు, న్యూస్‌టుడే: శాసనసభలో అధ్యక్షా.. అంటూ మాట్లాడే అవకాశం జిల్లాలో ముగ్గురు విద్యార్థినులకు దక్కింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బాలబాలికలకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఒక్కొక్కరిని చొప్పున ఎంపిక చేశారు. అరకులోయ నియోజకవర్గం కంఠభంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థిని సాంబాని దేదీప్య, పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ముగ్గ నవ్యశ్రీ, రంపచోడవరం నియోజకవర్గం నుంచి అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని జగత సాయిరమ్య ఎంపికయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు తెలిపారు. ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించిందన్నారు. ఇందులో పాల్గొనేందుకు రాజ్యాంగంపై పోటీ పరీక్షలను నిర్వహించి ఒక్కొక్కరిని ఎంపిక చేశామని పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వప్రసాద్, జిల్లా నోడల్ అధికారి దిలీప్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు 'వందేమాతరం' గీతాలాపన

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 10 గంటలకు బడుల్లో పిల్లలు వందేమాతరం గీతాలాపన చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఈ క్రతువు జరుగుతుంది. కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.

మందకొడిగా ఈ-కేవైసీ

పాడేరు, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకంలో వేతనదారులకు సక్రమంగా పనులు కల్పించాలన్నా.. బిల్లులు చెల్లించాలన్నా ఈ- కేవైసీ తప్పనిసరి చేశారు. జిల్లావ్యాప్తంగా కొన్నిరోజులుగా ఈ ప్రక్రియ సాగుతుండగా.. చాలా మంది ఆసక్తి చూపడం లేదు. పాడేరు డివిజన్ పరిధిలోని మారుమూల గ్రామాల్లో సెల్ సిగ్నల్ సదుపాయం లేక చాలామంది వేతనదారులు ఈ-కేవైసీ పూర్తి చేయలేదు.

జిల్లాలో వివరాలు ఇలా..	
మండలాలు	: 22
వేతనదారులు	: 4,31,643 మంది
ఈ-కేవైసీ చేసింది	: 3,82,541
చేయాల్సింది	: 49,102

ఈ-కేవైసీ నమోదుచేస్తున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు

అక్రమాల నియంత్రణ

గతంలో కొందరు పనులకు రాకుండానే మస్తర్లు వేయించుకొని వేతనాలు పొందేవారు. సిబ్బందికి ఎంతో కొంత ముట్టజెప్పేవారు. దీంతోపాటు పనులు లేని సమయంలో ఎక్కువమంది ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోయేవారు. అక్రమాలను అరికట్టి.. అందరికీ పనులు కల్పించేందుకు ప్రభుత్వం ఈ-కేవైసీ విధానాన్ని తీసుకొచ్చింది. కానీ చాలామంది దూరంగా ఉన్నారు. ఉపాధి పనులకు రావాలన్నా, ఖాతాల్లో వేతనాలు జమ కావాలన్నా ఈ-కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో అందరికీ దీన్ని చేయించేలా సిబ్బంది కృషి చేస్తున్నారు. నూతన విధానం త్వర్లో అమలుకానుంది.

★ ఈ-కేవైసీ చేయించుకోవాలని కార్డుదారులకు క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పించినా పట్టించుకోవడంలేదు. గిరిజన గ్రామాల్లో నెట్‌వర్క్ సదుపాయం లేక కొంతమంది వేతనదారులు ఈ-కేవైసీకి దూరమవుతున్నారని డ్వామా ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ తెలిపారు.

దీపంజ్యోతి పరబ్రహ్మ!



కార్తిక మాసం సందర్భంగా గురువారం చింతపల్లి మండలం చినబరడ గ్రామంలోని రామాలయంలో భక్తులు 1008 ప్రమిదలతో దీపాలంకరణ చేశారు. ఆలయం అంతా దీపాలతో నింపారు. త్రిశూలంతో పాటు వివిధ ఆకృతులలో ఏర్పాటు చేసిన దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అర్చకులు వెంకటరమణ, అధ్యక్షులు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

– చింతపల్లి, న్యూస్‌టుడే

బిల్లుల్లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు

ఎటపాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ అనుమతులకు సంబంధించిన పత్రాలు, బిల్లులు లేకుండా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ ఆనంద్ స్పష్టం చేశారు. గుండాల సమీపంలోని ఇసుక స్టాక్ పాయింట్లను గురువారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఇక్కడి రెండు స్టాక్ పాయింట్ల నిర్వహణను విహారీ ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. బిల్లులు ఉన్న వాహనాలకే ఇసుక లోడింగ్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. తెలంగాణకు ఇసుక తరలకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, సచివాలయ అధికారులకు సూచించారు. తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంపీడీఓ నాగమణి, మైనింగ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది వెంట ఉన్నారు.

గుండాలలో రికార్డులు పరిశీలిస్తున్న మైనింగ్ ఏడీ ఆనంద్

ఏర్పాటు చేస్తున్న టెంట్లు, ఆవరణలో రహదారుల నిర్మాణం

జర్మన్ హ్యాంగర్లతో టెంట్లు.. అద్దంలా రహదార్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 14, 15వ తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా జర్మన్ హ్యాంగర్‌లతో టెంట్లు వేస్తున్నారు. వర్షం కురిసినా ప్రాంగణంలోకి నీళ్లు రాకుండా కింద భాగంలో అడుగు ఎత్తులో చెక్కతో బేస్ ఏర్పాటు చేస్తున్నారు. భారీ ఎత్తున ఏసీలు అమరుస్తున్నారు. కళాశాల మైదానంలోని పాతరోడ్డును బాగు చేశారు. అదే విధంగా రోడ్డు నుంచి ప్రాంగణంలోకి వాహనాలు వెళ్లడానికి నూతనంగా రహదార్లు నిర్మిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సదస్సుకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థంగా జనగణన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది చేపట్టనున్న జనగణనలో రాష్ట్రస్థాయిలో జీకేవీధి మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. జీకేవీధిలోని ఏకలవ్య పాఠశాలలో సెన్సస్ ఆఫ్ ఇండియా చేపడుతున్న 2027 జనగణన ప్రీటెస్ట్ మూడో రోజు శిక్షణను ప్రిన్సిపల్ అధికారి జె.ఎన్.నివాస్‌తో కలసి గురువారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణనను ప్రీటెస్ట్‌గా నిర్వహించేందుకు రాష్ట్రంలో నాలుగు మండలాలు మాత్రమే ఎంపిక చేశారన్నారు. అందులో గూడెంకొత్తవీధి మండలం ఉందన్నారు. మారుమూల మండలమైనా సాంకేతికను సమర్థవంతంగా వినియోగించి శిక్షణ అందించడంపై అభినందించారు. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా గృహాల జాబితా, జనగణన సర్వే చేస్తే సత్ఫలితాలిస్తుందన్నారు. సరిహద్దుల్లో ఉన్న గ్రామాలను గుర్తించి అవసరమైన చోట విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవంబర్ 10 నుంచి 30 వరకు తహసీల్దార్ పర్యవేక్షణలో బ్లాక్ లెవెల్ ఎన్యూమరేషన్ (సమాచార సేకరణ) కార్యక్రమం జరుగుతుందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ శ్రీపూజ, పాడేరు ఆర్డీఓ లోకేశ్వరరావు, ఈవో చంద్రకళ, మ్యాప్ సెక్షన్ అధికారి రమాదేవి, డీపీఏసీహెచ్ వెంకటరమణ, తహసీల్దార్ అన్నాజీరావు, ఎంపీడీవో రమణబాబు, ఎస్సై సురేష్, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో సెన్సస్ ప్రిన్సిపల్ అధికారి నివాస్, జేసీ శ్రీపూజ

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.

(c) eenadu

మంచుదుప్పటి

మన్యంలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. రెండురోజులుగా దట్టమైన మంచు కురుస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల వరకు భానుడు కనిపించడం లేదు. వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

పెదబయలులో దట్టంగా కురుస్తున్న మంచు – న్యూస్‌టుడే, పెదబయలు

నూతన పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం

వై.రామవరం, న్యూస్‌టుడే: మండలాన్ని రెండుగా విభజించడంతో ఎగువ ప్రాంతంలోని ఆరు పంచాయతీలు గుర్తేడు మండలంలో కలవనున్నాయి. ఇందులో భాగంగా చింతలపూడి పంచాయతీలోని 12 గ్రామాలను గుర్తేడులో విలీనం చేసేందుకు గురువారం పెరికపలసలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో బాపన్న దొర మాట్లాడుతూ.. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు నిర్వహించే గ్రామసభ ఆధారంగానే మండలం, పంచాయతీల విభజన జరుగుతుందన్నారు. చింతలపూడి పంచాయతీలోని 8 గ్రామాల ప్రజలు గుర్తేడు మండలంలో ఉండేందుకు, మరో 7 గ్రామాలకు చెందిన వారు వై.రామవరం మండలంలో ఉండేందుకు అంగీకరించడంతో గ్రామసభలో తీర్మానం చేశారు. ఎంపీపీ ఆనందరావు, వైస్ ఎంపీపీ జోగిరెడ్డి, సర్పంచి సన్యాసమ్మ, ఉప సర్పంచి రాజుగోపాలరెడ్డి, గుర్తేడు సర్పంచి దుప్పుంతమ, హౌసింగ్ ఏఈ నాగార్జున, ఉపాధి హామీ ఏపీవో స్వామి, ఏపీఎం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర

చేరువలో రెవెన్యూ సేవలు

ఎన్నికల నిర్వహణా ఇక్కడి నుంచే

నక్కపల్లి కేంద్రంగా కొత్త డివిజన్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, నక్కపల్లి

అనకాపల్లి జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పారిశ్రామికాభివృద్ధి దిశగా పాయకరావుపేట నియోజకవర్గం పరుగులు పెడుతోంది. ఇప్పుడు ఇదే నియోజకవర్గంలోని నక్కపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలంటూ హోం మంత్రి అనిత ప్రతిపాదించారు. దీనికి మంత్రి వర్గ ఉపసంఘం కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో నక్కపల్లి కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు నోచుకోనుంది. దీంతో జిల్లాలోని మరోమారు అందరి చూపు నక్కపల్లి వైపు మళ్లింది.

జిల్లాల పునర్విభజన ప్రక్రియలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. రెండోసారి ఇటీవల సమావేశమైన ఉపసంఘం.. పలు కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల గురించి చర్చించింది. అనకాపల్లి జిల్లాకి వచ్చేసరికి నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తెరపైకి వచ్చింది.

నక్కపల్లి గ్రామం

★ జిల్లాలోని పాయకరావుపేట, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోని 12 మండలాలతో నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం పని చేస్తోంది. పాయకరావుపేట నర్సీపట్నం వెళ్లాలంటే సగటున 45 కిలోమీటర్లు ప్రయాణించాలి. మిగిలిన మండలాల నుంచి 20 నుంచి 35 కిలోమీటర్లు ఉంటుంది. ఈ మండలాల్లో ఏ గ్రామం నుంచైనా నక్కపల్లికి రావడానికి గరిష్ఠంగా 30 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌కు ఆమోదం లభిస్తే రెవెన్యూపరమైన పరిపాలనా సేవలు ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు నర్సీపట్నం డివిజన్ కార్యాలయంపై పని ఒత్తిడి తగ్గనుంది.

★ రెండు దశాబ్దాల కిందట చూస్తే సాధారణ గ్రామంగా ఉన్న నక్కపల్లి.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశ్రామికంగా దూసుకెళ్తుంది. ఇక్కడ ప్రస్తుతం దాదాపు 4 వేల ఎకరాల్లో ఆర్సెలార్ మిత్తల్-నిప్పన్, బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి తోడు ఈ గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో ప్రాధాన్యపరంగా పోలీసు స్టేషన్ స్థాయిని రెండేళ్ల కిందటే సర్కిల్ కార్యాలయంగా మార్పు చేశారు. దీని నూతన కార్యాలయ భవనానికి కూడా ఇప్పటికే భూమి పూజ కూడా చేశారు. నియోజకవర్గ కేంద్రంగా పాయకరావుపేటగా ఉన్నప్పటికీ, ప్రతిసారి సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నక్కపల్లి నుంచే జరుగుతోంది.

★ తాజా ప్రతిపాదనలో పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గంలోని 8 మండలాలతో కలిపి నక్కపల్లి కేంద్రంగా మార్చాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఎలమంచిలి నియోజకవర్గం అనకాపల్లి డివిజన్‌లో ఉంది. దీనికి ఏదైనా అభ్యంతరం వస్తే కనీసం ఎలమంచిలి మండలంతోనైనా కలిపి 5 మండలాల ద్వారా ఏర్పాటు చేసేలా చూస్తున్నారు.

దీనివల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామికీకరణకు అవసరమైన పనుల పర్యవేక్షణ, రెవెన్యూ కార్యక్రమాలు వేగవంతమవుతాయి.

ప్రకృతి వ్యవసాయం బలోపేతం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. పాడేరు మండలం డోకులూరు గ్రామాన్ని గురువారం సందర్శించారు. రైతులతో మాట్లాడారు. ముందుగా రైతు కృష్ణారావు స్థాపించిన బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విదేశీ విత్తనాల ప్రదర్శనను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక విత్తనాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. సంప్రదాయ విత్తనాల వినియోగం పెంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లతో సమావేశమయ్యారు. శిక్షణ విధానాలు, ప్రయోగ నమూనాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు సాధికారత డైరెక్టర్ టి.బాబూరావునాయుడు, డీపీఎం లాలం భాస్కర్‌రావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విదేశీ విత్తనాల ప్రదర్శనను పరిశీలిస్తున్న కలెక్టర్

ఉపాధ్యాయుడు లేక విద్యకు దూరం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: కిల్లంకోట పంచాయతీ కె.బందవీధి జీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు బోయితిలి ఆశ్రమ పాఠశాల పీఈటీతో ఇక్కడ విద్యా బోధన చేయించారన్నారు. ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుడిని నియమించాలంటూ కోరుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఆర్టీసీ బస్సులో పొగలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పాడేరు నుంచి మంప వెళుతున్న ఆర్టీసీ బస్సులో పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. గురువారం సాయంత్రం 3:30 గంటలకు పాడేరు నుంచి బస్సు బయలుదేరింది. జి.మాడుగుల మండలంలోని కొక్కిరాపల్లి ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే బస్సు వెనుకనుంచి పొగలు వచ్చాయి. డ్రైవర్ బస్సును పక్కన నిలిపివేశారు. ప్రయాణికులు భయంతో కిందకి దిగి పరుగులు తీశారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. టైర్లు తిరగకపోవడం పట్టేయడంతో పొగలు వచ్చినట్లు డ్రైవర్ తెలిపారు. ఆర్టీసీ అధికారులు మరో బస్సును పంపించి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: శివాలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ వెంకటలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యులు సత్య చంద్రరాణి, గంగా దుర్గ, సొసైటీ ఛైర్మన్ కేశవ్, ఎంపీడీవో యాద గిరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

అరకులోయ, న్యూస్‌టుడే: మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుమారుడు సురేష్‌కుమారకు కారుణ్య నియామకం కింద కూటమి ప్రభుత్వం గ్రూప్-2 ఉద్యోగం మంజూరు చేయడంపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహాం కృతజ్ఞతలు తెలిపారు. సాలూరులో గురువారం మంత్రిని కలిశారు. కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. తెదేపా బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.



మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న అబ్రహం, తెదేపా నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఎంఈవో మృతి

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ శివారులో కాకవాడ గండి మలుపు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వై.రామవరం ఎంఈవో తాతబ్బాయి దొర మృతి చెందారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడులో గురువారం గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామసభ ముగిసిన తర్వాత సీఆర్‌పీ ఆనంద్‌తో కలిసి కారులో తిరిగి వస్తుండగా కాకవాడ గండి సమీపంలో చెట్టును ఢీకొన్నారు. తీవ్రగాయాలపాలైన ఎంఈవో తాతబ్బాయిదొరను పీహెచ్‌సీ అంబులెన్సులో ఈఎంటీ సత్తిబాబు హుటాహుటిన రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

ఘటనాస్థలంలో ఎంఈవో తాతబ్బాయిదొర

ప్రతిఒక్కరికీ వంద పనిదినాలు

ముంచంగిపుట్టు: జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ వంద పనిదినాలు కల్పిస్తున్నామని ఎంపీడీఓ ధర్మారావు అన్నారు. పెదగుడ గ్రామంలో ఉపాధిహామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. తెదేపా మండల కోశాధికారి జగదీష్, ఉపాధి పథకం ఏపీఓ, సీసీ పాల్గొన్నారు.

భారీగా గంజాయి స్వాధీనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ముందుస్తు సమాచారం మేరకు ఎస్సై వెంకటరమణతో కలిసి చింతపల్లి మండలం అంతర్ల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఆటోలో మైదాన ప్రాంతానికి తరలిస్తున్న 120 కేజీల గంజాయి పట్టుబడిందని చింతపల్లి సీఐ వినోద్‌బాబు గురువారం తెలిపారు. ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని సీలేరు, ధారకొండ మీదుగా మైదాన ప్రాంతానికి తరలిస్తుండగా అంతర్ల వద్ద పట్టుబడ్డారని తెలిపారు. తమిళనాడుకు చెందిన మహేశ్, గొలుగొండ మండలానికి చెందిన దంపతులు, బలపం పంచాయతీకి చెందిన ఒకరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు. ఒకరు పరారయ్యాడని పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారు రూ. 10 లక్షలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కరింకోట, న్యూస్‌టుడే: కారులో తరలిస్తున్న 48 కేజీల గంజాయిని కరింకోట మండలం అచ్చెర్ల కూడలి వద్ద పోలీసులు గురువారం పట్టుకున్నారు. సీఐకి అందించిన సమాచారం మేరకు ఎస్సై కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సిబ్బంది అచ్చెర్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కారులో ఉన్న రావికమతం మండలం దుశ్శర్తి గ్రామానికి చెందిన అప్పలస్వామి సుధాకర్‌ని అరెస్ట్ చేశారు. రూ.లక్షల విలువచేసే 20 పొట్లాల గంజాయిని (48 కేజీలు) స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు గూడెంకొత్తవీధి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సలాం రాజు పవార్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని విచారించగా తమిళనాడుకు చెందిన వారికి గంజాయిని అప్పగించడానికి తీసుకువెళ్తున్నట్లు తెలిపాడు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కారును సీజ్‌చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులతో చింతపల్లి పోలీసులు

బకాయిలు చెల్లించాలని నిరసన

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ కింద పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు బకాయి బిల్లులను విడుదల చేయాలని లబ్ధిదారులు, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బాబుసాల పంచాయతీలోని బల్లుగుడ, మొండిగుమ్మ గ్రామాల్లోని లబ్ధిదారులు, గిరిజన సంఘం నాయకులతో కలసి గురువారం నిరసన చేపట్టారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా బిల్లులు జమ చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ప్రకటించిన రూ. లక్షను కూడా విడుదల చేయాలని కోరారు. బిల్లులు విడుదల చేయకుంటే ఈనెల 10న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని గిరిజన సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి శ్రీను, నర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచి త్రినాథ్, గ్రామస్థులు చిరంజీవి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

పాడేరు, న్యూస్‌టుడే: జన జాతీయ గౌరవ దివస్, భగవాన్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా ప్రాజెక్టు స్థాయి క్రీడా పోటీలు స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగాయి. సహాయ కలెక్టర్ సాహిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని వీటిని ప్రారంభించారు. నాలుగు జోన్ల నుంచి 200 మంది బాల, బాలికలు పాల్గొన్నారు. వాలీబాల్, విలువిద్య, కబడ్డీ, జావెలిన్‌త్రో క్రీడా పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం ఉంటుందని చెప్పారు. ఈనెల 10వ తేదీ నుంచి 12 వరకు విశాఖపట్నం గీతం కళాశాల మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాడేరు ఐటీడీఏ నుంచి 50 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభచూపిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు నాగ శిరీష, వెంకటరమణ, అఖిలకుమారి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పీడీ పి.సింహాచలం పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్, చిత్రంలో వ్యాయామ ఉపాధ్యాయులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు రింతాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని కె. శ్యామలదేవి ఎంపికైంది. అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపింది. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు, దేముడు, పీడీ జ్ఞానేశ్వరరావు అభినందించారు.

చదువుతోపాటు ఆటల్లోనూ రాణించండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం క్లస్టర్ స్థాయి క్రీడా ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. మండల, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ సత్తా చాటి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు తులసీదాసు, ప్రధానోపాధ్యాయుడు బాలరాజు పాల్గొన్నారు.

ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఎంపికలు ప్రారంభిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజను హక్కుల సాధనకు బిర్సాముండా అవిరళ కృషి చేశారని, ఆయన్ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరముందని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద గురువారం బిర్సాముండా 150వ జయంత్యుత్సవాలు నిర్వహించారు. డీఎస్పీ సాయిప్రశాంత్ మాట్లాడుతూ శాంతియుత పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవచ్చన్నారు. ఎంపీపీ లలితకుమారి, జడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, తహసీల్దారు బాలాజీ, ఎంపీడీవో రవికిశోర్, తదితరులు పాల్గొన్నారు.

తుప్పల్లో మినీ వ్యాను బోల్తా

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - రంపచోడవరం రహదారిలో మినీ వ్యాను వేగం అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి తుప్పల్లో బోల్తా పడింది. ఈ ఘటన దేవరపల్లి సమీపంలోని రోడ్డు మలుపులో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వ్యానులో ఉన్న వారంతా క్షేమంగా బయటపడ్డారు. స్తంభం విరగడంతో మారేడుమిల్లి మండలానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

ప్రైవేటు దుకాణాలు తొలగించాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ గిరిజన మ్యూజియం పరిధిలోని పార్కింగ్ స్థలాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న ప్రైవేటు వ్యాపార కేంద్రాలను తొలగించాలని వాణిజ్య సముదాయాల్లోని అద్దె దుకాణాల నిర్వాహకులు కోరారు. దుకాణదారులతో గురువారం ఏపీఓ వెంకటేశ్వరరావు సమావేశం నిర్వహించారు. రూ. లక్ష అడ్వాన్స్, కనీసం రూ. 8 వేలు అద్దె చెల్లించి వ్యాపారాలు చేస్తున్నామన్నారు. కేవలం పర్యాటక సీజన్‌లోనే జరిగే వ్యాపారంతో అద్దెలు చెల్లించలేని పరిస్థితులున్నాయని తెలిపారు. ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నామని.. పార్కింగ్ ప్రాంతంలో పలువురు అనధికారికంగా తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయాలు చేస్తుండటంతో తమకు వ్యాపారాలు సాగడం లేదన్నారు. సకాలంలో అద్దెలు చెల్లించి సహకరించాలని వ్యాపారులను ఏపీవో కోరారు. అద్దెలు చెల్లించని వారికి నోటీసులు అందించాలని మ్యూజియం సిబ్బందికి స్పష్టం చేశారు.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమా పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

BPOవాయిస్, నాన్‌వాయిస్ నెట్ వర్కింగ్, టెలికాలింగ్ కౌన్సిలర్, చాట్‌ప్రాసస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీస్, 10th, డిగ్రీ, MBA, బిటెక్, డిప్లొమా 8341177761

పర్యాటక ప్రాంతాల్లో పాలిథిన్ నిషేధం

చింతపల్లి, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతాల్లో పాలిథిన్‌ను పూర్తిగా నిషేధించాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. చింతపల్లి మండలంలో గురువారం ఆయన పర్యటించారు. లంబసింగిలో స్థానికులతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు అంతా సహకరించాలన్నారు. అనంతరం చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో సమీక్షించారు. పర్యాటక సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో లంబసింగి, తాజంగి, చెరువులవెనం, బోడకొండమ్మ ఆలయం, ఎర్రవరం జలపాతాల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ సీతామహలక్ష్మి, తాగునీటి సరఫరా విభాగం జేఈ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్

ఆసుపత్రికి విద్యార్థినుల తరలింపు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: జీనబాడు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అనారోగ్యానికి గురవగా.. బుధవారం రాత్రి వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బుధవారం రాత్రి భోజనం చేసిన అనంతరం ఒక విద్యార్థినికి కడుపునొప్పి వచ్చింది. ఈ అమ్మాయితోపాటు జ్వరంతో బాధపడుతున్న మరో ముగ్గురిని దేవరాపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లారు. వీరిలో ఇద్దరికి మలేరియా ఉందని పరీక్షల్లో తేలడంతో వెంటనే కె.కోటపాడు ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ మళ్లీ పరీక్షలు చేయగా.. ఒక్కరికి మాత్రమే మలేరియా ఉందని తేలింది. ★ జిల్లా మలేరియా అధికారిణి తులసి ఆసుపత్రిలో బాలికలను పరామర్శించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేశారు. నలుగురు విద్యార్థినులకు జ్వరం, జలుబు ఉందని పరీక్షలు చేయగా.. సాధారణ జ్వరాలని తేలింది. తరచూ పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యాధికారి వెంకటేష్‌ను ఆదేశించారు. హాస్టల్ వెనక ఉన్న చెత్త తొలగించాలని వార్డెన్ శివకుమారికి సూచించారు. సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, మలేరియా కార్యాలయ అధికారి శ్రీను, సబ్ యూనిట్ అధికారి బాబూరావు, ఎంపీహెచ్‌వో గంగరాజు పాల్గొన్నారు.

జీనబాడు పాఠశాలను తనిఖీ చేస్తున్న తులసి

జనసేనలో చేరికలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి పార్టీలో చేరామని కొత్తపాలెం పంచాయతీ కప్పులు గ్రామ వైకాపా నేత, వార్డు సభ్యుడు రాజారావు, రామారావు, గ్రామస్థులు గురువారం తెలిపారు. జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరి గంగులయ్య సమక్షంలో జనసేన పార్టీలో వీరు చేరారు. పార్టీ బలోపేతానికి కలసి కృషి చేద్దామని గంగులయ్య పిలుపునిచ్చారు. పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్, కిముడు కృష్ణమూర్తి, వీరేంద్ర, గాజుల శ్రీను, వీరవెంకట్, బాలరాజు, వెంకటరమణ, సాయి తదితరులు పాల్గొన్నారు

జనసేనలో చేరిన వైకాపా నేతలు, గ్రామస్థులు

లోతేరులో వైద్య శిబిరం రేపు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ మండలంలోని లోతేరు గ్రామంలో ఈనెల 8వ తేదీన మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై గోపాలరావు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. సామాజిక పోలీసింగ్‌లో భాగంగా సంజీవిని ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌తో పాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ సూచించారు. పెదబయలు జిల్లా పరిషత్, గిరిజన బాలికల ఆశ్రమ, గురుకుల పాఠశాలలను గురువారం తనిఖీ చేశారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సామర్థ్యాలు మెరుగుపరచడమే ఈ శిక్షణ ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో శశికుమార్

వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పట్టికను ఆవిష్కరిస్తున్న ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఊర్మిళ తదితరులు

వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదుతో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ కిలో ఊర్మిళ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి జగన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం సమావేశమయ్యారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఖరీఫ్ కాలం ప్రారంభానికి ముందే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం శుభపరిణామమన్నారు. పంటలు అమ్ముకోవాలంటే ఈ-పంటలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, పీఏసీఎస్ ఛైర్మన్ అబ్బాయినాయుడు, సభ్యులు బేతాళుడు, ఈశ్వరమ్మ, వరలక్ష్మి, చెన్న కేశవనాయుడు, ఖాసీంవలీ తదితరులు పాల్గొన్నారు.

గూడు కూలింది.. గోడు మిగిలింది

మొంథా తుపాను ధాటికి తాటాకుల గూడు కూలి బాధితులకు గోడు మిగిలింది. పెద్దరమణయ్యపేటకు చెందిన బొరగా రామలక్ష్మి పిల్లలతో రోడ్డున పడ్డారు. వర్షాలకు మట్టి గోడలు కూలిపోవడంతో ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. చిన్న పిల్లలతో రాత్రి సమయాల్లో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామన్నారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు. ఇందుకూరుపేట నుంచి పెద్దరమణయ్యపేటకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో రాత్రి సమయాల్లో అవస్థలు పడుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

– దేవీపట్నం, న్యూస్‌టుడే

గోడలు కూలి దెబ్బతిన్న తాటాకిల్లు

రైలులో స్పృహతప్పిన ప్రయాణికుడు

మధిర పట్టణం, న్యూస్‌టుడే: కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో స్పృహ తప్పిన ప్రయాణికుడిని ఖమ్మం జిల్లాలోని మధిర రైలు నిలయం నుంచి రైల్వే పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు అల్లూరి జిల్లా పెదబయలు గ్రామానికి చెందిన కిముడు జీవన్‌కుమార్‌తో పాటు అదే గ్రామానికి చెందిన కొర్ర లోకేష్‌కుమార్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నారు. మధిరకు సమీపంలోకి రాగానే జీవన్‌కుమార్ స్పృహతప్పి పడిపోవటంతో సమాచారం అందుకున్న రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి రెస్క్యూ టీం బాధ్యుడు దోర్నాల రామకృష్ణ సహకారంతో స్థానిక సివిల్ ఆసుపత్రికి తరలించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్‌డ్	196	220
స్కిన్‌లెస్	223	230

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కోడిపుట్టు గ్రామానికి వెళ్లే మార్గంలో కంకర పోసి మూడేళ్లు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - శివశంకర్, స్థానికుడు. ✓: నిధులు కేటాయించాలని ప్రతిపాదించాం. నిధులు మంజూరైతే తారురోడ్డు నిర్మిస్తాం. - రాముడు, ఏఈ, గి.సం.శాఖ, ముంచంగిపుట్టు

రంపచోడవరం, న్యూస్‌టుడే: 2014లో ఎన్నికల ప్రచారంలో పోలవరం ముంపు మండలాల ప్రజలకు పునరావాసం కింద రూ.12.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వస్తే గతంలో ఇస్తున్న ప్యాకేజీ కంటే అధికంగా ఇస్తామని గత ఎన్నికల్లో చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. - వెంకయ్య, రైతు, నెల్లిపాక గ్రామం. ✓: నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందేలా కృషి చేస్తా. - శిరీషాదేవి, ఎమ్మెల్యే

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయ భవన నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. - ప్రణీత్, మారేడుమిల్లి. ✓: నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం. - రవికిశోర్, ఎంపీడీవో

విభిన్న ప్రతిభావంతులకు వాహనాలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులు) నియోజకవర్గానికి పది చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలు అందించేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు కవిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం ధ్రువీకరణ పత్రంలో 70 శాతం అంగ వైకల్యం ఉన్న వారు అర్హులన్నారు. ఆదాయం రూ.3లక్షలు దాటరాదని పేర్కొన్నారు.

శిథిల వారధి.. పట్టదా సారథి?

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన రహదారుల్లో వంతెనలు శిథిలావస్థకు చేరుతున్నాయి. సకాలంలో మరమ్మతులు చేయకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాకపోకలు స్తంభించే ఆస్కారం ఉంది. పాడేరు నుంచి జోలాపుట్టు మార్గంలో వంతెనలు శిథిలమయ్యాయి. గతంలో ముంచంగిపుట్టు, పెదబయలు మధ్యలో బొటామువలస సమీపంలో వంతెన కూలిపోయింది.. రాకపోకలు నిలిచిపోయాయి. నెలరోజులపాటు నిత్యావసర సరకులు కూడా అందని పరిస్థితి నెలకొంది.

అరడకోట సమీపంలో ప్రమాదకరంగా వంతెన

కూలిన రక్షణ గోడ

ముంచంగిపుట్టు నుంచి పాడేరు వెళ్లే మార్గంలో అరడకోట సమీపంలో వంతెన రక్షణగోడ కూలిపోయింది. మధ్యలో గొయ్యి పడి ప్రమాదం పొంచి ఉంది. బిడ్డిక రెండు వైపులా అప్రోచ్‌రోడ్లపై గుంతలు పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ వంతెన కూలితే పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. అత్యవసర వైద్యసేవలు, ఇతర సేవలు దూరమవుతాయి.

ఆదమరిస్తే అంతే!

బుట్టుమెట్ట సమీపంలో వారధి శిథిలమై ప్రమాదకరంగా ఉంది. రక్షణగోడ కూలిపోయింది. పునాదులు బీటలు వారాయి. ఇక్కడ వాహనచోదకులు ఏమాత్రం ఆదమరిచినా పొలాల్లోకి దూసుకుపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ వంతెన కూలితే పాడేరు, విశాఖ, ఒడిశా ప్రాంతాలకు పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు మధ్య రాకపోకలు నిలిచిపోతాయి.

బొటామువలస గ్రామ సమీపంలో వంతెన అప్రోచ్‌రోడ్డుపై పడిన గుంతలు ప్రమాదానికి ఆహ్వానిస్తున్నాయి. కొత్తూరు కూడలి వద్ద ఉన్న వారధికి ఇరువైపులా రక్షణగోడలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇక్కడ వ్యాన్ బోల్తాపడి ఒకరు మృతి చెందారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. రక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల నిర్లక్ష్యం సరికాదు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు గురుకుల పాఠశాలను ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, ప్రొటెక్టెడ్ నిర్వహించడం లేదని గుర్తించి ప్రిన్సిపల్ బుద్ధిబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదనికి విద్యను అందించాల్సిన చోట ఈ నిర్లక్ష్యం సరికాదన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని పేర్కొన్నారు. పాఠశాలలో సమస్యలను ప్రిన్సిపల్ పీవో దృష్టికి తీసుకెళ్లారు. రక్షితనీటి పథకాలను మంజూరు చేయాలని కోరారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో తిరుమణి శ్రీపూజ

గుర్రాలగొంది.. రోడ్డుతోనే ఇబ్బంది

గూడెంకొత్తవీధి మండలంలోని గుర్రాలగొంది గ్రామానికి రోడ్డు నిర్మాణం జరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రింతాడ పంచాయతీలోని ఈ గ్రామంలో 70 గిరిజన కుటుంబాలున్నాయి. తమ గ్రామానికి తారురోడ్డు మంజూరైనా.. అటవీ అనుమతులు లేక పనులు జరగలేదని స్థానిక వార్డు సభ్యుడు పాల్కు, గ్రామస్థులు శ్రీరాములు, వినీత్ చెబుతున్నారు. రోడ్డు గోతులు, బురదగా మారి రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతోందని, ఆసుపత్రికి వెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తారు రోడ్డు నిర్మించాలని కోరారు. - గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

బస్‌స్టేషన్‌లో ప్రైవేటు వాహనాలు

పెదబయలులో ఆర్టీసీ మినీ బస్‌స్టేషన్ ప్రయాణికులకు ఉపయోగపడటం లేదు. 15 ఏళ్ల క్రితం నిర్మించిన దీనిని ఆరంభం నుంచి ఆర్టీసీ పట్టించుకోలేదు. ఇందులో ఎన్నో పొదలున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఆర్టీసీ బస్సులు నిలపడం లేదు. ప్రైవేటు, ఇతర వాహనాలను ఇక్కడ నిలుపుతున్నారు. అధికారులు స్పందించకుంటే ఈ స్థలం ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉంది. - పెదబయలు, న్యూస్‌టుడే

అంచుల్లో అపాయం!

పెదబయలు నుంచి పాడేరు వెళ్లే మార్గంలో పర్యద వద్ద కల్వర్టుకు ముందు పెద్ద గొయ్యి పడి ప్రమాదకరంగా మారింది. మలుపు వద్ద ఇది ఉండడంతో ఇక్కడ వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం జరిగే ముప్పు ఉంది. ఈ గొయ్యి పైభాగంలో గ్రానైట్ పలకం పైపైనే ఉండడంతో మరింత ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి గోతిని పూడ్చించాలని, కనీసం హెచ్చరికబోర్డులైనా ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు. - పెదబయలు, న్యూస్‌టుడే

గోదాం.. దారుణం!

మండలంలో పౌరసరఫరాల శాఖకు చెందిన గోదాములు శిథిలావస్థకు చేరుకున్నాయి. భవనాలు శిథిలమై, గోడలు బీటలువారి నెర్రెలుతున్నాయి. బియ్యం, ఇతర నిత్యావసర సరకులు నిల్వ ఉంచేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంచంగిపుట్టు, పెదబయలు, అరకులోయ, హుకుంపేట, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల్లో ఇరవై ఏళ్ల క్రితం వీటిని నిర్మించారు. ఇవన్నీ ప్రస్తుతం శిథిలమయ్యాయి. ముంచంగిపుట్టులో రెండు గోదాలు కూలిపోయే దశలో ఉన్నాయి. మూడేళ్ల క్రితం భవనం గోడ కూలి బియ్యం బస్తాలు నేలపాలయ్యాయి. ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదు. ప్రమాదకరంగా ఉన్న ఈ భవనంలోనే సరకులు నిల్వ ఉంచుతున్నారు. అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు. - ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

మండలం సాధించేవరకూ పోరాటం

సీలేరు, న్యూస్‌టుడే: దారకొండ మండలం సాధించేవరకూ పోరాడతామని మండల సాధన కమిటీ నేతలు తెలిపారు. గురువారం దారకొండ కాలనీలో విరాళాలు సేకరించారు. గౌరవ అధ్యక్షుడు విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామైక్య సంఘం ఏర్పాటు

సీలేరు, న్యూస్‌టుడే: సెర్ప్ ఆదేశాల మేరకు సీలేరులో రెండో గ్రామైక్య సంఘాన్ని గురువారం ఏర్పాటు చేశారు. వెలుగు సీసీ సోములు, సర్పంచి పాంగి దుర్గో ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షురాలుగా మైలపల్లి సరిత, లోలుగుల ఉషారాణి, కోశాధికారిగా నాగమణి, వీవోఏగా పాంగి దుర్గను సభ్యులు ఎన్నుకున్నారు. వీవోఏ జి.పార్వతి, కూటమి నాయకులు రాము, గోవింద, బాలకృష్ణ, మింది, కారే శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్సు మంజూరుకు వినతి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఆర్వీనగర్ ఆసుపత్రికి అంబులెన్సు మంజూరుచేయాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు, రాజారావు కోరారు. ఆర్వీనగర్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అంబులెన్సు మరమ్మతులకు గురై రెండు నెలలుగా సేవలు అందించడం లేదన్నారు. మండలంలో సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ అనందరావు, సర్పంచి సుబ్బలక్ష్మి, పలువురు ఎంపీటీసీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

నేడు మాతృమూర్తుల సమ్మేళనం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జి.మాడుగుల రామాలయం ఆవరణలో సప్త శక్తి సంఘం, మాతృమూర్తుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజ్ఞాన భారతి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుదీష్ణ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ఇతర అంశాలపై స్త్రీలను చైతన్యపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జి.మాడుగుల మండలంలో మహిళలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

నోట్‌పుస్తకాల పంపిణీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: పెదమాకవరం పంచాయతీ రామరాజుపాలెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మోక్షధర్మ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ జె.గౌరీపార్వతి గురువారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులంతా బాగా చదువుకోవాలన్నారు. ధార్మికసంస్థల ప్రతినిధి డీవీడీ ప్రసాద్, ఉపాధ్యాయుడు భరత్ పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రొంపల్లి పంచాయతీ దబ్బలపాడులో 20 గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, వారికి మౌలిక వసతులు కల్పించాలని వార్డు సభ్యుడు అప్పలరాజు కోరారు. విద్యుత్తు, రహదారి, తాగునీరు సదుపాయాలు లేక అవస్థలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కొటపర్తి సింహాచలం పాల్గొన్నారు.

వసతిగృహం లేక ఇబ్బందులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసతిగృహం అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థినులు కోరుతున్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావును కలసిన వినతిపత్రం అందజేశారు. వసతిగృహం అందుబాటులోకి తీసుకురాకపోవడంతో.. అద్దె గదుల్లో ఉండాల్సి వస్తోందన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రామన్న, ఐసుబాబు, కళాశాల విద్యార్థి నాయకులు మంజుల, వసంత, పూర్ణమ్మ, దేవకీ, అంకిత పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ చలపతిరావుకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థినులు

గంజాయి సమాచారమివ్వండి

చింతూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో గంజాయి రవాణాకు సంబంధించి సమాచారం పోలీసులకు ఇవ్వాలని ఎస్సై రమేష్ సూచించారు. చింతూరులో అంగన్‌వాడీ కార్యకర్తలతో గురువారం సమావేశమయ్యారు. గంజాయి రవాణాకు పాల్పడే వారి వివరాలు ఇస్తే కట్టడికి చర్యలు చేపడతామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సీడీపీవో జయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్

మత్తుపదార్థాలతో అనర్థాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఐసీడీ ఆర్ నారాయణ రావు అన్నారు. చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, అమరావతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వాసవ్య మహిళా మండలి సభ్యులతో కలిసి గురువారం డ్రగ్స్ వద్దు బ్రో పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వల్ల అనర్థాలను వివరించారు. వాసవ్య మహిళా మండలి సభ్యులు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. కోఆర్డినేటర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో గోడప్రతులు ఆవిష్కరిస్తున్న పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

రాజవొమ్మంగి: మత్తు పదార్థాల వినియోగంతో ఎన్నో అనర్థాలున్నాయని ఎస్సై శివకుమార్ సూచించారు. వైటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జీవితాలను నాశనం చేసే వ్యసనాల జోలికి వెళ్తే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. సైబర్ నేరాలు, బాలికల, మహిళల చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.

హోంస్టేలతో ఆర్థికాభివృద్ధి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ప్రాంతంలో పర్యాటకం ద్వారా గిరిజనాభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ చెప్పారు. 'హోంస్టే'ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామన్నారు. పర్యాటకులకు ఆతిథ్యం ఇచ్చేందుకు స్థానికంగా ఇళ్లు ఉండి, రెండు, మూడు గదులున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయా దరఖాస్తులను గ్రామ సచివాలయాలు, ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇప్పటివరకు 59 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హోంస్టేల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి విద్యుత్తు బిల్లుల్లోనూ రాయితీ ఇస్తామన్నారు. డీఎస్పీ సాయిప్రశాంత్ మాట్లాడుతూ.. హోంస్టే నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ లలితకుమారి, జడ్పీటీసీ సభ్యుడు బాలాజీబాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, పర్యాటకశాఖ నోడల్ అధికారిణి ప్రసన్నలక్ష్మి, దాసు, తహసీల్దారు బాలాజీ, ఎంపీడీవో రవికిశోర్, మేనేజరు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బినామీలకు అవకాశం ఇవ్వొద్దు: 'హోంస్టే' ఏర్పాటులో బినామీలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతూ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. చట్టవాడ, దావతకోట, పుల్లంగి, మారేడుమిల్లి పంచాయతీల్లో అర్హులకే అవకాశం కల్పించాలని కోరారు. టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్‌రెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు శేషుకుమార్, రామిరెడ్డి, సత్యారెడ్డి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

మాట్లాడుతున్న పీవో స్మరణ్‌రాజ్

కాఫీ కార్మికుల నిరవధిక సమ్మె

చింతపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(ఏపీఎఫ్‌డీసీ)కు చెందిన కాఫీ తోటల్లో పండ్ల సేకరణతోపాటు ఇతర నిర్వహణ పనులన్నీ స్తంభించిపోయాయి. సంస్థ పరిధిలో పనిచేస్తున్న కాఫీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. సీఐటీయూ, కాఫీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చింతపల్లిలోని ఏపీఎఫ్‌డీసీ డివిజన్ కార్యాలయాల ఎదుట గురువారం కార్మికులు బైఠాయించి నినాదాలు చేశారు. అంతకుముందు ర్యాలీ చేపట్టారు. గత ఏడాది ఏపీఎఫ్‌డీసీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య అనేక ఒప్పందాలు జరిగాయని, వాటిలో కేవలం రెండు హామీలు తప్పా మిగిలినవి నెరవేర్చలేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. పండ్ల సేకరణ ధరతోపాటు రోజు కూలిని పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న కార్మిక సంఘాల నాయకులతో అధికారులు చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తారని ఏపీఎఫ్‌డీసీ డీఎం రత్నదీపిక తెలిపారు. సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, ధనుంజై, కాఫీ కార్మిక సంఘాల నాయకులు రాజు, కనకవల్లి, వెంకటగిరి, రాజారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల ఆందోళన

శ్రమదానంతో తుప్పల తొలగింపు

తుప్పల తొలగింపులో యువత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఎవరో వస్తారని ఎదురుచూడకుండా గిరిజన యువత నడుంబిగించి శ్రమదానం చేయడంతో సమస్య పరిష్కారమైంది. తాడేపల్లి పంచాయతీ పరిధిలోని దెందులూరు రహదారికి ఇరువైపులా తుప్పలు పెరగడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. స్థానిక యువత గురువారం శ్రమదానంతో తుప్పలు తొలగించారు.

కనీస వేతనాలు అమలుచేయాలి

వై.రామవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు వాణిశ్రీ డిమాండు చేశారు. తోటకూరపాలెంలో గురువారం సీఐటీయూ మండల నాలుగో మహాసభ నిర్వహించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా శాంతిరాజు, కోకన్వీనర్‌గా బేబీరాణి, 25 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. బుల్లమ్మ, వీరలక్ష్మి, వరుణ్, రామలక్ష్మి, పండమ్మ, కన్నాయమ్మ కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారిణిగా సత్యాదేవి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండల వ్యవసాయ అధికారిణిగా సత్యాదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లగా.. దేవీపట్నం మండలం నుంచి ఈమె ఇక్కడకు వచ్చారు.

జీసీసీ ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీసీసీ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ సదుపాయం కల్పించినట్లు జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు తెలిపారు. గిరిజన సహకార సంస్థ కార్యాలయంలో గురువారం డీఎం బుక్కా వెంకటేష్ అధ్యక్షతన మూడు మండలాల బ్రాంచి ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. జీసీసీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం సంస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అరకు కాఫీకి ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్రమోదీ అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ప్రతి మండలంలో, పర్యాటక ప్రాంతాల్లో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామన్నారు. బ్రాంచి మేనేజర్లు విజయ్‌కుమార్, సుగుణాథం, శెట్టి చిన్నబ్బాయి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జీసీసీ డైరెక్టర్ నాగరాజు

దీక్షా శిబిరానికి రూ.లక్ష విరాళం

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెంలోని లక్ష్మీగణపతి ఆలయం వెనుక అయ్యప్ప స్వాముల దీక్షా శిబిరం నిర్మాణానికి జమాల్‌ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, తెదేపా చింతూరు మండల అధ్యక్షుడు మహ్మద్ జమాల్‌ఖాన్ రూ.లక్ష విరాళం అందజేశారు. బోరు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. స్థానిక నాయకులతో గురువారం ఆయన సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు రాజారావును మర్యాదపూర్వకంగా కలిశారు. లోయరు సీలేరు ప్రాజెక్టులో పనిచేస్తున్న గుత్తేదారు కార్మికులకు అద్దెప్రాతిపదికన నివాస గృహాలు కేటాయించాలని, పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో నిర్మిస్తున్న 5, 6 యూనిట్ల పనుల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ట్రస్ట్ తరపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ సీఈ బృందం జమాల్‌ఖాన్‌ను సత్కరించారు. ఓఅండ్ఎం ఎస్ఈ చిన కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, టెక్నికల్ డీఈ వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

జమాల్‌ఖాన్‌ను సత్కరిస్తున్న సీఈ రాజారావు తదితరులు

ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నతస్థాయికి..

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితేనే బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణమూర్తినాయక్ పేర్కొన్నారు. కందమామిడి, మినుములూరు గ్రామాలను గురువారం ఆయన సందర్శించారు. కందమామిడి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో మమేకమయ్యారు. అనంతరం మినుములూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారంపై ఆరా తీశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలకు సూచనలిస్తున్న జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తి నాయక్

హిందూ ధర్మ పరిరక్షణపై ప్రచారం

చింతపల్లి, న్యూస్‌టుడే: హిందూ ధర్మ పరిరక్షణ కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని మండల ధర్మ ప్రచారక్ నారాయణ దాస్ అన్నారు. గురువారం అర్చకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎర్రవరం జలపాతాల వద్ద సమావేశమైన వీరంతా అక్కడ జలపాతాలకు గంగా హారతి సమర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు వెంకటగిరి, మండల కన్వీనర్ కోటేశ్వరరావు, సహ కన్వీనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గంగాహారతి సమర్పిస్తున్న ధర్మప్రచారక్ సభ్యులు

సంస్థాగత ఎన్నికలతో బలోపేతం

కరపత్రాలు పంచుతున్న భాజపా నాయకులు

ఎటపాక, న్యూస్‌టుడే: భాజపాను బలోపేతం చేసేందుకు సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు చెప్పారు. నెల్లిపాకలో గురువారం మండల ప్రవాస్, ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, భాజపా మండల అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్ మాట్లాడారు.

అనంతరం ప్రతి ఇంటా స్వదేశీ.. ఇంటింటా స్వదేశీ నినాదంతో ముద్రించిన కరపత్రాలను పంచారు. ఇళ్ల గోడలకు స్టిక్కర్లు అంటించారు. సతీష్‌కుమార్‌నాయక్, దుర్గారావు, జయమ్మ, వెంకటేష్, రమేష్, సాయి, గాంధీ, ముత్యాలరావు, రామకృష్ణ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు, రాయితీలకు సంబంధించిన సమాచారం గిరిజన రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యవసాయాధికారిణి సత్యాదేవి సిబ్బందికి సూచించారు. స్థానిక రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ సహాయకులకు పంటకోత ప్రయోగాలపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 24 పంటకోత ప్రయోగాలు ఎంపిక చేశామని, ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ-పంట నమోదు తప్పనిసరని, ఎరువుల నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటిలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, వెలుగు ప్రతినిధులు, ఆదర్శ రైతులు ఉండాలన్నారు. ఏఎస్‌వో వరప్రసాద్ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఏవో సత్యాదేవి

కూటూరులో సూచనలిస్తున్న ఏవో

రాజవొమ్మంగి: బడదనాంపల్లి పంచాయతీ చినరేలంగిపాడులో ఏవో చక్రధర్ పొలంబడి నిర్వహించారు. వరిలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో భవాని, వీఏఏలు శివ, భరద్వాజ్, ఉష పాల్గొన్నారు.

కూటూరులో పొలం బడి

కూనవరం, న్యూస్‌టుడే: కూటూరులో మండల వ్యవసాయ అధికారి దేవి సిబ్బందితో పొలంబడి నిర్వహించారు. వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రసాయనాల వినియోగం తగ్గించాలని, పిచికారీ సమయంలో ముఖానికి మాస్క్, తలకు హెల్మెట్, చేతులకు గ్లౌజులు ధరించాలని సూచించారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా స్థానిక షిరిడీ సాయి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధ రకాల పదార్థాలతో చేసిన నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో బాబా భక్తులకు దర్శనమిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన చాగంటి రవిప్రసాద్, సీతాదేవి కుటుంబ సభ్యులు నారాయణ సేవ నిర్వహించారు.

అలంకరణలో సాయిబాబా

ఇంటింటా ఎన్‌సీడీ 4.0 సర్వే

వైద్యారోగ్యశాఖ ప్రస్తుతం ఎన్‌సీడీ 4.0 పేరిట ఇంటింటా సర్వే నిర్వహిస్తోంది. మహిళలు, పురుషుల్లో నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ లక్షణాలకు సంబంధించి ఈ సర్వే జరుగుతోంది. గత ఏడాది ఎన్‌సీడీ 3.0 సర్వే జరిపారు. అందులో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ బాధితులను గుర్తించారు. ఈసారి క్యాన్సర్ బాధితులను గుర్తించడం కోసమే ఈ సర్వే జరుగుతోంది. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 18 ఏళ్ల వయసు పైబడిన వారి నుంచి వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. - చింతపల్లి, న్యూస్‌టుడే

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

(c) eenadu

జ్యోతి వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్ ఛైర్మన్ రామచంద్రరావు, ఎమ్మెల్యే గల్లా మాధవి, ఏపీ ఛాంబర్ ప్రతినిధి మాధవి, వీవీఐటీ ప్రతినిధి వాసిరెడ్డి అరుణప్రియ

దీపాలతో కాంతులీనుతున్న స్టేడియం ప్రాంగణం

అఖండ దీపం.. అమర తేజం

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు నగరం దీప కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. నవ్యాంధ్ర రాజధాని నవనవోన్మేషంగా విరాజిల్లుతూ నవకళలతో.. కార్తికదీప కళికల మిలమిలలతో అదృష్టానంద రూపాన్ని సంతరించుకున్నట్లు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన కోటి దీపోత్సవం కళకళలాడింది. గుంటూరు బృందావన గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఐశ్వర్య ప్రదాయని సకలజన ఆర్తి నాశిని శ్రీమహాలక్ష్మి నిలయంగా మారింది. కార్యక్రమానికి మహిళలు, యువతులు, బాలలు సంప్రదాయ వస్త్రధారణలతో మహాలక్ష్ముల్లా తరలివచ్చారు. తొలుత పులుపుల ఫణికుమారశర్మ బృందం గణపతి పూజ, జ్యోతిప్రకాశనం, కలువ పూలతో లక్ష్మీ పూజ, దీపలక్ష్మి పూజా సంకల్పం, వేద స్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి దీప

కాంతుల్లో లక్ష్మీపూజ నిర్వహింపజేశారు. ప్రాంగణంలోని మహిళలందరూ ఏకకాలంలో దీప ప్రకాశనం చేయడంతో దీపోత్సవం కోటి కాంతులతో కళకళలాడింది. మహాలక్ష్మీ నమామ్యహం.. కార్తిక దామోదరా నమోనమః.. తదితర నామ స్మరణలతో ప్రాంగణం మార్మోగింది.

దేదీప్యమానం.. దీప జ్యోతి ప్రకాశనం.. కార్తిక దీపోత్సవం జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి, శ్రీభ్రమర టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు గల్లా రామచంద్రరావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వాసిరెడ్డి అరుణప్రియ (వీవీఐటీ యూనివర్సిటీ), సాయి భాస్కర్ హాస్పిటల్స్ ఎండీ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాధవి, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారాయణం చేస్తున్న వేదపండితులు

జ్ఞాపికల ప్రదానం.. కార్తిక దీపోత్సవ కార్యక్రమానికి సహకరించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు జ్ఞాపికలు ప్రదానం చేశారు. విజయ్ డిజిటల్స్ నుంచి జవ్వాది జయశ్రీ, వేగ జ్యూవెలర్స్ ప్రతినిధి, కేఎల్ యూనివర్సిటీ నుంచి జేఎస్సార్, సంగం డెయిరీ షబ్బీర్, అసోసియేట్ స్పాన్సర్స్ ఒమేగా హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఎన్వీ నాగకిశోర్, మందిర డెవలపర్స్ జి.వెంకట శేషగిరిరావు, శ్రేష్ఠ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గొట్టిపాటి నాగార్జున, శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు, ఆర్ ఆర్ రిసార్ట్స్ అండ్ డెవలపర్స్ ఎండీ నాగెండ్ల రాంబాబు, లోటస్ ఇన్‌ఫ్రా పోలిశెట్టి అంకారావు, డివోషనల్ పార్ట్‌నర్ పూజ ఆయిల్స్ టీవీ శ్రీనివాస్ జ్ఞాపికలు అందుకున్నారు.

భక్తి ప్రబోధకాలు ఈటీవీ కార్యక్రమాలు

ఈసందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ ఈటీవీ కార్యక్రమాలు సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రబోధించేవిగా ఉంటాయన్నారు. తమ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందన్నారు.



మల్లాప్రగడ శ్రీమన్నారాయణ ప్రవచనం

కనకధారాస్తోత్ర విశేషాలు

ఒక పేద మహిళ ఇంటి ముంగిట బంగారు ఉసిరికాయల వర్షం కురిసేలా ఆది శంకరాచార్యులు స్తుతించిన కనకధారాస్తోత్రాన్ని సుప్రసిద్ధ ప్రవచనకర్త మల్లాప్రగడ శ్రీమన్నారాయణ వేదికపై వివరించి చెప్పారు. బంగారు ఉసిరికాయల్లా అదృష్టం నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై కురిసి ఆంధ్ర రాష్ట్రమంతా సుభిక్షంగా వెలుగొందేందుకు కోటి దీపోత్సవం దోహదపడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జ్ఞాపికలు అందుకున్న స్పాన్సర్లతో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర

ఆలకిస్తే మీరు.. ఆపదలు తీరు

పడకేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రగతి



ఈనాడు-అమరావతి

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిపాలనా వ్యవహారాలు సక్రమంగా సాగకపోవడంతో ప్రగతి కంటే వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఏటికేడు వర్సిటీ ర్యాంకు దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం రెగ్యులర్ ఉపకులపతిని నియమించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో కీలక నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోంది. ప్రస్తుత వీసీ ఏకపక్ష పోకడలతో తీసుకుంటున్న పలు నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి సందర్భంగా శుక్రవారం వర్సిటీకి వస్తున్న నేపథ్యంలో సమస్యలపై దృష్టిసారించాల్సి ఉంది.

- రెండేళ్ల వ్యవధిలో వర్సిటీ పరిధిలో 475 మందిని బదిలీ చేస్తూ 95 బదిలీ ఆర్డర్లు ఇవ్వడం ఇదే తొలిసారని వర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. దీనివల్ల పరిపాలన, పరిశోధనలు గాడి తప్పాయన్న ఆరోపణలు ఉన్నాయి.
- వర్సిటీలో కొత్త కార్లు కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఉత్తర్వులు ఉన్నాయి. ఇందుకు భిన్నంగా ప్రభుత్వ అనుమతి లేకుండానే రూ.1.22 కోట్ల విలువైన ఆరు వాహనాలు కొనుగోలు చేశారు.
- విశ్వవిద్యాలయంలో జూనియర్ కార్యాలయ సహాయకులను సీనియర్ కార్యాలయ సహాయకులుగా పదోన్నతి ఇచ్చే క్రమంలో వర్సిటీ క్యాడర్ సామర్థ్యం మించడం వివాదాలకు కారణమైంది.

ప్రారంభం కాని విచారణ..

వర్సిటీలో జరుగుతున్న పలు అంశాలపై ప్రధాన శాస్త్రవేత్త ఒకరు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దానిపై విచారణ చేయాలని గవర్నర్ సెప్టెంబరు 8న ప్రభుత్వానికి పంపారు. ఇందుకు విచారణాధికారిని నియమించే లోపు వర్సిటీలో కీలక విభాగాల్లో పనిచేసే ఐదుగురి అధికారులను బదిలీ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. గవర్నరు విచారణకు ఆదేశించి రెండు నెలలు అవుతున్నా.. ఇప్పటికీ ప్రారంభం కాలేదు.

★ ఏపీ విజిలెన్స్ కమిషన్ నుంచి వచ్చిన ఫిర్యాదును వ్యవసాయశాఖ ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పరిశీలించి నివేదిక ఇవ్వాలని వర్సిటీ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. దీని ఆధారంగా రిజిస్ట్రార్ ఒక కమిటీ వేసి ఫిర్యాదు చేసిన ప్రధాన శాస్త్రవేత్తను విచారించారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్న వాదన తెరపైకి వచ్చింది. ఫిర్యాదులోని అంశాలపై రికార్డు పరంగా ఆధారాలు సేకరించుకుని నివేదిక ఇచ్చే అధికారం విచారణాధికారికి ఉంటుంది. ఇందుకు భిన్నంగా ఫిర్యాదుదారుడిని పిలిచి ఆధారాలు ఇవ్వాలని అడగడమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఈక్రమంలోనే తనను విచారణ పేరుతో వేధించారని ప్రధానశాస్త్రవేత్త అనారోగ్యానికి గురవడంతో వివాదం మరింత ముదిరింది.

★ మొంథా తుపానుకు పంటలు దెబ్బతింటే క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి శాస్త్రవేత్తలు అనుమతికి దరఖాస్తు చేస్తే రెండు రోజులు తర్వాత వెళ్లాలని ఆదేశించడం వెనుక ఆంతర్యమేమిటని శాస్త్రవేత్తలు ప్రశ్నిస్తున్నారు.

మొంథా తుపానుకు గురైన కంద పంట (పాత చిత్రం)

★ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకుల్లో వర్సిటీ 2023లో 20వ స్థానంలో ఉండగా 2024లో 26, 2025లో 31వ స్థానానికి పడిపోయింది.

పరిపాలన కారణాలతో మార్పులు

పరిపాలన కారణాలతో కొన్ని విభాగాల అధిపతులను మార్చాం. వర్సిటీ, వ్యవసాయ పరిశోధన స్థానాల అధికారులు క్షేత్ర పర్యటనలకు వెళ్లేందుకు వాహనాలు పాడవడంతో ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్లి కొత్తవి కొనుగోలు చేశాం. జూనియర్ కార్యాలయ సహాయకులకు పదోన్నతులు నిబంధనల మేరకు ఇచ్చాం. పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఎక్స్-అఫీషియో సభ్యులతో సమావేశాలు నిర్వహించి వారి ఆమోదంతోనే నిధులు ఖర్చు పెడుతున్నాం.

– డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీ దేవి, ఆంగ్రూ ఉపకులపతి

మెగా ఉద్యోగ మేళా నేడు

కలెక్టరేట్(గుంటూరు): జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు లాంలోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం మెగా ఉద్యోగ మేళా జరుగుతుందని, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొంటారన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు అల్లూరి వెంకట్ 89195 08017, రామకృష్ణారెడ్డి 77319 82861 నంబర్లను సంప్రదించవచ్చన్నారు. వివరాలను https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

బాలోత్సవ్ చూద్దాం.. రారండోయ్

వీవీఐటీయూకి చేరుకున్న డోన్ విద్యార్థులు

'వీవీఐటీయూ బాలోత్సవ్ 2025' సాంస్కృతిక ఉత్సవాలు శుక్రవారం నుంచి నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీలో ప్రారంభంకానున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి తరలి వస్తున్న విద్యార్థులతో వర్సిటీలో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులకు వసతి, ఇతర సదుపాయాలను నిర్వాహకులు సిద్ధం చేశారు.

– న్యూస్‌టుడే, నంబూరు(పెదకాకాని)

తరువుకు తోడై.. తెరువుకు నీడై

రాజధాని అమరావతిలో వృక్ష సంపద సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ భవనాల నిర్మాణం, రహదారుల విస్తరణ సందర్భంగా ఆటంకంగా ఉన్న వాటిని పూర్తిగా తొలగించి.. తిరిగి వాటిని నాటేందుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చర్యలు తీసుకుంటోంది. నిడమర్రు- మంగళగిరి మధ్య రహదారి విస్తరణ పనులు చేస్తున్నారు. ఈ-15 గా గుర్తించిన ఈ రహదారిలో ఇరువైపులా అయిదు దశాబ్దాల నాటి 44 చింతచెట్లు ఉన్నాయి. ఇవి రహదారి విస్తరణకు అవరోధంగా మారడంతో చెట్ల కొమ్మలు తొలగించి, వేర్లకు ఉన్న మట్టితో సహా ప్రత్యేకంగా ప్యాక్ చేసి తరలించనున్నారు. ఇదే మార్గంలో నిడమర్రు రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద రైల్వే మంత్రిత్వ శాఖ పైవంతెన (ఆర్‌ఓబీ) మంజూరు చేసింది. ఇందుకు రూ.129.18 కోట్లు కేటాయించింది. కురగల్లు నుంచి వంతెన నిర్మాణం వరకు ఏడీసీఎల్ నాలుగు వరుసల రహదారిని రాజధానికి వెళ్లేందుకు నిర్మిస్తుంది. ఈ రహదారికి ఇరువైపులా ఉన్న వృక్షాలను తరలించేందుకు సిద్ధం చేశారు.

– న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి

మేలుకుంటేనే.. కోలుకుంటారు

సైబర్ మోసానికి గురైతే తొలి గంటలో ఫిర్యాదు చేస్తేనే ఫలితం

ఈనాడు – అమరావతి

ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లాభాలొస్తాయని మంగళగిరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తితో సైబర్ మోసగాళ్లు పెట్టుబడి పెట్టించారు. తొలుత లాభాలు చూపించారు. నమ్మిన ఆయన విడతలవారీగా లక్షలాది రూపాయలను మోసగాళ్లు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశారు. లాభాలు వచ్చినట్టు చూపుతున్నా.. తీసుకునే వెసులుబాటు లేకపోవడం, వాటిని తీసుకోవాలంటే మరింత సొమ్ము జమ చేయాలనడంతో మోసపోయానని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన వారు.. సంబంధిత బ్యాంకు ఖాతాలను నిలిపివేయించి దర్యాప్తు చేశారు. బాధితుడు ట్రేడింగ్ ఆపేసిన వెంటనే ఫిర్యాదు చేయడం.. పోలీసులు శరవేగంగా చర్యలు తీసుకోవడంతో మోసపోయిన సొమ్ములో 25 శాతం రికవరీ చేయగలిగారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్టు, యాప్‌ల్లో పెట్టుబడుల పేరుతో మోసపోయినట్టు గుర్తించిన వెంటనే ఫిర్యాదు చేస్తే కొంతవరకైనా సొమ్మును రికవరీ చేయడానికి వీలుంటుందని పోలీసులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తొలి గంటను గోల్డెన్ అవర్‌గా ఎలా పరిగణిస్తారో.. ఆన్‌లైన్ మోసాల్లోనూ తొలి గంటలో ఫిర్యాదు చేయడం అత్యంత ప్రధానం.

రికవరీ ఇలా..

సదరు మంగళగిరి వాసి సొమ్ము జమ చేసిన బ్యాంకు ఖాతా కర్ణాటక రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో లాండ్రీ పని చేసుకునే వ్యక్తిదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అతనికి ఒడిశా నుంచి వచ్చిన ఒక వ్యక్తి తమ వాళ్లు డబ్బులు పంపిస్తారని, స్థానికంగా తెలిసిన వారు లేనందున మీ ఖాతాలో వేయించి, డ్రా చేసుకుంటానని చెప్పి వివరాలు తీసుకున్నట్టు వెల్లడైంది. ఇందుకు ప్రతిఫలంగా కొంత మొత్తం ఇచ్చాడు. ఇలా ఖాతాలను అక్రమంగా వాడుకుని.. సొమ్ము జమ కాగానే విదేశీ కరెన్సీలోకి మార్చుకుని వారు ఉంటున్న దేశానికి బదిలీ చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక రికవరీ చేయడం అసాధ్యం. స్థానికంగా ఏజెంట్లను పెట్టుకుని కొంతమంది ఖాతాలను తీసుకుని వారికి నామమాత్రంగా డబ్బులిచ్చి, ఏటీఎం కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం, చెక్‌బుక్‌లు దగ్గర పెట్టుకుని లావాదేవీలు నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు.

వెంటనే ఫిర్యాదు చేస్తే....

జిల్లాలో రెండు రోజులకో సైబర్ మోసం వెలుగులోకి వస్తున్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మోసపోయిన వెంటనే తొలి గంటలోనే ఫిర్యాదు చేస్తే రికవరీకి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెబుతున్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలు, ఏపీకే ఫైల్స్ తెరవొద్దని పదేపదే సూచిస్తున్నా. చాలామంది మోసపోతూనే ఉన్నారు.

ఎస్సై, ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్

అధికార దుర్వినియోగం.. విధుల్లో నిర్లక్ష్యమే కారణం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసు విధుల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎస్సైతోపాటు ముగ్గురు సిబ్బందిని గురువారం ఎస్పీ వకుల్‌జిందాల్ సస్పెండ్ చేశారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..నగరంపాలెంలో పనిచేస్తున్న ఎస్సై సలాం, హెడ్ కానిస్టేబుల్ రమేష్ తమ విధుల్లో ప్రైవేటు వ్యక్తులను అనుమతించి..విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తేలిందన్నారు. పెదకాకాని పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ బి.సురేష్‌కుమార్, హోంగార్డు హరీష్‌లు బహిరంగ మద్యపానం చేస్తున్న వ్యక్తుల వద్ద రూ.3 వేలు డిమాండ్ చేసి తీసుకున్నట్లు విచారణలో తేలిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

అయ్యప్ప భక్తులకు శుభవార్త

ఈనాడు, అమరావతి: శబరిమలై వెళ్లాలనుకుంటున్న అయ్యప్ప భక్తులకు శుభవార్త..దక్షిణ మధ్య రైల్వే శబరిమలైకు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈనెల 14వ తేదీ నుంచి జనవరి వరకు మచిలీపట్నం-కొల్లం మధ్య శుక్రవారం, కొల్లం-మచిలీపట్నం మధ్య ఆదివారం రైళ్లు తిప్పేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అలాగే, నరసాపూర్-కొల్లం-నరసాపూర్ మధ్య ఆది, మంగళవారాల్లో విజయవాడ మీదుగా నడపనున్నారు. చర్లపల్లి-కొల్లం మధ్య సోమ, బుధవారాల్లో గుంటూరు మీదుగా తిప్పేందుకు కసరత్తు జరుగుతోంది. దీనిపై ఇప్పటికే రేకుల వారీగా కేటాయింపులు జరిగినట్లు రైల్వేశాఖ వర్గాల ద్వారా తెలుస్తుండగా.. అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

శ్రద్ధాంజలి

జననం: 19-JULY-1955

మరణం: 06-Nov-2025

కీ॥శే॥ K V R H PRASAD, ADVOCATE

(కంచిభొట్ల వేంకట రామ హనుమత్ ప్రసాద్)

కల్మష మెరుగని మనసుతో అందరి హృదయాలలో సుస్థిరస్థానమేర్పరచుకుని మా ఉజ్వల భవితకు బాట వేసిన మహావ్యక్తి, మీరు చూపిన మార్గంలో నడుస్తూ... మీ ఆశయాల సాధనకు కృషి సాగిస్తూ... మీ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కంచిభొట్ల శారద

కుమారుడు - కోడలు: కంచిభొట్ల వేంకట ఆదిత్య-నాగశ్రావణి

మనుమరాలు: కంచిభొట్ల జాహ్నవి ఆద్య

మనమడు: కంచిభొట్ల అధర్వ

కూతురు-అల్లుడు: ప్రతాప జ్యోత్స్న - ప్రతాప భార్గవశేషసాయి

మనుమరాళ్ళు: ప్రతాప నికిత, ప్రతాప హన్సిత

(c) eenadu

సామాజిక రుగ్మతలు రూపుమాపుదాం

సమీక్షిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేయాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో గురువారం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో చెత్త కుప్పలు, కాలువ గట్లు, మురుగు కాలువలు తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఇతర సామగ్రిని సేకరించే చిన్నారులు ఉన్నట్లు గమనించానన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు ఉండే అవకాశం ఉందని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి రూపుమాపాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చక్కని సేవలు చేస్తున్నాయని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో సామాజిక రుగ్మతలపై సమరం సాగించి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యు. చెన్నయ్య, సీపీవో శేషశ్రీ, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. దుర్గాబాయి, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ ఛైర్మన్ పి. ఆర్. సి. రాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మ ధర ఢమాల్

క్వింటా రూ.700కు పడిపోవడంతో ఆందోళనలో రైతన్నలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే:

ప్రస్తుతం చక్కటి దిగుబడితో నిమ్మకాయలకు మంచి ధర వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాదిలో తొలిసారి క్వింటా నిమ్మ ధర హోల్‌సేల్‌గా సగటు రూ. 700కు పడిపోయింది. తప్పనిసరి కోయాల్సిన పరిస్థితుల్లో ధర భారీగా తగ్గడం రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. పంట కోయకపోతే పండు పండి రాలే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. తెనాలి మార్కెట్ యార్డుకు తెనాలి, కొల్లిపర, వేమూరు, అమర్తలూరు, వేమూరు, చుండూరు, చేబ్రోలు, దుగ్గిరాల, వినుకొండ, నర్సరావుపేట, కనిగిరి తదితర ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ నుంచి నుంచి కూడా నిమ్మకాయలు విక్రయించేందుకు రైతులు వస్తారు.

తెనాలి మార్కెట్ యార్డులో విక్రయాలకు వచ్చిన నిమ్మ

ఎప్పుడు తేరుకుంటుందో..

వేసవిలో రోజూ 80 నుంచి 100 టన్నుల వరకు వివిధ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. ఈ ఏడాది వేసవిలో అత్యధికంగా క్వింటా నిమ్మకాయల ధర రూ.12 వేల వరకు పలికింది. ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం అత్యల్పంగా రూ. 700గా నమోదైంది. బిహార్‌లో ఎన్నికలు, ఉత్తరాదిన వర్షాలతో ధరలు పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. కనీస గిట్టుబాటు ధర కూడా లేకపోవడంతో రైతులు మార్కెట్ ఎప్పుడు తేరుకుంటుందోనని ఎదురు చూస్తున్నారు.

నాలుగు రోజులుగా క్వింటా ధరలు(రూ.ల్లో) ఇలా..

తేదీ	అత్యధికం	అత్యల్పం	సగటు
03	1400	1000	1200
04	1100	800	1000
05	1000	600	800
06	900	600	700

10 నుంచి జాతీయ ఎన్‌సీసీ శిబిరం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 10 నుంచి 15 వరకు అఖిల భారత ఎన్‌సీసీ ఐడియా, ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎన్‌సీసీ అధికారి బాలాజీ గురువారం తెలిపారు. ఆంధ్ర ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలకు దేశవ్యాప్తంగా 340 మంది క్యాడెట్‌లు హాజరుకానున్నారని ఆయన చెప్పారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సాంకేతికత, నైపుణ్యాల పెంపు.. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోటీలను సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేశ్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు.

యువ వైద్యులు ఐఎంఏలో క్రియాశీలకంగా ఉండాలి

ఐఎంఏ నగర శాఖ అధ్యక్షుడు డాక్టర్ సేవకుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిశోర్

నగరంపాలెం(గుంటూరు), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ)లో యువ వైద్యులందరూ సభ్యులుగా చేరి క్రియాశీలకంగా ఉండాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిశోర్ అన్నారు. గుంటూరులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఐఎంఏ గుంటూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభ జరిగింది. డాక్టర్ నందకిశోర్ మాట్లాడుతూ ఏటా అనేక మంది యువ వైద్యులు వృత్తిలోకి ప్రవేశిస్తున్నారని, వారందరూ ఐఎంఏలో సభ్యులుగా చేరి క్రమం తప్పకుండా ఐఎంఏ కార్యక్రమాలకు హాజరవ్వాలన్నారు. సీనియర్ వైద్యులతో వృత్తి పరంగా అనుభవాలు పంచుకోవచ్చని, తద్వారా బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. అనంతరం ఐఎంఏ నగర శాఖ అధ్యక్షుడు డాక్టర్ టి. సేవకుమార్, ఉపాధ్యక్షుడు డాక్టర్ మోపర్తి శివప్రసాద్, కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ చిలకల శ్రీనివాసరెడ్డి, మరో 25 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలి

పనులు పరిశీలిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ

తుళ్లూరు, న్యూస్‌టుడే : అమరావతిలో కీలక ఐకానిక్ భవన సముదాయాలైన గవర్నమెంట్ కాంప్లెక్స్ (ఏజీసీ)లోని శాశ్వత సచివాలయం (హెచ్‌ఓడీ, జీఏడీ) ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఎ. భార్గవ్ తేజ గురువారం పరిశీలించారు. టవర్ల నిర్మిస్తున్న ప్రాంతంలోని పనుల పురోగతిని చీఫ్ ఇంజినీర్ ఎంపీ రావు, ఇంజినీరింగ్ అధికారులు అదనపు కమిషనర్‌కు వివరించారు. ఐకానిక్ టవర్ల వద్ద మెటీరియల్ పరిశీలించారు. నిర్దేశించిన సమయానికి పనులు పూర్తవ్వాలని భార్గవ్ తేజ అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులకు సూచించారు. కార్మికుల భద్రతకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన అంశాలపై సమీక్షించారు.

★ నవంబర్ 10న చెన్నై ఐఐటీ, మద్రాస్ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ల బృందం అమరావతిలోని సచివాలయం, హైకోర్టు ఐకానిక్ టవర్ల రాఫ్ట్ ఫౌండేషన్‌ను సందర్శించనుంది. ఈ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. బృందం పరీక్షల ఫలితాల ఆధారంగా రీట్రో ఫిటింగ్ చర్యలు చేపట్టే అంశంపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

వీరాంజనేయస్వామికి వెండి ఆభరణాల వితరణ

దాత అందించిన ఆభరణాలతో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పరిధిలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయానికి గుంటూరుకు చెందిన వ్యాపారి కుటుంబ సభ్యులు రూ.38 లక్షల విలువ చేసే వెండి ఆభరణాలను దేవాదాయశాఖ అధికారులకు గురువారం అందజేశారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వ్యాపారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేసి లక్ష తమలపాకులతో పూజ చేశారు. దేవాలయ ఛైర్మన్ గుంటూరు శ్రీనివాస మోహన్‌గుప్తా, ఈవో గద్దె వెంకట అమరనాథ్, పాలకవర్గ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

నీట్‌కు లాంగ్‌టర్మ్ శిక్షణకు దరఖాస్తులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు, వసతి గృహాల్లో ఇంటర్ చదివి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం లాంగ్‌టర్మ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని జిల్లా సమన్వయకర్త ఎస్. శ్రీదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజన సదుపాయంతో తరగతులు ప్రారంభించారన్నారు. ఉమ్మడి జిల్లాకు చెంది, ఆసక్తి ఉన్న అభ్యర్థులు సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు, గుంటూరులోని జిల్లా సమన్వయకర్త కార్యాలయం, విజయవాడలోని అంబేడ్కర్ స్టడీ సర్కిల్ కార్యాలయంతో పాటు ఫోన్ 75692 26400 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ విద్యార్థులు పోటీలు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలను గురువారం జిల్లా వృత్తి విద్యాధికారి జె. పద్మ ప్రారంభించారు. పోటీల్లో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో గుంటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వక్తృత్వం, క్విజ్‌లో పెనుమాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ, క్విజ్‌లో తాడికొండ బీఎస్ఎస్‌బీ జూనియర్ కాలేజీ తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వ్యాసరచనలో మంగళగిరి సీకే జూనియర్ కళాశాల ద్వితీయ, సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. వక్తృత్వంలో తృతీయ బహుమతి సెయింట్ జోసఫ్ కళాశాల(నల్లపాడు) సాధించింది. విజేతలకు ఈనెల 26న బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. ఉమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

బోడేపూడి వెంకట సుబ్బారావును సత్కరిస్తున్న రఘురామకృష్ణరాజు, జీవీ ఆంజనేయులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు బోడేపూడి వెంకట సుబ్బారావు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులైన బోడెపూడి వెంకట సుబ్బారావుకు గుంటూరు జేకేసీ కళాశాలలో గురువారం రాత్రి ఆత్మీయ సత్కారం జరిగింది. రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ జగన్ అరాచక పాలన సాగుతున్నప్పుడు ధైర్యంగా నిలబడి పోరాడారన్నారు. పారిశ్రామికవేత్తగా ఉన్నప్పటికీ భయపడలేదన్నారు. ఆయన రాబోయే రోజుల్లో పారిశ్రామికవేత్తగా, రాజకీయ నేతగా మరింతగా రాణించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుబ్బారావులో మంచితనం, సేవ చేయాలనే తపన ఉందని, దైవసన్నిధిలో భక్తులకు సేవ చేసే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన సుబ్బారావు పారిశ్రామికవేత్తగా ఎదిగారన్నారు. శ్రీశైలం బోర్డు సభ్యుడిగా స్వామి వారికి సేవ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశం కల్పించారన్నారు. 500 మందికి ఉపాధి కల్పిస్తున్న సుబ్బారావు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, యరపతినేని శ్రీనివాసరావు, గళ్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెదేపా నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, నిమ్మల శేషయ్య, భాజపా నేతలు లంకా దినకర్, వల్లూరి జయప్రకాశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్, గడిపూడి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేకున్నా పరీక్ష రాసే యత్నం

చివరి నిమిషంలో అడ్డుకున్న డీఈవో

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : యడ్లపాడు మండలం బోయపాలెంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో డిప్యుటేషన్‌పై ఆంగ్ల అధ్యాపకుల నియామకానికి గుంటూరులో గురువారం రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష రాసేందుకు నిబంధనల ప్రకారం అర్హత లేకున్నా నూజండ్ల మండలం ములకలూరు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఓ ఆంగ్ల ఉపాధ్యాయిని హాజరయ్యారు. ఈ విషయాన్ని గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి, డైట్ ప్రిన్సిపల్ చంద్రకళ ఆఖరి నిమిషంలో ఆమెను అడ్డుకున్నారు. ఆమెకు అర్హత లేకున్నా కమిషనర్ కార్యాలయంలోని ఇద్దరు ఉన్నతాధికారుల సాయంతో పరీక్షకు వెళ్లేందుకు హాల్‌టిక్కెట్ వచ్చేలా పల్నాడు జిల్లాలోని ఒక ఉప విద్యాశాఖ అధికారి చక్రం తిప్పినట్లు సమాచారం. దీనిపై విచారించి విద్యాశాఖ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని మిగిలిన అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై డీఈవో చంద్రకళను సంప్రదించగా అర్హులైన వారికే పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించామన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

విజయవాడ, న్యూస్‌టుడే : జనగణనతో పాటు కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు కోరారు. ఎంబీ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కులగణన ఆధారంగా బీసీల జనాభా శాతం మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల వాగ్దానాలైన చట్ట సభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే ముందుగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమన్యాయం కోసం వర్గీకరణ(ఏ, బీ, సీ, డీ) చేపట్టి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేపట్టి.. బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్-9లో చేర్చాల్సిందిగా కోరారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఓబీసీ సబ్‌ప్లాన్ రూపొందించి బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనుగోలు. 87907 41166.
FINANCIAL SERVICES
PEOPLE CARE
OLD AGE HOME
9553786677/9640496677.
REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp: Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898999.
LAND FOR SALE
GENERAL
9398621767.
PLOT FOR SALE
GENERAL
JOBS
Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K-22K, Telecaller: 11K- 15K+ Incen. @ Vijayawada ✆ 6304056516.
We are hiring! Looking for freshers and experienced professionals to join think abroad. 70958 86886/ 89779 11172.
WANTED
HDFC BANK కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ లలితా ఫైనాన్స్ లింక్స్ ✆9381936093
77996 89889, 80745 46302.
89784 80429.
81431 98968.
85209 77729, 85209 77759.
94908 45700.
98490 19069.
DRIVERS
7075476853.
గమనిక
తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఎస్ఆర్ఎంలో విద్యార్థులకు అస్వస్థతపై విచారణ

ఈనాడు, అమరావతి, కలెక్టరేట్, తుళ్లూరు, న్యూస్‌టుడే:

అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా గురువారం ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక కోరారు. కమిటీలో తెనాలి సబ్ కలెక్టర్, ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి, ఆహార తనిఖీ అధికారి, మంగళగిరి సబ్ డివిజన్ పోలీసు అధికారి, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఉండగా..వీరు విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై క్షుణ్నంగా విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ మేరకు కమిటీ తన పనులను వెంటనే ప్రారంభించింది. క్షేత్రస్థాయికి వెళ్లి పలు అంశాలపై ఆరా తీసింది. ఎస్ఆర్ఎంలోని అన్నపూర్ణ, వేదవతి వసతిగృహాల్లోని మెస్‌లు, భోజన తయారీశాలలను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడిన వారు ఎంత మంది.. ఇలా అన్ని కోణాల్లో ఆరా తీశారు.

నీరు, ఆహార నమూనాల సేకరణ

వర్సిటీలోని మెస్‌లు, వసతిగృహాల వద్ద వివిధ ప్రాంతాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించినట్లు తెలిసింది. ఆహార తనిఖీ అధికారుల బృందం ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, కూరగాయలు, ఆహార పదార్థాల నమూనాలను హైదరాబాద్‌లోని ప్రయోగశాలకు పంపినట్లు సమాచారం. గురువారం కూడా కొంతమంది విద్యార్థులు కడుపునొప్పి ఇతర సమస్యలతో ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది. ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఇద్దరు, మణిపాల్ ఆసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతుండగా.. ఒక విద్యార్థికి రక్త, మల, మూత్ర పరీక్షల్లో ఈకోలి బ్యాక్టీరియా, రొటావైరస్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిందని చెబుతున్నారు.

23 వరకు సెలవులు..యూనివర్సిటీకి శుక్రవారం నుంచి 23వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, వారి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీ అంతా సమగ్ర శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.

లోతుగా విచారిస్తున్నాం

విచారణ కమిటీలో ఉన్న తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా ఈ విషయమై మంగళగిరి తహసీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ బృందం అన్ని కోణాల్లో దృష్టి పెట్టినట్లు చెప్పారు. విశ్వవిద్యాలయంలోని మెస్‌లు, వైద్యశాలల్లో సమగ్రంగా పరిశీలించామన్న ఆమె.. రోజుకు 50 మంది చొప్పున ఆరురోజులపాటు సమస్య ఎదుర్కొన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. క్లినిక్‌లో ఎంత మంది విద్యార్థులు చికిత్స తీసుకున్నారన్న దానిపై లాగ్‌బుక్ పరిశీలించామన్నారు. సమస్య దృష్ట్యా చికెన్, గుడ్లు తెప్పించడం లేదని యాజమాన్యం తమ దృష్టికి తీసుకొచ్చారన్న ఆమె..తాగునీరు, ఆహారం నమూనాల పరీక్షల ఫలితాలు రాగానే కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని వివరించారు.

మంత్రి ఆరా..ఎస్ఆర్ఎం వర్సిటీలో విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంపై గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై లోతుగా విచారణ చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీకి ఫోన్ ద్వారా పలు సూచనలు చేశారు.

అతివేగమే ఆయువుతీసింది

లారీని ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు యువకుల మృతి

రిజ్వాన్ యశ్వంత్

బాపట్ల, న్యూస్‌టుడే: అతి వేగం రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. కన్నవారికి కడుపుకోత మిగిల్చింది. బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద జాతీయ రహదారిపై లారీని గురువారం వేకువజామున ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో గుంటూరుకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. గుంటూరు కొరిటెపాడుకు చెందిన యశ్వంత్(21) ప్రైవేటు దుకాణంలో పని చేస్తున్నాడు. స్నేహితుడు రిజ్వాన్(18) ఐటీఐ చదువుతున్నాడు. స్నేహితులు నిశాంత్, విజయ్, మున్నా, షన్ను, అఖిల్‌తో కలిసి ఏడుగురు మూడు ద్విచక్ర వాహనాల్లో తెల్లవారుజామున రెండు గంటల సమయంలో సూర్యలంక తీరానికి వచ్చారు. ప్రవేశం లేదని యువకులను పోలీసులు నిలిపేయడంతో వెనుదిరిగారు. వేకువజామున 2.34 గంటల సమయంలో చీరాల నుంచి కలపలోడుతో గుంటూరు వెళుతున్న లారీని ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్ నడుపుతున్న యశ్వంత్, వెనుక కూర్చున్న రిజ్వాన్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదాన్ని చూసిన నిశాంత్, విజయ్ భయపడి పారిపోగా, మున్నా, షన్ను, అఖిల్ కన్నీరుమున్నీరుగా విలపించారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రిజ్వాన్ తండ్రి బాజీ, యశ్వంత్ తల్లి నాగలక్ష్మి పుత్రశోకంతో తల్లడిల్లిపోయారు. ఘటనపై బాపట్ల పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. ✦ ఈఘటన దృశ్యాలు గడియారస్తంభం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నమోదయ్యాయి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగే యువకుల మరణానికి కారణమని పోలీసులు పేర్కొన్నారు. ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో ఉంచగా 'స్పీడ్ థ్రిల్స్. . బట్ కిల్స్' అంటూ క్యాప్షన్లు పెట్టారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు: 50,078
అమ్మకాలు: 49,124
నిల్వలు: 13,404

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	10,000-15,800
నంబర్ 5	10,000-14,300
341	10,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,700
బాడిగ	10,500-16,500
దేవనూరు డీలక్స్	10,000-15,300
ఆర్మూర్	10,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-15,400
నంబర్ 5	10,000-14,500
341	10,000-16,800
4884	11,000-13,800
సూపర్ 10	11,000-13,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,500
బాడిగ	10,000-16,100
దేవనూరు డీలక్స్	10,500-15,500
తాలు	5,300-8,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

సీఎం చంద్రబాబును కించపరుస్తూ పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కించపరుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వట్టిచెరుకూరు మండలం గారపాడుకు చెందిన వైకాపా కార్యకర్త కారసాల రాజుపై వట్టిచెరుకూరు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సీఐ రామానాయక్ వివరాల మేరకు.. రాజు ఇటీవల చంద్రబాబును కించపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడు. ఇదే గ్రామానికి చెందిన తెదేపా వర్గీయుడు పల్లపాటి వంశీ దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కారసాల రాజుపై సీఐ కేసు నమోదు చేశారు. గతంలో ఇదే తరహాలో పోస్టులు పెట్టడం వల్ల అక్కడ రెండు వర్గాల మధ్య పరస్పర దాడులు జరిగాయి.

పెదనందిపాడులో 13.4 మి.మీ వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు సగటున 2.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. పెదనందిపాడు మండలంలో అధికంగా 13.4 మి.మీ. వర్షం కురిసింది. వట్టిచెరుకూరు 13.2, గుంటూరు పశ్చిమ 10.2, గుంటూరు తూర్పు 6.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

నూతన ప్రాజెక్టులతో వర్సిటీ అభివృద్ధి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, విస్తరణ విభాగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు వర్సిటీ పీఆర్‌వో ముకుందరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 1963లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఏపీఏయూ) ఏర్పడిందన్నారు. 1996, నవంబరు 7న రైతు బాంధవుడు, పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్. జి. రంగా పేరుతో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరు మార్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో నూతనంగా నిర్మించిన అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ (ఐఏబీ) నుంచి వర్సిటీ పని చేస్తుందన్నారు. గత రెండేళ్లలో వర్సిటీ వివిధ రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ఆ వివరాలివీ..

★ రెండేళ్లలో ఐసీఏఆర్ నుంచి వివిధ ప్రాజెక్టులకు 2023-24లో రూ. 186.35 కోట్లు, 2024-25లో రూ. 711.00 కోట్లు మంజూరయ్యాయి. ★ రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం 10.72 ఎకరాల భూమి కేటాయించింది. ★ పులివెందులలో నూతన వ్యవసాయ కళాశాల 11 విభాగాలతో ఏర్పాటు చేశారు. 100 ఎకరాల బోధన క్షేత్రం ఉంది. ★ నెల్లూరు జిల్లా ఉదయగిరిలో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలను స్థాపించారు.

★ లాంలోని కమ్యూనిటీ సైన్స్ కళాశాలకు ఐసీఏఆర్ నుంచి రూ. 46 లక్షలు విడుదలయ్యాయి. ఇంకా పలు విభాగాల్లో నూతన ప్రాజెక్టులను సాధించడంతో అభివృద్ధి సాధించినట్లు వివరించారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 199, చికెన్ స్కిన్‌లెస్ - 219.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

శైవక్షేత్రంలో కార్తిక శోభ

హారతి ఇస్తున్న శివస్వామి

తుళ్లూరు, న్యూస్‌టుడే : కార్తిక మాసం సందర్భంగా తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో గురువారం భక్తులు పూజలు నిర్వహించారు. శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి ఆధ్వర్యంలో కృష్ణానదికి వేదపండితులు పంచ హారతులు ఇచ్చారు. భక్తులు శివలింగాల వద్ద దీపారాధన చేసి పూజలు నిర్వహించారు. రాత్రికి రాజ రాజేశ్వరి దేవి, కోటి లింగేశ్వర స్వామి శాంతి కల్యాణం చేశారు.

కేఎల్‌యూను సందర్శించిన రట్జర్స్ బిజినెస్ స్కూల్ సహాయ డీన్

తాడేపల్లి, న్యూస్‌టుడే : తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్‌యూ విశ్వ విద్యాలయాన్ని న్యూజెర్సీలో భాగమైన రట్జర్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ డీన్ థామస్ హిల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై పరిశోధనతో కూడిన విద్య వల్ల ఉపయోగాలను చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు వివరించారు. కేఎల్‌యూ, రట్జర్స్ బిజినెస్ స్కూల్ మధ్య సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ, డాక్టర్ పీవీఆర్ ప్రసాదరావు, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

స్వాధీనం చేసుకున్న బియ్యం వద్ద అధికారులు

మేడికొండూరు, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. గురువారం తెల్లవారుజామున గుంటూరు నుంచి మినీలారీలో చౌక బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అధికారులకు సమాచారం అందింది. పేరేచర్లలో మినీ లారీ సోదా చేయగా.. అనుమతి లేకుండా తరలిస్తున్న 80 బస్తాల్లో 40 క్వింటాళ్ల చౌక బియ్యం కనిపించాయి. గుంటూరు నుంచి బియ్యం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడి తీసుకెళ్తున్నట్లు తెలిసింది. బియ్యం, లారీ స్వాధీనం చేసుకుని మేడికొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. తాడికొండ నియోజకవర్గ సీఎస్‌డీటీ దేవరాజ్ ఫిర్యాదు మేరకు కొమెరపూడికి చెందిన మినీ లారీ చోదకుడు కట్టా ప్రదీప్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బొట్టు బొట్టు ఒడిసిపట్టేలా.. భూగర్భ జలం పెరిగేలా..

- రాజధానిలో మూడు రిజర్వాయర్ల నిర్మాణ పనుల్లో పురోగతి
- ఇప్పటికే పూర్తయిన శాఖమూరు జలాశయం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

వర్షపునీటిని ఒడిసి పట్టడమే కాకుండా భూగర్భ జలాల సంరక్షణతో పాటు రాజధానిలోని ప్రజల అవసరాలకు తగ్గట్టు నీటి వనరుల సంరక్షణ, రాజధాని ముంపు నివారణ పథకాన్ని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపట్టింది. కొండవీటి వాగు, పాలవాగు నుంచి వచ్చే వర్షపు, వరదనీటిని సంరక్షించేందుకు ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. రాజధాని అమరావతిలో నాలుగు రిజర్వాయర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే శాఖమూరు వద్ద 440 ఎకరాల్లో ప్యాకేజీ-1 కింద నిర్మాణం పూర్తి చేశారు. దీంతో పాటు కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేసేందుకు రూ.480 కోట్లు వెచ్చించనున్నారు. ఇందులో 0.3 టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు రిజర్వాయర్‌ను ఏడీసీఎల్ పూర్తి చేసింది.

★ నీరుకొండలో ప్యాకేజీ -3 కింద రూ.487 కోట్లతో కొండవీటి వాగు పక్కనే 44 ఎకరాల్లో 0.4 టీఎంసీ, కృష్ణాయపాలెం (పెనుమాక) గ్రామ పరిధిలో 190 ఎకరాల్లో ప్యాకేజీ-2 కింద గ్రావిటీ కెనాల్ ఏర్పాటుకు రూ.315 కోట్లతో రిజర్వాయర్ నిర్మించి అందులో 0.1 టీఎంసీ నీటిని నిల్వ చేయాలని సంకల్పించారు. పనులన్నీ వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.

పెనుమాక వద్ద రిజర్వాయర్ నిర్మాణ పనులు

★ వీటితో పాటు రాజధానిలో విస్తరించిన కొండవీటి వాగు, పాలవాగు విస్తరణ పనులు చేపట్టారు. రెండు వాగుల నుంచి వచ్చే నీటిని రిజర్వాయర్లకు మళ్లించి, కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. మూడు రిజర్వాయర్లలో 0.53 టీఎంసీలు నిల్వ చేయాలని నిర్ణయించారు. 16.7 కిలోమీటర్లు పాలవాగు విస్తరణ, కొండవీటి వాగు 23.85 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. ఈ పనులు వేగంగా చేస్తున్నారు.

★ నెక్కల్లు నుంచి శాఖమూరు, నీరుకొండ, పెనుమాక వరకు పనులు చేపట్టి నిర్మాణం చేపట్టే రిజర్వాయర్లకు అనుసంధానం చేస్తే వాటిలోని నీరు రిజర్వాయర్లకు చేరుతుంది. పాలవాగు దొండపాడు నుంచి రాయపూడి, మందడం, వెంకటపాలెం నుంచి వచ్చి పెనుమాక రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే పనులు నిర్వహిస్తున్నారు. నీరుకొండలో పనులు పూర్తవుతున్న క్రమంలో వర్షాల వల్ల నీరు చేరింది. దాదాపుగా 50 శాతం పనులు పూర్తి చేశారు. కృష్ణాయపాలెం (పెనుమాక) వద్ద పనులు వేగంగా చేస్తున్నారు. మార్చి లోగా పనులు పూర్తి చేయాలని ఏడీసీ లక్ష్యంగా పెట్టుకుంది. పనులు వేగం పుంజుకున్నాయని ఏడీసీఎల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

నగరపాలక ప్రత్యేకాధికారి ఉద్యోగ కాలం పొడిగింపు

తాడేపల్లి, మంగళగిరి : మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేకాధికారిగా కొనసాగుతున్న కమిషనర్ అలీంబాష ఉద్యోగకాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 2 వరకు ఆయన కొనసాగుతారని ఉత్తర్వులు ఇచ్చారు.

ఒంటరితనం.. భరించలేక బలవన్మరణం

కాట్రపాడు (వట్టిచెరుకూరు): మండలంలోని కాట్రపాడులో వృద్ధాప్యం, ఒంటరితనం భరించలేక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ రామానాయక్ వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మాకినేని నాగేశ్వరరావు (72) వృద్ధాప్యంతో పాటు ఒంటరిగా జీవనం సాగించేవారు. ఈయన భార్యతో విడిపోయారు. ఈ నేపథ్యంలో ఆయనకు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం వేకువజామున పురుగుమందు తాగారు. ఉదయం నోటి నుంచి నురగలు రావడం చూసిన బంధువులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మేనల్లుడు లావు రామకృష్ణ ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

తెదేపా కార్యకర్తకు ఆర్థిక సాయం

బాషకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు

మేడికొండూరు, న్యూస్‌టుడే : తెదేపా కార్యకర్తకు ఆర్థిక సాయం అందింది. మండలంలోని సిరిపురానికి చెందిన అబ్దుల్ బాష (నన్నే) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి బాషాకు రూ.2.50 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే గురువారం సిరిపురంలో నాయకులతో కలిసి ఆ చెక్కును అతడికి అందించారు. వరగాని పీఏసీఎస్ ఛైర్మన్ కడియాల గణేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మర్రిపూడి రాంబాబు, నార్నె శ్రీనివాసరావు, మలిపెద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠోత్సవ పూజలు

పూజల్లో పాల్గొన్న దంపతులు

గోగులమూడి (పెదనందిపాడు), న్యూస్‌టుడే : గోగులమూడిలో నూతనంగా నిర్మించిన ఆరామ క్షేత్రంలో మహాగణపతి, పంచశీర్ష నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ గురువారం నిర్వహించారు. జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి పర్యవేక్షణలో దంపతులు గోపూజ, గణపతి పూజ, అఖండ స్థాపన, పుణ్యాహవచన మంటప పూజలు చేశారు. వాస్తుహోమంలో పాల్గొన్నారు. మూలతంత్ర హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కుర్ర శివనాగ ప్రసాద్, కుర్రా వేణుగోపాలరావు, గౌరి శంకరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు ప్రారంభం

కట్రపాడు (పెదనందిపాడు), న్యూస్‌టుడే : పెదనందిపాడు మండలం కట్రపాడులో జడ్పీ నిధులు రూ.6 లక్షలతో సర్పంచి అనంత దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆధునికీకరించిన అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచికి అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు జరీనా, ఉప సర్పంచి సులోచన, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పొలంలో నీరు.. ఎలా వేసేది పైరు?

పెదనందిపాడు, న్యూస్‌టుడే

పెదనందిపాడు మండలంలో బీడుగా పొలాలు

మొంథా తుపాను ప్రభావంతో అధిక వర్షాలు కురిసి పొలాలు చెరువులుగా తయారై బీళ్లుగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ పొలాలు ఆరేదెప్పుడు.. వ్యవసాయ పనులు చేసేదెప్పుడోనని ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయంలో ఈ ఏడాది ఇంత వరకు ఆదాయం లేదని.. వాన ముంచెత్తడంతో పత్తి, వరి, మిర్చి, సోయా చిక్కుడు, మినుము పైర్లు దెబ్బతిన్నాయని రైతులు పేర్కొన్నారు. సాగుకు చేసిన అప్పులు తీరే మార్గం కనపడటం లేదని వాపోతున్నారు. ఇప్పటికి కొన్ని పొలాల్లో నీరు నిలిచి ఉన్నట్లు చెప్పారు. గత ఏడాది వేసిన బర్లీ పొగాకు ఇప్పటికీ సరైన ధర లేక అమ్మలేదని తెలిపారు. శనగ, మొక్కజొన్న వేద్దామంటే ప్రస్తుతం వీలు పడే పరిస్థితి లేదంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పరిశీలించి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి విజ్ఞప్తి చేస్తున్నారు. 33 శాతం పంట దెబ్బతింటేనే సాయం అందిస్తామని అనడం భావ్యం కాదంటున్నారు. రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని రైతాంగం కోరుతోంది.

తరుణం ముగుస్తోంది



వారం రోజుల్లో వ్యవసాయ పనులు చేసి శనగ వేస్తేనే ఉపయోగం ఉంటుంది. కానీ పొలాలు ఆరక ఆలస్యం అయ్యే పరిస్థితి ఉంది. తరుణం మించాక శనగ వేస్తే దిగుబడి తగ్గి నష్టపోయే ప్రమాదం ఉంది. వ్యవసాయం కోసం కూడా అదనపు ఖర్చు భరించాల్సి వస్తోంది. ప్రభుత్వం సహాయం అందించాలి. లేకుంటే సాగు చేయలేం.

-బి.కామేశ్వరరావు, రైతు, నాగులపాడు

ఈనెలలో వేస్తేనే ఉపయోగం



ఈనెలలో శనగ పైరు వేస్తేనే ఉపయోగం. అయితే వాతావరణం అనుకూలించడం లేదు. నల్లరేగడి భూములు కావడంతో త్వరగా ఆరడం లేదు. ఇప్పటికి కొన్ని పొలాల్లో నీరు నిలిచి ఉంది. పత్తి పూత, పిందె రాలింది. ఆశలు వదులుకున్నాం. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. -బ్రహ్మయ్య, రైతు, వరగాని

రోడ్డెక్కడో వెతుక్కో.. కింద పడకుండా చూసుకో

ఫిరంగిపురం- 113 తాళ్లూరు మధ్య రహదారి ఇలా..

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లెలు ప్రగతికి దూరమయ్యాయి. ముఖ్యంగా గ్రామాలను అనుసంధానం చేసే రోడ్లు అభివృద్ధికి నోచుకోక పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయి. పలు చోట్ల గుంతలు పడ్డాయి. చివరకు గోతులుగా మారాయి. అక్కడక్కడా రోడ్లు కోతకు గురయ్యాయి. పలు చోట్ల కంకరరాళ్లు బయటకు వచ్చాయి. దీంతో వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలుస్తోంది. చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయి. దీనికి తోడు రాత్రిళ్లు కనిపించక ప్రమాదాలకు దారి తీస్తోంది. గోతుల కారణంగా చోదకులకు వెన్నెముక సమస్య వస్తోంది. సంబంధిత అధికారులు రోడ్లు బాగు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు

నెహ్రూనగర్ (గుంటూరు) : గుంటూరు నగరంలో గురువారం రాత్రి పోలీసులు శ్వాస పరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహించారు. నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు శ్వాస పరీక్షలు చేసి.. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి.. కేసులు నమోదు చేశారు.

బహిరంగ ప్రకటన

ఇటీవల ప్రచురించబడిన పబ్లిక్ నోటీసులో తాడికొండ శేషయ్య గారి మానసిక పరిస్థితి సరిగా లేదని, ఆయన నుండి బలవంతంగా [illegible]

ఇట్లు: పొన్నెకంటి మల్లికార్జునరావు, అడ్వకేట్
గుంటూరు. సెల్: 90329 03285

బహిరంగ ప్రకటన

[illegible]

మంగళగిరి
ది.07-11-2025
ఇట్లు: వాకా రామగోపాలగౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్ నెం. 98481 16475

కలుషిత ఆహార ఘటనపై విద్యాశాఖ మంత్రి స్పందించాలి

ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి మండలం నీరుకొండ వద్ద ఉన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించాలని ఎస్ఎఫ్ఐ కోరింది. ఈమేరకు ఎస్ఆర్ఎం విద్యార్థులకు సంఘీభావంగా మంగళగిరిలో నేతలు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా యూనివర్సిటీలో విద్యార్థులకు వడ్డించే ఆహారంలో నాణ్యత లేదని ఆందోళన చేసిన వారిని యాజమాన్యం బెదిరింపు ధోరణితో అణిచి వేసేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. రూ.లక్షల్లో ఫీజు వసూళ్లు చేస్తూ కనీసం నాణ్యమైన భోజనం కూడా అందించక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. భవిష్యత్తులో ఈ పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌కుమార్, సమీర్ తదితరులు నాయకత్వం వహించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేరా?

తుళ్లూరు, న్యూస్‌టుడే : అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ వసతి గృహాల్లో యాజమాన్యం అపరి శుభ్రమైన, నాణ్యత లేని ఆహారాన్ని పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి ఓ ప్రకటనలో తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. విద్యార్థులకు సరైన ఆహారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నైపుణ్యాలు సాధిస్తేనే విజయం

విద్యార్థికి పుస్తకాన్ని అందజేస్తున్న లక్ష్మణరావు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : విద్యార్థులు నైపుణ్యాలు సాధిస్తేనే పోటీ పరీక్షలు విజయవంతంగా రాయగలరని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. నాట్స్ సహకారంతో కేంద్ర ప్రతిభా ఉపకార వేతన అర్హత పరీక్షకు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు సాధన చేసేందుకు రూపొందించిన పుస్తకాన్ని ఆయన స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో అతిథులతో కలసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకాన్ని రూపొందించేందుకు సహకరించిన నాట్స్ పూర్వ అధ్యక్షుడు నూతి బాపయ్య చౌదరి, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీహరి, ఛైర్మన్ ప్రశాంత్‌ను ఆయన అభినందించారు. 8వ తరగతి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. సమావేశానికి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బాపయ్య చౌదరి తల్లిదండ్రులు సుబ్బారావు, సీతాదేవి, గుర్రం జాషువా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టు రామారావు, పారిశ్రామికవేత్తలు శేషగిరిరావు, కృష్ణ, రాఘవయ్య, మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ప్రిన్సిపల్ వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత బకాయిలు చెల్లించాలంటూ నిరసన

నినాదాలు చేస్తున్న ఎయిమ్స్ కార్మికులు

మంగళగిరి, న్యూస్‌టుడే : ఎయిమ్స్‌లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులు, కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన గురువారం మూడో రోజు కొనసాగింది. మంగళగిరి నుంచి ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో కార్మికులు నిరసన తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్ఎస్ చెంగయ్య దీనికి అధ్యక్షత వహించారు. గుత్తేదారు కార్మికులకు వేతనాలు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి నెలా 5 లోగా చెల్లించాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి నివాళి

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే : ఫిరంగిపురానికి చెందిన తెదేపా కార్యకర్త గోలి బాలజోజి (62) దినకర్మ గురువారం నిర్వహించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బాలజోజి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మునగ విత్తనాలు పంపిణీ

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు మండలం వరగానిలో గురువారం ఉపాధి హామీ పథకం కింద మునగ సాగు నిమిత్తం రైతులకు పీకేఎంఐ మునగ విత్తనాలను వెలుగు శాఖ ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది చారుశ్రీ, ఎంపీఈవో శ్రావణి, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సత్కారం

మహేంద్రను సత్కరిస్తున్న కరస్పాండెంట్ చిరంజీవి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే : సీకే జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి కట్టె పోగు మహేంద్ర జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడంతో కళాశాల కరస్పాండెంట్ గంజి చిరంజీవి గురువారం విద్యార్థిని సత్కరించారు. మధ్యప్రదేశ్‌లో ఈనెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించే పోటీలకు విద్యార్థి హాజరవనున్నాడు. అండర్- 17 విభాగంలో చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు చింతకింది కనకయ్య, ప్రిన్సిపల్ అత్తోట రత్నబాబు, ఫిజికల్ డైరెక్టర్ తగరం రవి పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

చిన్నారికి కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

తాడికొండ, న్యూస్‌టుడే : తాడికొండ బస్టాండ్ ఆవరణలో భగవాన్ శ్రీసత్య సాయి బాబా కళాశాల ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్య తేజోమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మానవ జీవన విధానంలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైనంత వరకు ఇంటి భోజనం ఉత్తమమని అన్నారు. పోషకాహార పదార్థాల గురించి వివరించారు. అనంతరం ప్రజలకు మధుమేహం, రక్తపోటు, ఈసీజీ, కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి వేణుబాబు, అధ్యాపకులు సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

కిట్స్ ఆచార్యుడికి పురస్కారం

శ్యామ్ సుందరరావును అభినందిస్తున్న సుబ్బారావు

వింజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే : వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం ఆచార్యుడు శ్యామ్ సుందరరావు ఇటీవల ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆయన్ను కిట్స్ ఛైర్మన్ కోయి సుబ్బారావు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, కార్యదర్శి కోయిశేఖర్ మాట్లాడుతూ శ్యామ్ సుందరరావు ఇదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. శ్యామ్‌ను అభినందించిన వారిలో సంచాలకుడు హరిబాబు, ప్రిన్సిపల్ పి.బాబు ఉన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం శ్రీ మహాగణపతియే నమః | ఓం శ్రీం సాం శరవణభవాయ నమః

శ్రీ మహాగణపతి, శ్రీ పంచశీర్ష నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానము

ది.07-11-2025 శుక్రవారం ఉదయం గం.11-50 ని॥లకు,
గోగులమూడి గ్రామము, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా

మాచే నూతనముగా నిర్మించబడిన ఆరామక్షేత్రము నందు శ్రీ మహా గణపతి, శ్రీ పంచశీర్ష నాగేంద్ర స్వామి వార్ల యంత్ర, బింబ చరప్రతిష్ఠా మహోత్సవము అత్యంత వైభవోపేతముగా దైవజ్ఞ "ఆగమవాస్తువిశారద" "స్వర్ణ కంకణ గ్రహీత" "కనకాభిషిక్త" "అర్ష విజ్ఞాన సరస్వతి" బిరుదాంకితులు డా॥ జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి గారి పర్యవేక్షణలో "500వ ప్రతిష్ఠ" జరుగును...

డా॥ జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి గారు

కావున తామెల్లరూ ఈ ప్రతిష్ఠా మహోత్సవమునకు విచ్చేసి స్వామి వార్ల అనుగ్రహమునకు పాత్రులు అగుదురు గాక.

ది.7-11-2025 శుక్రవారం మధ్యాహ్నం గం.12-30 ని॥లకు "అన్నసంతర్పణ" జరుగును.

ఇట్లు - తమ విధేయులు
కుర్రా శివనాగ ప్రసాద్,
కుర్రా గౌరీ శంకరరావు,
కుర్రా వేణుగోపాలరావు
కుర్రా నాగేశ్వరరావు మరియు కుర్రా బ్రదర్స్

శ్రీ మహాగణపతి, శ్రీ పంచశీర్ష నాగేంద్రస్వామి వార్ల ఆరామక్షేత్ర నిర్మాణ మరియు ప్రతిష్ఠా కమిటీ
గోగులమూడి గ్రామము, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా. Cell : 957337 1444, 9650 806 132, 78939 67628, 98492 23025

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

దుస్తులు అందిస్తున్న రాధిక, రామ అప్పలనాయుడు, ఏసుబాబు

కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పారిశుధ్య కార్మికులు విధిగా యూనిఫాం ధరించి విధులు నిర్వహించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 301 మంది కార్మికులకు రెండు జతల యూనిఫాం అందించారు. ఇన్‌ఛార్జి సహాయ కమిషనర్, ఎంహెచ్‌వో డాక్టర్ ఏసుబాబు పాల్గొన్నారు.

ఘనంగా తెప్పోత్సవం

పొన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధి బ్రాహ్మణకోడూరులో వెలసిన నాగారపమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా గురువారం రాత్రి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తెప్పోత్సవాన్ని తిలకించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..



నిమ్మకాయల	ధరలు	రూ..
	అత్యధికం:	900
	అత్యల్పం:	600
	సగటు:	700

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని 5వ వార్డు ఎన్ఎన్‌టీ స్కూల్ సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు చాలా ఇబ్బందికరంగా ఉంది. **- మహేష్ స్థానికుడు**

✔ పాడైపోయిన వీధి దీపాలను బాగు చేయించే విధంగా చర్యలు తీసుకుంటాం. **-షేక్ హసీనా, సహాయ ఇంజినీరు**

? పొన్నూరు 20వ వార్డు శివారులో చెత్త పేరుకుంది.

- డి.రామయ్య, 20వ వార్డు

✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి

? తెనాలి పట్టణం ప్రకాశం బజార్ మలుపు నుంచి టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు ఉన్న ప్రధాన మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. వైద్యశాలలకు వచ్చిపోయే వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. **- ప్రకాష్, నవీన్ - తెనాలి**

✔ మురుగు పారుదలకు చర్యలు తీసుకుంటాం.

- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్

స్పందనకు వందనం

పట్టణ పరిధి ముబారక్ నగర్‌లోని మురుగు నీటి కాలువలో చెత్త పేరుకుందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులతో తొలగింపజేశారు. తెనాలి పట్టణ పరిధి పరిమిడొంక, నందుల పేట పబ్లిక్ స్కూల్ రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మరమ్మతులు చేసి దీపాలు వెలిగించారు.

- న్యూస్‌టుడే, పొన్నూరు, తెనాలి టౌన్

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్‌పై కార్యశాల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో డీఎస్ఐఆర్-ప్రిజమ్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లపై విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆచార్యులు జ్యోష్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో వచ్చే వినూత్న ఆలోచనలను అంకుర పరిశ్రమలుగా మార్చేందుకు టిప్ ఔట్‌రీచ్ కమ్ క్లస్టర్ ఇన్నోవేషన్ సెంటర్ ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఐక్యూఏసీ సంచాలకులు డాక్టర్ కృష్ణ సత్య, అధ్యాపకులు కస్తూరి, శ్రీనివాసరావు, నస్రీన్, మారుతీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులు గోతులమయం.. ప్రయాణం భారం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పొన్నూరు, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామాలను అనుసంధానం చేసే రహదారులు గోతులమయంగా మారాయి. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిర్వహించడానికి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని నిడుబ్రోలు- వడ్డిముక్కల వెళ్లే రోడ్డు, చింతలపూడి- వడ్డిముక్కల, చింతలపూడి- కసుకర్రు, పాండ్రపాడు- పెద ఇటికంపాడు, జీబీసీ రహదారి- మన్నవ, పచ్చలతాడిపర్రు- దొప్పలపూడి, జీబీసీ రహదారి- నండూరు ఇలా ప్రధాన రోడ్లు వర్షాలకు దెబ్బతిని అధ్వానంగా మారాయి.

అంచులు కోతకు గురై..: కొన్ని మార్గాల్లో గోతులు ఏర్పడ్డాయి. చిన్నపాటి వాన కురిసిన వాటిలో నీరు చేరుతున్నాయి. దీంతో అటువైపు ప్రయాణించే వారికి గోతులు ఉన్న సంగతి తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. సైలెన్సర్లలోకి నీరు వెళ్లి వాహనాలు పాడైపోతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. మరలా వాటిని మరమ్మతులు చేయించడానికి రూ.వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. కొన్ని చోట్ల రహదారి అంచులు కోతకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందిగా ఉంటుందని చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని ఆయా రోడ్లకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధ్వానంగా వడ్డిముక్కలకు వెళ్లే రోడ్డు

ప్రతిపాదనలు పంపించాం

జీబీసీ రహదారి నుంచి నండూరు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి నిధులు మంజూరు అయ్యాయి. మరికొన్ని రహదారులకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- అన్సారీ, పంచాయతీరాజ్ డీఈ

మేలుజాతి లేగదూడల ప్రదర్శన

ప్రారంభిస్తున్న సర్పంచులు, అధికారులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తెనాలి మండలం పెదరావూరులో గురువారం మేలు జాతి లేగ దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పెదరావూరు, జగ్గడిగుంటపాలెం సర్పంచులు రమాదేవి, బాలాజీ, డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ సుధాకర్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ రెండు గ్రామాలకు చెందిన 56 మంది రైతులు తమ 68 దూడలను పోటీల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు వివరించారు. డాక్టర్లు నాగిరెడ్డి, చలపతిరావు, మౌనిక, అనూష, ముజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

పొన్నూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించే ప్రక్రియలో అధికారులు, సిబ్బంది భాగస్వాములు కావాలని జేసీ అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. పొన్నూరు లయన్స్ క్లబ్‌లో వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ధాన్యం కొనుగోలుపై గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణ సమయంలో సాంకేతిక సిబ్బంది చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ధాన్యం తేమ శాతంపై రైతులకు పూర్తిగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. గోనె సంచులు ముందుగా రైతు సేవ కేంద్రాలకు తరలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మిల్లర్లను కోరారు. ప్రతి ఒక్కరూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తులసి, జీసీఎస్ఎస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం

పెదకాకాని, న్యూస్‌టుడే: ఇటీవల వరదల కారణంగా నంబూరు శివారులోని చెరువులో పడి మృతి చెందిన నేలపాటి భరత్(14) తల్లిదండ్రులకు రూ.5 లక్షల పరిహార చెక్కును ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గురువారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఈ పరిహారం అందేలా చూసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తహసీల్దార్ కృష్ణకాంత్, తెదేపా నేతలు వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి తండ్రికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

వైభవంగా వేంకటేశ్వరస్వామి ఊరేగింపు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేక వాహనంపై ఉంచి పట్టణ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ఎదగాలని.. తమను విజయతీరాలకు చేర్చేందుకు దోహదపడిన తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని ప్రముఖ సినీ సంగీత దర్శకులు సాలూరి వాసురావు విద్యార్థులకు సూచించారు. తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద కేంద్రీయ విద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతో పాటు సంగీతం, నృత్యం వంటి కళారంగాల్లోనూ రాణించాలని కోరారు. మండల స్థాయి చెకుముకి పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యాసంస్థల అధినేత రావిపాటి వీరనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామారావు, గుత్తా వెంకటరత్నం, ఈదర వెంకటపూర్ణచంద్, బొల్లిముంత కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న వాసురావు, వీరనారాయణరావు, తదితరులు

సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంపై అభ్యంతరం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వార్డు కమిటీల నియామకానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 32వ వార్డులో వైకాపా నాయకులు సమావేశం నిర్వహించటంపై ఆ వార్డు వైకాపా కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనిని మాజీ సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను కోరినట్లు తెలిపారు. తాను కోరినట్టు జరగకుంటే గత ప్రభుత్వంలో వైకాపా కార్యకర్తలకు నకిలీ పట్టాల పంపిణీ విషయాన్ని బహిర్గతం చేయనున్నట్టు హెచ్చరించారు.

శ్రీనివాసరావుకు ఉద్యోగోన్నతి



తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి ఆరోగ్య విభాగంలో పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3గా ఉద్యోగోన్నతి పొందారు. ఆయన్ను మంగళగిరి తెనాలి మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. తెనాలి, బాపట్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేట పలు పురపాలికల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి కమిషనర్లతో మన్ననలు అందుకున్నారు.

వాహనాల తనిఖీ

తెనాలి మండలం నందివెలుగు కూడలిలో గురువారం రాత్రి రవాణా అధికారులు, పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎంవీఐ రాఘవరావు, ఎస్సైలు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, సిబ్బంది తనిఖీల్లో పాల్గొని.. ఒకే వాహనంపై ముగ్గురు వెళ్లడం, మద్యం తాగి వాహనాలు నడపడం, ఇతర నిబంధనల ఉల్లంఘనలపై పది కేసులు నమోదు చేశారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మూడో రోజు కొనసాగిన విచారణ

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సూపరింటెండెంట్‌పై మూడో రోజు విచారణ కొనసాగింది. కమిటీ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. ఆయనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సమాధానాలు ఆధారాలతో సహా చూపించాలని కమిటీ సభ్యులు కోరగా ఇస్తానని చెప్పినట్లు సమాచారం. పూర్తి స్థాయి నివేదిక ఇచ్చేందుకు కనీసం వారం రోజులు పడుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

అప్రమత్తం కాకుంటే.. అత్యవసరమే!

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

ఆంధ్రాప్యారిస్ తెనాలిలో తాగునీటి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన పైపులైన్ల తీరు ప్రమాణాల మేరకు లేదు. దీంతో తరచూ పైపులు తెగిపోవడం, భూగర్భంలోనివి దెబ్బతిని తాగు నీరు వృథాగా పోతోంది. నీరు కలుషితం అయ్యే ప్రమాదం కూడా పొంచి ఉంది. పట్టణ పరిధి ఆర్ఆర్ నగర్‌లోని రాజీవ్ గృహకల్పకు దారి తీసే మార్గంలో పలుచోట్ల మంచినీటి పైపులు తెగిపోయాయి. మరో పక్క చాలా చోట్ల పైపులు మురుగు కాలువల్లోనే ఉన్నాయి. కొన్నింటికి చిల్లులు పడితే తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. దీనికి తోడు కాలువల్లో పూడిక పేరుకుని ఉండటంతో చిన్నపాటి వాన పడినా మురుగంతా రోడ్డుపైనే తిష్ఠ వేస్తుంది. ఆ నీరు తాగునీటి పైపుల మీద నుంచే ప్రవహిస్తోంది. ఈ సమస్య ఇలానే కొనసాగితే అత్యవసర ఆరోగ్య స్థితికి పరుగులు తీయాల్సిందే. పట్టణంలోని అన్ని కాలనీల్లో తాగునీటి విడుదల సమయంలో అధికారులు క్షేత్ర పరిస్థితిని పరిశీలించి, సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా తమ ఇళ్లకు నీటిని అందించే వ్యక్తిగత పైపుల లీకేజీలు, ఇతర సమస్యలను స్థానికులు గుర్తించి సరిచేయించుకోవాలి.

మురుగులోనే మంచినీటి పైపులు

పైపులైన్ పగిలి వృథా అవుతున్న తాగునీరు

స్పందించారు.. పరిశీలించారు

స్పందనకు వందనం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : తెనాలి పట్టణ పరిధిలోని చినరావూరు సత్యనారాయణ ఉద్యానవనంలో వినియోగంలోనికి తేని వసతులపై ఈ నెల 2న 'మంత్రి చెప్పిన మమ అనిపించారు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కమిషనర్ రామ అప్పలనాయుడు స్పందించారు. వినియోగంలోకి రాని మ్యాజికల్ ఫౌంటెన్, బోటులు తదితరాలను పరిశీలించి మరమ్మతులు చేయించాలని ఇంజినీర్లకు ఆయన సూచించారు.

ఫౌంటెన్ వద్ద కమిషనర్ రామ అప్పలనాయుడు, అధికారులు

విచారణ జరిపి చర్యలు తీసుకోండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో వసతి గృహ విద్యార్థులకు బయట నుంచి తెచ్చిన ఆహారపదార్థాలు తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజన్ అయిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గండు శివ పేర్కొన్నారు. ఆయన గురువారం తెనాలిలో మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

చూసుకోకుండా వెళ్తే ప్రమాదమే..!

వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మురుగు కాలువపై ఉన్న సిమెంటు బండ పగిలి గుంత ఏర్పడింది. ఇందులో వాహనాలు, భక్తులు పడకుండా ఆలయ అధికారులు దానిపై ఇనుప రేకు వేశారు. దీన్ని చూడకుండా వాహనాలు రాకపోకలు సాగించడంతో దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. కొత్త బండ వేయించాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

చిన్నారులకు విద్యా సదస్సు

చిన్నారులతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధి చెంచుపేటలోని నారాయణ ఉన్నత పాఠశాలలో గురువారం స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయగా.. తమ పాఠ్యాంశాల్లోని విషయాలను చిన్నారులు వివరించారు. శివ నాగరాజు, కమర్‌జహాన్, శ్రీనివాసరావు, రమాదేవి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు వెంబడి నెలలుగా.. ఆశ్రమానికి తరలింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కఠెవరంలో రోడ్డు వెంబడి సుమారు 65 సంవత్సరాల వృద్ధురాలు కొన్ని నెలలుగా ఉంటోందని.. ఎవరైనా ఏదైనా ఇచ్చినప్పుడు ఓపిక ఉంటే తింటుందని లేకుంటే అలానే పడి ఉంటుందని స్థానికులు తహసీల్దార్ గోపాలకృష్ణకు బుధవారం రాత్రి సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే అక్కడికి వెళ్లి వృద్ధురాలితో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఓపిక లేక పోవడంతో తొలుత భోజనం తెప్పించారు. తన పేరు అనసూయ అని, ఇద్దరు పిల్లలు ఉన్నారని వృద్ధురాలు చెప్పారు. అంతకు మించి చెప్పలేకపోయారు. అనంతరం ఆమెను వాహనంలో పొన్నూరులోని ఆశ్రమానికి పంపారు. ఆమె కోలుకున్న తర్వాత పూర్తి వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న తహసీల్దార్

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our TENALI BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. T.SRINIVASA RAO, for further details. Mobile No. 99899-92779, Landline: 08644-224334, 222157.

ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కొల్లిపర, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు గురువారం తెలిపారు. మున్నంగి ఇసుక రీచ్‌లో అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించామని చెప్పారు. కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు అందజేశామని పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు

చేబ్రోలు, న్యూస్‌టుడే: వేజండ్లలోని ఓ మహిళకు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఇటీవల పుట్టింటికి వచ్చిన ఆమె గురువారం ఉదయం నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ నాజరుపేటలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో వన్‌టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం మధ్యాహ్నం తనిఖీ చేసింది. వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నాలుగు ఫోన్లు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

యువకుడి మృతదేహం లభ్యం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కొలకలూరు కొమ్మమూరు కాలువలో బుధవారం దూకిన 22 సంవత్సరాల యువకుడి మృతదేహం గురువారం సాయంత్రం లభించింది. పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా ఇదే గ్రామంలో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువతి మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నైపుణ్యాలు సాధిస్తేనే విజయం

విద్యార్థికి పుస్తకాన్ని అందజేస్తున్న లక్ష్మణరావు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : విద్యార్థులు నైపుణ్యాలు సాధిస్తేనే పోటీ పరీక్షలు విజయవంతంగా రాయగలరని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. నాట్స్ సహకారంతో కేంద్ర ప్రతిభా ఉపకార వేతన అర్హత పరీక్షకు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు సాధన చేసేందుకు రూపొందించిన పుస్తకాన్ని ఆయన స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో అతిథులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకాన్ని రూపొందించేందుకు సహకరించిన నాట్స్ పూర్వ అధ్యక్షుడు నూతి బాపయ్య చౌదరి, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీహరి, ఛైర్మన్ ప్రశాంత్‌ను ఆయన అభినందించారు. 8వ తరగతి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. సమావేశానికి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బాపయ్య చౌదరి తల్లిదండ్రులు సుబ్బారావు, సీతాదేవి, గుర్రం జాషువా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టు రామారావు, పారిశ్రామికవేత్తలు శేషగిరిరావు, కృష్ణ, రాఘవయ్య, మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ప్రిన్సిపల్ వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వివరాలు వెల్లడించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అందించిన సంక్షేమంపై సమగ్ర వివరాలు వెల్లడించాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ విభాగ సమన్వయకర్త షేక్.ఖలీల్ డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కేటాయించిన బడ్జెట్‌ను సైతం వెచ్చించడం లేదని.. ఇప్పటి నుంచైనా హామీలు అమలు చేయాలని ఆయన కోరారు.

సచివాలయాలకు తాళాలు వేయొద్దు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని 36వ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తాళం వేసి ఉండడంతో సిబ్బంది ఎక్కడికి వెళ్లారని ఆరా తీశారు. సర్వేకు వెళ్లారని తెలియడంతో.. సచివాలయంలో ఎవరో ఒకరు అందుబాటులో ఉండాలని.. తాళాలు వేయవద్దని స్పష్టం చేశారు.

అద్దె వాహనంలో చెత్త తరలింపు..?

తెనాలి పురపాలక పారిశుద్ధ్య విభాగానికి చెందిన 7 కంపాక్టర్లలో మోరాయించిన నాలుగు వాహనాలకు మరమ్మతుల చేయించకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారు. ఈ క్రమంలో జిందాల్ పరిశ్రమకు తరలించాల్సిన చెత్త కాస్త కంపోస్టుయార్డులో పేరుకుపోయింది. దీనిని ప్రైవేటు వాహనాల్లో జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు వాహనానికి అద్దె రూ.8 వేలు చొప్పున అధికారులు చెల్లిస్తున్నారు. వాహనాలకు మరమ్మతులు చేయించి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

నిల్వ నీటిని తొలగించరూ..

పురపాలక సంఘం పరిధి జయప్రకాష్ నగర్‌లోని నిల్వ నీటిని సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోందని.. విష పురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే తొలగించి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)**

స్మృత్యంజలి



కీ॥శే॥ కొండవీటి రామారావు గారు
జననం: 14-06-1941 మరణం: 07-11-2024

మంచి మనస్సుతో ఆప్యాయత, అనురాగాలు పంచుతూ కుటుంబ సభ్యుల ఉన్నతికై మీ కృషి, ప్రోత్సాహం సదా స్మరణీయం మీ జ్ఞాపకాలతో...

కుటుంబ సభ్యులు

గుంటూరు తూర్పు

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు సమయ పాలన తప్పక పాటించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. జకీర్ హుస్సేన్ నగర్‌లోని 9వ నంబర్ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టిక, వివిధ కార్యదర్శుల రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఎంత మంది సెలవులో ఉన్నారు, ఎందరు విధులకు హాజరయ్యారని ఆరా తీశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సచివాలయాల ఉద్యోగులకు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమన్నారు. ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ గందరగోళంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇకపై విజన్ యూనిట్లుగా సచివాలయాలు సేవలు అందిస్తాయని వివరించారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి..(కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 26, వంగ 48, బెండ 40, పచ్చిమిర్చి 25, కాకర 33, క్యారెట్ 72, క్యాబేజీ 28, బీర 30, దొండ 48, బంగాళాదుంప 28, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుడు 54, దోస 23, పొట్ల 38, దుమ్మదుంప 26, మునగ 8, గోంగూర 10, తోటకూర 20, చుక్కకూర 19, కొత్తిమీర 30, బీట్‌రూట్ 44, కీర 34, క్యాప్సికం 64, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 74, సొర 28, అరటి 7 -న్యూస్‌టుడే, పట్నంబజారు

ఘన వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం

నగరంలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ చెత్త

నగరపాలకసంస్థ(గుంటూరు), పట్టాభిపురం, న్యూస్‌టుడే

కాల్వ పూడికలో బయటపడిన ప్లాస్టిక్ వ్యర్థాలు

సగం వీధుల్లోనే

నగరంలో స్వచ్ఛతకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నా ఘన వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇంటింటి చెత్త సేకరణతోపాటు వాణిజ్య ప్రాంతాల్లో నిషిద్ధ ప్లాస్టిక్, పాలిథిన్, ఒకసారి వినియోగించి పడేసే వస్తువులపై అవగాహన కల్పించి చెత్తను కాల్వల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్, పాలిథిన్ మెటీరియల్‌తో తయారు చేసిన వస్తువులను జీఎంసీ సిబ్బంది సేకరించి వాటిని పొన్నూరు రోడ్డులోని మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ(ఎంఆర్ఎఫ్) సెంటర్‌కు పంపాల్సి ఉంది. కానీ ఈ విధానం పక్కాగా అమలుకు నోచుకోవడం లేదు. పాడైన ప్లాస్టిక్, ఇతర లోహపు వస్తువులు, చెత్తను మొత్తం నాయుడుపేట జిందాల్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటుకు తరలిస్తున్నారు. ఎంఆర్ఎఫ్ సెంటర్‌కు చాలా తక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలను మాత్రమే చేరేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన చెత్తను రీసైక్లింగ్‌కు పంపేందుకు అధికారులు చెత్తనంతటినీ ప్రెస్సింగ్ చేసి వాటిని విక్రయించి వచ్చిన మొత్తాన్ని జీఎంసీకి జమ చేయాల్సి ఉంది. కానీ ఈవిధానాలేవీ అమలుకు నోచుకోవడం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 57 డివిజన్లు ఉండగా, 10లక్షల మందికిపైగా జనాభా, 2 లక్షల నివాసాలు ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న చెత్త, వ్యర్థాలు 450 మెట్రిక్ టన్నులుకాగా వీటిలో 6 నుంచి 10 శాతం వరకు ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు ఉంటున్నాయి.

ప్లాస్టిక్ వ్యర్థాలకు రిడ్యూజ్, రీసైక్లింగ్ వంటి విధానాలు అవలంబించాల్సిన జీఎంసీ అధికారులు వాటిని కాగితాలకే పరిమితం చేస్తున్నారు. నగరంలో 30 నుంచి 40 టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తుండగా వీటిలో సగానికి పైగా వీధులు, సైడు కాల్వల్లోకి చేరుతున్నాయి. దీంతో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు తీవ్రంగా ఇబ్బందులు వస్తున్నాయి. నీరు రహదారులు, ఇళ్లల్లోకి ప్రవేశించి ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. శానిటరీ డివిజన్ వారీగా పక్కాగా ఇంటింటి చెత్త సేకరణ, దుకాణాల వద్ద వ్యర్థాలను సేకరించి ప్లాస్టిక్, సింథటిక్ వ్యర్థాలను ఎంఆర్ఎఫ్ సెంటర్‌కు తరలించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాగితాల్లోనే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల కోసం కాకుండా మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను పక్కాగా వినియోగంలోకి తెస్తే నగరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థంగా సేకరించడంతోపాటు రీసైక్లింగ్ పంపేందుకు వీలవుతుంది. తద్వారా జీఎంసీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు ఘన వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న డీసీ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : గొలుసు దుకాణాలు నిర్వహిస్తే షాపు లైసెన్సు రద్దు చేయాలని ఎక్సైజ్ డీసీ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో గుంటూరు, పల్నాడు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. డీసీ మాట్లాడుతూ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయించాలని స్పష్టం చేశారు. గొలుసు దుకాణాలు లేకుండా చూడాలని, పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏసీలు, ఈఎస్‌లు, ఏఈఎస్‌లు, సీఐలు పాల్గొన్నారు.

వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ సందర్శన

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఘన వ్యర్థాలను పర్యావరణహితంగా నిర్వహించడానికి, నగరాల్లో డంపింగ్‌యార్డులు లేకుండా చేయడానికి వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు దోహదపడతాయని తమిళనాడు పురపాలకశాఖ డైరెక్టర్ పి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ స్టడీ టూర్‌లో భాగంగా గురువారం గుంటూరు వచ్చిన తమిళనాడు డీఎంఏ, మధురై కార్పొరేషన్ కమిషనర్ చిత్రవిజయన్, హోసూర్ కార్పొరేషన్ ఈఈ విక్టర్ జ్ఞానరాజ్, ఏఈ(డీఎంఏ) రవిచంద్రన్‌లు కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేట వద్ద వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటును పరిశీలించారు. ప్లాంటు సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏపీ మున్సిపాలిటీల నుంచి చెత్త వస్తుంది, ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తయిన విద్యుత్తు వినియోగం వంటి విషయాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాల నుంచి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంటు నిర్వహణలో, వ్యర్థాల తరలింపు ప్రక్రియలో జీఎంసీ నోడల్ కార్పొరేషన్‌గా ఉన్నామన్నారు. రోజూ సుమారు 4 వందల టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. దీనివల్ల గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డుల అవసరం లేదన్నారు. ఏటుకూరు రోడ్డులోని వెట్, విండ్రో, వర్మీకంపోస్ట్ యూనిట్ల ద్వారా ఘన వ్యర్థాలను నిర్దేశిత ఎస్ఓపీ మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం డీఎంఏ బృందం జిందాల్ ప్లాంటు పూర్తి వివరాల డాక్యుమెంట్‌ను అందించాలని సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా ప్లాంటు ఆవరణలో డీఎంఏ బృందం, నగర కమిషనర్ మొక్కలు నాటారు. పర్యటనలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, జిందాల్ ప్లాంటు ఏపీ అధ్యక్షులు ఎంవీ చారి బృందం పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు తలసేమియా బాధితులకు నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ద్వారా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఇప్పటి వరకు 50 సార్లు రక్తదానం చేసిన ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్‌ను అభినందించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 11 ఏళ్లుగా శిబిరాలు నిర్వహించి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని చైతన్య విద్యా సంస్థల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించగా.. 10 వేల మంది వరకు రక్తదానం చేశారన్నారు. కేకు కోసి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, డీన్లు కిశోర్, చంద్రశేఖర్, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం

స్వామికి రూ.50 వేల నగదు సమర్పిస్తున్న శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్పయాగం నిర్వహించారు. ఆలయ పాలకవర్గం సహాయ, సహకారాలతో కొండబోలు శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతుల సౌజన్యంతో కార్తికమాసాన్ని పురస్కరించుకొని పుష్పయాగం జరిగింది. తొలుత మూలవిరాట్టుకు పవిత్ర జలాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పూజలు, అలంకరణ జరిగాయి. చామంతి, గులాబీ, లిల్లీ, కలువలు, మల్లెలు, మరువం, జాజి పూలు, తులసీ దళాలతో పుష్పయాగోత్సవం జరిగింది. ఈసందర్భంగా స్వామివారికి బంగారు పంచె కోసం శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతులు రూ.50 వేలు సమర్పించారు. సాహితీవేత్త నారాయణం ప్రసాదాచార్యులు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మునిపల్లె రమణి భక్తిగీతాలాపన చేశారు.

సీనియర్ న్యాయవాది ప్రసాద్ మృతి

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది కేవీఆర్‌హెచ్ ప్రసాద్(70) గురువారం మృతి చెందారు. బార్ అసోసియేషన్‌లో గుర్తింపు పొందిన ఆయన పలు బీమా, బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా పనిచేశారు. 1980 నుంచి గుంటూరులో పనిచేస్తున్న ఆయన కొద్ది రోజుల కిందట అస్వస్థతకు గురికావడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంతాపం తెలిపారు. శుక్రవారం తమ విధులు బహిష్కరించనున్నట్లు న్యాయవాద సంఘం కార్యదర్శి పేర్కొన్నారు.

వ్యాపార విజయంలో మార్కెటింగ్ కీలకం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: వ్యాపార విజయంలో మార్కెటింగ్ కీలకమని ఆంధ్రప్రదేశ్ లఘు ఉద్యోగ భారతి అధ్యక్షుడు తులసి యోగీష్ చంద్ర అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో లఘు ఉద్యోగ భారతి, కళాశాల యాజమాన్యం కలిసి గురువారం స్ఫూర్తి ది ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పేరున కార్యశాల నిర్వహించారు. యోగీష్ చంద్ర మాట్లాడుతూ వ్యాపారవేత్తలకు సమర్థ ప్రణాళికతో పాటు మార్కెటింగ్‌పై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. కార్యశాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వీ రమణ అధ్యక్షత వహించారు. కార్యశాలలో భావ డెవలపర్స్ అధినేత కె.శ్రీధర్‌బాబు 'వ్యవస్థాపకుడిగా ఎందుకు మారాలి' అనే అంశంపై ప్రసంగించారు. ఎస్‌బీఐ ముత్యాలరెడ్డి నగర్ బ్రాంచి మేనేజర్ మణికంఠేశ్వర్, కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, ఎంబీఏ, ఎంసీఏ హెచ్‌వోడీలు డాక్టర్ చక్రవర్తి, రాజ్యలక్ష్మి, సమన్వయకర్తలు డాక్టర్ కల్యాణి, చల్లా వైష్ణవి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ లలిత, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అతిథులను నిర్వాహకులు సత్కరించారు.

జాతీయస్థాయి వక్తృత్వ పోటీలు

గెలుపొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అతిథులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గుంటూరు రూరల్ మండలం చౌడవరంలోని చిప్స్ ఫార్మసీ కళాశాలలో జాతీయ స్థాయి వక్తృత్వ పోటీలు గురువారం జరిగాయి. 'డిజిటల్ హెల్త్ రెవల్యూషన్.. ఫార్మసీ ఇన్ టెక్ ఏజ్' అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎ.రమేష్ మాట్లాడుతూ ఫార్మసీ అనేది కేవలం ఔషధాల తయారీ రంగం మాత్రమే కాదని, ఇది మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాస్త్రమని పేర్కొన్నారు. ఫార్మసిస్ట్ ఒక ఆరోగ్య సంరక్షణ భాగస్వామిగా సేవలందించాలన్నారు. డాక్టర్ ఎస్.విద్యాధర ప్రసంగించారు. పలు అంశాల్లో పోటీలు నిర్వహించగా.. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎలక్యూషన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ రవి, ఈశ్వర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

★ బాలాజీనగర్ 3వలైన్‌లో రెండు రోజులుగా చెత్తకుప్పలు ఉండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు అమరేంద్ర 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చెత్త కుప్పలు తీయించారు.

★ విజయశాంతినగర్ 2వలైన్ సైడు కాల్వల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకం కలగడంతో దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికులు హమీద్‌అలీ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాల్వల్లో పూడికలు తీశారు.

-న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ(గుంటూరు)

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి

ఫెన్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న అఫ్రోజ్‌ఖాన్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ పేర్కొన్నారు. బీఆర్ స్టేడియంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్స్ ఫెన్సింగ్ పోటీలను గురువారం అఫ్రోజ్‌ఖాన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫెన్సింగ్ కార్యదర్శి అశోక్‌బాబు, ఉమెన్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ స్వర్ణలతాదేవి, జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఛైర్మన్ డి.ఎస్.క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈనెల 11న వెంగళాయపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద జరగనున్న జాతీయ వాటర్‌షెడ్ కార్యక్రమం, అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతినిధులు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. మంచినీటి చెరువు వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రతినిధుల బృందం భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రొటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. లయోలా పాఠశాలలో జరిగే కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ భానోదయ, సీఐలు వంశీధర్, రాంబాబు ఉన్నారు.

పంట నష్టాలపై వాస్తవ అంచనాలు వేయండి

దెబ్బతిన్న పత్తి పైరును పరిశీలిస్తున్న సీపీఎం, రైతు సంఘాల నాయకులు నేతాజీ, రంగారెడ్డి, అజయ్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో సుమారు 60 వేల ఎకరాల పత్తి సాగు చేయగా అందులో సగానికి పైగా మొంథా తుపానుకు దెబ్బతిన్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. గురువారం గుంటూరు రూరల్ జొన్నలగడ్డ గ్రామంలోని దెబ్బతిన్న పత్తి పైరును సీపీఎం, రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ పంట నష్టం అంచనాల్లో అధికారులు హడావిడిగా మొక్కుబడిగా తప్పుడు నివేదికలు తయారు చేశారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవ పంట నష్టం అంచనాలను వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ పాడైపోయిన పత్తి మొత్తాన్ని మద్దతు ధర ప్రకారం క్వింటాలు రూ.8,110లకు కొనుగోలు చేయాలని కోరారు. కౌలు రైతులను కూడా గుర్తించి పంట పండించిన వారికే నష్టపరిహారం చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, నాగేశ్వరరావు, విఠల్‌రెడ్డి, భద్రయ్య, జోషి పాల్గొన్నారు.

స్తంభం ఎప్పుడైనా పడొచ్చు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : బుచ్చయ్యతోట 6వ వీధి ప్రధాన రహదారిపై పాత టెలిఫోన్ స్తంభం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్తంభం ఒకపక్కకు ఒరిగిపోయి పడేపోయే స్థితిలో ఉండడంతో స్థానికులు పెద్దరాళ్లు అడ్డుగా పెట్టారు. ఇటుగా పోస్టాఫీసు, ఆలయాలు, ఏటీఎంలు ఉన్నాయి. దీంతో నిత్యం వందలాది మంది రాకపోకలు చేస్తుంటారు. ఈ స్తంభం ఎప్పుడు ఎవరి మీద పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై కంకర.. రాకపోకలకు అవస్థ

నందివెలుగు రోడ్డులో..

పట్నంబజారు, న్యూస్‌టుడే: నందివెలుగురోడ్డులో సైడు కాలువల నిర్మాణ పనుల కోసం ఇటీవల అధికారులు సామగ్రి పోశారు. రోజులు గడుస్తున్నా..పనులు జరగకపోవడంతో రోడ్డు పక్కన పోసిన కంకర, ఇసుక కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు వివరించినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.3.16 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆమెతో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు భారీ వర్షాలు పడినప్పుడు డ్రెయిన్లు పొంగి పొర్లి రోడ్లు మునిగిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్రీనివాసరావు తోట, కోదండరామయ్య నగర్, పీకలవాగు, ఏటీ అగ్రహారం, నల్లచెరువు తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లు, రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. స్థానికులు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించానన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కొంత జాప్యం జరిగిందన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నప్పుడే నగరాభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అన్ని డివిజన్లలో పనులు చేపట్టి వేగంగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అడకా శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, చంద్రగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠోత్సవ పూజలు

గోగులమూడి (పెదనందిపాడు), న్యూస్‌టుడే : గోగులమూడిలో నూతనంగా నిర్మించిన ఆరామ క్షేత్రంలో మహాగణపతి, పంచశీర్ష నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ఠ గురువారం నిర్వహించారు. జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి పర్యవేక్షణలో దంపతులు గోపూజ, గణపతి పూజ, అఖండ స్థాపన, పుణ్యాహవచన మంటప పూజలు చేశారు. వాస్తుహోమంలో పాల్గొన్నారు. మూలతంత్ర హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కుర్ర శివనాగ ప్రసాద్, కుర్రా వేణుగోపాలరావు, గౌరి శంకరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మేడికొండూరు, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం తెల్లవారుజామున గుంటూరు నుంచి మినీలారీలో చౌక బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అధికారులకు సమాచారం అందింది. పేరేచర్లలో మినీ లారీ సోదా చేయగా. . అనుమతి లేకుండా తరలిస్తున్న 80 బస్తాల్లో 40 క్వింటాళ్ల చౌక బియ్యం కనిపించాయి. గుంటూరు నుంచి బియ్యం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడి తీసుకెళ్తున్నట్లు తేలింది. బియ్యం, లారీ స్వాధీనం చేసుకుని మేడికొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. తాడికొండ నియోజకవర్గ సీఎస్‌డీటీ దేవరాజ్ ఫిర్యాదు మేరకు కొమెరపూడికి చెందిన మినీ లారీ చోదకుడు కట్టా ప్రదీప్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

డ్రైవర్లకు శ్వాసపరీక్షలు చేస్తున్న ఎస్సై రాంబాబు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : నగరంలో గురువారం రాత్రి పోలీసులు శ్వాసపరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహించారు. నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు సిబ్బందితో చుట్టుగుంట, ఎత్తురోడ్డు కూడలిలో వాహనచోదకులకు శ్వాసపరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు జప్తు చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో రోడ్డుప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా శ్వాస పరీక్షలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.

శైవక్షేత్రంలో కార్తిక శోభ

హారతి ఇస్తున్న శివస్వామి

తుళ్లూరు, న్యూస్‌టుడే : కార్తిక మాసం సందర్భంగా తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో గురువారం భక్తులు పూజలు నిర్వహించారు. శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి ఆధ్వర్యంలో కృష్ణానదికి వేదపండితులు పంచ హారతులు ఇచ్చారు. భక్తులు శివలింగాల వద్ద దీపారాధన చేసి పూజలు నిర్వహించారు. రాత్రికి రాజ రాజేశ్వరి దేవి, కోటి లింగేశ్వర స్వామి శాంతి కల్యాణం చేశారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకం: ఏఐబీఓసీ

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని ఏఐబీఓసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేషసాయి, జయకుమార్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సమర్థించడాన్ని ఏఐబీఓసీ వ్యతిరేకిస్తుందన్నారు. దీనిపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : బాలలను పనిలో పెట్టుకున్న వారిపై గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్(క్రాఫ్) సభ్యులు గురువారం నగరంలో బాల కార్మికులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హోటళ్లు, మెకానిక్ దుకాణాల్లో 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకున్నట్లు గుర్తించారు. ఏడుగురు బాలలను సంరక్షించి పునరావాస కేంద్రానికి తరలించారు. క్రాఫ్ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్యచౌదరి తెలిపారు.

ప్రజాప్రతినిధి ఇంట్లో చోరీ!

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలో ఉంటున్న ఓ ప్రజాప్రతినిధి ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీంతో సీసీ కెమెరాల పుటేజీ పరిశీలిస్తే ఇంట్లో పనిచేసే మహిళ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకువెళ్లడంతో మహిళ తప్పు చేసినట్లు ఒప్పుకొని చోరీ చేసిన నగలు తిరిగి అప్పగించింది. అనంతరం మరికొంత బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పని మనిషిని ప్రశ్నించడంతో ఆమె ఆత్మహత్యకు యత్నించారు. దీంతో ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE - CUM -FAMILY COURT, MEDCHAL MALKAJGIRI COURTS, AT: MALKAJGIRI.

G.W. O.P.No. 120 OF 2024

Between: Ms. R.Rajini ...Petitioner

AND

Mr. Keerthi Kamal Guntur ...Respondent.

NOTICE

To

Mr. Keerthi Kamal Guntur S/o G.M.Vara Kumar, Aged about 42 years, Occ: Private. Employee, R/o. H.No.7-8-844, 6th Lane, Sanjeevaiah Nagar, Guntur City, AP - 522002.

Please take notice that the petitioner has filed above G.W.OP. No.120 of 2024 against you for grant of permanent custody of minor daughter by name Tishita to the petitioner. The above OP is posted for your appearance on 24-12-2025 at 10.30 A.M., hence you are hereby directed you to appear before the above Hon'ble Court either in person or through advocate, failing which matter will be decided as per law. Hence the notice.

// BY ORDER OF THE COURT//

Sd/- Mr. E.Ramesh, Mrs.Roja Ramani Advocates, Counsel for Petitioner. Office: D. No. 1-9-295/13/B/1, Street No.7, Masjid Lane, Vidya Nagar, Hyderabad. Ph. No. 9393493905.

Date:6-11-2025 Malkajgiri.

వేలం ప్రకటన

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DIST. JUDGE, GUNTUR

E.P. No. 230 / 2020 in O.S. No. 375 / 2017

Between:

Reshma Sultana ...DHR

And

Haseena Faruq ...JDR

పైనెంబరు ఇ.పి.లో అస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయుటకు శ్రీకోర్టువారు ది.08-12-2025వ తేదికి వాయిదాచేసినారు.కావున వేలంపాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున ఉ॥గం॥10-30ని॥లకు పైకోర్టువారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి పాట జరుగును.

Schedule: House site ad-measuring 1065 sq.yards, consisting semi finished ground and first floor RCC structure with pillars and columns situated at D.No.1191, 1193, 1194, contiguous plots bearing Nos. 24,49 & 50 in Sri Beeram Venkaiah Nagar, beside Sai Baba Colony, Balajinagar, Ponnuru road, Guntur and within the sub registry of Guntur and being bounded by:East:Plot No.23 of Smt.S.Sudha Rani.South: Road.West: Plot No. 51 of K. Kalyan Kiran.North: Property of Mastan Bi and Ayesha Bibi.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

డి. హెచ్.ఆర్ విలువ రూ. 18,00,000/-

అమీనా విలువ రూ.85,20,000/-

వేలం వాయిదా ది. 08-12-2025

ఫర్‌దర్ హియరింగ్ : 22-12-2025.

B.WALTER BABU, V. RAVI SANJEEVA REDDY Advocates for DHR Guntur. Cell: 98493 04814, 7013267626

గుంటూరు పశ్చిమ

లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, పక్కన మేయర్ రవీంద్ర

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.3.16 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆమెతో పాటు మేయర్ కోవెలమూడి రవీంద్ర గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు భారీ వర్షాలు పడినప్పుడు డ్రెయిన్లు పొంగి పొర్లి రోడ్లు మునిగిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్రీనివాసరావుతోట, కోదండరామయ్య నగర్, పీకలవాగు, ఏటీ అగ్రహారం, నల్లచెరువు తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లు, రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. స్థానికులు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించానన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో కొంత జాప్యం జరిగిందన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నప్పుడే నగరాభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అన్ని డివిజన్లలో పనులు చేపట్టి వేగంగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అడకా శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, చంద్రగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న డీసీ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : గొలుసు దుకాణాలు నిర్వహిస్తే షాపు లైసెన్సు రద్దు చేయాలని ఎక్సైజ్ డీసీ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో గుంటూరు, పల్నాడు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. డీసీ మాట్లాడుతూ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయించాలని స్పష్టం చేశారు. గొలుసు దుకాణాలు లేకుండా చూడాలని, పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏసీలు, ఈఎస్‌లు, ఏఈఎస్‌లు, సీఐలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

చెత్త, వ్యర్థాల తొలగింపు: నల్లచెరువులోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు తొలగించారు.

కాలువలో పూడికతీత: బ్రాడీపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు తలసేమియా బాధితులకు నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ద్వారా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఇప్పటి వరకు 50 సార్లు రక్తదానం చేసిన ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్‌ను అభినందించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 11 ఏళ్లుగా శిబిరాలు నిర్వహించి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని చైతన్య విద్యా సంస్థల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించగా.. వేల మంది రక్తదానం చేశారన్నారు. కేకు కోసి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, డీన్లు కిశోర్, చంద్రశేఖర్, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 26, వంగ 63, బెండ 40, పచ్చిమిర్చి 25, కాకర 68, బీర 54, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 28, క్యారెట్ 72, దొండ 48, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 24, గోరు చిక్కుళ్లు 54, దోస 23, సొర 38, పొట్ల 38, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 80, చామదుంప 26, మునగ 10, బీట్‌రూట్ 44, కీరదోసకాయ 34, బీన్స్ 74, క్యాప్సికమ్ 64, బీర్నిపోర 30, ఆకుకూరలు 20, నిమ్మ కాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110. - **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఘన వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం

నగరంలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ చెత్త

నగరపాలకసంస్థ(గుంటూరు), పట్టాభిపురం, న్యూస్‌టుడే

కాల్వ పూడికలో బయటపడిన ప్లాస్టిక్ వ్యర్థాలు

నగరంలో స్వచ్ఛతకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నా ఘన వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇంటింటి చెత్త సేకరణతోపాటు వాణిజ్య ప్రాంతాల్లో నిషిద్ధ ప్లాస్టిక్, పాలిథిన్, ఒకసారి వినియోగించి పడేసే వస్తువులపై అవగాహన కల్పించి చెత్తను కాల్వల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్, పాలిథిన్ మెటీరియల్‌లో తయారు చేసిన వస్తువులను జీఎంసీ సిబ్బందే సేకరించి వాటిని పొన్నూరు రోడ్డులోని మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ(ఎంఆర్ఎఫ్) సెంటర్‌కు పంపాల్సి ఉంది. కానీ ఈ విధానం పక్కాగా అమలుకు నోచుకోవడం లేదు. పాడైన ప్లాస్టిక్, ఇతర లోహాల వస్తువులు, చెత్తను మొత్తం నాయుడుపేట జిందాల్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటుకు తరలిస్తున్నారు. ఎంఆర్ఎఫ్ సెంటర్‌కు చాలా తక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలను మాత్రమే చేరేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన చెత్తను రీసైక్లింగ్‌కు పంపేందుకు అధికారులు చెత్తనంతటినీ ప్రెస్సింగ్ చేసి వాటిని విక్రయించి వచ్చిన మొత్తాన్ని జీఎంసీకి జమ చేయాల్సి ఉంది. కానీ ఈవిధానాలేవి అమలుకు నోచుకోవడం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 57 డివిజన్‌లు ఉండగా, 10లక్షల మందికిపైగా జనాభా, 2 లక్షల నివాసాలు ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న చెత్త, వ్యర్థాలు 450 మెట్రిక్ టన్నులుకాగా వీటిలో 6 నుంచి 10 శాతం వరకు ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు ఉంటున్నాయి.

సగం వీధుల్లోనే

ప్లాస్టిక్ వ్యర్థాలకు రీయూజ్, రీసైక్లింగ్ వంటి విధానాలు అవలంబించాల్సిన జీఎంసీ అధికారులు వాటిని కాగితాలకే పరిమితం చేస్తున్నారు. నగరంలో 30 నుంచి 40 టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తుండగా వీటిలో సగానికి పైగా వీధులు, సైడు కాల్వల్లోకి చేరుతున్నాయి. దీంతో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు తీవ్రంగా ఇబ్బందులు వస్తున్నాయి. నీరు రహదారులు, ఇళ్లల్లోకి ప్రవేశించి ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. శానిటరీ డివిజన్ల వారీగా పక్కాగా ఇంటింటి చెత్త సేకరణ, దుకాణాల వద్ద వ్యర్థాలను సేకరించి ప్లాస్టిక్, సింథటిక్ వ్యర్థాలను ఎంఆర్ఎఫ్ సెంటర్‌కు తరలించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాగితాల్లోనే స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకుల కోసం కాకుండా మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను పక్కాగా వినియోగంలోకి తెస్తే నగరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థంగా సేకరించడంతోపాటు రీసైక్లింగ్ పంపేందుకు వీలవుతుంది. తద్వారా జీఎంసీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు ఘన వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీనియర్ న్యాయవాది ప్రసాద్ మృతి

గుంటూరు లీగల్: గుంటూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది కేవీఆర్‌పీ ప్రసాద్(70) గురువారం మృతి చెందారు. బార్ అసోసియేషన్లో గుర్తింపు పొందిన ఆయన పలు బీమా, బ్యాంకుల న్యాయ సలహాదారునిగా పనిచేశారు. 1980 నుంచి గుంటూరులో పనిచేస్తున్న ఆయన కొద్ది రోజుల కిందట అస్వస్థతకు గురికావడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంతాపం తెలిపారు. శుక్రవారం తమ విధులు బహిష్కరించనున్నట్లు న్యాయవాదుల సంఘం కార్యదర్శి పేర్కొన్నారు.

ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకం

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని ఏఐబీఓసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేష సాయి, జయకుమార్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సమర్థించడాన్ని ఏఐబీ ఓసీ వ్యతిరేకిస్తుందన్నారు. దీనిపై త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ఈనెల 11న వెంగళాయపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద జరగనున్న జాతీయ వాటర్‌షెడ్ కార్యక్రమం, అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతినిధులు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. మంచినీటి చెరువు వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రతినిధుల బృందం భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రొటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. లయోలా పాఠశాలలో జరిగే కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ భానోదయ, సీఐలు వంశీధర్, రాంబాబు ఉన్నారు.

వ్యాపార విజయంలో మార్కెటింగ్ కీలకం

తులసి యోగీష్ చంద్రను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ రమణ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: వ్యాపార విజయంలో మార్కెటింగ్ కీలకమని ఆంధ్రప్రదేశ్ లఘు ఉద్యోగ భారతి అధ్యక్షుడు తులసి యోగీష్ చంద్ర అన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో లఘు ఉద్యోగ భారతి, కళాశాల యాజమాన్యం కలిసి గురువారం స్ఫూర్తి ది ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పేరున కార్యశాల నిర్వహించారు. యోగీష్ చంద్ర మాట్లాడుతూ వ్యాపారవేత్తలకు సమర్థ ప్రణాళికతో పాటు మార్కెటింగ్‌పై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. కార్యశాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వీ రమణ అధ్యక్షత వహించారు. కార్యశాలలో భావ డెవలపర్స్ అధినేత కె.శ్రీధర్‌బాబు 'వ్యవస్థాపకుడిగా ఎందుకు మారాలి' అనే అంశంపై ప్రసంగించారు. ఎస్‌బీఐ ముత్యాల రెడ్డి నగర్ బ్రాంచి మేనేజర్ మణికంఠేశ్వర్, కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, ఎంబీఏ, ఎంసీఏ హెచ్‌వోడీలు డాక్టర్ చక్రవర్తి, రాజ్యలక్ష్మి, సమన్వయకర్తలు డాక్టర్ కల్యాణి, చల్లా వైష్ణవి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ లలిత, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అతిథులను నిర్వాహకులు సత్కరించారు.

వైభవంగా పుష్పయాగం

నగదు అందజేస్తున్న శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్పయాగం నిర్వహించారు. ఆలయ పాలకవర్గం సహాయ, సహకారాలతో కొండబోలు శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతుల సౌజన్యంతో కార్తికమాసాన్ని పురస్కరించుకొని పుష్పయాగం జరిగింది. తొలుత మూలవిరాట్టుకు పవిత్ర జలాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పూజలు, అలంకరణ జరిగాయి. చామంతి, గులాబీ, లిల్లీ, కలువలు, మల్లెలు, మరువం, జాజి పూలు, తులసీ దళాలతో పుష్ప యాగోత్సవం జరిగింది. ఈసందర్భంగా స్వామివారికి బంగారు పంచె కోసం శివరామప్రసాద్, ఉమాశంకర్ దంపతులు రూ.50 వేలు సమర్పించారు. సాహితీవేత్త నారాయణం ప్రసాదాచార్యులు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మునిపల్లె రమణి భక్తి గీతాలాపన చేశారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
SOP No: 70 / 2025
BETWEEN :
1)Guntamukkala Chandrakala,W/o.late G.Eswara Sudhakar, 2)Guntamukkala Pridvi Kumar, S/o.late G.Eswara Sudhakar being Minior rep.by his mother P1, Both are R/o.Door No.88-12-3622, Lakshmi Nagar 1/5th line,Nallapadu Road, Guntur. ... Petitioners
And
Aviva Life Insurance Company India Ltd, 2nd Floor, Prakashdeep Building, 7 Tolstoy Marg, new Delhi. ....Respondent.
పై నెంబరు ఒ.పి.లో 1వ పిటీషనరుకు భర్త మరియు 2వ పిటీషనర్‌కు తండ్రి అయిన గుంటముక్కల ఈశ్వర సుధాకర్ జీవించియున్న కాలంలో రెస్పాండెంటు వారి వద్ద ఇన్సురెన్సు పాలసీ నెం.ALA3071486(Aviva Lifeshield Advantage Product Code ALA UIN 122n081V01) తీసుకొని ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చెల్లించుచూ మరణించిన దరిమిలా సదరు పాలసీ తాలూకు మొత్తమును పిటీషనర్లు 1వ [illegible]
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా తేదీ:24-11-2025
దాసరి శ్రీధర్, పిటిషనర్ల తరఫు న్యాయవాది, గుంటూరు, సెల్:9010510582

పోతేపోనీ.. ప్రజల సొమ్మేగా..!

పట్టాభిపురం, న్యూస్‌టుడే:

విషయం: డివైడర్లలోని ఇనుప గ్రిల్స్ అపహరణ

ఎక్కడ: లాడ్జి సెంటర్ నుంచి శంకరవిలాస్ సెంటర్ వరకు

ఎప్పుడు.. ఎవరు: అర్ధరాత్రి దాటాక గ్రిల్స్‌ను ఐరన్ వ్యాపారం చేసే కొందరు ఊడదీసి అపహరిస్తున్నారు

అధికారులకు తెలియదా: గ్రీవెన్స్‌లో జీఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి సైక్లిస్టులు తీసుకెళ్లారు

పట్టుకుని అప్పగించినా..: వేకువజామున డివైడర్లలో ఇనుప గ్రిల్స్ అపహరించి తోపుడు బండిపై తీసుకెళ్తున్న చోరులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

ఇనుప గ్రిల్స్ దోచుకెళ్లడంతో ఓవైపు మొత్తం ఇలా ఖాళీగా...

ఇనుప గ్రిల్స్‌ను తొలగించి అపహరిస్తున్నారిలా..

చోరీలను ఆపేదెవరు..?

కార్పొరేషన్ సొమ్ము దొంగలు అపహరించుకుపోతున్నా అధికార యంత్రాంగానికి అదేమీ పట్టడం లేదు. మన సొమ్ము కాదులే.. అన్నట్లుగా ఉంది వారి వ్యవహారం. లాడ్జి సెంటర్ సమీపంలోని డివైడర్స్‌పై చెట్లకు రక్షణగా అమర్చిన గ్రిల్స్‌ను దొంగలు అపహరించుకుపోతున్నారు. ఈ తరహా వ్యాపారం చేసేవారు రాత్రిళ్లు గ్రిల్స్‌ను ఊడదీసి పట్టుకుపోతున్నారు. ప్రధాన రహదారిలో డివైడర్స్‌పై ఉంచిన ఇనుప గ్రిల్స్‌ను కొన్ని ప్రాంతాల్లో రెండు వైపులా ఖాళీ చేసేశారు. తెల్లవారు జామున జనసంచారం ఎక్కువ ఉండదని గమనించి.. ఆ సమయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ★ గ్రిల్స్ లేకపోతే చెట్లకు రక్షణ లేకపోవడంతో పాటు కొంత మంది పాదచారులు డివైడర్స్ పైనుంచి రాకపోకలు సాగించి రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు సంభవించే అవకాశముంది.

★ అక్టోబరులోనూ దొంగలు గ్రిల్స్ అపహరించుకుపోతుండగా సైక్లిస్టులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

★ ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టుదిట్టంగా వ్యవహరించి ఈ తరహా చోరీలకు అడ్డుకట్ట వేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ఉత్సాహంగా వక్తృత్వ పోటీలు



గెలుపొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అతిథులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గుంటూరు రూరల్ మండలం చౌడవరంలోని చిప్స్ ఫార్మసీ కళాశాలలో జాతీయ స్థాయి వక్తృత్వ పోటీలు గురువారం జరిగాయి. 'డిజిటల్ హెల్త్ రెవల్యూషన్.. ఫార్మసీ ఇన్ టెక్ ఏజ్' అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎ.రమేష్ మాట్లాడుతూ ఫార్మసీ అనేది కేవలం ఔషధాల తయారీ రంగం మాత్రమే కాదని, ఇది మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాస్త్రమని పేర్కొన్నారు. ఫార్మసిస్ట్ ఒక ఆరోగ్య సంరక్షణ భాగస్వామిగా సేవలందించాలన్నారు. డాక్టర్ ఎస్.విద్యాధర ప్రసంగించారు. పలు అంశాల్లో పోటీలు నిర్వహించగా.. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎల్ క్యాంపస్ రావు సమన్వయకర్త డాక్టర్ రవి, ఈశ్వర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలు ప్రారంభిస్తున్న అఫ్రోజ్‌ఖాన్

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ పేర్కొన్నారు. బీఆర్ స్టేడియంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్స్ ఫెన్సింగ్ పోటీలను గురువారం అఫ్రోజ్‌ఖాన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫెన్సింగ్ కార్యదర్శి అశోక్‌బాబు, ఉమెన్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ స్వర్ణలతాదేవి, జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఛైర్మన్ డి.ఎస్.క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్: సచివాలయాల ఉద్యోగులు సమయపాలన తప్పక పాటించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని 9వ నంబర్ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టిక, వివిధ కార్యదర్శుల రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఎంత మంది సెలవులో ఉన్నారు. ఎందరు విధులకు హాజరయ్యారని ఆరా తీశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. సచివాలయాల ఉద్యోగులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమన్నారు. ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ గందరగోళంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇకపై విజన్ యూనిట్స్‌గా సచివాలయాలు సేవలు అందిస్తాయని వివరించారు.

బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలలను పనిలో పెట్టుకున్న వారిపై గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఛైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్(క్రాఫ్) సభ్యులు గురువారం నగరంలో బాల కార్మికులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హోటళ్లు, మెకానిక్ దుకాణాల్లో 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకున్నట్లు గుర్తించారు. ఏడుగురు బాలలను సంరక్షించి పునరావాస కేంద్రానికి తరలించారు. క్రాఫ్ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్యచౌదరి తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

డ్రైవర్లకు శ్వాస పరీక్షలు చేస్తున్న ఎస్సై రాంబాబు

నెహ్రూనగర్: నగరంలో గురువారం రాత్రి పోలీసులు శ్వాసపరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహించారు. నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్సై రాంబాబు సిబ్బందితో చుట్టుగుంట, ఎత్తురోడ్డు కూడలిలో వాహనచోదకులకు శ్వాసపరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు జప్తు చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో రోడ్డుప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా శ్వాస పరీక్షలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.

వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ సందర్శన

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ఘన వ్యర్థాలను పర్యావరణ హితంగా నిర్వహించడానికి, నగరాల్లో డంపింగ్‌యార్డులు లేకుండా చేయడానికి వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు దోహదపడతాయని తమిళనాడు పురపాలకశాఖ డైరెక్టర్ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ స్టడీ టూర్‌లో భాగంగా గురువారం గుంటూరు వచ్చిన తమిళనాడు డీఎంఏ, మధురై కార్పొరేషన్ కమిషనర్ చిత్రవిజయన్, హోసూర్ కార్పొరేషన్ ఈఈ విక్టర్ జ్ఞానరాజ్, ఏఈ(డీఎంఏ) రవిచంద్రన్‌లు కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేట వద్ద వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటు పరిశీలించారు. ప్లాంటు సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏఏ మున్సిపాలిటీల నుంచి చెత్త వస్తుంది, ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తయిన విద్యుత్తు వినియోగం వంటి విషయాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాల నుంచి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంటు నిర్వహణలో, వ్యర్థాల తరలించే ప్రక్రియలో జీఎంసీ నోడల్ కార్పొరేషన్‌గా ఉందన్నారు. రోజూ సుమారు 4 వందల టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. దీనివల్ల గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డులు అవసరం లేదన్నారు. ఏటుకూరు రోడ్డులోని వెట్, విండ్రో, వర్మీకంపోస్ట్ యూనిట్ల ద్వారా ఘన వ్యర్థాలను నిర్దేశిత ఎన్జీటీ మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం డీఎంఏ బృందం జిందాల్ ప్లాంటు పూర్తి వివరాల డాక్యుమెంట్‌ను అందించాలని సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా ప్లాంటు ఆవరణలో డీఎంఏ బృందం, నగర కమిషనర్ మొక్కలు నాటారు. పర్యటనలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, జిందాల్ ప్లాంటు ఏపీ అధ్యక్షులు ఎంవీ చారి బృందం పాల్గొన్నారు.

భార్యపై దాడి.. భర్త, బంధువులపై కేసు

పట్టాభిపురం: భార్యాభర్తల మధ్య వచ్చిన విభేదాల వల్ల భర్తతో పాటు బంధువులు దాడి చేసినందుకు అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. యనమలకుదురుకు చెందిన భానులత, గుంటూరు శివనాగరాజు కాలనీకి చెందిన మహేష్‌తో కొన్ని సంవత్సరాల క్రితం వివాహమైంది. కొంత కాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో విడిగా ఉంటున్నారు. మాట్లాడుకునేందుకు పెద్ద మనుషులతో కలిసి భానులత తల్లిదండ్రులు వచ్చారు. మాటల సందర్భంగా గొడవ పెద్దది కావడంతో మహేష్, ఆయన తల్లిదండ్రులు, బంధువులు కలిసి భానులత, ఆమె తల్లిదండ్రులపై దాడి చేశారు. దీంతో ఆమె తండ్రి చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధి ఇంట్లో చోరీ!

గుంటూరు నేరవార్తలు: నగరంలో ఉంటున్న ఓ ప్రజాప్రతినిధి ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీంతో సీసీ కెమెరాల పుటేజీ పరిశీలిస్తే ఇంట్లో పనిచేసే మహిళ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకువెళ్లడంతో మహిళ తప్పు చేసినట్లు ఒప్పుకొని చోరీ చేసిన నగలు తిరిగి అప్పగించింది. అనంతరం మరికొంత బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పని మనిషిని ప్రశ్నించడంతో ఆమె ఆత్మహత్యకు యత్నించారు. దీంతో ఆమెను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్.ఎ.సి.పి.సి., 26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004
ఫోన్: 0863-2337730, సెల్: 9866517989, ఈ-మెయిల్: sbi.05256@sbi.co.in
HTL A/c No. 38175647638 & సబ్ల A/c No. 38177800935
[illegible]
తేది: 05.11.2025
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. **ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్‌రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం** వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

–విజయవాడ సిటీ,న్యూస్‌టుడే

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం: ఈ నెల 8న (శనివారం) సాయంత్రం 5.30 గంటలకు

స్థలం: విజయవాడ మొగల్రాజపురం పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం.

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 8న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఆంధ్ర ప్రదేశ్ | తెలంగాణ | Life

తగ్గిన కృష్ణా వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం గురువారం తగ్గింది. ఉదయం ఆరు గంటలకు 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. సాయంత్రానికి క్రమేపీ తగ్గింది. రాత్రి 8 గంటలకు 35 గేట్లను ఒక అడుగు మేర ఉత్తారు. మిగతా 35 గేట్లు మూసివేశారు. సముద్రంలోకి 25,375 క్యూసెక్కులు విడుదల చేశారు.

పంట కాల్వలకు 6,204 క్యూసెక్కులు

✦ కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 6,204 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 2,011, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 4,012, గుంటూరు ఛానల్‌కు 181 క్యూసెక్కులు ఇస్తున్నారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టం ఉంది.

కూడలి క్షేత్రంగా.. దక్షిణ కాశీగా..

నందిగామ మండలం దాములూరు శివారు కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. దీనిని దక్షిణ కాశీగా కూడా పిలుస్తుంటారు. కశ్యప మహాముని తపస్సు చేసి ఇక్కడ సంగమేశ్వరస్వామిని ప్రతిష్ఠించారు. శివాలయం ఎదురుగా వైరా, కట్టలేరు కలుస్తున్నాయి. దీంతో ఈ క్షేత్రాన్ని కూడలిగా పిలుస్తున్నారు. మునులు తపస్సు చేసి ఇక్కడ జీవసమాధి పొందారని చెబుతుంటారు. ఈ దేవాలయాన్ని రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు పునః ప్రతిష్ఠ చేసి వందెకరాల మాన్యాన్ని దానంగా ఇచ్చారు. ఏటా మహా శివరాత్రి తిరునాళ్ల వైభవంగా నిర్వహిస్తారు. స్వామి వారిని స్థానికులు జంగమయ్యగా పిలుస్తారు. దేవాలయ ఆవరణలో చెన్నకేశవ స్వామి దేవాలయం ఉంది. మహిమాన్విత నాగేంద్రస్వామి విగ్రహం ఉంది. ఇక్కడ లభించిన శాసనం మద్రాసు మ్యూజియంలో భద్రపర్చారని తెలుస్తోంది. కార్తిక మాసంలో భక్తులు వైరా, కట్టలేరులో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

– నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

కంటపడితే కమ్మేసి.. వెంటపడి దోచేసి..

తవ్వినకొద్దీ వెలుగుచూస్తున్న జోగి దందాలు

పెడన నియోజకవర్గంలో జోగి రమేష్ హయాంలో జరిగిన అక్రమం, చేయని అరాచకం అంటూ ఏదీ మిగల్లేదు. మట్టి దందా మొదలు చెరువుల లీజులు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు కమీషన్లు.. భూ కబ్జాలు, కారుచౌకగా భూములు కొట్టేయడం.. ఇలా ప్రతి దాంట్లోనూ జోగి హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల పరిధిలో రైతుల చెరువుల తవ్వకాలంటే మైనింగ్ అనుమతులు అతే పనుండేది కాదు.. జోగి రమేష్ అనుచరుల చేతులు తడిపితే పైసొంత్ యేదన్న విమర్శలున్నాయి. సొంత పార్టీ వారైతే ఎకరాకు రూ.10వేలు.. ఇతరులైతే రూ.20వేల వసూలు చేసే వారని, డబ్బులు ఇవ్వకపోతే గనుల శాఖాధికారులు క్షణాల్లో వాలిపోయి పనులు నిలిపేసేవారన్న ఆరోపణలు అప్పట్లో పెద్దఎత్తున వచ్చాయి. బంటుమిల్లి పరిధిలోని రామవరపుమోడి, నారాయణపురం తదితర గ్రామాల్లో రైతుల వద్ద కారుచౌకగా చెరువులు లీజుకు తీసుకొని పదుల అడుగుల లోతు మట్టి తవ్వేసి అమ్మేసుకున్నారని సమాచారం. ★ ఈ మండలాల్లో ఆక్వా రైతులు

బంటుమిల్లి: రైతుల చెరువుల్లో మట్టి కొల్లగొట్టారిలా..

సొంత పార్టీ వారైతే రూ.10 వేలు

విద్యుత్తు నియంత్రిక కోసం దరఖాస్తు చేసుకున్న నెలలు గడిచినా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయని విద్యుత్తు అధికారులు.. అదే జోగి నియమించిన వ్యక్తికి నియంత్రిక సామర్థ్యాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.16వేల వరకు ఇస్తే వారం రోజుల్లో ఏర్పాటు చేసేవారని రైతులు వాపోయారు.

పట్టాలు ఇప్పిస్తామని రూ.కోట్లు దోచి

★ కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం, లక్ష్మీపురం, గరిశపూడి, నిడమర్రు, పడతడిక తదితర గ్రామాల పరిధిలోని సుమారు 10వేల ఎకరాల సీలింగ్ భూములకు పట్టాలు ఇప్పిస్తామని రూ.5వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా రూ.కోట్లన్నరకు పైగా కృత్తివెన్ను మండలంలో రైతుల నుంచి తీసుకున్నారని సమాచారం. ★ జగనన్న కాలనీల్లో మెరక పేరుతో చెరువులు, ప్రభుత్వ భూముల నుంచి మట్టి తవ్వేసి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న భూముల్లోకి తరలించారు. కాలనీల్లో వేయని మట్టికి ప్రభుత్వం నుంచి బిల్లులు లాగేసి రూ.కోట్లు కొల్లగొట్టారని తెలుస్తోంది. బంటుమిల్లి, పెడన, కృత్తివెన్ను పరిధిలో వ్యాపార సముదాయాలు నిర్మించుకోవాలన్నా జోగి అనుచరుల చేతులు తడిపితేనే పనయ్యేదన్న విమర్శలు ఉన్నాయి.

రూ.10కోట్ల సత్రం స్థలం గుటుక్కు..

బంటుమిల్లిలోని మామిడి సూరయ్య సత్రాన్ని 1938 నుంచి ఆర్యవైశ్యులు నిర్వహించేవారు. ఇందులో వసతి, అన్నదానం జరిగేవి. దీని నిర్వహణకు మద్దేటిపల్లిలో 3.40ఎకరాలు, ఉమదలపల్లిలో 33 సెంట్లు.. మొత్తం 3.73 ఎకరాల వ్యవసాయ భూమి నుంచి వచ్చే ఆదాయాన్ని వినియోగించే వారు. ఈ సత్రం భూములు అమ్మడం, తాకట్టు పెట్టడం, దానం చేయడం.. బహుమతిగా ఇచ్చేందుకు వీల్లేదని దస్త్రాల్లో స్పష్టంగా ఉన్నా జోగి రమేష్ కనుసన్నల్లో ఆయన అనుచరులు వీటిని కాజేశారని గ్రామస్థులు గతేడాది కలెక్టర్‌కు ఆర్జీలు చేశారు. ఈ భూమి విలువ రెండెకరాల కిందటే రూ.10కోట్లు ఉండేది. విక్రయం చెల్లదని దస్త్రాల్లో స్పష్టంగా ఉన్నా బంటుమిల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తప్పుడు పత్రాలు సృష్టించడంతో వైకాపా నేతలు సత్రం స్థలాన్ని కాజేసి దుకాణాల నిర్వహణకు ఇచ్చారని వాపోయారు.

మొవ్వ ముద్దుబిడ్డ.. మండవ

మొవ్వలోని మండవ జానకిరామయ్య సులోచన క్షేత్రయ్య కల్యాణ మండపం

30 ఏళ్ల పాటు జానకిరామయ్య అధ్యక్షుడిగా కొనసాగిన మొవ్వ పాలకేంద్రం భవనం

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: విజయ డెయిరీ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య(93) మొవ్వ సర్పంచిగా గ్రామ అభివృద్ధికి అడుగులు వేశారు. మొవ్వలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం జీర్ణోద్ధరణకు కృషి చేశారు. క్షేత్రయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఆయన గ్రామ అభివృద్ధికి కారకులయ్యారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు వరకు ప్రతి ముఖ్యమంత్రితో ప్రశంసలు అందుకున్న మండవ జానకిరామయ్య మరణించటంతో మొవ్వ గ్రామం మూగబోయింది. మండల కేంద్రంగా మొవ్వను మలచటంతోపాటు గ్రామంలో 21 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిన ఘనత మండవ జానకిరామయ్యకే దక్కుతుందని మొవ్వ మండల తెదేపా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు అన్నారు. తెలంగాణ, విశాఖపట్నంలో క్లాస్ 1 కాంట్రాక్టర్‌గా ఉన్న మండవ జానకిరామయ్యను గ్రామస్థులు 1981లో పిలిచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారన్నారు. ఆ సమయంలో సర్పంచిగా ఏకగ్రీవం కుదరకపోయినా రంగంలో ఉండి అత్యధిక మెజార్టీతో గెలుపొందారని చెప్పారు. కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఛైర్మన్‌గా 27 సంవత్సరాలు సేవలందించగా తీవ్ర నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాటలో పయనించేలా కృషి చేశారన్నారు. ఐదేళ్లపాటు ఉమ్మడి రాష్ట్ర డెయిరీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా పని చేసి అత్యుత్తమ సేవలందించి అందరి కీర్తిని గాంచారని పేర్కొన్నారు. ★ మొవ్వ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వేర్వేరుగా మండవ జానకిరామయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మొవ్వ డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు

దూరదర్శన్ గుర్తుందా..

పురాతన కొండపల్లి కోట నుంచి మరికొంత దూరం ముందుకు వెళితే ఎత్తుగా ఒక టవర్ కనిపిస్తుంది. ఇదే టీవీ రిలే స్టేషన్ టవర్. సముద్ర మట్టానికి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కొండపై మరో 180 అడుగుల ఎత్తున దీనిని నిర్మించారు. 1987లో కొండపల్లి కొండపై దూరదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం వద్ద జాతీయ రహదారి నుంచి 8 కిలోమీటర్లు చేరుకున్నాక తరువాత ఈ టవర్ వస్తుంది. సమాచార వ్యవస్థను శాటిలైట్ నుంచి అందుకుని ప్రసారం చేయడం దీని ప్రధాన విధి. కాలానుగుణంగా వచ్చిన సాంకేతిక మార్పులతో కేబుల్, డిష్‌ల రాకతో ప్రాధాన్యం కోల్పోయింది. విజయవాడ దూరదర్శన్ కార్యాలయం నుంచి కొండపల్లి టవర్‌కు రాకపోకలు సాగించే సిబ్బంది కూడా ప్రస్తుతం టవర్ వద్దకు అడపాదడపా వస్తున్నారు. అతి ఎత్తయిన టవర్ కావడంతో గతంలో దీనిని పైలట్లు విమాన రేడియో ఛానళ్ల ద్వారా సేవలు ఉపయోగించుకొన్నారు. ప్రస్తుతం ఒక్క ఎఫ్ఎం చానల్ మాత్రమే సేవలను వినియోగించుకుంటోంది. ఈ టవర్ పరిసరాల్లోకి 2010 వరకూ పర్యాటకులను అనుమతించారు. దీని సందర్శనకు అనుమతులను నిలిపివేయడంతో కోటకు వచ్చిన అనేక మంది నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారు.

-ఈనాడు, అమరావతి, కొండపల్లి, న్యూస్‌టుడే

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేద్దాం అంటూ జిల్లా జడ్జి జి.గోపి పిలుపునిచ్చారు. డిసెంబరు 13న నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కార అంశంపై గురువారం మచిలీపట్నంలోని న్యాయ సేవాసదన్‌లో పోలీసు శాఖ, బీమా సంస్థ ఉద్యోగులతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించడంతో జిల్లా కోర్టు రాష్ట్రంలో తన ప్రత్యేకతను చాటుకుంటుందని, ఇకపై కూడా అదే స్ఫూర్తితో పని చేస్తూ మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల్లో ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకునే వాటిని గుర్తించి సంబంధిత కక్షిదారులతో ముందస్తు సమావేశాలు నిర్వహించాలన్నారు. బీమా సంస్థల ప్రతినిధులు అదే విధంగా కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి బి.బాబూనాయక్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి గోపి

పీజీ, ఎంటెక్ ఫలితాలు విడుదల

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలకు సంబంధించి పీజీ ఎల్ఎల్ఎం 4వ సెమిస్టర్, ఎంటెక్ 2వ సెమిస్టర్ ఫలితాలను పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీరబ్రహ్మాచారి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ ఎల్ఎల్ఎం, ఎంటెక్‌లకు సంబంధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. పునః మూల్యాంకనం కోరుకునే వారు వెబ్‌సైట్‌లో సూచించిన రుసుము చెల్లించి 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విజయవాడ-హైదరాబాద్ హైవే.. విస్తరణకు డీపీఆర్ సిద్ధం

పది రోజుల్లో పీఏటీఎస్‌టీ సమర్పించే అవకాశం

ఈనాడు, అమరావతి

విజయవాడ-హైదరాబాద్ ఎన్‌హెచ్ 65 ఆరు వరుసల విస్తరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధమైంది. దీన్ని మరో పది రోజుల్లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ప్రాజెక్టు అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ(పీఏటీఎస్‌సీ) ముందుంచనున్నారు. జిల్లా పరిధిలో మొత్తం 50 కి.మీ మేర రహదారిని నాలుగు వరుసల నుంచి ఆరు వరుసలకు విస్తరిస్తున్న నేపథ్యంలో రెండు బైపాస్‌లు, ఓ వంతెన నిర్మాణం చేపడతారు.

★ **నందిగామ, ఇబ్రహీంపట్నం మండలాల్లో బైపాస్‌లు:** రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 231.32 కి.మీ మేర రహదారిని నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరిస్తున్న నేపథ్యంలో జిల్లా పరిధిలో మాత్రమే 22 కి.మీ మేర గ్రీన్ ఫీల్డ్ రోడ్డు (కొత్తగా రహదారి నిర్మాణం) చేపడుతున్నారు. నందిగామ మండలం అంబారుపేట-ఐతవరం మధ్యలో 7.3 కి.మీ మేర ఒక బైపాస్ (అందులో 6.5 కి.మీ గ్రీన్‌ఫీల్డ్) నిర్మిస్తారు. ఇందులో అంతర్భాగంగా అంబారుపేట, ఐతవరం దిగువన కీసర సమీపంలో మునేరు మీద కొత్తగా ఆరు వరుసల వంతెన నిర్మాణం చేపడతారు. ఇబ్రహీంపట్నం మండలం కాచవరం నుంచి మూలపాడు మీదుగా ఇబ్రహీంపట్నం వరకు 16.15 కి.మీ మేర మరో బైపాస్ రోడ్డు (ఇందులో 15.6 కి.మీ గ్రీన్ ఫీల్డ్) నిర్మాణం చేపడతారు. డీపీఆర్‌లో మొత్తం నాలుగు ఆప్షన్లు తయారు చేశారు. అయితే మొదటి ఆప్షన్ ఎంపిక చేసినట్లు సమాచారం. దీని ప్రకారం రెండు వెహికల్ అండర్ పాస్‌లు, రెండు లైట్ వెహికల్ అండర్ పాస్‌లు, నాలుగు ఎస్‌వీయూపీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి 55 హెక్టార్ల వరకు భూమి సేకరించాల్సి ఉంటుందని తెలుస్తోంది.

2026 ఏప్రిల్ నాటికి పట్టాలెక్కించేలా..

డీపీఆర్‌ను పీఏటీఎస్‌సీ ఆమోదిస్తుందా..లేదా ఏమైనా సూచనలు చేస్తుందా అన్న అంశంపైనే విస్తరణ పనులు మొదలు కావడం ఆధారపడి ఉంది. ఏమైనా మార్పులు సూచిస్తే ఎలైన్‌మెంట్‌లో ఆయా మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం తయారు చేసిన ప్రకారం ఆమోదిస్తే నివేదికను పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ(పీపీపీఏసీ)కి సమర్పిస్తారు. తర్వాత ఎన్‌హెచ్ఏఐ టెండర్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేస్తుంది. దీనికి 3 నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. 2026 ఏప్రిల్ నాటికి విస్తరణ పనులు పట్టాలెక్కించే అవకాశాలున్నాయి.

జోగి సోదరుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రాము, ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు, అతని సోదరుడు జగన్మోహన్‌రావుల కస్టడీ కోసం సిట్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ 11వ తేదీకి వాయిదా పడింది. జోగి సోదరులను 10 రోజులు, అద్దేపల్లి సోదరులను 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సిట్ పిటిషన్లు దాఖలు చేసింది. మరోపక్క, ఈ నలుగురు వేసిన బెయిల్ పిటిషన్లు గురువారం ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చాయి. కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ సమయం కోరడంతో ఈ నెల 11కు న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రవి, శ్రీనివాసరావు, రమేష్ బాబు, అల్లాభక్ష్, సతీష్‌కుమార్‌లు వేసిన బెయిల్ పిటిషన్లపై విచారణను కూడా 11వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

నిందితులకు రిమాండ్ పొడిగింపు.. విజయవాడ, నెల్లూరు కారాగారాల్లో ఉన్న నిందితులకు గురువారంతో రిమాండ్ ముగియనుండడంతో వారిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. జనార్దన్‌రావు, జగన్మోహన్‌రావు సహా 11 మంది నిందితులకు ఈ నెల 13 వరకు కోర్టు రిమాండ్‌ను పొడిగించింది.

చరిత్ర పుటలో... బందరుకోట

మచిలీపట్నంలోని చారిత్రక కట్టడాల్లో బందరుకోటకు ప్రత్యేకత ఉంది. ఇది 1864 ఉప్పెన స్మారక కట్టడంగా చరిత్ర చెబుతుంది. ఆ కాలంలో ఆంథోని ఫర్‌వాల్, మారియా అనే యూరోపియన్ దంపతులు, వారి పిల్లలు, మనవళ్లతో కలిసి ఇక్కడ నివసించే వారు. 1864 నవంబరు ఒకటో తేదీ రాత్రి వచ్చిన ఉప్పెనలో ఆ కుటుంబంతో పాటు వేలాది మంది కొట్టుకుపోయి అసువులు బాశారు. ఇందులో మొత్తం 30 వేల మంది మృతి చెందారు. ఆంథోని ఫర్‌వాల్ సోదరుడు మాన్యువల్ ఫర్‌వాల్ ఉప్పెనలో బతికిన వారందరితో కలిసి 30 వేల మంది ఆత్మలకు శాంతి చేకూరేలా ఆంథోన్ ఫర్‌వాల్ నివసించిన ప్రాంతంలో స్మారక కట్టడాలను నిర్మించారు. వీటి నిర్మాణానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అప్పటి కలెక్టర్ థారన్‌హిల్ సేవలను ఇప్పటికీ స్మరించుకుంటారు. ఉప్పెన మృతులకు సంతాపంగా ఇప్పటికీ ప్రత్యేక ప్రార్థనలు చేస్తుంటారు. ప్రస్తుతం ఈ కోట శిథిలావస్థకు చేరడంతో ఇటీవల పురావస్తు శాఖ అధికారులతో కలిసి సమీక్షించిన కూటమి ప్రభుత్వం దీని అభివృద్ధికి ప్రతిపాదనలు చేసింది. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

నష్టపరిహారం జాబితాలో నమోదైనా ధాన్యం కొంటాం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయి పరిహారం జాబితాలో పేర్లు నమోదైన వారి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లరపు నవీన్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ, వానపాముల, యలమర్రు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వ్యవసాయాధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించలేకపోతున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంట్రప్రగడ గ్రామంలో నష్టపరిహారం నమోదు పూర్తిగా రాయలేదని, గడువు పొడిగించాలని జె.సి.ని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం, తహసీల్దారు శ్రీనునాయక్, ఆర్.ఐ.శ్రీనివాసరావు, కూచిపూడి సుబ్బయ్య, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్ నవీన్

తీరని కష్టం.. ఎంతో నష్టం

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

తుపాను ప్రభావిత మండలాలు:	26
గ్రామాలు:	212
ప్రజలు:	23,744 మంది
దెబ్బతిన్నవి..వ్యవసాయ పంటలు:	46,357 హెక్టార్లు
ఉద్యాన పంటలు:	1,416 హెక్టార్లు
ఇళ్లు:	528
చెట్లు:	1,476
విద్యుత్తు స్తంభాలు:	971

తుపాను బందరుకు చేరువగా వచ్చి వెళ్లిపోయినా జిల్లాపై తీవ్ర ప్రభావం చూపింది. నేలవాలిన పొలాలు, దెబ్బతిన్న ఇళ్లు, కూలిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు జరిగిన నష్టాన్ని తెలియజేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు ఎక్కడికక్కడ నష్టాన్ని అంచనా వేసేందుకు శాఖల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

జిల్లా వ్యాప్తంగా 46,357 హెక్టార్లలో వివిధ పంటలు నీట మునిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. వరితో పాటు వేరుశనగ, మొక్కజొన్న, పత్తి, మినుము తదితర పంటలూ దెబ్బతిన్నాయి. నదీ పరివాహక ప్రాంతాలైన తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఉయ్యూరు, కంకిపాడు, మోపిదేవి, చల్లపల్లి, అవనిగడ్డ, ఉయ్యూరు తదితర మండలాల్లో సాగు చేసిన ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు.

పెడన: కొంగంచర్లలో పడిపోయిన పొలాలు

దెబ్బతిన్న ఇళ్లు: అవనిగడ్డ, మచిలీపట్నం, గుడివాడ, పెడన, బంటుమిల్లి, గూడూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, గుడ్లవల్లేరు తదితర ప్రాంతాల్లోని పక్కా ఇళ్లతో పాటు పూరిళ్లు, కచ్చా ఇళ్లు దెబ్బతిన్నాయి. 39 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా నివేదించారు. వివిధ ప్రాంతాల్లో రైతులు పశుసంపద కూడా నష్టపోవాల్సి వచ్చింది.

కూలిన చెట్లు.. స్తంభాలు

జిల్లా వ్యాప్తంగా 33కేవీ ఫీడర్స్ 22, 11కేవీ ఫీడర్స్ 342, విద్యుత్తు ఉపకేంద్రాలు 63, 33 కేవీ విద్యుత్తు స్తంభాలు 144, 11 కేవీ విద్యుత్ స్తంభాలు 435, ఎల్‌టీ స్తంభాలు 392, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 67 దెబ్బతిన్నాయి. 78 కి.మీ మేర 11కేవీ విద్యుత్ లైన్లు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. చెట్లు కూలి విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలపై పడడంతో విద్యుత్తు శాఖకు దాదాపు రూ.6కోట్లకు పైగా నష్టం జరిగినట్లు ప్రాథమికంగా లెక్కించారు.

ధ్వంసమైన పడవలు

తీర ప్రాంతాలైన బందరు, నాగాయలంక, కోడూరు, కృత్తివెన్ను మండలాల్లో మత్స్యకారులకు చెందిన 12 పడవలు, 37 వలలు పూర్తిగా, 71 పడవలు, 270 వలలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పలు చోట్ల చెరువులకు నష్టం వాటిల్లింది. వివిధ విభాగాల వారీగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసిన అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. సర్వే పూర్తయిన తరవాత తుది లెక్క తేలనుంది.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్)

రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

☛ **రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు–యలహంక** ప్రత్యేక రైలు: ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గూడూరు, నరసరావుపేట, మర్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది.

☛ **08553/08554 శ్రీకాకుళం రోడ్–బెంగళూరు ప్రత్యేక రైలు:** ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

☛ **08463/08464 భువనేశ్వర్–బెంగళూరు ప్రత్యేక రైలు :** ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్చాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

☛ **అదనపు హాల్ట్ సౌకర్యం : 08335/08336, 08445/08446 సంబాల్‌పూర్–బెంగళూరు ప్రత్యేక రైల్‌**కు అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మర్కాపురం స్టేషన్లలో అదనపు హాల్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

కదిపితే దస్తావేజు.. అవినీతి బూజు

ఇబ్రహీంపట్నం ఎస్‌ఆర్వో కేంద్రంగా ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు ✪ సుమారు 1,500 వరకు చేసినట్లు గుర్తించిన ఏసీబీ

ఈనాడు, అమరావతి- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా ఏడాది కాలంలో పెద్దఎత్తున ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు సాగాయి. ఇక్కడి నుంచి భారీగా ఈ తరహా రిజిస్ట్రేషన్లు జరగడం అనుమానాలకు తావిస్తోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజుల సోదాల్లో నిబంధనలకు విరుద్ధంగా సాగిన అనేక వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సోదాలు గురువారం రాత్రి వరకు కొనసాగాయి. తనిఖీల్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అనిశా అధికారుల సోదాలు

యర్రగొండపాలెం రిజిస్ట్రేషన్లూ ఇక్కడే..

ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఏడాది వ్యవధిలోనే దాదాపు 1,500 ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెంలో కొనుగోలు చేసిన భూములకు ఇక్కడి నుంచి రిజిస్ట్రేషన్లు చేయించడం గమనార్హం. వీటిలో అత్యధికంగా సుమారు 400 వరకు యర్రగొండపాలెంలోని స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఉన్నాయి. ఈ కార్యాలయం నుంచే ఇంత భారీ సంఖ్యలో ఎందుకు జరిగాయన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై అనిశా అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి దస్తావేజును సమగ్రంగా పరిశీలిస్తున్నారు. వీటిని ఎవరు చేశారన్న దానిపై పరిశీలన చేస్తున్నారు.

స్టాంప్ డ్యూటీలో తేడాలు

రిజిస్ట్రేషన్ సందర్భంగా విధించే స్టాంప్ డ్యూటీ విషయంలోనూ తేడాలున్నట్లు గుర్తించారు. ఇదే ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఇందులోనూ ఎస్‌ఆర్వో సిబ్బంది అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. నిర్ణీత రుసుము కన్నా తక్కువ వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. కొన్ని దస్తావేజుల పరిశీలనలో ఈ విషయం బయటపడింది. వీటిలోనే సుమారు రూ.40 వేల వరకు ప్రభుత్వ రాబడికి గండి పడింది. అన్నీ పరిశీలిస్తే మరెన్ని అక్రమాలు బయటకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత 9 నెలలుగా ఇక్కడ సబ్‌రిజిస్ట్రార్ లేకపోవడంతో అధిక, విరామపరమైన అవకతవకలు ఎక్కువగా జరిగినట్లు గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ల పాత్రపైనా దృష్టి సారించారు. ఒక డాక్యుమెంట్ పరిశీలనగా డబుల్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు.

యూపీఐ ఖాతాలకు ముడుపులు

కార్యాలయ ఉద్యోగుల ఫోన్లను ఏసీబీ అధికారులు పరిశీలించారు. వారి ఫోన్‌పే, గూగుల్‌పే ఖాతాలకు పలువురి నుంచి లావాదేవీలు జరిగినట్లు పరిశీలించారు. ప్రతి లావాదేవీపై వారిని వివరణ అడిగారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారి నుంచి ముడుపుల రూపంలో తీసుకున్నట్లు తేలింది. ఇక్కడ పనిచేస్తున్న అనధికార ఉద్యోగుల్లో ఒక మహిళ ఏకంగా 20 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు.

ఉచితం పేరు.. అమ్మకం జోరు

తొట్లవల్లూరు తీరంలో ఇసుక దందా

తొట్లవల్లూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ ఉచిత ఇసుక విధానాన్ని కొందరు దళారులు వారికి అనుకూలంగా మార్చుకుని లబ్ధిపొందుతున్నారు. దీంతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం జనానికి ఇసుకను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో నిబంధనలు సడలించింది, దాన్ని ఇసుకాసురులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇకనైనా యంత్రాంగం ఇసుక విక్రయాలు సాగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తొట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, దాసంబిపాడు, కళ్లంవారిపాలెం, వల్లూరుపాలెం గ్రామాల్లోని ఇసుక క్వారీల నుంచి ట్రాక్టర్లు ఇసుక తోలుకుంటున్నారు. ఒక్కొక్క క్వారీలో డిమాండ్‌ను బట్టి ఒక ట్రాక్టరుకు రూ.500 నుంచి రూ.800 ల వరకు కూలీలు ఇసుక లోడింగ్ చేస్తున్నారు. ఈ విధంగా ఇసుక లోడింగ్ చేసుకుని వెళుతున్న ట్రాక్టర్లు రూ.3 వేలు నుంచి రూ.5 వేల వరకు విక్రయాలు జరుపుతున్నారు. దీనికి టన్ను ఇసుక రూ.1000లకు పైగా పలుకుతోంది. ఇసుక అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల వద్ద బాట ఖర్చుల కోసం రూ.200లు తీసుకుంటున్నారు. ధరలను మాత్రం అధికారులు నియంత్రణ చేయడం లేదు. ఉచిత ఇసుక ఎక్కడ నుంచి ఎక్కడికి తోలుకెళ్లారో, ఎంత వసూలు చేశారో... అనే స్పష్టత అధికారుల వద్ద కూడా లేని పరిస్థితి. దీంతో అదును చూసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. దీంతో అటు వినియోగదారుడి జేబుకు చిల్లు పడటమే కాకుండా జాతి సంపద కొందరి జేబుల్లోకి వెళుతోంది. ప్రతి వినియోగదారుడు ఇసుక అవసరమైనప్పుడు ఎడ్లబండి, ట్రాక్టర్లతో ఉచితంగా ఇసుక తీసుకెళ్లే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. కానీ క్షేత్రస్థాయిలో ట్రాక్టర్లు ఇసుక వినియోగదారుడు కాకుండా కొంత మంది ట్రాక్టర్లలో లోడింగ్ చేసుకుని సమయాల్లో లారీల్లో నింపి అమ్ముకుంటున్నారు.

కళ్లంవారిపాలెంలో ఇసుక లోడింగ్‌తో ట్రాక్టర్లు

☛ ఈ విషయంపై తహసీల్దార్ ఎం.కుసుమకుమారిని వివరణ కోరగా సొంత అవసరాల కోసం ప్రతి వినియోగదారుడు ఉచితంగా ఇసుక తీసుకెళ్లవచ్చునని తెలిపారు. ఉచితం పేరుతో తీసుకెళ్లి విక్రయాలు జరుపుతున్నదని తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీవనోపాధుల మెరుగుదలకు చొరవ అవసరం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన జీవనోపాధుల మెరుగుదలకు అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆ శాఖ ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం వంటి విషయాల్లో పశు వైద్యుల పాత్ర కీలకమన్నారు. వాటిని విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవనోపాధులు మెరుగుపడతాయని చెప్పారు. పాడి, కోళ్ల పరిశ్రమలు జీడీపీ పెరుగుదల్లో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేలా చూడాలని కోరారు. పాడి పరిశ్రమపై ఆసక్తి ఉన్న వారిని గుర్తించి డీఆర్డీఏ పీడీ దృష్టికి తీసుకురావాలన్నారు. తుపాను సందర్భంగా సమర్థవంతంగా పని చేశారంటూ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆ శాఖ జిల్లా అధికారి చిననరసింహులు, ఉప సంచాలకులు నాగభూషణం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, పక్కన అధికారులు

నియోజకవర్గాలకు రెవెన్యూ అధికారులను నియమించండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలోని నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులుగా రెవెన్యూ అధికారులను నియమించాలని కలెక్టర్ బాలాజీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్‌ను కోరారు. ఎన్నికల ప్రధాన అధికారి గురువారం జిల్లా కలెక్టర్లతో వీసీ ద్వారా ఓటర్ల జాబితాలు, ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన కార్యశాలలో కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ జిల్లాలోని గుడివాడ, పామర్రు, పెడన, గన్నవరం నియోజకవర్గాలకు రెవెన్యూ శాఖేతర అధికారులైన డీఎస్‌ఓ, పౌర సరఫరాల సంస్థ డీఎం, బీసీ సంక్షేమాధికారి, ముడ వీసీ ఓటర్ల నమోదు అధికారులు(ఈఆర్వో)గా పని చేస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖలో అవసరం మేర డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు ఉన్న నేపథ్యంలో వారిని ఈఆర్వోలుగా నియమిస్తే ఓటర్ల జాబితా సవరణ, ఇతర ఎన్నికల అంశాలు మరింత మెరుగ్గా నిర్వహించుకోవచ్చన్నారు. ఈ అంశంపై ఎన్నికల ప్రధాన అధికారి స్పందిస్తూ ఆ మేరకు ప్రతిపాదన పంపాలని సూచించారు.

జానకిరామయ్య జీవితం ఆదర్శనీయం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సుదీర్ఘ కాలం కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్‌గా పనిచేసిన మండవ జానకిరామయ్య జీవితం ఆదర్శనీయమని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం గన్నవరం మండలం అల్లాపురం శివారు రుషిపాటికలో మండవ జానకిరామయ్య పార్థివదేహానికి డెయిరీ సభ్యులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జానకి రామయ్య మృతి రాష్ట్రానికి తీరని లోటని, ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణా జిల్లా మొవ్వలో ఓ రైతు కుటుంబంలో జన్మించిన జానకిరామయ్య. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచారన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సంస్థను ప్రగతి పథంలో నడిపించారని, పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసం చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు.

మండవ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

☛ జానకిరామయ్య సేవలు మరువలేనివని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి జానకిరామయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పాలన డెయిరీకి స్వర్ణయుగంగా నిలిచిందన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, రూపొందించిన ప్రణాళికలు డెయిరీని రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ స్థానానికి చేర్చాయన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, విజయా డెయిరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కులదూషణ కేసులో నిందితులకు జైలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: కులదూషణ కేసులో నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి బి.బాలునాయక్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నాగాయలంకకు చెందిన బి.శివప్రసాద్‌వర్ధన్, ఎన్.అశోక్ మద్యం తాగి ఆ ప్రాంతవాసులను ఇబ్బందులు పెడుతున్నారన్న ఫిర్యాదుతో వారిని నాగాయలంక పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చారు. కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు. అదే రోజు నాగాయలంక సెంటర్లో కానిస్టేబుల్ క్రాంతి కల్యాణ్, మరో పోలీసుతో కలిసి వీరికి ఎదురురావడంతో ఆగ్రహించి కల్యాణ్‌ను కులంపేరుతో దూషించడంతో పాటు విధులకు ఆటంకం కలిగించారు. 2018 డిసెంబరు 18న జరిగిన ఈ ఘటనపై కేసు నమోదయ్యింది. దీనిపై విచారణ చేసి నిందితులపై నేరం రుజువు కావడంతో కులదూషణ కేసులో ఒక్కొక్కరికి మూడేళ్ల జైలు, రూ.2 వేల జరిమానా, విధులకు ఆటంకం కలిగించిన కేసులో ఏడాది జైలు, రూ.1,000 జరిమానా, అపరాధించినందుకు నెల జైలు, రూ.500ల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. శిక్షలన్నీ ఏక కాలంలో అమలు చేయాలన్నారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంకె వెంకటేశ్వరరావు వాదనలు వినిపించారు.

‘రమేశ్ దుశ్చర్యతోనే బ్రిడ్జికి ఆటంకం’

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ దుశ్చర్యతోనే ఎదురుమొండి బ్రిడ్జికి ఆనాడు ఆటంకం కలిగిందని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ధ్వజమెత్తారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏటిమొగ-ఎదురుమొండి బ్రిడ్జికి తెదేపా హయాంలో తాను ఆసియా బ్యాంకు నిధులు తెస్తే జగన్ అనుకూల అధికారి కొర్రీ పెట్టారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి స్నేహితుడు అయిన నాబార్డు ఛైర్మన్ ద్వారా నిధులు తెచ్చారని చెప్పారు. నాగాయలంక పర్యటనకు, మత్స్యకారులకు సహాయం చేసే కార్యక్రమానికి నాబార్డు ఛైర్మన్, ఎంపీ వస్తే స్వాగతించాల్సిన అప్పటి ఎమ్మెల్యే రమేశ్ సభ అంతా చిన్నాభిన్నం చేసి, భయాందోళనకు గురిచేసి, బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం కాకపోవడానికి కారకుడయ్యారన్నారు. మరో వైపు వైకాపా అధినేత జగన్ నాబార్డు నిధులు రూ.109 కోట్లలో కొంత మేర వేరే పథకాలకు మళ్లించడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గానికి రూ.100 కోట్లు మేలు చేయనున్నారని చెప్పారు. సముద్ర తీర గ్రామాలలో వేలాది ఎకరాల సాగు సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ నాయకుడు మండలి వెంకట్రామ్, జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

కోయంబత్తూరులో ఓఏబీ సీసాల తయారీ

విడతల వారీగా 3 లక్షలు సరఫరా

వీటికి పెద్దమొత్తం వెచ్చించిన జనార్దనరావు

ఈనాడు, అమరావతి

సంక్లిష్టంగా కొన్ని మద్యం కంపెనీల సీసాలను జనార్దనరావు తమిళనాడులో తయారు చేయించాడు. సిట్ దర్యాప్తులో పలు అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ (ఓఏబీ) సీసాల తయారీకి తొలుత.. గన్నవరం మండలం సూరంపల్లిలోని పారిశ్రామికవాడలో పెట్ బాటిల్స్ కర్మాగారాన్ని నడుపుతున్న శ్రీనివాసరెడ్డి (ఏ11)ని అద్దేపల్లి సోదరులు సంప్రదించారు. తన కంపెనీలో ఆ మోడల్ సీసాలు తయారు చేయడం కుదరదని చెప్పడంతో ప్రణాళికకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. బెంగళూరుకు చెందిన బాలాజీ (ఏ3)ని సంప్రదించిన మీదట సెంథిల్ (ఏ22)ను పరిచయం చేశాడు. కోయంబత్తూరుకు చెందిన ఇతనికి సీసాల తయారీ పరిశ్రమ ఉంది. అసలుకు ఏమాత్రం తీసిపోని విధంగా తయారు చేసి అందిస్తానని హామీ ఇవ్వడంతో సెంథిల్‌కు ఆర్డర్ ఇచ్చారు. వీటి తయారీ కోసమే ఎక్కువ మొత్తం ఇచ్చినట్లు గుర్తించారు.

మరొకరి జీఎస్టీ నంబరుతో రవాణా

కోయంబత్తూరులో తయారు చేసిన సీసాలను ఇబ్రహీంపట్నం, ములకలచెరువుకు పంపించేవారు. వాటి పార్శిళ్లను జగన్మోహన్‌రావు ఇచ్చిన మరొకరి జీఎస్టీ నంబరుతో సెంథిల్ సరఫరా చేసేవాడు. విడతల వారీగా దాదాపు 3లక్షల సీసాల వరకు ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ కోసం ఆర్డర్ ద్వారా తెప్పించారు. ఇప్పటి వరకు అరెస్టు అయిన నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లలోని వాట్సప్ చాట్ల ద్వారా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరి లావాదేవీలు, యూపీఐ చెల్లింపులను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగా నకిలీ మద్యం వ్యవహారంలో ఇంకా పలువురు నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

మనోజ్‌కుమార్ అరెస్టుకు రంగం సిద్ధం!

విజయవాడ నగరానికి చెందిన ఎం.మనోజ్‌కుమార్ (ఏ20) అరెస్టుకు రంగం సిద్ధమైంది. ఇటీవల విచారణకు పిలవగా అస్వస్థతగా ఉందని మనోజ్‌కుమార్ తప్పించుకున్నాడు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కావడంతో నోటీసులు ఇచ్చి పిలిచి.. విచారణ అనంతరం అరెస్టు చేసే అవకాశం ఉందని తెలిసింది. నగరంలోని బృందావన్‌కాలనీకి చెందిన నిందితుడికి వన్‌టౌన్‌లో సీసాలు, మూతల వ్యాపారం ఉంది. ఇతనికి ఆర్డర్ ఇచ్చి చాలా సీసాలు, మూతలను జనార్దనరావు (ఏ1) కొనుగోలు చేశాడు. పులిపాటివారి వీధిలోని మనోజ్ దుకాణంలోనే ఏ1 ఇచ్చిన లేబుళ్లను సీసాలకు కూలీలతో అంటించినట్లు తేలింది. ఈ ఏడాది జూన్‌లో నర్సాపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో మనోజ్‌కుమార్ ఏ3గా ఉన్నాడు. నకిలీ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వారికి మూతలను సరఫరా చేశాడు. జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ ఏడాది ఆగస్టులో నమోదైన కేసులోనూ మనోజ్‌కుమార్. ఏ3గా ఉన్నాడు. రెండు కేసుల్లోనూ మూతలను సరఫరా చేశాడు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : జనగణనతో పాటు కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు కోరారు. ఎంబీ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కులగణన ఆధారంగా బీసీల జనాభా శాతం మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల వాగ్దానాలైన చట్ట సభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే ముందుగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమన్యాయం కోసం వర్గీకరణ(ఏ, బీ, సీ, డీ) చేపట్టి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేపట్టి.. బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్-9లో చేర్చాల్సిందిగా కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు 2026, మార్చితో ముగుస్తున్నందున కులగణన ప్రక్రియను వేగవంతం చేసి, రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు. ఓబీసీల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఓబీసీ సబ్‌ప్లాన్ రూపొందించి బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి, పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

అంతరిక్ష పరిశోధనలు ఇంజినీరింగ్ విద్యలో కీలకం

ప్రసంగిస్తున్న డాక్టర్ ప్రసాద్

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: అంతరిక్ష కేంద్రాలు, పరిశోధనలు ఇంజినీరింగ్ విద్యలో ఎంతో ముఖ్య భూమిక పోషిస్తాయని ఇస్రో మాజీ డైరెక్టర్, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎం.వై.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక ఎస్‌ఆర్‌జీఈసీలో నిర్వహించిన కార్యక్రమంలో చివరి సంవత్సరం విద్యార్థులతో ‘అంతరిక్ష కేంద్రాలు, అంతరిక్ష జీవనం’ అనే అంశంపై ప్రసంగించారు. భూమి చుట్టూ ఉన్న వివిధ కక్ష్యలు, వాటి గమ్యం, మానవ అంతరిక్ష పరిశోధనలు, ప్రయాణ దశలు, అంతరిక్ష కేంద్రాలు, వాటి నిర్మాణం, తదితర అంశాలపై లఘుచిత్రాల ద్వారా విపులీకరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయనను కళాశాల అధికార, అధ్యాపక బృందం సత్కరించారు.

కోడి పందేల శిబిరంపై దాడి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన మండలంలోని దేవరపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో గుడివాడ నుంచి 11 మంది సిబ్బంది, తోట్లవల్లూరు స్టేషన్ నుంచి ముగ్గురు ప్రత్యేక బృందంగా వెళ్లి దేవరపల్లి గ్రామంలోని కృష్ణానది ఒడ్డున కోడి పందేలు వేస్తుండగా పట్టుకున్నారు. 23 మంది, 25 బైకులు, రెండు కోడి పుంజులు, రూ.17,100లు స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పూజగదిలో దీపం అంటుకుని ప్రమాదం

ఇబ్రహీంపట్నం: పూజగదిలో వెలిగించిన దీపం అంటుకుని అగ్నిప్రమాదం సంభవించిన ఘటన ఎన్టీటీపీఎస్ ఏ. కాలనీ జేఈ క్వార్టర్స్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. స్థానిక క్వార్టర్స్‌లో ఉండే గృహిణి దివ్య బుధవారం కార్తికపౌర్ణమి సందర్భంగా ఉదయం పూజ గదిలో దీపం వెలిగించి. తన ఇద్దరు పిల్లలను మరో గదిలో వదిలి సమీపంలోని ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో ఆ దీపం అక్కడే ఉన్న ద్వారం కర్టెన్‌కు అంటుకుని మంటలు వ్యాపించి గదిలో ఉన్న ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ క్రమంలో పొగ రావడంతో ఆ పిల్లలు ఉక్కిరిబిక్కిరై కేకలు వేశారు. గమనించిన స్థానికులు ఎన్టీటీపీఎస్ ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో దగ్గరలో ఉన్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది ఇద్దరు క్వార్టర్స్ తలుపులు పగలగొట్టి చిన్నారులను బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకొన్న ఫైర్ అధికారి శాస్త్రి సిబ్బందితో అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు. ఇద్దరు పిల్లలను ఆసుపత్రికి తరలించగా వారికి ఎటువంటి హాని జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : పంచారామాలకు ఈ నెల 8, 9 తేదీల్లో జిల్లాలోని ఐదు డిపోల నుంచి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, ఉయ్యూరు డిపోల నుంచి బస్సులు ఏర్పాటు చేశామన్నారు. యాగంటి, మహానంది, శ్రీశైలం ఆలయాలను ఒకటిన్నర రోజుల్లో దర్శనం లభించేలా, మంత్రాలయం, వాడపల్లి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపడానికి ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. టికెట్లు బుక్ చేసుకోదలచిన వారు సంబంధిత డిపో మేనేజర్లను సంప్రదించాలని సూచించారు. ముందస్తుగా ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం ఉందని చెప్పారు. బృందంగా వెళ్లే ప్రయాణికులు సంబంధిత మేనేజర్లను సంప్రదిస్తే వారి ఊరి వద్దకే బస్సు పంపుతారన్నారు. శబరిమలై, నాగపట్నం, నెల్లూరు దర్గా, అయోధ్య, వారణాసి వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారి కోసం ఏసీ, స్టార్‌లైనర్, సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

8 నుంచి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమటలోని కేబీసీ జడ్పీ హెచ్ స్కూల్‌లో ఈ నెల 8 నుంచి మూడు రోజులు 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల హ్యాండ్ బాల్, అండర్-17 బాలబాలికల నెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీల నుంచి ప్రతిభ గల క్రీడాకారులను కమిటీ సభ్యులు రాష్ట్ర జట్లకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. డీఈవో యూవీ సుబ్బారావు పర్యవేక్షణలో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, పాఠశాల అభివృద్ధి కమిటీ, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తమవంతు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు.

పోలీసుల అదుపులో వైకాపా సోషల్ మీడియా యాక్టివిస్టు

పెనమలూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులను పెడుతున్న వైకాపా సోషల్ మీడియా యాక్టివిస్టును పెనమలూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన మాలపాటి భాస్కరరెడ్డి లండన్‌లో ఉంటున్నారు. ఇతడు ఫేస్‌బుక్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లోనూ రెచ్చగొట్టేలా ఇష్టానుసారంగా పోస్టులను పెడుతున్నారని పెనమలూరు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. భాస్కరరెడ్డి తండ్రి కొద్దిరోజుల కిందట మృతి చెందడంతో స్వగ్రామానికి వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందడంతో గురువారం ఉదయం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. దాదాపు 40 వరకూ అభ్యంతరకర పోస్టులను పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. ఇతడి సామాజిక మాధమాల్లో ఖాతాలను పోలీసులు మరింత లోతుగా పరిశీలిస్తున్నారు. ఈ మేరకు భాస్కరరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరమణ తెలిపారు. ఈ నేపథ్యంలో పెనమలూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి దేవభక్తుని చక్రవర్తి, ఆ పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 Km, is for Sale ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 90926 92403 చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/ 96404 96677

REAL ESTATE

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 93986 21767.

PLOT FOR SALE

పునాదిపాడు మద్దాలి తిరుమల రావు గారి వెంచర్‌లో ప్లాటు నెం: 29Bలో 400 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ స్థలము (కాలేజ గోడని ఆనుకుని) అమ్మకం ✆ 98487 14252

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 79894 76799

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్,CCరోడ్స్‌తో విల్లాస్&విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే 5వ సం॥ నుండి సం॥నికి 2 లక్షలు ఆదాయం. సంప్ర ✆ 86881 88809.

LEASE/ RENT

లీజు/ అద్దెకు

విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH అనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది. ✆ 98482 78888 90520 22862

TO LET

మచిలీపట్నం ముస్తాకాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దె/ లీజు కలదు. 9,500/- ✆ 94412 50042, 98491 67170.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, Telecaller: 11K- 15K+ Incen. @ Vijayawada ✆ 63040 56516.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్‌నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన 30 సం.లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999.

విజన్ ఆటో మొబైల్స్ అపె ఆటో షోరూము NTR జిల్లా, విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం॥ అనుభవము ఉన్న ★ 1.సేల్స్ మేనేజరు- 5 ★ 2. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4. అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050, 77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/ వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F & నర్సులు కావలెను.జీ: 18-30 వేలు+ వసతి. 81061 72211

విజయవాడ Keys Lite హోటల్‌కి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ HK బాయ్స్ ★ వెయిటర్స్ ★ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

విజయవాడ 1టౌన్ క్లాత్ షోరూం కొరకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్లు -4 బిల్లింగ్ చేయుటకు కావలెను (అనుభవం లేక పోయినా పర్వాలేదు) ✆ 99661 55165.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెదన

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94661

స్పందనకు స్పందనం

✦ నగరంలోని చిలకలపూడిలో రోడ్డు పక్కన పబ్లిక్ కుళాయి ట్యాప్ విరిగిందని ఆ ప్రాంతవాసులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి సిబ్బందిని పంపి కొత్త ట్యాప్ వేయించారు.

✦ నగరంలోని గాంధీనగర్‌లో రహదారి పక్కన వేసిన చెత్త కొమ్మలను తొలగించడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. వారు వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపించి వాటిని తీయించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

? పెన్నాడ నుంచి సింగరాయపాలెం ఆర్అండ్‌బీ రహదారిపైకి చేపల చెరువుల్లోని నీటిని రైతులు వదిలేస్తున్నారు. దీంతో రోడ్డు దెబ్బతింటుంది. - సుబ్బారావు, ప్రయాణికుడు

✔ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - కిశోర్, ఆర్అండ్‌బీ జేఈ - న్యూస్‌టుడే, పెడన గ్రామీణం

పరిసరాల శుభ్రత మన బాధ్యత

గూడూరు: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. మండల పరిధి ఆకుమర్రు గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివిధ రకాల వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అందరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా జాప్యం చేయకుండా ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవాలని సూచించారు.

శ్యామ్ కుమార్ బదిలీ

గొడుగుపేట(మచిలీపట్నం): మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ విభాగ వైద్యుడు ఎస్.శ్యామ్ కుమార్ విజయవాడకు బదిలీ అయ్యారు. స్టాఫ్ కౌన్సిల్‌లో తనకు బదిలీ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరగా పరిశీలించిన సర్కారు గురువారం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది.

ధర వరలు

టమాట 29, వంగ 56, బెండ 40, పచ్చిమిర్చి 25, కాకర 40, క్యాబేజీ 28, క్యారెట్ 80, దొండ 45, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 50, బీన్స్ 24, సొర 25, అరటికాయ 5/6, చిక్కుళ్లు 80, బీర 46, చామదుంప 30, ముసుగు 10/08, కంద 50, బీట్‌రూట్ 50, కీరదోస 40, బీన్స్ 80, క్యాప్సికం 70, ఆలుగడ్డలు 60, చిలకడదుంప 44, కొత్తిమీర 30/15, పుదీనా 20/5 శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బలి చక్రధర్ ఫోన్ నంబరు: 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి : బైసన్
సిరికృష్ణ : గర్ల్‌ఫ్రెండ్
సిరివెంకట్ : మాస్ జాతర
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

శిథిలం.. ఎప్పటికో పదిలం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో కొన్ని చోట్ల మార్కెట్లు అలంకారంగా, శిథిలావస్థకు చేరగా, మరికొన్ని ప్రాంతాల్లో అసలు మార్కెట్లే లేకపోవడంతో వ్యాపారులు దుకాణాల నిర్వహణకు రోడ్లెక్కుతున్నారు. దీంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ ఆయా ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరదాలు కట్టుకొని వ్యాపారం

బందరులోని చేపల మార్కెట్లో విక్రయాలకు భవనాలు ఉన్నాయి కానీ అవి ఎప్పుడు కూలిపోతాయో అన్నట్లుగా తయారయ్యాయి. మాంసం మార్కెట్లో పలువురు దుకాణాలు ఖాళీ చేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఎండు చేపల మార్కెట్లో కూడా ఇదే పరిస్థితి. షెడ్ల కింద లావట్లు చేసి దుకాణాలు పదుల సంఖ్యలో వ్యాపారాలు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. నగరంలోని మార్కెట్లో 100 చేపలు, 30 మాంసం, 20 ఎండు చేపల దుకాణాలున్నాయి. వీటిని ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని, అందుకు అవసరమైన ప్రతిపాదనలను చేశామని గత వైకాపా పాలకులు ప్రకటించడమే కానీ పట్టించుకోలేదు.

బందరులోని ఎండు చేపల మార్కెట్లో అధ్వానంగా దుకాణాలు

పలు కారణాలతో ఆపేశారు

పెడనలో బస్టాండ్ ప్రాంతంలో మార్కెట్టు భవనం నిర్మించినా పలు కారణాలతో నిరుపయోగంగా వదిలేశారు. బంటుమిల్లిలో దాతల నుంచి ఎకరన్నర స్థలం సేకరించి భవనాలు నిర్మించి ఐదేళ్లకు వినియోగంలోకి తీసుకురాలేదు. గూడూరులో మార్కెట్టుకి భవనాలు నిర్మించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా మార్కెట్లు లేక, ఉన్నవి అలంకారంగా మారడంతో దుకాణదారులు రహదారి పక్కన విక్రయాలు సాగిస్తున్నారు. బందరులో ఇటీవల డీమార్ట్ ప్రాంతంలో మరో మార్కెట్ మాదిరిగా రోడ్ల పక్కన ఎక్కువ మంది దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉన్న మార్కెట్లను వినియోగంలోకి తీసుకురావాలని, కొత్తవి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పోటీల్లో పాల్గొనాలి.. సృజనాత్మకత చాటాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలి... సృజనాత్మకత చాటుకోవాలని నగరంలోని నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సతీష్ అన్నారు. గురువారం ఆ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల ప్రకృతి రమణీయ చిత్రాలు గీసి అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు బి.హేమ, ఎ.నయోనిక, కె.జాహ్నవి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు 'ఈనాడు' సంస్థలు పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

బొమ్మలు గీస్తున్న విద్యార్థులు

అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : రబీలో వరి సాగుపై త్వరలో ప్రభుత్వం ప్రకటన చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని మడక గ్రామంలో ధాన్యం సేకరణ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. పెడన నియోజకవర్గంలో వరి ప్రధానంగా సాగు చేస్తున్న నేపథ్యంలో రెండో పంటలో వరి సాగుకు అనుమతి ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని రైతులు నిరాశ చెందవద్దని సూచించారు. ఏవో సజ్జా జెన్నీ, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, కూటమి నాయకులు శీరం ప్రసాద్, పరసా వెంకటేశ్వరరావు, మన్నే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెడన : జెండా ఊపి లారీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత

మల్లేశ్వరం : ధాన్యం లోడు వద్ద తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు, అధికారులు

బంటుమిల్లి: మల్లేశ్వరం మార్కెట్ కమిటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బంటుమిల్లి తహసీల్దార్ కాగిత వన పూర్ణచంద్రరావు ప్రారంభించారు. ఏవో ఆళయ్య, ఆర్ ఐ శంకర్, వీఆర్వోలు పాల్గొన్నారు. అర్బుగుమాడలో జరిగిన కార్యక్రమంలో బంటుమిల్లి డీసీ చైర్మన్ బొర్రా కాశీ వెంకటేశ్వరరావు, మల్లేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భూపతి రమేష్ పాల్గొన్నారు.

గూడూరు: మండల పరిధి ఆకుమర్రు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త బొల్లా రామ్మోహనరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి పార్టీ పరంగా బీమా పథకంలో భాగంగా రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అందజేశారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండల పరిధి చిన పాండ్రాకలోని రైస్ మిల్లు నుంచి రామాపురం వరకు, నాలుగు కూడలి రోడ్డు నుంచి ఇంటేరు వెళ్లే రహదారి వరకు తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, దేవస్థానం ఛైర్మన్ చేకూరి వెంకట్రావు, తెదేపా మండల అధ్యక్షుడు నాగిడి చెన్న కేశవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : నిరుపేద బ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే అని ఆర్జీఓ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పీవీ ఫణికుమార్ గురువారం కొనకళ్ల నారాయణరావు, తెదేపా రాష్ట్ర నాయకుడు కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య)లను కలిశారు. ఈ సందర్భంగా ఫణికుమార్‌ను సత్కరించారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఫణికుమార్‌ను సత్కరిస్తున్న నారాయణరావు తదితరులు

గొడుగుపేట (మచిలీపట్నం), న్యూస్‌టుడే : మచిలీపట్నంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బారు నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉదయం 10 నుంచి మంత్రి కొల్లు రవీంద్ర నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

గిరిజన సంక్షేమ శాఖ కృషి అభినందనీయం

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : గిరిజనుల ఆర్థికంగా ఎదుగుదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ టౌన్‌హాల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాన్ని డీఆర్వో గురువారం సందర్శించి మాట్లాడారు. యానాదులకు ఆధార్ కార్డుల సమస్యను పరిష్కరించిన లక్ష్యంతో గిరిజన సంక్షేమ శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రభుత్వ పథకాల కోసం ఆధార్ అవసరాన్ని తెలుపుతూ గిరిజనులందరూ ఆధార్ కార్డులు పొందాలని చెప్పారు. గిరిజన సంక్షేమాధికారి పణి దూర్జటి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోరుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం యానాదుల పిల్లలకు రాత పుస్తకాలు, ఆట వస్తువులను డీఆర్వో చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఆధార్ నమోదు తీరును పరిశీలిస్తున్న డీఆర్వో చంద్రశేఖరరావు

సంపద సృష్టితో పంచాయతీలు పటిష్ఠం

పెడన, న్యూస్‌టుడే : చెత్త నుంచి సంపద సృష్టి ద్వారా పంచాయతీలు ఆర్థికంగా పటిష్ఠం కావాలని జడ్పీ సీఈవో కన్నమనాయుడు అన్నారు. మండలంలోని బల్లిపర్రు చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని ఆయన గురువారం తనిఖీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న తడి, పొడి చెత్త విధానాన్ని పరిశీలించారు. పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్లు సేకరించిన వ్యర్థాలను వేర్వేరుగా ఈ కేంద్రాల్లో ఉంచి సంపద సృష్టికి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మండలంలోని 24 పంచాయతీల్లో సంపద సృష్టి కేంద్రాల పనితీరుపై ఎంపీడీవో అరుణ కుమారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యధిక పంచాయతీల్లో సంపద సృష్టి జరగడం లేదని ఈ సమీక్షలో వెల్లడైంది.

బల్లిపర్రులో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న కన్నమనాయుడు

పుస్తక పఠనం ప్రయోజనకరం

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : ఈడేపల్లి శాఖ గ్రంథాలయానికి వివిధ సాహిత్య సంబంధిత పుస్తకాలను నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ వీవీఎస్ బాపిరాజు గురువారం బహూకరించారు. పుస్తక పఠనం ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వేము కోటేశ్వరరావు, గ్రంథాలయాధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాధికారికి పుస్తకాలు అందిస్తున్న బాపిరాజు, గోపీచంద్

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి అందజేత

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే : చిన్నాపురంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ఐదుగురికి సాయం మంజూరైంది. ఈ మేరకు గురువారం మచిలీపట్నం మండల తెదేపా అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు వాటిని లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచి కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

పెడన, న్యూస్‌టుడే

పాడి పంటలకు నిలయమైన పెడన మండలంలో మినీ గోకులాల నిర్మాణం పాడి పరిశ్రమకు ప్రోత్సాహంగా మారింది. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న వీటితో పాడి సంపద వృద్ధి చెందుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఐదు వేల వరకు పాడి పశువులు ఉంటాయని పశుసంవర్ధక శాఖ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే వీటి పోషణ భారంగా మారుతున్న నేపథ్యంలో అత్యధికులు ఈ ఉపాధికి దూరమవుతున్నారు. దీంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోంది. ఈ పరిశ్రమలో సంక్షోభాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకులాలను నిర్మించి పరిశ్రమకు తోడ్పాటు అందించాలని అధికారులను ఆదేశించింది.

లక్ష్యం చేరుకునేందుకు..

2025-26 ఆర్థిక ఏడాదిలో మొత్తం 67 గోకులాలను మండలంలో నిర్మించాలన్న లక్ష్యాన్ని డ్వామా అధికారులు నిర్దేశించగా ఇప్పటి వరకు 42 పూర్తి చేశారు. ఆరు గేదెలు ఉన్న పాడి రైతుకు రూ.2 లక్షలు, నాలుగుకు రూ.1.85 లక్షలు, రెండింటికి రూ.1.15 లక్షలను ప్రభుత్వం ఇస్తుంది. మొత్తం యూనిట్ ధరలో 10 శాతం లబ్ధిదారుడు తమ వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు చేపట్టామని ఉపాధి హామీ ఏపీవో వజీర్ చెప్పారు.

పూర్తయిన గోకులం వద్ద లబ్ధిదారు

రైతులకు ప్రయోజనం

పాడి పరిశ్రమపై ఆసక్తి తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి సాయం అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుంది. పశువులకు ఆవాసం ఏర్పడి దిగుబడులు మరింతగా సాధ్యపడతాయి. తద్వారా పాడి పరిశ్రమ వృద్ధి చెందుతుంది. - **బొల్లా నాగేశ్వరరావు, దిరిశివెల్లి**

మహిళాలకు ఉపాధి

వీటి నిర్మాణంతో పాడి పరిశ్రమ ద్వారా మహిళాలకు ఉపాధికి అవకాశం కలిగింది. ఈ గోకులాలు మరిన్ని నిర్మించడం ద్వారా ఈ పరిశ్రమ ప్రగతి దిశగా నడుస్తుంది.
- **ముక్కు గంగారత్నం, ఈదుమూడి**

సమారాధన నిర్వహించడం ప్రశంసనీయం

గూడూరు: మండల పరిధిలోని చిట్టిగూడూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం కార్తిక సమారాధన నిర్వహించారు. సర్పంచి లంకా చంద్రలీల, ఎంఈవో పి.సుబ్రహ్మణ్యం, క్లస్టర్ హెచ్ఎం గొరిపర్తి వెంకట విజయకుమారి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఎస్ఎన్.గొల్లపాలెంలో సోమేశ్వర స్వామి

మంగినపూడి: నగరేశ్వరస్వామి

సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు

మచిలీపట్నం రూరల్: ముక్కంటికి ప్రీతిపాత్రమైన కార్తిక మాసంలో భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఎస్ఎన్.గొల్లపాలెంలోని శ్రీఉమా సమేత సోమేశ్వర స్వామికి గురువారం ఉదయాన్నే మహాన్యాస పూర్వక ఏకరుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించారు. మంగినపూడిలో నగరేశ్వర స్వామికి, పోతేపల్లిలో విజయ కనకదుర్గ మల్లేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

మచిలీపట్నం (గొడుగుపేట): మచిలీపట్నంలోని ఖొజ్జిల్లిపేట నాగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులకు హిందూధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి తురగా ప్రసాద్ తులసి మొక్కలు పంపిణీ చేశారు.

అన్నదానానికి సరకులు వితరణ

కృత్తివెన్ను: మండలంలోని కృత్తివెన్ను శివాలయానికి వెళ్లే రహదారి పక్కనున్న శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో 41 రోజుల పాటు అన్నదానానికి అవసరమయ్యే సరకులను తెదేపా సీనియర్ నాయకుడు పిన్నెంటి రత్తయ్య గురువారం అందించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రస్టు సిబ్బంది, పీఠం మందిరంలోని అయ్యప్ప స్వాములు వీరికి అభినందనలు తెలిపారు.

ఆలయంలో పూజలు చేస్తున్న రత్తయ్య దంపతులు

ఎమ్మెల్యే చొరవతో రహదారికి మోక్షం

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలంలోని నిడమర్రు-దోమనగొంది రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ చొరవతో విడుదల చేసిన నిధులతో కూటమి నాయకులు గురువారం మరమ్మతులు చేయించారు. ఇటీవల మొంథా తుపాన్ తాకిడికి ఈ రహదారి అధ్వానంగా మారింది. డీసీ వైస్ ఛైర్మన్ బొర్రా ఏడుకొండలు, నిడమర్రు మాజీ సర్పంచి బస్వాని బంగార్రాజు, వాటాల నాగార్జున, జల్లా రమేష్, బస్వాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రు- దోమనగొంది రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న కూటమి నాయకులు

ప్రత్యేక అవసరాల చిన్నారులకు సేవలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల చిన్నారులకు అనేక సేవలు అందుబాటులో ఉన్నాయని డీవైఈవో బీఎస్సీ శేఖర్‌సింగ్ అన్నారు. చిలకలపూడి పాండురంగ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం చిన్నారులకు ఉచిత ఉపకరణాల పంపిణీ నిమిత్తం వైకల్య నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీవైఈవో డైట్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. సమగ్ర శిక్షా సీఎంవో రమేష్, సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు, పెడన ఎంఈవోలు సలోమి, హరినాథ్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డీవైఈవో శేఖర్‌సింగ్

పరిశ్రమల నిర్వాహకులకు రాయితీలు

గూడూరు, న్యూస్‌టుడే : పరిశ్రమల నిర్వాహకులకు ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయని జిల్లా పరిశ్రమల శాఖ ఐపీవో మనోజ్ తెలిపారు. కప్పలదొడ్డిలో గురువారం వాసవ్య మహిళా మండలి, హెచ్‌సీఎల్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహికుల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారు ఉద్యమ్ ధ్రువపత్రం తీసుకుంటే ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. వివిధ పథకాల ద్వారా అందించే రుణాలు, రాయితీలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మనోజ్

మాక్ అసెంబ్లీకి పెడన విద్యార్థిని ఎంపిక

పెడన, న్యూస్‌టుడే : స్థానిక భట్ల మోహనరావు, హైమావతి జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని పరసా ఛాందినీ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనికి సంబంధించి ఇటీవల మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రతిభా పాటవ పోటీలు పెట్టారు. ఇందులో నియోజకవర్గ స్థాయిలో ఛాందినీ ప్రథమ స్థానం సాధించి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం చింతలపాటి నాగేశ్వరరావు తెలిపారు.

పరసా ఛాందినీ

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు..

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలంలోని చినపాండ్రాక పంచాయతీ రామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లంకె రిషి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో-1 ముబీనా భాను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గుడివాడలోని ఏఎన్నార్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రిషి ప్రతిభ చాటినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎంఈవో- 2 ఎస్‌కేడీవీ ప్రసాదరావు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో అనేక పథకాలు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : తపాలా శాఖ ఆధ్వర్యంలో అనేక బీమా పథకాలు అమలు చేస్తున్నట్లు మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు అన్నారు. మొవ్వ మండలం వేములమడ గ్రామానికి చెందిన మట్టా బసవేశ్వరరావు రూ.లక్ష తపాలా జీవిత బీమా పాలసీ తీసుకోగా ఆయన ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో నామినీ అయినా నాగకీర్తికి రూ.1,02,205ల చెక్కును మచిలీపట్నంలోని ఆయన కార్యాలయంలో గురువారం అందించారు. బందరు మండలం మంగినపూడి తదితర ప్రాంతాల్లో కూడా బీమా క్లెయిమ్‌లకు సంబంధించిన చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు.

నాగకీర్తికి చెక్కు ఇస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఉద్యోగులు

100 రోజుల వేడుక

బంటుమిల్లి: స్థానిక కొమ్మారెడ్డి పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులకు 100 రోజుల వేడుకను గురువారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో, చిత్రలేఖనలతో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్ చిన్నారులతో కలిసి కేకు కోశారు. కరస్పాండెంట్ శోభ, హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులతో కలిసి కేకు కోస్తున్న కిశోర్

నారా భువనేశ్వరికి అవార్డుతో హర్షాతిరేకాలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఎన్.టి.ఆర్.ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలకు గాను లండన్‌లో ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్ అవార్డు, ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఎండీ హోదాలో నారా భువనేశ్వరి అందుకోవడం పట్ల చల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలు ఎన్.టి.ఆర్. మోడల్ స్కూల్‌లో 10 కిలోల కేకును చల్లపల్లి మండల తెదేపా ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోశారు. లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల భవిష్యత్ కోసం అహర్నిశలు మేనేజింగ్ ట్రస్టీగా నారా భువనేశ్వరి కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణ, ప్రిన్సిపల్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న తెదేపా నాయకులు

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని బంటుమిల్లి ఎస్సై గణేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం జాతీయ రహదారిపై వాహన చోదకులను తనిఖీ చేసి, మద్య నిర్ధారణ పరీక్షలు చేశారు. మద్యం తాగి వాహనం నడిపితే భారీ జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు.

పరీక్షలు చేస్తున్న ఎస్సై గణేష్ కుమార్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
REGIONAL OFFICE, MACHILIPATNAM
24/582, Rajagari Centre, 5 Road Centre, Ramanaidupeta, Machilipatnam, Krishna Dist, Andhra Pradesh-521001.

EMPANELMENT NOTICE

Union Bank of India, a leading Nationalized Bank, intends to Empanel Architects & Contractors for a period of **3 years** for the works of civil, interior furnishing, electrical works and architects for its Branches / Offices falling under jurisdiction of **MACHILIPATNAM Region**. Interested Architects, Interior Furnishing, Electrical and Civil Works may obtain the application forms from website or from below address during working hours from **07.11.2025 to 27.11.2025** during office hours from: **The Chief Manager (Operations), Union Bank of India, Regional Office, 24/582, Rajagari Centre, 5 Road Centre, Ramanaidupeta, Machilipatnam, Andhra Pradesh-521001.**

The application forms along with tender documents and annexures are also available during aforesaid period on Bank's website at **www.unionbankofindia.co.in & Govt. Portal www.eprocure.gov.in.** However, the application forms downloaded from the websites or obtained from Regional office shall be submitted with Pay Order / Demand Draft amounting to **Rs.1000.00 (non-refundable)** favoring **Union Bank of India, payable at MACHILIPATNAM.**

The last date for submission of the completed forms along with documents mentioned in application form is **27.11.2025 at 3.00 PM.**

Union Bank of India reserves the right for rejecting any or all applications received without assigning any reasons whatsoever.

For more details kindly download Tender document and other detailed terms and conditions from above mentioned websites.

Date: 06-11-2025 Union Bank of India, Regional Head

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

9న జిల్లా బిల్డింగ్ వర్కర్ల యూనియన్ సభ్యుల సమావేశం

యనమలకుదురు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్ల యూనియన్ సభ్యుల సమావేశం ఈనెల 9న పోరంకి విజ్ఞాన్ భారత్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖాసిం తెలిపారు. గురువారం యనమలకుదురులో ఇందుకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. పెనమలూరు మండల కమిటీ మహాసభ సభ్యులంతా ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పెనమలూరు మండల అధ్యక్షుడు కె.ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు శాంతి రాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

రామవరప్పాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. యార్లగడ్డ కుటుంబ సమేతంగా తిరుమలలో స్వామివారిని గురువారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



కుటుంబ సమేతంగా తిరుమలలో ప్రభుత్వ విప్ వెంకట్రావు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ పెనమలూరు గౌడబజారులో పైపులైన్ లీకు లతో తాగునీరు కలుషితమవుతోందని ఆ ప్రాంత నివాసితులు మంగళవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామకార్యదర్శి అన్వర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన బుధవారం పైపులైనుకు మరమ్మతులు నిర్వహించారు. ★ పెనమలూరులోని కొండిన్య నగర్, పరిసర ప్రాంతాల్లోని పలు డ్రెయిన్ కొద్దిరోజులుగా పూడిక తీయక పోవడంతో దుర్వాసన వస్తుందని గ్రామస్థులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా మంగళవారం గ్రామ కార్యదర్శి అన్వర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి బుధవారం ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించారు. ★ గంగూరు ఈఎస్ఐ కట్ట, ఏఐసీనగర్ ప్రాంతాల్లో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు మంగళవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామ కార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు సమాచారం అందించారు. స్పందించిన కార్యదర్శి పంచాయతీ సిబ్బంది తో తనిఖీ చేయించి ఆయా ప్రాంతాల్లో 11 నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, పెనమలూరు

★ పోరంకి శివాలయం వీధిలో కొన్ని రోజులుగా చెత్త కుప్పలు తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పంచాయతీ కమిషనర్ సతీష్ సిబ్బందిని పంపి చెత్త తీయించారు. - న్యూస్‌టుడే, పోరంకి

ధాన్యం అమ్మిన రోజే నగదు జమ

హనుమాన్‌జంక్షన్: రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు చేపట్టిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన రోజే రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసేలా కూడా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. వీరవల్లి ఆర్టీహెచ్ కాలనీలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి ఉమామహేశ్వరప్రసాద్, సహకార సంఘం ఛైర్మన్ నాని, ఎంపీటీసీ సభ్యురాలు డి.నిర్మల, ఉపసర్పంచి అజయ్, రవీంద్ర, రామారావు, వీఆర్వో సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

బాపులపాడు.. బాధలు చూడు

నిధులు, నిర్మాణాలు భేష్ * ప్రయోజనం తుస్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

బాపులపాడు.. గన్నవరం నియోజకవర్గంలో అత్యంత కీలకమైన పంచాయతీల్లో ఒకటి. పైగా మండల కేంద్రం. 20 వేల వరకు జనాభా, 5 వేల వరకు నివాసాలున్న ఈ ప్రాంతం.. ఏలూరు జిల్లాకు సరిహద్దుగా దాదాపు 40 గ్రామాలకు కేంద్రంగా ఉండి ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ఇక్కడ అభివృద్ధి మేడిపండు చందంగా తయారైంది. నిధులు మంజూరవుతున్నా అవన్నీ మూలకు చేరి నిరుపయోగంగా మారడం గమనార్హం.

కూరగాయలు: రైతు బజార్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలినాళ్లలో ఏర్పాటైన హనుమాన్‌జంక్షన్‌లో దశాబ్దానికి పైగా నడిచిన ప్రభుత్వ రైతుబజారుకు రూ.25 లక్షల వ్యయంతో శాశ్వత వసతి కల్పించారు. 2014లో దీనిని ప్రారంభించారు. జనావాసాలకు దూరంగా ఉందంటే కారణంతో స్టాళ్ల నిర్వాహకులు ఇక్కడ కూరగాయలు అమ్మేందుకు సుముఖత చూపకపోవడంతో కొద్ది నెలలకే ఇది మూతపడి శిథిలావస్థకు చేరింది.

నీటి జాడలేదు: కృష్ణానది నీటిని తాగునీరుగా అందించేందుకు 2006లో రూ.3.04 కోట్లతో పైలెట్ ప్రాజెక్టు నిర్మించారు. ఆ తర్వాత నీరు అందించే పైప్‌లైన్ కోసం పలు విడతలుగా మరో రూ.2 కోట్లు ఖర్చు చేశారు. చుక్క నీరు ఇవ్వకుండానే నిరుపయోగంగా మారిపోయింది.

చిమ్మ చీకటే: పెడన-విస్సన్నపేట రహదారిని విస్తరించిన క్రమంలో 2008లో రూ.26 లక్షలతో జంక్షన్ కూడలి నుంచి నూజివీడు రోడ్డు మీదుగా ఫ్లైఓవర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. పది రోజులు కూడా వీటిని వెలిగించకుండానే మూలన పెట్టారు. తాజాగా జంక్షన్ బైపాస్ నుంచి కూడలి నలువైపులా దాదాపు రూ.లక్షలు వెచ్చించి సెంట్రల్ లైటింగ్ పేరుతో 150 స్తంభాలు ఏర్పాటు చేశారు. ఇవి కూడా దాదాపుగా మూలకు చేరాయి.

నిరుపయోగంగా రైతు సేవ, ఆరోగ్య కేంద్రాల భవనాలు

ప్రారంభమే లేదు: దాదాపు రూ.కోటి వ్యయంతో డిజిటల్ గ్రంథాలయం, రైతు సేవ, ఆరోగ్య కేంద్రాలకు నాలుగేళ్ల కిందట శాశ్వత భవనాలు నిర్మించారు. వీటిని ఇప్పటివరకు కనీసం ప్రారంభించలేదు. భవనాలు ఆకతాయిలకు అడ్డాగా మారిపోయాయి.

'హా'సుపత్రి: కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీ భవనం నాలుగేళ్ల కిందట రూ.1.82 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు. ఇది మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో వైద్యులు, సిబ్బంది, రోగులు నానా ఇబ్బందులు పడటమే కాక, ప్రసవాలు, శస్త్రచికిత్సలు నిలిపివేయాల్సిన దుస్థితి.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

కంకిపాడు (గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడు సమీప హెచ్.ఎం.కె. హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కానుగుల తేజస్వి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీలో 14 ఏళ్ల లోపు విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.సుకీమిత్‌కౌర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపల్ అభినందించారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు కె.రాజును డైరెక్టర్ ఆర్.వసంతకుమార్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

తేజస్వితో ప్రిన్సిపల్

అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి

తాడిగడప(కానూరు): అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాంతీయ విజిలెన్స్ అధికారి వెంకటరాజు తెలిపారు. గురువారం తాడిగడప యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బ్యాంక్ మేనేజర్ మాధురి లాస్య, సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బి.వి.రావు కృషి చిరస్మరణీయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కుందేరు (కంకిపాడు), న్యూస్‌టుడే : కోళ్ల పరిశ్రమ అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో అనేకమంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు జీవనోపాధి బాట వేసిన పద్మశ్రీ బి.వి.రావు కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. బి.వి.రావు జయంతి పురస్కరించుకుని స్థానిక పీఏసీఎస్, పౌల్ట్రీ కేంద్రం, శ్రీనివాస హేచరీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా పశు వైద్య శిబిరం, విద్యార్థులకు ఉపకరణాలు, కోడిగుడ్ల పంపిణీ, పాడి రైతులకు దాణా పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బి.వి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, సర్పంచి కె.రాధిక, పౌల్ట్రీ కేంద్రం అధ్యక్షుడు డి.నరేంద్రరెడ్డి, శ్రీనివాస హేచరీస్ ఎండీ సోమిరెడ్డి, పశుసంవర్ధక శాఖ డీడీ చంద్రమోహన్, ఏడీ జి.శ్రీనివాసరావు, పశువైద్యాధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

కోలవెన్నులో డ్రెయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఎంపీపీ రాజ్యలక్ష్మి, సర్పంచి సీహెచ్ సురేష్‌కుమార్, ఉపసర్పంచి వెంకటరావు, ఏఎంసీ ఛైర్మన్ ధనయ్య, ఉపాధ్యక్షురాలు కల్యాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.కృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు తుమ్మల జగదీష్, పెరవలి సుబ్బారావు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కంకిపాడు, న్యూస్‌టుడే : వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయకళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల సౌజన్యంతో కంకిపాడులోని డాక్టర్ గోపాలాచార్యుల ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. దీనిలో ఓపీ సాండరంగ, నిర్వాహకులు వై.రామకృష్ణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వన సమారాధన 9న

కంకిపాడు (గ్రామీణం) : బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న కంకిపాడు రావి చెట్టు కూడలి సమీప మద్దాలి తిరుమలరావు తోటలో కార్తిక వన సమారాధన ఉంటుందని సంఘ అధ్యక్షుడు దీవి రాధాకృష్ణ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

వందేమాతరం వేడుకలు నిర్వహించాలి

ఉయ్యూరు (గ్రామీణం, న్యూస్‌టుడే : బంకించంద్ర చటర్జీ రచించిన జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని కూడళ్లలో నిర్వహించాలని ఎంపీడీవో జీవన్ శేషగిరిరావు సూచించారు. ఈ కార్యక్రమ నిర్వహణపై వివిధ విభాగాల అధికారులతో ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సిబ్బంది, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు హాజరై వందేమాతరం గీతాన్ని ఆలపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం అమరేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయం వద్ద జాతీయ జెండాలు పట్టుకొని వందేమాతరం గీతాలను ఆలపించారు.

గీతం ఆలపిస్తున్న మహిళలు, అధికారులు, సిబ్బంది

విద్యార్థులు నైపుణ్యాలు అందిపుచ్చుకోండి

కార్యక్రమంలో మారియాపాట్రిక్, ఏజీఎం మురళీకిషోర్ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్ననాటి నుంచే అవసరమైన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం మురళీ కిషోర్ అన్నారు. గురువారం అశోక్‌నగర్ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఈ కిడ్స్ చిన్నారులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్సు కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు తాము నేర్చుకున్న పాఠాలను తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారులు ఉపాధ్యాయుల పాత్రలో తమ తల్లిదండ్రులకు పాఠాలను చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఆండ్‌డీ హెడ్ మారియాపాట్రిక్, ఆర్వో రాజేష్, కోఆర్డినేటర్ సరళ, ప్రిన్సిపల్ శివసాయిరామ్, అనూష, బాషా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ నవీన్

ఉయ్యూరు(గ్రామీణం, న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలంలోని కాటూరు, బోళ్లపాడు, ముదునూరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ గురువారం పరిశీలించారు. కేంద్రాలు ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులతో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. కొనుగోలు కేంద్రంలో వచ్చే తేమ శాతం, రైస్ మిల్లుల వద్ద తేమ శాతం మధ్య వ్యత్యాసం ఉంటుందని, మిల్లుల వద్ద తేమ శాతం ఎక్కువ ఉన్నట్లు చూపించి గతేడాది మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టారని కాటూరుకు చెందిన రైతు శ్రీనివాసరావు, ఇతర రైతులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో హేలా షారోన్, తహసీల్దార్ ఎం.సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం

రామవరప్పాడు, న్యూస్‌టుడే

రామవరప్పాడులో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. గ్రామంలో ఏ వీధిలో చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడకు వ్యర్థాలు తెచ్చి పోస్తున్నారు. రోజుల తరబడి అలాగే వదిలేయడంతో చెత్త గుట్టలుగా పేరుకుపోయాయి. పెద్ద పంచాయతీ కావడంతో రోజుకు 12 నుంచి 15 టన్నుల చెత్త, వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రధానంగా డంపింగ్ యార్డుకు స్థలం లేకపోవడం, దాని ఏర్పాటుపై అధికారులు, పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పారిశుద్ధ్య పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారింది. మరోవైపు ఎక్కడ చూసినా చెత్త గుట్టలుగా పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల చెత్తకు నిప్పు పెడుతున్నారు. ఈ పొగతో ఇబ్బంది

రామవరప్పాడులోని బల్లెంవారి వీధిలో చెత్త

జనాభా	: 35 వేలు
రోజు ఉత్పన్నమయ్యే చెత్త	: 12 నుంచి 15 టన్నులు

వైపు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. చెత్త సమస్య కారణంగా దోమల వృద్ధి పెరిగిపోయింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుని వ్యర్థాలు తొలగించడంతోపాటు రోడ్డు పక్కన చెత్త వేయకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నడిరోడ్డుపై ఇసుక, కంకర గుట్టలు

రోజుకి సుమారు ఏడు వేల వాహనాలు రాకపోకలు సాగించే కీలకమైన కంకిపాడు-గన్నవరం రహదారిపై ఇసుక, కంకర గుట్టలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఆర్‌సీసీ డ్రెయిన్ నిర్మాణం కోసం దిగుమతి చేసుకున్న ఇసుక, కంకర నడిరోడ్డుపై కుమ్మరించారు. భారీ వాహనాల తాకిడికి అవి రహదారంతా విస్తరించాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు అతి కష్టంపై రోడ్డు దాటుతున్నాయి. వీటిని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంకిపాడు

ప్రతి వారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక

పెనమలూరు: నియోజకవర్గ స్థాయిలో ప్రతి శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు.

నోటీసు

నా క్లయింట్ క్రింద సంతకం చేసిన యజమానులు ... గుడివాడ ... (Vanapamula) గ్రామం ... (Pedaparupudi) మండలం, ... (Court Stays) ... (undisputed) ... (Schedule): ... (Kesarapalli) ... (RCC) ... (Boundaries):

G.GOPINADH M.Com., LLB
Advocate, # Flat No. 401, B-Block, Sree Hema Durga Jewel County, Kesarapalli Vijayawada-521108, Cell: 83309 03300.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

యస్.యం.ఇ గన్నవరం బ్రాంచ్ (63643), డి.నెం:8-128, మొదటి అంతస్తు, రోయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా-521 101.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ... తేదీ: 13-08-2025 ... రూ.40,39,560/- ... 13-08-2025 ... 01-11-2025 ...

తేది : 01-11-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తెలుగు తమ్ముళ్ల వినూత్న బాట

సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

కంకిపాడు, న్యూస్‌టుడే : తెదేపా నాయకులు వినూత్న రీతిలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కంకిపాడు గ్రామ తెదేపా కమిటీ ప్రతినిధులు నిత్యం ఉదయం, సాయంత్రం ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని ఆయా శాఖల అధికారులకు తెలియజేస్తున్నారు. ప్రధానంగా పారిశుద్ధ్య సమస్యపై దృష్టి సారించారు. చెత్త సేకరణ, తరలింపులో పంచాయతీ సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామస్థులకు తెలియజేస్తూ వ్యర్థాలను డ్రెయిన్లు, బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని సూచిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరు డబ్బాల్లో వేసి సిబ్బందికి అందించాలని అవగాహన కల్పిస్తున్నారు. గురువారం కంకిపాడులో నిర్వహించిన 'అవగాహన, పరిష్కార' కార్యక్రమంలో కమిటీ నాయకులు చిట్టూరి నాగేశ్వరరావు, కాకుమాను రమేష్, వీరంకి శ్యామ్, షేక్‌బాజీ, అన్నే రామారావు, షేక్ శ్రీసుభాని పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ కనకదుర్గ, శివ రాంప్రసాద్ తదితరులు

తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే : విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించడానికి 10వ తరగతి చాలా ముఖ్యమని సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బాధ్యుడు శివరాంప్రసాద్ అన్నారు. గురువారం తాడిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ విభాగ నేతృత్వంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ అండర్-14 బాలుర ఓవరాల్ ఛాంపియన్ అనంతపురం

నున్న, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలు గురువారంతో ముగిశాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ అంతర్ జిల్లాల అండర్-14 బాలుర, బాలికల రెజ్లింగ్ పోటీల్లో బాలుర ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను అనంతపురం, చిత్తూరు జిల్లాలు, అండర్-17 బాలురు, బాలికల ఫ్రీస్టైల్ విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గుంటూరు, నెల్లూరు జిల్లాలు నిలిచాయి. బాలుర విభాగంలో అనంతపురం 19 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో ఉండగా, బాలికల విభాగంలో చిత్తూరు 25 పాయింట్లతో ముందంజలో ఉంది. పోటీలను నున్న జడ్పీ హైస్కూల్ విజయవంతంగా నిర్వహించిందని ఏపీ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు జి.భూషణం అన్నారు. విజేతలకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో ఆల్ రెజ్లింగ్ కోచ్ కె.మనోహర్, టెక్నికల్ ఇన్‌ఛార్జి ఆనంద్, టోర్నమెంట్ పరిశీలకుడు చికిలిన రమేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టి.రాజేశ్, నున్న జడ్పీ హైస్కూల్ పీడీ విజయలక్ష్మి, ఎంపీ సత్యప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరుకు చెందిన వైకాపా కార్యకర్త కొండిపాముల మాణిక్యాలరావు (48) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి కొలుసు పార్థసారథి గురువారం గ్రామానికి చేరుకొని మాణిక్యాలరావు మృతదేహానికి నివాళులర్పించారు.

వైకాపా సంతకాల సేకరణ

కంకిపాడు: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని అందరూ వ్యతిరేకిస్తున్నారని వైకాపా నాయకులు తెలిపారు. కంకిపాడులో గురువారం సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో నాయకులు ఓంకార్, సతీష్‌కుమార్, నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కె.కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే : ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. గురువారం తాడిగడప లిఖామకాలనీలో రూ.65 లక్షలతో నిర్మించే డ్రెయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 నెలల్లో అనేక అభివృద్ధి పనులను పురపాలికలో చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

చెరువులు.. కాలుష్య కాసారాలు

కంకిపాడు, పెనమలూరు, ఉయ్యూరు (గ్రామీణం) న్యూస్‌టుడే

ఐహిక ప్రయోజనకరమైన ఊర చెరువులు కాలుష్య కాసారాలుగా మారాయి. పలు గ్రామాల్లో కట్టలు ఆక్రమణకు గురయ్యాయి. సాగునీటి పైగా నాచు, గుర్రపు డెక్క, వ్యర్థాలతో దర్శనమిస్తున్నాయి. వీటిపై చేపల పెంపకం ద్వారా గణనీయమైన ఆదాయం గ్రామ పంచాయతీలకు సమకూరేది. చాలా చెరువులు కాలు పెట్టడానికి వీల్లేని విధంగా చిట్టడవిని తలపిస్తున్నాయి.

నీరుగారిన లక్ష్యం

పూర్వీకులు ఏర్పాటు చేసిన ఊర చెరువులు రాజకీయ నిర్లక్ష్యం కారణంగా మారాయి. పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలాల్లో సుమారు రెండు వేల ఎకరాల విస్తీర్ణం కలిగిన 52 చెరువులున్నాయి. వీటిలో అధికారం గ్రామ పంచాయతీ, మరికొన్ని దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నాయి. కాలక్రమంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు చెరువుల్లో చేపలు పెంచుకునేందుకు 1960 దశకంలో ఆమల్లోకి వచ్చింది. తొలి దశల్లో గ్రామ పెద్దలు చేపల పెంపకానికి ఓసారి ఐకిగాల వేలం వేసేవారు. తద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించారు.



మద్దూరు-చినకూరు మధ్య ఉన్న చెరువు

సొసైటీలకు అప్పగింత

ఆయా గ్రామాలకు చెందిన పేద మత్స్యకారుల ఉపాధి లక్ష్యంగా సొసైటీలు ఏర్పాటయ్యాయి. కొంత కాలం అనంతరం ఇవే సభ్యులు వేలం నిర్వహించాయి. నిబంధనల మేరకు చెరువుల్లో చేపలు పెంచుకునేందుకు విక్రయించడం ద్వారా వచ్చిన సొమ్మును సభ్యులకు సమానంగా పంచుతారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు పాలకవర్గాలను ఏర్పాటు చేశారు. వచ్చిన ఆదాయంతోనే వసతులు కల్పించాలి. సొసైటీల వ్యవహారాల వంతో వాస్తవ ఆదాయంలో మూడో వంతు మాత్రమే పంచాయతీలకు జమ అవుతోంది. 50 శాతం గ్రామాల్లో అదీ చెల్లించడం లేదు. దేవాదాయ శాఖ విధిగా వేలం కొనసాగుతున్నా వచ్చిన సొమ్మును తగ్గిస్తూ పాలకవర్గాలు అనుకూలంగా ఉండేలా ఆరోపణలున్నాయి.

ప్రజాధనం దుర్వినియోగం

ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులకు ముందు మైనర్ గ్రామాలకు పూర్తిగా చెరువులు

హానికారక వ్యర్థాలు పడేస్తూ..

చేపలకు మేతగా కుళ్లిన పశువులు, కోళ్ల వ్యర్థాలు కుమ్మరిస్తున్నారు. నిషేధిత రసాయనాలు కలుపుతున్నారు. దీంతో గేదెలు, గొర్రెలు, మేకలకు చర్మవ్యాధులు సోకడం, అనారోగ్యం పాలవుతున్నాయి. ఎక్కువ చేపలు మృతి చెందడంతో దుర్గంధం వెదజల్లుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కట్టలు ఆక్రమణలు, వ్యర్థాల నుంచి కాపాడేలా చెరువుల ఆస్తులను చేటు జరుగుతోందని పేర్కొంటున్నారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

వృద్ధుని కుటుంబానికి న్యాయం చేయాలి

నిరసన ప్రదర్శన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు, నేతలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని చింతల కాలువ గట్టుపై గత 60 ఏళ్లుగా వడ్రంగి వృత్తి చేసుకుని జీవిస్తున్న అబ్దుల్ వహీద్ దుకాణాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేశారని తక్షణం అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ. రెడ్డి కోరారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న వహీద్ కుటుంబానికి గురువారం పలువురు సంఘీభావం తెలిపారు. మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక ఆడిట్ తనిఖీ

జిల్లా అధికారి రవికుమార్‌తో మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఉప ఖజానా కార్యాలయం వార్షిక ఆడిట్ తనిఖీ సందర్భంగా జిల్లా ఖజానా అధికారి ఎస్.రవికుమార్ గురువారం ఉప ఖజానా కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయం రికార్డులు కూడా తనిఖీ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జిల్లా అధికారిని కలిసి పింఛనుదారుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కరించారు. స్థానిక ఎస్టీవో అనీష్ అహ్మద్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

స్పందనకు వందనం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: • గుడివాడ పట్టణం జగన్నాథపురం ప్రధాన రహదారి విద్యుత్ నియంత్రిక సమీపంలో డంపింగ్ చేస్తున్న చెత్త వల్ల దుర్వాసన వస్తుందని, దోమల వ్యాప్తి పెరిగిందని 'మేమున్నాం..మీతోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మునిసిపల్ అధికారులు చెత్తను తొలగించి, బ్లీచింగ్ చల్లారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: • అవనిగడ్డ ఒకటో వార్డు రజకుల చెరువు సమీపంలో మురుగు కాలువ పారుదల లేక రహదారిపైకి మురుగు నీరు వస్తోందని మేమున్నాం...మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాసరావుకు తెలుపగా సిబ్బందిని పంపించి గురువారం పూడిక తీయించి, సమస్యను పరిష్కరించారు. • అవనిగడ్డ ఆరో వార్డులో తోట శ్యామ్‌కిశోర్‌నాయుడు ఇంటి వద్ద నుంచి మురుగు కాలువ పూడిపోయి మురుగు రహదారిపైకి వస్తోందని మేమున్నాం...మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాసరావుకు తెలియజేయగా వెంటనే కాలువలో పూడిక తీయించారు.

విన్నకోటలో మురికినీళ్ల సరఫరా

ఫిల్టర్‌బెడ్‌లో ఆకుపచ్చగా ఉన్న నీరు

ఇళ్లకు సరఫరా అయిన నీరు మురికిగా...

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని విన్నకోటలో పంచాయతీ సరఫరా చేస్తున్న నీరు మురికిగా ఉండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మంచి నీరు, పక్కన ఉన్న నీటి పథకం ఫిల్టర్‌బెడ్‌లలోని నీరు కూడా ఆకుపచ్చగా ఉండటం గమనార్హం. మంచినీటి చెరువులో నీటిని ఎప్పటికప్పుడు మార్చాల్సి ఉన్నా ఏళ్లు గడుస్తున్నా మార్చలేదు. దీంతో చెరువులో నీరు చిక్కబడి ఆకుపచ్చగా మారింది. మేలోనే చెరువు నీటిని తోడివేయాలని తీర్మానం చేసినా చర్యలు లేకపోవడం గమనార్హం. మేజర్ పంచాయతీ అయిన విన్నకోటలో గృహాలకు సరఫరా చేస్తున్న నీటిని కనీసం ఫిల్టర్ చేసి కూడా అందించలేక పోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరఫరా అవుతున్న నీరు బురదగా, మురికిగా ఉండటంతో వాటిని కనీసం వాడుకకు సైతం వినియోగించు కోలేకపోతున్నామని వాపోతున్నారు. కార్యదర్శి నరసింహారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా మంచినీటి చెరువు నీటిని తోడించి కొత్త నీరు పెట్టాల్సి ఉందని, ఫిల్టర్‌బెడ్స్‌లో క్లోరినేషన్ చేసే మోటార్ పాడైపోయిందని, దీనిపై పంచాయతీ బోర్డు తీర్మానం చేసి చర్యలు చేపడతామని వెల్లడించారు.

శిథిలావస్థలో రైల్వే లైను పైవంతెన

మరమ్మతులకు ప్రతిపాదనలు

పైవంతెనపై రావి, మర్రి చెట్లు మొలిచిన దృశ్యం

శిథిలమై పెచ్చులూడిన పై వంతెన

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ పట్టణంలోని ప్రధానమైన కంకిపాడు- గుడివాడ రహదారిలో రైల్వే లైనుపై నిర్మాణం చేసిన పైవంతెన నేడు శిథిలావస్థకు చేరింది. వంతెన రెయిలింగ్ పూర్తిగా శిథిలమై పెచ్చులూడుతుంది. దీనితో పాటు రెయిలింగ్‌పై రావి, మర్రి చెట్లు మొలిచి వంతెన బీటలు వారుతూ నాశనం అయిపోతుంది. చాలా కాలంగా పైవంతెనపైన ఉన్న ఫుట్‌పాత్‌లు పగిలి కుంగిపోయాయి. దీంతో పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. దశాబ్దాల కాలం నాటి పైవంతెన పూర్తిగా నాశనం కాక ముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వంతెనపై నుంచి నిత్యం ఎన్నో వాహనాలు ప్రయాణికులతో వస్తూ పోతూ ఉంటాయి. ఏ చిన్న ప్రమాదం జరిగినా చాలా పెద్ద నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని, వెంటనే పైవంతెనకు మరమ్మతులు చేయాలని ప్రజలు పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. రహదారులు భవనాల శాఖ అధికారులు రూ.12 లక్షలు నిధులు అవసరం అవుతాయని ప్రతిపాదనలు పంపారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి

జస్టిస్ అభిషేక్‌రెడ్డికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న మధుసూదనరావు

మోపిదేవి, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రం పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి గురువారం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించారు. ఆలయ మర్యాదలతో వారికి అర్చకులు, పర్యవేక్షకులు స్వాగతం పలికారు. నాగదేవత పుట్టకు పూజలు చేసి హారతులు సమర్పించారు. స్వామికి పంచామృతాభిషేక పూజలలో పాల్గొన్నారు. వేదపండితులు ఆశీర్వచనంతో దీవించారు. పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు స్వామి చిత్రపటం అందించారు. శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందించారు.

పులిగడ్డ విద్యార్థుల ప్రతిభ

ఎంపికైన విద్యార్థులతో ప్రధానాచార్యులు కె.జాన్, పీఈటీ వీరకుమార్

అవనిగడ్డ గ్రామీణం: పులిగడ్డ గురుకులంలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు కనపర్తి జాన్ తెలిపారు. బి.ఎలీసా 1500 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఆర్.వరుణ్ 400 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో మొదటిస్థానం సాధించారన్నారు. ఎ.ప్రశాంత్ 4 కిలోమీటర్ల నడక పోటీలో, పి.అఖిల్ 1500 మీటర్ల పరుగు పందెంలో ఎంపికయ్యారు.

రోడ్డుకి మోక్షం కలిగించరూ..

రోడ్డుపై పడిన గోతుల్లో నిలిచిన వర్షపు నీరు

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని జమీగొల్వేపల్లి నుంచి అడ్డాడ వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డు పూర్తిగా పాడై అధ్వానంగా దర్శనమిస్తోంది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే సదరు రోడ్డు కొన్నేళ్ల క్రితం నిర్మాణం జరుగగా తారు తొలగి రాళ్లులేచి పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తోంది. దీంతో రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా ఉండగా పామర్రు ఎమ్మెల్యే స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు విన్నవిస్తున్నారు.

కొండిపర్రులో కార్తిక వనసమారాధన

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొండిపర్రులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తిక వనసమారాధన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు, డైరెక్టర్ నూకారావు వీరాంజనేయులు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పని- వ్యక్తిగత జీవన సమతుల్యతపై వర్క్‌షాప్

పామర్రు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని- వ్యక్తిగత జీవన సమతుల్యతపై వర్క్‌షాప్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక టీఎస్ఆర్ అండ్ ఈఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో పీఎం - ఉష పథకం ద్వారా నిర్వహించిన పని వ్యక్తిగత జీవన సమతుల్యతపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొని మాట్లాడారు. మొవ్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి మాట్లాడారు.

కాపులంతా ఐక్యంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

నాగాయలంక, న్యూస్‌టుడే: కాపు సామాజిక వర్గమంతా ఐక్యతగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. నాగాయలంక తితిదే కల్యాణ మడపంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కార్తిక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయభాను పాల్గొని ఏ ప్రభుత్వాన్ని అయినా ఏర్పాటు చేయడంలో కాపులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ కాపులను బీసీలలో చేర్చాలని, కాపు కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి విదేశీ విద్యా విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరును పెట్టాలని కోరుతూ సామినేని ఉదయభానుకు సభా వేదికపై వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని పోరాటాలు చేసినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వమైనా రంగా పేరు పెట్టాలని, లేని పక్షంలో అనుచరులతో, రంగా అభిమానులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని అన్నారు. శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగాది సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి రామకృష్ణ, గాళ్ల సుబ్రహ్మణ్యం, సంకట లక్ష్మణరావు, చందు జనార్దనరావు, ఊడా ప్రసాద్, కాసన నాగార్జున, తదితరులు ప్రసంగించారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని కాపు సోదరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మేడూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా గురువారం మేడూరులో పర్యటించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ శశిధర్‌నకు రూ.19883, వీరంకి సుబ్బారావుకు రూ.90824లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేశారు.

హోటల్‌లో గ్యాస్‌లీక్.. తప్పిన ప్రమాదం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి కూడలిలో ఉన్న హోటల్‌లో గ్యాస్‌లీకై అగ్నికీలలు ఎగబాకాయి. ఇడ్లీ తయారుచేస్తున్న పాత్ర పెట్టిన సిలెండరు రెగ్యులేటర్ నుంచి గ్యాస్ లీకైంది. దానిని యాజమాన్యం గమనించలేదు. మంటలు ఒక్కసారిగా పైకిలేచాయి. ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. అవనిగడ్డకు చెందిన భోగాది ప్రదీప్ అగ్నిమాపక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో వాహనంపై విధులు పూర్తిచేసుకుని వస్తున్నారు. మోపిదేవిలో హోటల్ వద్ద గుమిగూడిన ప్రజలను, ఎగసిపడుతున్న మంటలను చూసి ఆర్పేందుకు సాహసం చేశారు. అప్పటికే దేవస్థాన ఉద్యోగి సోమశేఖర్, హోంగార్డు శ్రీనివాసరావులు దేవాలయంలో ఉన్న సీవో-2తో కూడిన సిలెండరు తీసుకురాగా దాన్ని వినియోగించడంతో మంటలు తగ్గాయి. అవనిగడ్డ అగ్నిమాపక శకటంతో సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పివేశారు.


హోటల్‌లో ఎగసిపడుతున్న మంటలు

7న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన గుడివాడ పట్టణం కె.టి.ఆర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9గంటలకు 'జాబ్ మేళా' నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ లేదా ఏదైనా ఉన్నత విద్య పూర్తి చేసిన యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు. వయస్సు 18 నుంచి 35సంవత్సరాల లోపు ఉండాలన్నారు.

డీఆర్ బకాయిలు ప్రకటించాలి

అవనిగడ్డ: నూతన పీఆర్సీ కమిటీని వెంటనే వేయాలని, డీఆర్ బకాయిలు ప్రకటించాలని స్థానిక పింఛనుదారుల సంఘ కార్యాలయంలో జరిగిన సంఘ సమావేశంలో అధ్యక్షుడు ఎం.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి అబ్దుల్ అజీజ్, కె.సుధాకర్‌రావు, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.25 లక్షల బోనస్ పంపిణీ

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) పరిధిలోని రైతులకు గురువారం బోనస్ పంపిణీ చేశారు. సొసైటీ పరిధిలోని కౌతవరం, శేరిదగ్గుమిల్లి, తాడిచర్ల గ్రామాలకు చెందిన 1071 మంది రైతులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 15 శాతం బోనస్ కింద రూ.25.13 లక్షలను పంపిణీ చేసినట్లు సొసైటీ ఛైర్మన్ వడ్లమూడి యుగంధర్ వెల్లడించారు. కార్యక్రమంలో సీఈవో జె.భరత్‌కుమార్ పాల్గొన్నారు.

దివిసీమలో కృష్ణారావు సేవలు చిరస్మరణీయం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివిసీమ ఉప్పెన సమయంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు చేసిన సేవలు ఎవరూ మరిచిపోలేరని మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను చెప్పారు. స్థానిక వంతెన కూడలిలో కృష్ణారావు శత జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, జనసేన నాయకులు, ధర్మారావు, బచ్చు వెంకటనాథ్, గుడివాక శివరావు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు సహకరించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: రానున్న కాలంలో ఆక్సిజన్ కొనే రోజులు వస్తాయని అందుకే ప్రతీ ఒక్కరూ ఆక్సిజన్ ఉత్పత్తి చేసే మొక్కలను నాటాలని గుడివాడ కేటీఆర్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.నాగాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని బిళ్లపాడు గ్రామంలో కేఈటీఆర్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక క్యాంపు గత రెండు రోజులుగా సాగుతోంది. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులు పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ పాల్గొన్నారు.

కలుపు మందు తాగి చికిత్స పొందుతూ మృతి

మోపిదేవి, న్యూస్‌టుడే: కలుపు మందు తాగి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జి.పెద్దిరాజులు(36) గురువారం మృతిచెందినట్లు ఎస్.ఐ వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. మోపిదేవి గ్రామానికి చెందిన జి.పెద్దిరాజులుకు, తండ్రికి మధ్య భూసంబంధిత సమస్యలపై తరచు వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. గత నెల 26వ తేదీన గొడవ జరిగి పెద్దిరాజులు కలుపుమందు తాగాడు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు.

మురుగు కాలువలో తాగునీటి పైపులైన్లు



గుడివాడ పట్టణం జగన్నాథపురం అడుసుమిల్లి టవర్స్ వద్ద మురుగు కాలువలో తాగునీటి పైపులైన్ల వల్ల తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కాలువలు సరిగా శుభ్రం చేయకపోవటంతో దుర్వాసన వస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, తాగునీటి పైపులైన్లను కాలువల్లోంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే**

ప్రమాదకరంగా చెట్టుకొమ్మలు

గుడివాడ పట్టణం పాటిమీద(జగన్నాథపురం) దిట్టకవి శ్రీరాములు రోడ్డులో చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలను అల్లుకుని ఉండటంతో ఈ రహదారి వెంబడి ప్రయాణాలు సాగించాలంటే భయంగా ఉంది. ఎండిన చెట్టు కొమ్మలు గాలి వచ్చినప్పుడు విరిగి ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి చెట్టుకొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే**

స్టాండింగ్ కౌన్సిల్‌గా నాంచారయ్యనాయుడు

అవనిగడ్డ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్‌కు హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా స్థానిక న్యాయవాది బాసు నాంచారయ్య నాయుడు నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో 3 సంవత్సరాలు ఉంటారు.

నారా భువనేశ్వరికి అవార్డుతో హర్షాతిరేకాలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఎన్.టి.ఆర్.ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలకుగాను లండన్‌లో ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్ అవార్డు, ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఎండీ హోదాలో నారా భువనేశ్వరి అందుకోవడం పట్ల చల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలు ఎన్.టి.ఆర్.మోడల్ స్కూల్‌లో 10 కిలోల కేకును చల్లపల్లి మండల తెదేపా ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోశారు. లక్షలాదిమంది నిరుపేద విద్యార్థుల భవిష్యత్ కోసం అహర్నిశలు మేనేజింగ్ ట్రస్టీగా నారా భువనేశ్వరి కృషి చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.


కేక్ కోస్తున్న తెదేపా నాయకులు

మత్స్యకార కోఆపరేటివ్ సంఘాలు ఏకగ్రీవం

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక మండలంలో మూడు మత్స్యకార కోఆపరేటివ్ సంఘాలకు గురువారం మత్స్యశాఖ అధికారులు ఎన్నికలను నిర్వహించారు. నాగాయలంక మండలంలోని దీనదయాళపురం మెరైన్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీకి అధ్యక్షుడిగా ఒడుగు నాగార్జున వర్మ, కమ్మనమోలు అధ్యక్షుడిగా ఒడుగు ప్రసాద్, ప్రచివరకు అంద్రాజు వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు.

కౌతవరం ఎన్నిక వాయిదా

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం ఫిషర్‌మెన్ సొసైటీకి అధికారులు గురువారం ఎన్నికల ఏర్పాట్లు చేశారు. మత్స్యకారులు పలు గ్రూపులుగా విడిపోయి ఉండటంతో ఎక్కడ వివాదం ఏర్పడుతుందోనని ఏఎస్ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సొసైటీలో మొత్తం 406 మంది సభ్యులు ఉండగా కోరంకు 185 మంది సభ్యులు అవసరం. ఐతే కేవలం 25 మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. గ్రూపులుగా దూరంగా ఉన్నారు. కోరం లేకపోవడంతో మత్స్యశాఖ అధికారులు ఎన్నికలు వాయిదా వేశారు.

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక మత్స్యకార సంఘ ఎన్నికలు గురువారం స్థానిక పాఠశాల వద్ద నిర్వహించారు. సంఘంలో మొత్తం 61 మంది సభ్యులు ఉండగా 31 మంది హాజరు కాగా 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఏడుగురు ఒకే ఇంటిపేరు వారే కావడం గమనార్హం. పోలీసుల బందోబస్తు నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శిలుగా కుంచాల ఏడుకొండలు, ఆంజనేయులు, దుర్గారావు, ఆరుగురు డైరెక్టర్లు ఎన్నికయ్యారు.

ఇళ్ల నిర్మాణంపై అవగాహన

మాట్లాడుతున్న తహసీల్దార్ విజయప్రసాద్

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం పంచాయతీ వద్ద గురువారం ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు గృహనిర్మాణ సంస్థ అధికారులు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ శ్రీకాకుళం గ్రామానికి చెందిన 148 మందికి గోగినేనిపాలెం పంచాయతీ పరిధిలో 4 కిలోమీటర్లు దూరంలో 3 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు కేటాయించారని, వాటిని రద్దు చేసి కొత్తగా తమకు ఇళ్లస్థలాలు కేటాయించాలని విన్నవించారు. అనంతరం వారు గతంలో అందజేసిన ఇళ్లపట్టాలు వద్దని మూకుమ్మడిగా శ్రీకాకుళం సర్పంచి ముప్పనేని రవిప్రసాద్‌కు అందజేశారు. తహసీల్దారు బి.విజయప్రసాద్ మాట్లాడుతూ గోగినేనిపాలెంలో కేటాయించిన ఇళ్లస్థలాలకు సాంకేతికంగా ఆన్‌లైన్‌లో మ్యాపింగ్ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణ సంస్థ ఈఈ వెంకట్రావు, ఏఈ సురేంద్ర, ఎంపీడీవో డి.సుబ్బారావు, ఈవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ పురపాలక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నెల నుంచి నిషేధం అమలు అవుతుందని, డిసెంబరు నుంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో చెత్త వేసే పాయింట్లను 87 నుంచి 11వరకూ తగ్గించామన్నారు. డిసెంబరు లోగా పూర్తిగా వాటిని తగ్గించి ఆయా ప్రాంతాలలో గ్రీనరీ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నాగాయలంక, న్యూస్‌టుడే: ఈనెల 7న కర్నూలులో నిర్వహించే కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు తలగడదీవి, ఏటిమొగ జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 5వ తేదీన వెన్నపూడి జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో కబడ్డీ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. మండలంలోని తలగడదీవి, ఏటిమొగ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక అయ్యారు. బాలుర విభాగంలో నాయుడు అనిల్‌కుమార్, జిన్నాబత్తిన కార్తిక్, బాలికల విభాగంలో కేసాని మౌనిక, తోట కీర్తన, జూనియర్ కోకో సెలక్షన్‌లో బాలిక విభాగంలో ఇమ్మడి కావ్యశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ్రెడ్డి శివరామ ప్రసాద్ తెలిపారు. ఏటిమొగ జడ్పీ పాఠశాల విద్యార్థి నాగచైతన్య కబడ్డీలో ఎంపికైనట్లు పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జ్యోతిర్మయి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వర్రే రాంబాబు, తదితరులు అభినందించారు.

ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం

చిట్టినగర్: రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన లింగం రాఘవరావు(52) టిప్పర్ డ్రైవర్. ఆయనకు ఇద్దరు సంతానం. ఈనెల 4న అర్ధరాత్రి దాటి ఒంటి గంట సమయంలో ఇబ్రహీంపట్నం నుంచి పశ్చిమ బైపాస్ రోడ్డు మీదుగా గన్నవరం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి పైపుల లోడుతో ఉన్న లారీ వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. సడన్ బ్రేక్ వేయడంతో టిప్పర్ అడ్డం తిరిగి క్యాబిన్ ధ్వంసమైంది. టిప్పర్ డ్రైవర్ రాఘవరావు క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. అదే రోడ్డులో వస్తున్న మరో లారీ డ్రైవర్ నవీన్ గమనించి.. క్యాబిన్ నుంచి ఆయన్ను బయటకు తీసి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. రాఘవరావు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపేట పోలీసులు తెలిపారు.

తెదేపా సీనియర్ నేత సూరపనేనికి మాతృవియోగం


సూరపనేని రాజ్యలక్ష్మి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత, మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ తల్లి సూరపనేని రాజ్యలక్ష్మి(80) అనారోగ్యంతో మృతిచెందారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, నాయకులు గురువారం సూరపనేని సత్యనారాయణను, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మసిముక్కు రాంబాబు, చిలకా ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నాంచారయ్య మృతదేహం వద్ద ఆధారాలు సేకరిస్తున్న దృశ్యం

నాగాయలంక, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో పొలం గట్టుపై పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్రచివర శివారు పుల్లయ్యగారిదిబ్బకు చెందిన వీర్ల నాంచారయ్య(59) ఆచూకీ తెలియక ఈ నెల 3వ తేదీ సాయంత్రం కుటుంబ సభ్యులు వెతికారు. ఈక్రమంలో 5వ తేదీ సాయంత్రం పొలంలో ఎలుకల ఉచ్చులు పెట్టడానికి వెళ్లిన చేవూరి నాగరాజుకు గట్టుపైన ఉబ్బిపోయి దుర్వాసన వస్తున్న మృతదేహం కనిపించింది. నాంచారయ్య మృతదేహంగా గుర్తించి అతని కుమారుడికి తెలిపాడు. ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.రాజేష్ తెలిపారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్, అవనిగడ్డ వారి కోర్టులో

I.P.NO. 14/2025

Between:
Yarlagadda Venkata Nagamalli Koteswara Rao & 2 Others.
...Petitioners/Creditors
And
Jagarlamudi Chandra Sivansh & 2 others.
....Respondents

Respondents: (1) Jagarlamudi Chandra Sivansh S/o. J. Kalyan Chandra, Hindu, aged about 8 years, Student being Minor, Rep by his mother Yarlagadda Divya / Natural Guardian, Residing at Dasapalle Hills, Plot No. 36, D. No. 11-9-42/1, Maharanipeta, Visakhapatnam, Visakhapatnam District.
2) Yarlagadda Nagaratnamma W/o. (late) Gopala Krishnayya, Hindu, aged 83 years, residing at Yarlgadda, D.No. 1-32, Yarlagadda (PO) Challapalli (Mandal) Krishna District.
3) Yarlagadda Venkata Brahmendra Vara Prasad S/o. (late) Gopala Krishnayya, Hindu, aged 65 years, D. No. 59-8-2/1, Flat No. 201, Trendset Harmony, 3rd Line, Pinnamaneni Poly Clinic Road, Gayathri Nagar, Vijayawada, NTR District.

పై నెంబరు గల Creditor IP ని Yarlagadda Venkata Nagamalli Koteswara Rao, Yarlaadda Nagamani and Yarlagadda Jagadeesh వగైరాలు రెస్పాండెంట్లుపై అవనిగడ్డ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్ వారి కోర్టులో దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు IPని రిజిస్టర్ చేస్తూ General Notice నిమిత్తం ది 17/11/2025 వ తేదీన వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజున పై కోర్టు వారి యెదుట ఉదయం గం.10.30లకు హాజరై ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పరోక్షముగా విచారించబడునని, ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు: వాయిదా తేది: 17-11-2025

YARLAGADDA PURNA MALLIKHARJUNA PRASAD
ADVOCATE, AVANIGADDA-521 121 Cell No. 99853 48385

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్

రేపు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమైన తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. **ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్‌రోడ్డులోని సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం** వద్ద పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతి లేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

–విజయవాడ సిటీ,న్యూస్‌టుడే

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

సమయం:
ఈ నెల 8న (శనివారం) సాయంత్రం 5.30 గంటలకు

స్థలం: విజయవాడ మొగల్రాజపురం పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానం.

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 8న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఆంధ్ర ప్రదేశ్ | తెలంగాణ | Life

ప్రమాదం మీద ప్రయాణం

ట్రాక్టర్లపై ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ప్రాణాలు పోయిన ఉదంతాలెన్నో నిత్యం చూస్తున్నాం. ఆయా ఘటనల నేపథ్యంలో పోలీసులు అవగాహన కల్పిస్తున్నా మార్పు రావడం లేదు. దుర్గగుడి వంతెన కింద ట్రాక్టర్‌పై 8 మంది ప్రయాణిస్తున్న దృశ్యమిది. –ఈనాడు,అమరావతి

కూడలి క్షేత్రంగా.. దక్షిణ కాశీగా..



నందిగామ మండలం దాములూరు శివారు కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. దీనిని దక్షిణ కాశీగా కూడా పిలుస్తుంటారు. కశ్యప మహాముని తపస్సు చేసి ఇక్కడ సంగమేశ్వరస్వామిని ప్రతిష్ఠించారు. శివాలయం ఎదురుగా వైరా, కట్టలేరు కలుస్తున్నాయి. దీంతో ఈ క్షేత్రాన్ని కూడలిగా పిలుస్తున్నారు. మునులు తపస్సు చేసి ఇక్కడ జీవసమాధి పొందారని చెబుతుంటారు. ఈ దేవాలయాన్ని రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు పునః ప్రతిష్ఠ చేసి వందెకరాల మాన్యాన్ని దానంగా ఇచ్చారు. ఏటా మహాశివరాత్రి తిరునాళ్లు వైభవంగా నిర్వహిస్తారు. స్వామి వారిని స్థానికులు జంగమయ్యగా పిలుస్తారు. దేవాలయ ఆవరణలో చెన్నకేశవ స్వామి దేవాలయం ఉంది. మహిమాన్విత నాగేంద్రస్వామి విగ్రహం ఉంది. ఇక్కడ లభించిన శాసనం మద్రాసు మ్యూజియంలో భద్రపర్చారని తెలుస్తోంది. కార్తిక మాసంలో భక్తులు వైరా, కట్టలేరులో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

– నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

కదిపితే దస్తావేజు..అవినీతి బూజు

ఇబ్రహీంపట్నం ఎస్ఆర్వో కేంద్రంగా ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు ✪ సుమారు 1,500 వరకు చేసినట్లు గుర్తించిన ఏసీబీ

ఈనాడు, అమరావతి– న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా ఏడాది కాలంలో పెద్దఎత్తున ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు సాగాయి. ఇక్కడి నుంచి భారీగా ఈ తరహా రిజిస్ట్రేషన్లు జరగడం అనుమానాలకు తావిస్తోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజుల సోదాల్లో నిబంధనలకు విరుద్ధంగా సాగిన అనేక వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సోదాలు గురువారం రాత్రి వరకు కొనసాగాయి. తనిఖీల్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి.

యర్రగొండపాలెం రిజిస్ట్రేషన్లూ ఇక్కడే..

ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఏడాది వ్యవధిలోనే దాదాపు 1,500 ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెంలో కొనుగోలు చేసిన భూములకు ఇక్కడి నుంచి రిజిస్ట్రేషన్లు చేయించడం గమనార్హం. వీటిలో అత్యధికంగా సుమారు 400 వరకు యర్రగొండపాలెంలోని స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు ఉన్నాయి. ఈ కార్యాలయం నుంచే ఇంత భారీ సంఖ్యలో ఎందుకు జరిగాయన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై అనిశా అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి దస్తావేజును సమగ్రంగా పరిశీలిస్తున్నారు. వీటిని ఎవరు చేశారన్న దానిపై పరిశీలన చేస్తున్నారు.

ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అనిశా అధికారుల సోదాలు

స్టాంప్ డ్యూటీలో తేడాలు

రిజిస్ట్రేషన్ సందర్భంగా విధించే స్టాంప్ డ్యూటీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఇందులోనూ ఎస్ఆర్వో సిబ్బంది అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. నిర్ణీత రుసుము కన్నా తక్కువ వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. కొన్ని దస్తావేజుల పరిశీలనలో ఈ విషయం బయటపడింది. వీటిలోనే సుమారు రూ.40వేల వరకు ప్రభుత్వ రాబడికి గండి పడింది. అన్నీ పరిశీలిస్తే మరిన్ని అక్రమాలు బయటకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత 9 నెలలుగా ఇక్కడ సబ్‌రిజిస్ట్రార్ లేకపోవడంతో ఆర్థిక, విధానపరమైన అవకతవకలు ఎక్కువగా జరిగినట్లు గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ల పాత్రపైనా దృష్టి సారించారు. ఒక డాక్యుమెంట్‌ను పరిశీలించగా డబుల్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు.

యూపీఐ ఖాతాలకు ముడుపులు

కార్యాలయ ఉద్యోగుల ఫోన్లను ఏసీబీ అధికారులు పరిశీలించారు. వారి ఫోన్‌పే, గూగుల్‌పే ఖాతాలకు పలువురి నుంచి లావాదేవీలు జరిగినట్లు పరిశీలించారు. ప్రతి లావాదేవీపై వారిని వివరణ అడిగారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారి నుంచి ముడుపుల రూపంలో తీసుకున్న సొమ్ముగా తేలింది. ఇక్కడ పనిచేస్తున్న అనధికార ఉద్యోగుల్లో ఒక మహిళ ఏకంగా 20 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు.

మొవ్వ ముద్దుబిడ్డ.. మండవ

మొవ్వలోని మండవ జానకిరామయ్య, సులోచనల క్షేత్రయ్య కల్యాణ మండపం

30 ఏళ్ల పాటు జానకిరామయ్య అధ్యక్షుడిగా కొనసాగిన మొవ్వ పాలకేంద్రం భవనం

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: విజయ డెయిరీ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య(93) మొవ్వ సర్పంచిగా గ్రామ అభివృద్ధికి అడుగులు వేశారు. మొవ్వలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం జీర్ణోద్ధరణకు కృషి చేశారు. క్షేత్రయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఆయన గ్రామ అభివృద్ధికి కారకులయ్యారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు వరకూ ప్రతి ముఖ్యమంత్రితో ప్రశంసలు అందుకున్న మండవ జానకిరామయ్య మరణించటంతో మొవ్వ గ్రామం మూగబోయింది. మండల కేంద్రంగా మొవ్వను మలచటంతోపాటు గ్రామంలో 21 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిన ఘనత మండవ జానకిరామయ్యకే దక్కుతుందని మొవ్వ మండల తెదేపా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు అన్నారు. తెలంగాణ, విశాఖపట్నంలో క్లాస్ 1 కాంట్రాక్టర్‌గా ఉన్న మండవ జానకిరామయ్యను గ్రామస్థులు 1981లో పిలిచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారన్నారు. ఆ సమయంలో సర్పంచిగా ఏకగ్రీవం కుదరకపోయినా రంగంలో ఉండి అత్యధిక మెజార్టీతో గెలుపొందారని చెప్పారు. కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఛైర్మన్‌గా 27 సంవత్సరాలు సేవలందించగా తీవ్ర నష్టాలలో ఉన్న సంస్థని లాభాల బాటలో పయనించేలా కృషి చేశారన్నారు. ఐదేళ్లపాటు ఉమ్మడి రాష్ట్ర డెయిరీ ఫెడరేషన్ ఛైర్మగా పని చేసి అత్యుత్తమ సేవలందించి ఆంధ్రా కురియగాన్ పేరొందారన్నారు.

★ మొవ్వ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వేర్వేరుగా మండవ జానకిరామయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మొవ్వ డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు

దూరదర్శన్ గుర్తుందా..

పురాతన కొండపల్లి కోట నుంచి మరికొంత దూరం ముందుకు వెళితే ఎత్తుగా ఒక టవర్ కనిపిస్తుంది. ఇదే టీవీ రిలే స్టేషన్ టవర్. సముద్ర మట్టానికి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కొండపై మరో 180 అడుగుల ఎత్తున దీనిని నిర్మించారు.

1987లో కొండపల్లి కొండపై దూరదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం వద్ద జాతీయ రహదారి నుంచి 8 కిలోమీటర్లు చేరుకొన్న తరువాత ఈ టవర్ వస్తుంది. సమాచార వ్యవస్థను శ్యాటిలైట్ నుంచి అందుకొని ప్రసారం చేయడం దీని ప్రధాన విధి. కాలానుగుణంగా వచ్చిన సాంకేతిక మార్పులతో కేబుల్, డిష్‌లు రావడంతో ప్రాధాన్యం కొరవడింది. విజయవాడ దూరదర్శన్ కార్యాలయం నుంచి కొండపల్లి టవర్‌కు రాకపోకలు సాగించే సిబ్బంది కూడా ప్రస్తుతం టవర్ వద్దకు అరుదుగా వస్తున్నారు. అతి ఎత్తయిన టవర్ కావడంతో గతంలో రెండు ప్రైవేటు ఎఫ్ఎం రేడియో ఛానళ్లు దీని సేవలు ఉపయోగించుకొన్నాయి. ప్రస్తుతం ఒక్క ఎఫ్ఎం ఛానల్ మాత్రమే సేవలను వినియోగించుకొంటోంది. ఈ టవర్ పరిసరాల్లోకి 2010 వరకూ పర్యాటకులను అనుమతించారు. దీని సందర్శనకు అనుమతులు నిలిపివేయడంతో కోటకు వచ్చిన అనేక మంది నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారు.

–ఈనాడు, అమరావతి, కొండపల్లి, న్యూస్‌టుడే

విజయవాడ-హైదరాబాద్

హైవే.. విస్తరణకు డీపీఆర్ సిద్ధం

పది రోజుల్లో పీఏటీఎస్‌టీ సమర్పించే అవకాశం

ఈనాడు, అమరావతి

విజయవాడ-హైదరాబాద్ ఎన్‌హెచ్ 65 ఆరు వరుసల విస్తరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధమైంది. దీన్ని మరో పది రోజుల్లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ప్రాజెక్టు అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ(పీఏటీఎస్‌సీ) ముందుంచనున్నారు. జిల్లా పరిధిలో మొత్తం 50 కి.మీ మేర రహదారిని నాలుగు వరుసల నుంచి ఆరు వరుసలకు విస్తరిస్తున్న నేపథ్యంలో రెండు బైపాస్‌లు, ఓ వంతెన నిర్మాణం చేపడతారు.

★ **నందిగామ, ఇబ్రహీంపట్నం మండలాల్లో బైపాస్‌లు:** రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 231.32 కి.మీ మేర రహదారిని నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరిస్తున్న నేపథ్యంలో జిల్లా పరిధిలో మాత్రమే 22 కి.మీ మేర గ్రీన్ ఫీల్డ్ రోడ్డు (కొత్తగా రహదారి నిర్మాణం) చేపడుతున్నారు. నందిగామ మండలం అంబారుపేట-ఐతవరం మధ్యలో 7.3 కి.మీ మేర ఒక బైపాస్ (అందులో 6.5 కి.మీ గ్రీన్‌ఫీల్డ్) నిర్మిస్తారు. ఇందులో అంతర్భాగంగా అంబారుపేట, ఐతవరం దిగువన కీసర సమీపంలో మునేరు మీద కొత్తగా ఆరు వరుసల వంతెన నిర్మాణం చేపడతారు. ఇబ్రహీంపట్నం మండలం కాచవరం నుంచి మూలపాడు మీదుగా ఇబ్రహీంపట్నం వరకు 16.15 కి.మీ మేర మరో బైపాస్ రోడ్డు (ఇందులో 15.6 కి.మీ గ్రీన్‌ఫీల్డ్) నిర్మాణం చేపడతారు. డీపీఆర్‌లో మొత్తం నాలుగు ఆప్షన్లు తయారు చేశారు. అయితే మొదటి ఆప్షన్ ఎంపిక చేసినట్లు సమాచారం. దీని ప్రకారం రెండు వెహికల్ అండర్ పాస్‌లు, రెండు లైట్ వెహికల్ అండర్ పాస్‌లు, నాలుగు ఎస్‌వీయూపీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి 55 హెక్టార్ల వరకు భూమి సేకరించాల్సి ఉంటుందని తెలుస్తోంది.

2026 ఏప్రిల్ నాటికి పట్టాలెక్కించేలా.. డీపీఆర్‌ను పీఏటీఎస్‌సీ ఆమోదిస్తుందా..లేదా ఏమైనా సూచనలు చేస్తుందా అన్న అంశంపైనే విస్తరణ పనులు మొదలు కావడం ఆధారపడి ఉంది. ఏమైనా మార్పులు సూచిస్తే ఎలైన్‌మెంట్‌లో ఆయా మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం తయారు చేసిన ప్రకారం ఆమోదిస్తే నివేదికను పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ(పీపీపీఏసీ)కి సమర్పిస్తారు. తర్వాత ఎన్‌హెచ్ఏఐ టెండర్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేస్తుంది. దీనికి 3 నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. 2026 ఏప్రిల్ నాటికి విస్తరణ పనులు పట్టాలెక్కించే అవకాశాలున్నాయి.

తగ్గిన కృష్ణా వరద

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరద ప్రవాహం గురువారం తగ్గింది. ఉదయం ఆరు గంటలకు 43,500 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. సాయంత్రానికి క్రమేపీ తగ్గింది. రాత్రి 8 గంటలకు 35 గేట్లను ఒక అడుగు మేర ఉత్తారు. మిగతా 35 గేట్లు మూసివేశారు. సముద్రంలోకి 25,375 క్యూసెక్కులు విడుదల చేశారు. ✦ కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు 6,204 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 2,011, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 4,012, గుంటూరు ఛానల్‌కు 181 క్యూసెక్కులు ఇస్తున్నారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టం ఉంది.

తెల్లబంగారం.. నల్లబోయింది..!

ఆరుగాలం శ్రమించి పండించిన పత్తి పంట చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షాలకు పూర్తిగా పాడైపోయి రైతులకు వేదన మిగిల్చింది. జి.కొండూరు మండలంలో 6,500 ఎకరాలకు పైగా పత్తి సాగు చేస్తారు. సాగు ప్రారంభం నుంచి పత్తి రైతులకు వాన కష్టాలు తప్పలేదు. గత నెల చివరలో మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు పత్తి రైతును నిలువునా ముంచాయి. కాయలు నల్లగా మారడంతో పాటు లోపల సైతం నీరు చేరి పత్తి పాడైపోయింది. జి.కొండూరు మండలానికి చెందిన **రైతు షేక్ బన్నీసాహెబ్** మూడు ఎకరాల్లో సుమారు రూ.లక్ష వెచ్చించి పత్తి సాగు చేయగా వర్షాలకు పంట మొత్తం పోయింది. వర్షాలకు పత్తికాయల్లో దూది రంగు మారిపోయిందని, దీనిని అమ్మినా కూలి ఖర్చులు కూడా రావని పొలంలోనే వదిలేశానని వాపోయారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

–ఈనాడు, అమరావతి

కంటపడితే కమ్మేసి.. వెంటపడి దోచేసి..

తవ్వినకొద్దీ వెలుగుచూస్తున్న జోగి దందాలు

పెడన నియోజకవర్గంలో జోగి రమేష్ హయాంలో జరగని అక్రమం, చేయని అరాచకం అంటూ ఏదీ మిగల్లేదు. మట్టి దందా మొదలు చెరువుల లీజులు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు కమీషన్లు..భూ కబ్జాలు, కారుచౌకగా భూములు కొట్టేయడం..ఇలా ప్రతి దాంట్లోనూ జోగి హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి.

– ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల పరిధిలో రైతులు చెరువులు తవ్వుకోవాలంటే మైనింగ్ అనుమతులతో పనుండేది కాదని.. జోగి రమేష్ అనుచరుల చేతులు తడిపితే పనైపోయేదన్న విమర్శలున్నాయి. సొంత పార్టీ వారికైతే ఎకరాకు రూ.10వేలు.. ఇతరులైతే రూ.20వేలు వసూలు చేసేవారని, డబ్బులు ఇవ్వకపోతే గనుల శాఖాధికారులు క్షణాల్లో వాలిపోయి పనులు నిలిపేసేవారన్న ఆరోపణలు అప్పట్లో పెద్దఎత్తున వచ్చాయి. బంటుమిల్లి పరిధిలోని రామవరపుమోడి, నారాయణపురం తదితర గ్రామాల్లో రైతుల వద్ద కారుచౌకగా చెరువులు లీజుకు తీసుకొని పదుల అడుగుల్లోతు మట్టి తవ్వేసి అమ్మేసుకున్నారని సమాచారం. ★ ఈ మండలాల్లో ఆక్వా రైతులు

బంటుమిల్లి: రైతుల చెరువుల్లో మట్టి కొల్లగొట్టారిలా...

సొంత పార్టీ వారైతే రూ.10వేలు

విద్యుత్తు నియంత్రికల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడిచినా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయని విద్యుత్తు అధికారులు.. అదే జోగి నియమించిన వ్యక్తికి నియంత్రిక సామర్థ్యాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.16వేల వరకు ఇస్తే వారం రోజుల్లో ఏర్పాటు చేసేవారని రైతులు వాపోయారు.

పట్టాలు ఇప్పిస్తామని రూ.కోట్లు దోచి

★ కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం, లక్ష్మీపురం, గరిశపూడి, నిడమర్రు, పడతడిక తదితర గ్రామాల పరిధిలోని సుమారు 10వేల ఎకరాల సీఆర్‌జడ్ భూములకు పట్టాలు ఇప్పిస్తామని రూ.5వేల నుంచి రూ.25వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా రూ.కోటిన్నరకు పైగా కృత్తివెన్ను మండలంలో రైతుల నుంచి తీసుకున్నారని సమాచారం. ★ జగనన్న కాలనీల్లో మెరక పేరుతో చెరువులు, ప్రభుత్వ భూముల నుంచి మట్టి తవ్వేసి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న భూముల్లోకి తరలించారు. కాలనీల్లో వేయని మట్టికి ప్రభుత్వం నుంచి బిల్లులు లాగేసి రూ.కోట్లు కొల్లగొట్టారని తెలుస్తోంది. బంటుమిల్లి, పెడన, కృత్తివెన్ను పరిధిలో వ్యాపార సముదాయాలు నిర్మించుకోవాలన్నా జోగి అనుచరుల చేతులు తడిపితేనే పనయ్యేదన్న విమర్శలు ఉన్నాయి.

రూ.10కోట్ల సత్రం స్థలం గుటుక్కు..

బంటుమిల్లిలోని మామిడి సూరయ్య సత్రాన్ని 1938 నుంచి ఆర్యవైశ్యులు నిర్వహించేవారు. ఇందులో వసతి, అన్నదానం జరిగేవి. దీని నిర్వహణకు మద్దేటిపల్లిలో 3.40ఎకరాలు, ఆముదాలపల్లిలో 33 సెంట్లు.. మొత్తం 3.73 ఎకరాల వ్యవసాయ భూమి నుంచి వచ్చే ఆదాయాన్ని వినియోగించేవారు. ఈ సత్రం భూములు అమ్మడం, తాకట్టు పెట్టడం, దానం చేయడం.. బహుమతిగా ఇచ్చేందుకు వీల్లేదని దస్త్రాల్లో స్పష్టంగా ఉన్నా జోగి రమేష్ కనుసన్నల్లో ఆయన అనుచరులు వీటిని కాజేశారని గ్రామస్థులు గతేడాది కలెక్టర్‌ను ఆశ్రయించారు. ఈ భూమి విలువ రెండేళ్ల కిందటే రూ.10కోట్లు ఉండేది. విక్రయం చెల్లదని దస్త్రాల్లో స్పష్టంగా ఉన్నా బంటుమిల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని గ్రామస్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తప్పుడు పత్రాలు సృష్టించడంతో వైకాపా నేతలు సత్రం స్థలాన్ని కాజేసి దుకాణాల నిర్వహణకు ఇచ్చారని వాపోయారు.

శ్రద్ధాంజలి

జననం: 19-JULY-1955
మరణం: 06-Nov-2025

కీ॥శే॥ K V R H PRASAD, ADVOCATE
(కంచిభొట్ల వేంకట రామ హనుమత్ ప్రసాద్)

కల్మష మెరుగని మనసుతో అందరి హృదయాలలో సుస్థిరస్థానమేర్పరచుకుని మా ఉజ్వల భవితకు బాట వేసిన మహోవ్యక్తి, మీరు చూపిన మార్గంలో నడుస్తూ... మీ ఆశయాల సాధనకు కృషి సాగిస్తూ... మీ ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కంచిభొట్ల శారద

కుమారుడు - కోడలు
కంచిభొట్ల వేంకట ఆదిత్య-నాగశ్రావణి

కూతురు-అల్లుడు
ప్రతాప జ్యోత్స్న - ప్రతాప భార్గవశేషసాయి

మనుమరాలు: కంచిభొట్ల జాహ్నవి ఆద్య
మనమడు: కంచిభొట్ల అధర్వ

మనుమరాళ్ళు:
ప్రతాప నికిత, ప్రతాప హన్సిత

(c) eenadu

నిధుల కొరత.. పనుల పడక

★ నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు ★ ఇంకా రూ.83.71 కోట్లు అవసరం

నందిగామ గ్రామీణం, కంచికచర్ల, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ జిల్లాలో వివిధ పాఠశాలల్లో సమగ్ర శిక్షా పథకంలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు నిధులు లేక నిలిచాయి. గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు రెండో దశలో వీటిని మంజూరు చేసింది. తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మనబడి-మన భవిష్యత్తు పేరుతో నిర్మాణ సామగ్రి ఇచ్చినా పనుల్లో పురోగతిలేక చతికిలపడ్డాయి. విద్యార్థుల సంఖ్య సరిపడా తరగతి గదులులేక అవస్థలు పడుతున్నారు. 90 శాతం పూర్తయిన పనులకు మిగిలిన నిధులు మంజూరు చేస్తే విద్యార్థులకు తరగతి గదులు అందుబాటులోకి వస్తాయి.

☛ నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో 860 మంది విద్యార్థులు చదువుతున్నారు. అక్కడ రూ.1.25 కోట్లు కేటాయించగా ఏడు అదనపు గదులు నిర్మించారు. వీటిలో కొన్ని గదులకు తలుపులు, కిటికీలు లేవు. విద్యుత్తు సౌకర్యం, ఫ్యాన్ల ఏర్పాటు పనులు చేయించలేదు.

రూ.235 కోట్లు మంజూరు

జిల్లాలో మనబడి-మన భవిష్యత్తు రెండో విడతగా రూ.235 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో 587 తరగతి గదులను నిర్మించాలి. ఇప్పటి వరకు రూ.152 కోట్లు ఖర్చు పెట్టి 412 పనులు పూర్తి చేశారు. ఇంకా 175 పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మాణం పూర్తి చేయాలి. వీటికోసం సమగ్ర శిక్షా ద్వారా రూ.83.71 కోట్లు మంజూరు చేస్తే అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణాలు పూర్తవుతాయని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం సగం వరకు నిర్మించిన గదులు నిరుపయోగంగా ఉన్నాయి. తలుపులు, కిటికీలు, విద్యుత్తు ఏర్పాటు పనులు నిలిచాయి. పూర్తయిన గదులకు సున్నం, రంగులు, ప్రహరీలు, గ్రీన్‌చాక్ బోర్డులు, ఇంగ్లిష్ ల్యాబ్‌ల ఏర్పాటు వంటి పనులు చేయించాలి.

★ మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పది తరగతుల వరకు 336 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ రూ.1.20 కోట్లు కేటాయించగా ఎనిమిది గదులు అసంపూర్తిగా నిర్మించారు. స్లాబు నిర్మించి గోడలు వదిలేశారు. తలుపులు, కిటికీలు వచ్చినా ఏర్పాటు చేయలేదు. కొన్ని పాఠశాలల్లో సమగ్ర శిక్షా నిధులు మిగిలాయి. వీటిని ఇటువంటి పాఠశాలలకు సర్దుబాటు చేస్తే గదులు అందుబాటులోకి వస్తాయని ప్రధానోపాధ్యాయులు ఆశిస్తున్నారు.

★ చందర్లపాడు మండలంలో 54 గదుల నిర్మాణానికి రూ.6.48 కోట్లు, వీరులపాడు మండలంలో 32 గదులకు రూ.3.84 కోట్లు మంజూరు చేశారు. ఈ రెండు మండలాల్లో 21 తరగతి గదులు నిర్మాణం పూర్తి చేయాలి.

ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం

- ఎం.రజనీకుమారి, సమగ్ర శిక్షా ఏపీసీ

అదనపు గదులకు నిధుల కొరత ఉంది. అసంపూర్తిగా ఉన్న తరగతి గదులకు నిధులు ఇవ్వాలని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు ప్రతిపాదనలు పంపిస్తే వీటిని సమగ్ర శిక్షా ఉన్నతాధికారులకు పంపుతాం. కొన్ని పాఠశాలల్లో మిగులు నిధులు ఉంటే వీటిని అవసరమైన బడులకు బదిలీ చేయిస్తాం.

కోయంబత్తూరులో ఓఏబీ సీసాల తయారీ

విడతల వారీగా 3 లక్షలు సరఫరా

వీటికి పెద్దమొత్తం వెచ్చించిన జనార్దనరావు

ఈనాడు, అమరావతి

సంక్లిష్టంగా కొన్ని మద్యం కంపెనీల సీసాలను జనార్దనరావు తమిళనాడులో తయారు చేయించాడు. సిట్ దర్యాప్తులో పలు అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ (ఓఏబీ) సీసాల తయారీకి తొలుత.. గన్నవరం మండలం సూరంపల్లిలోని పారిశ్రామికవాడలో పెట్ బాటిల్స్ కర్మాగారాన్ని నడుపుతున్న శ్రీనివాసరెడ్డి (ఏ11)ని అద్దేపల్లి సోదరులు సంప్రదించారు. తన కంపెనీలో ఆ మోడల్ సీసాలు తయారు చేయడం కుదరదని చెప్పడంతో ప్రణాళికకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. బెంగళూరుకు చెందిన బాలాజీ (ఏ3)ని సంప్రదించిన మీదట సెంథిల్ (ఏ22)ను పరిచయం చేశాడు. కోయంబత్తూరుకు చెందిన ఇతనికి సీసాల తయారీ పరిశ్రమ ఉంది. అసలుకు ఏమాత్రం తీసిపోని విధంగా తయారు చేసి అందిస్తానని హామీ ఇవ్వడంతో సెంథిల్‌కు ఆర్డర్ ఇచ్చారు. వీటి తయారీ కోసమే ఎక్కువ మొత్తం ఇచ్చినట్లు గుర్తించారు.

మరొకరి జీఎస్టీ నంబరుతో రవాణా

కోయంబత్తూరులో తయారు చేసిన సీసాలను ఇబ్రహీంపట్నం, ములకలచెరువుకు పంపించేవారు. వాటి పార్శిళ్లను జగన్మోహన్‌రావు ఇచ్చిన మరొకరి జీఎస్టీ నంబరుతో సెంథిల్ సరఫరా చేసేవాడు. విడతల వారీగా దాదాపు 3లక్షల సీసాల వరకు ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ కోసం ఆర్డర్ ద్వారా తెప్పించారు. ఇప్పటి వరకు అరెస్టు అయిన నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లలోని వాట్సప్ చాట్ల ద్వారా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరి లావాదేవీలు, యూపీఐ చెల్లింపులను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగా నకిలీ మద్యం వ్యవహారంలో ఇంకా పలువురు నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

మనోజ్‌కుమార్ అరెస్టుకు రంగం సిద్ధం!

విజయవాడ నగరానికి చెందిన ఎం.మనోజ్‌కుమార్ (ఏ20) అరెస్టుకు రంగం సిద్ధమైంది. ఇటీవల విచారణకు పిలవగా అస్వస్థతగా ఉందని మనోజ్‌కుమార్ తప్పించుకున్నాడు. ఆస్పత్రి నుంచి డిశ్ఛార్జి కావడంతో నోటీసులు ఇచ్చి పిలిచి.. విచారణ అనంతరం అరెస్టు చేసే అవకాశం ఉందని తెలిసింది. నగరంలోని బృందావన్‌కాలనీకి చెందిన నిందితుడికి వన్‌టౌన్‌లో సీసాలు, మూతల వ్యాపారం ఉంది. ఇతనికి ఆర్డర్ ఇచ్చి చాలా సీసాలు, మూతలను జనార్దనరావు (ఏ1) కొనుగోలు చేశాడు. పులిపాటివారి వీధిలోని మనోజ్ దుకాణంలోనే ఏ1 ఇచ్చిన లేబుల్స్‌ను సీసాలకు కూలీలతో అంటించినట్లు తేలింది. ఈ ఏడాది జూన్‌లో నర్సాపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో మనోజ్‌కుమార్ ఏ3గా ఉన్నాడు. నకిలీ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వారికి మూతలను సరఫరా చేశాడు. జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ ఏడాది ఆగస్టులో నమోదైన కేసులోనూ మనోజ్‌కుమార్. ఏ3గా ఉన్నాడు. రెండు కేసుల్లోనూ మూతలను సరఫరా చేశాడు.

ట్రాఫిక్ డీసీపీ బాధ్యతల స్వీకరణ

సీపీ రాజశేఖరబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న షిరీన్‌బేగం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా షిరీన్ బేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా తాడేపల్లి వక్ఫ్ కార్యాలయంలో సర్వే కమిషనర్‌గా పని చేస్తున్న షిరీన్ బేగంను ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ డీసీపీగా నియమించారు. గురువారం వ్యాస్ కాంప్లెక్సులోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

కిడ్నీ వ్యాధి బాధితులకు మెరుగైన వైద్య సేవలు

ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని మూత్రపిండాల వ్యాధి బాధితుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మినీ డయాలసిస్ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. అప్పటికే కేంద్రంలో ఉన్న బాధితులతో ఆయన మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. కృష్ణారావుపాలెంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి అందులోకి జల్‌జీవన్ మిషన్ పథకం పైపుల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. ట్యాంక్‌లోకి బురద నీరు వస్తుందని స్థానికుల ఫిర్యాదు మేరకు నీటి పరీక్షలు చేయించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జనవరి నుంచి కృష్ణా జలాలను తండాలకు సరఫరా చేస్తామన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు వ్యాధి నివారణకు ఉపయుక్తంగా ఉంటాయని, వ్యాధి తీవ్రత ఉంటే కేంద్రాలకు చేరుకుని డయాలసిస్ చేయించుకోవాలని బాధితులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పీహెచ్‌సీలో కిడ్నీ వ్యాధిపై స్క్రీనింగ్ పరీక్ష చేసేందుకు శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిపుణులను అందుబాటులో ఉంచుతామన్నారు. తిరువూరు ఆర్డీవో మాధురి, ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో సవరణలకు సిద్ధంకండి

పాయకాపురం, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా ఎస్ఐఆర్‌పై పూర్తిస్థాయిలో అధికారులకు అవగాహన అవసరమని, ప్రత్యేక సమగ్ర సవరణలకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ వివేక్ యాదవ్ వెలగపూడి సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో మాట్లాడారు. కిందిస్థాయి సిబ్బంది పాత్ర కీలకమని సీఈవో సూచించారని, అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ముఖ్య దశలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని కోరారు. వివిధ పార్టీల అభ్యంతరాలు, ఎపిక్ కార్డుల జారీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటీ తహసీల్దార్ ఎ.గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలైన విద్యుత్తు సరఫరాకు కృషి

సమావేశమైన అధికారులు పుల్లారెడ్డి మురళీకృష్ణయాదవ్, మూర్తి, వెంకటేశ్వర్లు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : మొంథా తుపానుతో పాడైపోయిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను పూర్తి స్థాయిలో మార్చి, కొత్తవాటిని ఏర్పాటు చేయాలని ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో ఏపీ సీపీడీసీఎల్ పరిధిలోని అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో ఆయన సమావేశమయ్యారు. మొంథా నష్టాలపై సమీక్షించారు. తుపానును సమర్థంగా ఎదుర్కొన్న సిబ్బందిని అభినందించారు. ప్రజలకు కోతలు లేని విద్యుత్తు సరఫరా అందించాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ఉపయోగాలపై విశేషంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. విద్యుత్తు బిల్లులను నూరు శాతం వసూలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. లోఓల్టేజీ సమస్య లేకుండా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (టెక్నికల్) మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ (ప్రాజెక్టు) టి.వి.ఎస్.ఎన్.మూర్తి, డైరెక్టర్ (ఫైనాన్స్) వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జానకిరామయ్య జీవితం ఆదర్శనీయం

మండవ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సుదీర్ఘ కాలం కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్‌గా పనిచేసిన మండవ జానకిరామయ్య జీవితం ఆదర్శనీయమని విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం గన్నవరం మండలం అల్లాపురం శివారు రుషివాటికలో మండవ జానకిరామయ్య పార్థివదేహానికి డెయిరీ సభ్యులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జానకి రామయ్య మృతి రాష్ట్రానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణా జిల్లా మొవ్వలో ఓ రైతు కుటుంబంలో జన్మించిన జానకిరామయ్య. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచారన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సంస్థను ప్రగతి పథంలో నడిపించారని, పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసం చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు.

☛ జానకిరామయ్య సేవలు మరువలేనివని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి జానకిరామయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పాలనాకాలం డెయిరీకి స్వర్ణయుగంగా నిలిచిందన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన సంస్కరణలు, రూపొందించిన వ్యూహాలు డెయిరీని రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ స్థానానికి చేర్చాయన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, విజయా డెయిరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

మాట్లాడుతున్న శంకర్రావు. పక్కన మూర్తి, మహేశ్వరరావు తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : జనగణనతో పాటు కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు కోరారు. ఎంబీ విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కులగణన ఆధారంగా బీసీల జనాభా శాతం మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల వాగ్దానాలైన చట్ట సభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే ముందుగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమ న్యాయం కోసం వర్గీకరణ(ఏ, బీ, సీ, డీ) చేపట్టి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేపట్టి.. బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్-9లో చేర్చాల్సిందిగా కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు 2026, మార్చితో ముగుస్తున్నందున కులగణన ప్రక్రియను వేగవంతం చేసి, రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు. ఓబీసీల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఓబీసీ సబ్‌ప్లాన్ రూపొందించి బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి, పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎంవీవీఎస్ఎన్ మూర్తి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సోము మహేశ్వరరావు, మేకా వెంకటేశ్వరరావు, చందు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సూరిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్): రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

☛ రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక ప్రత్యేక రైలు: ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గూడూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది.

☛ 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు: ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

☛ 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు : ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

☛ అదనపు హాల్ట్ సౌకర్యం : 08335/08336, 08445/08446 సంబల్‌పూర్-బెంగళూరు ప్రత్యేక రైల్‌కు అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం స్టేషన్లలో అదనపు హాల్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

అరుణ కస్టడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయండి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ గురువారం విజయవాడలోని కోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని డిఫెన్స్ న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిడిగుంట అరుణపై గత నెల 13న సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. నిందితురాలైన అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉండగా, విజయవాడ పోలీసులు పీటీ వారెంట్ వేసి ఆమెను విజయవాడ న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం నెల్లూరు కేంద్రగారానికి తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం 4 రోజులు తమ కస్టడీకి ఇవ్వాలంటూ సూర్యారావుపేట పోలీసులు 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 4వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. గురువారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. ఈ నెల పదో తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలంటూ డిఫెన్స్ న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు.

పూజగదిలో దీపం అంటుకుని ప్రమాదం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: పూజగదిలో వెలిగించిన దీపం అంటుకుని అగ్నిప్రమాదం సంభవించిన ఘటన ఎన్టీటీపీఎస్ ఏ.కాలనీ జేఈ క్వార్టర్స్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. స్థానిక క్వార్టర్స్‌లో ఉండే గృహిణి దివ్య బుధవారం కార్తికపౌర్ణమి సందర్భంగా ఉదయం పూజ గదిలో దీపం వెలిగించి.. తన ఇద్దరు పిల్లలను మరో గదిలో వదిలి సమీపంలోని ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో ఆ దీపం అక్కడే ఉన్న ద్వారం కర్టెన్‌కు అంటుకుని మంటలు వ్యాపించి గదిలో ఉన్న ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ క్రమంలో పొగ రావడంతో ఆ పిల్లలు ఉక్కిరిబిక్కిరై కేకలు వేశారు. గమనించిన స్థానికులు ఎన్టీటీపీఎస్ ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో దగ్గరలో ఉన్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది ఇద్దరు క్వార్టర్స్ తలుపులు పగలగొట్టి చిన్నారులను బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకొన్న ఫైర్ అధికారి శాస్త్రి సిబ్బందితో అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు. ఇద్దరు పిల్లలను ఆసుపత్రికి తరలించగా వారికి ఎటువంటి హాని జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

నకిలీ మద్యం కేసులో..

జోగి సోదరుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం కేసులో వైకాపా నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రాము, ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు, అతని సోదరుడు జగన్మోహన్‌రావుల కస్టడీ కోసం సిట్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ 11వ తేదీకి వాయిదా పడింది. జోగి సోదరులను 10 రోజులు, అద్దేపల్లి సోదరులను 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సిట్ పిటిషన్లు దాఖలు చేసింది. మరోపక్క, ఈ నలుగురు వేసిన బెయిల్ పిటిషన్లు గురువారం ఎక్సైజ్ కోర్టులో విచారణకు వచ్చాయి. కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ సమయం కోరడంతో ఈ నెల 11కు న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రవి, శ్రీనివాసరావు, రమేష్ బాబు, అల్లాభక్ష్, సతీష్‌కుమార్‌లు వేసిన బెయిల్ పిటిషన్లపై విచారణను కూడా 11వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

నిందితులకు రిమాండ్ పొడిగింపు.. విజయవాడ, నెల్లూరు కారాగారాల్లో ఉన్న నిందితులకు గురువారంతో రిమాండ్ ముగియనుండడంతో వారిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. జనార్దన్‌రావు, జగన్మోహన్‌రావు సహా 11 మంది నిందితులకు ఈ నెల 13 వరకు కోర్టు రిమాండ్‌ను పొడిగించింది.

అంతర్ జిల్లాల టీటీ పోటీలకు జిల్లా జట్లు

ఎంపికైన క్రీడాకారులతో శిక్షకులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 17వ తేదీ నుంచి మూడు రోజులు జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే ఎన్టీఆర్ జిల్లా అండర్-15 బాలబాలికల, సీనియర్(స్త్రీ, పురుషుల) జట్లను గురువారం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని జిల్లా సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు. వీరిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశామన్నారు. 0అండర్-15 బాలుర విభాగంలో జె.వైభవ్, ఎన్.వేదాన్ష్, జి.యశ్వంత్, ఎస్.కపిల్, బాలికల విభాగంలో ఎస్.మనస్వి, ఎ.ఎం.చార్వి, శ్రీకరలాస్య, అనన్య ఆనంద్, సీనియర్ పురుషుల విభాగంలో పి.చేతన్ సాయి, జి.తరుణ్‌తేజ్, డి.భువన్, ఎస్‌కే ఫిరోజ్, ఎ.గోవింద్, స్టాండ్ బైస్‌గా ఎస్‌కే ముజామిల్ అహ్మద్, బి.జయరామ్, మహిళల విభాగంలో హెత్విక కొల్లి, ఎన్.మోక్ష తన్మయి, కె.వసుధ, పి.భ్రుతి, కె.ప్రణతిలు జట్లలో స్థానం సాధించారు.

ఆర్డీవో పేరుతో సామాజిక మాధ్యమంలో నకిలీ ఖాతా

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు ఆర్డీవో కె.మాధురి పేరుతో సామాజిక మాధ్యమంలో నకిలీ ఖాతా కలకలం సృష్టించింది. గురువారం ఈ నకిలీ ఖాతాను ఆర్డీవో గుర్తించి అప్రమత్తమయ్యారు. ఆ ఖాతా నుంచి చరవాణి నంబరు 8553236906 ద్వారా 'ఏదో అత్యవసర పరిస్థితి కారణంగా డబ్బు పంపాలి' అనే సందేశాలు పంపుతున్నట్లు గమనించారు. ఇదంతా మోసపూరితమైందని ఆర్డీవో గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ఖాతా, ఫోన్ నంబరుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, ప్రజలు ఇలాంటి మోసపూరిత సందేశాలు నమ్మవద్దని, డబ్బు పంపించవద్దని ఆమె కోరారు. దీనిపై మైలవరం ఏసీపీ, విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఇలాంటి మోసగించే సందేశాలు వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని మోసం

భవానీపురం, న్యూస్‌టుడే: తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తానని ఒక వ్యక్తిని మోసం చేసిన ఇద్దరిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నల్గొండ జిల్లా చౌటప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కిలారి బ్రహ్మయ్య కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ హోటల్ నిర్వహిస్తుంటారు. ఆయనకు అదే జిల్లాకు చెందిన వంశీ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు తెలిసిన వారి వద్ద 100 గ్రాముల బంగారం రూ.8 లక్షలకు ఇప్పిస్తానని చెప్పాడు. నిజమేనని నమ్మిన బ్రహ్మయ్య తీసుకుంటానని చెప్పడంతో.. వంశీ విజయవాడకు వెళ్లి ప్రసాద్ అనే వ్యక్తికి ఫోన్ చేస్తే.. అతడు బంగారం ఇస్తాడని చెప్పాడు. దీంతో ఈనెల 5న రాత్రి బ్రహ్మయ్య విజయవాడలోని గొల్లపూడి నల్లకుంట సెంటర్ వద్దకు వచ్చి ప్రసాద్‌కు ఫోన్ చేశాడు. ప్రసాద్ శాంపిల్‌గా బంగారపు ముక్కను చూపించి బ్రహ్మయ్య వద్ద ఉన్న రూ.8 లక్షలను తీసుకున్నాడు. మిగిలిన బంగారాన్ని తీసుకొస్తానని.. ఇక్కడే వేచి ఉండాలని చెప్పాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ప్రసాద్‌కు బ్రహ్మయ్య ఫోన్ చేయగా తనను పోలీసులు పట్టుకున్నారని అక్కడ నుంచి వెళ్లిపోవాలని సూచించాడు. దీంతో తిరిగి వంశీకి ఫోన్ చేయగా వారం రోజుల్లో డబ్బులు ఇప్పిస్తానని నమ్మబలికాడు. మోస పోయానని గ్రహించిన బ్రహ్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపాహారం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
మ్యూ నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T- Maroon Colour, 60,000 Km, is for Sale ✆ 98482 42831.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 90926 92403 చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 95537 86677/ 96404 96677

REAL ESTATE

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 93986 21767.

PLOT FOR SALE

పునాదిపాడు మద్దాలి తిరుమల రావు గారి వెంచర్‌లో ప్లాటు నెం: 29Bలో 400 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ స్థలము (కాలేజ్ గోడని ఆనుకుని) అమ్మకం ✆ 98487 14252

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 79894 76799

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్,CCరోడ్స్‌తో విల్లాస్&విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గుడివాడ, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

450 ఎకరాల్లో ★ అవకాడో ★ ఫామ్‌ల్యాండ్‌లో 11 సెంట్లు ★ 6 లక్షలకే 5వ సం॥ నుండి సం॥నికి 2 లక్షలు ఆదాయం. సంప్ర ✆ 86881 88809.

LEASE/ RENT

లీజు/ అద్దెకు

విజయవాడ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలని, NH అనుకొని Hotel Novotel సర్వీస్ రోడ్‌లో ICICI బ్యాంక్ ప్రక్కన D.No: 54-15-9 సత్యరాజ్ కాంప్లెక్స్ నందు 1800 చ॥అ॥ అన్ని సౌకర్యాలతో వ్యాపార సంస్థలకు, ప్రత్యేకంగా హాస్పిటల్స్‌కు అనువుగా ఉన్నది.
✆ 98482 78888 90520 22862

TO LET

మచిలీపట్నం ముస్తాఖాన్‌పేటలో న్యూ ఇండిపెండెంట్ బిల్డింగ్ 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ అద్దె/లీజు కలదు. 9,500/- ✆ 94412 50042, 98491 67170.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, Telecaller: 11K- 15K+ Incen. @ Vijayawada ✆ 63040 56516.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్‌నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన 30 సం.లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999.

విజన్ ఆటో మొబైల్స్ ఆపె ఆటో షోరూము NTR జిల్లా, విజయవాడ, నందిగామ, నూజివీడు నందు పనిచేయుటకు 3 వీలర్ మార్కెట్ నందు కనీసము 5సం॥ అనుభవము ఉన్న ★ 1.సేల్స్ మేనేజరు- 5 ★ 2. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 18 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -10 ★ 4. అకౌంటెంట్లు -5 టాలి అకౌంటింగ్ ప్యాకేజీలో అనుభవము, అకౌంటింగ్ రంగములో 4సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్లు కావలెను.★ 5.కంప్యూటర్ ఆపరేటర్లు-5 (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) సం/- మొబైల్/ వాట్సప్: నెం.77999 09050, 77999 10114 ఇమెయిల్: visionauto.jobs@gmail.com

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F & నర్సులు కావలెను.జీ: 18-30 వేలు+ వసతి. 81061 72211

విజయవాడ Keys Lite హోటల్‌కి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ HK బాయ్స్ ★ వెయిటర్స్ ★ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

విజయవాడ 1టౌన్ క్లాత్ షోరూం కొరకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్లు -4 బిల్లింగ్ చేయుటకు కావలెను (అనుభవం లేక పోయినా పర్వాలేదు) ✆ 99661 55165.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? ఆత్కూరు గ్రామంలోని శ్మశానవాటికలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై కర్మకాండలకు అవస్థలు పడుతున్నాం. - **జి.రాంబాబు, గ్రామస్థుడు** ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరిస్తాం. - **శ్యామ్, పంచాయతీ కార్యదర్శి**

? రంగాపురం గ్రామంలోని తారురోడ్డు పక్కన ఉన్న డ్రెయినేజీలో పెరిగిన గడ్డి, పూడికతో ఇబ్బందులు పడుతున్నాం. - **ఎస్‌కె.కరీముల్లా, స్థానికుడు** ✔ చర్యలు తీసుకుంటాం. - **ఎస్.రామారావు, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

స్పందనకు వందనం

◆ జి.కొండూరు గ్రామ శివారు గొల్లగూడెంలో కాలువల్లో పూడిక పేరుకుపోయి దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను ఈ నెల 6వ తేదీన 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురించగా పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు స్పందించారు. సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించి దోమల నివారణకు బ్లీచింగ్ చల్లించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

◆ స్థానిక పంచాయతీలోని 9 వార్డులోని డ్రెయినేజీలో తీసిన పూడిక మట్టి తొలగించకపోవడంతో ఇబ్బందిగా ఉందని స్థానికులు మేమున్నాం...మీకు తోడుగాకు తెలిపిన సమస్యపై పంచాయతీ కార్యదర్శి రామారావు స్పందించారు. గురువారం సిబ్బందిని పంపి పూడిక మట్టిని తీయించారు.

- న్యూస్‌టుడే, జి.కొండూరు, రెడ్డిగూడెం

◆ గుంటుపల్లిలోని డ్రెయినేజీల్లో మురుగు పారుదల లేక దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని స్థానికులు తెలిపిన సమస్యను 'మేమున్నాం మీకు' తోడుగా శీర్షికన ఈ నెల 5వ తేదీన ప్రచురించగా గ్రామ కార్యదర్శి మురళీ ప్రసాద్ స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువల్లో పూడికలు తీయించి బ్లీచింగ్ చల్లించారు.

- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

◆ పట్టణంలోని 9వ వార్డులోని డ్రెయినేజీలో మట్టి, బురద పేరుకుని మురుగు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు రాజేష్ చేసిన ఫిర్యాదుపై మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

◆ పట్టణంలోని 19వ వార్డులో ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెంది కంట కునుకులేకుండా చేస్తున్నాయని స్థానికుడు రామకోటేశ్వరావు చేసిన ఫిర్యాదుపై పారిశుద్ధ్య అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపి దోమల నివారణ మందు చల్లించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

జూదశిబిరంపై దాడి

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని పోరాటనగర్ అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై గురువారం సాయంత్రం పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలను వదిలేసి పరుగులు పెట్టారు. అందులో 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 1,15,600 నగదు, 49 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు, అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని జూదం ఆడుతున్నట్లు సమాచారంతో దాడి చేసినట్లు వివరించారు.

ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నేడు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. ఉదయం 10 గంటల నుంచి శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ అందుబాటులో ఉంటారని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరిస్తారని వివరించారు. ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు అర్జీని అందజేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జి.కొండూరు, న్యూస్‌టుడే: చెవుటూరు మేజర్ ఎన్నెస్పీ కాలువ డీసీ ఛైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి తల్లి రమణమ్మ(85) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు

నిర్వహణ లోపాలు లేకుండా చూడాలి

మైలవరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ లోపాలు లేకుండా చూడాలని పది పరీక్షల జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రాంబాబు పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా కేటాయించిన పాఠశాలల పరిశీలనలో భాగంగా గురువారం పలు హైస్కూళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ప్రత్యేక చర్యలు తీసుకుని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఎంఈవో ఎల్.బాలు పాల్గొన్నారు.

జానకిరామయ్య కృషి ఎనలేనిది

గొల్లపూడి, న్యూస్‌టుడే: విజయ డెయిరీ సుదీర్ఘకాలం పాటు ఛైర్మన్‌గా పని చేసిన మండవ జానకిరామయ్య కృషి ఎనలేనిదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం జానకిరామయ్య వర్ధంతిని పురస్కరించుకుని గొల్లపూడిలోని కార్యాలయంలో నివాళులర్పించి మాట్లాడారు. కృష్ణాజిల్లా రైతుల్లో చైతన్యం, వారికి స్ఫూర్తినిచ్చిన నాయకుడని కొనియాడారు.

నివాళులర్పిస్తున్న దేవినేని ఉమ

కష్టాన్ని జోడిస్తాం.. దేశానికి ఆడేస్తాం

క్రికెట్‌పై బాలికల్లో పెరుగుతున్న ఇష్టం

కొండపల్లి, న్యూస్‌టుడే

ఆత్మ విశ్వాసం సొంతం అన్నట్లుగా నేటి తరం అమ్మాయిలు సత్తా చాటుతున్నారు. సర్వశక్తులు జోడించి ఉమెన్స్ క్రికెట్ వరల్డ్‌కప్-2025 సాధించారు మన దేశ మహిళా క్రికెటర్లు. క్రికెట్ అంటే అబ్బాయిలే ఆడాలి.. అనే ఆలోచన నుంచి బయటకు తీసుకువచ్చి ప్రపంచ వ్యాప్తంగా ఉత్తేజం సృష్టించారు. వారే మాకు ఆదర్శం అంటూ ఎప్పటికైనా ఉన్న ఊరు, తల్లిదండ్రులకు పేరు తెస్తామంటున్నారు ఈ బాలికలు. నిత్యం సాధన చేస్తూ ఎప్పటికైనా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తామంటున్నారు వారి సాధనను తెలుసుకుందాం.

నాకు ఇష్టమని నాన్న నేర్పిస్తున్నారు - ముస్కాన్

మాది కొండపల్లి..ఆరో తరగతి చదువుతున్నా. మా నాన్న చిత్ర కళాకారుడు. నాకు క్రికెట్ అంటే ఇష్టమని తెలుసుకుని నాన్నే నేర్పిస్తున్నారు. నాకు బ్యాటింగ్ అంటే ఎంతో ఇష్టం. మంచి క్రికెటర్‌గా రాణించాలన్నదే నా ఆశయం. సాధన అయిపోయాక మళ్లీ తీసుకెళ్తారు.

చదువుతో పాటు ఆటలు - దీక్షిత

మేము ఇబ్రహీంపట్నంలో ఉంటున్నాం. స్థానిక పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నా. నాన్న వ్యాపారి. చదువుతో పాటు ఆటల్లో ఉండాలని నాన్న చెప్పారు. నాకు బౌలింగ్ చేయడం అంటే చాలా ఇష్టం. అందుకే ఎక్కువ దానిపై దృష్టిపెట్టాను. క్రికెట్ ఆడటమంటే ఎప్పుడో వీలు ఉన్నప్పుడు కాకుండా ప్రతిరోజు శ్రద్ధ పెట్టి నేర్చుకోవాలని నాన్న చెప్పేవారు. అందుకే రోజులో కొంత సమయం కేటాయించి.. చదువుతో పాటు క్రికెట్ నేర్చుకునే వీలు కల్పించారు నాన్న. రోజూ మైదానానికి తీసుకొచ్చి తీసుకెళతారు.

అమ్మానాన్నలను ఒప్పించా.. - పాలిని, ఎనిమిదో తరగతి

మాది ఇబ్రహీంపట్నం..నేను 8వ తరగతి చదువుతున్నా.. చిన్న వయస్సులో క్రికెట్ ఏంటని బంధువులు..నీకెందుకు ఈ క్రికెట్ అని స్నేహితులు అంటుంటే నాకు ఆటపై ఇంకా కసి పెరిగింది. అందుకే కష్టమైనా ఇష్టపడి అమ్మానాన్నలను ఒప్పించి క్రికెట్ నేర్చుకుంటున్నా.

ఎంతైనా శ్రమిస్తా - ఎండీ ముస్కాన్, కొండపల్లి

భారత మహిళా టీంలో చేరాలని నా కోరిక. అందుకే ఎంటీవీ స్పోర్ట్స్ మేనేజిమెంట్ చేస్తున్నాను. క్రికెట్‌పై ఉన్న ఆసక్తిని గమనించి నాన్న కష్టర్ క్రికెట్ అకాడమీలో చేర్పించారు. ఇప్పటికే అనేక టీంలలో పాల్గొని విజయం సాధించాను. అందుకు ఎంతైనా శ్రమిస్తాను. సత్తా చాటిన మహిళా క్రికెట్ టీంను చూసి సంబరపడిపోయా. భవిష్యత్తులో నేను ఆడుతున్న సందర్భంలో నా అమ్మానాన్న కళ్లలో ఆ ఆనందాన్ని చూడాలి.

వివరాలు నమోదు చేయించుకోండి

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించిన జిన్నింగ్ మిల్లుల్లో పత్తి విక్రయించాలని కుంటున్న రైతులు గ్రామాల్లోని రైతుసేవాకేంద్రాల్లో సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఏఎంసీ పరిధిలో గల మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల పరిధిలో పత్తి పండించే రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు.

సస్యరక్షణపై అవగాహన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రంగాపురం పంచాయతీ పరిధిలోని రెడ్డికుంట గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులు గురువారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో జి.శ్రీనివాసరావు వరిలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.

భక్తులకు అన్నదానం

కొండపల్లి: కార్తిక పౌర్ణమి సందర్భంగా కొండపల్లి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తెదేపా నాయకులు జంపాల సీతారామయ్య ప్రారంభించారు.

వైద్య శిబిరాలను ప్రతినెలా కొనసాగిస్తే మేలు

కొండపల్లి, న్యూస్‌టుడే: కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వారు ఆరోగ్య పరిస్థితులపై శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సూచించారు. ఎన్టీటీపీఎస్ ఆధ్వర్యంలో కొండపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్ ఇటువంటి వైద్య శిబిరాలను ప్రతినెలా కొనసాగించాలని కోరారు. పురపాలికతో పాటు మండల గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేయలన్నారు. ప్రజల సమన్వయంతోనే పరిశ్రమల మనుగడ ఉంటుందని గ్రహించాలని చెప్పారు. మెడ్‌స్టార్, ఫైన్, హెచ్‌సీజీ క్యాన్సర్, స్రవంతి, అమరావతి, వశిష్ఠ ఆసుపత్రుల వైద్యులతో ఆయన మాట్లాడి.. మీరు కూడా ముందుకు వచ్చి వైద్య శిబిరాలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకుడు సీతారామయ్య, ప్రజాప్రతినిధులు, ఎన్టీటీపీఎస్ ఇంజినీర్లు, పురపాలిక ప్రజలు పాల్గొన్నారు.

సౌకర్యాల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

నిషేధిత జాబితా భూముల పరిశీలన

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని కొండపర్వలో నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఆర్డీవో మాధురి, ఏడీ సర్వేయర్ మోహన్‌రావు, విజయవాడ, డీఐఎస్ సారంగపాణి, ఫారెస్ట్ సెక్షన్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. పట్టా భూముల్లో 77 ఎకరాలు అటవీ భూములు కలసి ఉండడంతో వాటి సరిహద్దులు నిర్ణయించడానికి కలెక్టర్ సూచన మేరకు జాయింట్ సర్వేకు పరిశీలన కోసం అధికారులు సందర్శనకు వచ్చినట్లు తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాధురి మాట్లాడుతూ.. త్వరలో నిషేధిత జాబితా 22 (ఎ)ని తొలగించి హక్కుదారులకు పట్టాలిచ్చేందుకు ఫారెస్టు భూమిని విడగొట్టేందుకు జాయింట్ సర్వే చేపడుతామన్నారు. ఆర్ఐ సుజాత, రెవెన్యూ, అటవీ, సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఆర్డీవో మాధురి

నేల ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి భూసార పరిరక్షణ పథకంలో భాగంగా భూసార పరీక్ష కేంద్రం గొల్లపూడి బృందం గురువారం మండలంలోని విస్సన్నపేట జిల్లా పరిషత్ హైస్కూల్, నరసాపురం బీఆర్ అంబేడ్కర్ గురుకులం పాఠశాలల విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

నరసాపురం గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న విజయకుమారి

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారిణి విజయకుమారి మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులు నేల ఆరోగ్యం, సూక్ష్మ పోషకాలపై అవగాహన ఉండాలని సూచించారు. భూసార పరీక్ష కేంద్ర వ్యవసాయ అధికారి సువర్ణ కుమారి, ప్రియాంక, సురేష్, మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పు సుల్తాన్, ప్రధానోపాధ్యాయులు ఆర్ శోభారాణి, ఎం.డి శ్యామలా దేవి, తదితరులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఏరీస్ ఆగ్రో సంస్థ సహకారంతో భూసార పరీక్షలపై రెండ్రోజుల కార్యశాలను గురువారం ప్రారంభించారు. మానవులకు రక్తపరీక్షల తరహాలోనే భూములకు సారం తెలుసుకుని పంటలు పండించేందుకు భూసార పరీక్షలు తప్పనిసరని ప్రిన్సిపల్ ఇళ్లా రవి పేర్కొన్నారు. పరీక్షల విధానాన్ని సంస్థ జీఎం అశోక్ విద్యార్థులకు వివరించారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి ఫణికుమార్, కామర్స్ హెచ్‌ఓడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కనిపిస్తున్నా...కనిపెట్టరంతే...

కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా అడ్డదారుల్లో పచ్చని చెట్ల ఉసురు తీస్తున్నారు. నరికిన చెట్ల కలపను పట్టపగలే బహిరంగంగా లారీల కొద్దీ తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు పోతున్నారు. విస్సన్నపేట, నరసాపురం, చాట్రాయి మండలం చిన్నంపేట, ప్రైవేట్, ప్రభుత్వ పోరంబోకు భూముల్లో, రహదారుల వెంట ఏళ్లుగా ఉన్న భారీ చెట్లను నేలకూల్చి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఇలాంటి పనులపై అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**

పుల్లలే ప్రమాద హెచ్చరిక

మండలంలోని గాదెవారిగూడెం - ఊటుకూరు గ్రామాల మధ్య నల్ల వాగు వద్ద ఆర్అండ్‌బీ రహదారిపై ఏర్పడిన పెద్ద గుంత ప్రమాదకరంగా మారింది. అధికారులు ఆ గుంతకు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతను గుర్తించేందుకు ప్రయాణికులే పిచ్చిచెట్ల పుల్లలను అడ్డుగా పెట్టారు. ఆ గుంత రాత్రి వేళల్లో కనిపించక అందులో పడిపోతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ అచ్చారావును సంప్రదించగా వెంటనే గుంతకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, గంపలగూడెం**

జాతీయ రహదారి..చూడకుంటే పడతారు జారి

పినపాక శివారు విద్యానగరం సమీపంలో జాతీయ రహదారి-30పై గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. హెచ్‌పీసీఎల్ కంపెనీ ఎదురుగా భారీ ట్యాంకర్లు లోపలకు వెళ్లి లోడు చేసుకొని బయటకు వచ్చే క్రమంలో గుంత ఏర్పడింది. ఇది కాస్తా ఇటీవల తుపాన్ కారణంగా మరింత పెద్దదైంది. దీంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని.. ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పూడ్చి మరమ్మతులు చేపట్టకుండా బారికేడ్లను ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకున్నారని మండిపడుతున్నారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

పేదల ఆర్థిక పరిస్థితులు మార్చడమే పీ4 లక్ష్యం

కొండపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేదల ఆర్థిక స్థితిగతులను మార్చే ఆలోచన చేస్తోందని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అన్నారు. పీ4 కార్యక్రమ స్ఫూర్తితో మైలవరానికి చెందిన ఎం.కిషోర్ సహకారంతో కొండపల్లిలోని పది కుటుంబాలకు రూ.80వేల నిత్యావసరాలను గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనతో పాటు సమాజంలో ఆర్థిక సమతుల్యతను సాధించేందుకు ముఖ్యమంత్రి పీ4 కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. దానికి రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఉన్నత వర్గాల వారు సహాయ సహకారాలను అందివ్వడానికి ముందుకు వచ్చారన్నారు. జనసేన నాయకులు అక్కల రామ్మోహనరావు, ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను, కౌన్సిలర్లు వాసు, కూటమి నాయకులు పీ4 ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించి 28 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భక్తులు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రాజా ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీదుల్లో జ్యోతులతో ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మత్స్యకారులందరికీ సాయం అందించాలి

మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం పుష్కర నగర్, ఇసుక రేవు ప్రాంతాల మత్స్యకారులకు ప్రభుత్వం సాయం అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. వరదలు, తుపాన్ నేపథ్యంలో మత్స్యకారులకు ప్రభుత్వం 50 కేజీల బియ్యం, నిత్యావసరాలను అందించిందన్నారు. అయితే వీరిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించి తక్షణమే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం సీపీఎం నాయకులు విఠలరావు, రామసీత మత్స్యకారులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మద్యం విక్రేతల అరెస్టు

చిట్టినగర్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని కొత్తపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. విజయవాడ శివారు ప్రాంతం కొత్తూరు తాడేపల్లి చర్చి సెంటర్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్‌కు సమాచారం అందింది. సిబ్బందితో ఆ ప్రాంతంలో తనిఖీ చేయగా కంపా లక్ష్మయ్య (70), గొడవర్తి స్వామి(50) వద్ద 180 క్వాటర్ సీసాలు 114, బీరు సీసాలు 11 పట్టుబడ్డాయి.

కళాశాల అధ్యాపకులపై దాడి

భవానీపురం: కళాశాల అధ్యాపకులను విద్యార్థి బంధువులు కొట్టిన సంఘటన గొల్లపూడిలో చోటుచేసుకుంది. కనపర్తి ప్రవీణ్ గుంటుపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను గొల్లపూడిలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. మూలపాడుకు చెందిన శాంతాల భానుశేఖర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొన్ని రోజులుగా అతడు కళాశాలకు సరిగా రాకపోవడంతో ఎందుకు రావడం లేదని, కింద కూర్చోవాలంటూ ఈనెల 2న కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. ఆ విషయాన్ని విద్యార్థి ఇంట్లో చెప్పగా 3న ఉదయం విద్యార్థి తల్లి లక్ష్మి, బంధువులు అనిల్, సుదర్శన్, రామారావు తదితరులు కళాశాలకు వచ్చి గొడవ పడి.. కళాశాల ఇద్దరు అధ్యాపకులపై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రవీణ్‌కు తలకు బలమైన గాయమైంది. ఈ మేరకు ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్దులపర్వ, రెడ్డిగూడెం పీఏసీఎస్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాలశాఖ మేనేజర్ సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు. రైతులంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధిపొందాలని రైతులకు సూచించారు. అన్ని ఆర్ఎస్‌కేలకు గోనెసంచులు, తేమ పరిశీలన యంత్రాలు పంపినట్లు చెప్పారు. తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఆర్ఐ పుల్లయ్య, వీఆర్వోలు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సతీష్‌కుమార్, అధికారులు

చందాలతో శ్మశానవాటిక అభివృద్ధి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా జూపూడి గ్రామస్థులంతా కలిసి గ్రామ శ్మశానవాటిక అభివృద్ధికి నడుం బిగించారు. గ్రామానికి చెందిన దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలోని హిందూ శ్మశానవాటిక ముళ్లపొదలు, చెట్లు దట్టంగా పెరగడంతో అంత్యక్రియలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందనలేదు. దీంతో తామే చందాలు వేసుకుని శ్రమదానాలతో పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుని గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు మూలపాడుకి చెందిన నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు రూ.1.25 లక్షలు విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. రాజశేఖర్, కాకిబాబు, నరసింహస్వామి, రాజేశ్వరరావు, గంగరాజు, శివయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న గ్రామస్థులు

CHANGE OF SURNAME
I, **MESEPAM NAVEENBABU** (Old Name) S/o Sebastian, Resident of D.No.11/10, Near Srisri College, Vissannapeta, A.P-521 215., I have Changed My name is known as **MESAPAM NAVEENBABU** (New Name) **S/o Sebastian.** Here after My Surname is Known as **MESAPAM NAVEENBABU (New Name) S/o Sebastian.**

CHANGE OF SURNAME
I, **MESEPAM PADMAVATHI** (Old Name) W/o Mesepam Sebastian (Late) Resident of D.No.11/10, Near Srisri College, Vissannapet, A.P-521215., I have Changed My Name as **MESAPAM PADMAVATHI (New Name) W/o Sebastian.** Here after My Surname is Known as **MESAPAM PADMAVATHI (New Name)**

అడుగు ఆగుతోంది.. అవస్థ వీడకుంది

జి.కొండూరు, న్యూస్‌టుడే

అధ్వానంగా డొంక రోడ్లు

గతేడాది వరద ముంపునకు బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని రోడ్లన్నీ కోతకు గురై దెబ్బతిన్నాయి. మరమ్మతులకు నోచుకోకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు.

హెచ్ ముత్యాలంపాడు సమీపంలో మేకల డొంక

ఈ మార్గాల్లో వెళ్లాలంటే..

నిధులు మంజూరుకు కృషి

చేస్తాం: సమస్య పై పంచాయతీరాజ్ సహాయ ఇంజినీరు వివరణ కోరగా రైతుల విజ్ఞప్తి మేరకు డొంక రోడ్ల అభివృద్ధి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు కాగానే డొంక రోడ్ల అభివృద్ధి చేపడతామన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
అమర్తలూరు బ్రాంచి
ఇ-మెయిల్: ubin0080104@unionbankofindia.bank
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి)
రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం
తేదీ: 04-11-2025 స్థలం: అమర్తలూరు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు బ్రాంచి, బాపట్ల జిల్లా.

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

★ 10వ డివిజన్ టీచర్స్ కాలనీ పప్ ట్రైన్స్ రోడ్డులో చెట్ల కొమ్మలు పడిపోవడంతో స్థానిక నివాసి హరి కృష్ణ.. 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ అధికారి శివరామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి కొమ్మలను తొలగించారు.
★ మూడో డివిజన్ గుణదల ఇంద్రలోక్ ఎస్టేట్స్ కే హోటల్ పరిసరాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి ఫిర్యాదు. మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు. ★ 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ 3-9/139, 139ఎ, 157 విద్యుత్తు స్తంభాలకున్న వీధి దీపాలు వెలగడంలేదని స్థానిక నివాసి తాతినేని శ్రీనివాసరావు.. ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

స్పందనకు వందనం

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రింగు రోడ్డు సెక్షన్ పరిధిలో 11కేవీ కరెన్సీనగర్ ఫీడర్‌లో తీగల మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కరెన్సీనగర్ ప్రాంతం, నలంద స్కూల్ ప్రాంతం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ, మహాత్మాగాంధీ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గుణదల కార్యనిర్వాహక ఇంజినీరు పి.హనీబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

విజయవాడ క్రీడలు: మహిళల వరల్డ్ కప్ విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం శాప్, ఏసీఏ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరుగనుంది. ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న శ్రీచరణికి క్రీడా శాఖ మంత్రితో పాటు పలు

క్రీడాకారిణి శ్రీచరణి రాక నేడు

ప్రధ మహిళా మంత్రులు, శాప్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, పలువురు క్రీడాకారులు ఘన స్వాగతం పలకనున్నట్లు శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు.

కళాశాలలో ఉద్యోగ మేళా

భవానీపురం: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో దీనిని నిర్వహిస్తున్నట్లు వివరించారు. 42 కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు.

8 నుంచి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమటలోని కేడీసీ జడ్పీహెచ్ స్కూల్లో ఈ నెల 8 నుంచి మూడు రోజుల పాటు 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల హ్యాండ్‌బాల్, అండర్-17 బాలబాలికల నెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీఎస్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీల నుంచి ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర జట్టుకు పంపిస్తారని పేర్కొన్నారు. డీఈవో యూవీ సుబ్బారావు పర్యవేక్షణలో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, పాఠశాల అభివృద్ధి కమిటీ, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు.

మొంథా ముంచేసింది.. ధరలు పెంచేసింది

నాటు చిక్కుడు రూ.100.. క్యారెట్ రూ.80 ★ వినియోగదారుల బెంబేలు

విజయవాడ సిటీ, పటమట, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావం కూరగాయల ధరలపై తీవ్రంగా పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు కూరగాయల తోటలు దెబ్బతిని రైతుబజార్లకు తక్కువగా వస్తున్నాయి. మరోవైపు కార్తిక మాసం వల్ల గతం కంటే వినియోగం పెరిగింది. తుపానుకు ముందున్న ధరలతో పోల్చుకుంటే ప్రస్తుతం అమాంతంగా పెరిగాయి. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలపై ఆర్థిక భారం పడింది. ప్రస్తుత పరిస్థితుల్లో వీటి ధరలు నియంత్రించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెరిగిన వినియోగం: కార్తిక మాసాన్ని పరమ పవిత్రంగా భావిస్తారు. దీనివల్ల మాంసాహారం తినేవారు కూడా ఈ నెల రోజులు శాకాహారాన్ని తీసుకుంటారు. ఈ మాసంలో ఎక్కువ మంది దీక్షలు స్వీకరిస్తారు. భజన కార్యక్రమాలు, స్వాములకు మధ్యాహ్నం సమయంలో భోజనాలు ఏర్పాటు చేస్తారు. ఈ నెలలో ముహూర్తాలు ఉన్నాయి. కార్తిక వనభోజనాలు, వ్రతాలు, వివిధ పూజలు నిర్వహించే సమయంలో అన్నదానాలు జరుగుతున్నాయి. వీటికి తగ్గట్టుగా ఆ స్థాయిలో కూరగాయలు రావడం లేదు. ఇలాంటి తరుణంలో తుపాను రావడం దిగుబడులు తగ్గాయని రైతులు తెలిపారు. ముఖ్యంగా కాకర, దొండ, చిక్కుడు వంటి పందిళ్లు గాలులకు పడిపోవడం, భారీ వర్షాలకు పూత, పిందెలు రాలిపోయాయి. ఫలితంగా పలు కూరగాయల ధరలు పెరిగాయి. టమాటా, పచ్చిమిర్చి ధరలు మాత్రం గతంలో పోల్చుకుంటే కిలోకి రూ.7, రూ.5 వరకు తగ్గాయి.

పెరుగుదల ఇలా..: తుపాను ముందు గత నెల 24వ తేదీన ఉన్న ధరలను గురువారం పటమట రైతు బజారు ధరలతో పోల్చితే పెరుగుదల ప్రస్తుతం కిలోకు వంగ (గులాబీ) రూ.28, బెండ రూ.16, కాకర రూ.8, బీర (నాటు) రూ.14, దొండ రూ.10, నాటు చిక్కుడు రూ.24, గోరుచిక్కుడు రూ.6, కంద రూ.12, బీట్‌రూట్ రూ.6, క్యాబేజీ రూ.4లుగా ఉంది.

పటమట రైతు బజారులో ధరలు (కిలో రూపాయల్లో)

కూరగాయలు	గతనెల 24న	ఈ నెల 6న
వంకాయ (గులాబీ)	28	56
బెండ	28	44
కాకర	32	40
బీర(నాటు)	32	46
క్యాబేజీ	24	28
క్యారెట్	56	80
దొండ	34	44
చిక్కుడు (నాటు)	76	100
కంద	38	50

అన్నక్యాంటీన్లలో సమస్యలపై ఆరా

సిబ్బందికి సూచనలు ఇస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం: ఎక్సెల్‌ప్లాంట్‌లో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఎక్సెల్‌ప్లాంట్, అజిత్‌సింగ్‌నగర్, హనుమాన్‌పేట, గవర్నర్‌పేట, సాంబమూర్తిరోడ్డు, జి.ఎస్. రాజు రహదారి తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. ప్లాంట్‌లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని చెప్పారు. గవర్నర్‌పేట, సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్లను పరిశీలించి సౌకర్యాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సహాయ వైద్య అధికారి బాబు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాల పెంపుపై లోకేశ్ దృష్టి

పటమట, న్యూస్‌టుడే: యువతలో నైపుణ్యాలను పెంచి ప్రాంగణ నియామకాల్లోనే వారు ఉద్యోగాలు సాధించేలా పాఠ్యప్రణాళికలో మార్పులకు మంత్రి లోకేశ్ శ్రీకారం చుట్టారని తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. గురువారం అశోక్‌నగర్‌లోని నియోజకవర్గ తెదేపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు పరిశ్రమలతో అనుసంధానం చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు ఇప్పటికే మంత్రి లోకేశ్ ఉన్నత విద్యాశాఖ అధికారులకు సూచించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ మేళాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఉపాధి పొందారన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతను, మేధస్సుతో మేళవించి ఉన్నాయని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచంట సునీత అన్నారు. హెల్త్ వర్సిటీ సమీపంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో రెండు రోజుల సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ అంశాల్లో దాదాపు 1000 నమూనాలు ప్రదర్శనలో ఉంచారు. సెయింట్ జాన్స్ విద్యా సంస్థల అధినేత సుమన్ త్యాగరాజు, మోనికా, సీఏవో కోడూరు రామభారతి, ప్రిన్సిపల్ తరుణ్, షర్మిలలు పర్యవేక్షించారు.

నమూనాలతో విద్యార్థులు

పాథాలజీకి ఆధునిక వైద్య పరికరాలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలోని పాథాలజీ విభాగానికి రెండు ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని ప్రిన్సిపల్ ఏడుకొండలరావు అన్నారు. గురువారం కళాశాలలో ఆ విభాగానికి వచ్చిన ఇమ్యూనోఫ్లోరెసెన్స్, క్రయోస్టాట్ పరికరాలను ఆయన ప్రారంభించారు. అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ విజయశ్రీ, అధ్యాపకులు రజనీ, అన్నపూర్ణ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, PULIVARTHI NAGAMANIDRA (Old Name) resident of Door No.54-16-10/4, Venkateswara Nagar, 2nd Line, Sai Residency, Loyola College, Vijayawada, NTR District, Andhra Pradesh-520008, India., have changed my name as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO. Hereafter my name is known as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO.

CHANGE OF SURNAME
I SHAIK CHAND SULTANA (with old surname) W/o SYED USMAN AHMED, resident of D.No: 39-2-15/5, Labbipet, Vijayawada, NTR District, have changed my Surname as SYED CHAND SULTANA (with NEW name) W/o SYED USMAN AHMED. Hereafter my name is known as SYED CHAND SULTANA (with NEW name) for all purposes.

వేగనిరోధకాలు ఏర్పాటు చేయరూ.

మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధి, డీవీరావు వీధుల కూడలి ప్రమాదభరితంగా మారింది. ఎన్నాళ్ల నుంచో వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కూడలి వద్ద వాహనాలు రోజూ ఢీకొంటూ గొడవలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో టీ, టిఫిన్ బండ్లు ఉండడంతో వాహనాలు ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. వేగనిరోధకాలు వేస్తే ప్రమాదాలు తగ్గుతాయని, అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

రోడ్ల అనుసంధానంపై నిర్లక్ష్యమేల?

మూడో డివిజన్ శ్రీరామచంద్రనగర్ ఎన్టీఆర్ రోడ్డు నుంచి బాయన బాబూజీ రహదారి కలిసే ప్రాంతాన్ని అనుసంధానం చేయకపోవడంతో వాహనాలు ఎగిరిపడుతున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ రోడ్డును సీసీ రహదారిగా ఏర్పాటు చేశారు. ఈ కాలనీ నుంచి కరెన్సీనగర్ వైపునకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రెండు రోడ్లను అనుసంధానం చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

కళలపై అవగాహన అవసరం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: చిన్నారుల్లో సృజనాత్మకను వెలికితీసి వారికి కళలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్- విజయవాడ, స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, 64 కళలు.కామ్, ఆర్టిజో ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబరు 14న పోటీలు నిర్వహిస్తున్నట్టు స్పా-విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండ తెలిపారు. ఈ మేరకు గురువారం గోడపత్రికను ఆవిష్కరించారు. 3వ తరగతి నుంచి డిగ్రీ వరకు మూడు విభాగాల్లో పోటీలుంటాయని, సబ్ జూనియర్స్ 3, 4, 5, 6 తరగతులకు 'మై డ్రీమ్ వరల్డ్' అంశంలో, జూనియర్స్ 7, 8, 9, 10 తరగతులకు 'వికసిత్ భారత్-2047', సీనియర్స్ ఇంటర్ నుంచి డిగ్రీ వరకు 'భారత సంస్కృతిని, కళా నైపుణ్యాన్ని తెలియబర్చే కట్టడం' అంశాల్లో పోటీలుంటాయన్నారు. పోటీలు స్పా-విజయవాడ కళాశాలలో 14వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రవేశం ఉచితమని, ఆసక్తి ఉన్న చిన్నారులు 12వ తేదీ రాత్రి 8గంటల్లోగా తమ పేర్లను 73321 25135 వాట్సాప్ నంబరులో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్టిజో ఆర్ట్స్ స్టూడియో నిర్వాహకులు పసుమర్తి అమరదీప్తి, కళాసాగర్, స్ఫూర్తి శ్రీనివాస్, పి.సంతోష్ కుమార్, బి.వంశీ కృష్ణలు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న స్పా విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండ తదితరులు

కాలువలు.. మెట్ల నిర్మాణానికి చర్యలు

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్లే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఏడో డివిజన్‌లోని చంద్ర రాజేశ్వరరావు నగర్ కొండ ప్రాంతంలో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. ఆయన మాట్లాడుతూ తుపాను వల్ల దెబ్బతిన్న మెట్లు, డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మాణం చేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పటమట సతీశ్‌చంద్ర, దోమకొండ అశోక్, నాగుమోతు రాజా, కర్రి రాజేశ్ పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థులకు పతకాలు

విజేతలతో ఫాదర్ వరప్రసాద్, సిస్టర్ షైనీ టోమ్స్, కోచ్ అంకమ్మరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుణదలలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో సత్తాచాటి పతకాలు కైవసం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయిని సిస్టర్ షైనీ టోమ్స్ తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో ఆర్.అఖిలేష్ బీలో 38 కేజీల కేటగిరీలో రజతం, బాలికల విభాగంలో ఆర్.అక్షిత 32 కేజీల కేటగిరీలో కాంస్యం, అండర్-17 బాలుర విభాగంలో యు.గణేష్‌కుమార్ 59 కేజీల కేటగిరీలో రజత పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. గురువారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.వరప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఆరోగ్యకర పోటీతత్వం ముఖ్యం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థుల్లో ఆరోగ్యకర పోటీతత్వాన్ని పెంపొందించడమే లక్ష్యమని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ సూరెడ్డి విష్ణు పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా మూడు రోజులు నిర్వహించే అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నీని గురువారం ఆయన ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి పాల్గొన్నారు. గురువారం జరిగిన పోటీల్లో గంగూరులోని నలంద విద్యానికేతన్ జట్టు ఆరు వికెట్ల తేడాతో గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్ జట్టుపై, ఆతిథ్య వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు 27 పరుగుల ఆధిక్యంతో గన్నవరంలోని సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ జట్టుపై, గుంటూరులోని డాక్టర్ కేఎల్ పబ్లిక్ స్కూల్ జట్టు 20 పరుగుల ఆధిక్యంతో నలంద విద్యానికేతన్ (గాయత్రీనగర్) జట్టుపై విజయం సాధించాయి.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పాఠశాల కన్వీనర్ సూరెడ్డివిష్ణు, చిత్రంలో ప్రిన్సిపల్ సీతారామయ్య

మహారాజశ్రీ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్, అవనిగడ్డ వారి కోర్టులో
I.P.NO. 14/2025
Between:
Yarlagadda Venkata Nagamalli Koteswara Rao & 2 Others.
...Petitioners/Creditors
And
Jagarlamudi Chandra Sivansh & 2 others.
....Respondents
Respondents: (1) Jagarlamudi Chandra Sivansh S/o. J. Kalyan Chandra, Hindu, aged about 8 years, Student being Minor, Rep by his mother Yarlagadda Divya / Natural Guardian, Residing at Dasapalle Hills, Plot No. 36, D. No. 11-9-42/1, Maharanipeta, Visakhapatnam, Visakhapatnam District.
2) Yarlagadda Nagaratnamma W/o. (late) Gopala Krishnayya, Hindu, aged 83 years, residing at Yarlgadda, D.No. 1-32, Yarlagadda (PO) Challapalli (Mandal) Krishna District.
3) Yarlagadda Venkata Brahmendra Vara Prasad S/o. (late) Gopala Krishnayya, Hindu, aged 65 years, D. No. 59-8-2/1, Flat No. 201, Trendset Harmony, 3rd Line, Pinnamaneni Poly Clinic Road, Gayathri Nagar, Vijayawada, NTR District.
పై నెంబరు గల Creditor IP ని Yarlagadda Venkata Nagamalli Koteswara Rao, Yarlaadda Nagamani and Yarlagadda Jagadeesh వగైరాలు రెస్పాండెంట్లపై అవనిగడ్డ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్ వారి కోర్టులో దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు IPని రిజిస్టర్ చేస్తూ General Notice నిమిత్తం ది 17/11/2025 వ తేదీన వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజున పై కోర్టు వారి యెదుట ఉదయం గం.10.30లకు హాజరై ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పరోక్షముగా విచారించబడునని, ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
ఇట్లు: వాయిదా తేది: 17–11–2025
YARLAGADDA PURNA MALLIKHARJUNA PRASAD
ADVOCATE, AVANIGADDA-521 121 Cell No. 99853 48385

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

జిల్లా పురుషుల జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 7 నుంచి మూడు రోజులు జరిగే 11వ రాష్ట్ర స్థాయి సీనియర్(స్త్రీ, పురుషుల) బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే జిల్లా జట్ల వివరాలను ఉమ్మడి కృష్ణా జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జీఎస్‌సీ బోస్ తెలిపారు. పురుషుల జట్టులో జె.బన్యన్ సరోజ్, జి.నగేష్‌బాబు, జె.ఆకాష్, ఎండీ అమాన్, డి.ప్రశాంత్(విజయవాడ), వి.రాహుల్, ఎ.తేజ, కె.సతీష్, బి.బాలాజీ, పి.రేవంత్(నూజివీడు), జె.మల్లికార్జునరావు, బి.దేవ(గుడివాడ), మహిళా జట్టులో బి.ప్రభుదీపిక, ఎస్‌కే అస్ర, బి.ప్రణవి, వి.తేజస్విని, వి.స్నేహలత దుర్గ, బి.కుసుమ, ఆర్.వాహిణి, ఎం.కావ్యశ్రీ, టి.నాగసుధ, బి.వర్షిణి, జి.ధరణి (నూజివీడు), బి.మౌనిక(విజయవాడ)లు స్థానం సాధించారు. జట్టు సభ్యులను జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ప్రతినిధులు, పలువురు శిక్షకులు అభినందించారు.

బ్యాడ్మింటన్‌లో జిల్లా షట్లర్ల హవా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 5, 6వ తేదీలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్(అండర్-17) బాలబాలికల ఛాంపియన్‌షిప్‌లో జిల్లా బాలికల జట్టు విజయకేతనం ఎగురవేసింది. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణా జిల్లా.. అనంతపురం జట్టుపై విజయం సాధించగా.. వ్యక్తిగత విభాగంలోనూ జిల్లాకు చెందిన డి.తేజస్విని ప్రథమ, ఐ.తన్వి ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఉమ్మడి కృష్ణా బాలికల జట్టులో తేజస్విని, తన్విలతో పాటు వర్షిత, యశ్వితసాయి, తనూజ ప్రాతినిధ్యం వహించారు. గెలుపొందిన షట్లర్లను, కోచ్ కె.భాస్కర్‌ను రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.భానుమూర్తిరాజు, జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శులు తదితరులు అభినందించారు.

రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ): రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు చేసిన వారికి మానవతా దృక్పథంతో రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ తిపిర్నేని నాగేంద్ర కుమార్ అన్నారు., శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీబాయి పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఎంజీ రోడ్డులోని డాక్టర్ బీఎస్‌రావు భవన్‌లో శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూసిటీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ మాట్లాడుతూ 1273 మంది రక్తదానం చేశారని తెలిపారు.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే మేలు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమి దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని ఆంకాలజిస్ట్ డాక్టర్ చందన వేమూరి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ, ఫిక్కీఫ్లో విజయవాడ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు.. ఇందిరాగాంధీ మైదానంలో గురువారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 35 ఏళ్లు నిండిన మహిళలు, గతంలో కుటుంబంలో ఎవరికైనా ఉన్నవారు కచ్చితంగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఫిక్కీఫ్లో విజయవాడ సీనియర్ వైస్ ఛైర్‌పర్సన్ సుప్రియ మలినేని, సంయుక్త కార్యదర్శి దీప్తి చలసాని, దుర్గ సౌజన్య, డాక్టర్ ప్రవీణ, వేమూరి కల్యాణి, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మోసం చేసిన భార్యపై కేసు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య తనను మోసం చేసిందని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కృష్ణలంకకు చెందిన యువకుడు (33), ఓ యువతి (28)లు 2018, జూన్ 14న ప్రేమ పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అతని భార్య పెళ్లికి ముందే.. సాయి కిరణ్ అనే యువకుడిని ప్రేమించింది. ఇప్పుడు అతడిని రెండో పెళ్లి చేసుకుని తనను మోసం చేసిందని భర్త తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేమని అడిగితే.. దుర్భాషలాడారని, భార్య సోదరుడు తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు యువతిపై కేసు నమోదు చేశారు.

ఈ బాలిక ఎవరు?

పోలీసుల వద్ద ఉన్న చిన్నారి

పటమట, న్యూస్‌టుడే: పదేళ్ల బాలిక తప్పిపోయి విజయవాడ మహానాడు జంక్షన్ వద్ద తిరుగుతుండగా స్థానికులు గమనించి పటమట పోలీసులకు అప్పగించారు. తన పేరు అంజలి అని, కర్నూలులో మూడో తరగతి చదువుతున్నట్లు బాలిక పోలీసులకు తెలిపింది. తండ్రి పేరు మోసాన్, తల్లి పేరు జానకి అని పేర్కొంది. చిరునామా కానీ, ఫోన్ నంబర్ కానీ చెప్పలేకపోతోంది. ఈ మేరకు పటమట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆమె వివరాలు తెలిస్తే 94406 27036, 93471 52223 నంబర్లకు సంప్రదించాలని సీఐ పవన్ కిషోర్ తెలిపారు.

రోలర్ స్కేటింగ్‌లో ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 5 వరకు విశాఖపట్నంలో నిర్వహించిన 37వ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్-2025(ఆన్‌లైన్ హాకీ) పోటీల్లో నలంద విద్యానికేతన్ విద్యార్థులు 22 బంగారు, 18 రజత పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ మాదల పద్మజ తెలిపారు. క్యాడెట్ బాలుర విభాగంలో ఎస్.మోక్షిత్ నిశ్చయ్, అయాన్ హషిద్, బి.ఇషాన్‌రెడ్డి, ఎం.శశాంక్, డి.ఆదిశ్, ఎస్.హృజిత్ రాహుల్ సాయి, జె.అతుల్ కుమార్, ఎ.జాహిత్‌రామ్‌లు స్వర్ణ పతకాలు, బాలికల విభాగంలో ఎ.వాహి ఉపజ్ఞ, ఐ.కాశ్యప్, ఎస్.వెంకటసాయి తన్విక, పి.ఇషిత లక్ష్మీశ్రీనిధి, పి.లాస్య, రిద్ధి మిశ్రా, సాన్వి నందన, పి.అన్విత, ఎం.నందిని రజతం, సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో వీకే కృష్ణ, వి.వివేక్‌వర్మ, యోక్షిత్‌రెడ్డి, ఎస్.వెంకట గిరిధర్, తేజేశ్, హృదయ్ సిద్విక్, పి.మోహన్ శ్రీమాన్ రిషి, ఎస్.యాషన్ శరణ్, శ్రీనాథ్ ఎం.గోపాల్ కౌశిక్, వి.కిరణ్‌కుమార్‌లు బంగారు పతకాలు, జూనియర్ బాలుర విభాగంలో జ్యోతి ప్రకాశ్, ఎ.వెంకట జీతేష్, వై.చరిత్‌శ్రీవెంకట్, ఎం.అరణ్యేశ్, కె.బాంధవ్ వెంకటశివసాయి, చేతన్ సాయిరెడ్డి, కె.డోల కార్తీక్, ఎం.అఖిల్ చౌదరి, కె.శ్రీకార్తిక్, కె.శివశరణ్‌రెడ్డి, కె.శశికర్ రజత పతకాలు సాధించినట్లు వెల్లడించారు. వారిని, వారికి శిక్షణ ఇచ్చిన పి.ఆనంద్‌ను ప్రిన్సిపల్ అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ పద్మజ

స్మృతివనాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

మాట్లాడుతున్న శ్రీనివాసరావు, పక్కన మాల్యాద్రి తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనాన్ని ప్రభుత్వం వ్యాపార కేంద్రంగా కాకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని దళిత, గిరిజన, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దళిత శోషణ్ ముక్తి మంచ్(డీఎస్ఎంఎం) జాతీయ నాయకుడు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్మృతి వనంపై ప్రభుత్వం విధాన పత్రాన్ని విడుదల చేయాలని కోరారు. నిర్మాణ, నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సూచించారు. పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వ అధికారులు, పౌరసంస్థల ప్రతినిధులతో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని చెప్పారు. యువత, పిల్లలను ఆకర్షించేలా అభివృద్ధి పనులు చేయాలని కోరారు. మూడు రకాల ఏజెన్సీల ద్వారా పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, ట్రీ కటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నప్పటికీ.. వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సంఘాల ఆందోళనతో కార్మికులకు 7నెలల పెండింగ్ వేతనాలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలను సాంస్కృతిక శాఖకు అప్పగించినప్పటికీ.. పనులు పెండింగ్ దశలోనే ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సంబంధిత అధికారులు, మంత్రులతో సమీక్షించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నెల 10వ తేదీన అధికారులు, మంత్రులను కలిసి అర్జీలు అందించి, ఉద్యమ కార్యాచరణకు పిలుపునివ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అధ్యక్షతవహించారు. సంఘాల నాయకులు వై.కొండలరావు, జె.నవీన్ ప్రకాష్, ఎ.అశోక్, చింతా వెంకటేశ్వర్లు, యండ్రపాటి అశోక్, ఎంజీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రకటన
నా క్లయింట్స్ అయిన N.T.R. జిల్లా విజయవాడ కాపురస్తులు (1) సయ్యద్ చాన్ బాషా గారి కుమారుడు సయ్యద్ అలీం (2) సయ్యద్ అలీం గారి భార్య తన్వీర్ కౌసర్ (3) MTSCOM Pvt Ltd తరపున మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ గఫూర్ గారి కుమారుడు హబీబుర్ రహ్మాన్ (4) షాహిమ్ సుల్తానా c/o. హబీబుర్ రహ్మాన్ (5) సయ్యద్ వలి బాషా గారి భార్య సయ్యద్ తన్నీసా బేగం గారల సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియచేయునదేమనగా.
తమిళనాడు రాష్ట్రం చెన్నై కాపురస్తులు (1) కొంపెల్ల (లేట్) సుబ్బారావు గారి కుమారుడు వెంకట సత్య కామేశ్వర శాస్త్రి మరియు N.T.R. జిల్లా విజయవాడ కాపురస్తులు (2) కొంపెల్ల (లేట్) సుబ్బారావు గారి కుమారుడు శ్రీ విజయ దుర్గ శ్రీనివాస్ అను వారలనుండి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని క్రయం పొందుటకు గాను విక్రయ ఖరారు పడి కొంత సొమ్మును బయానాగా చెల్లించినారు. ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఒకటవ ఐటమ్ దాఖలా స్థిరాస్తిని కొంపెల్ల అనంతరామయ్య గారి కుమారుడు సుబ్బారావు అనువారు సామినేని వెంకట్రామయ్య గారి కుమారుడు వెంకట విష్ణువర్ధన రావు గారి వద్ద నుండి క్రయ దస్తావేజు నం 624/1974 ద్వారా క్రయం పొందినారు. సదరు కొంపెల్ల సుబ్బారావు గారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా రెండవ ఐటమ్ దాఖలా స్థిరాస్తిని సదరు సామినేని వెంకట విష్ణువర్ధన రావు గారి నుండి తేదీ 21-08-1978 గల స్వాధీన అగ్రిమెంట్ ద్వారా క్రయం పొంది, అనుభవిస్తూ ఎటువంటి క్రయ దస్తావేజును వారి క్రయదారు నుండి రిజిస్టర్ చేయించుకుని యుండలేదు. సదరు విధముగా అనుభవిస్తూ ఉన్న ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని గురించి కొంపెల్ల సుబ్బారావు గారు తేది 03-09-1990 న ఒక అన్ రిజిస్టర్డ్ వీలునామా వ్రాసి వారి భార్య నాగరత్నంకు జీవిత కాలపు అనుభవ హక్కులు, ఆమె తదనంతరం వారి కుమారులు వెంకట సత్య కామేశ్వర శాస్త్రి మరియు శ్రీ విజయ దుర్గ శ్రీనివాస్‌లకు సంపూర్ణ హక్కులతో చెందజేసి, తేది 31-12-2012న మరణించినారు. వారి మరణానంతరం సదరు వీలునామా అంశములు అమలులోకి రాబడి, దరిమిలా కొంపెల్ల నాగరత్నం గారు వారి జీవితకాలపు హక్కులను వారి పైన తెలిపిన కుమారులకు తేదీ 01-08-2024 గల గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో నం 15899/2024గా రిజిస్టర్ కాబడిన హక్కు విడుదల దస్తావేజు ద్వారా చెందజేసినారు. సదరు విధముగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తికి కొంపెల్ల (లేట్) సుబ్బారావు గారి కుమారులు వెంకట సత్య కామేశ్వర శాస్త్రి మరియు శ్రీ విజయ దుర్గ శ్రీనివాస్‌లు హక్కుదారులై సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తున్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికయినా ఎటువంటి క్లెయిములు, అన్యాక్రాంతములు, భాగలబ్ధి తగాయిదాలు, మనోవర్తి హామీలు, కోర్టు హామీలు వగైరాలు వున్నయెడల ఈ తేదీ నుండి వారం రోజుల లోపు లిఖిత పూర్వకంగా రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా తెలియచేయగలరు. లేనియెడల ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికిని ఎటువంటి క్లెయిములు, అన్యాక్రాంతములు వగైరాలు లేని నిర్వివాదమైన ఆస్తిగా భావించి నా క్లయింట్స్ సదరు కొంపెల్ల వెంకట సత్య కామేశ్వర శాస్త్రి మరియు శ్రీ విజయ దుర్గ శ్రీనివాస్ గార్లకు శేషించిన క్రయ ధనమును చెల్లించి వారల నుండి క్రమమైన విక్రయ దస్తావేజును వ్రాయించుకుని రిజిస్టర్ చేయించుకుందురు. తదుపరి వచ్చే ఎటువంటి క్లెయిములు అన్యాక్రాంతములు వగైరాలు నా క్లయింట్స్‌ను ఏవిధముగాను బైండ్ చేయవు.
షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ లబ్బీపేట, వెంకటేశ్వరపురం, పిచ్చయ్య వీధిలో గల ఆస్తికి రెవిన్యూ వార్డు నెం. 10, బ్లాక్ నెం. 21, NTS నెం. 511రు ప్రస్తుత అసెస్‌మెంటు నెం. 1073107625, ప్రస్తుత డోరు నెం. 39-2-19ర్లు దాఖలాలో మాషయితీ తెలగ వచ్చిన విస్తీర్ణం చ.గ. 573.888 స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** Taruni Royala Apartment వారి స్థలము. **దక్షిణము:** రోడ్డు, **పడమర:** Adiraju Anandmohan గారి స్థలము, **ఉత్తరము:** Sheetal Apartment వారి స్థలము. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 573.888 స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.
యం.డి హయాద్, యం.డి. అబ్దుల్ రహీమ్ అడ్వకేట్స్,
యల్.ఆర్.కె టవర్స్, 2వ ఫ్లోర్, నాయుడుపేట,
కృష్ణలంక, విజయవాడ–13. సెల్ నెం.94401 74135

(c) eenadu

నందిగామ

•నందిగామ • జగ్గయ్యపేట

చిత్రాలు గీసి.. బహుమతులు పట్టి..

దీక్ష కళాశాల విద్యార్థినులతో ప్రిన్సిపల్ హనీఫ్, అధ్యాపకుడు రామారావు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ దీక్ష జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులకు 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు టి.పల్లవి(సీనియర్ ఎంపీసీ), ఎస్‌కే షెహనాజ్ (జూనియర్ ఎంపీసీ), జె.జయశ్రీ (జూనియర్ ఎంపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సౌజన్యంతో ప్రశంసాపత్రాలు, బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌కే హనీఫ్, అధ్యాపకుడు రామారావు అందజేశారు. విద్యార్థులను అభినందించారు.

జగ్గయ్యపేట: విజేతలతో నారాయణ పాఠశాల సిబ్బంది

జగ్గయ్యపేట: పట్టణంలోని నారాయణ స్కూల్లో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో విజేతలుగా టి.హాసిని, ఎ.పరిణితి, ఎన్.సన్నిహితలకు ప్రిన్సిపల్ కె.పవన్‌కుమార్, ఉపాధ్యాయుడు వెంకటకృష్ణలు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

★ కంచికచర్ల పెద్ద బజారులో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని స్థానికుడు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుకు ఏఈ దిబ్బయ్య స్పందించారు. సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి దీపాలను మార్పించారు. ★ కంచికచర్ల ప్రణీత కాలనీ వద్ద పైపు లైను పగిలి తాగునీరు వృథాగా పోతోందని కాలనీకి చెందిన కోటయ్య.. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావుకు తెలుపగా ఆయన సిబ్బందిని పంపి పైపులైనుకు మరమ్మతులు చేయించారు.★ చెవిటికల్లు బీసీ కాలనీలో చెత్త పేరుకుందని స్థానికులు చేసిన ఫిర్యాదుకు పంచాయతీ కార్యదర్శి నాని బాబు స్పందించారు. సిబ్బందితో చెత్త తొలగింపజేసి బ్లీచింగ్ చల్లించారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యం ఇస్తోందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. గురువారం మండలంలోని దాములూరులో మందా రామారావు కుమారుడు హరికృష్ణ ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు రూ.100 తెదేపా సభ్యత్వం తీసుకున్నారు. అతని కుటుంబానికి పార్టీ అధిష్ఠానం నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు. హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, చల్లా తులసారావు, జొన్నలగడ్డ వెంకటయ్య, కొంకపాక వెంకటనర్సయ్య, చెరుకూరు సాంబశివరావు, మన్నేపల్లి వినయ్, చింతోటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి: వత్సవాయి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త తన్నీరు వీరయ్య కుమారుడు నాగబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాగబాబు తెదేపా సభ్యత్వం కలిగి ఉన్నాడని స్థానిక నాయకులు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. నాగబాబు సభ్యత్వ వివరాలు తెలుసుకొని పార్టీ అధిష్ఠానానికి తెలియజేయగా కార్యకర్తల సంక్షేమనిధి నుంచి 5 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

వారధి నిర్మించే సారథి ఎవరు?

★ వాగుల్లో కొట్టుకుపోయిన వంతెన హామీలు ★ ప్రజలకు తప్పని పాట్లు

కంచికచర్ల, న్యూస్‌టుడే

నందిగామ నియోజకవర్గంలోని పలు వాగులపై వంతెనల నిర్మాణం ప్రజలకు కలగా మిగిలింది. భారీ వర్షాలకు వరదలు వచ్చిన సమయంలో వంతెన లేకపోవడంతో వాగులు దాటలేక ఆయా ప్రాంతాల రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. వాగులపై వారధులు నిర్మిస్తామంటూ ఎన్నికలకు ముందు నాయకులు ఇచ్చే హామీలు కేవలం మాటలకే పరిమితమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటినప్పటికీ ఈ సమస్యపై దృష్టి సారించలేదని, ఇప్పటికైనా స్పందించి వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

★ కంచికచర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగుకు వరదలు వచ్చిన ప్రతిసారి చెవిటికల్లు గ్రామస్థులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లే. ఆ సమయంలో ఎవరికైనా ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి వెళ్లాలంటే వారు ప్రాణాల మీద ఆశ వదులుకోవాల్సిందే. వాగు వరద కారణంగా గతంలో ఇక్కడ పలువురు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. వరదలు వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధులు వచ్చి హడావుడి చేయడం, అనంతరం హామీ విస్మరించడం సర్వసాధారణంగా మారింది.

గొట్టుముక్కల వద్ద తోళ్లవాగు దాటేందుకు వాహనదారుల అవస్థలు

★ కంచికచర్ల మండలం గొట్టుముక్కల వద్ద ఏనుగు గడ్డ వాగు, తోళ్ల వాగులపై వంతెనలు నిర్మించాలని గ్రామస్థులు గత కొన్ని దశాబ్దాలుగా కోరుతున్నా ఫలితం శూన్యం. గ్రామానికి చెందిన రైతులు సుమారు 2000 ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారు. వారు ఈ వాగు దాటి వెళ్లి వ్యవసాయ పనులు నిర్వహించుకోవాల్సి ఉంది. ఇదే దారిలో అటవీ ప్రాంతంలో ఉన్న మద్దులమ్మ తల్లి ఆలయానికి సైతం ఈ వాగులు దాటి వెళ్లాల్సిందే.

★ వీరులపాడు మండలం చెన్నారావుపాలెం వద్ద ఏనుగు గడ్డ వాగుపై వంతెన నిర్మించాలని ఆ గ్రామస్థులు కొన్నేళ్లుగా అధికారులు, నాయకులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఏనుగు గడ్డ వాగుపై వంతెన నిర్మించడానికి అప్పటి జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు శంకుస్థాపన చేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా దానిని పట్టించుకోలేదు.

వర్షాకాలంలో రైతులు, పశువుల కాపరులు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఈ వాగు దాటి వెళ్లి తమ పనులు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

8న విద్యుత్తు సరఫరా నిలిపివేత

నందిగామ: స్థానిక విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతులు చేసేందుకు ఈనెల 8న విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ సెక్షన్ పరిధిలోని నందిగామ, చందాపురం, ఐతవరం, అంబారుపేట ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

జగ్గయ్యపేట: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గం.లకు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని అర్జీలను, ఫిర్యాదులను స్వీకరిస్తారని మండల తెదేపా అధ్యక్షులు కట్టా నరసింహారావు ఓ ప్రకటనలో తెలిపారు.

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

పెద్దాపురం(వీరులపాడు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం పెద్దాపురం పీఏసీఎస్ అధ్యక్షుడిగా నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్‌లు హాజరయ్యారు. తెదేపా మండలాధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరం సహకార సంఘం అధ్యక్షుడిగా జమ్మలమూడి హనుమంతురావు (విష్ణు) నియమితులయ్యారు. ఆయన గురువారం నందిగామలో ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్ సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణును అభినందించారు. సొసైటీ ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో సేవలందించాలని కోరారు. పార్టీ నాయకులు వీరంకి వీరాస్వామి, చిరుమామిళ్ల సుబ్బారావు, ఇంటూరి సీతయ్య, చిరుమామిళ్ల కృష్ణ, గర్మిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

నగదు అందిస్తున్న త్రివిక్రమ్ కుటుంబసభ్యులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో శ్రీ అయ్యప్పస్వామి, సహదేవతల ఆలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన మాదినేని త్రివిక్రమ్, నాగమణి దంపతులు రూ.5 లక్షల 116 విరాళంగా అందజేశారు. స్థానిక శివాలయంలో గురువారం ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి బెనర్జీకి నగదు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, ప్రధాన అర్చకుడు రేలంకి భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం మంజూరుకు చర్యలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాన్‌తో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం మంజూరుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని సోమవరం గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలకు పత్తి, వరి, మొక్కజొన్న పంటలకు ఏర్పడ్డ నష్టాన్ని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆదుకుంటుందని, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఏటిపట్టు గ్రామాల తెదేపా నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు సాంబశివరావు, జంగాల శ్రీనివాసరావు, బెల్లం కోటేశ్వరరావు, మల్నీడి శ్యామ్‌ప్రసాద్, పల్లెకంటి ప్రభుదాసు, మన్నేపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి తెస్తే మేలు

చందర్లపాడులో పశువైద్యశాల భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో రూర్బన్ నిధులు రూ.30 లక్షలతో ఆవరణలో మరో భవనం నిర్మించాలని నిర్ణయించారు. పాత భవనం వెనుక వైపు నూతన భవన నిర్మాణం చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణం పూర్తయినా నిధులు లేక విద్యుత్తు పనులు చేపట్టలేదు. మిగులు పనులకు స్థానిక పంచాయతీ నుంచి నిధులు అడిగినట్లు ఏఈ రమేష్ తెలిపారు. ఇందుకు వారు సమ్మతి తెలియజేశారని 15 రోజుల్లో పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చందర్లపాడు**

అంధకారంలో జాతీయ రహదారి బైపాస్

పరిటాల నుంచి కంచికచర్ల వరకు ఉన్న జాతీయ రహదారి-65 బైపాస్‌లో అంధకారం నెలకొంది. దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల బైపాస్‌లో చీకటి కారణంగా ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురయ్యాడు. కంచికచర్ల వద్ద సర్వీస్ రహదారి ప్రారంభమైన చోట సమస్య మరింత తీవ్రంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి జాతీయ రహదారిలో దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

అస్తవ్యస్తంగా డ్రైనేజీలు

వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతోంది. దీంతో దోమల బెడద ఎక్కువై స్థానికులు అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో ఉన్న డ్రెయిన్లలో పూడిక తీయడంలేదని బ్లీచింగ్ కూడా చల్లడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విషజ్వరాల బారిన పడాల్సి వస్తోందని భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వత్సవాయి**

నారా భువనేశ్వరికి అవార్డు రావడం గర్వకారణం

నందిగామ గ్రామీణం: సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి లండన్ వేదికగా డిస్టింగ్విష్ ఫెలోషిప్, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్‌లో గోల్డెన్ పీకాక్ అవార్డులను అందుకోవడం గర్వకారణమని విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయ పాలకమండలి సభ్యురాలు మన్నె కళావతి గురువారం హర్షం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థను సమర్థవంతంగా నడిపి ఈ అవార్డు దక్కించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థి ఎంపిక

నందిగామ: ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే మాక్ అసెంబ్లీకి వీరులపాడు మండలం దొడ్డదేవరపాడుకు చెందిన విద్యార్థి స్వర్గం సాయిఉత్తేజ్(8వ తరగతి) ఎంపికయ్యాడు. గురువారం బాలుడిని ఎమ్మెల్యే సౌమ్య తన కార్యాలయంలో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించే మాక్ అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు.

కరాటే ఛాంపియన్లకు అభినందన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మైసూర్‌లో జరిగిన అఖిలభారత కరాటే ఛాంపియన్ పోటీల్లో విజయం సాధించిన పట్టణంలోని వారియర్ మార్షల్‌ఆర్ట్ అకాడమీ విద్యార్థులు ఎం.కార్తికేయ (స్వర్ణం), పి.అభిషిక్త్ (రజిత)లను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య గురువారం తన స్వగృహంలో అభినందించారు. విరికి శిక్షణనిచ్చిన ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ కార్యదర్శి పూజకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, గుంజా ఏడుకొండలు, కారుపాటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై లారీ బోల్తా

తానూరు, న్యూస్‌టుడే : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని భైంసా- నాందేడ్ జాతీయ రహదారిపై బోంద్రట్ ఎక్స్ రోడ్డు వద్ద గురువారం లారీ బోల్తా పడింది. స్థానికులు, డ్రైవర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన డ్రైవర్ భాస్కర్, క్లీనర్ అలీ లారీలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి విజయవాడకు సరకు రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో వాహనం అదుపు తప్పగా డ్రైవర్ నియంత్రణలో తీసుకొచ్చే యత్నంలో లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. క్లీనర్ అలీకి స్వల్ప గాయాలు కాగా భైంసాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సాయంత్రం ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

నకిలీ బీడీల విక్రయదారుపై కేసు

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఎస్.మార్కు కంపెనీకి చెందిన బీడీల పేరుతో నకిలీ బీడీలు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపారు. కంచికచర్ల విజయరాణి పాఠశాల ప్రాంతానికి చెందిన నవీన్ అనే వ్యాపారి తమ కంపెనీ పేరుతో నకిలీ బీడీలు విక్రయిస్తున్నట్లు ఎస్.మార్కు బీడీ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం నేడు

కంచికచర్ల, న్యూస్‌టుడే: రైతులు పడించిన పత్తిని విక్రయించుకునేందుకు వీలుగా కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ యార్డు సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సౌమ్య ప్రారంభించనున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


చెర్వుకొమ్ముపాలెం: అలంకరణలో వేంకటేశ్వరస్వామి

గోళ్లమూడిలో శంభులింగేశ్వరస్వామి

జగ్గయ్యపేట: పెండ్లి కుమారుడిగా చంద్రమౌళీశ్వరుడు

ధర్మవరప్పాడు సీతారామాలయం వద్ద దీపోత్సవం

చూసిన కనులదే భాగ్యం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చెర్వుకొమ్ముపాలెం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రారంభించిన ఏకాహం గురువారం ఉదయం ముగిసింది. ఇందులో భాగంగా భక్తులు 24 గంటల పాటు సంకీర్తనలు ఆలపించారు. ఇక్కడే కొలువైన నాగేంద్రస్వామికి పూజలు చేశారు. దేవాలయంలో వేంకటేశ్వరస్వామి మూలమూర్తిని పుష్పాలతో అలంకరణ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. నందిగామ నెహ్రూనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జ్వాలాతోరణం నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులకు భక్తులు పల్లకీసేవ నిర్వహించారు. గోళ్లమూడి శివాలయంలో శంభులింగేశ్వరస్వామికి అభిషేకాలు చేశారు.

దీపాన్ని చూపుతున్న అర్చకుడు ప్రసాద్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివాలయంలో గురువారం రాత్రి కృత్తికా దీపోత్సవం కనులపండువగా నిర్వహించారు. అర్చకులు దండిభొట్ల బాలకృష్ణశాస్త్రి, వైఎస్ఆర్‌కే ప్రసాద్‌లు.. దీపాన్ని శివాలయం పైభాగంలో ఉంచగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దర్శించుకున్నారు.

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చంద్రమౌళీశ్వరాలయంలో నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామివారిని పెండ్లి కుమారుడిని చేసే క్రతువును అర్చకులు పల్లికూన కేశవప్రసాద్, స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నూతన ట్రస్టీగా నియమితులైన మహంకాళి జయప్రకాష్ బృందం పాల్గొంది. ధర్మవరప్పాడులోని సీతాసమేత రామచంద్రమూర్తి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు సహస్ర దీపోత్సవం నిర్వహించారు. పట్టణంలోని శాంతినగర్‌లో చింతామణి ఆంజనేయస్వామి ఆలయం వద్ద కోటి దీపోత్సవం జరిగింది.

వనసమారాధనలు ఐక్యతకు దోహదం

నందిగామ గ్రామీణం: సమాజంలో ఐక్యత, సంప్రదాయాలను కాపాడుకోడానికి కార్తిక వనసమారాధనలు దోహదపడతాయని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని పల్లగిరి మునేటి తీరాన మామిడితోటల్లో చందర్లపాడు మండల డ్వాక్రా వీవోఏల సభ్యులు కార్తిక వనసమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. మహిళలు సౌమ్యను సత్కరించారు. మండల పరిషత్తు అధికారులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: మండలంలోని మునేటి తీరాన పాతకంచల మామిడితోటల్లో గురువారం జనసేన పార్టీ వీరమహిళలు కార్తిక వన సమారాధన నిర్వహించారు. వీరమహిళా విభాగం మండల ఉపాధ్యక్షురాలు చలమల సౌందర్య ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు.

జగ్గయ్యపేటలో ఆత్మీయ సన్మానం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణం సాయినగర్ వెంచర్‌లో రియల్ఎస్టేట్ ఏజెంట్ల వెల్ఫేర్ సంఘం నిర్వహించిన వనసమారాధనలో పాల్గొన్న కేడీసీసీబీ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు సహ పలువురు ప్రముఖులకు నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపైనా, వ్యాపార విస్తరణ, నైపుణ్యాలపై పలువురు ప్రసంగించారు.

340 మందికి వైద్యసేవలు


మందులు పంపిణీ చేస్తున్న కో-ఆర్డినేటర్ వెంకట నరసింహారావు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాపురంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండెపు దశరథజనార్దన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 340 మందికి వైద్యసేవలందించారు. వీరిలో 187 మందికి కంటి వైద్యపరీక్షలు చేయగా వారిలో 126 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. త్వరలో ఫౌండేషన్ నుంచి ఉచితంగా కళ్లజోళ్లు ఇస్తామని కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలిపారు. మరో 30 మందికి కంటి శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించారు. వీరికి శంకర్ నేత్ర చికిత్సాలయంలో ఉచితంగా చేస్తామన్నారు. మరో 153 మందికి సాధారణ వైద్య సేవలందించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు, తెదేపా నాయకులు బ్రహ్మానందరావు, ఏసుపాదం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరం ఎస్సీకాలనీలో సామాజిక భవనం నిర్మించడానికి ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య రూ.50 లక్షలు మంజూరు చేయించారని తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి గురువారం తెలిపారు. గతంలో మండలానికి సిమెంటు రహదారులకు ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.3 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. ఐతవరానికి మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కృషితో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రూ.44 లక్షలు మంజూరు చేశారని అన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎంపీ శివనాథ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

తెదేపా నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

నందిగామ: రోడ్డు ప్రమాదంలో గాయాలైన స్థానిక కేఎంఆర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న తెదేపా నాయకుడు చుండు వాసును ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య గురువారం పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

కొండచిలువ కలకలం

జగ్గయ్యపేట గ్రామీణరే: మండలంలోని బలుసుపాడు గ్రామంలో కొండ చిలువ కలకలం రేపింది. గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో ఓ ఇంటి వద్ద గురువారం 10 అడుగుల భారీ కొండ చిలువ కోడిని తినేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో పక్కన ఉన్న కోళ్లు అరవడంతో స్థానికులు గమనించి కొండ చిలువను కర్రలతో కొట్టి చంపేశారు. ఒక్కసారిగా నివాస ప్రాంతంలోకి కొండ చిలువ రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

సీఎం సహాయనిధితో పేదలకు భరోసా

మంజూరు పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో 59 మందికి సీఎం సహాయ నిధిలో 31,83,832 మంజూరు కాగా పత్రాలను ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.. గురువారం కాకానినగర్ కార్యాలయంలో వారికి అందజేశారు. ఆమె మాట్లాడుతూ లేఖలు పంపిన వెంటనే సీఎం చంద్రబాబు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదలకు ఈ నిధి భరోసాగా ఉంటుందన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాదు, పార్టీ అధ్యక్షులు యేచూరి రామకృష్ణ, వీరంకి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో లబ్ధిదారులకు మంజూరైన రూ.14.67లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం తన నివాసంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అందించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణప్రసాద్, నరసింహారావు, వెంకట్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కంచల మేజర్ కాలువ ఆక్రమణలపై ఆరా

పరిశీలిస్తున్న ఛైర్మన్ వీరబాబు, ఎస్ఈ మొహిద్దీన్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో కంచల మేజర్ కాలువపై ఆక్రమణలను ఎన్ఎస్పీ ప్రాజెక్టు ఛైర్మన్ కోట వీరబాబు, ఎస్ఈ మొహిద్దీన్‌లు గురువారం పరిశీలించారు. స్థానిక కేవీఆర్ కళాశాల వద్ద చందర్లపాడు రోడ్డుకు ఇరువైపులా కాలువను ఆక్రమించి పెట్టిన బడ్డీకొట్లను చేశారు. రోడ్డు కింద ఎన్ఎస్పీ నీరు వెళ్లేందుకు వీలుగా వేసిన తూములు పూర్తిగా ఊడిపోవడంతో దిగువకు వెళ్లట్లేదు. దీనివల్ల కాలువ ఎగువన గండ్లు పడుతున్నాయి. స్థానిక సబ్‌స్టేషన్‌లోకి నీరు వెళుతుండడంతో ఇబ్బంది పడుతున్నారని ఎన్ఎస్పీ డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ తెలిపారు. తూములు తొలగించి కల్వర్టు నిర్మించాలని కోరారు. ఎస్ఈ మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఈఈ కిషోర్‌ను ఆదేశించారు. చందర్లపాడు మండల తెదేపా అధ్యక్షుడు మేకల సుధాకర్, ఎన్ఎస్పీ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి


సభ్యత్వ రసీదు అందిస్తున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఎన్జీవో అసోసియేషన్‌లో సభ్యత్వాలు నమోదు చేశారు. కార్యాలయంలో పలువురు ఉద్యోగులు సభ్యత్వం తీసుకోగా. . మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి వారికి పత్రాలు అందజేశారు. స్థానిక సంఘ అధ్యక్షుడు షేక్ బాషా మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీవో సంఘం కృషి చేస్తుందని చెప్పారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడతామని తెలిపారు. సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వచ్చిందన్నారు. సంఘ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ఉద్యోగ మేళా నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 42 కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ బ్రహ్మంగారి మఠం ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు.

★ కలారా ఆసుపత్రి ఎదురు అమ్మవారి ఆలయం వీధిలో రంగు మారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో కాలువల పక్కన లీకవుతున్న పైపులైన్లను మార్చారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? చిట్టినగర్ శ్రీగౌతమ్ స్కూల్ వద్ద కాలువలో పూడిక పేరుకుంది. - **చంద్రమౌళి, స్థానికుడు.** ✔ పూడిక తీయిస్తాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి** ? విద్యాధరపురం చెరువు సెంటర్ జమ్మిచెట్టు వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుంది. - **ఫణీంద్ర, స్థానికుడు.** ✔ పరిశీలిస్తాం. - **డి.రాజు, స్థానిక శానిటరీ అధికారి** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

తైక్వాండోలో విద్యార్థులకు పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుణదలలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో సత్తాచాటి పతకాలు కైవసం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయిని సిస్టర్ షైనీ టోమ్స్ తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో ఆర్.అఖిలేష్ బీలో 38 కేజీల కేటగిరీలో రజతం, బాలికల విభాగంలో ఆర్.అక్షిత 32 కేజీల కేటగిరీలో కాంస్యం, అండర్-17 బాలుర విభాగంలో యు.గణేష్‌కుమార్ 59 కేజీల కేటగిరీలో రజత పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. గురువారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.వరప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఖాళీ స్థలాల్లో.. కష్టాల తిష్ఠ..

భవానీపురం, న్యూస్‌టుడే

ఏళ్లుగా వేధిస్తున్న సమస్య

హెచ్‌బీకాలనీలో ఇలా..

భవానీపురం, హెచ్‌బీకాలనీల్లో నివాసముండే ప్రజలు అసౌకర్యాల మధ్యనే జీవనం సాగిస్తున్నారు. నివాసాల మధ్యలోనే ఖాళీ స్థలాల కారణంగా వారంతా పడరాని పాట్లు పడుతున్నారు. ముఖ్యంగా పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా మారాయి. మురుగునీటి తటాకాలను తలపిస్తున్నాయి. సామాజిక స్థలాలు అభివృద్ధి చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

★ ఏపీ గృహ నిర్మాణ సంస్థ హెచ్‌బీకాలనీ పేరుతో దశాబ్దాల కిందట భవానీపురంలోని పలు ప్రాంతాల్లో గృహాల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు కేటాయించారు. వందలాది గృహాలను నిర్మించి కొన్ని చోట్ల సామాజిక స్థలాలుగా దాదాపుగా పది ఎకరాల వరకు వదిలిపెట్టారు. వాటిని కాలనీ వాసుల సౌకర్యార్థం నగరపాలక సంస్థకు అప్పగించారు. కాని అధికారులు వాటిల్లో కొన్నింటిని ఉద్యానాలుగా, ఇతర అవసరాలకు వినియోగిస్తామని ప్రకటించి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ పాతహెచ్‌బీకాలనీ ప్రాంతంలో చిన్నారులు ఆడుకునేందుకు, పచ్చదనం పెంపొందించేలా ఉద్యానవనాలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అమలుకు నోచుకోని పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం చిన్నపాటి వర్షం వచ్చినా నీరు నిలిచిపోతుందని చెబుతున్నారు. ఏడాది పొడవునా మురుగునీరు నిలిచి ఉండడంతో దోమల ఉద్ధృతి ఉంటుందని వాపోతున్నారు.

డివిజన్:	42
జనాభా:	30,000
ఇబ్బందులు పడే వారు:	5-7 వేలు
కాలనీలు:	7
ఓటర్లు:	20,000
ఖాళీ స్థలాలు:	20

ఆడుకునేందుకు వీలు లేదు..

కాలనీలోని నివాసాల మధ్య ఖాళీ స్థలం ఉన్నప్పటికీ ఆడుకునేందుకు వీలు లేని పరిస్థితి. యువకులు, చిన్నారులు ఈ ప్రాంతాల్లో ఉంటున్నారు. పిచ్చి మొక్కలు మొలిచి ఉండడంతో కాలు బయట పెట్టలేకపోతున్నాం. షటిల్ కోర్టులు, వాకింగ్ ట్రాక్, కూర్చునేందుకు వీలుగా బల్లలు వంటివి ఏర్పాటు చేస్తే ఎంతో సౌకర్యంగా ఉంటుంది. పందులు, ఆవులు, గేదెలకు ఆవాసంగా మారుతోంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- రమణ, హెచ్‌బీకాలనీ

విజయవాడ క్రీడలు: మహిళల వరల్డ్ కప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర ఉనికిని చాటిన ఏసీఏ క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం శాప్, ఏసీఏ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరగనుంది. ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న శ్రీచరణికి క్రీడా శాఖ మంత్రితో పాటు పలువురు మహిళా మంత్రులు, శాప్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, పలువురు క్రీడాకారులు ఘన స్వాగతం పలకనున్నట్లు శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు.

క్రీడాకారిణి శ్రీచరణికి ఘన స్వాగతం నేడు

8 నుంచి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమటలోని కేబీసీ జడ్పీహెచ్ స్కూల్‌లో ఈ నెల 8 నుంచి మూడు రోజులు 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల హ్యాండ్‌బాల్, అండర్-17 బాలబాలికల నెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీఎన్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీల నుంచి ప్రతిభగల క్రీడాకారులను కమిటీ సభ్యులు రాష్ట్ర జట్లకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. డీఈవో యూవీ సుబ్బారావు పర్యవేక్షణలో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, పాఠశాల అభివృద్ధి కమిటీ, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తమవంతు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు.

విద్యారంగంలో కేబీఎన్ సేవలు స్ఫూర్తిదాయకం

పుస్తకం ఆవిష్కరిస్తున్న కృష్ణా వర్సిటీ ఉపకులపతి రాంజీ, శ్రీనివాస్, కృష్ణవేణి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులకు శ్రీకారం చుడుతూ విద్యా రంగంలో కేబీఎన్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రాంజీ తెలిపారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా బోధనకు పరిమితం కాకుండా విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి వారిలో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. సుమారు 3 లక్షల మందికి పైగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారని అన్నారు. కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంకిత భావంతో పని చేస్తూ ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. త్వరలో బీఫార్మసీ కళాశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాలలో ప్రచురించిన కేబీఎన్ జర్నల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్లు ఉపకులపతి రాంజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు, హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షుడు టి.శేషయ్య, కోశాధికారి బాబా విజయ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ కె.రామకృష్ణ, ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జానకిరామయ్య మృతి తీరని లోటు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయ డెయిరీ మాజీ ఛైర్మన్ మండవ జానకిరామయ్య మృతి తీరని లోటని కృష్ణా మిల్క్ యూనియన్ విశ్రాంత ఉద్యోగి, టీఎన్‌టీయూసీ మాజీ అధ్యక్షుడు కనపర్తి జీవరత్నం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. సంస్థ కష్టకాలంలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి విజయపథంలోకి నడిపించారని కొనియాడారు. విజయ డెయిరీ వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కార్మికులు, ఉద్యోగులు నివాళులర్పించారు.

వంద శాతం ఫలితాలే లక్ష్యం

పుస్తకం పరిశీలిస్తున్న డీఈవో సుబ్బారావు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యాబోధన విషయంలో ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని డీఈవో సుబ్బారావు అన్నారు. పాతబస్తీలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, పాదర్తి సుందరమ్మ బాలికల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యతలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధనను ఎంత వరకు విద్యార్థులు అవగాహన చేసుకుంటున్నారో తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలి

విజేతలతో పాఠశాల డైరెక్టర్ సూర్యారావు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని శ్రీగౌతమ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రతిభ చాటి బహుమతులు సొంతం చేసుకున్నట్లు ఆ పాఠశాల డైరెక్టర్ ఎన్.సూర్యారావు తెలిపారు. విజేతలకు పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసి ఉన్నతంగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరాటే, చదరంగం వంటి క్రీడాంశాలతో పాటు భగవద్గీత, నృత్యం తదితర అంశాల్లో ప్రావీణ్యం సాధించి భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారని అన్నారు. తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తులసి, చదరంగం శిక్షకులు రామకృష్ణ, కరాటే శిక్షకులు దాస్, ఆరిఫ్, సతీష్, భగవద్గీత బోధకులు లావణ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌లో శుభ్రత పాటించండి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం, న్యూస్‌టుడే: ఎక్సెల్ ప్లాంట్‌లో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని ఎక్సెల్ ప్లాంట్, అట్టరత్తయ్య వీధి, హనుమాన్‌పేట, గవర్నర్‌పేట, సాంబమూర్తి రోడ్డు, జి.ఎస్. రాజు రహదారి, అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్లాంట్‌లోని వ్యర్థాలు ఎప్పటికప్పుడు తరలించాలని చెప్పారు. గవర్నర్‌పేటలో పాడైన మరుగుదొడ్లను తొలగించాలని ఆదేశించారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సౌకర్యాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిరంతరం పర్యటించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సహాయ వైద్య అధికారి బాబు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

అవగాహన కల్పిస్తున్న ఆయుర్వేద వైద్యుడు సత్యప్రశాంత్

భవానీపురం, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఆయుర్వేద వైద్యుడు సత్యప్రశాంత్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు భవానీపురంలోని కల్యాణ మండపంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గైనకాలజిస్ట్ మౌనిక మాట్లాడుతూ.. వయస్సు పెరుగుతున్న కొద్దీ కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ముందస్తుగా గుర్తించడంతో వాటిని నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

కల్వర్టులు.. ప్రజలకు పాట్లు

కల్వర్టులపై సిమెంటు దిమ్మెలు దెబ్బతిని ఇనుప చువ్వలు బయట పడడంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మరుపిళ్ల చిట్టి పార్కు ఎదురుగా అరుణా పాఠశాల వీధిలోని విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. పార్కు పక్క వీధిలో, లంబాడీపేట గురుస్వామి వీధిలో ర్యాంపు ఎక్కే ప్రాంతం, నాగమ్మ సత్రం ఎదురు వీధి తదితర ప్రాంతాల్లో కల్వర్టులకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

స్వాతంత్ర్యోద్యమంలో వందేమాతరం కీలకం

జాతీయ పతకాలతో సంఘీభావం తెలుపుతున్న విద్యార్థులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యోద్యమ కాలంలో యువతలో స్ఫూర్తిని నింపేందుకు వందేమాతరం గీతం దోహదపడిందని జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ పేర్కొన్నారు. వందేమాతర గీతానికి నేటితో 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా లేబరుకాలనీలోని జీఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థులు జాతీయ పతకాలతో గురువారం ప్రదర్శన నిర్వహించారు. గీత రచయిత బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వందేమాతరం, జనగణమణ, మా తెలుగు తల్లికి మల్లెపూల దండ వంటి గీతాలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, లక్ష్మి, మనోజ్ పాల్గొన్నారు.

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

✧ **ఉదయం:** 5 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు వివిధ రకాల హోమాలు నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

✧ **నివేదన:** అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచ భోగ నివేదన చేస్తారు. అన్ని దర్శనం క్యూలైన్లు నిలిపివేస్తారు. వీఐపీ, ప్రొటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు.

✧ **మధ్యాహ్నం:** మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

✧ **సాయంత్రం:** 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. అన్ని దర్శనాలు ఈ సమయంలో నిలిపి వేస్తారు. రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

✧ ప్రతి రోజు రాహుకాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్టు రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https://www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా, వాట్సప్ నంబరు 95523 00009 ద్వారా ఇతర సమాచారం తెలుసుకోవచ్చు.

✧ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహామండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

✧ కార్తిక మాసం సందర్భంగా మల్లేశ్వరాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రలింగార్చన, సహస్రదీపాలంకృత స్టాండ్ వద్ద దీపార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మమ్దానీ విజయం ట్రంప్‌నకు చెంపపెట్టు

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు

చిట్టినగర్, న్యూస్‌టుడే: న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో అమెరికన్ ప్రజలు ట్రంప్‌నకు తగిన బుద్ధి చెప్పారని సీపీఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బి.సత్యబాబు తెలిపారు. న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ, వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాద్‌కు చెందిన గజాలా హష్మీ, సిన్సినాటి మేయర్‌గా ఆఫ్తాబ్ పురేవాల్ విజయం సాధించి చరిత్ర సృష్టించిన నేపథ్యంలో 50వ డివిజన్, ఖాదర్ సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో న్యూయార్క్ ప్రజలకు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు టి.పైడయ్య, దుర్గారావు, అప్పారావు, సీపీఎం మాజీ కార్పొరేటర్ ఆదిలక్ష్మి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

◆ **ది గర్ల్ ఫ్రెండ్, జటాధర, డ్యూడ్:** జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణా కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **జటాధర:** అలంకార్. ◆ **ది గర్ల్ ఫ్రెండ్, జటాధర:** మిరాజ్. ◆ **ఆర్యన్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **ప్రేమిస్తున్నా:** జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). ◆ **కె-ర్యాంప్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). ◆ **మాస్ జాతర:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), రాజకుమారి, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

హజ్‌హౌస్ నిర్మాణం.. శంకుస్థాపనకే పరిమితం

విద్యాధరపురం, న్యూస్‌టుడే

పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నారు. ముస్లింలు ఒక్క సారైనా హజ్ యాత్ర చేయాలని భావిస్తారు. రాష్ట్ర విభజనకు ముందు మైనార్టీల కోసం ప్రత్యేకంగా షాదీఖానా 2004లో తెదేపా ప్రభుత్వం నిర్మించింది. అనంతరం గత తెదేపా ప్రభుత్వం 2019లో రూ.80 కోట్లతో హజ్‌హౌస్‌తో పాటు మసీదు, షాదీఖానను గుప్తా సెంటరు సమీపంలోని స్థలంలో నిర్మాణం చేసేందుకు ప్రతిపాదించింది. పనులు ప్రారంభించేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కాని అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంలో పట్టించుకోలేదు.

చిగురించిన ఆశలు

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మైనార్టీలో ఆశలు చిగురించాయి. ఏపీ నుంచి హజ్‌కు వెళ్లే వారు హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడంతో ఈ భవనం నిర్మాణం చేపట్టాలని వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యులు నగరంలోని స్థలాలను పరిశీలించారు. స్థలం ఎంపిక పూర్తికాకపోవడంతో ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. ఎమ్మెల్యే సుజనాచౌదరి దృష్టికి కొందరు ముస్లింలు నిర్మాణం గురించి తీసుకొచ్చారు. గుప్తాసెంటరు సమీపంలోని స్థలంలో హజ్‌హౌస్ నిర్మాణంతోపాటు నియోజకవర్గంలో ముస్లింలకు అందుబాటులో ఉండే ప్రస్తుత షాదీఖానాను కూడా అభివృద్ధి చేయాలని వారు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పోటీతత్వం అవసరం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థుల్లో ఆరోగ్యకర పోటీతత్వాన్ని పెంపొందించడమే లక్ష్యమని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ సూరెడ్డి విష్ణు పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా మూడు రోజులు నిర్వహించే అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నీని గురువారం ఆయన ప్రారంభించారు. గురువారం జరిగిన పోటీల్లో గంగూరులోని నలంద విద్యానికేతన్ జట్టు ఆరు వికెట్ల తేడాతో గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్ జట్టుపై, ఆతిథ్య వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జట్టు 27 పరుగుల ఆధిక్యంతో గన్నవరంలోని సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ జట్టుపై, గుంటూరులోని డాక్టర్ కేవీఎల్ పబ్లిక్ స్కూల్ జట్టు 20 పరుగుల ఆధిక్యంతో నలంద విద్యానికేతన్ (గాయత్రీనగర్) జట్టుపై విజయం సాధించాయి.

కొండ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించండి

స్థానిక మహిళతో మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి కోటేశ్వరరావు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రమాదభరితంగా ఉన్న చెట్లు తొలగించి కొండ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. 50వ డివిజన్‌లోని కొండ ప్రాంతంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సీపీఐ బృంద సభ్యులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుపానులు సంభవించినప్పుడు చెట్ల కొమ్మలు విరిగి ఇళ్లపై పడుతున్నాయని తెలిపారు. రక్షణ గోడలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడి పైడయ్య, ఎం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కళాశాల అధ్యాపకులపై దాడి

భవానీపురం, న్యూస్‌టుడే: కళాశాల అధ్యాపకులను విద్యార్థి బంధువులు కొట్టిన సంఘటన గొల్లపూడిలో చోటుచేసుకుంది. కనపర్తి ప్రవీణ్ గుంటుపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను గొల్లపూడిలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. మూలపాడుకు చెందిన శాంతాల భాను శేఖర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొన్ని రోజులుగా అతడు కళాశాలకు సరిగా రావడం లేదు. దీంతో కళాశాలకు ఎందుకు రావడం లేదని, కింద కూర్చోవాలంటూ ఈనెల 2న కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. ఆ విషయాన్ని విద్యార్థి ఇంట్లో చెప్పడంతో ఈనెల 3న ఉదయం విద్యార్థి తల్లి లక్ష్మి, బంధువులు అనిల్, సుదర్శన్, రామారావు తదితరులు కళాశాలకు వచ్చి గొడవ పడి.. కళాశాల ఇద్దరు అధ్యాపకులపై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రవీణ్‌కు తలకు బలమైన గాయమైంది. ఈ మేరకు ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం కేసు నమోదు చేశారు.

భర్త కుటుంబ సభ్యులపై భార్య బంధువులు...

చిట్టినగర్, న్యూస్‌టుడే: భర్త కుటుంబ సభ్యులపై భార్య బంధువులు దాడి చేసిన ఘటనపై కొత్తపేట పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది. పాతరాజరాజేశ్వరీపేటలో వాషింగ్ మెషీన్ మెకానిక్ సయ్యద్ ఆసిఫ్, షర్మిళ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం. భార్య 4 ఏళ్ల కిందట వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని వెళ్లిపోయింది. దీంతో ఆసిఫ్ రెండు నెలల కిందట ఆర్ఫ అనే మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మొదటి భార్య, ఆమె కుటుంబ సభ్యులు ఈనెల 5న వచ్చి ఆసిఫ్, అతని తల్లి ఖయర్, భార్య ఆర్ఫలపై దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మద్యం విక్రేతల అరెస్టు

చిట్టినగర్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని కొత్తపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. విజయవాడ శివారు ప్రాంతం కొత్తూరు తాడేపల్లి చర్చి సెంటర్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్‌కు సమాచారం అందింది. సిబ్బందితో ఆ ప్రాంతంలో తనిఖీ చేయగా కంపా లక్ష్మయ్య (70), గొడవర్తి స్వామి(50) వద్ద 180 క్వాటర్ సీసాలు 114, బీరు సీసాలు 11 పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చౌక బియ్యం తరలిస్తున్న వాహనం స్వాధీనం

చిట్టినగర్: చౌకబియ్యం తరలిస్తున్న వాహనాన్ని కొత్తపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిట్టినగర్ సెంటర్‌లో ఈనెల 5వ తేదీ రాత్రి ఎస్సై హరిప్రసాద్ వాహనాలు తనిఖీ చేస్తుండగా.. బియ్యం లోడుతో ఉన్న వాహనాన్ని పరిశీలించారు. దానిలో 50 కేజీల బియ్యం బస్తాలు 12 ఉన్నాయి. వాహనాన్ని సీజ్ చేసి దేవినగర్‌కు చెందిన డ్రైవర్ బసవ రవికుమార్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాదంలో డ్రైవర్ దుర్మరణం

ధ్వంసమైన టిప్పర్ క్యాబిన్

చిట్టినగర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన లింగం రాఘవరావు(52) టిప్పర్ డ్రైవర్. అతనికి ఇద్దరు సంతానం. ఈనెల 4న అర్ధరాత్రి దాటి ఒంటి గంట సమయంలో ఇబ్రహీంపట్నం నుంచి పశ్చిమ బైపాస్ రోడ్డు మీదుగా గన్నవరం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి పైపుల లోడుతో ఉన్న లారీ వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. సడన్ బ్రేక్ వేయడంతో టిప్పర్ అడ్డం తిరిగి క్యాబిన్ ధ్వంసమైంది. టిప్పర్ డ్రైవర్ రాఘవరావు క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. అదే రోడ్డులో వస్తున్న మరో లారీ డ్రైవర్ నవీన్ గమనించి.. క్యాబిన్ నుంచి ఆయన్ను బయటకు తీసి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. రాఘవరావు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపేట పోలీసులు తెలిపారు.

ఎల్ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని భవానీపురంలోని కార్యాలయంలో గురువారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాతరాజరాజేశ్వరిపేటకు చెందిన ఎ.బ్రహ్మాంకు రూ.11.22 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందించారు. ఎమ్మెల్యేకు లబ్ధిదారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

CHANGE OF NAME
I, PULIVARTHI NAGAMANIDRA (Old Name) resident of Door No.54-16-10/4, Venkateswara Nagar, 2nd Line, Sai Residency, Loyola College, Vijayawada, NTR District, Andhra Pradesh-520008, India., have changed my name as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO. Hereafter my name is known as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

పాయకాపురం, న్యూస్‌టుడే: ఉడాకాలనీ నుంచి కరకట్టకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై గురువారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్కిల్-2 ఇంజినీరింగ్ అధికారులు.. గుంతలను పూడ్చడానికి ప్యాచ్‌ర్ పనులు చేపట్టారు. ★ వాంబేకాలనీ 61వ డివిజన్ వార్డు సచివాలయం ప్రాంతంలో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను సేకరించారు.

? కొత్త రాజరాజేశ్వరీపేటకు వెళ్లే రోడ్డులో బుడమేరు వంతెన వద్ద గుంతలు ఉన్నాయి. వీటివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. - మూర్తి, స్థానికుడు
✔ పరిశీలించి ప్యాచ్‌ర్ పనులు చేపడతాం. - మాధవ, ఏఈ, సర్కిల్-2

? కొత్త రాజరాజేశ్వరీపేట ప్రభుత్వ గృహాల్లో పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరించడం లేదు. - రాజారత్నం, స్థానికుడు
✔ పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపిస్తాం. - బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్, సర్కిల్-2

- న్యూస్‌టుడే, పాయకాపురం

ధర వరలు

వంకాయలు-40/52/56, టమాటా-28, బెండ-44, పచ్చిమిర్చి-25, కాకర-40, బీర-46/50, క్యాలీ ఫ్లవర్-20/25, క్యాబేజీ-28, క్యారెట్-52/80, దొండ-44, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-22/24, గోరుచిక్కుడు-50, దోస-24, సొర-25/30, పొట్ల-28/25, అరటికాయ-5/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకుకూరలు (కట్ట)-4/10, కంద-50, బీట్ రూట్-50, కీరదోస-40, బీన్స్-80/70, క్యాప్సికమ్-70, చింతకాయలు-70, నిమ్మ (డజను)-24/30, కొత్తిమీర-14/28, పుదీనా-5/20, ముల్లంగి-10, పచ్చిమామిడి-20/15 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయని - ఎస్టేట్ కలెక్టరేట్, విజయవాడ

విజయవాడ మధ్య

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

సీతారాంపురం, న్యూస్‌టుడే: చుట్టుగుంట ఉపకేంద్రం, 11కేవీ విశాలాంధ్ర ఫీడర్ పరిధిలోని మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 7వ తేదీ శుక్రవారం ఉదయం 8.15 నుంచి 10.15 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. చుట్టుగుంట సబ్ స్టేషన్ ప్రాంతం, విశాలాంధ్ర ప్రెస్, బ్రహ్మానందరెడ్డినగర్, దొరసాని వీధి, కోవెలమూడి వారి వీధి, చలసాని వెంకట కృష్ణయ్యవీధి, వేముల శ్యామలాదేవి రోడ్డు, బాలాజీ వీధి, పాపయ్య వీధి, ఇజ్జాడవారి వీధి, బంకుపల్లి వారి వీధి, బారిస్టర్ వీధి, నేతాజీ వీధి, శ్రీనివాసరావు వీధి, శాతవాహన కళాశాల వెనుక ప్రాంతంలో విద్యుత్తు ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పాడైపోతున్నాయ్.. ప్రత్యామ్నాయం ఉందిగా..!
విలువైన పైపుల వినియోగంపై దృష్టి అవసరం

ప్రమాదకరంగా దొంకరోడ్డు

మట్టిలో కూరుకుపోతున్న పైపులు

మధురానగర్, న్యూస్‌టుడే: నగరంలోని 30వ డివిజన్ దావు బుచ్చయ్యకాలనీ- గుణదల దొంకరోడ్డు వాహన చోదకులను భయపెడుతోంది. ఇక్కడ సరైన ప్రణాళిక లేకుండా బుడమేరు అంచున వరకు రోడ్డు వేశారు. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. కాలువలోకి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనిపై పలు పర్యాయాలు వచ్చినా అధికారులు పట్టించుకోలేదు. అక్టోబరు 11న 'ప్రణాళిక లేకుండా రోడ్డేసేశారు' శీర్షికన 'ఈనాడు'లో కథనం కూడా ప్రచురితమైంది. అయినా అధికారుల్లో చలనం లేదు. కంచె ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు అంటున్నారు. దానికి డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంది. దీనికి మరో ప్రత్యామ్నాయం కూడా ఉందని చెబుతున్నారు. ఇక్కడి 30వ డివిజన్ నుంచి గుణదల ఒకటో డివిజన్‌కు డ్రైనేజ్ మెయిన్ పైపులైను వేయాలని నిర్ణయించారు. దీని కోసం భారీ సైజులో సిమెంటు పైపులను గత ప్రభుత్వంలో గుత్తేదారు తెచ్చి దొంకరోడ్డు అంచులో పడేశారు. పైపులైను నిర్మాణం ఆటకెక్కించడంతో.. అప్పటి నుంచి పైపులు అలాగే ఉన్నాయి. మట్టిలో కూరుకుపోతున్నాయి. వాటిని బుడమేరు అంచున ఉంచితే.. ప్రమాదాలు జరగకుండా చూడొచ్చు. అలా పాడైపోయే కన్నా.. రోడ్డు అంచుల్లో అమరిస్తే మేలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రమాదాలు జరిగే ఆస్కారం తక్కువ

మట్టిలో కూరుకుపోతున్న పైపులను బుడమేరు గట్టుపై ఉంచితే వాహనదారులు బుడమేరు అంచు వరకు రాకుండా జాగ్రత్త పడతారు. పైపులు బుడమేరులోకి జారిపోకుండా పటిష్టంగా ఉంచేలా ఏర్పాటు చేస్తే.. నిరుపయోగంగా ఉన్న పైపులను సద్వినియోగం అవుతాయి. వాహనచోదకులు క్షేమంగా రాకపోకలు సాగిస్తారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అందరూ కోరుతున్నారు.

★ డివిజన్ నంబరు : 30 ★ ప్రజల రాకపోకలు : 2000 నుంచి 2500 వరకు ★ ద్విచక్ర వాహనాలు : 2000 ★ కార్లు : 300 ★ లారీలు : 50

నిత్య పూజలు, అభిషేకాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా గవర్నర్‌పేటలోని శ్రీకాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానం భక్తులతో కిటకిటలాడిపోతోంది. ఈవో సీతారామయ్య నేతృత్వంలో నిత్యపూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అభిషేకాల అనంతరం స్వామి వారిని రంగు రంగుల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ప్రతి రోజూ ఒక్కో రకమైన అలంకారంతో వెలిసిపోతున్న కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకునేందుకు నగరం భక్తులు బారులు తీరారు.

16వ రోజు అలంకారం

ఆపత్కాలంలో ఆర్థిక చేయూత

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: గత తెదేపా పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.30 కోట్లు లబ్ధిదారులకు అందజేశామని ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో 25, 57, 59 డివిజన్లకు చెందిన 8 మందికి రూ.3.31 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా దాదాపు 140 రకాల జబ్బులకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదలకు ఒక వరం లాంటిదని చెప్పారు. వైద్య ఖర్చులు భరించలేని వారికి గొప్ప ఊరట అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, టీడీపీ సెల్ జిల్లా అధ్యక్షుడు మరక శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రాజాన బంగారు నాయుడు, మాచర్ల గోపి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఉమా, రమణారావు

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం అజిత్‌సింగ్‌నగర్ దాబా కొట్లు సెంటర్‌లోని మసీదు, మదర్సా ప్రాంతాలను సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి మత సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రంజాన్ సందర్భంగా మసీదుల మరమ్మతులకు నిధులు, ఇమామ్‌లకు జీతాలు, ఖబరస్తాన్ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. పాయకాపురం, అజిత్‌సింగ్‌నగర్ ఖబరస్తాన్‌లకు కొత్తగా నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. కుల, మత, పార్టీ భేదాలు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధి, ఆర్థిక సాధికారత, సామాజిక భద్రతకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సుల్తానా, సయ్యద్ జిలాజీ, షేక్ నాగుల్‌మీరా, ఖాజీ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

నాగవంశ కులస్థులకు తగిన ప్రాధాన్యం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: నూర్జాహాన్‌ఆర్చ్‌పేటలో నాగవంశ కల్యాణ మండపాన్ని రాష్ట్ర నాగవంశ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు గురువారం పరిశీలించారు. మండపం మొదటి అంతస్తు నిర్మాణ పనులను సంఘ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. సహకరిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో నాగవంశ కులస్థులకు కూటమి పాలనలో చక్కని ప్రాధాన్యం లభిస్తోందని పేర్కొన్నారు. తెదేపా, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు.. ఉపాధ్యాయుల ఆత్మాభిమానం

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: విద్యాశాఖలో ఎంఈవో పోస్టుల ఉద్యోగోన్నతులు ఆర్థిక ప్రయోజనాలతో సంబంధించిన అంశంగా కాకుండా.. పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఆత్మాభిమానంగా పరిగణించాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను కోరారు. గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఎంఈవో-1 పోస్టులు, డిప్యూటీ ఈవో పోస్టుల్లో బోధన రంగంలో అత్యున్నత అనుభవం కలిగిన సీనియర్ ప్రధానోపాధ్యాయులను నియమించాలని కోరారు. దీనికోసం రాష్ట్ర స్థాయిలో అధికారులతో ఒక కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సమస్యలను మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్, కుమార్‌రాజా, ఆనందరావు, శ్రీలక్ష్మి, పద్మకోటి, అచ్చన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటికి వినతి పత్రం ఇస్తున్న శ్రీను, జ్ఞానేశ్వర్, కుమార్‌రాజా తదితరులు

సినీ సుస్వర గీతాలాపన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కల్చరల్ అకాడమీ సౌజన్యంతో జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, కళాభారతి సంయుక్త నిర్వహణలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గురువారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబును ఆయా సంస్థల నిర్వాహకులు సత్కరించారు. పరుచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ.. తెలుగు కళలను పరిరక్షించడంలో చిట్టిబాబు కృషి చేశారని కొనియాడారు. గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. సినీ కళాకారులను ఎంతో ప్రోత్సహిస్తున్నారని, ఆయన సేవలు నిరుపమానం అని పేర్కొన్నారు. పలువురు గాయకులు ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీఆర్ సినిమాల్లోని పాటలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో దేవిరెడ్డి, ప్రసన్నా రామన్, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

చిట్టిబాబును సత్కరిస్తున్న కళా సంస్థల నిర్వాహకులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు: విశాఖపట్నంలో ఈ నెల 7 నుంచి మూడు రోజుల జరిగే 11వ రాష్ట్ర స్థాయి సీనియర్(స్త్రీ, పురుషుల) బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా జట్టు ఎంపికలను ఉమ్మడి కృష్ణా జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జీవీఎస్ బోస్ తెలిపారు. పురుషుల జట్టులో జె.బ్యాస్ట్ సరోజ్, జి.నరేష్‌బాబు, జె.ఆకాష్, ఎండీ అమాన్, డి.ప్రశాంత్(విజయవాడ), వి.రాహుల్, ఎ.తేజ, కె.సతీష్, బి.బాలాజీ, పి.రేవంత్(నూజివీడు), జె.మల్లికార్జునరావు, బి.దేవ(గుడివాడ), మహిళా జట్టులో బి.ప్రభుదీపిక, ఎస్‌కే అస్ర, బి.ప్రణవి, వి.తేజస్విని, వి.స్నేహలతదుర్గ, బి.కుసుమ, ఆర్.వాహిణి, ఎం.కావ్యశ్రీ, టి.నాగసుధ, బి.వర్షిణి, జి.ధరణి (నూజివీడు), బి.మౌనిక(విజయవాడ)లు స్థానం సాధించారు.

అన్న క్యాంటీన్‌లో సమస్యలు పరిష్కరించండి

భవానీపురం: ఎక్సెల్‌ప్లాంట్‌లో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని ఎక్సెల్‌ప్లాంట్, అట్టరత్తయ్యవీధి, హనుమాన్‌పేట, గవర్నర్‌పేట, సాంబమూర్తిరోడ్డు, జి.ఎస్. రాజు రహదారి, అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్లాంట్‌లోని వ్యర్థాలు ఎప్పటికప్పుడు తరలించాలని చెప్పారు. గవర్నర్‌పేటలో పాడైన మరుగుదొడ్లను తొలగించాలని ఆదేశించారు. ❖ అజిత్‌సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి సౌకర్యాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిరంతరం పర్యటించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సహాయ వైద్య అధికారి బాబు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

క్యాంటీన్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

కుండీ.. ఏం ఉపయోగం ఉండీ!

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

విజయవాడ నగరంలో ప్రధాన రహదారుల్లో చెత్త లేకుండా స్వచ్ఛంగా ఉంచాలన్నది నగరపాలక సంస్థ లక్ష్యం. దీని కోసం ప్రధాన రహదారులు, కీలకమైన మార్గాల్లో ప్రత్యేకమైన చెత్త కుండీలు ఏర్పాటు చేసింది. అయితే కొన్ని చోట్ల వీటి నిర్వహణ మాత్రం స్థానిక అధికారులు గాలికి వదిలేశారు. ఫలితంగా ఈ కుండీలు ఎవరికీ ఉపయోగం లేకుండా దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి.

మహాత్మా గాంధీ రోడ్డులో వెనక్కి తిరిగిన కుండీలు

ఎంజీ రోడ్డులో వేసేదెలా?

మహాత్మా గాంధీ రోడ్డులో బందరులాకులు కూడలి వద్ద స్టీల్ డస్ట్ బిన్‌లు పెట్టారు. ఇవి సాధారణ ఎత్తు కన్నా పైకి ఉండటంతో.. చెత్త వేయటం కుదరడం లేదు. వీటిని వినియోగించే విధానం తెలియకపోవటంతో దానిలో చెత్త వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఫలితంగా అవి అలంకార ప్రాయంగా మిగిలాయి. వీవీఐపీలు తరచూ ఈ మార్గంలో పయనిస్తూ ఉంటారు. ఇలాంటి దారిలో కుండీలు నిర్వహణ సరిగా లేకపోవడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు.

కనీ కనిపించక...

ప్రకాశం రోడ్డులో ఎల్ఐసీ అతిథిగృహం బస్టాపు పక్కనే స్టీల్ చెత్త కుండీలు పెట్టారు. ఇవి లోపలకు ఉన్నాయి. ఎదురుగా స్తంభాలు, బోర్డులు అడ్డుగా ఉండడంతో ఎవరికీ కనిపించటం లేదు. వీటిని రోడ్డు పక్కకు కనిపించేలా ఏర్పాటు చేస్తే స్థానికులు చెత్త వేసేందుకు వీలుగా ఉంటుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే చెత్త రహిత నగరంగా పరిశుభ్రమైన విజయవాడను చూడొచ్చు.

ప్రకాశం రోడ్డులో స్తంభాలు, బోర్డుల వెనుక..

చెస్ క్రీడాకారుడికి అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మన్యం జిల్లా పార్వతీపురంలో ఈ నెల 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 చెస్ పోటీలకు అజిత్‌సింగ్‌నగర్‌లోని రామకృష్ణ చెస్ అకాడమీకి చెందిన కె.షణ్ముఖేశ్వర సాయిరాజ్ వర్మ ఎంపికయ్యాడని డైరెక్టర్, కోచ్ అవ్వారు రామకృష్ణ తెలిపారు. గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 4వ తేదీన జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచాడని తెలిపారు. 7వ తరగతి చదువుతున్న సాయిరాజ్‌వర్మను గురువారం క్రీడాకారులు తదితరులు అభినందించారు.

సాయిరాజ్ వర్మకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న రామకృష్ణ

స్మృతివనాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనాన్ని ప్రభుత్వం వ్యాపార కేంద్రంగా కాకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని దళిత, గిరిజన, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దళిత శోషణ్ ముక్తి మంచ్(డీఎస్ఎంఎం) జాతీయ నాయకుడు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్మృతి వనంపై ప్రభుత్వం విధాన పత్రాన్ని విడుదల చేయాలని కోరారు. నిర్మాణ, నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సూచించారు. పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వ అధికారులు, పౌరసంస్థల ప్రతినిధులతో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలని చెప్పారు. యువత, పిల్లలను ఆకర్షించేలా అభివృద్ధి పనులు చేయాలని కోరారు. మూడు రకాల ఏజెన్సీల ద్వారా పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, ట్రీ కటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నప్పటికీ.. వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సంఘాల ఆందోళనతో కార్మికులకు 7నెలల పెండింగ్ వేతనాలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలను సాంస్కృతిక శాఖకు అప్పగించినప్పటికీ.. పనులు పెండింగ్ దశలోనే ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సంబంధిత అధికారులు, మంత్రులతో సమీక్షించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నెల 10వ తేదీన అధికారులు, మంత్రులను కలిసి అర్జీలు అందించి, ఉద్యమ కార్యాచరణకు పిలుపు నివ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి అధ్యక్షతవహించారు. సంఘాల నాయకులు వై.కొండలరావు, జె.నవీన్ ప్రకాష్, ఎ.అశోక్, చింతా వెంకటేశ్వర్లు, యంద్రపాటి అశోక్, ఎంజీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు, పక్కన మాల్యాద్రి తదితరులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు. ● ఉదయం 5 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు వివిధ రకాల హోమాలు నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు. ● **నివేదన:** అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12. 30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. అన్ని దర్శనం క్యూలైన్లు నిలిపివేస్తారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు. ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు. ● సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. అన్ని దర్శనాలు ఈ సమయంలో నిలిపి వేస్తారు. రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ● ప్రతి రోజు రాహుకాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్టు రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:///www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా, వాట్సప్ నంబరు 95523 00009 ద్వారా ఇతర సమాచారం తెలుసుకోవచ్చు. ● ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహామండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు. ● కార్తిక మాసం సందర్భంగా మల్లేశ్వరాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రలింగార్చన, సహస్రదీపాలంకృత స్టాండ్ వద్ద దీపార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కోరారు. గురువారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తుపాను వల్ల 13 జిల్లాల్లో 20 నుంచి 25లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. పత్తి రైతుకు రూ.30వేల వరకు ఖర్చు అయ్యిందని, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కౌలు రైతులకు ఎలాంటి పెట్టుబడి రాయితీ ఇవ్వడం లేదని, వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇప్పటికే పౌరసరఫరాల శాఖ కమిషనర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉల్లి మద్దతు ధర రూ.1200లుగా ప్రకటించిన ప్రభుత్వం.. 3వేల మంది రైతుల నుంచి కొనుగోలు చేసి, 500 మందికి మాత్రమే డబ్బులు చెల్లించడం సరికాదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ నెల 26న వామపక్ష పార్టీలతో కలిసి అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సురేంద్రరెడ్డి, ఎ.రామ్మోహనరావు, బి.సత్యనాయుడు, జి.రామ్‌రెడ్డి, కె.మధుసూదనరావు, పోతిన సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాకరరావు. పక్కన సురేంద్రరెడ్డి, రామ్మోహనరావు, సత్యనాయుడు

'విద్యుత్తు సవరణ బిల్లును ఆమోదించవద్దు'

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : కేంద్రం పంపిన విద్యుత్తు సవరణ బిల్లు-2025 ముసాయిదాను ఆమోదించవద్దని విద్యుత్తు వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఎం.వి.ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బిల్లుతో విద్యుత్తు పంపిణీ వ్యవస్థ నాశనమవుతుందని, సరఫరా ఖరీదుగా మారే అవకాశం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజలపై తీవ్ర దుష్ప్రభావాన్ని కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి, మంత్రి, ముఖ్య కార్యదర్శులకు మెమోరాండాలు ఇచ్చామని చెప్పారు. ప్రతిపాదించిన సవరణలు విద్యుత్తును ప్రైవేటీకరించేలా ఉన్నాయని, ఒకే ప్రాంతంలో విద్యుత్తును పంపిణీ చేసేందుకు అనేక కంపెనీలకు లైసెన్స్‌లు జారీ చేస్తారన్నారు. లైసెన్స్‌దారులకు విద్యుత్తు ఉపకేంద్రాలను పంచి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక మెగా వాట్ కన్నా అధికంగా విద్యుత్తును వినియోగించే వినియోగదారుల నుంచి ప్రభుత్వరంగ డిస్కంలను తప్పించి.. ప్రైవేటు రంగానికి కేటాయించేలా మరో సవరణ ప్రతిపాదించారని వివరించారు. ప్రజలు, ప్రభుత్వానికి జరగనున్న నష్టాలను కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో చంద్రశేఖర్, ఎ.పున్నారావు, యు.వి.సుందర రామరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంజనేయులు. పక్కన చంద్రశేఖర్, పున్నారావు తదితరులు

నగరానికి శ్రీచరణి రాక నేడు

విజయవాడ క్రీడలు: మహిళల వరల్డ్ కప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర ఉనికిని చాటిన ఏసీఏ క్రికెటర్ శ్రీచరణికి శుక్రవారం శాప్, ఏసీఏ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరగనుంది. ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయానికి తరలి వెళ్లనున్నారు. క్రీడా శాఖ మంత్రితో పాటు పలువురు మహిళా మంత్రులు, శాప్ ఛైర్మన్ తదితరులు స్వాగతం పలకనున్నారు.

భర్త కనిపించడం లేదు...
నాలుగేళ్ల తర్వాత ఫిర్యాదు చేసిన భార్య

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపేట విష్ణువర్ధనరావు వీధిలో ఉండే మొటవర్తి పార్థసారథి (70) అనే వృద్ధుడు 2021, ఆగస్టు 9 నుంచి కనిపించడం లేదంటూ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోరంకికి చెందిన పార్థసారథి, సామ్రాజ్యంలు భార్యాభర్తలు. 2021లో సూర్యారావుపేట విష్ణువర్ధనరావు వీధిలో ఉండేవారు. భర్త గతంలో పుస్తకాల దుకాణం నడిపేవారు. అతనికి మతిస్థిమితం సరిగా ఉండేది కాదని భార్య చెబుతున్నారు. ఆ ఏడాది ఆగస్టు 9న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇలాగే 2, 3 సార్లు వెళ్లి తిరిగి వచ్చారని.. ఈసారి తిరిగి రాలేదన్నారు. ఆ సమయంలో అనారోగ్యం కారణంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయానంటూ పోలీసులకు వివరించారు. దీనిపై సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలు దుర్వినియోగం
పరువుకు భంగం కలిగించే పోస్టులపై కేసు

మధురానగర్, న్యూస్‌టుడే : ఒక కుటుంబం పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగేలా వారి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలోని ఫొటోలతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. మధురానగర్‌కు చెందిన ఓ యువకుడు (33)కు ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఉంది. దానిలో ఉన్న కుటుంబ సభ్యుల ఫొటోలను వారి అనుమతి లేకుండా తీసుకుని.. పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగేలా మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. వీటి వల్ల తాము తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నామని.. కారకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుణదల పోలీసులకు బుధవారం అతడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మోసం చేసిన భార్యపై కేసు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య తనను మోసం చేసిందని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కృష్ణలంకకు చెందిన యువకుడు (33), ఓ యువతి (28)లు 2018, జూన్ 14న ప్రేమ పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అతని భార్య పెళ్లికి ముందే.. సాయి కిరణ్ అనే యువకుడిని ప్రేమించింది. ఇప్పుడు అతడిని రెండో పెళ్లి చేసుకుని తనను మోసం చేసిందని భర్త తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేమని అడిగితే.. దుర్భాషలాడారని, భార్య సోదరుడు తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు యువతిపై కేసు నమోదు చేశారు.

మంటల్లో వాహనం

కారు దహనంపై ఫిర్యాదు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : వైకాపా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి ఇంటి దగ్గర కొత్త ఎలక్ట్రిక్ కారుపై గుర్తు తెలియని ఓ వ్యక్తి పెట్రోల్ పోసి దహనం చేయడం కలకలం రేపుతోంది. గత నెల 12న జరిగిన ఈ ఘటనపై నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను హైదరాబాద్ వెళ్లే పనిలో ఉండగా కొద్ది నిముషాల ముందు ఈ ఘటన జరిగిందని చెప్పారు. తనపై హత్యాయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. గౌతమ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సత్యనారాయణపురం పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.

CHANGE OF NAME
I, PULIVARTHI NAGAMANIDRA (Old Name) resident of Door No.54-16-10/4, Venkateswara Nagar, 2nd Line, Sai Residency, Loyola College, Vijayawada, NTR District, Andhra Pradesh-520008, India., have changed my name as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO. Hereafter my name is known as (New Name) PULIVARTHI NAGAMANENDRA RAO.

(c) eenadu

ముంచిన మొంథా

జిల్లాలో 1,624 ఎకరాల్లో పంట నష్టం

అనకాపల్లి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా జిల్లాలో 1,624 ఎకరాల్లో వరి పంటకు నష్టం వచ్చిందని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు తెలిపారు. మొత్తం 17 మండలాల్లో 3,553 మంది రైతులకు చెందిన వరిపొలాలు నీట మునిగిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బందితో నష్టం లెక్కించామన్నారు. రైతులు ఈ-పంటలో నమోదు చేసుకున్న వివరాల ఆధారంగా నష్టం నమోదు చేశామని వివరించారు. వీటిని సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించామన్నారు. దీనిపై రైతుల అభ్యంతరాలు తెలుసుకొని తుది నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని వివరించారు.

నీటి ముంపునకు గురైన వరి పాలెం

గోవాడ కర్మాగారానికి సంకిలి సిబ్బంది

చోడవరం, న్యూస్‌టుడే: సంకిలిలోని వరలక్ష్మి సుగర్స్ నుంచి వ్యవసాయ క్షేత్ర సిబ్బంది, వ్యవసాయాధికారులు గురువారం గోవాడ చక్కెర కర్మాగారానికి వచ్చారు. అతిథిగృహం, కార్మికుల వసతి గృహాల్లో బసచేశారు. వారంతా ఇక్కడే ఉండి గోవాడ పరిధిలో చెరకును సంకిలికి తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. చెరకు రైతులతో సమేకమై తరలింపు విషయమై చర్చిస్తారు. 2025-26 గానుగాటను గోవాడ చక్కెర కర్మాగారంలో నిలిపి వేస్తూ ఇక్కడ పండిన చెరకును సంకిలికి తరలించేలా రాష్ట్ర షుగర్ కేన్ కమిషనర్ గత నెలలో ప్రకటన జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో డిసెంబరు 15 నుంచి సరకు తరలించనున్నారు. చెరకు లభ్యత, రసం నాణ్యత తదితర అంశాలను పరిశీలించే పనులు సంకిలి చక్కెర కర్మాగారం వ్యవసాయ సిబ్బంది చేపడతారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సిబ్బంది ఇక్కడే ఉండి చెరకు తరలింపునకు చర్యలు తీసుకుంటారు.

కమ్మేసిన పొగమంచు

పాయకరావుపేటలో గురువారం ఉదయం దట్టంగా పొగమంచు కురిసింది. దీంతో ఉదయాన్నే పనులకు వెళ్లేవారు, ఉద్యోగులు, నడిచేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం ఏడు గంటల వరకు మంచు తెర వీడలేదు. జాతీయ రహదారిపై వాహనాలు, రైళ్లు దీపాల వెలుతురులో రాకపోకలు సాగించాయి. పలుచోట్ల మంచు అందాలు కన్నువిందు చేశాయి. – **న్యూస్‌టుడే, పాయకరావుపేట/ గ్రామీణం**

జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపిక

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖలోని శివాజీపాలెం స్కేటింగ్ రింక్‌లో ఈ నెల 2 నుంచి 5 వరకు జరిగిన 37వ రాష్ట్ర ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీల్లో నర్సీపట్నానికి చెందిన **పి.చైత్రదీపిక** పెయిర్, కపుల్, షో గ్రూప్ విభాగాల్లో (అండర్ 15 - 17) మూడు పతకాలు సాధించి 63వ జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. గతంలో 30 సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించగా, ఇప్పటివరకు 57 పతకాలు ఆమె సొంతమయ్యాయి.

చేరువలో రెవెన్యూ సేవలు

నక్కపల్లి కేంద్రంగా కొత్త డివిజన్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, నక్కపల్లి

అనకాపల్లి జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పారిశ్రామికాభివృద్ధి దిశగా పాయకరావుపేట నియోజకవర్గం పరుగులు పెడుతోంది. ఇప్పుడు ఇదే నియోజకవర్గంలోని నక్కపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలంటూ హోం మంత్రి అనిత ప్రతిపాదించారు. దీనికి మంత్రి వర్గ ఉపసంఘం కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో నక్కపల్లి కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు నోచుకోనుంది. దీంతో జిల్లాలోని మరోమారు అందరి చూపు నక్కపల్లి వైపు మళ్లింది.

జిల్లాల పునర్విభజన ప్రక్రియలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. రెండోసారి ఇటీవల సమావేశమైన ఉపసంఘం.. పలు కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల గురించి చర్చించింది. అనకాపల్లి జిల్లాకి వచ్చేసరికి నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తెరపైకి వచ్చింది.

నక్కపల్లి గ్రామం

★ జిల్లాలోని పాయకరావుపేట, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోని 12 మండలాలతో నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం పని చేస్తోంది. పాయకరావుపేట నర్సీపట్నం వెళ్లాలంటే సగటున 45 కిలోమీటర్లు ప్రయాణించాలి. మిగిలిన మండలాల నుంచి 20 నుంచి 35 కిలోమీటర్ల ఉంటుంది. ఈ మండలాల్లో ఏ గ్రామం నుంచైనా నక్కపల్లికి రావడానికి గరిష్ఠంగా 30 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌కు ఆమోదం లభిస్తే రెవెన్యూపరమైన పరిపాలనా సేవలు ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు నర్సీపట్నం డివిజన్ కార్యాలయంపై పని ఒత్తిడి తగ్గనుంది.

ఎన్నికల నిర్వహణా ఇక్కడి నుంచే

★ రెండు దశాబ్దాల కిందట చూస్తే సాధారణ గ్రామంగా ఉన్న నక్కపల్లి.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశ్రామికంగా దూసుకెళ్తుంది. ఇక్కడ రాబోయే రోజుల్లో దాదాపు 4 వేల ఎకరాల్లో ఆర్సెలార్ మిత్తల్-నిప్పన్, బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి తోడు ఈ గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో ప్రాధాన్యపరంగా పోలీసు స్టేషన్ స్థాయిని రెండేళ్ల కిందటే సర్కిల్ కార్యాలయంగా మార్పు చేశారు. దీని నూతన కార్యాలయ భవనానికి కూడా ఇప్పటికే భూమిపూజ కూడా చేశారు. నియోజకవర్గ కేంద్రంగా పాయకరావుపేటగా ఉన్నప్పటికీ, ప్రతిసారి సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నక్కపల్లి నుంచే జరుగుతోంది.

★ తాజా ప్రతిపాదనలో పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గంలోని 8 మండలాలతో కలిపి నక్కపల్లి కేంద్రంగా మార్చాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఎలమంచిలి నియోజకవర్గం అనకాపల్లి డివిజన్‌లో ఉంది. దీనికి ఏదైనా అభ్యంతరం వస్తే కనీసం ఎలమంచిలి మండలంతోనైనా కలిపి 5 మండలాల ద్వారా ఏర్పాటు చేసేలా చూస్తున్నారు.

దీనివల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామికీకరణకు అవసరమైన పనుల పర్యవేక్షణ, రెవెన్యూ కార్యక్రమాలు వేగవంతమవుతాయి.

దివ్యాంగులకు ఉపకారం

జిల్లాలో 380 మంది గుర్తింపు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

దరఖాస్తు నమోదుకు దివ్యాంగుని నుంచి వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయుడు

దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలతో ఊరట లభించనుంది. ఈ ఏడాది అధిక సంఖ్యలో దరఖాస్తులొచ్చాయి. భవిత కేంద్రాలు, పాఠశాలల్లోని ప్రత్యేక ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ముందెన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలున్న అందరూ అర్హులుగా ఎంపిక కానున్నారు.

» ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తులు స్వీకరించి కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు మంజూరు చేస్తోంది. 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు దరఖాస్తు చేసేందుకు అర్హులు. ఇప్పటివరకు అవగాహన లేక చాలామంది దూరమవుతున్నారు. ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అర్హుల వివరాలు సేకరించి ఆన్‌లైన్లో దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం గడువు పొడిగించడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగేందుకు మార్గం సుగమమైంది.

» ఉపకార వేతనానికి ఎంపికైతే.. సాధారణ దివ్యాంగులకు ఏడాదికి రూ.9 వేలు, మనో వైకల్యంతో బాధపడుతున్న వారికి రూ.11 వేలు, దృష్టి సంబంధ లోపం ఉన్న వారికి రూ.12,400, కస్తూర్బా విద్యాలయంలోని బాలికలకు రూ.14,600 చొప్పున వైద్య సంబంధ పరీక్షలేవీ లేకుండానే చెల్లిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు తొలుత ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు సమయం ఇచ్చారు. ఆ తర్వాత అక్టోబరు నెలాఖరు వరకు పొడిగించారు. సమయం ముగియడంతో ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో అప్రూవల్ చేసే పనులు చురుగ్గా సాగుతున్నాయి.

జిల్లాలో మూడేళ్ల కిందట 220 మంది ఉపకార వేతనాలు అందుకున్నారు. గతేడాది 260 మంది అర్హత సాధించారు. ఈ ఏడాది 380 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం కొద్దిమంది మినహాయించి చాలామంది అర్హత సాధించే ఆస్కారముంది. వీరందరికి వచ్చే ఏడాది ఫిబ్రవరి/ మార్చి నెలల్లో ఉపకార వేతనం అందుతుందని జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ పేర్కొన్నారు.

కోటా బియ్యం దందాకు కట్టడి!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

పేదల బియ్యం పక్కదారి పట్టకుండా కూటమి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటోంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందిస్తున్న బియ్యం అక్రమంగా నిల్వచేస్తే సులభంగా గుర్తించేలా ర్యాపిడ్ కిట్ల ద్వారా అడ్డుకట్ట వేయడానికి ముందుకొచ్చింది. బియ్యం పట్టుకున్న చోటే తనిఖీల కోసం సమయం వృథా చేయకుండా వెంటనే గుర్తించే అవకాశం ఈ కిట్ల ద్వారా సాధ్యమవుతుంది.

వైకాపా పాలనలో చౌక బియ్యాన్ని చక్కగా కొట్టేసి నాయకులు భారీగా వెనుకేసుకున్నారు. క్షేత్రస్థాయిలో సరైన తనిఖీ వ్యవస్థ కరవైంది. కూటమి ప్రభుత్వం చౌకబియ్యాన్ని క్షణాల్లో గుర్తించే విధంగా

తనిఖీకి ఉపయోగించే ర్యాపిడ్ కిట్టు

జిల్లాకు చేరిన ఎనిమిది ర్యాపిడ్ కిట్లు

ప్రత్యేక కిట్లు అవసరమని భావించి వీటిని పంపిణీ చేసింది. అనకాపల్లి జిల్లాకి ఇప్పటికే ఎనిమిది కిట్లును ప్రభుత్వం సరఫరా చేసింది. వీటి వినియోగంపై ఇప్పటికే తనిఖీ అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని ఎనిమిది మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్లు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులకు వీటిని అందించారు.

గుర్తించడం ఇలా...

పేదలకు పోషకాలు అందించేందుకు చౌకబియ్యంలో ఐరన్, బీ 12, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు కలుపుతారు. సాధారణ బియ్యంలో అయితే ఇటువంటి పోషకాలు, రసాయనాలు ఉండవు. బియ్యం పట్టుకున్న తరువాత దానిలో 50 గ్రాముల బియ్యాన్ని ఒక ప్లేట్‌లో తీసి ఈబియ్యం మొత్తం తడిసేలా హైడ్రోక్లోరిక్ యాసిడ్ జల్లుతారు. దీనిలో 10 శాతం థియోసైనేట్ ద్రావణాన్ని పోస్తారు. ఇలా చేసిన వెంటనే ప్రత్యేక పోషకాలున్న చౌకబియ్యం ఎరుపు రంగులోకి మారిపోతాయి. సాధారణ బియ్యమైతే రంగు మారకుండా యథాస్థితిలో కనిపిస్తాయి. ఇలా చౌక బియ్యాన్ని క్షణాల్లో గుర్తించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఆలస్యానికి ఇక చెక్

జిల్లాలో 1069 డిపోల ద్వారా పేదలకు బియ్యంతోపాటు ఇతర నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నారు. జిల్లా చాలా ప్రాంతాల్లో రేషన్ బియ్యం వ్యాపారం నేటికి కొనసాగుతోంది. తనిఖీలు తగ్గిపోవడం, ప్రతినెలా మామూళ్ల మత్తులో తనిఖీలు చేయడం లేదు. వీధి వ్యాపారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న మిల్లర్లు వాటిని పెద్దఎత్తున సొంత గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఇంకొందరు ముఠాగా ఏర్పడి కార్డుదారులకు ఎంతోకొంత డబ్బులు చేతుల్లో పెట్టి నేరుగా మిల్లర్లకు లోడు చేరవేస్తున్నారు. మిల్లర్ల వద్ద ఉన్నది రేషన్ బియ్యమా.. కాదా తేల్చే వీలు ఇంతవరకు లేదు. దీనినే అవకాశంగా మార్చుకుంటూ ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

గతంలో బియ్యం పట్టుకున్న సందర్భాల్లో నమూనాలు సేకరించి ల్యాబ్‌లకు పంపించేవారు. అక్కడి నుంచి నివేదిక వచ్చి నిగ్గు తేల్చడానికి చాలా రోజులు పట్టేది. ఈలోగా అక్రమార్కులు తెరచాటు చక్రంతిప్పేవారు. ఇప్పుడు బియ్యం పట్టుకున్న వెంటనే ద్రావకాలతో తనిఖీ చేసి నిర్ధారించే ప్రత్యేక కిట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఘటనా స్థలంలోనే గుట్టు విప్పే అవకాశం ఉంది. దీంతో అక్రమార్కులు తప్పించుకునే అవకాశం ఉండదు.

ఆరు నెలల్లో మోడల్ గ్రంథాలయాలు

నర్సీపట్నంలో పుస్తకాలను పరిశీలిస్తున్న గ్రంథాలయాల సంచాలకుడు కృష్ణమోహన్

అనకాపల్లి పట్టణం, నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన గ్రంథాలయాలను ఆరు నెలల్లో మోడల్‌గా తీర్చిదిద్దుతామని పౌర గ్రంథాలయాల రాష్ట్ర సంచాలకులు కృష్ణమోహన్ చెప్పారు. అనకాపల్లి, నర్సీపట్నం శాఖా గ్రంథాలయాలను గురువారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. నర్సీపట్నం దాతల సాయంతో ఏర్పాటు చేసిన పోటీ పరీక్షల పుస్తకాల స్టాళ్లను, అభివృద్ధి పనులను పరిశీలించి గ్రంథాలయ అధికారిణి దమయంతిని అభినందించారు. తొలివిడతలో 188 నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాలను మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఏడాది రూ. 340 కోట్ల సెస్సు బకాయిలు రావాల్సి ఉండగా ఇప్పటివరకు రూ. 60 కోట్లు వసూలైందని చెప్పారు. 244 లైబ్రేరియన్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని వీటిని భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖపట్నం మహారాణిపేటలో రూ. 34 కోట్లతో గ్రంథాలయాన్ని నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. అనకాపల్లిలో నిర్మించిన డిజిటల్ లైబ్రరీని త్వరలోనే ప్రారంభించి అందుబాటులోకి తెస్తామన్నారు. ఉప సంచాలకులు పీర్‌అహ్మద్, జిల్లా కార్యదర్శి కుమార్‌రాజా వెంట ఉన్నారు.

సందడే.. సందడి

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో రిమ్‌జిమ్-2025 వేడుకలను గురువారం ఘనంగా ప్రారంభించారు. విచిత్ర వేషధారణలు, సంగీతం, సాహిత్యం, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్ అంశాల్లో బాలబాలికలు ప్రతిభ చూపారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ మూర్తి పాల్గొన్నారు. – **పాయకరావుపేట, న్యూస్‌టుడే**

అభినయిస్తూ విద్యార్థినుల గీతాలాపన

ఉద్యోగుల ఆటల పోటీలు 11 నుంచి

కలెక్టరేట్: జిల్లాస్థాయి సివిల్ సర్వీసెస్ ప్రభుత్వ ఉద్యోగుల ఆటల పోటలు ఈనెల 11 నుంచి 13 వరకు 18 అంశాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పూజారి శైలజ తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం, తుమ్మపాల చక్కెర కర్మాగారం, చిన్న హైస్కూల్, పరవాడ ఇండోర్ స్టేడియం, జార్జి క్లబ్‌లలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఉద్యోగులు గుర్తింపు ధ్రువపత్రాలతో అనకాపల్లి జిల్లా క్రీడాభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు జి.రాంబాబు (98855 30819), కె.త్రిమూర్తులును (93327 77778) సంప్రదించాలన్నారు.

పద్యం తెలుగువారి సొంతం

సదస్సులో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి విధిగా పద్యాలు నేర్పించాలని కవులు సూచించారు. తెలుగు వారికే సొంతమైన పద్యం నేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ క్రీడా మైదానంలో అనకాపల్లి పుస్తక మహోత్సవం సందర్భంగా వడ్డాది పాపయ్య వేదికపై గురువారం పద్యం, దాని విశిష్టత అంశంపై సదస్సు ఏర్పాటైంది. ఆంధ్ర పద్య కవితా సదస్సు రాష్ట్ర అధ్యక్షుడు కె.కోటారావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు, యువత పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఎందరో మహనీయుల చరిత్రలు పుస్తక ప్రదర్శనలో ఉన్నాయని చెప్పారు. కవులు శిష్టల తమ్మిరాజు, బుద్ధ వీరునాయుడు, కోడాడ అప్పలరాజు, శర్మ పాల్గొన్నారు. పుస్తక ప్రదర్శనను కలెక్టర్ విజయకృష్ణన్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, DHARMANA TVS: GAJUWAKA, Cell: 7989851681, OLIVE TVS: N.A.D, Cell: 9182472619, OLIVE TVS: MVP COLONY, Cell: 8142299923, OLIVE TVS: MURALINAGAR, Cell: 8142299924, OLIVE TVS: PENDURTHY, Cell: 8142299970, OLIVE TVS: MADHURAWADA, Cell: 8142299972, DHARMANA TVS: MALKAPURAM, Cell: 9398656775, DHARMANA TVS: ANAKAPALLE, Cell: 8341546429, Authorised Dealer: JHANVI TVS: PADERU, Cell: 8341123619.

(c) eenadu

మాక్ అసెంబ్లీకి ఎంపిక

సన్యాసమ్మను అభినందిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వినోద్‌బాబు

ఎలమంచిలి గ్రామీణం, దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి ఇద్దరు విద్యార్థులు హాజరుకానున్నారు. ఎలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తోట సన్యాసమ్మ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ తెలిపారు. అనకాపల్లిలో గురువారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రథమస్థానం పొందడంతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం లభించిందన్నారు. జిల్లా ఇంటర్ బోర్డు అధికారి వినోద్‌బాబు, అధ్యాపకులు, భాగ్యవతి, జ్యోతి, స్వామి అభినందించారు.

★ మాడుగుల నియోజకవర్గం తరఫున దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన శిరగం శ్రావణ్‌కుమార్ దక్కించుకున్నాడని ప్రిన్సిపల్ బి.రాధ చెప్పారు. జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. మాక్ అసెంబ్లీ సమావేశాల్లో మాడుగుల అసెంబ్లీ స్థానం నుంచి పాఠశాల విభాగం తరఫున కాశీపురం బాలిక మేఘన, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగం తరఫున శిరగం శ్రావణ్‌కుమార్ పాల్గొననున్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపికైన శ్రావణ్ కుమార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపాల్ రాధ తదితరులు

గుమ్మడి అమ్మలు జాతరలో క్రీడా సందడి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే విజయకుమార్

అమ్మవారు

రాంబిల్లి, న్యూస్‌టుడే: కొత్తూరులో గుమ్మడి అమ్మలు పేరంటాల ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను ఏటా కార్తిక మాసంలో నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే విజయకుమార్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేత జట్లకు నగదు బహుమతులు అందిస్తామని నిర్వాహకులు చెప్పారు. గుమ్మడి అమ్మలు ఆలయం నుంచి ప్రధాన రహదారి వరకు విద్యుద్దీపాలను సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, జనసేన ఉత్తరాంధ్ర ప్రతినిధి సుందరపు సతీష్‌కుమార్, సుందరపు సత్యనారాయణ, కూటమి నాయకులు, పలు గ్రామాలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు తెనుగుపూడి డా.బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 27న శ్రీకాళహస్తిలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్-14 వాలీబాల్ పోటీల్లో సీహెచ్.అశోక్, జి.జశ్వంత్ ఆడబోతున్నారన్నారు. ఈ నెల 4న జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో వీరిద్దరు స్వర్ణాలు సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు క్రీడాకారులతో పాటు వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తరుణ్, ఉమామహేశ్వరరావును ప్రిన్సిపల్ కె.విక్టర్‌పాల్ అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ విక్టర్‌పాల్, వ్యాయామ అధ్యాపకులు తరుణ్, ఉమామహేశ్వరరావు

10న అనకాపల్లిలో జిల్లా యువజనోత్సవాలు

యువజనోత్సవాల గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఉత్సవాల గోడప్రతులను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 15 నుంచి 29 ఏళ్లలోపు యువ కళాకారులకు ఈ నెల 10న అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ఏడు విభాగాల్లో యువజనోత్సవ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి, అక్కడి నుంచి జాతీయస్థాయికి పంపిస్తామన్నారు. సెట్విస్ సీఈఓ కె.కవిత మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 79897 81344, 88857 21164 నంబర్లకు సంప్రదించాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

★ డేటా ఆధారంగా ప్రజలకు సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. డేటా ఆధారిత పాలన అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

★ అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ నిర్వహించిన ప్రత్యేక ఎన్నికల సమగ్ర సవరణ -2026 పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ విజయకృష్ణన్,, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారన్నారు.

బాలబాలికలకు హాకీ పోటీలు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భారతదేశంలో హాకీ ఫెడరేషన్ ఏర్పడి నవంబరు ఏడు నాటికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఎలమంచిలిలో క్రీడాకారులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ఎలమంచిలిలో హాకీ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. శత వసంతాల అపురూప క్రీడా వేడుక సందర్భంగా జిల్లాలోని హాకీ క్రీడాకారులకు బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని సంఘ కన్వీనర్ కొఠారు నరేష్ తెలిపారు. అసోసియేషన్ సభ్యులు జీవీ రెడ్డి, ఎం.కె.సాయిరాం, మహేష్ పాల్గొన్నారు.

ఎలమంచిలిలో హాకీ క్రీడాకారులు, అధికారుల ర్యాలీ

లారీ, బైక్ ఢీ.. వృద్ధుడి మృతి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కొక్కిరాపల్లి కూడలి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. గ్రామీణ ఎస్సై ఉపేంద్ర కథనం ప్రకారం ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధికి చెందిన అడబాల సాయిరాం (58) తన అల్లుడు దాసరి గోవింద్‌తో కలిసి అనకాపల్లి వెళ్తున్నారు. కొక్కిరాపల్లి కూడలి వద్ద వీరి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఇద్దరూ కింద పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో సాయిరాం అక్కడికక్కడే మృతి చెందాడు.

వై.రామవరం ఎంఈవో..

రంపచోడవరం: పెదగెద్దాడ శివారులో కాకవాడ గండి మలుపు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వై.రామవరం ఎంఈవో తాతబ్బాయిదొర మృతి చెందారు. గుర్తేడులో గ్రామసభకు హాజరై సీఆర్‌పీ ఆనంద్‌తో కలిసి కారులో తిరిగి వస్తూ చెట్టును ఢీకొన్నారు. తీవ్రగాయాల పాలైన తాతబ్బాయిదొరను ఫీడర్ అంబులెన్సులో రంపచోడవరం ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందారు.

ఎలమంచిలి జైలులో డీఐజీ తనిఖీ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వార్షిక తనిఖీ నిమిత్తం ఎలమంచిలి ఉప కారాగారాన్ని జైళ్లశాఖ కోస్తాంధ్ర ప్రాంతీయ అధికారి (డీఐజీ) ఎం.ఆర్.కిరణ్ సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీల క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. విశాఖ ఉప కారాగారం అధికారి వెంకటరమణ, ఎలమంచిలి ఉపకారాగార పర్యవేక్షణాధికారి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమిస్తున్నానంటూ విద్యార్థినికి వేధింపులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న నారాయణరావు కొంత మంది విద్యార్థినుల విషయంలో అనుచితంగా వ్యవహరించడం వివాదాస్పదమైంది. కొద్దిరోజులుగా ప్రేమిస్తున్నానంటూ ఫోన్ చేసి వేధిస్తున్నాడని ఓ విద్యార్థిని గురువారం విద్యార్థి, యువజన సంఘాల నాయకుల దృష్టికి తీసుకువెళ్లింది. వారంతా కళాశాలకు చేరుకుని ఆందోళనకు దిగడంతో ప్రిన్సిపల్ డాక్టర్ రాజు చర్యలకు ఉపక్రమించారు. విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపకులతో అప్పటికప్పుడు బృందం ఏర్పాటు చేసి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడించారు. ఈ సమయంలోనే అతిథి అధ్యాపకుడు రాజీనామా చేయాలంటూ కళాశాల విద్యార్థినులూ ఆందోళనకు దిగారు. ఆందోళన ఉద్ధృతమవుతున్న దశలో నారాయణరావు రాజీనామా పత్రాన్ని ప్రిన్సిపల్‌కు అందజేసి వెళ్లిపోవడంతో వివాదం సద్దుమణిగింది.

యాప్ రేటింగ్ పేరుతో రూ.39 లక్షల స్వాహా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో ఓ వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.39 లక్షలు కాజేశారు. పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లికి చెందిన కె.వినయ్ కారు రుణాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఈ ఏడాది మేలో అమెజాన్, మీషో యాప్‌లకు రేటింగ్ ఇస్తే నగదు ఇస్తామని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. రేటింగ్ ఇచ్చినందుకు కొంతకాలం డబ్బులు జమ చేశారు. వినయ్ సెల్‌ఫోన్ నంబరును టెలిగ్రామ్ యాప్‌లో నమోదుచేసి పెట్టుబడి పెడితే డబ్బులు వస్తాయని ఆశ చూపారు. విడతల వారీగా రూ. 39 లక్షల వరకు పెట్టుబడి పెట్టి మోసపోయానని తెలుసుకున్న బాధితుడు గురువారం పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

ఒకరి అరెస్టు.. మరొకరు పరారు

కశింకోట, న్యూస్‌టుడే: కారులో తరలిస్తున్న 48 కేజీల గంజాయిని కశింకోట మండలం అచ్చెర్ల కూడలి వద్ద పోలీసులు గురువారం పట్టుకున్నారు. సీఐకి అందించిన సమాచారం మేరకు ఎస్సై కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో సిబ్బంది అచ్చెర్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కారులో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దుశ్చర్తి గ్రామానికి చెందిన అక్కుపల్లి సుధాకర్‌ని అరెస్ట్ చేసి రూ.అయిదు లక్షల విలువచేసే 20 ప్యాకెట్ల గంజాయిని (48 కేజీలు) స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు గూడెం కొత్తవీధి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సలాం రాజు పడాల్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని విచారించగా తమిళనాడుకు చెందిన వారికి గంజాయిని అప్పగించడానికి తీసుకువెళ్తున్నట్లు తెలిపాడు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కారును సీజ్‌చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

సెజ్ నిర్వాసితుల సమస్యలపై పోరాడుతాం

నిర్వాసితుల సమస్యలు వింటున్న మాజీ మంత్రి అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

రాంబిల్లి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సెజ్ కోసం రైతుల నుంచి భూములు తీసుకొని వారి సమస్యలు పరిష్కరించకుండా గాలికి వదిలేయడంపై పోరాటం చేస్తామని జిల్లా వైకాపా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. కృష్ణంపాలెం సెజ్ నిర్వాసితులతో గురువారం అమర్‌నాథ్, నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి కరణం ధర్మశ్రీ, వైకాపా రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ సమావేశమయ్యారు. నిర్వాసితుల నుంచి తీసుకున్న భూముల్లో నిర్మిస్తున్న బాలాజీ యాక్షన్ తెసా కంపెనీని పరిశీలించారు. రెండు వారాల క్రితం ఈ కంపెనీలో పని చేసే 200 మంది కలాసీలను, మరో 60 మంది నిర్వాసితులను పనులకు రాకుండా నిలిపివేశారని గ్రామస్థులు వాపోయారు. నిర్వాసితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నేతలు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు దూళి నాగరాజు, వైకాపా మండల కన్వీనరు పిన్నమరాజు కిషోర్, పూర్వ కన్వీనరు శ్రీనుబాబు పాల్గొన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అచ్యుతాపురం మండలం పూడిమడకలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ధర్మశ్రీ పాల్గొన్నారు. వైకాపా మత్స్యకార నాయకులు చోడపల్లి అప్పారావు, వాసుపల్లి శ్రీను, చేపల శ్రీరాములు, జడ్పీటీసీ సభ్యులు నర్మాలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేసి న్యాయం చేయండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: తామరం గ్రామానికి చెందిన పెదపల్లి రమణ దంపతుల కుమారుడు సాయి సత్యనారాయణ (22) రెండేళ్ల కిందట ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో మృతి చెందాడు. ఘటన జరిగిన ఏళ్లు గడుస్తున్నా.. న్యాయం జరగలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తమ కుమారుడి మృతికి కారణమైన మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, వైకాపా నాయకులు వాసు, సర్వేశ్వరరావును అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ విషయమై ఎస్సై దామోదరనాయుడు మాట్లాడుతూ.. ఈ కేసు కోర్టు విచారణలో ఉందని చెప్పారు.

చిరువ్యాపారి నిజాయతీ

వృద్ధురాలికి డబ్బు అప్పగిస్తున్న అరటి పండ్ల వ్యాపారి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: దొరికిన సొమ్మును వాడుకోకుండా నిజాయతీగా పోగొట్టుకున్న వారికి అప్పగించింది ఓ చిరు వ్యాపారి. అచ్యుతాపురం మండల కేంద్రానికి వచ్చిన వృద్ధురాలు నాగమంత్రి జయశ్రీ (70) తన ఏళ్ల చేతి కవరును అచ్యుతాపురం కూడలిలో గురువారం పడేసుకుంది. ఈ కవర్ సమీపంలో అరటిపండ్లు అమ్ముకుని జీవించే సింగంపల్లి అప్పలనర్సకి దొరికింది. కవర్‌లో రూ. 4500 నగదు, ఫోన్, పింఛను పుస్తకం, ఆధార్, పాన్‌కార్డులు, బ్యాంకు పుస్తకం కనిపించడంతో వీటిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి సీఐ గణేష్‌కు అందించారు. పోలీసుల ఆధార్ కార్డు ఆధారంగా కవర్‌ను పోగొట్టుకున్న జయశ్రీను పోలీసు స్టేషన్‌కు రప్పించి అరటిపండ్ల వ్యాపారితోనే దానిని తిరిగి ఆమెకు అప్పగించారు. పేద మహిళ డబ్బులకు ఆశపడకుండా తిరిగి ఇవ్వడంపై సీఐ గణేష్ ప్రత్యేకంగా అభినందించి కొంత సొంత డబ్బు అందించారు.

రాష్ట్రస్థాయి నాటక పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి

చీడికాడ, న్యూస్‌టుడే: మంచాల ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నాటక పోటీలకు ఎంపికయ్యారు. దక్షిణ భారత సైన్స్ నాటక పోటీల్లో భాగంగా గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ సీహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తి పెంచడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు డిసెంబరులో జరగనున్న దక్షిణ భారత దేశ స్థాయి సైన్స్ నాటిక పోటీలకు బెంగుళూరు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయి నాటిక పోటీలకు ఎంపికైన విద్యార్థులను డీఈఓ అప్పారావునాయుడు, డీఎస్ఓ కాళిదాసు, పాఠశాల కమిటీ ఛైర్మన్ నారాయణమూర్తి, వైస్ ఛైర్మన్ మంగ అభినందించారు.

వ్యాసరచనలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

నక్కపల్లి: రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివయ్య గురువారం తెలిపారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని డిగ్రీ కళాశాలల స్థాయిలో 'సామాజిక మాధ్యమాలు యువతపై ప్రభావం' అంశంపై ఈ పోటీలు జరిగాయన్నారు. నక్కపల్లి కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు సంజన, జూహీప్రియ కడపలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగా.. వీరు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారన్నారు. సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో తృతీయ సంవత్సరం చదువుతున్న డి.పుష్పలత జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. మరో ఇద్దరు మండల స్థాయిలో ప్రతిభ చూపినట్లు వెల్లడించారు. వీరిని ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు గణేష్ తదితరులు అభినందించారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన తప్పనిసరి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్‌పై విద్యార్థులంతా అవగాహనతో ఉండాలని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ డి.డి.నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని రోటరీక్లబ్, ఎన్టీఆర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ పట్టణ బాలికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యులు హాజరై మాట్లాడారు. గుండెపోటు, శ్వాస పడిపోయిన వారికి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పుతుందన్నారు. విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలో నమూనా విధానంలో చూపించారు. శిక్షణలో మూడు వందల మంది బాలికలు పాల్గొన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, వైద్యులు ఎస్.రామకృష్ణ, పృథ్వీ, దివాకర్, క్లబ్ కార్యదర్శి ప్రకాశరావు, బుద్ధ రమణాజీ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినితో సీపీఆర్ చేయిస్తున్న వైద్యులు

డిఫెన్స్ అకాడమీ విద్యార్థి బలవన్మరణం

పత్తిపాటి వీరబాబు (పాతచిత్రం)

సబ్బవరం, న్యూస్‌టుడే: ఉరేసుకొని విద్యార్థి మృతి చెందిన ఘటన సబ్బవరం మండలంలోని బీటీఆర్ డిఫెన్స్ అకాడమీలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి సీఐ రామచంద్రరావు తెలిపిన వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన పత్తిపాటి వీరబాబు(19) బీటీఆర్ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. ప్రస్తుతం కళాశాలలోనే ఉంటూ ఉద్యోగానికి సన్నద్ధమవుతున్నాడు. స్వగ్రామం వెళ్తానని బుధవారం సాయంత్రం ప్రిన్సిపల్ బలిరెడ్డి ఉమామహేశ్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాడు. ప్రిన్సిపల్ ఓకే అని తిరిగి సమాధానమివ్వడంతో మరుసటి రోజు ఉదయం కళాశాలలో నిర్వహించే పీటీ క్లాస్‌కు వెళ్లలేదు. తోటి విద్యార్థులంతా పీఈటీ ముగించుకొని వచ్చేసరికి వీరబాబు తన గదిలో ఉరేసుకొని ఉండడాన్ని గమనించి ప్రిన్సిపల్‌కు తెలియజేశారు. ఆయన పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారమందించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి దుర్గ కువైట్‌లో ఉంటున్నారు.

అనకాపల్లిలో చోరీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గవరపాలెం దాడివారివీధిలోని ఓ ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. కొణతాల నాగమణి, ఇంట్లో నిద్రించి ఉండగా ఇంటి గ్రిల్స్ తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించిన దుండగుడు రెండు తులాల బంగారు నల్లపూసల తాడు, చరవాణి అపహరించాడు. గురువారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు. సంఘటనా స్థలాన్ని పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు పరిశీలించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ. ✆ 93969 99669.

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

SUJATHANAGAR

వేపగుంట BRTS రోడ్డుకి అతి చేరువలో తక్కువ ధరకే Indp. హౌస్ & గ్రూప్ హౌస్‌లు 2BHK, 3BHK ఇళ్లు అమ్మకమునకు కలదు. ✆ 8374373299.

PLOT FOR SALE

BHOGAPURAM

200 Sq.Yards N/E Corner Vuda Plot at Savaravalli 500 Mts From Highway Nr. Bhoghapuram Airport. ✆ 9704910838

TAGARAPUVALASA

Tagarapuvalasa Opp. International School & Nr. Beach Coastal Corridor Villa Project & VUDA Plots. 90% Loan. ✆ 9182716948.

JOBS

WANTED Male marketing vice principals, computer operators and female telecallers qualification any Degree, Age limit: 25 to 45 years. Salary:12000/- to 20000/-, Working location: MasterMinds College Vizag, Contact: 8008557071, 92487 22267.

WANTED Male marketing vice Principals, Computer operators and female telecallers qualification any Degree: Age limit: 25 to 45 years. Salary: 12000/- to 20000/-, working location: Master Minds College Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted Receptionsit (F) Age 30 above, Any Degree, English & Hindi Must, Field Executives @ Akkayyapalem. Ph: 9348738659

Need Teaching Staff for ITI Electrician / Fitter Trades Anakapalli / Atchutapuram Salary: 15K Contact: 7032015042.

We Req. Male / Female Executives & Technicians, Acnts Asst. Int. Walk. into: Godrej Interio 3rd Lane, Dwarakanagar, VSP.

ఉద్యోగ అవకాశం
ప్రముఖ సంస్థలో వైజాగ్‌లో మా బ్రాంచీలయందు ఈ క్రింది ఉద్యోగముల కొరకు అభ్యర్థులను ఎంపిక చేయబడును.
❖ మేనేజర్స్ / మేనేజర్ ట్రైనీస్ : M/F
❖ కో-ఆర్డినేటర్స్ : M/F
అర్హత: ప్రైవేట్/ప్రభుత్వ సంస్థలలో పనిచేయువారు & పదవీ విరమణ చేయువారు.
MONTHLY PACKAGE: 40 వేలు నుండి లక్షా పది వేలు వరకు నిర్ణయించబడినది.
గమనిక: 1. పైన పేర్కొన్న ఉద్యోగము, మంత్లీ ప్యాకేజ్ ఇంటర్వ్యూ సమయంలో తెలియజేయబడును. 2. వెంటనే అపాయింట్ చేయబడును.
ఇంటర్వ్యూ జరుగు తేది: 7,8 నవంబర్ - 25
Con: K.B.S. SEKHAR DOCTORS COLONY, VSP
✆ 9290060887 9177296835

ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లోపు గల ఫిమేల్ అసిస్టెంట్స్ కావలెను. జీతం 18K. వసతి సౌకర్యం కలదు. Ph: 9347168811.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

స్కూల్, కాలేజీస్, వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు 10th/ ఇంటర్/ డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. వయస్సు 20-40 సం॥ SSR సర్వీసెస్, పెందుర్తి ✆ 9666340321.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను. జీ: 18-30వేలు+వసతి.8106172211

నూతనంగా ప్రారంభించే మాసంస్థ టీం లీడర్స్, గృహిణులు, రిటైర్డ్‌పర్సన్స్ కావలెను. ఆకర్షణీయమైన 5 అంకెల జీతం. Ph: 8885832227, 9032838397.

వైజాగ్ జోనల్ ఆఫీసులో మేనేజర్స్‌గా పనిచేయుటకు 25 సం॥ నిండిన M/F కావలెను. గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్‌కి ట్రైనింగ్ ఇచ్చి వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వబడును. 20 మందికి మాత్రమే. 9848889021, 9701014777

వాంటెడ్ ఆఫీస్ అసిస్టెంట్ (M) జీ॥ 15వేలు, 2 వీలర్ ఉండాలి, ★ **రిసెప్షనిస్ట్ F** & No పార్కింగ్ బోర్డ్స్ పెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 8978726685.

20మంది, గాజువాక, గంట్యాడ, షీలానగర్ టీటైమ్‌లో పనిచేయుటకు హెల్పర్స్, క్యాషియర్స్, సూపర్‌వైజర్స్, బజ్జి మాస్టర్స్ కావలెను. జీతం: 12K- 15K, 9963934934.

BPOవాయిస్, నాన్‌వాయిస్ నెట్ వర్కింగ్, టెలికాలింగ్ కౌన్సిలర్, చాట్‌ప్రాసెస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీస్, 10th, డిగ్రీ, MBA, బిటెక్, డిప్లమో 8341177761

గురుద్వారా జం. హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M/F) కావలెను. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాట్లాడగలగాలి. అర్హత: 10th/ ఇంటర్/ డిగ్రీ. ✆ 7801065222.

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం|| మహిళలకు స్కూల్లో వర్కింగ్ పార్ట్నర్‌షిప్ ఇవ్వబడును నోఇన్వెస్ట్‌మెంట్, నోరిస్క్, నోటెన్షన్ గాజువాక 8096767935.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

K.S.N. శర్మ టూర్స్, పంచారామాలు, అన్నవరం యాత్రా స్పెషల్. ఏ.సి. స్లీపర్ బస్: టికెట్ వెల: 2200/- - 3300/-. బస్సు బయలుదేరు తేది: 7-11-25, మధ్యాహ్నం. Con: K.S.N.: 9440367464, P.S.N.: 9948715355.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: మాస్ జాతర, సత్యనారాయణ స్క్రీన్2: బేడ్‌లాండ్స్, పర్తిసాయి: కృష్ణలీల, షిర్డిసాయి: ది గర్ల్ ఫ్రెండ్, రామచంద్ర: ప్రేమిస్తున్నా, సత్య నారాయణ స్క్రీన్1: జటాధర, వెంకటేశ్వర: ఆర్యన్, అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 బాహుబలి స్క్రీన్-2: మాస్ జాతర

పరీక్ష తేదీ మార్చాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బాలల దినోత్సవం రోజున చిన్నారులకు పరీక్ష తేదీని ప్రకటించడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 2025-26లో సమ్మెటివ్-1 పరీక్షల షెడ్యూల్ ప్రకటించారు. ఈనెల 10 నుంచి 19 వరకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. 14న జనరల్ సైన్స్, ఫిజికల్స్ సైన్స్ పరీక్షలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించడాన్ని తప్పుపడుతున్నారు. దీన్ని మార్పు చేయాలని కోరుతున్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

చిత్రలేఖనం.. ప్రతిభకు తార్కాణం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చిత్రలేఖనం పోటీల్లో సృజనకు పదును పెట్టి విద్యార్థులు ప్రతిభ చూపారు. 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలను గురువారం పట్టణంలోని సన్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఉత్సాహపూరితమైన వాతావరణంలో విద్యార్థులు చక్కటి చిత్రాలు గీసి ప్రశంసలు అందుకున్నారు. బొమ్మలు గీయడంలో ప్రతిభ చాటారు. దీనిలో టి.చందన, ఎ.అమృత, కేవీఎస్ కుసుమ బహుమతులు అందుకున్నారు. సంస్థ కరస్పాండెంట్ కె.ఆదినారాయణ, ప్రిన్సిపల్ కె.రాంబాబు, హెడ్‌మాస్టర్ కె.కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి శారదాదేవి, వాసు, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విద్యార్థులు

నారాయణ సేవ.. ఆధ్యాత్మిక తోవ

గోపాలపట్నంలోని సీతమ్మవారి కొండపై కొలువున్న శివయ్యను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ప్రతి సోమవారం వీరి సంఖ్య మరింత అధికంగా ఉంటుంది. ఎక్కడి నుంచో వస్తున్న వీరందరికీ ఆలయ కమిటీ అన్నప్రసాదం అందిస్తోంది. 20 ఏళ్లుగా దాతల సాయంతో కొనసాగుతోంది.
– న్యూస్‌టుడే, పాయకరావుపేట

✦ తూర్పు చాళుక్య వంశస్థుడైన రెండో విష్ణువర్ధన మహారాజు సీతమ్మవారి కొండపై శివలింగాన్ని స్థాపించారు. ఆ తర్వాత ఈ కొండ సహా పరిసరాల్లో ఉన్న కొండలపై బౌద్ధం విలసిల్లింది. ఆనాటి ఆనవాళ్లు నేటికి దర్శనమిస్తాయి. ఇక్కడ ఉమాధర్మలింగేశ్వరస్వామి ఆలయాన్ని కొంతమంది దాతలు అభివృద్ధి చేస్తూ వచ్చారు.

✦ పచ్చని కొండపై ఉన్న ఆలయంలో పూజలు చేసేందుకు అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి ప్రతి సోమవారం భక్తులు వేలాదిగా వస్తుంటారు. కార్తిక మాసంలో భక్తుల తాకిడి మరీ ఎక్కువ.

సీతమ్మవారి కొండపై భోజనాలు చేస్తున్న భక్తులు

✦ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదానానికి 20 ఏళ్లక్రితం శ్రీకారం చుట్టింది. కొండకు వచ్చే భక్తుల ఆకలిని అన్నప్రసాద రూపంలో తీరుస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. దాతల నుంచి మంచి కూడా స్పందన వస్తోంది. ఇప్పటికే మార్చి నెలాఖరు వరకు దాతలు ముందు వరుసలో ఉండటం విశేషం.

✦ ఒక్కోసారి అయిదు వేల మందికి పైగా కార్తికమాసంలో భక్తులు వస్తుంటారు. ఎవరికీ అన్నప్రసాదం లేదనే మాట రాకుండా చూస్తున్నాం. అయ్యప్ప, భవానీ దీక్షలు చేపట్టే వారికి ఇక్కడే అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. దీన్ని నిరంతరం కొనసాగిస్తాం.
– పిన్నంరాజు పెద్దిరాజు, ఛైర్మన్, ఆలయ కమిటీ, గోపాలపట్నం

పదేళ్లుగా మాలధారులకు అన్నదానం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: దీక్షలు ఆచరించే మాలధారులకు భిక్ష ఊతంగా నిలుస్తోంది. దాతల సాయంతో అడ్డురోడ్డు అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో నూకాంబిక ఆలయం వద్ద పదేళ్లుగా 40 రోజుల పాటు భిక్ష నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. నిత్యం వందలాది మంది మాలధారులకు రుచికరంగా మధ్యాహ్నం భిక్ష అందిస్తున్నారు. 2015లో అడ్డురోడ్డుకు చెందిన పలువురు భక్తులు అయ్యప్ప సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారు. మండలం రోజులు నిరంతరాయంగా నక్కపల్లి, ఎస్.రాయవరంతో పాటు వివిధ మండలాలకు చెందిన అయ్యప్ప, భవాని, శివ, హనుమాన్, వెంకటేశ్వర మాలధారులకు రోజుకు 400 మంది వరకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. అడ్డురోడ్డు వ్యాపార కేంద్రం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పనుల మీద వచ్చే మాలధారులు ఇక్కడే భిక్ష స్వీకరిస్తుంటారు. అక్టోబర్ 12న మొదలైన భిక్ష నవంబర్ 21 వరకు కొనసాగుతుంది. అన్నదానానికి దాతలు బియ్యం, కూరగాయలు, చింతపండు, పెరుగు, అరటి ఆకులు వంటివి తమవంతుగా అందిస్తున్నారు.

భిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప భక్తులు

పనిచేయని బోర్లు.. తాగునీటికి ఇక్కట్లు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటనగరం సముద్ర తీరం వద్ద బోరుగర్రు చేతి బోరు పనిచేయడంలేదు. ఈ ప్రాంతంలో మత్స్యకారులు, పర్యాటకులకు తాగునీటి, ఇతర అవసరాల కోసం కొన్నేళ్ల క్రితం అధికారులు చేతిబోరు ఏర్పాటు చేశారు. ఇది మరమ్మతుకు గురికావడంతో దీనికి సంబంధించిన హెడ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలలు గడుస్తున్నా తెచ్చి బిగించలేదని మత్స్యకారులు తెలుపుతున్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదని వీరు వాపోతున్నారు. సంబంధిత అధికారులు బోరు బాగు చేయించి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వెంకటనగరం తీరంలో హెడ్ లేకుండా..

నీరు పట్టేదెలా?

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి చేనేత కాలనీలో ఓ చేతిపంపు వినియోగం స్థానికులకు కష్టతరంగా మారింది. నీరు బయటకు వచ్చే పైపు విరిగిపోవడంతో చాన్నాళ్లుగా బోరును స్థానికులు ఇలాగే వాడుతున్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ సమస్యకు తగు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

నక్కపల్లి చేనేత కాలనీలో ఇలా..

పింఛను సొమ్ము రికవరీ

కశింకోట, న్యూస్‌టుడే: పింఛను సొమ్ముతో ఉడాయించిన సచివాలయ ఉద్యోగి నుంచి గురువారం నగదు రికవరీ చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యారావు తెలిపారు. తాళ్లపాలెం సచివాలయం-1 ఉద్యోగి మండపాటి సత్య గోపాల కృష్ణ వర్మ రూ.90 వేల పింఛన్ల నగదుతో ఉడాయించిన సంగతి తెలిసిందే. అతని నుంచి ఈ మొత్తం రికవరీ చేసినట్లు సత్యారావు చెప్పారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తురంగలపాలెం, జంపపాలెం, యాదగిరిపాలెం, మేలిపాక, చూచుకొండ గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు, రుక్మిణిపురం, పోతిరెడ్డిపాలెం, రేగుపాలెం, లైనుకొత్తూరు, కొక్కిరాపల్లి, పెదపల్లి, మంత్రిపాలెం, షేకాశిపాలెం, మర్రిబంద గ్రామాలకు శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ముందు జాగ్రత్తలతో పశువుల సంరక్షణ

మునగపాక, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో పశువులకు వ్యాధులు సోకే ప్రమాదముందని ముందుజాగ్రత్తలు తీసుకుని వాటిని సంరక్షించుకోవాలని పశు సంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకుడు గణేష్ పాడి రైతులకు సూచించారు. అరబుపాలెంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పశువుల పెంపకంపై గణేష్ పలు సూచనలు ఇచ్చారు. ఉపసర్పంచి దొడ్డి బుజ్జి, రాము, తదితరులు పాల్గొన్నారు.

పెంటకోటలో పశువైద్య శిబిరం

పాయకరావుపేట గ్రామీణం: పెంటకోటలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు వడ్డి శ్రీధర్, వైద్యులు సుమారు వంద పశువులకు పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరాంపురం పీఏసీఎస్ ఛైర్మన్ చిక్కాల శ్రీను పాల్గొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నాయనమ్మపాలెంలో హెరిటేజ్ ఆధ్వర్యాన గురువారం ఉచిత పశు వైద్య శిబిరం, పశు పోషణపై అవగాహన కార్యక్రమం జరిగింది. డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, పశు వైద్యులు సీహెచ్ రాము, అప్పలనాయుడు రైతులకు సూచనలు అందించారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

నక్కపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓ కె.నరేశ్ ఉపాధ్యాయులకు సూచించారు. పెదబోదుగల్లం ఉన్నత పాఠశాలను ఎంఈఓ - 2 నాగన్నదొరతో కలిసి గురువారం తనిఖీ చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.

తెప్ప బోల్తా... తప్పిన పెనుముప్పు

నక్కపల్లి:రాజయ్యపేట సముద్రతీరంలో గురువారం ప్రమాదవశాత్తు ఓ తెప్ప బోల్తా పడింది. కొత్తగా తయారు చేసిన తెప్పను మత్స్యకారులు సముద్రంలోకి తీసుకెళ్తుండగా ప్రారంభంలోనే అలల తాకిడికి బోల్తా పడింది. ఎవరికి ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కష్టాలకు తెర..

నక్కపల్లి, న్యూస్‌టుడే

నక్కపల్లి మండలంలో పలు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. దీర్ఘకాలంగా గుంతల మార్గాల్లో పడుతున్న కష్టాలకు కూటమి ప్రభుత్వం చరమగీతం పాడనుంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి అనిత చొరవతో మండలంలో ఇప్పటికే పలు రహదారులకు మోక్షం కలిగింది. తాజాగా మరో రెండు ప్రధాన రహదారులకు నిధులు మంజూరు చేయించారు. దీని ద్వారా దాదాపు 17 కిలోమీటర్ల మేర రోడ్డు బాగుపడనుంది. వీటికి గత వైకాపా పాలనలో ఎలాంటి నిధులు కేటాయించలేదు. కనీసం మరమ్మతు చేపట్టలేదు.

మంజూరైన రోడ్లు ఇవీ: ★ సారిపల్లిపాలెం నుంచి జానకయ్యపేట, పెదతీనార్ల మీదుగా రాజయ్యపేట వరకు 7 కిలోమీటర్ల దూరానికి రూ. మూడు కోట్లు. ★ నెల్లిపూడి నుంచి ఉద్దండపురం, గుల్లిపాడు మీదుగా తిరుపతిపాలెనికి రూ. 3.5కోట్లు.

సీహెచ్‌ఎల్‌పురం వద్ద చెరువులా రోడ్డు

త్వరలోనే పనులు: ప్రధానంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారి సమస్యలను గుర్తించి మంత్రి అనిత సూచనలతో ప్రతిపాదనలు వెళ్లగా, వీటికి నిధులు వచ్చాయి. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ నడుస్తోంది. ఇవన్నీ పూర్తికాగానే పనులు మొదలవుతాయి, వీలైనంత త్వరగా పనులు పూర్తిచేస్తాం.
– కె.వి.రామన్, ఏఈ, ర.భ.శా.

వంతెన సరే.. ఇరువైపులా రహదారులేవి?

అవసరం లేకపోయినా నిధుల వరద పారించే జలవనరులశాఖ అధికారులు అవసరమైన వంతెనను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేకపోయారు. వంతెన నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు అప్రోచ్ నిర్మాణం జోలికి పోలేదు. రైతులకు ఉపయోగపడే విధంగా వంతెన నిర్మించారని ఆనందం వ్యక్తంచేసేలోగా అసంపూర్తిగా వదిలేశారని విచారం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, అచ్యుతాపురం

యర్రవరంలో నిర్మించిన వంతెన

మొంథా తుపాను ధాటికి కురిసిన భారీ వర్షాలకు వంతెన అవతల పొలాలు ముంపునకు గురయ్యాయి. మండలంలోని యర్రవరం, ఉప్పవరం గ్రామాల పరిధిలో రైతులకు ఉపయోగపడే విధంగా గొరికపాలెంగెడ్డపై రెండు వంతెనలు నిర్మించాలని 2008లో జలవనరులశాఖ అధికారులు నిధులు మంజూరు చేశారు. ఉప్పవరం సమీపంలో వంతెనను నిర్మించి రైతుల కష్టాలను తీర్చింది. యర్రవరంలో వంతెన నిర్మించినా అప్రోచ్ రోడ్డు లేక ఇది నిరుపయోగంగా మారింది. 12 ఏళ్ల నుంచి జలవనరులశాఖ అధికారులు ఇక్కడి రోడ్డు నిర్మించాలని కోరుతున్నా పట్టించుకోలేదు. 500 ఎకరాల పరిధిలో పండే పంట ఉత్పత్తులను గ్రామానికి తీసుకురావడానికి రైతులు అవస్థలు పడుతున్నారు.

జూదం నిర్వహిస్తే చర్యలు

పాయకరావుపేట: జూదం నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ అప్పన్న హెచ్చరించారు. సమాచారం ఇచ్చిన వారికి బహుమతి ఇస్తామన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

వేలం ప్రకటన

... 21-11-2025 ఉదయం గం. 10.30ని ...

షెడ్యూల్ ఆస్తి వివరములు

ప్రభుత్వ విలువ: రూ. 15,00,000/-
అమీన్ విలువ: రూ.30,00,000/–
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొణతాల శ్రీనివాసరావు, అడ్వకేటు
దాడి భోగలింగం స్ట్రీట్, అనకాపల్లి.
సెల్: 9505522333
మరియు
వాడపల్లి అన్నపూర్ణయ్య, అడ్వకేటు
యలమంచిలి. సెల్: 9247159149

గవరపాలెం పాఠశాలలో తాగునీటికి ఇబ్బందులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి): పట్టణంలో జీవీఎంసీ గవరపాలెం బాలికోన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు పనిచేయకపోవడంతో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ పూర్తిగా మరమ్మతులకు గురైంది. ఈ విషయాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మి 80వ వార్డు తెదేపా నాయకుడు బీఎంకే జోగినాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయులతో కలసి గురువారం ఆయన ఆర్వో ప్లాంటును పరిశీలించారు. గతంలో డైనింగ్ హాల్ పూర్తిగా నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు తరగతి గదుల ముందే భోజనాలు చేస్తున్నారని, నిర్మాణాన్ని పూర్తి చేసేలా చూడాలని కమిటీ ఛైర్మన్ ఆయన వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్వో ప్లాంటును పరిశీలిస్తున్న తెదేపా నాయకుడు జోగినాయుడు, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్

పేదలకు అండగా ప్రభుత్వం

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని శతకం పట్టు, దాడివీధి, బుద్ధ రాందాసు వీధుల్లోని 10 మందికి రూ. 5.28 లక్షల విలువైన సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, పార్టీ 80వ వార్డు ఇన్‌ఛార్జి జోగినాయుడు పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న పీలా

★ సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు పీలా శంకుస్థాపన చేశారు. దేవస్థానం ఛైర్మన్ బొడ్డేడ మురళి, ఈవో బి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

షర్మిల దృష్టికి బల్క్‌డ్రగ్ సమస్య

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను పీసీసీ అధ్యక్షురాలు షర్మిల దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ గుమ్మెళ్ల గోవిందరావు గురువారం తెలిపారు. విజయవాడలో షర్మిలను కలిసి వినతిపత్రం ఇచ్చి ఇక్కడి సమస్యలు వివరించినట్లు వెల్లడించారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: గ్రామాలో సమస్యలను గుర్తించడంతోపాటు వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. అభివృద్ధి పనులపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పడిపోతున్నా.. పట్టించుకోరా!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కూండ్రం గ్రామం వద్ద రహదారికి పక్కగా విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోతుండటంతో భయాందోళనలు నెలకొంటున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో కొన్నిచోట్ల విద్యుత్తు స్తంభాలు పక్కగా ఒరిగిపోతున్నాయి. ఏదైనా ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

కూండ్రం వద్ద రహదారి పక్కన ఒరిగిన స్తంభం

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతల పండగలు

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట మండలం చింతలపాలెం, ఏనుగుతుని గ్రామాల్లో పసరమారెమ్మ, దుర్గాలమ్మ పండగలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఊరేగింపుతో గ్రామ పొలిమేరలోని పసరమారెమ్మ దేవాలయం చేరుకొని ఘటాలను, నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కొత్తూరు పంచాయతీ ఎన్‌జీఓ కాలనీలోని సిద్ధి వినాయక, అభయాంజనేయ, దత్తాత్రేయ, షిర్డీ సాయిబాబా మందిరాల సముదాయం 16వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దత్త ఉపాసకులు నూకల ప్రభాకర శర్మ పాల్గొని ప్రవచనాలు చెప్పారు. డైట్ విద్యా సంస్థల అధినేత దాడి రత్నాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ అధ్యక్షుడు ఆళ్ల అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి డాక్టర్ ఆర్.ఆర్. సత్యనారాయణ, ప్రధాన అర్చకులు ఆరవెల్లి వేంకట దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: గొడిచెర్ల శివాలయంలో స్వామికి లక్ష పత్రి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: తోటాడ, గవర్ల అనకాపల్లిలలో భక్తుల విరాళాలతో చేపట్టిన మరిడిమాంబ ఆలయ ప్రాంగణంలో పోతురాజుబాబు విగ్రహ నిర్మాణానికి గురువారం గ్రామపెద్దలు భూమిపూజ చేశారు. గ్రామపెద్ద దొడ్డి కోటేశ్వరరావు, మాజీ సర్పంచి పొలమరశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గొడిచెర్లలో పూజలనంతరం స్వామివారు

అనకాపల్లి గ్రామీణం: సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రంలో కార్తిక బహుళ పాడ్యమి పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో నవగ్రహ యాగం నిర్వహించారు. భక్తులకు క్షేత్ర ట్రస్టీ ఆంజనేయరాజు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: దిబ్బపాలెం సెజ్‌కాలనీలో శివాలయంలో కార్తికపౌర్ణమి సందర్భంగా రాత్రి అంతా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు నిర్వహించడంతోపాటు జ్వాలాతోరణం, స్వామి కల్యాణం భక్తిశ్రద్ధలతో జరిపారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: బాపిరాజు కొత్తపల్లిలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రామాలయం వద్ద గౌరీపరమేశ్వరులను నిలిపారు. సర్పంచి లింగన్నాయుడు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.


సిరసపల్లిలో నవగ్రహ యాగం


దిబ్బపాలెంలో పూజలకు హాజరైన భక్తులు

బహిరంగ ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన **సిరసపల్లి అప్పారావు గారి కు॥డు షణ్ముకరాజు** నాకిచ్చిన భోగట్టాపై యీ దిగువ షెడ్యూలు దాఖలు ఆస్తి కొనుగోలు చేయుటకుగానూ, ఆస్తికి హక్కుదారులు అయిన **కంఠమునేని పిచ్చయ్యగారి కు॥డు రామచంద్రరావు** గారితో సంప్రదింపులు జరిపిన పిదప నా క్లయింటు తేది. 21-12-2024న రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) అడ్వాన్సుగా చెల్లించి క్రయపురోణీ పొందినాడు. సదరు ఆస్తి కంఠమునేని రామచంద్రరావు గార్కి వారసత్వరీత్యా దఖలుపడి ఉన్నందున నా క్లయింటు ముందు జాగ్రత్త చర్యగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సదరు రామచంద్రరావు కాక మరి ఇతర వారసులు ఎవరున్ననూ ఈ ప్రకటన తేదీ లగాయుతు 15 రోజులులోగా నా క్లయింటుకు గానీ, నాకు గానీ సమగ్రమైన పత్రములతో తెలియపరచవలెను. అట్లుకానిచో నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సదరు రామచంద్రరావే పూర్తి హక్కుదారుడు అని, ఆయనచే రిజిస్ట్రీ క్రియచీటి పొందగలడని తెలియపరచడమైనది. తదుపరి ఎటువంటి క్లయిమ్స్/అభ్యంతరాలు వచ్చిననూ నా క్లయింటును బంధించజాలవని ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరం: అనకాపల్లి జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్, లంకెలపాలెం సబురి, అనకాపల్లి మండలం, గ్రేటరు విశాఖలో చేరిన రాజుపాలెం రెవిన్యూ గ్రామము తాలూకా జిరాయితీ పట్టా మెట్టు సర్వేనెం. 94లో భాగం లేఅవుట్ కాబడిన ప్లాను ప్రకారం ప్లాటు నెం. 4రు, 217 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలంకు హద్దులు:

తూర్పు: S.No. 95, 41; **దక్షిణం:** ప్లాటు నెం. 8; **పడమర:** 30 అడుగుల రోడ్డు; **ఉత్తరం:** సర్వేనెం. 41 కొండఅంగడి.

MAJJI SRINIVASA RAO, Advocate
D.No. 3-60, 3rd Street, Sarada Nagar, Kotturu Panchayat, Anakapalle. Cell: **9866597557**

మేమున్నాం.. మీకు తోడుగా
అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: గవరపాలెంలోని దాసరిగెడ్డ రోడ్డులో కుళాయి నీరు క్లోరినేషన్ చేయడం లేదు. బురదగా వస్తోంది. – **ఆడారి విజయ్‌కుమార్, అనకాపల్లి,** ✓: క్లోరినేషన్ చేస్తున్నాం. ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
– **హరీష్, జీవీఎంసీ తాగునీటి విభాగం ఏఈ**

?: మంగవరం ఎస్సీ కాలనీలో కాలువలు, రహదారులు, విద్యుద్దీపాలు వంటి వసతులు కల్పించాలి. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేక కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు. – **కృష్ణ, కాలనీ వాసి,** ✓: అధికారులు, పాలకులతో చర్చించి వసతుల కల్పనకు కృషి చేస్తాం. – **కొండలరావు, కార్యదర్శి**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: మండలంలోని కందిపూడి ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. – **అప్పారావు, స్థానికుడు,** ✓: వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. – **కె.డేవిడ్, డిప్యూటీ ఎంపీడీవో**

అచ్యుతాపురం: ?: మోసయ్యపేటలో చెత్తను నిరంతరం తొలగించడంలేదు. వర్షాలకు ఇది కుళ్లిపోయి దుర్గంధం వస్తుంది. –**శ్రీనివాసరావు, మోసయ్యపేట,** ✓: చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. – **శ్రీను, పంచాయతీ కార్యదర్శి, మోసయ్యపేట**

మునగపాక, న్యూస్‌టుడే: ?: మునగపాక మధ్య వీధి పెంటకోట శ్రీనివాసరావు ఇంటి సమీపంలో తాగునీటి పైపునకు రంధ్రం పడి నెల రోజులుగా నీరంతా వృథాగాపోతుంది. పంచాయతీ సిబ్బంది పట్టించుకోలేదు. – **సత్తిబాబు, స్థానికుడు,** ✓: మధ్యవీధిలో రంధ్రం పడిన పైపును తొలగించి సింథటిక్ పైపు ఏర్పాటుచేస్తాం. తాగునీటి వృథాను అరికడతాం. – **దిమ్మల అప్పారావు, సర్పంచి మునగపాక**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట మండలం వెంకటనగరంలో వంతెనకు సమీపంలో చెత్త పేరుకుపోయింది. దీనివల్ల దుర్వాసన వస్తోంది. పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి. – **రాజు, స్థానికుడు,** ✓: చెత్త తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తాం. పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం. – **వంకా రమణ, సర్పంచి**

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని లింగాలతోట కాలనీకి వెళ్లే దారిలో ప్రధాన రహదారిలో విద్యుద్దీపాలు వెలగడం లేదు. కొన్ని నెలలుగా ఈ సమస్య వేధిస్తోంది. – **లెక్కల గోవింద్‌నాయుడు, కాలనీవాసి,** ✓: సిబ్బందితో చర్చించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – **డేవిడ్, డిప్యూటీ ఎంపీడీవో**

మెరుగ్గా సంపద కేంద్రాల నిర్వహణ

ఎస్.రాయవరం: గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలను మెరుగ్గా నిర్వహించాలని డివిజన్ అభివృద్ధి అధికారిణి నాగలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మీనాకుమారి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు నిత్యావసర సరకుల పంపిణీ

కశింకోట, న్యూస్‌టుడే: తాళ్లపాలెం శివారు బంగారయ్యపేటలో తుపాను కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులకు గురువారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. మధ్యంతర భృతి కింద 18 మంది లబ్ధిదారులకు వీటిని అందించారు. కూటమి నాయకులు కర్రి సత్యనారాయణ, ఉల్లింగల రమేష్, ఆంధ్ర ప్రసాద్ పాల్గొన్నారు.

భాజపాను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు కార్యకర్తలను కోరారు. స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో గతంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి హాజరైన బాధితులకు గురువారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మోదీ నాయకత్వం వల్ల దేశం అభివృద్ధి ఏ విధంగా దూసుకెళ్తుందనే విషయం ప్రజలకు వివరించాలన్నారు. భాజపా నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో నిరంతరం ఉండాలన్నారు. భాజపా నాయకులు కూండ్రపు నాయుడుబాబు, వర్మ, అగ్గాల హనుమంతరావు, అనురాధ, గురునాథ్ పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందిస్తున్న భాజపా నాయకులు


150 జాగృతి గీతం వందేమాతరం!
వందేమాతరం గీతానికి 150 వసంతాలు
భారతదేశ ఖ్యాతిని, ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన "వందేమాతరం జాతీయగీతం" దిగ్విజయంగా 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా
అందరికీ శుభాకాంక్షలు
శ్రీమతి M. తబిత
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్
గవర్నమెంట్ B.C. కాలేజీ హాస్టల్, అనకాపల్లి

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

పండగ చిత్రం.. వర్ణశోభితం

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఉత్సవాల ఆచార వ్యవహారాలు, సందడి అంతా విద్యార్థులు గీసిన చిత్రాల్లో వర్ణశోభితంగా అలరించింది. స్థానిక నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో 'ఈనాడు' ఆధర్యంలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు గురువారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు గీసిన బొమ్మలు వారి ప్రతిభకు అద్దం పట్టాయి. స్కూల్ అకడమిక్ డీన్ శేషుకుమార్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు ధన, లలిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి. సాయి శివతేజ, ఎం. హేమంత్, ఎన్. మెర్సీకి ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి

దీపావళి అంటే మాకిష్టం

చోడవరం, న్యూస్‌టుడు: పండగలపై తమకున్నమక్కువను విద్యార్థులు చక్కగా చిత్రాల రూపంలో ఆవిష్కరించారు. అద్భుతంగా బొమ్మలు గీసి ఆకట్టుకున్నారు. పట్టణంలోని మహతి స్కూల్‌లో విద్యార్థులకు గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. బాలలకు ఎంతో ఇష్టమైన దీపావళి కాంతులు కాగితాలపై ఉట్టిపడేలా చిత్రాలు గీశారు. ఈ పోటీల్లో సిహెచ్. మనోజ్ఞ, కె.హర్షశ్రీ సోమేష్, వి.హేమవర్షిణిలు విజేతలుగా నిలిచారు. వీరికి మహతి స్కూల్ ప్రిన్సిపల్ పిన్నంరాజు ఉష బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు.

పండగలపై మక్కువతో చిత్రాలు వేస్తున్న చిన్నారులు

విజేతలతో మహతి స్కూల్ ప్రిన్సిపల్ ఉష

నీళ్లకోసం ఎళ్లుగా..

ముందుకు సాగని కాలువ పనులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లాలోనే అతిపెద్ద జలాశయాల్లో పెద్దేరు జలాశయం ఒక్కటి. జలాశయం పరిధిలో మాడుగుల, రావికమతం, బుచ్చెయ్యపేట, చోడవరం మండలాలకు సుమారుగా 19వేల ఎకరాలు సాగునీరు అందించాల్సి ఉంది. కుడికాలువ మొత్తం 29కి.మీ. ఉంది. అందులో ఒక్క కిలోమీటరు మేర కూడా కాంక్రీటు వేయలేదు. కాలువ చివరివరకు తవ్వక పోవడం, ఆధునికీకరణ పనులు చేపట్టక పోవడంతో ప్రస్తుతం అధ్వానంగా మారింది. ఎడమ కాలువ పరిస్థితి కూడా అదేరీతిలో ఉంది. దాదాపు 17 సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుందంటే సాగునీటి వ్యవస్థపై పాలకులు, అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.


పెద్దేరు జలాశయం

పనుల ప్రారంభానికి ఎదురుచూపులు..

కాలువల వ్యవస్థ ఆధునికీకరణకు 2023 ఏప్రిల్‌లో సంబంధిత అధికారులు ఆర్ఎమ్‌సీ, రాచకట్టు ఛానల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. దీంతో 2023 చివరిలో సుమారుగా రూ.84 కోట్ల నిధులు మంజూరవడంతో పనులు ప్రారంభించారు. ఇంతలో ఎన్నికలు రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తదనంతరం కొత్త ప్రభుత్వం వచ్చాక ఎలాంటి పురోగతి జరగలేదు. కొంతకాలం వరకూ పొక్లెయిన్లు, యంత్రాలు జలాశయం వద్దనే ఉండిపోయాయి. గత జనవరిలో వేరే పనుల నిమిత్తం గుత్తేదారువాటిని అక్కడి నుంచి తరలించారు. నిర్మాణ పనుల కోసం తీసుకొచ్చిన ఇసుక, పిక్క అక్కడే ఇప్పటికీ అక్కడే గుట్టలుగా పడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ఉన్నతాధికారులతో మాట్లాడి మళ్లీ సుమారుగా రూ.69కోట్లు మంజూరు చేయించినట్లు గత జులైలో తెలిపారు. ఈ ఖరీఫ్ పూర్తవగానే డిసెంబర్‌లో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ నెలాఖరులోగా పంటలు 90శాతం కోత దశకు చేరుకుంటాయి. ఈ లోగా పనులు ప్రారంభిస్తారని రైతులు ఆశగా చూస్తున్నారు.

మూడేళ్లుగా నిరీక్షణ..

మూడేళ్ల నుంచీ కాలువల ఆధునికీకరణ పనులు చేయిస్తామన్న సాకుతో రబీ సాగుకు నీరివ్వడం లేదు. ఈ ఏడాదైనా ఎమ్మెల్యే చెప్పినట్లు పనులు డిసెంబర్‌లో ప్రారంభించాల్సి ఉంది. కానీ దీనికి సంబంధించి ఇప్పటికీ అధికారికంగా ఎలాంటి సమాచారం వెలువడలేదు. అన్నీఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు జలాశయం రాచకట్టు రైతుల దుస్థితి ఉంది. జలాశయంలో పూర్తిస్థాయిలో నీరున్నా ఏదొక పనులు చేయిస్తామని నీరు ఇవ్వట్లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు, పాలకుల తీరుతో విసుగెత్తిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయిదు రోజులుగా గొంతెండుతోంది

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన చోడవరం పట్టణంలో అయిదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ చర్యలు సకాలంలో చేపట్టకపోవడంతో ప్రైవేట్ నీటిసరఫరా కేంద్రాలపై ఆధారపడుతున్నారు. జల్‌జీవన్‌మిషన్‌లో భాగంగా జన్నవరం సమీపంలోని పెద్దేరు నది వద్ద ఏర్పాటు చేసిన వనరు నుంచి నీటిని పంపింగ్ చేస్తారు. దీనికి సంబంధించి తాగునీటి గొట్టాలు దెబ్బతినడంతో పనులు నేటికీ కొలిక్కిరాలేదు. దీంతో గురువారం కూడా నీటి సరఫరా జరగలేదు. పంచాయతీ తాగునీటి విభాగం నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోయారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని, నాలుగు చోట్ల టాంకర్లతో తాగునీటిని గురువారం అందించామన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: బాహుబలి, ఆడి2: మాస్ జాతర ఆడి3: డ్యూడ్ బంగారాజు: మాస్ జాతర, రాజు: బాహుబలి
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కె.రాంప్ సాయిలక్ష్మి: బాహుబలి, పూర్ణ: మాస్ జాతర

గంజాయి నిందితుల కదలికలపై డేగకన్ను

చీడికాడ, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణాతోపాటు నిందితుల కదలికపై నిరంతరం దృష్టి సారించాలని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చీడికాడ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆమె సందర్శించారు. స్టేషన్‌లో దస్త్రాలు, ఆవరణను పరిశీలించారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తిచేయాలని ఎస్సై సతీష్‌కు సూచించారు. స్టేషన్‌సిబ్బంది, మహిళా పోలీసులతో మాట్లాడారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఐ పైడపునాయుడు, ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రావణి, సీఐ పైడపునాయుడు తదితరులు

అ వీ ఇ వీ

ఆర్టీసీ కాంప్లెక్సులో పోలీసుల నిఘా

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కృష్ణదేవిపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పోలీసులు నిఘా పెట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమానితులను గుర్తించడంతోపాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కళాశాల విద్యార్థినులను ఆకతాయిలు అల్లరి చేస్తున్నారన్న తల్లిదండ్రుల ఫిర్యాదుతో పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

వేమాలమ్మ జాతర ప్రారంభం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వేములపూడిలో వేమాలమ్మ తల్లి జాతర గురువారం ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు వరుసగా 'గుడివెనుక నా స్వామి', 'కంటే కూతుర్నే కనాలి', 'శ్రీకారం' నాటకాలు ప్రదర్శితం కానున్నాయి. పెద్ద జాగారం సందర్భంగా 10వ తేదీన కోలాటాలు, చిటికెల భజనలు, కాంతారా నృత్యం, శక్తి వేషాలు, కోబ్రా, కోయ డ్యాన్సులు, మహిళల తీన్మార్, 11న మధ్యాహ్నం ఎడ్లబండ్ల పరుగు పోటీలు, రాత్రికి డాన్స్ బేబీ డ్యాన్స్, నేల డ్యాన్స్‌లు, డీజే నృత్యాలు కొనసాగనున్నాయి.

80 మందికి కంటి పరీక్షలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : స్థానిక మహిళామార్టు వద్ద విజన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 80 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 54 మందిని శస్త్రచికిత్సలకు విశాఖపట్నం తరలించామని క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వనీకుమార్ తెలిపారు. చిన్న సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశామన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : బోయిలకింతాడ విద్యుత్ ఉపకేంద్రంలోని ఎం.అలమండ ఫీడర్ ద్వారా 24 గంటలు విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన పనులు శుక్రవారం జరుగుతాయని ఏఈఈ కర్రి శంకర్రావు తెలిపారు. దీంతో ఫీడర్ పరిధిలోని ఎన్.గజపతి నగరం, ములకలాపల్లి, ఎం.అలమండ, కొత్తపెంట గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని తట్టబంద ఉపకేంద్రం పరిధిలోని గొంప ఫీడర్‌లో శుక్రవారం ఆర్‌డీఎస్ఎస్ పనులు చేపడుతున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ నర్సీపట్నం ఏఈ ఎ.వి.ఎన్.ఎం అప్పారావు చెప్పారు. గొంప గ్రామానికి శుక్రవారం ఉదయం 9 గంటలు మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్తు సరఫరాను ఉండదన్నారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పి.దివ్య, పి.జయశ్రీ వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా వృత్తి విద్య శాఖాధికారి కార్యాలయంలో 'రాజ్యాంగ దినోత్సవం' అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాలలో ప్రిన్సిపల్ బి.వి.పద్మావతి, అధ్యాపకులు గురువారం విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.

మందుబాబులను పట్టించిన డ్రోన్

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: బహిరంగంగా మద్యం., గంజాయి తాగే వారిని గుర్తించేందుకు గ్రామీణ సీఐ ఎల్.రేవతమ్మ గురువారం డ్రోన్ కెమెరాతో గబ్బాడ, గురందరపాలెం, ఏటిగ విరంపేట ప్రాంతాల్లో నిఘా ఉంచారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఆరుగుర్ని డ్రోన్ గుర్తించింది. పోలీసుల రాకను గమనించిన వారంతా పారిపోయేందుకు ప్రయత్నించగా.. వెంబడించి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ చెప్పారు.

విద్యార్థులకు మొక్కల పంపిణీ

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మొక్కల పెంపకంపై ఆసక్తి పెంచి పర్యావరణాన్ని కాపాడేందుకు విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్నామని జీవనవృక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రమణబాబు తెలిపారు. గురువారం వజ్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్‌పర్సన్ భారతి, ట్రస్ట్ కార్యదర్శి సూరిబాబు ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నర్సీపట్నం నియోజకవర్గంలో 11 మందికి రూ.5,47,537 మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని చెక్కుల రూపేణా సభాపతి అయ్యన్నపాత్రుడు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటి వరకు 102 మందికి రూ.కోటికి పైగా సాయం అందజేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు. తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కు ఇస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

ప్లాంటును ప్రారంభిస్తున్న విజయ్

ఆర్వో ప్లాంటు ఏర్పాటు హర్షణీయం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రోటరీక్లబ్ రూ.2 లక్షలతో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయడం హర్షణీయమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. పట్టణంలోని జడ్పీ హైస్కూల్ (తురక బడి)లో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. దాతలు దంగేటి సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వరరావును సత్కరించారు. ఎంఈవో నాగేంద్ర, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ నాగేంద్రరాజు, అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూరుకుపోయిన జీడి పిక్కల వ్యాను

రావికమతం, న్యూస్‌టుడే: ఆర్‌ఈసీ మార్గంలో దాసరయ్యపాలెం వద్ద గురువారం రాత్రి జీడి పిక్కల లోడుతో వెళుతున్న వ్యాను గుంతలో కూరుకుపోయింది. నర్సింగపల్లి నుంచి మేడివాడకు జీడిలోడుతో వస్తున్న క్రమంలో నిలిచిపోవడంతో రోడ్డుపై వాహనాలు బారులుతీరాయి. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. రావికమతం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. రాత్రి 8 గంటల సమయంలో భారీ క్రేన్‌ను తీసుకొచ్చి గుంతలో కూరుకుపోయిన వ్యానును అతి కష్టం మీద బయటకు తీశారు. దీంతో వాహనాలు ముందుకు కదిలాయి.

రోడ్డుపై ఆగిపోయిన వాహనం

ఇరుక్కుపోయిన వాహనం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం రోడ్డు మధ్యలో ఓ వ్యాన్ ఇరుక్కుపోయింది. ఇక్కడ భారీ గుంతలు ఉన్నాయి. వాహనాలు వెళుతుంటే అదుపు తప్పి రోడ్డుకు తగిలేస్తున్నాయి. గుంతలు దాటి ముందుకు కదలలేక వాహనాలు మొరాయిస్తున్నాయి. వడ్డాది నుంచి రావికమతం వైపు లోడుతో వెళుతున్న వ్యాను గుంతలో ఇరుక్కుపోయింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. తర్వాత అతికష్టం మీద వాహనాన్ని అక్కడి నుంచి కదిలించారు.

గుంతలో నుంచి బయటకి రాని వ్యాన్

సీసీరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

గొలుగొండ, న్యూస్‌టుడే: ఏళ్లుగా రాకపోకలకు అవస్థలు పడుతున్న పాతమల్లంపేట శివారు అచ్చియ్యపేట వాసులకు ఎట్టకేలకు రహదారి కష్టాలు తీరనున్నాయి. శాసన సభాపతి అయ్యన్నపాత్రుడి చొరవతో రూ.4.30 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సొమ్ముతో సర్పంచి ఆదిలక్ష్మి, తెదేపా సీనియర్ నాయకులు నానాజీ, ఆనంద్ తదితరులు గురువారం పనులు ప్రారంభించారు.

నియోజకవర్గస్థాయి పోటీల్లో సత్తా

రోలుగుంట, న్యూస్‌టుడే: అనకాపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బంటు జనని అనే విద్యార్థిని చోడవరం నియోజకవర్గం తరపున విజేతగా నిలిచింది. దీంతో జనని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.అప్పలరాజు తెలిపారు. ఈమేరకు విజేత ఆమెను గణితశాస్త్ర అధ్యాపకుడు సాయితో పాటు ఇతర అధ్యాపక సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

జననిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఇంటింటికీ తాగునీరు ఇవ్వండి

చోడవరం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు అందించాలంటూ గోవాడ, అంబేరుపురం సర్పంచులు ఏడువాక అమ్మియ్యమ్మ, కార్లె ఈశ్వరమ్మలు జల్‌జీవన్ మిషన్ పనులు పర్యవేక్షించేందుకు వచ్చిన జిల్లా అధికారుల బృందాన్ని కోరారు. జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి ఈ.సందీప్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఆర్‌ఈవో జె.అనిల్‌కుమార్ బృందం గురువారం గోవాడ, అంబేరుపురం పంచాయతీల్లో పర్యటించింది. అధికారుల బృందానికి గోవాడలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మన్, సర్పంచి తనయుడు ఏడువాక వెంకట సత్యారావు మాట్లాడుతూ ఇంటింటి వెంటనే కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అల్లు సూర్యనారాయణ, ఏఈ నర్సింహరావు, ఈవోఆర్‌డీ (ఇన్‌ఛార్జి)సత్యనారాయణ, ఏడువాక సత్యారావులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి, అధికారులు

తుపాను నష్టాలపై క్షేత్రస్థాయి పర్యటన

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో మొంథా తుపానుకు దెబ్బతిన్న ఇళ్లు, పంట పొలాల పరిశీలనకు అధికారులు బృందం గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించింది. ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ, హౌసింగ్, ఐసీడీఎస్ అధికారులు నాగాపురం, కొంగశింగి, ఏఎల్‌పురం, చోద్యం, గైరంపేట, విప్పలపాలెం, కొత్తమల్లంపేట, పాతమల్లంపేట గ్రామాల్లో ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్ర భవనాలను పరిశీలించారు.

పీఏసీఎస్‌లో మలివిడత విచారణ

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని జానకిరాంపురం పీఏసీఎస్ సస్పెండైన కార్యదర్శి బోలెం రామకృష్ణ ఫిర్యాదు మేరకు సొసైటీలో గురువారం మలివిడత విచారణ నిర్వహించారు. వేతన బకాయిలు చెల్లించేందుకు కొంతమంది సహకార సిబ్బంది తనవద్ద నగదు తీసుకున్నారంటూ రామకృష్ణ ఇటీవల కలెక్టరుకి స్పందన ద్వారా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు ఎలమంచిలి డివిజినల్ సహకారశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టరు ప్రశీద్‌కుమార్‌ను విచారణాధికారిగా నియమించారు. ఇందులో భాగంగానే ఈనెల 4న తొలివిడత విచారణ జరగగా, మలివిడత విచారణలో భాగంగా మరో సీనియర్ ఇన్‌స్పెక్టరు జగన్నాథం హాజరై తమ వాదనను వినిపించారు. ఇందుకు సంబంధించి తుది నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని ప్రశీద్‌కుమార్ తెలిపారు.

శ్రమదానంతో తుప్పల తొలగింపు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : బోయిలకింతాడలోని దుర్గాదేవి అమ్మవారి గుడికి వెళ్లే మార్గాన్ని రైతులంతా శ్రమదానంతో గురువారం బాగు చేశారు. ఈ రోడ్డు తుప్పలు, డొంకలతో నిండిపోయింది. దీంతో వాటిని శ్రమదానంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు కడిమి నాగేశ్వర్రావుతో పాటు రైతులు అప్పారావు, అచ్చంనాయుడు, శ్రీను, రామారావు, బంగారమ్మ, చిట్టిబాబు, చెల్లియ్యమ్మ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

రోలుగుంట: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరపున తమకు సముచితమైన స్థానం కల్పించి అధిక సీట్లు కేటాయించాలని జిల్లా భాజపా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం రోలుగుంటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ డైరెక్టరు కర్రి తమ్మునాయుడు, మండల ప్రధానకార్యదర్శి మామిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: టెలికాం సలహా కమిటి ఉమ్మడి జిల్లాకు చోడవరం నియోజకవర్గానికి చెందిన భాజపా నాయకుడు గల్లా రాజేశ్వరరావును నియమించారు. ఈ మేరకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం.రమేష్ గురువారం అనకాపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు.

కోహ్లి జన్మదిన వేడుకలు

చీడికాడ, న్యూస్‌టుడే: క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి చీడికాడలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఫ్లెక్సీలతో ప్రధాన రహదారిలో ర్యాలీ చేశారు. అనంతరం చీడికాడ బస్టాండ్ కూడలిలోని సామాజిక భవనం వద్ద యువత, చిన్నారులు కలిసి కేక్ కటింగ్ చేశారు.

చీడికాడలో కేక్ కోస్తున్న యువకులు

జ్యోతిర్మయిబాబా శతజయంతి ఉత్సవాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జ్యోతిర్మయిబాబా శతజయంతి ఉత్సవాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కోమల్లపూడి శివారు అమరపురి వద్ద గల ఆశ్రమంలో డిసెంబరు 4న బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ, జ్యోతిర్మయి ట్రస్టు ఛైర్మన్ కృష్ణయ్య చౌదరి తదితరుల చేతుల మీదగా ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆశ్రమం వద్ద మౌలికవసతుల కల్పన కోసం ఎంపీ సి.ఎం రమేష్ రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ప్రభుత్వ ఉద్యోగుల కార్తీక వనసమారాధన గురువారం వైభవంగా జరిగింది. వాకపల్లి సమీపంలోని వనక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.వి.సువర్ణరాజు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాదు, పరిపాలనాధికారి లక్ష్మీనారాయణతో పాటు కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు తదితరులంతా పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యోగులంతా ఆట, పాటలతో ఆనందంగా గడిపారు. టగ్గాఫ్ వార్, కుర్చీ ఆట, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

బహుమతులు సాధించిన ఉద్యోగులతో ఎంపీడీఓ సువర్ణరాజు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో పెద్దేరుపై డైవర్షన్ రోడ్డు ఇటీవల వర్షాలకు దెబ్బతిన్నది. కాజ్‌వే పక్కన అప్రోచ్ రోడ్డు కొంతభాగం కోతకి గురైంది. ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. – **ఆది రమేష్, వడ్డాది,** ✓: డైవర్షన్ రోడ్డుపై తాత్కాలికంగా పనులు చేయించి రాకపోకలను పునరుద్ధరిస్తాం. వెట్‌మిక్స్ వేసి గుంతలను పూడ్చిస్తాం. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన తర్వాత పక్కాగా కాంక్రీటు పనులు పూర్తిచేస్తాం. – **సాయి శ్రీనువాస్, ఆర్అండ్‌బీ ఇంజినీరు, మాడుగుల సెక్షన్**

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట కూడలి వద్ద దారగెడ్డపై పాత వంతెనకు నాలుగు వైపులా ఏర్పాటు చేసిన రక్షణ గోడలు కొట్టుకుపోయాయి. – **రామకృష్ణ, స్థానికుడు,** ✓: ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం. – **ప్రసాదరావు, జేఈ, ర.భ.శా.**

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని జి.కొత్తపల్లి-పెదగోగాడ ఆర్అండ్‌బీ మార్గంలో గెడ్డ వద్ద వంతెనపై తుప్పలు ఎట్టకేలకు తొలగించారు. ఇక్కడ తుప్పలు దట్టంగా పెరగడంతో 'వంతెనపై తుప్పలు.. తప్పని తిప్పలు' శీర్షికతో జులై 29న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు తుప్పలు తొలగించడానికి చర్యల తీసుకోవడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: పప్పుశెట్టిపాలెం దరి కొండపై నుంచి వచ్చే వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. ఇరువైపులా కాలువలు తీయకపోవడంతో కల్వర్టుకు పది మీటర్ల దూరంలో నీరంతా రోడ్డుపై నిలుస్తుండటంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై గత నెల 22న 'కల్వర్టు ఇక్కడ.. ప్రవాహం అక్కడ!' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాలువ తవ్వి రోడ్డుపై నీరు చేరకుండా చర్యలు చేపట్టారు.

ట్యాంకు ఎక్కి నిరసన

నిరసన తెలుపుతున్న మహిళలు

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిరంతర తాగునీటి సరఫరా కోసం నిర్మించిన పథకాలు ఉపయోగపడటంలేదని దీంతో కిలోమీటర్ల దూరం నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని మండలంలోని ఎన్.కొత్తూరు శివారు గొల్లపేట, మునిపల్లి గ్రామాలకు చెందిన మహిళలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. గొల్లపేటలో రూ.22లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ట్యాంకు పైకెక్కి ఖాళీబిందెలతో నిరసన తెలిపారు. రూ.22లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ ట్యాంకు ద్వారా రెండు రోజులు మాత్రమే నీరు వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.

కాఫీ పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన

శెట్టిపాలెంలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మాకవరపాలెం: శెట్టిపాలెంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటుకు జీపీడబ్ల్యూ అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయనున్నట్లు డివిజన్ ప్రధాన అధికారి శ్రీకమల్, అమృత్‌సందీప్, సన్నిబాబు, జీసీసీ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, సహాయక మేనేజర్ విశ్వనాథ్ చెప్పారు.

పోటీతత్వం విజయానికి మార్గం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పోటీతత్వంతో ముందుకు సాగినప్పుడే విజయాలకు మార్గం సుగమం అవుతుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్ అన్నారు. ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న బాలల ప్రతిభా పోటీల్లో భాగంగా గురువారం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు జీఎస్టీ-2.0 ఆర్థిక రంగానికి, పౌరులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశంపై జిల్లా వ్యాసరచన పోటీ నిర్వహించారు.

పోటీలను పర్యవేక్షిస్తున్న డీజీనాథ్ తదితరులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P. 28/2019, O.S. 131/2018

వియ్యపు పరదేశమ్మ ... D.Hr. / Plaintiff
వియ్యపు రాజిబాబు Etc. ... JDrs / Defendants

ప్రజలు యావన్మందికి యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై JDrs కి చెందిన యాదిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని పై కోర్టులో 2025వ సంవత్సరం 11వ నెల 21వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ నుండి సాయంత్రం గం॥ 5:00 ని॥ మధ్యలో పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టకోరి వేలం వేయబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచినవారు పైన తెలిపిన తేదీన పై కోర్టులో ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరయి వేలంపాటలో పాల్గొనవలసినదిగా యిందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: జిల్లా: అనకాపల్లి (Erstwhile Visakhapatnam), మండలం: బుచ్చెయ్యపేట, గ్రామం: పెదమదీనా.

Item No.1: Wet Land covered by S.No. 8-11 is situated in an Extent about Ac. 0.05 Cents.

Item No.2: Wet Land covered by S.No.14-7 is situated in an extent about Ac. 0.44 Cents.

Note: As the full Extent is covered by said Survey Numbers Mentioning of boundaries are not necessary.

గమనిక: పై వేలంపాటకి సంబంధించి ఎవ్వరికైననూ ఎటువంటి సందేహములు యున్నయెడల పై కోర్టులో గాని, D.Hr తరపు అడ్వకేట్ గారిని సంప్రదించవలెను.

చోడవరం

K.DAVID Advocate
Near RTC Complex, Main Road, Chodavaram,
Chodavaram Mandal, Anakapalli Dist. Ph: 9440011699

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం
ఇప్పుడు మన నర్సీపట్నంలో ఆహా.. అనిపించే రుచులతో, సామాన్యులకు అందుబాటు ధరలతో క్వాలిటీ మరియు క్వాంటిటీ అందించే విషయంలో అస్సలు "తగ్గేదేలే" అని
అనపర్తి వారి గోదావరి రుచులతో..
KR ఫ్యామిలీ రెస్టారెంట్ వెజ్ & నాన్ వెజ్
వుడా వారి పెట్రోల్ బంక్ ఎదురుగా, నర్సీపట్నం Cell: 9768329999, 7013749665, 9133033046
ప్రారంభోత్సవ ఆఫర్ ప్రతి బిర్యానితోనూ ఒక 250 ML డ్రింక్ ఫ్రీగా ఇవ్వబడును
మా ప్రత్యేకతలు: ★ నాటుకోడి పులుసు ★ గోదావరి స్పెషల్ బిర్యాని ★ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు
మావద్ద లభించు ఐటమ్స్: ధమ్ బిర్యాని, ఫ్రై పీస్ బిర్యాని, లాలిపాప్ బిర్యాని, వెజ్ బిర్యాని, ఫ్రైడ్ రైస్, మినీ మీల్స్
ఇట్లు KR ఫ్యామిలీ రెస్టారెంట్
మీ ఆర్డరుపై క్యాటరింగ్ సదుపాయం కలదు.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
గర్ల్‌ఫ్రెండ్

బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండు

పరవాడ, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. గురువారం వాడచీపురుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు, జీతాలు సకాలంలో చెల్లించాలన్నారు. గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సీఐటీయూ ప్రతినిధులు ఆదిలక్ష్మి, రత్నకుమారి, సత్యవతి, పార్వతి పాల్గొన్నారు.

పెందుర్తి

సమస్యల పరిష్కారంపై దృష్టి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

పెందుర్తి, న్యూస్‌టుడే : మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో రెండో రోజు జరిగిన జనవాణి కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాడి మోహన్‌కుమార్, పోతిరెడ్డి అనిత, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ: 10 నుంచి మ: ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెంలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. - కె.రామునాయుడు
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సీహెచ్ త్రిమూర్తులు, గ్రామ కార్యదర్శి.
?: సబ్బవరం కొత్తకాలనీలో అంతర్గత రహదారులు లేవు. -ఎం.భాస్కరరావు
✓: రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, గ్రామకార్యదర్శి.
పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి వెలంపేటలోని 15/2 స్తంభంపై వీధి దీపం వారం రోజులుగా వెలగడం లేదు. - నర్సేశ్వరరావు
✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - సోమేశ్, వీధి దీపాల నిర్వహణ ఏఈ.
పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. రాత్రుళ్లు చీకటిగా ఉంటుంది. -శ్రీనివాస్
✓: వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ
వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట 484 సచివాలయం ఎదుట కాలువపై ఉన్న మ్యాన్‌హోల్ మూత పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. -అప్పారావు
✓: కొత్త మూత వేయిస్తాం. - దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం ఈఈ, జోన్-8

స్పందనకు వందనం

మురుగు తొలగించారు

కొత్తివాని పాలెం(వేప గుంట), న్యూస్ టుడే: శనివారం నిపాలెం ప్రధాన రహదారిలో నిలిచి పోయిన మురుగు నీటిని పారిశుద్ధ్య కార్మికులు గురువారం శుభ్రం చేశారు. 'ఈనాడు'లో 'మురుగు నీటితో అవస్థలు' శీర్షికతో ఈ నెల 6న ప్రచురితమైన వార్తకు ప్రజారోగ్య విభాగం వైద్యాధికారి అప్పలనాయుడు స్పందించారు. సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఆహ్లాదం.. ఆరోగ్యం..!

సమష్టి కృషితో ఎన్ఏడీ లేఅవుట్ ఉద్యానవనం అభివృద్ధి

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే

ప్రజల సమష్టి కృషితో ప్రజాదరణ సద్వినియోగమై, సామాజిక అవసరాలు తీరి, సదుపాయాల సమకూర్చాయని నిరూపిస్తున్నారు జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం పరిధి ఎన్ఏడీ లేఅవుట్, ఎల్ఐసీనగర్ వాసులు. జీవీఎంసీ నిధులతో స్థానికంగా నిర్మించిన ఉద్యానవనాన్ని మెరుగ్గా నిర్వహిస్తున్నారు.

ఆకట్టుకునేలా పార్కు ప్రాంగణం

ఇదీ పరిస్థితి..!

★ ఈ పార్కు నిర్మాణానికి 2020లో శంకుస్థాపన జరిగింది. నిధుల సమస్యతో మూడేళ్ల పాటు ఆగుతూ సాగిన పనులు ఎట్టకేలకు 2023లో పూర్తయ్యాయి. పార్కును ప్రారంభించారు. అప్పటి నుంచి కాలనీవాసులు అసోసియేషన్‌గా ఏర్పడి పార్కు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నాటిన మొక్కల్ని సంరక్షిస్తూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

★ బహిరంగ వ్యాయామ పరికరాలు, నడక మార్గాలు, బెంచీలు, ఇతర పరిసరాల్లో ఎప్పుడు అపరిశుభ్రత లేకుండా శుభ్రం చేస్తున్నారు. రోజూ పిల్లలు, పెద్దలు పార్కులో వ్యాయామం చేస్తూ ఆటపాటలతో గడుపుతున్నారు.

చేయూత ఇస్తే..

ఇప్పటి వరకు పార్కులో సగం స్థలాన్ని మాత్రమే అభివృద్ధి చేశారు. మిగిలిన స్థలాన్ని తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ నిధులు మంజూరు చేస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

అద్దెకు దుకాణాలు

పార్కుకు ఆనుకుని రెండు దుకాణాలు నిర్మించారు. వాటిపై వచ్చే అద్దెతో డబ్బులతో పార్కుకు వాచ్‌మెన్‌ను నియమించారు. ఆయనకు పార్కులోనే నివాస సదుపాయం కల్పించారు. పార్కు కమిటీ కొంత సొమ్ము సేకరించి నిర్వహణ పనులు కొనసాగిస్తున్నారు. అందరి సమన్వయంతోనే నిర్వహణ కొనసాగిస్తున్నామని కమిటీ కార్యదర్శి నాగేంద్రకుమార్ పేర్కొన్నారు.

పెందుర్తి అభివృద్ధికి ఎన్ఆర్ఏఎస్ విశేష కృషి

పెందుర్తి కూడలిలో అప్పలనాయుడు విగ్రహానికి పూలమాల వేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాంత అభివృద్ధికి పార్లమెంటు మాజీ సభ్యుడు మాజీ మంత్రి ఎన్.ఆర్.ఎ.ఎస్.అప్పలనాయుడు చేసిన కృషి మరువలేనిదని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. అప్పలనాయుడు మనుమడు, పీసీసీ సభ్యుడు ఆర్.రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం పెందుర్తి కూడలిలో అప్పలనాయుడు శతజయంతి వేడుకల్లో బండారు పాల్గొని మాట్లాడారు. పెందుర్తిలో జూనియర్ కళాశాల, గ్రంథాలయం ఏర్పాటుతో పాటు అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలోని ఏదైనా ప్రభుత్వ భవనం, రోడ్డుకు ఆయన పేరు పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తొలుత ఆయన పెందుర్తి కూడలిలోని అప్పలనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేదికపై కేక్ కోశారు. వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పి.బాలరాజు, గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద్, అదీప్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు. ● పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 1972 స్థల దానం చేసి నిధులు సమకూర్చిన ఎన్ఆర్ఏఎస్ అప్పలనాయుడు చిరస్మరణీయులని కళాశాల ప్రిన్సిపల్ డి.లలితకుమారి అన్నారు. కళాశాలలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ కళాశాలల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్రి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెందుర్తి జూనియర్ కళాశాలలో అప్పలనాయుడు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

విద్యార్థినికి అభినందనలు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ చదువుతున్న విద్యార్థిని ఎం.శ్రీజ ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగ అర్హత సాధించింది. ఆమెను గురువారం కళాశాల యాజమాన్యం సత్కరించింది. విజయనగరం లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జీవీల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఆమె ప్రతిభ చూపించింది. కళాశాల ఛైర్మన్ జె.సత్యనారాయణ, ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ, సతీష్ విఠాల అధిపతి కె.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా బాలికా శిశు అభివృద్ధి అధికారి జమీనా

ఆత్మరక్షణలో బాలికలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే : బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని జిల్లా బాలికా శిశు అభివృద్ధి అధికారి జమీనా అన్నారు. గురువారం సబ్బవరం కేజీబీవీలో ఏర్పాటు చేసిన ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో, జూనియర్ కళాశాలల్లో రెండు నెలల పాటు కరాటే, కుంగ్‌ఫూల్లో నైపుణ్యాలు నేర్పిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ స్వరాజ్యం, ఎంఈఓ ఎం.జె.రవీంద్రబాబు, కేజీబీవీ ప్రిన్సిపల్ ఎ.మృదుల, ఉమ్మడి జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు పి.మురళీకృష్ణ, సభ్యులు రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట సూరి.. అలరిస్తుంది

సబ్బవరం, న్యూస్‌టుడే : తపస్వి ఆర్ట్స్ బ్యానర్‌పై పల్లా చాందిని నిర్మించిన 'రోలుగుంట సూరి' చిత్రం ఈనెల 14న విడుదల అవుతుందని, ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని డైరెక్టర్ పల్లా అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం సబ్బవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అగ్ర వర్ణాలు, బలహీన వర్గాల మధ్య జరిగే సంఘర్షణను ఇతివృత్తంగా తీసుకుని చిత్రాన్ని రూపొందించామన్నారు. చిత్రం మొత్తాన్ని ఉమ్మడి విశాఖ జిల్లాలోనే చిత్రీకరించామన్నారు. నటీనటులు నాగార్జున, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ అనిల్‌కుమార్

రక్తదానం చేస్తున్న ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు

రక్తదాన శిబిరానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ బీఎస్ రావు సతీమణి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా గురువారం పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో పెందుర్తి, ఎన్ఏడీ-1, 2 శాఖల నుంచి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్టీఆర్ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు హాజరై రక్తాన్ని సేకరించారు.

దేవానంద స్వామికి స్వాగతం

రాంపురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం గొరపల్లి పంచాయతీ పరిధి గంగమ్మపేట గ్రామానికి చెందిన శివానంద ఆశ్రమం వ్యవస్థాపకులు విష్ణు దేవానంద సరస్వతి స్వామికి గురువారం రాంపురం గ్రామంలో ఘన స్వాగతం లభించింది. ఆయన దేవానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో చాతుర్మాస దీక్ష పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, డాక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

దేవానంద స్వామిని సత్కరిస్తున్న స్థానికులు

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం హోటల్ దసపల్లాలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ డాక్టర్ జితేంద్రశర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు పి.భాస్కరరావు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయండి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని విశాఖ జిల్లా డీఎల్‌డీవో ఉషారాణి ఆదేశించారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పన్ను వసూళ్లు త్వరితం చేయడంతో పాటు పాత బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆన్‌లైన్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కొళాయి సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, తదితర సదుపాయాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయం పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న డీఎల్‌డీవో ఉషారాణి

వ్యాపార భాగస్వాముల సమావేశం

పరవాడ, న్యూస్‌టుడే : పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లోని శకుంతల ఆడిటోరియంలో గురువారం ఏర్పాటు చేసిన వెండర్ మీట్ కార్యక్రమాన్ని ఈడీ సమీర్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు నెలల పాటు జరిగే ప్రివెంటివ్ విజిలెన్స్ ప్రచారంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో విశాఖ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 110 మంది గుత్తేదారులు, విక్రయదారులు, ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విక్రయదారులతో ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ

ఉక్కులో ఛార్జింగ్ వద్దు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, గుత్తేదారులు, సరఫరాదారులు, సందర్శకులు ఎవరూ కర్మాగారంలో విద్యుత్తు వాహనాలకు ఛార్జింగ్ పెట్టకూడదని అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా ఛార్జింగ్ పెట్టినట్లు తెలిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. దీనిపై ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

శిథిల రహదారితో అవస్థలు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం వాడచీపురుపల్లి నుంచి వెంకటాపురం వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోతున్నారు. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి, రాళ్లు తేలడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటోందని వారు ఆవేదన చెందుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం రెండు నెలల కిందట రహదారి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినా, నేటికీ పనులు ప్రారంభించలేదు. సంబంధిత అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



ఇలా ఉంటే వ్యాధులు రావా ....?

ఫోకస్

వేపగుంట, న్యూస్‌టుడే : 94వ వార్డు గంగిరెడ్లకాలనీ ప్రాథమిక పాఠశాల ముందు ఖాళీ స్థలం అధ్వానంగా ఉంది. కాలనీ వాసులు చెత్తను తీసుకువచ్చి ఇక్కడ పడేస్తున్నారు. దీంతో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయింది. సచివాలయ కార్యదర్శులు ఇంటింటి సర్వే చేపట్టి తడి, పొడి చెత్త డబ్బాలు వాడుతున్నారా లేదా అన్నది పరిశీలించకపోవడం, నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించకపోవడంతో ఇక్కడి కాలనీవాసులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. సచివాలయ సిబ్బంది దీనిపై దృష్టిసారించకపోతే కాలనీలు, పాఠశాల పరిసరాలు అపరిశుభ్రమై విద్యార్థులు, కాలనీవాసులు రోగాల బారిన పడే ప్రమాదముందని పలువురు వాపోతున్నారు.

'బిలాస్‌పూర్- తిరుపతి' రైలు సమయాల మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : బిలాస్‌పూర్- తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్ట్‌ల సమయాలను మార్పు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ రైలు 8వ తేదీ నుంచి తెల్లవారుజాము 4 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 4.02 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 7.23 గంటలకు రాజమహేంద్రవరం, 11.50 గంటలకు విజయవాడ జంక్షన్, సాయంత్రం 6.53 గంటలకు రేణుగుంట, రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుతుంది.

గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

భక్తులు సమర్పించిన నైవేద్యం

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే : చినముషిడివాడ గౌరీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా గురువారం రాత్రి సారె ఊరేగింపు జరిగింది. మహిళలు వివిధ రకాల పిండి వంటలు, మిఠాయిలు, పండ్లతో చినముషిడివాడ పాత గ్రామం నుంచి సప్తగిరి నగర్‌లోని సంఘం భవనం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌరీపరమేశ్వరుల సన్నిధిలో సారె సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

వైభవంగా మరిడిమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలోని మరిడిమాంబ అమ్మవారి పండగను గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాదు, సర్పంచి వెన్నెల అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిరావు, స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి ఫొటోతో కూడిన క్యాలెండర్‌ను వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను వీధుల్లో మేళతాళాలు, బాణసంచా వెలుగుల నడుమ ఊరేగించి అనుపోత్సవం చేశారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మరిడిమాంబ సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు, గ్రామపెద్దలు

ఆయుర్వేద ఔషధాల పంపిణీ

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి పర్వతంపై కొలువైన కల్యాణ వేంకటేశ్వరుడి ఆలయంలో గురువారం భక్తులకు ఉచితంగా ఆయుర్వేద ఔషధాలను పంపిణీ చేశారు. త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో తయారు చేయించిన ఔషధాలను అందజేసినట్లు అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు. ఆస్తమా, సైనసైటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ఈ ఔషధాలు నియంత్రిస్తాయని స్వామీజీ భక్త బృందం, అప్పన్నపాలెం వికాస తరంగణి సభ్యులు తెలిపారు. దీనికి ముందు ఆలయ ప్రాంగణంలో 108 పర్యాయాలు గోవింద, విష్ణుసహస్ర నామాలను భక్తులు పఠించారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ

వేపగుంట, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని గురువారం పలు ఆలయాల్లో ఘనంగా పూజలు జరిపారు. శివాలయాలు, పీఠాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. నాయుడుతోట సమీప రవినగర్‌లో బాలాత్రిపురేశ్వరి పీఠంలో నిర్వాహకులు బ్రహ్మర్షి వేదమూర్తి దివాకరుణి శ్రీరామచంద్రశేఖర్ ఆధ్వర్యంలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన దీపాలంకరణ ఆకట్టుకుంది. సత్తివానిపాలెం సమీప సీతారామగార్డెన్స్‌లోని సీతారామాలయంలో ఉత్సవమూర్తులకు పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు కె.నూకరాజు, ఎస్.చిరంజీవి, విద్యాసాగర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శివలింగాకారంలో దీపారాధన

అపరిచితులతో బాలికలు జాగ్రత్త

పెందుర్తి, న్యూస్‌టుడే : విద్యార్థినులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి... ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ సూచించారు. గురువారం మేహాద్రిగెడ్డ అంబేడ్కర్ బాలికల గురుకులంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా... తక్షణమే పోలీసులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. వ్యక్తిగత విషయాలను అపరిచితులు, ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

విద్యార్థినులకు సూచనలిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

'ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

అల్లిపురం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కేంద్ర మంత్రి వర్గంలో చర్చించి, డిసెంబరు 31వ తేదీలోపు ప్రైవేటీకరణ రద్దు నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ ప్రక్రియ ఆపలేని పక్షంలో సీఎం చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు రావాలన్నారు. గూగుల్ సంస్థకు రూ.22 వేల కోట్ల ప్రజాధనాన్ని రాయితీగా ఇవ్వడం సరైంది కాదన్నారు. తుపాను బాధితులకు అరకొర నష్టపరిహారమే చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జి.సూర్యారావు, మహిళా నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.

కర్మాగారంలో భద్రతా చర్యలు చేపట్టాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: కర్మాగారంలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించాలని కోరుతూ స్టీల్ ఇంటక్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకర్‌రెడ్డిని బుధవారం కలసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎం.రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, కె.వెంకటరమణ, మధు, ఎం.ఈశ్వరరావు, జి.సత్యారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

జె.శివశంకర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న ఇంటక్ నాయకులు

యువకుడి అదృశ్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలికి చెందిన బి.దిలీప్(29) జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలో డెలివరీ కార్యాలయాన్ని నడిపిస్తున్నారు. సంస్థలో పనిచేస్తున్న ఓ యువతితో సన్నిహితంగా ఉన్న ఆ యువకుడు ఇటీవల సెలవులపై ఊరు వెళ్లి తిరిగొచ్చాడు. ఈలోగా వ్యాపార లావాదేవీల విషయంలో యువతి, యువకుడి మధ్య వివాదం జరిగింది. మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యాడు. సోదరుడు ఉదయ్ గురువారం గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు నిర్వహించనున్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కశింకోట డీఈఈ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పురస్కారానికి ఎంపిక

సింధియా, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా కొనసాగుతున్న **ఎస్.వి.రమణ**(78) గవర్నర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురానికి చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే హిందుస్థాన్ షిప్‌యార్డు రోవర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడిగా ప్రాచుర్యం పొందారు. ఇప్పటికీ చురుగ్గా ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. త్వరలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు.

జాగృతి గీతం... 150 వందే మాతరం!
వందేమాతరం! జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణం!
ఈ యొక్క వందేమాతరం గీతం ప్రతిరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ శుభాకాంక్షలు
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Estd:1996
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✣ With or without AP PGCET Rank ✣ Hostel Facility available
✣ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

(c) eenadu

ఈనాడు
అనంతపురం
శుక్రవారం నవంబరు 7, 2025

నడిరోడ్డుపై ఆపేస్తా.. నన్నడిగేదెవరు?

అనంతపురం నగరంలోని పాతూరు నుంచి సంగమేష్ కూడలికి వెళ్లే దారి అసలే ఇరుకు ప్రాంతం. పైగా వ్యాపార కూడలి. నిత్యం రద్దీతో సతమతమయ్యే ప్రాంతంలో ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపై ఆపేసి ఎటో వెళ్లిపోయాడు. ఏకంగా 20 నిమిషాల పాటు ఇతర వాహనదారులు నరకం చూశారు. ఆ ద్విచక్ర వాహనాన్ని దాటించ లేక దారి పొడవునా వాహనాలు నిలిపారు. చాలాసేపటికి ఓ దుకాణదారుడు వచ్చి వాహనాన్ని పక్కకు జరిపి పెట్టడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

- ఈనాడు అనంతపురం

రైల్వే వంతెనకు మోక్షం

జేఎన్‌టీయూ: అర్ధాంతరంగా ఆగిన రైల్వే ఉపరితల వంతెనకు మోక్షం కలుగుతోంది. రాప్తాడు సమీపంలో వంతెన పనులు వైకాపా ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారి 44, అనంతపురం నుంచి చెన్నైకి వెళ్లే 544డి రహదారిని అనుసంధానం చేయడానికి రాప్తాడు నుంచి సమతాగ్రాం వరకు రోడ్డు.... మధ్యలో వంతెన పనులు చేపట్టారు. పలు కారణాలతో గుత్తేదారు రహదారి నిర్మించినా.. వంతెన నిర్మాణం ఆపేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యాయి. రూ.24.96 కోట్లతో పనులు తాజాగా ప్రారంభించారు. ఇందులో భాగంగా అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్లు, కాలువలు నిర్మిస్తారు. 'ఉపరితల వంతెనను పూర్తి చేసి 15 రోజుల్లో రాకపోకలకు అనుమతిస్తాం' అని ఎన్‌హెచ్ఐ ఈఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

కొనసాగుతున్న వంతెన పనులు

పెన్నా తీరంలో జూదం

నాయకుల కనుసన్నల్లో స్థావరాల నిర్వహణ

- తాడిపత్రి మండలం ఆలూరు గ్రామ సమీపంలోని కొండల్లో నిత్యం జూదం నిర్వహిస్తున్నారు. రోజుకొక చోట ఆడిస్తున్నారు. ఏ రోజు ఎక్కడ ఆడిస్తున్నారనే విషయాన్ని కొన్ని గంటల ముందు ఫోన్ ద్వారా తెలియజేస్తారు. కొంత దూరం వరకు కార్లలో తీసుకెళ్లి అక్కడి నుంచి ద్విచక్రవాహనాలపై తరలిస్తున్నారు.
- చుక్కలూరు క్రాస్, సజ్జలదిన్నె పారిశ్రామిక వాడలో మూతపడిన గ్రానైట్ పరిశ్రమల్లో పెద్దఎత్తున ఆడిస్తున్నారు.
- నందలపాడు, పాత వంతెన, కొత్త వంతెన ప్రాంతాల్లో పెన్నానది అనుకుని ఉన్న తోటల్లోనూ స్థావరాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు అక్కన్నపల్లి, హుస్సేనాపురం, బ్రహ్మణపల్లి, చిన్నపొలమడ గ్రామాల పరిధిలోనూ దందా సాగుతోంది.

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, తాడిపత్రి

పెన్నా తీరంలో జూదరులు విజృంభిస్తున్నారు. తాడిపత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లో పదుల సంఖ్యలో స్థావరాలు ఏర్పాటు చేసి ఆడిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండతో ఆ పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు బహిరంగంగానే స్థావరాలను నిర్వహిస్తున్నారు. వారికి స్థానిక పోలీసులు పూర్తిగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెన్నాతీరం, పండ్లతోటలు, కొండల్లో జూదం సాగుతోంది. అనంతపురంతో పాటు నంద్యాల, కడప జిల్లాల నుంచి తాడిపత్రి వస్తున్నారు. ప్రత్యేక నెట్‌వర్క్ ద్వారా ఒకచోటుకు చేరుస్తున్నారు. పగలే కాకుండా రాత్రి వేళల్లోనూ దందా జోరుగా సాగుతోంది. ఒక్కో ఆటకు గెలిచిన వారి నుంచి 10 నుంచి 20 శాతం కమీషన్ తీసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు.

పోలీసుల సహకారం..

తాడిపత్రికి చెందిన కొందరు స్థానిక నాయకుల కనుసన్నల్లో నడిచే జూదానికి పోలీసుల నుంచి పూర్తి సహకారం లభిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఆదేశించినప్పుడు మాత్రం నామమాత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకొంటున్నారు. రాజకీయ ఒత్తిళ్లతో కొన్ని సందర్భాల్లో కేసులు నమోదు చేయడం లేదు.

కట్టడి చేస్తున్నాం..

- జగదీశ్, ఎస్పీ, అనంతపురం

జిల్లాలో జూదం నిర్వాహకులపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఎప్పటికప్పుడు దాడులు చేసి కేసులు పెడుతున్నాం. తాడిపత్రిలోనూ ఇటీవలే కొందరిని అరెస్టు చేశాం. జూద నిర్వాహకులకు సహకరిస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదు.

హెచ్చెల్సీకి అదనంగా 3.707 టీఎంసీలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్): తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ(టీబీ హెచ్చెల్సీ)కి అదనంగా మరో 3.707 టీఎంసీలు కేటాయించారు. ఇందులో హెచ్చెల్సీ వాటా 1.707 టీఎంసీలు, కేసీ కాలువ మళ్లింపు కింద 2 టీఎంసీల ప్రకారం ఉంది. ప్రస్తుత నీటి సీజన్‌లో మొత్తంగా 27.775 టీఎంసీలు ప్రధాన కాలువ ద్వారా జిల్లాకు చేరనున్నాయి. ఎస్‌ఈల మూడో సమీక్షలో జలాల పెంపుపై నిర్ణయం తీసుకున్నట్లు హెచ్చెల్సీ ఎస్‌ఈ సుధాకర్‌రావు తెలిపారు. ఈ నీటి సీజన్‌లో తుంగభద్ర జలాశయానికి 168 టీఎంసీలు లభ్యం అవుతాయని అంచనా వేశారు. నిష్పత్తి ప్రకారం హెచ్చెల్సీ వాటా కింద 25.775 టీఎంసీలను కేటాయించగా.. కేసీ కెనాల్ డైవర్షన్ కింద మరో రెండు టీఎంసీలు వస్తాయి.

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali
Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No.46, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

ముడిపట్టు ధర పైపైకి

చీరల తయారీదారులు, నేతన్నపై భారం

ధర్మవరం, న్యూస్‌టుడే: నేతన్నకు కొత్త సమస్య ఎదురైంది. ముడిపట్టు ధర పెరగడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పట్టుచీరల తయారీకి ఉపయోగించే వార్పు, సర్నూరి ధరలు ఆరు నెలల వ్యవధిలో కిలోకు రూ.1,200 పెరిగాయి. పట్టుగూళ్ల ఉత్పత్తి తగ్గడంతో ముడిపట్టుకు డిమాండ్ ఏర్పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేనేత మగ్గాలు, మరమగ్గాలకు ప్రతినెలా 3.25 లక్షల కిలోల ముడిపట్టు వినియోగిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ధర్మవరం, హిందూపురంలోని పట్టుగూళ్ల మార్కెట్ నుంచి స్థానిక రీలర్లు పట్టుగూళ్లు కొనుగోలు చేసి దారం తీస్తున్నారు. వీరు ఉత్పత్తి చేసే ముడిపట్టు 20 శాతం మగ్గాలకు మాత్రమే సరిపోతోంది. దీంతో కర్ణాటకపై ఆధారపడాల్సి వస్తోంది. కర్ణాటకలోనూ ఆరు నెలలుగా పట్టుగూళ్ల ఉత్పత్తి తగ్గడంతో ముడిపట్టు ధరలు పెరిగాయి. ఫలితంగా ఒక్కో పట్టు చీరపై రూ.800 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు.

తగ్గిన పట్టుపురుగుల పెంపకం

శ్రీసత్యసాయి జిల్లాలో 18 వేల ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పట్టుగూళ్లను హిందూపురం, ధర్మవరం మార్కెట్లలో విక్రయిస్తారు. వర్షాకాలంలో పట్టుపురుగుల పెంపకం తగ్గింది. దీంతో మార్కెట్‌కు తక్కువ స్థాయిలో గూళ్లు వస్తున్నాయి. ఇవి జిల్లాలోని రీలింగ్ పరిశ్రమలకు ఏమాత్రం సరిపడటం లేదు. కిలో పట్టుగూళ్ల ధర రూ.750 వరకు పలుకుతోంది.

పట్టుచీరల తయారీలో ఉపయోగించే ముడిపట్టు

రాయితీ ఇస్తేనే ఊరట - చిప్పల మార్కండేయ

రెండు మగ్గాలు ఏర్పాటు చేసుకొని పట్టుచీరలు, పావడాలు నేస్తున్నాను. ముడిపట్టు ధర పెరగడంతో ఒక్కో పట్టు చీర తయారీపై రూ.800కుపైగా అదనపు భారం పడుతోంది. అందుకు అనుగుణంగా పట్టుచీరల ధరలు పెరగడం లేదు. తయారీదారులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలాగే ధర పెరిగితే మగ్గాలు నడపడం కష్టమవుతుంది.

ఉమ్మడి జిల్లాలో చేనేత మగ్గాలు: 20 వేలు
మర యంత్రాలు..: 25 వేలు
కేంద్రాలు: ధర్మవరం, ముదిరెడ్డిపల్లి, యాడికి, ఉరవకొండ, సోమందేపల్లి, గోరంట్ల
నెలకు అవసరమైన ముడిపట్టు: 80,000 కిలోలు
మరమగ్గాలకు.. : 2,25,000 కిలోలు
ముడిపట్టు ప్రస్తుతం కిలో: రూ.6,400
ఆరు నెలల కిందట : రూ.5,200

బతుకుబండి నడుస్తోంది

ఈయన పేరు మడకశిర నాగరాజు. వయసు 70 ఏళ్లు. స్వస్థలం మడకశిర. ప్రస్తుతం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమీపాన నివాసం ఉంటున్నారు. గతంలో పలు వ్యాపారాలు చేసి.. నష్టాల పాలయ్యారు. దొరికిన చోటల్లా అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకుంటూ వచ్చారు. జీవన గమనం సాగించడం గగనంగా మారింది. దీంతో రూడ్‌సెట్ అనే సంస్థలో ఉచితంగా హౌస్ వైరింగ్‌పై తర్ఫీదు పొందారు. ఇదొక్కటే బతకడానికి సరిపోదని.. ప్లంబింగ్, పెయింటింగ్, టైల్స్ వేయడం తదితర పనులను నేర్చుకున్నారు. ఏడాది క్రితం ఆయా కంపెనీల విడిభాగాలతో స్థానికంగా ప్రత్యేకంగా తయారుచేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని కొనుగోలు చేశారు. వాటిపై ఇళ్ల వద్దకే వెళుతూ కరెంటు పనులు అవసరమైన వారికి చేస్తుంటారు. భారీ మోటార్లు మరమ్మతుకు వస్తే తన వాహనంలోనే అనంత నగరానికి తీసుకెళ్లి.. సిద్ధం చేయించి ఇళ్ల వద్దకు చేరుస్తున్నారు. 'ఏ రూపంలో ఎంత నష్టపోయినా కుంగిపోద్దు.. కష్టపడితే ఏదైనా సాధిస్తాం.. నిలుదొక్కుకుంటాం' అని ఎంతో హుషారుగా చెప్పారు నాగరాజు.

-ఈనాడు, అనంతపురం

ప్రముఖ ఆర్థోపెడిక్ & రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ ఇప్పుడు మన అనంతపురంలో
ఉచితంగా చూడబడును
08-11-2025 శనివారం (ప్రతి నెల రెండవ శనివారం)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
Dr.R Kartheek
MBBS, MS (Ortho),
Fellowship in Joint Replacement Surgery,
Fellowship in Knee Surgery (Netherlands),
Fellowship in Hip Preservation and Tumor Surgery (Switzerland)
Consultant Joint Replacement, Arthroscopy and deformity Correction Surgeon

ఎవరు సంప్రదించాలంటే?
మోకాళ్ళు, తుంటి నొప్పులు మరియు మోకాళ్ల మార్పిడి చికిత్స
కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్ మరియు చీము పట్టినవాళ్ళు
కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఎముకలు విరిగిన వాళ్ళు
వంకరగా & దీర్ఘకాలికంగా ఎముకలు అతకని (Non-union) వాళ్ళు
కార్తీక్ ఆర్థో క్లీనిక్,
మహా డయాగ్నొస్టిక్ ప్రక్కన, సాయినగర్ 3వ క్రాస్, అనంతపురం.
అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి సెల్: 7075202551

ఓఎంసీలో సర్వేకు అంతరాయం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలం పరిధిలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వేకు అంతరాయం ఏర్పడింది. విజయవాడ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డీడీ జయరాజ్ ఆధ్వర్యంలో సర్వే అధికారులు గురువారం ఓఎంసీ పరిధిలో ఉన్న బీఐఓపీ, అనంతపురం మైనింగ్ కంపెనీ లీజు ప్రాంతాల్లో పరిశీలించి సరిహద్దుల గుర్తింపునకు డ్రోన్ లైడర్ సర్వే కొనసాగించారు. సాంకేతిక సమస్య వల్ల లైడర్ సర్వే పూర్తిగా జరగలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ కారణంగా సర్వే పనులు శుక్రవారం నిర్వహిస్తామని వారు వివరించారు. డీడీ హరికృష్ణ, ఏడీ రూప్లనాయక్, మైన్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, తదితర సర్వే అధికారులు పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు

కీ॥శే॥ శ్రీ గాలివేటి శ్రీరాములు నాయుడు గారు
చిన్నయల్లంపల్లి గ్రామం, నల్లచెరువు మండలం
జననం: 29-10-1943 మరణం: 06-11-2025
మా జీవిత గమ్యాలకు మార్గదర్శకులుగా, జన్మజన్మలకు మరపురాని మహోన్నతమూర్తి, మా ఆరాధ్యులు కీ॥శే॥ శ్రీ గాలివేటి శ్రీరాములు నాయుడు గారు తేది: 06-11-2025న సాయంత్రం స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు దైవ సన్నిధిలో శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో.. మీ..
భార్య: శ్రీమతి గాలివేటి లక్ష్మీదేవి, కుమార్తె: పి.నాగభూషణమ్మ
కుమారులు: గాలివేటి వెంకటరమణ నాయుడు, కీ॥శే॥ శ్రీ గాలివేటి చంద్రశేఖర్ నాయుడు
గాలివేటి కృష్ణమోహన్ నాయుడు,
తెలుగుదేశం పార్టీ నాయకులు, కదిరి. సెల్: 9490180055
సమస్త బంధుమిత్రులు మరియు గాలివేటి కుటుంబ సభ్యులు
అంత్యక్రియలు: 07-11-2025వ తేది శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి శ్రీ సత్యసాయి జిల్లా, నల్లచెరువు మండలం మా స్వగ్రామం "చిన్నయల్లంపల్లి" నందు జరుపబడును.
విన్నపము: సకాలంలో సమాచారం అందనివారు ఇదే మా మనవిగా భావించగలరు.

OPENING NOW AT ANANTHAPURAMU.
MRF TYRES & SERVICE
NAVA DURGA TYRE ZONE - At Gooty Road, Revenue Ward.
Your best bet for a superior wheel and tyre service.

You can't miss it! - Drive in to experience the comfort of tyre shopping and service.
NAVA DURGA TYRE ZONE
No.17-1-165, Gooty Road, Revenue Ward,
Ananthapuramu - 515 001,
Andhra Pradesh.
Mobile: 96427 08608



The MRF T&S Experience: Range of MRF Tyres • Automated Tyre Changing • Computerised Wheel Balancing & Alignment • Tubeless Tyre Repair • Nitrogen Filling • MRF Trained Service Personnel • Air-Conditioned Comfort
DEALERSHIP: MRF Limited advises the public that it has no Websites other than www.mrftyres.com seeking dealership applications. The public is further cautioned that there could be FAKE Websites claiming to be MRF. For Dealership Requests, please send an email to "write2us@mrftyres.com"

(c) eenadu

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శుక్రవారం) ఉదయం ఏడు గంటలకు అమ్మవారి అమ్మవారికి అభిషేక పూజలు ఉంటాయి. శ్రీవారికి ఉదయం 10 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం చేస్తారు. దైనందిన పూజల్లో ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం. ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేకం సర్వదర్శనం ఉంటుంది. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

గుత్తి రైల్వేగేట్ మూసివేత

గుత్తి, న్యూస్‌టుడే : రైల్వేట్రాక్ మరమ్మతుల నేపథ్యంలో గుత్తి పట్టణం నుంచి కర్నూలు మార్గంలో ఉన్న రైల్వేగేటును అధికారులు గురువారం నుంచి మూసివేశారు. పాత హైవేలోని ఈ గేటు మూడురోజుల పాటు మూత వేస్తున్నట్లు వారు తెలిపారు. ఎస్కేట్ సర్కిల్‌లో వాహనాల మళ్లింపు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ గేట్ మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ప్రస్తుతం కొత్తపేట మీదుగా కర్నూలు, అనంతపురానికి వాహనాలను మళ్లించారు. గేట్ మూసివేసిన విషయం తెలియని వాహనచోదకులు గుత్తిలోకి వచ్చి వెనుదిరిగి వెళుతున్నారు.

అనర్థమని చెప్పరు.. అవగాహన కల్పించరు!

బాల్య వివాహాల నియంత్రణలో అధికారుల వైఫల్యం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేనివిధంగా అనంతలో బాల్యవివాహాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, యాడికి, గార్లదిన్నె, శింగనమల ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. తాజాగా మరొక ఘటన తెరపైకి వచ్చింది. ఇవన్నీ నెల వ్యవధిలోనే బహిర్గతం కావడం ప్రస్తావనార్హం. విద్యాసంస్థల్లో సమావేశాలు ఏర్పాటు చేసి బాల్యవివాహాల అనర్థాలు, నియంత్రణపై అవగాహన కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారు.

చాపకింద నీరులా..

● సెప్టెంబరు, అక్టోబరులో ఏకంగా 13 బాల్యవివాహాలు జరిగినట్లు ఇటీవల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ ఆనంద్ ఆవేదన వెలిబుచ్చారు. సంబంధిత యంత్రాంగం తూతూ మంత్ర సమీక్ష.. ప్రచార పత్రాల విడుదలతోనే సరిపుచ్చుతున్నారు. నిధులు పుష్కలంగా ఉన్నా అవగాహన శిబిరాలు నిర్వహించలేక పోవడంపై విమర్శలు వస్తున్నాయి.

540 మంది..!

● అంగన్‌వాడీ కేంద్రాల్లో 23,596 మంది గర్భిణి, బాలింతలు లబ్ధిదారులుగా ఉన్నారు.

● 540 మంది 19 ఏళ్లలోపు వారు ఉండటం విశేషం. వీరిలోనూ 257 మంది గర్భిణులు, 283 మంది బాలింతలు ఉన్నట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. 540 మందికి పెళ్లిళ్లు అయినట్లు తెలుస్తోంది.

● వారంతా ఉరవకొండ, శింగనమల, కంబదూరు, కణేకల్లు, గుత్తి, తాడిపత్రి వంటి ప్రాజెక్టుల పరిధిలో ఉన్నారు. యుక్త వయసులోనే పెళ్లి అయినా యంత్రాంగం పసిగట్టలేదు. కనీసం అడ్డుకునే ప్రయత్నాలు చేయలేదు.

ముందుగా గుర్తించక..

జిల్లాలో బాల్యవివాహాలు జరగడం, మోసానికి గురై గర్భం దాల్చడం.. వంటి ఘటనలు ఈ మధ్యనే ఎక్కువ తెరపైకి వచ్చాయి. యాడికి, గార్లదిన్నె, శింగనమల ప్రాంతాల్లో బాలికలు గర్భం దాల్చిన తర్వాతే వెలుగుచూశాయి.

● కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం ప్రాంతాల్లో వివాదాలు తలెత్తడంతో బాల్యవివాహాలు ఆపారు. తాజాగా.. శింగనమలలో తన బిడ్డ కనిపించటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సదరు బాలిక పెళ్లి చేసుకొని వచ్చింది. అంతా అయ్యాక.. బుధవారం ఆ బాలిక, తల్లిదండ్రులతో అధికారులు సమావేశమయ్యారు.

● ఘటనలు జరుగుతున్నా ముందుస్తు సమాచారం అందడం లేదు. సంబంధిత ప్రాంతాల్లో అవగాహన సమావేశాలను నిర్వహించకనే ఇలాంటి దుష్పరిణామాలు తలెత్తుతున్నాయి.

'ట్రాన్స్‌ఫార్మర్ తొలగించకపోతే చెట్టుకు కట్టేస్తా'

హిందూపురం, న్యూస్‌టుడే: తెదేపా చిలమత్తూరు మండల మాజీ కన్వీనర్ రంగారెడ్డి విద్యుత్తు జేఏల్‌ఎం ఇజాజ్‌పై పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. చరవాణిలో మాట్లాడిన బూతుపురాణం గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. చిలమత్తూరు మండలంలో విద్యుత్తు శాఖ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా.. ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు స్తంభాలు మంజూరయ్యాయి. వీటిని విద్యుత్తు సిబ్బంది ఏర్పాటు చేస్తున్నారు. మసీదు వెనుక భాగంలో ఉన్న రెండు ఎకరాల మామిడితోటలో తనకు తెలియకుండా విద్యుత్తు స్తంభాలు ఎలా ఏర్పాటు చేశారంటూ రంగారెడ్డి లైన్‌మెన్‌పై ఫోన్‌లో రాయలేని పదజాలంతో దూషించారు. రెండ్రోజుల్లో వాటన్నిటిని తొలగించకపోతే చెట్టుకు కట్టేస్తానని బెదిరించాడు. కాగా.. అది వంకపొరంబోకు భూమి అని చాంద్‌బాషా చెప్పడంతోనే తాము స్తంభాలు పాతామని, తన తప్పులేకపోయినా.. ఇలా బూతులు తిట్టడం సరికాదని లైన్‌మెన్ వాపోయారు. చరవాణిలో జేఎల్‌ఎంను పరుష పదజాలంతో దూషిస్తున్నా.. ఏఈ ఏ మాత్రం అడ్డుచెప్పకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆగ్రో ఫారెస్ట్ క్షేత్రాల సందర్శన

రైతులతో మాట్లాడుతున్న నెదర్లాండ్ ప్రతినిధులు

గుడిబండ, న్యూస్‌టుడే : మండలంలోని తిమ్మలాపురంలో గురువారం అకార్న్ నెదర్లాండ్ ప్రాజెక్టు అధికార ప్రతినిధులు హర్మ్, మీలాలు ఆగ్రో ఫారెస్ట్ క్షేత్రాలను సందర్శించారు. ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వీరభద్రారెడ్డి, ఫీల్డ్ కో- ఆర్డినేటర్ శంకర్, సూపర్‌వైజర్ రమేశ్‌ల సమక్షంలో రైతులతో వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగ్రో ఫారెస్ట్ విధానంలోకి రైతులు మారాలని మోనో క్రాప్ నుంచి ఏదో రకమైన చింత చెట్ల మొక్కలు నాటుకోవాలన్నారు. రైతులు మాట్లాడుతూ చింత చెట్లకు నీటి వసతి లేకపోవడంతో తక్కువనీరు, వర్షాతంపై ఆధారపడే మొక్కలైన మహాగని, సీతాఫలం, పనస వంటి మొక్కలు నాటుకుంటామన్నారు. సాయం చేయాలని కోరగా, ఆర్డీటీ ద్వారా సహకారమందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ గౌరమ్మ, జయన్న, మారెన్న, ప్రకాశ్, హేమరాజు, మల్లికార్జున పాల్గొన్నారు.

'సురక్ష' యాప్‌తో మద్యం దుకాణాలపై చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఈఎస్ రామమోహన్‌రెడ్డి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలు, బార్లలో ప్రతి మద్యం సీసా ఎక్సైజ్ 'సురక్ష' యాప్ ద్వారానే విక్రయాలు జరపాలని.. లేకుంటే ఆయా దుకాణాలపై చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. ఆయన గురువారం ఉమ్మడి జిల్లాల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌ఫోర్స్‌మెంటు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మద్యం నాణ్యతను ప్రజలు తామే తమ ఫోన్ ద్వారా కనుగొనుటకు రూపొందించిన 'సురక్ష' యాప్‌ను ప్రతి వినియోగదారునికి చేరే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గొలుసు దుకాణాలను నియంత్రించాలని, అనధికారికంగా ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గొలుసు దుకాణాల నిర్వాహకులను బైండోవర్ చేయాలన్నారు. నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించిన గ్రామాల్లో మళ్లీ తయారీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రామమోహన్‌రెడ్డి, గోవింద్‌నాయక్, ఏఈఎస్‌లు రేవతి, నరసింహులు, శ్రీరామ్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు సర్వం సిద్ధం

మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్‌ను పర్యవేక్షిస్తున్న జేసీ శివనారాయణ శర్మ, కమిటీల సభ్యులు

సీసీఎల్ఏ జట్టు సభ్యులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడల సందడి మొదలైంది. విధుల్లో సతమతమయ్యే రెవెన్యూ ఉద్యోగులంతా ఆటల్లో సత్తాచాటడానికి ఉద్యుక్తులయ్యారు. గురువారం అన్ని జిల్లాల క్రీడాకారులు అనంతపురం చేరుకున్నారు. ఆర్డీటీ మైదానంలో 26 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికారు. ఆర్డీటీ మైదానం రెవెన్యూ ఉద్యోగులతో కళకళలాడింది. ఉద్యోగుల్లో భిన్నత్వంలో ఏకత్వం వికసించింది. రాష్ట్రస్థాయి ఏడో రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలకు తొలిసారిగా జిల్లా ఆతిథ్యం ఇచ్చింది. జిల్లా అధికారులు, రెవెన్యూ ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక సంఘం సభ్యులు నిర్వహణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 3 వేలమంది ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. డిప్యూటీ కలెక్టర్ల నేతృత్వంలో కమిటీలు నియమించారు. గురువారం మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్ నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, క్రీడల కార్యదర్శి రాజేంద్రవర్మలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, గౌరవ అతిథులుగా భూపరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి, క్రీడల కోటాలో డిప్యూటీ కలెక్టర్లుగా ఉన్న పీవీ సింధు, జ్యోతిసురేఖ, కిదాంబి శ్రీకాంత్‌లు హాజరు కానున్నారు.

గుంతలో ఇరుక్కున్న ఆర్టీసీ బస్సు

బస్సు వద్ద గుమికూడిన గ్రామస్థులు

పుట్లూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులు తరచు ప్రమాదాలకు గురవుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. మండలంలో బుధవారం విద్యార్థులతో బయలుదేరిన బస్సు రోడ్డు పక్క కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన జరిగి 24 గంటలు గడవకముందే మరో బస్సు గుంతల్లో ఇరుక్కున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. తాడిపత్రి నుంచి వచ్చిన బస్సు తక్కళ్లపల్లికి చేరింది. అక్కడ 32 మంది విద్యార్థులు పుట్లూరులోని ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కారు. చోదకుడు వాహనాన్ని వెనుకకు తీస్తుండగా రోడ్డు పైపడిన గుంతలో టైరు దిగింది. చోదకుడు ఎంత ప్రయత్నించినా బస్సు అందులోంచి బయటకు రాలేకపోయింది. చివరికి గ్రామస్థులు ఓ ట్రాక్టరు సాయంతో బస్సును బయటకు లాగారు. పిల్లలందరూ క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

సమర్థంగా విధులు నిర్వహించండి: ఆర్పీఎఫ్ ఐజీ

ఆరోమసింగ్‌కు మొక్కతో స్వాగతం పలుకుతున్న ఆకాశ్‌కుమార్ జైస్వాల్

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వేతో పాటు ప్రయాణికుల ఆస్తులను కాపాడడానికి రక్షణ దళం సమర్థంగా విధులు నిర్వహించాలని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాదు జోనల్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూర్టీ కమిషనర్ అరోమసింగ్ ఠాకూర్ సూచించారు. ఆమె గురువారం గుంతకల్లులో రైల్వే అధికారుల రిక్రియేషన్ కేంద్రంలో నిర్వహించిన డివిజన్ సెక్యూర్టీ సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సిబ్బంది సమస్యలు తీర్చడానికి తాము ఉన్నామన్నారు. ఆర్పీఎఫ్‌లు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే నేరాలను అరికట్టగలరన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో దొంగల ఆట కట్టించాలన్నారు. అనంతరం డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తతో సమావేశమై రైల్వే డివిజన్‌లో జరుగుతున్న నేరాలపై చర్చించారు. రైళ్లలో చోరీలు జరగకుండా సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేసేలా చూడాలని డీఆర్ఎంను కోరారు. అక్కడి నుంచి ఆర్పీఎఫ్ బ్యారెక్స్, సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రాత్రి కసాపురం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆమె వెంట డివిజనల్ సెక్యూర్టీ కమిషనర్ ఆకాశ్‌కుమార్ జైస్వాల్, సహాయ కమిషనర్ అనిల్‌కుమార్ సింగ్, ఎస్ఐ సాయికిరణ్ తదితరులున్నారు.

పాల, మాంస ఆధారిత ఉత్పత్తులతో జీవనోపాధి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద పాలు, మాంస ఆధారిత ఉత్పత్తుల ద్వారా జీవనోపాధి పొందవచ్చని పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ తెలిపారు. ఈ పథకం ద్వారా 10శాతం లబ్ధిదారుని వాటా, 90 శాతం బ్యాంకు రుణం అన్నారు. ఐదేళ్ల తర్వాత 35 శాతం రాయితీ నేరుగా లబ్ధిదారుని ఖాతాకు జమ అవుతోందన్నారు. పాల ఆధారిత ఉత్పత్తులైన పెరుగు, మజ్జిగ, వెన్న, నెయ్యి, పన్నీరు, కోవా తీపి పదార్థాలు, మాంసాహార ఉత్పత్తులైన మాంసం ఊరగాయలు, ఇతర మాంస ప్రాసెసింగ్ తయారీ యూనిట్ ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, మరిన్ని వివరాల కోసం జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో సంప్రదించాలని జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమ్‌చంద్ తెలిపారు.

రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించండి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : రాప్తాడు నియోజకవర్గంలోని రెండు రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూశాఖ యోచిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గం మండలాల పరిస్థితులపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ విజయలక్ష్మి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఆనంద, శ్యామ్‌ప్రసాద్‌లకు వేర్వేరుగా ఆమె లేఖలు రాశారు. రాప్తాడు నియోజకవర్గం నియోజకవర్గంలో మొత్తం 6 మండలాలు ఉండగా మూడు మండలాలు అనంతపురం జిల్లాలోను, మరో మూడు మండలాలు శ్రీసత్యసాయి జిల్లాలోను ఉన్నాయన్నారు. అన్ని మండలాలను ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనంతపురం రెవెన్యూ డివిజన్ ఆత్మకూరు మండలంలోని గ్రామాల నుంచి అనంతపురం మీదుగా శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్‌కు వెళ్లాలంటే 80 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ధర్మవరం రెవెన్యూ డివిజన్ రామగిరి మండలంలోని గ్రామాలు, చెన్నేకొత్తపల్లి మండలంలోని కొన్ని గ్రామాల నుంచి వయా ధర్మవరం మీదుగా అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు రావాలన్నా రూ.85 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు.

గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలకు ఎన్నికలు

డిసెంబరు 5, 12 తేదీల్లో నిర్వహణ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో 215 ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 215 సంఘాలకు ఎన్నికల జరిగాయి. ఇంకా 85 సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు పశుసంవర్ధక శాఖ కసరత్తు ప్రారంభించింది. అనంతపురం జిల్లాలో 46 సంఘాలకు ఎన్నికల జరగాల్సి ఉండగా ఆత్మకూరు మండలం ముదిగుబ్బ సహకార సంఘం సభ్యులు కోర్టుకు వెళ్లారు. ముదిగుబ్బ మినహా.. మిగిలిన 45 సంఘాలకు, శ్రీసత్యసాయి జిల్లాలో 40 సంఘాలకు ఎన్నికల నిర్వహించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపారు. అనంతపురం జిల్లాలో గొర్రెల పెంపకందార్ల సహకారం సంఘాల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద ఎన్నికల షెడ్యూల్ జారీ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉందని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమచంద్, సీఏప్ విభాగం ఏడీ శ్రీలక్ష్మి తెలిపారు. అన్ని సంఘాలకు డిసెంబరు 5, 12వ తేదీల్లో ఏకకాలంలో ఎన్నికలు జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు వివరించారు.

ఖోఖో విజేతలుగా అనంతపురం, గుంతకల్లు డివిజన్ జట్లు

విజేత అనంతపురం డివిజన్ జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల అంతర్ డివిజన్ స్థాయి అండర్-14 ఖోఖో పోటీలు గురువారం ముగిశాయి. కొత్తవూరు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ల జట్లు పాల్గొన్నాయి. బాలబాలికలకు నిర్వహించిన ఈ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, పీడీలు శ్రీధర్, రమేష్, ప్రభాకర్, సురేష్, లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. బాలుర విభాగంలో అనంతపురం డివిజన్ జట్టు విజేతగా, పెనుకొండ డివిజన్ జట్టు రెండోస్థానం సాధించింది. బాలికల విభాగంలో గుంతకల్లు జట్టు ప్రథమస్థానం, ధర్మవరం జట్టు రెండోస్థానం సాధించాయి. ఈ పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లను ఎంపిక చేశారు.

బాలుర జట్టు: బి.వంశీ, బాలాజీ, బన్నురుద్దీన్, జశ్వంత్, మోహిత్‌నాయక్, ఉపేంద్ర, తిరుమలేష్, వినయ్, గణేష్, రిత్విక్, మురారి, శశిధర్, నగేష్, రామ్‌చరణ్

బాలికల జట్టు: అనిత, వీణ, మనీషా, శిల్పా, నిత్యశ్రీ, అనన్య, హర్షిని, ఉష, గీత, పూజ, హేమలత, వర్షిత, రుషిత, సుదీప్, దీప్తి, సుమిత్ర.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

అర్జీ స్వీకరిస్తున్న అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్మన్ శివనారాయణశర్మ

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తామని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలను అహుడా గ్రీవెన్స్‌లో ఇవ్వొద్దంటూ అర్జీదారులకు సూచించారు. అనంతరం అధికారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఐజీ లేఅవుట్లు, పింక్ టాయిలెట్ల నిర్మాణం, పెనుకొండ సెంట్రల్ లైటింగ్, అనంతపురంలో స్విమ్మింగ్ పూల్ వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు. పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం



వెంకటేశులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్రెల పోషణ, వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగించే రైతు అప్పుల పాలై బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన వెంకటేశులు (30) తండ్రితో పాటు గొర్రెలు మేపుతూ, వ్యవసాయం చేసుకొనేవారు. ఐదెకరాల పొలంలో పదేళ్లలో 24 వరకు బోరుబావులు తవ్వించగా ఒక్క దాంట్లో మాత్రమే నీరు పడ్డాయి. చాలీచాలని నీటితో టమాటా సాగు చేసి నష్టాలు చవిచూశారు. రూ.15 లక్షల అప్పు ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది బుధవారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకొన్నాడు. గురువారం అటుగా వెళ్తున్న వారు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. శవాన్ని పంచనామా నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. మృతుడికి తల్లిదండ్రులు కుందుర్పయ్య, యశోదమ్మ, భార్య తేజస్విని, కుమారులు రిత్విక్, గగన్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



ప్రహ్లాద

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గుమ్మఘట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు ప్రహ్లాద(28) గురువారం సాయంత్రం తోటలో పంటకు యూరియా చల్లి చెట్టు కింద కూర్చున్నాడు. చెట్టు కొమ్మ విరిగి మీద పడటంతో తీగల ద్వారా విద్యుత్ ప్రవహించి అపస్మారక స్థితికి వెళ్లాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు.

ఆటోడ్రైవర్ నిజాయతీ

12 తులాల బంగారు నగల అప్పగింత

ఆటోడ్రైవర్‌ను సన్మానిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకటేశ్వర్లు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విలువైన ఆభరణాలున్న సూట్ కేసును బాధితులకు అందజేసి ఆటోడ్రైవర్ నిజాయతి చాటాడు. నంద్యాల పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం, లక్ష్మీ కుమారుడితో కలిసి ఈనెల 1న అనంతపురంలో వివాహానికి వచ్చారు. నంద్యాల నుంచి బస్సులో వచ్చి తాడిపత్రి బస్టాపులో దిగారు. ఆటో బాడుగకు మాట్లాడుకుని మారుతీనగర్‌లోని పెళ్లి కుమార్తె ఇంటికి వెళ్లారు. ఆటో దిగి సూట్‌కేసు మరిచిపోయి వెళ్లిపోయారు. ఆలస్యంగా గమనించిన బాధితులు ఆటో దిగిన ప్రాంతంలో గాలించినా ఆచూకీ లభించలేదు. కాసేపటికి ఆటోలో సూట్‌కేసు ఉన్నట్లు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ గమనించాడు. బాధితులు దిగిన చోటకు వెళ్లి ఆరా తీశాడు. చిరునామా తెలియక నేరుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించాడు. సీఐ వెంకటేశ్వర్లు సూటుకేస్ తెరిచి చూడగా 12 తులాల బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. సీఐ నగరంలోని అన్నిస్టేషన్లకు సమాచారం అందజేశారు. సూటుకేస్ పోగొట్టుకున్న బాధితులు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడి సీఐ సూచనతో తిరిగి వన్‌టౌన్‌కు వెళ్లారు. అక్కడ నగలతో కూడిన సూట్‌కేసును బాధితులకు సీఐ అందజేశారు. బాధ్యతగా వ్యవహరించిన ఆటోడ్రైవర్ చంద్రశేఖర్‌ను అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.

తాడిపత్రిలో గంజాయి కలకలం

ఖాళీ స్థలంలో పెరిగిన గంజాయి మొక్కలు ఇవే..

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో గురువారం రాత్రి గంజాయి మొక్కలు కనపడడంతో కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని టైలర్స్ కాలనీలో రంగనాథ అనే వ్యక్తికి చెందిన ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కల నడుమ గంజాయి మొక్కలు బయటపడ్డాయి. రంగనాథ ఉద్యోగ నిమిత్తం కొన్నేళ్లుగా హిందూపురంలో ఉంటున్నారు. ఆయనకు చెందిన ఖాళీ ప్లాట్‌లో సుమారు అయిదడుగుల ఎత్తులో పెరిగిన 8 గంజాయి మొక్కలున్నాయి. గుర్తించిన స్థానికులు ఏఎస్పీ రోహిత్‌కుమార్‌కు చౌదరికి సమాచారం అందించారు. ఆయన వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని వాటిని పరిశీలించారు. తదుపరి పంచనామాకు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తెచ్చినట్లు సీఐ ఆరోహనరావు తెలిపారు. ప్లాట్ యజమాని స్థలంలో ఇతరులెవరైనా వాటిని సాగు చేశారా లేదా మరేదైనా మతలబు ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

గుప్తనిధుల ముఠా పట్టివేత

పట్టుబడిన ముఠా సభ్యులు

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే: నంబులపూలకుంట మండలంలోని దనియానిచెరువు సమీపంలో ఉన్న నరసింహస్వామి ఆలయ పరిసరాల్లో గుప్త నిధుల కోసం వచ్చిన ముఠాను గ్రామస్థులు పట్టుకున్నారు. గురువారం రాత్రి ఆలయం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని గ్రామస్థులు గమనించారు. ఆలయాన్ని చుట్టిముట్టి ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న పూజా సామగ్రి, ధాన్యాలు చూసి విచారించగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పెద్దమండెంకు చెందిన రేవతితో పాటు మదనపల్లికి చెందిన మరో ఆరుగురు వచ్చినట్లు చెప్పారు. ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. ఆతర్వాత గ్రామ శివారులో గాలించగా మరొక వ్యక్తి కనిపించడంతో వెంబడించి పట్టుకున్నారు. మరో ముగ్గురు పురుషులతోపాటు మహిళ పరారయ్యారు. ఆలయం వద్ద గ్రామస్థులు, పోలీసులు కాపలా ఉన్నారు. పట్టుబడిన ముగ్గురిని పోలీసులు విచారిస్తున్నారు.

మట్కా డబ్బు కోసమే హత్య

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలో గత నెల 23న రాజు అనే వ్యక్తి హత్యకు మట్కా డబ్బే కారణమని పోలీసుల విచారణలో బయటపడింది. పెయింటర్ పనులు చేస్తున్న రాజు మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో భార్య అతడితో గొడవపడి పదేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి రాజు వచ్చిన కూలి మొత్తంతో మద్యం తాగుతూ, మట్కా ఆడేవాడు. గత నెల 22న అతడు రూ.50తో మట్కా ఆడగా రూ.4వేలు తగిలింది. ఈ విషయం తెలుసుకున్న అతడి స్నేహితుడు మోహన్ ఖర్చులకు కొంత డబ్బు ఇవ్వాలని అడిగారు. రాజు నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాజుపై కక్ష పెంచుకున్న మోహన్ 23న రాత్రి పోలీస్ క్వార్టర్స్ వద్ద మద్యం మత్తులో ఉన్న రాజు తలపై రాయితో మోది హత్య చేసి పారిపోయాడు. నిందితుడు ఇంకా పరారీలోనే ఉన్నాడని, దొరికిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ ఆరోహనరావు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION
DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

FINANCIAL SERVICES
ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE
హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియాల్టీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 37 లక్షలకే డబుల్‌బెడ్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

TO LET
COMMERCIAL
ATP టౌన్, గుత్తి రోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా 25x100, 20x100 సైజు గల కోళ్ళఫారములు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9440093337.

JOBS
Required Sales exicutives for Tanishq Jewellery Store, Inter Pass with Retail Experieance. Tanishq Jewellery, R.F. Road, ATP. 9441719143.

ప్రముఖ ప్రైవేట్ సంస్థ యందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ అర్జెంటుగా కావలెను. వివరాలకు సంప్రదించండి. Contact: 8500604597.

శ్రీ శివ రాఘవేంద్ర ఎంటర్‌ప్రైజెస్, ధర్మవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆: 9866040489, 8499083707.

అనంతపురంలో హోటల్లో పనిచేయుటకు టిఫిన్, భోజనం మాస్టర్ మరియు ఫాస్ట్ ఫుడ్ మాస్టర్ అర్జెంటుగా కావలెను. 8885532257.

HUMAN RESOURCES
Job: IT Recruiter (night shift) - 4 Openings - degree qualification - Interview timings: 10AM to 2:00PM. Cab dropping facility for female employees. Ph: 9951993996. Location: Anantapur. Walk-in: Nov 9, 2025.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు
8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

O/o Executive Engineer, APMSIDC Division,
JNTU Engineering College Road, Sarada Nagar,
Govt. Nursing College Campus, Ananthapuramu.
'e' Procurement Tender Notice No. 4/EE/APMSIDC/ATP/2025-26/Dt.06-11-2025
Tender is invited through 'e' Procurement platform for the work "Repairs & Renovation to the existing room in Court building for establishment of Civil dispensary at Ananthapuramu Court complex in Ananthapuramu District" (2nd call) with total estimate cost of Rs. 4.00 lakhs. The other details can be seen at website www.apeprocurement.gov.in Contact No. 8297467436.
Sd/- Executive Engineer, APMSIDC, Ananthapuramu.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

రాయితీలు సద్వినియోగం చేసుకోండి

బెళుగుప్ప, న్యూస్‌టుడే : ఉద్యాన శాఖలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖాధికారి కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పండ్లతోటలు సాగు చేస్తున్న రైతులు 15 కిలోల బాక్సులు రూ.195, 25 కిలోల బాక్స్ రూ. 260తో చెల్లిస్తే అందులో 50 శాతం రాయితీ వస్తుందని వివరించారు. ఒక హెక్టారుకు 100 బాక్సులు ఇస్తామని తెలిపారు. ఈ- క్రాప్ నమోదు చేసుకున్న రైతులు అర్హులని వివరించారు.

మన డబ్బులు.. మన లెక్కలు

బెళుగుప్ప, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని స్థానిక రవితేజ మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో మనడబ్బులు- మన లెక్కలుపై మహిళ సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎమ్ సురేఖ మాట్లాడుతూ.. పది మహిళా సంఘాలకు ఒక్కరిని ఎంపిక చేశామన్నారు. తెదేపా నాయకుడు మల్లి, మండల సమాఖ్య లీడర్లు భాగ్యమ్మ, గీత పాల్గొన్నారు

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ మండలం ఆమిద్యాలలో ఇంధన దుకాణం సమీపంలో ప్రధాన దారిపై మట్టి పేరుకుపోయింది. వాహనాలు అదుపు తప్పి, ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. దానిని తొలగించండి.

- నగేశ్, స్థానికుడు

సమాధానం: మట్టిని పూర్తిగా తొలగించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

- రవిప్రసాద్, ఎంపీడీఓ ఉరవకొండ

– న్యూస్‌టుడే, ఉరవకొండ

సైబర్ ఉచ్చుకు సామాన్యులు బలి

■ రైతులూ బాధితులే

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రోజురోజుకు సైబర్ నేరగాళ్ల పేట్రేగిపోతున్నారు. వారి ధాటికి సామాన్యుడి నుంచి రైతులు, ఉద్యోగులు, కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు సైతం విలవిల్లాడుతున్నారు. వేతనాలు, పంటలు అమ్మిన మొత్తం, కూలీల ఖాతాల్లో ఉన్న సొమ్మును కంటికి కనబడకుండా కాజేస్తున్నారు. ఉన్న ఫళంగా బాధితుల ఫోన్లకు సంకేతాలు రావడంతో కంగుతింటున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ఖాతాల్లో మార్పులు చేసుకొని నగదు తీసుకొన్నట్లు స్పష్టమవుతోంది. స్థానిక పోలీసుస్టేషన్, సైబర్ పోలీసులకు కొందరు ఫిర్యాదులు చేశారు. ఇలాంటి వాటిపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

మచ్చుకు కొన్ని ఘటనలు..

ఇటీవలే కళ్యాణదుర్గం బాలవెంకటాపురం గ్రామానికి చెందిన నాగార్జున బ్యాంకు ఖాతాల్లో రూ. 2.92 లక్షలు కాజేశారు. ఓ బ్యాంకు ఉద్యోగి ఖాతా నుంచి రూ. 1.20 లక్షలు, హోంగార్డుకు ఖాతా నుంచి రూ. 15,600, కామక్కపల్లికి చెందిన రైతు ఖాతాలో రూ. 25వేలు, కళ్యాణదుర్గానికి చెందిన ఓ బేల్దారి ఖాతా నుంచి రూ. 51,250 నొక్కేశారు.

● రైతు పంట అమ్మిన మొత్తం ఖాతాలో ఉండగా అందులో నుంచి రూ. 59,500 దోచేశారు. నేరాల నియంత్రణలో పోలీసులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

వివరాలు చెప్పొద్దు.. - రవిబాబు, డీఎస్పీ

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి. అజ్ఞాత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే ఓటీపీ నంబర్లు, ఆధార్ వివరాలు చెప్పొద్దు. సైబర్ నేరాలపై చాలా చోట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించాలి. బ్యాంకులకు వెళ్లి వారి ఖాతాలను నిలిపేస్తే మంచిది. లేకపోతే ఖాతాలో ఉన్న మరింత నగదు కాజేసే అవకాశాలున్నాయి.

ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే దిశగా విద్యార్థులు, యువత ప్రణాళికతో ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం బీఏ, బీఎస్సీ విద్యార్థులు స్వాగత, వీడ్కోలు కార్యక్రమాలను చేపట్టారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధన వైపు పయనం చాలన్నారు. ఎన్ఎస్, ఎన్ఎస్ఎస్‌లో ప్రవేశం పొంది పట్టుదల, క్రమశిక్షణను అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సిరాజ్, లీలావతి, అయ్యన్న, రాజేశ్, నారాయణస్వామి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, అధ్యాపకుల బృందం

అభివృద్ధికి నిధులిచ్చి.. ఉద్యోగులకు పదోన్నతులిచ్చి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల అభివృద్ధికి నిధులు ఇచ్చి.. ఉద్యోగులకు పదోన్నతులతో భరోసా కల్పించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యేతో పాటు డీఎల్‌పీవో నాగేశ్వరరావు, ఎంపీడీవో దనుంజయనాథ్, పంచాయతీ కార్యదర్శులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే, డీఎల్‌పీవో, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు

ముళ్లపొదల తొలగింపు

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామానికి వెళ్లే రహదారికిరువైపులా పెరిగిపోయిన ముళ్లపొదలను జేసీబీ సాయంతో తొలగింపజేశారు. కడ్లే గౌరమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తల్లో భాగంగా సర్పంచి తిప్పారెడ్డి, ఈఓ మున్నాఫ్ ఆధ్వర్యంలో ముళ్ల చెట్లను తొలగించారు. దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి.

హులికెర పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

కణేకల్లు, న్యూస్‌టుడే : విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన మండలంలోని హులికెర గ్రామ పంచాయతీ కార్యదర్శి తిప్పన్నను జిల్లా కలెక్టరు ఆనంద్ సస్పెండ్ చేసినట్లు ఈఓఆర్డీ చంద్రమౌళి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరచడంలో భాగంగా స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో 350పైగా ఇంటి పన్ను చెల్లింపుదారులకు ఒకే ఫోన్ నంబరు నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు అమరావతిలోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో జిల్లాకు పంచాయతీ ఎంచుకొని ఆన్‌లైన్ తనిఖీలో గుర్తించినట్లు తెలిపారు. షోకాజ్ నోటీసులకు సంతృప్తికర వివరణ ఇవ్వకపోవడంతో జిల్లా కలెక్టరు పంచాయతీ కార్యదర్శికి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా అధికారులు వివరించారు.

సర్కారు బడుల అభివృద్ధే లోకేశ్ లక్ష్యం: ఎమ్మెల్యేలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను అందిస్తూ సీట్లులేవనే బోర్డులు పెట్టేలా అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని కళ్యాణదుర్గం, అనంతపురం పట్టణం ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. గురువారం మంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్‌యాదవ్‌తో కలిసి పరిశీలించారు. కళ్యాణదుర్గానికి ఆయన రావడం సంతోషకరం అన్నారు. మంత్రి బస చేసే స్థలం, సభావేదిక, విగ్రహావిష్కరణ ప్రాంతం, ప్రజల కోసం ఏర్పాటు చేసే పనులు పరిశీలించారు.

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, నాయకులు

సర్కిళ్లను అభివృద్ధి చేస్తాం

పట్టణంలోని సర్కిళ్లను విస్తరించి సర్వాంగ సుందరంగా తయారు చేయాలన్నదే లక్ష్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కంబదూరు బైపాస్‌లో కనకదాస విగ్రహం సమీపంలో జరుగుతున్న విద్యుత్తు స్తంభాల ఏర్పాట్లు, విస్తరణ పనులు పరిశీలించారు, అధికారులతో చర్చించారు. రోడ్డుకిరువైపులా 25-30 మీటర్ల వెడల్పు పనులు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మాక్ అసెంబ్లీకి లింగదహాళ్ విద్యార్థిని

జి.గంగోత్రి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : అమరావతిలో ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగే రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి బొమ్మనహాళ్ మండలం లింగదహాళ్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జి.గంగోత్రి ఎంపికైనట్లు ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున తెలిపారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 8,9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను రాష్ట్రస్థాయిలో మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపిక చేశారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

ఉద్దేహాళ్‌లో గజగౌరీదేవికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కణేకల్లులో ..

దర్గాహొన్నూరులో

వైభవంగా గజగౌరీదేవికి ప్రత్యేక పూజలు

విడపనకల్లులో శ్రీగౌరీదేవిని భక్తులకు దర్శనం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : మండలంలోని వివిధ గ్రామాల్లో గజగౌరీదేవికి గురువారం చక్కెర హారతులతో మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

కణేకల్లు, న్యూస్‌టుడే : గజగౌరీదేవి ఉత్సవాల్లో భాగంగా మండలం లోని బ్రహ్మసముద్రం, అంబాపురం, 43ఉడేగోళం, మాల్యాం, హులికెర, కణేకల్లు తదితర గ్రామాల్లో గురువారం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

విడపనకల్లు : విడపనకల్లులో శ్రీకడ్లే గౌరమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం దర్శనారోహణం చేసి శ్రీగౌరీదేవి అమ్మవారి విగ్రహాన్ని ఆలయంలో కొలువుదీర్చారు.

దర్గాహొన్నూరు(బొమ్మనహాళ్), న్యూస్‌టుడే : బొమ్మనహాళ్ మండలం దర్గాహొన్నూరు గ్రామంలో వెలసిన హొన్నూరు స్వామి ఉరుసు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈనెల 7 నుంచి నవంబర్ 11 వరకు ఉరుసు ఉత్సవాలు జరుగుతున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థులు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వడ్రవన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని సరిత, 8వ తరగతి విద్యార్థులు కార్తీక్, మోక్షిత్, హర్షిత రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 4వ తేదీన అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జగన్నాథం, పీడీ రామాంజినేయులు తెలిపారు. విజయవాడ, ఏలూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

డి.హీరేహాళ్: రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని సోమలాపురం ఉన్నత పాఠశాలకు మంచి పేరు తేవాలని పీడీ కేశమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.అనురాధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సోమలాపురం ఉన్నత పాఠశాలకు సంబంధించి జిల్లా స్థాయిలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన నెట్‌బాల్ పోటీల్లో ఐదుగురు విద్యార్థులు సత్తాచాటి రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంతో విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. అండర్-17 విభాగంలో బాలురు హెచ్.ప్రవీణ్, ఎం.అంజి, సి.టి.చరణ్‌కుమార్, అండర్-17, 19లో బాలికలు బి.రషీదా, డి.పూజ ఎంపికయ్యారు.

మరమ్మతులు చేసి.. మట్టి వదిలేసి

పట్టణంలోని పాత బస్టాండు వద్ద పైపులైన్‌కు మరమ్మతు చేసిన మున్సిపల్ సిబ్బంది తవ్విన మట్టి దిబ్బలను మాత్రం అలాగే వదిలేసింది. ఫలితంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు తిరుగుతుంటారు. రాత్రిళ్లు మట్టి దిబ్బలు కనబడకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మట్టిని తరలించాలని మున్సిపల్ అధికారుల్ని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం**

వీధులన్నీ మురుగుమయం..

మండలంలోని దర్గాహొన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు పేరుకుపోతోంది. పరిస్థితి అడుగేయాలంటేనే భయంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని వెంటనే గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి పల్లవిని వివరణ కోరగా.. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, బొమ్మనహాళ్**

అర్ధాంతరంగా నిలిచిన భవనం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సేవలు కల్పించడానికి రూ. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన పక్కా భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్యకేంద్రాల నిర్మాణం పూర్తికాకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వమైనా వీటిపై చొరవ తీసుకొని భవనాలు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వజ్రకరూరు

నాటకుండానే వదిలేశారు!

ఉరవకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిల్వ ఉంచిన మొక్కలు నాటకుండానే కార్యాలయం ప్రాంగణంలో పడేశారు. వాటి సంరక్షణ దిశగా ఎవరూ చర్యలు చేపట్టక పోవడంతో నిరుపయోగంగా మారాయి. మరిన్ని రోజులు అలాగే వదిలేస్తే, అవి ఎండిపోయే ఆస్కారం ఉంది. ప్రభుత్వం విస్తృతంగా మొక్కలను నాటాలని చెప్తుంటే.. జనం పడేసిన మొక్కలను చూసి ఇదేంటని చర్చించుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

అధ్వాన దారిలో అవస్థలు

ఉరవకొండ మండలం మోపిడిలో ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన మట్టి దారిలో పెద్ద గుంతలు పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. చిన్న వాహనాలు ఇరుక్కుపోతున్న పరిస్థితి నెలకొంది. రాత్రిళ్లు పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఎంపీడీవో రవిప్రసాద్‌ను వివరణ కోరగా.. పరిశీలించి తగిన చర్యలు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీద శుక్రవారం జరిగే భక్త కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కురబ సంఘం ఉపాధ్యక్షుడు ఎస్‌కే మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, మండల కురబ సంఘం అధ్యక్షుడు నాగరాజు కోరారు. గురువారం బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, ఉంతకల్లు తదితర గ్రామాల్లో భక్త కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కురబ సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, రేవన్న, శివకుమార్, రుద్ర, బసప్పవసంత, శివారెడ్డి పాల్గొన్నారు.

చొరవ తీసుకుని పని చేయండి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని అనంతపురం జడ్పీ సీఈవో శివశంకర్ గురువారం తనిఖీ చేశారు. ఆయన ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో ఉన్న పరిస్థితులను పరిశీలించి సేకరించిన పొడి, తడి చెత్తను వేరుగా చేసే విధానంలో ప్రత్యేక చొరవతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో కలిసి ఎస్సీ కాలనీలో పర్యటించి చెత్త సేకరణ వ్యవస్థను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దాసనాయక్, సూపరింటెండెంట్ బలరాం, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, నాయకులు మాకాసి వెంకటేశులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్షలు వెచ్చించి.. లక్ష్యాన్ని నీరుగార్చి

నిరుపయోగంగా మరుగుదొడ్లు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణాల్లో బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. లక్ష్యం నెరవేరకుండానే నీరుగారిపోయాయి. పట్టణంలో 26, 28 వార్డుల్లో ఐదేసి లక్షలతో నిర్మించిన స్త్రీ, పురుషులకు ఒక్కొక్కటి చొప్పున నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిర్వహణ లోపంతో వినియోగంలో లేవు. మరుగుదొడ్లలో ఉన్న తలుపులు, సింక్‌లు తదితర పరికరాలు ధ్వంసమయ్యాయి. దీంతో స్థానికులు శివారు ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో బహిరంగ మలవిసర్జన చేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారు. 28వ వార్డులోని ఉట్లకుంటను ప్రజలు యథేచ్ఛగా విసర్జన చేస్తుండటంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది.



నిరుపయోగంగా మారిన మరుగుదొడ్డి

అవగాహనలోపం..

ఆయా ప్రాంతాల్లో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పురపాలక సంఘం సిబ్బందిపై ఉన్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆరంభంలో కొన్ని రోజులు మొక్కుబడిగా ప్రచారాన్ని నిర్వహించి తర్వాత చేతులెత్తేయడంతో రూ. లక్షల నిధులు బూడిదలో పోసినట్లయింది. సామూహిక మరుగుదొడ్లు నిర్మించినా వాటికి నీటి సదుపాయం కల్పించలేదు. విద్యుత్తు సరఫరా లేక వాటిలో వెళ్లేందుకు మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. పాడైన పరికరాలను కనీస మరమ్మతులు చేసే నాథుడే కరవయ్యారు. మరుగుదొడ్ల నిర్వహణ ఎవరికీ అప్పగించకపోవడం గమనార్హం.

వినియోగంలోకి తీసుకొస్తాం..

వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం

సామూహిక మరుగుదొడ్లలో విరిగిన పరికరాలకు మరమ్మతులు చేయించి, నీటి సౌకర్యం కల్పించి వినియోగంలోకి తీసుకొస్తాం. రూ. 41లక్షల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో మూడు సామూహిక మరుగుదొడ్లను త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

జూదరుల అరెస్ట్

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని హిర్దేహాళ్ గ్రామ శివారులో జూద స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 5,700 నగదు స్వాధీనం చేసుకుని, కేసునమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడమేమనగా ఉరవకొండ మండలం నింభగల్లు గ్రామ వాస్తవ్యులైన కురుబ సిద్దేశ్వర తండ్రి బీరప్ప గారు మార్ట్‌గేజ్ లోన్ నిమిత్తమై కెనరా బ్యాంక్ నింభగల్లు బ్రాంచ్ వారిని సంప్రదించి క్రింద కనబరచిన షెడ్యూలు దాఖల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు /సేల్‌డీడ్ డాక్యుమెంటు నెం:1006/1981 తేది: 10-07-1981 కె.ప్రకాశం తండ్రి: కోక తిప్పన్న, నింభగల్లు గ్రామం, ఉరవకొండ మండలం వారి పేరిట ఉరవకొండ Sub-Registrar Office నందు రిజిష్టరు కాబడిన దస్తావేజులు ఉరవకొండ RTC బస్టాండ్ నందు పోగొట్టుకొన్నాడు అనియు దీనికి సంబంధించిన ఉరవకొండ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసి తగు రశీదును పొందియున్నాడు. కావున సదరు ఒరిజినల్ సేల్‌డీడ్ ఎవరికైన దొరికిన గాని సదరు షెడ్యూలు ఆస్తిని ఏమైన తాకట్టు వ్యవహారం జరిగి ఉన్నాగాని తగు సాక్షాదారాలతో సంబంధిత కెనరా బ్యాంకు నింభగల్లు బ్రాంచ్ గారికి గాని లేదా క్రింద కనబరచిన న్యాయవాదికి గాని ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల తెలుపగలరు. సదరు గడువు తేదీ లోపల ఎటువంటి ఫిర్యాదులు రానియెడల సదరు దస్తావేజు నకలు పత్రము ఆదారంగా సంబంధిత బ్యాంకు వారు క్రింద కనబరచిన షెడ్యూలు సంబంధించి మార్ట్‌గేజ్ Loan దస్తావేజులకు పరిశీలించబడునని తెలియచేయడమైనది.

షెడ్యూలు

అనంతపురం రి॥డి॥, ఉరవకొండ సబ్॥డి॥కి చేరిన ఉరవకొండ మండలం, రాయంపల్లి గ్రామ పంచాయితీ ఏరియాలోని ఆస్తి వివరం.

బాబు: సర్కారు ఖుష్కి, సర్వేనెం: 275, ఎ.సి. 18.78 పైకి ఎ.సి.6.00 ఎకరములు, హెచ్.ఎస్.2.430 **చెక్కుబంది: తూర్పు:** దాసరి ఎర్రిస్వామి భూమి, **పడమర:** దేవర ఓలన్న భూమి, **ఉత్తరం:** ఆరే హనుమంతప్ప భూమి, **దక్షిణం:** గడుపుటి నారాయణస్వామి వగైరాల భూమి.

D.LEELAVATHI, Advocate,
Uravakonda, Cell: 9966366237

సాంకేతిక సహాయకుల కొరత.. సేవలు అరకొర

కణేకల్లు, కళ్యాణదుర్గం, డి.హీరేహాళ్, కంబదూరు, న్యూస్‌టుడే : గ్రామ సచివాలయాల్లో పౌరసేవలందించే సాంకేతిక సహాయకుల కొరత తీవ్రమైంది. దీంతో ప్రజల ఇబ్బందులు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బదిలీపై వచ్చిన వారు డిప్యుటేషన్‌పై వెళ్లడం, బదిలీ స్థానాలు భర్తీ కాకపోవడంతో సమస్య తలెత్తింది.

కణేకల్లు సచివాలయం-1లో సాంకేతిక సహాయకుడు లేక ఖాళీగా కుర్చీ

ఆందోళనలో ప్రజలు..

★ రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని 11 మండలాల్లో 165 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఇందులో 113 మంది సాంకేతిక సహాయకులు మాత్రమే విధులు నిర్వహించడం గమనార్హం. 52 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ప్రధానంగా కర్ణాటక సరిహద్దు మండలాలు కంబదూరు, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ తో పాటు కణేకల్లు, కళ్యాణదుర్గం మండలాల్లోనూ సాంకేతిక సహాయకుల కొరత వేధిస్తోంది.

★ పౌర సేవల్లో ప్రధానంగా కుల, ఆదాయ ధ్రువీకరణ, రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులు తదితర వాటికి ప్రజలు కార్యాలయాలకు వస్తుంటారు. డిప్యుటేషన్‌తో పాటు ఖాళీ స్థానాలలో ఇతర సిబ్బందికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించినా పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

ఎక్కడెక్కడంటే:

★ డి.హీరేహాళ్ మండలంలో 13 గ్రామ సచివాలయాలకు గాను 6 చోట్ల, కణేకల్లు మండలం 21 సచివాలయాలకు గాను హులికెర-2, కణేకల్లు-1 సాంకేతిక సహాయకులను జిల్లా కేంద్రానికి డిప్యుటేషన్ వేశారు. కణేకల్లు సచివాలయం-1 ఉద్యోగి లాగిన్‌ను లాక్ చేసుకోవడంతో 2 వేల కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి.

★ కళ్యాణదుర్గం మండలంలో 15 సచివాలయాలకు గాను మూడు చోట్ల, కంబదూరు మండలంలో 16 సచివాలయాలకు గాను 4 చోట్ల సమస్య వేధిస్తోంది.

చర్యలు తీసుకొంటున్నాం..

- నాగేశ్వరరావు, డీఎల్‌డీఓ

బదిలీ స్థానాల్లో పలు పోస్టులు భర్తీ కాకపోవడంతో సమస్య తలెత్తింది. జిల్లా అధికారుల ఆదేశాలతో పలువురు జిల్లా కేంద్రానికి డిప్యుటేషన్‌పై వెళ్లారు. దీంతో ఇతర సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలందించేలా చర్యలు తీసుకొంటున్నాం. పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

ఓబయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, అభిమానులు

ఓబయ్యకు ఘన నివాళి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు ఓబయ్య వర్ధంతిని ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గురువారం స్థానిక టీ కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో చేసిన సేవలు, పొందిన పదవులు, అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ముంబయిలో శిక్షణకు వజ్రకరూరు సర్పంచి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మేజర్ పంచాయతీ సర్పంచి మోనాలీసా ఇటీవల ఉత్తమ సర్పంచిగా గుర్తింపు పొందారు. ముంబయిలో జరిగే శిక్షణకు ఎంపికైనట్లు, దిల్లీ షి-రిప్రజెంటేటివ్ ప్రతినిధులు వెల్లడించారు. ఈనెల 8, 9 తేదీలలో ఇంటర్నేషనల్ హౌస్ 18 వైఎంసీఏ ముంబయి సెంట్రల్ కన్వెన్షన్ నందు ఆర్థిక అభివృద్ధి లక్ష్యాలు, తదితర అంశాలపై జరగనున్న శిక్షణకు హాజరు కానున్నారు.

నేడు మంత్రి లోకేశ్ రాక

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు జిల్లాకు రానున్నారు. రెండు రోజుల పాటు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. విజయవాడ నుంచి 7న మధ్యాహ్నం 2.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన అనంతపురం మీదుగా సాయంత్రం 4.30 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయానికి చేరుకుంటారు. సాయంత్రం 7.30 గంటల వరకు మంత్రులు, కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. రాత్రి పట్టణంలోనే బస చేస్తారు. 8న ఉదయం కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించే శ్రీభక్త కనకదాస జయంత్యుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న కనకదాస విగ్రహావిష్కరణలో పాల్గొంటారు.

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

కనీస వేతనాలివ్వండి సారూ..

తమకు కనీస వేతనాలు అమలు చేయాలంటూ పంచాయతీ కార్మికులు కార్యదర్శి శ్యామలకు వినతిపత్రం ఇచ్చారు. 30 ఏళ్లుగా పంచాయతీలో పనులు చేస్తున్నామని, తక్కువ వేతనాలతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. కనీసం రూ.26వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగభద్రత, చదువును బట్టి పదోన్నతులు కల్పించాలన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. స్పందించిన శ్యామల మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. -న్యూస్‌టుడే, నార్పల

ఇళ్ల వద్దే రేషన్ అభినందనీయం

నార్పల, న్యూస్‌టుడే: నడవలేని వృద్ధులు, దివ్యాంగులకు డీలర్లు ఇళ్ల వద్దకే వచ్చి రేషన్ సరుకులు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ కోరారు. ఆయన గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్ద సరుకులు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. నార్పలలో కొందరు డీలర్లు దీన్ని పాటించకపోవడంతో దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అనంతలో రేపు హాస్యభారతి

అనంత సాంస్కృతికం: అనంతపురంలోని శ్రీనగర్ వివేకానంద యోగా భవన్‌లో 'హాస్యభారతి' కార్యక్రమం 8న జరుగుతుందని వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, హాస్య రచయిత అమరనాథ రెడ్డి, మానవత కో కన్వీనర్ సలీం మాలిక్ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. హాస్యప్రియులు కార్యక్రమంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పురపాలిక కూరగాయల మార్కెట్లో పవర్ బోర్ సింటెక్స్ ట్యాంకు వద్ద నీరు పారడంతో బురదగా మారి ఇబ్బందిగా ఉంది. -శంకర్, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి బురదను తొలగిస్తాం. -రాజా, శానిటేషన్ కార్యదర్శి, 18వ సచివాలయం -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: గార్లదిన్నె జాతీయ రహదారిపై పాటు గ్రామీణ రోడ్ల మీదుగా వచ్చే ట్రాక్టర్లలో ఎక్కువ శబ్దం వచ్చేలా పాటలు పెట్టుకొని నిర్లక్ష్యంగా నడుపుతున్నారు. -గ్రామస్థులు

సమాధానం: వాహనాల తనిఖీ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాం. -గౌస్‌బాషా, ఎస్సై, గార్లదిన్నె -న్యూస్‌టుడే, గార్లదిన్నె

పైపులేయరు... దాహం తీరదు

పలు కాలనీలకు నీటిని సరఫరా చేసే తక్కువ వ్యాసం కలిగిన పైపులైను

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని పలు కాలనీల్లో తక్కువ వ్యాసం (అర ఇంచులు) కలిగిన పాత పైపులైన్లు తరచు లీకేజీకి గురవుతుండటంతో, సరఫరా అవుతున్న తాగునీరు చాలక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొందరు కుళాయిలకు విద్యుత్తు మోటార్లు అమర్చి నీరు పొందుతుంటే, మోటార్లు కొనే స్తోమత లేనివారు నీరందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో 220 కి.మీ పొడవునా పైపులైన్లు ఉన్నాయి. ఇందులో 110 కిలోమీటర్ల మేర పాత పైపులను తొలగించి 15 ఏళ్ల క్రితం కొత్తవి వేశారు. మిగిలిన వాటిని తొలగించకపోవడంతో లీకేజీలకు గురై తాగునీరందడం లేదు. పురపాలిక అధికారులు నిధులు లేవంటూ పాత వాటిని తొలగించడం లేదు.

పటిష్ఠ పరీక్షలు చేయిస్తాం

పట్టణ పురపాలిక పరిధిలో నిర్మించిన ఉపరితల ట్యాంకుల్లో కొన్నింటికి కాలం చెల్లిన మాట వాస్తవమే. వాటి పటిష్ఠతను పరీక్షించాలని జేఎన్‌టీయూ అధికారులను కోరాం. వారు వచ్చి పరీక్షలు చేయాల్సి ఉంది. పాత పైపులైన్లను తొలగించి కొత్తవి వేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నిధులు కేటాయించిన వెంటనే మారుస్తాం. తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. -ఇంతియాజ్, మున్సిపల్ కార్యనిర్వాహక ఇంజినీరు

శిథిలావస్థలో ఉపరితల ట్యాంకులు

సగమే నీటి నిల్వ..

మరోవైపు ఉపరితల ట్యాంకుల్లో సామర్థ్యం మేరకు నీటిని నిల్వ ఉంచకపోవడంతో పట్టణవాసులకు అవసరమైన మేర తాగునీరు సరఫరా కావడం లేదు. పట్టణంలో 19 ఉపరితల ట్యాంకులున్నాయి. వీటిలో ఐదు ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిని 40 ఏళ్ల క్రితం నిర్మించగా, జనాభా ఎక్కువగా ఉన్న మండీబజార్, భాగ్యనగర్, పాతగుంతకల్లులో ఉన్నాయి. ఇప్పటికే పైపుల నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువ నీరు నిల్వ చేస్తే కూలిపోతాయన్న భయంతో అధికారులు తక్కువ నీటిని ఉంచుతున్నారు. ఉపరితల ట్యాంకులకు నీటిని సరఫరా చేసే పైపులు మరీ సన్నగా ఉండటంతో నీటిని నింపడానికి ఎక్కువ సమయం పడుతోంది.

సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

యాడికి, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులను గుర్తించి సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో వీరరాజు కోరారు. యాడికిలోని మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర'లో భాగంగా వీవోఏ, క్షేత్ర సహాయకులు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే కనీస అక్షరజ్ఞానం అవసరమన్నారు. నిరక్షరాస్యత శాతాన్ని వీలైనంత తగ్గించడానికి వాలంటీర్లు ప్రత్యేక కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తమ బోధనతో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ధనలక్ష్మి, వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, ఏపీఎం చంద్రశేఖర్ ఎంఎస్‌ఏలు పాల్గొన్నారు.

శిక్షకులు హాజరైన వీవోఏ, వాలంటీర్లు

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని వ్యవసాయ కార్యాలయంలో గురువారం పంట కోతలపై శిక్షణ నిర్వహించారు. ఏవో రీనాకుమారి సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. వేరుసెనగ, వరి, పత్తి, పప్పుసెనగ, కొర్ర, మొక్కజొన్న, సజ్జ, జొన్న పంటలకు 55 స్థలం, కంది, పత్తి, ఆముదం పంటలకు 1010 ప్లాట్లలో కోత ప్రయోగాలు చేస్తే దిగుబడి ఎంత వస్తుందో తెలుస్తుందని చెప్పారు.

రైల్వే పోలీస్‌స్టేషన్ తనిఖీ

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి రైల్వేస్టేషన్‌లోని పోలీస్‌స్టేషన్‌ను డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస ఆచారి ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. రైల్వే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట గుంతకల్ రైల్వే సీఐ అజయ్‌కుమార్, పోలీసు అధికారులు చంద్ర, వరప్రసాద్ తదితరులున్నారు.

సమయపాలన తప్పనిసరి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: సచివాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎంపీడీవో యోగా నందరెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలోని యర్రగుంట్ల గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. రికార్డులు, బయోమెట్రిక్ విధానాన్ని తనిఖీ చేశారు. సమస్యలు, పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శి మంజునాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈవో ఆర్డీ దామోదరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏటా రాయలచెరువు నింపుతాం

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలంలోని రాయలచెరువుకు తుంగభద్ర జలాలను ప్రతి ఏటా నింపుతామని హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు తెలిపారు. పెద్దవడుగూరు మండలం కదరగుట్టపల్లి హెడ్ రెగ్యులేటర్, యాడికి మండలంలోని చెరువు, కాలువతో పాటు పెండేకల్లు రిజర్వాయర్‌ను గురువారం ఆయన సందర్శించారు. చెరువు నిండితే ముంపునకు గురయ్యే పొలాలు, హద్దులు, పంటలు, చెరువుకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఏటా నీళ్లు వదలాలని కోరారు. మిడ్ పెన్నార్ రిజర్వాయర్ నిండితే తప్పకుండా వదులుతామని చెప్పారు. చెరువు, కాలువకు మధ్య గేట్లు ఏర్పాటు చేయాలని కోరగా, ప్రతిపాదనలు పంపాలని డీఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు రాధాకృష్ణ, అరుణకుమారి, ఏఈలు చెన్నారెడ్డి, కిరణ్, శ్రీలత, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రైతులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు

9న ఉచిత కంటి వైద్య శిబిరం

పామిడి, న్యూస్‌టుడే: స్థానిక భావసార క్షత్రియ కల్యాణ మండపంలో 9న ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఉంటుందని పట్టణ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు తెలిపారు. ఈ శిబిరంలో బెంగళూరుకు చెందిన శంకర కంటి వైద్య నిపుణులు పాల్గొని కంటి పరీక్షలు చేస్తారని, శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఎంపిక చేస్తారన్నారు. శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులను ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి, శస్త్రచికిత్సలు చేసిన తర్వాత తిరిగి గమ్య స్థానాలకు చేరుస్తారని, అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోండి

గుంతకల్లు, న్యూస్‌టుడే: జీవితంలో అనుకోని విపత్తులు ఎదురైనప్పుడు బెంబేలు పడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని రైల్వే పౌర రక్షణ విభాగం అధికారులు భరత్ భూషణ్, సుజాత అన్నారు. రైల్వే ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం స్వీయ రక్షణపై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, బాంబు పేలుళ్లు, రోడ్డు ప్రమాదాలు, గుండెపోట్లు సంభవించిన సమయాల్లో ఏవిధంగా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. బాధితుల తరలింపు, ప్రథమ చికిత్స తదితరాల నమూనా ప్రదర్శనలు విద్యార్థులతో చేయించారు. ప్రధానాచార్యుడు మధుసూదన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను తరలించే విధానం చూపుతున్న రక్షణ సిబ్బంది

క్రషర్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ యువత, గ్రామస్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని గుత్తి మార్కెటు యార్డు ఛైర్మన్ సూర్యప్రతాప్ కోరారు. గుత్తి మండలం తొండపాడు-జక్కలచెరువు గ్రామాల మధ్య కంకర క్రషర్‌పై ఏర్పాటుపై గురువారం ఉదయం రెండు గ్రామాల ప్రజలతో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, అనంతపురం పర్యావరణ ఈఈ కిశోర్‌రెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో సీసీ రోడ్లు వేయాలని, తాగునీరు కల్పించాలని, వైద్య శిబిరాల నిర్వహణ, మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. క్రషర్ సమీప రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తొండపాడు బొలికొండ రంగనాథస్వామి ఆలయాభివృద్ధికి నిధులు వెచ్చించాలన్నారు. పెద్ద శబ్దం రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజన్న, ఉపతహసీల్దార్ సూర్యనారాయణ, వీఆర్వోలు శ్రీనివాసులు, సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, పర్యావరణ ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ సూర్యప్రతాప్

భగవాన్ బిర్సాముండాకు ఘన నివాళి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఆదివాసి ముద్దుబిడ్డ భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా రెడ్డిపల్లి కేవీకేలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త మాధవి మాట్లాడుతూ బిర్సాముండా ఝార్ఖండ్‌లో ఆంగ్లేయుల పాలన, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆదివాసి సమాజాన్ని ఏకంచేసి తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. పాతికేళ్ల వయసులోనే ప్రజల కోసం మరణించారని, ఆయన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శశికళ, కిషోర్‌రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

రామ్‌చరణ్, భరత్‌కుమార్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని మాసినేని సీబీఎస్ఈ విద్యార్థి రామ్‌చరణ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల డైరెక్టర్ అమరేంద్ర తెలిపారు. 5న అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో అండర్-14 విభాగంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభచూపారన్నారు. పాఠశాల యాజమాన్యం మాసినేని స్వాతి, ఇన్‌ఛార్జి పవన్, ప్రిన్సిపల్ కల్యాణం శంకర్, పీడీ తిరుమలేశ్ విద్యార్థిని అభినందించారు.

పుట్లూరు, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్‌కుమార్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఆర్డీటీ మైదానంలో అండర్-17 విభాగం జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో భరత్‌కుమార్ సత్తా చాటారని చెప్పారు. పీడీ శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

సందులు ఇలా.. వెళ్లేది ఎలా?

గుత్తి పురపాలికలో ఇరుకు సందులతో ఇక్కట్లు తప్పడం లేదు. ఒకప్పుడు విశాలంగా ఉన్న వీధులు ఆక్రమణలతో కుంచించుకుపోయాయి. నాగులబావికట్ట, కోట, మారుతీనగర్, రెడ్డివీధి, సైమాలవాడ, బండగేరి, వాసవీబజార్, గుత్తి ఆర్ఎస్‌లోని దళితవాడ, బీసీకాలనీల్లోని సందుల్లో ద్విచక్ర వాహనాలు తిరగలేని పరిస్థితి నెలకొంది. పురపాలిక అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి రోడ్లను వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి

ఉపరితల ట్యాంకులు కావాలి

మండలంలోని పలు గ్రామాల్లో చిన్న నీటి ట్యాంకులతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉపరితల ట్యాంకుల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, గ్రామాలకు అవసరమైన మేర నీరందడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ట్యాంకులు చిన్నవిగా ఉండటంతో తక్కువ నీరు నిల్వ ఉంటోందన్నారు రజాపురం, బసినేపల్లితండా, ఎర్రగుడి గ్రామాల్లో ఇప్పటికీ చిన్న ట్యాంకులే ఉన్నాయని, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు నిధులు తెప్పించి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి

అధ్వానంగా అంతర్గత దారులు

మేజర్ పంచాయతీ నార్పలలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ 20పైగా కాలనీలు, 25వేలమందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. ఉయ్యాలకుంట, అంబేడ్కర్ నగర్, కొత్త బస్టాండు, మార్కెట్ యార్డు, సుల్తాన్‌పేట, పాత పోలీస్‌స్టేషన్ తదితర కాలనీల్లో ఒకరు పోవాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. పాపం విద్యార్థులు బురద దారిలో నడవలేక అదుపుతప్పి కిందపడుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కొత్త రోడ్లు వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నార్పల

ఇరుకు మోరీలో అవరోధాలు

నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే గుంతకల్లు-కసాపురం మార్గంలో సత్యనారాయణపేట వద్దనున్న ఇరుకు మోరీలో అవరోధాలతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. మోరీ గుండా వెళ్లే మురుగు కాలువను శుభ్రం చేసేందుకు కాంక్రీటు మూతలు తొలగించారు. వాటిని తిరిగి మూయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ, పురపాలిక అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు

రోడ్డు వెతుక్కోవాల్సిందే..!

గుత్తి మండలంలోని ఊటకల్లు-బేతాపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారడంతో గ్రామస్థులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వానకే ఆ గుంతల్లో నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండటంతో రోడ్డును వెతుక్కొని మరీ వాహనాలను నడపాల్సి వస్తోందని వాపోతున్నారు. రోడ్డుపై భారీ వాహనాల రాకపోకలతోనే ఈ దుస్థితి తలెత్తిందని, కనీసం గుంతలను పూడ్చివేయాలని కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

గులాబీ పురుగుతో జాగ్రత్త

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం పత్తి పంటలో గులాబీ పురుగు ఉద్ధృతి పెరిగే అవకాశం ఉన్నందున నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిశోర్‌రెడ్డి సూచించారు. మండలంలోని కొట్టాలపల్లిలో గురువారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్తి రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. వాతావరణ మార్పుతో పత్తికి గులాబీ పురుగు ఆశిస్తుందని, ప్రతి రైతు పొలంలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జోనల్ మేనేజర్ ప్రకాశ్, సమన్వయకర్త గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

రాము

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంలో కూలీ మృతి చెందిన ఘటన పెద్దపప్పూరు మండలం చాగల్లులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఓబులేసు కుమారుడు రాము (24) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో ఓ ఇంటి సమీపంలో కొబ్బరి చెట్టుపై కొమ్మలు తొలగించేందుకు వెళ్లాడు. చెట్టు పైకెక్కి మట్టలు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు అవి విద్యుత్తు తీగలను తాకడంతో విద్యుదాఘాతానికి గురై కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. కుటుంబానికి ఆసరాగా ఉన్న కొడుకు మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని యల్లనూరు రైల్వేగేటు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి గురువారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు హెడ్‌కానిస్టేబుల్ వరప్రసాద్ తెలిపారు. సుమారు 40 ఏళ్ల వయస్సున్న వ్యక్తి మధ్యాహ్న సమయంలో రైలు కిందపడి బలవన్మరణం పొందినట్లు సమాచారం వచ్చిందన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ జప్తు

యాడికి, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం జప్తు చేశారు. మండలంలోని వేములపాడు వద్ద జాతీయ రహదారిపై పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అవసరమైన దస్త్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించారు. డ్రైవరు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు.

బ్యాంకు మేనేజర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని ఓ బ్యాంకు మేనేజర్ కులం పేరుతో దూషించడాన్న అభియోగాలపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రి గ్రామీణ మండలం గోసువారిపల్లి గ్రామానికి చెందిన నందకుమార్ అనే వ్యక్తి ఇండియన్ బ్యాంకులో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కారు రుణం కోసం తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తనను బ్యాంకు మేనేజర్ కులం పేరుతో దూషించాడని బాధితుడి ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ ఆరోహనరావు తెలిపారు.

అందుబాటులో పప్పుసెనగ విత్తనాలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: రైతులకు సరఫరా చేస్తున్న రాయితీ పప్పుసెనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మునికృష్ణ కోరారు. ఆయన గురువారం ఇక్కడ మాట్లాడుతూ ప్రస్తుతం మండలానికి 50 క్వింటాళ్ల పప్పుసెనగ విత్తనాలు వచ్చాయన్నారు. ఒక్కో బ్యాగు ధర రూ.1170లు ఉందని, పెద్దవడుగూరులోని రైతు సేవా కేంద్రంలో పొందవచ్చన్నారు. గ్రామాల వారీగా తేదీలు ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

వేలంతో రూ.10.43లక్షల ఆదాయం

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలంలోని అశ్వర్థ ఆలయంలో జరిగే వివాహాలకు వంటపాత్రలు, ఇతర సామగ్రిని అద్దెకిచ్చే హక్కుకు సంబంధించి గురువారం వేలం నిర్వహించారు. రూ.10.43 లక్షలకు యాడికి గ్రామానికి చెందిన సుదర్శన్‌రావు హక్కును దక్కించుకున్నట్లు ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. గతేడాదితో పోలిస్తే రూ.5,03,000 అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన చెప్పారు.

వణికిస్తున్న వంపుల దారులు

☛ కానరాని హెచ్చరిక బోర్డులు

గొందిపల్లి రోడ్డులో ప్రమాదకర మలుపు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి గ్రామీణ రోడ్లపై మలుపులు వణికిస్తున్నాయి. వంపు తిరిగే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చేస్తున్నారు. పలు దుర్ఘటనల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయని వాహనచోదకులు, ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. మలుపుల వద్ద ముళ్లపొదలు పెరిగిపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మలుపులంటే హడల్..: గుత్తి మండలం కరిడికొండ-కె.ఊబిచెర్ల గ్రామాల రోడ్డు హడలెత్తిస్తోంది. రెండు కిలోమీటర్ల రోడ్డుపై పదుల సంఖ్యలో మలుపులు ఉండటంతో ప్రమాదాలు తప్పడం లేదు. తొండపాడు నుంచి గొందిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం సగంలో ఆగిపోయింది. ఈ గ్రామ సమీపంలో మూడు మలుపులున్నా ఒక్క హెచ్చరిక బోర్డు పెట్టలేదు. ఊటకల్లు-బేతాపల్లి గ్రామాల మధ్యలో నాలుగు వంపులుండగా, రోడ్డుకిరువైపులా దట్టంగా ముళ్లపొదలు పెరగడంతో ఎదుటి వాహనాలు కనబడక ఢీకొంటున్నాయి. నాగసముద్రం లింక్ రోడ్డు నుంచి అబ్బేదొడ్డి గ్రామానికి వెళ్లే రోడ్డులోని మలుపు వద్ద 20 రోజుల క్రితం ఓ వ్యక్తి గుత్తి వస్తూ ప్రమాదానికి గురై గాయపడ్డాడు. పి.ఎర్రగుడి, జక్కలచెరువు, ఇసురాళ్లపల్లి, బ్రహ్మణపల్లి-ఈశ్వరపల్లి తదితర గ్రామాల రోడ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

త్వరలో సూచికలు ఏర్పాటు చేస్తాం

గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లలో మలుపులు ఉన్నాయి. ఆయా గ్రామాల సర్పంచులతో మాట్లాడి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తాం. పాత రోడ్ల నిర్వహణ సమయం తీరిపోవడంతో సూచికలు పెట్టలేదు. ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. -మల్లేష్‌నాయక్, పంచాయతీరాజ్, మండల ఇంజినీరు

చదువుతో పాటు క్రీడలు అవసరం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ బి.అనిత పేర్కొన్నారు. గురువారం గుంతకల్లులోని శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర కళాశాలల గ్రూప్-సి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆటలతో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని, చక్కటి ఆట తీరుతో ప్రతిభ చాటాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. కళాశాలలో క్రీడల నిర్వహణకు ఉపకులపతి అనుమతి ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్కేయూ క్రీడల బోర్డు కార్యదర్శి జెస్సీ, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు లక్ష్మయ్య, మస్తాన్, పీడీలు పాల్గొన్నారు.

తొలిరోజు పోటీలు ఫలితాలు: ఖోఖోలో సెమీఫైనల్స్‌కు ఉరవకొండ, రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ, ఎస్కేయూ, గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ కళాశాలలు చేరాయి. ఫుట్‌బాల్‌లో ఎస్కేయూ, అనంతపురం ఆర్ట్స్ కళాశాల, గుత్తి శ్రీసాయి డిగ్రీ, పుట్టపర్తి మంగళకర కళాశాలలు చేరాయి. హ్యాండ్‌బాల్‌లో ఎస్కేయూ, గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్, రాయదుర్గం, అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ కళాశాలల జట్లు సెమీఫైనల్స్‌లో తలపడనున్నాయి.

వేదికపై మాట్లాడుతున్న ఎస్కేయూ వీసీ అనిత

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

మానవతా దృక్పథంతో కేసు తొలగించండి

అనంత నేరవార్తలు: పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ఆర్డీటీని కాపాడుకోవడం కోసమే ఉద్యమాలు చేశామని, ఉద్యమ సమయంలో కుల సంఘాల నాయకులపై నమోదైన కేసులను మానవతా దృక్పథంతో తొలగించాలని జిల్లా కుల సంఘాల నాయకులు సాకే హరి, బీసీఆర్ దాస్, ఎల్లన్న, తదితరులు ఎస్పీ జగదీశ్‌ను కోరారు. వారు గురువారం ఎస్పీని కలిసి తమపై వన్‌టౌన్‌లో నమోదైన కేసులను తొలగించాలని వినతిపత్రం అందజేశారు. ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు వచ్చేలా ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ చేయాలని పోలీసుల అనుమతితో ర్యాలీ నిర్వహించామని, అందులో లా అండ్ ఆర్డర్‌కు భంగం కల్గించామని కేసు నమోదైందన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగాలని మాత్రమే ర్యాలీ చేశామని, తమపై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలన్నారు.

తపాలా ఉద్యోగులకు అండ

అరవిందనగర్, న్యూస్‌టుడే: తపాలా ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు సంఘం అండగా ఉంటుందని నూతనంగా ఎన్నికైన సంఘం అనంతపురం డివిజన్ అధ్యక్షుడు శంకరయ్య, కార్యదర్శి రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆలిండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రూప్-సీ, పోస్టుమెన్, ఎంటీఎస్ అనంతపురం డివిజన్ ఉద్యోగుల సమావేశంలో ముఖ్య అతిథి డివిజన్ ఏఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడారు. తపాలాశాఖ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగుల ముందున్న సమస్యలు, తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం నూతన సంఘాన్ని ఎన్నుకున్నారు. సంఘం డివిజన్ అధ్యక్షుడిగా శంకరయ్య, రమేశ్‌గౌడ్ కార్యదర్శిగా, కోశాధికారిగా శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

సకాలంలో బిల్లులు చెల్లిస్తాం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్లను నిర్మించుకున్న వారికి సకాలంలో బిల్లులు చెల్లిస్తామని ఎంపీడీవో లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న పశువుల షెడ్ల నిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించారు. ప్రభుత్వ నియమాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేస్తేనే బిల్లులు అందుతాయన్నారు. నాణ్యతలో లోపాలు ఉంటే బిల్లుల్లో కోత ఉంటుందని రైతులకు వివరించారు. మండల వ్యాప్తంగా మొదటి విడతలో 98 నిర్మాణాలు పూర్తి చేయగా రెండో విడతలో 131 మంజూరు కాగా 12 పూర్తి అయ్యాయని మిగిలినవి పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న ఈకేవైసీ సర్వేని పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. ఈసీ బబ్లు, టీఏ గురులక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

ప్రాణాంతకంగా వేగ నిరోధకాలు!

నెలరోజుల వ్యవధిలో ఇద్దరి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలో విపరీతంగా ఉన్న వేగ నిరోధకాలు ప్రజలకు యమపాశాలుగా మారుతున్నాయి. ప్రధాన రోడ్లు, కాలనీ రోడ్లు అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం ప్రమాదాలకు కేంద్రాలుగా ఉన్నాయి. నెల వ్యవధిలోనే రెండు నిండు ప్రాణాలు వీటి కారణంగా గాల్లో కలిశాయంటే సమస్య తీవ్రతను అధికారులు అర్థం చేసుకోవడం లేదు. ఫలితంగా చర్యలపై ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు.

నడిమి వంక వద్ద తెల్లచారలు లేని వేగ నిరోధకాలు

అదుపు తప్పి..

రెండు వారాల క్రితం నగరంలో విధులు నిర్వహించిన ఓ ప్రధానోపాధ్యాయిని భర్తతో కలిసి స్థానిక 80 అడుగుల రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా స్టేట్ బ్యాంకు సమీపంలో ఉన్న వేగ నిరోధకం వద్ద కిందపడి, చికిత్స పొందుతూ మృతి చెందింది. దీని నిర్మాణం సక్రమంగా లేక, సూచికలు కనబడక వాహనం అదుపు తప్పిందని తేలింది.

● మూడో రోడ్డుకు చెందిన నాగరాజారావు వంట మనిషిగా పనిచేస్తుండేవాడు. ఈనెల 31న అరవిందనగర్‌లోని ఓ కల్యాణ మంటపానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగొస్తూ మూడో రోడ్డులో స్పీడ్ బ్రేకర్ వద్ద కింద పడి, తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు.

నిబంధనలు పాటిస్తున్నారా?

ఇష్టానుసారంగా నిర్మించిన స్పీడ్ బ్రేకర్లతో ఎప్పటికైనా ప్రమాదమే. భారతీయ రోడ్ల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) మార్గదర్శకాల ప్రకారం.. 3.7 మీటర్ల వెడల్పు, 0.10 మీటర్ల ఎత్తు కల్గి ఉండాలి. వాటికి గుండ్రని (17 మీటర్ల వ్యాసార్థం) ఆకృతి ఉండాలి. ఇది 25-40 కిలోమీటర్ల వేగంతో వెళ్లే వాహనాలకు అనువుగా ఉంటుంది. గుండ్రని హంప్ ఆకారంలో ఉండాలి. స్పీడ్ బ్రేకర్ల మధ్య కనీసం వంద మీటర్ల దూరం ఉండాలి.

నిర్మాణంలో మరోలా..

నగరంలో ఉన్న వేగనిరోధకాలు ఎక్కడా ఐఆర్‌సీ నిబంధనల ప్రకారం లేదు. ప్రధాన రోడ్లపై సైతం నిబంధనలు పద్ధతులు పాటించలేదు. స్పీడ్ బ్రేకర్ల తెలుపు రంగుతో కూడిన చారలు వేస్తే చీకటిలో సైతం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ చారలు ఎక్కడా లేవు. తారు రోడ్లు నిర్మించిన ప్రతిచోటూ అనధికారికమే. అవసరానికి మించి నిర్మించడం అనర్థకమే. ఒకదానికి మరోదానికి మధ్య కనీసం వంద మీటర్ల దూరం ఉండాల్సి ఉన్నా ఆ నిబంధనా పాటించలేదు. కొన్ని చోట్ల వెడల్పుగా, స్లోప్ చాలా ఎక్కువగా ఉంటున్నాయి.

● అనంతపురం నడిమివంక సమీపంలోని ఒకటో రోడ్డు నుంచి ఆరో రోడ్లలో అడుగుకో వేగ నిరోధకాలతో వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. 80 అడుగుల రోడ్డు, తపోవనం రోడ్డు, రాంనగర్, కమలానగర్, మారుతీనగర్, అరవింద నగర్, గుల్జార్‌పేట, విద్యుత్తు నగర్, నాయక్‌నగర్, జేఎన్టీయూకు వెళ్లే రహదారులపై అధికంగా ఉన్నాయి. కొన్నిచోట్ల అడ్డంగా తవ్వేశారు. ఈ రోడ్లపై ఉన్న పరిస్థితులపై తాజా వివరాలతో సమీక్షించి లోపాలను సరిదిద్దాల్సి ఆవశ్యకత ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 9440247485
తపోవనం: 8008573010
రుద్రంపేట: 8008550310

సమస్య: రుద్రంపేట పంచాయతీ పరిధి శివారు కాలనీలకు ప్రధాన రహదారులకు అడ్డంగా ముళ్ల పొదలు ఏపుగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- ఆంజనేయులు, మాయావతి కాలనీ

సమస్య: కాలువలు ముళ్ల పొదలతో కప్పుకోవడంతో విష సర్పాలు చేరి ఇళ్లలోకి సంచరిస్తున్నాయి. **- రమీజా, చంద్రబాబునగర్**

సమాధానం: ముళ్ల పొదలు తొలగిస్తాం
- పంచాయతీ కార్యదర్శి, హిదయతుల్లా

- న్యూస్‌టుడే, రుద్రంపేట

ఎంపీడీఓపై దాడి హేయం

తపోవనం: రొళ్ల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై జరిగిన దాడిని పంచాయతీరాజ్ కార్యదర్శుల సంఘం సభ్యులు ఖండించారు. దాడికి పాల్పడిన మాజీ ఎంపీపీ విజయ రంగే గౌడ్‌పై చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రభుత్వం అండగా నిలవాలని ఆ సంఘం అధ్యక్షుడు వి.శంకర్, కార్యవర్గ సభ్యులు కోరారు.

నేడు జిల్లాకు మంత్రి లోకేశ్ రాక

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు జిల్లాకు రానున్నారు. రెండు రోజుల పాటు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారులు తెలిపారు. విజయవాడ నుంచి 7న మధ్యాహ్నం 2.30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన అనంతపురం మీదగా సాయంత్రం 4.30 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయానికి చేరుకుంటారు. సాయంత్రం 7.30 గంటల వరకు మంత్రులు, కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. రాత్రి పట్టణంలోనే బస చేస్తారు. 8న ఉదయం కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించే శ్రీకృష్ణ కనకదాస జయంతోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న కనకదాస విగ్రహావిష్కరణలో పాల్గొంటారు.

చేతి ఉత్పత్తుల తయారీతో ఉపాధికి ఊతం

అవగాహన కల్పిస్తున్న డీడీహెచ్ ఉమాదేవి

అనంతపురం (వ్యవసాయం): అరటి కాండంలో తీసిన నార నుంచి వివిధ ఆకృతులలో ఉత్పత్తులను తయారు చేసి జీవనోపాధి పొందవచ్చని ఉద్యానశాఖ ఉప సంచాలకులు ఉమాదేవి పేర్కొన్నారు. గురువారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఉద్యాన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేతి ఉత్పత్తుల తయారీపై మహిళా సంఘం సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది అనంతపురంలో జరిగిన ఉద్యాన సమ్మేళనం-2025లో తమిళనాడుకు చెందిన బనానా పిట్ నేచురల్ ఫైబర్ క్రాఫ్ట్స్‌తో ఉద్యానశాఖ చేసుకున్న ఒప్పందం ప్రకారం మార్చుకోవడం జరిగిందన్నారు. తమిళనాడు చెందిన మహిళా సభ్యులు తయారు చేసిన బ్యాగులు, బుట్టలు అలంకరణ వస్తువులు, చీరలు, ప్రదర్శించారు. అనంతరం చేతి ఉత్పత్తుల తయారీపై సభ్యులకు అవగాహన కల్పించారు.

పారదర్శకంగా ఓటర్ల సవరణ

జిల్లా సచివాలయం: త్వరలో జరిగే ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఏపీ ఎన్నికల కమిషన్ సీఈఓ వివేక్ యాదవ్ విజయవాడ నుంచి వీక్షణ సమీక్ష జరిపారు. దీనికి కలెక్టరేట్‌తోపాటు డీఆర్వో మాలోల, కో ఆర్డినేషన్ విభాగం పర్యవేక్షకులు యుగేశ్వరదేవి, డీటీ కనకరాజు హాజరయ్యారు. ఆ తర్వాత కలెక్టర్ కొందరు అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ కొత్త ఓటరుగా నమోదు చేసే బాధ్యత మనపై ఉందన్నారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు శ్రీకారం చుడుతున్నారు. ఫారం 6, 7, 8 ప్రకారం కొత్త నమోదు, అనర్హుల ఓట్ల తొలగింపు, చేర్పులు మార్పులు.. వంటి వాటిపై శ్రద్ధ పెట్టాల్సి ఉందన్నారు. బూత్‌ల వారీగా ఈ ప్రక్రియను జాగ్రత్తగా జరపాలన్నారు. ఓట్ల తొలగింపు విషయంలో నిర్దేశిత ఇళ్లను కనీసం 3 దఫాలు తిరిగి వివరాలు సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. బీఎల్వోలకు అవగాహన కల్పిస్తాం. అభ్యంతరాలు సైతం స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు డేటా ఆధారిత పాలనపై సదస్సు నిర్వహించారు.

వీసీలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీశ్

అభివృద్ధి ప్రణాళికలకు కొత్త దిశ

కమలానగర్: అంతర్జాతీయ వేదికల్లో పాల్గొనడం ద్వారా నవ నగర అభివృద్ధి ప్రణాళికలకు కొత్త దిశ లభిస్తుందని నగర మేయర్ మహమ్మద్ వసీం అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన దక్షిణ కొరియాలో జరిగిన వరల్డ్ హ్యూమానిస్టిక్ సిటీస్ నెట్‌వర్క్ జనరల్ అసెంబ్లీలో పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కేజీబీవీ పాఠశాల విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరులో పర్యటించారు. ఎక్కడ చూసినా కేజీబీవీ పాఠశాలలకు క్రీడా మైదానాలు లేక విద్యార్థులు అనేక క్రీడలకు దూరమవుతున్నారని వివరించారు. క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి సామగ్రిని ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఆత్మకూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నప్పటికీ వసతి గృహం లేక విద్యార్థినిలు జిల్లా కేంద్రానికి వెళ్లి చదవాల్సి వస్తోందని చెప్పారు. ప్రైవేటు కళాశాలలు లక్షల రూపాయలు వసూలు చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

పీఏబీఆర్ కుడి కాలువ శుభ్రం చేయాలని వినతి

శ్రీనివాసనగర్: పీఏబీఆర్ కుడి కాలువలో చెత్తా చెదారం, పూడికతో అధ్వానంగా మారింది. నీటి ప్రవాహం సాఫీగా సాగాలంటే పూడిక తీసేయాలని చేయాలని అనంతపురం జిల్లా పండ్లతోటల రైతు సంఘం నాయకులు కోరారు. గురువారం ఆ సంఘం అధ్యక్షుడు అనంత రాముడు, ఉపాధ్యక్షుడు నారపరెడ్డి కలెక్టర్ ఆనంద్, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావును వేర్వేరుగా కలిసి వినతి అందించారు. ఆ తర్వాత నాయకులు మాట్లాడుతూ.. త్వరలోనే కుడి కాలువకు నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. కాలువ లోపల, గట్లకు ఇరువైపులా ముళ్లకంపలు ఏపుగా పెరిగాయి. చాలాచోట్ల తూములు శిథిలావస్థలో ఉన్నాయి. అక్కడక్కడ పూడిక పేరుకుపోయిందన్నారు.

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 15, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 20, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 25, బెండకాయలు 50, వంకాయలు 40, ముల్లంగి 40, బీట్‌రూట్ 40, బీరకాయలు 50, కాకరకాయలు 40, చౌళేకాయలు 50, క్యాప్సికమ్40, చిక్కుడుకాయలు 50, క్యారెట్70, బీన్స్ 70

తప్పిపోయిన చిన్నారి..

3 గంటల వ్యవధిలో ఆచూకీ లభ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: తప్పిపోయిన ఐదేళ్ల చిన్నారిని టూటౌన్ పోలీసులు 3 గంటల వ్యవధిలోనే వెతికి ఆమె తల్లికి అప్పజెప్పారు. ధర్మవరం పట్టణం కదిరి గేటుకు చెందిన బాలం కీర్తి తన కుమార్తె ఐదేళ్ల అలేఖ్యను వెంటబెట్టుకుని జనన ధ్రువీకరణ పత్రం కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చింది. గురువారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో పాపను మెయిన్ గేటు దగ్గర ఇసుకలో వదిలేసి బయటకు టిఫిన్ తెచ్చేందుకు వెళ్లింది. తిరిగి వచ్చి చూడగా పాప కనబడలేదు. తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. టూటౌన్ సీఐ శ్రీకాంత్ పాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి గాలించారు. చివరకు ఓ ప్రదేశంలో చిన్నారి ఆచూకీ కనుగొని తల్లికి అప్పగించారు. చిన్నారి తల్లి సీఐ, ఔటుపోస్టు ఎస్సై త్రిలోక్‌నాథ్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.

చిన్నారిని తల్లికి అప్పగిస్తున్న టూటౌన్ సీఐ శ్రీకాంత్

కంది పంటలో మెలకువలు పాటించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కంది పంట సాగు చేసిన రైతులు చీడపీడల నివారణకు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయాధికారి జ్యోతి కుమార్ పేర్కొన్నారు. మండలంలోని బి.యాలేరులో కంది పంట రైతులకు అవగాహన కల్పించారు. మండలవ్యాప్తంగా కంది పంట గింజ ఏర్పడే దశలో ఉందన్నారు. సెనగ పచ్చ పురుగు లాంటివి ఆశించకుండా ముందుగానే రైతులు క్లోరోఫైరిఫాస్ 2.5ఎంఎల్ ఒక లీటరుకు లేదా బెంజర్ 0.4గ్రాములు ఒక లీటరుకు కలిపి మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

పాఠశాలలో రక్తదాన శిబిరం

అనంతపురం విద్య: కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య పాఠశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆ విద్యా సంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాళ్లు, డీన్లు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

10న కర్నూలులో దృఢసంకల్ప దీక్ష

రుద్రంపేట: వాల్మీకుల ఎస్టీ సాధన కోసం ఈనెల 10న కర్నూలులో జరిగే దృఢ సంకల్ప దీక్షలో పాల్గొనాలని గురువారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలసి సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఎంపీ కార్యాలయంలో ఆయన చేతల మీదుగా పోస్టర్లు ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకులు కేశవ, జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, కార్యదర్శి చలపతి, నగర నాయకులు కుళ్లాయప్ప, ముత్యాలు పాల్గొన్నారు.

యాదవులకు రాజకీయ ప్రాధాన్యం వద్దా?

రుద్రంపేట, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలు, చట్ట సభల్లో యాదవులకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యం కల్పించాలని జిల్లా యాదవ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం యాదవ్ కల్యాణ మంటపంలో నాయకులు మాట్లాడుతూ.. త్వరలో జిల్లావ్యాప్తంగా పర్యటించి మండల, నియోజకవర్గాల వారీగా అన్ని విభాగాల నుంచి కమిటీలు నియమించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. వ్యక్తిగత అజెండాలు పక్కన పెట్టి సంఘం పటిష్ఠంగా ఉన్నపుడే రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి జనాభా దామాషా రాజకీయ వాటా సాధించుకోవచ్చన్నారు. యాదవుల కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర నాయకులు నారాయణస్వామి యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ యాదవ్, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

వీఆర్‌కు వన్‌టౌన్ ఎస్సై శ్రీనివాసులు

అనంత నేరవార్తలు : అనంతపురం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై శ్రీనివాసులును ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపినట్లు తెలిసింది. ఎస్సైపై కొన్ని రోజులుగా పలు ఆరోపణలు రావడం, ఫిర్యాదులు పై స్థాయి అధికారులకు అందడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

రెవెన్యూ క్రీడలకు రూ.5 లక్షలు విరాళం

జిల్లా సచివాలయం: అనంత నగరంలో శుక్రవారం నుంచి 3 రోజులపాటు జరిగే 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు రూ.5 లక్షల విరాళాన్ని ఏపీ నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, తెదేపా నాయకుడు డాక్టర్ ఉమర్ ముఖ్తార్ అందించారు. గురువారం కలెక్టర్ ఆనంద్‌ను కలిసి చెక్కు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఈ క్రీడల్లో పాల్గొంటారని ఉమర్ చెప్పారు. తమవంతు బాధ్యతగా ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు.

కలెక్టర్ ఆనంద్‌కు చెక్కు అందజేస్తున్న దూదేకుల సంఘం నాయకుడు ఉమర్

గడియార స్తంభం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

మమ్దానీ గెలుపు అమెరికాలో నవశకానికి నాంది

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అగ్రరాజ్యం అమెరికాలో సోషలిస్టు భావాలు కల్గిన జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించడం అక్కడ నవ శకానికి నాంది పలికినట్లేనని సీపీఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో జేజేలు పలుకుతూ.. ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప మాట్లాడుతూ.. అమెరికాకు కుంభస్థలం వంటి న్యూయార్క్ మహానగరంలో తనను తాను సోషలిస్టుగా ప్రకటించుకున్న డెమోక్రటిక్ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ సాధించిన గెలుపు అపూర్వమన్నారు. ప్రపంచ దేశాలపై పెత్తనానికి సామ్రాజ్యవాద వ్యూహాలు రూపొందించే చోట ప్రజల ఆరోగ్యం, పబ్లిక్ పాఠశాలల బలోపేతం, ఇంటి అద్దెల నియంత్రణ వంటి అంశాలను ఆయన ఎజెండాగా చేశారని ప్రశంసించారు.

రాజ్యాంగంపై అవగాహన తప్పనిసరి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకట రమణ నాయక్ పేర్కొన్నారు. నగరంలోని జూనియర్ కళాశాలల విద్యార్థులకు రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకొంటున్నామన్నారు. దేశంలో అన్ని వ్యవస్థలకు మూలం రాజ్యాంగం అని తెలిపారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటారన్నారు. జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు రఘునాథరెడ్డి, నాగరత్నమ్మ, రంగయ్య, భాజపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచనలో ఇస్తాయిల్, మేరీ అమృత, మహేంద్ర, వక్తృత్వ పోటీల్లో పూజిత, నాగమౌనిష, గుండక్క, క్విజ్ పోటీల్లో ఆలం రాధిక, రామచంద్రన్, అమృతరాజులను విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు.

నిల్చోవాలన్నా ఇబ్బందే..

ఆత్మకూరు మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గతంలో సత్యసాయి సంస్థ సహకారంతో బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఇక్కడే ఉండటం, అందులో విధులు నిర్వహించే సిబ్బంది ఈ బస్సు షెల్టర్ వద్ద నిలబడేవారు. ఆర్టీసీ బస్సులన్నీ ఇక్కడ ఆపి ప్రయాణికులను ఎక్కించుకునేవారు. కొద్ది రోజుల క్రితం బస్సు షెల్టర్‌కు ఏర్పాటు చేసిన రేకులు మొత్తం దెబ్బతిని పడిపోయాయి. ప్రయాణికులు ఇక్కడ నిలబడేందుకు ఇబ్బంది పడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆత్మకూరు**

కల్వర్టు శిథిలం.. ఎలా ప్రయాణం?

మారుతీనగర్ మొదటి క్రాస్ ఎక్స్‌టెన్షన్‌లో కల్వర్ట్‌పై ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలు శిథిలావస్థకు చేరాయి. రాకపోకలకు ఇబ్బందులు వస్తున్నాయి. రోడ్డు రెండు వైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. విషసర్పాలు సంచరిస్తుండటంతో భయాందోళన చెందుతున్నామని మహిళలు తెలిపారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

వృద్ధుల సంక్షేమానికి భరోసా

అనంతపురం, (మూడో రోడ్డు), న్యూస్‌టుడే: వృద్ధులకు రాజ్యాంగం అనేక చట్టాలు, హక్కులు కల్పించింది. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సంక్షేమానికి భరోసా ఉంటుందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం అనంత నగరం మారుతీ నగర్‌లో ఉన్న సురక్ష వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. అక్కడి వయో వృద్ధులకు తగిన అవగాహన కల్పించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి మాట్లాడుతూ.. 60 ఏళ్ల వయసు పైబడిన వారికి అనేక హక్కులు, చట్టాలు, సంక్షేమానికి దోహదం చేసే ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఆస్తుల కల్పన, వేధింపుల నుంచి రక్షణ వంటి వాటిని తమ సంస్థ అందిస్తుందన్నారు. ఈ తరహా సేవలను అవసరమైన వారు ఉపయోగించుకోవాలని సూచించారు. న్యాయవాదులు మహేశ్, అనూష, వృద్ధాశ్రమం నిర్వాహకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

నగరంలో నేడు

కమలానగర్, అనంత సాంస్కృతికం:

● అనంత క్రీడా గ్రామంలో నేటి నుంచి మూడు రోజుల పాటు రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.

● లబ్ధిదారులకు ప్రభుత్వ ఆసుపత్రిలో వీల్‌ఛైర్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

● నగరంలోని శిర్డీనగర్ వివేకానంద యోగా భవన్‌లో 'హాస్యభారతి' కార్యక్రమం ఈనెల 8న జరుగుతుందని వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, హాస్య రచయిత అమరనాథరెడ్డి, మానవత కో కన్వీనర్ సలీం మాలిక్ తెలిపారు.

తెరపై ఈనాడు

కమలానగర్: గంగ : **ఫోనిక్స్**, గౌరి : **మాస్ జాతర**, తరంగిణి : **జాటాధర**, ఎస్వీ సినిమా : **ఆర్యన్**, నీలిమ : **ప్రిడియేటర్ బ్యాడ్ ల్యాండ్స్**, త్రివేణి, శాంతి : **ది గర్ల్‌ఫ్రెండ్**, తేజశ్విని, సుధా : **ప్రీ వెడ్డింగ్ షో, డైస్ ఏరియా.**

'కళాశాలలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేరా?'

సంతకాల సేకరణ కార్యక్రమంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, అనంతవెంకట్రామిరెడ్డి తదితరులు

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో రూ.2.27 లక్షల కోట్లు అప్పులు చేశారని, మెడికల్ కళాశాలల కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేరా? అని వైకాపా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురం వైకాపా యువజన విభాగం ఆధ్వర్యంలో గురువారం నగరపాలక కార్యాలయం ముందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైకాపా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పేదలకు వైద్య విద్యను అందించాలని 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. కళాశాలలను పూర్తి చేస్తే జగన్‌కు మంచి పేరు వస్తుందని, ప్రైవేటుపరం చేస్తూ పెత్తందారులకు కట్టబెట్టే విధంగా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ ఆపే వరకు వైకాపా ఉద్యమాలు చేపడుతుందన్నారు. అనంతరం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి శారదనగర్‌లో ఉన్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, విజయనగర్ కాలనీలోని డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఇళ్లకు వెళ్లి ఆయా కార్యకర్తలతో సమావేశమయ్యారు.

'ఒక్క రోడ్డయినా వేశారా?'

ఆత్మకూరు: వైకాపా పాలనలో నాటి పాలకులు నియోజకవర్గంలో ఒక్క రోడ్డయినా నిర్మించి పూర్తి చేశారా? అని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు ప్రశ్నించారు. మండలంలోని పి.కొత్తపల్లి తారు రోడ్డు నిర్మాణాన్ని తెదేపా నాయకులు గురువారం పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కోట్ల రూపాయలకు వెచ్చించి రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తోందన్నారు. మండలంలోని తలుపూరు, పి.కొత్తపల్లి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఇచ్చిన మాటను ఎమ్మెల్యే పరిటాల సునీత నిలబెట్టుకున్నారని తెలిపారు.



రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

మత సామరస్యానికి ప్రతీక పెద్ద దర్గా

మత సామరస్యానికి కడప పెద్ద దర్గా ప్రతీక అని కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మైనార్టీ శాఖ తరఫున కలెక్టర్ శ్రీధర్, తెదేపా నేత శ్రీనివాసరెడ్డి, మైనార్టీ మంత్రి తనయుడు ఫిరోజ్ గురువారం పూలచాదర్‌ను పెద్ద దర్గాలో సమర్పించారు. తొలుత ఒకటో గాంధీ విగ్రహం కూడలి వద్ద నుంచి ప్రదర్శనగా వచ్చారు. ప్రభుత్వ లాంఛనాలతో సమర్పించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రాత్రి వేళ నిర్వహించిన ఖవ్వాలి ఆకట్టుకుంది. **- న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు**

కడప గడపకు నేడు శ్రీచరణి

ప్రపంచ కప్ అందుకున్న తర్వాత అంతర్జాతీయ మహిళా క్రికెటర్ శ్రీచరణి మొదటిసారిగా శుక్రవారం కడప వస్తున్నారు. తొలుత విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడును కలుస్తారు. రోడ్డు మార్గాన కడప చేరుకుంటారు. ఇర్కాన్ సర్కిల్ వద్ద జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు ఆమెకు ఆహ్వానం పలుకుతారు. ఏడురోడ్ల కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి కూడలి, ఎర్రముక్కపల్లె, రాజీవ్ మార్గ్(గాంధీనగర్ పాఠశాల) వరకు ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం వైఎస్సార్-ఏసీఏ క్రికెట్ స్టేడియంలో శ్రీచరణిని జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. **- న్యూస్‌టుడే, కడప క్రీడలు**

వెళ్లి రావమ్మా.. గౌరమ్మా...

పల్లకీ మోస్తున్న నిర్వాహకులు

నిమజ్జనోత్సవానికి హాజరైన భక్తజనం

వేంపల్లె, న్యూస్‌టుడే: గౌరీదేవి నిమజ్జనోత్సవం భారీ భక్తజన సందోహం మధ్య వేంపల్లెలో గురువారం వేడుకగా సాగింది. కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 1 నుంచి గురువారం వరకు అమ్మవారికి పూజలు చేశారు. చివరి రోజు అమ్మవారి ప్రతిమను పల్లకిలో కొలువుదీర్చి పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తజన సందోహం మధ్య పాపఘ్ని నదిలో నిమజ్జనం చేశారు.

ఆర్టీసీలో ఉద్యోగోన్నతులు!

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో అధికార, పర్యవేక్షక, సిబ్బందికి చెందిన ఉద్యోగోన్నతుల విషయంలో కొంత కదలిక వచ్చింది. తొలి విడతలో రాష్ట్రంలోని ఆయా జోన్లలో ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆరుగురు ఈడీలతో సహా ఆయా రీజినల్ కార్యాలయాల్లో ఇన్‌ఛార్జి ఆర్‌ఎంలుగా పనిచేస్తున్న 15 మందిని తాత్కాలికంగా రెగ్యులరైజ్ చేస్తూ యాజమాన్యం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఏడేళ్ల క్రితం ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనమైంది. ఆ తర్వాత ఆర్‌ఎంలు, ఈడీలను ప్రభుత్వంలోకి తీసుకోవడంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వారిని ఇన్‌ఛార్జులుగానే కొనసాగించింది. సమస్యపై క్షుణ్నంగా అధ్యయనం చేయించిన కూటమి ప్రభుత్వం తొలి విడతలో ఆర్టీసీలోని అధికారులకు ఉద్యోగోన్నతి కల్పించింది. మలి విడతలో సిబ్బంది, పర్యవేక్షకులకు ఉద్యోగోన్నతి కల్పించేందుకు కసరత్తు సాగుతోంది.

జాతీయ క్రీడకు వందనం

నేడు జిల్లాలో హాకీ ఇండియా ఉత్సవాలు

జాతీయ క్రీడ హాకీ.. ఈ ఆట దేశంలో ఉద్భవించి శుక్రవారానికి సరిగ్గా వందేళ్లు కానుంది. ఈ నేపథ్యంలో ఏడో తేదీ నుంచి హాకీ ఇండియా ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన వద్దా ఈ ఉత్సవాలకు హాకీ కడప అసోసియేషన్‌తో పాటు డీఎస్ఏ, క్రీడా పాఠశాల, జిల్లాలోని పలువురు క్రీడాకారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. **- కడప క్రీడలు, న్యూస్‌టుడే**

హాకీ సాధన చేస్తున్న క్రీడాకారులు

మదనపల్లెకు మెలకువలు నేర్పారు

భారత హాకీ మాంత్రికుడిగా మేజర్ ధ్యాన్‌చంద్‌కు పేరు. 1928, 1932, 1936లలో ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు ధ్యాన్‌చంద్ సారథ్యంలోనే భారత్‌కు దక్కాయి. ఆయన్ను స్మరించుకుంటూ ఉత్సవాలను నిర్వహించనున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు ధ్యాన్‌చంద్ 1957, 1958లో రెండుసార్లు విచ్చేశారు. తన తమ్ముడు రూప్‌చంద్ వైద్య చికిత్సకు ఆయన వచ్చారు. ఆ సందర్భంలో మదనపల్లె క్రీడాకారులకు జినరాజదాస హాకీ స్టేడియంలో 15 రోజుల పాటు ఆటలో మెలకువలు నేర్పడం విశేషం.

నైపుణ్యం.. మన సొంతం

జిల్లాలో నైపుణ్యం ఉన్న హాకీ క్రీడాకారులకు కొదవ లేదు. కడప క్రీడా పాఠశాల, డీఎస్ఏ క్రీడాకారులతో పాటు కడప, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, వేముల, చెన్నూరులోని కొండపేట, చింతకొమ్మదిన్నెలోని బయనపల్లె ప్రాంతాల్లో ఎక్కువ మంది ఈ క్రీడలో రాణిస్తున్నారు. పులివెందులలో ఆస్ట్రో టర్ఫ్ ఉండగా.. కడప డీఎస్ఏ స్టేడియంలో ఆస్ట్రో టర్ఫ్‌కోర్టు ఏర్పాటు చేసిన ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.

● **ఉత్సవాలకు సిద్ధం:** ఈ నెల 7న హాకీ ఇండియా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ కూడలి నుంచి మహావీర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ చేపడతాం. క్రీడా పాఠశాలలో సీనియర్, జూనియర్, వెటరన్స్ క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహిస్తాం. సీనియర్ క్రీడాకారులను సన్మానిస్తాం. **- శేఖర్, కార్యదర్శి, హాకీ కడప అసోసియేషన్**

● **మరింత ప్రోత్సాహం అవసరం:** జిల్లా నుంచి అంతర్జాతీయ హాకీ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలంటే మరింత ప్రోత్సాహం అవసరం. చిన్ననాటి నుంచి ఆస్ట్రో టర్ఫ్‌లలో సాధన చేయించాలి. అలాగే జోన్‌కు ఒక సాయ్ సెంటర్(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)ను ఏర్పాటు చేయాలి. దీంతో పాటు హాకీ అకాడమీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. **- అనిల్, హాకీ శిక్షకుడు, క్రీడా పాఠశాల**

జేజేలు

హాకీ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జినరాజదాస హాకీ క్లబ్ ఆధ్వర్యంలో మదనపల్లెలో గురువారం ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులు వంద సంఖ్య రూపంలో కూర్చుని వందేళ్ల హాకీకి జేజేలు పలికారు. ఈ సందర్భంగా సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఆంధ్రా హాకీ సంఘం మదనపల్లెలోని బీటీ కళాశాలలోని జినరాజదాస స్టేడియంలోనే దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా ప్రారంభమైందన్నారు. భారత మహిళా జట్టులో తలకోనకు చెందిన రజని గోల్ కీపర్‌గా రాణించారని తెలిపారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య**

సాహిత్యం.. సమాజ శ్రేయస్సుకు దోహదం

కలకడ, న్యూస్‌టుడే: శతక సాహిత్యం సమాజ శ్రేయస్సుకు ఎంతగానో దోహదం చేసిందని.. సుమతి, వేమన వంటి శతకాలు నేటికీ ఆదరణ పొందుతున్నాయని మదనపల్లె డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి అన్నారు. కె.బాటవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడు లోకా జగన్నాథశాస్త్రి రచించిన గౌరీ శతకం పుస్తకాన్ని ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. కలకడ లయన్స్ క్లబ్ అందించిన రూ. 2 లక్షల వితరణతో కె.బాటవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయాన్ని కూడా గురువారం ప్రారంభించారు.

కె.బాటవారిపల్లె ఉన్నత పాఠశాలలో గౌరీ శతకం పుస్తకం ఆవిష్కరిస్తున్న డీవైఈవో తదితరులు

చెరువులో రోడ్డేసిన ఉల్లంఘనులు

చెరువులో పొలానికి రహదారి నిర్మించుకున్నారు. శాశ్వత కట్టడంలా పైపులు వేసి వంతెన కూడా ఏర్పాటు చేశారు. రామసముద్రం మండలం కాప్పల్లె గ్రామపంచాయతీ అజ్జమరెడ్డిపల్లె వద్ద ఉన్న పాయిచెరువులో ఈ తంతు చోటుచేసుకుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువు నిండి కట్ట పైకి నీరు చేరింది. రోడ్డు ఏర్పాటుతో నిల్వ సామర్థ్యం తగ్గింది. భారీ వర్షాలు కురిస్తే ఈ రోడ్డు కారణంగా చెరువు కట్టకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అక్రమ నిర్మాణంపై తహసీల్దార్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పరిశీలించి త్వరలోనే నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి తొలగిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

రాకాసికి పాతరేసేది ఎలా!

నేడు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ఆసుపత్రిలో మూతపడిన క్యాన్సర్ స్క్రీనింగ్ విభాగం

మదనపల్లె వైద్యం, రాయచోటి, న్యూస్‌టుడే: క్యాన్సర్.. ఈ ప్రాణాంతక జబ్బు ఎందరికో మరణ శాసనం రాస్తోంది. ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కుదేలు చేస్తోంది. మానసిక వేదన మిగిలిస్తోంది. ఈ వ్యాధి వచ్చిందని బెంగపడాల్సింది లేదని.. పోరాడి జయించొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకు కావాల్సిందల్లా కాస్త అవగాహన అని వివరిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన 12 శాతం సర్వేలో రొమ్ము 38, గర్భాశయ 22, నోటి క్యాన్సర్ కేసులు 40 నమోదైనట్లు వైద్య శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో జిల్లాలో సక్రమంగా లేని చికిత్సా విధానం బాధితులను కలవర పెడుతోంది.

● **స్క్రీనింగ్ పరీక్షల్లేవు:** జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులున్నాయి. వీటిలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో మాత్రమే క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనుమానిత కేసులను తిరుపతికి పంపి నిర్ధారణ చేసేవారు. కొంతకాలంగా ఆసుపత్రిలో ఉన్న క్యాన్సర్ స్క్రీనింగ్ విభాగం తిరుపతి వెళ్లిపోయింది. దీంతో ఈ విభాగం ప్రస్తుతం ఖాళీగా ఉంటోంది.

● **వంద కి.మీ. తప్పని ఉరుకులు:** జిల్లాలో క్యాన్సర్ బాధితులు చికిత్సకు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న తిరుపతి, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంది. అక్కడ పడకలు అందుబాటులో లేకుంటే చెన్నైకు పయనం తప్పదు. లేదంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. లక్షలు వెచ్చించి చికిత్స చేయించుకోవాలి.

● **సర్వే చేయిస్తున్నాం:** జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వేతో పాటు క్యాన్సర్ సర్వే కూడా చేయిస్తున్నాం. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి సూచించాం. సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చిన సమయంలో ప్రజలు సహకరించాలి. తమ ఆరోగ్య సమస్యలు తెలపాలి. **- డాక్టర్ లక్ష్మీనరసయ్య, డీఎంహెచ్‌వో**

ఆడిపాడిన విద్యార్థులు

రాజంపేట మండలం బోయనపల్లి అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు గురువారం సందడి చేశారు. తొలుత ప్రముఖ నటుడు ప్రదీప్, విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ గంగిరెడ్డి, వీసీ సాయిబాబారెడ్డి, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**



ఇవిగో ద్వాపర యుగ ఆనవాళ్లు

సంబేపల్లె సమీపంలోని చెరువు ఒడ్డుపై ఉన్న నల్లకొండపై ద్వాపర యుగం నాటి ఆనవాళ్లు దర్శనమిస్తుంటాయి. అరణ్య వాసంలో భాగంగా పాండవులు ఈ ప్రాంతానికి వచ్చారని.. ఇక్కడి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధులై నల్లకొండపై ఏటవాలు ప్రాంతంలో బండరాళ్లతో గూళ్లు నిర్మించారని పెద్దలు చెబుతుంటారు. ఈ గూళ్లలోనే తలదాచుకున్నారంటారు. జనం కొండ పైకి వెళ్లి పాండవ గూళ్లను నిత్యం దర్శించుకుంటుంటారు. చారిత్రాత్మక కట్టడాలు, నిర్మాణాలను పరిశీలించి పురావస్తు శాఖ యుగాల నాటి జ్ఞాపకాలను పదిలం చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి, సంబేపల్లె**

పేటలో బొక్కుడు.. బెంగళూరులో సోకులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ● రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహించే ఓ ఉన్నతాధికారి సెలవులు వస్తే చాలు బెంగళూరులో వాలి పోతారు. తనతో పాటు అనుకూలురైన కొందరు రైటర్లను వెంటబెట్టుకెళ్తారు. అక్కడ పబ్బుల్లో తాగి తందనాలు సాగిస్తారు. ఏసీబీ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న సదరు అధికారి ఆదే రోజు సెలవు పెట్టడం గమనార్హం. ● భూముల క్రయవిక్రయాలు, ఆస్తుల వ్యవహారాలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలే కీలకం. ఈ వ్యవహారాల్లో కొందరు అధికారులు కాసులు పిండుకుంటున్నారు. రాజంపేట పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారు. ప్రతి పనికీ ఓ ధర నిర్ణయించి పనులు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామకంఠం భూముల బదలాయింపులో అక్రమాలకు తెగబడుతున్నారు. ప్రభుత్వానికి చెల్లించే చలానాలకు సమానంగా తామూ జేబులు నింపుకొంటున్నారు.

రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

● **దాడులతోనూ మారని తీరు:** సదరు అధికారి తన తరఫున డబ్బుల వసూలుకు అనుకూల రైటర్లతో పాటు ఓ ప్రైవేట్ వ్యక్తిని నియమించుకున్నారు. వీరు విధులు ముగిసిన తర్వాత రోజు వారీ వసూళ్లను సదరు అధికారికి ముట్టజెబుతుంటారు. ఈ తీరుపై తమకు అందిన ఫిర్యాదు మేరకు ఇటీవల రాష్ట్ర స్థాయి అధికారులు కార్యాలయంలో విచారణ చేశారు. అయినా అతని తీరు మారకపోవడంతో తాజాగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు.

● **చరవాణుల్లో ఆర్థిక లావాదేవీలు!:** రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న నలుగురు సిబ్బందితో పాటు మరో పది మంది రైటర్లను ఏసీబీ అధికారులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. గంటల సమయం విచారించారు. వీరి వద్ద చరవాణులు స్వాధీనం చేసుకుని ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. అనంతరం కడపలోని ఏసీబీ కార్యాలయానికి రావాలని సూచించారు. ఏసీబీ దాడుల వ్యవహారం ఇప్పుడు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

ఊళ్లపాలైన బొప్పాయి రైతు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: బొప్పాయి రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో కొన్ని తోటలను వైరస్ ఆశించింది. వ్యాపారులు కాయలు కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. విధి లేని పరిస్థితిలో బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం పంచాయతీ అచ్చమ్మకొటకు చెందిన రైతు శంకర్‌రెడ్డి బొప్పాయి కాయలను ట్రాక్టర్‌పై ఊరూరా తిరుగుతూ విక్రయిస్తున్నారు. తాను ఆరు ఎకరాల్లో పంట సాగు చేశానని.. రూ. ఆరు లక్షలకు పైగా ఖర్చుచేసినట్లు చెప్పారు. వ్యాపారులు కొనుగోలు చేయక ఊళ్లు తిరుగుతూ కాయలు విక్రయించుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

WANTED

We are looking for **Sales Officers & Field Assistants** for **Anantapur, Chittoor, Nellore & Kadapa Districts** to promote and sell fertilizers.

LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali

Eligibility: - **Sales Officers:** Minimum **3 years** of experience in Fertilizer Sales
Field Assistants: Minimum **1 year** of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:**hr@farmova.com**

అదిగో మదనపల్లె జిల్లా!

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం

ఈనాడు, కడప: మదనపల్లె జిల్లా.. ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మదనపల్లెలో తెదేపా మినీ మహానాడు నిర్వహించగా జిల్లా ఏర్పాటుపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ తర్వాత పలు సందర్భాల్లోనూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. నారా లోకేశ్ కూడా పాదయాత్రలో జిల్లా కేంద్రం విషయాన్ని ప్రస్తావించారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించింది. ఆ సంఘం సానుకూలత వ్యక్తం చేయడంతో మొదటి అడుగు పడినట్లైంది. అంతా సవ్యంగా సాగితే ఈ ఏడాది డిసెంబరు నెలాఖరుకు ఏర్పాటు ప్రక్రియ ఓ కొలిక్కి రానుంది.



● **అదే తాత్కాలిక వేదిక:** మదనపల్లె సబ్ కలెక్టరేట్ వేదికగా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు కానున్నట్లు సమాచారం. బ్రిటీష్ కాలంలోనే అతి పెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడి కలెక్టర్ బంగళా సైతం నిర్మించారు. సర్ థామస్ మన్రో కడప మొదటి కలెక్టర్‌గా పనిచేశారు. ఇతని కాలంలోనే మదనపల్లె కలెక్టర్ బంగ్లా నిర్మితమైంది. 1850లో మదనపల్లె సబ్ డివిజన్‌గా ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన కలెక్టర్ కార్యాలయం నిర్మించే వరకు వరకు సబ్ కలెక్టర్ కార్యాలయాన్నే వినియోగించుకునే అవకాశం ఉంది.

ఈ నెలాఖరుకు మరింత స్పష్టత

పీలేరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు దాదాపు ఖరారైంది. పీలేరు, కలకడ, కంభంవారిపల్లె, గుర్రంకొండ, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఇందులో విలీనం కానున్నాయి. చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లో ఉన్న రొంపిచెర్ల, పులిచెర్ల.., పలమనేరులో కొనసాగుతున్న సదుం, సోమల మండలాలు పీలేరు సమీపంలో ఉంటాయి. వీటిని కూడా కలిపే పక్షంలో ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది. మొత్తం పది మండలాలతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వీలుంటుంది. ఈ విషయంపై ఈ నెలాఖరులోపే స్పష్టత రానుంది

నేల రాలిన ఆశలు రూ. 10 కోట్లు

తొడిమ రోగం బారిన టమాట తోటలు

ఓ టమాట తోటలో నేలరాలిన కాయలు

రామసముద్రం, న్యూస్‌టుడే: ప్రస్తుతం కురుస్తున్న ఎడితెరిపి లేని వర్షాలు టమాట రైతులను నట్టేట ముంచుతున్నాయి. తోటల్లో వర్షపు నీరు నిల్వ ఉండి భూమిలో తేమ శాతం అధికమవుతోంది. దీంతో మొక్కలకు అడుగు భాగంలో ఆకులకు నల్లటి మచ్చలు రావడంతో పాటు దిగుబడి దశలో ఉన్న తోటలను తొడిమ రోగం ఆశిస్తోంది. కాయకు ఉన్న తొడిమ ఎండిపోయి నేల రాలుతున్నాయి. నాణ్యత లేకపోవడంతో మార్కెట్‌కు పనికి రాకుండా పోతున్నాయి. ఆరుగాలం శ్రమించి సాగు చేసినప్పటికీ దిగుబడి రైతుకు దక్కడం లేదు.

● జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో సుమారు పది వేల ఎకరాల వరకు టమాట తోటలు దిగుబడి దశలో ఉన్నాయి.

● ఎకరాకు రైతు రూ. 2.5 లక్షలకు పైగా సాగుకు వ్యయం చేశారు.

● ఎకరాలో 15 కిలోల పెట్టెలు 1,200 వరకు దిగుబడి దక్కాలి.

● 15 కిలోల పెట్టె మార్కెట్‌లో సగటున రూ. 300 వరకు పలుకుతోంది.

● తొడిమ రోగంతో 500 పెట్టెల దిగుబడి కూడా దక్కని పరిస్థితి.

● 500 పెట్టెలకు రైతుకు రూ. 1.5 లక్షలు దక్కితే మిగిలిన రూ. లక్ష రైతు నష్టపోవాల్సి వస్తోంది.

● ఈ చొప్పున జిల్లాలోని టమాటా రైతులు రూ. 10 కోట్లు మేర నష్టపోతున్నారు.

జ్ఞాపకాల మదిలో..

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోగలం మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప: 99899 97626
మదనపల్లి: 80080 01768

(c) eenadu

ప్రకృతి సేద్యంలో వనితరసాధ్యులు

- అధిక దిగుబడులతో పాటు ఆదాయం
- ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు

చిన్నమండెం, గాలివీడు, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) జిల్లాలో విస్తారంగా సాగు చేస్తున్నారు. జిల్లాలో రబీ సీజనులో 180 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం అమలవుతోంది. ముఖ్యంగా మహిళా రైతులే ఇందులో భాగస్వాములై పంటల సాగులో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. నవ ధాన్యాల సాగు, ఏటీఎం, ఏ-గ్రేడు, ఘన జీవామృతం, కషాయాల తయారీ వంటి వాటిల్లో ప్రతిభ చాటుతున్నారు. వీరికి ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ కుటుంబాలకు తమ వంతు సాయపడుతున్నారు.

జిల్లా వివరాలు ఇలా..

జిల్లాలోని 30 మండలాల్లో ఖరీఫ్ సీజనులో 57,055 మంది రైతులు 91,985 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యం కాగా 47,946 మంది రైతులు 62,960 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. అంతే లక్ష్యంతో రబీలో పంటల సాగు మొదలు పెట్టారు. ఇప్పటి వరకు 14,910 మంది రైతులు 17,300 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

ఈ చిత్రంలో ఏటీఎం మోడల్‌లో దిగుబడులు చూపుతున్న మహిళా రైతు సి.పొలిమేరపల్లె గ్రామం బెస్తపల్లెకు చెందిన ఎల్లమ్మ. ఈ ఏడాది సెప్టెంబరు 7న ఏటీఎం మోడల్‌లో కూరగాయల సాగు చేపట్టింది. ఇందులో కూరగాయలు, ఆకుకూరలు, తీగ, గడ్డజాతి కాయలతో పాటు మొక్కజొన్న, ఆముదం, కరివేపాకు ఉన్నట్లు చెబుతున్నారు. 25 రోజుల నుంచి ఆకుకూరలు, ప్రస్తుతం కాయగూరల దిగుబడులు వస్తుండడంతో ఇంటి అవసరాలకు వాడుకొని మిగతా వాటిని గ్రామంలో, చిన్నమండెంలోని ప్రకృతి వ్యవసాయ స్టాల్‌లో పెట్టి అమ్ముతున్నట్లు తెలిపారు. రూ.4 వేలు ఖర్చు చేయగా ప్రస్తుతం నెలకు రూ.5 నుంచి రూ.7 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు వివరించారు. ఏడాది పొడవునా ఈ సాగు ఉంటుందని, ఒక పంట అయిన వెంటనే అందులో మరో రకం విత్తనాలు నాటుతామని వివరించారు.

ఏటీఎం మోడల్‌లో దిగుబడులు చూపుతున్న ఎల్లమ్మ

ఈ చిత్రంలో వరి పంటలో తీగజాతి కాయలను చూపుతున్న మహిళా రైతు చిన్నర్సుపల్లె గ్రామం మఠానికి చెందిన ఎం. ఇంద్రావతమ్మ. ఆరేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తోంది. ఈ ఖరీఫ్‌లో రెండు ఎకరాల్లో వరి, అర ఎకరాలో కూరగాయలు, ఇంటి దగ్గర పెరటి తోట సాగు చేశారు. వరి సాగుకు ఖర్చు అధికమైనా, ఇతర పంటలకు రూ.5 వేల లోపే అయినట్లు చెబుతోంది. పూర్తి స్థాయిలో ప్రకృతి పద్ధతిలో సాగైన ఈ దిగుబడులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని, ఏడాదికి రూ.లక్ష వరకు ఆదాయం గడిస్తున్నట్లు వివరిస్తోంది.

తీగజాతి కాయలను పరిశీలిస్తున్న ఇంద్రావతమ్మ

ఈ చిత్రంలోని మహిళా రైతు గాలివీడు మండలం గోపనపల్లెకు చెందిన పావని. ప్రకృతి వ్యవసాయంలో ఏ-గ్రేడు మోడల్‌లో ఎకరా విస్తీర్ణంలో వేరుసెనగ ప్రధాన పంటగా, అంతర పంటలుగా కంది, ఆముదం, అలసంద, అనప, పెసన, ఉద్దులు, బెండ, మటిక, గోంగూరలు, సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జ సాగు చేశారు. ఖర్చు రూ.15 వేలు రాగా 11 బస్తాల వేరుసెనగతో రూ.31 వేలు, అంతర పంటలతో రూ.7 వేలు ఆదాయం రాగా ఖర్చులు పోను రూ.23 వేలు లాభం వచ్చినట్లు వివరించింది. వీటి సాగుతో ఇంటి అవసరాలకు ఆరోగ్యకరమైన కాయగూరలు వాడుకొన్నామంటోంది.

ఏ గ్రేడు మోడల్ సాగు చేసిన పావని

సేవల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆదర్శ పయనం

రాయచోటి, న్యూస్‌టుడే: మానవతా సేవే రెడ్‌క్రాస్ ధ్యేయమని ఆ సంస్థ రాయచోటి శాఖ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యులు వారి ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రెడ్‌క్రాస్ సభ్యులందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్‌క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన కోరారు. అందరి సహకారంతో అన్నమయ్య జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సభ్యులను కలెక్టర్ నిశాంత్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్, కోశాధికారి వేణుగోపాల్, సభ్యులు ఎం. నరసింహారెడ్డి, డాక్టర్ రెడ్డిమహేశ్వర్‌రాజు, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డీఆర్ జగదీష్, ఐపీఎల్ క్రికెట్ ప్లేయర్ హరిశంకర్, అంతర్జాతీయ ఫెన్సింగ్ ఛాంపియన్ కుమారి బేబీ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులను అభినందిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

పింఛకు పెరిగిన వరద ప్రవాహం

సుండుపల్లి, న్యూస్‌టుడే: పింఛ జలాశయం పరిధిలో గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షాలకు జలాశయంలోకి వస్తున్న ప్రవాహం పెరగడంతో జలాశయం రెండు గేట్లు ఎత్తి 2,700 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేస్తున్నామని జలాశయ ఏఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. అటవీ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో ఎనుపోతు వంక ద్వారా జలాశయంలోకి ప్రవాహం పెరిగిందని తెలిపారు. బుధవారం ఉదయం 900 క్యూసెక్కులుగా ఉన్న ప్రవాహం నదీపరివాహక ప్రాంతంలో బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు 1,600 క్యూసెక్కులకు పెరిగిందని, గురువారం మధ్యాహ్నం వర్షంతో జలాశయంలో నీటి ప్రవాహం 2,700 క్యూసెక్కులకు పెరగడంతో ఆ మేరకు దిగువ ప్రాంతంలోకి నీటిని విడుదల చేస్తున్నామన్నారు.

12న మదనపల్లెలో ఉద్యోగ మేళా

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మదనపల్లె శ్రీజ్ఞానాంబిక డిగ్రీకళాశాలలో ఈ నెల 12న నిర్వహించనున్న మేగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి కోరారు. గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మేళాలో ఆల్ టూరిస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, మేక్ మై ట్రిప్, స్విగ్గి, డా.రెడ్డీస్ గ్రో ఈవీ, హెటెరో ల్యాబ్స్, మీషో, ఎస్‌బీఐ కార్డ్స్, ఫోన్‌పే, సుగుణ ఫుడ్స్, ముత్తూట్ ఫైనాన్స్, చతుర్యా స్కిల్స్ తదతర కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9553202509, 6301612761, 9741432931, 8897776368 నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నాగార్జున పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న అన్నమయ్య వంశీకులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తాళ్లపాక అన్నమాచార్యుడి 108 అడుగుల విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వేంకటేశ్వర ఆలయంలో మూలమూర్తిని అన్నమయ్య 12వ తరం వంశీకురాలు జయశ్రీ, సినీ నటుడు ప్రదీప్, అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ (కులపతి) గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డిలు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా సంవత్సరాల పాటు తితిదే అధికారులతో చర్చించి స్వామి వారి ఆలయం ఈ ప్రాతంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని చెప్పారు.

బోయనపల్లిలోని శ్రీవారిని దర్శంచుకుంటున్న అన్నమయ్య వంశీకురాలు జయశ్రీ, తాళ్లపాక గ్రామస్థులు

తాళం వేసిన ఇంట్లో చోరీ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చోరీ చేశారని బాధితులు గురువారం స్థానిక ఎస్సై చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు... ప్యారంపల్లెకు చెందిన లోకనాథ్ దంపతులు బుధవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. సాయంత్రం వారు ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించారు. వెంటనే దాచిన సొమ్మును, ఆభరణాలను వెతకగా అవి కనిపించక పోవడంతో చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే పోలీసులను ఆశ్రయించి బీరువాలో దాచిన 6.5 తులాల బంగారు ఆభరణాలు దుండగులు దోచుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మత్తులో బండి నడిపిన అయిదుగురికి జైలు

నిందితులతో పోలీసులు

రాయచోటి, న్యూస్‌టుడే: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన అయిదుగురికి జైలు శిక్ష విధిస్తూ రాయచోటిలోని జుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి తేజస్వినీ గురువారం తీర్పు ఇచ్చారని పట్టణ సీఐ బీవీ చలపతి ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో తొమ్మిది మందిని కోర్టుకు హాజరు పరచగా నలుగురికి రూ.11 వేలు చొప్పున జరిమానా, అయిదుగురికి ఒక్కొక్కరికి 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని ఆయన తెలిపారు. కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా వాహనాలు నడిపే వారు నిబంధనలకు లోబడి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.

జూదరులకు ఏడు రోజులు..

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలోని జూదం ఆడుతూ 2021లో పోలీసులకు పట్టుబడిన 11మంది జూదరులకు తంబళ్లపల్లె జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ ఉమర్‌ఫరూక్ గురువారం ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. 2021లో జూదం ఆడుతూ పట్టుబడగా వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అప్పటి ఎస్సై అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో వారికి 7రోజుల జైలు శిక్షతో పాటు రూ.300లు జరిమాన విధించినట్లు తీర్పు చెప్పారు. జరిమానా కట్టలేని పరిస్థితిలో మరో 30 రోజులు అదనంగా సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ శరత్‌కుమార్‌రాజు

నందలూరు, న్యూస్‌టుడే: మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో 9వ తరగతి విద్యార్థి పెద్దరామయ్య గారి లక్ష్మీదేవి డిస్కస్ త్రోలో, ఉమర్ ఉస్మాన్ ఆలీ షాట్‌పుట్ విభాగంలోనూ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ ఇద్దరు విద్యార్థులు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులతో పాటు పీడీ గౌరీలను ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు జ్యోతిప్రియ, గీత, మస్తాన్, రమణమ్మ, రాజేంద్ర, జి.వెంకట రమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు..

రాజంపేట గ్రామీణ : బోయనపల్లి శాన్వి ఇంటర్‌నేషనల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మన్ శరత్‌కుమార్‌రాజు గురువారం తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన పోటీల్లో సత్తా చాటటి సి.భావన (వాలీబాల్), పి.దీపిక (కబడ్డీ), పి.లావణ్య, జి.ప్రణతి (అథ్లెటిక్స్, లాంగ్ జంప్, హైజంప్) పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సీఈవో శంకర్‌రాజు, ప్రిన్సిపాల్ ప్రభాకర్, పీడీలు ఆనంద్, పవన్‌లు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు తరుణ్‌కుమార్‌రాజు

రామసముద్రం, న్యూస్‌టుడే: అండర్-17 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చెంబకూరు ఉన్నత పాఠశాల విద్యార్థి తరుణ్‌కుమార్ రాజు ఎంపికైనట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగరాజు గురువారం తెలిపారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు అతను ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, పీడీ దిలీప్‌కుమార్, ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పాఠశాలలో గురువారం అభినందించారు.

23న భగవద్గీత కంఠస్థ పద్య పోటీలు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణంలోని మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 23న జిల్లాస్థాయిలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తితిదే ధర్మప్రచార పరిషత్తు కార్యక్రమ జిల్లా సహాయ అధికారి డాక్టర్ గోపిబాబు తెలిపారు. గురువారం మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పోటీలకు సంబంధించిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల నిర్వాహకులు స్పందించి విద్యార్థులను పోటీలకు సిద్ధం చేయాలని కోరారు. తితిదే ధర్మ ప్రచారకులు గంగనపల్లి వెంకట రమణ, తెలుగుభాష సంరక్షణ సమితి జిల్లా కార్యదర్శి కాకర్ల రాముడు పాల్గొన్నారు.

గుప్త నిధుల ముఠా అరెస్ట్

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలంలోని దనియానిచెరువు సమీపంలో ఉన్న నరసింహస్వామి ఆలయ పరిసరాల్లో గుప్త నిధుల కోసం వచ్చిన ముఠాను గ్రామస్థులు పట్టుకున్నారు. గురువారం రాత్రి ఆలయం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని గ్రామస్థులు గమనించారు. ఆలయాన్ని చుట్టిముట్టి ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న పూజా సామగ్రి, ధాన్యాలు చూసి విచారించగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పెద్దమండెంకు చెందిన రేవతితో పాటు మదనపల్లికి చెందిన మరో ఆరుగురు వచ్చినట్లు చెప్పారు. ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. ఆతర్వాత గ్రామ శివారులో గాలించగా మరొక వ్యక్తి కనిపించడంతో వెంబడించి పట్టుకున్నారు. మరో ముగ్గురు పురుషులతో పాటు మహిళ పరారయ్యారు. ఆలయం వద్ద గ్రామస్థులు, పోలీసులు కాపలా ఉన్నారు. పట్టుబడిన ముగ్గురిని పోలీసులు విచారిస్తున్నారు.

బి.కొత్తకోట : బి.కొత్తకోట మండలం కనిగల తోపు వద్ద వ్యవసాయ భూమిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్న ముఠాను పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుప్త నిధుల కోసం కొందరు తవ్వకాలు చేస్తున్నట్లుగా సమాచారం రావడంతో ఆ ప్రాంతంలో దాడులు చేశామన్నారు. ఈ దాడిలో ఐదుగురు అనుమానితులను పట్టుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. గతేడాది ఆగస్టు నెలలో ఇదే ప్రాంతంలో తవ్వకాలు జరిగినట్లుగా స్థానికులు గుర్తించారు. ఇప్పుడు మళ్లీ అదే ముఠాకు సంబంధించిన వ్యక్తులు తవ్వకాలు చేసినట్లుగా అనుమానిస్తున్నారు. తెలంగాణ, ప్రకాశం జిల్లాలకు చెందిన నలుగురితో పాటు మరొకరు మదనపల్లెవాసి ఉన్నట్లు సమాచారం. మదనపల్లె డీఎస్పీ ఆదేశాల మేరకు నిందితుల నుంచి వివరాలను రాబడుతున్నారని తెలిసింది. రెండు రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతులకు తెలియజేయాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు బి.వెంకట మోహన్ తెలిపారు. రాయచోటిలో అయిదు రోజుల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణం పెరిగేలా చూడాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఉందన్నారు. ఆరోగ్యకరమైన పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలన్నారు. పశువుల ఎరువులు వాడకంతో భూమి సారవంతంగా మారి రసాయన రహిత దిగుబడులు ఇస్తుందన్నారు. వీరబల్లి మండలం మట్లిలోని వ్యవసాయ పొలంలోకి వెళ్లి సేంద్రియ ఎరువులు, కషాయాల తయారీ విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. టీఏసీఆర్‌పీలు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, టీఏసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న డీపీఎం వెంకట మోహన్, సిబ్బంది

అండర్- 14 ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలబాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, చిత్తూరు జిల్లా కార్యదర్శి డాక్టర్ బాబు గురువారం తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు 2012 జనవరి 1 వతేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. అలాగే లీప్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుని ఉండాలన్నారు. వివరాల కోసం ఈ నంబర్‌ను 9502074146 సంప్రదించాలని వారు సూచించారు.

ఇళ్ల స్థలాలు చూపించాలని మహిళల ధర్నా

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: ఇళ్ల పట్టాలను ఇచ్చిన రెవెన్యూ అధికారులు స్థలాలు చూపడంలో నిర్లక్ష్యం చూపుతుండటంపై మహిళలు గురువారం ఆందోళనకు దిగారు. స్థానిక మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయించి సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. తమకు ఇచ్చిన పట్టాలను చూపుతూ పక్కాగృహాల నిర్మాణానికి స్థలాలను చూపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేయించిన అధికారులు స్థలాలు చూపలేదని ఆరోపించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిని పొందడానికి హడావిడిగా పట్టాలను మంజూరు చేసి దగా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల స్థలాలు చూపాలని అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ తంబళ్లపల్లె ప్రాంతీయ కార్యదర్శి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం గతంలో కేటాయించిన భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారన్నారు. వారికి మరో చోట భూమిని ఎంపిక చేయాలని డిమాండు చేశారు. అనంతరం తహసీల్దారు ఎ.బావాజాన్ ధర్నాలో బైఠాయించిన మహిళలతో పాటు సీపీఐ నాయకులతో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తానన్న తహసీల్దారు హామీతో ఆందోళనకు తెరపడింది. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రఘునాథ్, అష్రఫ్ అలీ, నారాయణస్వామి, ఖాదర్‌బాషా, వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ఎదుట ఇళ్ల పట్టాలను చూపుతున్న మహిళలు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
కోడూరు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్:2338), మొదటి భాగం, క్రింది అంతస్తు, సిద్దేశ్వర కాంప్లెక్స్, మెయిన్ రోడ్, కోడూరు, అన్నమయ్య జిల్లా-516101, ఫోన్: 08566-245455, ఇ-మెయిల్ : iob2338@iob.in
స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన
రిజర్వుడ్ ధర: రూ.10,00,000/- ధరావతు: రూ.1,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-
వేలం తేది మరియు సమయం: 25-11-2025 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు
ప్రదేశం: కోడూరు, తేది: 06.11.2025 సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

EENADU Classifieds
BUSINESS SERVICES / TO LET / WANTED DEALERS/AGENTS / JOBS / BUSINESS OFFER / EDUCATION / FINANCIAL SERVICES / REAL ESTATE / PLOT FOR SALE
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
AUTO వాహనాల అమ్మకం / REAL ESTATE / JOBS ఉద్యోగాల భర్తీ... / TO LET ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు / PERSONAL CLASSIFIEDS / BUSINESS SERVICES
ఈనాడు క్లాసిఫైడ్స్ వివరాలకు సంప్రదించండి: కడప: 9989997626, 8008514248 ప్రొద్దుటూరు: 8008597620

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

అధికారులతో మాట్లాడుతున్న ఈఆర్వో

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కలకడ, న్యూస్‌టుడే: మండలంలోని కలకడ, బాటవారిపల్లె, బాలయ్యగారిపల్లె పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఈఆర్వో అమరనాథ్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలకు వెళ్లి పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో భానుప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్డింగ్ సొసైటీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ నూతన కమిటీని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సన్మానించారు. గురువారం ఆయన మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడుగా ఎంపికైన షంషీర్‌తో పాటు మిగిలిన 6 మంది డైరెక్టర్లను ఆయన శాలువ కప్పి అభినందించారు. కార్యక్రమంలో బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్, వైస్‌ఛైర్మన్ భాస్కర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

షంషీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

విద్యుత్తు స్తంభాల తొలగింపునకు చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో ములకలచెరువు- మదనపల్లె మధ్యన రోడ్డుకు చేరువలో ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపుకు సంయుక్త సర్వే చేపట్టనున్నామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం.గంగాధరం తెలిపారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో జాతీయ రహదారుల విభాగం డీఈ మధుకుమార్ ట్రాన్స్‌కో ఈఈతో గురువారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపేందుకు ఎన్‌హెచ్ వారు సంప్రదించారని, మరో రెండు రోజుల్లో సంయుక్త సర్వే పూర్తి చేసి, విద్యుత్ స్తంభాలను మారుస్తామని తెలిపారు. ప్రమాదాల నివారణకు విద్యుత్ స్తంభాల మార్పిడి ఉపకరించగలదని, ప్రస్తుత రోడ్డులో ప్రమాదాల తీవ్రత తగ్గించే అంశాన్ని పరిశీలించాలని ఈఈ ఎన్‌హెచ్ డీఈకి సూచించారు. సమావేశంలో ఏడీఈ సురేంద్రనాయక్, ఏఈ రామలక్ష్మణ్, ఎన్‌హెచ్ విభాగం ఏఈ మంజుల పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని తాటిగుంటపల్లె, మూరేవాండ్లపల్లె పంచాయతీల్లోని గ్రామాల్లో సీపీఐ నాయకులు, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా బొప్పాయి, టమోటా, వరి, పూలతోటలు దెబ్బతిన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు సాంబశివ, ఏపీరైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శివరామకృష్ణ, ఏఐటీయూసీ పీలేరు కార్యదర్శి నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న నాయకులు

పగలు.. రేయి.. జలాశయానికి తూట్లు

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు

పట్టించుకోని అధికారులు

మదనపల్లె పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలను వినియోగించి ఇసుకను తవ్వేస్తున్నారు. పట్టపగలే ఇసుక మాఫియా బరితెగించి దందాను కొనసాగిస్తోంది. రోజు కొన్ని వందల ట్రాక్టర్ల ఇసుకను తరలించి వేలకు వేలు సొమ్ము చేసుకుంటున్నారు. జేసీబీలను వినియోగించరాదని ప్రభుత్వం ఆదేశించినా అక్రమార్కులు లెక్కచేయడం లేదు. ఒక మీటరు లోతు వరకు ఇసుకను తవ్వుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, 10 నుంచి 15 మీటర్ల లోతు వరకు తవ్వేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెట్లు కూలిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలు వస్తున్నాయి.

ఇసుక కోసం తవ్వేసిన స్థలం

భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి

పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం బెంగళూరు రోడ్డు చిప్పిలి సమీపంలో 140 ఎకరాల విస్తీర్ణంలో వేసవి జలాశయాన్ని నిర్మించింది. కొన్ని న్యాయపరమైన చిక్కులు కారణంగా పనులు పూర్తి కాలేదు. వేసవి జలాశయంలోకి కృష్ణాజలాలను మళ్లించడానికి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు అనుసంధానం చేశారు. 40 శాతం వరకు ఇందులో నీరు చేరింది. ఇదిలా ఉండగా ఇసుక మాఫియా ఎస్.ఎస్.ట్యాంకు మధ్యలో ఉన్న ఇసుకను తోడేస్తున్నారు. రేయి పగలు అనే తేడా లేకుండా జేసీబీలను వినియోగించి రోజుకు 200 నుంచి 300 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారు. భూమి లోపలికి 10 మీటర్లు లోతు తవ్వేయడంతో భూగర్భజలాలు అడుగంటి పోయే అవకాశం ఉంది. ప్రభుత్వం ఏ లక్ష్యంతో ఎస్.ఎస్.ట్యాంకును నిర్మించారో ఇసుక మాఫియా ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తోంది. వేసవి జలాశయంలో యంత్రాలను పెట్టి ఇసుకను తవ్వేస్తున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ఎస్ఈ విఠల్‌ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు. యంత్రాలను వినియోగించి ఇసుకను తవ్వుతున్న వారిపై అవసరమైతే కేసులు పెడతామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
మదనపల్లె : 8008574955
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

?: మండలంలోని కొండామర్రిపల్లె పంచాయతీ భాగ్యనగర్‌లో మట్టి రోడ్లతో అధ్వానంగా ఉన్నాయి. సీసీ రహదారులను నిర్మించి సమస్యను పరిష్కరించాలి. **- రామకృష్ణారెడ్డి, భాగ్యనగర్**

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించాం. ఇక్కడ సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం.
- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

?: పట్టణంలోని బాలాజీనగర్ వినాయకగుడి ప్రాంతంలోని రోడ్లు గుంతలతో అధ్వానంగా ఉంది. వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. **- లక్ష్మణ్, బాలాజీనగర్**

✓: వెంటనే మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.
- ప్రమీల, కమిషనర్, పురపాలక సంఘం, మదనపల్లె

?: ఎన్వీఆర్ వీధిలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ మహిళలు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు.
- నూర్‌అహ్మద్, ఎన్వీఆర్ వీధి, మదనపల్లె

✓: వెంటనే సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం.
- శ్రావణి, డీఈ, పురపాలక సంఘం, మదనపల్లె - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

?: పీలేరు పట్టణం కామాటంపల్లెలోని ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయాయి. వర్షాలు కురిసినప్పుడు ఈ ప్రాంతం అంతంలోని ప్రజలు అవస్థలు పడుతున్నారు. **-ప్రభాకర్, కామాటంపల్లె**

✓: వెంటనే ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. **- నౌషాద్, పారిశుద్ధ్య అధికారి - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

?: పీలేరు పట్టణం బండ్లవంక ప్రాంతంలో మురుగు కాలువల్లో వ్యర్థాలతో నిండిపోయింది. ఫలితంగా మురుగు పారకుండా దుర్వాసన వస్తోంది. **-ప్రసాద్, బండ్లవంక**

✓: బండ్లవంక ప్రాంతంలో మురుగు కాలువల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
- బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

?: పీలేరు పట్టణం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న కూరగాయల మార్కెట్‌లోని వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది. **- బావాజాన్, స్థానికుడు**

✓: పంచాయతీ అధికారులతో మాట్లాడి ఇక్కడ పడేస్తున్న కూరగాయల వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
- శివకుమార్, ఎంపీడీవో, పీలేరు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

సమావేశానికి హాజరైన విద్యార్థులు

మదనపల్లెకు చేరిన ఏఐఎస్ఎఫ్ బస్సు జాతా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలరాజు, నాసర్ అన్నారు. మదనపల్లెలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేసి విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నెలలోపే పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 12న అనంతపురంలో బస్సుజాతా ముగింపు కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ నాగభూషణం, రాష్ట్ర గర్ల్స్ విభాగం కన్వీనర్ భవిత, చిత్తూరు జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఆంధ్రా యూనివర్శిటీ కార్యదర్శి అభి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు విడనాడాలి

గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం, చింతలరేవుపల్లి గ్రామస్థులు ఎవరు మూఢ నమ్మకాలను నమ్మొద్దని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సూచించారు. గురువారం 'ఈనాడు'లో 'చింతలరేవు పల్లికి ఏమైంది..!' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు గ్రామానికి చేరుకుని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మూఢ నమ్మకాలను ప్రజలు వీడాలన్నారు. గ్రామంలో ఏమైన సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారన్నారు.

ఇరు వర్గాల ఘర్షణపై ఫిర్యాదు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: తమ స్థలంలో ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డును కూల్చేశారని మదనపల్లె పట్టణంలోని బీకేపల్లెకు చెందిన బాల్‌రెడ్డి గురువారం డీఎస్పీ మహేంద్రకు ఫిర్యాదు చేశారు. గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇటీవలే రెవెన్యూ అధికారులు, పోలీసులు వచ్చి తనకు కేటాయించిన స్థలాన్ని సర్వే చేసి ఇచ్చారన్నారు. ఈ స్థలంలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇదే ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు, అతని భార్య యశోదలు తమ బంధువులతో పాటు తమ షెడ్డును కూల్చేశారన్నారు. అడ్డు వెళ్లిన తనతో పాటు తన భార్య రమణమ్మపై దాడి చేసి కొట్టడంతో పాటు చంపుతామని బెదిరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేయిస్తామని డీఎస్పీ తెలిపారు.

బాధితురాలిని విచారించిన డీఎస్పీ

కంభంవారిపల్లె (న్యూస్‌టుడే): మండలంలో నివాసం ఉంటున్న ఓ బాలిక ప్రసవించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర బాధితురాలిని గురువారం విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాల్మీకిపురం సీఐ రాఘవ రెడ్డి పాల్గొన్నారు.

7న భువనలో 'అష్టావధానం'

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు చిత్తూరు మార్గంలోని శ్రీభువన విద్యాలయంలో శుక్రవారం 'అష్టావధానం' నిర్వహిస్తున్నట్లు పీలేరు తెలుగు భాషా సమితి అధ్యక్షుడు కవి జలకనూరి మురళీధర్ రాజు గురువారం తెలిపారు. కార్యక్రమానికి [illegible] వ్యవహరిస్తారన్నారు. అవధానిగా మల్లెల నాగరాజు వి.కోట తెలుగు పండితులు, సంధానకర్తగా డా. వేంపల్లె అబ్దుల్ ఖాదర్ ఎస్వీ విశ్వవిద్యాలయం పూర్వ పాలక మండలి సభ్యులు వ్యవహరిస్తారన్నారు.

గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

పరిశీలిస్తున్న డీఎల్‌డీవో అమరనాథరెడ్డి, ఎంపీడీవో భానుమూర్తిరావు.

మహల్(కలికిరి), న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని మదనపల్లె డీఎల్‌డీవో అమరనాథరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలికిరి మండలంలోని మహల్ సచివాలయ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సచివాలయ సిబ్బంది నిర్వహించే సర్వే, ఆధార్ కేంద్ర నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో రియాజుద్దీన్, కార్యదర్శి మునిరాజ, సిబ్బంది పాల్గొన్నారు.

గుండె నొప్పికి అత్యవసర చికిత్స

కలికిరి, న్యూస్‌టుడే: కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె పోటుకు గురైన బాధితులకు అత్యవసర చికిత్స అందుబాటులో ఉందని డీసీహెచ్ఎస్ అంజనేయులు అన్నారు. గురువారం ఆయన కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. నూతన భవనంలోకి మాతాశిశు వైద్య సేవలు, ఎక్స్‌రే, ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. పాత భవనంలో మరమ్మతుల పనులు చేపట్టడంతో ఓపీ సేవలను తాత్కాలికంగా నూతన భవనంలోకి మార్చామన్నారు. గుండె పోటుకు గురైన వారికి టెనెక్ట్‌ప్లస్ అందుబాటులో ఉందన్నారు. అవసరం ఉంటే రూ.40 వేల విలువ చేసే సూది మందును ఉచితంగా అందిస్తామన్నారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించి, వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాలను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ అంజనేయులు

వసతులు ఉంటేనే పరీక్షా కేంద్రం

పీలేరు: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలున్న పాఠశాలలకే అనుమతులు ఇస్తామని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, పర్యవేక్షకులు కె.శ్రీనివాసరాజు స్పష్టం చేశారు. గురువారం పీలేరులో మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు ప్రతిపాదించిన తొమ్మిది కేంద్రాలను తనిఖీ బృందం పరిశీలించింది. కేంద్రాల్లో విధిగా వెలుతురు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫంకాలు, ఫర్నీచర్ సౌకర్యాలను పరిశీలించారు. ఉప విద్యాశాఖాధికారి లోకేశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయాలని విజ్ఞప్తి

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరిని నిరసిస్తూ ఈనెల 10న కర్నూలు పట్టణంలోని ధర్నా చౌక్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహం ఎదుట ధృడ సంకల్ప దీక్ష కార్యక్రమం చేస్తున్నామని వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగినేని గోవిందు అన్నారు. గురువారం మదనపల్లెలో దీనికి సంబంధించిన పోస్టర్లు వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నాయకుల చేతిలో మోసపోయిన వాల్మీకి జాతి కోసం ధృఢ సంకల్ప దీక్ష చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చిన్నారెడ్డి, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నరెడ్డప్ప, వాల్మీకి మహర్షి సేవా సంఘం నాయకుడు విష్ణుచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: రహదారి దాటుతున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయపడిన ఘటన గురువారం పీలేరు- మదనపల్లె మార్గంలో కంచెంవారిపల్లె వద్ద చోటుచేసుకుంది. సదుం మండలం ఊటుపల్లెకు చెందిన చంద్రయ్య అక్కడే ఫ్రెజ్జల బంకులో పని చేస్తున్నారు. విధుల ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిచ్చికుక్క వీరంగం.. ఐదుగురికి ..

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: ఓ పిచ్చికుక్క ఒకే రోజులో ఐదుగురిని కరిచి గాయపరిచిన సంఘటన నిమ్మనపల్లె మండలం దిగువపల్లెలో గురువారం చోటుచేసుకుంది. గ్రామంలోకి ఎక్కడి నుంచి వచ్చిందో తెలీదు గాని దొరికిన వారిని దొరికినట్లు కరిచిందని గ్రామస్థులు తెలిపారు. వారిలో చంద్ర, కృష్ణసింగ్, శ్రీనివాసులుతో పాటు మరో ఇద్దరు పిల్లలున్నారని వారు చెప్పారు. అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయాలని వినతి

ములకలచెరువు, న్యూస్‌టుడే: మండలంలో గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప కోరారు. గురువారం సీపీఐ నాయకులు గంతల పడిన రోడ్లను పరిశీలించారు. సోంపల్లి పంచాయతీలో రోడ్లు చాలా ఆధ్వానంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

వైద్య విద్యను పేదలకు దూరం చేయడం తగదు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో వైద్య విద్యను పేదలకు దూరం చేయడం తగదని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ చర్యలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. తదుపరి పీలేరు నియోజకవర్గంలో వైకాపా పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు.

మదనపల్లెలో ఉచిత వైద్య శిబిరం నేడు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: పట్టణంలోని కజిన్స్ వీధిలో ఉన్న ఈఎన్‌టీ పాయింట్‌లో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారి డాక్టర్ పాల్‌రవికుమార్ గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చెవి, ముక్కు, గొంతు, దంత, క్యాన్సర్, తల, మెడకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా చికిత్సలు, మందులు అందిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెండో శనివారం పాఠశాలలు నిర్వహించాలి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: ఈ నెల నుంచి రెండో శనివారం పాఠశాలలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈవో సురేంద్రబాబు గురువారం చెప్పారు. అక్టోబర్‌లో వచ్చిన తుఫానుతో నాలుగు రోజులు పాఠశాలలకు సెలవులు ఇచ్చారు. అందుకు సంబంధించి రెండో శనివారాలైన నవంబర్ 8న, డిసెంబర్ 13న, 2026వ సంవత్సరంలో ఫిబ్రవరి 14న, అదే సంవత్సరం మార్చి 14న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విధిగా తరగతులు నిర్వహించాలని చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఇళ్ల పైన ఆశ.. బిల్లులు అందక నిరాశ

రావాల్సిన నిధులు రూ.9.76 కోట్లు

పీలేరులో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కాలనీ

మండలం	లబ్ధిదారుల సంఖ్య	రావాల్సిన బిల్లులు (రూ.లక్షల్లో)
గుర్రంకొండ	427	171.26
కంభంవారిపల్లె	560	199.94
కలకడ	226	71.10
కలికిరి	332	104.49
పీలేరు	790	282.24
వాల్మీకిపురం	470	147.11
మొత్తం	2,805	976.14 లక్షలు

పీలేరు, న్యూస్‌టుడే: గత తెదేపా ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో నిర్మించిన ఇళ్లకు ఇప్పటి వరకు బకాయి ఉన్న బిల్లులు మంజూరు కాక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. 2016-17 నుంచి 2019-20 సంవత్సరం వరకు ఐదేళ్లలో నిర్మించిన ఇళ్లకు సంబంధించి 2,805 మంది లబ్ధిదారులకు రూ.18.68 కోట్లు ఖర్చయింది. ఇందులో గతంలో లబ్ధిదారులకు రూ.8.92 కోట్లు చెల్లించారు. ఇంకా రూ.9.76 కోట్లు చెల్లించాల్సి ఉంది. బిల్లులు చెల్లింపు విషయంలో గత వైకాపా ప్రభుత్వం బకాయి బిల్లులు చెల్లింపుకు అంగీకరించక పోవడంతో బకాయిలు అలానే ఉండిపోయాయి.

కూటమిలో చిగురించిన ఆశలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో బకాయి బిల్లులు మంజూరవుతాయని లబ్ధిదారులు ఆశించారు. గృహనిర్మాణ శాఖ అధికారులు కూడా పాత బిల్లుల చెల్లింపునకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి ఏడాది అవుతున్నా ఇంత వరకు బిల్లులు మంజూరు కాలేదు. అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో బకాయిలున్న బిల్లులు రూ.976.14 మొత్తానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. జిల్లా అధికారుల సమీక్ష సమావేశాల్లో కూడా బిల్లులు మంజూరు కాలేదని వివరిస్తున్నాం. బిల్లులు మంజూరయిన వెంటనే లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తాం. **- రమణయ్య, గృహనిర్మాణశాఖ, డీఈ, పీలేరు**

రె.క.నెం. 137/2025 గ్రామ పంచాయతీ కార్యాలయము పీలేరు, తేది : 06-11-2025

టెండర్ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా [illegible] 12-11-2025 నుండి 31-03-2026 వరకు (04 నెలల 15 [illegible]) 11-11-2025వ తేదీన మంగళవారం ఉ.11-00 గంటల వరకు [illegible] టెండర్లు అదే దినము మంగళవారం మ.12.00 గంటల వరకు [illegible] వెంట టెండరు డిపాజిట్టు చెల్లించిన రశీదు జతపరచవలెను. [illegible] వారి అనుమతి పొందిన వారిచే గాని తెరువబడును. ఏ [illegible] పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. ఇతర [illegible]

వరుస సంఖ్య	సరఫరా వివరములు	టెండరు షెడ్యూల్ ఖరీదు	చెల్లించవలసిన డిపాజిట్టు డి.డి. రూపములు
1	రక్షిత నీటిసరఫరా పరికరములు	రూ.100/-	రూ.20000-00లు
2	ప్రజారోగ్య పరికరములు	రూ.100/-	రూ.20000-00లు
3	[illegible]	రూ.100/-	రూ.50000-00లు
4	సిబ్బందికి పారిశుద్ధ్య సరఫరా	రూ.100/-	రూ.1000-00లు
5	[illegible]	రూ.100/-	రూ.1000-00లు
6	సిబ్బందికి యూనిఫారం సరఫరా	రూ.100/-	రూ.1000-00లు
7	స్టేషనరీ సరఫరా	రూ.100/-	రూ.1000-00లు
8	సిబ్బందికి యూనిఫారం కుట్టుట	రూ.100/-	రూ.1000-00లు
9	రక్షిత నీటి సరఫరా మోటారు పంపు సెట్లు మరమ్మతులు	రూ.100/-	రూ.5000-00లు
10	[illegible]	రూ.100/-	రూ.1000-00లు
11	పారిశుద్ధ్య, నీటి సరఫరా మరియు ఇతర అత్యవసర పనులకు JCBను సప్లై చేయుట	రూ.100/-	రూ.1000-00లు
12	[illegible]	రూ.100/-	రూ.1000-00లు
13	[illegible]	రూ.100/-	రూ.2000-00లు
14	[illegible]	రూ.100/-	రూ.2000-00లు

గమనిక : [illegible]

శ్రీ జె.జనార్దనరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, పీలేరు. — శ్రీ [illegible] బాషా, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, పీలేరు.

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న అటవీశాఖాధికారులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: కార్తిక వన మహోత్సవంలో భాగంగా సుండుపల్లి జడ్పీ పాఠశాలలో అటవీ అధికారి స్వాతి సిబ్బందితో గురువారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల అవి వృక్షాలై వర్షాలు పడడానికి కూడా ఉపయోగపడతాయన్నారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నాగార్జున, ఉపాధ్యాయులు దేవ్లా నాయక్, పద్మావతి, పీడీ రాధారాణి పాల్గొన్నారు.

బాల సైనికులదే భవిత

చిట్వేలి (పుల్లంపేట): స్కౌట్స్ అండ్ గైడ్‌తో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి జరుగుతుందని పీడీ రమాదేవి తెలిపారు. చిట్వేలి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్, గైడ్స్‌లో చేరిన విద్యార్థులకు వ్యాయామోపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్రమశిక్షణ, సమాజసేవ, దేశభక్తి పెంపొందుతాయన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాలు పెంపొందాయన్నారు. స్కౌట్ విద్యార్థులు సమాజసేవలో ముందుంటారన్నారు.

చిట్వేలిలో స్కౌట్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న వ్యాయామోపాధ్యాయురాలు రమాదేవి

ఆక్రమిత స్థలంలో బోర్డు ఏర్పాటు

వీరబల్లి: మండల కేంద్రమైన వీరబల్లిలోని సత్రం స్థలాన్ని ఆక్రమించి దౌర్జన్యంగా పునాది వేయడంతో బాధితుడు శ్రీనివాసులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లకు ఫిర్యాదు చేశారు. అమరావతిలో ఫిర్యాదు చేయడంతో అక్కడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దారు స్పందించారు. రికార్డుల మేరకు అది ప్రభుత్వ స్థలమని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు వాయిదా

ఓబులవారిపల్లె: రైల్వేకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను వర్షం కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఏపీ స్కూల్ గ్రేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తిరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్-19 బేస్‌బాల్ టోర్నమెంట్‌ను తదుపరి ఏ తేదీల్లో నిర్వహించేది తెలుపుతామన్నారు. స్కూల్ గేమ్స్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్‌రాజు తెలిపారు.

8న భక్త కనకదాసు జయంతి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కవి, గాయకుడు, సంఘ సంస్కర్త భక్త కనకదాసు జయంతి వేడుకలు ఈ నెల 8న అనంతపురం జిల్లా కల్యాణదుర్గం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కురబ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కందుకూరి ఈశ్వరయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. కంబదూరు బైపాస్‌లో శ్రీభక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ హాజరవుతారన్నారు. జిల్లాలోని కురబలందురూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సగం మందికి జమకాని జీతాలు

గాలివీడు, న్యూస్‌టుడే: నూతన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ఎంఈవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఎంపికై వివిధ ప్రాఠశాలల్లో విధుల్లో చేరిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపు ప్రక్రియలో మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తగదన్నారు. 36 మందిలో సగం మందికి జీతాలివ్వలేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కేసులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని శక్తి బృందం సభ్యులు తెలిపారు. గురువారం పుల్లంపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఎస్పీ ఆదేశాల మేరకు శక్తి భద్రతా కవచం, డ్రగ్స్, పోక్సో నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ చట్టాలు, సామాజిక నేరాలు, రోడ్డు భద్రత, డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితో తెదేపాకు విజయాలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలాభివృద్ధికి కృషి చేస్తామని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని సమస్యలను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో లక్కిరెడ్డిపల్లె మండలంలో అత్యధిక మెజార్టీతో అన్ని స్థానాల్లో తెదేపాను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, మండల మైనార్టీ యువ నాయకుడు ఆరీఫ్, విజయభాస్కర్, వెంకట్రామరాజు, ఘోరా, ముక్తార్, చీర్ల సుధాకర్ యాదవ్, యలమందల రవీంద్ర యాదవ్, ముక్తార్, రాజేంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

లక్కీ డ్రా విజేతకు స్మార్ట్ టీవీ అందిస్తున్న షోరూం ఎండీలు ఇంతియాజ్ అలీఖాన్, రియాజ్‌అలీఖాన్

రాయచోటి, న్యూస్‌టుడే: వినియోగదారులకు ఆర్‌కె హోండా షోరూం మెరుగైన సేవలు అందిస్తోందని ఎండీ రియాజ్‌అలీఖాన్ తెలిపారు. చిత్తూరు రోడ్డులోని షోరూంలో గురువారం లక్కీ డ్రా తీశారు. విజేతల్లో స్మార్ట్ టీవీని కె.శ్రీకాంత్‌కు, వాషింగ్ మిషన్ ఎస్.అంజాద్‌బాషాకు, వాటర్ గీజర్‌ను అల్లాబకాష్‌లకు అందజేశారు. దసరా, విజయదశమి పండగల సందర్భంగా కొనుగోళ్లపై ఈ బహుమతులు ప్రకటించినట్లు చెప్పారు. వినియోగదారులకు అందుబాటులో అత్యాధునిక పరిజ్ఞానంతో తయారు చేసిన వాహనాలను అందించడమే సంస్థ లక్ష్యమని ముఖ్య అతిథి ఇంతియాజ్ అలీఖాన్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ పి.ఇషాక్ అలీఖాన్, వినియోగదారులు పాల్గొన్నారు.

నీళ్లన్నీ ఏట్లోకి.. రోగాలు నోట్లోకి!

✦ కలుషితమవుతున్న కుషావతి నది
✦ మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఊసేదీ

గాలివీడు, న్యూస్‌టుడే: రాయచోటి-కదిరి ప్రధాన మార్గంలోని మండల కేంద్రమైన గాలివీడులో నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు చేపట్టారు. రోడ్డుకు అటు ఇటు కాలువలు నిర్మించారు. నివాసాల నుంచి వెలువడే మురుగు నీటిని ఈ కాలువలకు వదులుతున్నారు. ఆ నీరంతా నేరుగా కుషావతి నదికి మళ్లించారు. నీటి కలుషితంతో పశువులు, జీవాలతో పాటు ఆ నీటిని తాగుతున్న జనాలకు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. నదిని పవిత్రంగా ఉంచాల్సిన స్థానికులు, అవగాహన కల్పించాల్సిన అధికారులు ఎవరికి వారే యమునా తీరుగా మారడంతో పరిస్థితులు ప్రమాదకరంగా మారుతున్నాయి.

● కుషావతి జిల్లాలో 50 కిలోమీటర్ల మేర పారుతోంది. నది పొడవునా సమీప గ్రామాలకు తాగునీటితో పాటు సాగునీటిని అందిస్తోంది. నదిలో చేపలు, ఇతర జీవరాసులు అంతరించిపోతున్నాయి. గాలివీడు పట్టణంలో సుమారు 1,500కు పైగా నివాసాలు, దుకాణాలు ఉన్నాయి. ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించకుండా కాలువలకు అనుసంధానం చేసుకున్నారు. దీంతో మురుగుతో పాటు మల వ్యర్థాలు కూడా ఇందులో కలుస్తాయి. కాలువ నీటిని శుద్ధి చేయకుండా నదికి నేరుగా పంపుతున్నారు. కుషావతి నది మూడు కి.మీ.లు దాటిన తర్వాత పాపఘ్ని నదిలో అనుసంధానం అవుతుంది. ఈ నది గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం ద్వారా వైఎస్సార్ జిల్లాలోకి వెళ్తుంది. మురుగునీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేసి నది నీరు కలుషితం కాకుండా చూడాలని జనం కోరుతున్నారు.

గాలివీడు పట్టణం మురుగంతా ఇలా ఏట్లోకి వెళ్తోంది

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

కుషావతి నదిలో మురుగు నీరు కలుస్తోంది. మరో మార్గం లేదు. కాలువల నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం. మురుగు నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతాం. **- లక్ష్మీదేవి, గాలివీడు గ్రామ సర్పంచి**

కుషావతి నదిలో కలుస్తున్న మురుగు నీరు

ఫిర్యాదులు పట్టని అధికారులు

గాలివీడులోని కాలువల ద్వారా మురుగు నీరంతా కుషావతి నదికి మళ్లించారు. రెండు కి.మీ.ల దూరంలోని నివాసాల నుంచి వచ్చే కాలువలు నదిలో కలిసే ముందే శుద్ధి చేసి నదికి వదలాలి. జల వనరుల కలుషితం వల్ల పశు, పక్షాదులతో పాటు జీవజాలానికి ముప్పు తప్పదు. తాగునీటి సమస్యతో పాటు కలుషిత నీటితో రోగాల బారిన పడే అవకాశం ఉంది. ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.
- ఎం.యధుభూషణ్‌రెడ్డి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు, గాలివీడు, మండలం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
రాయచోటి : 9703622242
రైల్వేకోడూరు : 9703572572

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

?: కె.రామాపురం మంగళ కాలనీలో 40వ విద్యుత్తు స్తంభంపై అమర్చిన వీధి దీపం వెలగడం లేదు. అధికారులు స్పందించి దీపానికి మరమ్మతులు చేయాలి. **- పద్మావతి, స్థానికురాలు**

✓: వెంటనే సిబ్బందిని పంపి వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాము. **- విశ్వ కిరీటి, ఏఈ, పురపాలక సంఘం**

- న్యూస్‌టుడే, గాలివీడు

?: గాలివీడు పెద్ద చెరువు నిండుకుండలా ఉంది. కట్ట మార్గంలో మదనపల్లె వరకు రవాణా సాగుతోంది. చెరువు మొరవ సమీపంలో చెత్తా చెదారం పడేస్తున్నారు. నీటిలో కుళ్లి దుర్వాసన వెదజల్లుతుంది. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి?
- శ్రీనివాసరాజు, గ్రామస్థుడు, కుమ్మరపల్లె

✓: చెత్తాచెదారం తొలగించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. ఇప్పటికే పలుమార్లు చెత్తను తొలగించాం. స్థానికులు సహకరించాలి.
- సరోజమ్మ, గోరాన్‌చెరువు పంచాయతీ కార్యదర్శి

పుల్లంపేట: పందులను గ్రామంలోకి వదిలితే చర్యలు తప్పవని పుల్లంపేట కార్యదర్శి ముత్తయ్య అన్నారు. గురువారం 'ఈనాడు'లో 'వీధుల్లో వరాహ విహారం' శీర్షికన ప్రచురించిన వార్తకు స్పందించిన పంచాయతీరాజ్ సిబ్బంది గ్రామంలోకి పందులను వదులుతున్న యజమానులకు తాఖీదులు జారీ చేశారు. ఇకపై గ్రామంలో పందులు తిరిగితే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

స్పందనకు వందనం

ప్రతిభకు పురస్కారం

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ హరిప్రసాద్

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని శ్రీవీరభద్ర జూనియర్ కళాశాలలో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రకృతి అందాలు' అనే అంశంపై గురువారం ప్రతిభా పాటవ పోటీలు (చిత్రలేఖనం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు అప్సా, రాణి, నబీ విజేతలుగా నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ హరిప్రసాద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకుడు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి కుంటలతో భూగర్భ జల సిరులు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: భూగర్భ జలాలు పెంపొందించడం కోసమే వాటర్‌షెడ్ల ద్వారా నీటి కుంటలు ఏర్పాటు చేశామని డ్వామా పీడీ వెంకటరత్నం, తెదేపా నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బి.యర్రగుడి ప్రాజెక్టు పరిధిలోని వాటర్‌షెడ్ల ద్వారా నిర్మించిన నీటి కుంటల వద్ద జలహారతి ఇచ్చారు. మండలవ్యాప్తంగా రూ.4.17 కోట్ల ఖర్చుతో 261 నీటి కుంటలు, చెక్ డ్యాం పనులు చేపట్టి పూర్తి చేశారన్నారు. ఈ వాటర్‌షెడ్ల ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏపీడీ లక్ష్మీ నరసయ్య, తెదేపా మండలాధ్యక్షుడు మదన్‌మోహన్, పీవో వెంకట్రామిరెడ్డి, జేఈ నరసింహారెడ్డి, టీవో వెంకట రమణ, దామోదర్‌రెడ్డి, జయరామ, లక్ష్మీరాజు, సురేంద్రరాజు, ధర్మరాజు, పీరయ్య పాల్గొన్నారు.

అధికారులతో కలిసి జలహారతి ఇస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

లిఫ్ట్ పనిచేయక రోగులకు ఇక్కట్లు

రాజంపేటలో ప్రభుత్వ ఆసుపత్రిని చక్కగా నిర్మించినా లిఫ్ట్ పనిచేయకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రి పైఅంతస్తుల్లో డయాలసిస్ విభాగం, జనరల్ వార్డులు ఉన్నాయి. రోగులు తాపలు ఎక్కలేక లిఫ్ట్‌లో వెళ్లేవారు. పది రోజులుగా అది పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దానిని బాగు చేయించాలని కోరుతూ గురువారం ఆర్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.ప్రసాద్, సంఘ సభ్యులు వైద్యాధికారి అనిల్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. డయాలసిస్ బాధితులు తాపలు ఎక్కలేక పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని, ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకుని వెంటనే లిఫ్ట్‌ని బాగు చేయించాలని కోరారు. **- న్యూస్‌టుడే, రాజంపేట**

వాలింది.. కూలిందో అంతే!

వీరబల్లి మండలంలోని గడికోట గ్రామం జల్లావాండ్లపల్లి సమీపంలో ప్రధాన విద్యుత్తు సరఫరా చేసే స్తంభం ఒరిగింది.. కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. ప్రమాదం పొంచి ఉందని నూతన స్తంభం ఏర్పాటు చేయాలని స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని చెబుతున్నారు. అసలే రోడ్డు పక్కనే స్తంభం ఉండగా వర్షాల నేపథ్యంలో పూర్తిగా పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తీగలు తెగితే ప్రాణాపాయం ఉందని నిత్యం వాహనాలు, జనాలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు ప్రమాదం జరగక మునుపే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వీరబల్లి**

నాడు క్షోభిల్లి.. నేడు శోభిల్లి

అభివృద్ధిలో కూటమి సర్కారు వేగం పెంచుతూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తోంది. అయిదేళ్ల వైకాపా పాలనలో అధ్వానంగా ఉన్న రహదారిని యుద్ధ ప్రాతిపదికన నూతనంగా నిర్మించి గ్రామస్థులకు మెరుగైన రవాణా వసతి కల్పించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టి ఈ రహదారికి రూ.1.67 కోట్లు మంజూరు చేయించడంతో సంబేపల్లె మండల పరిధిలోని శెట్టిపల్లె, దుద్యాల గ్రామాల మధ్య నరసారెడ్డిగారిపల్లె నుంచి కోటకాడపల్లె ఉపకేంద్రం వరకు ఆరు కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. గతంలో ఇదే దారిపై కంకరతేలి, గుంతలతో నిండిన దారిపై మండల కేంద్రానికి, రాయచోటికి వెళ్లడానికి ముప్పుతిప్పలు పడే వాళ్లమని రోడ్డు సదుపాయం కల్పించిన కూటమి సర్కారుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. **- న్యూస్‌టుడే, సంబేపల్లె**

అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కండి

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్

రాజంపేట, న్యూస్‌టుడే: అవినీతి, అక్రమాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యార్థి దశ నుంచే విజిలెన్స్‌పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ సుశాంత్‌కుమార్ స్వారో తెలిపారు. మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం విజిలెన్స్‌పై అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి మార్గాన్ని ఎంచుకుని ఉన్నతస్థాయికి చేరాలని, నిజాయతీని పెంపొందించుకోవాలని, మానవీయ విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో మొదటి మూడు బహుమతులను మన్నూరు, బోయనపల్లి, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల జట్లు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 సుబ్బరాయుడు, ప్రధానోపాధ్యాయురాలు కె.పరిమళ, ఏపీ గ్రామీణ బ్యాంకు సీనియర్ మేనేజర్లు కె.నాగేశ్వర, నవనీశ్వర్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చాలని నిరసన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని అనేక పంచాయతీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లె పంచాయతీ బాగమాదిగపల్లెలో తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలపడంతో వారితో కలిసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీలకు కేటాయించిన నిధులివ్వడంతో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. నిధులు విడుదల చేసి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

10 నుంచి రాయితీ ఉలవల పంపిణీ

రామాపురం: మండలంలోని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం రాయితీ ద్వారా 250 క్వింటాళ్ల ఉలవలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారిని నాగమణి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం 80 శాతం రాయితీతో రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పది కిలోల సంచి రూ.550 కాగా రైతులు రూ.112 చెల్లిస్తే చాలన్నారు. ఉలవ పంటలు సాగు చేసుకునే రైతులు రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. సాగు చేసుకునే రైతులు మాత్రమే ఉలవలు తీసుకోవాలన్నారు.

చిన్నమండెం: ఈ నెల 10వ తేదీ నుంచి రైతులకు రాయితీపై ఉలవలను పంపిణీ చేయనున్నట్లు ఏవో గీత తెలిపారు. మండలానికి 200 క్వింటాళ్ల ఉలవలు వచ్చాయన్నారు. అవసరమున్న రైతులు ఆయా గ్రామ రైతు సేవా కేంద్రాల్లో 10 కిలోల బస్తాకు రూ.112లు చెల్లించి తీసుకోవాలని సూచించారు.

వీరబల్లి: మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో నేటి నుంచి 80 శాతం రాయతీపై ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏవో స్వాతి తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, భూమి పాసుబుక్కు, చరవాణి తీసుకుని రావాలన్నారు.

సుండుపల్లి: మండలానికి 250 క్వింటాళ్ల ఉలవ విత్తనాలు సరఫరా అయ్యాయని ఏవో మహబూబ్‌బాషా తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రాల పరిధిలో పంపిణీ ప్రారంభం అయిందని పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారని తెలిపారు. అవసరమున్న రైతులు పాసుపుస్తకం, రేషన్‌కార్డు, చరవాణితో వెళ్లి 80 శాతం రాయతీతో ఇస్తున్న ఉలవ విత్తనాలు తీసుకుని సాగు చేసుకోవాలని కోరారు. పంట సాగు చేసే రైతులు మాత్రమే రావాలని సూచించారు.

దారంటూరా.. దారుణమంటూరా!

✧ రోడ్డు తవ్వి.. వంతెన నిర్మాణం మరిచారు ✧ చిన్నమండెం-దేవపట్ల మధ్య ఏళ్లుగా సమస్య

గుంతల రోడ్డులో రాకపోకలు

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం-దేవపట్ల ప్రధాన రహదారిపై కుమ్మరపల్లె వద్ద హంద్రీ-నీవా కాలువ కోసం రోడ్డు తవ్వేసి ఏళ్లు గడుస్తున్నా వంతెన పనులు మాత్రం నేటికీ సాగడం లేదు. రోడ్డు తవ్విన సమయంలో ప్రత్యామ్నాయం చూపలేదు. కడప-బెంగళూరు, చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారులను ఈ రహదారి కలుపుతుంది. చిన్నమండెం-దేవపట్ల మధ్య దూరం 9.5 కిలోమీటర్లు. కాలువ పనులు చేసే గుత్తేదారులు రోడ్డు తవ్వకుండా అలాగే వదిలేసి ఉంటే సరిపోయేది. ఏడేళ్ల కిందట రోడ్డు తవ్వేసినా పనులు మాత్రం చేయలేదు. ఈ రోడ్డు దాదాపు 30 నుంచి 40 గ్రామాల ప్రజలకు అనుకూలంగా ఉంటుంది. కారణం రెండు జాతీయ రహదారులను కలుపుతుండడమే. రాయచోటికి వెళ్లకుండా చిన్నమండెం ప్రాంత వాసులు ఈ దారిన తిరుపతి, చెన్నై తదితర ప్రాంతాలకు, అటుగా ఉండే వారు మదనపల్లె, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లవచ్చు. వీటికి తోడు పలువురు రైతుల పొలాలు ఇటుగా ఉండడంతో రెండు కిలోమీటర్ల దూరం చుట్టి రావాల్సి వస్తోంది. ఆ రోడ్డు కూడా వర్షాలకు మోకాలి లోతు గుంతలతో నిండింది. ద్విచక్ర వాహనాలు, ఇతర భారీ వాహనాలు వెళ్లేందుకు చోదకులు నానాపాట్లు పడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రెండు మండలాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్నమండెం-దేవపట్ల రోడ్డులో హంద్రీ నీవా కాలువ కోసం తవ్విన రోడ్డు



ఈనాడు
బాపట్ల
శుక్రవారం నవంబరు 7, 2025 5

జ్యోతి వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్ చైర్మన్ రామచంద్రరావు, ఎమ్మెల్యే గల్లా మాధవి, ఏపీ ఛాంబర్ ప్రతినిధి మాధవి, వీవీఐటీ ప్రతినిధి వాసిరెడ్డి అరుణప్రియ

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

అఖండ దీపం.. అమర తేజం

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

దీపాలతో కాంతులీనుతున్న స్టేడియం ప్రాంగణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు నగరం దీప కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. నవ్యాంధ్ర రాజధాని నవనవోన్మేషంగా విరాజిల్లుతూ నవకళలతో.. కార్తికదీప కళికల మిలమిలలతో అదృష్టానంద రూపాన్ని సంతరించుకున్నట్లు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన కోటి దీపోత్సవం కళకళలాడింది. గుంటూరు బృందావన గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఐశ్వర్యప్రదాయని సకల జన ఆర్తి నాశిని శ్రీమహాలక్ష్మి నిలయంగా మారింది. కార్యక్రమానికి మహిళలు, యువతులు, బాలలు సంప్రదాయ వస్త్రధారణలతో మహాలక్ష్ముల్లా తరలివచ్చారు.

దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి, వాసిరెడ్డి అరుణ ప్రియ

తొలుత పులుపుల ఫణికుమారశర్మ బృందం గణపతి పూజ, జ్యోతిప్రకాశనం, కలువ పూలతో లక్ష్మీ పూజ, దీపలక్ష్మి పూజా సంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. శాస్త్రబద్ధంగా దీపారాధన చేయించి దీప కాంతుల్లో లక్ష్మీపూజ నిర్వహింపజేశారు. ప్రాంగణంలోని మహిళలందరూ ఏకకాలంలో దీప ప్రకాశనం చేయడంతో దీపోత్సవం కోటి కాంతులతో కళకళలాడింది. మహాలక్ష్మీ నమామ్యహం.. కార్తిక దామోదరా నమోనమః.. తదితర నామ స్మరణలతో ప్రాంగణం మార్మోగింది.

దేదీప్యమానం.. దీపజ్యోతి ప్రకాశనం.. కార్తిక దీపోత్సవం జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి, శ్రీభ్రమర టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు గల్లా రామచంద్రరావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వాసిరెడ్డి అరుణప్రియ (వీవీఐటీ యూనివర్సిటీ), సాయి భాస్కర్ హాస్పిటల్స్ ఎండీ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాధవి, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారాయణం చేస్తున్న వేదపండితులు

జ్ఞాపికల ప్రదానం.. కార్తిక దీపోత్సవ కార్యక్రమానికి సహకరించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు 'ఈనాడు' యూనిట్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు జ్ఞాపికలు ప్రదానం చేశారు. విజయ్ డిజిటల్స్ నుంచి జవ్వాది జయశ్రీ, వేగ జ్యూవెలర్స్ ప్రతినిధి, కేఎల్ యూనివర్సిటీ నుంచి జేఎస్సార్, సంగం డెయిరీ షబ్బీర్, అసోసియేట్ స్పాన్సర్స్ ఒమేగా హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఎన్వీ నాగకిశోర్, మందిర డెవలపర్స్ జి.వెంకట శేషగిరిరావు, శ్రేష్ఠ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గొట్టిపాటి నాగార్జున, శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు, ఆర్ ఆర్ రిసార్ట్స్ అండ్ డెవలపర్స్ ఎండీ నాగెండ్ల రాంబాబు, లోటస్ ఇన్‌ఫ్రా పోలిశెట్టి అంకారావు, డివోషనల్ పార్ట్‌నర్ పూజ ఆయిల్స్ టీవీ శ్రీనివాస్ జ్ఞాపికలు అందుకున్నారు.

భక్తి ప్రబోధకాలు ఈటీవీ కార్యక్రమాలు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ ఈటీవీ కార్యక్రమాలు సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రబోధించేవిగా ఉంటాయన్నారు. తమ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందన్నారు.

జ్ఞాపికలు అందుకున్న స్పాన్సర్లతో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర

మల్లాప్రగడ శ్రీమన్నారాయణ ప్రవచనం

కనకధారాస్తోత్ర విశేషాలు

ఒక పేద మహిళ ఇంటి ముంగిట బంగారు ఉసిరికాయల వర్షం కురిసేలా ఆది శంకరాచార్యులు స్తుతించిన కనకధారాస్తోత్రాన్ని సుప్రసిద్ధ ప్రవచనకర్త మల్లాప్రగడ శ్రీమన్నారాయణ వేదికపై వివరించి చెప్పారు. బంగారు ఉసిరికాయల్లా అదృష్టం నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై కురిసి ఆంధ్ర రాష్ట్రమంతా సుభిక్షంగా వెలుగొందేందుకు కోటి దీపోత్సవం దోహదపడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

విద్యుత్తు బిల్లులు ట్రూడౌన్

ప్రజలకు ఊరట

➤ బాపట్లకు చెందిన ప్రైవేటు ఉద్యోగికి గత నెలలో విద్యుత్తు బిల్లు రూ.1180 వచ్చింది. వినియోగంలో తేడా లేకపోయినా ట్రూడౌన్ ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గడంతో ఈ నెల బిల్లు రూ.1075కు తగ్గింది.

➤ చీరాల పట్టణానికి చెందిన చిరు వ్యాపారి కుటుంబానికి గత నెలలో కరెంటు బిల్లు రూ.1560 రాగా.. ఈ నెలలో రూ.1340 వచ్చింది.

బాపట్ల, న్యూస్‌టుడే

విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని, తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో మీటర్లు గిర్రున తిరిగేవి. ప్రతినెలా బిల్లులు పెరగడమే కానీ తగ్గింపులు ఉండేవి కావు. వినియోగానికి అదనంగా ట్రూ అప్ ఛార్జీల పేరిట పేద, మధ్యతరగతి వర్గాలపై మోయలేని భారం వేసేవారు. చాన్నాళ్ల తర్వాత బిల్లుల్లో ట్రూడౌన్ కనిపిస్తోంది. బిల్లుల భారం కాస్త తగ్గడంతో వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మీటర్ రీడింగ్ తీస్తున్న సిబ్బంది

జిల్లాలో కనెక్షన్లు ఇలా..	
నివాసాలు	4,66,627
వాణిజ్యం	45,660
పారిశ్రామిక	2,422
వ్యవసాయం	43,240
ఆక్వా	2,700

❖ విద్యుత్తు కొనుగోలు, సరఫరా ఖర్చు, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఎఫ్‌ఈపీసీఏ కింద ట్రూఅప్ పేరిట యూనిట్‌కు అదనంగా 40 పైసలు మొన్నటివరకు వసూలు చేసేవారు.

❖ కూటమి ప్రభుత్వం గతేడాది విద్యుత్తు కొనుగోలు, వ్యయాల వాస్తవ లెక్కలపై సమీక్షించి అదనంగా వసూలుచేసే మొత్తంలో కొంత తిరిగి వినియోగదారులకు ఇవ్వాలని నిర్ణయించింది.

❖ యూనిట్‌కు 13 పైసలు చొప్పున ఈ నెల నుంచి బిల్లు తగ్గించి ఇస్తోంది. వచ్చే 11 నెలల పాటు ట్రూడౌన్ ఫలాలు అందనున్నాయి.

❖ జిల్లాలో 2,18,634 విద్యుత్తు కనెక్షన్లకు రూ.15.72 కోట్ల ట్రూడౌన్ లబ్ధి అందుతుందని విద్యుత్తు శాఖాధికారులు అంచనా వేశారు.

❖ ఈ నెల 10వ తేదీతో విద్యుత్తు మీటర్ల రీడింగ్ ప్రక్రియ పూర్తవనుంది. 15వ తేదీ నాటికి ట్రూడౌన్‌తో వినియోగదారులకు తగ్గిన బిల్లుల లెక్క వెల్లడవుతుందని అధికారులు తెలిపారు.

ప్రహసనంగా అప్రోచ్ రోడ్ల మరమ్మతులు

అద్దంకి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న చిలకలేరు, దోర్నపు వాగు అప్రోచ్ రహదారుల మరమ్మతులు ప్రసహనంగా మారాయి. వీటి మరమ్మతులకు రూ.25 లక్షలు మంజూరు చేశారు. దెబ్బతిన్న ప్రాంతాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పరిశీలించారు. రెండు వంతెనలకు ఆరంభంలో సుమారు 20 అడుగుల లోతున గండ్లు పడ్డాయి. గ్రానైట్ రాళ్లతో గోతులు పూడ్చి, పైన కొండమట్టిని వేయాలి. గ్రానైట్ రాళ్లను చీమకుర్తి నుంచి తీసుకురావాల్సి ఉంటుంది. వాటిని తీసుకురావడానికి మైనింగ్ శాఖ నుంచి అనుమతి పొందిన ఏజెన్సీ నిర్వాహకులు టిప్పర్‌కు రూ.2,200 చెల్లించాలని భీష్మించడంతో పనులు చేపట్టడం కష్టంగా మారింది. ప్రస్తుతం దోర్నపు వాగు, చిలకలేరు అప్రోచ్ రహదారుల్లో ద్విచక్ర వాహనాలు నడిచేందుకు వీలుగా తాత్కాలిక దారి ఏర్పాటుచేశారు. మైనింగ్ శాఖ నియమించిన ఏజెన్సీ నిర్వాహకులు ఉదారంగా వ్యవహరిస్తే తప్ప పనులు చేపట్టే అవకాశం లేదు.

దోర్నపువాగు వంతెన పక్కన పడిన భారీ గండి

వంతెనలు, రహదారులు ధ్వంసం.. రెండు వంతెనల అనుసంధాన రహదారులతో పాటు మోదేపల్లి-పేరాయపాలెం మధ్య రోడ్డు భారీగా దెబ్బతింది. తుపాను తరువాత మహిళా కూలీలు అతికష్టమ్మీద వంతెనలు దాటుతూ పనులకు వెళ్తున్నారు. ఈ విషయమై ర.భ. శాఖ ఏఈ శివన్నారాయణ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఎస్ఈ పరిశీలనకు వస్తారని, మైనింగ్ రుసుం విషయమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.

నీట్ లాంగ్‌టర్మ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు, వసతి గృహాల్లో ఇంటర్ చదివి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం లాంగ్‌టర్మ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని జిల్లా సమన్వయకర్త ఎస్.శ్రీదేవి గురువారం తెలిపారు. విజయవాడ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజన సదుపాయంతో తరగతులు ప్రారంభించారన్నారు. ఉమ్మడి జిల్లాకు చెంది, ఆసక్తి ఉన్న అభ్యర్థులు సమీప బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు, విజయవాడ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ కార్యాలయంతోపాటు 75692 26400 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.3,84,000 స్వాహా

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాలో దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు స్వాహా చేసిన ఘటన మండలంలో వెలుగుచూసింది. ఖాతాకు అనుసంధానమైన సెల్‌ఫోన్ నంబరుకు మెసేజ్‌లు రాకుండా నియంత్రించి, డబ్బును ఇతర ఖాతాలకు మళ్లించినట్లు తెలిసింది. వివరాలిలా.. మండాది గ్రామ రైతు పాతకోటి పెదసైదారెడ్డికి మాచర్లలోని ఓ బ్యాంకులో ఖాతా ఉంది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఆయన చరవాణికి సిగ్నల్స్ నిలిచిపోయాయి. మంగళవారం మాచర్లలో సెల్‌కు మరమ్మతులు చేయించగా సిగ్నల్స్ వచ్చాయి. అదేరోజు సాయంత్రం ఫోన్‌పే ద్వారా బ్యాంకు ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించగా రూ.3,84,000 మాయమైనట్లు గుర్తించారు. బ్యాంకుకు వెళ్లి విషయం చెప్పగా.. ఇతర ఖాతాలకు నగదు బదిలీ అయినట్లు సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నానని బాధితుడు గ్రహించి గురువారం పోలీసులను ఆశ్రయించారు.

పది లక్ష్యం.. శత శాతం

విద్యార్థుల ఉత్తీర్ణతకు వంద రోజుల ప్రణాళిక

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యా శాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకు వంద రోజుల ప్రణాళిక అమలు చేయనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన సమాచారాన్ని పాఠశాలలకు పంపించారు. జిల్లాలోని 213 ప్రభుత్వ పాఠశాలల్లో 9,717 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు నవంబరు చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలనే ఆదేశాల్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జారీ చేశారు. డిసెంబరు ఒకటోతేదీ నుంచి వంద రోజుల ప్రణాళిక చేపట్టి, పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమయ్యేలా చూడాలి. ఏ రోజు ఏ పాఠం బోధించాలి. ఏ పరీక్ష నిర్వహించాలనే వివరాలు విద్యాశాఖ నుంచి అందే ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు తరగతులు నిర్వహించాలి. విద్యార్థులను ఏ, బీ, సీ, డీగా విభజించి డీ కేటగిరిలో ఉన్నవారూ ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దాలి.

పక్కాగా అమలు చేయాలి.. 'అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక తప్పక అమలుచేయాలి. నాతో పాటు డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు తనిఖీలు చేయనున్నారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఇంకా ఆదేశాలు రాలేదు. వచ్చిన వెంటనే విద్యార్థుల నుంచి వాటిని కట్టించుకునేందుకు చర్యలు తీసుకుంటాం' అని జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు.

పరీక్షలకు ప్రైవేటే దిక్కు!

పనిచేయని ప్రయోగశాలలు.. ఆక్వా రైతులకు ఇబ్బందులు

బాపట్ల, చీరాల అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాకు ఆక్వా రంగం ద్వారా ఏటా రూ.వందల కోట్ల ఆదాయం వస్తోంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే రొయ్యల్ని విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఆక్వాకు సంబంధించి మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రయోగశాలలు పనిచేయక రైతులు ప్రైవేటు ల్యాబ్‌లపై ఆధారపడాల్సి వస్తోంది. రొయ్యలకు వచ్చే వ్యాధులను గుర్తించి రసాయనాలు పిచికారీ చేయడం, రొయ్యల పిల్లలు నాణ్యమైనవో, కాదో నిర్ధారించుకోవడానికి ఆపసోపాలు పడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

జిల్లాలోని తొమ్మిది తీర మండలాల రైతులు 23,800 ఎకరాల్లో రొయ్యలు, చేపలు, పీతలు సాగు చేస్తున్నారు. రొయ్య పిల్లలకు ఎలాంటి వ్యాధులు, వైరస్‌లు లేవని.. గట్ బాగా ఉందని పరీక్షల్లో నిర్ధారించిన తర్వాతే హేచరీల్లో కొనుగోలు చేస్తారు. చెరువుల్లో వేస్తారు. ఇందుకు రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో ఆక్వా ప్రయోగశాలలు నిర్మించారు. పరీక్షలు చేయడానికి అవసరమైన సామగ్రి సమకూర్చినా నిపుణులను నియమించలేదు. ఫలితంగా లవణ స్థాయి, పీహెచ్, నీటి పరీక్షలు మాత్రమే చేస్తున్నారు.

బాపట్ల ఏఎంసీ ఆవరణలో ఆక్వా పరీక్షల ప్రయోగశాల

నాణ్యతకు తిలోదకాలు

రైతులు ప్రైవేటు ప్రయోగశాలలపై ఆధారపడి రొయ్యల నాణ్యత, వైరస్‌ల పరీక్షలు చేయిస్తున్నారు. పరీక్షల స్థాయిని బట్టి రూ.వెయ్యి నుంచి రూ.4 వేల వరకు వాటి నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. అయితే హేచరీల యజమానులతో కుమ్మక్కై పరీక్షలు సరిగా చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. కొందరు హేచరీల యజమానులు పిల్ల రొయ్యలు నాణ్యంగా లేకున్నా విక్రయిస్తున్నందున సాగుదారులు నష్టపోతున్నారు. అధికారులు ఆక్వా ప్రయోగశాలల్ని వినియోగంలోకి తేవాలని, పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆక్వా రైతులు కోరుతున్నారు.

నిలిచిన పరీక్షలు

దేశాయిపేటలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రూ.80 లక్షలతో నిర్మించిన ఆక్వా, అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో ఇదివరకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించేవారు. ఇది బాపట్ల, వేటపాలెం, చినగంజాం ప్రాంతాల రైతులకు ఉపయోగకరంగా ఉండేది. ఆరు నెలలకిందట సచివాలయ సిబ్బందిని బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు పంపారు. అప్పటి నుంచి కొత్తవారిని నియమించలేదు. ఫలితంగా ఆక్వా రైతులు పరీక్షలు చేయించుకోవడానికి నెల్లూరు, ఒంగోలు, విజయవాడ వెళ్లాల్సి వస్తోంది.

ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

జాతీయ, రాష్ట్ర రహదారుల వెంట ఏర్పాటు

బాపట్ల, న్యూస్‌టుడే

ఎలక్ట్రాన్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆయిల్ ఖర్చు లేకపోవడం.. ఆదా ఎక్కువగా ఉండటంతో రోజూ తక్కువ దూరం ప్రయాణించేవారు ఈవీ వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఛార్జింగ్ కేంద్రాలు సరిపడా లేనందున వాహనదారులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహక నిధులతో విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఐదు ఉపకేంద్రాల్ని గుర్తించారు. మరికొన్నింట్లో ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.

❖ జిల్లాలోని 25 మండలాలు, నాలుగు పట్టణాల పరిధిలో 97 విద్యుత్తు ఉపకేంద్రాలున్నాయి. జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్నవి.. పురపాలక, మండల కేంద్రాల్లో మార్గాలకు వంద మీటర్ల దూరంలోని 26 ఉపకేంద్రాల్ని ఛార్జింగ్ కేంద్రాలకు ఎంపిక చేస్తున్నారు. ఐదు సెంట్ల ఖాళీ స్థలం ఉన్న వాటిని ప్రధానంగా గుర్తిస్తున్నారు.

❖ ఇప్పటికే బాపట్ల, చీరాల డీఈ కార్యాలయాల ఆవరణలో ఈవీ ఛార్జింగ్ కేంద్రాలున్నాయి. కొత్తగా బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి, కర్లపాలెం, అడవి, పర్చూరు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, ఇంకొల్లు, అప్పికట్ల, పిట్టలవానిపాలెం, వేటపాలెం ఉప కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

అరకు కాఫీ విక్రయశాల ఏర్పాటు చేయండి

బాపట్ల, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ విక్రయశాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో చేపట్టిన అభివృద్ధి పనులు, నూతన కలెక్టరేట్ ప్రతిపాదిత భూముల్ని ఆయన గురువారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయం వెనుక ప్రహరీని వెంటనే నిర్మించాలన్నారు. అంతర్గత రహదారుల పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. పోలీసు కవాతు మైదానాన్ని ఎత్తు పల్లాలు లేకుండా తీర్చిదిద్దాలన్నారు. మైదానంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లేలా సిమెంటు కాలువ నిర్మించాలని సూచించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, ఈటీసీ ప్రిన్సిపల్ వెంకట్రావు, ఏవో మల్లికార్జునరావు, డీఈ అరుణ, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూముల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

సాగర్ నీటిమట్టం 589.70 అడుగులు

విజయపురి సౌత్, న్యూస్‌టుడే: నాగార్జున సాగర్ జలాశయ నీటి మట్టం గురువారం సాయంత్రం 7 గంటలకు 589.70 అడుగులకు చేరింది. ఇది 311.1486 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 44,014 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 33,414, కుడి కాలువకు 10,000, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

23న తితిదే భగవద్గీత కంఠస్థ పోటీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్టు సమన్వయకర్త రత్నాకరం రాము తెలిపారు. నరసరావుపేటలోని శంకరమఠంలో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు వివరాలకు 99890 23329 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

బల్లికురవ, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొత్తూరు, వి.కొప్పెరపాడు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొప్పెరపాడు - జమ్మలమడక బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి రూ.4.75 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలోని పీఏసీఎస్ గోదామును పరిశీలించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొప్పెరపాడు వెళ్లే మార్గంలో మహిళారైతులను కలిసి మాట్లాడారు. వరి పంటలో ఉల్లికోడు తెగులు ఎక్కువగా ఉందని వారు వివరించారు. నివారణ చర్యలను రైతులకు వివరించాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు.

వ్యాధుల భయం.. ఏదీ అభయం!

పట్టణాలు, పల్లెల్లో పారిశుద్ధ్యం అధ్వానం

బాపట్ల, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పల్లెలు.. పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వీధుల్లో నీరు నిలిచింది. వాననీరు, మురుగు ఏకమైంది. రోడ్లపై నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువైంది. గత అనుభవాల నేపథ్యంలో ప్రజలు డెంగీ, మలేరియా, అతిసార వ్యాధుల ముప్పుతో భయాందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్య చర్యలు, వైద్య శిబిరాలతో ప్రజలకు భరోసా కల్పించాల్సిన అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

ముత్తాయపాలెంలో రంగు మారిన నీరు

కుళాయిల నుంచి కలుషిత నీటి సరఫరా

పారిశుద్ధ్యం సరిగా లేక జులై, ఆగస్టు నెలల్లో జిల్లాలోని నగరం, చెరుకుపల్లి, కొల్లూరు, వేటపాలెం, అద్దంకి, బాపట్ల, చీరాల, కర్లపాలెం, కారంచేడు మండలాల్లో ప్రజలు జ్వరాల బారినపడ్డారు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం 110 డెంగీ జ్వరాలు నమోదు కావడంతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇటీవల తుపాను వర్షాలకు ఖాళీ స్థలాలు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. మేజర్ పంచాయతీల్లో పారిశుద్ధ్యం కొంత మెరుగ్గా ఉన్నా పట్టణాల్లోని శివారు ప్రాంతాలు, పల్లెల్లో నిలిచిన వర్షపునీటిని తొలగించలేదు. ఫలితంగా దోమల బెడద పెరిగి ప్రజలు రోగాల పాలవుతున్నారు. పైపులైన్లు మురుగు కాలువల నుంచి వెళ్తున్నందున కుళాయిల్లో కలుషిత నీరు వస్తోంది. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు నిల్వనీటిని తొలగించాలని, మురుగు కాలువల్లోని పైపు లైన్లను గుర్తించి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

యుద్ధప్రాతిపదికన గండ్లు పూడుస్తాం

స్వర్ణ సమీపంలోని కాలువపై పడిన గండ్లను చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వర్ణ(కారంచేడు), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కొమ్మమూరు కాలువ, ఉప కాలువలపై పడిన గండ్లను గురువారం కృష్ణా పశ్చిమ డెల్టా జలవనరుల శాఖ ఈఈ ఎస్‌.సుధాకర్‌, డిప్యూటీ ఈఈ ఎన్‌.కె.వి ప్రసాదరావులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన కారంచేడు, స్వర్ణ, రంగప్పనాయుడుపాలెం, కేశవరప్పాడు, సంతరావూరు, తిమ్మసముద్రం, పెదగంజాం ప్రాంతాల్లో గండ్లను పరిశీలించి, కొలతలు నమోదు చేశారు. కాలువలో తాగు, సాగునీరు పునరుద్ధరణ నిమిత్తం సంబంధిత నీటి వినియోగదారుల సంఘాలు, పంపిణీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఈఈ సుధాకర్‌ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చి, సాగునీటిని వీలైనంత త్వరగా సరఫరా చేస్తామన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చర్యల నిమిత్తం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని, నీటి సంఘాల బాధ్యులతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని కొమ్మమూరు కాలువ, ఉప కాలువలపై 200కు పైగా గండ్లు పడినట్లు గుర్తించామన్నారు. తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు కోరుతూ ఈపాటికే ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. ఇప్పటికే నల్లమడ లాకుల వరకు సాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రాజెక్టు కమిటీ ప్రతినిధులు పంతాని నరేష్‌కుమార్‌, తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీహరి, ఏఈలు గురుప్రసాద్‌, శ్రీధర్‌ తదితరులు పాల్గొన్నారు.

పంచ దశలు దాటితేనే 'కొలువులు'

ప్రాంగణ ఎంపికల్లో నైపుణ్యానికే పెద్దపీట వేస్తున్న కంపెనీలు

చీరాల అర్బన్‌, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్‌ కళాశాలల్లో ప్రాంగణ ఎంపికలు నిర్వహించేందుకు కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ఏటా ఆగస్టులో ఇవి ప్రారంభమయ్యేవి.. ప్రస్తుతం ఆలస్యమయ్యాయి. అమెరికాలో నెలకొన్న పరిస్థితులే దీని కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. వచ్చే మార్చి లోపు మరిన్ని కంపెనీలు వీటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17 ఇంజినీరింగ్‌ కళాశాలలున్నాయి. వీటి ద్వారా ఏటా 11 వేల మంది విద్యార్థులు బయటకు వస్తున్నారు. వీరిలో సగం మంది కంపెనీలు నిర్వహించే రాత పరీక్షను సైతం గట్టెక్కలేకపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్యం ఉన్న వారికే కొలువులు దక్కను న్నాయి. దీనికోసం పలు అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఇంజినీరింగ్‌ విద్యతో పాటు గ్లోబల్‌ సర్టిఫికేషన్‌, కోడింగ్‌ పరీక్షలు, హ్యాకథాన్‌పై నైపుణ్యాలను విద్యార్థులు పెంచుకోవాలి. ఎంపికలు నిర్వహించే కంపెనీల గురించి ముందుగానే తెలుసుకోవాలి. కంపెనీకి దేశంతో పాటు రాష్ట్రంలో బ్రాంచీలుంటే బహుళజాతి కంపెనీగా, వంద మందిలోపు ఉద్యోగులుంటే చిన్న కంపెనీగా పరిగణించాలి.

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

సాధన చేయాలి

గత ఏడాది అడిగిన ప్రశ్నలు తెలుసుకుని ఆ దిశగా సాధన చేయాలి. సాఫ్ట్‌ స్కిల్‌, భావవ్యక్తీకరణ, ఆంగ్లంపై పట్టు పెంచుకోవాలి. నిత్యం తెలుగు, ఆంగ్ల దినపత్రికలు చదవడంతో పాటు మార్కెట్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి. పత్ర సమర్పణ ఉద్యోగాల ఎంపికకు ఎంతగానో ఉపకరిస్తుందని ఎంపికల అధికారులు పేర్కొంటున్నారు.

విద్యార్థులూ.. ఇవి గమనించండి

★ విద్యార్థులకు తొలుత ఆన్‌లైన్‌ పరీక్ష, రాత పరీక్ష నిర్వహిస్తాయి. ఆప్టిట్యూడ్‌, రీజినింగ్‌, వెర్బల్‌, పజిల్స్‌, లాజిక్స్‌, కమ్యూనికేషన్‌ స్కిల్స్‌పై ప్రశ్నలు అడుగుతారు.

★ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి కోడింగ్‌, కార్యనిర్వహణ నైపుణ్యాలపై పరీక్ష నిర్వహిస్తారు. సి, జావా, పైథాన్‌పై ప్రశ్నలు అడగడంతో పాటు ప్రోగ్రాం రాయాలని చెబుతారు.

★ మూడో దశలో సాంకేతికత అంశాలపై పరీక్ష పెడతారు. ఇదే సమయంలో విద్యార్థి విషయ పరిజ్ఞానాన్ని అంచనా వేస్తారు. బ్రాంచి సబ్జెక్టుతో పాటు ఏదైనా ప్రాజెక్టులు చేస్తే వాటి గురించి అడుగుతారు.

★ అధిక సంఖ్యలో ఎంపికైతే బృంద చర్చలు నిర్వహిస్తారు. ఆంగ్లంపై పరిజ్ఞానం, నడవడిక, సమయస్ఫూర్తిని గమనిస్తారు.

★ తుదిగా హెచ్‌ఆర్‌ ఇంటర్వ్యూ చేస్తారు. ఈ సమయంలో మేనేజింగ్‌, సాఫ్ట్‌స్కిల్స్‌, సైకలాజికల్‌ టెస్ట్‌, కుటుంబ సభ్యులు, వారి నేపథ్యం తదితర విషయాల గురించి తెలుసుకుంటారు.

రూ.750 కోట్లతో హార్బర్ల అభివృద్ధి

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో నిజాంపట్నం, ఓడరేవు హార్బర్లను రూ.750 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌ అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ కేంద్ర మంత్రి రాజీవ్‌ రంజన్‌సింగ్‌కు జిల్లాలో ఆక్వా ప్రాజెక్టుల పురోగతిపై లేఖ రాసినట్లు పేర్కొన్నారు. లేఖ ద్వారా ప్రభుత్వం జరుగుతున్న పలు ప్రాజెక్టుల పనుల వివరాలు కేంద్ర మంత్రి తెలియజేశారన్నారు. నిజాంపట్నం మండలం దిండి వద్ద రూ.88.08 కోట్లతో సమీకృత ఆక్వా పార్కు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. దీని వల్ల ఆక్వా రైతులు, మత్స్యకారులకు మేలు జరుగుతుందన్నారు.

జిల్లా స్థాయి క్విజ్‌ పోటీల్లో ప్రథమం

షబూనా

పర్చూరు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి కళాశాలల క్విజ్‌ పోటీల్లో పర్చూరులోని బీసీఆర్‌అండ్‌బీ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్‌ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్‌ షబూనా మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్‌ శేషుకుమారి గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. విద్యార్థినిని అధ్యాపకులు అభినందించారు.

బీచ్‌ల్లో ప్రవేశాలకు త్వరలో అనుమతి

సూర్యలంక బీచ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో గ్లోరియా

బాపట్ల, న్యూస్‌టుడే: బీచ్‌ల్లో ప్రవేశాలకు త్వరలో అనుమతి ఇస్తామని ఆర్డీవో గ్లోరియా అన్నారు. సూర్యలంక బీచ్‌ వద్ద పరిస్థితులను ఆమె గురువారం పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ సముద్రంలో గోతుల సమస్య తగ్గిందన్నారు. బీచ్‌లో పర్యాటకులు, భక్తులు స్నానాలు చేయటానికి ప్రమాదకర పరిస్థితులు లేవని కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. డీఎస్పీ రామాంజనేయులు బీచ్‌ను సందర్శించారు. రెవెన్యూ, పోలీసు అధికారులు కలిసి బీచ్‌లలో ప్రవేశ నిషేధాన్ని ఎత్తివేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. డీపీవో ప్రభాకర్‌, తహసీల్దారు సలీమా, బాపట్ల గ్రామీణ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భోజనంలో ఏమైనా లోపాలున్నాయా?

విద్యార్థులతో మాట్లాడుతున్న విజిలెన్స్‌ మానిటరింగ్‌ సభ్యుడు ప్రసాద్‌, పక్కన గిరిజన సంక్షేమాధికారి ప్రకాష్‌

వేటపాలెం, న్యూస్‌టుడే: మండల పరిషత్‌ కార్యాలయంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ సభ్యుడు కేవీ ప్రసాద్‌, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ప్రకాష్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. భోజనం విషయంలో ఏమైనా లోపాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం చీరాల బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. జిల్లా యానాది గిరిజన యూత్‌ ఫెడరేషన్‌ కార్యదర్శి గంధళ్ల నరేష్‌, ఉపాధ్యాయులు ఉన్నారు.

తపాలా సేవలు పునరుద్ధరణ

కార్యాలయం వద్ద వరుసలో వినియోగదారులు

ఈనాడు కథనానికి స్పందన

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి తపాలా కార్యాలయంలో సేవల్ని గురువారం పునరుద్ధరించారు. 'ఆరు రోజులుగా నిలిచిన తపాలా సేవలు' శీర్షికన ఈ నెల 4న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 30వ తేదీ నుంచి నగదు జమ, విత్‌డ్రాయల్‌, పార్శిళ్ల బుకింగ్‌ వంటి సేవలు నిలిచాయి. సిగ్నల్స్‌ దెబ్బతిని, బీఎస్‌ఎన్‌ఎల్‌ సేవలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో బీఎస్‌ఎన్‌ఎల్‌ అధికారులు గురువారం ఉదయం మరమ్మతులు నిర్వహించి, పునఃపరిశీలన చేశారని సబ్‌ పోస్టుమాస్టర్‌ చంద్రశేఖరరావు తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో అధికారుల విచారణ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం.. సిబ్బందికి జీత భత్యాల విషయంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, సమగ్ర విచారణ జరిపించాలని ఎస్‌ఎంసీ ఛైర్మన్‌ డి.రాంబాబు ఆరోపించారు. ఈమేరకు.. సామాజిక మాధ్యమాల్లో సందేశాలు పెట్టారు. కొన్ని నెలలుగా అటెండర్‌ విధులకు హాజరు కాకున్నా దొంగ సంతకాలు చేసి జీతం ఇస్తున్నారన్నారు. ఇంటర్‌ విద్యార్థుల రీయింబర్స్‌మెంట్‌ పరీక్ష ఫీజును ప్రిన్సిపల్‌, వైస్‌ ప్రిన్సిపల్‌ సొంతానికి వినియోగించుకున్నారన్నారు. ప్రభుత్వం బైపీసీ, ఎంపీసీ విద్యార్థులకు ప్రవేశ ఫీజు రూ.250గా నిర్ణయిస్తే.. రూ.2500 వసూలు చేస్తున్నారని, ప్రతి శుక్రవారం విద్యార్థులు ధరించే తెలుపు ఏకరూప దుస్తుల పేరుతో ఆదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ప్రిన్సిపల్‌ సరళ స్పందిస్తూ.. ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈక్రమంలో డీఈవో పురుషోత్తం ఆదేశాల మేరకు.. చీరాల ఉప విద్యాశాఖాధికారి గంగాధర్‌, ఏడీ కె.వెంకటేశ్వర్లు పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్‌, విద్యార్థులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్‌తో వేర్వేరుగా మాట్లాడారు. దీనిపై ఒక నివేదికను త్వరలో డీఈవోకి అందజేస్తామని ఉప విద్యాశాఖాధికారి తెలిపారు.

పొగాకు రైతులకు న్యాయం చేద్దాం

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్‌ వినోద్‌కుమార్‌

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ ద్వారా కొనుగోలు చేసిన పొగాకును ఫ్యాక్టరీల్లో క్రషరింగ్‌ పక్కాగా నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ వినోద్‌కుమార్‌ అన్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో గురువారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్క్‌ఫెడ్‌ అధికారులు, ఫ్యాక్టరీల యాజమానులు సమన్వయంతో పని చేయాలన్నారు. మార్క్‌ఫెడ్‌ డీఎం కరుణశ్రీ, ప్రత్యేకాధికారి కిషోర్‌, పొగాకు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రక్షాళన జాబితాకు కృషి చేయండి

బాపట్ల: జిల్లాలో ఓటర్ల ప్రక్షాళన జాబితా రూపకల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌ వినోద్‌కుమార్‌ అన్నారు. అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్‌ యాదవ్‌ వర్చువల్‌గా బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వీసీ ద్వారా కలెక్టర్‌ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపకల్పనకు బీఎల్వోలతో సర్వే చేయిస్తామన్నారు. 2002 నాటి ఓటర్లు, ప్రస్తుత జాబితాను సరిపోల్చి ఇంటింటా సర్వే పక్కాగా జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్టు ఖాళీ అయిందని తక్షణమే ఉప కలెక్టర్‌ను నియమించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు. అక్కడ పని చేస్తున్న ఉప కలెక్టర్‌ నాగిరెడ్డి వేరే జిల్లాకు వెళ్లారని తెలిపారు. డీఆర్వో గంగాధర్‌ గౌడ్‌, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు షఫీ పాల్గొన్నారు.

లాభాల ఆశ చూపి రూ.11 లక్షలకు టోకరా

మల్లమ్మ సెంటర్‌(నరసరావుపేట): చిలకలూరిపేటకు చెందిన బండారు అశోక్‌ మార్టూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తారు. ఆయనకు నరసరావుపేటలోని ఓ బ్యాంకులో ఖాతా ఉంది. గత నెలలో టెలిగ్రామ్‌ యాప్‌ ద్వారా కొందరు పరిచయమయ్యారు. రూ.10 వేలు చొప్పున పెట్టుబడి పెడితే లాభాలు చూపిస్తామని నమ్మించారు. తొలుత రూ.10 వేలకు రూ.13 వేలు నగదు ఖాతాలో జమ చూపారు. దీంతో లాభాలు వస్తాయని భావించిన అశోక్‌ రూ.11 లక్షలు నగదు అప్పుగా తెచ్చి ఖాతాలో జమ చేశారు. అప్పటి నుంచి వారి నుంచి స్పందన లేకపోవడంతో మోసపోయానని గ్రహించి రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌ క్యాష్‌) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్‌, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్‌ ఏజెంట్లకు మంచి కమీషన్‌ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్‌, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp- Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898989.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో పామ్‌ల్యాండ్‌ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥-40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్‌, స్విమ్మింగ్‌పూల్‌ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, Telecaller: 11K- 15K+ Incen. @ Vijayawada ✆ 6304056516.

We are hiring! Looking for freshers and expr professionals to join think abroad. 70958 86886/ 89779 11172.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్‌ ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. DRA సర్టిఫికేట్‌ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్‌ లింక్స్‌ కాంగ్రెస్‌ ఆఫీస్‌ రోడ్‌, విజయవాడ. ✆9381936093

గుంటూరు, ఆటోనగర్‌ HP పెట్రోల్‌ బంకులో పనిచేయుటకు మేనేజర్‌, పంపు బాయ్స్‌/ గర్ల్స్‌ కావలెను. పార్ట్‌/ ఫుల్‌ టైమ్‌. 77996 89889, 80745 46302.

గుంటూరు మాస్టర్‌మైండ్స్‌ కాలేజ్‌ నందు SR Construction Site Inchargesగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35000/- నుండి 45000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering వయస్సు: 30 సం||ల పైన ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు సిటీలోని ప్రముఖ బార్‌ నందు పనిచేయుటకు వెయిటర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. సంప్ర: 81431 98968.

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్‌ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y ✆ 85209 77729, 85209 77759.

ఇంటిలో పనిచేయుటకు ఆడపనివారు కావలెను. ఉ 8:30 నుండి మ 1:30 వరకు చందన నర్సింగ్‌ హోమ్‌. అరండల్‌పేట 18/1, గుంటూరు. 94908 45700.

OT అసిస్టెంట్స్‌ & MLTలు వెంటనే కావలెను. శైలజ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌, గుంటూరు వారి తోట 7వ లైను, గుంటూరు. ✆ 98490 19069.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్‌ ఛాన్స్‌! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, గుంటూరు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 7075476853.

గమనిక

క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

బోడేపూడి వెంకట సుబ్బారావును సత్కరిస్తున్న రఘురామకృష్ణరాజు, జీవీ ఆంజనేయులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు బోడేపూడి వెంకట సుబ్బారావు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్‌ రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులైన బోడేపూడి వెంకట సుబ్బారావుకు గుంటూరు జేకేసీ కళాశాలలో గురువారం రాత్రి ఆత్మీయ సత్కారం జరిగింది. రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ జగన్‌ అరాచక పాలన సాగుతున్నప్పుడు ధైర్యంగా నిలబడి పోరాడారన్నారు. పారిశ్రామికవేత్తగా ఉన్నప్పటికీ భయపడలేదన్నారు. ఆయన రాబోయే రోజుల్లో పారిశ్రామికవేత్తగా, రాజకీయ నేతగా మరింతగా రాణించాలన్నారు. మంత్రి సత్యకుమార్‌ యాదవ్‌ మాట్లాడుతూ సుబ్బారావులో మంచితనం, సేవ చేయాలనే తపన ఉందని, దైవసన్నిధిలో భక్తులకు సేవ చేసే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ప్రభుత్వ చీఫ్‌ విప్‌ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన సుబ్బారావు పారిశ్రామికవేత్తగా ఎదిగారన్నారు. శ్రీశైలం బోర్డు సభ్యుడిగా స్వామి వారికి సేవ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అవకాశం కల్పించారన్నారు. 500 మందికి ఉపాధి కల్పిస్తున్న సుబ్బారావు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్‌, యరపతినేని శ్రీనివాసరావు, గళ్లా మాధవి, మేయర్‌ కోవెలమూడి రవీంద్ర, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్‌, పిల్లి మాణిక్యరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్‌ మక్కెన మల్లికార్జునరావు, తెదేపా నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, నిమ్మల శేషయ్య, భాజపా నేతలు లంకా దినకర్‌, వల్లూరి జయప్రకాశ్‌, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్‌, గడిపూడి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

శంఖవరప్పాడు(అద్దంకి): మండలంలోని శంఖవరప్పాడు వద్ద జరిగిన ప్రమాదంపై అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. శిక్షణ ఎస్సై వెంకటేశ్వరరెడ్డి సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన చిరంజీవి, శ్రీనివాసరావులు ఈనెల రెండో తేదీ రాత్రి ధర్మవరం నుంచి స్వగ్రామానికి వస్తుండగా సరిహద్దుల్లో మరో ద్విచక్ర వాహనం వీరిని ఢీకొట్టి, వెళ్లిపోయింది. వీరిని స్థానికులు గుంటూరు వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక మేరకు కేసు నమోదు చేసినట్లు శిక్షణ ఎస్సై వెల్లడించారు.

ఇద్దరికి గాయాలు..

చినగంజాం, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు చోదకులకు గాయాలయ్యాయి. ఎస్సై రమేష్‌ అందించిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామానికి చెందిన మాదుగుల విజయకుమార్‌ తన టీవీఎస్‌ ఎక్సెల్‌పై ఊరూరా తిరుగుతూ పచ్చళ్లు విక్రయిస్తారు. పెదగంజాం పరిధిలోని కోడూరివారిపాలెం నుంచి వస్తుండగా ఆవులదొడ్డిపాతగొల్లపాలెం వద్ద మరో బైక్‌పై శ్రీనివాసరావు వస్తున్నాడు. రెండూ ఢీకొన్నాయి. క్షతగాత్రులను 108లో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఇద్దరి ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్తు శాఖ అధికారికి..

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక విద్యుత్‌ శాఖ డీఈ కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న రామ సురేష్‌ విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై బయటకు వస్తుండగా 216 ఏ జాతీయ రహదారిపై కారు ఢీకొట్టింది. ఘటనలో ఏవో కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరుకు తరలించారు. బాపట్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రతి ఒక్కరూ కలిసిరండి

స్వర్ణ, కుంకలమర్రు(కారంచేడు), న్యూస్‌టుడే: కొమ్మమూరు కాలువ కుడి కట్టపై చినకాకుమాను గ్రామం వద్ద నిర్మించనున్న ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తూ గురువారం సాయంత్రం మండల పరిధిలోని స్వర్ణ, కుంకలమర్రు గ్రామాల్లోని రైతులు సమావేశమయ్యారు. స్వర్ణలో వాసవీ కల్యాణ మండపంలో, కుంకలమర్రులోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద రైతులు సమావేశమై పథక నిర్మాణాన్ని నిలుపుదల చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. దీన్ని నిర్మిస్తే లక్ష ఎకరాల్లోని పొలాలకు నీరు అందకపోవడంతో పాటు బాపట్ల, చీరాల నియోజకవర్గాల ప్రజలకు తాగునీరు అందదని, దీనిపై ప్రజలు, రైతులు ఆలోచించాలన్నారు. పలువురు రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు శ్రీనివాసరావు

మెగా ఉద్యోగ మేళా నేడు

కలెక్టరేట్‌(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు లాంలోని చలపతి ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఇంజినీరింగ్‌ కళాశాలలో శుక్రవారం ఉదయం మెగా ఉద్యోగ మేళా జరుగుతుందని, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌ పాల్గొంటారన్నారు. జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు అల్లూరి వెంకట్‌ 89195 08017, రామకృష్ణారెడ్డి 77319 82861 నంబర్లను సంప్రదించవచ్చన్నారు. యువత వారి వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్‌ చేసుకోవాలని తెలిపారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్‌ఎమ్‌ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్‌	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్‌ తీస్కో	సా. 5 - రా. 9
నరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్‌ టు బ్యాక్‌ సాంగ్స్‌	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్‌ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్‌: బ్రాయిలర్‌ ఫారం లిఫ్టింగ్‌ ధర - 108, రిటైల్‌ ధర - 135, చికెన్‌ విత్‌స్కిన్‌ - 196, చికెన్‌ స్కిన్‌లెస్‌ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్‌: బ్రాయిలర్‌ ఫారం లిఫ్టింగ్‌ ధర -106 రిటైల్‌ ధర 133 చికెన్‌ విత్‌ స్కిన్‌ - 193, చికెన్‌ స్కిన్‌లెస్‌ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్‌ & ట్రేడర్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌: బ్రాయిలర్‌ ఫారం లిఫ్టింగ్‌ ధర - 121, 129, 140 చికెన్‌ విత్‌ స్కిన్‌ - 228 చికెన్‌ స్కిన్‌లెస్‌ - 238.

నెక్‌ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్‌ విజయవాడ జోన్‌ సూచించే ప్లాస్టిక్‌ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్‌ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

అతివేగమే ఆయువు తీసింది

రిజ్వాన్‌ యశ్వంత్‌ (పాత చిత్రాలు)

బాపట్ల, న్యూస్‌టుడే: అతి వేగం రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. కన్నవారికి కడుపుకోత మిగిల్చింది. బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద జాతీయ రహదారిపై లారీని గురువారం వేకువజామున ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో గుంటూరుకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. గుంటూరు కొరిటెపాడుకు చెందిన యశ్వంత్‌(21) ప్రైవేటు దుకాణంలో పని చేస్తున్నాడు. స్నేహితుడు రిజ్వాన్‌(18) ఐటీఐ చదువుతున్నాడు. స్నేహితులు నిశాంత్‌, విజయ్‌, మున్నా, షన్ను, అఖిల్‌తో కలిసి ఏడుగురు మూడు ద్విచక్ర వాహనాల్లో తెల్లవారుజామున రెండు గంటల సమయంలో సూర్యలంక తీరానికి వచ్చారు. ప్రవేశం లేదని యువకులను పోలీసులు నిలిపేయడంతో వెనుదిరిగారు. వేకువజామున 2.34 గంటల సమయంలో చీరాల నుంచి కలపలోడుతో గుంటూరు వెళుతున్న లారీని ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్‌ నడుపుతున్న యశ్వంత్‌, వెనుక కూర్చున్న రిజ్వాన్‌ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదాన్ని చూసిన నిశాంత్‌, విజయ్‌ భయపడి పారిపోగా, మున్నా, షన్ను, అఖిల్‌ కన్నీరుమున్నీరుగా విలపించారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రిజ్వాన్‌ తండ్రి బాజీ, యశ్వంత్‌ తల్లి నాగలక్ష్మి పుత్రశోకంతో తల్లడిల్లిపోయారు. ఘటనపై బాపట్ల పట్టణ ఎస్సై విజయ్‌కుమార్‌ కేసు నమోదు చేశారు. ★ ఈఘటన దృశ్యాలు గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నమోదయ్యాయి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగే యువకుల మరణానికి కారణమని పోలీసులు పేర్కొన్నారు. ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో ఉంచగా 'స్పీడ్‌ థ్రిల్స్‌. బట్‌ కిల్స్‌' అంటూ క్యాప్షన్లు పెట్టారు.

రైలు ఢీకొని కార్మికుడి మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: రైలు ఢీకొని కార్మికుడు మృతి చెందిన ఘటన బాపట్ల రైల్వేస్టేషన్లో గురువారం జరిగింది. చీరాల విఠల్‌నగర్‌కు చెందిన సురేష్‌(23) పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెంలో పనుల నిమిత్తం సహచర కార్మికులతో కలిసి విక్రమసింహపురి ఎక్స్‌ప్రెస్‌లో బాపట్ల రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. రెండో నంబరు ప్లాట్‌ఫామ్‌ నుంచి ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవటానికి రైల్వేట్రాక్‌ దాటుతుండగా గూడ్స్‌ రైలు ఢీకొట్టింది. 200 మీటర్ల దూరం లాక్కెళ్లి ఉప్పరపాలెం రైల్వేగేటు వద్ద ఆగింది. సురేష్‌ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని తొలగించి స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్‌) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఆలయానికి ఇత్తడి కంచాల వితరణ

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలం లోని కావూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసుకునే భక్తుల సౌకర్యార్థం ఇత్తడి కంచాలను దాతలు విరాళంగా అందించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు సుంకర వెంకటసుబ్బమ్మ, సన్నరకుమారి మరో 30 మంది కలిసి రూ.30,800 విలువచేసే 56 ఇత్తడి ప్లేట్లను గురువారం ఈవో శ్రీనివాసబాబు, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావుకు, మాదంశీలకు అందించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

కర్లపాలెం: ద్విచక్ర మోటారు వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై రవీంద్ర తెలిపారు. కర్లపాలెంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు.

13న ఐక్యతా మార్చ్

బాపట్ల, న్యూస్‌టుడే: దేశ సమైక్యతా భావంతో యువత ముందుకు సాగాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మాట్లాడుతూ దేశ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతతో ప్రదర్శనలు చేపట్టనున్నారు. కార్యక్రమ గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. నెహ్రూ యువ కేంద్రం ఉప సంచాలకులు కిరణ్మయి పాల్గొన్నారు.

నేడు ఇన్‌ఛార్జి మంత్రి పర్యటన..

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ చీరాలలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి మంత్రి కొలుసు శంకుస్థాపన చేస్తారని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

చెత్త వ్యర్థాలతో ఇబ్బంది

? ఖాజీపాలెం పంచాయతీ పరిధిలోని మసీదు వీధిలో రహదారి పక్కన ముళ్లపొదల్లో చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. వీటి వల్ల దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - రాంప్రసాద్, ఖాజీపాలెం.
✔ పరిశీలించి వ్యర్థాలను తొలగించి సమస్య లేకుండా చేస్తాం. - శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, ఖాజీపాలెం. -న్యూస్‌టుడే, ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం)

? దోనేపూడి శివారు కోటిపల్లిలో పంచాయతీ మంచినీటి పంపులు పనిచేయడం లేదు. ముఖ్యంగా రామాలయం వద్ద పంపు పనిచేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.
-ఆకునూరి పవన్ కుమార్, స్థానికుడు.
✔ మంచినీటి పైపులకు మరమ్మతులు చేయించి, సమస్యను పరిష్కరిస్తాం. - అప్పాజీ, పంచాయతీ కార్యదర్శి, దోనేపూడి. -న్యూస్‌టుడే, కొల్లూరు

బాధితులకు సాయం అందజేత.. వేమూరు, న్యూస్‌టుడే: మండలంలో 166 మందికి, చుండూరు మండలంలో 749 మందికి రూ.1000 చొప్పున ప్రభుత్వ సాయం బాధితుల ఖాతాల్లో జమచేశారు. బ్యాంక్ ఖాతాలు లేని 15మందికి నగదు అందజేసినట్లు వేమూరు తహసీల్దార్ సుశీల తెలిపారు.

క్షీర వృద్ధి.. ఆదాయ సిద్ధి

భర్తకు తోడుగా, బతుకు బండికి ఇరుసుగా మహిళలు

పాడిపోషణతో కుటుంబానికి ఆసరా

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే

తీరప్రాంతంలోని అనేక గ్రామాల్లో పాల ఉత్పత్తి ద్వారా మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నారు. పాల ఆదాయంతో మహిళలు ఇంట్లో పిల్లలు, పెద్దలకు కావాల్సిన అవసరాలను సమకూర్చుకుంటున్నారు. ఆదాయంలో కొంత పొదుపు చేసి పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇళ్ల నిర్మాణాలకు వినియోగిస్తున్నారు. ద్వారా, ఇతర స్వయం సహాయక బృందాల్లో చేరి డబ్బు పొదుపు చేస్తున్నారు. భర్తకు తోడుగా కుటుంబానికి అండగా ఉంటూ సమస్యలను అధిగమిస్తున్నారు. పాలు విక్రయాల ద్వారా వచ్చే డబ్బును వ్యవసాయ అవసరాలకు, పంట పెట్టుబడులకు వాడుకుంటున్నారు. అప్పులు చేయకుండా ఇంటి పెద్దకు సాయంగా నిలుస్తున్నారు. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం వచ్చినా ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా పాడిపోషణ ద్వారా ఆదాయం గడిస్తున్నారు.

★ బాపట్ల జిల్లాలో పాడిపోషణ ఉన్న కుటుంబాలు 3.50లక్షలు కాగా, పాల ఉత్పత్తి 14 లక్షల లీటర్లు, 10 నుంచి 12 లక్షల లీటర్లు పాల వినియోగం ఉంది.

కుమార్తెకు పెళ్లి చేశాం

దాదాపు 25 ఏళ్లుగా పాల ఉత్పత్తి చేస్తున్నాం. ఇంట్లో మూడు గేదెలు ఉన్నాయి. నిత్యం నాలుగైదు లీటర్ల పాలు పోస్తుంటాం. సగటున నెలకు రూ.6వేలకు పైగా ఆదాయం వస్తుంది. అందులో కొంత పొదుపు చేస్తాం. పాల ఆదాయంతో వచ్చిన సొమ్ముతో గతేడాది కుమార్తెకు పెళ్లి చేశాం. కుమారుడు ఇంజినీరింగ్ చదువుతున్నాడు. పాల ఆదాయంతో అవసరాలకు అప్పుచేయకుండా బతుకు బండి సాగిపోతోంది. -శీలా వెంకటేశ్వరమ్మ, కామినేనివారిపాలెం

పిల్లలను చదివించాం

మాకు మూడు గేదెలు ఉన్నాయి. పాలు పోయడం ద్వారా నెలకు రూ.12 వేల వరకు ఆదాయం వస్తోంది. ఆ డబ్బును పొదుపు చేస్తూ పిల్లలను చదివించాం. ఉన్నత చదువులు పూర్తి చేసి పెద్దబ్బాయి వ్యవసాయ శాఖలో కొలువు చేస్తున్నాడు. చిన్నబ్బాయి డిగ్రీ చదువుతున్నాడు. పొదుపు చేస్తూ ఇంట్లోకి కావలసిన వస్తువులు తెచ్చుకుంటున్నాం. -బొల్లగాని వెంకటరమణ, కామినేనివారిపాలెం

చేనేత కార్మికులకు ప్రభుత్వం అండ

బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, నాయకులు

ఐలవరం(భట్టిప్రోలు), వేమూరు, న్యూస్‌టుడే: చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మొంథా ప్రభావంతో ఉపాధి కోల్పోయిన ఐలవరం, భట్టిప్రోలు గ్రామాల్లో 787 మంది చేనేత కార్మికులకు గురువారం బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో కార్మికులు ఉపాధి కోల్పోతే దర్శులు చేయొద్దని వచ్చేది. ప్రస్తుతం ఉపాధిలేని ఏమీ లేకుండా 50 కిలోల బియ్యం, సరుకులను నేరుగా అందిస్తున్నామని అన్నారు. వర్షాల ప్రభావానికి నష్టపోయిన కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు.

సహాయనిధి చెక్కుల పంపిణీ.. ఆరోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స చేయించుకున్న 13 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వేమూరు నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

నేడు వేమూరులో మీకోసం.. వేమూరులోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు మీకోసం కార్యక్రమం జరుగుతుందని, ఎమ్మెల్యే ఆనందబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

రేపల్లెలో 86 మందికి బియ్యం పంపిణీ

రేపల్లె అర్బన్: రేపల్లె 17వ వార్డులో 86 మంది చేనేత కార్మికులకు గురువారం ఐసాక్షి చేనేత సొసైటీ కార్యాలయం వద్ద 50 కిలోల బియ్యం, నిత్యావసరాలు తెదేపా నేత అనగాని శివప్రసాద్ పంపిణీ చేశారు. తాతా ఏడుకొండలు, నాంచారరావు, వార్డు కౌన్సిలర్ గంగమ్మ, శోభన్‌బాబు, వీరశంకర్, యానాదిరావు పాల్గొన్నారు.

పట్టుపట్టాలి.. కప్పుతో రావాలి

బాలికల జట్టుతో మంతెన సుబ్బరాజు, ఉపాధ్యాయులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్ల కబడ్డీ బాలుర, బాలికల జిల్లా జట్టుకు విజయం వరించాలని బాపట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మంతెన సుబ్బరాజు అన్నారు. జిల్లాల ప్రతిభ చూపినవారికి గుర్తింపు ఉంటుంది. క్రీడల్లో రాణించేవారికి ముమ్మరంగా ఉన్నత పాఠశాలలో బాలుర, బాలికల జిల్లాజట్లు ఎంపిక జరిగింది. ఇరుజట్లు విజయంతో రావాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7 నుంచి కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి, పీడీ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు. వారం ఉంగుటూరు నుంచి పులివెందులలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లాయి. ఈసంద ర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ

ఆసక్తి పెంచేలా బోధన ఉండాలి

గుళ్లపల్లిలో మధ్యాహ్న భోజనం పర్యవేక్షించిన ఎంఈవో నవీన్‌కుమార్, నాగేశ్వరరావు

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండల అకడమిక్ కమిటీ సభ్యులు గురువారం మండలంలోని గుళ్లపల్లి ఎంపీపీ (హెచ్‌ఈ) పాఠశాలను తనిఖీ చేశారు. ఎంఈవోలు పి.లాజర్, టి.నవీన్‌కుమార్, కె.నాగేశ్వరరావు, టి.సుబ్బారావు, డి.రాంబాబు పాఠశాలలో రికార్డులను, విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు. విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి తెలుసుకున్నారు. మండలంలోని ఆయా పాఠశాలలను కమిటీ తనిఖీ చేస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా బోధన ఉండాలని ఎంఈవోలు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిస్సార్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు

మాట్లాడుతున్న జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, పక్కన ఇతర నాయకులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యకళాశాలలను ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కుంటి వైద్య విద్య ఖరీదుగా మారుతుందన్నారు. పీపీపీ పేరుతో కార్పొరేట్ సంస్థలకు వైద్యాన్ని అప్పగించడమేనన్నారు. దీనిపై ఈనెల 9న ఎన్‌జీవో హోమ్‌లో జరిగే సమావేశానికి అన్ని పార్టీల వారు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కె.వినయ్‌కుమార్, డి.దేవరాజు, సీహెచ్ మజుందార్, పి.కొండయ్య, సీహెచ్ సాగర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెత్త తొలగించరూ..!

బాపట్లటౌన్: పట్టణంలోని పోలేరమ్మ ఆలయ సమీపంలో పడేస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

దస్తావేజులు పోయినవి

రేపల్లె జీవన్, తండ్రి: రేపల్లె లక్ష్మణ స్వామి, ఇంటి నెం.2-153, చర్చి దగ్గర, అవనిగడ్డ వారికి చెందిన అవనిగడ్డ సబ్ రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ (తేది: 21-04-2007) కాబడిన డాక్యుమెంటు నెం. 11 of BK 111/2007 రు ఒరిజినల్ దస్తావేజులు అవనిగడ్డ నుండి రేపల్లె పట్టణానికి వెళుతుండగా మార్గమధ్యలో పోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు. ఎవరికైన దొరికిన యెడల 'రేపల్లె లక్ష్మణస్వామి సెల్: 96406 48033 నంబరు'కు తెలియపరచగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆరుంబాక బ్రాంచ్
చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా

బహిరంగ ప్రకటన

మా ఋణగ్రహీత అయిన శ్రీ చల్లపల్లి యోసేఫ్ (అలియాస్ రవి), తండ్రి: శ్రీ చల్లపల్లి ఆనందరావు, వీరి తరపున ఇచ్చిన సూచనల మేరకు సర్వసాధారణ ప్రజలకు ఈ క్రింది సమాచారం తెలియజేయడమైనది ఏమనగా మా బ్రాంచి నుండి ఋణము పొంది ఆ ఋణమునకు హామీగా ఉంచిన చెరుకుపల్లి సబ్ రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన అమ్మకం దస్తావేజు నెం.1191/1993 మరియు ఆ దస్తావేజుకు లింక్ దస్తావేజు నెం.866/1983 కు సంబంధించిన రెండు దస్తావేజులు చెరుకుపల్లిలోని మా పాత బ్రాంచ్ చిరునామా నుండి కొత్త బ్రాంచ్ చిరునామాకు బదిలీ చేసే సమయంలో కనిపించకుండా పోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన పక్షంలో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజుల్లోగా మా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆరుంబాక బ్రాంచ్ వారికి అందజేయవలసిందిగా విజ్ఞప్తి. ఎవరు ఈ దస్తావేజులను దుర్వినియోగం చేసినా, వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

షెడ్యూలు:- గుంటూరు జిల్లా, చెరుకుపల్లి సబ్-జిల్లా యిలాక, చెరుకుపల్లి మండలములో చేరిన ఆరుంబాక గుళ్ళపల్లి గ్రామ పంచాయితీకి మాకు చెందినటువంటిన్ను ఆరుంబాక గ్రామ డి.నెం. 263/2లో య 1.24 సెంట్లలో మాకు హక్కు గల్గినది య 0.10 సెంట్లలో, గుళ్ళపల్లి పడమర హరిజన వాడ ఏరియాలో 1వ బ్లాకులో డోర్ నెం: 89 సమీపంలో గల భూమికి హద్దులు: తూర్పు : డొనపరపు రామాంజనేయులు భూమి హద్దు, దక్షిణం : 18 అ॥ల వెడల్పు గల పంచాయితీ బజారు హద్దు, పడమర : మా తాలూకు నిల్వ భూమి హద్దు, ఉత్తరం : ఉల్లంగుంట వెంకటేశ్వర్లు, శ్రీరాములు, వగ్గెరాలు భూమి హద్దు.

తేది: 06.11.2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఆరుంబాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భూసారం ఆధారంగా ఎరువులు వినియోగించాలి

అమృతలూరు, న్యూస్‌టుడే: భూసార కేంద్రం ఏవో లోకేశ్వరి తెలిపారు. ఏవో భరత్ కుమార్, ఏఈవో మాధవి, వీఏఏ వాణి, మౌనిక, నరేంద్ర, ఉపాధ్యాయులు రవి, మధుసూదనరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అత్తు(గుంటూరు), సంచార భూసార కేంద్రం(బాపట్ల), అమృతలూరు వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలపై 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించుకుని పెట్టుబడి ఖర్చును తగ్గించుకోవచ్చని సంచార

చురుగ్గా పారిశుద్ధ్య పనులు

అమృతలూరు గ్రామంలో మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. మురుగు కాల్వల్లో పూడిక తీత, బ్లీచింగ్ చేయడం లాంటి పనులు చేశారు. సర్పంచి రాము పర్యవేక్షించారు.

కుష్టువ్యాధిపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డీపీఎంవో రత్నమంజరి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: పాఠశాల దశ నుంచే విద్యార్థులు కుష్టువ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అర్బన్ డీపీఎంవో రత్నమంజరి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పర్శలేకుండా రాగివర్ణపు మచ్చలు శరీరంపై ఉంటే వెంటనే వైద్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. శరీరానికి, నరాలకు ఈవ్యాధి చెందినదిగా ఆమె వివరించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈవ్యాధి సోకినవారు వైద్యుల ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సుధారాణి, రూతు, స్వాతి, వాణి, భవాని పాల్గొన్నారు.

ముళ్లదారి.. చూసివెళ్లాలి..!

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గూడవల్లి- అమృతలూరు ఆర్‌అండ్‌బీ మార్గంలో ముళ్లచెట్లు రోడ్డుపైకి వాలిపోయాయి. ఇటీవల తుపాను సమయంలో గాలులకు చాలా చోట్ల చెట్టు కొమ్మలు, ముళ్లచెట్లు రహదారిపైకి వాలిపోయాయి. దీంతో వాహనచోదకులు ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ముళ్లచెట్లు రోడ్డును కమ్మేయడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సరైనా మార్జిన్ లేక పోవడంతో రెండు వాహనాలు ఎదురైనప్పుడు అదుపు తప్పి పంటకాలువలోకి పడే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మృతుడి కళ్లు దానం

జమ్ములపాలెం(బాపట్ల), న్యూస్‌టుడే: జమ్ములపాలేనికి చెందిన రైతు కొత్తపల్లి శ్రీనివాసరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన నేత్రాలను చినకాకాని శంకర నేత్రాలయకు కుటుంబ సభ్యులు దానం చేశారు. నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపును ప్రసాదించారని, మరణాంతరం శ్రీనివాసరావు జీవించారన్నారు. కుటుంబసభ్యులను అభినందించారు.

Union Bank of India — అమర్తలూరు బ్రాంచి
అమర్తలూరు మెయిన్ రోడ్, అమర్తలూరు, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522325. ఫోన్ : 9321932076
ఇ-మెయిల్ : ubin0080104@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు (00101) బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత : మెస్సర్స్ ఇందిర బ్రిక్ ఇండస్ట్రీ, యజమానురాలు: శ్రీమతి అడుసుమల్లి ఇందిర & శ్రీ అడుసుమల్లి రాం ప్రసాద్ (హామీదారు) వారిని బకాయి సొమ్ము రూ.7,58,442.67 పై॥ (అక్షరాల ఏడు లక్షల యాభైఎనిమిది వేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు మరియు పైసలు అరవైఏడు మాత్రమే) నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.31-07-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.04-11-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.7,58,442.67 పై॥ (అక్షరాల ఏడు లక్షల యాభైఎనిమిది వేల నాలుగు వందల నలభైరెండు రూపాయలు మరియు పైసలు అరవైఏడు మాత్రమే) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు (00101) బ్రాంచ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తుల వివరములు
రెసిడెన్షియల్: (ఉయ్యూరు యస్ఆర్ఓలో రిజిష్టర్ కాబడిన ది.09-04-2015 నాటి విక్రయ దస్తావేజు నెం.1804/2015 ప్రకారం) కృష్ణా జిల్లా, జి. కొండూరు మండలం, చెవుటూరు గ్రామ పంచాయతీ, రీ-సర్వే నెం.288/1లో ప్లాట్ నెం.246 లోని 300 చ॥గ॥లు లేదా 250.8 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-51'0, దక్షిణం: 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-53'0, పడమర: ప్లాట్ నెం.235 యొక్క స్థలము-51'0, ఉత్తరం: ప్లాట్ నెం.247 యొక్క స్థలము-53'0.

స్థలం: అమర్తలూరు సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది: 04-11-2025 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమర్తలూరు బ్రాంచి, బాపట్ల జిల్లా.

Union Bank of India — భృగుబండ బ్రాంచి-02431
డి.నెం.2-103, వార్డు నెం.5, మెయిన్ రోడ్డు, భృగుబండ, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403. ఫోన్: 9010484321.
Email: ubin0802433@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6(2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు): శ్రీ తేర శ్యామ్‌సన్, తండ్రి: టి.సాధు సుందర్‌సింగ్, డోర్ నెం.6-7-26, శృంగారపురం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522101.
విషయం : బ్యాంక్ వారికి శ్రీ తేర శ్యామ్‌సన్, తండ్రి: టి.సాధు సుందర్‌సింగ్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భృగుబండ బ్రాంచి(02431) వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.05-05-2025 న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.07-08-2025న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6/8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.
ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు :
ఆంధ్రప్రదేశ్-522101, బాపట్ల జిల్లా, బాపట్ల వెస్ట్,వార్డు నెం.15, లొకాలిటి నెం.6, సమీప డి.నెం.6-10-92/2, డి.నెం.989/4 నందలి శ్రీ తేర శ్యామ్‌సన్, తండ్రి: టి.సాధు సుందర్‌సింగ్‌కు చెందిన 177.91 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందులో నూతనంగా నిర్మించబడిన ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 12 అ॥ల వెడల్పు గల రోడు-35అ॥లు-7అంగుళాలు, దక్షిణం: గంటా వేణుగోపాలరావుకు చెందిన ప్లాట్ నెం.4-45అ॥లు-0అంగుళాలు, పడమర:12 అ॥ల వెడల్పు గల రోడు-35అ॥లు-7అంగుళాలు, ఉత్తరం : ఉప్పాల భారతిరావు యొక్క ఇల్లు మరియు స్థలం-45అ॥లు-0అంగుళాలు.
స్థలం : భృగుబండ, తేది : 03-11-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులతో హెచ్‌ఎం భూపతిరావు, పీడీ కరీముల్లా

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), చెరుకుపల్లి, గుళ్లపల్లి, న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు నలుగురు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. గుంటూరు బీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల అండర్-17 పోటీల్లో 3వేల మీటర్ల పరుగు పందెంలో పాఠశాలకు చెందిన వాసంతి, 1500 మీటర్ల పందెంలో మధుప్రియ, అండర్-14 బాలికల విభాగంలో 400 మీటర్లలో కల్పన, 400 మీటర్ల రిలేలో హేమశ్రీ సత్తాచాటారు. వీరు ఈనెల 8, 9, 10 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు భూపతిరావు, పీడీ కరీముల్లా, విద్యా కమిటీ ఛైర్మన్ సాంబమూర్తిరాజు, సెక్రటరీ శ్రీనివాసరావు, శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ☆ చెరుకుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తమ్మ ఉమా అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కె.లక్ష్మినారాయణ తెలిపారు.

ఖోఖో జట్లు.. జిల్లా ఖోఖో అండర్-14, అండర్-17 బాలబాలికల జట్ల ఎంపికలు చెరుకుపల్లి మండలం, గుళ్లపలిలో ఈనెల 7న ఉదయం 9గంటల నుంచి జరుగుతాయని పాఠశాల పీడీలు తుమ్మ బుచ్చిరెడ్డి, సత్యనారాయణ తెలిపారు.

రేపు బీఈసీ స్నాతకోత్సవం

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న బీఈఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి వెంకయ్య చౌదరి, ప్రిన్సిపల్ రమాదేవి

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల 12వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. కళాశాలలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, విశిష్ట అతిథిగా ఏఎన్‌యూ ఉపకులపతి ఆచార్య, కె.గంగాధరరావు వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమ ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. బీఈఎస్ సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి, ప్రిన్సిపల్ రమాదేవి, సమన్వయకర్త నజీర్, ఆచార్యులు నిరంజన్‌బాబు పాల్గొన్నారు.

ఏఐ నిపుణులుగా ఎదగాలి.. ఇంజినీరింగ్ విద్యార్థులు ఏఐ నిపుణులుగా ఎదిగితేనే పోటీ ప్రపంచంలో రాణించి ఉన్నత కొలువులు లభిస్తాయని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ పరిశోధనా నైపుణ్యాలను ప్రజలు పెంపొందించుకోవాలన్నారు.

మత్తుకు బానిసలైతే జీవితం అంధకారమే

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీసీఎస్ డీఎస్పీ జగదీష్‌నాయక్, సిబ్బంది

బాపట్ల, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం అంధకారం అవుతుందని సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ అన్నారు. బాపట్ల జూనియర్ కళాశాలలో ఈగల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు బ్రో గోడపత్రికను ఆయన గురువారం ఆవిష్కరించారు. డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు విక్రయించినా, అక్రమ రవాణా చేసినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈగల్ ప్రతినిధి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం



వేమూరు: పెదరావూరు నుంచి వెల్లటూరు వెళ్లే మార్గంలో జంపని వద్ద సంగం డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం ఎదురుగా ఉన్న విద్యుత్తు తీగలపై పిచ్చి మొక్కలు ఎగబాకుతున్నాయి. స్తంభాలు రోడ్డు పక్కన ఉండడంతో అటుగా వెళ్లే వారు పొరపాటున వాటిని తాకితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు. ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా సిబ్బందితో మాట్లాడి వెంటనే తీగలు తొలగిస్తామన్నారు.

వైభవంగా ఆలయ శత వార్షికోత్సవాలు

హోమంలో పాల్గొన్న భక్తులు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఎన్‌పీ అగ్రహారంలో రామలింగేశ్వరస్వామి ఆలయ శత వార్షికోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో చండీ, మహారుద్ర యాగాలు చేశారు. సామూహిక కోటి కుంకుమార్చనను మహిళలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. మల్లాది సూరిబాబు నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. ప్రవచనకర్త సందీప్ శర్మ ప్రవచనాలు చెప్పారు. భక్తులకు అన్నప్రసాద సంతర్పణ చేశారు.

ప్రయాణం సాగాలంటే.. అగాధాలు దాటాలంతే..!

నగరం, న్యూస్‌టుడే: మండలంలోని పూడివాడ గ్రామస్థులు రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కమ్మవారిపాలెం రేపల్లె ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పూడివాడ శివారు పడమటిపాలెం, నగరం-పూడివాడ, పూడివాడ-చెరుకుపల్లి ప్రధాన రహదారులు అడుగడుగునా అగాధాలతో నిండిపోయాయి. అత్యవసర సమయాల్లోను రాకపోకలు నిర్వహించేందుకు పూడివాడతో పాటు శివారు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చినమట్లపూడి, పెదమట్లపూడి, పూడివాడ గ్రామాల్లో రాత్రిపగలు తేడాలేకుండా మట్టిలోడుతో భారీ లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. దీంతో రహదారులు దెబ్బతిన్నాయి. చెరుకుపల్లి, నడింపల్లి, నగరంలో చదువుకునే విద్యార్థులను తరలించే బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. పూడివాడ శివారు ఉత్తర కాపులపాలెం నుంచి ఆరేపల్లి, కాసానివారిపాలెం నుంచి నగరం, పడమటిపాలెం నుంచి కమ్మవారిపాలెం వరకు రహదారుల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతిపక్షనేతగా ప్రస్తుత సీఎం చంద్రబాబు పూడివాడ సందర్శించిన సందర్భంలో అధికారంలోకి రాగానే రోడ్లు వేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చినా నెరవేరలేదని మహిళలు వాపోతున్నారు. కూటమి నాయకులు, అధికారులు స్పందించి పూడివాడ రహదారులను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నోటీసు

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), రేపల్లె వారి కోర్టులో

EA 85/25 IN EA 67/24 IN EP 62/16 in OS.111/2015

బిట్వీన్:
పానుగంటి గోపికాదేవి ... పిటీషనర్/3rd పార్టీ
And
1.జడల అనురాధ (డీహెచ్ఆర్)
2.పానుగంటి శివరామ సాయిబాబు ... రెస్పాండెంట్స్
టు: 2వ రెస్పాండెంటు
పానుగంటి శివరామ సాయిబాబు, తండ్రి: లేటు వేణుగోపాలరావు, పేటేరు గ్రామం, రేపల్లె మండలం, రేపల్లె జె.సి.జె.సి.
పై నెంబరు EA 85/25 లోని శ్రీకోర్టు వారు 2వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Subtitute Service ద్వారా పేపరులో ప్రకటించుట ద్వారా నోటీసు చేయవలసినదిగా సదరు కోర్టువారు ఆర్డర్ దయచేయుచూ ది.21-11-2025 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారాగాని శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ: 21-11-2025, ఆర్డర్ తేదీ: 22-10-2025

మొవ్వ పి.వి.ప్రసాద్, గుడిపల్లి రవి, అడ్వకేట్స్
పిటీషనర్ తరపు న్యాయవాదులు

నోటీసు

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), రేపల్లె వారి కోర్టులో

EA 84/25 IN EA 67/24 IN EP 62/16 In OS.111/2015

బిట్వీన్:
పానుగంటి గోపికాదేవి ... పిటీషనర్/3rd పార్టీ
And
1.జడల అనురాధ (డీహెచ్ఆర్)
2.పానుగంటి శివరామ సాయిబాబు ... రెస్పాండెంట్స్
టు: 2వ రెస్పాండెంటు
పానుగంటి శివరామ సాయిబాబు, తండ్రి: లేటు వేణుగోపాలరావు, పేటేరు గ్రామం, రేపల్లె మండలం, రేపల్లె జె.సి.జె.సి.
పై నెంబరు EA 84/25 లోని శ్రీకోర్టు వారు 2వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Subtitute Service ద్వారా పేపరులో ప్రకటించుట ద్వారా నోటీసు చేయవలసినదిగా సదరు కోర్టువారు ఆర్డర్ దయచేయుచూ ది.21-11-2025 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారాగాని శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ: 21-11-2025, ఆర్డర్ తేదీ: 22-10-2025

మొవ్వ పి.వి.ప్రసాద్, గుడిపల్లి రవి, అడ్వకేట్స్
పిటీషనర్ తరపు న్యాయవాదులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? స్థానిక బీసీ కాలనీలో రెండు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. వీటికి మరమ్మతులు చేయించాలి. - **స్థానికులు** ✔ తక్షణం పరిశీలిస్తాం. మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం. - **పూర్ణరావు, పంచాయతీ కార్యదర్శి, బండివారిపాలెం** - న్యూస్‌టుడే, సంతమాగులూరు

? స్వర్ణలోని కొమ్మమూరు కాలువ పక్కన ఒక వైపు చెత్తా చెదారంతో పాటు జంతువుల కళేబరాలు పడేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వెంటనే తొలగించి బ్లీచింగ్ చల్లించాలి. - **స్థానికుడు, స్వర్ణ** ✔ రెండ్రోజుల్లో చెత్తాచెదారం తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. - **జి.గోపిరాజు, పంచాయతీ కార్యదర్శి, స్వర్ణ** - న్యూస్‌టుడే, కారంచేడు

? పెదగంజాం పల్లెపాలెంలో ఏటిమొగకు వెళ్లే రోడ్డు చివరలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. - **వెంకటేశ్వర్లు, పెదగంజాం** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాల సమస్యను పరిష్కరిస్తా. - **కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం** - న్యూస్‌టుడే, చినగంజాం

కట్టలు పటిష్ఠం

కోతకు గురైన ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఇసుక బస్తాలు

స్పందనకు వందనం

కారంచేడు: తుపాను ప్రభావంతో కారంచేడు-కుంకలమర్రు గ్రామాల మధ్యలోని పర్చూరు సర్‌ప్లస్ వద్ద ఓ వైపు రహదారి కోతకు గురి కావడంపై ఈనెల 6న 'ఈనాడు'లో 'రహదారికి ముప్పు... ఎప్పుడో కనువిప్పు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక, డస్ట్‌తో కూడిన బస్తాలను పెద్దఎత్తున నిలిపి రహదారి కట్టలను పటిష్ఠపరిచారు. బీటలువారిన రోడ్డు పై భాగాన ఉన్న తారును తొలగించి డస్ట్‌తో నింపారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

శంకుస్థాపన చేస్తున్న సాంబశివరావు, అధికారులు

అభివృద్ధి పనులకు శ్రీకారం

చీరాల, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఛైర్మన్ ఎం.సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో పట్టణాన్ని అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. వార్డుల్లో సీసీ రహదారుల నిర్మాణంతో పాటు కాలువలు పూర్తిచేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో డీఈ రఘురాం, ఏఈ రవికుమార్, టీపీవో శ్రీనివాసులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

8న ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

మార్టూరు: ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో ఈనెల 8న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అద్దంకి: విద్యుత్తు టవర్లకు తీగలు లాగుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. బంగ్లారోడ్డు, పోలీస్‌స్టేషన్ రోడ్డు, అత్తులూరివారి వీధి, అంబేడ్కర్ విగ్రహం నుంచి పోతురాజుగుండి వరకు రోడ్డుకు ఇరువైపులా, సంజీవనగర్, భాగ్యనగర్, కరిచేటి రైస్‌మిల్లు చుట్టుపక్కల సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

బీజామృతంతో విత్తనశుద్ధి

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: బీజామృతంతో విత్తనశుద్ధి చేయడంతో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎప్రాయిం అన్నారు. మండలంలోని గోవాడలో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణతో కలిసి పొలం పిలుస్తోంది నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి, ఆదర్శ రైతు నరిశెట్టి రమేష్ బాబు, పుట్టా సాంబశివరావు పాల్గొన్నారు.

వినాయక విగ్రహ ప్రతిష్ఠ రేపు

శింగరకొండ (అద్దంకి): శింగరకొండ కాకతీయ సేవాసమితి సత్రం వద్ద వినాయక విగ్రహ ప్రతిష్ఠ ఈనెల 8న ఉదయం నిర్వహించనున్నట్లు సేవా సమితి బాధ్యుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం కార్తిక వనభోజనాలు జరుగుతాయని వెల్లడించారు.

అన్నసంతర్పణ

అద్దంకి: అద్దంకి పోలేరమ్మ ఆలయం వద్ద గురువారం అన్నప్రసాద వితరణ జరిగింది. దసరా పండగ అనంతరం అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ. గుడి ఎదుట ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సుమారు 4500 మందికి అన్నసంతర్పణ జరిగింది. ఏఎంసీ ఉపాధ్యక్షులు ధర్మవరపు నాగేశ్వరావు, కొత్తమాసు చంద్రశేఖరరావు తదితరులు నేతృత్వం వహించారు.

దాళ్వా సాగుకు ముందుకు రావాలి

చినగంజాం: మొంథా తుపానుతో దెబ్బతిన్న వరి స్థానంలో 120 నుంచి 130 రోజుల తక్కువ కాలంలో పండే దాళ్వా రకాలకు చెందిన వరి వంగడాల సాగుకు రైతులు సిద్ధం కావాలని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ తెలిపారు. బాపట్ల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త కృష్ణవేణి సూచనల మేరకు ఎన్‌ఎల్ఆర్ 3354, 3238, 40054, 4001, బీపీటీ 2411, ఎంటీయూ 1010, 1282, 1156 వంటి రకాలు అనుకూలమని చెప్పారు.

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

సైబర్ నేరాలపై దృష్టి పెట్టండి

ఇంకొలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చీరాల డీఎస్పీ మొయిన్ సూచించారు. గురువారం ఇంకొల్లు రక్షణ నిలయాన్ని సందర్శించి, దస్త్రాలు తనిఖీ చేశారు. సైబర్ నేరాలు జరుగకుండా చూసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, నేరాలు జరిగిన సమయంలో చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. పెండింగ్ కేసుల పురోగతిపై చర్చించారు. సీఐ రమణయ్య, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

అనుమతి లేని ప్రదేశాల్లో ఇసుక తవ్వరాదు

అద్దంకి, న్యూస్‌టుడే: అనుమతి లేని ప్రదేశాల వద్ద ఇసుక తవ్వకాలు చేయరాదని తహసీల్దార్ జి.శ్రీచరణ్ తెలిపారు. సోమవారం మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, అమ్మకోవటాన్ని పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు. ఊటబావులు, వంతెనలు, పైపులకు 500 మీటర్ల పరిసరాల్లో తవ్వకాలు చేపట్టరాదన్నారు. యంత్రాలతో ఇసుక తవ్వినట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

వరి మునిగింది.. మినుము కుళ్లింది

రైతులను ముంచిన మొంథా తుపాను

పర్చూరు, అద్దంకి, మార్టూరు, న్యూస్‌టుడే

మొంథా తుపాను రైతులను తీవ్రంగా ముంచింది. వరద నీటిలోనే వరి పొలాలు ఇంకా నానుతున్నాయి. ఎడతెరిపిలేకుండా నాలుగు రోజులపాటు కురిసిన వర్షానికి పంటలు కుళ్లిపోగా మరికొన్ని నేలకూలాయి. పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు మండలాలతో పాటు అద్దంకి నియోజకవర్గంలోనూ పంటలు దెబ్బతిన్నాయి.

★ మార్టూరు, యద్దనపూడి మండలాల్లో సుమారు 1500 ఎకరాల్లో పత్తిని మిరపకు

కారంచేడులో వరి పైరు పరిస్థితి ఇది..

పూనూరులో నేలవాలిన పత్తి పంట

ప్రత్యామ్నాయంగా సాగు చేయగా 1400 ఎకరాల్లో రైతులు నష్టాన్ని చవిచూశారు.

★ పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ఐదు వేల ఎకరాల్లో మొక్క జొన్న సాగు చేయగా మార్టూరు, జె.పంగులూరు, బల్లికురవ ప్రాంతాల్లో గాలులకు 2816 ఎకరాల్లోని పంట నేలకూలింది.

★ యద్దనపూడి, మార్టూరు, అద్దంకి, జె.పంగులూరు ప్రాంతాల్లో నాలుగు వేల ఎకరాల్లో మినుము సాగవుతుండగా చేతికి అందివచ్చే సమయంలో అధిక వర్షాలకు కాయలు నీటిలో నానడంతో మూడు వేల ఎకరాల్లో కుళ్లిపోయింది.

★ అద్దంకి, మార్టూరు, పర్చూరు, కారంచేడు మండలాల్లో 40 వేల ఎకరాల్లో వరి పైరు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో నాట్లు వేసి, సస్యరక్షణ చర్యలు చేపట్టగా మరికొన్ని ప్రాంతాల్లో పంట 65 రోజులు గడిచి పాలుపోసుకునే దశలో ఉండటంతో వరద నీటికి పూర్తిగా పాడైంది. అంతేకాకుండా వరద నీటి ప్రవాహంతో వచ్చిన నాచుతో మొక్క ఎదిగే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. 24050 ఎకరాల్లోని పంటకు నష్టం వాటిల్లింది.

33 శాతం దాటితేనే నష్టపరిహారం

నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు పరిశీలిస్తూ అంచనాలు లెక్కిస్తున్నారు. గ్రామాల వారీగా రైతులతో కలిసి పంటలను కాపాడుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు వివరిస్తున్నారు. నష్టపోయిన పంట 33 శాతం దాటితేనే పరిహారం అందించాలనే ప్రతిపాదన ఉండటంతో ఆ మేరకు అధికారులు లెక్కలు కడుతున్నారు. హెక్టారుకు వరికి రూ.25 వేలు, మినుము, మొక్కజొన్నకు రూ.15 వేలు, పత్తి పంటకు రూ.25 వేలు చొప్పున నష్టపరిహారం అందించనున్నారు.

శీతల పరికరం అందజేత

జె.పంగులూరు: మండలంలోని కొండమూరు రైతు సేవా కేంద్రానికి ప్రవాస భారతీయుడు బొగ్గవరపు శ్రీనివాసరావు శీతల పరికరాన్ని గురువారం పశువైద్యాధికారి రాంబాబు, పశు వైద్య సహాయకులు మట్టకొయ్య ఏలియాకు అందజేశారు. పశువుల వైద్యానికి వినియోగించే టీకాలు, ఇంజెక్షన్ల నిల్వకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని డాక్టర్ రాంబాబు అన్నారు. దాతను వైద్యుడితో పాటు పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, వ్యవసాయ సహాయకుడు మస్తాన్ అభినందించారు.

పాఠశాలకు బీరువా, కుర్చీలు వితరణ

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్థానికులు రూ.20 వేలు విలువ చేసే బీరువా, కుర్చీలు అందజేశారు. మోపర్తి శేషయ్య, వెంకటరత్తమ్మ దంపతుల జ్ఞాపకార్థం మనవడు మోపర్తి లక్ష్మీనారాయణ బీరువా అందించారు. కారుసాల చినవీరయ్య, చేబ్రోలు అనంత వరప్రసాద్‌ల జ్ఞాపకార్థం కారుసాల శ్రీనివాసన్ కుర్చీలు అందజేశారు. హెచ్‌ఎం చేబ్రోలు గోపి పాల్గొన్నారు.

దాతల సాయంతో శివాలయానికి కొత్తరూపు

రంగులతో ఆలయం

రామన్నపేట (వేటపాలెం), న్యూస్‌టుడే: దాతలు అందించిన రూ.9 లక్షల విరాళాలతో రామన్నపేటలోని శ్రీరామలింగేశ్వరస్వామి (చౌడేశ్వరి) ఆలయంలో నూతనంగా ముఖద్వారంతో పాటు కల్యాణ వేదికను నిర్మించి, రంగులతో ముస్తాబు చేశారు. దీంతో గుడి కొత్తరూపు సంతరించుకుంది. శుక్రవారం దీన్ని ప్రారంభించనున్నారు. లోక కల్యార్థం ఆదివారం ఉదయం పది గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఈవో పొతిని శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఉంటుందని, రాత్రికి స్వామివారి నగరోత్సవం, హారతుల సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు బండ్ల సురేంద్రబాబు, పింజల శ్రీనివాసరావు, సప్రం మోహనరావు, దంతం శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాసరావు, ముతికి ప్రసన్నకుమార్‌లు తెలిపారు. పై కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థుల ఉన్నతికి సర్కారు కృషి

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని వి.కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 430 మంది విద్యార్థులకు గురువారం సైకిళ్ల పంపిణీ చేశారు. విద్యార్థుల బాగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. పలువురు విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. తొమ్మిది మందికి ట్రైసైకిళ్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ఆవరణకు ప్రహరీ అవసరమని తెలుపగా స్పందించిన మంత్రి నిర్మిస్తామని మంత్రి చెప్పారు.

✦ పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి అన్నారు. వి.కొప్పెరపాడులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. 88 మందికి చెక్కులు, ఇద్దరికి ఎల్వోసీలు అందించారు. సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. సంతమాగులూరు యార్డ్ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, వైస్ ఛైర్మన్ దేవినేని నరేంద్ర, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లినీడి గోవిందరావు, తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు, పోగలు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిర్మించారంటే.. నిర్మించారంతే!

తిమ్మరాజుపాలెం(పర్చూరు), న్యూస్‌టుడే: వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణంతో తిమ్మరాజుపాలెం వెళ్లేందుకు గతంలో ఉన్న రోడ్డు పూర్తిగా పాడైపోయిందని గ్రామస్థులు ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన ఆ శాఖ అధికారులు 20 రోజుల క్రితం తిమ్మరాజుపాలెం నుంచి చెన్నుబొట్లవారిపాలెం వెళ్లే వైపు జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మించారు. దీనికి రోజుల వ్యవధిలోనే నాలుగుచోట్ల గుంతలు ఏర్పడి, కంకరరాళ్లు పైకి వచ్చాయని స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి నాణ్యంగా రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రహదారి మధ్యలో గుంత

అసంపూర్తి పనులతో అవస్థలు

ఏరియా వైద్యశాల సమీపంలో రోడ్డు ఇలా..

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. ఈ మార్గంలో కుంగిన రహదారిని బాగుచేసేందుకు అధికారులు అయిదు నెలల క్రితం శ్రీకారం చుట్టారు. నేటికి పూర్తికాలేదు. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే దారిలో మరో చోట రోడ్డు మరమ్మతులకు గురైంది. దాని చుట్టూ స్టాపర్లు పెట్టి వదిలేశారు. ఇకనైనా మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి, పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డు మళ్లీ పడింది!

మేదరమెట్ల, న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం మేదరమెట్ల బైపాస్‌లోని సూచిక బోర్డు పడిపోయింది. గత నెలలోనూ ఇది కింద పడింది. హైవే సిబ్బంది తిరిగి ఏర్పాటు చేశారు. కానీ మొక్కుబడి పనులతో తుపాను సమయంలో వీచిన గాలులకు పడిపోయింది. విజయవాడ నుంచి వచ్చే వాహనాలను హైదరాబాద్, చెన్నై నగరాలకు వెళ్లే వివరాలు తెలియజేసే కీలక బోర్డు పడిపోవడంతో చోదకులు కొంచెం తికమక పడుతున్నారు. అధికారులు బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది.

విక్రయాలు ఆపండి.. పట్టలైనా కప్పండి?

అద్దంకి, న్యూస్‌టుడే: కార్తికమాసంలో చాలా మంది భక్తులు మాంసం తీసుకోరు. నియమనిష్ఠలతో ఉండటమే కాకుండా 40 రోజుల పాటు వివిధ దేవతల దీక్షలు చేపడతారు. నిత్యం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. ఆలయం ఎదుట మాంసం విక్రయిస్తుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. అద్దంకి వింధ్యావాసిని సమేత నగరేశ్వరస్వామి ఆలయం ఎదురుగా మాంసం, చేపలు విక్రయిస్తున్నారు. 20కిపైగా దుకాణాలు ఉండటంతో భక్తితో పూజలు చేసుకోవడానికి వస్తున్న వారు అపవిత్రంగా భావిస్తున్నారు. కనీసం కార్తికమాసం నెల రోజులు అయినా విక్రయాలు ఆపాలని, లేకుంటే అడ్డుగా పట్టలు అయినా కప్పాలని భక్తులు కోరుతున్నారు.

రహదారి ఇలా.. నడిచేదెలా?

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల పట్టణం 30వ వార్డు పరిధి జవహర్ నగర్‌లోని మసీదు చెంత ఉన్న రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు ఇటీవల కురిసిన వర్షాలే వల్లే అనుకుంటే పొరపాటు. ఈ వీధిలో దెబ్బతిన్న డ్రైనేజీతో పాటు స్థానికులు కొందరు యథేచ్ఛగా వ్యర్థాలు పారేస్తుండటంతో అడ్డుపడి, ప్రవాహం ఇలా రోడ్డుపై పారుతోంది. వారం రోజులుగా సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇదే మార్గంలో పాఠశాల విద్యార్థులు వెళుతుంటారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఇక్కడ నడవడానికి, వాహన చోదకులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

మసీదు సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

కారు చౌకగా ఆర్టీసీ కలప

బస్టాండ్ ఆవరణలో ట్రాక్టర్‌పై లోడ్ చేసిన భారీ కలప

మార్టూరు, న్యూస్‌టుడే: దశాబ్దాల కాలంనాటి భారీ వృక్షాలు నేలకొరగడంతో కారు చౌకగా దక్కించుకున్న వైనం మార్టూరులో అనుమానాలకు తావిస్తోంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 20 ఏళ్ల క్రితం నాటిన జామాయిల్ చెట్లు సుమారు 50 అడుగుల ఎత్తున ఏపుగా పెరిగాయి. ఇటీవల గాలులకు పలుచెట్లు కూలాయి. వీటికి ఈనెల ఒకటిన అద్దంకి డిపో ఆవరణలో బహిరంగ వేలానికి పిలిచినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. సుమారు రూ.2 లక్షల విలువైన ఆస్తిని కేవలం రూ.20 వేలకే విక్రయించిన తీరుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అమ్మిన వాటిలో మూడు జామాయిల్, ఒక నేరేడు చెట్టు ఉన్నట్లు సమాచారం. కూలిన చెట్లతో పాటు మరికొన్నింటిని కొట్టేశారని స్థానికులు వెల్లడిస్తున్నారు.

బహిరంగ వేలంలో దక్కించుకున్నారు

పడిపోయిన జామాయిల్ చెట్లను టెండర్ ద్వారా విక్రయించాం. టేకు మొక్కలైతేనే అటవీ అధికారులతో అంచనాలు తయారు చేయిస్తాం. గాలులకు పడిపోతే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నాం. ధర ఎంతకు విక్రయించింది.. పరిశీలించాలి.
- **మహబూబి, డీఎం, అద్దంకి ఆర్టీసీ**

అంచనాలు రూపొందించుకుంటారు

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెట్లైనా, హైవే వెంటున్న మొక్కలైనా తమ ద్వారా ధర నిర్ణయించిన తర్వాత టెండర్ పిలుస్తారు. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. - **రమేశ్, అటవీ శాఖ బీట్ అధికారి**

మురుగు పారుదలకు పైపుల ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

జె.పంగులూరు, న్యూస్‌టుడే: భగవాన్‌రాజుపాలెం జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో 'మురుగు నిలిచి .. దుర్గంధం వెదజల్లి' అనే శీర్షికన 'ఈనాడు'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మురుగు పారుదలకు సిమెంట్ పైపులు వేశారు. దీంతో మురుగు ఆగకుండా అవతల ఉన్న సైడ్ కాలువలోకి వెళుతోంది.

పోలీసుల రక్తదానం

మార్టూరు, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలోని రోగులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడేందుకు పోలీసులు ముందుకు రావడం అభినందనీయమని మార్టూరు పట్టణ సీఐ మద్దినేని శేషగిరిరావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మార్టూరు సీహెచ్‌సీ వైద్యుల పర్యవేక్షణలో పోలీసులు రక్తదానం చేశారు.

8న శంకర విజయేంద్ర సరస్వతి స్వామి రాక

పర్చూరు, న్యూస్‌టుడే: చెరుకూరులోని శ్రీ గంగాపార్వతీ సమేత కోటేశ్వరస్వామి దేవాలయానికి ఈనెల 8న శంకర విజయేంద్ర సరస్వతి స్వామి రానున్నట్లు నిర్వాహకులు గురువారం రాత్రి తెలిపారు.

ఏఐఎం జిల్లా అధ్యక్షుడిగా ఇస్సాకు

పర్చూరు: అంబేడ్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) జిల్లా అధ్యక్షుడిగా తనను నియమిస్తూ ఏఐఎం అధ్యక్షుడు పీవీ సునీల్‌కుమార్ నియామకపత్రాన్ని బుధవారం అందజేసినట్లు ఇస్సాకు గురువారం తెలిపారు. మనవాడ-మన పంచాయతీ, మనపాలన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించటంతోపాటు ప్రజలతో కలిసి పనిచేయడానికి కృషి చేయాలని సునీల్‌కుమార్ సూచించారని ఇస్సాకు చెప్పారు.

విద్యార్థులకు పోటీలు

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని గురువారం మండలంలోని ఉప్పుటూరులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దీనిలో కందుల నిషి(ప్రథమ), జగన్నాథం గీతిక(ద్వితీయ), చిత్రలేఖనంలో నలగొర్ల మణికంఠ(ప్రథమ), కాల్వ నాగసింధు(ద్వితీయ) విజేతలుగా నిలిచారు. ఎంఈవోలు శివకోటేశ్వరరావు, వెంకట్రామయ్యలు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం వసుంధరాదేవి పాల్గొన్నారు.

బొప్పాయి తోటలకు నష్టం

మక్కెనవారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: మక్కెనవారిపాలెంలో బొప్పాయి తోటలకు నష్టం వాటిల్లినట్లు జడ్పీటీసీ సభ్యుడు మాజీ తేళ్ల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంతంలో సాగు చేసిన తొమ్మిది ఎకరాలకు పైగా బొప్పాయి తోట ఇటీవల కురిసిన వర్షంతో పాటు ఎగువనున్న పసుమర్రు ఎన్నెస్పీ మేజరు కాలువ నుంచి విడుదలైన నీరు, వరి పొలాల నుంచి ఊట దిగడంతో తోటలు ఉరకేసినట్లు చెప్పారు.



▸ శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన మార్గంపై వరద ▸ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు ▸ కళత్తూరులో మృతిచెందిన పశువులు

కళ్లెదుటే బీభత్సం

☛ రాయలచెరువు గండితో ముంపు గుప్పిట్లో ఐదు గ్రామాలు
☛ కొట్టుకుపోయిన వందలాది మూగజీవాలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయల చెరువు గండితో రైతుల ఆశలన్నీ జలసమాధయ్యాయి. వరద ఉద్ధృతికి గురువారం చెరువు కట్ట తెగిపోవడంతో భీతావహ పరిస్థితి నెలకొంది. ఐదు గ్రామాల ప్రజలు ముంపులో చిక్కుకున్నారు. ఉదయం నిమిషాల వ్యవధిలోనే పాతపాళెం, కళత్తూరు ఎస్సీ కాలనీలు, పాతపాళెం అరుంధతివాడ, కళత్తూరు గ్రామంలో కొంతమేర ఇళ్లలోకి వరద నీరు చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఆవులు, గేదెలు వరదలో కొట్టుకుపోయాయి. 900కు పైగా పశువులు మృతిచెంది ఉంటాయని ప్రాథమిక అంచనా.

సహాయ చర్యల్లో ఉన్నతాధికారులు

గురువారం రాత్రవుతున్నా యంత్రాంగం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. 25 స్తంభాలు నేలకూలి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎస్పీ సుబ్బరాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్ బాధితులతో మాట్లాడి సహాయ చర్యలను పర్యవేక్షించారు.

శెభాష్ సుందరయ్య

గిరిజన వ్యక్తి సుందరయ్య చొరవ రాయలచెరువు గండి ఘటనలో వందల మంది ప్రజల ప్రాణాలను నిలబెట్టింది. ఓళ్లూరు గిరిజనకాలనీకి చెందిన ఆయన చెరువులో నిత్యం చేపల వేటకు వెళ్తుంటాడు. అలా కట్టకు బొగడ ఏర్పడటాన్ని గుర్తించారు. హుటాహుటిన రెండు కిలోమీటర్లు నడిచి ఉప సర్పంచి మస్తాన్‌కు తెలియజేశారు. ఆయన పరిశీలించి.. సర్పంచి సురేష్‌చౌదరికి చరవాణిలో సమాచారం ఇచ్చారు. ఆయన సీఐ రవీంద్ర, ఎస్ఐ నరేష్‌లతో కలిసి కళత్తూరు, పాతపాళెం ఎస్సీ కాలనీలతో పాటు అరుంధతివాడ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆపై ఎంఏరాజులకండ్రిగ, ఎగువపూడి, జయలక్ష్మీపురం కాజ్‌వేల వద్ద రాకపోకలు తహసీల్దార్, ఎంపీడీవోలు నిలిపివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

ఎప్పుడు.. ఎలా..

- **5.00** ఉదయం రాయల చెరువుకు పడిన బొగడను గుర్తించిన సుందరయ్య.
- **6.00** ఉప సర్పంచి మస్తాన్ గండి పడుతుందని సర్పంచి సురేష్‌చౌదరికి చరవాణిలో సమాచారం.
- **6.10** సీఐ రవీంద్రకు సర్పంచి నుంచి సమాచారం
- **6.40** కళత్తూరు, పాతపాళెం ఎస్సీకాలనీ, అరుంధతివాడ ప్రజలను అప్రమత్తం చేసిన యంత్రాంగం.
- **7.00** ఎంఏరాజుల కండ్రిగ, ఎగువపూడి, జయలక్ష్మీపురం కాజ్‌వేల వద్ద రాకపోకల నిలిపివేత.
- **7.30** బాధిత గ్రామాలను చుట్టుముట్టిన వరద.
- **8.00** వరద ప్రభావిత గ్రామాల్లో సహాయ చర్యలు
- **10.00** ప్రత్యేక దళాలతో ఎస్పీ సుబ్బరాయుడు బాధితులకు భరోసా.
- **2.00** మధ్యాహ్నం అనంతరం వరద తగ్గుముఖం. సాయంత్రం కలెక్టర్ వెంకటేశ్వర్ పర్యటన. తక్షణ సాయానికి ఆదేశం.
- **10.00** రాత్రి కూడా కొనసాగిన సహాయ చర్యలు.

బెడిసికొట్టిన.. అత్యుత్సాహం

మాజీ మంత్రి రోజాకు పరాభవం

వడమాలపేట ఎంపీపీ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతున్న ఎంపీటీసీ సభ్యులు (పాతచిత్రం)

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరిలో వైకాపా వర్గవిబేధాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అధికార బలంతో మాజీమంత్రి రోజా నిండ్ర ఎంపీపీ పీఠంపై దీపను కూర్చోబెట్టారు. ఈ సీటుకు శ్రీశైలం దేవస్థానం మాజీ ఛైర్మన్ చక్రపాణి రెడ్డి తమ్ముడు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి పోటీ పడ్డారు. అయితే ఒకే కుటుంబంలో రెండు పదవులు వద్దనే సిద్ధాంతంతో అప్పట్లో ఆమె దీపను ఎంపీపీని చేశారు. ఈ మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాల్లో, చక్రపాణిరెడ్డి వర్గీయులు ఐదుగురు గెలిచారు. ఒకరు తెదేపా కాగా మరొకరు రోజా వర్గం. ఈ నేపథ్యంలో ఎంపీపీ కుర్చీ కోసం భాస్కర్‌రెడ్డి ఆఖరువరకు పోటీపడి భంగపడ్డారు. దీంతో వారు అప్పట్నుంచి మాజీమంత్రిని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఎన్నికలకు ముందు ఆయన తెదేపాలో చేరారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల కాలంతో ఎంపీపీపై అవిశ్వాసం పెట్టేందుకు చక్రపాణిరెడ్డి వర్గం సిద్ధమైంది. దీంతో మాజీమంత్రి ప్రోద్బలంతో దీప.. రాజీనామా పత్రం అందజేశారు. దీంతో మాజీమంత్రి.. వైస్ ఎంపీపీ దుర్గాదేవిని ఎంపీపీగా ఎన్నుకునేందుకు సహకరించినా ఎన్నిక జరిగిన మరుసటిరోజే దుర్గాదేవి ఎమ్మెల్యేను కలవడం చర్చనీయాంశమైంది.

ఇది మరువకముందే.. వడమాలపేట మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలను గత ఎన్నికల్లో వైకాపా కైవసం చేసుకుని ఎంపీపీగా విజయలక్ష్మిని ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. దీంతో ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని మాజీ మంత్రి రోజా ఆదేశాలతో అక్టోబరు 16న తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌ను ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు కలిసి వినతి అందజేశారు. గురువారం తీర్మానానికి వ్యతిరేకంగా ఆరుగురిలో ఇద్దరే హాజరవడంతో మాజీ మంత్రికి పరాభవం ఎదురైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిధుల్లేక.. నిలువెల్లా గండ్లు

☛ ప్రజలను వణికిస్తున్న చెరువులు
☛ శాశ్వత మరమ్మతులకు చెల్లుచీటీ

జంగాలపల్లి చెరువు

ఇది ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి చెరువు. మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతింది. వెంటనే స్పందించి మరమ్మతులు చేయడంతో నష్టం తగ్గింది. తాజాగా గురువారం కేవీబీపురం మండలంలోని పాతపాలెం రాయలచెరువు కట్ట తెగిపోవడంతో గ్రామాల్లోకి వరద పోటెత్తింది. ఎక్కడికక్కడ పశువులు కొట్టుకుపోయాయి.

ఈనాడు- తిరుపతి- న్యూస్‌టుడే, ఏర్పేడు: ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతాంగాన్ని చెరువులే ఆదుకుంటున్నాయి. ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీరుస్తున్నాయి. అయితే శతాబ్దాలనాటి చెరువులను ఏటా తుపాన్లు, భారీ వర్షాలు దెబ్బతీస్తున్నాయి. దీంతో ఎప్పుడు కట్ట తెగుతుందోనన్న ఆందోళనలో ప్రజలు బతుకుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చెరువులు 5,871
ఆయకట్టు 1.13 లక్షల ఎకరాలు
మొంథా ప్రభావంతో దెబ్బతిన్న చెరువులు 680
మరమ్మతులకయ్యే వ్యయం రూ.71.49 కోట్లు

నివర్ తుపానుతో అపారనష్టం

ఐదేళ్ల కిందట నివర్ తుపాను జిల్లాను వణికించింది. దాదాపు 25 శాతం చెరువులకు తీవ్రనష్టం జరిగింది. మరో 15 శాతం జలవనరులు దెబ్బతిన్నాయి. దాదాపు రూ. 450 కోట్లతో శాశ్వత మరమ్మతులకు అధికారులు ప్రతిపాదించినా వైకాపా ప్రభుత్వం చిల్లిగవ్వ ఇవ్వలేదు. రూ. 21 కోట్లతో పైపైన బాగుచేసి మమ అనిపించారు. అనంతరం నాలుగైదు సార్లు జలవనరుల శాఖ నివేదించినా పట్టించుకోలేదు.

శాశ్వత పనులకు ప్రతిపాదనలు : రూ. 450 కోట్లు,
వైకాపా ప్రభుత్వం ఇచ్చింది : రూ. 21 కోట్లు

19 గ్రామాలకు కునుకులేదు..

- 2021 నవంబరులో కురిసిన వర్షాలతో 500 ఏళ్ల కిందట నిర్మించిన రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్టకు లీకేజీలు ఏర్పడ్డాయి.
- 0.50 టీఎంసీల సామర్థ్యమున్న చెరువుకు 0.90 టీఎంసీల నీరు రావడంతో ఏ క్షణమైనా కట్ట తెగుతుందనే భయం ఏర్పడింది. దాంతో 19 గ్రామాలలోని 20వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.
- 50వేల సంచుల ఇసుక బస్తాలు వేసి భారీ ప్రమాదం జరగకుండా చూశారు. తాజాగా గండి పడినా ప్రాణనష్టం జరగలేదు.

పీఎం కిసాన్‌కు.. రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతులకు సాగు పెట్టుబడి సాయంగా అందజేస్తున్న పీఎం కిసాన్ పథకం వర్తింపునకు రైతు విశిష్ట గుర్తింపు తప్పనిసరి. జిల్లాలో 1.79 లక్షల మంది రైతులు పీఎం కిసాన్ లబ్ధిదారులుగా ఉన్నారు. వీరిలో 52,300 మంది రైతులు గుర్తింపు సంఖ్య పొందాల్సి ఉంది. కేంద్రం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రైతులు విధిగా రైతు సేవా కేంద్రాలు, మండల వ్యవసాయాధికారులను సంప్రదించి పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ గురువారం తెలిపారు.

కుప్పంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం

కుప్పం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాలా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. కూటమి పాలనలో టాటా డిజిటల్ నర్వ్ కేంద్రంతోపాటు క్షేత్రస్థాయిలో 42 రకాల ఉచిత వైద్య పరీక్షలకు శ్రీకారం చుట్టారు. కొత్తగా నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. కుప్పంలోని వంద పడకల ప్రాంతీయ ఆస్పత్రిలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్‌సీయూ) ఏర్పాటు కానుంది. ఇందులో 80 పడకలను (రేడియర్ వార్మర్) ఏర్పాటు చేయనున్నారు.

గతంలో కేంద్రం ఏర్పాటు చేసినా..

కుప్పం ప్రభుత్వాస్పత్రిలో 20 ఏళ్ల కిందట సమగ్ర మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినా.. ప్రత్యేక భవనంలో నవజాత శిశువులకు కొంత కాలమే వైద్యసేవలు అందాయి. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన మాతా శిశు సంరక్షణ భవనం నిర్వహణ లేమి కారణంగా మూతపడింది.

విహంగ సోయగం

అందం.. పక్షుల బంధం

తలకిందులుగా విన్యాసం



రెక్కలు విప్పి..

వానలకు కళకళలాడుతున్న పులికాట్ సరస్సులో విదేశీ వలస పక్షులు సందడి చేస్తున్నాయి. సముద్రపు రామ చిలుకలు (ఫ్లెమింగోలు), ఇతర పక్షులు కనువిందు చేస్తున్నాయి. వాటి బంధం, ఆహారాన్వేషణ, విన్యాసాలతో ఆకట్టుకుంటున్నాయి. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

ఫ్లెమింగోల రాజసం

అతిథ.. ఆతిథ్యం

మూడు రకాలుగా

⏮ 300 హోంస్టేల ఏర్పాటుకు సన్నాహాలు
⏮ మహిళా సంఘాల సభ్యుల ఇళ్ల పరిశీలన

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతికి వచ్చామంటే మూడు, నాలుగు రోజులు ఉన్నా ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి రమణీయ పర్యాటక ప్రాంతాలను పూర్తిస్థాయిలో చుట్టి రాలేం. సరైన బస లేకపోవడం.. రుచికర భోజనం దొరక్కపోవడం ఇలా అనేక కారణాలతో చాలామంది స్వామివారిని దర్శించుకొని వెనుదిరుగుతుంటారు. ఇది పర్యాటకపరంగా అవరోధంగా మారుతోంది. దీన్ని అధిగమించడానికి.. పర్యాటకులకు సొంతింటికి వచ్చిన అనుభూతి కల్పించడానికి హోంస్టేలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

కొంత భాగంలో పర్యాటకులకు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలి పరిచయం చేస్తూ తాము ఉంటున్న ఇంట్లోనే కొంత భాగాన్ని అతిథుల కోసం కేటాయించడం.

బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ యజమాని లేకపోయినా ఏజెంట్ ద్వారా నిర్వహించడం.

ఎన్ఆర్ఐ హోమ్స్ ఎన్ఆర్ఐలు తమ ఇళ్లను ఆధునికీకరించి హోంస్టేలు, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లుగా మార్చుకునే అవకాశం.

అర్హతలు వివాదాలు లేని ఆరు గదుల వరకు ఇల్లు ఉండాలి.

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం.
- ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ పునఃచెల్లింపు.
- విద్యుత్, నీటి, చెత్త, ఆస్తిపన్నులు గృహ విభాగంలో చెల్లించవచ్చు.

నిబంధనలకు విరుద్ధంగా..

నగరంలో ప్రస్తుతం 530 హోంస్టేలున్నాయి. వీటిని లాడ్జీలు, సర్వీస్ అపార్ట్‌మెంట్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

ప్రోత్సాహకాలు..

- కేంద్రం స్వదేశ దర్శన్ ద్వారా హోంస్టేల ఏర్పాటుకు రూ.5 లక్షలు, పునరుద్ధరణకు రూ. 3 లక్షలు ఇస్తుంది.
- అర్హులకు ముద్రా రుణాల మంజూరులో తోడ్పాటు.

మమేకమయ్యేలా..

ప్రభుత్వం దృష్టిలో హోంస్టేలు అంటే అతిథులతో మమేకమై వారికి కావాల్సిన స్థానిక ఆహారం, సొంతింటి ఆతిథ్యం ఇవ్వడమే. ప్రస్తుతం ఆ పరిస్థితులు లేకపోవడంతో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహిస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో కొత్తగా 300 వరకు ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మహిళా సంఘాల సభ్యుల ఇళ్లను పరిశీలిస్తున్న మెప్మా అధికారులు

సభ్యులకు శిక్షణ ఇస్తాం

హోంస్టే ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు పర్యాటక శాఖ, మెప్మా సంయుక్త సహకారం ఉంటుంది. అతిథులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన బస అందించాల్సి ఉంటుంది. స్థానికంగా ప్రఖ్యాత వంటకాలు, ప్రత్యేక వంట గదులతోపాటు ఇంటికి వచ్చినవారిని సొంత అతిథిగా, బంధువుగా చూసుకునేలా అవసరమైన శిక్షణ ఇస్తాం. వారి స్థిరమైన ఉపాధికి భరోసా కల్పిస్తాం. **- ఎఫ్రాయిమ్, పీడీ, మెప్మా, తిరుపతి జిల్లా**

'టీసీలు ఇస్తే వెళ్లిపోతాం'

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో ర్యాగింగ్ భూతాన్ని ఎదుర్కొన్న నలుగురు సైకాలజీ మొదటి సంవత్సరం విద్యార్థినులు తమ తల్లిదండ్రులు, విద్యార్థి నేతలతో కలిసి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తమకు రక్షణ కల్పించాలని, తక్షణమే సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు అందజేసి మీడియాతో మాట్లాడారు. తాము వర్సిటీలో చదవలేమని, ఇక్కడ కొన్ని సంఘ విద్రోహశక్తులు ప్రేరేపించే రీతిలో ఉన్నాయని, కావాలనే అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తున్నారంటూ విమర్శించారు. వర్సిటీ ఆవరణతోపాటు వసతిగృహాల్లో కొందరు కావాలనే ఏడిపిస్తున్నారని, ర్యాగింగ్ అంశంలో వెనక్కి తగ్గాలంటూ తమను బెదిరిస్తున్నారంటూ వాపోయారు. తమకు టీసీలు ఇస్తే వెళ్లిపోతామంటూ స్పష్టం చేశారు.

WANTED
We are looking for **Sales Officers & Field Assistants** for **Anantapur, Chittoor, Nellore & Kadapa Districts** to promote and sell fertilizers.

LOCATIONS	
Anantapur District	: Hindupur, Kadiri
Chittoor District	: Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District	: Kadapa (District Headquarters), Proddatur
Nellore District	: Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail: hr@farmova.com

మా వైద్యనిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థరైటిస్ మరియు రుమటాలజి క్లినిక్ చిత్తూరు వద్ద
Apollo HOSPITALS CHENNAI

అవస్థలు/ లక్షణాలు
- రుమటాయిడ్ ఆర్థరైటిస్
- స్పాండిలో ఆర్థరైటిస్
- ఎముకలు, కీళ్ళవాపు
- బోలు ఎముకల వ్యాధి
- లూపస్ (ఎస్ఎల్ఇ)
- గౌట్
- ఎర్రని పొలుసులు, దద్దుర్లతో కీళ్ళవాపు
- సిఓపిడి- ఊపిరి తిత్తుల వ్యాధి

డా. రమేశ్ రామమూర్తి
M.D., D.M. (రుమటాలజి)
సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్
కీళ్ళవాతం, రుమాటిజం, మెడ నొప్పి, వెన్ను నొప్పి మరియు కీళ్ళ నొప్పులకు కన్సల్టెంట్
(కీళ్ళు, కండరాలు మరియు సంబంధిత కణజాల స్పెషలిస్ట్)

శనివారం, 8 సెప్టెంబర్ 2025 | ఉ.9.00 గం. నుండి మ.2.00 గం.
అపోలో క్లినిక్
నెం.17-III, సుందరయ్యర్ వీధి,
చిత్తూరు- 517001
అపాయింట్‌మెంట్ల కొరకు కాల్ చేయండి: 91006 81066/ 98854 15915

మనమిత్రతో డిజిటల్ గవర్నెన్స్ బలోపేతం

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌తో డిజిటల్ గవర్నెన్స్ బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి శుక్రవారం లేదా సెలవు రోజుల్లో ప్రజల వద్దకు వెళ్లి మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ (95523 00009)పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జీవీ నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా 709 సేవలను ప్రజలు ఇంటి వద్దనుంచే పొందవచ్చన్నారు. ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారన్నారు.

104FM Tirupati — ఈ FM 104 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

కార్మికులకు కార్డు.. భద్రతకు రివార్డు!

పుంగనూరు, తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ - శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ - పోర్టల్‌లో నమోదుకు అవకాశం కల్పిస్తోంది. ఈ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నా.. చాలామంది నమోదు చేసుకోలేదు.

అర్హులు ఎవరు:

- 18- 59 ఏళ్లలోపు వారు అర్హులు. ఈ- శ్రమ్ కార్డులతో అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుంది.
- ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ - శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా..: ఈ - శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు. తిరుపతి, చిత్తూరు కార్మిక శాఖ కార్యాలయాలలో ప్రత్యేకంగా సెంటర్లు ఏర్పాటు చేశారు. సీఎస్‌ఈ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఫొటో గుర్తింపు కార్డుతోపాటు వివరాలు నింపి కార్డులు పొందవచ్చు.

ఆర్థిక ప్రయోజనం: ■ ఈ - శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగ వైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది. ■ వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు. ■ కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ.ఐదు లక్షల సాయం చేస్తారు. ■ కార్మికురాలు, కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందిస్తారు.

ఉమ్మడి జిల్లాలో కార్మికులు: 9 లక్షల మంది
ఇందులో భవన నిర్మాణ కార్మికులు: 1,45,341 మంది
ఈ శ్రమ్‌లో నమోదైన కార్మికులు
చిత్తూరు: 4,66,831
తిరుపతి: 78,912
మదనపల్లె: 1,08,117

ఒకసారి తీసుకుంటే ఐదేళ్లు అమలులో ఉంటుంది. జిల్లా కార్మిక శాఖ అధికారులు అవగాహన సదస్సులు.. ప్రత్యేక శిబిరాల ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టారు.

మాన్‌ధనం: పీఎం - శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్‌వైఎం) పథకానికి 18 - 40 ఏళ్ల వయస్సున్న కార్మికులు అర్హులు. కార్మికులు వయస్సు ఆధారంగా కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వం చెల్లిస్తాయి. 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వర్తిస్తుంది. కనిష్ఠంగా రూ.55. గరిష్ఠంగా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

24 మండలాల్లో వర్షపాతం

చిత్తూరు(మిట్టూరు): అల్పపీడన ప్రభావంతో గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు పలు ప్రాంతాల్లో ముసురు పట్టి వర్షం కురిసింది. 24 మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షపాతం నమోదైంది. గుడిపాల మండలంలో 53.4 మి.మీటర్లు, చిత్తూరు గ్రామీణ మండలం 50, విజయపురం 41.6, గంగాధరనెల్లూరు 31.2, యాదమరి 29.6, పూతలపట్టు 26, నగరి 23, రొంపిచెర్ల 16.2, పెనుమూరు 13.8, నిండ్రలో 10.6 మి.మీటర్లు కురవగా.. మిగిలిన మండలాల్లో చిరుజల్లుల వర్షపాతం నమోదైంది.

ఆధ్యాత్మిక అభివృద్ధి..!

రూ.47.58 కోట్లతో పనులు

రామకుప్పంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: త్రిరాష్ట్ర కూడలి.. కుప్పం నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని 11 పెద్ద ఆలయాల అభివృద్ధికి రూ.47.58 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా కుప్పం మండలంలోని ఉర్లఓబనపల్లె బేటరాయస్వామి, కుప్పంలోని శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ, గుడుపల్లె మండలం మల్లప్ప కొండ ఆలయాలు మినహా మిగిలిన ఆలయాల అభివృద్ధి పనులు ప్రారంభించారు.

ఆలయాల వారీగా.. నిధుల విడుదల ఇలా.. (రూ.కోట్లలో..)

గుడుపల్లె మండలం గుడివంక సుబ్రహ్మణస్వామి: **4.87**
గంధారేశ్వర ఆలయం: **1.87**
యామగానిపల్లె ధర్మరాజు ఆలయం: **4.13**
మల్లప్పకొండ మల్లేశ్వరస్వామి: **3.87**
శాంతిపురం మండలం కర్లగుట్ట ధర్మరాజుల దేవస్థానం: **5.34**
రాళ్లబూదుగూరులోని కోదండస్వామి: **7.85**
కుప్పం మండలం నూలుకుంట నరసింహస్వామి: **1.35**
బేటరాయస్వామి: **2.66**
ప్రసన్న తిరుపతి గంగమ్మ: **8.72**
పెద్దవంక కనకనాచమ్మ: **3.43**
రామకుప్పం సుబ్రహ్మణ్యస్వామి: **3.49**

- పనుల్లో వేగం పెంచి కుప్పాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ **అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ తెలిపారు.**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ఐఐటీ కూడళ్లు.. ఆహ్లాదకర లోగిళ్లు

ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు ఆహ్లాదకరంగా కనువిందు చేస్తున్నాయి. 500 ఎకరాల విస్తీర్ణంలో భవన సముదాయాలు ఉండటంతో వాటిని అనుసంధానం చేస్తూ నిర్మించిన కూడళ్లు ఆకట్టుకుంటున్నాయి. దక్షిణ, ఉత్తర ప్రాంగణాలకు మధ్యలో డైరెక్టర్, ఆచార్యుల నివాస సముదాయం, వ్యాయామశాలలు, తరగతి గదులు, వసతిగృహాలు ఉండటంతో ఇలా అందమైన రహదారులు ఏర్పాటు చేశారు. రోడ్లకు ఇరువైపులా, కూడలి వివిధ రకాల డిజైన్లు, పచ్చదనంతో ఐఐటీ ఆనంద నిలయంగా దర్శనమిస్తోంది. - న్యూస్‌టుడే, ఏర్పేడు

తెలుగు అకాడమీ

తిరుపతి కేంద్రంగా కాగితాల్లోనే కార్యకలాపాలు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి రాష్ట్రస్థాయి ప్రభుత్వ సంస్థ కేటాయించాలని నిర్ణయించారు. తిరుపతి కేంద్రంగా ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీని తిరుపతికి 2020 జూన్ 16న నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధి బాధ్యతల్ని తెలుగు అకాడమీకి అప్పగిస్తూ తిరుపతిలో తెలుగు, సంస్కృత అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతర్గత సమస్యలతో అకాడమీ ఏర్పాటులో జాప్యం చోటు చేసుకోగా.. 2022 జూన్ 1 ఎట్టకేలకు తిరుపతిలోని తుమ్మలగుంట మార్గంలో తితిదే గోశాలకు చెందిన భవనంలో ప్రారంభమైంది. వైకాపా ప్రభుత్వ పాలనలో అకాడమీని విజయవాడ నుంచి తరలింపు ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదు. దీంతో తిరుపతిలో అకాడమీ కాగితాలకే పరిమితమైంది.

ఉద్యోగులు విజయవాడలో..

అకాడమీని అధికారికంగా తిరుపతిలో ఏర్పాటు చేసినప్పటికీ అనధికారికంగా ఇప్పటికీ విజయవాడ నుంచే కార్యకలాపాలు జరుగుతున్నాయి.

స్థలాన్వేషణతో సరి

విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ఛైర్‌పర్సన్‌గా లక్ష్మీపార్వతిని గత ప్రభుత్వం నియమించగా ఆమె అకాడమీ భవన నిర్మాణ స్థలాన్వేషణకే పరిమితమయ్యారు.

వారు తిరుపతి వస్తే ఒట్టు

తెలుగు అకాడమీ కార్యాలయ నిర్వహణ కోసం కేటాయించిన రీసెర్చ్, సేల్స్, పరిపాలనాధికారులతో సహా 14 మంది ఉద్యోగులు తిరుపతిలోని కార్యాలయంలో ఇప్పటి వరకు అడుగు పెట్టిన దాఖలాలు లేవు.

అక్కడి నుంచి అటే..

విజయవాడలో పుస్తకాలను ముద్రించి వాటిని అక్కడి నుంచే రాష్ట్రంలోని అనంతపురం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు ప్రాంతీయ కేంద్రాలకు చేరవేసి విక్రయాలు సాగిస్తున్నారు. తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్‌గా నియమితులైన ఆర్.డి.విల్సన్ సైతం తిరుపతిలోని అకాడమీ ప్రధాన కార్యాలయాన్ని కన్నెత్తి చూడలేదు.

ఇంటర్ పాఠ్యపుస్తకాలకే పరిమితం

ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఇంటర్, డిగ్రీ, పీజీ, డీఎడ్, బీఎడ్, ఆధునిక తెలుగుబోధన, ఎంసెట్ పుస్తకాలతో పాటు వివిధ అనువాదాలు, మోనోగ్రాఫులు, జనరంజక గ్రంథాలు, వ్యాసావళి, పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు నిఘంటువులు, పరిపాలన న్యాయ పదకోశం వంటి 158కి పైగా ప్రచురణలు ముద్రించేది. ప్రస్తుతం కేవలం ఇంటర్, డీఎడ్, బీఎడ్, పాఠ్యపుస్తకాలు, పరిమిత సంఖ్యలో టెట్, డీఎస్సీ స్టడీ మెటీరియల్ మాత్రమే ముద్రించి సరఫరా చేస్తోంది.

● ప్రస్తుతం తిరుపతి ప్రాంతీయ కేంద్రం తరహాలో పనిచేసే అసిస్టెంట్ మేనేజర్, పొరుగుసేవల విధానంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్, ముగ్గురు సహాయకులే తిరుపతి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

భాషాభిమానుల ఆకాంక్షలివీ..

ఉమ్మడి రాష్ట్రంలో ఏటా రూ.250 కోట్లకు పైగా లావాదేవీలు జరిగే తెలుగు అకాడమీ, ప్రస్తుతం రూ.15 కోట్లకు మించలేదని అంటున్నారు. త్వరలో పాఠశాలల పాఠ్యపుస్తకాలు, డిగ్రీ, పోటీ పరీక్షల పుస్తకాలు, సివిల్స్‌కు సిద్ధం అవుతున్న వారికి అకాడమీ పుస్తకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో తెలుగు, సంస్కృత అకాడమీ వ్యవహారంపై స్పష్టతను భాషాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

వడమాలపేట ఎంపీపీపై వీగిన అవిశ్వాస తీర్మానం

మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మోహన్

వడమాలపేట, న్యూస్‌టుడే: వైకాపా ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అవిశ్వాస తీర్మానం కోరం లేకపోవడంతో వీగిపోయిందని తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ప్రకటించారు. వైకాపాకు చెందిన విజయలక్ష్మిపై అదే పార్టీకి చెందిన ఎంపీటీసీలు గత నెల 16న ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం కోసం వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండలంలో ఏడుగురు ఎంపీటీసీలు ఉండగా ఈ సమావేశానికి ఏఎంపురం, పత్తిపుత్తూరుకు చెందిన ఎంపీటీసీలు పుష్పలత, ప్రతిమ మాత్రమే హాజరయ్యారు. గంట సమయం ఇచ్చినా ఎవరూ హాజరుకాకపోవడంతో కోరం లేక అవిశ్వాసం వీగిపోయిందని ఆర్డీవో ప్రకటించారు. మాజీ మంత్రి రోజా తమ పార్టీ ఎంపీటీసీ సభ్యులను అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సమావేశానికి రప్పించుకోవడంలో విఫలమయ్యారు. మాజీ మంత్రిని వ్యతిరేకించి నలుగురు ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో ఆమెకు మండలంలో ఎదురుదెబ్బ తగిలినట్లైంది. కార్యాలయానికి వచ్చిన ఎంపీపీ విజయలక్ష్మి మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం వీగిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

'అభివృద్ధి చెందింది ప్రజలు కాదు.. రోజా కుటుంబం'

మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి

వడమాలపేట, న్యూస్‌టుడే: నగరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా రోజా చేసిందేమీ లేదని, ఆమె కుటుంబం మాత్రం పదేళ్లలో బాగా అభివృద్ధి చెందారని వడమాలపేట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వడమాలపేట చాలా ప్రశాంతమైన మండలమని, ఇక్కడి ప్రజలు రోజాను రెండుసార్లు మంచి మెజార్టీతో గెలిపించారన్నారు. రోజా పదేళ్లలో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. పార్టీ కార్యకర్తలు అనారోగ్యం పాలైతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చే డబ్బుల్లో 10శాతం కమీషన్ తీసుకొన్న చరిత్ర ఆమె కుటుంబానిదని విమర్శించారు. నిజాయతీగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను విమర్శించే అర్హత ఆమెకు లేదన్నారు.

ఈ మీటరు స్మార్ట్ గురూ..!

● ప్రయోగాత్మకంగా తొలుత వాణిజ్య, ప్రభుత్వ సర్వీసులకు ఏర్పాటు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సేవలు అందించడం.. పారదర్శకంగా బిల్లుల జారీ లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు తెచ్చాయి. జిల్లాలో తొలుత వాణిజ్య సర్వీసులు (200 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్తు వినియోగం), ప్రభుత్వ కార్యాలయాలకు వీటిని అమర్చే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఆపై గృహ వినియోగదారులకు అందుబాటులోకి తెస్తారు.

వాణిజ్య సర్వీసుకు అమర్చిన స్మార్ట్ మీటరు

● జిల్లాలో గృహసర్వీసులకు సంబంధించి 5,250 నియంత్రికలున్నాయి. ఫీడర్లు.. నియంత్రికల వారీగా ఎంత విద్యుత్తు సరఫరా అవుతోంది.. ఎంత వినియోగిస్తున్నారనే అంశంపై కచ్చితత్వం కొరవడింది. ప్రస్తుతం వీటి వద్ద స్మార్ట్ మీటర్లను శరవేగంగా అమర్చుతున్నారు. దీంతో విద్యుత్తు ఆడిట్(మదింపు) పక్కాగా జరగనుంది.

జిల్లాలోని గణాంకాలిలా..

వివరం	సర్వీసులు	స్మార్ట్‌మీటర్లు
వాణిజ్య	1,30,329	50,150
ప్రభుత్వ	15,022	11,850
గృ.ని	5,245	855

● గృ.ని: గృహ నియంత్రికలు

ప్రస్తుతం ఎవరికంటే..

ఏపీఎస్పీడీసీఎల్ డిస్కం పరిధిలో జిల్లాకు వంద మంది విద్యుత్తు ఉద్యోగుల సర్వీసులకు అమర్చాలని సీఎండీ శివశంకర్ ఆదేశించారు.

ప్రయోజనాలివీ..

● నెల కాగానే కచ్చితమైన రీడింగ్‌తో బిల్లు పంపిస్తుంది. ● ఏ సమయంలో ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నారో తెలుస్తుంది. ● రీ ఛార్జింగ్ (ప్రీపెయిడ్) విధానం అమలు చేస్తే.. ఆటో డిస్ కనెక్షన్ - ఆటో రీకనెక్షన్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

సాధ్యాసాధ్యాల పరిశీలనకు..

స్మార్ట్ మీటర్లను గృహ సర్వీసులకు అమర్చి.. సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు తొలుతగా సీఎండీ ఆదేశాలతో జిల్లాలో వంద మంది విద్యుత్తు ఉద్యోగుల సర్వీసులకు అమర్చనున్నాం. క్షుణ్ణంగా పరిశీలించి.. అందరినీ సంసిద్ధులను చేసి గృహసర్వీసులకు అమర్చుతాం. - ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ

లోపం సులభంగా కనిపెట్టేలా..

విద్యుత్తు సరఫరాలో లోవోల్టేజీ సమస్యలు ఉత్పన్నమైతే లోపం ఎక్కడుందో సిబ్బందికి తెలిసేది కాదు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే సంబంధిత నియంత్రిక (ట్రాన్స్‌ఫార్మర్)కు ఎంత లోడు వస్తుందో తెలుసుకునేందుకు అవకాశం లభిస్తుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు గుర్తించి కమాండ్ కంట్రోల్‌కు తెలియజేస్తుంది. దీని ఆధారంగా అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయొచ్చు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే సిబ్బందికి వెంటనే సమాచారం అందుతుంది.

రూ.36 లక్షల వంట సామగ్రి వితరణ

దాత మురళీకృష్ణ, మహేశ్వరి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో పెంచల కిషోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన భవనాన్ని నూతనంగా నిర్మించి ఇటీవల ప్రారంభించారు. అన్నదాన నిర్వహణకు అవసరమైన కుకింగ్ స్టీమింగ్, బాయిలర్లు, కిచెన్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన రూ.36 లక్షల విలువచేసే సామగ్రిని బెంగళూరుకు చెందిన మురళీకృష్ణ, మహేశ్వరి.. ఆలయ ఈవో పెంచల కిషోర్‌కు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో రష్యన్ దేశస్థులు

గంగాధరనెల్లూరు: స్థానిక అల్లియల్లమ్మ ఆలయంలో గురువారం రష్యన్ దేశస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ బృందం దక్షిణ భారత్‌లో పర్యటిస్తూ.. గురువారం సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారి సేవలో పాల్గొన్నారు. వీరికి ప్రధాన అర్చకులు ఆనంద్ అయ్యంగార్ తీర్థప్రసాదాలు అందజేశారు.

10న విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

చిత్తూరు విద్య: సీపీ బ్రౌన్ జయంతి పురస్కరించుకుని ఈ నెల 10న 'సీపీ బ్రౌన్-తెలుగు భాషా సేవ' అంశంపై పలమనేరులోని కళామందిరంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నామని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు తెలిపారు.

ఇనాం డీటీ పోస్టు తిరుపతికి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఇనాం డిప్యూటీ తహసీల్దార్ పోస్టును పరిపాలనా సౌలభ్యం నిమిత్తం తిరుపతి జిల్లాకు మార్చినట్లు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

'ఆ సెలవు రోజులకు పనిచేయాల్సిందే'

చిత్తూరు విద్య: మొంథా తుపాను కారణంగా పాఠశాలలకు నాలుగు రోజులు సెలవులు ఇవ్వగా వాటిస్థానంలో ఈ నెల, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో రెండో శనివారం విధిగా పనిచేయాలని డీఈవో వరలక్ష్మి పేర్కొన్నారు.

కల్తీ దీపాలు విక్రయిస్తే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

శ్రీకాళహస్తి: భక్తులకు కల్తీ నేతి దీపాలిచ్చే మోసగిస్తే చర్యలు ముక్కంటి ఆలయ భద్రతా సిబ్బంది దుకాణదారులను హెచ్చరించారు. 'నెయ్యి దీపం.. కల్తీ పాపం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి వారు స్పందించారు.

రండి.. ఆటాడుకుందాం

● సివిల్ సర్వీసు ఉద్యోగులకు ఆటవిడుపు ● 13న జిల్లా సాయి పోటీలు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: విధి నిర్వహణ ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు ఉపశమనం పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అఖిల భారత సివిల్ సర్వీసుల ఉద్యోగులకు ఏటా క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. ఉద్యోగుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం, వారిని ప్రోత్సహించడం కోసం ఈ నెల 13న చిత్తూరులోని మెసానికల్ మైదానంలో జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు చర్యలు చేపట్టింది. జిల్లాలో ప్రతిభ చూపినవారు ఈ నెల 19 నుంచి 22 వరకు విజయవాడలో జరిగే రాష్ట్ర సాయి పోటీలకు అర్హత సాధించనున్నారు. అర్హతగల సివిల్ సర్వీసుల ఉద్యోగులు జిల్లా సాయి పోటీల్లో పాల్గొనొచ్చని డీఎస్‌డీవో బాలాజీ తెలిపారు.

19 క్రీడాంశాలు..

అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, లాన్ టెన్నిస్, హాకీ, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, క్యారమ్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖోఖో, క్రికెట్, వెయిట్ లిఫ్టింగ్/పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, స్విమ్మింగ్, వాలీబాల్, యోగా, రెజ్లింగ్, నృత్యం/సంగీతం/షార్ట్‌ప్లే.

అర్హులు ఎవరంటే..

కేంద్ర ప్రభుత్వ పౌర ఉద్యోగులు, సాయుధ దళాల కార్యాలయంలో పనిచేసే పౌర సిబ్బంది, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విద్యాసంస్థలు/శారీరక శిక్షణ సంస్థల్లో పనిచేసే క్రీడా అధికారులు/క్రీడా బోధకులు. ● డిఫెన్స్ రంగంతోపాటు యూనిఫాం సర్వీసు ఉద్యోగులు అనర్హులు.

లైట్ మోటారు వెహికల్ డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థలో పురుషులు, మహిళలకు 'లైట్ మోటారు వెహికల్ కార్ డ్రైవింగ్'పై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, భోజనం, బస ఏర్పాట్లు సంస్థ ఉచితంగా కల్పిస్తోందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదో తరగతి చదివి 19-50 సంవత్సరాల లోపువారు అర్హులన్నారు. వివరాలకు 79896 80587, 94949 51289, 63071 17672లో సంప్రదించాలని ఆయన కోరారు.

జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపిక

రహమాన్ ఖాన్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బంగారుపాళ్యానికి చెందిన విద్యార్థి రహమాన్‌ఖాన్ జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి పలమనేరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పలమనేరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-19 విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న మధ్యప్రదేశ్‌లో జరిగే 69వ స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జట్టులో పోటీ పడనున్నాడు. ఈ విద్యార్థి గతేడాది జట్టులో అండర్ 17-లోనూ పాల్గొన్నాడు. జిల్లా వాలీబాల్ కార్యదర్శి సుదర్శన నాయుడు వద్ద శిక్షణ పొందాడని విద్యార్థి తండ్రి దావూద్‌ఖాన్ తెలిపారు.

తిమ్మాపురంలో బంగారం చోరీ

పుత్తూరు, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి నేపథ్యంలో నారాయణవనం మండలం సింగరికోనకు పట్టణ పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మణిరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం వెళ్లగా.. ఆ ఇంట్లో అర్ధరాత్రి చోరీ జరిగింది. మణిరెడ్డి రాత్రి మిద్దెపై గదిలో పడుకున్నారు. గురువారం ఉదయం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు తెరచి ఉండటాన్ని గమనించి చోరీ జరిగిందని గుర్తించారు. 55 గ్రాముల బంగారం అపహరణకు గురైనట్లు నిర్ధరించి తమకు సమాచారం ఇచ్చారని, కేసు నమోదు చేశామని ఎస్సై ఓబయ్య తెలిపారు.

అక్రమంగా విద్యుత్తు తీగలు అమర్చిన వ్యక్తి అరెస్టు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని బండ్లదొడ్డి గ్రామానికి చెందిన గోవిందప్ప, కుట్టి.. ఈ నెల మూడో తేదీన విద్యుత్తు తీగలు తగిలి మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో బండ్లదొడ్డి గ్రామానికి చెందిన నిందితుడు రామరాజు వన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంగా విద్యుత్తు తీగలు అమర్చినట్లు నిర్ధరించామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుడిని బలిజపల్లె క్రాస్ వద్ద అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

చిరుత దాడిలో దూడ మృతి

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం సమీపంలోని వడ్రాంపల్లెలో చిరుత దాడిలో ఓ ఆవుదూడ మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు.. కిషోర్‌కుమార్.. తన ఇంటి సమీపంలోని పొలం వద్ద దూడను బుధవారం రాత్రి కట్టి వెళ్లాడు. ఉదయం వచ్చి చూసేసరికి చిరుత దాడిలో అది మృతి చెందినట్లు గుర్తించారు. ఘటనా స్థలాన్ని డీఆర్వో కరణ్‌సింగ్ పరిశీలించారు. సమీప గ్రామస్థులు పొలాలకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కుక్కల దాడిలో జింక..

బిసానత్తం(గుడుపల్లె), న్యూస్‌టుడే: బిసానత్తం సమీపంలో మగ జింకపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. జింకకు తీవ్రగాయాలు కావడంతో గుర్తించిన గ్రామస్థులు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. వారు మండల పశు వైద్యాధికారి చంద్రశేఖర్‌తో అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఫారెస్టు కార్యాలయానికి తీసుకెళ్లినట్లు డీఆర్వో షమీర్‌బాషా తెలిపారు.

AMARA RAJA Gotta be a better way

అమరరాజ | ఎనర్జీ & మొబిలిటీ

అమర రాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

CIN: L31402AP1985PLC005305

రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట- కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 517520

కార్పొరేట్ ఆఫీసు: టెర్మినల్ ఎ, 1-18/1/AMR/NR, నానక్‌రామ్ గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032

ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com

వెబ్‌సైట్: www.amararajaeandm.com

ఫోన్: 91 (40) 23139000, ఫ్యాక్స్: 91 (40) 23139001

మధ్యంతర డివిడెండ్ కొరకు రికార్డు డేట్ ప్రకటన

కంపెనీల చట్టం 2013 సెక్షను 91 మరియు దాని కింద గల నిబంధనలు మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 42 ప్రకారం నోటీసు ఇవ్వబడేదేమంటే, నవంబరు 6 2025న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ జరిపిన తమ సమావేశంలో, ఆర్థిక సంవత్సరం 2025-26 కొరకు ఈక్విటీ షేర్ ఒక్కింటికి రూ5.40 (540%) మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు. సదరు మధ్యంతర డివిడెండ్‌ను స్వీకరించుటకు అర్హులైన వాటాదారులను నిర్ణయించుటకు అనగా రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్ ఆఫ్ కంపెనీలో తమ పేర్లున్న వారు లేదా వాటాల లబ్ధిదారు యజమానులుగా డిపాజిటరీస్ రికార్డులలో చేర్చుటకు రికార్డు తేది గురువారం, నవంబర్ 13, 2025.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

హైదరాబాద్ సం/- వికాస్ సభర్వాల్

నవంబరు 6, 2025. కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెంట్-లీగల్.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

CIN: L31402AP1985PLC005305

నమోదిత కార్యాలయం: రేణిగుంట – కడప రోడ్, కరకంబాడి, తిరుపతి– 517520, ఆంధ్రప్రదేశ్

ఫోన్: 91 (877) 2265000, ఫ్యాక్స్: 91 (877) 2285600.

ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com వెబ్‌సైట్: www.amararajaeandm.com

AMARA RAJA Gotta be a better way

30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధవార్షిక కాలానికి స్వతంత్ర మరియు ఏకీకృత ఫలితాల నివేదిక నుండి సంగ్రహం

రూ.కోట్లలో

వివరాలు	స్వతంత్ర ఫలితాలు						ఏకీకృత ఫలితాలు					
	ఈ తేదీతో ముగిసిన త్రైమాసిక కాలం			ఈ తేదీతో ముగిసిన అర్ధ వార్షిక కాలం		ఈ తేదీతో ముగిసిన వార్షిక కాలం	ఈ తేదీతో ముగిసిన త్రైమాసిక కాలం			ఈ తేదీతో ముగిసిన అర్ధ వార్షిక కాలం		ఈ తేదీతో ముగిసిన వార్షిక కాలం
	30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.09.2024	31.03.2025	30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.09.2024	31.03.2025
	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ అయినది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ కానిది	ఆడిట్ అయినది
కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం	3,388.18	3,349.92	3,135.83	6,738.10	6,267.02	12,404.89	3,467.02	3,401.06	3,250.73	6,868.10	6,513.78	12,846.32
సదరు వ్యవధికి నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల ముందు)	283.76	261.01	323.97	544.77	652.63	1,188.08	243.03	228.92	317.07	471.95	651.78	1,162.10
పన్నుకు ముందు వ్యవధికి నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత)	405.55	261.01	323.97	666.56	652.63	1,299.15	364.82	228.92	317.07	593.74	651.78	1,273.17
పన్ను తర్వాత వ్యవధికి నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత)	302.40	194.01	240.71	496.41	485.26	963.90	276.49	164.80	235.61	441.29	484.73	944.67
సదరు వ్యవధికి మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత లాభాలు/నష్టాలు మరియు పన్ను తర్వాత ఇతర సమగ్ర ఆదాయం కలిపి)	305.14	193.37	260.76	498.51	561.37	799.97	279.10	164.16	255.25	443.26	560.44	780.75
చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ. 1/- ఒక్కింటికి)	18.30	18.30	17.08	18.30	17.08	18.30	18.30	18.30	17.08	18.30	17.08	18.30
గత సంవత్సరపు ఆడిట్ చేయబడిన ఆస్తి అప్పుల పట్టీలో చూపిన విధంగా రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా)	-	-	-	-	-	7,359.97	-	-	-	-	-	7,370.83
ప్రతి వాటాకు వచ్చిన ఆదాయం (రూ. 1/- ఒక్కింటికి) (సదరు కాలానికి వార్షికీకరించబడలేదు) -బేసిక్ / డైల్యూటెడ్	16.52	10.60	13.15	27.12	26.51	52.66	15.11	9.00	12.87	24.11	26.48	51.61

గమనికలు: 1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సంగ్రహం పైన పేర్కొనబడింది. ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు (www.nseindia.com మరియు www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.amararajaeandm.com లో అందుబాటులో ఉంది. 2. 06 నవంబర్ 2025న జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ... ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.5.40/- (540%) మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు ... రికార్డు తేది గురువారం, 13 నవంబర్ 2025. 3. ... investor@cameoindia.com లేదా investorservices@amararaja.com ...

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

సం/- జయదేవ్ గల్లా

DIN: 00143610

ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ & CEO

ప్రదేశం: హైదరాబాద్

తేదీ: 06 నవంబర్ 2025

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నందు 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory వారికి మార్కెట్ చేయుటకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు డీలర్స్ కావలెను. సంప్ర: 93918 21488, 91580 80444.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

రంగంపేట, మోహన్‌బాబు కాలేజ్ ఎదురుగా, తిరుపతి మదనపల్లి హైవేకి 15 అ॥. దూరంలో 66 అంకణాల ప్లాట్ కలదు. వివరాలకు సం॥. 8008685569.

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి



B/W: రూ. 600

Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

బీఆర్‌నాయుడికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

సామాన్యుల చెంతకు శ్రీవారి సేవలు హర్షణీయం

కాణిపాకం: సామాన్యుల చెంతకు శ్రీవారి సేవలు తెచ్చిన ఘనత ఛైర్మన్ బీఆర్‌నాయుడికి దక్కిందని ఎమ్మెల్యే మురళీమోహన్ పేర్కొన్నారు. బీఆర్‌నాయుడు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడితో కలిసి గురువారం స్వామివారి జ్ఞాపికతో సత్కరించారు.

తహసీల్దార్‌గా షబ్బీర్ బాషా

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: నూతన తహసీల్దార్‌గా షబ్బీర్ బాషా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కలెక్టరేట్‌లోని లీగల్ సెక్షన్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం అమరావతి

చిత్రాలు గీసీ.. బహుమతులు పట్టి..

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత , ఎస్‌ఆర్‌ఎస్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో 7,8,9,10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో భానుప్రియ, జషిక, భువి, మహాత్మ, మాధవి, చెంచమ్మ నిలిచారు. వీరికి హెచ్‌ఎంలు అమరావతి, సునీత బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు పుష్ప, ఆశాదీపిక, సుధారాణి, రాజేశ్వరి, మోహన్‌కుమార్, సుచిత్రదేవి, ఆర్ముగం పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఆర్‌ఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సునీత

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: చిత్తూరు నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జగన్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మీనగర్ కాలనీలోని తన కార్యాలయంలో చిత్తూరు గ్రామీణ, అర్బన్ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. పీజీఆర్‌ఎస్‌లో వచ్చే సమస్యలు పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలన్నారు. ● ఒంటిల్లు కృష్ణాపురం గ్రామానికి చెందిన తెదేపా బూత్ కన్వీనర్ జశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఎమ్మెల్యే జగన్మోహన్.. జశ్వంత్ మృతదేహానికి నివాళులర్పించారు. ఆర్థిక సాయం అందజేశారు. **చిత్తూరు గ్రామీణ:** వర్షానికి చెర్లోపల్లె పంచాయతీ వెంకటప్పనాయుడు చెరువు నిండి, మొరవ పరవళ్లు తొక్కి సమీప పంట పొలాలు, రహదారులపై ఉద్ధృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే జగన్మోహన్ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: అపోలో ఆస్పత్రి సౌజన్యంతో గురువారం తూగుండ్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 103మంది రోగులు ఉచిత వైద్యపరీక్షలు పొంది మందులు తీసుకున్నారు. వైద్యాధికారి చిరంజీవిరెడ్డి, జిల్లా టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి జీవా పర్యవేక్షించారు.

చెరువులకు జలకళ

- ఆయకట్టు రైతుల్లో ఆనందం
- దెబ్బతిన్న చెరువులకు మరమ్మతులు
- రూ.30 కోట్లతో ప్రతిపాదనలు

పొంగి పొర్లుతున్న పెనుమూరు మండలం కేసీపల్లె వీరభద్రయ్య చెరువు

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా గత నెల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి అతి భారీ వర్షం కురుస్తోంది.. ఈ వర్షాలకు పలు మండలాల్లో చెరువుల్లోకి వరద చేరుతోంది.. ఈ వరద ఉద్ధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. జిల్లాలోని 4,122 చెరువులు, ప్రాజెక్టులకు నీరు చేరుతోంది.. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 1,450 చెరువులు నిండగా మిగిలిన వాటికి నీరు క్రమేపీ చేరుతోంది.. ఎన్టీఆర్ జలాశయం, కృష్ణాపురం ప్రాజెక్టులు ఇప్పటికే నిండిపోయాయి.. చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, నగరి నియోజక వర్గాలోని చెరువులు జలకళ సంతరించుకోగా.. వాటిలో అధిక శాతం చెరువులకు 75శాతం నీరు చేరింది.

అత్యధికంగా వెదురుకుప్పంలో..

ఇటీవలి భారీ వర్షాలకు గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలంలో అత్యధికంగా చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మండలంలో 158 చెరువులకుగాను.. 151 పొంగిపొర్లుతున్నాయి. మిగిలినవి 75 శాతం నీటితో కళకళలాడుతున్నాయి. పెనుమూరు మండలంలో 92 చెరువుల్లో 63 పొంగిపొర్లుతున్నాయి. గుడిపాలలో 87కుగాను.. 79 పూర్తి స్థాయిలో నిండాయి. మిగిలిన మండలాల్లోనూ వరద ఉద్ధృతికి తటాకాల్లో నీటి నిల్వలు పెరుగుతున్నాయి. ఫలితంగా ఇప్పటివరకు 25 నుంచి 75 శాతం వరకు నీరు చేరిందని జలవనరుల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

నియోజకవర్గాల వారీగా చెరువులు, పూర్తిగా నిండినవి, ఆయకట్టు వివరాలిలా..

నియోజకవర్గం	చెరువులు	పూర్తిగా నిండినవి	ఆయకట్టు (ఎకరాల్లో)
చిత్తూరు	173	155	7,516
గంగాధరనెల్లూరు	599	308	24,093
పూతలపట్టు	470	165	16,592
నగరి	121	34	10,645

పెరగనున్న ఆయకట్టు సాగు విస్తీర్ణం

వరుణుడి దయతో చెరువులకు జలకళ సంతరించుకోవడం, భూగర్భజలాలు వృద్ధి చెందడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఏళ్ల తరబడి నిండని చెరువులు సైతం పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఆయా ప్రాంత రైతులు, ప్రజలు సంబరపడుతున్నారు. రబీ సీజన్ ముందు జలకళతో మున్ముందు ఆయకట్టు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

128 చోట్ల గండ్లు..

చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, నగరి నియోజకవర్గాల పరిధిలో 128 చెరువులకు స్వల్పంగా గండ్లు పడ్డాయి. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నాం. చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనులకు రూ.33 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించాం. నిధులు రాగానే పనులు చేపట్టి పూర్తిచేస్తాం. ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు నీరు తప్పక అందించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం.

- మురళీకుమార్‌రాజు, ఈఈ, జలవనరుల శాఖ, చిత్తూరు డివిజన్

అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మినీ అంగన్‌వాడీ కార్యకర్తలను.. ప్రధాన అంగన్‌వాడీ కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేస్తూ వెలువడిన ఉత్తర్వులను ఆయన గురువారం తిరుపతిలోని తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు.. ఎమ్మెల్యేను సత్కరించారు. ఇన్‌ఛార్జి సీడీపీవో సంధ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు విజయకుమారి, మునికుమారి, పట్టణ తెదేపా అధ్యక్షుడు గాలి జీవరత్నం, ప్రధాన కార్యదర్శి ధనపాల్ పాల్గొన్నారు. **నిండ్ర:** మండల కేంద్రం నిండ్ర దళితవాడలో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే భానుప్రకాష్ పరామర్శించారు. మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు భాస్కర్, పరదేశి, శరవణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కార్తిక మాసం కృత్తిక సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చన నిర్వహించి చందనం, పుష్పాలు, ఆభరణాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, కార్యనిర్వహణాధికారి కృష్ణనాయక్ పాల్గొన్నారు.

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

విజయజపురం, న్యూస్‌టుడే: స్థానిక బీసీ వసతిగృహాన్ని నగరి ఆర్డీవో అనుపమ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న మరమ్మతులు పరిశీలించి విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టాలని సూచించారు. అనంతరం విజయపురం దళితవాడ ఓవర్‌హెడ్ ట్యాంకు, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దారు కార్యాలయంలో పీజీఆర్‌ఎస్‌పై అధికారులతో సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా వినతులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దారు కిరణ్, డీటీ అశోక్, ఇన్‌ఛార్జి వార్డెన్ చంద్రబాబు, నాయకులు రమేష్‌రాజు, బాలసుబ్రహ్మణ్యంరాజు, బాబుయాదవ్ పాల్గొన్నారు.

వసతిగృహంలో పరిశీలిస్తున్న ఆర్డీవో అనుపమ

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

బంగారుపాళ్యం: ఎంపికైన నిఖిల్, చరణ్‌సాయి, నందకిషోర్

కార్తీక్

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని మంగళపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు నిఖిల్, చరణ్‌సాయి, నందకిషోర్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ సురేష్ గురువారం తెలిపారు. వీరు ఈ నెల ఏడు, ఎనిమిది తేదీల్లో గుంటూరు జిల్లా వెలిగుండ్లలో జరిగే అండర్-17 ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. **శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే:** మండలంలోని గంగమ్మగుడి జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కార్తీక్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ అండర్-19 పోటీలకు ఎంపికయ్యాడని హెచ్‌ఎం కళావతి తెలిపారు. త్వరలో కోడూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొంటాడన్నారు. పీడీ లోకనాథం, హెచ్‌ఎం. . కార్తీక్‌ను అభినందించారు.

కురప్పల్లిలో దూడల పండుగ .. బంగారుపాళ్యం: కురప్పల్లిలో గురువారం దూడల పండగ ఘనంగా నిర్వహించారు. వాటికి పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. యువకులు దూడలను పరుగెత్తించారు.

7న మండల సర్వసభ్య సమావేశం.. గంగాధరనెల్లూరు: ఈ నెల ఏడో తేదీ శుక్రవారం ఉదయం పది గంటలకు ఎంపీపీ అనిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మనోహర్‌గౌడ్ తెలిపారు.

రైతులకు రుణ పంపిణీ

యాదమరి: మండల సహకార సంఘం ఛైర్‌పర్సన్ చిత్ర.. రూ.8 లక్షల రుణాన్ని లబ్ధిదారులైన రైతులకు గురువారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రుణం తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలన్నారు. సీఈవో గుణశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIII. ADDL. DISTRICT JUDGE,CHITTOOR
E. P. No. 45 of 2019
O.S.No. 60 of 2015

Between:
A.G. Sahadevan .... Decree holder
And:
V.S.Karthikeyan .... Judgement Debtor

AUCTION NOTICE

The property detailed here under is going to be auctioned in the court auction on **24.11.2025 in between 10.30 a.m and 5.00 P.M** in the above said court. Intending bidders are invited to participate in the auction.

SCHEDULE

Chittoor District – Chittoor Sub District – Chittoor Municipal Corporation - No. 74 Thimmasamudhram Revenue Village accounts- S.No. 152 in this extent Ac. 0. 23 cents ,S.No. 153-2 extent Ac. 1. 24 cents near Venganapalle

Item No.1- in this plot No.2 measuring
East to West : 50 feet, North to South : 46 feet
Within the following boundaries
East : Plot No. 11,West : 25 feet Road
North : Plot No. 3,South : 30 feet Road
Value of the D.Hr Rs. 8,50,000/-
Amin Value Rs. 25,30,000/-
Value of the Sub Registrar Rs. 7,80,000/-

Item No.2 in this plot No.7 measuring
East to West : 50 feet, North to South : 30 feet
Within the following boundaries
East : 30 feet Road, West : Plot No. 6, North :Kaluva
South : Plot No. 8
Value of the D.Hr Rs. 5,50,000/-
Amin Value Rs. 16,50,000/-
Value of the Sub Registrar Rs. 5,09,000/-

Item No.3 in this plot No.12
1st measuring : East to West : 50 feet, North to South : 30 feet
2nd measuring : East to West towards north 36 feet towards South 37 feet
North to South towards East 10 feet, towards West there is no extent Within the following boundaries
East : 30 feet Road, West : Plot No.1
North : 30 feet Road. South : Land of Darmalingam
Value of the D.Hr Rs. 6,00,000/-
Amin Value Rs. 16,50,000/-
Value of the Sub Registrar Rs. 5,24,000/-

Item No.4 in this plot No.17 measuring
East to West : 45 feet towards North 44 feet towards South, North to South :30 feet
Within the following boundaries
East : Land in Sy. No. 153 (part), West : 30 feet Road, North : Plot No. 18,South : Plot No. 16
Value of the D.Hr Rs. 7,00,000/-
Amin Value Rs. 14,85,000/-
Value of the Sub Registrar Rs. 6,71,000/-

Total value for above mentioned Items No. 1 to 4
Total Value of the D.HR.: Rs. 27,00,000/-
Total Amin Value : Rs. 73,15,000/-
Total value of the Sub Registrar :Rs. 24,84,000/-
Total Amin Value as per test warrant : Rs. 58,24,000 /-
EC:NIL

Sd/-**V.JAYA KUMAR,** Advocate for Decree Holder

వినికిడి పరికరాల పంపిణీ

చిత్తూరు(వైద్యవిభాగం): చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలోని డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్(డీఈఐసీ) విభాగంలో గురువారం దీన్ పయశ్ శ్రవణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు హియరింగ్ ఎయిడ్స్ పంపిణీ చేశారు. వినికిడి సమస్యలు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి.. అర్హత ఉన్న వారికి రూ.23 వేలు విలువ చేసే ఒక్కో పరికరాన్ని 20 మందికి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవితేజ మాట్లాడుతూ మొదటి దశలో 20 మందికి పరికరాలు పంపిణీ చేశామన్నారు. వైద్యులు దుర్గాప్రసాద్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీని నియమించండి.. ఐరాల: 12వ పే రివిజన్ కమిషన్ నియమించాలని జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సంఘ సభ్యత్వ నమోదును పొలకల, నాంపల్లె, బీరప్పచెరువు, ఐరాల, ఎం.పైపల్లె, అగరంపల్లె పాఠశాలలో చేపట్టి మాట్లాడారు. పురుషోత్తం, కిషోర్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రయాణికులను దుర్భాషలాడుతున్న కండక్టర్.. విజయపురం: నగరి-కనకమ్మసత్రం వెళ్లే ఆర్టీసీ బస్సులో మహిళా కండక్టర్ ప్రయాణికులను దుర్భాషలాడుతోందని విజయపురం మహిళలు ఆరోపించారు. గురువారం ఉదయం 10గంటలకు బస్సు నగరి నుంచి బయలుదేరే సమయంలో పన్నూరుకు చెందిన వృద్ధురాలిని ఆధార్ కార్డు చూపడంలో ఆలస్యం చేసిందని టికెట్ తీసుకోవాలని.. లేకుంటే చెప్పుతో కొడతానని నానామాటలు మాట్లాడిందని ఆరోపించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

వీధుల్లోకి వరద

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సంతపేట ఇంద్రానగర్‌లో వరద నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు కాలువల ద్వారా లోతట్టు ప్రాంతమైన ఇంద్రానగర్‌లోకి నీరు చేరింది. మోకాళ్లలోతు నీరు రావడమే కాక కొన్ని ఇళ్లల్లోకి సైతం చేరింది. బ్యాన్స్ హోటల్ సమీప చెరువులో నీటి మట్టం పెరగడంతో ఇటువైపు నీరు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. **న్యూస్‌టుడే, పాలసముద్రం:** మండలంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి మండలంలో పలుచోట్ల వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. వెంగళరాజుకుప్పం, కమ్మపాళ్యం, మహదేవపురం, టీవీఎన్‌ఆర్‌పురం గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో కల్వర్టుపై వర్షపు నీళ్లు ప్రవహించి పూర్తిగా రాకపోకలు నిలిచాయి. ఆరు గ్రామ పంచాయతీల ప్రజలు ఎక్కడికక్కడే నిలిచిపోయారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షపు నీరు నిలవకుండా ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఇంద్రానగర్‌లో ఇలా..

కల్వర్టుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

గాయపడిన మహిళ మృతి

చినపాపమ్మ (పాత చిత్రం)

కాణిపాకం : కాణిపాకం ఎస్సీవాడలో గత నెల 29న గ్యాస్‌బండ పేలిన ఘటనలో గాయపడిన మహిళ గురువారం మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు. . ఎస్సీవాడకు చెందిన భూలోకయ్య భార్య చినపాపమ్మ(54) ఇంటిలో గ్యాస్‌బండ పేలి గాయపడింది. ఆమెను చికిత్స నిమిత్తం వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరసింహులు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

వడమాలపేట : తిరుపతికి చెందిన ప్రభాకర్ పత్తిపుత్తూరు గ్రామం నుంచి 450 కేజీల రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బియ్యం స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేశామని ఎస్సై ధర్మారెడ్డి తెలిపారు.

బ్రేక్ ఫెయిల్ అయి నిలిచిన ఆర్టీసీ బస్సు

నిండ్ర, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎలకాటూరు మీదుగా పుత్తూరు-నగరి పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం తిరిగే ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ అవడంతో నగరి రూరల్ మండలం ఎం.కొత్తూరు మలుపు వద్ద ఆగింది. మలుపు వద్ద హారన్ పనిచేయక పోవడానికి గుర్తించిన డ్రైవర్.. అదే సమయంలో బ్రేక్ కూడా ఫెయిల్ అయినట్లు నిర్ధారణకు వచ్చారు. దీంతో చాకచక్యంగా బస్సును పక్కకు నిలిపేయడంతో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సురక్షితంగా బయటపడ్డారు.

దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తమ భూముల్లోని రాతికుసాల్ని దౌర్జన్యంగా తొలగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు మండలం టి.వేపనపల్లెకు చెందిన గుణశేఖర్, శంకర్‌రెడ్డి అభ్యర్థించారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ భూముల సమీప రైతులు పయనిరెడ్డి, శ్రీకాంత్, పరశురామరెడ్డి, శ్యామమూర్తి, కిరణ్ దౌర్జన్యంగా తమ భూమల్లోని రాతి కుసాల్ని తొలగించారన్నారు.

సారా స్వాధీనం.. నిందితుడి అరెస్ట్

కార్వేటినగరం: కొటార్వేడు హరిజనవాడకు చెందిన నరసింహులు వత్తులూరు వద్ద సారా తరలిస్తుండగా దాడి చేసి అతడి నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై రమేష్ తెలిపారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

నేడు పత్రాల పంపిణీ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలిక కార్యాలయంలో ఎన్టీఆర్ హౌసింగ్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. స్థలం ఉండి హౌసింగ్ పథకం మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

నేటి నుంచి తెదేపా సమన్వయ కమిటీ సమావేశాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఈ నెల 7 నుంచి 15 వరకు తెదేపా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌కుమార్, మంజునాథ్‌గౌడు తెలిపారు. 23 పంచాయతీల్లో జరిగే సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా వారు కోరారు.

తాత్కాలిక వంతెన ఏర్పాటు

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దఉప్పరపల్లెలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు ఉద్ధృతంగా ప్రవహించాయి. పలు దారులు, వంతెనలు తెగిపోయాయి. పెద్దఉప్పరపల్లె-బసవపల్లె మార్గంలో గార్గేయ నదిపై ఉన్న వంతెన తెగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్పందించిన అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు.

ఆకస్మిక తనిఖీ

సోమల, న్యూస్‌టుడే: జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ సూచించారు. స్థానిక పీహెచ్‌సీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలు పరిశీలించారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్షించారు.

సమస్యల పరిష్కారానికి పురమిత్ర

❖ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది ❖ ఇప్పటివరకు 736 పరిష్కారం

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలికల్లో ప్రజలకు పారదర్శకంగా సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల సమస్యలను సులువుగా పరిష్కరించేందుకు పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పౌర సేవలు పొందడానికి ఇకపై పుర కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. పురపాలక ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి 'పురమిత్ర' యాప్‌ను రూపకల్పన చేసింది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అయితే 150 రకాల సేవలు పొందే వెసులుబాటు కల్పించారు. జిల్లాలోని చిత్తూరు కార్పొరేషన్, నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు, పుత్తూరు పురపాలికల్లోని 1,41,436 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో ఇప్పటివరకు 18,514 మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోగా 736 సమస్యలను సైతం అప్‌లోడ్ చేసి పరిష్కరించుకున్నారు.

వివరాలిలా..
- కార్పొరేషన్: చిత్తూరు
- పురపాలికలు: పుత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు
- మొత్తం కుటుంబాలు: 1,41,436
- యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నవారు: 18,514
- ఇప్పటివరకు వచ్చిన సమస్యలు: 736

యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న అధికారులు

చిత్రం తీసి పంపితే

యాప్‌ను అత్యాధునిక సాంకేతికతో రూపొందించారు. వాయిస్ రూపంలో ఫిర్యాదు పంపినా అక్షర రూపంలో కనిపిస్తుంది. సమస్యలను చిత్రాలుగా తీసి అప్‌లోడ్ చేస్తే.. సంబంధిత విభాగానికి చేరుతుంది. నిర్ణీత గడువు లోపు అధికారులు పరిష్కరించాల్సి ఉంటుంది. సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారికి సమాచారం వెళ్తుంది. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తున్నామని.. సత్వర సేవలు అందించేందుకు దోహదపడే ఈ యాప్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని కమిషనర్ మధుసూదనరెడ్డి పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పలమనేరు, న్యూస్‌టుడే: ఇటీవల వరుస వర్షాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాతావరణం పూర్తిగా మారిపోయి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇలాంటి సమయంలో పలమనేరు యూపీహెచ్‌సీ వైద్యురాలు సురేఖ వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.



వైద్యురాలు సురేఖ

ఆహార జాగ్రత్తలు అవసరం

ప్రధానంగా తీసుకునే ఆహార విషయంలో జాగ్రత్తలు పాటిస్తే చాలా రోగాలు దరి చేరవు. వండిన ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే తినడం ఉత్తమం. ఆహారం వండటానికి ముందు ఆకుకూరలు, కూరగాయలను గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఆహారాన్ని నిల్వ ఉంచడం ఆపాలి.

వృద్ధులు, పిల్లలు

వాతావరణం చల్లగా ఉంటోంది. వృద్ధులు, పిల్లలు బయటకు రాకపోవడమే మంచిది. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు జాగ్రత్తలు పాటించాలి.

జ్వరమే అని అశ్రద్ధ వద్దు..

జ్వరమే కదా వచ్చింది అని అశ్రద్ధ చేయవద్దు. వీలైనంత త్వరగా సమీప ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. వైద్యులు సూచించిన మందులనే వాడాలి. సొంత వైద్యం మంచిది కాదు. అత్యవసరమైతే ఏఎన్ఎంలకు సమాచారం ఇవ్వాలి.

వేడినీరు తాగాలి..

ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ తరుణంలో ప్రజలు తప్పనిసరిగా వేడి నీటిని మాత్రమే తాగాలి. మున్సిపల్ నీటిని కూడా కాచి చల్లార్చిన తర్వాత తాగితే మంచిది. ఇంటి సమీపంలో మురుగు కాలువలు ఉంటే పారిశుద్ధ్య కార్మికుల సాకారంతో శుభ్రం చేయించాలి. ఇంటి పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచాలి.

శుభ్రత చర్యలు..

వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్లెలు, పట్టణాల్లో జ్వరాల సర్వే చేస్తున్నాం. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించి సూచనలు చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది సాకారంతో అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్, శుభ్రత చర్యలు చేపడతాం.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

సదుం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కేంద్ర బృందం అధికారులు పేర్కొన్నారు. గురువారం సదుం సీహెచ్‌సీ, చెరుకువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నడిగడ్డ ఆయుష్మాన్ భారత్ కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు ఇచ్చే పోషకాహారం, విద్యార్థులకు అందించే ఐరన్ మాత్రలు తదితర వివరాలు ఆరా తీశారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ నిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుధారాణి, జిల్లా క్షయ, లెప్రసీ అధికారి వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

సదుం సీహెచ్‌సీని పరిశీలిస్తున్న అధికారులు

సంక్షేమ పథకాలపై కళాజాత

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గురువారం రాళ్లబూదుగూరులో కళాజాతను ఏర్పాటు చేశారు. పేదరికం నిర్మూలన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. నాయకులు మణి, జయరాజ్, కుమార్, కార్యదర్శి శివశంకర్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

బైరెడ్డిపల్లె: గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యం పట్ల పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కమ్మనపల్లె గురుకుల బాలికల పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా వెంటనే చికిత్స అందించాలని సూచించారు. తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్యసేవలు అందించారు. ఎంఈవోలు జనార్దన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ సుమిత్ర, హెచ్ఈ కాంతమ్మ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి పద్మావతి

మాదంవారిపల్లెకు అందిన తాగునీరు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని దిగువపల్లె పంచాయతీ మాదంవారిపల్లెలో తాగునీరు అందలేదు. సమస్యపై 'ఈనాడు'లో 'చెరువులో బోరు.. అందని తాగునీరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి పవన్‌కుమార్ బోరు మోటారు, పైపులు బాగు చేసి గ్రామానికి తాగునీరందించారు.

పాఠశాలపై తొలగిన వేపచెట్టు

చౌడేపల్లె: మల్లిమాకులపల్లె ఉర్దూ పాఠశాల భవనంపై ప్రమాదకరంగా ఉన్న వేపచెట్టు సమస్యపై 'ఈనాడు'లో 'నిర్లక్ష్యం మానైంది' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గురువారం చెట్టును తొలగించారు.

బాగుపడిన పైపులైన్లు

చౌడేపల్లె: బోయకొండ యానాది పాళ్యంలో తాగునీటి పైపు లీకేజీ కావడంతో సమస్యపై 'ఈనాడు'లో 'నాసిరకం పైపులు.. నిర్లక్ష్యం లీకులు' శీర్షికన వార్త రావడంతో అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: పత్రపల్లెలో రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేసి మంచి నీటిని అందించాలి.- మంజునాథ్, పత్రపల్లె

సమాధానం: గ్రామంలోని రక్షిత మంచినీటి ట్యాంకును శుభ్రం చేయిస్తాం.- నరసింహులు, కార్యదర్శి

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని వినాయకనగర్ వద్ద కాలువల్లో పూడిక తీయాలి.
- ప్రసాద్, పలమనేరు

సమాధానం: కాలువల్లో పూడిక తీయడానికి చర్యలు తీసుకుంటాం.- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ హోటళ్ల నిర్వాహకులు రోడ్ల పక్కన వస్తు విక్రయాలు చేయడంతో ట్రాఫిక్ సమస్య ఉంటోంది.
- పార్థసారథి, కుప్పం

సమాధానం: ఆక్రమణలను తొలగించేలా సిబ్బంది ఆదేశిస్తాం.- శ్రీనివాసరావు, కమిషనర్

రోడ్డుపై చెత్త తొలగింపు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగాపురం వీధిలో కాంపాక్టు బిన్ల కారణంగా రోడ్డుపై పడిన చెత్తను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. వాహనంలో ఎక్కించే సమయంలో రోడ్డు మీద చెత్తను పడేస్తున్నారని 'ఈనాడు' లో మేమున్నాం మీకు తోడుగాలో వార్త ప్రచురితమైంది. ఆ మేరకు స్పందించారు.

స్పందనకు వందనం

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

సోమల, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసులు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు పేర్కొన్నారు. గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఏపీ, పశుగణాభివృద్ధి సంస్థ సాకారంతో మండలంలోని పేటూరులో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశు వైద్యాధికారిణి చందనప్రియ పశువులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.

రైతులకు పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఏడీ శ్రీనివాసులు నాయుడు

అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయండి

పలమనేరు, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు, కమిటీ ఛైర్మన్ రాజన్న ఎమ్మెల్యేను సత్కరించారు. పట్టణానికి 4 కి.మీ దూరంలోని 33 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ త్వరగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

డిప్యూటీ సీఎం పర్యటనపై సమీక్ష

పలమనేరు, న్యూస్‌టుడే: ఈ నెల 9న పలమనేరులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అధికారులతో గురువారం సమీక్షించారు. తన కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. డిప్యూటీ సీఎం ఉదయం 10 గంటలకు తిరుపతి నుంచి పలమనేరు చేరుకుంటారు. ముసలిమడుగు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ దగ్గర స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కుంకీల విన్యాసాలను పరిశీలించి.. అక్కడే కొన్ని మొక్కలు నాటుతారు. అనంతరం అధికారులతో సమీక్షించనున్నట్లు వివరించారు.

ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని సత్కరిస్తున్న అధికారులు

రక్షణ లేక.. పచ్చదనం హరింపు..!

శాంతిపురం మండలం సి.బండపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల రక్షణ గోడ నిర్మాణం పునాదులకే పరిమితమైంది. గత ప్రభుత్వంలో నాడు-నేడు ద్వారా చేపట్టిన ప్రహరీ పనులు నిధుల కొరత వల్ల పూర్తికి నోచుకోలేదు. దీంతో పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపునకు అవరోధం ఏర్పడిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పశువులు, ఇతర మూగజీవాలు మొక్కలను నాశనం చేస్తున్నాయన్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడ పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

చిన్న వర్షానికే చెరువులా..!

కుప్పంలో గురువారం ఉదయం మోస్తరు వర్షం కురిసింది. దీంతో జమిందారు పార్కు చెరువును తలపించింది. పార్కులో సేద తీరేందుకు వచ్చిన ప్రజలు బయటకు వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. వర్షం కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి ఉంటోందని శాశ్వత పరిష్కారం చూపాలని వాపోయారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. పార్కులో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

భారీ వర్షం.. కూలిన ప్రహరీ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ భారీ వర్షానికి కూలిపోయింది. బుధవారం సాయంత్రం నుంచి గురువారం తెల్లవారుజాము వరకు వర్షం కురిసింది. పాఠశాల వెనుక భాగంలో ఉన్న రాజు కాలువను గతంలో ప్రహరీ నిర్మించేందుకు అడ్డుగా ఉందని పూడ్చారు. నీటి ఉద్ధృతి ఎక్కువ కావడంతో ప్రహరీ కూలిపోయింది.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

నేలకొరిగిన చింతచెట్టు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని దిగువపల్లె పంచాయతీ మేలకలవారిపల్లెలో పాఠశాల పక్కనే ఉన్న చింత చెట్టు గురువారం మధ్యాహ్నం నేలకొరిగింది. ఆ సమయంలో చెట్టు కింద ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సుమారు మూడు గంటల పాటు ఆ మార్గంలో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్సై నాగేశ్వరరావు గ్రామస్థుల సాయంతో చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు.

నడవాలంటే ఇబ్బందే..!

పలమనేరులోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నడిచే దారి అధ్వానంగా ఉంది. ప్రధాన మార్గం నుంచి కళాశాల వరకు రోడ్డు దుస్థితికి చేరింది. అడుగుకో గుంతతో తేలిపోయిన కంకరతో నడవటానికి ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి కనీస మరమ్మతులైనా చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇదే దారిలో బాలికల గురుకుల పాఠశాలతో పాటు ఇరిగేషన్ కార్యాలయం కూడా ఉంది.

- న్యూస్‌టుడే, పలమనేరు

నంజంపేటలో పిచ్చికుక్క వీరంగం

సోమల, న్యూస్‌టుడే: నంజంపేటలో పిచ్చికుక్క గురువారం వీరంగం సృష్టించింది. గార్గేయ నది ఒడ్డున ఉన్న శివాలయానికి పూజలు చేసేందుకు వెళ్లిన పలువురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.

రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: మదనపల్లెలో ఈ నెల 16న నిర్వహించే మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి అశోక్ కోరారు. గురువారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో కరపత్రాలు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. నాయకులు శ్రీనివాసులు, శంకర, అఖిల్, గంగప్ప, జేవి నాగరాజ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి కన్నెపూజలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కంగుంది శివాలయంలో శుక్రవారం రాత్రి 7 నుంచి అయ్యప్పస్వామి కన్నెపూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రసాద్, అశ్వత్, నవీన్ గురువారం తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సదుం, న్యూస్‌టుడే: సదుం జ్యోతిరావుబాపులే గురుకుల బాలుర పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి భానుతేజ గురువారం తిరుపతి తారకరామ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో రాణించి జిల్లాస్థాయికి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాల్గొననున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ తెలిపారు.

భానుతేజ

పరుగు పందెంలో ప్రథమం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తిరుపతిలో జరుగుతున్న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్-17 పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో పుంగనూరు మండలం పూజగానిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.జగదీష్ ప్రథమస్థానంలో నిలిచాడని పీడీ ఉమ గురువారం తెలిపారు.

సొంత భవనాలు నిర్మించక..
అవస్థలు తీర్చక..!

✦ అద్దె గదుల్లో ప్రభుత్వ కార్యకలాపాలు
✦ శాశ్వత నిర్మాణాలు చేపట్టని అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: సొంత భవనాల్లేక, తాత్కాలిక అద్దె భవనాల్లో కాలం గడుపుతున్న ప్రభుత్వ కార్యాలయాల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం కొన్నింటికి శంకుస్థాపనలు చేసినా ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు. దాంతో కొన్ని కార్యాలయాలు సొంత భవనాలకు నోచుకోలేదు. తాత్కాలిక భవనాల్లో ఉన్న కార్యాలయాలకు వెళ్లడానికి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు.

పలమనేరులోని సబ్ ట్రెజరీ కార్యాలయం పట్టణంలోని ఓ అద్దె భవనంలో కొనసాగుతోంది. అది కూడా మొదటి అంతస్తులో నిర్వహిస్తున్నారు. ఆ కార్యాలయానికి ప్రతి నెలా విశ్రాంత ఉద్యోగులు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారు మెట్లు ఎక్కలేక నానా తంటాలు పడుతున్నారు. కార్యాలయానికి గతంలో తెదేపా ప్రభుత్వం మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద సొంత భవనం కోసం శంకుస్థాపన చేసింది. అప్పట్లో రూ.75 లక్షలతో భవన నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. అంతలోనే ఎన్నికలు రావడం.. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు.

అద్దె భవనంలో సబ్ ట్రెజరీ కార్యాలయం

ఇంకా ఎక్కడంటే..

❍ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని పట్టు పరిశ్రమ ఆవరణలోని చిన్నపాటి గదిలో నిర్వహిస్తున్నారు. అది కూడా ఏమాత్రం వసతుల్లేని పాడుపడిన గదిలో ఉండటం గమనార్హం. ఇందుకోసం నిర్మించిన భవనాన్ని ఆర్డీవో కార్యాలయానికి అప్పగించారు. ❍ వ్యవసాయ కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరడంతో పక్కనున్న భవనంలోకి మార్చారు. ❍ మండల మహిళా సమాఖ్య భవనంలోకి డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని మార్చారు. ❍ ఎక్సైజ్ భవనం కూడా అద్దె భవనంలోనే ఉంది. ❍ బీసీ బాలికల హాస్టల్ కూడా అద్దె భవనంలోనే చేపడుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

సబ్‌ట్రెజరీ కార్యాలయం కోసం సొంత భవన నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వ ఆమోదం రాగానే నిర్మాణం ప్రారంభిస్తాం.- **కిరణ్‌కుమార్, సబ్ ట్రెజరీ అధికారి, పలమనేరు**

పంటలపై ఆగని గజరాజుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట, అయ్యావాండ్లపల్లె, వెంకటదాసరిపల్లె పంచాయతీల్లో 16 ఏనుగులు పంటలపై బీభత్సం సృష్టించాయి. అయ్యావాండ్లపల్లె పంచాయతీ నల్లగుట్టపల్లె సురేంద్రరెడ్డి కొబ్బరి చెట్లు, వెంకటదాసరిపల్లె పంచాయతీ చెరకువారిపల్లె దామోదర్, టమాటా, దిన్నెబెస్తపల్లె వెంకటస్వామి వరి, బాలిరెడ్డిగారిపల్లె ప్రతాప్‌రెడ్డి, మునిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి మామిడి చెట్లు, మునిరెడ్డిగారిపల్లె దినకరరెడ్డి మామిడి చెట్లు ఇంకా పలువురి రైతులకు ఏనుగులు తీవ్రనష్టం కలిగించినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఏనుగుల కట్టడికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఏనుగుల దాడిలో ధ్వంసమైన కొబ్బరి చెట్టు

రోడ్డు ప్రమాదంలో యూపీ వాసికి గాయాలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం-క్రిష్ణగిరి జాతీయ రహదారిలో కుప్పం మండలం నడుమూరు అటవీ ప్రాంతంలో గురువారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన లారీ డ్రైవర్ కిషోర్‌దేవ్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుప్పం ఎస్సై బాబు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. లారీలను పక్కకు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

ప్రమాదంలో దెబ్బతిన్న లారీలు

జూదరుల అరెస్టు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాగానిపల్లె దిగువూరు సమీపంలో గురువారం జూదమాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి రూ.5,100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

కురప్పల్లిలో దూడల పండుగ ..

బంగారుపాళ్యం: కురప్పల్లిలో గురువారం దూడల పండగ ఘనంగా నిర్వహించారు. వాటికి పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. యువకులు దూడలను పరుగెత్తించారు.

పట్టుదలతో చదవాలి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులు కలలు సాకారం చేసుకునేందుకు పట్టుదలతో చదవాలని విశ్రాంత డీఎస్పీ సుకుమార్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత డీఎస్పీ మాట్లాడుతూ.. పట్టుదల, కృషితో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గల్లా గంగాధర్‌నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ

సోమల, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలలో ఆకతాయిల సమస్యను ప్రధానోపాధ్యాయుడు హేమసుధాకర్, ఉపాధ్యాయులు సూర్యప్రకాష్ సదుం ఏఎస్సై సత్యానారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆకతాయిల కట్టడికి సొంత నిధులు వెచ్చించి పాఠశాలకు నాలుగు సీసీ కెమెరాలను గురువారం అందించారు.

చౌకదుకాణాల్లో విస్తృత తనిఖీలు

కల్లూరు: పులిచెర్ల మండలంలోని పాళెం, మతుకువారిపల్లెలోని చౌక దుకాణాల్లో జిల్లా డీఎస్వో కార్యాలయం డీటీ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గురువారం విస్తృత తనిఖీలు చేపట్టారు. మొదట పాళెం చౌక దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక రేషన్ కార్డుదారుల ద్వారా బియ్యం పంపిణీపై వివరాలు ఆరా తీశారు. ఐదు నెలలుగా బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని కార్డుదారులు డీటీకి విన్నవించారు. పాళెం చౌక దుకాణంపై స్థానిక కార్డుదారులు డీఎస్వోకు ఫిర్యాదు చేయడంతో తనిఖీలు చేపట్టినట్లు డీటీ వివరించారు. రెండు చౌక దుకాణాల్లో అవకతవకలు జరగడంతో 6ఏ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

విచారణకు హాజరైన కార్డుదారులు

తహసీల్దార్‌గా షబ్బీర్ బాషా

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: నూతన తహసీల్దార్‌గా షబ్బీర్ బాషా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కలెక్టరేట్‌లోని లీగల్ సెక్షన్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు

గాయపడిన మహిళ మృతి

కాణిపాకం : ఎస్సీవాడలో గత నెల 29న గ్యాస్‌బండ పేలిన ఘటనలో గాయపడిన మహిళ గురువారం మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. ఎస్సీవాడకు చెందిన భూలోకయ్య భార్య చినపాపమ్మ(54) ఇంటిలో గ్యాస్‌బండ పేలి గాయపడింది. ఆమెను చికిత్స నిమిత్తం వేలూరు సీఎంసీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరసింహులు తెలిపారు.

మహారాజశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.116/2023
ఓ.యస్.నెం.16 ఆఫ్ 2008
పిటీషనర్స్/వాదులు: శ్రీ ఆర్.రెడ్డిక్రిష్ణ మరియు ఇంకొకరు
వర్సెస్
రెస్పాండెంట్స్ ప్రతివాదులు: శ్రీ కె.లక్ష్మన్న మరియు పగైరాలు
30 & 31వ రెస్పాండెంట్‌లకు పిటీషన్ నోటీసులు
31) జి.చిన్నవెంగమ్మ భర్త జి.కుమార్, నివాసం: మంగళంపేట రైల్వేస్టేషన్, పుచ్చలవాండ్లపల్లి, పులిచెర్ల మండలం, చిత్తూరుజిల్లా
పై పిటీషనర్లు/ వాదులు దాఖలు చేసిన పై దావాలో ఇంప్లీడ్ పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తము **21-11-2025**వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టులో **21.11.2025** వ తేదీన ఉదయం **10.30** గం॥లకు హాజరై మీ వాదనలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వ బడునని తెలియ జేయడమైనది.
"BY ORDER OF COURT"
కె.సుధాకరరెడ్డి, న్యాయవాది, పీలేరు

(c) eenadu

బాలికలు.. భళా

న్యూస్‌టుడే, పామర్రు

దిల్లీలో జరిగే సైన్స్ ఎక్స్‌పోజర్, ఎడ్యుకేషనల్ టూర్‌కు జిల్లా నుంచి నలుగురు విద్యార్థినులు అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. వీరు జిల్లా సైన్సు అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో బుధవారం విమానంలో దిల్లీ బయలుదేరారు. 8న తిరిగి రానున్నారు. పలు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలు, పోటీల్లో ప్రతిభ చూపడంతో వీరిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

దిల్లీ పర్యటనకు బయలుదేరిన జిల్లా విద్యార్థినులు

● **ఎంపిక ఇలా..:** విజ్ఞాన శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తి పెంచే సైన్స్‌ఫెయిర్‌లు, ఇన్‌స్పైర్ మనక్, జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్, ధీరూబాయి అంబానీ క్విజ్ పోటీలు, కౌశల్, సైన్సు డ్రామా తదితర అంశాల్లో ప్రతిభ చూపడంతో వీరికి అవకాశం వచ్చింది.

● **ఏం తెలుసుకుంటారు..:** నాసా ఇంజినీర్లతో ముఖాముఖిగా జరిగే సదస్సులో పాల్గొని రోదసీ విశేషాలు, స్టెమ్ ఎడ్యుకేటర్ గేబే ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర పరిశోధనల విషయాలు, సందేహాల నివృత్తి, పలు అంశాలకు సంబంధించి ప్రయోగాలు, సైన్సు సదస్సుల్లో పాల్గొంటారు. దేశ రాజధాని దిల్లీలో నెహ్రూ ప్లానిటోరియం, జాతీయ సైన్సు మ్యూజియం, రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్సు అండ్ కల్చర్ వంటి జాతీయ విజ్ఞాన సంస్థలను సందర్శిస్తారు.

● **ఎంపికైంది వీరే..:** కె.జ్ఞానపూర్ణాదేవి దీక్షిత, పైడికొండల రాజేశ్వరి (కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), ఎంహెచ్‌ఎస్.వి.అనూష (వీరవల్లిపాలెం ఉన్నత పాఠశాల, అయినవిల్లి మండలం), రాచకొండ సంజన నాగ సూర్య ప్రణవి (మహాత్మాగాంధీ పురపాలక ఉన్నత పాఠశాల, అమలాపురం)

ప్రత్యేక శ్రద్ధ పెడితే..

ఇక నుంచి అన్ని పాఠశాలల విద్యార్థులూ ముందుకు రావాలి. ప్రత్యేక శ్రద్ధ పెడితే విద్యార్థులు అనుకున్న రంగంలో బాగా రాణించగలుగుతారు.

- డా.షేక్ సలీంబాషా, డీఈవో

వందేమాతరం.. తరతరాల స్వరం

దేశ స్వాతంత్రోద్యమంలో వందేమాతరం గేయం ఆసేతు హిమాచలం పర్యంతం జనాన్ని ఏకం చేసింది. బంకించంద్ర చటర్జీ దీనిని రాసి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని ఓ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు 150 సంఖ్యలో ఒదిగి వందేమాతరం విశిష్ఠతను చాటి చెప్పారు.

-న్యూస్‌టుడే, మలికిపురం

ఆక్రముంచేస్తున్నారు!

ఇది అమలాపురం మండలం ఇందుపల్లి పరిధిలో అప్పర్ కౌశిక డ్రెయిన్. ఇందులో 800 మీటర్ల పొడవును ఆక్రమించారు. రెండు వైపులా గట్టు ఏర్పాటు చేసి మూడెకరాల పరిధిలో చెరువుగా మార్చేశారు.

న్యూస్‌టుడే, అల్లవరం

జిల్లాలో ముంపు నీటిని తీసుకువెళ్లే ప్రధాన, మధ్యస్థాయి కాలువలు పలుచోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆక్రమణదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో 1558 కిలోమీటర్ల పొడవున 263 వరకు వివిధ రకాల డ్రెయిన్లు ఉన్నాయి. 1.67 లక్షల ఎకరాల ఆకట్టు సాగులో ఇవి కీలకం. ఆక్రమణలకు గురికావడంతో రైతులు ఏటా ముంపు సమస్య ఎదుర్కొంటున్నారు.

385 డ్రెయిన్ల ఆక్రమణ

☛ అల్లవరం మండలంలో ప్రధాన డ్రెయిన్ లోయర్ కౌశిక ఎక్కడికక్కడ ఆక్రమణలకు గురైంది. గోడితిప్పలో అనధికారిక చేపల చెరువును చేశారు.

☛ మామిడికుదురు మండలంలో వాడపర్రు మీడియం డ్రెయిన్‌ను పాశర్లపూడి సమీపంలో చెరువులుగా మార్చు చేశారు.

☛ ముమ్మిడివరం పరిధిలో వృద్ధగౌతమి డ్రెయిన్‌పై కొంత మంది ఆక్రమణదారులు నివాసాలు నిర్మించినా అధికారులు పట్టించుకోవడం లేదు.

చర్యలు శూన్యం

మేజర్, మధ్యస్థాయి డ్రెయిన్లలో 385 వరకు ఆక్రమణలను అధికారులు గుర్తించారు. వారికి నామమాత్రంగా తాఖీదులు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. డ్రెయిన్లను రొయ్యల చెరువులుగా మార్పు చేశారు. వాటిని గ్రామాల్లోని సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ వేలం ద్వారా లీజు నిర్ణయిస్తున్నారు. మరికొన్ని చోట్ల నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలు నిర్మించినా కనీస చర్యలు లేవు.

ఈనాడు పరిశీలన

తాఖీదులు ఇస్తాం..

జిల్లాలోని అన్ని రకాల డ్రెయిన్లపై ఉన్న ఆక్రమణలు గుర్తించి వారికి తాఖీదులు ఇస్తాం. స్వచ్ఛందంగా తొలగించని వాటిని అధికారుల సమక్షంలో పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే జిల్లాలో 300కు పైగా ఆక్రమణలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

-కిశోర్, ఈఈ, డ్రెయిన్స్ విభాగం

సబ్ డివిజన్ల వారీ డ్రెయిన్ల పొడవు (కి.మీ.)

అమలాపురం	468
రాజోలు:	312
రామచంద్రపురం	378

జల.. లింగోద్భవం

-న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గొల్లప్రోలు గాంధీనగర్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జల్లు శివలింగం ఇది. నిరంతర గంగాభిషేకం నిర్వహించినట్లుగా జల్లు ఏర్పాటు ఆకట్టుకుంది. దీంతో పాటు 25 అడుగుల దివ్య శివలింగంతోపాటు సహస్ర లింగ దర్శనం (అద్దాల్లో ప్రతిబింబాలతో కలిపి) గురువారం భక్తులకు కల్పించారు.

రుచుల కుండపోత

ట్రెండ్‌కు అనుగుణంగా పూతరేకులు

కోనసీమ అంటే కట్టిపడేసే దృశ్యాలే కాదు. నోరూరించే రుచుల పసందు. ఆ రుచుల్లో ఆత్రేయపురం పూతరేకులది ప్రత్యేక స్థానం.

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పూతరేకులంటే పంచదార, బెల్లం ఎండు ఫలాలతో తయారు చేసేవే కాదు.. ఇంకా బోలెడు రకాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు తినేందుకు వీలుగా కాకరకాయ పొడి, కారంపొడి వేసి చుట్టిన పూతరేకులూ ఉన్నాయి. చిన్నపిల్లలు ఇష్టంగా తినడానికి చాక్లెట్ పౌడర్, బూస్ట్, హార్లిక్స్ చల్లినవీ లభిస్తాయి. ఇష్టంగా ఒక్క రోజులో తినేందుకు వీలుగా క్యారెట్, బీట్‌రూట్, తేనె జోడించి విభిన్న రుచుల్లో అందుబాటులోకి తెస్తున్నారు.

ఎక్కడికైనా ఇక్కడి నుంచే..

హైదరాబాద్, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో ఫంక్షన్లు జరిగేటప్పుడు వారి ఆహ్వానంపై వెళ్లి అక్కడే తయారు చేసి అందజేస్తున్నారు. వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చేవారు వేల మంది ఇక్కడ ఆగి పార్సిళ్లు తీసుకెళ్లుతుంటారు.

1200 మహిళా సంఘాలకు ఉపాధి

ఒక్క ఆత్రేయపురం మండలంలోనే 1200 స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పరిశ్రమపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. ఒక్కో మహిళ అమ్మకాల ద్వారా రూ.30వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం పొందుతున్నారు.

ఏటా రూ.6కోట్లు

ఒకప్పుడు ఇంటింటా.. ఊరూరా తిరిగి అమ్మకాలు జరిపే స్థాయి నుంచి ఆన్‌లైన్ వరకు వ్యాపారం చేరింది. తయారీ, విక్రయంలో మహిళలదే కీలక పాత్ర. సినీ, ఇతర ప్రముఖులు, వివిధ సంస్థలకు ఇక్కడి నుంచే పూతరేకుల పార్సిళ్లు వెళ్తుంటాయి. ఆర్టీసీ, రైల్వే, విమాన కార్గోల ద్వారా ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఏటా రూ.6 కోట్ల వరకు లావాదేవీలు సాగుతున్నాయి.

పదిన్నరైనా.. పని గుర్తురాలే!

కాట్రేనికోన మండల కేంద్రంలో కొందరు గ్రామసచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావడం లేదని కొన్నాళ్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ రెండు సచివాలయ కార్యాలయాలు కలిసి ఉన్నాయి. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో ఓ వ్యక్తి పని నిమిత్తం అక్కడికి వెళ్లగా పంచాయతీ కార్యదర్శి మినహా మిగిలిన వారెవరూ లేరు. ఆయన ఫొటో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్ అయింది. విషయం తెలుసుకున్న ఎంపీడీవో వెంకటాచలం అక్కడికి వెళ్లి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఆలస్యంగా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

-న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఫీడింగ్ ట్రాలీని గడ్డర్ ట్రాక్‌పై పెడుతున్న సిబ్బంది

సాకారం కానున్న కల

కీలక దశలో వంతెన పనులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వశిష్ఠ గోదావరి నదికి మధ్యలో ఉన్న లంక గ్రామాల ప్రజల కోసం జి.పెదపూడిలంక సమీపంలో గోదావరి నదిపై రూ.71.43 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులు జోరుగా సాగుతున్నాయి. కీలకమైన పీయస్సీ గడ్డర్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. వీటిని పునాదులపైకి తీసుకెళ్లేందుకు భారీక్రేను సహాయంతో ట్రాక్‌పై ఉంచారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో లోడు నేరుగా పునాదులపై పడకుండా ఈ బేరింగ్‌లు కీలకంగా పనిచేస్తాయి. ఇదీ అందుబాటులోకి వస్తే ఊడుమూడిలంక, బూరుగులంక, అరిగెల వారి పేట, జి.పెదపూడికి ప్రయోజనం కలుగుతుంది. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి.

ఈనాడు మీ తోడు

ఆ రోజూ వస్తుందోచ్..

న్యూస్‌టుడే, రాజానగరం

ఉమ్మడి జిల్లా వాసులు ఇక జూ పార్కు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. రాజమహేంద్రవరం శివారులో

త్వరలో ఇటు సఫారీ.. అటు విహారం

దీని ఏర్పాటు కోసం అడుగులు పడుతున్నాయి. వర్చువల్ జూ సఫారీని ఏర్పాటు చేయనున్నారు. దివాన్‌చెరువు పరిధిలో ఇప్పటికే మహా పుష్కరవనం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వస్తున్న వారితో మంచి ఆదరణ లభిస్తోంది. దీనికి సమీపంలోనే దివాన్ చెరువు నుంచి రాజానగరం వైపు వెళ్లే దారిలో జాతీయ రహదారికి కుడివైపున 500 ఎకరాలు, ఎడమవైపున 250 ఎకరాల అటవీ భూమి ఉంది. ఈ ప్రకృతి వనరులను ఆహ్లాద భరితంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కార్యాచరణ రూపొందిస్తున్నారు.

జూ విస్తీర్ణం: 500 ● అధునాతన నగరవనం: 250 (ఎకరాల్లో..)

మరో నగరవనం..

250 ఎకరాల్లో సరికొత్త హంగులతో నగరవనం ఏర్పాటు చేయనున్నారు. ఇందులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల ఆటలకు పార్కు, ఫుడ్ కోర్టు, వెదురు ప్లాంటేషన్, జిప్ లైనర్, బర్డ్ ఎన్‌క్లోజర్ తదితరాలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ ఏడాదే పనులు ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

కళ్లముందు కదలాడే అనుభూతి

500 ఎకరాల్లోని తూర్పు అభయారణ్యంలో జంతు ప్రదర్శనశాల, వర్చువల్ జూ సఫారీ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ప్రత్యేక కళ్లద్దాలు సిద్ధం చేస్తారు. పర్యాటకులు వాటిని ధరించి వాహనంలో వెళ్తుండగా.. చుట్టూ జంతువులు వెళ్తున్న అనుభూతి కలుగుతుంది. దీనిని వచ్చే ఏడాది ప్రారంభించవచ్చునని చెబుతున్నారు.

8న డీఆర్సీ సమావేశం

అమలాపురం కలెక్టరేట్: జిల్లాస్థాయి సమీక్షా సమావేశం ఈ నెల 8న కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. అన్ని శాఖల అధికారులు సన్నద్ధం కావాలన్నారు. తమ శాఖల పరిధిలో నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర కార్యకలాపాల సమగ్ర నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

అవగాహనే.. ఆయువు

ఆందోళన కలిగిస్తున్న క్యాన్సర్ కేసులు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినా.. కొన్ని రకాల వ్యాధులు ఇంకా భయపెడుతూనే ఉన్నాయి. అందులో క్యాన్సర్ ముందు వరుసలో ఉంటుంది. ఈ వ్యాధి తీవ్రత పెరగడానికి ప్రజల్లో అవగాహన లోపించడం, బాధితుల్లో ఆత్మవిశ్వాసం కొరవడటంతో ఎక్కువ నష్టం జరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. నేడు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా కథనం.



జిల్లాలో నిర్ధారణ పరీక్షలు..

జిల్లాలో 11.28 లక్షల మందికి వివిధ సందర్భాల్లో నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 965 మంది బాధితులు ఉన్నట్లు తేలింది. వ్యాధి ప్రాథమిక నిర్ధారణ జరిగిన తర్వాత కాకినాడ జీజీహెచ్‌లోని పీఓయూలో(ప్రివెంటింగ్ అంకాలజీ యూనిట్)కు రిఫర్ చేస్తున్నారు. భయం, ఆందోళన కారణంగా కొందరు అక్కడికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. దీంతో వ్యాధి ముదిరి చివరి దశలో ఆసుపత్రుల్లో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. బాధితులు వైద్యుల సూచనలు పాటిస్తూ.. ఆత్మవిశ్వాసంతో జీవనం సాగిస్తే క్యాన్సర్‌పై విజయం సాధించవచ్చని సూచిస్తున్నారు.

తొలి దశలో గుర్తింపే కీలకం

క్యాన్సర్‌పై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి. వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు ఇటీవల పెద్ద ఎత్తున నిర్ధారణ పరీక్షలు నిర్వహించాం. క్యాన్సర్ కొందరికే వస్తుంది.. నాకు రాదు.. అనే అపోహలను వీడి క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తొలి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. బాధితులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.

-డా.సుమలత, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్

నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు

అమలాపురం గ్రామీణం: అతివేగంతో పాటు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే లైసెన్సు రద్దు చేస్తామని జిల్లా రవాణాధికారి డి.శ్రీనివాసరావు హెచ్చరించారు. అమలాపురం ఆర్టీసీ డిపోలో అద్దె బస్సుల డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. బస్సుల్లో కుటుంబసభ్యుల ఫొటోలు ఉంచుకుంటే జాగ్రత్తలు గుర్తుకొస్తాయన్నారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజారవాణాధికారి రాఘవకుమార్ అన్నారు. ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందించారు. డిపో మేనేజర్ డీఎల్ఎన్ శర్మ, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి ప్రతిమాకుమారి పాల్గొన్నారు.

డ్రైవర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న శ్రీనివాసరావు, రాఘవకుమార్

కొబ్బరి ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం

అల్లవరం: కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో క్వాయర్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు ఉందని, రైతులు కాయలే విక్రయిస్తున్నారన్నారు. డొక్కల ద్వారా ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించి ప్రోత్సాహం అందిస్తామన్నారు. శాస్త్రవేత్త సురేష్‌కుమార్, రాజా, సుభాష్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

పీత.. ఓ ఊరి కథ

మడ అడవుల్లోకి పడవపై పీతల వేటకెళ్లి వస్తున్న మత్స్యకారులు

న్యూస్‌టుడే, తాళ్లరేవు

పీతలకు పెట్టింది పేరు తాళ్లరేవు మండలం పెదవలసల. ఊరంతా వీటి వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తెల్లవారుజాము నాలుగు గంటలకే పడవపై కోరింగ అభయారణ్యంలోని మడ అడవుల్లో వేటకు బయలు దేరతారు. పూర్వీకుల నుంచి ఇదే వృత్తిని కొనసాగిస్తున్నారు. మడ చెట్లు, పాయల చెంతన ఉండే పీతలను ఇట్టే గుర్తిస్తారు. ఏ బొరియలో ఎంత సైజు పీత ఉంటుందో చెప్పేస్తారు.

గ్రామం	పెదవలసల
మత్స్యకారులు	400 మంది
పీతలు వేటాడేవారు	90 శాతం
దొరికే పీతల బరువు	100- 190 గ్రా..
కేజీ ధర:	రూ.250
200 గ్రా.. సైజు కేజీ ధర:	రూ.350
రకాలు:	గుడ్డు, మగ, ఆడ, కన్నె

ఇక్కడి నుంచే మూడు జిల్లాలకు..

పీతల అమ్మకానికి పెదవలసలలో ప్రత్యేక మార్కెట్ ఉంది. ఇక్కడి నుంచే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలు మూలల చేపల మార్కెట్లలో విక్రయించేందుకు మహిళలు తీసుకెళ్తారు. భారీ మొత్తంలో కాకినాడ పోర్టుకు అక్కడి నుంచి కోల్‌కతా మీదుగా చైనా తరలిస్తారు. ఒక్కో మత్స్యకారుడు రోజుకు రూ.500-900 వరకు సంపాదిస్తారు. ఒక పడవపై పది మంది వరకు వెళ్తారు.

పెదవలసల మార్కెట్‌లో పీతల విక్రయం

నేడు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ మహా కుంభాభిషేకం

కాకినాడ, భానుగుడి వద్ద గల "అయ్యప్పస్వామి దేవాలయ" మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించబోతున్న మా గురువుగారైన "శ్రీ వేలు గురుస్వామి" గారు మరియు నాట్యాచార్య డా॥ కృష్ణకుమార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఈ దేవాలయ ఆవరణలో శ్రీ వారాహి అమ్మవారిని, స్పటిక శివలింగాన్ని ప్రతిష్టిస్తున్నారు.

ఇట్లు
పిల్లి కృష్ణకళ్యాణ్
శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, అధ్యక్షులు

(c) eenadu

మూర్తిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

నావికాదళ శిబిరానికి ప్రాతినిధ్యం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: కోనసీమ ఎస్‌కేబీఆర్ కళాశాలలో నావెల్ విభాగం-6కు చెందిన విద్యార్థి కె.వి.బి.ఎస్. మూర్తి ఒడిస్సా డిస్ట్రిక్ట్‌మెంట్ శిబిరంలో కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించినట్లు కెప్టెన్ డాక్టర్ ఎ.వి.ఎస్.శర్మ గురువారం తెలిపారు. బీకాం మూడో సంవత్సరం చదువుతున్న మూర్తి కెన్యా, సౌత్ ఆఫ్రికా తదితర దేశాల్లో సెప్టెంబర్ 8 నుంచి నవంబర్ 2 వరకు జరిగిన నావికాదళ శిబిరంలో పాల్గొన్నాడని వెల్లడించారు. కళాశాల కరస్పాండెంట్ నడింపల్లి సుబ్బరాజు, కార్యదర్శి బి.అచ్యుతరావు, పాలకవర్గ సభ్యులు డి.ఎస్.ఎన్.రాజు, ఏవో ఎ.వెంకటపతిరాజు, ప్రిన్సిపల్ వి.వి.సుబ్బారావు అభినందించారు.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీ ఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన పూజలు, దర్శనాలు ప్రారంభం. 11 గంటలకు నిత్య కల్యాణం, 12 గంటలకు అర్చన ● 1 గంట నుంచి విరామం, 4 నుంచి మళ్లీ దర్శనాలు ప్రారంభం ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం. ● 8 గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ప్రయోజన సమాచారం

3న ధీరూభాయ్ అంబానీ క్విజ్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని రిలయన్స్ సంస్థ సీఎస్ఆర్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేడ్కర్ భవన్‌లో డిసెంబరు 3న ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిధిలో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి రవాణా ఖర్చులు చెల్లిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు 0884-3577222, 63022-23156 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జర్మనీలో ఉద్యోగావకాశాలు

రాజోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఐఈఎస్ సంస్థల సహకారంతో జర్మనీలో ఎలక్ట్రికల్ ఉద్యోగాల కోసం అభ్యర్థులు ఈ నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ జిల్లా అధికారి డి.హరిశేషు తెలిపారు. రెండు సంవత్సరాల ఐటీఐ లేదా మూడు సంవత్సరాల ఎలక్ట్రికల్ గ్రూపులో ఉత్తీర్ణత సాధించి, 30 సంవత్సరాల వయసు, రెండేళ్ల అనుభవం కలవారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.2.60 లక్షల నుంచి 2.70 లక్షలు జీతం ఉంటుందన్నారు. ఇతర సౌకర్యాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 99888 53335, 80991 83854 నంబర్లను సంప్రదించాలన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ జూ॥ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.200/25 O.S.No.379/25

Between:

మల్లిడి చెల్లారెడ్డి, S/o సత్రెడ్డి, వ్యవసాయం, 44 సం॥లు, కొమరిపాలెం(గ్రా), బిక్కవోలు (మం) ...పిటిషనర్/వాది

మరియు

1. కాకి గోవిందరాజు, S/o అప్పారావు, వ్యాపారం, 41 సం॥లు, డో.నెం.2-36, శివల (గ్రా), పామర్రు (మం), కోనసీమ జిల్లా 1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది

2. కాకి శ్రీనివాసు, S/o అప్పారావు, వ్యాపారం, 43 సం॥లు, డో.నెం.2-36, శివల (గ్రా), పామర్రు (మం), కోనసీమ జిల్లా. 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది

పబ్లిక్ నోటీసు

పై నెంబరు దావా సెటిల్‌మెంట్ దస్తావేజు Dated: 22-04-2025 దస్తావేజు నెం. 1805/25, SRO, ద్రాక్షారామ. రద్దు నిమిత్తం వాది మరియు వాది ఇతర బాకీదార్ల తరఫున పై కోర్టులో దావా దాఖలు చేసినారు. అనగా దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించి నది గాన, కాకి గోవిందరాజు బాకీదార్లు ఎవరైనా ది. 21-11-25న ఉదయం గం.10.30 ని॥లకు స్వయముగా గాని, లాయర్ గారి ద్వారా గాని పైకోర్టు నందు హాజరుకావచ్చు.

షెడ్యూల్ ఆస్తి

సర్వే నెంబర్ 89లో డో.నెం.2-129 తీసివేయగా ఏర్పడ్డ ఖాళీ స్థలం 142.63 చ॥గ॥ 2వ బ్లాకులో ఉన్న ఖాళీ స్థలానికి సరిహద్దులు.

తూ: అ.32 సూరంపూడి వెంకట్రావు గారి గోడ మరియు రోడ్; ప: అ.33 సిమెంట్ రోడ్; ఉ: అ.39'.6" యిళ్ళ దుర్గమ్మ గారిల్లు; ద: అ.39'.6" బొక్కా పాపారావు గారి గోడ.

సమస్త ఈజిమెంట్ హక్కులు, నీటి వనరులు, దారి మార్గములతో సహా.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కె.వి.సుబ్బారెడ్డి, కె.భానుశిరీష

రామచంద్రపురం, ది.05-11-2025. వాది తరఫు అడ్వకేట్స్, 99490 35905

దేవదాయ-ధర్మదాయ శాఖ

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం

అయినవిల్లి (గ్రా) & (మం.), డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533211

ఆర్.సి.నెం.ఎ1/142/2025 తేది: 05-11-2025

'ఇ' ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్ ప్రకటన

Dr. B.R.Ambedkar కోనసీమజిల్లా, అయినవిల్లి మండలం & గ్రామం, శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానం నందు వార్షికముగా జరుగు సప్తనదీ జలాభిషేక లక్ష కలముల వితరణ మహోత్సవం-2026నకు అవసరమగు 2,00,000 కలములు కొనుగోలు నకు ఇ-టెండర్/ సీల్డుటెండర్ ది.20-11-2025 తేది. గురువారం మ. గం.2.00లకు దేవస్థానం కార్యాలయం, అయినవిల్లి వద్ద దేవదాయ ధర్మదాయశాఖ అధికారులు సమక్షములో నిర్వహించబడుచున్నది.

వ. నెం.	కలములు వివరములు	ఇ-టెండర్ దాఖలు కొరకు వివరములు	బిడ్ డాక్యుమెంట్ వివరములు	బాక్స్ టెండరు వివరములు	టెండర్ డిపాజిట్
1.	HAUSER XO BLUE BALL PEN 2,00,000	http://tender.apeprocurement.gov.in లాగిన్ అయి A.P. endowments Department నందు Circle: Sri Vighneswara Swamy Temple, Ainavilli నుండి టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చును.	ది.06.11.2025 ఉ.10.00 గం.ల నుండి ది.20-11-2025 మ.12.00గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును ది.20-11-2025 మ.12.30గం.లకు టెండరు ముగింపు ది.20-11-2025 మ.4.00 గం.లకు e-టెండరు తెరుచుసమయం	ది.20-11-2025 మ.2.00 గం.ల లోపు టెండరు వేయవలెను. ది.20-11-2025 మ.3.00గం.లకు టెండరు తెరుచు సమయం	25,000/-

ఇతర వివరములకు సంప్రదించవలసిన నెం. 94902 25812 / 94910 00203

aptemples.ap.gov.in, email: eoainavilli@gmail.com

స్థలం: అయినవిల్లి, సం/- సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

తేది: 05/11/2025.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

రావులపాలెం బ్రాంచ్, రావులపాలెం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఈ వేలం ద్వారా వాహనము అమ్మకం https://www.bankofbaroda.in/e-auction.htm

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమగుటచే బ్యాంక్ వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలు చేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనమును తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత / హామీదారు పేరు & చిరునామా	హైపోథికేటెడ్ చరాస్తులు / మెషినరీ తయారీ - మోడల్ మొ॥లగు యొక్క నిల్వలు వివరములు	తేది.09.05.2025 నాటికి బకాయి మొత్తం
శ్రీ నెలపూడి శ్రీను, 7-94, పెదపేట, పలివేల, కండ్రిక, కొత్తపేట మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533229.	VEHICLE NO: AP39VA2229 MAKE : TATA MOTORS LIMITED MFG YEAR: 2023 MODEL: TATA LPT 3525 BSVI	రూ.32,11,038.35 పై తేది.09.05.2025 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు

రిజర్వు ధర : రూ.26,00,000/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) + వర్తించు జీఎస్‌టీ

ధరావత్తు : రూ.2,60,000/- (అక్షరాల రెండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)

వేలం జరుగు ప్రదేశం : బ్యాంక్ ఆఫ్ బరోడా, రావులపాలెం బ్రాంచ్, రావులపాలెం నందు, వేలం తేది : 24.11.2025, సమయం : మ.02.00 గం॥ల నుండి సా.6.00 గం.ల వరకు. బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-., ఆసక్తి గల కొనుగోలుదారులు / బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది.10.11.2025 నుండి 21.11.2025 వరకు (ఈ తేదీ లోపు) ఉదయం గం.10.00 ల నుండి సాయంత్రం గం.4.00ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. ధరావత్తు మొత్తం: "బ్యాంక్ ఆఫ్ బరోడా" రావులపాలెం బ్రాంచ్, రావులపాలెం, ఖాతా నెం.82540015181219, IFSC Code: BARB0VJRAVU (ఐదవ అక్షరం సున్నా), ద్వారా జమ చేయవచ్చును. పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు దరఖాస్తు బ్యాంక్ వారి యొక్క వెబ్‌సైట్ www.bankofbaroda.co.in మరియు బ్రాంచ్ నందు కూడా అందుబాటులో ఉంది మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm మరియు ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com నందు అప్‌లోడ్ చేయబడినది. మరియు బ్రాంచ్ నందు కూడా లభించును. కావున దయచేసి గమనించగలరు. ఇతర ఏమైనా సమాచారము కొరకు బ్రాంచ్ సెల్ : 9347524358 నందు సంప్రదించగలరు. సందేహాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 8291220220 మరియు మెయిల్ ఐడి support.BAANKNET@psballiance.com. వాహనం రిజిస్ట్రేషన్ (FRC) బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును.

గమనిక : గోడౌన్ అద్దెను విజయవంతమైన బిడ్డరు చెల్లించవలెను.

తేది: 06-11-2025, ప్రదేశం: రావులపాలెం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ముర్రమూల నుంచి నడిగాడి వైపు మర పడవలో వస్తున్న విద్యార్థులు, ప్రజలు

సముద్రంలోకి 1,84,812 క్యూసెక్కుల జలాలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న మోస్తరు వర్షాలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్దకు ఇంకా స్వల్పస్థాయిలో వరదనీరు చేరుతుంది. గురువారం సాయంత్రం ఆరు గంటలకు బ్యారేజీ నుంచి సముద్రంలోకి 1,84,812 క్యూసెక్కుల జలాలను విడిచిపెట్టినట్లు హెడ్‌వర్క్స్ జేఈ డి.రాజశేఖర్ తెలిపారు. ధవళేశ్వరం ఆర్మ్ 87,807, ర్యాలీ ఆర్మ్ 51,857 మద్దూరు ఆర్మ్ 20,945, విజ్జేశ్వరం ఆర్మ్ నుంచి 24,203 క్యూసెక్కుల నీటిని బ్యారేజి నుంచి సముద్రంలోకి వదిలారు. బ్యారేజికి దిగువన ఉన్న వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి గోదావరినదీపాయల్లో నీటిమట్టాలు స్వల్పస్థాయిలో ఉన్నాయి. పి.గన్నవరం మండలంలో లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ● తూర్పుడెల్టాకు సాగు నీటి నిలుపుదల కొనసాగుతుంది. మధ్యడెల్టాకు వెయ్యి, పశ్చిమడెల్టాకు 2,500 క్యూసెక్కులు చొప్పున సాగునీరు పంపిణీ చేస్తున్నారు.

బైపాస్‌పై.. సాఫీగా సాగేలా

ఈనాడు కథనానికి స్పందన

మామిడికుదురు నుంచి మగటపల్లి వెళ్లే మార్గంలో 216 జాతీయ రహదారి(బైపాస్)ని దాటే చోట ఏర్పడుతున్న ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఇరువైపులా కాంక్రీట్‌తో అప్రోచ్‌లను నిర్మిస్తున్నారు. అక్కడ హెచ్చరిక సూచికలను కూడా అమర్చారు. వాహనచోదకులు బైపాస్ ఎక్కి దిగేటప్పుడు సరైన రక్షణ లేదని 'ఈనాడు'లో ప్రచురితమైన పలు కథనాలకు అధికారులు స్పందించారు. గెద్దాడ, మొగలికుదురు గ్రామాల్లోనూ ఇదే తరహాలో అప్రోచ్‌లను వేసేందుకు సిద్ధమవుతున్నట్లు సంబంధిత ఏఈఈ వెంకటరమణ తెలిపారు.

–న్యూస్‌టుడే, మామిడికుదురు

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం 18వ ఆంధ్ర ఎన్‌సీసీ బెటాలియన్(కాకినాడ) ఆధ్వర్యంలో 2025-26, 2026-27 విద్యాసంవత్సరాలకు ఎన్‌సీసీలో శిక్షణ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరుగు పందెం, శారీరక దారుఢ్యం, వ్యక్తిత్వ వికాసం, వైద్యపరీక్షలు నిర్వహించి 29 మందిని ఎంపిక చేశారు. వీరంతా 2027 ఫిబ్రవరిలో నిర్వహించే ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ పరీక్షలకు హాజరవుతారని ఎన్‌సీసీ అధికారి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జగన్మోహనరావు, ఎన్‌సీసీ మేజర్ ఎంఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆలయాలపై గురి

● కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయశాఖ అప్రమత్తం

ఈనాడు, కాకినాడ: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రైవేటు ఆలయాలపై దేవాదాయ ధర్మాదాయశాఖ ఆరాతీస్తోంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి గుడి వద్ద తొక్కిసలాట ఘటన తర్వాత ఆ శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాలు ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయి? వాటి విశిష్టత, పండగల వేళ రద్దీ, సదుపాయాల కల్పన వంటి వివరాలు సేకరిస్తున్నారు. వాటిలో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకోదగ్గవి ఉన్నాయా..? పర్వదినాల్లో ఇతర శాఖల సమన్వయంతో పర్యవేక్షణ చేయాల్సిన అవసరముంటుందా అని పరిశీలిస్తున్నారు.

ఇటీవల ప్రైవేటు నిర్వహణ నుంచి దేవాదాయశాఖ పరిధిలోకి మారిన వారాహి అమ్మవారి గుడి

వైరల్ చేసి.. వసతులు మరిచి

మారుమూలనున్న చిన్నచిన్న ఆలయాల గురించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. దేవుళ్ల విశిష్టత, ఏయే రోజుల్లో పూజలు చేస్తారు.. అన్నసమారాధనలు వంటి వివరాలన్నీ ప్రచారం చేయడంతో ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తున్నారు. అందుకు తగ్గ వసతులు కల్పించడం లేదు. కాకినాడ గ్రామీణ మండలంలో వారాహి అమ్మవారి గుడి విశిష్టతపైనా ఇలానే ప్రచారం చేయడంతో రద్దీ పెరిగింది. నిర్వహణపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకుని అదనపు సదుపాయాలు కల్పించారు. భక్తులిచ్చే కానుకలు, అన్నప్రసాద వితరణలోనూ పారదర్శకత తీసుకువచ్చారు. మరిన్ని వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉప కమిషనర్ రమేశ్‌బాబు తెలిపారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణపై మార్గదర్శకాల కోసమే కమిషనరేట్ నుంచి వివరాలు కోరినట్లు తెలిపారు.

దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోనివి

కేటగిరి	కాకినాడ	తూర్పు	కోనసీమ
6ఎ	19	38	11
6బి	32	23	20
6సి	135	107	372

(ఆలయం రాబడి ఏడాదికి రూ.50 లక్షలు దాటినవాటిని 6ఎ కేటగిరి, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల లోపువి 6బి, రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలు ఆదాయం వచ్చేవాటిని 6సి గా విభజించి పర్యవేక్షణ, సదుపాయాలు కల్పిస్తుంటారు.)

జిల్లాల వారీ ప్రైవేటు ఆలయాలు

కాకినాడ : 62 తూర్పుగోదావరి: 53

అంబేడ్కర్ కోనసీమ: 7

అద్దె ఇంట్లో.. అయిదు తరగతులు

మామిడికుదురు మండలం ఆదుర్రు పరిధి బౌద్ధస్తూపం వద్ద ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు భవన సౌకర్యం కొరవడడంతో రెండేళ్లుగా అద్దె ఇంట్లో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. ఇక్కడ అయిదు తరగతులకు చెందిన 22 మంది విద్యార్థులకు ఒకే గదిలో ఏకోపాధ్యాయుడుతో బోధన జరుగుతోంది. పాఠశాల భవనం పూర్తిగా శిథిలం కావడం, పైకప్పు నుంచి వర్షం నీరు కారుతుండడంతో అద్దె ఇంట్లోకి మారాల్సి వచ్చింది. అక్కడ మరుగుదొడ్డి, మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో శిథిల భవనం వద్దకు మళ్లీ రావాల్సి వస్తోంది. ఈ విషయాన్ని ఎంఈవో-1 ఎస్.లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా శిథిల భవనం స్థానే కొత్త గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి పంపామన్నారు. అక్కడున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు ఉద్యోగ విరమణ చేయడం వల్ల దానిని భర్తీ చేయాల్సి ఉందన్నారు.

– న్యూస్‌టుడే, మామిడికుదురు

ఆదుర్రులోని అద్దె ఇంట్లో విద్యార్థులు

రెండేళ్లుగా రూపుమారని శిథిల పాఠశాల

మద్యం సిండికేట్ కేసులో ఇద్దరిపై చర్యలు

కాకినాడ కలెక్టరేట్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 2012లో నమోదైన మద్యం సిండికేట్ కేసులో అప్పట్లో పనిచేసిన ఇద్దరు ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకుంటూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి, ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన సీహెచ్.వెంకటేశ్వర్లు పించనులో శాశ్వతంగా 3 శాతం కోత విధిస్తూ ఉత్తర్వులిచ్చారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: హసనబాద గ్రామంలో వేంచేసిన మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. దీనిలో భాగంగా ఉండి అక్కయ్యశర్మ బ్రహ్మత్వంలో గురువారం ఉదయం దాత సత్తిసుబ్బారెడ్డి, సీతారత్నం దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య మండపారాధన, అస్త్రరాజార్చన, అఖండ దీపారాధన, వాస్తుపూజ, కలశావాహన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ జరిగాయి. గ్రామ సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, పెద్దలు చింతపల్లి వీరభద్రరావు పాల్గొన్నారు.

భూమిని స్వాధీనం చేసుకున్నట్లు బోర్డు ఏర్పాటు చేసిన దేవస్థానం అధికారులు

హైకోర్టు ఆదేశాలతో దేవస్థానం భూమి స్వాధీనం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వంట సర్వీసు సక్రమంగా నిర్వహించనందున కొంత మంది ఆధీనంలో ఉన్న వాడపల్లి దేవస్థానం భూమిని హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ సూర్యచక్రధరరావు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామంలోని వేర్వేరు సర్వే నంబర్లలో ఉన్న దేవస్థానికి చెందిన భూమిని గతంలో మార్గాపురి జగన్నాథ వాసుదేవ స్వామి, శేష ప్రకాష్, నరసింహ కుమార్‌లకు దేవుని నివేదన కోసం ఇచ్చారు. వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఎటువంటి సర్వీసు చేయకపోగా ఈ భూమి మాకే చెందుతుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై దేవస్థానం అధికారులు కూడా న్యాయస్థానంలో తమ వాదన వినిపించారు. అనంతరం మొత్తం 7.20 ఎకరాల భూమి దేవస్థానానికే చెందుతుందని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసి రెవెన్యూ, పోలీసు, దేవస్థాన అధికారుల సమక్షంలో భూమిని స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కొత్తపార్కింగ్ వెంబడి ఆక్రమణకు గురైన భూమిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.

చదువుకుంటూనే సంపాదించు..

● 40 పాఠశాలల్లో వృత్తి విద్యాశిక్షణ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: చదువుతూనే విద్యార్థి సంపాదనపై అవగాహన పెంచుకోవాలి. పది, ఇంటర్ పూర్తయ్యేసరికి ఉన్నత చదువుల విషయంలో విద్యార్థులకు సమగ్రంగా చైతన్యం కల్పిస్తున్నారు. ఇందుకుగాను సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వృత్తివిద్యపై శిక్షణ ఇస్తున్నారు. 2023-24 విద్యాసంవత్సరంలో జిల్లాలో తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో దీనిని తీసుకురాగా ప్రస్తుత సంవత్సరంలో 40 ఉన్నత పాఠశాలల్లో అమలుచేస్తున్నారు. ప్రధానంగా 9, 10 తరగతులు, ఇంటర్ విద్యార్థులకు ప్రాధాన్యమిస్తున్నాయి.

ప్రధానంగా మూడు అంశాలపై..

ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్, రిటైల్, ఆటోమోటివ్ ఇలా మూడు అంశాలపై ప్రత్యేక శిక్షకులతో శిక్షణ ఇస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నైపుణ్య పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం మండల, 7న జిల్లా, 14న రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఆయా అంశాల్లో అవగాహన పెంచుకున్న విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించి సైన్సు ఎగ్జిబిషన్ మాదిరిగా ప్రదర్శించి వాటిని వివరిస్తున్నారు.

పి.గన్నవరం: పాఠశాలలో ప్రాజెక్టులను వీక్షిస్తున్న విద్యార్థులు

మార్కెటింగ్ గురించి తెలిసింది..

పాఠ్యాంశాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేక వృత్తివిద్య శిక్షణతో రిటైల్ మార్ట్, మార్కెటింగ్‌లపై అవగాహన కలిగింది. వినియోగదారుడికి వివిధ రకాల సామగ్రి ఒకే చోట లభిస్తే మార్కెటింగ్ ఎంత సులువుగా ఉంటుందో తెలిసింది. నైపుణ్య పోటీలకు సన్నద్ధమవుతున్నాను.

- చందాడి రిషిత, 10వ తరగతి

నీళ్ల ట్యాంకు నిండగానే అప్రమత్తం

ఇళ్లలో నీళ్ల ట్యాంకు నిండగానే స్విచ్ కట్టకపోవటం కారణంగా నీటితో పాటు విద్యుత్తు కూడా వృథా అవుతుంది. నేను ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ అంశంపై శిక్షణ తీసుకుంటున్నాను. నేను వాటర్‌లెవెల్ ఇండికేటర్‌ను తయారుచేశాను. ట్యాంకు నిండిన తరువాత గంట మోగుతుంది. వెంటనే స్విచ్ కట్టేయొచ్చు. వారంలో మూడురోజులు రోజుకు 45 నిమిషాలు చొప్పున శిక్షణ ఇస్తున్నారు.

- కడలి సంతోష్, 9వ తరగతి

విద్యార్థులకు ఉపయోగం

సమగ్ర శిక్ష ద్వారా జిల్లావ్యాప్తంగా 40 పాఠశాలల్లో 73 మందికి శిక్షణ ఇస్తున్నారు. చదువుకుంటునే సంపాదించాలనే లక్ష్యాన్ని విద్యార్థుల్లో ప్రోదిచేస్తుంది.

- ఎం.ఎ.కె.భీమారావు, అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్రశిక్ష, అంబేద్కర్ కోనసీమజిల్లా

రామచంద్రాపురం పట్టణం బంద్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రాపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలంటూ అఖిలపక్ష జేఏసీ, విద్యాసంస్థలు, ఛాంబర్ఆఫ్ కామర్స్ నాయకులు గురువారం రామచంద్రపురం పట్టణ బంద్ నిర్వహించారు. ఈబంద్ ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైంది. దీంతో రాజగోపాల్ సెంటర్ నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు వాకర్స్, ప్రజా సంఘాలు, అఖిలపక్ష(జేఏసీ)నాయకులతో కలసి వర్తక వాణిజ్య, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో కన్వీనర్ బత్తుల సిద్దు, రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు పసుపులేటి సత్తిబాబు, సీపీఐ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న జేఏసీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అఖిల పక్ష నాయకులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

చిన్నారి మృతి కేసు విచారణ వేగవంతం

● సంఘటనా స్థలంలో ఫోరెన్సిక్ సిబ్బంది పరిశీలన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురంలో సంచలనం సృష్టించిన చిర్రా రంజిత (10) కేసు విచారణను పోలీసులు మరింత వేగవంతం చేశారు. విజయవాడ నుంచి ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సిబ్బంది గురువారం ఉదయం సంఘటనా స్థలానికి వచ్చి సుమారు 3 గంటలపాటు బాలిక గదిని, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐజీ స్థాయిలో కేసు వేగంగా పురోగతి చేయాలని ఆదేశాలు రావడంతో విజయవాడ నుంచి వేగవంతంగా ఫోరెన్సిక్ సిబ్బంది వచ్చారని తెలిపారు. పాప చదివే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఎలక్ట్రీషియన్, పాపను పాఠశాలకు తీసుకెళ్లే ఆటోడ్రైవర్ ఇలా ప్రతీ ఒక్కరిని పోలీసులు విచారణకు పిలిపించి తిరిగి పంపించారు.

● పాప ఇంట్లో ఉన్న మంచానికి.. పైన ఉన్న ఫ్యాన్‌కు మధ్య దూరం ఎంత?

● చున్నీ వేసుకుని ఉరివేసుకోవడానికి పాపకు ఫ్యాన్ అందుతుందా లేదా?

● లోపలకి వెళ్లడానికి మార్గాలు, తలుపులు, మెస్‌లు తదితర వివరాలు పరిశీలించారు.

ఫోరెన్సిక్ సిబ్బందితో డీఎస్పీ రఘువీర్, ఎస్.ఐ తదితరులు

అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం..

బాలికది హత్యా, ఆత్మహత్యా.. వేరే ఏమైనా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. ఇంటి యజమాని కుమారుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నాం. బీఎన్ఎస్ ప్రకారం ప్రతీ కేసుకు పురోగతి సాధించేందుకు ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరిస్తుంది. దీనిలో భాగంగానే సిబ్బంది వచ్చి వివరాలు సేకరించి వెళ్లారు. ప్రత్యేక బృందం పంపిన పోస్టుమార్టం రిపోర్టులు, ఫోరెన్సిక్ నివేదికలు వచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం. వాటి ఆధారంగా దోషులను గుర్తించి కఠిన శిక్ష విధిస్తాం.

- బి.రఘువీర్, డీఎస్పీ, రామచంద్రపురం

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

TO LET

1BHK, Bommuru Nr. Rajahmundry collector off., 24 hr water, car parking, New vastu, safety grills, Ready 3k pm, employee family. ✆ 9440819527

JOBS

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad - 2 no's, 3-5Yr Exp. Marketing Officers-2 no's 3-6Yr Exp. Dairy Equipment Marketing Officers-2No's. Purchase Officer-1No. Office Assistant (F) - 1No. (Language-Hindi, English), Fitter-1No. & Argon Welder - 1No. Office Add: Pathanamavaram, Rjy. ✆ 96662 23670.

మామిడి తోటలో పనిచేయడానికి కుటుంబం అవసరం-కూరగాయల పెంపకం చేయాలి-కీసరగుట్ట, హైదరాబాద్ దగ్గర భూమి. ఇల్లు/ నీరు/ విద్యుత్ సౌకర్యం ఉంది, 13 వేల జీతం. ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి: 8790469838.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/ వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను. జీ: 18-30వేలు+వసతి. 8106172211

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph No: 800 888 4256

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణులకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం॥ 16- 18K ✆ 9705297788, 9515108830.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516లో మరియు tourtimes.in ను సందర్శించండి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-95 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

అంకితభావంతో పనిచేస్తే మన్ననలు

నర్స్ సుమను సత్కరిస్తున్న ఎంపీపీ వనజకుమారి తదితరులు

మామిడికుదురు: ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తే ప్రజల్లో మన్ననలు పొందుతారని ఎంపీపీ కుసుమ వనజకుమారి అన్నారు. మొంథా తుపాను సమయంలో విశిష్ట సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న నగరం పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ యల్లమిల్లి సుమను గురువారం సత్కరించారు. సర్పంచి జాలెం రమణకుమారి, వైద్యాధికారి జాన్ లెవీ, స్థానిక నాయకులు జె.సుబ్బారావు, బి.మణిరాజు, కె.వెంకటరమణ, ఎం.సత్తిబాబు పాల్గొన్నారు.

శరణుగోషతో అయ్యప్ప పడిపూజ

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు అడబాల వారి వీధిలో గురువారం రాత్రి అయ్యప్ప పడిపూజ శరణుగోషతో వైభవంగా జరిగింది. ఆడబాల నాని ఆధ్వర్యంలో దైవాల దుర్గ, కాట్ను రాజు గురుస్వాముల పర్యవేక్షణలో ఈ పూజా క్రతువును నిర్వహించారు. స్వామికి అభిషేకం అనంతరం పడిపూజ చేశారు. పలువురు స్వాములు, భవానీ భక్తులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో పారిశ్రామికాభివృద్ధి

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని శ్రీకృష్ణదేవ రాయ కాపు కల్యాణ మండపంలో గురువారం ఎం.ఎస్.ఎం.ఇ అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర, ఇండస్ట్రియల్ ఎం.డి అరుణ, మత్స్యకార ఎ.ఇ వర్దన్, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ రాజు, ఆకుల రామకృష్ణ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యానందరావు

సామాజిక ఐక్యతతో పురోగతి..

కొత్తపేట, న్యూస్‌టుడే: సామాజిక ఐక్యతతో సమాజ పురోగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం కొత్తపేట బండారు బులిస్వామి కాపు కల్యాణమండపంలో కాపు వనసమారాధన ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 16న జరిగే వనసమారాధన నిర్వహిస్తారని తెలిపారు. వీరేష్, బాస్కరరావు, రామకృష్ణ, పణి పాల్గొన్నారు.

కళా వెంకట్రావు కూడలి అభివృద్ధి చేస్తాం

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: కోనసీమ ముఖద్వారమైన రావులపాలెంలోని కళా వెంకట్రావు కూడలిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక కళా వెంకట్రావు కూడలి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన 'ఐ లవ్ యు రావులపాలెం' త్రీడీ లైటింగ్‌ను గురువారం రాత్రి ఎమ్మెల్యే ప్రారంభించారు. కె.వి.సత్యనారాయణరెడ్డి, రామకృష్ణ, సతీష్ రాజు, వెంకటరెడ్డి, మునిరెడ్డి, రాంబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

కొమరాడలో కరపత్రాలను అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మామిడికుదురు: మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను మామిడికుదురు డిగ్రీ, జూనియర్ కళాశాలల జాతీయ సేవా పథకం విద్యార్థులు మండలంలోని కొమరాడ, మాకనపాలెం గ్రామాల్లో గురువారం కరపత్రాలను ఇంటింటా అందజేశారు. వారం రోజుల పాటు ఆయా గ్రామాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాల ముగింపు సందర్భంగా పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ఆ విద్యా సంస్థల ఛైర్మన్ డీవీవీ సత్యనారాయణ, సర్పంచి వి.సత్యవేణి, ఎంపీటీసీ సభ్యుడు సాయిబాబు, గ్రామ కార్యదర్శులు డి.సురేష్, ఎస్.నాగమణి, నిర్వాహక అధ్యాపకులు పాల్గొన్నారు.

అరటి రైతుకు తుపాను గాయం

అంబాజీపేట అరటి మార్కెట్లో రైతులు

మొంథా తుపాన్ కారణంగా అరటిపంట దెబ్బతింది. గాలులకు కోనసీమ జిల్లాలో వేల చెట్లు పడిపోయాయి. కొన్ని గెలలు పూర్తిగా పక్వానికి రాకుండానే నేలమట్టమయ్యాయి. ఆ ప్రభావం మార్కెట్‌పై పడింది.

కార్తికమాసం అయినా..

వాస్తవానికి కార్తిక మాసంలో కర్పూర, చక్రకేళి రకాలకు డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం గాలులకు పడిపోయిన, పూర్తిగా తయారుకాని గెలలను తీసుకురావడంతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. వ్యాపారులు తక్కువ ధరకు కొంటున్నారు. కొందరు వర్తకులు తోటలను ముందుగానే గుత్తకు కొని గెలలు చేసుకున్నారు. మార్కెట్లో ధరలు కొంచెం అటుఇటుగా ఉన్నా లాభం వస్తుందనే ఉద్దేశంతో ఉన్నారు. తుపాన్‌తో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రస్తుతం కర్పూర రకం గెల ఒక్కటి రూ.110-230, చక్రకేళి రూ.120-250, అమృతపాణి రూ.110-240, పచ్చఅరటి రూ.100-200 దర పలుకుతున్నాయి. కార్తిక మాసం ప్రారంభంలో అన్ని రకాలూ రూ.300-350 వరకు పలికాయి. పడిపోయిన గెలలు ఎక్కువగా రావడంతో రైతులకు ఏమాత్రం లాభం లేదని మార్కెట్ విశ్లేషకుడు పబ్బినీడి రాంబాబు 'న్యూస్‌టుడే'కు వివరించారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

పుష్పశోభితం.. భక్తనీరాజనం

కొత్తపేట: అలంకరణలో మందేశ్వరస్వామి..

పాశర్లపూడిలో చెన్న మల్లేశ్వరస్వామి..

వక్కలంకలో అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి..

మామిడికుదురు, అంబాజీపేట, కొత్తపేట, న్యూస్‌టుడే: కార్తికమాసం పురస్కరించుకుని శైవక్షేత్రాలు గురువారం భక్తులతో కిక్కిరిశాయి. స్వామివారిని వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో శోభాయమానంగా అలంకరించారు. పాశర్లపూడిలో ఉమా సమేత చెన్నమల్లేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన వేద పఠనంతో జరిగింది. రుద్రహోమం, జ్యోతిర్లింగార్చన, నీరాజన మంత్ర పుష్పం అనంతరం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ✦ వక్కలంకలో అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి లక్షబిల్వార్చన నిర్వహించారు. ఏకాదశ రుద్రులు కొలువైన గ్రామాల్లో వేకువజాము నుంచే కార్తికదీపాలను వెలిగించారు. ✦ కొత్తపేట, అవిడి, మందపల్లిలలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు.

తుపాను బాధితులకు సాయం అందించాలి

అంబాజీపేట: మొంథా తుపాను సమయంలో నష్టపోయిన బాధితులకు బియ్యం, ఇతర సరకులు అందించాలని పలువురు కూటమినేతలు అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం అధికారులను కోరారు. పుల్లేటికుర్రు, గంగలకుర్రులలో అర్హులైన పేదలకు సాయం అందలేదని తెలిపారు. రెండు గ్రామాలకు సంబంధించిన అర్హుల జాబితాను స్థానిక కార్యాలయంలో కూటమి నాయకులు అందజేశారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బి.చినబాబు తెలిపారు.

అడ్డుగా ఉన్న కట్టడాలు తొలగిస్తాం

కట్టడాలను పరిశీలిస్తున్న డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్‌రాజు

పి.గన్నవరం: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరినదిపైగల డొక్కా సీతమ్మ అక్విడక్టు-కం-రోడ్డు బ్రిడ్జికి సంబంధించి రోడ్డు బ్రిడ్జిపై మరమ్మతు పనులు చేపట్టనున్న దృష్ట్యా కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై నుంచి 42 రోజులపాటు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేస్తామని జలవనరులశాఖ పి.గన్నవరం సబ్ డివిజన్ డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్ రాజు వెల్లడించారు. కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు. 'తొలగిస్తారా...వదిలేస్తారా' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 4న వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. ఆయనతోపాటు సాగునీటి సంఘాల అధ్యక్షుడు చొల్లంగి సత్యనారాయణ మూర్తి, కొల్లాడ సత్యనారాయణరాజు గురువారం కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిని పరిశీలించారు.

వేదపఠనంతో ధ్వజ శిఖర సంప్రోక్షణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ శిఖర సంప్రోక్షణ పూజలు గురువారం వేదపఠనంతో జరిగాయి. అర్చకులు, వేద పండితులు ఉదయం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షా బంధనం అనంతరం జలాధి, క్షీరాధివాసం చేశారు. ప్రధాన ఆలయం చుట్టూ భక్తిపూర్వకంగా ప్రదక్షిణలు చేస్తూ గోవింద నామస్మరణలు పలికారు. ఆలయ ప్రాంగణంలో కలశాలకు విశేషార్చనలు చేశారు. ఆలయ ఏసీ ఎం.సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు రూ.1,00,116 విరాళం

అయినవిల్లి: దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అర్చకులు

అయినవిల్లి: సిద్ధివినాయకస్వామివారి ఆలయంలో అన్నదానట్రస్టుకు సఖినేటిపల్లి మండలం ఉయ్యూరువారి మెరక చెందిన చింతా ఉమామహేశ్వరరావు, సావిత్రి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని ఆలయ అధికారులకు గురువారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వినాయకరావు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని బహూకరించారు.

అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారికి..

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన కొత్తపల్లి రామకృష్ణ రూ.1,00,116 విరాళాన్ని ఆలయ ఏసీ నాగవరప్రసాద్ అందజేశారు. దాతకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఏసీ అందించారు.

రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

మోరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్

సఖినేటిపల్లి: రాజోలు నియోజకవర్గంలోని ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రూ.1,650 కోట్లతో సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ పనుల్లో భాగంగా సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి, రామేశ్వరం, మోరిలలో వాటర్ ట్యాంకులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీటి సమస్య రాకుండా ప్రతి ఇంటికి నీరందిస్తామన్నారు. అనంతరం పలు రోడ్లకు భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే పద్మరాజు, ఎంపీపీ మల్లిబాబు, పణికుమార్, నాని, మహాలక్ష్మిప్రసాద్ పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసరాల పంపిణీ

మలికిపురం: మలికిపురంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసర సరకులను రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు చేతుల మీదుగా అందజేశారు. సర్పంచి రాజ్యలక్ష్మి, ప్రసాద్, అద్యుతరామరాజు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణానికి కృషి

అసంపూర్ణ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మండలంలోని నరేంద్రపురంలో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గ్రామంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేసేందుకు గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కొ-లోకేటెడ్ పీహెచ్‌సీకి చెందిన వైద్యులు, సిబ్బంది కొత్త భవనం నిర్మించేంతవరకు వెల్‌నెస్‌సెంటర్ భవనంలో ఉండి విధులు నిర్వహించే విధంగా అన్ని వసతులు సమకూరుస్తామన్నారు. గ్రామంలో పశువైద్యశాలలో వైద్య సహాయకుడు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వైద్యఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారి డా. టి.కె.శ్రీనివాస్, సర్పంచి బీర వెంకమాంబ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, సొసైటీ ఛైర్మన్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వేంకటేశ్వరునికి..

వాడపల్లి(ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి నిత్యాన్న దాన ట్రస్టుకు అయినవిల్లికి చెందిన గండి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు రూ.1,11,116 విరాళాన్ని సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ప్రతినిధి నందీశ్వరుడు అభినందించారు.

అయ్యప్ప ఆలయంలో..

మలికిపురం: మలికిపురంలో శ్రీహరిహర సుత అయ్యప్పస్వామి ఆలయ అన్నదాన భవన నిర్మాణానికి అప్పనరామునిలంకకు చెందిన పేరాబత్తుల గోపీరాజు, సాయిఅంబిక దంపతులు రూ.10,116, రామేశ్వరానికి చెందిన గుబ్బల నరసింహస్వామి, మంగాదేవి దంపతులు రూ.10 వేలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884
ఉ॥ 10 - మ॥ 1

తొలగిన కొబ్బరి చెట్లు

మామిడికుదురు: నడిమిలంకలో తుపాను కారణంగా రెండు కొబ్బరిచెట్లు విద్యుత్తు తీగల మీదుగా రోడ్డు మధ్యలో విరిగి పడిపోయాయి. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సంబంధిత విద్యుత్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు.

వీధి దీపాలకు మరమ్మతులు

స్పందనకు వందనం

మలికిపురం: లక్కవరం ప్రధాన కూడలిలో విద్యుత్తు వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. సమస్యను పంచాయతీ కార్యదర్శి అబ్బాస్‌అలీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందితో సరి చేసి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

దారి చూపని సూచిక దీపం

ముక్కామల కూడలిలో వాహనాలకు దారి చూపే సూచికదీపం(సిగ్నల్‌లైటు) ఇటీవల వచ్చిన తుపాను పక్కకు ఒరిగిపోయింది. దీంతో రాత్రిసమయాల్లో చెట్లవైపు ఇది వెలుగుతోంది. రాత్రివేళల్లో వాహనచోదకులకు ఇది దారిచూపని పరిస్థితి ఏర్పడింది. దీనిని సరి చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. దీనిపై సర్పంచి బండారు వెంకటలక్ష్మిని వివరణ కోరగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

రహదారి చెంత.. వీడని చింత

మామిడికుదురు- గోగన్నమఠం మధ్య మాకనపాలెంలో పంట కాలువ ఆనుకుని రహదారి అంచు క్రమేణా కుంగిపోతుండడంతో వాహన చోదకులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ హెచ్చరిక సూచిక ఏర్పాటు చేయడం మినహా ఏ విధమైన రక్షణ చర్యలు చేపట్టడం లేదని వాపోతున్నారు. అవసరమైన రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదన చేసి పంపిస్తామని ర.భ.శాఖ ఏఈఈ సురేష్ తెలిపారు.

– న్యూస్‌టుడే, మామిడికుదురు

ట్యాంకు మెట్లు శిథిలం

ఆర్.ఏనుగుపల్లిలో రక్షిత తాగునీరు అందించే ఓవర్‌హెడ్ ట్యాంకు మెట్లు శిథిలమయ్యాయి. దీంతో ట్యాంకును శుభ్రంచేసే సిబ్బంది ఎక్కేందుకు వీలుపడటంలేదు. మెట్లు కొత్తగా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ జె.కల్యాణచక్రవర్తి దృష్టికి తీసుకెళ్లగా మండల పరిషత్ నిధుల నుంచి రూ.రెండు లక్షలు మంజూరు చేశారని, త్వరలో నిర్మాణం చేపడతారని వివరించారు.

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

నిద్రపోతున్న నిఘానేత్రాలు

అంబాజీపేట మండలంలోని పుల్లేటికుర్రు నాలుగు రహదారుల కూడలిలో లాకు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు మొరాయించాయి. ముక్కామల లాకు కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఇక్కడి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై సర్పంచి బండారు వెంకటలక్ష్మిని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

పరిసరాలు శుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

మలికిపురం: దిండి గ్రామంలోని గోదావరి పుష్కరాల రేవు సమీపంలో దుంగలు, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. దీనిపై 'దుర్గంధం.. పుష్కర రేవు' శీర్షికతో ఈ నెల 3న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సర్పంచి ఎం.శ్రీనివాసరాజు, కార్యదర్శి కె.సురేశ్ స్పందించారు. చర్యలు చేపట్టి శుభ్రం చేయించారు.

రావులపాలెం గ్రామీణం: రావులపాడులో శివాలయం సమీపంలో రహదారి చెంతన వ్యర్థాలు పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందిని పంపించి శుభ్రం చేయించారు.

ఇద్దరు ఉపాధ్యాయులకు పురస్కారాలు

మామిడికుదురు: కాకినాడలోని 'చేయూత' స్వచ్ఛంద సంస్థ ద్వారా మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులు నయినాల రఘురామయ్య, కె.శ్రీనివాసరావు పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న సంస్థ వార్షికోత్సవంలో వీటిని అందజేస్తారని సభ్యులు గురువారం తెలిపారు.

బాధిత కుటుంబాలకు సాయం అందజేత

మామిడికుదురు: లూటుకుర్రు పరిధి బాడిలంకలోని 16 మంది తుపాను బాధిత కుటుంబాలకు రూ.40 వేలు ఆర్థిక సాయం, నిత్యావసరాలను సర్పంచి అడబాల తాతకాపు, వార్డు సభ్యులు గురువారం అందజేశారు. పాశర్లపూడిలో తుపాను బాధిత కుటుంబాలకు స్థానిక కూటమి నాయకులు పలువురు నిత్యావసరాలను పంపిణీ చేశారు.

ఉపాధ్యాయుడి సేవలు అభినందనీయం

అంబాజీపేట: అంకితభావంతో పని చేసిన మంగిపూడ శ్రీరామచంద్రమూర్తి సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా అన్నారు. ముక్కామల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన శ్రీరామచంద్రమూర్తి ఉద్యోగ విరమణ సన్మాన సభ బాలయోగి రైతుసంఘం భవనంలో గురువారం జరిగింది. జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి, డీసీఈబీ కార్యదర్శి హనుమంతరావు, ఎంఈవోలు వెంకటేశ్వరరావు, ఏఎంవోలు పాల్గొన్నారు.

జార విడుచుకున్న నగ అప్పగింత

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రావులపాలేనికి చెందిన తెదేపా అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి భార్యతో కలిసి ర్యాలిలోని ఉమాకమండలేశ్వర ఆలయంలో బుధవారం ప్రదక్షిణాలు చేస్తుండగా రూ.4 లక్షల విలువైన వజ్రాలతో పొదిగిన బంగారు లాకెట్ జార విడుచుకున్నారు. ఇండుగుల కృష్ణవేణి అనే భక్తురాలకు ఈ నగ దొరకగా స్థానిక అయ్యప్ప భక్తులకు అప్పగించడంతో వారు రావులపాలెం వెళ్లి బాధిత కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆమెను పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఊబలంక విద్యార్థులు

రావులపాలెం గ్రామీణం: ఆత్రేయపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-19 నెట్‌బాల్ విభాగంలో ఊబలంకలోని ఎస్.వి.జి పాఠశాలకు చెందిన విద్యార్థులు కొప్పిశెట్టి శశాంక్, గుడివాడ తేజస్విని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 8న విజయవాడలో జరిగే పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి తరపున పాల్గొంటారని ప్రిన్సిపల్ కిషోర్ తెలిపారు.

జిల్లా జట్టుకు రితీశ్‌రాజ్..

మలికిపురం: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన క్రీడాకారుల ఎంపికలో అండర్-14 విభాగంలో జిల్లా జట్టుకు మలికిపురానికి చెందిన బత్తుల రితీశ్‌రాజ్‌ను ఎంపికైయ్యాడు. గురువారం రాజోలు నియోజకవర్గ ఎస్సీ సంక్షేమ సంఘం సభ్యులు విద్యార్థిని అభినందించారు.

స్వదేశీ వస్తువులే వినియోగించాలి

సఖినేటిపల్లి: ఆత్మ నిర్భయ భారత్‌లో భాగంగా సఖినేటిపల్లి భాజపా శ్రేణులు స్వదేశీ వస్తువులను వాడాలని ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. పి.సురేష్, ఎ.రాంబాబు పాల్గొన్నారు.

అదనపు పంటలతో మేలు

రాజోలు, న్యూస్‌టుడే: వరి చేల గట్లను వెడల్పు చేసి ఇతర పంటలు పండించడం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ అసోసియేటర్లు రాజారావు, మహేష్ తెలిపారు. మండలంలోని కడలిలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్న ఐసీఆర్పీల శిక్షణా తరగతుల్లో గురువారం వారు పాల్గొన్నారు. కషాయాలు, జీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, జిల్లా అసోసియేటర్లు హేమలత, అనంతకుమార్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

కడలిలో ఐసీఆర్పీలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరుబాట

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడతామని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పిల్లంక, గోవలంక, ఇంజరం, ఉప్పంగల, లచ్చిపాలెం గ్రామాల్లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం జరిగింది. పిల్లంకలో జరిగిన సభకు కాద గోవిందకుమార్ అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, పి.గన్నవరం, రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని మాట్లాడారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఇంజరం సర్పంచి ముద్దన వెంకటశివరామప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్‌కుమారి, రేవు మల్లీశ్వరి, పెయ్యల కొండబాబు, శాఖ శంకరుడు, రేవు నాగేశ్వరరావు, కొటికలపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

డా॥ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, మలికిపురం గ్రామం, Door No. 2-54కి చెందిన జిడ్డు అనిల్‌కుమార్, S/o. అబ్బులు అను నా యొక్క W8103193 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం ఇంటి దగ్గర నుండి మలికిపురం సెంటర్‌కి వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్: 83670 41298

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో...
E.P. No.85/2017 in O.S. No.328/2015

Between:
గొలుగూరి రామారెడ్డి, S/o వీరాస్వామి, 73 సం॥లు, హిందూ, వ్యవసాయం మరియు వ్యాపారం, డోర్ నెం.3-25, రామా నిలయం, కుతుకులూరు, అనపర్తి మండలం, అనపర్తి DMC ... DHR

And

1. దాసరి దుర్గారావు, S/o నాగరాజు, 44 సం॥లు, వ్యాపారం, హిందు, డోర్ నెం.3-22, చింతాలమ్మ గుడి దగ్గర, పొట్టిలంక, కడియం మండలం, రాజమండ్రి DMC (Died)
2. దాసరి దుర్గ, W/o Late దుర్గారావు, 43 సం॥లు, హౌస్‌వైఫ్, డోర్ నెం.3-22, చింతాలమ్మ గుడి దగ్గర, పొట్టిలంక, కడియం మండలం, రాజమహేంద్రవరం DMC
3. దాసరి నాగసత్యపావని, D/o Late దుర్గారావు, 22 సం॥లు, స్టూడెంట్, డోర్ నెం.3-22, చింతాలమ్మ గుడి దగ్గర, పొట్టిలంక, కడియం మండలం, రాజమహేంద్రవరం DMC

(2nd and 3rd JDR's added as per the order of the Honble Court in EA No. 39/25, Dated 20-02-2025. ..JDR's

వేలం ప్రకటన

పై నెంబరు EP దావా గ్రంథమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి దివి.27-11-2025 న ఉదయం 10-30 నిలకు శ్రీ కోర్టువారి ఎదుట వేలం కాబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది.

Schedule

District : East Godavari Sub-Registry : Alamuru
Mandal: Alamuru Village : Baduguvanilanka
In Baduguvanilanka Village, In Baduguvanilanka Gram Panchayat Area, Zeroyat wet land in R.S. No.26/1A (New), Old R.S.No.6, an extent of Ac.0-42 1/2 Cents = 0-170 Hectors of land belongs to 1st JDR is bounded by:
East : Land belongs to Yerubandi Narayana Rao
West : This share land
South : Land belongs to Government
North : 'C' mark share land in this number
In the above stated boundaries an extent of Ac.0-42 1/2 cents = 0-170 Hectors of wet land. Fruit bearing trees, Water ways and all other easementary rights there on.
DHR Value Rs : 4,00,000/- Amin Value Rs : 12,75,000/-
S.R.O. Value Rs : 7,65,000/- JDR's Value : Not Given
వేలం తేది: 27-11-2025 Further hearing: 05-12-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు అనుసరించి)
T.V. నారాయణరెడ్డి
DHR తరపు అడ్వకేట్, 98494 84239.

అధ్యయనం.. అవగాహన

✦ క్షేత్రాల్లో శిక్షణ పొందుతున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

విద్యార్థినులకు జగన్నతోట వద్ద అవగాహన కల్పిస్తున్న ఏఈవో జాబేజ్‌శాస్త్రి

అంబాజీపేట, అయినవిల్లి, న్యూస్‌టుడే: తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అవగాహన పొందుతున్నారు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు. అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు, అయినవిల్లి గ్రామాలకు పది మంది బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం ఆధ్వర్యంలో ఈ విద్యార్థులు ఆయా గ్రామాల్లో ఉండి నాలుగు నెలలు పాటు శిక్షణ పొందనున్నారు. ఇందులో భాగంగా వీరు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని అనుభవాన్ని తెలుసుకుంటున్నారు. నాలుగు నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రణాళిక వేసుకుని వీరంతా పొలాల్లో తిరుగుతున్నారను. కోనసీమ జిల్లా ఏరువాక కేంద్రం అధికారులు, స్థానిక వ్యవసాయాధికారులు, రైతులు సహకారం అందిస్తున్నారు.

సాగు పద్ధతులపై..

తరగతి గదిలో చదువు కంటే బయట భిన్నంగా ఉంటుంది. రోజూ అనేక మంది రైతులను కలవటం ద్వారా వారు చేపట్టే సాగు పద్ధతులు, దిగుబడులు, వ్యవసాయాధికారుల పని తీరు తెలుసుకుంటున్నాం.

– జి.స్రవంతి, తాడేపల్లిగూడెం

రైతులు, అధికారుల ఆదరణ

పుల్లేటికుర్రు గ్రామంలో రైతులు, ఇతర అధికారుల ఆదరణ బాగుంది. కొబ్బరి, అరటి, కోకో, వరి పంటలతో పాటు కొత్త పంటలపై రైతులతో మమేకమై నేర్చుకుంటున్నాం.

– ఎస్.కె.అజ్మ, కంభం, ప్రకాశం జిల్లా

కర్షకులు సహకరిస్తున్నారు..

రావేప్ ప్రోగ్రాంలో భాగంగా ఇక్కడికి వచ్చిన విద్యార్థులు క్రమశిక్షణతో గ్రామాల్లో తిరిగి అవగాహన చేసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో దీర్ఘకాలంగా పంటలు సాగు చేస్తున్న కర్షకులు వీరికి సహకరిస్తున్నారు.

– డాక్టర్ ఎం.నందకిషోర్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త, అమలాపురం

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

అమలాపురం గ్రామీణం: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పాలగుమ్మిలో పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. పురుగు మందుల వాడకంపై జాగ్రత్తలు వహించాలని సూచించారు. మట్టి పరీక్షలు, సేంద్రియ ఎరువుల వినియోగంపై వ్యవసాయాధికారి ప్రవీణ్ అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయశాఖకు సంబంధించిన పుస్తకాలను రైతులకు అందించారు. జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు మట్ట మహాలక్ష్మీప్రభాకరరావు, చంటిరాజు, ధర్మపాల్ పాల్గొన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లలో)

టమాటా: 30, వంగ(నలుపు): 64, వంగ(తెలుపు): 48, బెండ: 46, పచ్చిమిర్చి: 30, కాకర: 37, బీర: 54, క్యాబేజీ: 35, క్యారెట్: 62, దొండ: 45, బంగాళదుంప: 28, ఉల్లి: 28, గోరుచిక్కుళ్లు: 45, దోస: 32, చిక్కుడు: 120, చామదుంప: 43, కంద: 55, బీట్‌రూట్: 56, కీరదోస: 75, అల్లం: 82, క్యాప్సికం: 100, చిలకడదుంప: 50, గుమ్మడి: 30, ముల్లంగి: 45, ఉసిరి: 80, నిమ్మ: 30, ఆనప: 40, పొట్ల: 25, అరటి(ఒకటి): 6. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా

✆ ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అశోక్‌నగర్ మురుగు కాలువలో పూడిక తీసి వదిలేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. – ప్రశాంత్, స్థానికుడు

సమస్య: టి.నగర్‌లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో దోమలు పెరిగిపోయాయి. – రఘు, స్థానికుడు

సమస్య: నల్లవంతెన బైపాస్ పక్కన చెత్త వేయడంతో విపరీతమైన దుర్వాసన వస్తుంది. – శరత్‌బాబు, విద్యుత్‌నగర్

సమస్య: చెన్నమల్లేశ్వరస్వామి ఆలయ రహదారిలో దుమ్ము, ధూళి పేరుకుపోయింది. – నాగమణి

సమస్య: భూపయ్యఅగ్రహారంలో చెట్లకొమ్మలు పెరిగిపోయాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – శ్రీను, స్థానికుడు

పరిష్కారం: పై సమస్యలను ఆయా సచివాలయాల కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

బ్లీచింగ్ చల్లించారు

స్పందనకు వందనం

సమస్య: వర్షాలతో కాట్రేనికోన పరిసర ప్రాంతాల్లో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. బ్లీచింగ్ చల్లించాలి. – సత్యనారాయణ, స్థానికుడు

పరిష్కారం: గ్రామంలో బ్లీచింగ్ చల్లించేలా చర్యలు తీసుకుంటాం. – గంటి సుధాకర్, సర్పంచి

ట్యాంకు శుభ్రం చేశారు

సమస్య: రామస్వామి తోటలో తాగునీటి ట్యాంకు లోపల నాచు ఏర్పడింది. శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలి – గ్రామస్థులు

పరిష్కారం: సిబ్బందితో ట్యాంకును శుభ్రం చేయిస్తాం. – సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఇసుక, మట్టి వేస్తున్నారంతే..

రోడ్ల నిర్మాణాల్లో కొరవడుతున్న నాణ్యత

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

గ్రేడ్-1 అమలాపురం పురపాలక సంఘ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారుతోంది. ప్రజాధనానికి తూట్లు పొడుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధుల జోక్యం ఉండటంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదేశించినా..

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పలు రోడ్లు నిర్మించేలా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆదేశాలిచ్చారు. ఈదరపల్లి వంతెనకు వెళ్లే రోడ్డును మూడు భాగాలుగా విభజించి నిర్మాణాలు చేయాలన్నారు. మే నెలలో పనులు ప్రారంభించినా ఇప్పటికీ పూర్తి చేయకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. చిన్నవంతెన నుంచి ఈడబ్ల్యూఎస్ కాలనీ వరకు రూ.5 లక్షలు, కబేలా నుంచి సావరం బైపాస్‌కు రూ.25 లక్షలతో చేపట్టిన పనుల్లో నాణ్యత కొరవడింది. గుత్తేదారు కొద్ది ఇసుక, మట్టి, రాళ్లువేసి మమ అనిపించాడు. ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం పాడైపోయింది. రోజూ వందలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో ప్రయాణించలేకపోతున్నామని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ సీతారావుపేట రహదారి శివారు నుంచి నల్లవంతెన బైపాస్‌కు రూ.20 లక్షలు కేటాయించినా పూర్తి చేయకుండా వదిలేశారు. కేవలం చెత్త, మట్టి వేసి వదిలేశారు. ఈడబ్ల్యూఎస్ కాలనీ శ్మశానవాటిక నుంచి నల్లవంతెన బైపాస్‌కు వెళ్లే దారిలో రూ.2.50 లక్షలు చెట్లు తొలగించడానికి ఇచ్చారు. ★ నిత్యం రద్దీగా ఉండే శ్రీదేవి మార్కెట్ రోడ్డును వేయడం లేదు. అంతా గోతులతో నిండటంతో ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

అమలాపురం శ్మశానవాటిక పక్కన రోడ్డుపై చెత్త, మట్టివేసి వదిలేశారిలా..

ఆదేశాలు జారీచేస్తాం

శ్మశానవాటిక నుంచి నల్లవంతెన బైపాస్‌కు వెళ్లే దారి త్వరలో నిర్మించేటట్లు చూస్తాం. పూర్తిస్థాయిలో నిర్మించాలని గుత్తేదారులకు ఆదేశాలిచ్చాం. శ్రీదేవి మార్కెట్ రోడ్డు నిర్మించాలని కోరితే తప్పక పనులు చేస్తాం.

– సత్యనారాయణ, మున్సిపల్ డీఈ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

అమలాపురం గ్రామీణం: ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న **పి.అనూష** ఈ నెల 5న రావులపాలెంలో జరిగిన నెట్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ బుజ్జి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో విజయవాడలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. అనూషను సర్పంచి చొల్లంగి శివాజీని అప్పాజీ, ఉపసర్పంచి హనుమాన్ బుజ్జి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్, సభ్యులు అభినందించారు.

9న వనసమారాధన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం మంచినీటి చెరువుగట్టు వద్దగల చంద్రబాబు ఉద్యానంలో ఈ నెల 9న జరిగే సూర్యబలిజ వనసమారాధనకు పెద్దఎత్తున తరలిరావాలని ఆ సంఘం అధ్యక్షుడు బాస్కర్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక సుబ్బాలమ్మ ఆలయంలో గురువారం ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనసమారాధనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

బాల్య వివాహాలపై అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: దళిత్ బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్సీ) సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం కాట్రేనికోనలోని రామస్వామి తోటలో గ్రామస్థులకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి గంటి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో సంస్థ సభ్యుడు శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేయరాదన్నారు. పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉండరన్నారు. ఇళ్ల అవసరం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయం అందజేయాలి

ఐ.పోలవరం: ఐ.పోలవరం మండలంలోని ఓ బాలికపై అత్యాచార ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల సాయం వెంటనే అందజేయాలని పౌరహక్కుల సంఘం కోనసీమ జిల్లా మనోహర్, అమలదాసు బాబూరావు డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. నిందితుడు రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పశుదాణా పంపిణీ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం పటవల పశుసంవర్ధకశాఖ వైద్యురాలు శుభశ్రీ ఆధ్వర్యంలో ఉచిత పశుదాణాను పటవల నీటి సంఘం అధ్యక్షుడు కొత్తూరు కాశీఈశ్వరుడు, తెదేపా మండల బీసీసెల్ అధ్యక్షుడు దంగేటి అన్వేష్, తెదేపా నాయకుడు మేడిశెట్టి గోపాల్ గురువారం పంపిణీ చేశారు. పటవల, జి.వేమవరం, చొల్లంగిపేట, చొల్లంగి గ్రామాలకు తొమ్మిది టన్నుల పశుదాణా వచ్చినట్లు వైద్యురాలు తెలిపారు.

చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, నాయకులు

శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేస్తాం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కంచిపల్లి శ్రీనివాస్‌ను హత్య చేసిన నిందితులను పోలీసులు పట్టుకున్నారని, వారికి తగిన శిక్ష పడుతుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణం కొంకాపల్లిలో శ్రీనివాస్ భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులను గురువారం ఆయన పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జనసేన పార్టీ నాయకులు నల్లా శ్రీధర్, కౌన్సిలర్ యేడిద శ్రీను, తెదేపా నాయకులు బొర్రా ఈశ్వరరావు పాల్గొన్నారు.

తుపాను పరిహారం ఇప్పించండి

వినతిపత్రం ఇస్తున్న వానపల్లిపాలెం గ్రామస్థులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన తమకు నగదు పరిహారం అందించాలని కోరుతూ వానపల్లిపాలెం గ్రామస్థులు డిప్యూటీ తహసీల్దార్ లలితకు గురువారం వినతిపత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

చెరువును బాగుచేయరూ..

అనాతవరం శివాలయం వద్ద ఉన్న చెరువు తూడుతో నిండిపోయింది. ఇందులో పూర్వం నుంచి కార్తిక మాసంలో స్నానాలు చేసి దీపాలు వదిలేవారు. వెంటనే ఉన్న హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియల అనంతరం స్నానానికి చేసేవారు. ప్రస్తుతం పూర్తిగా గుర్రపుడెక్క అల్లుకుపోయింది. దీన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముమ్మిడివరం

రహదారుల నిర్మాణానికి నిధులివ్వండి

యానాం, న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారికి చేర్చి ఉన్న యానాంలోకి ప్రవేశించేందుకు కీలకంగా మారిన ఏటిగట్టు, అనుసంధాన రహదారుల అభివృద్ధికి రూ.28 కోట్లు ఇవ్వాలని కేంద్ర రోడ్డు రవాణా, మంత్రిత్వశాఖ అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం దిల్లీ నుంచి మీడియాకు ఈ మేరకు సమాచారం పంపించారు. కనకాలపేట-జెండాస్తంభం రహదారికి రూ.10.45 కోట్లు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిధి నుంచి ఇప్పటికే మంజూరు చేశారన్నారు. మూడు తూములు నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు రూ.8 కోట్లు, జెండాస్తంభం నుంచి కురసాంపేట, దరియాలతిప్ప మీదుగా సావిత్రినగర్‌కు రూ.20 లక్షలు విడుదల చేయాలని కోరగా మోర్త్ కార్యదర్శి వి.ఉమాశంకర్, గడ్కరీ ప్రైవేట్ సెక్రటరీ దీపక్‌షిండేలను కలిసి వినతి పత్రాలిచ్చినట్లు మల్లాడి చెప్పారు.

ఉమాశంకర్‌కు వినతిపత్రం ఇస్తున్న మల్లాడి

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం చొల్లంగి సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తలైను ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 8(శనివారం)న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చొల్లంగి, చొల్లంగిపేట, పటవల, కొత్తూరు, రామన్నపాలెం, మట్లపాలెం, జి.వేమవరం గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎన్.ఉదయభాస్కర్ గురువారం తెలిపారు.

అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగిస్తాం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదిపైగల డొక్కా సీతమ్మ అక్విడక్టు-కం-రోడ్డు బ్రిడ్జికి సంబంధించి రోడ్డు బ్రిడ్జిపై మరమ్మతు పనులు చేపట్టనున్న దృష్ట్యా, కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై నుంచి 42 రోజులపాటు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుచేస్తామని జలవనరులశాఖ పి.గన్నవరం సబ్‌డివిజన్ డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్‌రాజు వెల్లడించారు. కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై అడ్డుగా ఉన్న కట్టడాలను తొలగిస్తామన్నారు. 'తొలగిస్తారా...వదిలేస్తారా' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 4న వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. ఆయనతోపాటు సాగునీటి సంఘాల అధ్యక్షులు చొల్లంగి సత్యనారాయణ మూర్తి, కొల్నాడ సత్యనారాయణరాజు గురువారం కాటన్‌అక్విడక్టు రోడ్డుబ్రిడ్జిని పరిశీలించారు.

మలుపులో గొయ్యి.. ప్రమాదమేనోయి

కూనవరం గ్రామంలోని రహదారి మలుపులో గొయ్యి ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వర్షాలకు రోజుల తరబడి నీరు నిలిచిపోతుంది. గుంతను గమనించకుండా ప్రయాణిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రోడ్డుపైనే మురుగునీరు

అమలాపురం పట్టణంలోని మున్సిపల్ సర్క్యులర్ బజార్ ఎదురుగా రోడ్డుపై మురుగునీరు నిలిచి అటుగా వెళ్లే ప్రయాణికులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ డ్రెయినేజీ వ్యవస్థ లేదు. స్థానిక వ్యాపారులు చెత్త, వ్యర్థాలు ఇక్కడే పడేస్తున్నారు. వాటిని కొన్ని రోజుల వరకు తీయకపోవడంతో వర్షాలకు అధ్వానంగా మారుతోంది. దీనిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

శిథిల స్థితిలో రామాలయం

నడవపల్లిలోని రామలింగేశ్వరాలయం శిథిల స్థితికి చేరింది. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించడంతో ఎక్కడికక్కడ పెచ్చులూడుతోంది. ఇనుప ఊచలు బయటపడ్డాయి. స్లాబ్ నుంచి వర్షం నీరు కారుతోంది. ఏ సమయంలో ఎవరిపై కూలుతుందోనని భక్తులు, పూజారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆలయ ఈవో సూర్యవెంకటదుర్గను అడుగగా నూతన ఆలయ నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరయ్యాయని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.– న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాలువలో తూడు తొలగించరూ

పల్లంకుర్రు నుంచి రామాలయంపేట వైపు వెళ్లే ప్రధాన పంట కాలువలో పలుచోట్ల తూడు ఏపుగా పెరిగిపోయింది. సుమారు నాలుగైదు కిలోమీటర్ల మేర పలుచోట్ల పిస్టియా, గుర్రపుడెక్కతో మూసుకుపోయింది. అధికార యంత్రాంగం స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా కాలువలో తూడును త్వరితగతిన తొలగించాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

CHANGE OF NAME
I, VADDELLA SUVARNA RAJITHA W/o SASIDHAR, MIG -2, Near, red Bridge, Housing Board Colony, Amalapuram Municipality & Mandal, Dr. B. R. Ambedkar Konaseema District, Andhra Pradesh. I have changed my name from VADDELLA SUVARNA (Old Name) to VADELLA SUVARNA RAJITHA (New Name) hence I am being called VADDELLA SUVARNA RAJITHA As per Affidavit dated 06.11.2025. for all Purposes D. CHIRANJEEVI RAO Advocate - Notary, Amalapuram.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని చెయ్యేరులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌బాబు తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఆంగ్లభాషా నైపుణ్యం, రీజనింగ్, కోడింగ్ తదితర విభాగాల్లో విద్యార్థుల ప్రతిభను పరీక్షించి 276 మందిని ఎంపిక చేశారన్నారు. వీరందరినీ గురువారం కళాశాల యాజమాన్యం అభినందించింది. డీవీఎస్ఎన్ వర్మ, సందీప్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యానాంలో కోజాగిరి ఉత్సవం

యానాం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా రాజీవ్ బీచ్‌లోని భరతమాత విగ్రహం వద్ద రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ యానాం శాఖ బుధవారం రాత్రి 9 నుంచి 11 గంటల వరకు కోజాగిరి ఉత్సవం నిర్వహించారు. ఆవుపాలు, బెల్లం కలిపి కట్టెల పొయ్యిపై కాచి పంపిణీ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ వందో సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా చేపట్టిన పంచ పరివర్తన అంశాల గురించి వక్త ఎన్‌పీవీ రామారావు వివరించారు. భారతం, రామాయణం, భాగవతంలోని వివిధ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. లకమన సుబ్బారావు, చంద్రశేఖర్, నల్లా వెంకన్న, పలుకూరి వంశీ, చెక్కా మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో గాయాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మూలతూము వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మాజీ కౌన్సిలర్ గాయాలపాలయ్యారు. నగర పంచాయతీ 11వ వార్డు మాజీ కౌన్సిలర్, ఆర్‌ఎంపీ వైద్యుడు జనిపల్లి రమేష్ బాబు అమలాపురం నుంచి మోటార్ సైకిల్‌పై వస్తుండగా.. మూలతూము సమీపంలో కుక్క అడ్డురావడంతో పడిపోవడంతో గాయాలపాలయ్యారు. క్షతగాత్రుడ్ని స్థానికులు అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

స్వదేశీ వస్తువులు వాడాలి

సఖినేటిపల్లి: ఆత్మ నిర్భయ భారత్ కార్యక్రమంలో భాగంగా సఖినేటిపల్లి భాజపా శ్రేణులు స్వదేశీ వస్తువులను వాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. పి.సురేష్, ఎ.రాంబాబు, సీహెచ్.శివ రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

భవనం పూర్తయ్యేదెన్నడో..!

ముమ్మిడివరం మండలం క్రరివానిరేవు గ్రామంలో విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనం పనులు మధ్యలో నిలిచిపోయి అలంకారప్రాయంగా మారింది. రూ.20 లక్షలతో నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించినా నేటికీ పూర్తికాలేదు. నిధుల కొరత, బిల్లులు రాక ఇలా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ప్రజావ్యతిరేక విధానాలపై పోరుబాట

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడతామని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పిల్లంక, గోవలంక, ఇంజరం, ఉప్పంగల, లచ్చిపాలెం గ్రామాల్లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం జరిగింది. పిల్లంకలో జరిగిన సభకు కాద గోవిందకుమార్ అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, పి.గన్నవరం, రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని మాట్లాడారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు.

అదనపు పంటలతో మేలు

రాజోలు, న్యూస్‌టుడే: వరి చేల గట్లను వెడల్పు చేసి ఇతర పంటలు పండించడం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ అసోసియేటర్లు రాజారావు, మహేష్ తెలిపారు. మండలంలోని కడలిలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్న ఐసీఆర్పీల శిక్షణా తరగతుల్లో గురువారం వారు పాల్గొన్నారు. కషాయాలు, జీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, జిల్లా అసోసియేటర్లు హేమలత, అనంతకుమార్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ అలమూరు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 419/2023, O.S. 222/2023
Between:
చీకట్ల వీరబాబు ...పిటీషనరు/వాది
మరియు
అద్దంకి శ్రీ వెంకట రవితేజ
S/o. అద్దంకి నాగేశ్వర వీరవెంకట రమణమూర్తి (లేటు), వయస్సు 37 సం॥లు, హిందువు, ఉద్యోగి, R/o. D.No.3-3-14, జలదంగి వారి వీధి, యానాం, పాండిచ్చేరి గవర్నమెంటు, యానాం – J.C.J
...రెస్పాండెంటు / ప్రతివాది
పై నెంబరు పిటీషను మరియు దావాలో పిటీషనరు/వాది ఎన్నిసార్లు నోటీసులు/సమన్లు పంపించిననూ సదరు రెస్పాండెంటు/ప్రతివాది తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నారు. సదరు రెస్పాండెంట్/ప్రతివాది పై నెంబరు పిటీషను మరియు దావాలో నోటీసులు మరియు సమన్లు Substituted Service ద్వారా తీసుకును నిమిత్తము ది. 12-12-2025 తేదీనకు వాయిదా అయివున్నది. కావున సదరు రెస్పాండెంటు/ప్రతివాదికి ఎట్టి ఆక్షేపణలు వున్నను సదరు పైన తెలిపిన వాయిదా ది. 12-12-2025 తేదీన ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ అభ్యంతరములు తెలియజేసు కొనవలసినదిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. లేని యెడల మీ పరోక్షమున తీర్పు నిర్ణయించబడును.
V.జయశంకర్, అడ్వకేట్
రామచంద్రపురం.
రామచంద్రపురం ది.06-11-2025
సెల్: 94408 86797

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం, ఉప్పలగుప్తం

తక్కువ సమయం.. ఎక్కువ పనితనం

ప్రస్తుత కాలంలో ఎటుచూసినా డ్రోన్ల వినియోగం పెరిగింది. అన్ని రంగాల్లోనూ విరివిగా వాడుతున్నారు. సాంకేతికతను ఉపయోగించుకుని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే సత్ఫలితాలు వస్తాయని ప్రభుత్వం ఆశించడంతో రైతులకు రాయితీపై అందిస్తున్నారు. సంఘాలుగా ఏర్పడితే డ్రోన్లు అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా మొదటి దశలో అమలాపురం నియోజకవర్గంలో నాలుగు అందించారు. తాజాగా రైతు సంఘాల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా వ్యక్తిగతంగా కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

అమలాపురం నియోజకవర్గంలో అమలాపురం గ్రామీణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలు ఉన్నాయి. అమలాపురంలో 1642, ఉప్పలగుప్తం 1804, అల్లవరంలో 950 హెక్టార్లలో వరిసాగు చేపడుతున్నారు. వీటి పరిధిలో 6,617 మంది రైతులు ఉన్నారు. వీరు సంఘాలుగా ఏర్పడితే డ్రోన్లు అందించేందుకు వ్యవసాయశాఖ అధికారులు సమాయత్తమవుతున్నారు. తొలి విడతలో ఉప్పలగుప్తంలో 2, అల్లవరంలో 2 అందించారు. తాజాగా డ్రోన్లు కావాలనుకునే సంఘాల్లోని ఇంటర్మీడియట్ చదివిన యువ రైతులను ఎంపిక చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వీరికి త్వరలోనే శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే డ్రోన్లు అందించనున్నారు.

గొల్లవిల్లిలో డ్రోన్‌తో పురుగు మందు పిచికారీ

ఉపయోగాలెన్నో..

● పంటల్లో పురుగు మందులు పిచికారీ చేస్తే ఎకరాకు సగటున 200 లీటర్ల నీరు అవసరం అవుతుంది. అదే డ్రోన్ సాయంతో చేస్తే 10 లీటర్లు సరిపోతాయి. ● నానో యూరియాను వినియోగిస్తే 90 శాతం వరకు మొక్కకు చేరుతుంది. సాధారణ యూరియా చల్లితే పొలాలకు 30 నుంచి 40 శాతం మేర మాత్రమే ఉపకరిస్తుంది. ● కూలీల సమస్యను అధిగమించడంతో పాటు పురుగు మందులు, ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

రైతులు అందిపుచ్చుకోవాలి

సాగులో డ్రోన్ల వినియోగంతో రైతులకు విలువైన సమయంతో పాటు ఖర్చు ఆదా అవుతుంది. ఎకరా పొలంలో కనీసం ముగ్గురు వ్యక్తులు పని చేస్తే దాదాపు రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. అదే డ్రోన్ ద్వారా అర్ధ గంటలోపే పురుగు మందులు, ఎరువులు పిచికారీ చేసేందుకు అవకాశం ఉంటుంది. కావాలనుకునే వారు సంఘాలుగా ఏర్పడి వ్యవసాయాధికారులను సంప్రదించాలి. – డి.కెనడీ, ఏడీఏ, అమలాపురం

మండపేట

•మండపేట •రామచంద్రపురం

భాజపా ఆధ్వర్యంలో 'ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్'

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం భాజపా నాయకులు సోమేశ్వరంలో గురువారం ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు శాకా దుర్గాశ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ ప్రచురించిన 27 అంశాలను ఇంటింటా వివరిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బూత్ కమిటీల ఏర్పాటుతో కార్యకర్తల శక్తికేంద్రాలను సన్నద్ధం చేయాలని మండల ఇన్‌ఛార్జి కోన సత్యనారాయణ నాయకులకు సూచించారు. ఆత్మనిర్భర్ భారత్ జిల్లా సమన్వయకర్త కె.శ్రీదేవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చాట్రాతి జానకీ రాంబాబు, వల్లభనేని రవీంద్రబాబు, నరాల రాంబాబు పాల్గొన్నారు.

తెదేపాలో పలువురి చేరిక

తెదేపాలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే జోగేశ్వరరావు

మండపేట, న్యూస్‌టుడే: కేశవరం గ్రామానికి చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో తెదేపాలో చేరారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. మండపేట మండల అధ్యక్షుడు కర్రితాతారావు, కంటిపూడి శ్రీను, ఎంపీపీ ఉండమట్ల వాసు తెలుగు యువత అధ్యక్షుడు ఉండమట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్తికం.. విహరిద్దాం చలో చలో

కార్తిక మాసం వస్తేచాలు ప్రతిఒక్కరూ ఎక్కడికి వెళ్దాం. ఏప్రదేశాన్ని చూద్దాం. వనసమారాధనలు ఎక్కడ పెట్టుకుందామని చర్చించుకుంటుంటారు. అలాంటి వారందరి కోసం మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రముఖ ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే ఆశ్రమాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకుందాం పదండి..
– న్యూస్‌టుడే, రామచంద్రపురం, మండపేట

ఏడిద సంగమేశ్వరాలయం..

మండపేటకు 3 కిలోమీటర్ల దూరంలో ఏడిదలో 14వ శతాబ్దంలో పునర్నిర్మించిన పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయం అత్యంత పురాతనమైనది. దేవేంద్రుడు ప్రతిష్ఠించినట్లు, సప్తగోదావరి నది అంతర్వాహినిగా ఇక్కడ నుంచి ద్రాక్షారామ వరకు ఉన్నట్లు స్థలపురాణం భీమఖండంలో ఉంది. ఆలయానికి చుట్టూ కదంబ వృక్షాలు, పచ్చటి పంటపొలాల మధ్య ప్రశాంత వాతావరణంలో ఉంటుంది. అరణ్యవాసం సమయంలో సీతారాములు సందర్శించినందుకు గుర్తుగా పావంచ రేవుగట్టుపై నేటికీ రామపాదాలు దర్శనమిస్తాయి.

ధనమ్మ మర్రి

కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామంలో గల ధనమ్మ మర్రి కార్తిక వనసమారాధనలకు ప్రత్యేకం. గోదావరిలంకలో ఉన్న ఈ గ్రామం కొత్తపేటకు 3 కిలోమీటర్లు రాజమహేంద్రవరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎన్నో ఊడలతో విశాలంగా ఉన్న ఈ మర్రి చెట్టు వద్ద ధనలక్ష్మి అమ్మవారి ఆలయం ప్రత్యేకమైనది.

ద్వారపూడిలోని ఆదియోగి విగ్రహం

అయ్యప్ప ఆలయం..

ద్వారపూడిలో అయ్యప్ప స్వామి ఆలయంతోపాటు మూడు అంతస్తుల్లో ఉన్న శివాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆదియోగి విగ్రహం ఇక్కడ ప్రత్యేకం. ఆంధ్రప్రదేశ్ శబరిమలగా పేరు గాంచిన ఈ ఆలయంలో వివిధ రకాల దేవీ దేవతల ఆలయాలతో ఆకర్షణీయంగా ఉంటుంది.

ద్రాక్షారామ క్షేత్రం..

ద్రాక్షారామలో పంచారామ క్షేత్రాల్లో ఒకటైన మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయం ఉంది. రామచంద్రపురం నుంచి 6 కిలోమీటర్లు, రాజమహేంద్రవరానికి 48 కి.మీ, కాకినాడకు 28 కి.మీ దూరంలో ఉంటుంది. ప్రతీ సోమవారం భారీ ఎత్తున ఆలయంలో అన్నదానాలు నిర్వహిస్తారు.

శివబాలయోగి ఆశ్రమం

పరమ శివభక్తుడు బాలయోగి మహారాజ్ శివధ్యానం చేసి పునీతుడైన నేల ద్రాక్షారామకు 2 కిలోమీటర్ల దూరంలో ఈ శివబాలయోగి ఆశ్రమం ఉంటుంది. దివంగత ప్రధాని పి.వి.నరసింహారావు సైతం ఆదివారపుపేట సందర్శించారు. ప్రశాంతతకు నిలయం.. శివభక్తికి తార్కాణంగా ఈ ఆశ్రమంలో పిరమిడ్ ధ్యాన మందిరం ప్రశాంత వాతావరణంలో పచ్చని చెట్లతో కళకళలాడుతుంది.

రామఘట్టాలు..

కోటిపల్లికి 6 కిలోమీటర్ల దూరంలో ఏటిగట్టుపై రామఘట్టాలు ప్రాంతం దంగేరు శివారులో ఉంటుంది. ఏటిగట్టుపై కోటిపల్లి నుంచి ప్రయాణమే ఇక్కడకు వెళ్లేందుకు సులువైన మార్గం. త్రేతాయుగంలో రాముడు బంగారు లేడిని తరుముకుంటూ వచ్చి బాణం తప్పడంతో రాముని పాదాన్ని గట్టిగా ఘటించాడని అందుకే ఈ ప్రాంతానికి రామఘట్టాలని పేరుగా ప్రసిద్ధి. ఇక్కడ ఆయా పాఠశాలల పిల్లలు, ఆసక్తిగల కుటుంబాలు వనభోజనాలు ఏర్పాటు చేసుకుని సరదాగా గడుపుతారు. ● రామచంద్రపురం మండలం హసనబాద గ్రామంలో 118 అడుగుల ఎత్తుగల సాయిబాబా ఆలయం కూడా ప్రత్యేకమైనది.

కోటిపల్లి క్షేత్రం..

ఇది రామచంద్రపురానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న కోటిపల్లి క్షేత్రంలో వృద్ధ గౌతమీ నదిని చూడటమేకాకుండా ఛాయా సోమేశ్వరస్వామి ఆలయం, కోటిపల్లేశ్వరస్వామి, సోమగుండం గోదావరి పరివాహక ప్రాంతాలు చూడముచ్చటగా కనిపిస్తాయి. ఇక్కడ వైండావారి అన్నసత్రంలో నిత్యం భోజనాలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ సువర్చల సమేత ఆంజనేయస్వామి సతీసమేతంగా ఉండటం ప్రత్యేకత. చంద్రుని ఆలయం మరో విశిష్టత.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

సమస్య: కె.గంగవరం మండలం కూళ్ల పంచాయతీ శివారు గ్రామం మల్లవరంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. డ్రెయినేజీ నీరు రోడ్ల మీద పారుతోంది. పంచాయతీవారు స్పందించి కనీసం బ్లీచింగ్ చల్లించాలి.
– పిల్లి దుర్గాప్రసాద్, మల్లవరం

పరిష్కారం: పంచాయతీ సిబ్బంది స్పందించి వెంటనే ఆ ప్రాంతంలో శుభ్రంగా తుడిచి బ్లీచింగ్ జల్లారు. దోమలు రాకుండా క్రిమిసంహారిణి మందు స్ప్రే చేశారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కూడా దగ్గరుండి పనులు పర్యవేక్షించారు.

సమస్య: మండపేట మండలం తాపేశ్వరం గ్రామ పంచాయతీ బోడావారి వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది.
– వి.వీర్రాజు, తాపేశ్వరం

పరిష్కారం: రహదారి పక్కన వ్యర్థాల సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్‌వి.సుబ్బారావుకు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

8న విశ్రాంత ఉద్యోగుల సమావేశం

మండపేట: విశ్రాంత ఉద్యోగుల సమావేశం 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు వేవళ్ల సత్యనారాయణ, కార్యదర్శి పెంకే గోవిందరాజు గురువారం తెలిపారు. నూతన డీఆర్ 3.64 శాతం వివరాలు, లైఫ్ సర్టిఫికెట్, డిసెంబర్ 17న నకారా జయంతి వివరాలు, 75 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులకు సన్మానంపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

చిత్రాలు వేశారు.. బహుమతులు పట్టారు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మండపేట: ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక భాష్యం పాఠశాలలో నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. మీకు ఇష్టమైన పండుగ అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ఎంతో నైపుణ్యం చూపించారు. 9వ తరగతి విద్యార్థిని పి.నిషిత ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని ఎస్.నిత్యశ్రీ ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి ఎస్ గౌతమ్ తృతీయ బహుమతులను సాధించారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ ఎం.పెరుమాళ్లు ఈనాడు సమకూర్చిన బహుమతులను అందజేశారు. పి.రాజాబాబు, నీరజ, ప్రసన్నకుమార్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్

చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వ భరోసా

అంగర: చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన కపిలేశ్వరపురం మండలంలోని అంగర, నేలటూరు సహకార సొసైటీల వద్ద చేనేత కార్మికులకు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. మొంథా తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. మండలంలోని 672 చేనేత కుటుంబాలకు 50 కిలోల బియ్యం, వంటనూనె, కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు అందజేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. పుత్సల శ్రీనివాస్, పిల్లా బసవరాజు, చోడే సుబ్రహ్మణ్యం, మత్సా గంగరాజు, కరీమ్, ఆచంట చిన్నా పాల్గొన్నారు.

అంగరలో చేనేత కార్మికుడికి బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

భిక్షాటనకు కాదు.. బడికి పంపించండి

అన్నాయిపేట గ్రామ పరిధిలోగల ఖాళీస్థలంలో గుంటూరు నుంచి వలసవచ్చి నివసిస్తున్న కుటుంబాల వద్దకు సర్పంచి పెమ్మిరెడ్డి దొరబాబు వెళ్లి వారి పిల్లలతో భిక్షాటన చేయించవద్దని, బడిలో చేర్పిస్తాను బడికి పంపించాలని సూచించారు. వీరు గ్రామ పంచాయతీ పక్కన గత కొంతకాలంగా నివసిస్తున్నారు. మగవారు ఎలుకలు పట్టేందుకు వెళ్తే. ఆడవారు, పిల్లలు ద్రాక్షారామ వీధుల్లో భిక్షాటన చేస్తున్నారు. దుకాణాల ముందు ప్రజలను విసిగిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో సర్పంచితోపాటు అంగన్‌వాడీ, మహిళాపోలీసు వెళ్లి గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల్ని బడిలో చేర్పిస్తామని బడికి పంపాలని లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారిని హెచ్చరించారు.

కార్మికులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సర్పంచి దొరబాబు
– న్యూస్‌టుడే, ద్రాక్షారామ

పాఠశాల అభివృద్ధికి కృషి

మండపేట గ్రామీణం: కేశవరం ఎంపీపీ పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఐటీసీ వారు బంగారు భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా రూ.40 వేలు మంజూరు చేయగా పాఠశాల హెచ్ఎం.చోడే కృష్ణమూర్తి తన వంతు సహాయంగా రూ.10 వేలు పాఠశాల అభివృద్ధికి అందజేశారు. హెచ్ఎంను విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు మండల సమావేశం..

మండపేట గ్రామీణం: మండపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ఎంపీపీ వుండమట్ల వాసు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కె.సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరుకావాలన్నారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

తాపేశ్వరంలో రక్తదాన శిబిరం

మండపేట గ్రామీణం: మండపేట మండలం తాపేశ్వరం చైతన్య పాఠశాలలో చైతన్య ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్, కాకినాడ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం జరిగింది. 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం.పి.లక్ష్మీనారాయణ, ఎమ్.వి.సురేష్, నరేష్, అరుణ్, మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగులు

స్థానిక మారేడుబాక వంతెన సమీపంలో నేలటూరురోడ్డులో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. మారేడుబాక గ్రామ పరిధిలో ఉన్న విద్యుత్ దీపాలు గత కొన్ని నెలలుగా వెలుగుతూ ఉన్నాయి. దీంతో అవి ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురవుతున్నాయి. వృథాను అరికట్టాలని వీటికి స్విచ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ అధికారులకు చెప్పి చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తెలిపారు. - న్యూస్‌టుడే, మండపేట

ఆదమరిస్తే పంటబోదెలోకే

రహదారి సాఫీగా ఉందని వేగంగా వెళితే నేరుగా పంటబోదెలోకే వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. వెంకటాయపాలెం వంతెన నుంచి గణపతి నగరం వంతెన వరకు ఉన్న రహదారి పొడవునా పంట కాలువ ఉంటుంది. ఈ కాలువ నుంచి కుందూరుకు వెళ్లే పిల్లకాలువకు కల్వర్టు ఉంది. కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. సమస్యను నీటిపారుదల శాఖ జేఈ సుజాతకు వివరించగా కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి

అంగర, న్యూస్‌టుడే: వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కపిలేశ్వరపురం సర్వారాయ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందేమాతరం, 150 ఆకారంలో కూర్చొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

కపిలేశ్వరపురంలో వందేమాతరం ఆకారంలో ఒదిగిన విద్యార్థులు

వల్లూరులో జాతీయ జెండాలతో విద్యార్థుల సందడి

ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్ చిన్నారులను అభినందించారు. ● కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో వందేమాతరం గీతం 150 వసంతాల వేడుక నిర్వహించారు. హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో గ్రామంలో ర్యాలీ చేశారు.

ఎమ్మెల్యే వేగుళ్ల పరామర్శలు

రాయవరం: రాయవరం మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబసభ్యులను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. తెదేపా కార్యకర్తలు మాచవరంలో వీరక సీతారత్నం, వెంటూరులో చిర్ల ... కుటుంబాలను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు కొప్పిశెట్టి మాధవరావు, రిమ్మలపూడి వేణుగోపాలరావు, మేడపాటి రవీంద్రారెడ్డి, వెంకట్రామరాజు, రామకృష్ణారెడ్డి, తిమ్మ రమేష్, రామకృష్ణ, సత్తిరాజు పాల్గొన్నారు.

అద్దంపల్లి పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠలో గ్రామపెద్ద సత్తిరాజు దంపతులు

సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠ

పామర్రు: కె.గంగవరం మండలం అద్దంపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ భక్తి శ్రద్ధలతో జరిగింది. గ్రామ పెద్ద దాసరి సత్తిరాజు కుటుంబ సభ్యులు దీనిని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 102 మంది విద్యార్థుల తల్లులకు చీరలు, గాజులు, తాంబూలాలు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి కళావేదిక కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. డీవైఈవో పి.రామ లక్ష్మణమూర్తి, ఎంఈవోలు ఎ.నాగరాజు, సిహెచ్.ఆంజనేయులు, సర్పంచి చింతపల్లి లక్ష్మీ వెంకటరమణ, హెచ్.ఎం.రమణ పాల్గొన్నారు.

విద్యాదాత వుండవిల్లికి నివాళి

రామచంద్రపురం: వుండవిల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వాసంశెట్టి సత్యం, ఉపాధ్యక్షులు మూర్తి , అధ్యాపకులు, కూటమి పార్టీ నాయకులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విద్యావేత్త, దివంగత వుండవిల్లి సత్యనారాయణమూర్తి 36వ వర్ధంతి కార్యక్రమం రామచంద్రపురం వి.ఎస్.ఎం కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు, వాసంశెట్టి సత్యం, కరస్పాండెంట్ మెర్ల శివరామప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎం.మూర్తి, వి.ఎస్.ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.బాలాజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్సారీ, తెదేపా పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ తదితరులు వుండవిల్లి సత్యనారాయణమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● రాయవరం, న్యూస్‌టుడే: విద్యాదాత మాజీ ఎమ్మెల్సీ వుండవిల్లి సత్యనారాయణమూర్తి (రాయవరం మున్సబు) 36వ వర్ధంతిని అభిమానులు గురువారం నిర్వహించారు. స్థానిక శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మున్సబు విగ్రహానికి రాయవరం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక చెల్లాయ్యమ్మపేట, జయశంకర చేనేత సహకార సంఘ భవనం, వెలంపేటల్లోని మున్సబు విగ్రహాలకు ఎంపీపీ నౌడు వెంకటరమణ, మూర్తినీడి రాము, అచ్యుతరామరాజు నివాళి అర్పించారు.

నిత్యావసరాల పంపిణీ

రాయవరం: మొంథా తుపానుతో ఇబ్బందులు పడ్డ చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేసింది. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రాయవరం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ రాంబాబు చొరవతో 56 కుటుంబాలకు సాయం అందించారు. కుటుంబానికి 50 కేజీల బియ్యం, కేజి పంచదార, నూనె, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు అందజేశారు.

సరకులు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: విద్యార్థులకు వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అన్నారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ జనరల్ మేనేజర్ ఓనో సుంగ్(జపాన్)కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)నిధులతో సమకూర్చిన 3 అధునాతన బీఎస్6 మిషన్లను బట్లపాలెం, ముక్తేశ్వరం, ద్రాక్షారామ పాలిటెక్నిక్ కళాశాలలకు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం అందజేశారు. రామచంద్రపురం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇసుజు కంపెనీ ప్రతినిధులు, ఉపాధి కార్యాలయం సీఈవో రామ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మంత్రి సుభాష్ సూచనల మేరకు ఈ మిషన్లు అందజేశామన్నారు.

రామచంద్రపురంలో విద్యార్థులకు అందిస్తున్న యంత్రాలు

భవిత కేంద్రానికి విలువైన సామగ్రి అందజేత

ద్రాక్షారామ: రామచంద్రపురంలో ఉన్న భవిత కేంద్రానికి ఇసుజు మోటార్స్ ఇండియా వారి సౌజన్యంతో ఫిజియోథెరపీకి అవసరమైన పరికరాలను గురువారం అందజేశారు. ఇసుజు కంపెనీ వారు సీఎస్ఆర్ నిధులతో గురువారం వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో స్టిములేటర్, ఎలక్ట్రిక్ మోపెడ్, ఫిజియోథెరపీ బెడ్ స్టిములేటర్, ట్రెడ్‌మిల్, అల్ట్రా సౌండ్ మోడల్ వన్ ఫిజియోథెరపీ బాల్స్, టెరా బ్యాండ్ సెట్ ఫింగర్ గ్రిప్పర్, వన్‌కేజీ డంబుల్, సీపీ వాకింగ్ స్టిక్స్ పరికరాలు అందించారు.

లక్ష బిల్వార్చన

అంగర, మండపేట: కపిలేశ్వరపురం ఏటిగట్టు వద్ద కొలువైన శ్రీఅగస్త్యేశ్వర, పాపవినాశేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ✦ మండపేట అగస్త్యేశ్వరాలయ ప్రాంగణంలో వేంచేసిన సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో కృత్తిక పూజలు నిర్వహించారు.

కపిలేశ్వరపురంలో లక్ష బిల్వార్చన చేస్తున్న వేద పండితులు

రామచంద్రపురం కాకినాడలో విలీనం కోరుతూ ర్యాలీ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం కోరుతూ అఖిలపక్ష జేఏసీ, విద్యాసంస్థలు, ఛాంబర్‌ఆఫ్ కామర్స్, వివిధ సంఘాల నాయకుల మద్దతుతో గురువారం పట్టణంలో బంద్ నిర్వహించారు. పట్టణంలో దుకాణాలు మూసివేసి విద్యాసంస్థలు, ప్రధానరహదారులపై ర్యాలీలు చేపట్టారు. తెదేపా నాయకులు నారపరెడ్డి బలరాం, మధు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కోట శ్రీనివాస్, పి.రాము తదితరులు బంద్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. జేఏసీ నాయకులు జిల్లా నియోజకవర్గ పునర్విభజన సబ్ కమిటీని కలిసి వినతిపత్రాలు అందించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి చిట్టిబాబు, సీపీఐ నాయకులు ప్రేమానందం, శీలం గంగరాజు, పిల్లి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఉన్నత పాఠశాలల ఎదుట విద్యార్థులతో ప్రదర్శన

నీటి కిట్టు.. ఎందుకున్నట్టు? పంచాయతీల్లో మూలనపడిన వైనం

పామర్రు, న్యూస్‌టుడే: ఇటీవల మొంథా తుపాను వచ్చింది. పలు చోట్ల భారీ వర్షాలు వచ్చాయి. చెరువులు, కాలువలు, రక్షిత నీటిపథకాల ద్వారా వచ్చే తాగునీరు కలుషితం అవుతున్నాయి. దీంతో ప్రజలు అవి తాగడం మానేసి వేలాది రూపాయలు వెచ్చించి డబ్బాల నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో రక్షిత నీటి పథకాలున్నాయి. వాటి నుంచి సరఫరా అయ్యే నీరు ఎంత నాణ్యమైనదో తెలుసుకొని సరఫరా చేయాలనే లక్ష్యంతో నీటి పరీక్షలను నిర్వహించాలని జల్‌జీవన్ మిషన్ పథకం కింద పంచాయతీలకు నీటి పరీక్ష కిట్లు అందజేశారు. అయితే ఇవి ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. చాలా పంచాయతీల్లో వాడకుండా పక్కన పెట్టేశారు. వాటిలో ఉండే రసాయనాలు, ఔషధాలు కాలం చెల్లడంతో నిరుపయోగంగా ఉంటున్నాయి.

పామర్రు పంచాయతీ నీటి పరీక్ష కిట్లలో కాలం చెల్లిన రసాయనాలు

రెండు నియోజకవర్గాల్లో పరిశీలిస్తే..

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో 103 గ్రామ పంచాయతీలున్నాయి. దాదాపు 80 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ప్రతి ఒక్క పంచాయతీకి కూడా రెండేళ్ల కిందట ఒక్కొక్కటి రూ. 1292లు విలువ చేసే పరీక్ష కిట్లు ఇచ్చారు. వీటిలో మల్టీమీటరు, నీటి పరీక్ష పరికరం, నీటి నాణ్యత పరీక్షకు ఉపయోగించే రసాయనాలు ఉన్నాయి. ఎఫ్‌టీకే పెట్టెలో నైట్రేట్ రియేజెంట్ ఎ.కారకం-100, బి.కారకం 100, క్లోరైడ్ ఇండికేటర్ 100, సంపూర్ణ కఠినత్వం మందు బిళ్లలు 100 చొప్పున ఇచ్చారు. వీటిని ఎలా వినియోగించాలో గ్రామ సచివాలయం ఇంజినీరింగ్ సహాయకులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. కిట్లు సరఫరా చేసిన అనంతరం వాడకంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలన చేయకపోవడంతో చాలా చోట్ల ఒక్కసారి కూడా వినియోగించలేదు.

తాగునీటి పరీక్షలు చేయిస్తున్నాం..

గ్రామాల్లో నీటి నాణ్యత విషయంలో ఆర్‌డబ్ల్యూఎస్ తరఫునుంచి ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రతి పంచాయతీ నుంచి ఐదుగురికి నీటి పరీక్షలపై ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చాం. వర్షాకాలంలో, కొత్తనీరు వచ్చే సమయంలోనూ విధిగా గ్రామాల్లో నీటిని పరీక్షించాలని సూచనలు ఇచ్చాం. పంచాయతీల వారే నీటి పరీక్షల మీద ప్రత్యేకశ్రద్ధ పెట్టాలి. మరీ ఇబ్బందులున్న చోట తామే తాగునీటి పరీక్షలు చేయిస్తున్నాం.
- రామకృష్ణ, ఏఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, ANAPARTHI
O.S.No.202/2025
Between:
Meka Veera Bhadram, W/o. Meka Veerraju, R/o. Kurmapuram Village, Rayavaram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District, Andhra Pradesh and 2 others ...Plaintiffs
and
Nil ...Defendant
పై నెంబరు దావాలో వాది గారి యొక్క భర్త మేక వీర్రాజు గారు 19-04-2017 తేదీ నుండి కనబడుటలేదని, సదరు విషయంపై రాయవరం పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, సదరు పోలీసువారు Man Missing కేసు దాఖలుచేసి Crime No. 58/2017గా నమోదు కాబడి దరిమిలా రాయవరం పోలీసువారు సదరు మేకా వీర్రాజు గారు Undetectableగా పరిగణించి ఆర్డర్ పాస్ చేసినారు. కావున సదరు మేకా వీర్రాజు గారు చట్టప్రకారం ఆయన సివిల్ డెత్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ వాది మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసుకొని యున్నారు.
కావున సదరు పిటిషన్‌లో ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ది.12-11-2025వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరయి తెలుపుకొనవలెను. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వెలుగోట్ల శ్రీనివాస్
ఎస్.వి.ప్రసన్న కుమారి
అడ్వకేట్స్, కాకినాడ, సెల్: 9989749211

(c) eenadu

ఈనాడు తూర్పుగోదావరి

శుక్రవారం నవంబరు 7, 2025 | 5

బోధనాసుపత్రికి పీజీ సీట్లు..!

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో వైద్యసేవలు మరింత విస్తృతం కానున్నాయి. వైద్య కళాశాల, ఆసుపత్రికి పీజీ సీట్లు మంజూరయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నాలుగు విభాగాల్లో 16 పీజీ సీట్లు కేటాయిస్తూ జాతీయ వైద్య కమిషన్ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన బోధనాసుపత్రుల్లో రాజమహేంద్రవరం కళాశాలకే ఎక్కువ పీజీ సీట్లు కేటాయించడం విశేషం.

మెరుగైన సౌకర్యాల కల్పనతోనే..

రాజమహేంద్రవరం బోధనాసుపత్రిలో ప్రమాణాలు, వైద్యులు, సిబ్బంది, మౌలిక వసతులు తదితర సౌకర్యాలు చూపించి ప్రభుత్వం మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ)కు దరఖాస్తు చేసింది. దీనికి సంబంధించి ప్రసూతి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్(చిన్నపిల్లల వైద్యం) విభాగాలకు నాలుగేసి చొప్పున మొత్తం 16 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. పది రోజుల్లో ప్రారంభమయ్యే రెండో కౌన్సెలింగ్ పీజీ వైద్య విద్యార్థులు వస్తారు. ఈ నేపథ్యంలో స్పెషాలిటీ వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ శివప్రసాద్ వివరించారు.

ప్రయోజనాలు ఏమిటంటే..

- అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు స్పెషాలిటీ పీజీ వైద్య విద్యార్థులు సేవలందిస్తారు.
- జీజీహెచ్‌లో ప్రసూతి, జనరల్ మెడిసిన్, సర్జరీ, చిన్న పిల్లల వైద్య విభాగాలకు వందల సంఖ్యలో ఓపీ, ఐపీ ఉంటుంది. ఎలాంటి అత్యవసర కేసులనైనా ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో చికిత్స చేసే వీలుంటుంది.
- వచ్చే ఏడాది నుంచి ఈ సీట్లు మరిన్ని పెరగనున్నాయి.

జిల్లాకు 757 గృహాలు మంజూరు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2.0(అర్బన్)లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో 757 గృహాలు మంజూరైనట్లు హౌసింగ్ పీడీ నాతి బుజ్జి తెలిపారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో 465, కొవ్వూరు 172, నిడదవోలు 120 చొప్పున మంజూరైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి యూనిట్ విలువ రూ.2.50 లక్షలు కాగా కేంద్రప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష చొప్పున లబ్ధిదారులకు అందిస్తాయన్నారు. ఈ పథకం కింద చేపట్టే నిర్మాణాల నాణ్యత, పారదర్శకతకు అయిదు దశల సాంకేతిక తనిఖీ విధానాన్ని అమలు చేస్తామన్నారు.

పేరుకున్న బకాయిలు.. నీరివ్వని జల్‌జీవన్ మిషన్
తడారుతున్న గొంతులు..!

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, వీఎల్‌పురం

ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత జలాలు అందివ్వాలన్న 'జల్‌జీవన్ మిషన్' లక్ష్యానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచింది. ప్రాధాన్య క్రమంలో పనులు చేపట్టక, తన వాటా నిధులు విడుదల చేయకపోవడంతో గుత్తేదారుల బకాయిలు పేరుకుపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రద్దీ గాడిలో పెట్టినా.. బకాయిలు చెల్లించక పోవడంతో దాదాపు రెండు నెలలుగా పనులు నిలిచిపోయాయి.

తాళ్లపూడి మండలం అన్నదేవరపేటలో ఓహెచ్ఎస్ఆర్ పనులు (పాతచిత్రం)

- రూ.216.30 కోట్లు: అంచనా వ్యయం
- రూ.35 కోట్లు: చెల్లించాల్సిన బకాయిలు
- 508: మంజూరైన పనులు
- 337: పూర్తి చేసింది
- 139: వివిధ దశల్లో ఉన్నవి
- 60,635: ఏర్పాటు చేయాల్సిన కుళాయిలు

- అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల్లో 65 పనులు రూ.28 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైతే 46 పనులు పూర్తి చేశారు. కానీ ఆరు పనులకే బిల్లులు చెల్లించారు. రంగంపేటలో పనులన్నీ ప్రాథమిక దశలోనే ఉన్నాయి.
- కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాల పరిధిలో 34.16 కోట్ల అంచనా వ్యయంతో 86 పనులు మంజూరవ్వగా అయిదు మాత్రమే పూర్తయ్యాయి.
- గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లో రూ.28.57కోట్లతో 92 పనులకు గాను 76 పూర్తి చేశారు.
- నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో రూ.48.78 కోట్లతో 92 పనులు కేటాయించారు. అవన్నీ నేటికీ ప్రారంభదశలోనే ఉన్నాయి.
- రాజమహేంద్రవరం గ్రామీణం, కడియం మండలాలకు రూ.32.26 కోట్ల అంచనాలతో 51 పనులు మంజూరవగా సగం నిధులు సైతం ఖర్చు చేయలేని దుస్థితి. 27 పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

"త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. కొంత మేర బకాయిలు చెల్లించిన వెంటనే పనులు ప్రారంభమవుతాయి." అని ఎస్ఈ గిరి అన్నారు.

పూత మారుతోంది.. రుచి పెరుగుతోంది

ట్రెండ్‌కు అనుగుణంగా పూతరేకుల తయారీ

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పూతరేకులంటే పంచదార, బెల్లం డ్రై ఫ్రూట్స్‌తో తయారు చేసేవే కాదు.. ఇంకా బోలెడు రకాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు తినేందుకు వీలుగా కాకరకాయ పొడి, కారంపొడి వేసి చుట్టిన పూతరేకులూ ఉన్నాయి. చిన్నపిల్లలు ఇష్టంగా తినడానికి చాక్లెట్ పౌడర్, బూస్ట్, హార్లిక్స్ చల్లినవీ లభిస్తాయి. ఇష్టంగా ఒక్క రోజులో తినేందుకు వీలుగా క్యారెట్, బీట్‌రూట్, తేనె జోడించి మరీ విభిన్న రుచుల్లో అందుబాటులోకి తెస్తున్నారు.

ఎక్కడికైనా ఇక్కడి నుంచే..

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రకరకాల పూతరేకులు అందుబాటులో ఉండటంతో ఇటీవల అమ్మకాలు పెరిగాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో ఫంక్షన్లు జరిగేటప్పుడు వారి ఆహ్వానంపై వెళ్లి అక్కడే తయారు చేసి అందజేస్తున్నారు. శనివారం వచ్చిందంటే చాలు వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చేవారు వేల మంది ఇక్కడ ఆగి పార్సిళ్లు తీసుకెళ్లుతుంటారు.

ఏటా రూ.6కోట్లు

ఒకప్పుడు ఇంటింటా.. ఊరూరా తిరిగి అమ్మకాలు జరిపే స్థాయి నుంచి ఆన్‌లైన్ వరకు వ్యాపారం చేరింది. తయారీ, విక్రయంలో మహిళలదే కీలక పాత్ర. సినీ, ఇతర ప్రముఖులు, వివిధ సంస్థలకు ఇక్కడి నుంచే పూతరేకుల పార్సిళ్లు వెళ్తుంటాయి. ఆర్టీసీ, రైల్వే, విమాన కార్గోల ద్వారా ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఏటా రూ.6 కోట్ల వరకు లావాదేవీలు సాగుతున్నాయి.

1200 మహిళా సంఘాలకు ఉపాధి

ఒక్క ఆత్రేయపురం మండలంలోనే 1200 స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పరిశ్రమపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. ఒక్కో మహిళ అమ్మకాల ద్వారా రూ.30వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం పొందుతున్నారు.

జల.. లింగోద్భవం

గొల్లప్రోలు గాంధీనగర్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జల్లు శివలింగం ఇది. నిరంతర గంగాభిషేకం నిర్వహించినట్లుగా జల్లు ఏర్పాటు ఆకట్టుకుంది. దీంతోపాటు 25 అడుగుల దివ్య శివలింగంతోపాటు సహస్ర లింగ దర్శనం (అద్దాల్లో ప్రతిబింబాలతో కలిపి) గురువారం భక్తులకు కల్పించారు. -న్యూస్‌టుడే, గొల్లప్రోలు

వందేమాతరానికి 150 ఏళ్లు
విద్యార్థులకు పోటీలు

స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం ఉద్యమానికి ప్రత్యేక స్థానం ఉంది. బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతరం 1875, నవంబర్ 7న వెలుగు చూసింది. కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తినింపిన ఈ గేయం వెలుగులోకి వచ్చి 150 ఏళ్లు అయిన సందర్భంగా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. కొన్నిచోట్ల ప్రారంభం కాగా మరికొన్ని చోట్ల నేడు జరగనున్నాయి.

నేడు ప్రత్యేక కార్యక్రమాలు..

- అన్ని పాఠశాలల్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం పాడాలి.
- ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించేలా ఏర్పాటు చేశారు.
- క్విజ్, వ్యాసరచన, బృందచర్చలు, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహిస్తారు.
- పాఠశాల స్థాయిలో ముగ్గురిని ఎంపిక చేస్తారు.
- ఆయా కార్యక్రమాల వివరాలను సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు.
- విజేతల వివరాలను సీఎస్‌సీ కార్యాలయానికి పంపుతారు.
- పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇస్తారు. – న్యూస్‌టుడే, బిక్కవోలు

ఆ రోజూ వస్తుందోచ్..

న్యూస్‌టుడే, రాజానగరం

ఉమ్మడి జిల్లా వాసులు ఇక జూ పార్కు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. రాజమహేంద్రవరం శివారులో

త్వరలో ఇటు సఫారీ.. అటు విహారం

దీని ఏర్పాటు కోసం అడుగులు పడుతున్నాయి. వర్చువల్ జూ సఫారీని ఏర్పాటు చేయనున్నారు. దివాన్‌చెరువు పరిధిలో ఇప్పటికే మహా పుష్కరవనం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వస్తున్న వారితో మంచి ఆదరణ లభిస్తోంది. దీనికి సమీపంలోనే దివాన్ చెరువు నుంచి రాజానగరం వైపు వెళ్లే దారిలో జాతీయ రహదారికి కుడివైపున 500 ఎకరాలు, ఎడమవైపున 250 ఎకరాల అటవీ భూమి ఉంది. ఈ ప్రకృతి వనరులను ఆహ్లాద భరితంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కార్యాచరణ రూపొందిస్తున్నారు.

జూ విస్తీర్ణం: 500 • అధునాతన నగరవనం: 250 (ఎకరాల్లో..)

మరో నగరవనం..

250 ఎకరాల్లో సరికొత్త హంగులతో నగరవనం ఏర్పాటు చేయనున్నారు. ఇందులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల ఆటలకు పార్కు, ఫుడ్ కోర్టు, వెదురు ప్లాంటేషన్, జిప్ లైనర్, బర్డ్ ఎన్‌క్లోజర్ తదితరాలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ ఏడాదే పనులు ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

కళ్లముందు కదలాడే అనుభూతి

500 ఎకరాల్లోని తూర్పు అభయారణ్యంలో జంతు ప్రదర్శనశాల, వర్చువల్ జూ సఫారీ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ప్రత్యేక కళ్లద్దాలు సిద్ధం చేస్తారు. పర్యాటకులు వాటిని ధరించి వాహనంలో వెళ్తుండగా.. చుట్టూ జంతువులు వెళ్తున్న అనుభూతి కలుగుతుంది. దీనిని వచ్చే ఏడాది ప్రారంభించవచ్చునని చెబుతున్నారు.

పంచాయతీలలో ఇక గ్రేడింగ్
సంస్కరణల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు

ధవళేశ్వరం: పంచాయతీలలో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి గ్రేడింగ్ పాలన అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పంచాయతీ పాలనలో గతంలో క్లస్టర్లకు ప్రాధాన్యత ఉండేది.. ప్రతి క్లస్టర్ పరిధిలో రెండు, మూడు లేదా నాలుగు పంచాయతీలుండేవి. తాజాగా ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టి పంచాయతీలను గ్రేడ్లుగా విభజించే ప్రక్రియ చేపట్టింది.

విభజన ఇలా..స్పెషల్ గ్రేడ్: పదివేలకు పైగా జనాభా గానీ, రూ.కోటి ఆదాయం గాని ఏదో ఒకటి ఉండాలి. డిప్యూటీ ఎంపీడీవోను పంచాయతీ అధికారిగా నియమిస్తారు. రాజమహేంద్రవరం గ్రామీణం, కడియం, రాజానగరం, గోకవరం, బిక్కవోలు, అనపర్తి కోరుకొండ పంచాయతీలు వస్తాయి.

జనాభా, ఆదాయం ప్రాతిపదిక

జిల్లాలో 299 పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ 1,2,3గా విభజించారు. ప్రస్తుతం మేజర్ పంచాయతీల వ్యవస్థ నడుస్తోంది. ఇందులో జనాభా, ఆదాయాలు పెరిగినా ఎలాంటి మార్పు తీసుకురాలేదు. రెండు, మూడు పంచాయతీలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి కార్యదర్శిని నియమించారు.

- గ్రేడ్ 1లో 4-10 వేల వరకు జనాభా లేదా రూ.50 లక్షల నుంచి రూ.కోటి లోపు ఆదాయం ఉన్న 89 పంచాయతీలు వస్తాయి.
- గ్రేడ్-2లో 2వేల నుంచి 4 వేల జనాభా ఉండాలి. 119 గ్రామాలను తీసుకువచ్చారు.
- గ్రేడ్-3లో 2వేల కన్నా తక్కువ జనాభా ఉన్న 60 గ్రామాలు వస్తాయి.
- ధవళేశ్వరం మేజర్ పంచాయతీలో 60వేల జనాభా ఉంది. స్పెషల్ గ్రేడ్‌గా మార్చడంతో అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

ప్రైవేటు ఆలయాలపై గురి
కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ అప్రమత్తం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రైవేటు ఆలయాలపై దేవాదాయ ధర్మాదాయశాఖ ఆరాతీస్తోంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి గుడి వద్ద తొక్కిసలాట ఘటన తర్వాత ఆ శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాలు ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయి? వాటి విశిష్టత, పండగల వేళ రద్దీ, సదుపాయాల కల్పన వంటి వివరాలు సేకరిస్తున్నారు. వాటిలో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకోదగ్గవి ఉన్నాయా..? పర్వదినాల్లో ఇతర శాఖల సమన్వయంతో పర్యవేక్షణ చేయాల్సిన అవసరముంటుందా అని పరిశీలిస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

జిల్లాల వారీ ప్రైవేటు ఆలయాలు: కాకినాడ 62, తూర్పుగోదావరి 53, అంబేడ్కర్ కోనసీమ 7

దేవాదాయ ధర్మాదాయ శాఖల పరిధిలోనివి

కేటగిరి	కాకినాడ	తూర్పు	కోనసీమ
6ఎ	19	38	11
6బి	32	23	20
6సి	135	107	372

(ఆలయం రాబడి ఏడాదికి రూ.50 లక్షలు దాటినవాటిని 6ఎ కేటగిరి, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల లోపువి 6బి, రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలు ఆదాయం వచ్చేవాటిని 6సి గా విభజించి పర్యవేక్షణ, సదుపాయాలు కల్పిస్తుంటారు.)

ఇటీవల ప్రైవేటు నిర్వహణ నుంచి దేవాదాయశాఖ పరిధిలోకి మారిన వారాహి అమ్మవారి గుడి

వైరల్ చేసి.. వసతులు మరిచి

మారుమూలనున్న చిన్న చిన్న ఆలయాల గురించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. దేవుళ్ల విశిష్టత, ఏయే రోజుల్లో పూజలు చేస్తారు.. అన్నసమారాధనలు వంటి వివరాలన్నీ ప్రచారం చేయడంతో ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తున్నారు. అందుకు తగ్గ వసతులు కల్పించడం లేదు. కాకినాడ గ్రామీణ మండలంలో వారాహి అమ్మవారి గుడి విశిష్టతమైనా ఇలానే ప్రచారం చేయడంతో రద్దీ పెరిగింది. నిర్వహణపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకుని అదనపు సదుపాయాలు కల్పించారు. భక్తులిచ్చే కానుకలు, అన్నప్రసాద వితరణలోనూ పారదర్శకత తీసుకువచ్చారు. మరిన్ని వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉప కమిషనర్ రమేశ్‌బాబు తెలిపారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణపై మార్గదర్శకాల కోసమే కమిషనరేట్ నుంచి వివరాలు కోరినట్లు తెలిపారు.

సరదా స్నానం.. కారాదు ప్రాణాంతకం
వన సమారాధనల వేళ జర భద్రం

న్యూస్‌టుడే, నిడదవోలు

- ఈ ఏడాది ఫిబ్రవరిలో మహాశివరాత్రి వేళ తాళ్లపూడి మండలం తాడిపూడి వద్ద గోదావరి రేవులో స్నానానికి దిగిన అయిదుగురు విద్యార్థులు మృతి చెందారు.
- 2023లో రాజమహేంద్రవరానికి చెందిన ఇద్దరు కొవ్వూరు వద్ద ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు.
- 2022లో బొబ్బర్లంక బ్యారేజీ, కొవ్వూరు వద్ద గోదావరిలో స్నానానికి దిగిన రాజమహేంద్రవరానికి చెందిన ఇద్దరు యువకులు, ఒక వ్యక్తి మృతి

కార్తిక మాసంలో విహార యాత్రలకు పంట కాలువలు, చెరువులు, వాగులు, కొండవాగులున్న ప్రాంతాలకు వస్తుంటారు. స్నానాలకు దిగి, లోతు తెలియక మృత్యువాత పడుతున్నారు.

గోదావరిలో ఇలాంటి గుంతలతో చిక్కులు

ప్రమాదకర ప్రాంతాలు..

పెరవలి మండలం కాకరపర్రు, తీపర్రు, నిడదవోలు మండలం పందలపర్రు, పెండ్యాల, తాళ్లపూడి, తాడిపూడి, కాతేరు, బొబ్బర్లంక, విజ్జేశ్వరం, ధవళేశ్వరం ఆర్మ్

ఏం చేయాలంటే..

- రేవులు ఉన్న చోటే స్నానాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.
- పలు రేవుల వద్ద కనీసం గోదావరిలోకి దిగేందుకు కూడా అవకాశం ఉండదు. అటువంటి ప్రాంతాల్లో ఎవరూ దిగకుండా గస్తీతోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.
- గతంలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాలు, జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను అధికారులు గుర్తించి యాత్రికులు అటువైపు వెళ్లకుండా రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి.
- యాత్రికులు ఎక్కువగా వచ్చే సెలవు దినాల్లో ప్రధాన ప్రాంతాల్లో అధికారులు గస్తీ ఏర్పాటు చేయాలి.

నీట మునిగిన వరి పంట (పాత చిత్రం)

లెక్క తేలింది..!
పరిహారం కోసం ప్రభుత్వానికి తుది నివేదిక

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

జిల్లాలో మొంథా తుపాను వల్ల నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన పంటల వివరాలు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిహారానికి తుది నివేదికను ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం త్వరలో నేరుగా బాధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ చేయనుందని అధికారులు చెబుతున్నారు.

- పంట నష్టం వాటిల్లిన మండలాలు 18
- బాధిత రైతులు 33,262 మంది
- దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటలు 16,540.8 హెక్టార్లు
- నష్టం విలువ రూ.40,96,85,097

- వరి, మినుము కలిపి మొత్తం 15,738.607 హెక్టార్లలో దెబ్బతిన్నాయని తేల్చారు. 31,074 మంది రైతులకు రూ.38,21,07,405మేర నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారి మాధవరావు తెలిపారు.
- ఏడు రకాల ఉద్యాన పంటలకు సంబంధించి కడియం, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, రంగంపేట, సీతానగరం, కొవ్వూరు, చాగల్లు, నల్లజర్ల, పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి కలిపి మొత్తం 14 మండలాల్లో 802.193 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 2,153 మంది ఉద్యాన రైతులకు రూ.27577692 మేర నష్టం వాటిల్లినట్లు ఉద్యాన అధికారి మల్లికార్జునరావు తెలిపారు.

MANAGEMENT SEATS AVAILABLE
M.Ed, 3 years LLB
5 years BA.LLB & LLM
Cont : 9441463098, 9154087107

నేడు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ మహా కుంభాభిషేకం

కాకినాడ, భానుగుడి వద్ద గల "అయ్యప్పస్వామి దేవాలయ" మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించబోతున్న మా గురువుగారైన "శ్రీ వేలు గురుస్వామి" గారు మరియు నాట్యాచార్య డా॥ కృష్ణకుమార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఈ దేవాలయ ఆవరణలో శ్రీ వారాహి అమ్మవారిని, స్పటిక శివలింగాన్ని ప్రతిష్ఠిస్తున్నారు.

ఇట్లు
పిల్లి కృష్ణకళ్యాణ్
శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, అధ్యక్షులు

(c) eenadu

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

● రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక ప్రత్యేక రైలు.

ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గూడూరు, నరసరావుపేట, మర్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది.

● 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు.

ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

● 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు.

ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

మర్రిమూల నుంచి నడిగాడి వైపు మర పడవలో వస్తున్న విద్యార్థులు, ప్రజలు

సముద్రంలోకి 1,84,812 క్యూసెక్కులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న మోస్తరు వర్షాలకు ధవళేశ్వరం బ్యారేజి వద్దకు ఇంకా స్వల్పస్థాయిలో వరదనీరు చేరుతుంది. గురువారం సాయంత్రం ఆరు గంటలకు బ్యారేజి నుంచి సముద్రంలోకి 1,84,812 క్యూసెక్కుల జలాలను సముద్రంలోకి విడిచిపెట్టినట్టు హెడ్ వర్క్స్ జేఈ డి.రాధాకృష్ణ తెలిపారు. ధవళేశ్వరం ఆర్మ్ 87,807, ర్యాలి ఆర్మ్ 51,857 మద్దూరు ఆర్మ్ 20,945, విజ్జేశ్వరం ఆర్మ్ నుంచి 24,203 క్యూసెక్కుల నీటిని బ్యారేజి నుంచి సముద్రంలోకి వదిలారు. బ్యారేజికి దిగువన ఉన్న వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధగౌతమి గోదావరినదీపాయల్లో నీటిమట్టాలు స్వల్పస్థాయిలో ఉన్నాయి. పి.గన్నవరం మండలంలో లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ● తూర్పుడెల్టాకు సాగునీటి నిలుపుదల కొనసాగుతుంది. మధ్యడెల్టాకు వెయ్యి, పశ్చిమడెల్టాకు 2,500 క్యూసెక్కులు చొప్పున సాగునీరు పంపిణీ చేస్తున్నారు.

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో గురువారం 18వ ఆంధ్ర ఎన్‌సీసీ బెటాలియన్(కాకినాడ) ఆధ్వర్యంలో 2025-26, 2026-27 విద్యాసంవత్సరంలో ఎన్‌సీసీలో శిక్షణకు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరుగు పందెం, శారీరక దారుఢ్యం, వ్యక్తిత్వ వికాసం, వైద్యపరీక్షలు నిర్వహించి 29 మందిని ఎంపిక చేశారు. వీరంతా 2027 ఫిబ్రవరిలో నిర్వహించే ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ పరీక్షలకు హాజరవుతారని ఎన్‌సీసీ అధికారి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జగన్మోహనరావు, ఎన్‌సీసీ మేజర్ ఎంఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

యూరియా కొరత లేకపోయినా ప్రతిపక్షాల రాద్ధాంతం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో యూరియా కొరత లేదని, కేవలం ప్రతిపక్షాల సృష్టి మాత్రమేనని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనపర్తిలోని కూటమి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పంట నష్టం గణన జరుగుతోందన్నారు. గడువు సైతం పెంచారన్నారు. వైకాపా నాయకులు అవగాహన లేక మాట్లాడుతున్నారన్నారు. గతం కంటే నష్ట పరిహారం పెంచి అన్నదాతలకు మేలు చేసేలా ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో వరికి హెక్టారుకు రూ.17వేలు ఇస్తే ప్రస్తుతం రూ.25వేలు, మినుములకు రూ.10వేలు ఇస్తే రూ.15వేలు ఇస్తున్నామన్నారు. వైకాపా నాయకులు పైనుంచి వచ్చే స్క్రిప్టులు చదివి, మరలా అవహేళనలు చేస్తున్నారు. యూరియా, ఎరువులు సకాలంలో అందుతాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోట.. ఆదాయానికి బాట..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

జిల్లాలో పండ్ల తోటల ద్వారా రైతుల ఆదాయం పెంచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. పండ్ల మొక్కలు పెంచే చిన్న, సన్నకారు రైతులకు ప్రోత్సాహం అందిస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి పనులే కాకుండా రైతులకు పండ్ల మొక్కలు అందించి వాటి పెంపకానికి వేతనాలు కూడా మంజూరు చేస్తోంది. ● ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జిల్లాలో 1,501 ఎకరాల్లో పండ్ల తోటలు పెంపకం చేపట్టాలనేది లక్ష్యంగా నిర్దేశించారు. 1291 ఎకరాల మేర భూములు గుర్తించారు. అర్హులైన 641 మంది రైతులను ఎంపిక చేశారు. ఆయా గ్రామాల్లో 1198.36 ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు నాటాలని నిర్ణయించగా.. ఇప్పటికే 1154.28 ఎకరాల్లో 79,116 వరకు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ నాగమహేశ్వరరావు తెలిపారు. రెండేళ్ల నుంచి మూడేళ్లపాటు నిర్వహణ ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. ఆసక్తి ఉన్న రైతులు ఉపాధి క్షేత్రసహాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా మండల పరిషత్తు కార్యాలయంలోనూ దరఖాస్తులు అందజేయవచ్చన్నారు.

జిల్లాలో వివరాలు (ఎకరాల్లో)

డివిజన్	లక్ష్యం	గుర్తించినది	మొక్కలు నాటినది
రాజమహేంద్రవరం	801	669	623.79
కొవ్వూరు	700	622	530.49

దొండపూడిలో మామిడి మొక్కలు నాటుతున్న ఉపాధి శ్రామికులు, రైతులు

రూ.కోట్లు వస్తాయని నమ్మించి మోసం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రూ.లక్షలు పెట్టుబడి పెడితే మూడేళ్లలో రూ.కోట్లు వస్తాయని నమ్మించి మోసం చేశారంటూ మోరంపూడికి చెందిన పెనుమాక రమేష్ గురువారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బొమ్మూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రమేష్‌కి అతని భార్య దూరపు బంధువైన సంజారాణి, దాసు, కవితలు పరిచయమయ్యారు. భారత ఆహార భద్రత ప్రమాణ సాధికార సంస్థలో ఆహార ఉత్పత్తి దారులకు శిక్షణ, అవగాహన కల్పించి ధ్రువపత్రాలు ఇవ్వడమే తమ పని అని వారు నమ్మించారు. రూ.35 లక్షలు పెట్టుబడి పెడితే మూడేళ్లలో రూ.50 కోట్లు వస్తాయని నమ్మించారు. ఈ సంస్థలో భాగ్యస్వామిగా చేసుకుంటామని నమ్మించారు. దీంతో రమేష్ బంగారం తాకట్టుపెట్టి రెండు దఫాలుగా రూ.18 లక్షలుపైగా పెట్టుబడి పెట్టాడు. ఈసొమ్ము గురించి రమేష్ అడుగుతుంటే రూ.35 లక్షలు కడితేనే వస్తాయన్నారు. అతనికి అనుమానం వచ్చి సొమ్ము ఇవ్వమని అడగ్గా దాడి చేసి చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు బొమ్మూరు ఎస్సై సీహెచ్‌వి రమేష్ తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

క్రీడలతో ఉన్నత శిఖరాలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి చదువుతోపాటు క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండలంలోని దుద్దుకూరు రంగరాయ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ అంతర జిల్లాల సపక్‌తక్రా అండర్-17 బాల బాలికల పోటీలను ఆయన గురువారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. మంచి ప్రతిభ చూపిన వారికి 3 శాతం రిజర్వేషన్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జేడీ నాగమణి, శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్, ఎంఈవో తిరుమలదాసు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్, సొసైటీ అధ్యక్షుడు కరుటూరి శ్రీరామమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

సెమీస్‌కు తూర్పుగోదావరి జట్టు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల్లో అండర్-19 బాలికల క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఎచ్చెర్ల, శ్రీకాకుళంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. పది జిల్లా జట్లు పాల్గొన్న ఈ మ్యాచ్‌లను ఏ, బి, సీ, డీ పూల్స్‌గా విభజించి లీగ్ పద్ధతిలో నిర్వహించారు. ప్రతి పూల్ నుంచి రెండేసి జట్లు పాల్గొనగా... తొలిరోజు తూర్పుగోదావరి, అనంతపురం జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. విజయం సాధించిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తారు. ప్రతి పూల్ నుంచి రెండు స్థానాలు సాధించాల్సి ఉండగా కర్నూలు, ప్రకాశం జిల్లా జట్లు ఓటమి కారణంగా లీగ్ దశలోనే నిష్క్రమించాయి.

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

వి.ఎల్.పురం: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో మహిళాశిశు సంక్షేమ శాఖ, శిశు సంరక్షణ విభాగం పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తక్కువ బరువు, తగిన ఎత్తు లేని చిన్నారులను గుర్తించి వారిని ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలన్నారు. వినికిడి లోపం, మాటలు రాకపోవడం, ఆటిజం వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, డీసీపీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నిధులొచ్చాయ్..!

● ఇక..పకడ్బందీగా పాఠశాలల నిర్వహణ

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్ : విద్యాలయాలకు వార్షిక నిధులు విడుదలయ్యాయి. సుద్దముక్కలు, రిజిస్టర్లు, చిన్న చిన్న మరమ్మతులకు ప్రభుత్వం ఏటా ఈ మొత్తాన్ని విడుదల చేస్తుంది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒక్కో పాఠశాల, కళాశాలకు రూ.10 వేలు నుంచి రూ.లక్ష వరకు మంజూరు చేశారు. వీటిలో 50 శాతం నిధులు విడుదల చేయగా మిగిలిన మొత్తానికి బిల్లులు సమర్పించాల్సి ఉంటుందని సర్వశిక్ష అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సుభాషిణి తెలిపారు.

విద్యార్థుల సంఖ్య	పాఠశాలలు	కళాశాలలు	విడుదలైన నిధులు రూ.లక్షల్లో
1 నుంచి 30 మంది	344	------	17.2
31 నుంచి 100 వరకు	324	04	41
101 నుంచి 250 వరకు	165	05	42.5
251 నుంచి 1000 వరకు	106	08	42.75
1000 పైన ఉన్న	2	01	1.5
మొత్తం	**941**	**18**	**144.9లక్షలు**
పీఎం శ్రీ పాఠశాలలు	20	లక్ష	20 లక్షలు

నిర్వహణను విస్మరించిన వైకాపా

గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు మూడేళ్ల పాటు నిధులు విడుదల చేయలేదు. కనీసం పేపర్లు కొనుగోలుకు కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ప్రధానోపాధ్యాయులే తమ సొంత నిధులు వెచ్చించి, పాఠశాల నిర్వహించేవారు. ప్రస్తుతం కూటమి సర్కారు నిధులు విడుదల చేయడంతో ప్రధానోపాధ్యాయులకు నిర్వహణ భారం తప్పింది.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠ

ద్రాక్షారామ: హసనబాద గ్రామంలో వేంచేసిన మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ వారు తెలిపారు. దీనిలో భాగంగా ఉండి అక్కయ్యశర్మ బ్రహ్మత్వంలో గురువారం ఉదయం దాత సత్తిసుబ్బారెడ్డి, సీతారత్నం దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య మండపారాధన, అస్త్రరాజార్చన, అఖండ దీపారాధన, వాస్తుపూజ, కలశావాహన, అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, ధ్వజారోహణ జరిగాయి. గ్రామ సర్పంచి నాగిరెడ్డి సతీష్‌రావు, పెద్దలు చింతపల్లి వీరభద్రరావు పాల్గొన్నారు.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లిలో శుక్రవారం ఉదయం 5 గంటలకు ప్రభాత సేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీ ఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన. ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన పూజలు, దర్శనాలు ప్రారంభం. 11 గంటలకు నిత్య కల్యాణం, 12 గంటలకు అర్చన ● 1 గంట నుంచి విరామం, 4 నుంచి మళ్లీ దర్శనాలు ప్రారంభం ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం. ● 8 గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పొగాకు తెమ్మన్నారు.. అవస్థలు మిగిల్చారు

గోపాలపురం, న్యూస్‌టుడే: గోపాలపురం పొగాకు వేలం కేంద్రం అధికారుల అనాలోచిత నిర్ణయం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాధారణ రోజుల్లో అధికారుల ఆదేశాల మేరకు వేలం కేంద్రానికి 1300 నుంచి 1600 వరకు పొగాకు బేళ్లు తీసుకొస్తారు. కొనుగోళ్లు గురువారంతో ముగుస్తాయని అధికారులు, సిబ్బంది సమాచారం ఇవ్వడంతో రైతులు తమ వద్దనున్న బేళ్లను హడావుడిగా ట్రాక్టర్లు, ఆటోల్లో బుధవారం రాత్రి వేలం కేంద్రానికి తరలించారు. అమ్మకాలు జరిగే ప్రాంతం, కేంద్రం ఆవరణతోపాటు బయట జాతీయ రహదారిపై సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు ఇరువైపులా పొగాకు బేళ్లు తీసుకొచ్చిన వాహనాలు నిలిచిపోయాయి. ఈ కారణంగా అటుగా వెళ్లే వాహనదారులతోపాటు పొగాకు బేళ్లు తీసుకొచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతసేపు ట్రాఫిక్‌కు ఇబ్బంది ఎదురవడంతో హైవే పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. తమ వద్ద పొగాకు బేళ్లు ఎక్కువగా ఉన్నాయని, ఒక్కరోజులో విక్రయాలు పూర్తికావని అధికారులకు వివరించినా పట్టించుకోలేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం పొగ నాట్లు సీజన్ కావడంతో మాకు ప్రతిక్షణం విలువైందనని, ఇటువంటి సమయంలో అధికారులు అనాలోచిత నిర్ణయంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరించి పొగాకు బేళ్ల అమ్మకాలకు మరో రెండు రోజులు అనుమతి తీసుకున్నట్లు వేలం కేంద్రం నిర్వాహణాధికారి కేవల్ రామ్‌మీనా తెలిపారు. రైతులు వద్ద ఉన్న పొగాకు బేళ్లన్నీ కొనుగోలు చేస్తామన్నారు. గురువారం 2,143 బేళ్లు వేలానికి రాగా 1291 బేళ్లు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ. 454, అత్యల్ప ధర రూ. 49 పలికింది.

గోపాలపురం వేలం కేంద్రం బయట బారులు తీరిన ట్రాక్టర్లు

అమ్మకానికి సిద్ధంగా ఉన్న పొగాకు బేళ్లు

ఇన్‌స్టాగ్రామ్‌లో డ్రగ్స్ దందా

● ఆరుగురిని అరెస్టు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకొని వారికి డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసు వివరాలను గురువారం డీసీపీ యోగేశ్ గౌతం వెల్లడించారు. కాకినాడ నగరంలోని జగన్నాథపురానికి చెందిన సంగడి సంతోష్ (26), రాజమహేంద్రవరం బొమ్మూరు వాసి కందెపల్లి శివకుమార్(23), బెంగళూరుకు చెందిన గాంధీ సందీప్(23) కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పలువురిని పరిచయం చేసుకుని డ్రగ్స్ అవసరమైనవారి వివరాలను తీసుకొని అందిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ఖాజాగూడకు చెందిన కొత్త విశాల్‌రెడ్డి(28), పలక సాయిబాబు(25), కేపీహెచ్‌బీకాలనీకి చెందిన పోలిశెట్టి సమీర్(24)లకు డ్రగ్స్ అందించేందుకు ముగ్గురూ రాజేంద్రనగర్‌లోని ఆరాంఘర్ చౌరస్తాకు వచ్చారు. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు నిఘా పెట్టారు. విశాల్‌రెడ్డి, సాయిబాబు, సమీర్‌లకు నిందితులు ఎండీఎం 18గ్రాములు, గంజాయి 130 గ్రాములు అందిస్తుండగా పట్టుకున్నారు. ఆరుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

బస్సు రేడియేటర్ నుంచి పొగలు

● అప్రమత్తమై ప్రయాణికులను దింపేసిన డ్రైవర్

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు రేడియేటర్ నుంచి కొద్దికొద్దిగా పొగ రావడం గమనించి డ్రైవరు అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. డ్రైవర్ యోహన్ తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు డిపోకు చెందిన పల్లె వెలుగు అద్దెబస్సు రాజమహేంద్రవరం నుంచి గురువారం సాయంత్రం 4.45 గంటలకు ఏలూరు బయలుదేరింది. దేవరపల్లి బస్టాండ్లో నిలుపుదల చేసి ప్రయాణికులను దింపే సమయంలో రేడియేటర్ అధికంగా వేడెక్కి పొగలు వస్తుండడాన్ని డ్రైవరు, స్థానికులు గమనించారు. వెంటనే అప్రమత్తమై అందుకు ఉన్న 103 మంది ప్రయాణికులను కిందకి దింపేసి మరో బస్సులో వారి గమ్యస్థానాలకు పంపించారు. అనంతరం నిలిపివేసిన రేడియేటర్‌పై నీరు పోయడంతో చల్లబడింది.

బస్సు నుంచి ప్రయాణికులను దింపుతున్న స్థానికులు

ఒంటరితనం భరించలేక..

పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఒంటరి తనం భరించలేక ఓ యువకుడు పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై డి.రవికుమార్ వివరాల ప్రకారం తాడేపల్లిగూడేనికి చెందిన దువ్వాపు జయరామ్(23) తల్లిదండ్రులు గతంలో మృతి చెందారు. దీంతో కొంత కాలంగా సోదరితో కలిసి ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. తణుకులోని ఓ ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నారు. నెల కిందట సోదరికి వివాహం చేశారు. ఒంటరితనాన్ని భరించలేక మనస్తాపానికి గురై గురువారం పురుగుల మందు తాగి, తాడేపల్లిగూడెంలో ఉంటున్న చిన్నాన్నకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. మృతుడి మేనమామ నందమూరు బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

వ్యాపార పనులపై వెళ్లి తిరిగొస్తూ..

● కారు ఢీకొని వెండి వ్యాపారి దుర్మరణం

గోపాలపురం, దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం కృష్ణంపాలెం సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దొంతోజు రామకృష్ణ(62) మృతి చెందారు. గోపాలపురం మండలం దొండపూడి పంచాయతీ పరిధిలోని సాగిపాడుకు చెందిన రామకృష్ణ వెండి వస్తువులు తయారు చేసి, గ్రామాల్లో విక్రయిస్తుంటారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై యర్నగూడెం వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారు రామకృష్ణ నడుపుతున్న ద్విచక్రవాహనం వెనుక వైపున బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన ఎగిరిపడి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.



మృతుడు దొంతోజు రామకృష్ణ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

పురపాలక సంఘ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం.11/2025/ఇ1, నిడదవోలు. తేది.06.11.2025.

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ.39.80 అంచనాల విలువ గల 3 పనులు చేయుటకు 7 రోజుల కాల పరిమితి కలిగిన షార్ట్ టెండరును, 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ.36.60 లక్షల అంచనాల విలువ గల 4 పనులు చేయుటకు 14 రోజుల టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.05.11.2025 సాయంత్రం గం.07.30ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.20.11.2025 ఉదయం గం.10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.20.11.2025 ఉదయం గం.11.00ల వరకు
4) టెండర్లు తెరచుట. : తేది.20.11.2025 ఉదయం గం.11.30ల నుండి

పై తెలిపిన పనులలో షార్ట్ టెండరు

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.05.11.2025 సాయంత్రం గం.07.30ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.12.11.2025 ఉదయం గం.10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.12.11.2025 ఉదయం గం.11.00ల వరకు
4) టెండర్లు తెరచుట. : తేది.12.11.2025 ఉదయం గం.11.30ల నుండి

సం/- శ్రీమతి టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి, కమిషనర్, నిడదవోలు పురపాలక సంఘము.

తేది: 06-11-2025,

కసాయి కొడుకు

● తండ్రిని చాకుతో కోసి హత్య

● సోదరి పెళ్లి విషయమై వివాదం

రాజానగరం, న్యూస్‌టుడే: చెల్లి పెళ్లి విషయంలో జరిగిన గొడవ కారణంగా కన్నతండ్రినే కడతేర్చాడో కసాయి. తండ్రి తలను గోడకేసి కొట్టడంతోపాటు చాకుతో కోసి హత్య చేశాడు. ఈ అమానవీయ ఘటన రాజానగరం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.. రాజానగరం పోలీసుస్టేషన్ పరిధిలోని తొర్రేడు గ్రామానికి చెందిన వడిశెల అప్పారావు (49) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు సాయికుమార్ (26) చదువుకోలేదు. ఓ ప్లంబింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా, రెండో కుమార్తెకు సంబంధాలు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ సంబంధం వచ్చింది. వారు రూ.రెండు లక్షలు అడిగారు. అంత ఇవ్వలేనని అప్పారావు వెనకడుగు వేశారు. ఈ విషయంలో తండ్రికి, కుమారుడికి మనస్పర్థలు వచ్చాయి. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరోసారి గొడవ జరిగింది. విపరీతమైన ఆవేశంతో సాయికుమార్ తండ్రి తలను గోడకేసి కొట్టాడు. అడ్డుకోబోయిన తల్లి వెంకటలక్ష్మిని, సోదరి ప్రశాంతిని గదిలోకి నెట్టి తలుపు గడియ వేశాడు. ఆవేశం చల్లారకపోవడంతో ఉల్లిపాయలు కోసే చాకుతో తండ్రి పీక కోసి హత్య చేశాడు. తల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరయ్య గౌడ్ తెలిపారు.

అప్పారావు (పాత చిత్రం)

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact: 9000180626, 9989993175

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్ Govt. ఉద్యోగస్తులు, రిటైర్డ్ పెన్షనర్లు ... నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ... ఆపరేటివ్ సొసైటీ. ✆ 73862 01191.

ఆస్తి, వ్యాపారం ... రుణాలు ... సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092892403 ...

TO LET

1BHK, Bommuru Nr. Rajahmundry collector off., 24 hr water, car parking, New vastu, safety grills, Ready 3k pm, employee family. ✆ 9440819527

JOBS

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad - 2 no's, 3-5Yr Exp. Marketing Officers 2 no's 3-6Yr Exp. Dairy Equipment Marketing Officers-2No's. Purchase Officer 1No. Office Assistant (F) - 1No. (Language-Hindi, English). Fitter 1No. & Argon Welder - 1No. Office Add: Pathanamaveram, Rjy. ✆ 90662 23570.

మామిడి తోటలో ... కుటుంబం ... ✆ 8790469838.

కృత టీకా ... ✆ 8106172211

రాజమండ్రి మరియు ... Ph No: 800 888 4256

కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ... ✆ 96035 93843

శ్రీనివాస గ్రూప్ VJA ... 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. ... 16- 18K ✆ 9705297788, 9515108830.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్ ... Rs. 19,950/- ... 9355021516 ... tourtimes.in

నేటి సూర్యోదయ కొబ్బరి ధర ... 5-95 ... 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

– న్యూస్‌టుడే, మామిడికుదురు

13న గాయత్రీ హోమం

రాజానగరం: రాజానగరంలో కొలువైన సాయిబాబా ఆలయంలో ఈనెల 13న గాయత్రీ హోమం, కార్తిక అన్నసమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపింది. అమలాపురానికి చెందిన రామానందస్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 8.30 గంటలకు గాయత్రీ హోమం ప్రారంభం అవుతుందన్నారు. 11 యజ్ఞ కుండీలను ఏర్పాటు చేసి, 44 గంటలు చేస్తామన్నారు. భక్తులు పసుపురంగు దుస్తులతో రావాలన్నారు.

రాజమహేంద్రవరం

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం గౌతమఘాట్ వర్తకుల స్వచ్ఛంద సేవాసంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ సభ్యులు వెలుగుబంద జడ్పీటీసీ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహూకరించారు. గురువారం ఉదయం ట్రస్ట్ గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్‌గుప్తా చేతుల మీదుగా రూ.39వేల విలువైన కంప్యూటర్‌ను ప్రధానోపాధ్యాయుడు వై.అగ్నేశ్వరరావు, ఉపాధ్యాయుడు బి.పవన్ కుమార్‌కు అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు వెంకటరాజు, లక్కోజు వీరభద్రరావు, సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో పారదర్శకంగా సేవలు: కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: డేటా ఆధారిత పరిపాలన, సాంకేతిక సమర్థతతో ప్రజా సేవలు అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం వెలగపూడి ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సీఎం నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్, ఎస్పీ నరసింహకిషోర్, జేసీ మేఘాస్వరూప్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపాతం, భూగర్భ జలాల సమాచారం, కోర్టు రిట్ కేసులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రధాన సూచికలు అమలు చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు.

'మన మిత్ర'పై ఇంటింటి ప్రచారం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: 'మన మిత్ర' వాట్సాప్ ఆధారిత ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. ప్రతి కుటుంబం డిజిటల్ ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇకపై ప్రతి శుక్రవారం గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 'మనమిత్ర' వాట్సాప్ సేవలపై ప్రచారం చేస్తామన్నారు.

ఓటర్ల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేసి, ఫారం-6, 7, 8 పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం వెలగపూడి నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, జేసీ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 6 నుంచి ఈ నెల 6 వరకు ఫారం-6, 7, 8లకు సంబంధించి ఓటర్ల నుంచి మొత్తం 20,344 దరఖాస్తులు స్వీకరించగా వీటిలో 20,114 పరిష్కరించినట్లు తెలిపారు.

అన్నక్యాంటీన్ పరిశీలన

టి.నగర్, న్యూస్‌టుడే: అన్నక్యాంటీన్‌లలో ఆహార పంపిణీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నక్యాంటీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోజన నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో పాఠం..!

క్షేత్ర బాటలో విద్యార్థులు

న్యూస్‌టుడే, దేవీచౌక్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిపుణులు

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు సేంద్రియ వ్యవసాయ బాట పట్టారు. సేద్యం విధానాలు తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. కళాశాలలో వృక్షశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థులు మొత్తం 136 మంది ఉన్నారు. వీరిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా క్షేత్రాలు సందర్శిస్తున్నారు. ఇటీవల కలవపల్లిలోని ఫామ్ అండ్ నర్సరీ, కొవ్వూరులోని అరటి పరిశోధన కేంద్రం వద్దకు వెళ్లి, వ్యవసాయ పద్ధతులు తెలుసుకున్నారు. అంతకు ముందు దోసకాయలపల్లిలోని గ్రీన్ ఫీల్డ్ ఆర్గానిక్స్ సందర్శించి మూడు నెలలపాటు గో ఆధారిత జీవ ఎరువుల తయారీ నేర్చుకున్నారు. క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల స్వయం వ్యవసాయకులుగా విద్యార్థులు ఎదిగేందుకు అవకాశం ఉంటుందని వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు.

ఏం తెలుసుకుంటారంటే...

- సేంద్రియ వ్యవసాయ పద్ధతులు
- తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడి ఎలా తెచ్చుకోవచ్చో మెలకువలు
- ఆయిల్‌పామ్ తోటలో అంతర పంటల ద్వారా ఆదాయం పెంచుకునే మార్గాలు
- వ్యవసాయం, ఫలాల వ్యర్థాల ద్వారా ఉపయోగపడే ఉత్పత్తుల తయారీ విధానం
- పర్యావరణానికి ఎటువంటి హాని కలుగకుండా వ్యవసాయ వ్యర్థాలను పునరుత్పాదన చేసి ఉత్పత్తులు తయారు చేయడం
- గో ఆధారిత జీవ ఎరువుల తయారీ

సేంద్రియ సేద్యంతో లాభాలు తెలుసుకున్నా

రసాయన ఎరువుల ఉపయోగం వలన సేంద్రియ ఎరువుల ద్వారా ఎలా పండించాలి, దాని వల్ల లాభాలు తెలుసుకున్నా. ఇతర రాష్ట్రాల పంటలను ఇక్కడ ఎలా సాగు చేయాలి..? దీని ద్వారా ఎలాంటి లబ్ధి పొందవచ్చు అనే విషయాలు తెలిశాయి.

- జగదీశ్వరి, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

వ్యర్థాలతోనూ ఎన్నో ఉపయోగాలు

వ్యవసాయ వ్యర్థాలను ఎలా ఉపయోగించుకోవచ్చు, దాని ద్వారా ఆదాయం ఎలా పొందవచ్చో తెలిసింది. అరటిలో రకాలు, రసాయనాలు లేకుండా అధిక ఆదాయం పొందే మార్గాలు తెలుసుకున్నా. క్షేత్ర స్థాయి సందర్శన ద్వారా తరగతి గదిలో నేర్చుకున్నది స్వయంగా చూసి తెలుసుకోవచ్చు.

- తరుణ్‌బాలాజీ, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

నేలకు తగిన పంట వేయాలి

అరటిలో వచ్చే తెగుళ్లు, వాటిని ఎలా నివారించాలి..? ఏ నేలల్లో ఏ రకాలు పండించాలి వంటి అంశాలు తెలిశాయి. వీటిని నిపుణులు చక్కగా వివరించారు. తక్కువ ఖర్చుతో సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలపై అవగాహన వచ్చింది.

- దీపిక, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్యలపై సంప్రదించాల్సిన నంబరు

83282 39927, 80089 02897

సమస్య: మున్సిపల్ కాలనీలో కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. – మహేష్‌కుమార్

సమస్య: నారాయణపురంలోని కాలువలో చెత్త పేరుకుపోయింది. – ప్రసన్న

సమాధానం: సిబ్బందిని పంపించి, పూడికను తొలగిస్తాం. – వినూత్న, ఎంహెచ్‌వో

సమస్య: స్థానిక సంజీవయ్యనగర్‌లో విద్యుద్దీపాలు వెలగడం లేదు. – లక్ష్మీ

సమాధానం: కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. – విమల, ఎలక్ట్రికల్ ఏఈ

–న్యూస్‌టుడే, టి.నగర్

హక్కులే కాదు.. బాధ్యతలూ కీలకమే

శ్యామలా సెంటర్: భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 17 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారిణి విజయశ్రీ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం బద్ధమై ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

రోలర్ స్కేటింగ్‌లో విద్యార్థిని ప్రతిభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎండీ హనీఫా మెహ్నాజ్ రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ మీట్‌లో ప్రతిభ చూపి పలు విభాగాల్లో పతకాలు సాధించారని ప్రిన్సిపల్ రాఘవ కుమారి తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

శ్యామలా సెంటర్: వసతి గృహాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నష్టం కలిగించే జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్‌కేవీటీ కళాశాలకు ఐఎస్‌వో ధ్రువపత్రం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో) ధ్రువపత్రం లభించిందని ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం తెలిపారు. ఐఎస్‌వో ఏజెంట్ ఆలపాటి శివయ్య కళాశాలను పరిశీలించారని తెలిపారు.

బొమ్మలు గీస్తున్న విద్యార్థులు

విజేతలతో పాఠశాల యాజమాన్యం

చిత్రలేఖనంతో మేధో వికాసం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: నగరంలోని ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాల త్రిపుర సుందరి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు చిత్రలేఖనం పోటీలు దోహదపడతాయన్నారు. టి.హితిష (10వ తరగతి), టి.రిషిత (9వ తరగతి), డి.నమ్రత (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అనంతరం ఈనాడు సమకూర్చిన బహుమతులను బాల త్రిపుర సుందరి, రూప గూడూరు అందించారు. పోటీలకు అన్నే, తేజస్వి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కందుకూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

టి.నగర్, న్యూస్‌టుడే: నవ యుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం ఎస్‌కేవీటీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో హితకారిణి సమాజం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజ అభ్యున్నతికి వీరేశలింగం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం నూతన ఛైర్మన్‌గా డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, ఆర్యాపురం బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకర్రావు, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనసేన నాయకులు అత్తి సత్యనారాయణ, వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో నగర అభివృద్ధి

టి.నగర్: రానున్న పుష్కరాల నేపథ్యంలో నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం 1వ డివిజన్ తారకరామనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి పక్కన పెట్టి ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ మోరంపూడి ఫ్లై ఓవర్ తీసుకొచ్చింది మాజీ ఎంపీ భరత్ కాదన్నారు. అయితే ఆయన తరచూ అక్కడకెళ్లి పరిశీలన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ఎంపీ మురళీమోహన్, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అప్పట్లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పించి ఫ్లైఓవర్ మంజూరు చేయించారని గుర్తు చేశారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్, ఎమ్మెల్సీ వీర్రాజు

ప్రకృతిని కాపాడుకోవాలి

విద్యార్థినుల ప్రదర్శన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కార్తిక వన సమారాధన సందర్భంగా కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణ కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం కళాశాల నుంచి మొదలైన ప్రదర్శనలో ప్రకృతిని కాపాడుకుందాం.. మన భవితను భద్రంగా చూసుకుందాం.. పచ్చదనం కోసం మొక్కలు నాటి సంరక్షించాలి అంటూ అవగాహన కల్పించారు. కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

తాకితే అంతే

రాజమహేంద్రవరం నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు ఫీజు బాక్స్‌లకు తలుపులు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. వీటికి భద్రతా చర్యలు తీసుకోవడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రామానుజం కూటమి వీధిలో ఉన్న ఫీజుబాక్స్‌కు కొన్నేళ్లుగా తలుపు లేదు. ఎవరైనా పొరపాటున తాకితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

రహదారులపై గుంతలు

రాజమహేంద్రవరం నగరంలో రహదారులు గుంతలమయంగా మారి వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఒకవైపు ట్రాఫిక్ ఇబ్బందులు మరో వైపు గుంతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే జెండాపంజారోడ్డుపై పెద్దగుంత వల్ల వాహనదారులు అవస్థలు పడుతున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

కదలని మురుగు

రోడ్డుపైనే మురుగు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. జాతీయ రహదారి ఆనుకుని లాలాచెరువు స్పిన్నింగ్ మిల్ కాలనీ-2 ప్రాంతంలో రోడ్డుపై మురుగునీరు నిలిచిపోయింది. పాదచారులు అప్రమత్తంగా లేకపోతే జారిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

అధ్వానంగా మ్యాన్‌హోళ్లు

స్థానిక కుమారి థియేటర్ సమీపంలోని మార్గాల్లో మ్యాన్‌హోళ్లు అధ్వానంగా ఉన్నాయి. వీటి మధ్య ఖాళీలు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రహరీ రాళ్లు ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

లాలాచెరువు కూడలి మలుపు వద్ద ప్రహరీ రాళ్లు లేక ప్రమాదకరంగా ఉండేది. ఈ ప్రాంతంలో పలువురు వాహన చోదకులు ప్రమాదానికి గురైన ఘటనలు చోటు చేసుకున్నాయి. దీనిపై గత నెల 20న 'ఈనాడు'లో 'ప్రహరీ రాళ్లు ఇలా.. ప్రయాణం ఎలా?' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి సంబంధిత శాఖ సిబ్బంది స్పందించి ప్రహరీ రాళ్లు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

సమాజానికి సంస్కర్తలు అవసరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న పరిస్థితులు ఎదుర్కొనేందుకు సంస్కర్తల అవసరం ఉందని నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ శాఖాధిపతి తరపట్ల సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం తాడితోటలోని సంహిత హాలులో కళాగౌతమి, ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో కందుకూరి రాజ్యలక్ష్మి జయంతిని పురస్కరించుకుని కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అధ్యాపకురాలు బి.రమాదేవి మాట్లాడారు. అనంతరం కవులను సన్మానించారు. టి.జయప్రద, సంజీవరావు, సీతారామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి

డీఎంఈని కలిసిన జీజీహెచ్ సూపరింటెండెంట్

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) రఘునందన్ గంభీరను జీజీహెచ్ సూపరింటెండెంట్ పీవీవీ సత్యనారాయణ కోరారు. గురువారం విజయవాడలోని డీఎంఈ కార్యాలయానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది నియామకాలు, పరికరాలు సమకూర్చి సేవల నాణ్యత పెంపు తదితర అంశాలు చర్చించారు. వీటిపై డీఎంఈ సానుకూలంగా స్పందించారని సత్యనారాయణ తెలిపారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

దేవీచౌక్, న్యూస్‌టుడే: ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేటు ఉద్యోగుల ట్రేడ్ యూనియనిస్ట్ సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి ఎల్.జైబాబు డిమాండ్ చేశారు. గురువారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టానికి పార్లమెంట్‌లో వెంటనే బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై చొరవతీసుకోవాలని కోరారు. ఎస్కే జానీ, అప్పలరాజు, గణేష్, రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే భవిత

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలను కలిగి ఉండటం, సరఫరా, విక్రయించడం క్రిమినల్ నేరాలని.. వాటికి దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని కంటిపూడి రామారావు నగరపాలక సంస్థ పాఠశాలలో గురువారం బాల్యవివాహాల నివారణ, పోక్సో, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, మాదకద్రవ్యాల నిషేధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజాభివృద్ధికి అడ్డంకిగా ఉంటాయన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అసిస్టెంట్ ఎన్.విలియం కేరీ, బి.జగదీష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సాంస్కృతికం: విద్యార్థులు చక్కటి ప్రణాళికతో ముందుకు సాగుతూ భవితకు బాట వేసుకోవాలని ఈగల్ విభాగం సీఐ పి.వి.సూర్యమోహనరావు అన్నారు. గురువారం జేఎన్‌రోడ్డులోని ఆంధ్రకేసరి డిగ్రీ, ఆంధ్రకేసరి సెంటినరీ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో విద్యార్థులకు 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ సూర్యమోహనరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా యువత ఉన్నత స్థానానికి చేరుకోవాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్సై బి.నరేష్ కుమార్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.ఉదయ్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ బి.వి.అప్పారావు, ఐ.సుబ్రహ్మణ్యేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

టి.నగర్, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం ఆయన నివాసంలో గ్రామీణం పరిధిలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా పన్నుల బకాయిలపై ఆరా తీశారు. నిర్ణీత వ్యవధిలో వసూలు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు వసతులపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతిపాదిత గ్రామాల్లో నూతనంగా నిర్మించాల్సిన రోడ్లు, కాలువలు గతంలో పూర్తి చేసిన పనులకు బిల్లుల చెల్లింపుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వెలుగుబంద, కానవరం లే-అవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఈఈ రాజ్‌కుమార్, ఈఈ మదర్శా ఆలీ, డీఈ హౌసింగ్ పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ఏర్పాటు

టి.నగర్, న్యూస్‌టుడే: గౌతమి జీవ కారుణ్య సమాజం నూతన పాలకమండలి ఏర్పడింది. ఎమ్మెల్యే నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కమిటీని ప్రకటించారు. ఛైర్మన్‌గా వర్రే శ్రీనివాసరావు, సభ్యులుగా మిస్కా జోగినాయుడు, కందికొండ అనంతరావు, కాళ్లకూరి అనురాధ, పోలాకి శ్రీదేవి, కడియాల శ్రీలత, బొమ్మదేవర సత్య శ్యామల, మన్నే రాజు, పాలిక సత్యనారాయణ, ముమ్మిడి భాగ్యలక్ష్మీ, గుత్తుల సంజీవరావు నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎమ్మెల్యే అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

టి.నగర్: మల్లయ్యపేట విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రీ కటింగ్ పనుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి సామ్యూల్ తెలిపారు. ఆనంద్ నగర్, ఏపీపేపర్‌మిల్ క్వార్టర్స్, సీసీ కాలనీ పార్కు, రామదాసుపేట, వెంకటాపురం, గాదిరెడ్డి నగర్‌లో సరఫరా ఉండదన్నారు.

WANTED STAFF
● Wanted Full Time Teacher, Those who Can Handle 9th & 10th Physical Science & Maths Subjects (Both).
● High School N.S. Teacher
St. Don Bosco's E.M. High School
Kondaguntur, Kesavaram Road, Bommuru, Rajahmundry Rural
86882 14757
95026 90900

అర్హులకు.. గృహ యోగం..!

నగరంలో 465 ఇళ్లు మంజూరు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని కుటుంబాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై- 2.0) ద్వారా ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అర్హులకు ఆర్థిక చేయూత అందించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాజమహేంద్రవరం నగరంలో 465 ఇళ్లు మంజూరయ్యాయి. గృహ నిర్మాణాన్ని అయిదు దశల్లో సాంకేతిక తనిఖీ చేస్తారు. అనంతరం సీఎఫ్‌ఎంఎస్ ద్వారా బిల్లులు నేరుగా లబ్ధిదారునికి ప్రభుత్వం చెల్లిస్తుందని హౌసింగ్ పీడీ నాతి బుజ్జి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వార్డు సచివాలయం లేదా హౌసింగ్ ఏఈ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న అధికారులు

తనిఖీ ఇలా..

(1). వార్డు సచివాలయ ఎనిమిటీ కార్యదర్శులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రస్తుతం వారు ఉంటున్న ఇల్లు, గృహ నిర్మాణం చేపట్టనున్న ఖాళీ జాగా వద్ద ఫొటోలు తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. జియో ట్యాగింగ్ చేసి, గృహనిర్మాణ పనులు చేపట్టిన తర్వాత ప్రతి దశలోనూ సాంకేతిక తనిఖీ చేసి ఫొటో అప్‌లోడ్ చేశారు.

(2). హౌసింగ్ ఏఈ లాగిన్‌లో వివరాలు పరిశీలిస్తారు.

(3). హౌసింగ్ డిప్యూటీ ఇంజినీరు(డీఈ) లాగిన్‌కు ఆ వివరాలు పంపిస్తారు. ఇక్కడ 50 శాతం ర్యాండమ్ తనిఖీ చేయడంతో పాటు 30 శాతం గృహనిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలన చేసి, ఆమోదిస్తారు.

(4). ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) లాగిన్‌లోకి పంపిన జాబితాలో 15 శాతం ఇళ్ల నిర్మాణాలను ప్రత్యేక తనిఖీ చేస్తారు.

(5). హౌసింగ్ పీడీ లాగిన్‌కు వెళ్లిన జాబితాలో 5 శాతం ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది ధ్రువీకరణ ఇచ్చిన తర్వాతే బిల్లులు మంజూరవుతాయి. ఎక్కడైనా లోపాలుంటే తిరస్కరించే ఆప్షన్‌ను కూడా లాగిన్లలో ఉందని హౌసింగ్ పీడీ చెప్పారు.

క్యాన్సర్ పై డాక్టర్ సలహా కొరకు ......సంప్రదించండి
CARE HOSPITALS
డా. అమిత్ కె జొత్వాని
అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ - రేడియేషన్ అంకాలజీ
ప్రత్యేక నైపుణ్యం :
▶ నోరు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్లు
▶ పునరావృత క్యాన్సర్ చికిత్స
▶ బ్రెయిన్ ట్యూమర్ చికిత్స, రేడియో సర్జరీ
▶ మోకాలి, భుజం, మోచేయి, చేతులు & పాదాల నొప్పికి అధునాతన రేడియోథెరపీ (LDRT)
విచ్చేయు తేదీ
• 7.11.2025 (శుక్రవారం)
• ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు
• చంద్రకళ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రకాష్ నగర్, రాజమండ్రి
అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి - 80993 22555, 90329 67888

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

సాంకేతికతతో పారదర్శకంగా సేవలు: కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): డేటా ఆధారిత పరిపాలన, సాంకేతిక సమర్థతతో ప్రజాసేవలు అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం వెలగపూడి ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సీఎం నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్, ఎస్పీ నరసింహకిశోర్, జేసీ మేఘాస్వరూప్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. వర్షపాతం, భూగర్భ జలాల సమాచారం, కోర్టు రిట్ కేసులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రధాన సూచికలు అమలులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు.

భవిష్యత్తు అవకాశాలపై అవగాహన

మోరంపూడి: శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్తు పాఠశాలలో సత్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై పిల్లలకు గురువారం అవగాహన కల్పించారు. ట్రస్ట్ ఛైర్మన్ తమ్మా రవి మాట్లాడుతూ తల్లిదండ్రుల త్యాగాలు, శ్రమలను పిల్లలు అర్థం చేసుకోవాలన్నారు. లక్ష్యం పెట్టుకుని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు బి.నర్సారెడ్డి, బి.మల్లికార్జునరావు భవిష్యత్తు అవకాశాల గురించి వివరించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ప్రశాంతి తెలిపారు. ఎం.శ్రీనివాస్, శ్రీరామమూర్తి, ఎంఎస్.శాస్త్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధికి పంచాయతీల పన్ను వసూళ్లపై అధికారులు దృష్టి సారించాలని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి సూచించారు. ఆయన నివాసంలో రాజమహేంద్రవరం గ్రామీణం, కడియం మండల అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల నివారణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి, పెండింగ్ బకాయిలు, బిల్లుల చెల్లింపు వివరాలు, ఇంటిపన్ను బకాయిల వివరాలపై ఆరాతీశారు. మౌలిక వసతుల ఏర్పాటుకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గిరిజన యోధుల త్యాగాలు ఆదర్శం

అవగాహన కల్పిస్తున్న మండల ప్రత్యేకాధికారి జ్యోతి

బొమ్మూరు, న్యూస్‌టుడే: గిరిజనుల కోసం పోరాడిన యోధులను గుర్తు పెట్టుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె.జ్యోతి సూచించారు. బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని అధ్యక్షతన గిరిజన స్వాభిమాన ఉత్సవాలు గురువారం నిర్వహించారు. జ్యోతి మాట్లాడుతూ గిరిజనుల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు, గంటం దొర, మల్లు దొర, కుమురం భీంలను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆయుష్ విభాగం జిల్లా అధికారి డా.సీహెచ్ రమేష్ మాట్లాడుతూ స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా సంప్రదాయ వనమూలిక వైద్యం గురించి వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను దృష్టిలో పెట్టుకుని బాగా చదువుకోవాలని ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ పేర్కొన్నారు. గిరిజన భూహక్కుల పోరాట యోధుడు బిర్సాముండ కృషిని ప్రధానోపాధ్యాయురాలు వివరించారు.

వైకాపా నుంచి జనసేనలోకి చేరికలు

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని రాధేయపాలెంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు గురువారం జనసేనపార్టీలో చేరారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాలనా దక్షత, ప్రజా సమస్యలపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ తమకు నచ్చిందన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలు తెలుసుకుంటున్నారని అన్నారు. వారిపై అభిమానంతో జనసేనలో చేరామన్నారు. వారికి ఎమ్మెల్యే బత్తుల పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శిక్షణతో ఆనందం.. ఉపాధిపై అయోమయం

శిక్షణ పొందిన మహిళలు

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు, యువతులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యం నీరుగారుతోంది. శిక్షణ వరకు పక్కాగా జరిగినా ఆ తర్వాత వారికి ధ్రువపత్రాలు, యంత్రాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదు. ఇంటి దగ్గర ఉంటూ సొంతంగా సంపాదించుకోవడానికి వారి ఆశ అడియాస అయ్యింది. శిక్షకురాలికి రూ.13 వేలు, సహాయకురాలికి రూ.10 వేలు జీతం ఇవ్వాల్సి ఉండగా ఒక నెల మాత్రమే ఇచ్చారు.

నెలలు గడుస్తున్నా..: హుకుంపేట ప్రైవేట్ భవనం, శాటిలైట్‌సిటీలోని ఆర్‌ఎస్‌కేలో బ్యాచ్‌లుగా మహిళలకు శిక్షణ ఇచ్చేవారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలలు తర్ఫీదు ఇచ్చారు. ఉచితంగా నేర్పించడంతో పాటు యంత్రాలు కూడా అందిస్తామని చెప్పడంతో ఎక్కువ మంది ఆసక్తిగా చేరారు. ఒక్కో బ్యాచ్‌లో 120 నుంచి 126 మంది నేర్చుకున్నారు. 75 శాతం హాజరు ఉన్నవారికే మిషన్లు ఇస్తామని నిబంధన పెట్టగా 90 శాతానికి పైగా హాజరు సాధించారు. నెలలు గడుస్తున్నా యంత్రాలు ఇవ్వకపోవడంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. మిగిలిన చోట్లా ఇదే దుస్థితి.

నేర్చుకున్నది మర్చిపోతున్నాం..

కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు కుట్టు పని నేర్చుకున్నా. కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేదు. వాళ్లే ఇస్తారని చెప్పడంతో ఎంతో ఆసక్తిగా నేర్చుకున్నా. తీరా ఏవో కారణాలు చెబుతున్నారు. త్వరగా అందించేలా అధికారులు చొరవ చూపాలి. **- భవానీ, శాటిలైట్‌సిటీ**

ఏం చేయాలో తెలియట్లేదు..

హుకుంపేటలో శిక్షణ కేంద్రానికి బొమ్మూరు, ధవళేశ్వరం నుంచి వచ్చే వారు ఎక్కువ. రాను పోను రోజుకు రూ.40 అయ్యేవి. కుట్టు యంత్రాల గురించి అడిగితే తమకు తెలియదని అధికారులు చెబుతున్నారు. ఏం చేయాలో తెలియట్లేదు. ఎమ్మెల్యేను కలవాలని అనుకుంటున్నాం. **- శిరీష, హుకుంపేట**

బిల్లులు మంజూరు కాలేదు..

నెలలు గడుస్తున్నా పురోగతి లేకపోవడంతో వారంతా దిగులు చెందుతున్నారు. ఈపాటికే ఇచ్చి ఉంటే రోజుకు రూ.200 నుంచి రూ.300 వరకు సంపాదించుకునే అవకాశం ఉండేదని అంటున్నారు. దీనిపై బీసీ సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించగా ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాలేదని చెబుతున్నారు. ఉన్నతాధికారులకు సమస్య తెలియజేశామన్నారు. బిల్లులు రాగానే మిషన్లు, ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు అనపర్తికి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఏ.హాసిని శ్రీసాయికౌశిత ఎంపికైంది. అండర్-14 క్రికెట్ స్టేట్ మీట్‌కు 6వ తరగతి విద్యార్థులు ద్వారంపూడి వెంకట సహర్ష్ బీమారెడ్డి, కొవ్వూరి నాగసాత్విక్‌రెడ్డి ఎంపికయ్యారు. అంబాజీపేటలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రామారావు చెప్పారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన చెకుముకి పోటీల్లో విజేతలైన మెళ్లూరు జిల్లా పరిషత్తు విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి అభినందించారు. పాఠశాల విద్యార్థులు చక్రేశ్వర్, రిష్మ, సుదర్శిని మూడో స్థానంలో నిలిచారు. వీరికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం జి.దొంతమూరులోని రైతు సేవా కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోళ్లను ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయనున్నట్లు ఆయన వివరించారు. మండల తెదేపా అధ్యక్షుడు ఉద్దండ్రావు శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు గిరిజాల సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ తెలిపారు. శ్రీరంగపట్నం, మునగాల గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

13న గాయత్రీ హోమం

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరంలో కొలువైన సాయిబాబా ఆలయంలో ఈనెల 13న గాయత్రీ హోమం, కార్తిక అన్నసమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపింది. అమలాపురానికి చెందిన రామానందస్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 8.30 గంటలకు గాయత్రీ హోమం ప్రారంభం అవుతుందన్నారు. 11 యజ్ఞ కుండీలను ఏర్పాటు చేసి, 44 గంటలు చేస్తామన్నారు. భక్తులు పసుపురంగు దుస్తులతో రావాలన్నారు.

షష్ఠి ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులో ఈనెల 25 నుంచి వారం పాటు నిర్వహించే షష్ఠి ఉత్సవంపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖలతో గురువారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఎలాంటి అసంతృప్తి చెందకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆరోజు రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఉత్సవం తిలకించడానికి ఎక్కువ వస్తారని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులకు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించి విజయవంతం చేయాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా దేవాదాయశాఖ అధికారి ఇ.వి.సుబ్బారావు, ఆర్.కృష్ణనాయక్, డీఎస్పీ డి.విద్య తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు..

రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనల దృష్ట్యా పోలీసు బలగాలు పెంచాలని, ఇబ్బందులు రాకుండా చూడాలని ఆర్డీవో నాయక్ పోలీసులకు సూచించారు. అందరూ వరుసలోనే వెళ్లేలా చూడాలన్నారు. పక్కదారి పట్టకుండా, తొక్కిసలాట జరగకుండా చూసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాల్లో చెత్తబుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. నిండిపోతే వెంటనే శుభ్రం చేసేలా చూసుకోవాలన్నారు.

చెరువులకు జలకళ

రాజానగరంలో నిండుకుండలా చెరువు

రాజానగరం, కోరుకొండ, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు తోడు మొంథా తుపాను కారణంగా చెరువులు కళకళలాడుతున్నాయి. గత కొన్నేళ్లుగా నిండని చెరువులు సైతం పూర్తిస్థాయి నీటితో జలకళను సంతరించుకున్నాయి. చిన్నవి, పెద్దవి కలిపి మూడు నియోజకవర్గాల పరిధిలో 540 చెరువులు ఉన్నాయి. అందులో రాజానగరం నియోజకవర్గంలో 326 చెరువుల పరిధిలో సుమారు 16,447 ఎకరాలు సాగు అవుతున్నాయి. రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గంలోని 47 చెరువుల పరిధిలో సుమారు 2వేల ఎకరాలు సాగు అవుతున్నాయి. ఈ క్రమంలో రానున్న రబీకి ఆయకట్టు పెరుగుతోందని అంచనా వేస్తున్నారు. గత రబీలో రాజానగరం మండలంలో 8వేల ఎకరాల్లో వరి పండించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుతం చెరువులన్నీ నిండుకుండలా కనిపిస్తుండటంతో రానున్న రబీలో ఆయకట్టు మరో 1500 ఎకరాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన అన్నీ అనుకూలిస్తే వచ్చే పంటకు మంచి దిగుబడి రావొచ్చని అంటున్నారు.

మండలం	చెరువులు
రాజానగరం	192
కోరుకొండ	125
రా.గ్రామీణం	38
అనపర్తి	19
గోకవరం	19
కడియం	09
సీతానగరం	09

పడిపోయేలా ఆసుపత్రి భవనం

రంగంపేటలోని పశువుల ఆసుపత్రి పాత భవనం శిథిలస్థితికి చేరింది. ఏళ్లపాటు పశువులకు సేవలను అందించిన భవనం పాడవ్వడంతో కొత్తది నిర్మించారు. పాత భవనం విషకీటకాలకు నిలయమైంది. ఆసుపత్రికి వచ్చే వారు ఈ భవనం వద్దకు వెళ్లేందుకు భయపడుతున్నారు. దీన్ని తొలగిస్తే ఆసుపత్రి ఆవరణ విస్తీర్ణం పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. – న్యూస్‌టుడే, రంగంపేట

భయపెడుతున్న విద్యుత్తు పెట్టె

శాటిలైట్ సిటీ బి-బ్లాక్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు 100 మీటర్ల దూరంలో విద్యుత్తు ఫ్యూజ్ పెట్టె ప్రమాదకరంగా ఉంది. నిత్యం ఈ దారిలోనే విద్యార్థులు పాఠశాలకు వెళ్తారు. పొరపాటున ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారలు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మోరంపూడి

దోమలతో ఇక్కట్లు

శాటిలైట్ సిటీ బి-బ్లాక్ తాగునీటి ట్యాంకు వీధిలో మురుగు కాలువలో చెత్త అడ్డుపడటంతో మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. పారిశుద్ధ్య కార్మికులకు చెప్పినా ఫలితం ఉండటంలేదని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

రహదారిపై నిలిచిపోతున్న మురుగు

రోడ్డుపైనే మురుగు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. జాతీయ రహదారి ఆనుకుని లాలాచెరువు స్పిన్నింగ్ మిల్ కాలనీ-2 ప్రాంతంలో రోడ్డుపై మురుగునీరు నిలిచిపోయింది. పాదచారులు అప్రమత్తంగా లేకపోతే జారిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రాయవరం మునసబుకు నివాళి

రంగంపేట, న్యూస్‌టుడే: విద్యాదాతగా పేరొందిన వుండవిల్లి సత్యనారాయణమూర్తి 36వ వర్ధంతిని గురువారం రంగంపేటలో నిర్వహించారు. రామచంద్రపురంలో వి.ఎస్.ఎం. కళాశాలను స్థాపించి ఏటా వేలమంది విద్యను అభ్యసించేలా చేసిన ఆయన సేవలను మరువలేనివని అడబాల మరిడయ్య పేర్కొన్నారు. సత్యనారాయణమూర్తి చిత్రపటానికి వెలమర్తి త్రిమూర్తులు, చిన్నోడు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

బిక్కవోలు: పందలపాకలో రాయవరం మునసబు విగ్రహానికి నివాళి అర్పించారు. పలు పదవులతో పాటు జిల్లా రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు, ఉప సర్పంచి పడాల వెంకటరామా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులను రోడ్డుపై వదిలేయడంతో ప్రమాదాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: మూగజీవాలను రోడ్డుపై వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతాయని తెదేపా మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్ పేర్కొన్నారు. బొమ్మూరులోని జాతీయ రహదారిపై తీవ్రంగా గాయపడిన ఆవుకు సంబంధించి 1962 సంచార వైద్య వాహనానికి సమాచారం ఇచ్చారు. వైద్యం జరిగేలా చూశారు. గ్రామంలో రహదారిపై రాత్రి సమయంలో పశువులు ఉంటున్నాయని, లేకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

డిఫెన్స్ అకాడమీ విద్యార్థి బలవన్మరణం

వీరబాబు (పాత చిత్రం)

సబ్బవరం, న్యూస్‌టుడే: ఉరేసుకొని ఓ విద్యార్థి మృతిచెందిన ఘటన అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని చోటు చేసుకుంది. సీఐ రామచంద్రరావు గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. సీతానగరం మండలం వంగలపూడికి చెందిన పత్తిపాటి వీరబాబు(19) సబ్బవరంలోని ఓ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ పూర్తి చేశాడు. ప్రస్తుతం అక్కడే ఉంటూ ఉద్యోగానికి సన్నద్ధమవుతున్నాడు. స్వగ్రామం వెళ్తానని బుధవారం సాయంత్రం ప్రిన్సిపల్‌కు వాట్సాప్ సందేశం పంపాడు. అందుకు అంగీకరిస్తూ ఆయన బదులిచ్చారు. తర్వాత రోజు ఉదయం కళాశాలలో నిర్వహించే పీటీ క్లాస్‌కు వీరబాబు వెళ్లలేదు. తోటి విద్యార్థులు, పీఈటీ తరగతులు ముగించుకుని వచ్చేసరికి వీరబాబు తన గదిలో ఉరేసుకుని ఉండటాన్ని గమనించారు. వారి సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతుడి తల్లి దుర్గ కువైట్‌లో ఉంటున్నారు.

పాముకాటుతో మృతి.. కేసు నమోదు

బిక్కవోలు: ఊలపల్లికి చెందిన ఏసారపు అప్పలనాయుడు(64) ఇంట్లో ఉన్న పుల్లల్ని అవసరం నిమిత్తం తీసుకున్నారు. అంతలో అందులో ఉన్న తాచుపాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతిచెందారు. బిక్కవోలు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

పట్టాలు ఇవ్వాలని ఆందోళన

గోకవరం, న్యూస్‌టుడే: సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు కోరారు. గోకవరం మండలం శివరామపట్నంలో గురువారం విప్లవ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నినాదాలు చేశారు. కర్నాకుల మాట్లాడుతూ శివరామపట్నంలో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలు 25 ఏళ్లుగా సాగుచేసుకుంటున్నారని అన్నారు. వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పీడీయస్‌యూ(విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, రైతుకూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం వేదికగా సాహిత్య కార్యక్రమాలు

కడియం, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వేదికగా రాబోయే రోజుల్లో తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఉపకులపతి డి.మునిరత్నం నాయుడు తెలిపారు. ప్రముఖ తెలుగు సాహితీవేత్తలు గురువారం ఆయనను కలిసి సత్కరించారు. విద్యాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, డాక్టర్ నీలకంఠరావు మాస్టారు, తోరాటి వసంతరావు, చిలుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఉపకులపతిని సత్కరిస్తున్న సాహితీవేత్తలు

ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం

బిక్కవోలు: పూర్వం పంట కన్నా పాడికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇల్లపల్లిలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలతో పాటు, పశుగ్రాసం పెంపునకు, దాణాకు రాయితీలు ఇస్తోందన్నారు. శిబిరంలో 65 పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సలు అందించామని ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధిశాఖ కలిపి రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మన మిత్ర'పై ఇంటింటి ప్రచారం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: 'మనమిత్ర' వాట్సాప్ ఆధారిత ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. డిజిటల్ ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

WANTED STAFF
● Wanted Full Time Teacher, Those who Can Handle 9th & 10th Physical Science & Maths Subjects (Both).
● High School N.S. Teacher
St. Don Bosco's E.M. High School
Kondaguntur, Kesavaram Road, Bommuru, Rajahmundry Rural
86882 14757
95026 90900

అంతర్వేది నిత్యాన్నదానానికి విరాళం

దాతలకు స్వామివారి చిత్రపటాన్ని ఇస్తున్న ఆలయ ఏసీ

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన కొత్తపల్లి రామకృష్ణ రూ.1,00,116 విరాళాన్ని ఆలయ ఏసీ నాగవరప్రసాద్‌కు అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఏసీ అందించి అభినందించారు.

లక్ష దీపోత్సవం

దీపాలంకరణ

వినాయకుడు

శివలింగం

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం గ్రామదేవత ముత్యాలమ్మతల్లి ఆలయం వద్ద గురువారం రాత్రి లక్ష దీపోత్సవం నిర్వహించారు. శివలింగం, వేంకటేశ్వర నామాలు, శంఖు, చక్రాలు, స్వస్తిక్, వినాయకుడు తదితర ఆకారాలతో దీపాలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కోరుకొండ బౌద్ధ ఉత్సవం రేపు

రాజానగరం, న్యూస్‌టుడే: రేపు జరగనున్న కోరుకొండ- కాపవరం బౌద్ధ వారసత్వ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తోకాడ, మల్లంపూడి, కానవరం, ముక్కినాడ, పరిజల్లిపేట, చక్రద్వారబంధం గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ప్రచారం చేశారు. బౌద్ధ వారసత్వ ఉత్సవానికి డా.అంబేడ్కర్ మునిమనువడు రాజారత్న అశోక్, రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, దేశ విదేశాల నుంచి బౌద్ధ భిక్షువులు రానున్నట్లు చెప్పారు. బౌద్ధులు, బుద్ధుడి, అంబేడ్కర్ అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, అన్నివర్గాల వారు తరలిరావాలని బౌద్ధ ఉత్సవ కమిటీ సభ్యుడు మేకల లక్ష్మీపతి కోరారు. కవల ప్రశాంత్, చింతపల్లి ప్రవీణ్, ఎ.రమేష్, మేకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
సీతంపేట బ్రాంచ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0883-2444269, ఇ-మెయిల్: seethampeta.visakhapatnam@bankofindia.bank.in

బంగారు ఆభరణముల బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ తెలిపిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి తీసుకొన్న ఋణమును సకాలంలో తిరిగి చెల్లించలేదు. బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ పంపిన పలు నోటీసులను ఖాతరు చేయకుండా గడువు లోగా ఆభరణములు తాకట్టు నుండి విడిపించుకోవటంలో విఫలమైనారు. కావున తేది. 20.11.2025న మ॥ 4.00 గం॥లకు మా బ్యాంకు ఆవరణలో "ఏది ఉన్నది అది అలాగే" బహిరంగ వేలంలో విక్రయించబడును. వేలం తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఒకవేళ ఈ వేలం ద్వారా ఏదేని సొమ్ము అధికంగా పొందిన ఎడల అట్టి అధిక సొమ్ము ఋణగ్రహీతకు వాపసు ఇవ్వబడును / ఋణగ్రహీతకు ఇతర ఏదైనా ఋణాలు బ్యాంకు నందు ఉన్నచో వాటికి జమచేయబడును మరియు వేలం ద్వారా ఇచ్చిన సొమ్ము జమ తరువాత ఏదైనా బకాయి సొమ్ము ఇంకనూ ఉన్న ఎడల అట్టి సొమ్ము సంబంధిత చట్టపూర్వక లావాదేవీల ద్వారా వసూలు చేయబడును. మరణించిన ఋణగ్రహీతలు ఎవరైనా ఉన్నచో వారి యొక్క చట్టపరమైన వారసులకు ఈ బహిరంగ ప్రకటన వర్తిస్తుంది మరియు వివిధ కారణముల వలన నోటీసులు అందని ఋణగ్రహీతలు ఎవరైనా ఉండినయెడల ఈ ప్రకటనను చివరి నోటీసుగా భావించగలరు. వేలం నిర్వహించిన తరువాత ఎటువంటి అక్షేపణలు అంగీకరించబడవు.

ఋణగ్రహీతల వివరములు	ఖాతా నెంబర్లు	స్థూల బరువు	నికర బరువు	లోన్ బకాయి
అడ్డగర్ల కృష్ణ కుమార్ S/o సూర్యారావు, FLAT NO: 305 KVR ENCLAVE, NETHAJI NAGAR, BOMMURU, Rajahmundry, E.G.Dist-533101	869377610009072	47.600	43.000	Rs.2,23,217/- +Interest and Charges

బహిరంగ వేలంలో పాల్గొనటానికి ఆసక్తి గలవారు తేది.19.11.2025 సా॥ 4.00 గం॥లోగా రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు సొమ్ము చెల్లించవలెను మరియు వారి యొక్క అమలులో ఉన్న KYC పత్రములు సమర్పించవలెను. వేలం సఫలీకృత బిడ్డర్లు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి ఆభరణములు స్వాధీనం చేసుకొనవలెను. అట్లు విఫలమైనచో ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును. ఎట్టి కారణము తెలుపకుండానే / ఎట్టి నోటీసు లేకుండానే సదరు బహిరంగ వేలాన్ని పూర్తిగా / పాక్షికంగా గాని రద్దు / వాయిదా వేసే హక్కు బ్యాంకు మేనేజరుకు కలదు. ఇతర వివరముల కొరకు పైన తెలిపిన చిరునామా వద్ద బ్రాంచ్ మేనేజరును సంప్రదించగలరు.

స్థలం : రాజమండ్రి, తేది: 06.11.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతంపేట బ్రాంచ్

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

అందుబాటులో యూరియా

చాగల్లు: రైతుల అవసరాల మేరకు సొసైటీలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నట్లు కొవ్వూరు ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి పేర్కొన్నారు. చాగల్లు కార్యాలయంలో మండలంలోని నాలుగు సహకార సంఘాల అధ్యక్షులు, అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సొసైటీలలో సుమారు 130 టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద సుమారు 60 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. సమావేశంలో సహకార సంఘాల అధ్యక్షులు బొల్లిన నాగేంద్ర, ఎం.రాఘవులు, ఎ.సీతారామాంజనేయులు, వై.అబ్బులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

నిడదవోలు : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో నిడదవోలు మండలం కాటకోటేశ్వరం నుంచి ఉనకరమిల్లి వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సాంకేతికతతో పారదర్శకంగా సేవలు: కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): డేటా ఆధారిత పరిపాలన, సాంకేతిక సమర్థతతో ప్రజా సేవలు అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం వెలగపూడి ఆర్‌టీజీఎస్ కేంద్రం నుంచి సీఎం నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్, ఎస్పీ నరసింహకిషోర్, జేసీ మేఘా స్వరూప్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. వర్షపాతం, భూగర్భ జలాల సమాచారం, కోర్టు రిట్ కేసులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రధాన సూచికలు అమలులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పోటీలో నిలిచే.. సృజనతో మెరిసే..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కుమారదేవం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని అందమైన చిత్రాలతో అందరినీ ఆకట్టుకున్నారు. బి. అపూర్వ (7వ తరగతి), ఎం. ఊహ (9వ తరగతి), పి.ప్రవల్లిక (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.చంద్రశేఖర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ॥ 10 - మ॥ 1

మురుగు పారక ఇక్కట్లు..

సమస్య: తాళ్లపూడిలోని మాంటిస్సోరి పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు కాలువ పూర్తిగా నిండిపోయింది. కాలువ కనిపించకుండా పిచ్చిమొక్కలు మొలిచాయి. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - స్థానికుడు

సమాధానం : మురుగు కాలువలో పూడిక, వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయిస్తాం.
- వీరన్న, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, తాళ్లపూడి

పైపులైన్ లీకేజీ సరిచేశారు..

తాళ్లపూడి : గజ్జరం ఎస్సీ ప్రాంతంలో పైపులైను లీకై తాగునీరు వృథాగా పోతోంది. పరిసరాలు బురదమయంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి లీకేజీలు సరిచేశారు.

స్పందనకు వందనం

ఎందుకీ ఉదాసీనత

ఈకేవైసీ ప్రక్రియపై జాబ్‌కార్డుదారుల అనాసక్తి

న్యూస్‌టుడే, తాళ్లపూడి

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు తీసుకొచ్చిన ఈకేవైసీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. సుమారుగా 50 రోజులైనా పూర్తికాకపోవడంతో అధికారులు గడువు పెంచుకుంటూ వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులతోపాటు జాబ్‌కార్డుదారుల అనాసక్తతే ఇందుకు కారణమని అధికారులు అంటున్నారు.

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లోని 153 పంచాయతీల పరిధిలో 1,06,199 ఉపాధి హామీ జాబ్‌కార్డుదారులకు ఈకేవైసీ చేయాల్సి ఉండగా ఇంత వరకు 80,300 పూర్తి చేశారు, ఇంకా 25,899 జాబ్‌కార్డులకు సంబంధించి ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

తాళ్లపూడిలో ఉపాధి కూలీలకు ఈకేవైసీ చేస్తున్న పీవో రమాదేవి, సిబ్బంది

కొవ్వూరు డివిజన్‌లో ఇలా..

నియోజకవర్గం	జాబ్‌కార్డుదారులు	ఈకేవైసీ పూర్తయింది
కొవ్వూరు	25031	19640
నిడదవోలు	27439	20,791
గోపాలపురం	53729	42869

ఇబ్బందులు ఇవీ..

ఉపాధిహామీ పథకంలో ఇల్లు నిర్మించుకుంటే గృహనిర్మాణశాఖ అందించే నగదు పొందుతున్నారని, పనులకు వచ్చేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదని వారంటున్నారు. భార్యభర్తలకు జాబ్‌కార్డులు ఉంటే వారిలో ఒకరు మాత్రమే ఈకేవైసీ చేయించుకుంటున్నారని చెబుతున్నారు. ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఆచూకీ లభించడం లేదని అంటున్నారు. అంతేకాకుండా జాబ్‌కార్డులు పొందిన పలువురు మృతి చెందినా జాబితాలో వారి పేర్లు కొనసాగుతున్నాయని, ఇవన్నీ చక్కదిద్దితే తప్ప ఈకేవైసీ ప్రక్రియ పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని, యాక్టివ్‌గా ఉన్న కూలీలు ఇప్పటి వరకు 84 శాతం ఈకేవైసీ చేయించుకున్నారని డ్వామా ఏపీడీ రామ్‌ప్రసాద్ తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన కోరారు.

అయ్యప్పకు కార్తిక దీపారాధన

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే : వేలివెన్నులోని అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి గురువారం కార్తిక దీపారాధన నిర్వహించారు. 18 మెట్లు ప్రత్యేకంగా అలంకరించారు. దీపపు కాంతులో ఆలయ ప్రాంగణం కాంతులీనుతోంది. అయ్యప్ప మాలధారులు, భక్తులు స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

భద్రకాళీ సమేత వీరభద్రుని కల్యాణం

చాగల్లు : భద్రకాళీ సమేత వీరభద్రుని కల్యాణం కొవ్వూరులోని అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి పంచాయతన ఆలయంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో ప్రజావేదిక నేడు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక కార్యక్రమాన్ని ఈనెల 7న (శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారంఉదయం 11 గంటల నుంచి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదు స్వీకరిస్తామన్నారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం జరగనుందని తెలిపారు.

జాతీయోద్యమ స్ఫూర్తి వందేమాతరం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : దేశంలో జాతీయోద్యమ స్ఫూర్తిని వందేమాతర గేయం రగిల్చిందని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ నివాసంలో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ వందేమాతరాన్ని బంకిం చంద్ర చటర్జీ ఆలపించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పీఎంఎంఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం ఆ గీతాన్ని పాడి దేశభక్తిని చాటాలని నిర్ణయించామన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు తాడిమళ్ల విజయవాణి, బీవీ మున్సిపల్, సిద్దాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

సందడిగా వన సమారాధన

దేవరపల్లి, న్యూస్‌టుడే: జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య ధ్యాన మందిర మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవరపల్లిలో గురువారం వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ శివారులోని అంబటి జయలక్ష్మికి చెందిన కొబ్బరి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరమేశు బయోటెక్ ఎం.డి. ఆనంద్ స్వరూప్, వ్యాపారవేత్త శ్రీకాకుళం కాశీశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆదిశంకరాచార్యుల చిత్రపటం, ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం ఆటపాటలతో సందడిగా గడిపారు.

పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు, అతిథులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం..

నల్లజర్ల : దూబచర్ల విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు చేపడుతున్నందున దూబచర్ల, ఘంటావారిగూడెంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంబంధిత ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

ఆక్రమణలు పరిశీలించి న్యాయం చేయాలి

నల్లజర్ల : మండలంలోని సుభద్రపాలెం, అచ్చన్నపాలెం చోడవరం, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో ఆక్రమణకు గురైన వ్యవసాయ భూములను పరిశీలించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి సువర్ణరాజు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ నాయుడుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చోడసాని బాపిరాజు, ఉన్నమట్ల సత్యకిరణ్, గుండాబత్తుల వరుణ్‌కుమార్, కొత్తపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు అవకాశాలపై అవగాహన

మోరంపూడి : శాటిలైట్ సిటీ జిల్లా పరిషత్తు పాఠశాలలో సత్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై పిల్లలకు గురువారం అవగాహన కల్పించారు. ట్రస్ట్ ఛైర్మన్ తమ్మా రవి మాట్లాడుతూ తల్లిదండ్రుల త్యాగాలు, శ్రమలను పిల్లలు అర్థం చేసుకోవాలన్నారు. లక్ష్యం పెట్టుకుని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు బి.నర్సారెడ్డి, బి.మల్లికార్జున రావు భవిష్యత్తు అవకాశాల గురించి వివరించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ప్రశాంతి తెలిపారు. ఎం.శ్రీనివాస్, శ్రీరామమూర్తి, ఎంవీఎస్.శాస్త్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ బౌద్ధ ఉత్సవం రేపు

రాజానగరం, న్యూస్‌టుడే: కోరుకొండ- కాపవరం బౌద్ధ వారసత్వ ఉత్సవం శనివారం జరగనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొకాడ, మల్లంపూడి, కానవరం, ముక్కినాడ, పరిజల్లిపేట, చక్రద్వారబంధం గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ప్రచారం చేశారు. బౌద్ధ వారసత్వ ఉత్సవానికి డా.అంబేడ్కర్ మునిమనువడు రాజారత్న అశోక్, రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, దేశ విదేశాల నుంచి బౌద్ధ భిక్షువులు రానున్నట్లు చెప్పారు. బౌద్ధులు, బుద్ధుడి, అంబేడ్కర్ అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, అన్నివర్గాల వారు తరలిరావాలని బౌద్ధ ఉత్సవ కమిటీ సభ్యుడు మేకల లక్ష్మీపతి కోరారు. కవల ప్రశాంత్, చింతపల్లి ప్రవీణ్, ఎ.రమేష్, మేకల ప్రవీణ్ పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులో ఈనెల 25 నుంచి వారం పాటు నిర్వహించే షష్ఠి ఉత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. పోలీసు, దేవాదాయ, రెవెన్యూ శాఖలతో గురువారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. భక్తులు ఎలాంటి అసంతృప్తి చెందకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆరోజు రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఉత్సవం తిలకించడానికి ఎక్కువ వస్తారని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులకు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించి విజయవంతం చేయాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా దేవాదాయశాఖ అధికారి ఇ.వి.సుబ్బారావు, ఆర్.కృష్ణనాయక్, డీఎస్పీ డి.విద్య తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు
9వ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి వారి కోర్టులో
E.P.No.78/2020 In A.C.136/2020.

M/s. Shriram Transport Finance Co - Ltd, Kovvuru.
Rep By G.P.A Holder ...DHR
VS
Shaik Shakeela & Others ...JDR
2nd JDR :
Paturi Subbarao ,S/o.Narasayya, Age.48 years, D.N.o.2-10/1, Ambedkar Street, S.C.Colony, **Daravaram**,Chagallu Mandal.

వేలం తేది :24.11.2025

ఈ నెంబరు E.P. బాకీ కీ గాను 2వ జె.డి.ఆర్. యొక్క E.P షెడ్యూలు ఆస్తి ది.24.11.2025 ఉదయం 10.30 నిIIలకు లగాయితు పై కోర్టు వారి ఎదుట వేలం జరుగును. వేలం నందు పాట పాడుకొనదలచినవారు వేలపు షరతులు కోర్టు నజారత్ నందు గాని DHR తరపు ప్లీడరు గారి అఫీసు నందు తెలుసుకోవలెను.

షెడ్యూలు: East Godavari District, Previous W.G.Dist, Chagallu Mandal, Nidadavole Sub registrar, Daravaram Panchayat and Daravaram Village, S.No. 117/5 Near by D.No.2-10, an extent of 96.S.Q yards Site With all easementary rights with in the following **Bounded by** : **East** :24 Feet of Paturi Bodamma. **South** : 35 Feet site of paturi Bodamma, **West**: 25 Feet 45 feet width way, **North**:35 Feet 5.6 feet width way. Within the above boundaries in an extent of 96 sq. yards of site with all easementary rights .

DHR Value : Rs.50,000/-
Amin value : Rs.2,88,000/-
2nd JDR Value : Nill

SRI M.S.S CHKRAPANI
Advocate
Kovvur-Cell:9347626845
Kovvur : 29.10.2025

పండగకు అమ్మమ్మ ఇంటికెళ్లి..

గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

నల్లజర్ల, న్యూస్‌టుడే: దీపావళికి అమ్మమ్మ ఇంటికెళ్లి అక్కడ జరిగిన ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. బంధువుల వివరాల ప్రకారం నల్లజర్లకు చెందిన అన్నెంరెడ్డి సుబ్బారావు, రాజమ్మ దంపతులకు కుమారుడు **యతేంద్ర**(21), కుమార్తె ఉన్నారు. యతేంద్ర బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో పని చేస్తున్నాడు. దీపావళి సెలవులకు నల్లజర్ల వచ్చిన ఆయన అమ్మమ్మ పిలవడంతో గుంటూరు జిల్లా కోసూరు మండలం కూచిపూడి వెళ్లాడు. అక్కడ గ్యాస్ సిలెండర్ లీకై మంటలు రేగడంతో గాయపడ్డాడు. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని బంధువులు గురువారం రాత్రి నల్లజర్ల తీసుకొచ్చారు.

కాలువలో కోర్టు ఉద్యోగి మృతదేహం లభ్యం

ఉండ్రాజవరం, పెరవలి : పెరవలి మండలం కాకరపర్రు కాలువలో కోర్టు ఉద్యోగి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై డి.రవికుమార్ గురువారం తెలిపారు. వివరాల ప్రకారం పాలంగికి చెందిన ఇళ్ల రమావెంకటరాంబాబు(46) తణుకు కోర్టులో పని చేస్తున్నారు. ఆయన కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో సెలవులో ఉన్నారు. ఆయన మృతదేహం గురువారం కాకరపర్రు కాలువలో లభించింది. అనారోగ్య కారణంగా కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు : ఒకరికి గాయాలు

నల్లజర్ల : మండలంలోని పుల్లలపాడు జాతీయ రహదారిపై గురువారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరు గాయపడ్డారు. ముసుళ్లకుంటకు చెందిన నందమూరి సత్యనారాయణ పండ్లు తెచ్చుకోవడానికి ద్విచక్రవాహనంపై నల్లజర్ల వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో ఏలూరు వైపునకు వెళుతున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో సత్యనారాయణ ఎగిరి కారు అద్దాలపై పడడంతో తలకు గాయమైంది. హైవే పోలీసులు అంబులెన్స్‌లో ఏలూరు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని నల్లజర్ల పోలీసులు తెలిపారు.

విద్యార్థులపై దూసుకెళ్లి...

తాళ్లపూడి, న్యూస్‌టుడే : ఇద్దరు యువకులు నిర్లక్ష్యంగా, అతి వేగంగా ద్విచక్రవాహనాన్ని నడుపుతూ బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర, నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల వివరాలు ప్రకారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముగిసిన తర్వాత గురువారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు కొంతమంది విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు నిలిపే ప్రదేశంలో వేచి చూస్తుండగా మరో మార్గం నుంచి వేగేశ్వరపురానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి పక్కనే ఉన్న ద్విచక్రవాహనదారుడిని, బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బల్లిపాడుకు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారు ఆర్తనాదాలు చేయడంతో స్థానికులు, ఉపాధ్యాయులు తాళ్లపూడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇద్దరికి కాళ్లపై తీవ్ర, మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.

స్నేహితుడిని కొట్టిన ఇద్దరిపై ఫిర్యాదు

కొవ్వూరు పట్టణం: స్నేహితులు గాయపర్చారని ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కొవ్వూరుకు చెందిన నక్కా నాగేంద్ర గత నెల 20న బాణసంచా కొనుగోలు చేసేందుకు స్నేహితులు సతీష్‌కుమార్, మహబూబ్ సుభానిలను తీసుకుని సంస్కృత పాఠశాల ప్రాంగణంలోని దుకాణానికి వెళ్లారు. అక్కడ కొనుగోలు చేసిన బాణసంచా సామగ్రిని పట్టుకోవాలని నాగేంద్ర స్నేహితులకు ఇవ్వగా కాసేపటికి వారిద్దరూ కనిపించలేదు. చివరికి బస్టాండు వద్ద కనిపించడంతో బాణసంచా గురించి అడగ్గా ఘర్షణకు దిగి తనను ఇటుకతో గాయపరచడంతో చికిత్స పొందుతున్నట్లు నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదుపై కోర్టు అనుమతితో ఎస్సై కేసు నమోదు చేశారు.

దుమ్ము రేగి.. ఊపిరాడక

నిడదవోలు నుంచి పెరవలి వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారి దుస్థితి ఇది. రోడ్డంతా గుంతలు పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఇటీవల పలు ప్రాంతాల్లో గుంతలను పూడ్చారు. వాహనాల తాకిడికి దుమ్ము రేగుతుండడంతో వెనుక వచ్చేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే శ్వాసకోశ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

మురుగు పారదు.. దుర్వాసన వీడదు

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో సబ్ రిజిస్ట్రార్, తంతి తపాలా కార్యాలయాలకు వెళ్లే రహదారిలో మురుగు నిలిచిపోయి దుర్వాసన వెల్లువెత్తుతోంది. సరైన మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆయా కార్యాలయాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగులో నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యను సచివాలయ కార్యదర్శి సతీష్ దృష్టికి తీసుకెళ్లగా మురుగు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

సంఘ నియమాలను ఉల్లంఘిస్తున్నాడంటూ ధర్నా

నిడదవోలు : నిడదవోలు పట్టణంలో ఒక వ్యాపారి సంఘం నిర్ణయించిన వ్యాపార నియమాలను ఉల్లంఘిస్తూ నాసిరకం స్పేర్ పార్ట్స్ విక్రయిస్తున్నాడంటూ అతని దుకాణం వద్ద స్థానిక మొబైల్ టెక్నీషియన్ల సంఘ సభ్యులు గురువారం ధర్నా నిర్వహించారు. అతను ధరల నియంత్రణను పట్టించుకోకపోవడం వల్ల స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాలు

తాళ్లపూడి : మండలంలోని రావూరుపాడులో ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాలు రెండో రోజైన గురువారం యాగశాలలో వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠామహోత్సవానికి ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కాపవరం ప్రమాదంపై కేసు నమోదు

చాగల్లు, న్యూస్‌టుడే : కాపవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై కె.శ్రీహరి తెలిపారు. వివరాల ప్రకారం కొవ్వూరు రెల్లిపేటకు చెందిన అల్లం జ్యోతిర్మయి గణేష్, స్నేహితులు కోనా హేమంత్‌సాయి, ఆకుల ఆనంద్ సూర్యప్రకాష్, సబ్బవరపు లోకేష్ సన్యాసిరావు, బత్తిన జశ్వంత్ రెండు ద్విచక్ర వాహనాలపై ఈనెల 5న పంగిడిలో దాబాకు వెళ్లారు. హేమంత్ పుట్టినరోజు సందర్భంగా వెళ్లిన వీరందరూ రాత్రి 8.30 గంటలకు తిరిగి కాపవరం సర్వీసు రోడ్డులో ముందు, వెనుకగా కొవ్వూరు వస్తుండగా లోకేష్ సన్యాసిరావు చరవాణిని దాబాలో మార్చిపోయానని, తెచ్చుకుంటానని వెనక్కి వెళుతూ గణేష్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. దీంతో గణేష్ విభాజకంపై పడిపోయి అక్కడికక్కడే మృతి చెందగా హేమంత్‌సాయి, ఆనంద్ సూర్యప్రకాష్‌లకు గాయాలయ్యాయి. రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి నర్సింహరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు నిడదవోలు విద్యార్థిని

నిడదవోలు : స్థానిక మాంటిస్సోరి పబ్లిక్ స్కూల్‌కు చెందిన నైమా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఫ్రాన్సిస్ గురువారం తెలిపారు. దేవరపల్లిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఆమె ప్రతిభ చూడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఈ నెల 19 నుంచి చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

నైమాను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఐఎఫ్‌టీయూ కమిటీలో గ్రీష్మకుమార్‌కు చోటు

నిడదవోలు: ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నిడదవోలుకు చెందిన **ఈమని గ్రీష్మకుమార్** ఎన్నికయ్యారు. ఏలూరులో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఆర్డర్ 21, రూల్ 22 CPC నోటీసు

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి Cum 1వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, కొవ్వూరు వారి కోర్టులో
E.P.No.21/2025 in O.S.No.131/2022

Between:
జక్కా వెంకటరత్నం, S/o కృష్ణారావు, 67 సంIIలు, హిందు, వ్యవసాయం మరియు వ్యాపారం, డోర్ నెం.3-129, దివాణం వీధి, దొమ్మేరు, కొవ్వూరు మండలం, కొవ్వూరు JCJC ...DHR
And
కోన గంగాభవాని, W/o మాణిక్యాలరావు, 43 సంIIలు, హిందు, వ్యాపారం, డోర్ నెం.3-158, మెయిన్‌రోడ్, యర్నగూడెం, దేవరపల్లి మండలం, కొవ్వూరు JCJC ...JDR

పై నెంబరు EP దావా గ్రంథమునకు సంబంధించి JDR యొక్క అప్పియరెన్స్ నిమిత్తం దివి. 21-11-2025 వాయిదా అయిఉన్నది. కాబట్టి మీరు ఆ రోజు ఉదయం 10.30 నిIIలకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోవలెను. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

B.ప్రసాదరావు, T.V.నారాయణరెడ్డి
DHR తరపు అడ్వకేట్స్, కొవ్వూరు. Cell: 98494 84239

దారంతా గుంతలు.. పక్కకెళితే అవస్థలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కొవ్వూరు పట్టణ పరిధి 16వ వార్డు ఔరంగాబాదు ప్రయాణం అవస్థలమయంగా మారింది. ఒకప్పుడు ప్రకృతి ఒడిలో గోదావరి గట్టుపై ఈ ప్రాంతం ఉండేది. టోల్‌గేట్ దాటిన తర్వాత నుంచి ఔరంగాబాదు వైపు రహదారి మార్జిను పొడవునా మెత్తని ఇసుక, మట్టి రెండు, మూడు అంగుళాల మేర పేరుకుపోయింది. ద్విచక్ర వాహనం ఆ మట్టిపైకి ఎక్కితే జారి పడిపోవడం ఖాయం. రోడ్డు మధ్యలో, కుడి, ఎడమ పక్కన గోతులను తప్పించే క్రమంలో ఈ మట్టిని ఎక్కించాల్సి వస్తోంది. ఔరంగాబాదు బస్టాండు సమీపంలో గుంతలు, ఇసుక కారణంగా ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని ప్రయాణికులు, విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. వర్షం వస్తే బురద, ఎండ కాస్తే దుమ్ముతో చోదకుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. టోల్‌గేట్ నుంచి ఔరంగాబాదు వరకు గట్టు దారిలో సుమారు 10 వరకు దీపాలు వెలగడం లేదని, రాత్రయితే వాహనాల వెలుగులే రాకపోకలకు దిక్కవుతున్నాయి. దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యలపై ఆర్డీవో, పురపాలక కార్యాలయాలతోపాటు ఎమ్మెల్యేకు వినతులిచ్చానని ఔరంగాబాదు కౌన్సిలర్ కండెల్లి రామారావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. పురపాలక అధికారులు స్పందించి రోడ్డు మార్జిన్లలో ఇసుక, మట్టిని యంత్రాలతో తొలగించి గోతులను పూడ్చించాలని, విద్యుద్దీపాలను వెలిగించాలని కోరారు. ఈ అంశంపై ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ పురపాలక, ర.భ.శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పెట్రోలు బంకు వద్ద రోడ్డుపై గుంతలు, పక్కన మట్టి, ఇసుక

కొబ్బరి చెట్ల ఫలసాయం పొందు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, వేలివెన్ను గ్రామము, శ్రీ సిద్ధ సమాజం సంపూర్ణ హక్కు భుక్తములో గల ఆశ్రమమునకు ఆనుకొనియున్న ఆర్. ఎస్. నెంబరు 119/1, 119/16, 119/3, లలోని య.0.62 సెంట్లలో గల 33 కొబ్బరి చెట్లను లీజుకు ఫలసాయము అనుభవించుటకు గాను అనగా ది.01.12.2025 నుండి 30.11.2027 వరకు లీజు హక్కు అనుభవించుటకు గాను ది.18.11.2025వ తేదీ మంగళవారం ఉదయం గం.11.00లకు తణుకు దేవదాయ ధర్మదాయ శాఖ, తనిఖీదారు వారు సమక్షమున సదరు సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే శ్రీ సిద్ధ సమాజం, వేలివెన్ను ఆవరణ నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున పాటదారులు యావన్మంది ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

ముఖ్య షరతులు

1. ఈ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన కొబ్బరి చెట్ల లీజుకు ధరవత్తుగా రూ. 1000/-లు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయము.
2. హెచ్చు పాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే ధరవత్తు సొమ్ము గాక, కొబ్బరి చెట్ల హెచ్చు పాట మొత్తములో 1/3 వంతు సొమ్ము చెల్లించు నిర్ణయం.
3. శ్రీ సిద్ధ సమాజంనకు ఏవిధమైన బకాయిలు ఉన్న వారు గానీ, లావా దేవీలు ఉన్న వారు గానీ, ఈ పాటలో పాల్గొనుటకు అనర్హులు.
4. ఏ కారణము చేతనైనా వేలం పాట ఆపు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని కార్యనిర్వహణాధికారి వార్కి అధికారము కలదు.
5. ఇతర షరతులు, వివరములు శ్రీ సిద్ధ సమాజం ఆఫీసు పని చేయు వేళలో గాని పాటకు ముందుగా గాని, కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

తేదీ: 06.11.2025, **కార్యనిర్వహణాధికారి**
గ్రామము: వేలివెన్ను. శ్రీ సిద్ధ సమాజం, వేలివెన్ను

కృష్ణ నడవాకు శ్రీకారం

చిన్నికృష్ణుడి చక్కని కోవెల.. విహంగ వీక్షణం.. ప్రధాని రాకవేళ సర్వాంగసుందరం!

ఉడుపి, న్యూస్‌టుడే : వారాణసిలోని ఆలయాలు, ఘాటిక వెళ్లేందుకు ప్రత్యేక నడవా (కారిడార్) ఏర్పాటు చేసినట్లే ఉడుపిలోనూ 'కృష్ణ కారిడార్' ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు. పర్యాయ పుత్తిగె మఠం నిర్వహిస్తున్న లక్ష కంఠ గీతా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 28న ఉడుపికి భక్తులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సమయంలో కృష్ణ మఠానికి వచ్చి మఠాధిపతితో చర్చలతో పాటు స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సమయంలో కృష్ణుని ఆలయం, అష్ట మఠాలకు వచ్చి వెళ్లే మార్గాన్ని కూడా ఏటువంటి అడ్డంకులు లేకుండా అభివృద్ధి చేయాలని కోరుతూ నివేదిక అందించాలని మఠాధిపతులు తీర్మానించారు. కృష్ణ కారిడార్ ఏర్పాటుతో ధార్మిక పర్యాటకం మరింత వృద్ధి చెందుతుందని మఠాధిపతులు భావిస్తున్నారు. ప్రధాని పర్యటన సమయంలో లక్ష మంది భక్తులు వస్తారని అంచనా. భద్రతకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే ఒక విడత కృష్ణ మఠం ఆవరణ, ప్రధాని రాకపోకల మార్గాలను సమీక్షించారు.

ఉద్యానవన పంటలకు మహర్దశ!

దక్షిణకన్నడ జిల్లాలో నీటి కోసం ఒంటరిగా సొరంగాన్ని తవ్విన పద్మశ్రీ పురస్కారగ్రహీత అమయి మహలింగ నాయక్‌కు ఐహెచ్‌ఎస్ ఫెలోషిప్‌ను అందిస్తున్న డాక్టర్ ఆర్.ఎస్.పరోదా తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశంలో ఉద్యానవన పంటల సాగు నానాటికీ విస్తరిస్తోందని, ఈ రంగంలో విస్తృత పరిశోధనలు జోరందుకోవాలని ఐసీఏఆర్ పూర్వ సంచాలకుడు- పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ ఆర్.ఎస్.పరోదా పిలుపునిచ్చారు. బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం (జీకేవీకే) ప్రాంగణంలో గురువారం ప్రారంభమైన 11వ భారతీయ ఉద్యానవన పంటల సదస్సును ఆయన ప్రారంభించారు. ఆహార ధాన్యాలను వినియోగించే వారిసంఖ్య నానాటికీ తగ్గిపోయి- పండ్లు, కూరగాయల వినియోగం పెరుగుతోందన్నారు. ఇదివరకు నెలకు నాలుగు కిలోల పండ్లు తినేవారు.. ఇపుడు తొమ్మిది కిలోలకు పెరిగినట్లు వివరించారు. ఆ క్రమంలో ఉత్పత్తి పెరిగినట్లు తెలిపారు. ఉద్యాన పంటలు ఇబ్బడిముబ్బడిగా సాగు చేయడానికి పరిశోధనలు ఎక్కువ కావాలన్నారు. డీఏఆర్ఈ కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్.జాట్ మాట్లాడుతూ ఉద్యానవనాల మట్టి ఆరోగ్యాన్ని సంరక్షిస్తే.. ఉత్పత్తుల విప్లవం సాధించడం ఏమంత కష్టం కాదన్నారు. దక్షిణ కన్నడజిల్లాలో ఒంటరిగా నీటి కోసం సొరంగ మార్గాన్ని నిర్మించడంతో పాటు సేంద్రియ తోట అభివృద్ధి చేసిన పద్మశ్రీ పురస్కార గ్రహీత అమయి మహలింగ నాయక్‌కు ఇదే వేదికపై ఐహెచ్‌ఎస్ ఫెలోషిప్, పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఐఏహెచ్‌ఎస్ ఉప జనరల్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్‌కుమార్‌సింగ్, బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సురేష్, ఐఐహెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ టి.కె.బెహరా తదితరులు పాల్గొన్నారు.

వాటాళ్ నిరసన

కన్నడ భాషను ప్రముఖ నటుడు కమల్‌హాసన్ అగౌరవంగా చూశారంటూ వాటాళ్ పక్ష నేత వాటాళ్ నాగరాజ్, ఆయన మద్దతుదారులు ధ్వజమెత్తారు. ఆ నటుడు తక్షణమే క్షమాపణలు చెప్పాలంటూ బెంగళూరు సంపిగె చిత్రమందిరం వద్ద గురువారం ఆందోళనకు దిగిన దృశ్యం **(న్యూస్‌టుడే, బెంగళూరు)**

కేంద్ర సాయమే కీలకం

చెరకు రైతు మద్దతు ధర సాధన కోసం ఉద్యమాన్ని తీవ్రం చేసిన వేళ.. రాష్ట్ర సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. వారి సమస్యలపై విడతలవారీ చర్చలకు వేదిక సిద్ధం చేసింది. ఈ ఉద్యమంలో భాజపా మునిగింది.. రాష్ట్ర సర్కారుపై రైతులను ఉసిగొల్పుతోందని ఏకంగా ముఖ్యమంత్రి మండిపడ్డారు. అదే సమయంలో బెళగావిలో మొదలైన రైతు ఉద్యమం విజయపుర, బాగల్‌కోటె, హావేరి తదితర జిల్లాలకూ పాకింది.

రైతులతో నేడు కీలక చర్చలు

మంత్రుల సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్, మంత్రులు హెచ్.కె.పాటిల్, ఎం.బి.పాటిల్

ఈనాడు, బెంగళూరు : చెరకు రైతులకు మద్దతుధర లభించేందుకు వెన్నుదన్నుగా నిలుస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. అదే సమయంలో.. ఆందోళన చేపడుతున్న వారికి తీపి కబురు అందించాలంటే కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తుచేశారు. రైతు డిమాండ్లను రాష్ట్రం మాత్రమే పరిష్కరించలేదని, కేంద్రం తీసుకున్న నిర్ణయం, ధరల విధానాన్ని అమలు చేయటమే మా కర్తవ్యమని తేల్చి చెప్పారు. బెంగళూరులో గురువారం మంత్రివర్గ సమావేశం సందర్భంగా రైతుల ఆందోళన, వారి డిమాండ్లపై మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే పలువురు మంత్రులను రైతులతో చర్చించేందుకు వెళ్లాల్సిందిగా తాను ఆదేశించినట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఇరువురితో చర్చలు

చెరకు రైతులు, చక్కెర కర్మాగార యజమానులు చేస్తున్న డిమాండ్లను, వారి ఆందోళనపై తనకు పూర్తి సమాచారం ఉందని సిద్ధరామయ్య తెలిపారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత మంత్రులను ఆందోళనకారులతో చర్చించేందుకు పంపినా వారిని భాజపా తప్పుదోవ పట్టిస్తుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కర్మాగార యజమానులు, ఒంటిగంటకు రైతులతో విడతలవారీ చర్చించాలని నిర్ణయించామన్నారు. రైతు ద్రోహిగా ఇప్పటికే పలుమార్లు నిరూపించుకున్న భాజపా మాటలు ఆందోళనకారులు వినవద్దని ముఖ్యమంత్రి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకున్న పరిమితుల మేరకే రైతుల సమస్యలను పరిష్కరించగలదన్నారు. మా సర్కారుపై విశ్వాసం ఉందని హితవు పలికారు. నేటి సభలో ఇరువురి సమస్యలను ఆలకించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతవరకు సంయమనం పాటించాలన్నారు. ఇప్పటికే బెళగావి జిల్లా పాలనాధికారితో చర్చించి 11.25 శాతం రికవరీ వస్తే రూ.3,200, 10.25 రికవరీ వస్తే రూ.3,100లు టన్నుకు చెల్లించాలని నిర్ణయించామన్నారు. కోత, రవాణా వ్యయం మినహాయించి ఈ ధరలు చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినా వారు వినకుండా రాజకీయ ప్రలోభాలకు గురవుతున్నారని తప్పుబట్టారు.

నిర్లక్ష్యం తగదు..

వాస్తవానికి చెరకు మద్దతు ధర (ఎస్ఆర్‌పీ) కేంద్రమే నిర్ణయించాలి. గత మే నెలలో కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయించిన ఎస్ఆర్‌పీ ప్రకారం 10.25శాతం రికవరీ వస్తే రూ.3,550లు, 10.25శాతం కంటే తక్కువ రికవరీ వస్తే రూ.3,290.50లు చెల్లిస్తామని ప్రకటించింది. పైగా 2017-18లో ప్రతి క్వింటాల్‌కు రికవరీ 9.5 శాతం ఉండగా ప్రస్తుతం ఈ ప్రమాణం 10.25 శాతానికి పెంచారు. ఇక 2019 తర్వాత మద్దతు ధరను కేంద్రం సవరించలేదు. గతేడాది దేశవ్యాప్తంగా కేవలం 10 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఎగుమతికి అవకాశం ఇచ్చింది. ఆ సమయంలో రాష్ట్రంలో 41 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైనట్లు సిద్ధు గుర్తు చేశారు. ఇథనాల్ విషయంలోనూ కేంద్రం వివక్ష చూపుతోందన్నారు. రాష్ట్రం గతేడాది 270 కోటి లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉన్నా కేవలం 47 కోటి లీటర్లనే కేంద్రం కొనుగోలు చేసిందన్నారు. ఇదే సమయంలో గుజరాత్ నుంచి 77.5 శాతం తైలాన్ని వివిధ కంపెనీలకు సరఫరా చేసినట్లు నిందించారు. రాష్ట్రం ఈ నిర్లక్ష్యాన్ని గుర్తించి గతేడాది రైతులకు కేంద్రం నుంచి రావాల్సిన చక్కెర కొనుగోలు మొత్తం రూ.19,569 కోట్లను రాబట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల ఎలక్ట్రిక్ తూకం యంత్రాలు ఏర్పాటు చేసి రైతులకు అన్యాయం జరగకుండా చూశామన్నారు.

చెరకు రైతు కన్నెర్ర

శవయాత్ర చేస్తున్న ఆందోళనకారులు

బెళగావి, న్యూస్‌టుడే : టన్ను చెరకుకు రూ.3500 ఇవ్వాలని రైతులు ఆందోళనను తీవ్రం చేశారు. మూడలగి తాలూకా గుర్లాపురలో చక్కెర శాఖ మంత్రి శివానంద పాటిల్ ఫొటోతో శవయాత్రను నిర్వహించి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చక్కెర శాఖ మంత్రి తమ సమస్యలను పరిగణించడం లేదని దుయ్యబట్టారు. ఆందోళనకు కన్నడ రక్షణ వేదికె కార్యకర్తలు మద్దతు పలికారు. చెరకు కట్టలను తలపై పట్టుకుని జాతా నిర్వహించారు. బెళగావి, బాగలకోటె జిల్లాల్లో జమఖండి, లోకాపుర, బీళగి తదితర ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. వేర్వేరు మఠాలకు చెందిన 50 మంది మఠాధిపతులు ఆందోళనలకు మద్దతు పలికారు. రైతులకు మద్దతు పలుకుతూ మూడలగిలో వ్యాపారులు తమ దుకాణాలను మూసి బంద్‌కు మద్దతు పలికారు. కొందరు యువకుల బైకు ప్రదర్శన నిర్వహించారు. లోకాపుర బసవేశ్వర కూడలిలో రైతుల ఆందోళనకు ఏబీవీపీ, భాజపా కార్యకర్తలు మద్దతు పలికారు.

రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న విద్యార్థులు

ధర్మస్థల నివేదిక సిద్ధమే

స్వీకారానికి 'సాంకేతిక' సమస్య

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : సాంకేతిక కారణాలతోనే ధర్మస్థలలో ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) నిర్వహించిన దర్యాప్తు నివేదికను స్వీకరించలేదని హోం శాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ స్పష్టం చేశారు. సిట్ దర్యాప్తుపై రాష్ట్ర మహిళా కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తనకు తెలియదని బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఆ నివేదిక సిద్ధమైనా స్వీకార కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. కమిషన్ సూచించిన దిశలోనూ ప్రత్యేక దర్యాప్తు దళం తనిఖీ చేపట్టిందన్నారు. నివేదిక చేతికి అందితేనే వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే ఆ నివేదిక పరిశీలిస్తామని చెప్పారు. చెరకు రైతులు మద్దతు ధర కోసం ధర్నా చేస్తున్న విషయాన్ని ఇప్పటికే గుర్తించి, వారితో చర్చించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. మొదటి విడత చర్చలు విఫలం కావడం దురదృష్టకరమన్నారు. మంత్రి హెచ్‌కే పాటిల్ కారును రైతులు ముట్టడించి ఘెరావ్ చేశారని విచారం వ్యక్తం చేశారు. నిర్ణయం తీసుకునేందుకు కాలావకాశాన్ని రైతులు ఇవ్వలేదని చెప్పారు. రైతులతో సౌమ్యంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించానని చెప్పారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే శుక్రవారం బంద్‌కు పిలుపునిస్తామని రైతులు చేసిన హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పోలీసులకు ఐదు వేల ఇళ్లను నిర్మించేందుకు సహకరించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కోరినా ఇప్పటి వరకు స్పందన రాలేదన్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణ శుక్రవారం విందు ఇవ్వడం లేదని, పలు సందర్భాల్లో పిలిచినట్లే ఈ సారీ భోజనానికి రావాలని సాధారణంగా కోరారని చెప్పారు. గతంలోనూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పలుమార్లు రాజణ్ణ నివాసానికి భోజనానికి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రేమ విఫలమై.. బాంబులా పేలింది

చదువుకొన్న అమ్మాయి దుందుడుకు చర్య

రెని జోలిల్డా

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఆ యువకుడు ఆమె ప్రేమను నిరాకరించాడట. ఆ బాధ ఆమెను వెంటాడింది. కసి తీర్చుకోవాలని నిర్ణయించి.. వినూత్న నేర ప్రపంచంలోకి అడుగు పెట్టింది. యువకుడి పేరిట అంతర్జాల అకౌంట్లు సిద్ధం చేసి.. వాటి నుంచి పాఠశాలలు, కళాశాలల్లో బాంబులు పెట్టినట్లు బెదిరింపులు, హెచ్చరికల సందేశాలు పెట్టడం ప్రారంభించిన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రెని జోలిల్డా(30) చివరికి కటకటాల వెనక్కి చేరింది. ఆమెను బెంగళూరు ఉత్తర విభాగం పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ విలేకరులకు వివరించారు. బీఈ- ఎలక్ట్రానిక్ విద్య పూర్తి చేసిన ఆమె ఓ ప్రభుత్వేతర సంస్థ ఉద్యోగి. ఓ వ్యక్తిని ప్రేమించి.. చేదు అనుభవం ఎదుర్కొంది. ప్రతీకారంగా ఆయన పేరిట అంతర్జాల అకౌంట్ల నుంచి గుజరాత్ కేంద్రంగా బెదిరింపులకు తెగించింది. అలా.. అహ్మదాబాద్‌లో నరేంద్రమోదీ క్రికెట్ ప్రాంగణంతో పాటు బెంగళూరులోని ఆరు విద్యాలయాల్లో బాంబులు పెట్టినట్లు గతంలో హెచ్చరించింది. అహ్మదాబాద్ పోలీసులు ఇప్పటికే ఆమెను అరెస్టు చేసి కారాగారంలో పెట్టారు. బెంగళూరు కేసులకు సంబంధించి విచారించడానికి ఆమెను బాడీవారెంట్‌పై గురువారం బెంగళూరుకు తీసుకువచ్చారు. ఆమె గుజరాత్ నుంచే బెంగళూరు నగర పాఠశాలలు, కళాశాలలకు ఈమెయిల్ ద్వారా 'బాంబు బెదిరింపు'లకు పాల్పడినట్లు గుర్తించారు. ప్రియుడి పేరిట బెదిరిస్తే.. అతడిని అరెస్టు చేస్తారనేది ఆమె ఎత్తుగడ. ఇలా జూన్ 14న బెంగళూరు వాసులను హడలెత్తించింది. ఆ కేసు విచారణ ఉత్తర విభాగం సైబర్ క్రైమ్ పోలీసులు చేపట్టారు. ఆరు పాఠశాలలకు బెదిరింపు సందేశాలు పంపినట్లు ఆమె ప్రాథమిక విచారణలో అంగీకరించిందని కమిషనర్ వివరించారు. మరిన్ని వివరాలు సేకరించేందుకు ఆమెను విచారిస్తున్నామని వెల్లడించారు.

సొంతచెల్లిపైనే వక్రదృష్టి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : అన్నా చెల్లెళ్ల సంబంధానికి కళంకం తీసుకువచ్చేలా ప్రవర్తించాడో యువకుడు. నిన్ను వివాహం చేసుకుంటానని చెబుతూ.. ఆ బాలిక (17)పై వరుసగా అత్యాచారానికి పాల్పడినట్లు తేలింది. ఈ క్రమంలో ఆమెకు కడుపు నొప్పి తీవ్రం కావడం, పొట్ట ఉబ్బినట్లు గుర్తించిన ఆమె తల్లి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. గర్భందాల్చిన విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో పురిటి నొప్పులు రావడంతో అక్కడ చేర్పించగా.. కొంత సమయానికే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కొప్పళ గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆ యువకునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తాను గర్భిణి అని అక్టోబరు 30 వరకు బాలికకు కూడా తెలియదని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. ఆమె సోదరుడే దారుణానికి పాల్పడం దిగ్భ్రమ గొలిపే అంశం.

చిప్స్ పొట్లంలో పాము

మంగళూరు, న్యూస్‌టుడే : ముండాజె సమీపంలోని సోమంతడ్కలో ఒక ప్రముఖ బ్రాండ్‌కు చెందిన చిప్స్ పొట్లంలో నూనెలో వేగిన ఒక పాము పిల్ల కనిపించింది. మదర్సా నుంచి వస్తున్న విద్యార్థిని ఒకరు ప్యాకెట్‌ను కొనుగోలు చేసుకుని, స్నేహితురాళ్లకు పంచుతుండగా, నూనెలో వేగిన పాము పిల్ల రావడంతో భయపడ్డారు. అప్పటికే కొన్ని చిప్స్‌ను తిన్న విద్యార్థులను చికిత్స కోసం తీసుకువెళ్లగా, వైద్య పరీక్షల అనంతరం వారికి ప్రాణాపాయం లేదని చెప్పడంతో వారి తల్లిదండ్రులు బాలికలను ఇళ్లకు తీసుకువెళ్లారు.

ఉపాధ్యాయులకు కుమార సంఘీభావం

విరాళంగా సమకూర్చిన బస్సు తాళం నమూనాను అందిస్తున్న కుమారస్వామి

మండ్య, న్యూస్‌టుడే : నాకు వచ్చే వేతనాన్ని ఉపాధ్యాయులకు ఇవ్వాలని తీర్మానించానని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. మండ్య మైషుగర్ నిర్వహిస్తున్న పాఠశాల సందర్శించిన ఆయన అక్కడి పాలక మండలి ప్రతినిధులతో గురువారం సమాశమయ్యారు. ఉపాధ్యాయుల వేతనాలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఎంపీ నిధులను పాఠశాల ఉపాధ్యాయులకు వేతనంగా విడుదల చేయడం సాధ్యం కాదన్నారు. వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటు తన వేతనాన్ని కూడా వారికి అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంగా పాఠశాలకు ఆయన ఓ మినీ బస్సు సమకూర్చారు.

నవ్యాలోచనల విధానానికి పచ్చజెండా

మంత్రివర్గంలో తీర్మానం

ఈనాడు, బెంగళూరు : అంకురాల ప్రగతిలో మరో మైలురాయిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. కర్ణాటక 2025-30 నవ్యాలోచన విధానానికి (కర్ణాటక ఇన్నోవేషన్ పాలసీ) మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. ప్రపంచస్థాయి నవ్యాలోచన కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు రూ.518 కోట్లను కేటాయిస్తున్నట్లు గురువారం శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ తెలిపారు. ఈ విధానంలో భాగంగా రానున్న ఐదేళ్లలో 25 వేల అంకురాలు, ఇందులో పది వేలు బెంగళూరు బయట ప్రాంతాల్లో స్థాపించాలని తీర్మానించారు. నవ్యాలోచనల ద్వారా జీవన విధానాల్లో మార్పులు, స్థానిక నైపుణ్యం, మానవ వనరుల వినియోగం, సుస్థిర ప్రగతి, ఆధునిక సాంకేతికతలను వినియోగించుకునేందుకు సర్కారు ఈ నిధులు కేటాయిస్తుంది.

✦ పోలీసు చట్టాలను మార్చే దిశగా కేసుల నమోదు, సమాచార సేకరణకు సంబంధించి కర్ణాటక ఫార్మ్, మ్యానర్, ఇన్ఫర్మేషన్ నియమాలను సవరించాలని తీర్మానించారు.

✦ మైసూరులోని యువరాణి కృష్ణరాజమ్మణ్ణి టీబీ, చెస్ట్ ఆస్పత్రి పరిసరాల్లో పెరిఫెరల్ క్యాన్సర్ కేంద్రాన్ని రూ.94.50 కోట్లతో కిద్వాయ్ సహకారంతో ఏర్పాటు చేస్తారు. మైసూరు పరిసర ప్రాంతాల వారికి తక్కువ ఖర్చుతో చికిత్సలకు అవకాశం కల్పిస్తారు.

✦ మంగళూరు తాలూకా బాజ్‌పేలో రూ.20 కోట్లతో హజ్ భవన్ ఏర్పాటు, తమకూరు జిల్లాలో 13 గ్రామాలను కొరటగెరె పట్టణ పంచాయతీలో విలీనం, విజయపుర కార్పొరేషన్‌తో పాటు బీదర్ జిల్లాల పట్టణ పంచాయతీల ఉన్నతీకరణ, కోరమంగల-చెల్లఘట్ట వ్యాలీ, అగరం, సారక్కి పరిసరాల్లో రూ.49.91 కోట్లతో ఐదేళ్ల పాటు మురుగునీటి శుద్ధీకరణ యూనిట్ల ఏర్పాటుకు మంత్రివర్గ ఆమోదం తెలిపింది.

✦ మరోవైపు.. చెరకు రైతుల సమస్యలపై దృష్టిసారించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓ లేఖ రాయడం ప్రస్తావనార్హం.

ఊడిగం చేసినా ఉపకారమేదీ?

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ మాజీ కార్యకర్తలు, సహాయకులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అంగన్‌వాడీ పూర్వ కార్యకర్తలు, సహాయకులకు పింఛన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండు చేస్తూ బాధితులంతా గురువారం బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవన వేదికపై ధర్నా నిర్వహించారు. తమను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలన్న డిమాండు అలాగే ఉండిపోయిందని, ఏళ్లతరబడి పోరాటాలు చేసినా ప్రయోజనం దక్కలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 సంవత్సరాలపాటు సేవలందించి, విశ్రమించిన వారందరినీ ప్రభుత్వ ఉద్యోగుల స్థాయిలో మేలు చేయాలని కోరారు.

యువ కాంగ్రెస్ ఆందోళన బాట

ఈసీ దిష్టిబొమ్మకు నిప్పంటిస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం బెంగళూరులో ఆందోళనకు దిగారు. కమిషన్ దిష్టిబొమ్మను ఊరేగించి, స్వాతంత్ర్య ఉద్యానవనంలో కాల్చివేశారు. హరియాణా శాసనసభ ఎన్నికల్లో 28 లక్షల నకిలీ ఓటర్ల పేర్లను చేర్పించి పరోక్షంగా భాజపా అధికారంలోకి వచ్చేందుకు కమిషన్ సహకరించిదని యువజన కాంగ్రెస్ రాష్ట్రాధ్యక్షుడు మంజునాథ్‌గౌడ ఆరోపించారు. మహదేవపురలో ఇలానే నకిలీ ఓటర్లతో భాజపా అభ్యర్థి గెలుపు సాధించారనే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బయటపెట్టారని గుర్తుచేశారు. ఈసీ పక్షపాత ధోరణి వీడాలంటూ నినదించారు.

మొక్కలకు చక్కని పాదులు

సేవలందిస్తున్న ఉపాధ్యాయుడితో అధికారులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బెంగళూరు ఛాంబర్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ కామర్స్, బయోకాన్, టీవీఎస్ మోటార్స్, బాష్, వోల్వో సంస్థలతో పాటు పలు విద్యా సంస్థల నుంచి ఉద్యోగులు, విద్యార్థులు బెంగళూరులోని ఏఎస్‌సీ సెంటర్‌లో 7500 మొక్కలు నాటారు. బెంగళూరు ఉత్తర విభాగంలో రక్షణ శాఖ ఆధ్వర్యంలోని ఏఎస్‌సీ సెంటర్‌లో ఖాళీ స్థలాల్లో ఏపుగా ఎదిగి నీడను ఇచ్చే చెట్ల జాతి మొక్కలను నాటారు. వీటి సంరక్షణను తమ ఏఎస్‌సీ సెంటర్ చూసుకుంటుందని బ్రిగేడియర్ విక్రం షెకావత్ గురువారం ఇక్కడ తెలిపారు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు కె రవి ఇతర సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులకు గురువారం ఈ సేవా కార్యక్రమాల సందర్భంగా మార్గదర్శనం చేశారు.

మొక్కలు నాటుతున్న విద్యార్థుల బృందం

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

రైతులకు మద్దతుగా పాదయాత్ర

పాదయాత్రగా వస్తున్న భాజపా నాయకులు

చామరాజనగర, న్యూస్‌టుడే : చెరువులకు కావేరి నీటిని నింపాలని కోరుతూ రైతులు చేస్తున్న ఆందోళనకు భాజపా మద్దతు పలికింది. చామరాజనగర నుంచి తమిళనాడు- కేరళలను అనుసంధానం చేసే ఎండీసీసీ బ్యాంకు కూడలి వద్ద రైతులు నిర్వహించిన ఆందోళనకు విపక్ష నేత ఆర్.అశోక్, మాజీ మంత్రి మహేశ్, లోక్‌సభ సభ్యుడు యదవీర్ కృష్ణదత్త ఒడెయరు తదితరులు మద్దతు పలికారు. గుండ్లుపేట తాలూకాలోని 110 చెరువులకు నీటిని నింపాలని కోరుతూ శివపుర కట్టె జలాశయం వరకు 8 కి.మీ. దూరం నేతలు పాదయాత్ర చేశారు. పాత మైసూరు ప్రాంత రైతు సమస్యలపై సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు నేతలు తప్పుబట్టారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతం వారైనా ఏమాత్రం పట్టించుకోవడం లేదని నిందించారు. మండ్య జిల్లాధికారి కార్యాలయం ముంగిట మంజేగౌడ అనే రైతు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారని, మళవళ్లి ప్రాంతంలో మరో రైతు ఆత్మహత్య చేసుకున్నారని, ఇవన్నీ దేనికి సంకేతమని ప్రశ్నించారు. రైతు కష్టాలు గాలికి వదిలేసి, పదవుల పందేరం విషయంలో కాంగ్రెస్ నేతలంతా తలమునకలైనట్లు ధ్వజమెత్తారు. అనుమతి లేకుండా, వాహన సంచారానికి ఇబ్బంది కలిగితే పాదయాత్ర చేసిన ఆరోపణలపై వారితో పాటు రైతు సంఘం నేతలు, భాజపా కార్యకర్తలపై చామనాజనగర రాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసులు నమోదు చేసుకున్నారు.

కొబ్బరితో చక్కెర.. దానిమ్మ పానీయం!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న ఉద్యానవనాల ప్రత్యేకతలపై ఓ ప్రదర్శన గురువారం బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞానకేంద్రం (జీకేవీకే) ఆవరణలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రాంగణంలో గురువారం ప్రారంభమైంది. 'భారతీయ ఉద్యానవనాల కాంగ్రెస్- 2025' కార్యక్రమాల్లో భాగంగా పండ్లు, కూరగాయలు, పానీయాలను ఈ సందర్భంగా ప్రదర్శనకు ఉంచారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విస్తరించిన భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థలు అభివృద్ధి చేసిన వివిధ రకాల సేద్యరీతులను, పంటలను ఇక్కడ తెలుసుకోవచ్చు. కేరళ రాష్ట్రం కాసరగోడు ఉద్యానవనాల కేంద్రానికే ప్రత్యేకమైన 12 రకాల కొబ్బరికాయలు, వాటి నుంచి సాధించిన చక్కెర ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. కొబ్బరి చక్కెరతో

ఉద్యానవన పంటల ఉత్పత్తులు అద్భుతమే

పాటు పొడి, నీరు, నూనె ఉత్పత్తులను, సేంద్రియ ఎరువుతో పండించిన కూరగాయలను ప్రదర్శనలో ఉంచారు. తమిళనాడు భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 18 రకాల అరటిపండ్లు, వాటిలో ఔషధ గుణాలున్న ఆదిత్య-బీబీ అరటి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మైసూరు జిల్లా నంజనగూడు ఎలక్కి అరటి గెలలు, హెసరుఘట్ట భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 'ఆర్కా గులాబీ' తొలిసారిగా ఇక్కడే పరిచయం చేశారు. చిన్న కుండీలోనే లెక్కలేనన్ని గులాబీలు పూయడం ఈ రకం ప్రత్యేకమని సంబంధిత శాస్త్రవేత్తలు వివరించారు. జీడి మామిడి, దానిమ్మతో తయారు చేసిన

మైసూరు పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన పూలు, పండ్లు

మత్తు పానీయం (వైన్) మరో ప్రత్యేకం. మేలురకం తమలపాకులు, పట్టు గూళ్లతో తయారు చేసే వివిధ రకాల దండలు చూపరులను విస్మయపరుస్తాయి. ఈ ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరింటి వరకు ఈనెల 9 దాకా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఉద్యానవన ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు


ఒకట్రెండు కాదు.. ఏకంగా 18 రకాల అరటి పండ్లు ఇవిగో

హెసరఘట్టలో అభివృద్ధి చేసిన 'ఆర్కా గులాబీ' ప్రదర్శన

వికృత చేష్టల ఆటకట్టు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : బాలికల ప్రభుత్వ పీయూ కళాశాల వసతిగృహంలోకి దొంగతనంగా ప్రవేశించి, విద్యార్థినుల లోదుస్తులు దొంగిలించడం, వాటిని వాసన చూస్తూ అసభ్యంగా ప్రవర్తించి పరారవుతున్న సునీల్ కుమార్ (22) అనే నిందితుడ్ని చిక్కబళ్లాపుర నగర రాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వడ్రెపాళ్యకు చెందిన నిందితుడి అకృత్యం అక్కడి సీసీ కెమెరాలో రికార్డయింది. వార్డెన్, ఇతర సిబ్బంది ఫుటేజ్‌ను చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు. ఆ యువకుడు ఎందుకలా ప్రవర్తిస్తున్నదీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విడత అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి.. మానసిక స్థితి సరిదిద్దే ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం

గోడపత్రికను విడుదల చేసి ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : పరస్పర సహకారంతోనే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని బ్రిటిష్ కౌన్సిల్ భారతీయ సంచాలకుడు అలిసన్ బారెట్ పేర్కొన్నారు. క్రియేటివ్ కన్వర్జెన్స్- గ్రోత్ రీ ఇమాజిన్డ్ పేరిట నగరంలో గురువారం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఆర్ట్ బజార్‌ను కౌన్సిల్ ప్రతినిధులు జనక పుష్పనాథన్, జాహ్నవి ఫాల్కే, చంద్రు అయ్యర్, గేల్ మెక్‌ఫెర్సన్ తదితరులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. భారత్- బ్రిటన్ మధ్య సాంస్కృతిక, విద్యా, వ్యాపార సంబంధాలను మెరుగుపరచేందుకు బ్రిటిష్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటోందని వివరించారు. రెండు దేశాల మధ్య 2035 వరకు వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగేలా ఇప్పటికే ఒక విధాన పత్రాన్ని సిద్ధం చేశామని గుర్తు చేశారు. ఆర్ట్ బజార్‌లో రెండు దేశాల ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

ఆర్ట్ బజార్ ప్రతినిధితో మాట్లాడుతున్న కౌన్సిల్ ప్రతినిధులు

బెల్జియం మహిళ మృతి

మీరాబాయి (పాతచిత్రం)

గంగావతి,న్యూస్‌టుడే: అంజనాద్రి సమీప రుష్యమూకంలో జీవిస్తున్న బెల్జియం మహిళ మీరాబాయి (70) బుధవారం సాయంత్రం మృతి చెందింది. చియరాల్ మిచాయిల్ అనే ఈ మహిళ భారతీయ సంస్కృతిని మెచ్చి పేరు మార్చుకుని గత 45 సంవత్సరాలుగా ఇక్కడ ఒంటరిగా జీవిస్తోంది. సుబ్రమణ్య అనే సాధువు నుంచి దీక్ష తీసుకుని రుష్యమూకం గుహల వద్ద కుటీరం నిర్మించుకుని ఆధ్యాత్మిక సాధన చేసేది. హనుమనహళ్ళి గ్రామంలో వీధి కుక్కలకు ఆహారం అందించేది. ఆనెగుంది మహిళలతో అరటినార వస్తువులను తయారు చేయించి విదేశాలకు ఎగుమతి చేసి ఉపాధి కల్పించేది. ఇటీవల కొంత కాలంగా అస్వస్థతతకు గురైంది. ఆమె మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కొప్పళ జిల్లా యంత్రాంగం బెల్జియం రాయభార కార్యాలయానికి సమాచారం చేరవేసింది. మీరాబాయి అభిమతం మేరకు రుష్యమూకంలోనే అంత్యక్రియలు నెరవేర్చనున్నారు.

బేబి ద్వితా మోహన్‌కు ముఖ్యమంత్రి అభినందన

ముఖ్యమంత్రి అభినందన పత్రం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి పట్టణ న్యాయవాది మోహన్ కుమార్, సౌమ్యశ్రీ దంపతుల కుమార్తె బేబి ద్వితా మోహన్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అబినందించారు. ఆరు నెలల ప్రాయంలో ద్వితా మోహన్ ఎలాంటి ఆసరా లేకుండా 44 నిమిషాల 8 సెకన్లు కూర్చొని 'వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించి రాష్ట్రానికి పేరు తెచ్చింది. భవిష్యత్తులో ద్వితా ఎన్నో విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి అభినందన పత్రంలో పేర్కొన్నారు.

బేబి ద్వితా మోహన్

అంతర్జాతీయ ఎగుమతుల విస్తరణకు చర్యలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అగర్‌బత్తీలు, పూజా ద్రవ్యాల ఎగుమతులను రెట్టింపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అగర్‌బత్తీ ఉత్పాదకుల సంఘానికి కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె పిలుపునిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపురవాసినిలో అఖిల భారత అగర్‌బత్తీ తయారీదారుల సంఘం ఏర్పాటు చేసిన ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. అగర్‌బత్తీలకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇచ్చే ప్రమాణపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎగుమతుల ప్రమాణం పెరిగితే పరిశ్రమపై ఆధారపడిన కార్మికులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందన్నారు. పాతికేళ్ల క్రితం ప్రారంభమైన సంఘంలో దేశంలో వివిధ ప్రాంతాలలో అగర్‌బత్తీలు, ధూప్, ఇతర ఉత్పత్తులు తయారు చేస్తున్న వారిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు అంబికా రామాంజనేయులు తెలిపారు. నకిలీ ఉత్పత్తులను అడ్డుకునేందుకు, నాణ్యతను మెరుగుపరుచుకునేందుకు ప్రత్యేక కార్యశాలను నిర్వహిస్తున్నామని ఎక్స్‌పో 2025 సమితి అధ్యక్షుడు, సైకిల్ ప్యూర్ అగర్‌బత్తి మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ రంగా వెల్లడించారు.

అనాథల పాలిట.. వారే ఆ నలుగురు

అంత్య సంస్కారాలకు ఊతం

ఖననం చేసిన చోట పోలీసులు, ఇతర సిబ్బంది

దావణగెరె, న్యూస్‌టుడే : రైల్వే ట్రాకులపై బలవన్మరణానికి పాల్పడిన వారి వివరాలను గుర్తించడం సాధ్యం కాని సమయంలో ఆ మృతదేహాలకు రైల్వే పోలీసులే ముందుండి అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. అనాథల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రభుత్వం నామమాత్రంగానే నిధులు ఇస్తుంది. దావణగెరె విభాగం రైల్వే పోలీసులు అందరూ తలా కొంత చందాలు వేసుకుని, అనాథలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో 18 రైల్వే పోలీసు ఠాణాలు ఉన్నాయి. గత ఏడాది 1685 మరణించగా, వారిలో 480 మందిని గుర్తు పట్టడం సాధ్యం కాలేదు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మాసాంతం వరకు 1131 మంది ట్రాకులపై మరణించగా, వారిలో 302 మందిని గుర్తు పట్టడం సాధ్యం కాలేదు. ఈ రెండేళ్లలో 2034 మంది వివరాలను గుర్తించి, వారి సొంతదారులకు అప్పగించారు. దావణగెరెలో ఈ రెండేళ్లలో 35 మృతదేహాలకు పోలీసులే దగ్గర ఉండి అంత్యక్రియలు చేయించారు. దావణగెరె కన్నా యశ్వంతపుర (53), క్రాంతి వీర సంగొళ్లి రాయణ్ణ స్టేషన్ (47) స్టేషన్ల పరిధిలో మరణించిన వారిని గుర్తుపట్టలేకపోగా, బెంగళూరులోని బైయప్పనహళ్లి (18), కంటోన్మెంట్ (13) స్టేషన్ల పరిధిలోనూ గుర్తు పట్టలేని మృతదేహాల సంఖ్య రెండంకెల్లోనే ఉంది. లభిస్తున్న మృతదేహాల్లో 80 శాతం ఆత్మహత్యలు కాగా, మిగిలిన ఘటనలు హత్యలు, రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడడం వంటివి ఉంటున్నాయని రైల్వే ఎస్పీ ఎన్ యతీశ్ తెలిపారు. ఒక మృతదేహాన్ని ఖననం చేసేందుకు రైల్వే శాఖ రూ.5 వేలు ఇస్తుంది. దానికి మరో రూ.1.-2 వేలను సమకూర్చి సిబ్బంది అంత్యక్రియలను పూర్తి చేస్తున్నారని ఆయన వివరించారు.

శ్మశానవాటిక సిబ్బందితో పోలీసు జన సేవకుడు

సమాధిపై పూలహారం వేస్తున్న కానిస్టేబుల్

రూ.36 లక్షల వంట సామగ్రి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధ కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన భవనాన్ని నూతనంగా నిర్మించి ఇటీవల ప్రారంభించారు. అన్నదాన నిర్వహణకు అవసరమైన కుకింగ్ స్టీమింగ్, బాయిలర్లు, కిచెన్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన రూ.36 లక్షల విలువచేసే సామగ్రిని బెంగళూరుకు చెందిన మురళీకృష్ణ, మహేశ్వరి... ఆలయ ఈవో పెంచల కిషోర్‌కు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

దాత మురళీకృష్ణ, మహేశ్వరి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో పెంచల కిషోర్

కాగేరి వ్యాఖ్యలతో దుమారం

విశ్వేశ్వర హెగ్డే కాగేరి

ప్రియాంక్ ఖర్గే

కలబురగి, న్యూస్‌టుడే : జాతీయ గీతాన్ని ఉద్దేశించి మాజీ స్పీకర్ విశ్వేశ్వర హెగ్డే కాగేరి చేసిన వ్యాఖ్యలను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఖండించారు. బ్రిటిష్ పాలకులను పొగుడుతూ, స్వాగతించేందుకే రవీంద్రనాథ్ ఠాగూర్ జనగణమన గీతాన్ని రాసి, స్వరాన్ని సమకూర్చారని కాగేరి వ్యాఖ్యానించారు. 'ఇదే ఆర్ఎస్ఎస్ సంస్కృతి. చరిత్రను వక్రీకరించడం, అబద్ధాలను ప్రచారం చేయడమే వారి పని' అని ఓ ట్వీట్‌లో మంత్రి దుయ్యబట్టారు. రవీంద్రుడు 1911లో 'భరతో భాగ్యో బిధాత' అని రాసిన మొదటి వాక్యమే 'జన గణ మన' అయ్యిందని చెప్పారు. అదే ఏడాది డిసెంబరు 27న కోల్‌కతాలో భారత జాతీయ కాంగ్రెస్‌లో ఆలపించారని గుర్తు చేశారు. ఇది భారత భాగ్య విధాతగా పాటను స్వరపరిచానని, ఐదో జార్జ్, ఆరో జార్జ్ లేదా, మరో పాలకుడిని పొగుడుతూ పాడలేదని, పాటను రాయలేదని 1937, 1939లో మరోసారి రవీంద్రనాథ్ స్పష్టం చేశారని తెలిపారు. ఆ రికార్డులు ఉన్నప్పటికీ, భాజపా, సంఘ పరివార్ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రజల మనసులో విషపు బీజాలు చల్లుతున్నారని దుయ్యబట్టారు. కాగేరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, యువ కాంగ్రెస్ సమితి ప్రతినిధులు పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీంకు ఫిర్యాదు చేశారు.

రూ.లక్ష బిల్లుతో షాక్!

కలబురగి, న్యూస్‌టుడే : పేదల నివాసాలకు ఉచిత విద్యుత్తు పథకం కన్నడ నాట ఘనంగా అమలు చేస్తున్నారు! జీవర్గి తాలూకాలోని చిగరతళ్లి, చిగరళ్లి, యాళవార, కుండచి, లకణాపుర, ఖాద్యాపుర తదితర గ్రామాల్లో ఇప్పటి వరకు సున్నా బిల్లు వస్తున్న ఇళ్లకు తాజాగా రూ.లక్ష చొప్పున విద్యుత్తు బిల్లులు రావడంతో కంగుతిన్నారు. అంత బిల్లు ఎలా వచ్చిందో అర్థం కాక సతమతం అవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ కుమార రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఇంటికి జులైలో రూ.219 బిల్లు రాగా.. అక్టోబరులో రూ.581 బకాయితో కలిపి రూ.44,291 కట్టాలని సూచించారు. మరో ఇంటికి అక్టోబరులో బకాయి రూ.1201తో కలిపి నవంబరులో రూ.1,10,944 బిల్లు వచ్చిందని చెప్పారు. విద్యుత్తు బిల్లులలకు సంబంధించి ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే మీటర్లు సరిచేస్తామని, ముందు బిల్లు చెల్లించాలని సూచించారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ తాలూకా కేంద్రాల్లో ఈనెల పదిన నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రకటించారు.

పురిటిలోనే కన్నుమూసిన కవలలు

వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపణ

హొసపేటె, న్యూస్‌టుడే: పెళ్లై ఏడేళ్ల తరువాత గర్భందాల్చిన తల్లిని పరీక్షించిన వైద్యులు కడుపులో కవల పిల్లలు ఉన్నాయని చెప్పగానే ఆ తల్లి ఎంతగానో మురిసిపోయింది. ఆమెను కన్నవారు, భర్త చాలా సంబరపడిపోయారు. తమ బిడ్డ, ఆమె కడుపులోని ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని పేదరికం పీక్కు తింటున్నప్పటికీ కన్నవారు పౌష్టికాహారాన్ని అందిస్తూ పుట్టబోయే బిడ్డల గురించి కలలు కన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో కన్నతల్లి, కుటుంబ సభ్యులకు కన్నీరేమిగిలింది. ప్రసవం కోసం హొసపేటె మాతా, శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన గర్భిణిని సరిగ్గా పరీక్షించకపోవడం, సరైన సమయానికి వైద్యులొచ్చి కాన్పు చేయకపోవడంతో తల్లి కడుపు నుంచి భూమ్మీద పడిన కొంత సేపటికే కవలలు కన్నుమూసి, ఆమెకు గర్భశోకాన్ని మిగిల్చాయి. ఈ ఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. విజయనగర జిల్లా హగరిబొమ్మనహళ్లి పట్టణం రామనగరకు చెందిన పర్వీన్‌భాను గర్భం దాల్చినప్పటి నుంచి స్వస్థలంలో పరీక్షలు చేయించుకుంది. నెలలు నిండగా, బుధవారం ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. 108 వాహనంలో హొసపేటె ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రికి వచ్చారు. ఆ సమయంలో విధుల్లో వైద్యులు లేరన్నది బాధితుల ఆరోపణ. తెల్లవారుజామున నొప్పులు అధికం కావడంతో నర్సులు తమ చేతనైనంత ప్రయత్నం చేసి, సాధారణ కాన్పు చేశారు, కాని బిడ్డలు మిగలేదు. వైద్యులు సరైన సమయానికి వచ్చి పరీక్షలు చేసి, కాన్పుచేసి ఉంటే బిడ్డలు మిగలేవని బాలింత కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాలని స్థానిక సీఐటీయూ నాయకులు వైద్యశాఖ అధికారిని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపిస్తామని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్‌ను వివరణ ఇచ్చారు.

విలపిస్తున్న బాలింతను ఓదారుస్తున్న కుటుంబ సభ్యులు

కాలిపోయిన చెరకు పంట

బెళగావి : కోతకు వచ్చిన 20 ఎకరాల చెరకు పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కాగవాడ తాలూకా ఉగార బీకే గ్రామంలో ఆరుగురు రైతులకు చెందిన పొలంలో గురువారం విద్యుత్తు తీగ పడి మంటలు అంటుకున్నాయి. వాటిని గుర్తించి, ఆర్పేలోగా పంట మొత్తం కాలి బూడిదైంది. చెరకు కాలిపోవడంతో తమకు రూ.25 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతులు భరతేశ, అణ్ణు, మహదేవ, చంద్రకాంత, ముల్లు, ధరెప్ప తెలిపారు.

భూములు కేటాయిస్తే తప్పేంటి?

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ప్రజా అవసరాల కోసం రిజర్వు చేసి ఉంచిన ఇళ్ల స్థలాలను (సీఏ)కర్ణాటక పారిశ్రామిక అభివృద్ధి మండలికి కేటాయించడాన్ని ప్రశ్నిస్తూ వచ్చిన అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ పరిష్కరించారు. అలా కేటాయిస్తే మీకు ఏమైనా వ్యక్తిగత సమస్య, ఇబ్బంది వచ్చిందా అని సహ కార్యకర్త దినేశ్ కల్లహళ్లిని న్యాయమూర్తి ప్రశ్నించారు. వ్యక్తిగత నష్టం వాటిల్లితే మరో అర్జీ వేసుకోవాలని సూచించి, ఆయన వేసుకున్న ప్రజాహిత వ్యాజ్యాన్ని తోసిపుచ్చారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

హగరినదిలో గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

మరొకరి కోసం గాలింపు

కిరణ్

బోటుతో గాలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా హగరి (వేదావతి) నదిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఇద్దరు బాలురులో ఒకరి మృతదేహం గురువారం మధ్యాహ్నం లభించింది. మరో బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అగ్నిమాపక, హోంగార్డులు, పోలీసులు బోట్ సాయంతో హగరినదిలో జల్లెడ పడుతున్నారు. తహసీల్దార్ రేఖ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిపుణులతో డ్రోన్ కెమెరాలతో హగరినదిలో పరిశీలించారు. రెండు రోజుల ముందు హగరినదికి ఈతకు వెళ్లిన విష్ణుసాయి (14), కిరణ్ (16) నీటిలో గల్లంతైన విషయం తెలిసిందే. వీరి ఆచూకీ కోసం 48 గంటలుగా గాలిస్తున్నారు. వారిలో కిరణ్ మృతదేహం నదిలో తేలాడుతుండగా స్వాధీనం చేసుకుని పంచనామా నిమిత్తం బీఎంసీఆర్‌సీకి తరలించినట్లు ఎస్.ఐ. తిమ్మారెడ్డి తెలిపారు. మరొకరి ఆచూకీ శుక్రవారం లభించే అవకాశం ఉందన్నారు.

విధుల్లోనే డ్రైవర్ కన్నుమూత

శివమొగ్గ, న్యూస్‌టుడే : సాగర బస్ డిపోలో భద్రత సిబ్బందిగా సేవలు అందిస్తున్న సందీప్ (41) గురువారం గుండెపోటుతో కన్నుమూశాడు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఛాతీ పట్టుకుని పడిపోయిన బాధితుడ్ని బస్సులోనే ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆయన మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు.

ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల వినియోగంలో అలసత్వం వద్దు

బళ్లారి, న్యూస్‌టుడే: దళిత, గిరిజన వర్గాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలకు విడుదల చేసిన నిధులను ఖర్చు చేయాలని, కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులపై జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో గురువారం ఎస్‌సీఎస్‌పీ, టీఎస్‌పీ నిధులపై ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీ వివిధశాఖాధికారుల నుంచి సమాచారం సేకరించి మాట్లాడారు. దళిత, గిరిజనుల వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు సక్రమంగా వినియోగించాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో కేటాయించిన నిధులను ఖర్చు చేయడానికి నోడల్ అధికారులను నియమించారని, తనతోపాటు రాష్ట్ర స్థాయి అధికారులు సమీక్షిస్తారని చెప్పారు.

మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, జిల్లా పంచాయతీ కార్యదర్శి శశికాంత శివపురె

సమావేశంలో పాల్గొన్న వివిధశాఖల అధికారులు

వచ్చే మార్చి గడువు

ఎస్‌సీఎస్‌పీ, టీఎస్‌పీ పథకాల కింద కేటాయించిన నిధులను మార్చి లోపుల ఖర్చు చేయాలి. లేకపోతే ఆడిట్ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దానికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి జోడిస్తుందన్నారు. కేంద్రం తిరిగి నిధులు విడుదల చేయడం లేదని డీసీ అధికారులకు వివరించారు. దళిత, గిరిజనుల కోసం ఖర్చు చేయాల్సిన నిధులను ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఏఎస్పీ నవీన్‌కుమార్, జిల్లా పంచాయతీ కార్యదర్శి శశికాంత శివపురె, జిల్లా పంచాయతీ ఉపనిర్దేశకుడు చిదానందప్ప, అధికారులు శేషు మోదీన్ పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

డిమాండ్ల సాధనకు ఉద్యోగుల ఆందోళన బాట

బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న సంఘం సభ్యులు

బళ్లారి: కర్ణాటక గ్రామీణ బ్యాంకు అధికారుల సంఘం, కర్ణాటక గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య సంయుక్తంగా డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ గురువారం బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు సత్యాగ్రహం నిర్వహించారు. చట్టబద్ధంగా తెచ్చిన ఎన్పీఎస్, ఎల్ఓఆర్, ఎల్పీఎస్ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సమస్యలపై ఈనెలలో అమలు చేయాలని కోరారు. సంఘం సాగర్ శర్మ, లింగరాజ్ దొడ్డమని, సాగర జాదవ్, సాగర అంజనేయ్ పాల్గొన్నారు.

నగరవాసులకు ఎమ్మెల్యే జన్మదిన కానుక

వంట సామగ్రి వితరణ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

బళ్లారి: బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్‌రెడ్డి జయంతికి భారత్ అభియాన్ కింద గురువారం నగర పాలికె 11వ వార్డులో ప్రజలకు కిచెన్ కిట్లను వితరణ చేశారు. సుంకమ్మ దేవి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ జన్మదినోత్సవం సందర్భంగా నగర వాసులకు కిచెన్ కిట్లు ఇస్తున్నట్లు తెలిపారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ నేతలు లోకేశ్, సోమప్ప, మడివాళప్ప, ప్రభంజనకుమార్, వెంకటేష్, నూర్ మహమ్మద్, మించు శ్రీనివాసులు, హొన్నప్ప, గోవింద పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందాలి'

మాట్లాడుతున్న లోకాయుక్త ఎస్పీ సతీశ్

మాన్వి, న్యూస్‌టుడే: లబ్ధిదారుల నుంచి ఎలాంటి లంచం తీసుకోకుండా ప్రభుత్వ పథకాలను అందించాలని కర్ణాటక లోకాయుక్త రాయచూరు జిల్లా ఎస్పీ సతీశ్ ఎస్ చిటగుప్పి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సభాప్రాంగణంలో అవినీతి వ్యతిరేక జాగృతి అభియాన సప్తాహాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 11 వరకు జిల్లాలో అవినీతి వ్యతిరేక సప్తాహాన్ని నిర్వహించడం ద్వారా అధికారుల్లో జాగృతి కల్పించడమే ముఖ్యఉద్దేశమన్నారు. ప్రజల నుంచి లోకాయుక్తకు ఫిర్యాదులందితే లోకాయుక్త స్పందించి దర్యాప్తు చేస్తుందన్నారు. లోకాయుక్త అధికారులు రవిప్ రుద్రేశ్, కాశప్ప బడిగేర్ మాట్లాడారు. వేదికపై తహసీల్దార్ భీమరాయ రామసముద్ర, తాలూకా పంచాయతీ కార్యనిర్వాహణాధికారి ఖాలిద్ అహ్మద్, తాలూకా ఆరోగ్యాధికారి డాక్టర్ శరణబసవరాజ్, తాలూకా క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్‌దేశాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

వందశాతం మార్కులు సాధించి సత్కారం అందుకున్న విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా సుగ్గేనహళ్లి గ్రామ శ్రీవిద్యా భారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు గత సంవత్సరం కన్నడ సబ్జెక్టులో వందకు వంద మార్కులు సాధించడంతో పాఠశాల ఆవరణలో గురువారం వారిని సత్కరించారు. పాఠశాల సంస్థాపకురాలు కె.ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్మి, దివ్య, ప్రవీణ్, గంగాధర్, షేక్షావలి కన్నడలో వంద మార్కులు సాధించడంతో కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా సన్మానించామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మేదార కేతయ్య జయంతి

ఊరేగింపులో పాల్గొన్న మేదార సముదాయ ప్రజలు

కారటగి, న్యూస్‌టుడే: కారటగిలో మేదార సముదాయ ప్రజలు శివశరణ మేదార కేతయ్య జయంతిని గురువారం ఆచరించారు. స్థానిక నవలి మార్గంలోని మేదార వీధి హులియమ్మ దేవి ఆలయంలో ఉదయం అభిషేకం, తదితర పూజలు జరిగాయి. అనంతరం 31వ నంబరు తుంగభద్ర వితరణ కాలువలో గంగ పూజ నిర్వహించి మహిళలు పూర్ణ కుంభాలతో వెంట రాగా కేతయ్య చిత్రపటాన్ని హులియమ్మ దేవి ఆలయం వరకు ఊరేగించారు. మేదార సముదాయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతోనే చక్కటి ఆరోగ్యం

ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు, అతిథులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యకర జీవనం సాగించేందుకు దోహదపడుతుందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు నాగప్రియ పేర్కొన్నారు. ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి బి.సి.ట్రస్ట్, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, తాలూకా ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో గంగానగర్‌లో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ నేడు యువత, పెద్దలు నిత్యం శారీరక శ్రమ చేస్తూ.. ఆరోగ్యకర ఆహార పదార్థాలను తీసుకుంటూ దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శరణ్‌కుమార్, పవన్‌కుమార్, సంధ్య తదితర వైద్య బృందం రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, కంటి, దంతాలు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. సంస్థ తాలూకా యోజనాధికారి సుధీర్ హంగళూరు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో పెనుముప్పు

సంతకాల సేకరణ అభియాన్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ రచయిత డాక్టర్ రంగనాథ ఆరనకట్టె

హొసపేటె, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ ధోరణితో రాబోయే రోజుల్లో పెనుముప్పు పొంచి ఉందని ప్రముఖ రచయిత డాక్టర్ రంగనాథ ఆరనకట్టె హెచ్చరించారు. అఖిల భారత ప్రజాస్వామ్య యువ సంఘటన ఆధ్వర్యంలో నిరుద్యోగం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం పట్టణంలో చేపట్టిన సంతకాల సేకరణ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటీకరణతో మన దేశానికి ఎలాంటి ఆపద ఉండబోదని ఇటీవల కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రైవేటీకరణతో యువత నిరుద్యోగ సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయడంలేదని దుయ్యబట్టారు. అర్హతకు తగిన ఉద్యోగం లభించక యువత కుదేలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో మొత్తం 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. సంఘటన కార్యదర్శి పంపాపతి మాట్లాడుతూ..నిరుద్యోగ సమస్యపై ప్రజల్లో జాగృతి కల్పించేందుకు సంతకాల సేకరణ అభియాన్ చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశ్ బసవనదుర్గా, ఫాలాక్ష, శ్రీనివాస్ మరబ్బిహాళ్, సయ్యద్ సమీర్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించరూ

రాయచూరు, న్యూస్‌టుడే : నగరం పరిధి హోసూరు శివార్లలోని సి.ఎన్. కాలనీలో గుడిసెలు, షెడ్లలో నివసిస్తున్న బుడగ జంగమ, అలెమారిలకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐడీవైవో ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ సురేష్‌వర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. తాగునీరు, విద్యుత్తు, రహదారి లేక, ఆరోగ్య సౌలభ్యాలు అందక దయనీయంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పునర్వసతి యోజనలో గృహాలను నిర్మించాలని, సౌకర్యాలు కల్పించాలని ఒత్తిడి తెచ్చారు. విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని, వృద్ధులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

06-11-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1625.93	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,478	11,892
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,426	11,532
నీటి నిల్వ (టి.ఎం.సి)	79.566	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బిసిలినాడుపై వరుణుడి ప్రతాపం

బళ్లారి తాలూకాలో గాలివానలకు వాలిపోయిన వరి పంట

199 ఇళ్లు, 725 హెక్టార్లలో పంటలకు దెబ్బ

బళ్లారి, న్యూస్‌టుడే: బిసిలినాడుగా పేరు పొందిన బళ్లారి జిల్లాలో వరుణుడు ఈ ఏడాది తన ప్రతాపం చూపాడు. ఏటా అతివృష్టి, అనావృష్టితో జిల్లా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సారి భారీ నష్టాలనే మూటగట్టుకున్నారు. ఇళ్లు, పంటలు, జీవాలు నష్టం శాఖ అంచనాలకు అందని స్థాయిలో నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచే వానలు కురవడంతో రైతుల పంటలు దెబ్బతిన్నాయి. ముందస్తుగా వర్షాలు కురవడంతో మొక్కజొన్న, జొన్న, సజ్జ, కంది పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తరచూ కురుస్తున్న వర్షాలు, ఉరుములు, మెరుపులతో పంటలసాగుపై తీవ్ర ప్రభావం చూపింది.

జిల్లాలో తక్కువ వర్షపాతం

జిల్లాలో జనవరి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం 569 మి.మీ. నమోదు కావాల్సి ఉండగా, 527 మి.మీ. నమోదైంది. రుతుపవనాలు ప్రారంభమైన తర్వాత జూన్ నుంచి సెప్టెంబరు వరకు 366 మి.మీ.లకు గాను 324 మి.మీ. నమోదైంది. జిల్లాలో అసాధారణమైన సమయంలో వర్షాలు రాలేదు. నిరంతర వర్షాలు రావడం, పంటలు కోతకు వచ్చిన సందర్భంలో వర్షం రావడంతో ఇళ్లు, పంటలు, విద్యుత్తు వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది.

ఇళ్లు, పంటలు, విద్యుత్తు వ్యవస్థపై ప్రభావం

దెబ్బతిన్న ఇళ్లు	: 199
వ్యవసాయం, ఉద్యానవన పంటలు	: 725 హెక్టార్లు
విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు	: 7
విద్యుత్తు స్తంభాలు	: 73
కేబుల్	: 0.53 కిలోమీటర్లు

పరిహారం కోసం ఎదురుచూపులు

జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టం ప్రజలు, రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలతో సెప్టెంబరు వరకు నష్టపోయిన ప్రజలు, రైతులకు పరిహారం అందజేశారు. అక్టోబరు, నవంబరులో జరిగిన నష్టాలకు పరిహారం అందజేయాల్సి ఉంది. ఈ నెల 18వ తేదీ వరకు సర్వే ద్వారా గుర్తించి పరిహారం ఇవ్వడానికి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. నవంబరు 8న జిల్లాకు వ్యవసాయశాఖ మంత్రి చలువరాయ స్వామి రానున్నారు. నష్టపోయిన పంటలను పరిశీలించి పరిహారం ఇవ్వాలని రైతు సంఘం అధ్యక్షుడు కరూరు మాధవరెడ్డి, పురుషోతమగౌడ, ఎం.ఎల్.కె.నాయుడు తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

నెల	సాధారణ వర్షపాతం	నమోదైంది
జూన్	71.7 మి.మీ	37.0 మి.మీ
జులై	67	58
ఆగస్టు	77	109
సెప్టెంబరు	117	109
అక్టోబరు	118	77

తెగులు సోకిన మిరప తోటను పరిశీలిస్తున్న అధికారులు

వాలిపోయిన విద్యుత్తు స్తంభాలు

రైతు సమస్యలపై నిరసన

డీసీ కార్యాలయంలో నిరసన తెలియజేస్తున్న రైతులు, ఏబీవీపీ సభ్యులు, విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశానికి రైతు వెన్నెముక. వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించడం ప్రభుత్వ కర్తవ్యం. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నేతృత్వంలో గురువారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించారు. ఏబీవీబీ జిల్లా సంచాలకుడు కె.దిలీప్‌కుమార్ నేతృత్వంలో విద్యార్థులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలి నుంచి జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రం డీసీ కార్యాలయ అధికారికి అందజేశారు. రసాయన ఎరువులు ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో పెట్టుబడులు పెరిగాయి. రైతులు పండించిన ధాన్యంకు మద్దతు ధర లేక పోవడంతో కష్టాలు పడుతున్నారని వివరించారు. సభ్యులు టి.భరత్ హంపాపట్టణ, ఆంజనేయ, మారుతి, దర్శన్, వంశీ, శశికళ, నందిని, మహేశ్, ప్రజ్వల్, లోహిత్, వినోద్ పాల్గొన్నారు.

విజయనగర జిల్లాలో సమస్యల తిష్ట

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఐ కార్యకర్తలు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లాలో ఉన్న అన్ని తాలూకాల్లో పలు సమస్యలు తిష్టవేశాయి. వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలు జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన జిల్లా కార్యదర్శి హెచ్.ఎం.సంతోష్ మాట్లాడుతూ.. కొత్త జిల్లా ఏర్పాటై నాలుగేళ్లు పూర్తయినా, పూర్తి స్థాయిలో సౌకర్యాలు అందలేదని వాపోయారు. 2017లో ఆవిర్భవించిన కొట్టూరు తాలూకా అన్ని విధాలుగా వెనుకబడిందన్నారు. హడగలిలో అక్రమ సక్రమ పథకంలో విద్యుత్తు సరఫరాకు 2017లో రైతులు వేసిన దరఖాస్తులు ఇంకా మూలనపడ్డాయని వాపోయారు. హగరిబొమ్మహళ్లి తాలూకాలో వైద్య సదుపాయాలు అందక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నా, ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. జిల్లాలో దేవదాసీలకు నెల పింఛను సక్రమంగా మంజూరు కావడంలేదని విచారం వ్యక్తం చేశారు. తహసీల్దార్ శివరాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు సురేశ్ హగలి, రేణుకమ్మ, జంగ్లీసాబ్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక ఎల్‌వీడీ కళాశాల అమృత మహోత్సవాల సందర్భంగా పీయూసీ విద్యార్థులకు విజ్ఞాన, సమాజ విజ్ఞాన రెండు రోజుల ప్రదర్శన గురువారం మొదలైంది. జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. వాణిజ్య పన్నుల విభాగం ఉప కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభను వెలికితీసేందుకు చక్కటి వేదికను ఏర్పాటు చేశారని ప్రశంసించారు. చదువుకే పరిమితం కాకుండా ఇతర విషయాలపై జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు. ముఖ్య అతిథి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఎల్‌వీడీలో ఏఐ కోర్సు ప్రారంభించడం హర్షణీయమన్నారు. పీయూసీ శాఖ ఉప నిర్దేశకుడు సోమశేఖరప్ప, తారనాథ్ విద్యా సంస్థల అధ్యక్షుడు సుఖాని, ప్రధాన కార్యదర్శి అంబాపతి పాటిల్, జక్రం శ్రీనివాస్ హాజరయ్యారు.

గంజాయి పెంచితే కఠినచర్యలు

కొప్పళలో నార్కో సమన్వయ సమితి సమావేశంలో చర్చిస్తున్న సురేశ ఇట్నాళ

గంగావతి,న్యూస్‌టుడే: జిల్లాలోని అటవీప్రాంతం, సొంత పొలాల్లో గంజాయి పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొప్పళ పాలనాధికారి సురేశ్ ఇట్నాళ అధికారులకు సూచించారు. గురువారం జరిగిన నార్కో సమన్వయ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల రవాణా, అమ్మకంపై సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేసి నియంత్రించాలన్నారు. ప్రస్తుతం ఆనెగుంది ప్రాంతానికి విదేశీ పర్యాటకులు వస్తున్నారని, అక్కడి అతిథిగృహాలు, హోంస్టేలు, హోటళ్లను తనిఖీ చేయాలన్నారు. ఆబ్కారీ, పోలీసుశాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దీనికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. ఎస్పీ రామ్ అరసిద్ధి మాట్లాడుతూ శని, ఆదివారాలు తనిఖీలు చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. కూకనపల్లి సంతలో రహదారులపై కూర్చుని మద్యం సేవిస్తారన్న ఫిర్యాదులు అందాయంటూ, దీన్ని నియంత్రించాలన్నారు. సమావేశంలో డీఎఫ్‌వో నిర్మలా పాల్గొన్నారు.

కొలువు కోసం నిరుద్యోగుల సంతకాల ఉద్యమం

గడిగి చెన్నప్ప కూడలిలో నిరసన తెలియజేస్తున్న సోమశేఖర్‌గౌడ, పంపాపతి కోళూరు, జగదీశ్ నేమల్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతోంది. సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ ఏఐడీవైవో నేతృత్వంలో గురువారం బళ్లారి నగరంలో సంతకాల సేకరణ ప్రారంభించారు. ఏఐయూటీయూసీ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు సోమశేఖరగౌడ నేతృత్వంలో స్థానిక గడిగి చెన్నప్ప కూడలిలో సంతకాల అభియాన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 78 సచివాలయాలు, వివిధశాఖల్లో 9.78 లక్షల ఉద్యోగులు ఖాళీలు ఉన్నాయని, ఎన్డీఏ అధికారంలోకి రాక ముందు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా..నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. దేశంలో అవినీతి, అక్రమాలను నివారిస్తామని ప్రకటించినా.. అవి మరింత పెరిగాయని విచారం వ్యక్తం చేశారు. ఏఐడీవైవో జిల్లా అధ్యక్షుడు ఎ.పంపాపతి కోళూరు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోవడంతో ఏటా వేలాది మంది యువతీ, యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో 14,234 మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి జగదీశ్ నేమకల్ మాట్లాడారు. ఆందోళనలో సిద్ధు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చలువరాయస్వామి 8న బళ్లారికి రాక

బళ్లారి, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి ఈ నెల 8న బళ్లారికి రానున్నట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు. 8న ఉదయం 9 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10 గంటలకు జిందాల్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటలకు బళ్లారి నగరం పాత తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12గంటలకు జిందాల్ విమానాశ్రయం నుంచి కలబురగి వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు మాన్విలో మంత్రి బోసురాజు పర్యటన

మాన్వి, న్యూస్‌టుడే : మంత్రి ఎన్.ఎస్.బోసురాజు శుక్రవారం మాన్వి అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం బాగలవాడలో ప్రాథమి ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. సముదాయ భవనం, బాగలవాడ నుంచి నడిగడ్డ క్యాంపు వరకు రోడ్డు పనులు, రామదుర్గ మాన్వి జీనూర్ క్రాస్ నుంచి ఎస్‌హెచ్ 128 కరేగుడ్డ క్రాస్ వరకు నిర్మించిన రహదారి పనులను ఎమ్మెల్యే హంపయ్యనాయక్‌తో ప్రారంభించారు. సాయంత్రం మాన్వి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి బోసురాజు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనలు చేస్తారు.

గౌరీదేవికి హారతి వేడుక

సుందరగణపతి ఆలయంలో గౌరీదేవికి హారతులిస్తున్న చిన్నారులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని రేడియోపార్కు సుందరగణపతి ఆలయంలో గౌరీదేవి నోములు, హారతుల వేడుకలు వైభవంగా జరుపుకొన్నారు. గురువారం అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరించారు. సాయంత్రం నుంచి మహిళలు, యువతులు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారికి హారతులు సమర్పించారు. చక్కెర బొమ్మల హారతులను తీసుకుని ఊరేగింపుగా వచ్చారు. మిల్లరుపేట, పెద్ద కూరగాయల మార్కెట్, రెడ్డివీధి, వాల్మీకి వీధి, పటేల్ నగర్, పార్వతినగర్‌లో గౌరమ్మలను అలంకరించి పూజించారు.

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లా వ్యాప్తంగా గౌరీ పండగను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఇంట్లో వివిధ దేవతా మూర్తులతో సిద్ధం చేసిన చక్కెర హారతులు, దీపాలను వెలిగించి తులిసి చెట్టు ముందు ఉంచి పూజలు చేశారు. అనంతరం పిల్లలు, పెద్దలతో పాటు టపాసులు కాల్చారు.

చక్కెర హారతులతో మహిళలతో పాటు పిల్లలు

విజేతలను సత్కరిస్తున్న నిర్వాహకులు

గ్రామీణ క్రీడలను ఆదరించాలి

మాన్వి, న్యూస్‌టుడే : గ్రామీణ క్రీడలు అంతరించిపోకుండా చూడాలని పురపాలక సంఘం ప్రతి పక్షనాయకుడు రాజా మహేంద్రనాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య ఆరాధన సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేసి మాట్లాడారు. నేటి యువత కొన్ని క్రీడలకే పరిమితం అవుతున్నారన్నారు. మన గ్రామీణ క్రీడలు కనుమరుగవుతున్నాయని, వాటిని ఆదరించాల్సి ఉందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన యువకులకు 11, 6, 4 తులాల వెండి కడియాలను బహుమతిగా అందించారు. జనతాదళ్ నాయకులు రాజా రామచంద్రనాయక్, కిరిలింగప్ప, ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీ

రాయచూరు, న్యూస్‌టుడే : కనకదాసర జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్మగాంధీ మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రైవేటు పాఠశాలల, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘటన జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్ వెల్లడించారు. ఆయన గురువారం పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యువ ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. వివిధ జిల్లాలకు చెందిన 25 జట్లు పేర్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. ప్రథమ విజేత బృందానికి రూ.30 వేలు, ద్వితీయ జట్టుకు రూ.20 వేలు, తృతీయ జట్టుకు రూ.10 వేల నగదు, ట్రోఫీ, పురస్కారాలను ప్రదానం చేస్తామని వివరించారు. సమావేశంలో లక్ష్మణ్ సింగ్, ఉరుకుందప్ప, మల్లేష్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

13న ఈపీఎఫ్‌వో పింఛను అదాలత్

బళ్లారి, న్యూస్‌టుడే: కార్మిక భవిష్యనిధి సంస్థ బళ్లారి ప్రాదేశిక కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 13న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పింఛను అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రాదేశిక భవిష్య నిధి కమిషనర్ కె.వి.ప్రవీణ్ తెలిపారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, చిత్రదుర్గం, జిల్లాలకు చెందిన పింఛనుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కమనీయం... ఆకాశదీపోత్సవం

వెంకటేశ్వరనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆకాశదీప పూజలో పాల్గొన్న భక్తులు

బళ్లారి గ్రామీణ, మాన్వి, న్యూస్‌టుడే: వెంకటేశ్వరనగర్ అభయ వరదాంజనేయస్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో గురువారం ఆకాశదీప, లక్షదీపోత్సవం పూజలు కమనీయంగా జరిపారు. స్వస్తిక్, ఓం, నమఃశివాయ, తదితర రూపాల్లో రంగవల్లులు వేసి దీపాలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు విజయనగరం నాగరాజస్వామి కార్తిక పురాణ పఠనం చేశారు. దీపారాధన విశిష్టతను భక్తులకు వివరించారు. రేడియోపార్కు వ్యాసరాజ మఠంలోనూ వ్యాసరాజ భజన మండలి భక్తులు దశసహస్ర దీపాలు వెలిగించి కార్తిక పూజలు చేపట్టారు. మఠం ప్రధాన అర్చకుడు పాండురంగాచార్, ఆలయ ధర్మకర్త పాలడగు ధనంజయ, రాఘవ, విజయలక్ష్మీ, పరిమళ, మేఘన, కవిత, పద్మ, శోభ, సుగుణ, రాధ, సుమ, జయశ్రీ పాల్గొన్నారు.

మాన్వి: రామాలయంలో కార్తిక దీపోత్సవం

ఆలయ ఆవరణలో దశసహస్ర దీపాలు వెలిగిస్తున్న భక్తులు

చెరకు పంటకు మద్దతు ధర ఇవ్వాలని వినతి

అదనపు పాలనాధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న రైతు సంఘం ప్రముఖులు

హొసపేటె, న్యూస్‌టుడే: టన్ను చెరకుకు ఉత్పత్తి అవుతున్న చక్కెర ప్రమాణాన్ని పరిగణనలోకి తీసుకుని మద్దతు ధర నిర్ణయించాలని కర్ణాటక ప్రాంతం రైతు సంఘం, చెరకు ఉత్పత్తిదారుల సంఘం ప్రముఖులు డిమాండ్ చేశారు. ఆ సంఘాల ఆధ్వర్యంలో గురువారం చెరకు రైతులు జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన యల్లాలింగ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో టన్ను చెరకు నుంచి సుమారు 95 కిలోల చక్కెర ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో టన్ను చెరకు మద్దతు ధర రూ.5,500గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. చెరకు పంటలో కర్ణాటక దేశంలోనే మూడో స్థానంలో ఉంది. 76 పరిశ్రమలకు చెరకు సరఫరా అవుతుంది, ఇందులో పరిశ్రమల యజమాని లాభం చవిచూస్తున్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చెరకు మద్దతు ధర కోసం బెళగావిలో రైతులు చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం తెలుపుతున్నామన్నారు. అదనపు డీసీ బాలకృష్ణప్పకు వినతిపత్రం సమర్పించారు. ప్రముఖులు పూజార్ వెంకోబనాయక, కరె హనుమంత తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రైతులకు మద్దతుగా పాదయాత్ర

పాదయాత్రగా వస్తున్న భాజపా నాయకులు

చామరాజనగర, న్యూస్‌టుడే : చెరువులకు కావేరి నీటిని నింపాలని కోరుతూ రైతులు చేస్తున్న ఆందోళనకు భాజపా మద్దతు పలికింది. చామరాజనగర నుంచి బిళిగిరిరంగన- కేరళలను అనుసంధానం చేసే ఎండీసీసీ బ్యాంకు కూడలి వద్ద రైతులు నిర్వహించిన ఆందోళనకు విపక్ష నేత ఆర్.అశోక్, మాజీ మంత్రి మహేశ్, లోక్‌సభ సభ్యుడు యదవీర్ కృష్ణదత్త ఒడెయరు తదితరులు మద్దతు పలికారు. గుండ్లుపేట తాలూకాలోని 110 చెరువులకు నీటిని నింపాలని కోరుతూ శివపుర కట్టె జలాశయం వరకు 8 కి.మీ. దూరం నేతలు పాదయాత్ర చేశారు. పాత మైసూరు ప్రాంత రైతు సమస్యలపై సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు నేతలు తప్పుబట్టారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతం వారైనా ఏమాత్రం పట్టించుకోవడం లేదని నిందించారు. మండ్య జిల్లాధికారి కార్యాలయం ముంగిట మంజేగౌడ అనే రైతు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారని, మళవళ్లి ప్రాంతంలో మరో రైతు ఆత్మహత్య చేసుకున్నారని, ఇవన్నీ దేనికి సంకేతమని ప్రశ్నించారు. రైతు కష్టాలు గాలికి వదిలేసి, పదవుల పందేరం విషయంలో కాంగ్రెస్ నేతలంతా తలమునకలైనట్లు ధ్వజమెత్తారు. అనుమతి లేకుండా, వాహన సంచారానికి ఇబ్బంది కలిగితే పాదయాత్ర చేసిన ఆరోపణలపై వారితో పాటు రైతు సంఘం నేతలు, భాజపా కార్యకర్తలపై చామనాజనగర రాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసులు నమోదు చేసుకున్నారు.

కొబ్బరితో చక్కెర.. దానిమ్మ పానీయం!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న ఉద్యానవనాల ప్రత్యేకతలపై ఓ ప్రదర్శన గురువారం బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞానకేంద్రం (జీకేవీకే) ఆవరణలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రాంగణంలో గురువారం ప్రారంభమైంది. 'భారతీయ ఉద్యానవనాల కాంగ్రెస్-2025' కార్యక్రమాల్లో భాగంగా పండ్లు, కూరగాయలు, పానీయాలను ఈ సందర్భంగా ప్రదర్శనకు ఉంచారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విస్తరించిన భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థలు అభివృద్ధి చేసిన వివిధ రకాల సేద్యరీతులను, పంటలను ఇక్కడ తెలుసుకోవచ్చు. కేరళ రాష్ట్రం కాసరగోడు ఉద్యానవనాల కేంద్రానికే ప్రత్యేకమైన 12 రకాల కొబ్బరికాయలు, వాటి నుంచి సాధించిన చక్కెర ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. కొబ్బరి చక్కెరతో

ఉద్యానవన పంటల ఉత్పత్తులు అద్భుతమే

పాటు పొడి, నీరు, నూనె ఉత్పత్తులను, సేంద్రియ ఎరువుతో పండించిన కూరగాయలను ప్రదర్శనలో ఉంచారు. తమిళనాడు భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 18 రకాల అరటిపండ్లు, వాటిలో ఔషధ గుణాలున్న ఆదిత్య-బీబీ అరటి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మైసూరు జిల్లా నంజునగూడు ఎలక్కి అరటి గెలలు, హెసరుఘట్ట భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 'ఆర్కా గులాబీ' తొలిసారిగా ఇక్కడే పరిచయం చేశారు. చిన్న కుండీలోనే లెక్కలేనన్ని గులాబీలు పూయడం ఈ రకం ప్రత్యేకమని సంబంధిత శాస్త్రవేత్తలు వివరించారు. జీడి మామిడి, దానిమ్మతో తయారు చేసిన

మైసూరు పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన పూలు, పండ్లు

మత్తు పానీయం (వైన్) మరో ప్రత్యేకం. మేలురకం తమలపాకులు, పట్టు గూళ్లతో తయారు చేసే వివిధ రకాల దండలు చూపరులను విస్మయపరుస్తాయి. ఈ ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరింటి వరకు ఈనెల 9 దాకా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఉద్యానవన ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు



ఒకట్రెండు కాదు.. ఏకంగా 18 రకాల అరటి పండ్లు ఇవిగో

హెసరఘట్టలో అభివృద్ధి చేసిన 'ఆర్కా గులాబీ' ప్రదర్శన

వికృత చేష్టల ఆటకట్టు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : బాలికల ప్రభుత్వ పీయూ కళాశాల వసతిగృహంలోకి దొంగతనంగా ప్రవేశించి, విద్యార్థినుల లోదుస్తులు దొంగిలించడం, వాటిని వాసన చూస్తూ అసభ్యంగా ప్రవర్తించి పరారవుతున్న సునీల్ కుమార్ (22) అనే నిందితుడ్ని చిక్కబళ్లాపుర నగర రాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వడ్రెపాళ్యకు చెందిన నిందితుడి అకృత్యం అక్కడి సీసీ కెమెరాలో రికార్డయింది. వార్డెన్, ఇతర సిబ్బంది ఫుటేజ్‌ను చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు. ఆ యువకుడు ఎందుకలా ప్రవర్తిస్తున్నదీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విడత అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి.. మానసిక స్థితి సరిదిద్దే ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం

గోడపత్రికను విడుదల చేసి ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : పరస్పర సహకారంతోనే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని బ్రిటిష్ కౌన్సిల్ భారతీయ సంచాలకుడు అలిసన్ బారెట్ పేర్కొన్నారు. క్రియేటివ్ కన్వర్జెన్స్- గ్రోత్ రీ ఇమాజిన్డ్ పేరిట నగరంలో గురువారం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఆర్ట్ బజార్‌ను కౌన్సిల్ ప్రతినిధులు జనక పుష్పనాథన్, జాహ్నవి ఫాల్కీ, చంద్రు అయ్యర్, గేల్ మెక్‌ఫెర్సన్ తదితరులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. భారత్- బ్రిటన్ మధ్య సాంస్కృతిక, విద్యా, వ్యాపార సంబంధాలను మెరుగుపరచేందుకు బ్రిటిష్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటోందని వివరించారు. రెండు దేశాల మధ్య 2035 వరకు వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగేలా ఇప్పటికే ఒక విధాన పత్రాన్ని సిద్ధం చేశామని గుర్తు చేశారు. ఆర్ట్ బజార్‌లో రెండు దేశాల ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేశారు.

ఆర్ట్ బజార్ ప్రతినిధితో మాట్లాడుతున్న కౌన్సిల్ ప్రతినిధులు

ఘరానా నిందితుడి వ్యవహారమే వేరు!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దొంగిలించిన సొత్తులో సగభాగం రాజస్థాన్‌లోని ఓ ఆధ్యాత్మిక కేంద్రానికే దానమిచ్చే ఆ నిందితుడు.. మిగిలిన మొత్తంతో విలాసవంతమైన జీవితం గడుపుతూ 20 సంవత్సరాలుగా పోలీసులకు చిక్కకుండా చుక్కలు చూపాడు. ఒక్క బెంగళూరు నగర పోలీసులే కాదు.. మరో ఐదు జిల్లాల అధికారులూ ఆ నిందితుడి కోసం సాగించిన వేట చివరికి కొలిక్కివచ్చింది. కంటిమీద కునుకులేకుండా చేసిన నిందితుడు అస్లాం పాషా (48)ను ఎట్టకేలకు నగర పోలీసులు వేర్వేరు కేసుల్లో గురువారం అరెస్టు చేశారు. ఒకట్రెండు కాదు.. ఏకంగా 150కిపైగా చోరీ కేసులు అతనిపై నమోదయ్యాయని విద్యారణ్యపుర పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన బంగారు నగలు, వెండి వస్తువులు, నగదులో సగభాగం ఆ మందిరానికి ఇచ్చేసేవాడట. మరికొంత కుటుంబానికి కేటాయించేవాడని సీఐ తిప్పేస్వామి వివరించారు. తాళాలు వేసిన విలాసవంతమైన ఇళ్లను పగలంతా గుర్తించి.. చీకటి పడిన వెంటనే చాకచక్యంగా లోనికి ప్రవేశించేవాడు. బెంగళూరు నగరంలో దొంగతనం చేస్తే పారిపోయి.. నెలరోజులు పాటు ఇక్కడికి తిరిగి వచ్చేవాడు కాదు. ఇతర జిల్లాల్లో నేరాలకు పాల్పడితే ఏడాది తరువాత మరోసారి వెళ్లేవాడట. బెంగళూరు నగర, గ్రామీణ, శివమొగ్గ, హావేరి, దావణగెరె జిల్లాల్లో ఎక్కువగా దొంగతనాలకు పాల్పడ్డాడు. ఎంత పెద్ద కన్నమైనా ఒంటరిగానే వేసి.. చోరీలకు పాల్పడేవాడు. వేరెవరినీ భాగస్వామిగా చేసుకునేవాడు కాదని విచారణలో తేలింది. స్నేహితులతో కలిస్తే.. దొరికిపోతాననే భయం అతన్ని వెంటాడేదట. అలాంటి పాషా.. రెండు రోజుల కిందట విద్యారణ్యపురలో ఓ ఇంట్లో గృహిణి నిద్రిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారుగొలుసు కిటికీలోంచి లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారొచ్చి పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. అలా.. దొరికాడేగానీ.. సామాన్యంగా అతని అనుపానులు తెలిసే అవకాశమే ఉండేది కాదని పోలీసులే ముక్కున వేలేసుకున్నారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	100
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	185
కాకర కాయలు-	50
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	25
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	185
బీట్‌రూట్-	55
వంకాయలు-	70
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	170

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	135
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

అనాథల పాలిట.. వారే ఆ నలుగురు

అంత్య సంస్కారాలకు ఊతం

ఖననం చేసిన చోట పోలీసులు, ఇతర సిబ్బంది

దావణగెరె, న్యూస్‌టుడే : రైల్వే ట్రాకులపై బలవన్మరణానికి పాల్పడిన వారి వివరాలను గుర్తించడం సాధ్యం కాని సమయంలో ఆ మృతదేహాలకు రైల్వే పోలీసులే ముందుండి అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. అనాథల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రభుత్వం నామమాత్రంగానే నిధులు ఇస్తుంది. దావణగెరె విభాగం రైల్వే పోలీసులు అందరూ తలా కొంత చందాలు వేసుకుని, అనాథలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో 18 రైల్వే పోలీసు ఠాణాలు ఉన్నాయి. గత ఏడాది 1685 మరణించగా, వారిలో 480 మందిని గుర్తు పట్టడం సాధ్యం కాలేదు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు మాసాంతం వరకు 1131 మంది ట్రాకులపై మరణించగా, వారిలో 302 మందిని గుర్తు పట్టడం సాధ్యం కాలేదు. ఈ రెండేళ్లలో 2034 మంది వివరాలను గుర్తించి, వారి సొంతదారులకు అప్పగించారు. దావణగెరెలో ఈ రెండేళ్లలో 35 మృతదేహాలకు పోలీసులే దగ్గర ఉండి అంత్యక్రియలు చేయించారు. దావణగెరె కన్నా యశ్వంతపుర (53), క్రాంతివీర సంగొళ్లి రాయణ్ణ స్టేషన్ (47) స్టేషన్ల పరిధిలో మరణించిన వారిని గుర్తుపట్టలేకపోగా, బెంగళూరులోని బైయప్పనహళ్లి (18), కంటోన్మెంట్ (13) స్టేషన్ల పరిధిలోనూ గుర్తు పట్టలేని మృతదేహాల సంఖ్య రెండంకెల్లోనే ఉంది. లభిస్తున్న మృతదేహాల్లో 80 శాతం ఆత్మహత్యలు కాగా, మిగిలిన ఘటనలు హత్యలు, రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడడం వంటివి ఉంటున్నాయని రైల్వే ఎస్పీ ఎస్ యతీశ్ తెలిపారు. ఒక మృతదేహాన్ని ఖననం చేసేందుకు రైల్వే శాఖ రూ.5 వేలు ఇస్తుంది. దానికి మరో రూ.1-2 వేలను సమకూర్చి సిబ్బంది అంత్యక్రియలను పూర్తి చేస్తున్నారని ఆయన వివరించారు.

శ్మశానవాటిక సిబ్బందితో పోలీసు జన సేవకుడు

సమాధిపై పూలహారం వేస్తున్న కానిస్టేబుల్

రూ.36 లక్షల వంట సామగ్రి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధ కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన భవనాన్ని నూతనంగా నిర్మించి ఇటీవల ప్రారంభించారు. అన్నదాన నిర్వహణకు అవసరమైన కుకింగ్ స్టీమింగ్, బాయిలర్లు, కిచెన్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన రూ.36 లక్షల విలువచేసే సామగ్రిని బెంగళూరుకు చెందిన మురళీకృష్ణ, మహేశ్వరి... ఆలయ ఈవో పెంచల కిషోర్‌కు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

దాత మురళీకృష్ణ, మహేశ్వరి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో పెంచల కిషోర్

కాగేరి వ్యాఖ్యలతో దుమారం

విశ్వేశ్వర హెగ్డే కాగేరి

ప్రియాంక్ ఖర్గే

కలబురగి, న్యూస్‌టుడే : జాతీయ గీతాన్ని ఉద్దేశించి మాజీ స్పీకర్ విశ్వేశ్వర హెగ్డే కాగేరి చేసిన వ్యాఖ్యలను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఖండించారు. బ్రిటిష్ పాలకులను పొగుడుతూ, స్వాగతించేందుకే రవీంద్రనాథ్ ఠాగూర్ జనగణమన గీతాన్ని రాసి, స్వరాన్ని సమకూర్చారని కాగేరి వ్యాఖ్యానించారు. 'ఇదే ఆర్‌ఎస్‌ఎస్ సంస్కృతి. చరిత్రను వక్రీకరించడం, అబద్ధాలను ప్రచారం చేయడమే వారి పని' అని ఓ ట్వీట్‌లో మంత్రి దుయ్యబట్టారు. రవీంద్రుడు 1911లో 'భరతో భాగ్యో బిధాత' అని రాసిన మొదటి వాక్యమే 'జన గణ మన' అయ్యిందని చెప్పారు. అదే ఏడాది డిసెంబరు 27న కోల్‌కతాలో భారత జాతీయ కాంగ్రెస్‌లో ఆలపించారని గుర్తు చేశారు. ఇది భారత భాగ్య విధాతగా పాటను స్వరపరిచానని, ఐదో జార్జ్, ఆరో జార్జ్ లేదా, మరో పాలకుడిని పొగుడుతూ పాడలేదని, పాటను రాయలేదని 1937, 1939లో మరోసారి రవీంద్రనాథ్ స్పష్టం చేశారని తెలిపారు. ఆ రికార్డులు ఉన్నప్పటికీ, భాజపా, సంఘ పరివార్ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రజల మనసులో విషపు బీజాలు చల్లుతున్నారని దుయ్యబట్టారు. కాగేరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, యువ కాంగ్రెస్ సమితి ప్రతినిధులు పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీంకు ఫిర్యాదు చేశారు.

రూ.లక్ష బిల్లుతో షాక్!

కలబురగి, న్యూస్‌టుడే : పేదల నివాసాలకు ఉచిత విద్యుత్తు పథకం కన్నడ నాట ఘనంగా అమలు చేస్తున్నారు! జీవర్గి తాలూకాలోని చిగరతళ్లి, చిగరళ్లి, యాళవార, కుండచి, లకణాపుర, ఖాద్యాపుర తదితర గ్రామాల్లో ఇప్పటి వరకు సున్నా బిల్లు వస్తున్న ఇళ్లకు తాజాగా రూ.లక్ష చొప్పున విద్యుత్తు బిల్లులు రావడంతో కంగుతిన్నారు. అంత బిల్లు ఎలా వచ్చిందో అర్థం కాక సతమతం అవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ కుమార రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఇంటికి జులైలో రూ.219 బిల్లు రాగా.. అక్టోబరులో రూ.581 బకాయితో కలిపి రూ.44,291 కట్టాలని సూచించారు. మరో ఇంటికి అక్టోబరులో బకాయి రూ.1201తో కలిపి నవంబరులో రూ.1,10,944 బిల్లు వచ్చిందని చెప్పారు. విద్యుత్తు బిల్లులలకు సంబంధించి ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే మీటర్లు సరిచేస్తామని, ముందు బిల్లు చెల్లించాలని సూచించారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ తాలూకా కేంద్రాల్లో ఈనెల పదిన నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రకటించారు.

నీటి తొట్టిలో పడి బాలుడి విషాదాంతం

దావణగెరె, న్యూస్‌టుడే : చెన్నగిరి తాలూకా సంతెబెన్నూరు గ్రామంలో నీటి తొట్టిలో పడి అవాజ్ ఖాన్ (6) అనే బాలుడు గురువారం మరణించాడు. నిర్మాణంలో ఉన్న భవంతి అవసరం కోసం నిర్మించిన పెద్ద తొట్టి సమీపంలో మూత్ర విసర్జనకు వెళ్లి అతను అందులో పడిపోయాడు. అతని తండ్రి అఫ్తాబ్ ఖాన్ బాలుడి కోసం గాలించగా, తొట్టిలో శవమై తేలుతూ కనిపించాడు. చెన్నగిరి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భూములు కేటాయిస్తే తప్పేంటి?

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ప్రజా అవసరాల కోసం రిజర్వు చేసి ఉంచిన ఇళ్ల స్థలాలను (సీఏ)కర్ణాటక పారిశ్రామిక అభివృద్ధి మండలికి కేటాయించడాన్ని ప్రశ్నిస్తూ వచ్చిన అర్జీని జస్టిస్ సూరజ్ గోవింద రాజ్ పరిష్కరించారు. అలా కేటాయిస్తే మీకు ఏమైనా వ్యక్తిగత సమస్య, ఇబ్బంది వచ్చిందా అని సహ కార్యకర్త దినేశ్ కల్లహళ్లిని న్యాయమూర్తి ప్రశ్నించారు. వ్యక్తిగత నష్టం వాటిల్లితే మరో అర్జీ వేసుకోవాలని సూచించి, ఆయన వేసుకున్న ప్రజాహిత వ్యాజ్యాన్ని తోసిపుచ్చారు.

కాలిపోయిన చెరకు పంట

బెళగావి : కోతకు వచ్చిన 20 ఎకరాల చెరకు పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కాగవాడ తాలూకా ఉగార బీకే గ్రామంలో ఆరుగురు రైతులకు చెందిన పొలంలో గురువారం విద్యుత్తు తీగ పడి మంటలు అంటుకున్నాయి. వాటిని గుర్తించి, ఆర్పేలోగా పంట మొత్తం కాలి బూడిదైంది. చెరకు కాలిపోవడంతో తమకు రూ.25 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతులు భరతేశ, అణ్ణు, మహదేవ, చంద్రకాంత, ముల్లు, ధరెప్ప తెలిపారు.

విధుల్లోనే డ్రైవర్ కన్నుమూత

శివమొగ్గ, న్యూస్‌టుడే : సాగర బస్ డిపోలో భద్రత సిబ్బందిగా సేవలు అందిస్తున్న సందీప్ (41) గురువారం గుండెపోటుతో కన్నుమూశాడు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఛాతీ పట్టుకుని పడిపోయిన బాధితుడ్ని బస్సులోనే ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆయన మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు.

పురిటిలోనే కన్నుమూసిన కవలలు

వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపణ

హొసపేటె, న్యూస్‌టుడే: పెళ్లై ఏడేళ్ల తరువాత గర్భందాల్చిన తల్లిని పరీక్షించిన వైద్యులు కడుపులో కవల పిల్లలు ఉన్నాయని చెప్పగానే ఆ తల్లి ఎంతగానో మురిసిపోయింది. ఆమెను కన్నవారు, భర్త చాలా సంబరపడిపోయారు. తమ బిడ్డ, ఆమె కడుపులోని ఇద్దరు బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని పేదరికం పీక్కు తింటున్నప్పటికీ కన్నవారు పౌష్టికాహారాన్ని అందిస్తూ పుట్టబోయే బిడ్డల గురించి కలలు కన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో కన్నతల్లి, కుటుంబ సభ్యులకు కన్నీరేమిగిలింది. ప్రసవం కోసం హొసపేటె మాతా, శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన గర్భిణిని సరిగ్గా పరీక్షించకపోవడం, సరైన సమయానికి వైద్యులొచ్చి కాన్పు చేయకపోవడంతో తల్లి కడుపు నుంచి భూమ్మీద పడిన కొంత సేపటికే కవలలు కన్నుమూసి, ఆమెకు గర్భశోకాన్ని మిగిల్చాయి. ఈ ఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. విజయనగర జిల్లా హగరిబొమ్మనహళ్లి పట్టణం రామనగరకు చెందిన పర్వీన్‌భాను గర్భం దాల్చినప్పటి నుంచి స్వస్థలంలో పరీక్షలు చేయించుకుంటోంది. నెలలు నిండగా, బుధవారం ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. 108 వాహనంలో హొసపేటె ప్రభుత్వం మాతా, శిశు ఆసుపత్రికి వచ్చారు. ఆ సమయంలో విధుల్లో వైద్యులు లేరన్నది బాధితుల ఆరోపణ. తెల్లవారుజామున నొప్పులు అధికం కావడంతో నర్సులు తమ చేతనైనంత ప్రయత్నం చేసి, సాధారణ కాన్పు చేశారు, కాని బిడ్డలు మిగల్లేదు. వైద్యులు సరైన సమయానికి వచ్చి పరీక్షలు చేసి, కాన్పుచేసి ఉంటే బిడ్డలు మిగలేవని బాలింత కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాలని స్థానిక సీఐటీయూ నాయకులు వైద్యశాఖ అధికారిని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపిస్తామని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్‌ను వివరణ ఇచ్చారు.

విలపిస్తున్న బాలింతను ఓదార్చుతున్న కన్నవారు

అంతర్జాతీయ ఎగుమతుల విస్తరణకు చర్యలు

శిబిరంలో అగర్‌బత్తీ తయారు చేసే ప్రయత్నంలో కేంద్ర మంత్రి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అగర్‌బత్తీలు, పూజా ద్రవ్యాల ఎగుమతులను రెట్టింపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అగర్‌బత్తీ ఉత్పాదకుల సంఘానికి కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె పిలుపునిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపురవాసినిలో అఖిల భారత అగర్‌బత్తీ తయారీదారుల సంఘం ఏర్పాటు చేసిన ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. అగర్‌బత్తీలకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇచ్చే ప్రమాణపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎగుమతుల ప్రమాణం పెరిగితే పరిశ్రమపై ఆధారపడిన కార్మికులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందన్నారు. పాతికేళ్ల క్రితం ప్రారంభమైన సంఘంలో దేశంలో వివిధ ప్రాంతాలలో అగర్‌బత్తీలు, ధూప్, ఇతర ఉత్పత్తులు తయారు చేస్తున్న వారిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు అంబికా రామాంజనేయులు తెలిపారు. నకిలీ ఉత్పత్తులను అడ్డుకునేందుకు, నాణ్యతను మెరుగుపరుచుకునేందుకు ప్రత్యేక కార్యశాలలను నిర్వహిస్తున్నామని ఎక్స్‌పో 2025 సమితి అధ్యక్షుడు, సైకిల్ ప్యూర్ అగర్‌బత్తి మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ రంగా వెల్లడించారు.

సంఘం ప్రతినిధులతో కలిసి గోడ పత్రికను ప్రదర్శిస్తున్న శోభాకరంద్లాజె

బెల్జియం మహిళ మృతి

మీరాబాయి (పాతచిత్రం)

గంగావతి,న్యూస్‌టుడే: అంజనాద్రి వద్ద రుష్యమూకంలో జీవిస్తున్న బెల్జియం మహిళ మీరాబాయి (70) బుధవారం సాయంత్రం మృతి చెందింది. చియరాల్ మిచాయిల్ అనే ఈ మహిళ భారతీయ సంస్కృతిని మెచ్చి పేరు మార్చుకుని గత 45 సంవత్సరాలుగా ఇక్కడ ఒంటరిగా జీవిస్తోంది. సుబ్రమణ్య అనే సాధువు నుంచి దీక్ష తీసుకుని రుష్యమూకం గుహల వద్ద కుటీరం నిర్మించుకుని ఆధ్యాత్మిక సాధన చేసేది. హనుమనహళ్ళి గ్రామంలో వీధి కుక్కలకు ఆహారం అందించేది. ఆనెగుంది మహిళలతో అరటినార వస్తువులను తయారు చేయించి విదేశాలకు ఎగుమతి చేసి ఉపాధి కల్పించేది. ఇటీవల కొంత కాలంగా అస్వస్థతతకు గురైంది. ఆమె మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కొప్పళ జిల్లా యంత్రాంగం బెల్జియం రాయభార కార్యాలయానికి సమాచారం చేరవేసింది. మీరాబాయి అభిమతం మేరకు రుష్యమూకంలోనే అంత్యక్రియలు నెరవేర్చనున్నారు.

EENADU eClassifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపార, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపు సదుపాయంతో, సబ్ ఏజెంట్లకు మంచి కమిషన్ ఇవ్వబడును. 9092692403

గమనిక

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలు
ఇచ్చుకునే వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగళూరు : 9121167527

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

సంగీతోత్సవం ప్రారంభం

ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు, నిర్వాహకులు.

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలోని చౌడయ్య మెమోరియల్ హాల్లో సంగీతాభిమానులకు సంగీత రసాస్వాదన చేసే సంగీతోత్సవం ప్రారంభమైంది. కె.కె.మూర్తి స్మారక సంగీత అకాడమీకి నిర్వహిస్తున్న ఈ ఉత్సవంలో ప్రముఖ హిందుస్తానీ సంగీత విదుషీమణులు కౌశికీ చక్రబొర్తి, మౌనా రామచంద్ర ఆహూతులను ఉర్రూతలూగించింది. కార్యక్రమానికి అసంఖ్యాక ప్రేక్షకులు ప్రముఖులు హాజరయ్యారు.

వైభవంగా తుంగాహారతి

కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు శృంగేరి శారదా మాతను దర్శించుకున్నారు. సాయంత్రం నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఆలయం ఆవరణ, తుంగా నది మెట్ల చుట్టుపక్కల దీపాలను వెలిగించారు. అర్చకులు తెప్పపై వెళ్లి తుంగకు హారతి ఇచ్చి వచ్చేంత వరకు భక్తులు ఒడ్డున ఉండి ప్రార్థన చేశారు. ఒడ్డున ఉన్న అర్చకులకు మద్దతుగా ఆలయ ప్రతినిధులు గంటలు మోగించడంతో భక్తుల తన్మయత్వం మరింత పెరిగింది. - న్యూస్‌టుడే, చిక్కమగళూరు

హోసూరు కబుర్లు

కమల శివశక్తికి కార్తిక పూజలు

కమల శివశక్తి

లింగాలకు అన్నాభిషేకం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు సమీపం బూదినత్తం గ్రామం శివారు నాగమండలం పేరుతో ప్రసిద్ధి చెందిన కమల శివశక్తి సిద్ధపీఠంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా 108 శివశక్తి లింగాలకు ఆలయం ట్రస్టు నిర్వాహకులు అన్నాభిషేకం, విశ్వశాంతి కోసం ప్రత్యేక హోమం నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన పూజా కార్యక్రమాల్లో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో కమల శివశక్తి మూల విగ్రహాన్ని ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

ఓటరు జాబితాలో సవరణలు

హోసూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు ఓటర్ల జాబితాలో సవరణలు చేయడానికి అధికారులు ఇంటింట సర్వే ప్రారంభించారు. గురువారం హోసూరు కార్పొరేషన్ పరిధిలోని వికాస్‌నగర్‌లో డి.ఎం.కె.నాయకులు మురుగన్, నాగేశ్, అధికారులు పర్యటించారు. 45 వార్డుల్లో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. కొత్త ఓటర్ల కోసం దరఖాస్తులను పంపిణీ చేస్తున్నారు.

చిన్నారిని చిదిమేసిన కసాయి తల్లి

ధ్రువన్

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగల శివారు చిన్నట్టి గ్రామానికి చెందిన సురేశ్ (38) భారతి దంపతులు. వీరికి ప్రత్యూక్ష (5), రితిక (3), 5 నెలల ధ్రువన్ సంతానం. గత మంగళవారం సురేశ్ విధులకు వెళ్లి ఇంటికెచ్చే సమయానికి ఐదు నెలల బాబు స్పృహతప్పి పడి పోగా వెంటనే కెలమంగలం ఆసుపత్రికి తీసుకెళ్లారు పరీక్షించిన వైద్యులు బాబు చనిపోయినట్లు తెలిపారు. బాబు మృతిపై అనుమానంలో సురేశ్ కెలమంగలం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల విచారణలో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. పక్కింట్లో నివసిస్తున్న ఓ యువతితో తాను ఏకాంతంగా.. ఉండడానికి బిడ్డ అడ్డుగా ఉన్నందున చంపేసినట్లు భారతి పోలీసుల ఎదుట అంగీకరించింది. భారతి, సుమిత్రను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూడ్చిన బిడ్డ శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం చేయాలని సురేశ్ కోరుతున్నాడు.

మేకలను పరిశీలించిన కలెక్టర్

కృష్ణగిరి శివారు వెలగలహళ్లి గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యులకు బ్యాంక్ రుణ సాయంతో గత వారం మేకలను పంపిణీ చేశారు. గురువారం కలెక్టర్ దినేశ్‌కుమార్ మేకలను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా పథక అధికారి పెరియస్వామి, రమేశ్, శెందిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.
– న్యూస్‌టుడే, కృష్ణగిరి (డెంకణీకోట)

హెబ్బాళ్ ఉపరితల వంతెన పొడిగింపు

హెబ్బాళ్ రింగ్‌రోడ్డు వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఉపరితల వంతెన

బెంగళూరు (యశ్వంతపుర) న్యూస్‌టుడే : నగరంలో అత్యంత సంచారరద్దీ కలిగిన హెబ్బాళ్ అవుటర్ రింగ్ రోడ్డు ఉపరితల వంతెన పొడిగింపు పనులు శరవేగంగా సాగుతున్నాయి. పనులను వచ్చే ఏడాది జనవరి కల్లా పూర్తి చేయాలని బీడీఏ నిర్మాణ సంస్థలకు గడువు విధించింది. ప్రస్తుతం మేక్రి కూడలి నుంచి అంతర్జాతీయ విమానాశ్రయానికి సంచరించేందుకు మూడు మార్గాల వంతెన ఉంది. వాటిపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఇరువైపులా వాహన సంచారానికి అదనంగా కొత్తగా వంతెన నిర్మాణ చేపట్టారు. ఇప్పటికే కె.ఆర్.పురం నుంచి మేక్రి కూడలి వరకు సంచరించేందుకు లూప్ ఉపరితల వంతెనను ఇటీవల ప్రారంభించిన విషయం తెల్సిందే. లూప్ వంతెన ప్రారంభం కావడంతో ఆమార్గంలో వాహన సంచార రద్దీ కొంత మేరకు అదుపులోకి వచ్చింది. కొత్తగా విమానాశ్రయం వైపు రాకపోకలు సాగించేందుకు నూతన వంతెన నిర్మాణ పనులు పూర్తయితే రద్దీ అదుపులోకి వస్తుందని బీడీఏ అధికారులు తెలిపారు. అదనంగా కొత్త వంతెనతో పాటు మిలిటరీ డైయిరీ వద్ద రహదారిని కొత్తగా విస్తారింపజేశారు. ఇరువైపులా రాకపోకలు సాఫీగా వాహనాలు సంచరించే విధంగా చర్యలు చేపట్టారు. నూతన వంతెనపై వాహన సంచారం ప్రారంభమైతే వంతెనపై వాహనాలు స్తంభించే అవకాశాలు ఉండవన్నారు. గంటకు వంతెనపై 18 వేల వాహనాలు సంచరిస్తున్నట్లు సంచార పోలీసులు అంచనా వేశారు.

సాగుతున్న వంతెన పనులు

అభివృద్ధి మాటున.. చెట్ల నరికివేత

సబర్బన్ రైలు మార్గం కోసం చెట్టు నరికివేస్తున్న సిబ్బంది

బెంగళూరు (న్యూతిప్ప సంద్ర), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం గత జనవరి నుంచి నేటి వరకు 1942 చెట్లను నరికివేసినట్లు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ప్రకటించింది. రహదారుల విస్తరణ, ఉపరితల వంతెన, మెట్రో నిర్మాణ పనులు, జలమండలి భూగర్భ పైపులు అమర్చడంతో పాటు ఈదురు గాలులకు నేలకొరుగుతున్న వృక్షాలు తదితర వాటిని అధికారులు లెక్కించారు. చిన్నసంద్ర నుంచి చిక్కబాణవార వరకు సాగుతున్న సబర్బన్ రైలు మార్గానికి అడ్డం వచ్చిన చెట్లను తొలగించారు. ఇలా అభివృద్ధి పథకాలకు అడ్డంకిగా మారిన చెట్లను తొలగించడానికి అటవీ విభాగం అనుమతులు ఇచ్చింది. అధికారికంగా తొలగించిన చెట్ల సంఖ్యను ప్రకటించారే కాని అనధికారికంగా నరికివేస్తున్న వాటి సంఖ్యను దాచి పెడుతున్నారని పరిసరవాదులు అధికారులుపై మండిపడుతున్నారు. ప్రతి పథకానికీ ఏపుగా పెరిగిన చెట్లపై వేటు వేస్తున్నారని ఆరోపించారు. ఒక చెట్టు నరికితే దాని స్థానంలో మొక్కలు నాటుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

మెట్రో పనులు త్వరగా పూర్తి చేయాలి

మెట్రో అధికారులతో తేజస్వీసూర్య, భాజపా ఎమ్మెల్యేలు

బెంగళూరు (యశ్వంతపుర) న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో సాగుతున్న మెట్రో పనులు త్వరగా పూర్తి చేయాలని, పనుల్లో వేగం పెంచాలని భాజపా ప్రజా ప్రతినిధులు బీఎంఆర్‌సీఎల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఎంపీ తేజస్వీసూర్య అధ్యక్షతన బీఎంఆర్‌సీఎల్ అధికారులతో భాజపా ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యారు. సిల్క్‌బోర్డు కూడలి నుంచి హెబ్బాళ్ వరకు, హెబ్బాళ్ నుంచి అంతర్జాతీయ విమానాశ్రయం, కోనేనా అగ్రహార నుంచి నాగవార వరకు, హెబ్బాళ్ నుంచి జేపీ నగర వరకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేస్తే సొరంగ మార్గంతో పని లేదని ఎంపీ తేజస్వీసూర్య తెలిపారు. కోనేనా అగ్రహార నుంచి నాగవార వరకు గులాబి మార్గంలో వచ్చే ఏడాది మే నుంచి మెట్రో రైలు సంచరిస్తుందని ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్ చేసిన ప్రకటన వాస్తవం కాదన్నారు. సమావేశంలో భాజపా ఎమ్మెల్యేలు సతీశ్‌రెడ్డి, మునిరత్న, రామమూర్తి తదితరులు హాజరయ్యారు.

‘చిక్క’కు నూతన డీవైఎస్పీ

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : జిల్లాకు నూతన డీవైఎస్పీగా జి.కేశవమూర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తన వృత్తి జీవితాన్ని చిక్కబళ్లాపుర నగర ఠాణాలో ప్రారంభించిన ఆయన ఇప్పటి వరకు బెంగళూరులోని సీఐడీ విభాగంలో సేవలు అందిస్తూ వస్తున్నారు. ప్రస్తుత డీవైఎస్పీ ఎస్.శివకుమార్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ బ్యూరోకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కేశవమూర్తిని ప్రభుత్వం నియమించింది.

జీవన కళాకేంద్రంలో జపనీస్ భాషా వేదిక

ప్రారంభిస్తున్న రామనాథ్ కోవింద్, రవిశంకర్ గురూజీ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : నగరంలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్‌లో జపనీస్ భాషా అకాడమీని భారత మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్, జీవన కళాకేంద్రం వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ ప్రారంభించారు. భారత జపాన్ మైత్రికి ఇదో కొత్త వారధిగా వారు పేర్కొన్నారు. రవిశంకర్ దిశానిర్దేశనంలో ఈ అకాడమీ భారత, జపాన్ దేశాల మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక బంధాలను మరింత బలోపేతం చేయటమే లక్ష్యమన్నారు. ఈ అకాడమీలో శిక్షణతో పాటు జపాన్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కావడానికి వీలుందని అభిప్రాయపడ్డారు.

భరతనాట్య కళాకారులను ప్రోత్సహించాలి

కళాకారులతో నాగభూషణం, విశ్వనాథ్ తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : కష్టపడి నేర్చుకొని పది మందికి నేర్పుతున్న భరతనాట్యం కళాకారులను ప్రోత్సహించాలని విద్యాసమితి మాజీ అధ్యక్షుడు కె.నాగభూషణం పేర్కొన్నారు. అబ్బిగిరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కళాకారులను అభినందించి సత్కరించారు. నానాటికీ కరుమరుగవుతున్న నృత్య కళాకారులకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలన్నారు. కళాకారుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు కె.విశ్వనాథ్, రాజణ్ణ, మనోహర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

పేద రైతు కుటుంబానికి గోదానం

స్వామీజీల సమక్షంలో గోదానం చేస్తున్న నాయకులు

బెంగళూరు (కెంగేరి) న్యూస్‌టుడే : భాజపా రాజ్యాధ్యక్షుడు బి.వై.విజయేంద్ర జన్మదినోత్సవం సందర్భంగా గురువారం ఉడుపి శ్రీకృష్ణమఠంలో భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పేద రైతు కుటుంబానికి గోదానం చేశారు. ఆలయంలో ఉన్న చిన్నికృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజాలు చేసిన కార్యకర్తలు మఠంలోని గీతా మందిరం ఆవరణంలో రైతు కుటుంబానికి గోవులను అప్పగించారు. చెట్టుపై నుంచి పడి ప్రాణాలు కోల్పోయిన బ్రహ్మావర తాలూకా బిల్లాడి నివాసి గణపనాయక్ భార్య గిరిజాబాయికి ఆవు, దూడను దానంగా అందించారు. పర్యాయ పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్రతీర్థ శ్రీపాదరు, జూనియర్ స్వామీజీ సుశీంద్రతీర్థ శ్రీపాదర నేతృత్వంలో ఆవు, దూడకు బియ్యం, బెల్లం తదితర సామగ్రి గోగ్రాసంగాగా అందజేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ శెట్టి, ఎమ్మెల్యే ఎ.సువర్ణ, గుర్మేసురేశ్‌శెట్టి, నాయకులు కుత్యారు నవీన్‌శెట్టి, శశాంక్ శిత్తాయ, మఠం దివాన్ నాగరాజ్‌ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

కంఠీరవలో ఆసక్తికరంగా మినీ ఒలింపిక్స్

బెంగళూరు (క్రీడలు) : కంఠీరవ క్రీడాప్రాంగణంలో గురువారం జరిగిన మినీ ఒలింపిక్స్ క్రీడోత్సవాల్లో రెండు వందల మీటర్ల పరుగు పోటీ బాలుర విభాగంలో దక్షిణ కన్నడ జిల్లాకు చెందిన ఆర్.ఆదర్శ, కుశాల్ బంగారు, వెండి పతకాలు సాధించగా, చిత్రదుర్గకు చెందిన సుభాష్ రజతపతకాన్ని సొంతం చేసుకున్నాడు. బాలికల విభాగంలో రెండు వందల మీటర్ల రేస్‌లో ఉత్తర కన్నడ జిల్లాకు చెందిన పూర్వీ హరికృష్ణ, బెళగావికి చెందిన మాధురీ గజననపాటిల్ వరుసగా స్వర్ణ, రజత పతకాలు, మైసూరుకు చెందిన దిషాదివాకర్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు.

విజయేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర జన్మదినం సందర్భంగా దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు ఆయనను కలసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈయన వెంట నియోజకవర్గ భాజపా నాయకులు ఉన్నారు. – న్యూస్‌టుడే, బెంగళూరు (జాలహళ్లి)

లగేజ్ ఆటోలో విద్యార్థులు

ఆటోలో విద్యార్థులను తరలిస్తున్న దృశ్యం

పావగడ, న్యూస్‌టుడే : అన్ని సక్రమంగా ఉన్న బస్సులు, రైళ్లు, కార్లే ప్రమాదానికి గురవుతున్న ఈ కాలంలో నూరేళ్ల ఉజ్వల భవిష్యత్తు కోసం కోటి ఆశలతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపుతారు. లగేజి ఆటోల్లో బడిపిల్లలను ఒక ప్రైవేటు కార్యక్రమానికి ఉపాధ్యాయుడు తరలించిన సంఘటన తాలూకాలోని పోతగానహళ్లిలో గురువారం చోటుచేసుకొంది. తాలూకాలోని దొడ్డహళ్లి గ్రామంలో జరిగే కార్యక్రమానికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా.. పనివేళల్లో లగేజి ఆటోలో పశువులను వేసినట్లు విద్యార్థులను తరలించడం సంచలనంగా మారింది. ఈ సంఘటనను చూసిన ఒక వ్యక్తి తమ చరవాణిలో చిత్రీకరించి ప్రసార మాధ్యమాలకు పంపడంతో ఇది నెట్టింట వైరల్‌గా మారింది. ఈ దృశ్యాలను వీక్షించిన బీఈవో, డీడీపీఐ సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకొంటారో లేదో చూడాలి.

మ్యాజిక్ హోమ్‌కు ఆదరణ

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : నగరంలో మ్యాజిక్ హోమ్-మేక్ రూమ్ ఫర్‌ఫైడ్‌కు నగర ప్రజల నుంచి ఉత్తమ స్పందన వస్తోందని ఆ సంస్థ ఇండియా మార్కెటింగ్ ప్రధాన సంచాలకుడు జయేశ్‌సాలి తెలిపారు. సంస్థ చేపట్టిన అభియాన్‌లో మాయాంక్, సోగత్ దంపతులను ఎంపిక చేశామని, ఉచితంగా రూ.5 లక్షల విలువ చేసే ఇంటీరియల్ డిజైన్ కళాత్మకమైన విన్యాసాలను లోపల అమర్చుతామని వెల్లడించారు. ఇంటి లోపలా బయటా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందంగా మార్చడంలో ముందంజలో ఉన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

రాక్కుంటలో బయటపడ్డ శిలాశాసనం

వెలుగుచూసిన శిలాశాసనం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని కసబ హోబళి కొడిమడుగు గ్రామ పంచాయతీ అరళికుంటె (రాక్కుంట) గ్రామంలో పురాతన శిలాశాసనాన్ని గ్రామస్తులు గురువారం కనుగొన్నారు. ఈ శాసనం గ్రామానికి సమీపంలోని శ్రీకృష్ణదేవరాయలు కాలం నాటి పురాతన ఆంజనేయస్వామి దేవాలయానికి ఎదురుగా ఉప్పర సుబ్బరాయప్ప పొలంలో ఒక పెద్ద బండరాయిపై చెక్కి ఉంది. ఈ శాసనానికి కొంత దూరంలో ఈరగాళ్లస్వామి విగ్రహాలు పురాతన కాలంలోనే ప్రతిష్ఠించినట్లు గ్రామస్తుడు సన్న నరసింహులు చెప్పారు. ఈ శాసనం తెలుగు, సంస్కృతం బాషల్లో చెక్కి ఉన్నట్లు సంక్షేమ సహాయకుడు బోయ నరసింహులు వివరించారు. ఈ శాసనంలో శక 1434, అంగీరస వైశాఖ శుద్ధ 15, ఆదివారం 1512 సి.ఈ.ఏప్రిల్ 30న శ్రీక్మాతు రాసుదేవరాయరాజు యోగ్యత కోసం రామచంద్రదేవ (శ్రీరాముడు) దేవునికి త్రికాల సమారాధన (ధూప, దీప నైవేద్యం) నిర్వహించినందుకు పెనుకొండ రాజ్యంలో రొద్దం నంతి సీమలో ఉన్న రాగికుంట గ్రామాన్ని అయోధ్యపురిగా పేరు మార్చినట్లు చెక్కి ఉందని ఆయన వెల్లడించారు.

‘బాలల భవితకు చక్కని వేదిక’

పౌరకార్మికులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, ప్రముఖులు

పావగడ, న్యూస్‌టుడే : చలి, గాలి, ఎండ, వాన లెక్కచేయకుండా పనిచేసే పౌరకార్మికులు ఎలాంటి పరిస్థితిల్లోనూ పిల్లలను తాము పనిచేసే వృత్తిలోకి చేర్చకుండా మంచి విద్యావంతులను చేయాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ సూచించారు. పట్టణంలోని పురసభ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన పౌరకార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే మొదట గృహిణులు తమ ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని చెత్తను పురసభ వాహనానికి అందించాలన్నారు. ఈ సందర్భంగా 17 మంది పౌరకార్మిక లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలను అందించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. పౌరకార్మికులందరినీ ఘనంగా సత్కరించారు. అర్హులైన దివ్యాంగులకు చెక్కులు పంపిణీ చేశారు. 14వ వార్డులో రూ.94 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓవర్‌హెడ్ టాంక్‌కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. పురసభ పరిధిలోని బొమ్మతనహళ్లి గ్రామ రహదారిలో రూ.1.35 కోట్లతో పౌరకార్మికులకు నిర్మించిన 17 ఇళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప, పురసభ అధ్యక్షుడు సుదేశ్‌బాబు, ఉపాధ్యక్షురాలు మాలిన్‌తాజ్, మాజీ అధ్యక్షులు పి.హెచ్.రాజేశ్, శంకరరెడ్డి, పురసభ ముఖ్యాధికారి జాఫర్‌షరీఫ్, పురసభ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన భర్త అరెస్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : విడాకులు కావాలని డిమాండ్ చేసిన భార్య ప్రైవేట్ చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ఉంచి ఆమెపై అసభ్యంగా వ్యవహరించిన భర్త మహేశ్‌బాబును అమృతహళ్లి పోలీసులు అరెస్టుచేశారు. మాల్‌లో పని చేస్తున్న యువతిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. వ్యసనాలకు బానిసై భార్యను వేధింపులకు గురి చేయడంతో విడాకులు ఇవ్వాలని భర్తపై ఒత్తిడి తెచ్చింది. దీంతో అతడు భార్య ప్రైవేట్ చిత్రాలు, వీడియోలను సామాజిక మాధ్యమాలు, స్నేహితులకు పంపించారు. వాటిని గమనించిన ఆమె స్థానిక పోలీసుఠాణాలో ఫిర్యాదు చేశారు.

ముగ్గురు రౌడీషీటర్లు..

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : విధులకు అడ్డుపడటంతో పాటు పోలీసులపై కత్తులతో దాడి చేసేందుకు ప్రయత్నించిన రౌడీషీటర్లు ఆర్‌టీనగర నివాసి శాజద్‌పాషా (25), యాసీన్‌అహ్మద్ (24), అనస్ పాషా (26)లను తిలక్‌నగర పోలీసులు అరెస్టు చేశారు. కేసులకు సంబంధించి రౌడీషీటర్ శాజద్‌పాషాను అరెస్టు చేసేందుకు తిలక్‌నగర ఏఎస్ఐ శ్రీనివాసమూర్తి ముగ్గురు కానిస్టేబుళ్లతో కలిసి కృష్ణప్పగార్డన్ వద్దకు బుధవారం రాత్రి వెళ్లారు. అరెస్టు చేసేందుకు ప్రయత్నించిన పోలీసులపై నిందితులు దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు.

బంగారు నగలు దోపిడీ

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : పెళ్లి పత్రిక ఇచ్చే పేరుతో ఇంట్లోకి వచ్చిన ఇద్దరు నిందితులు అక్కడ ఉన్న మహిళలకు కత్తులు చూపి బెదిరించి బంగారు నగలు దోచుకుని పరారైన సంఘటన బుధవారం సాయంత్రం అత్తిబెలె పోలీసుఠాణా పరిధిలో జరిగింది. ఈమేరకు నెరళూరు నివాసి నాగవేణి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు ఆమె ఇంట్లోకి రాగా వారిని ఆహ్వానించి నీరు ఇచ్చారు. ఆసమయంలో తలుపులు మూసివేసి బెదిరించి బంగారు నగలు దోచుకుని పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టారు.

పేదల ఆకలి తీరుస్తున్న స్వచ్ఛంద సంస్థ

అన్నదానం చేస్తున్న ప్రతినిధులు

బెంగళూరు (బ్యాటరాయణపుర), న్యూస్‌టుడే : పేదలు, బలహీనవర్గాల ప్రజలకు వారానికి మూడు రోజులు అన్నదానం చేస్తున్నట్లు యూనివర్సల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధ్యక్షురాలు భారతి నాయక్ తెలిపారు. కుమార పార్కు సమీపంలో మంగళ, గురు, శుక్రవారాల్లో అన్నదానం చేస్తున్నారు. తమ ఫౌండేషన్ ద్వారా వందలాది మంది నిరుపేదలకు ఆహారం అందజేస్తున్నామన్నారు. పలువురికి జీవనోపాధి చూపిస్తున్నామన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సాయం చేయాలని ఆమె సూచించారు.

శ్రీకృష్ణ పీయూ, డిగ్రీ కళాశాలలో క్రీడోత్సవాలు

వేదికపై రుక్మాంగదనాయుడు, అణ్ణాకార్మిలియో తదితరులు

బెంగళూరు (క్రీడలు) న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సంగీతం, సాహిత్య రంగాలతో పాటు వినోద కార్యక్రమాల్లో కూడా పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని శ్రీకృష్ణ పీయూ, డిగ్రీ కళాశాల సంస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.రుక్మాంగదనాయుడు తెలిపారు. గురువారం బెంగళూరు విశ్వవిద్యాలయం జ్ఞాన భారతి క్రీడాప్రాంగణంలో కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడోత్సవాలను అంతర్జాతీయ క్రీడాకారుడు అణ్ణాకార్మిలియో, రుక్మాంగతనాయుడు, డైరెక్టర్ ఎస్.పి.మనోహర్, రమేష్ కిత్తూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా లో రుక్మాంగదనాయుడు మాట్లాడుతూ విద్యారంగంలో చక్కని అధ్యయం చేసి ఆర్థికంగా బలపడాలని సూచించారు.



(c) eenadu

'సుభద్ర' సంరక్షణ ఎలా?

బెంగళూరు (హలసూరు) న్యూస్‌టుడే : ఆడ ఏనుగు సుభద్ర సంరక్షణ, యాజమాన్య హక్కులకు సంబంధించిన ఆక్షేపణలు దాఖలు చేసేందుకు ఉడుపి మఠానికి ఉన్నత న్యాయస్థానం చివరి అవకాశాన్ని ఇచ్చింది. దావణగెరె జిల్లా హొన్నాళిలోని చెన్నబసప్ప స్వామి హిరేకల్మఠ సంస్థానం వద్ద ఉన్న సుభద్రను శ్రీకృష్ణ మఠానికి అప్పగించాలని అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలను సంస్థానం ప్రతినిధులు ప్రశ్నించారు. సెప్టెంబరు పదిన ఏనుగును అదుపులోనికి తీసుకుని దాన్ని శిబిరానికి తరలించారు. సుభద్రను 26 ఏళ్లుగా బాధ్యతలు చూస్తూ వచ్చామని సంస్థానం ప్రతినిధులు వాదించారు. దీనిపై ఆక్షేపణలు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించిన జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ తదుపరి విచారణను డిసెంబరు 2కు వాయిదా వేశారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

'కృష్ణ నడవా'కు శ్రీకారం

ఉడుపి, న్యూస్‌టుడే : వారణాసిలోని ఆలయాలు, ఘాట్‌కు వెళ్లేందుకు ప్రత్యేక నడవా (కారిడార్) ఏర్పాటు చేసినట్లే ఉడుపిలోనూ 'కృష్ణా కారిడార్' ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు. పర్యాయ పుత్తిగె మఠం నిర్వహిస్తున్న లక్ష కంఠ గీతా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 28న ఉడుపిలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సమయంలో కృష్ణ మఠానికి వచ్చి మఠాధిపతితో చర్చలతో పాటు స్వామివారిని దర్శించుకోనున్నారు. కృష్ణుని ఆలయం, అష్ట మఠాలకు వచ్చి వెళ్లే మార్గాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ నివేదిక అందించాలని మఠాధిపతులు తీర్మానించారు. కృష్ణా కారిడార్ ఏర్పాటుతో ధార్మిక పర్యాటకం మరింత వృద్ధి చెందుతుందని మఠాధిపతులు భావిస్తున్నారు.

కొబ్బరితో చక్కెర.. దానిమ్మ పానీయం!

ఉద్యానవన పంటల ఉత్పత్తులు అద్భుతమే

ఉద్యానవన ప్రదర్శన తిలకిస్తున్న సందర్శకులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న ఉద్యానవన పంటల ప్రత్యేకతలపై ఓ ప్రదర్శన గురువారం బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞానకేంద్రం (జీకేవీకే) ఆవరణలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రాంగణంలో గురువారం ప్రారంభమైంది. 'భారతీయ ఉద్యానవనాల కాంగ్రెస్-2025' కార్యక్రమాల్లో భాగంగా పండ్లు, కూరగాయలు, పానీయాలను ఈ సందర్భంగా ప్రదర్శనకు ఉంచారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విస్తరించిన భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థలు అభివృద్ధి చేసిన వివిధ రకాల సేద్యరీతులను, పంటలను ఇక్కడ తెలుసుకోవచ్చు. కేరళ రాష్ట్రం కాసరగోడు ఉద్యానవనాల కేంద్రానికి ప్రత్యేకమైన 12 రకాల కొబ్బరికాయలు, వాటి నుంచి సాధించిన చక్కెర ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. కొబ్బరి చక్కెరతోపాటు పొడి, నీర, నూనె ఉత్పత్తులను, 'సింధియ ఎవువత్' పండించిన కూరగాయలను ప్రదర్శనలో ఉంచారు. తమిళనాడు భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 18 రకాల అరటిపండ్లు, వాటిలో ఔషధ గుణాలున్న ఆదిత్య-టీవీ అరటి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. మైసూరు జిల్లా నంజనగూడు ఎలక్కి అరటి గెలలు, హెసరుఘట్ట భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన 'ఆర్కా గులాబీ' తొలిసారిగా ఇక్కడే పరిచయం చేశారు. చిన్న కుండీలోనే లెక్కలేనన్ని గులాబీలు పూయడం ఈ రకం ప్రత్యేకమని సంబంధిత శాస్త్రవేత్తలు వివరించారు. జీడీ మామిడి, దానిమ్మతో తయారు చేసిన మద్యం పానీయం (వైన్) మరో ప్రత్యేకత. మేలు రకం తమలపాకులు, పట్టు గూళ్లతో తయారు చేసిన వివిధ రకాల దండలు చూపరులను విస్మయపరుస్తాయి. ఈ ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఈనెల 9 దాకా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మైసూరు పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన పూలు, పండ్లు

ఉల్లి రైతులకు నిలువు దోపిడీ



రాయచూరు ఏపీఎంసీలో కొనుగోళ్లు

రాయచూరు, న్యూస్‌టుడే : అతివృష్టి, తుపాను ప్రభావంతో ఉల్లి రైతులు దిగుబడులను కోల్పోయి ఆర్థికంగా దెబ్బతిన్నారు. మాన్వి, సింధనూరు, దేవదుర్గ, లింగసూగూరులో ప్రభుత్వ మార్కెట్లు ఉన్నా అన్నదాతలు రాయచూరు వ్యవసాయ ఉత్పత్తుల విపణి సమితి (ఏపీఎంసీ)లోనే విక్రయించుకుంటారు. విపత్తుల కారణంగా ఈ సారి జిల్లాలో ఆశించినంత పంట చేతికి రాలేదు. గిట్టుబాటు ధర దొరుకుతుందను గంపెడాశతో రాయచూరు మార్కెట్‌కు వస్తున్న కర్షకులకు నిరాశ ఎదురవుతోంది. కొందరు దళారులు, వ్యాపారులు నిలువునా దోచుకుంటున్నారు. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఊహించని రేటును ఖరారు చేస్తున్నారు. గురువారం ఒక రైతు క్వింటాల్ రూ.350కు అమ్ముకున్నారు. అంటే కిలో రూ.3.50. ఒక టీ రూ.10. టీ ధరలో సగం ధర లేకపోవడం గమనార్హం. దేవదుర్గ, మాన్వి, లింగసూగూరు, పొరుగున యాదగిరి జిల్లా నుంచి పంట రవాణా అవుతోంది. తిరిగి ఇళ్లకు తీసుకెళ్లలేక నష్టానికి విక్రయిస్తున్నామని మాన్వి తాలూకా హీరా గ్రామ రైతు వాపోయారు. అతి స్వల్ప ధరకు అమ్మడం ఇష్టం లేనివారు మార్కెట్‌లోనే పారవేస్తున్నారు.

సేకరణ కేంద్రాలు ఎందుకు తెరవరు

కుమారస్వామి సీఎంగా ఉన్నప్పుడు ఉల్లి కొనుగోలు కేంద్రాలు తెరిచారు. ఇతర పంటల ధరలు పడిపోతే వెంటనే కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎందుకు స్పందించదో అర్థం కావడం లేదు. సర్కారుపై జిల్లా ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తేవాలి.

-లక్ష్మణగౌడ (జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు)

ఏపీఎంసీ గణాంకాల ప్రకారం..

గురువారం 214 క్వింటాళ్ల విక్రయాలు జరిగాయి. క్వింటాల్‌కు కనిష్ఠంగా రూ.500, గరిష్ఠంగా రూ.1230, మాదిరి రూ.750 ధర చెల్లించారు. ఇందులో కనిష్ఠానికే ఎక్కువ మంది అమ్మారు. నిరుడు ఇదే సమయానికి రూ.2 వేల వరకు ధర పలికింది. ఉల్లి రేటు పతనమవుతున్నందున రాయచూరు తాలూకా రైతులు ఉల్లి సాగుకు ఆసక్తి చూపడం లేదు.

9న సోలో, నృత్య పోటీలు

విలేకరులతో మాట్లాడుతున్న అమరేగౌడ, నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే : సాయివంశీ నృత్య అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న నగరంలోని రంగమందిరంలో సోలో, సమూహ నృత్య పోటీలను నిర్వహిస్తామని అకాడమీ సభ్యుడు అమరేగౌడ వెల్లడించారు. ఆయన గురువారం పత్రికా భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సోలో పోటీలకు 25 మంది, సామూహిక డ్యాన్స్ పోటీలకు 10 బృందాలు నమోదు చేయించుకున్నాయని వివరించారు. సోలో పోటీల్లో ప్రథమ విజేతకు ట్రోఫీ, నృత్యాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి రూ.10 వేల, రూ. 5 వేల నగదును అందజేస్తామని వివరించారు. శుక్రవారం లోపు పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశముందని తెలిపారు. సమావేశంలో అధ్యక్షుడు నాగేంద్ర వంశీ, ప్రవీణ్, చిన్ని, రాము, వీరేశ్, రాము నాయక్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందాలి'

మాన్వి, న్యూస్‌టుడే : లబ్ధిదారుల నుంచి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా ప్రభుత్వ పథకాలను అందించాలని కర్ణాటక లోకాయుక్త రాయచూరు జిల్లా ఎస్పీ సతీశ్ ఎస్ చిటగుచ్చి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సభాప్రాంగణంలో అవినీతి వ్యతిరేక జాగృతి అవగాహన సప్తాహాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 11 వరకు జిల్లాలో అవినీతి వ్యతిరేక సప్తాహాన్ని నిర్వహించటం ద్వారా అధికారుల్లో జాగృతి కల్పించాలనేది ముఖ్యఉద్దేశమన్నారు. లబ్ధిదారుల నుంచి ప్రతిఫలాలను ఆశించి ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయటం తగదన్నారు. ప్రజల నుంచి లోకాయుక్తకు ఫిర్యాదులందితే లోకాయుక్త స్పందించి రంగంలోకి దిగుతుందన్నారు. అవినీతికి పాల్పడే అధికారులపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. లోకాయుక్త అధికారులు రవిపురుషోత్తమ్, కాళప్ప బడిగేర్ మాట్లాడారు. వేదకపై తహసీల్దార్ భీమరాయ రామసంద్ర, తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఖాలిద్ అహ్మద్, తాలూకా ఆరోగ్యాధికారి డాక్టర్ శరణబసవరాజ్, తాలూకా క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని, పురపాలక సంఘం ముఖ్యాధికారి పరశురామ్‌దేవమానే, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లోకాయుక్త ఎస్పీ సతీశ్

నేడు రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీ

రాయచూరు, న్యూస్‌టుడే : కనకదాసర జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్మ గాంధీ మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రైవేటు పాఠశాలల, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘటన జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్ వెల్లడించారు. ఆయన గురువారం పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యువ ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు ఈ పోటీలలను నిర్వహిస్తున్నామన్నారు. వివిధ జిల్లాలకు చెందిన 25 జట్లు పేర్లను నమోదు చేసుకున్నాయని తెలిపారు. ప్రథమ విజేత బృందానికి రూ.30 వేలు, ద్వితీయ జట్టుకు రూ.20 వేలు, తృతీయ జట్టుకు రూ.10 వేల నగదు, ట్రోఫీ, పురస్కారాలను ప్రదానం చేస్తామని వివరించారు. సమావేశంలో లక్ష్మణ్ సింగ్, ఉరుకుందప్ప, మల్లేష్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

పాత్రికేయులతో మాట్లాడుతున్న కాశీనాథ్, ప్రతినిధులు

ఉద్యోగాల భర్తీ కోసం అభియాన్

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలంటూ ఏఐడీవైవో గురువారం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర సంతకాల సేకరణ అభియాన్ చేపట్టింది. నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, పెద్దలు మద్దతుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నబసవ మాట్లాడుతూ కేంద్రం స్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వే, విమాన రంగాల్లో 30 లక్షలు ఖాళీలున్నాయని, రాష్ట్రంలో 2,85,000 ఖాళీలు ఉంటే కల్యాణ కర్ణాటక ప్రాంతంలో 22 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. పొరుగు సేవల పద్ధతి, తాత్కాలికంగా నియమించుకుంటూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఖాళీల వల్ల ఉద్యోగులపై పని భారం అధికమైందని విచారం వ్యక్తం చేశారు. నియామక ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు హోటా సమితి సిఫార్సులను అమలు చేయాలని, పరీక్ష రుసుములను తగ్గించాలని, పరీక్షా రాసే అభ్యర్థులకు ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతినిధులు వినోద్ కుమార్, సందీప్, కృష్ణ, అభిలాష్, విశ్రాంత అధికారులు తిమ్మారెడ్డి, శాంతగౌడ, అమరేశ్ ఆదోని, చిత్ర కళాకారుడు మ్యాదర్, రైతు నాయకుడు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న ప్రతినిధులు

విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక ఎల్‌వీడీ కళాశాల అమృత మహోత్సవాల సందర్భంగా పీయూసీ విద్యార్థులకు విజ్ఞాన, సమాజ విజ్ఞాన రెండు రోజుల ప్రదర్శన గురువారం మొదలైంది. జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. వాణిజ్య పన్నుల విభాగం ఉప కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభను వెలికితీసేందుకు చక్కటి వేదికను ఏర్పాటు చేశారని ప్రశంసించారు. చదువుకే పరిమితం కాకుండా ఇతర విషయాలపై జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు. ముఖ్య అతిథి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఎల్‌వీడీలో ఏఐ కోర్సు ప్రారంభించడం హర్షణీయమన్నారు. పీయూసీ శాఖ ఉప నిర్దేశకుడు సోమశేఖరప్ప, తారనాథ్ విద్యా సంస్థల అధ్యక్షుడు సుఖాని, ప్రధాన కార్యదర్శి అంబాపతి పాటిల్, జట్రం శ్రీనివాస్ హాజరయ్యారు.

ప్రదర్శనను తిలకిస్తున్న ప్రముఖులు

రామాలయంలో కార్తిక దీపోత్సవం

మాన్వి సమీపంలోని అత్తనూరు క్యాంపులో గురువారం రాత్రి కార్తిక దీపోత్సవాన్ని నిర్వహించారు. క్యాంపులోని కోదండరామాలయంలో ఆలయ సమితి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. క్యాంపునకు చెందిన మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఆలయంలో కార్తిక దీపాలు వెలిగించారు. అర్చకులు పరమేశ్వర ఆధ్వర్యంలో ఆలయం వద్ద వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

- మాన్వి, న్యూస్‌టుడే

గ్రామీణ క్రీడలను ఆదరించాలి

మాన్వి, న్యూస్‌టుడే : గ్రామీణ క్రీడలు అంతరించిపోకుండా చూడాలని పురపాలక సంఘం ప్రతిపక్షనాయకుడు రాజా మహేంద్రనాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య ఆరాధన సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేసి మాట్లాడారు. నేటి యువత కొన్ని క్రీడలకే పరిమితం అవుతున్నారన్నారు. మన గ్రామీణ క్రీడలు కనుమరుగవుతున్నాయని, వాటిని ఆదరించాల్సి ఉందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన యువకులకు 11, 6, 4 తులాల వెండి కడియాలను బహుమతిగా అందించారు. జనతాదళ్ నాయకులు రాజా రామచంద్ర నాయక్, కిరిలింగప్ప, ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలను సత్కరిస్తున్న నిర్వాహకులు

'ధర్మస్థల' నివేదిక సిద్ధమే

స్వీకారానికి 'సాంకేతిక' సమస్య

బెంగళూరు (రామమూర్తినగర) న్యూస్‌టుడే : సాంకేతిక కారణాలతోనే ధర్మస్థలలో ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్) నిర్వహించిన దర్యాప్తు నివేదికను స్వీకరించలేదని హోం శాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్ స్పష్టం చేశారు. సిట్ దర్యాప్తుపై రాష్ట్ర మహిళా కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తనకు తెలియదని బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఆ నివేదిక సిద్ధమైనా స్వీకార కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. కమిషన్ సూచించిన దిశలోనూ ప్రత్యేక దర్యాప్తు దళం తనిఖీ చేపట్టిందన్నారు. నివేదిక చేతికి అందితేనే వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే ఆ నివేదిక పరిశీలిస్తామని చెప్పారు. చెరకు రైతులు మద్దతు ధర కోసం ధర్నా చేస్తున్న విషయాన్ని ఇప్పటికే గుర్తించి, వారితో చర్చించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. మొదటి విడత చర్చలు విఫలం కావడం దురదృష్టకరమన్నారు. మంత్రి హెచ్‌కే పాటిల్ కారును రైతులు ముట్టడించి ఘెరావ్ చేశారని విచారం వ్యక్తం చేశారు. నిర్ణయం తీసుకునేందుకు కాలావకాశాన్ని రైతులు ఇవ్వలేదని చెప్పారు. రైతులతో సౌమ్యంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించానని చెప్పారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే శుక్రవారం బంద్‌కు పిలుపునిస్తామని రైతులు చేసిన హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహారాష్ట్రలో ఇస్తున్న ధరను ఇక్కడా ఇవ్వాలని కోరడం సరికాదన్నారు. అక్కడికీ-ఇక్కడికీ చెరకు నాణ్యతలో చాలా తేడా ఉందని తెలిపారు. చెరకుపై వచ్చే దిగుబడికి అనుగుణంగా ధరను నిర్ణయించడం సాధ్యమవుతుందని చెప్పారు. హస్తినకు రావద్దని పార్టీ నాయకులకు అధిష్ఠానం ఇప్పటికే స్పష్టం చేసిందన్నారు. ఏ పనిమీద ఎవరు అక్కడకు వెళుతున్నారో తనకు తెలియదన్నారు. తనకు శాఖాపరమైన నిర్ణయాలను తీసుకోవలసి వస్తే, సహకారం కోసమే దిల్లీకి వెళతానని చెప్పారు. పోలీసులకు ఐదు వేల ఇళ్లను నిర్మించేందుకు సహకరించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కోరినా ఇప్పటి వరకు స్పందన రాలేదన్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజణ్ణ శుక్రవారం విందు ఇవ్వడం లేదని, పలు సందర్భాల్లో పిలిచినట్లే ఈ సారీ భోజనానికి రావాలని సాధారణంగా కోరారని చెప్పారు. 'తుమకూరు శివార్లలో.. హైవే పైనే రాజణ్ణ ఇల్లు ఉంటుంది. నేను అటుగా వెళుతున్నానని ఆయన గుర్తించిన అన్ని సందర్భాల్లోనూ భోజనం చేసి వెళ్లండి.. అని సూచిస్తుంటారు. ఆయన పిలుపును ఎలా కాదంటాం?' అని వ్యాఖ్యానించారు. గతంలోనూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చాలాసార్లు రాజణ్ణ నివాసానికి భోజనానికి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు.

మౌలిక వసతులు కల్పించరూ

రాయచూరు, న్యూస్‌టుడే : నగరం పరిధి హోసూరు శివార్లలోని సి.ఎన్.కాలనీలో గుడిసెలు, షెడ్లలో నివసిస్తున్న బుడగ జంగమ, అలెమారిలకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐడీవైవో ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ సురేష్‌వర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. తాగునీరు, విద్యుత్తు, రహదారి లేక, ఆరోగ్య సౌలభ్యాలు అందక దయనీయంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పునర్వసతి యోజనలో గృహాలను నిర్మించాలని, సౌకర్యాలు కల్పించాలని ఒత్తిడి తెచ్చారు. విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని, వృద్ధులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు. సమస్యలను నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జంగమ, అలెమారి సామాజిక వర్గం ప్రజలు వెంకటేష్, అంబణ్ణ, జాన్, సరోజమ్మ, శృతి, జ్యోతి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

అంతర్జాతీయ ఎగుమతుల విస్తరణకు చర్యలు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అగర్‌బత్తీలు, పూజా ద్రవ్యాల ఎగుమతులను రెట్టింపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అగర్‌బత్తీ ఉత్పాదకుల సంఘానికి కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె పిలుపునిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ మైదానం త్రిపురవాసినిలో అఖిల భారత అగర్‌బత్తీ తయారీదారుల సంఘం ఏర్పాటు చేసిన ప్రదర్శనను గురువారం ప్రారంభించారు. అగర్‌బత్తీలకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇచ్చే ప్రమాణపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. పాతికేళ్ల క్రితం ప్రారంభమైన సంఘంలో దేశంలో వివిధ ప్రాంతాలలో అగర్‌బత్తీలు, ధూప్, ఇతర ఉత్పత్తులు తయారు చేస్తున్న వారిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు అంబికా రామాంజనేయులు తెలిపారు.

శ్రీనివాసుడి కల్యాణం చూతము రారండి

రాయచూరు, న్యూస్‌టుడే : అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి శ్రీనివాసుడి కల్యాణోత్సం రమణీయంగా జరిగింది. పురోహితులు పెళ్లి మంత్రాలు పఠిస్తుండగా.. వందలాది మంది భక్తులు సాక్షిగా గురువారం సాయంత్రం శుభ ముహూర్తంలో శ్రీనివాసుడు శ్రీదేవి, భూదేవి మెడలో తాళి కట్టారు. రాయచూరు నవోదయనగర్‌లోని వేంకటేశ్వర ఆలయం ఆవరణ స్వామిపెళ్లి తంతుకు వేదికైంది. శ్రీమన్నారాయణుడి వివాహాన్ని భక్తులు తిలకించి పరవశులయ్యారు. నవోదయ విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సుంకి స్వాతిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సుంకి అమృతరెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు దొడ్డయ్య, మల్లికార్జున, డైరెక్టర్లు విజయకుమార్, సురేష్‌బాబు, మేనేజర్ మోహనరెడ్డి, రాజశేఖర్ తదితరులు వీక్షించారు. గర్భగుడిలోని విగ్రహానికి ఉదయం తోమాలసేవ, అర్చన, తిరుప్పావడ సేవ చేశారు. రాత్రి పల్లకీ సేవ ఘనంగా జరిగింది. చివరి రోజైన శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభయ్యే శ్రీవారి పుష్పయాగ మహోత్సవానికి భక్తులు తరలి రావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఏటా కార్తిక మాసంలో స్వామి వారికి కల్యాణం జరిపిస్తారు.



పెళ్లి తంతు జరిపిస్తున్న పురోహితులు

పురవీధుల్లో శ్రీవారి పల్లకీసేవ

సొంతచెల్లిపైనే వక్రదృష్టి

బెంగళూరు (గ్రామీణం : అన్నా చెల్లెళ్ల బంధానికి కళంకం తీసుకొచ్చేలా ప్రవర్తించాడో యువకుడు. నిన్ను వివాహం చేసుకుంటానని చెబుతూ.. ఆ బాలిక (17)పై వరుసగా అత్యాచారానికి పాల్పడినట్లు తేలింది. ఈ క్రమంలో ఆమెకు కడుపు నొప్పి తీవ్రం కావడం, పొట్ట ఉబ్బినట్లు గుర్తించిన ఆమె తల్లి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లగా.. గర్భందాల్చిన విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో పురిటి నొప్పులు రావడంతో అక్కడ చేర్పించగా.. కొంత సమయానికే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కొప్పళ గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆ యువకునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గ్రామీణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. తాను గర్భిణి అని అక్టోబరు 30 వరకు బాలికకు కూడా తెలియదని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. ఆమె సోదరుడే దారుణానికి పాల్పడం దిగ్భ్రమ గొలిపే అంశం.

వికృత చేష్టల ఆటకట్టు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : బాలికల ప్రభుత్వ పీయూ కళాశాల వసతిగృహంలోకి దొంగతనంగా ప్రవేశించి, విద్యార్థినుల లోదుస్తులు దొంగిలించడం, వాటిని వాసన చూస్తూ అసభ్యంగా ప్రవర్తించి పరారవుతున్న సునీల్ కుమార్ (22) అనే నిందితుడ్ని చిక్కబళ్లాపుర నగర ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వడ్రెపాళ్యకు చెందిన నిందితుడి అకృత్యం అక్కడి సీసీ కెమెరాలో రికార్డయింది. వార్డెన్, ఇతర సిబ్బంది ఫుటేజ్‌ను చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

విధుల్లోనే డ్రైవర్ కన్నుమూత

శివమొగ్గ, న్యూస్‌టుడే : సాగర బస్ డిపోలో భద్రత సిబ్బందిగా సేవలు అందిస్తున్న సందీప్ (41) గురువారం గుండెపోటుతో కన్నుమూశాడు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఛాతీ పట్టుకుని పడిపోయిన బాధితుడ్ని బస్సులోనే ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆయన మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు.

చిప్స్ పొట్లంలో పాము

మంగళూరు, న్యూస్‌టుడే : ముండాజె సమీపంలోని సోమంతడ్కలో ఒక ప్రముఖ బ్రాండ్‌కు చెందిన చిప్స్ పొట్లంలో నూనెలో వేగిన ఒక పాము పిల్ల కనిపించింది. మదర్‌సా నుంచి వస్తున్న విద్యార్థిని ఒకరు ప్యాకెట్‌ను కొనుగోలు చేసుకుని, స్నేహితురాళ్లకు పంచుతుండగా, నూనెలో వేగిన పాము పిల్ల రావడంతో భయపడ్డారు. అప్పటికే కొన్ని చిప్స్‌ను తిన్న విద్యార్థులను చికిత్స కోసం తీసుకువెళ్లగా, వైద్య పరీక్షల అనంతరం వారికి ప్రాణాపాయం లేదని చెప్పడంతో వారి తల్లిదండ్రులు బాలికలను ఇళ్లకు తీసుకువెళ్లారు.

నీటి తొట్టిలో పడి బాలుడి విషాదాంతం

దావణగెరె, న్యూస్‌టుడే : చెన్నగిరి తాలూకా సంతెబెన్నూరు గ్రామంలో నీటి తొట్టిలో పడి అవాజ్ ఖాన్ (6) అనే బాలుడు గురువారం మరణించాడు. నిర్మాణంలో ఉన్న భవంతి అవసరం కోసం నిర్మించిన పెద్ద తొట్టి సమీపంలో మూత్ర విసర్జనకు వెళ్లి అతను అందులో పడిపోయాడు. అతని తండ్రి అఫ్తాబ్ ఖాన్ బాలుడి కోసం గాలించగా, తొట్టిలో శవమై తేలుతూ కనిపించాడు. చెన్నగిరి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కాలిపోయిన చెరకు పంట

బెళగావి: కోతకు వచ్చిన 20 ఎకరాల చెరకు పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కాగవాడ తాలూకా ఉగార బీకే గ్రామంలో ఆరుగురు రైతులకు చెందిన పొలంలో గురువారం విద్యుత్తు తీగ పడి మంటలు అంటుకున్నాయి. వాటిని గుర్తించి, ఆర్పేలోగా పంట మొత్తం కాలి బూడిదైంది. చెరకు కాలిపోవడంతో తమకు రూ.25 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతులు భరతేశ, అణ్ణి, మహదేవ, చంద్రకాంత, ముల్లు, ధరెప్ప తెలిపారు.

(c) eenadu

కటక్ నగరానికి పర్యాటక సొబగులు

చారిత్రక బలిజాత్ర ప్రారంభించిన సీఎం

సంచిక ఆవిష్కరిస్తున్న సీఎం, మంత్రి సూర్యవంశీ, ఎంపీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: చారిత్రకమైన కటక్ నగరానికి పర్యాటక సొబగులు కల్పించాలన్న ధ్యేయంతో తమ ప్రభుత్వం రూ.200 కోట్ల 'మహానది రివర్ ఫ్రంట్' ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, తొలి విడతలో రూ.38 కోట్లు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. బుధవారం రాత్రి 'కటక్ బలిజాత్ర-2025' వేడుకలు సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటక్, భువనేశ్వర్, ఖుర్దా, బంకీ ప్రాంతాల రోడ్డు 6 లైన్లుగా విస్తరణ పనులు జరుగుతాయన్నారు. కటక్ బలిజాత్రకు ఇదివరకు ప్రభుత్వం రూ.2 కోట్లు కేటాయిస్తూ వచ్చిందని, ఈ ఏడాది నుంచి రూ.10 కోట్లకు పెంచామన్నారు. ఈ సందర్భంగా మోహన్ అతిథులతో కలిసి సంచిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో కటక్ ఎంపీ భర్తృహరి మెహతాబ్, సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, రాజ్యసభ ఎంపీ దేబాశిష్ సామంత్రాయ్, ఇండోనేషియాలోని భారత్ రాయబారి ఇనా హెచ్.కృష్ణమూర్తి, ఎమ్మెల్యే సోఫియా ఫిర్దోస్, ప్రకాష్‌చంద్ర సెఠి, సౌభిత్ బిశ్వాల్, కేంద్ర మండల ఆర్డీసీ గుహపూనం తాపస్‌కుమార్, కటక్ పాలనాధికారి దత్తాత్రేయ బావుసాహెబ్ శిందే తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళా హోంగార్డ్ ఆత్మహత్య

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని చంద్రశేఖర్‌పూర్ ఠాణాలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మహిళ సుజాత కర్ ఆత్మహత్య చేసుకుంది. ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఆమె బుధవారం విషం తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. 6 నెలల కిందట భర్త మరణించాడు. ఇద్దరు పిల్లలున్న ఆమె 3 నెలల కిందట హోంగార్డుగా చేరింది. భర్త మృతితో మానసికంగా కుంగిపోయిన సుజాత ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సవాలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

బల్లుగాం వేడుకలకు దీపం వెలిగించి ప్రారంభిస్తున్న గవర్నరు. పక్కన సభాపతి, మంత్రి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్సవాలు మన సంస్కృతికి ప్రతిబింబాలని, సమైక్యతకు అద్దం పడుతున్నాయని, భాషలు వేరైనా మనమంతా భారతీయులమని జగతికి చాటుతున్నాయని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. బుధవారం రాత్రి ఖుర్దా జిల్లా బల్లుగాంలో బోయిత బందాన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ జగన్నాథ సంస్కృతికి నిలయమైన కళింగ రాష్ట్రం పర్యాటక సింగారంతో పుట్టిల్లుగా నిలుస్తోందని, బోయిత బందాన పూర్వ వైభవానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో శాసన సభాపతి సురమాపాత్ర, ప్రజాపనులు, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, ఖుర్దా జిల్లా పాలనాధికారి అమృత్ రుతురాజ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి.

సమాజానికి దిక్సూచిగా నిలిచే గ్రంథాలు చదవాలి: గవర్నర్ హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికపథం అనుసరణీయమని, సత్కర్మలు సంతృప్తినిస్తాయని, మహనీయుల బోధనలు జాతికి ప్రేరణగా నిలుస్తాయని గవర్నరు కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. గురు భాగవత్ 25వ సంస్మరణ కార్యక్రమం బుధవారం భువనేశ్వర్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ సమాజానికి దిక్సూచిగా నిలిచే గ్రంథాలు చదవాలని, ఇవి సత్ప్రవర్తన, సన్మార్గం, సద్గుణాలు ప్రోది చేస్తాయన్నారు. గురు భాగవత్ వివిధ రంగాల్లో ఎనలేని సేవలందించి విలువైన గ్రంథాలు అందించారన్నారు. ఈ సందర్భంగా గురు భాగవత్ రెండో సంచిక హరిబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ ప్రధాన కార్యదర్శి సత్యవ్రత సాహు, రచయిత డాక్టర్ చంద్రభాను శత్పథి, ఆచార్య హరేకృష్ణ శత్పథి పాల్గొన్నారు.

నువాపడలో సీఎం మోహన్ రోడ్ షో

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి గురువారం సాయంత్రం 5 గంటలకు నువాపడ వచ్చారు. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలోని కొమ్నాన సమితిలో 3 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ తదితరులు పార్టీ అభ్యర్థి జయడోల్కియాకు మద్దతుగా ప్రచారం చేశారు. నువాపడలో జరిగిన ఎన్నిక బహిరంగ సభలో మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజద పాలన కాలంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ఈ రెండు పార్టీలు ప్రజల్ని మోసగించాయన్నారు. బిజద హయాంలో అవినీతి, నియమ దుర్వినియోగం గురించి విపులంగా వివరించిన సీఎం, తమ పాలనలో సాధించిన విజయాల గురించి చెప్పారు. జయడోల్కియాను గెలిపించాలని కోరారు.

ప్రజలకు నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి

భాష రాని నవీన్ రాష్ట్రానికి ఏం చేశారు?

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్

ప్రసంగిస్తున్న విష్ణుదేవ్ సాయ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని 25 ఏళ్లు పాలించిన నవీన్‌పట్నాయక్ ఒడియా (మాతృభాష) నేర్చుకోలేకపోయారని, భాష రాని ఆయన ప్రజల ఇబ్బందులు తెలుసుకోగలిగారా? తన పాలనలో రాష్ట్రాభివృద్ధి చేయగలిగారా? అంటూ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ప్రశ్నించారు. గురువారం నువాపడలో భాజపా అభ్యర్థి జయడోల్కియాకు మద్దతుగా ఆ ఎన్నిక ప్రచారానికి వచ్చిన ఆయన వంతంపూర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. 5 దశాబ్దాల కాంగ్రెస్ పాలన, ఆ తర్వాత అధికారానికి వచ్చిన బిజదలు అధికారాన్ని పరమావధిగా చేసుకుని అవినీతి పెంచి పోషించాయని దుయ్యబట్టారు. ఖనిజ సంపదలకు నిలయమైన ఈ రాష్ట్రం పేదరికానికి, వలసలకు చిరునామా అయిందన్నారు. ప్రస్తుత డబుల్ ఇంజిన్ పాలనలో ప్రగతి రథం పరుగులు తీస్తున్న నేపథ్యంలో భాజపా అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న నువాపడవాసులకు అక్కడి భాష తెలుసు. దీంతో బిష్ణుదేవ్ ప్రచారం చేశారు. ఆయన పాల్గొన్న సభలో భాజపాకు చెందిన రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.

వినూత్న నిరసన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని రెవెన్షా విశ్వవిద్యాలయం విద్యార్థులు గురువారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వర్సిటీ వెలుపల నడిరోడ్డుపై తరగతులు నిర్వహించారు. అధ్యాపకులు పాఠాలు చెప్పారు. విద్యాలయ భవనం ఒడియా విభాగం పైకప్పు బీటలువారింది. గోడలు పెచ్చులూడాయి. మరమ్మతులు చేయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో వారంతా రోడ్డెక్కారు. విద్యార్థులకు మద్దతుగా అధ్యాపకులు వారి దగ్గరకే వచ్చి పాఠాలు బోధించారు.

రోడ్డుపై కూర్చున్న విద్యార్థులు

బ్రహ్మపురలో ఈడీ దాడులు

దాడులు నిర్వహించిన ఇల్లు ఇదే

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: చిట్ సంస్థ అవినీతి కేసులో స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలో అయోధ్యనగర్‌లోని గ్రీన్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ సింగ్ ఇంట్లో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు దాడులు చేపట్టారు. నలుగురైదుగురు అధికారుల బృందం ఈ దాడులు జరుపుతున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలింకా తెలియాల్సి ఉంది.

మాట తప్పం...చెప్పినవన్నీ చేస్తాం

నువాపడ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మాట తప్పడం కాంగ్రెస్ డీఎన్‌ఏలో లేదని, చెప్పినవన్నీ చేస్తామని, బూటకం హామీలు ఇవ్వబోమని కాంగ్రెస్ నేతలు చెప్పారు. నువాపడ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేశారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్‌దాస్, కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక, శాసనసభాపక్షం నేత రామచంద్ర కడం, పీసీసీ మాజీ అధ్యక్షుడు నిరంజన్ పట్నాయక్, జయదేవ్ జెనా, నువాపడ కాంగ్రెస్ అభ్యర్థి ఘసిరామ్ మాఝి, ఇతర నాయకులు పాల్గొన్నారు. నువాపడలో వలసలు నివారిస్తామని, గిరిజనానికి పట్టాలు, మంచినీటి సరఫరా, వైద్య సౌకర్యం, ఉపాధి అవకాశాలకు గ్యారంటీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంజన్ విలేకర్లతో మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డ ఘసిరామ్ ఈ ప్రాంతానికి చెందిన నాయకుడని, నీతి, నిజాయతీ ఉన్న నేత అని పేర్కొన్నారు. భాజపా, బిజదలు వేరు కాదని, ఈ రెండు పార్టీల మధ్య లోపాయికారీ బంధం ఉందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయమని, ఓటర్లు ఆశీర్వదించాలన్నారు. ఘసిరామ్ భారీ ఆధిక్యతతో గెలిపించాలన్నారు.

మాట్లాడుతున్న నిరంజన్. పక్కన భక్తచరణ్, ఘసిరామ్

మేనిఫెస్టో విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:30 గంటలకు సంధ్యా హారతి. **- న్యూస్‌టుడే, రాయగడ**

మహాలక్ష్మి అమ్మవారికి వెండి కిరీటం

వెండి కిరీటంతో మహాలక్ష్మి అమ్మవారు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం జగన్నాథ మందిర ప్రాంగణంలో మహాలక్ష్మి అమ్మవారికి వెండి కిరీటం భక్తులు బహూకరించారు. ఉత్కళీయుల మార్గశిర గురువారం సందర్భంగా అమ్మవారికి భక్తులు ఇచ్చిన విరాళాలతో కిరీటం, 108 వెండి పూలు చేయించి అలంకరించారు. వెండిపూలతో పూజలు చేశారు. ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: కార్తికపౌర్ణమి మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గోపాల్‌పూర్ తీర సంబరాల వేదికపై జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. కొరాపుట్ గిరిజన సంస్కృతికి అద్దంపట్టే ధింసా నృత్యం, జగన్నాథుని మహిమను చాటే 'ప్రిన్స్' నృత్య కళాకారుల ప్రదర్శన, కాళీమాత ఉగ్రతాండవం, ఇతర కార్యక్రమాలు అలరించాయి. చలన చిత్ర నేపథ్య గాయకుడు కుల్దీప్ పట్నాయక్ మ్యూజికల్ నైట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జగన్నాథ మహిమలు చాటేలా...

కాళీమాత తాండవ నృత్యం

కార్తిక పౌర్ణమి విశిష్టత తెలిపే ఒడిస్సీ నాట్యం

'సహస్ర దీపాలంకరణ' శోభ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న '67వ వార్షిక అష్టోత్తర శత సహస్ర నామార్చనా మహోత్సవాలు' బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి. రాత్రి దేవస్థానం ఆవరణలోని మండపంలో స్వామికి నిర్వహించిన 'సహస్ర దీపాలంకరణ' సేవ భక్తులకు కనువిందు చేసింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఆత్మకూరి అప్పల నరసయ్య శ్రేష్ఠి ఆయా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శ్రీభూదేవి సమేత వేంకటేశ్వరునికి పూజలు చేస్తున్న వేద పండితులు

పటిష్ఠ చర్యలతో సజావుగా దర్శనాలు

తరాతరిణి దర్శనానికి వచ్చిన భక్తుల రద్దీ నియంత్రణకు బారికేడ్ వ్యవస్థ (పాత చిత్రం)

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మికతతో ప్రసిద్ధ మందిరాలు.. ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. విశేష రోజుల్లో భక్తుల సమాగమాన్ని ఎవరూ ఆపలేరు. భారీగా తరలి వచ్చే భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోకుంటే జరిగే దారుణాలు తీవ్రంగా ఉంటాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి మందిరంలో శనివారం జరిగిన తొక్కిసలాటే ఇందుకు ఉదాహరణ. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించగా, భారీగా భక్తులు తరలివచ్చే మందిరాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భద్రత ఇప్పుడు చర్చనీయాంశమైంది.

లక్షలాది భక్తుల సమాగమం

గంజాం జిల్లా వాసుల ఆరాధ్య దైవం మా తరాతరిణి శక్తిపీఠంలో ఏటా జరిగే చైత్ర మంగళవారాల యాత్రకు లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. జిల్లా శక్తిపీఠం యంత్రాంగాలు భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతోంది. రత్నగిరి కొండపై కొలువైన దేవతామూర్తుల దర్శనానికి రోడ్డు మార్గం, 999 మెట్ల దారి, రోప్ వేలున్నాయి. చైత్రోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో తరలి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని, యంత్రాంగం కొండ కిందనే వారి వాహనాల పార్కింగులకు మూడు వేర్వేరు ప్రాంతాలు గుర్తిస్తుంది. కొండపైకి భక్తులు రాకపోకలు సాగించేందుకు యంత్రాంగమే ప్రైవేటు బస్సు సేవల్ని అందుబాటులోకి తెస్తుంది. దీంతో భక్తులంతా మెట్లదారి, రోప్ వేతోపాటు రోడ్డు మార్గం మీదుగా ఆయా బస్సుల్లోనే రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా కొండపై భక్తుల రద్దీని నియంత్రించేందుకు, అంతా సజావుగా దేవతామూర్తుల్ని దర్శనం చేసుకునేలా పటిష్ఠ బారికేడ్ వ్యవస్థ ఏర్పాటు చేసి, భారీగా పోలీసులు, స్వచ్ఛంద కార్యకర్తల్ని నియమిస్తున్నట్లు శక్తిపీఠం కార్యనిర్వహణాధికారి తిరుమలకుమార్ రెడ్డి ఆదివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. నాలుగు లేదా ఐదు మంగళవారాలు జరిగే చైత్ర యాత్రకు ఎన్ని లక్షల మంది వచ్చినా, రద్దీ నియంత్రణను సమర్థంగా నిర్వహించేందుకు ముందస్తు సిద్ధంగా ఉంటున్నామని ఆయనన్నారు. బ్రహ్మపుర శివారున 16వ నెంబరు జాతీయ రహదారి సమీపాన పొంచుమాలో మర్రి చెట్టు తొర్రలో వెలిసిన స్వయం భూ గణపతి మందిరానికి వినాయక చవితి రోజు వేలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. ఒడిశాతోపాటు పొరుగున శ్రీకాకుళం జిల్లా నుంచి వేలాదిగా భక్తులు గణనాథుని దర్శించుకునేందుకు వస్తుంటారు. అక్కడా రద్దీ నియంత్రణ, తొక్కిసలాట జరగకుండా బ్రహ్మపుర పోలీసు జిల్లా యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటోంది. ఫలితంగా వేలాదిగా వస్తున్న భక్తులు ఎటువంటి తోపులాట లేకుండా సజావుగా దేవతామూర్తులను దర్శించుకుంటున్నారు.

వృద్ధులు, దివ్యాంగుల భద్రతకు ప్రత్యేక చర్యలు

బ్రహ్మపురలోని పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రస్తుతం ప్రతిరోజు ఉదయం స్వామి వారి నిజ పాద దర్శన సేవ జరుగుతోంది. దీన్ని దర్శించుకునేందుకు ప్రతిరోజు ఉదయం వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. బుధవారం కార్తిక పౌర్ణమి వరకూ ఈ పూజలు జరుగుతుండగా, రానున్న మూడు రోజులూ భక్తుల తాకిడి మరింత అధికంగా ఉంటుంది. దీంతో భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ఠమైన బారికేడ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు వంద మందికిపైగా స్వచ్ఛంద కార్యకర్తలు సేవలు అందిస్తున్నారని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త కుటుంబ సభ్యులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. దైవ దర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు శీఘ్ర దర్శనం కల్పిస్తున్నామని, వారు కూర్చునేందుకు మందిరం ఆవరణలో కుర్చీలు కూడా వేసి ఉంచామన్నారు. మందిరం నుంచి బయటకు వెళ్లేందుకు ప్రధాన ద్వారంతోపాటు మరో ద్వారం కూడా ఉందని, దీంతోపాటు ఉత్తర ద్వారం కూడా అత్యవసర పరిస్థితుల్లో తెరిచేందుకు సిద్ధం చేశామని వారు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఫారెస్టర్ మృతి

గుప్తప్రసాద్ (పాతచిత్రం)

నవరంగపూర్, న్యూస్‌టుడే: భారతమాల రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. నవరంగపూర్ జిల్లా పపదహండి ఐఐసీ మనోజ్‌కుమార్ బెహరా తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మర్‌కోట్ సమితి తెప్పగూడ గ్రామానికి చెందిన జోరిగావ్ ఫారెస్టర్ గుప్తప్రసాద్ మహంతి(54), ఉమ్మర్‌కోట్ ఫారెస్టర్లు కామక్ష ప్రసాద్ స్వయి, తనూజ్‌కుమార్ పరిచ్ఛా గురువారం కారులో ఉమ్మర్‌కోట్ సమితి జి.ఉదయగిరిలో జరుగుతున్న శిక్షణ శిబిరానికి వెళ్తున్నారు. బొరిగుమ్మ నుంచి రాయ్‌ఘర్‌కు వెళుతున్న వ్యాను పపదహండి ఠాణా పరిధిలో డెంగాగూడ వద్ద ఢీకొన్నాయి. అందులో ఉన్న ముగ్గురితో పాటు వ్యాను చోదకుడు అన్వేష్ మండల్ కూడా గాయపడ్డారు. నలుగురిని నవరంగపూర్‌లో జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. అప్పటికే గుప్త ప్రసాద్ మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. కామక్ష, తనూజ్ పరిస్థితి విషమించటంతో మొదట కొరాపుట్, ఆ తరువాత విశాఖపట్నం ఆసుపత్రులకు తరలించారు.

జయడోల్కియాను గెలిపించండి: గంజాం ఎమ్మెల్యేలు

ప్రచారం చేస్తున్న బ్రహ్మపుర, దిగపొహండి ఎమ్మెల్యేలు అనిల్ కుమార్, సిద్ధాంత్ మహాపాత్ర్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: నువాపడ ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి కోసం గంజాం జిల్లా ఎమ్మెల్యేలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఆ నియోజకవర్గంలో తరబొడ పంచాయతీలోని గ్రామాల్లో బుధవారం రాత్రి బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, దిగపొహండి ఎమ్మెల్యే సిద్ధాంత్ మహాపాత్ర్‌లు పాదయాత్రలు నిర్వహించి, భాజపా అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

రాష్ట్ర ఖోఖో, స్విమ్మింగ్ పోటీలకు గంజాం బాలబాలికల జట్లు

బ్రహ్మపుర క్రీడలు: కేంఝర్, సంబల్‌పూర్‌లలో జరగనున్న రాష్ట్రస్థాయి పాఠశాలల ఖోఖో, స్విమ్మింగ్ పోటీలకు గంజాం జిల్లా బాలబాలికల జట్లు సిద్ధమయ్యాయి. ఈ మేరకు జిల్లా అండర్-14, 17 బాలబాలికల జట్లు బుధవారం రాత్రి పోటీలకు బయలుదేరి వెళ్లినట్లు జిల్లా వ్యాయామ విద్యాధికారి భగీరథ స్వయిన్ గురువారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. జిల్లాలో వివిధ సమితుల పాఠశాలల నుంచి ఎంపిక చేసిన బాలలను పోటీలకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఇరు జట్లతో కోచ్, మేనేజర్లుగా గీతి ముగ్దా సింగ్, బనితా ఘడెయి, బినోద్ కుమార్ బెహరా వెళ్లారు.

పోటీలకు ఎంపికైన బాలబాలికల జట్టు. చిత్రంలో కోచ్, మేనేజరు

ప్రతిభ చాటిన ఓం టీ ముండె, శ్రేయాంస్

ఓం టీ ముండె

శ్రేయాంస్ భరద్వాజ్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్‌లో జరుగుతున్న సీకే నాయుడు ట్రోఫీ (అండర్-23) ఎలైట్ గ్రూప్-బి క్రికెట్ టోర్నీలో రాష్ట్ర యువ క్రికెటర్లు ప్రతిభ చాటుకున్నారు. కటక్‌లోని గురుడిచి హటియా ఎంజీఎం స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ మైదానంలో బుధవారం నిర్వహించిన మ్యాచులో విదర్భ (మహారాష్ట్ర) జట్టుతో ఒడిశా జట్టు తలపడింది. ఇందులో విదర్భ జట్టు క్రీడాకారులు 87 పరుగుల తేడాతో ఒడిశా క్రీడాకారులను ఓడించారు. ఈ మ్యాచులో బ్యాటింగ్‌లో రాష్ట్ర క్రీడాకారులు ఓం టీ ముండె 98 పరుగులు, శ్రేయాంస్ భరద్వాజ్ 75 పరుగులు చేసి తమ నైపుణ్యం చాటుకున్నారు. టోర్నీలో భాగంగా రాష్ట్ర జట్టు వచ్చే ఏడాది 2026 జనవరిలో సంబల్‌పూర్‌లో జరగనున్న మరో మ్యాచులో హరియాణ జట్టుతో తలపడనున్నట్లు ఒడిశా క్రికెట్ సంఘం (ఓసీఏ) రిఫరీ రజనీకాంత్ రెడ్డి గురువారం సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

(c) eenadu

రాగుల దినోత్సవంలో కలెక్టర్

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్, వ్యవసాయ విభాగ అధికారి గోకులచంద్ర ప్రధాన్

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో గురువారం రాగుల దినోత్సవం నిర్వహించారు. 2022 నుంచి ప్రతి మార్గశిర మాసంలో మొదటి గురువారం రాగుల దినోత్సవం జరిపేందుకు నిర్ణయించారు. ఆ సందర్భంగా గురువారం రాగుల దినోత్సవంలో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏటా 2.5 లక్షల ఎకరాల్లో రాగులు సాగు చేస్తున్నారని, రాగుల్లో పోషక విలువలు మెండుగా ఉన్నాయని, ప్రతిఒక్కరూ రాగులను రోజువారీ వాడకంలో భాగం చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ విభాగాధికారి గోకులచంద్ర ప్రధాన్ రాగుల వాడకంపై విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎన్‌సీసీ శిబిరం ప్రారంభం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ పట్టణం మోడల్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జయపురానికి చెందిన ఎన్‌సీసీ 15 బెటాలియన్ 10 రోజుల శిబిరం గురువారం ప్రారంభమైంది. శిబిరంలో కొరాపుట్, రాయగడ, మల్కాన్‌గిరి, పూరీ, బ్రహ్మపురం, భువనేశ్వర్ జిల్లాలకు చెందిన 566 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. ఐక్యత, క్రమశిక్షణ, శారీరక, మానసిక ఆరోగ్యం, సామాజిక విలువలపై శిక్షణ ఇవ్వనున్నారు. నవరంగపూర్ అగ్నిమాపక శాఖ ప్రకృతి వైపరీత్యాల సమయంలో తమను తాము, ఇతరులను ఎలా రక్షించుకోవాలో శిక్షణ ఇచ్చారు. సైబర్ నేరాలపై, అవినీతి వ్యతిరేకతపై క్యాడెట్లకు అవగాహన కల్పించారు. లెఫ్టినెంట్ కమాండెంట్ పృథ్వీరంజన్‌దాస్ నేతృత్వంలో శిబిరం జరిగింది.

శిబిరంలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

అంగన్‌వాడీ కేంద్రం బయట ఆందోళన

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మానిగావ్ పంచాయతీ ముష్పాల అంగన్‌వాడీ కేంద్రం వద్ద పిల్లలు, మహిళలు, గర్భిణులు గురువారం ఆందోళన చేశారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం, గర్భిణులకు, బాలింతలు, చంటిపిల్లల తల్లులకు వారం రోజులకు మూడు గుడ్లు, పిల్లలకు ఐదు గుడ్లు సరఫరా చేయాల్సి ఉంది. కానీ అంగన్‌వాడీ కార్యకర్త నిరామయి సరఫరా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సీడీపీవో డా. పుష్పాంజలి పట్నాయక్ మాట్లాడుతూ అతి త్వరలో కేంద్రం పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు, పిల్లలు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భజన

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ అయ్యప్ప సేవా సంఘం తరఫున గుప్తేశ్వర బాబా, వైద్యనాథ్ మందిర ప్రాంగణంలో అయ్యప్ప ఉత్సవం, అగ్నిపూజ బుధవారం రాత్రి ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. భజనలో 300కు పైగా రుత్విజులు, 2,000 మంది భక్తులు పాల్గొని అయ్యప్ప కీర్తనలు పాడుతూ ఉత్సాహంగా భజన, అగ్నిపూజలో పాల్గొన్నారు.

భజనలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

వేడుకగా దియాలీ ఉత్సవం

గిరిజన సంప్రదాయ దియాలీ ఉత్సవంలో పాల్గొన్న అతిథులు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కొరాపుట్‌లో దియాలీ ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. అవిభక్త కొరాపుట్ జిల్లాల్లో జీవనం సాగిస్తున్న పలు గిరిజనుల సంస్కృతిలో దియాలీ ఉత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. జిల్లా కేంద్రంలో పలు గిరిజన జాతుల వారు కలిసి ఈ వేడుకలు జరుపుకొన్నారు. ముఖ్యఅతిథిగా పురపాలక అధ్యక్షుడు లలాట రంజన్‌సెరి పాల్గొన్నారు.

గుణుపురంలో భీముడికి పూజలు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురంలో మహాభారతంలో ప్రత్యేకత కలిగిన భీమసేనుడికి పూజలు చేసి మహిళా భక్తులు విశిష్టత చాటుకున్నారు. మార్గశిర మాసం ప్రారంభం కావడంతో గురువారం కొర్పు వీధి త్రినాథ మందిరం ప్రాంగణంలో భీముడికి పూజలు చేశారు. వంశధార నది ఒడ్డున ఇసుకతో భీముడు బొమ్మ చేసి పూజించారు.

పూజలో పాల్గొన్న మహిళా భక్తులు

రామకృష్ణ మిషన్ కొత్తశాఖ ఏర్పాటు

పూజలో పాల్గొన్న సుబిరానందజీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఘటాల్ శ్రీ రామకృష్ణ సేవాశ్రమం ఇప్పుడు రామకృష్ణ మిషన్ పేరున అభివృద్ధి చేశారు. ఘటాల్ శ్రీరామకృష్ణ మఠంతో అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి స్వామి సుబిరానందజీ మహారాజ్ హాజరయ్యారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గోపాల్‌పూర్‌లో సముద్రునికి 130వ హారతి

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: విశ్వశాంతి ధ్యేయంగా గంజాం జిల్లా యంత్రాంగం, గోపాల్‌పూర్ శ్రీజగన్నాథ చేతన చైతన్య సమితి సహకారంతో కార్తీకపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని బుధవారం రాత్రి స్థానిక స్వర్గద్వార తీరంలో 130వ సముద్రహారతి కార్యక్రమం జరిగింది. జిల్లా పాలనాధికారి వి.కీర్తివాసన్, ఇతర ఉన్నతాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

సాగరునికి హారతిస్తున్న భక్తులు

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: 132/33 కేవీ వార్డిక్ గ్రిడ్ మరమ్మతుల కారణంగా గజపతి జిల్లాలోని పర్లాఖెముండి పట్టణంతో పాటు గుసాని, కాశీనగర్, గుమ్మ, రాయగడ సమితుల్లో ఈనెల 8వ తేదీ శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని అధికారులు తెలిపారు.

అన్నపూర్ణ మందిరం నిర్మాణానికి సహకరిస్తాం

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం శివారులో ఉన్న అన్నపూర్ణ మందిరం శిథిలావస్థలో ఉందని కలెక్టర్‌కు స్థానికులు వినతులు గతంలో అందజేయడంతో స్పందించిన కలెక్టర్ మందిరంలో పరిశీలించి చర్చించి తప్పకుండా చర్యలు చేపడతామని అన్నారు. మందిర పునర్నిర్మాణానికి చేపట్టేందుకు చర్యలు చేపడతామని అన్నారు.

అన్నపూర్ణ మందిరంలో కలెక్టర్, ఇతరులు

పర్లాఖెముండిలో వైద్య శిబిరం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: భీమ బోయ్ భిన్నక్ష్యమా సమర్థ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధులకు పురపాలక శాఖ ఆధ్వర్యంలో పర్లాఖెముండి పట్టణంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణ వాసులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు 200 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పురపాలక ఉపాధ్యక్షుడు లెంక మధు మాట్లాడుతూ దివ్యాంగుల పత్రం, పింఛను పత్రాలు, బస్సు పాసులు చేసుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరం ద్వారా అర్హులను గుర్తించి ఈ పథకంలో చేర్చుతామన్నారు. పురపాలక అధ్యక్షురాలు నిర్మల శెరి, జిల్లా సామాజిక భద్రత శాఖ అధికారి ఎల్.సంతోష్‌కుమార్, జిల్లా అదనపు వైద్యాధికారి, ఎముకుల కీళ్ల వైద్య నిపుణులు సంతును కుమార్ పాఢి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి చికిత్స చేస్తున్న వైద్యుడు సంతును కుమార్ పాఢి

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత అవసరమని లక్ష్మీపూర్ ఎస్‌డీపీఓ మనోజ్ కుమార్ బెహరా అన్నారు. లక్ష్మీపూర్ పోలీసుల ఆధ్వర్యంలో సంగన్న ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అధికారి మనోజ్ పాల్గొని సైబర్ మోసాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డీఎస్పీ పుష్పాంజలి నింగి పాల్గొని సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయో వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాట్లాడారు. ఠాణా అధికారిని సుకుని సాహు అధ్యక్షతన నారాయణ పట్టణం ఠాణా అధికారి ప్రమోద్‌కుమార్ నాయక్, కకిరిగుమ్మ అధికారి సునీల్‌కుమార్ సాహు తదితరులు పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చైతన్య ర్యాలీ నిర్వహించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

సీనియర్ బిజద నేత కన్నుమూత

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పపదహండికి చెందిన మాజీ సమితి అధ్యక్షుడు, సీనియర్ బిజద నేత సోమనాథ్ బిసోయి(83) జిల్లా ప్రధానాసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఎమ్మెల్యే మనోహర్‌రంధారి, మాజీ ఎంపీ రమేష్‌చంద్ర మాఝి, మాజీ మంత్రి పరమాపూజారి, మాజీ ఎమ్మెల్యే సదన్ నాయక్, జిల్లా అధికారులు నివాళులర్పించారు.

సోమనాథ్ బిసోయి (పాతచిత్రం)

భాజపా అభ్యర్థిని గెలిపించండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నువాపడ అసెంబ్లీ నియోజకవర్గంలోని జయడోల్కియాను భారీ మెజార్టీతో గెలిపించాలని పర్లాఖెముండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి ధర్మబండ పంచాయతీలోని కుద్దిపూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఓటర్లను ఉద్దేశించి నారాయణరావు మాట్లాడుతూ దివంగత నేత తనయుడు జయడోల్కియాను గెలిపిస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, బిజద హయాంలో అభివృద్ధి శూన్యమని... భాజపాతోనే దేశం, రాష్ట్రం, గ్రామాలు అభివృద్ధి ప్రగతి బాటలోకి నడుస్తాయని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావు

సీడ్ గర్ల్‌కు సన్మానం

జయపురం, న్యూస్‌టుడే: మండియా దివస్ సందర్భంగా కొరాపుట్ పాలనాధికారి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో బొయిపరిగూడకు చెందిన సీడ్ గర్ల్ హర్షిత ప్రియదర్శినిని సన్మానించారు. పాలనాధికారి మనోజ్ సత్యవాన్ హర్షితకు జ్ఞాపికను అందజేశారు. అంతరించిపోతున్న వరి, రాగుల విత్తనాలు సేకరించి, వాటిని రైతులకు అందజేస్తూ రేపటి తరం కోసం భద్రపరిచే ప్రయత్నం చేస్తున్నందుకు హర్షితను అభినందించారు.

హర్షితకు జ్ఞాపిక అందజేస్తున్న పాలనాధికారి మనోజ్

విక్రయాల నియంత్రణకు బారికేడ్లు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో పైవంతెనను ఆనుకొని ఉన్న రహదారిలో కూరగాయల విక్రయాల నియంత్రణకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ పరిసరాల్లో కూరగాయలు, పండ్లు, ఇతరత్రా విక్రయాలను తాత్కాలికంగా నిషేధిస్తూ పురపాలక సంస్థ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొంతమంది చిరు వ్యాపారులు వీటిని ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో గురువారం సిబ్బంది ఆయాచోట్ల విక్రయాల నిషేధం అంటూ బ్యానర్లు ఏర్పాటు చేశారు.

పైవంతెన పక్కన బారికేడ్లను కడుతున్న పురపాలక సిబ్బంది

బోధన మెటీరియల్స్ విడుదల

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కొరాపుట్‌లో స్థానిక సద్భావన సభాగృహంలో గురువారం జిల్లా ప్రభుత్వ పాఠశాలలో నూతన బోధన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇకపై జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో బోధన రెండు భాషల్లో నిర్వహిస్తారని ప్రాంతీయ భాషతో పాటు ఆంగ్లంలో కూడా బోధన సాగుతుందని జిల్లా విద్యా విభాగాధికారి చమేలీ మజుందార్ అన్నారు. అనంతరం రెండు భాషల్లో బోధనపై అవగాహన కల్పించారు. బోధన మెటీరియల్స్ విడుదల చేశారు.

మెటీరియల్స్ విడుదల చేసిన విద్యా విభాగాధికారి చమేలీ మజుందార్

ఎస్ఐఆర్ ఫారాల అందజేత

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణంలో బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు అందజేస్తున్నారు. బీఎల్‌ఓ టి.వెంకటేశ్వరరావు 2021 ఓటర్ల జాబితా పేర్లు 2025 జాబితాతో సరిపోల్చి రెండింటిలో పేర్లు గల వారికి ఈ ఫారాలు అందజేస్తామని వారికి తగిన సూచనలు అందజేస్తామని తెలిపారు. డిసెంబరు నాలుగో తేదీ నాటికి జమ చేయాలని తెలిపారు. ఈ ఫారం నింపకపోతే పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు.

ఎస్ఐఆర్ ఫారం అందజేస్తున్న బీఎల్‌ఓ

తహసీల్దారుకు వినతి అందజేత

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని రాయ్‌ఘర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఆదివాసీ సంస్కృతి భవనం నిర్మించాలని, గురువారం జనజాతి బికాస్ పరిషత్ తరఫున తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో నిధులు మంజూరయ్యాయి కానీ స్థలం గుర్తించలేదు. సమితిలో ఆదివాసీ పద్ధతిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కష్టదాయకంగా ఉంటుందని పరిషత్ అధ్యక్షుడు సువర్ణగండ్, కోశాధికారి నరసింహ జాని తదితరులు లేఖలో పేర్కొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పరిషత్ సభ్యులు

సర్దార్ వల్లభ్ జయంతిపై సన్నాహక సమావేశం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి వారోత్సవాలు శనివారం గజపతి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్ మధుమిత అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ భవనంలో గురువారం జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పటేల్ తన నైపుణ్యం బలంతో దేశాన్ని సంక్షోభం నుంచి కాపాడారని, ఆయన దేశాన్ని ఐక్యంగా ఉంచారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర ప్రముఖమైనదన్నారు. ఈనెల 8వ తేదీ(శనివారం)న పట్టణంలోని గజపతి క్రీడా మైదానం ప్రాంగణం నుంచి బాలుర ఉన్నత పాఠశాల కూడలి అనంతరం తిరిగి క్రీడా మైదానం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపడతామని వివరించారు. అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ అనూప్ పండా, జిల్లా విద్యా శాఖ అధికారి మాయధర్ సాహు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మధుమిత

సీఏ పరీక్షల్లో సత్తా చాటిన తెలుగు యువకుడు

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో గాంధీనగర్ రెండో వీధికి చెందిన వి. నవీన్‌పట్నాయక్ సీఏ ఫైనల్ పరీక్షల్లో సత్తా చాటారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) సెప్టెంబరు నెలలో నిర్వహించిన ఫైనల్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. తొలి ప్రయత్నంలోనే ఘన విజయం సాధించినట్లు నవీన్ తండ్రి శివకుమార్ పట్నాయక్ గురువారం తెలిపారు. ఫైనాన్స్, అకౌంటింగ్, కార్పొరేట్ గవర్నెన్స్ విభాగాల్లో పనిచేయాలని ఉందని నవీన్ వెల్లడించారు.


వి.నవీన్‌పట్నాయక్

రాయగడలో కానిస్టేబుల్ మృతి

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా శేషకల్ పోలీసుస్టేషన్ పరిధి పితామహల్ రహదారి పక్కన పడి ఉన్న మృతదేహాన్ని గురువారం పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు ఒడిశా సహాయక పోలీసు వాహిని విభాగం శేషకల్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్ గౌరీప్రసాద్ తాడంగి(45)గా గుర్తించారు. బుధవారం రాత్రి డ్యూటీ చేసి గురువారం ఉదయం రాయగడ వెళుతున్న సమయంలో అస్వస్థతకు గురై ఉండవచ్చని తెలిపారు. మృతదేహాన్ని రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

గౌరీప్రసాద్ తాడంగి

నదిలో మృతదేహం లభ్యం

జయపురం, న్యూస్‌టుడే: చేపలు పట్టేందుకు వెళ్లిన కొందరికి నదిలో మృతదేహం తేలుతూ కనిపించడంతో వారు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఐఐసీ అశ్వినికుమార్ పట్నాయక్ తెలిపిన వివరాల మేరకు.. కొరాపుట్ జిల్లా కుంద్రా సమితి లిమా పంచాయతీ చంద్ర పాడియాగూడ గ్రామంలో ఉన్న కురులు నదిలో మృతదేహాన్ని స్థానికులు చూసి అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతుడు అదే గ్రామానికి చెందిన బలరామ్ పాలిగుడియా(48)గా గుర్తించారు. నదిలో చేపలు పట్టేందుకు బుధవారం సాయంత్రం వెళ్లి తిరిగి రాలేదు. గురువారం ఉదయం నదిలో తేలుతూ కనిపించాడు. శవపరీక్షల అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పొలాల్లో విద్యుత్తు తీగలు.. ముగ్గురి అరెస్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ సమీపం ఆలిగాంలో వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు అమర్చిన నేరంపై పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఠాణా అధికారిని అనితా కుజుర్ అందించిన వివరాల ప్రకారం.. ఆలిగాం గ్రామ సమీపంలో జంతువుల కోసం విద్యుత్తు తీగలు అమర్చగా ఇటీవల ఘాటగుడకు చెందిన సంజయ్ బోడో నాయక్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులు కేసును నమోదు చేసి విద్యుత్ తీగలు అమర్చిన నేరంపై ఆలిగాంకు చెందిన దాశరథి జయపురియా, మోహన్ కోరా, కుమార్ తకిరీలను అరెస్టు చేసి గురువారం కోర్టుకు తరలించారు.

అరెస్టయిన వ్యక్తులు

అక్రమ ఆయుధ ముఠా గుట్టురట్టు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అక్రమ ఆయుధాల ముఠా గుట్టును రట్టు చేసిన బాలేశ్వర్ పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అదనపు ఎస్పీ దేబజ్యోతిదాస్ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. నిందితులు బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల నుంచి ఆయుధాలను తెచ్చి స్థానికంగా విక్రయిస్తున్నారు. పట్టుబడిన నిందితులు శంతను దాస్ అలియాస్ మున్నా, అమితాబ్ ద్వివేది, మనోజ్‌కుమార్ భుయాన్‌లుగా గుర్తించారు. వీరి నుంచి నాలుగు పిస్తోళ్లు, బుల్లెట్లు తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిలో మున్నా మాస్టర్ మైండ్‌గా వ్యవహరిస్తూ, రెమునా ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారికి ఆయుధాలు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న కోణంలో విచారణ కొనసాగుతోందని దాస్ వెల్లడించారు.

పోలీసులకు పట్టుబడిన నిందితులు

జయపురంలో వరుస చోరీలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో పెరుగుతున్న చోరీలు గుబులు పుట్టిస్తున్నాయి. తాళం వేసిన ఇళ్లను దుండగులు టార్గెట్ చేస్తున్నారు. కార్తికపౌర్ణమి సందర్భంగా తెలిగూడ ప్రాంతం లక్ష్మీ నారాయణ నగర్‌కు చెందిన భాస్కర్ భుయి, పంపుణి పంచాయతీ మౌళి భట్టా ప్రాంతానికి చెందిన పూర్ణచంద్ర బాగ్ కుటుంబాలతో కలిసి ఆలయాలకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి తమ ఇళ్లల్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాస్కర్ ఇంట్లో రూ.35 వేలు నగదు, 38 తులాల బంగారు ఆభరణాలు, పూర్ణచంద్ర ఇంట్లో 8 తులాల బంగారం, ఇతర గృహోపకరణాలు చోరీ అయ్యాయి. ఎస్‌డీపీఓ పార్థజగదీష్ ఆదేశాల మేరకు ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ దర్యాప్తు ప్రారంభించారు.

విజిలెన్స్ వలలో అధికారి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంఝర్ జిల్లా సామాజిక సంక్షేమశాఖ అధికారి బిప్లవ్ కేశవ్‌సాహు గురువారం విజిలెన్స్ వలకు చిక్కారు. ఒక ఎన్‌జీఓ సంస్థకు చెందిన వ్యక్తి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటూ అధికారులకు చిక్కారు. సాహుని కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని పలు ప్రాంతాల్లో జనావాసాలకు సమీపంలో మేటలు వేసిన చెత్తకుప్పలకు పారిశుద్ధ్య సిబ్బంది నిప్పు పెడుతున్నారు. దీంతో వివిధ రకాల వ్యర్థాలు మంటల్లో దగ్ధమవుతూ దట్టంగా వెలువడుతున్న పొగతో పరిసరాల్లో ఉంటున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం సాయంత్రం స్థానిక శాస్త్రినగర్-ప్రేమనగర్ ఏడో లైనుకు అనుసంధానంగా ఉన్న మార్గంలోని చెత్తకుప్పలకు నిప్పు పెట్టడంతో మంటలు ఎగసిపడుతూ నల్లటి పొగ కమ్ముకుంది. దీంతో ఊపిరి తీసుకునేందుకు ఇబ్బందిగా ఉంటోందని పరిసరాల్లో ఉంటున్న వారు వాపోయారు.

చెత్తకుప్పపై ఎగసిపడుతున్న మంటలు

జన జాతీయ గురుదేవ్ దివస్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: భగవాన్ బిర్సాముండా జయంతిని పురస్కరించుకొని ఖరగ్‌పూర్ డివిజన్ కల్చరల్ అసోసియేషన్ పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు గురువారం రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. జన జాతీయ గౌరవ్ దివస్‌గా పాటించిన ఈ కార్యక్రమంలో వీధి నాటకాలు మిక్కిలి ఆకర్షించాయి.

వీధి నాటక ప్రదర్శన

హక్కులపై అవగాహన అవసరం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా గురువారం కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

ఇల్లెందు, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న పలువురిని పోలీసులు గురువారం అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. సీఐ టి.సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్, నల్గొండ, ఒడిశాకు చెందిన పలువురు కారు, రెండు ద్విచక్ర వాహనాల్లో ఒడిశా నుంచి 19.872 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కరెంట్ ఆఫీసు ఏరియాలో సీఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. గంజాయి తరలిస్తున్న హైదరాబాద్‌కు చెందిన నక్క నాగప్రదీప్, ఎస్.ప్రభు, వి.నరసింహా సాయికిరణ్, నల్గొండకు చెందిన ఎస్.హనుమంతు, ఆవుల నవీన్, సీహెచ్ సాయికుమార్‌లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన నూకరాజు, హైదరాబాద్‌కు చెందిన పవన్, విజయ్‌కుమార్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత మార్కెట్‌లో గంజాయి ధర రూ.9,93,600 ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై హసీనా, సిబ్బంది బాలు, రవి తదితరులు ఉన్నారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

EENADU Classifieds
FINANCIAL SERVICES
ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

అలరించిన శాస్త్రీయ నృత్యాలు

కార్తిక పౌర్ణమి వేడుకల్లో భాగంగా స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సాగాయి. దీపోత్సవాలు తిలకించేందుకు, పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన వారిని బుధవారం రాత్రి కూచిపూడి, భరతనాట్య కళాకారులు అలరించారు. వెంకటేశ్వర డాన్స్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నాగురుస్వామి, జయలక్ష్మి పర్యవేక్షణలో 30 మంది కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. 'మహాగణపతిం..' కీర్తనతో ప్రారంభించి, 'గోవిందాశ్రిత..', 'అయిగిరినందిని..' 'ఏమి పరిమళం..' తదితర కీర్తనలు, పాటలకు అనుగుణంగా నృత్యం చేయడంతోపాటు ఢమరుక నృత్యంతో ఆకట్టుకున్నారు. వీరిని ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

క్రీడా దుస్తుల వితరణ

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు గురువారం జిల్లా బాలబాలికల జట్లు పలాస నుంచి బాపట్ల జిల్లా చీరాల పయనమయ్యాయి. వీరికి పలాస మైదానంలో జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడాకారుడు సిద్దార్థ తల్లి బొమ్మాళి రోహిణి క్రీడా దుస్తులు వితరణగా అందించారు. రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు తవిటయ్య, జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్‌కుమార్, జోగారావు, మొదటి జోన్ వ్యాయామోపాధ్యాయ సంఘ కార్యదర్శి గజేంద్రరావు పాల్గొన్నారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరగనున్న ఈ పోటీలకు కోచ్, మేనేజర్లుగా బి.తిరుమలరావు, బి.మహేష్, ఎల్.దిలీప్ వ్యవహరించనున్నారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బెజ్జిపుట్టుగలో వెలసిన నీలమణి దుర్గ ఆలయం 21వ వార్షికోత్సవాన్ని గురువారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం సంగీత భజన ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, తెదేపా మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు, కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పిల్లల పనులూ పూర్తి చేయరా..?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాల పరిస్థితి ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. గత తెదేపా హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వీటికి పెద్దపీట వేసింది. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి గురించి పట్టించుకోలేదు. దీంతో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

● నియోజకవర్గంలో చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు లేకపోవడం అద్దె భవనాలతో ఒకే చోట రెండు నుంచి మూడు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు దూరంగా ఉండడంతోపాటు రహదారి దాటడం, చిన్న గదుల్లో ఉండటం తదితర కారణాలతో పిల్లలను పంపించడానికి ఆసక్తి చూపడం లేదు. మరికొంతమంది పిల్లలను కార్యకర్తల సాయంతో తీసుకెళ్తున్నా సదుపాయాలు లేకపోవడంతో చిన్నారులకు ఇబ్బందులు తప్పడంలేదు.

నియోజకవర్గ వివరాలు

మండలం	మంజూరు	పూర్తి	శ్లాబ్ దశ	పునాది
ఇచ్ఛాపురం	15	2	7	6
కవిటి	9	2	5	2
కంచిలి	27	9	7	11
సోంపేట	23	12	7	4

శిథిలావస్థకు చేరుతున్న అంగన్‌వాడీ భవనాలు

● ఇచ్ఛాపురం మండలంలో 15 అంగన్‌వాడీ భవనాలు మంజూరవ్వగా వీటిలో డొంకూరు, అరకభద్ర పూర్తి చేశారు. లొద్దపుట్టి, జగన్నాథపురం, పి.శాసనాం, పెద్ద లక్ష్మీపురం, బూర్జపాడు, బూర్జపాడు-1, బెనుగానిపేటలో శ్లాబ్ దశలో నిలిచిపోయాయి. మిగిలినవి పునాది దశలో ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న వివిధ భవనాలు విషయమై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అందులో కొన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిపై మరోసారి అధికారులు దృష్టికి తీసుకెళ్లి భవనాలు పూర్తి చేసేలా సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.
– రాజేశ్వరి, సీడీపీవో, ఇచ్ఛాపురం

బూర్జపాడులో శ్లాబ్ దశలో అంగన్‌వాడీ భవనాలు

తవ్వారు.. రాళ్లతో వదిలేశారు..

– న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట ప్రధాన రహదారిని మరమ్మతుల పేరిట తవ్వి వదిలేయడంతో ప్రయాణికులు, స్థానికులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కంచిలి రైల్వే పై వంతెన నుంచి జింకిభద్ర వరకు రోడ్డు అధ్వానంగా తయారైంది. ఏళ్ల తరబడిగా నిర్వహణ లేకపోవడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. పలుచోట్ల మురుగునీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

★ వాహనాల రాకపోకలతోపాటు నడిచేందుకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తడంతో కొద్ది రోజుల కిందట కలెక్టర్ కవిటి మండలంలో పర్యటన సందర్భంగా సోంపేట మీదుగా వెళ్తారని సమాచారం ఉండటంతో అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా స్థానిక సావిత్రి నర్సింగ్‌హోమ్, తిరుమల థియేటర్, సోమేశ్వరాలయం, జామిఎల్లమ్మ గుడి తదితర కూడళ్ల వద్ద రోడ్డు తవ్వకాలు జరిపి చదును చేసి వదిలేశారు.

రాళ్లు తేలి అధ్వానంగా తయారైన సోంపేట ప్రధాన రహదారి

★ సోంపేట, కంచిలి, కవిటి, మందస మండలాల గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యావసరాలు, వైద్యం, విద్య ఇతర అంశాలకు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. వర్షం పడితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా గోతులైనా కప్పి ఉంటే ఈ స్థాయిలో రోడ్డుకు నష్టం జరిగేది కాదని అభిప్రాయపడుతున్నారు. ఎదురెదురుగా బస్సులు తారసపడితే అరగంటకు పైగానే రాకపోకలు నిలిచిపోతున్నాయని వాపోతున్నారు.

★ నాలుగు కి.మీ పరిధిలో రహదారి మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా చర్యలు తీసుకున్నప్పటికీ పనులు ముందుకు సాగలేదు. తర్వాత వర్షాలు పడటంతో అలానే నిలిచిపోయాయి. దీంతో రాళ్లు తేలియాడి సమస్య తీవ్రమైంది. దీనికి తోడు రోడ్డుపైనే పశువులు, కుక్కలు స్వైర విహారం చేస్తుండటంతో వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు.

★ దీనిపై ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్‌ను వివరణ కోరగా 'నెల రోజుల నుంచి గుత్తేదారుపై ఒత్తిడి తెస్తున్నాం. వర్షాలు, ఇతర సమస్యల మూలంగా పనులు నిలిచిపోయాయి. వారం రోజుల్లోగా బీటీ పనులు పూర్తి చేసి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామ'ని తెలిపారు.

వైభవంగా జలయాత్ర

కవిటిలో అగ్నికుల క్షత్రియులు ఆధ్వర్యంలో నిర్మించిన కాళీమాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, సింహద్వార ప్రతిష్ఠను శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గురువారం జలయాత్రను వైభవంగా నిర్వహించారు. కలశాలతో సముద్రతీరం నుంచి నీటిని తీసుకొచ్చి ఆలయ పరిసరాలను శుద్ధి చేసి అనంతరం ఇంటి ముంగిట కుంకాలుగా ఉంచి పూజలు చేశారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నేత్ర వైద్యసేవల పరిశీలన

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందుతున్న తీరును కేంద్ర వైద్య బృందంలోని సభ్యులు మూడు రోజులుగా పరిశీలిస్తున్నారు. గురువారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. నేత్ర వైద్యం అందిస్తున్న తీరును భవానీసింగ్, అంజలీశర్మ బృందం పర్యవేక్షించారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం ప్రజలకు అందుతున్న విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు నేత్ర వైద్యంలో ఉన్న పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు.

ముద్దుబిడ్డలకు మమకార సేవ

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం విజయనగరం వైద్యవిభాగం

తల్లిదండ్రుల జీవన శైలి.. ఆహారపు అలవాట్లు.. పౌష్టికాహార లోపం.. వెంటాడుతున్న రోగాలు.. తదితర కారణాలు పుట్టే బిడ్డలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో నవజాత శిశువులు ఇబ్బంది పడుతున్నారు. తక్కువ బరువుండడం, స్పందన లేకపోవడం తదితర సమస్యలు కనిపిస్తున్నాయి. వీరికి అండగా నిలిచేందుకు ఎస్‌ఎన్‌సీయూ విభాగాలు అండగా నిలిస్తున్నాయి. విజయనగరంలోని ఘోష, పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి.

ఏళ్లుగా..

ఘోషలో 2012 నుంచి ఉచిత సేవలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 20 పడకలున్నాయి. అత్యాధునిక పరికరాలతో వైద్యం అందిస్తున్నారు. ప్రతినెలా సుమారు 150 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. ప్రైవేటుగా అయితే రూ.వేలల్లోనే ముట్టజెప్పాల్సిన పరిస్థితి. మన్యంలో 2010లోనే ప్రారంభించారు. ఏటా 1400 మంది చేరుతున్నారు. రోజుకు 12 మందికి చికిత్స అందించేలా ఏర్పాట్లున్నాయి.

వీరికి సేవలు..

- బరువు తక్కువ పుట్టడం
- నెలలు నిండకపోవడం
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు
- హృద్రోగ సమస్యలు
- వినికిడి లోపం
- చూపు మందగించడం
- రక్తహీనత
- పౌష్టికాహార లోపం

సంవత్సరం	కేసులు
2024	3200
2025	2260

(జనవరి-అక్టోబరు)

అందుబాటులోని పరికరాలు..

- బేబీ వార్మర్లు(తగిన వేడిని అందిస్తాయి)- 52
- సి-పాప్‌లు(బిడ్డకు ఊపిరిస్తాయి)- 13
- వెంటిలేటర్లు(అత్యవసర సేవ)- 10
- ఫోటోథెరపీ(పచ్చకామెర్లను పారదోలేవి)- 24
- సిరంజ్ పంప్స్, ఇన్‌ఫ్యూజ్ పంప్స్ (మందులు అందించేవి)- 20, 23
- పల్స్ ఆక్సీమీటర్లు(స్థితిగతులు తెలుసుకునేందుకు)- 44
- మొబైల్ ఎక్స్‌రే (సమస్యలు గుర్తిస్తాయి)- 24
- ఇంక్యుబేటర్(అత్యవసర సేవ)- 11

నియోనాటల్ వాహనం..

★ లంగ్స్ మెచ్యూరిటీ కోసం రూ.10 వేల ఖరీదైన ఇంజెక్షన్ వేస్తారు ★ పుట్టినప్పటి నుంచి కోలుకునేంత వరకు బిడ్డను ఉంచొచ్చు. ఏడాది వరకు వైద్యులు పర్యవేక్షిస్తారు ★ ఆరు నెలల కింద 10కేఎల్ సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ యూనిట్‌ను ప్రారంభించారు. ★ అత్యవసరమైతే ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు నియోనాటల్ వాహనం ఉంది. ★ 24 గంటలూ సేవలు అందిస్తున్నామని విభాగం పర్యవేక్షణాధికారిణి నాగశివజ్యోతి తెలిపారు.

కదలకుండా... కనికరించకుండా!!

20 ఏళ్లుగా వెంటాడుతున్న గుంపు

– న్యూస్‌టుడే, పార్వతీపురం/గ్రామీణం

మన్యం జిల్లాలో కరిరాజులు కాలు మోపి ఇరవై ఏళ్లవుతోంది. 2005లో ఒడిశాలోని అటవీ ప్రాంతం నుంచి గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లోకి ప్రవేశించాయి. నేటికీ వెంటాడుతున్నాయి. వెనక్కి పంపే ప్రయత్నం చేస్తున్నా కదలడం లేదు. ఎలిఫెంట్ జోన్ ఏర్పాటు, కుంకీల రాక.. తదితర చర్యలు కలగానే మిగిలిపోయాయి. ఇప్పటికైనా అప్రమత్తం కాకుంటే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2017లో మైదానానికి..

ఒడిశాకు వెళ్లిపోయిన ఏడు కరిరాజుల గుంపు 2017లో మళ్లీ జిల్లాలో అడుగుపెట్టింది. జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ, పార్వతీపురం మండలాల్లో సంచరిస్తోంది. పంటలు, పశువులు, మనుషుల ప్రాణాలకు నష్టం వాటిల్లింది. నేటికీ ఇక్కడే తిరుగుతున్నాయి. సీతంపేట అడవుల్లో మరికొన్ని తిష్ట వేశాయి.

మన్యంలో సంచరిస్తున్న గజరాజుల గుంపు

అంతులేని నష్టం

- గత నాలుగు నెలల్లో 50 ఎకరాల్లో పంటలకు నష్టం కలిగించాయి.
- పంట నష్టం కింద అటవీశాఖ రూ. 3.01 లక్షలు చెల్లించింది.
- ఇప్పటివరకు 13 మంది మృతిచెందారు.

సంప్రదించాల్సిన నంబర్లు..

టోల్‌ఫ్రీ: 18004 255909
డీఎఫ్‌వో: 94408 10124
ఎలిఫెంట్ మోనిటరింగ్ అధికారి: 98806 11152

ఇలా చేసినా..

★ తొలినాళ్లలో చిత్తూరు జిల్లాలో శిక్షణలో ఉన్న గజరాజులను రప్పించారు. ఇక్కడున్న వాటిని మచ్చిక చేసుకుని అడవిలోకి తరలించాలని భావించారు. గుమ్మలక్ష్మీపురం మండలం తాటికొండ దగ్గర ఈ చర్యలు చేపట్టినా.. కానీ ముందుకు కదల్లేదు. ★ తరువాత అసోం నుంచి తీసుకొచ్చారు. ఈ ప్రయత్నంలో ఓ ఏనుగు మరణించింది. ఇది పెద్ద సమస్యగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ★ క్రమంగా గుంపు భామిని, సీతంపేట అటవీ ప్రాంతానికి తరలిపోయింది.

ఎన్నెన్నో వ్యూహాలు..

- తరలింపునకు అయిదుసార్లు వాటికి పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మక్కువ అటవీ ప్రాంతంలో పనులు ప్రారంభించారు. స్థానికుల నుంచి అభ్యంతరం రావడంతో వెనక్కి తగ్గారు.
- ప్రస్తుతం సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ప్రత్యేక విభాగాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.
- దీనికోసం రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశారు.
- కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారు.

కదలికలను గమనిస్తున్నాం..

'వాటి కదలికలను అటవీశాఖ సిబ్బంది, ట్రాకర్లు నిత్యం గమనిస్తున్నారు. ప్రస్తుతం రెండు గుంపుల్లో 14 వరకు ఉన్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాటిని వెంటాడొద్దు. కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు ఎప్పటికప్పుడు నష్టపరిహారం అందిస్తున్నాం. త్వరలో కుంకీలు వచ్చే అవకాశం ఉంది' అని డీఎఫ్‌వో ప్రసూన తెలిపారు.

1..2.. తరగతులు పాకలోనే పాఠాలు!



పార్వతీపురం మండలం పెదమరికి పంచాయతీ కొత్తఊరు పాఠశాలలో గదులు సరిపోక విద్యార్థులకు గ్రామస్థులు ఏర్పాటు చేసిన పాకలో పాఠాలు చెబుతున్నారు. ఇక్కడ 54 మంది చదువుతున్నారు. నలుగురు ఉపాధ్యాయులున్నారు. భవనం మాత్రం ఒక్కటే ఉంది. దీంతో గదిలో నాలుగు, అయిదు తరగతులు, వరండాలో మూడు, పక్కనే ఉన్న పాకలో 1, 2 తరగతులకు బోధిస్తున్నారు. అదనపు భవనం, వంటశాల, మరుగుదొడ్ల నిర్మాణాలకు మూడేళ్ల క్రితం నాడునేడు- 2లో రూ.27.25 లక్షలు మంజూరయ్యాయి. గోడల స్థాయి వరకు వచ్చిన తర్వాత గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో గుత్తేదారు మధ్యలో వదిలేశారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రహరీ కట్టారు. కానీ ఇతర పనులు ముట్టుకోలేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని, దీంతో చందాలు వేసుకుని పాక వేశామని సర్పంచి గంగమ్మ చెప్పారు. త్వరలో పనులు జరిగేలా చూస్తామని ఎంఈవో ప్రసాద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

పెచ్చులూడి.. చెదలు పట్టి..

పాత శాసనాంలో నిర్మించిన మహిళా మండలి భవనం వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరింది. గచ్చులు పెచ్చులూడటంతోపాటు లోపల చెదలు పడుతున్నాయి. దీంతో స్థానికులు సొంత అవసరాలకు వాడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా భవనాన్ని మరమ్మతులు చేపట్టి మహిళా సంఘాల సమావేశాలకు ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బాలికలకు భద్రత కరవు

కిల్లోయి గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలకు ప్రహరీ అసంపూర్తిగా ఉంది. కొండ వైపు రక్షణ గోడ లేదు. దీంతో బాలికలు భయాందోళన చెందుతున్నారు. బాలికల పరిస్థితులు గమనించి ఉపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చించి వంద మీటర్ల పొడవున వెదురుతో కంచె కట్టించారు. ప్రహరీ అసంపూర్తి నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు తెలియజేశామని, నిధులు సమకూరాక నిర్మిస్తామన్నారని హెచ్‌ఎం లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

రెండు దశాబ్దాలుగా ఇలానే..

పలాస-కాశీబుగ్గ పుర పరిధి శివాజీనగర్‌లోని పలు వీధులకు రహదారులు, కాలువలు లేవు. ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ ఇంత వరకు కనీస సౌకర్యాలు కరవయ్యాయి. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పుర డీఈ కనకరాజు మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక ప్రత్యేక రైలు. ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గూడూరు, నరసరావుపేట, మర్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది. ★ 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు. ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది. ★ 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు. ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది. ★ అదనపు హాల్ట్ సౌకర్యం 08335/08336, 08445/08446 సంబాల్‌పూర్-బెంగళూరు ప్రత్యేక రైల్‌కు అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మర్కాపురం స్టేషన్లలో అదనపు హాల్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ఒంట్లో బాగోకున్నా.. ఓర్చుకోవాల్సిందేనా..?

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి

గిరిజన వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తల్లేక ఇక్కట్లు

అవి గిరిజన ఆశ్రమ, గురుకుల, పోస్టు మెట్రిక్ వసతి గృహాలు. ఊళ్లకు సుదూర ప్రాంతాల్లో ఉంటాయి. ప్రస్తుతం అసలే వ్యాధులు ప్రబలే కాలం. విద్యార్థులు జలుబు, దగ్గు, చర్మ వ్యాధులు, వైరల్ జ్వరాలబారిన పడే అవకాశం ఉంటుంది. ఆయా చోట్ల ఆరోగ్య కార్యకర్తలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు సుస్తీ చేస్తే సకాలంలో వైద్యసేవలందించేలా గతంలో తెదేపా ప్రభుత్వం ఆరోగ్య కార్యకర్తలను నియమించింది. వారు నిరంతరం పర్యవేక్షించి ప్రాథమిక వైద్యం అందించేవారు. వైకాపా హయాంలో వారిని తొలగించారు. అప్పటి నుంచి వసతి గృహాల్లోని పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఉపాధ్యాయులకు ఉరుకులు పరుగులు తప్పట్లేదు. కూటమి అధికారంలోకి రాగానే ఆరోగ్య కార్యకర్తల నియామకాలు చేపడతామని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారు. దాని అమలు కోసం అంతా ఎదురు చూస్తున్నారు.

పెద్దమడి గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఐటీడీఏ పరిధిలో వివరాలిలా...

- గిరిజన ఆశ్రమ పాఠశాలలు: 47
- గురుకులాలు: 12
- విద్యార్థుల సంఖ్య: 13,500

ప్రతిపాదనలు పంపించాం..

ఆశ్రమ పాఠశాలలు, పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. నిరంతరం ఉపాధ్యాయులు, సంక్షేమాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తల నియామకానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతానికి గ్రామ సచివాలయం పరిధిలోని వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు.
– ఎం.అన్నదొర, డీడీ, గిరిజన సంక్షేమశాఖ, సీతంపేట

ఇలాంటివి అనేకం..

★ ఇటీవల ఓ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు వైరల్ జ్వరాలు బారిన పడితే ఉపాధ్యాయులు సుదూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు.

★ గతేడాది భరణికోట ఆశ్రమ పాఠశాల పరిధిలో ఓ బాలిక అనారోగ్యంతో మృతి చెందింది.

★ మరో పాఠశాలలో గతేడాది పదోతరగతి వార్షిక పరీక్షల సమయంలో ఓ విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే గుర్తించి సమీపంలోని ప్రైవేటు వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా కోలుకుంది.

★ ఇటీవల ఓ ఆశ్రమ పాఠశాలలో బాలికను విష పురుగు కరవడంతో అస్వస్థతకు గురైంది. బోధనా సిబ్బంది టెక్కలి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్టీవో దుర్గాప్రసాద్‌రెడ్డి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస ఘాట్ రోడ్డు వద్ద ఒడిశా బస్సు గురువారం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని చోదకుడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. విజయనగరం నుంచి ఒమర్‌కోటికి బస్సు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని, సిబ్బందితోపాటు కొందరు ప్రయాణికులు ఉన్నారని వెల్లడించారు. ఎత్తు రోడ్డులో ఎక్సలేటర్ ఇస్తున్నా వేగం పెరగకపోవడంతో అనుమానం వచ్చి డ్రైవర్ ఇంజిన్ ఆపాడని చెప్పారు. కింద బోనట్ వద్ద రెండు వైర్లు మెల్ట్ అవుతున్నట్లు గమనించి. బస్సులోని వాళ్లను దింపేయడంతో ప్రాణనష్టం జరగలేదన్నారు. దర్యాప్తు నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

(c) eenadu

ఈనాడు-ఏలూరు

ఊరి పక్క నుంచి వెళ్లే కాలువలో పైపులైన్ వేసుకుంటే తక్కువ వ్యయానికే నీళ్లు అందుతాయి. ఆపై నిర్వహణ వ్యయాలు తగ్గుతాయి. అన్ని విధాలా సౌలభ్యంగా ఉంటుంది. ఏ ఇంజినీరింగ్ నిపుణుడిని అడిగినా ఇదే మాట చెబుతారు. కానీ.. జిల్లా ఇంజినీరింగ్ అధికారులు జల జీవన్ మిషన్ నిధులతో దెందులూరు నియోజకవర్గానికి తాగునీరు అందించడానికి ఎక్కడో ఉన్న ధవళేశ్వరం ఎంచుకున్నారు.

- గతంలో ధవళేశ్వరం నుంచి పైపులైను
- ఎమ్మెల్యే లేఖతో కొవ్వాక దగ్గర

అంతదూరం ఎందుకు ఆలోచించలేదు

తొలి దశలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వాటర్ గ్రిడ్ నిర్మాణ పనులను రూ.1400 కోట్లతో ప్రతిపాదించారు. ఏలూరు జిల్లాలో ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాలు ఉన్నాయి. దెందులూరు పక్క నుంచే పోలవరం కుడి ప్రధాన కాలువ వెళ్తుంది. దీన్ని వదిలేసి 76 కి.మీ దూరంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ నుంచి పైపులైన్లు వేసి నియోజకవర్గానికి నీళ్లిచ్చేలా డీపీఆర్ తయారు చేశారు. ఈ పనులకు రూ.402.16 కోట్లు అవుతుందని అంచనా వేశారు. దీనిపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గతంలో అభ్యంతరం తెలిపారు.

తక్కువ వ్యయంతో పూర్తి

గోదావరి, కృష్ణా జలాల అనుసంధానానికి పెదవేగి మండలం కొవ్వాక వద్ద హెడ్ రెగ్యులేటరీ నిర్మించాలని ప్రతిపాదించారు. అలాంటప్పుడు ధవళేశ్వరం నుంచి పైపులైన్ల ద్వారా నీళ్లు ఇవ్వాలనుకోవడం సరికాదు? ఇది ప్రభుత్వానికి చాలా భారమే. అదే కొవ్వాక నుంచి నీళ్లిస్తే నిర్మాణ వ్యయాల రూపేణా బోలెడు ఆదా అవుతుందని, పాత డీపీఆర్‌ను సవరించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్‌కు లేఖలు రాశారు.

మంత్రి ఆదేశాలతో..

ఎమ్మెల్యే లేఖను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి మనోహర్ ఆదేశించారు. ఇదే విషయాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి పీఆర్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీకి గత నెలలో లేఖ రాశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తాజాగా ప్రతిపాదనలు రూపొందించారు. కొవ్వాక నుంచి అయితే కొరత లేకుండా తాగునీరు ఇవ్వొచ్చని అధికారులు అంటున్నారు. వేసవిలో కాలువలు కట్టేసే ముందు పక్కనే ఉన్న 200 ఎకరాల పెద్ద చెరువులో నీరు నిల్వ చేసుకుని సమస్యను అధిగమించొచ్చు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని కొవ్వాక నుంచి నీళ్లు ఇవ్వడానికి రూ.295 కోట్లతో తాజాగా ప్రతిపాదనలు చేసినట్లు అధికారులు తెలిపారు.

వందేమాతరం @ 150 ఏళ్లు

నేడు సామూహిక గీతాలాపన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వందేమాతరం గీతం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో నేడు సామూహిక వందేమాతర గీతాలాపన చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించాలని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురిని సత్కరించాలని అధికారులు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను mygov.in పోర్టల్‌లో పొందుపర్చాలని సూచించారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు భారత ప్రభుత్వం అందించే ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అందజేయడం జరుగుతుందని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

- భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్(బీఎస్‌జీ) 75 ఏళ్ల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్కౌట్ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో బీఎస్‌జీ పతాకావిష్కరణ చేసి కవాతు ప్రదర్శన చేయాలని ఆ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆదేశించారు.

మారుస్తారా.. దరి చేరుస్తారా

ఈనాడు-ఏలూరు

జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు.. చేర్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం తన నివేదికను 2-3 రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇవ్వనుండటంతో జిల్లా ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

- కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో ఉంది. అక్కడి మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాలను ఏలూరు డివిజన్‌లో కలిపారు. కైకలూరు తప్ప మిగిలిన మండలాల నుంచి నేరుగా బస్సు సౌకర్యం లేదు. రెండు మారాలి. 30-40 కి.మీ ప్రయాణించాలి. తాజాగా ఈ నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో, మండలాలను గుడివాడ డివిజన్‌లో కలిపేలా ప్రతిపాదన ఉంది. ఏలూరు కన్నా గుడివాడ సులభంగా చేరుకోవడానికి బస్సు సౌకర్యం బాగుందని చెబుతున్నారు. నియోజకవర్గానికి ప్రధాన నీటి వనరు కృష్ణా జలాలు. కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు లాకుల నుంచి రావాలి. దీంతో సాగు, తాగునీటికి ఇబ్బందిగా ఉంది. అదే కృష్ణాలో ఉంటే ఈ సమస్యలు తప్పుతాయంటున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు కృష్ణా జిల్లాతోనే ఇప్పటికీ ముడిపడి ఉండటంతో ఇటు ఏలూరు, అటు కృష్ణా జిల్లాకు వెళ్లాల్సి ఉంటోంది. విద్యుత్తు సరఫరా గుడివాడ నుంచే జరుగుతోంది.
- చింతలపూడి, లింగపాలెం మండలాలు 54 కి.మీ దూరంలో ఉన్న నూజివీడులో ఉన్నాయి. జిల్లా కేంద్రం ఏలూరుకు 40 కి.మీ. ఒకప్పుడు ఇవి ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో ఉండేవి. ఈ మండలాల ప్రజలు అధికారులను కలవడానికి నూజివీడుకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం సరిగా లేదు. ఆపై సింగిల్ రహదారి. రెండు గంటల ప్రయాణం చేయాలి. ఖర్చు రూ.400 వరకు అవుతుంది. ప్రస్తుతం వీటిని జంగారెడ్డిగూడెంలో కలపాలనే ప్రతిపాదన ఉంది.
- నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రజల నుంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి, ఆగిరిపల్లి, ముసునూరు మండలాలవాసులు ఏలూరుకు చేరుకోవటానికి నేరుగా బస్సు సౌకర్యం లేదు. విజయవాడకు 20 కి.మీ దూరంలోనే ఆగిరిపల్లి ఉంటుంది. ఏలూరుకు 20-25 కి.మీ దూరంలో ఉండే పెదపాడు, పెదవేగి, దెందులూరు మండలాలు నూజివీడు పోలీస్ సబ్‌డివిజన్‌లోకి వెళ్లాయి. వీరు 50 కిలోమీటర్లు వ్యయ, ప్రయాసలకోర్చి వెళ్లాల్సి వస్తోంది. నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే యథావిధిగా తాము ఏలూరు సబ్‌డివిజన్‌లోకి వస్తామనే ఆశాభావంతో ఉన్నారు.

పరిశ్రమలకు పునర్వైభవం తెస్తాం: కలెక్టర్

తివాచీలను పరిశీలిస్తున్న వెట్రిసెల్వి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగరంలోని తివాచీ పరిశ్రమకు పునర్వైభవం తీసుకొస్తామని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక లక్ష్మీవారపుపేటలోని ఏలూరు హైల్ కార్పెట్ వీవర్స్ కో-ఆపరేటివ్ సేల్స్ పరిశ్రమ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన రెండు ఆధునిక మగ్గాలను ప్రారంభించి మాట్లాడారు. తివాచీల పరిశ్రమ ప్రగతికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్మికులకు సదుపాయాలు కల్పిస్తామన్నారు. సొసైటీ అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్, సంచాలకుడు మహ్మద్ అక్బర్ తివాచీ తయారీదారుల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. సంఘానికి చెందిన కార్మికులకు ప్రభుత్వం తరఫున శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆమె వెంట జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్ కె.గాయత్రీదేవి తదితరులున్నారు.

డీఎఫ్‌వోగా వెంకట సందీప్‌రెడ్డి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా అటవీ అధికారి(డీఎఫ్‌వో)గా పి.వెంకట సందీప్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన పాడేరు డీఎఫ్‌వోగా విధులు నిర్వర్తిస్తూ.. బదిలీపై జిల్లాకు రానున్నారు. ప్రస్తుతం విజయవాడ డీఎఫ్‌వో సతీశ్‌రెడ్డి జిల్లా ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.

భీమవరం డీఎస్పీపై విచారణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం డీఎస్పీ ఆర్‌జీ జయసూర్యపై వచ్చిన ఆరోపణలపై విచారణకు అధికారుల బృందం భీమవరానికి గురువారం వచ్చినట్లు తెలిసింది. ఆరోపణలున్న చోటకు వెళ్లి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. జూద శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో సదరు అధికారి జోక్యం చేసుకుంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారనే ఫిర్యాదులు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లిన సంగతి తెలిసిందే..

తడబడే గమనం.. తెలియని గమ్యం!

భయపెడుతున్న వరుస బస్సు ప్రమాదాలు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఇటీవల బెంగళూరు జాతీయ రహదారిపై బస్సు ప్రమాదం.. తర్వాత చేవెళ్ల బస్సు ఘటన.. అదే రోజు జిల్లాలోని లింగపాలెం మండలంలో బస్సు బోల్తా ఘటనలో ఓ యువకుడు దుర్మరణం.. ఇలా వరుస ప్రమాదాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

ఈ నెల 3న.. లింగపాలెం మండలం జూబ్లీ నగర్ వద్ద ప్రైవేటు బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో ఓ యువకుడు దుర్మణం చెందగా.. పలువురు గాయపడ్డారు. డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా బస్సు నడపటమే ప్రమాదానికి కారణంగా పోలీసుల దర్యాప్తులో తేల్చారు. ఈ ప్రమాదం మరువక ముందే గురువారం 30 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఏలూరు డిపో ఆర్టీసీ బస్సు ఇదే మార్గంలో అదుపుతప్పి తుప్పల్లోకి దూసుకుపోయింది.

గతేడాది జులై 13న వెలగలపల్లి సమీపంలో ఆర్టీసీ బస్సు భారీ గొయ్యిలో పడి స్టీరింగ్ విరిగిపోయి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రయాణికులు గాయపడ్డారు.

ప్రధాన రహదారికి ఆనుకుని ఇరువైపులా భారీ వృక్షాలు, పైగా గోతులు

అడుగుకో గొయ్యిగా..

ఏలూరు - మేడిశెట్టివారిపాలెం ప్రధాన మార్గంలో లింగపాలెం నుంచి వెలగలపల్లి వరకు సుమారు 6 కి.మీ దూరం ప్రమాదాలకు నెలవుగా మారింది. ఆరు కి.మీ ఈ రహదారి మార్గంలో ఇరువైపులా జామాయిల్ తోటలు ఉన్నాయి. వెలగలపల్లి సమీపంలో సుమారు 20 వృక్షాలు రహదారి అంచులను తాకుతూ మహా వృక్షాలుగా మారాయి. ఇదే ప్రదేశంలో అడుగుకో గొయ్యిగా రహదారి ఉంది. బస్సులు గోతుల్లో పడి అదుపుతప్పి చెట్లను ఢీకొని పలు ప్రమాదాలు జరిగాయి. ఈ మార్గంలో రహదారి మరమ్మతులు చేపట్టి దాదాపు నాలుగేళ్లు అయింది. దీంతో భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ఎక్కడా హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం గమనార్హం.

డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగానే..

జూబ్లీ నగర్ వద్ద రహదారిని ఇప్పటికే వెడల్పు చేశాం. డ్రైవర్ల అతివేగం ప్రమాదాలకు కారణమవుతోంది. స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. బ్లాక్ స్పాట్‌లను ఇప్పటికే గుర్తించాం. రహదారుల పక్కన ఉన్న భారీ వృక్షాలను తొలగించేందుకు అటవీ శాఖ అనుమతులు కావాలి. అవసరమైతే వారి అనుమతితో త్వరలో తొలగిస్తాం.

– శ్రీకర్, ఆర్అండ్‌బీ, డీఈ

ప్రైవేటు వాహనాలతో..

ప్రైవేటు బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ మార్గంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాథమికంగా గుర్తించాం. నిబంధనలు సక్రమంగా పాటించకపోవడంతో పాటు బ్లాక్‌స్పాట్‌ల వద్ద నిర్లక్ష్యంగా నడుపుతున్నారు.

- శేఖర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, నూజివీడు

అదుపు తప్పి పొదల్లోకి

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం..ప్రయాణికులు సురక్షితం

చింతలపూడి, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న బస్సును దాటే ప్రయత్నంలో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు పొదల్లోకి దూసుకెళ్లిన ఘటన లింగపాలెం సమీపంలోని అటవీ ప్రాంతంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఏలూరు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు 30 మంది ప్రయాణికులతో సత్తుపల్లి బయలుదేరింది. లింగపాలెం దాటిన తర్వాత ముందు వెళ్తున్న మరో ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. అయితే పక్కనే భారీ చెట్టు కొమ్మ అడ్డు ఉండటంతో ముందు వెళ్తున్న బస్సు దారి ఇవ్వలేదు. దీంతో వెనుక వస్తున్న ఏలూరు డిపో బస్సు అదుపు తప్పి తుప్పల్లోకి వెళ్లిపోయింది. దీంతో ప్రయాణికులు ఒక్క క్షణం భయభ్రాంతులకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. వేరే బస్సు ఎక్కి గమ్యస్థానాలకు చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పొక్లెయిన్ సాయంతో బస్సును బయటకు లాగి తిరిగి పంపించేశారు.

- పెదపాడు మండలం వట్లూరు వాసి కె.జాన్‌వెస్లీకు చెందిన 208 గజాల స్థలాన్ని డి.రమణ అనే మహిళ ఎన్.చలమయ్యకు 2022లో నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనీవేర్‌లో రిజిస్ట్రేషన్ చేయించారు. ఆస్తిదారుడు ఫిర్యాదు చేయడంతో అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఆ ఆస్తిని బ్లాక్ చేశారు.
- జంగారెడ్డిగూడెం పరింపూడిలోని 4,356 గజాల ప్రభుత్వ స్థలాన్ని పూర్వార్జిత ఆస్తిగా వెంకటేశ్వరరావు తన కుమారుడు దుర్గారావుకు పోలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించాడు. గ్రామస్థులు ఫిర్యాదుతో అధికారులు విచారణ చేపట్టారు.

అక్రమాలు ఎప్పుడైనా.. ఆక్రమణలు ఎక్కడైనా!

- ఇష్టారాజ్యంగా ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు
- అనిశా సోదాలతో అవినీతి అధికారుల్లో దడ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజూ 350 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఏడు నెలల్లో 10,175 ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు చేపట్టారు. ఎక్కణ్నుంచైనా రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు అవకాశముండటంతో.. అక్రమార్కులతో అధికారులు జత కట్టి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకొని.. ఇతర ప్రాంతాల్లోని వివాదాస్పద, నిషేధిత, ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. కొందరు నకిలీ పత్రాలు సృష్టించి, సర్వే నంబర్లు మార్చేసి భూముల్ని కొట్టేస్తున్నారు.

పెడచెవిన నిబంధనలు

వైకాపా ప్రభుత్వ హయాంలో ఎనీవేర్ కింద భారీగా అక్రమ రిజిస్ట్రేషన్ల జరిగినట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది. దీన్ని అరికట్టేందుకు వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే ఎనీవేర్ విధానం అమలు చేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారు కచ్చితమైన ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్న నిబంధన విధించింది. దీన్ని కొందరు సబ్ రిజిస్ట్రార్లు పెడచెవిన పెడుతూ.. లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

తప్పించుకునేందుకు వీలుగా..

ఒకవేళ అక్రమ రిజిస్ట్రేషన్లపై భవిష్యత్తులో విచారణ చేపడితే.. ఒకరిపై మరొకరు చెప్పి తప్పించుకునేందుకు ఎనీవేర్ విధానాన్ని ఎంచుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనిశా అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విస్తృత సోదాలు చేపతుండటం అవినీతి అధికారుల గుండెల్లో దడ మొదలైంది.

నేత్రపర్వం.. జ్వాలా తోరణం

పంచారామ క్షేత్రాలు క్షీరారామలింగేశ్వరస్వామి, గునుపూడి సోమేశ్వరజనార్దన స్వామి ఆలయాల ఎదుట గురువారం రాత్రి జ్వాలాతోరణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు.

- న్యూస్‌టుడే, పాలకొల్లు ఆధ్యాత్మికం, భీమవరం ఆధ్యాత్మికం

నరసాపురానికి వందేభారత్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం- చెన్నై తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దక్షిణ మధ్య రైల్వేకు ఆదేశాలు ఇచ్చారని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. నరసాపురం, భీమవరం, గుడివాడ స్టేషన్లో హాల్ట్ ఇచ్చారని ప్రకటనలో తెలిపారు. వందేభారత్‌ను నరసాపురం వరకు పొడిగించడానికి ఉన్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి సహకరించిన దక్షిణ మధ్య రైల్వే, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రెండో శనివారాలు పాఠశాలలు పనిచేయాలి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా గత నెల 27, 28, 29 తేదీల్లో అత్యవసర సెలవులుగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలలు కాంపన్సేటరీ పని దినాలుగా ఈ నెల 8న రెండో శనివారంతో పాటు వచ్చే నెల 13వ తేదీ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 14వ తేదీల్లోని రెండో శనివారాల్లో పని చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీవైఈవోలు, ఎంఈవోలకు ఆమె సూచించారు.

సరకులు తీసుకోరు.. ఈకేవైసీ చేసుకోరు!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేదలకు పారదర్శకంగా రేషన్ సరకులు అందజేయాలి. కార్డుదారులకు పకడ్బందీగా నిత్యావసరాలు చేరాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 'స్మార్ట్' రేషన్ కార్డులు పంపిణీ చేసింది. ప్రతి లబ్ధిదారు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలన్న నిబంధన విధించింది. తద్వారా అక్రమార్కుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఈకేవైసీ చేయించుకోవడం సులభమే. కానీ, లక్ష మందికి పైగా వివరాలు నమోదు చేసుకోలేదు. ప్రభుత్వం వారి రేషన్ కార్డులు రద్దు చేసే దిశగా చర్యలు చేపడుతోంది.

వీరికి మినహాయింపు

- అయిదేళ్లలోపు వయసున్న పిల్లలు.
- 80 ఏళ్లు దాటిన వారు.

జిల్లాలో కార్డులు:	6,18,000
సభ్యులు:	17,53,000
ఈ-కేవైసీ పూర్తి:	16,37,000
మినహాయింపు:	66 వేల మంది

7 శాతం మంది దూరం

రేషన్ కార్డులోని సభ్యుల్లో ఇంకా ఏడు శాతం మంది ఈ-కేవైసీ చేయించుకోలేదు. డీలరు వద్దనున్న ఈ-పోస్‌లో కార్డుదారులు ఒకసారి వేలిముద్ర వేస్తే చాలు.. ఈ-కేవైసీ చేయించుకున్నట్లే. గ్రామ/ వార్డు సచివాలయంలోనూ చేయించుకోవచ్చు. ఈ సులభతర విధానానికీ కొందరు వెనకడుగు వేస్తున్నారు. ఈకేవైసీ చేయించుకోని వారు అనర్హులా? వలస వెళ్లారా? మరణించారా? ఇతరత్రా వివరాలు ప్రభుత్వం సేకరిస్తోంది. ఈ సర్వే ఆధారంగా అనర్హుల గుర్తింపు, కార్డుల రద్దుకు రంగం సిద్ధమవుతోంది. ఈ-కేవైసీ చేయించుకోని వారు వెనువెంటనే చేయించుకోవాలని డీఎస్వో ఇ.విలియమ్స్ తెలిపారు.

ఆగిరిపల్లిలో 11న ఉద్యోగ మేళా

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి సహకారంతో ఈ నెల 11న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీ-ఫార్మసీ, బీటెక్ తదితర కోర్సులు చదివిన వారు అర్హులన్నారు. వివరాలకు 83740 39719 నంబరును సంప్రదించాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మావుళ్లమ్మ పాద మండల దీక్షల స్వీకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ మండల దీక్షను గురువారం ఉదయం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ప్రధానార్చకుడు, గురుమాత మద్దిరాల మల్లికార్జునశర్మ ఆలయ కళా వేదిక ఎదుట 255 మంది భక్తులకు దీక్షధారణ మాలలు వేసి వారితో సామూహికంగా పూజలు చేయించారు. ఈ నెల 7న దీక్షధారణ భక్తుల ఆధ్వర్యంలో లక్ష ఒత్తుల దీపాలంకరణ, 9న అమ్మవారి పడి పూజ, 16న మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు.

సొంత స్థలం ఉందా.. ఇల్లు కడతారా?

30 వరకు గడువు పెంచిన ప్రభుత్వం

కొయ్యలగూడెం గ్రామీణ, కైకలూరు, న్యూస్‌టుడే:

గ్రామాల్లో సొంత స్థలం కలిగిన పేదలు ఇల్లు కట్టుకునేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన(గ్రామీణ)-పీఎంఏవై(జి) పథకం కింద అందించే ఆర్థికసాయం కోసం దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 30 వరకు పెంచింది. ఈ కార్యక్రమానికి సంబంధించి అర్బన్ ప్రాంతాల్లో ఆవాస్+ 2024 యాప్‌లో ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. జిల్లాలోని పురపాలికల పరిధిలో 2504 మందిని సర్వే చేయగా 1606 మందికి ఇళ్లు మంజూరు చేశారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో యాప్ సంబంధిత సాంకేతిక సమస్యల కారణంగా సర్వే ముందుకు సాగలేదు.

జిల్లాలో ఇలా..

పురపాలికలు	సర్వేలో నమోదైనవి	మంజూరు
చింతలపూడి	479	394
ఏలూరు	1137	681
జంగారెడ్డిగూడెం	448	252
నూజివీడు	440	270

- గత నెలలో గిరిజన ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాన్ని ప్రత్యేకంగా పరిగణిస్తూ సర్వే చేశారు. ఆ సందర్భంలో బుట్టాయగూడెం మండలంలో 1859, జీలుగుమిల్లి 1373, కుక్కునూరు 268, పోలవరం 970, వేలేరుపాడు 183 మంది ఇళ్లు కట్టుకుంటామని నమోదు చేయించుకున్నారు. తాజాగా చేపట్టిన సర్వేలో చాట్రాయి మండలంలో 20, నూజివీడులో 10 మాత్రమే నమోదయ్యాయి. టి.నరసాపురం, ఆగిరిపల్లి, చింతలపూడి, కైకలూరు, లింగపాలెం, ముసునూరు మండలాల్లో ఒకటి, రెండు దరఖాస్తులు మాత్రమే పొందుపర్చగలిగారు. కొయ్యలగూడెం సహా 14 మండలాల్లో ఇప్పటికీ ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాకపోవడం గమనార్హం. సంబంధిత యాప్ మొరాయించడం, సాంకేతిక ఇబ్బందుల కారణంగా ప్రక్రియ మందగించింది. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి నిర్మాణానికి మంజూరయ్యే మొత్తం ఎంత అన్నదానిపై స్పష్టత లేకపోవడంతో అర్హులు ఆసక్తి చూపకపోవడం మరో కారణమని క్షేత్ర స్థాయి సిబ్బంది చెబుతున్నారు.
- అర్బన్ ప్రాంతాల్లో ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్ర వాటా రూ.లక్ష కలిపి మొత్తం రూ.2.50 లక్షలు, అర్బన్ పరిధిలోని గ్రామాల్లో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.లక్షతో పాటు ఉపాధి హామీ పథకంలో 90 పనిదినాలకు సంబంధించి రూ.27 వేలు, స్వచ్ఛభారత్ మిషను నుంచి మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు మొత్తం రూ.2.89 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి కేటాయించే నిధులపై స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడం గమనార్హం. ఉపాధి పనిదినాల మొత్తం, మరుగుదొడ్డి నిర్మాణం నిధులతో కలిపి కేంద్రం వాటా రూ.1.59 లక్షలు ఉంటుందని, రాష్ట్రం వాటా విషయమై స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

☛ సొంత స్థలం కలిగి ఉండి, తమ పేరు మీద ఇల్లు లేని వారు అర్హులని జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి (డీహెచ్‌హెచ్) జి.సత్యనారాయణ అన్నారు. గతంలో ఏదైనా పథకం కింద ఇల్లు మంజూరైన వారు, సొంతంగా ఇల్లు కలిగిన వారు అనర్హులని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

ఐక్యత చాటుతున్న బీవీ రాఘవులు, నాయకులు

భవిష్యత్తులో కమ్యూనిస్టులకు సానుకూల వాతావరణం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రానున్న కాలంలో కమ్యూనిస్టులకు సానుకూల వాతావరణం ఏర్పడబోతోందని సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ధీమా వ్యక్తం చేశారు. నగరంలో 'ప్రపంచ పరిణామాలు సోషలిజం అనివార్యం'పై గురువారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. తొలుత జూట్ మిల్లు కూడలి నుంచి సీతారామ భర్తియా కల్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఇటీవల మృతి చెందిన సీఐటీయూ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి చింతకాయల బాబూరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రారంభించిన సదస్సుకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అధ్యక్షత వహించారు. బీవీ రాఘవులు మాట్లాడుతూ.. కొంత మంది వద్ద మాత్రమే పోగైన సంపద పెట్టుబడిదారి విధాన పతనానికి దారి తీస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. వివిధ సంఘాల నాయకులు వి.ఉమామహేశ్వరరావు, జీవీఎల్ నరసింహారావు, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్కౌట్స్ దినోత్సవం: డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలల్లో శుక్రవారం స్కౌట్స్ దినోత్సవం నిర్వహించాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. స్థానిక డీఈవో కార్యాలయంలో గురువారం స్టిక్కర్లు ఆవిష్కరించి మాట్లాడారు. డీసీఈబీ కార్యదర్శి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

యస్‌యంఇ గన్నవరం బ్రాంచి (63643), డి.నెం:8-128, మొదటి అంతస్థు, రోయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా-521 101.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది : 01-11-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru-ap

ఇ-ప్రొక్యూర్‌మెంట్ / సీల్డు టెండర్ / బహిరంగ వేలం ప్రకటన

కంప్యూటర్ నెం.90990, REV65/24/2025-C2, Dt.06/11/2025

[illegible]

వ.నెం.	లైసెన్సు వివరములు	లైసెన్సు కాలపరిమితి	డిపాజిట్
1	[illegible]	[illegible]	రూ. 3,00,000/-
2	[illegible]	[illegible]	రూ. 2,00,000/-
3	[illegible]	[illegible]	రూ. 1,00,000/-
4	[illegible]	[illegible]	రూ. 5,00,000/-
5	[illegible]	[illegible]	రూ. 3,00,000/-
6	[illegible]	[illegible]	రూ. 25,000/-
7	[illegible]	[illegible]	రూ. 50,000/-
8	[illegible]	[illegible]	రూ. 50,000/-
9	[illegible]	[illegible]	రూ. 25,000/-
10	[illegible]	[illegible]	రూ. 25,000/-

[illegible]

శ్రీ యస్.వి. సుధాకరరావు
శ్రీ స్వామి వారి సేవలో
కార్యనిర్వహణాధికారి

దెందులూరు పైవంతెన గోతుల్లో తారుకు బదులుగా వేసిన కంకర

ఒరిగిపోతున్న రక్షణగోడ మధ్యన ఖాళీల్లో సిమెంట్ ఊడిపోతూ...

అటు ప్రయాణం.. గాలిలో ప్రాణం..

ఏలూరు నుంచి తణుకు వెళ్లే జాతీయ రహదారి గోతులమయమై అధ్వానంగా మారింది. ప్రధానంగా పైవంతెనల చెంత రహదారి కుంగిపోవడంతో ఎత్తుపల్లాలుగా మారింది. రాకపోకల సమయంలో ఎగిరిపడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తరచూ మరమ్మతులు చేస్తున్నా.. గోతులు పునరావృతమవుతూనే ఉన్నాయి. దెందులూరు సమీపంలోని పైవంతెనపై ఏర్పడిన గొయ్యిలో తారుకు బదులుగా కంకర పోశారు. ఒరిగిపోతున్న రక్షణ గోడల మధ్య రాసిన సిమెంట్ ఊడిపోతోంది. కైకరం సమీపంలో గోతులు ఏర్పడ్డాయి. మరమ్మతుల్లో నాణ్యత కొరవడటంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. దీనిపై ఎన్‌హెచ్ఏఐ పీడీ విద్యాసాగర్ మాట్లాడుతూ గుత్తేదారుతో మాట్లాడి ఏలూరు నుంచి గుండుగొలను వరకూ ఆరులైన్ల జాతీయ రహదారిలో పైవంతెనల చెంత పాడైన చోట మరమ్మతులు చేపడతామన్నారు. గుండుగొలను నుంచి తణుకు వెళ్లే జాతీయ రహదారి పీడీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల తుపాను ప్రభావంతో పాడైన చోట బాగుచేయిస్తామన్నారు. **– ఈనాడు, ఏలూరు**

ఉంగుటూరు మండలం కైకరంలో గోతులమయమైన రహదారి

ఎగిరేస్తూ.. ఎగరేస్తూ..

బాస్కెట్‌బాల్‌లో పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: వీరు పాఠశాల నుంచే బాస్కెట్‌బాల్‌లో దోస్తీ కట్టారు. లక్ష్యం శ్వాసగా.. బాస్కెట్ బాల్ ఊపిరిగా నిత్య శ్రమిస్తూ.. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో విజయాలు సాధించి.. పతకాలతో దేశ వ్యాప్తంగా జిల్లా ఖ్యాతిని మారు మోగిస్తున్నారు. శిక్షకుడు మురళీకృష్ణ శిక్షణలో రోజూ తర్ఫీదు కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువతులు ప్రభుత్వ కొలువులే మణి కిరీటంగా.. జీవిత లక్ష్యంగా చదువుతో పాటు బాస్కెట్‌బాల్ క్రీడలో నిత్య సాధన చేస్తున్న క్రీడాకారిణులపై కథనం..

ఎనిమిదేళ్లుగా..



నా పేరు జయశ్రీ. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. ఎనిమిదేళ్లుగా శిక్షణ పొందుతున్నా. ఉమ్మడి జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. 2024లో పంజాబ్, 2025 మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. రాష్ట్ర స్థాయిలో 2022లో గుడివాడలో ద్వితీయ, విశాఖలో తృతీయ స్థానంలో నిలిచాం. 2025లో అండర్-22 విభాగంలో శాప్ ఆధ్వర్యాన తిరుపతి, విజయవాడలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానాల్లో పతకాలు సాధించా. ప్రభుత్వ కొలువే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా.

జాతీయ స్థాయిలో స్వర్ణం

నా పేరు నాగ వినయశ్రీ. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నా. బాస్కెట్‌బాల్‌పై ఉన్న ఆసక్తితో ఏడో తరగతి నుంచి శిక్షణ కొనసాగిస్తున్నా. జాతీయ స్థాయిలో స్వర్ణం, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించా. 2022 దిల్లీ, 2023 మధ్యప్రదేశ్, 2024 ఒడిశా, 2025 గౌహాతిలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించా. జిల్లా జట్టు కెప్టెన్‌గా వ్యవహరించా. యూనివర్సిటీ స్థాయిలో కేరళ, బెంగళూరులో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచా. క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం.

దృఢ సంకల్పం

నా పేరు లీలావతి. బీ.పీఈడీ పూర్తి చేశా. ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధమవుతున్నా. నోయిడా, లూధియానా, పట్నా వివిధ నగరాల్లో జాతీయ స్థాయిలో నిర్వహించిన బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొని పతకాలు అందుకున్నా. మూడు సార్లు యూనివర్సిటీ, ఎనిమిది సార్లకు పైగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాం. క్రీడలు మానసిక ఒత్తిడిని జయించడానికి దోహదపడతాయి. ప్రభుత్వ ఉద్యోగం పొందాలనేది నా కల.

జస్టిస్ రవినాథ్ తిల్హరికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో మూర్తి

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి సతీసమేతంగా గురువారం సందర్శించారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఎన్.వీ.ఎస్.ఎన్ మూర్తి శ్రీవారి చిత్ర పటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి పాల్గొన్నారు.

రాట్నాలమ్మ హుండీ ఆదాయం రూ.14.56 లక్షలు

రాట్నాలకుంట (పెదపాడు), న్యూస్‌టుడే: రాట్నాలకుంట రాట్నాలమ్మ ఆలయ హుండీని గురువారం లెక్కించారు. దేవాదాయశాఖ ఏలూరు తనిఖీదారు లక్ష్మి ఉదయభాను పర్యవేక్షించారు. మొత్తం 86 రోజులకు గాను కానుకల రూపంలో రూ.14,56,054 వచ్చిందని పాలక మండలి ఛైర్మన్ మన్నే శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి ఎన్.సతీశ్‌కుమార్ తెలిపారు. పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జర్మనీలో ఉద్యోగావకాశాలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ నిర్వహణలో జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ ఈడీ మనోహర్ తెలిపారు. ఎలక్ట్రిషియన్ కోర్సుల్లో ఐటీఐ/ డిప్లొమా చదివి, రెండేళ్ల అనుభవమున్న వారు అర్హులన్నారు. అభ్యర్థుల వయసు 30 ఏళ్లలోపు ఉండాలని, ఇతర వివరాలకు 99888 53335 నంబరును సంప్రదించాలని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు (6న రాత్రి 10గంటల సమయానికి)	ఖాళీలు 7న	ఖాళీలు 8న
ధర్మప్పారాయ నిలయం	97	120
టి.టి.డి.సత్రం	8	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	31
కాటేజీలు	20	30
బాలాజీ	3	6

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం: www.aptemples.ap.gov.in

ఆంధ్రప్రదేశ్ అండర్-19 జట్టులో
పాలకొల్లు యువకుడు

షేక్ సమీరుద్దీన్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టుకు పాలకొల్లుకు చెందిన షేక్ సమీరుద్దీన్ ఎంపికైనట్లు కోచ్ రామకృష్ణ గురువారం తెలిపారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. డిసెంబర్ 5న హర్యానాలో జరగబోయే అండర్-19 69వ జాతీయ క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడనున్నారన్నారు. గతంలో పశ్చిమగోదావరి జిల్లా అండర్-17 క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేసినట్లు తెలిపారు. సమీరుద్దీన్‌కు రామకృష్ణ, జయరాజు, షేక్ రఫీ శిక్షణ ఇచ్చారని చెప్పారు.

సీసీఎల్ మంజూరుకు ఎన్టీఏ వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గత విద్యా సంవత్సరం వంద రోజుల ప్రణాళికలో పని చేసిన ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్టీఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 220 రోజుల పని దినాలు సరిపోతున్నందున రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

భక్తవత్సలుడు మద్ది హనుమ
క్షేత్రంలో కార్తిక మాసోత్సవాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయం కార్తికశోభను సంతరించుకుంది. కార్తిక మాసోత్సవాలు జరుగుతుండటంతో క్షేత్రానికి భక్తుల తాకిడి గణనీయంగా పెరిగింది.

మద్ది చెట్టే శిఖరంగా.. మద్ది వృక్షమే శిఖరంగా ఉన్న ఏకైక ఆలయం ఇదే. 7 మంగళవారాలు 108 ప్రదక్షిణలు చేస్తే తమ కోర్కెలు తీరతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో హనుమద్ దీక్షలకు ఎంతో ప్రాధాన్యముంది. ఈ క్షేత్రానికి సినీ, రాజకీయ ప్రముఖులు తాకిడి కూడా ఎక్కువే. ఆలయానికి వచ్చే భక్తులకు నిత్యాన్నదానం నిర్విరామంగా కొనసాగుతోంది.

కార్తికం.. దర్శనీయం

లక్షలాది మంది వస్తున్నారు.. ప్రకృతి అందాల నడుమ ఎర్రకాలువ ఒడ్డున స్వయంభూగా వెలసిన ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు ఆలయానికి వస్తుంటారు. 'ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7.30 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తాం. ఆలయంలో సువర్చల హనుమద్ కల్యాణం, హనుమద్ హోమం, లక్ష తమలపాకుల పూజ నిర్వహిస్తున్నాం.' అని ఆలయ ఈవో ఆర్వీ చందన వివరించారు.

ఇలా చేరుకోవాలి.. ఏలూరు- జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో 50 కి.మీ. దూరంలో గురవాయిగూడెం గ్రామంలో కొలువైన మద్ది క్షేత్రానికి చేరుకోవచ్చు. తాడేపల్లిగూడెం నుంచి నల్లజర్ల, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మీదుగా 50 కి.మీ. కొవ్వూరు నుంచి గోపాలపురం, కొయ్యలగూడెం మీదుగా 60 కి.మీ. ప్రయాణించి స్వామి దర్శించవచ్చు. ద్వారకాతిరుమల నుంచి 25 కి.మీ. ప్రయాణించి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

అఖండం.. అమోఘం..

పూలు, వస్త్రాలతో వీరేశ్వరస్వామికి అలంకరణ

పోలవరం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గురువారం లక్ష పత్రి పూజ చేశారు. అనంతరం వీరేశ్వరస్వామికి పట్టు వస్త్రాలతో పాటు పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు చేసిన అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

నెల రోజులు కష్టపడితే.. ఉపకార వేతనం!
ప్రతిభ చూపితే నాలుగేళ్ల పాటు అందజేత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: చదువులో ప్రతిభ ఉన్నా ఆర్థిక పరిస్థితులు బాగోలేక కొందరు పైచదువులకు దూరం అవుతున్నారు. ఇలాంటి వారికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తోంది. సర్కారు నిర్వహించే పరీక్షలో అర్హత సాధిస్తే నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

జిల్లాలో దరఖాస్తు చేసిన విద్యార్థుల సంఖ్య	
గతేడాది:	2808
ఈసారి:	2662

డిసెంబర్ 7న పరీక్ష.. ప్రభుత్వం ఏటా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్ష నిర్వహిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులు. డిసెంబర్ 7న పరీక్ష నిర్వహించనున్నారు. ఇంకా నెల రోజుల సమయం ఉంది. గత పరీక్షలో విజయం సాధించిన వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని కొద్దిగా కష్టపడి చదివి ప్రతిభ చూపితే నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం అందుతుంది.

ఏడాదికి రూ.12 వేలు.. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12 వేలు అందజేస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఆర్థిక సాయం అందుతుంది.

బహుళైచ్ఛిక ప్రశ్నల విధానంలో.. బహుళైచ్ఛిక ప్రశ్నల విధానంలో 180 ప్రశ్నలుంటాయి. మెంటల్ ఎబిలిటీ, స్కొలాస్టిక్ ఎబిలిటీ, 7, 8 తరగతుల సైన్సు, గణితం, సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పరీక్షకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

ప్రోత్సాహం అందుకుంటున్నా..

ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలో పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ శిక్షణ పొందడంతో పాటు ఉదయం, సాయంత్రం గణితంపై సాధన చేశా. సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకున్నా. ప్రోత్సాహం అందుకుంటున్నా. **- సురోజు ప్రణవి, పదో తరగతి**

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం..

మా పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్‌కు 20 మందితో దరఖాస్తు చేయించాం. వీరికి ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. నమూనా ప్రశ్నపత్రాలతో పరీక్షకు సిద్ధం చేస్తున్నాం. మంచి ఫలితాలే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. **- పి.పుష్పలత, ప్రధానోపాధ్యాయురాలు**

పేద విద్యార్థులకు చేయూత..

చిన్నపాటి శిక్షణతో ఉపకార వేతనాలకు ఎంపిక కావొచ్చు. విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి. పరీక్షలో ప్రతిభ చూపితే నాలుగేళ్లపాటు ఆర్థిక చేయూత లభిస్తుంది. **- ఎం.వెంకట లక్ష్మమ్మ, డీఈవో, ఏలూరు**

బహిరంగ వేలం

తేది: 07-11-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39UT5282	SWARAJ 735FE E	2023
AP40DH8240	BALENO DELTA BS6 PETROL 5 SEATER	2024
AP39TJ1444	TATA ACE GOLD	2019
AP07DK0061	I20 I GEN MAGNA (O) PETROL 5 SEATER	2017
AP31TV6465	MARUTI SWIFT DIESEL-P	2015
AP35AC5670	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2015
AP16DC6487	ETIOSVXDDIESEL5SEATER	2015
AP39NT7666	SWIFTZXIPLUSBS6	2021
AP16TG3607	AL3118ILFBT	2015
AP05TC3070	TATA ACE	2013
AP37TE0984	ALDOST	2015
AP39TT9884	MAHINDRAALFABS6-P	2021
AP31TG9414	TATALPK2518FBT	2016
AP39TX9977	TATALPK2518FBT	2017
AP16DM5597	VITARA BREZZA VDI O DIESEL	2016
AP16TY4175	TATA LPT 3118 CUMMINS FBT	2010
AP27Y5925	TATA LPT 909 FBT	2009
AP36TA1599	AL 3116 IL FBT	2011
AP39UC4443	TATA LPT 712 BS6 FBT	2023
AP40FE0847	MAHINDRA 275 DI XP PLUS	2024
AP37CV5676	VITARA BREZZA 1 2L VDI MT DIESEL 5 SEATER	2018
AP37TD7941	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2017
AP16TG6089	BOLERO MAXI TRUCK PLUS BS 3	2014
AP39NS4724	LODGY DCI RXEL|32 HP E185PSRXE 8 STR DIESEL	2015
AP39LM2096	JOHN DEERE 5310 HARVESTER	2021
AP16TK0545	MAHINDRA BOLERO MAXI TRUCK +	2017
AP37CQ9272	HYUNDAI I20 ELITE	2017
AP16TJ1122	TATA LPK 2518 FBT	2016
AP39TP9966	TATA SIGNA 2823.TK FBT	2020
AP37TB6129	TATA SE 1616 FBT-T	2011
AP37DN4242	DZIRE VXI AMT PETROL	2018
AP27BA0111	MAHINDRA XUV 500 W6 FWD	2014
AP39TY5949	TATA SIGNA 2823.TK BS6 FBT	2021
AP39TG3333	TATA LPK 2518 FBT	2019
AP39TQ1239	BHARAT BENZ 2823C BS6 FBT-T	2020
AP39VB3663	EICHER PRO 2110 BS6 FBT	2023
AP39UM3695	EICHER PRO 2114XP BS6 FBT	2022
AP05DS9892	SCROSS 1.6L ZETA DIESEL 5 SEATER	2017
AP37TK3338	TATA LPK 2518 FBT	2018
AP07TG1999	TATA SK 1613 TURBO FBT	2015
AP05TM4656	TATA LPK 2518 FBT	2018
AP16TA4799	AL TUSKER SUPER 2214 FBT	2010
AP40DF1827	VITARA BREZZA LXI BS6 PETROL 5 SEATER	2024
AP39US3814	SWIFT DZIRE VXI	2023
AP39TG7956	MAHINDRA ALFA-P	2019
AP37TE2522	TATA SUPER ACE MINT	2015
AP07TD9731	MAHINDRA BOLERO MAXI TRUCK +	2014
AP39UF0555	AL 3118 IL FBT	2014
AP37TA4668	TATA SE 1613 TURBO FBT-T	2011
AP31TV6771	HYUNDAI XCENT-P	2015
AP39TF8115	DZIREVDI DIESEL	2019
AP37TF3989	AL3718FBT	2018
AP37TF3839	AL3718FBT	2018
AP16CW7272	CIAZ1.3LZDIDIESEL5SEATER	2014
AP39KG0126	SWIFTVXIBS6PETROL5SEATER	2021
AP31CM4858	TOYOTAINNOVA-P	2008
AP39NS3556	MARUTIVITARABREZZABS6-P	2020
AP27UB1818	AL3118FBT (VIZAG YARD)	2018
AP07TG0144	AL3116ILFBT	2015
AP39X2114	TATALPK2518FBT	2019
AP37TD8046	TATAACEMEGA	2017
AP07TN1832	TATALPT3118CUMMINSFBT	2018
AP28TD0972	TATALPT1109FBT	2012
AP39NR3219	POLO1.5LHIGHLINEDIESEL5SEATER	2014
AP07TG7752	TATAACEMEGA	2016
AP39UK9899	MARUTIERTIGABS6-P	2020
AP39Y9599	ALECOMET1212FBT	2019
AP40BC7203	PUNCHADVENTUREBS6PETROL5SEATER	2023

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 22C-7-2, పాతబస్టాండ్ దగ్గర, బడేటివారి వీధి, పవర్‌పేట, ఏలూరు - 534002

08812-223388, 98499 81384

కాటేసిన తీగ!

- విద్యుదాఘాతంతో పాడి రైతు దుర్మరణం
- ఏడాదిన్నర వ్యవధిలోనే తండ్రీకుమారుల మృతి

పెదపాడు, న్యూస్‌టుడే: ఆ కుటుంబంపై విద్యుత్తు తీగలు పగపట్టాయి. ఏడాదిన్నర వ్యవధిలో తండ్రీకుమారుడిని ఒకే తరహాలో బలిగొన్నాయి. ఎస్సై కె.శారదా సతీశ్ కథనం మేరకు.. కొనికి గ్రామానికి చెందిన పండు వెంకటేశ్వరరావు(54) పశువులకు పచ్చగడ్డి కోసుకొచ్చేందుకు కొనికి-గోగుంట పంట కాలువ వద్దకెళ్లారు. అక్కడ తెగిపడి ఉన్న విద్యుత్తు తీగను గమనించకుండా కాలు పెట్టారు. విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్లి చూడగా మృతదేహమై కనిపించారు. సుమారు 18 నెలల కిందట వెంకటేశ్వరరావు కుమారుడు 22 ఏళ్ల చైతన్యబాబు సైతం పొలానికెళ్లి విద్యుదాఘాతంతోనే మృతి చెందారు. ఏడాదిన్నర వ్యవధిలోనే తండ్రీకుమారులిద్దరూ మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

రైలు నుంచి జారిపడి ఒకరి.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు. హైదరాబాద్ నుంచి హౌవుడా వెళ్తున్న ఈస్ట్‌కోస్ట్ రైలులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ఏలూరు గిలకల గేటు సమీపంలో గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు జారిపడి పోయారు. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

భీమవరం పెదఅమిరంలో అబ్యాస్ స్కూల్ ఎదురుగా రోడ్డుకి ఆనుకుని రెండవ బిట్టు 66 సెం॥ కమర్షియల్ బిట్టు అమ్మకమునకు కలదు. సం॥ప్ర: 90305 26489.

JOBS

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీయందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ Male జీ: 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను.జీ: 18-30వేలు+వసతి.8106172211

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీ కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

మామిడి తోటలో పనిచేయడానికి కుటుంబం అవసరం-కూరగాయల పెంపకం చేయాలి- కీసరగుట్ట, హైదరాబాద్ దగ్గర భూమి. ఇల్లు/ నీరు/ విద్యుత్ సౌకర్యం ఉంది. 13 వేల జీతం. ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి: 8790469838.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, కైకలూరు,అమలాపురం,ఆకివీడు,గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం & అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర॥ - అల్ట్రాటెక్ మినరల్స్ గుంటూరు, మెయిల్: ultratechminerals@gmail.com Ph:9573308158. గమనిక: అక్వారంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

- For the Information of Trade & Industry
- గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.95 పై॥

తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

మొక్క నాటుతున్న నిర్మల, ఉపాధ్యాయులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని మానవత చైర్‌పర్సన్ ఎ.నిర్మల సూచించారు. జాలిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యకర జీవన శైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. సంస్థ కార్యనిర్వాహక సభ్యులు వై.నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కృత్తిక నక్షత్రం సందర్భంగా దొండపాడు శ్రీ దత్తనాథ క్షేత్రంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి గురువారం పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం అర్చన, శతనామార్చన, ప్రత్యేక పూజలు చేసి.. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలు, ఆభరణాలు, విశేష పుష్పాలతో అలంకరించారు. ఆకాశ దీపోత్సవ సేవ నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్తూరు ఇందిరమ్మ కాలనీలోని రెండో బ్లాక్ నాలుగో లైనులో విద్యుత్తు స్తంభానికి వీధి దీపం వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంటోంది. - లక్ష్మీనారాయణ, కాలనీ వాసి

✓ సిబ్బందిని పంపి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తది ఏర్పాటు చేస్తాం. - సాంబశివరావు, విద్యుత్తు ఏఈ

దెందులూరు, న్యూస్‌టుడే: ? పోతునూరులో బస్టాండ్ సమీపంలో చెరువుగట్టు వద్ద మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. సీసాలు, గుట్కా ప్యాకెట్లు, సిగరెట్లు పడేస్తున్నారు. - రామకృష్ణ

✓ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. చెరువుగట్టు వద్ద మందుబాబులు రాకుండా చర్యలు తీసుకుంటాం. - అరిబిల్లి, పంచాయతీ కార్యదర్శి

భీమడోలు, న్యూస్‌టుడే: ? గుండుగొలనులో బీసీ కాలనీ ప్రాంతంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. డ్రైనేజీ సమస్య సైతం వేధిస్తోంది. కాలనీలో సదుపాయాలు కల్పించాలి. - రామకృష్ణ

✓ కాలనీలో దీపాలు బాగుచేయిస్తాం. కాలువలు శుభ్రం చేయిస్తాం. - రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి

ప్రమాణాలు పాటిద్దాం.. ప్రయాణాలు చేద్దాం

జాతీయ రహదారులపై అప్రమత్తత సూచికలు

జాతీయ రహదారుల్లో ఆయా ప్రాంతాలు, రోడ్ల స్థితి బట్టి వాహనాలు ఎంత వేగంతో వెళ్లాలో నిర్దేశించారు. చోదకులకు కనిపించేలా డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల దూరం నుంచే వాహన వేగం ఆధారంగా తెలిపే వేగం కనిపిస్తుంది. ఆ మేరకు వాహనం నడిపితే ఎలాంటి ప్రమాదం ఉండదు.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ఘటనల్లో కొందరు మృతి చెందుతుండగా.. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. చోదకుల నిర్లక్ష్యం కారణంగానే సింహభాగం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ.. వాహనాలు నడపడం ద్వారా సురక్షితంగా గమ్యం చేరవచ్చని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ సూచిస్తున్నారు.

రహదారులపై అక్కడక్కడా కాలువలున్నప్పుడు కల్వర్టులు నిర్మిస్తుంటారు. అక్కడ రోడ్డు విస్తీర్ణం కాస్త తగ్గుతుంది. వాహనదారు దాన్ని గమనించాలి. అక్కడ వేగం తగ్గించి వాహనాన్ని మళ్లించాలి. చోదకులను అప్రమత్తం చేస్తూ.. ముందు కల్వర్టు ఉన్నట్లు సూచికలు ఏర్పాటు చేశారు. వీటిని కనిపెట్టుకుంటూ ముందుకుసాగాలి. ఏమరపాటుగా ఉంటే కల్వర్టు గోడలను ఢీకొనే ప్రమాదముంది.

ఎన్‌హెచ్‌పై మధ్య మధ్యలో ఊళ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలు కొంత ఎక్కువగా ఉంటాయి. అందుకు పోలీసులు రక్షణ ఏర్పాట్లు చేస్తుంటారు. అక్కడ అత్యంత నెమ్మదిగా వెళ్లాల్సి ఉంది. తదనుగుణంగానే రోడ్డుకు కన్పించేలా అడ్డుగా డ్రమ్ములు, మరికొన్ని చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశారు. వీటిని గమనించాలి. అక్కడి పరిస్థితిని చూసి వాహనం నడపాలి.

ఎన్‌హెచ్‌లపై 70, 80, 100 కి.మీ.ల వేగంతో వాహనాలు రయ్‌మంటూ దూసుకెళ్తుంటాయి. మలుపుల వద్ద ఆ వేగాన్ని నియంత్రించడం కష్టం. ఈ తరహా ప్రమాదాల నివారణకు 150 మీటర్ల దూరంలోనే మలుపుల సూచికలు ఏర్పాటు చేశారు. వీటిని గమనించి సాగితే సురక్షితమే.

బాధిత కుటుంబానికి చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

చింతమనేని చేయూత!

రూ.5.10 లక్షల బీమా పరిహారం మంజూరు

పెదపాడు, న్యూస్‌టుడే: పెదవేగి మండలం జానంపేటకు చెందిన కర్రి బాబ్జి 2022లో పాముకాటుకు గురై మృతి చెందారు. ఆయన వైఎస్సార్ బీమాలో సభ్యుడైనా.. తెదేపా సానుభూతిపరుడు కావడంతో వైకాపా నాయకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవ తీసుకుని బీమా కంపెనీపై వినియోగదారుల ఫోరంలో న్యాయపోరాటం చేశారు. బాధిత కుటుంబానికి బీమా పరిహారం ఇవ్వాలని ఫోరం తీర్పునిచ్చింది. ఈ మేరకు మంజూరైన రూ.5.10 లక్షల చెక్కును దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు చింతమనేని గురువారం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.

ఉద్యోగులపై దురుసు ప్రవర్తన తగదు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తించడం తగదని పలువురు తప్పుబట్టారు. స్థానిక రెండో పట్టణ సర్కిల్ సహాయ కమిషనర్ కార్యాలయంలో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు గురువారం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కె.చిట్టిబాబు మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులంతా కలిసికట్టుగా పని చేయాలని, కింది స్థాయి ఉద్యోగులను ఉన్నతాధికారులు గౌరవించాలని సంయుక్త కార్యదర్శి జి.జాన్‌బాబు కోరారు.

సాంకేతిక పద్ధతులు అవలంబిద్దాం

ఉంగుటూరు: డ్రోన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు అవలంబించి.. అధిక ఆదాయం ఆర్జించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో ఆయనను పలువురు కలిసి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. వాటిని పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. ఏలూరు కాలువ వెంబడి పశువుల రేవు, మెట్ల రేవులు నిర్మించాలని భీమడోలు మండలం సూరప్పగూడెం పంచాయతీ పాతూరుకు చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు. అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ మంజూరు చేసిన డ్రోన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.

విగ్రహావిష్కరణ.. చేబ్రోలు (ఉంగుటూరు): చేబ్రోలులో తెదేపా దివంగత నేత, దాత బూరుగుపల్లి వీరవెంకట ఆంజనేయులు విగ్రహాన్ని ఉంగుటూరు, గోపాలపురం ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, మద్దిపాటి వెంకటరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు గురువారం ఆవిష్కరించారు. బూరుగుపల్లి కుమారుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుండె వైద్య శిబిరం, శుద్ధినీటి కేంద్రాలను వారు ప్రారంభించారు. సర్పంచి రాందే లక్ష్మీసునీత, నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తలు అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎస్సై మదీనాబాషా

భీమడోలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మదీనాబాషా సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి ఎవరూ మోసపోవద్దన్నారు. ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి పోలీసు, సీబీఐ, అనిశా అధికారులని డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సమీప పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9న మెగా వైద్య శిబిరం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో విజయ హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎంహెచ్‌ఏ కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి మజ్జి కాంతారావు తెలిపారు. హృద్రోగ వైద్యుడు పి.రితీశ్, నేత్ర వైద్యుడు జి.తేజస్వి, జనరల్ ఫిజిషియన్ యం.రాంబాబు పాల్గొని రోగులను పరీక్షిస్తారని చెప్పారు. అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో కోరారు.

పారని నీరు.. ఆగని కన్నీరు

నిడమర్రు మండలం బావాయిపాలెంలోని పేదల కాలనీలో కనీస సదుపాయాలు మృగ్యమయ్యాయి. కాలనీలో రోడ్లు నిర్మించకపోవడంతో.. చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయి పంట కాలువలను తలపిస్తున్నాయి. ఆయా దారుల్లో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

పిచ్చిమొక్కలు.. సర్పాల నిలయాలు

ఏలూరు నగరం పవరుపేట రైల్వేస్టేషన్ బయట పిచ్చిమొక్కలు పెరిగిపోయి కనిపిస్తున్నాయి. వాటిని సిబ్బంది తొలగించకపోవడంతో.. సర్పాలు, విష పురుగులకు నివాసాలుగా మారాయి. ఫలితంగా ప్రయాణికులు, నగరవాసులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

అధ్వాన దారి.. అవస్థల తీరిది

గణపవరం నుంచి పడమర విప్పర్రుకెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. అడుగుకో గుంత చందాన మారడం.. కంకర తేలిపోవడంతో ప్రయాణికులు, చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ గోతులను గమనించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. - న్యూస్‌టుడే, గణపవరం

క్రమబద్ధీకరణ.. విస్మరణ

గణపవరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. దుకాణాలు రహదారిపైకి చొచ్చుకురావడం, వ్యాపార సముదాయాల ముందు వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పోలీసులు విస్మరించడంతో.. వాహనదారులు నరకం చూస్తున్నారు. - న్యూస్‌టుడే, గణపవరం

చేతికందే ఎత్తు.. ప్రమాదం నిలువెత్తు

నిడమర్రు మండలం అడవికొలను కాలనీకెళ్లే రోడ్డు పక్కన విద్యుత్తు మీటరు, నియంత్రిక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. పిల్లల చేతికందే ఎత్తులో ఉండటంతో.. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఏఈ ప్రసాద్‌రాజు తెలిపారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ది గర్ల్‌ఫ్రెండ్
అంబిక మినీ	ప్రిడేటర్ బ్యాండ్‌ల్యాండ్స్
సాయిబాలాజీ	తెలుసు కదా
బాలాజీ	బాహుబలి ఎపిక్
సత్యనారాయణ స్క్రీన్ 1	ధామా
సత్యనారాయణ స్క్రీన్ 2	డ్యూడ్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	జటాధర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	కర్మణ్యే వాధికారస్తే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	మాస్ జాతర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రిడేటర్ బ్యాండ్‌ల్యాండ్స్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	జటాధర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో

ఖరీఫ్‌లో కొంటాం.. రబీలో కొనలేం!

● పీఆర్126 రకం సాగు చేయొద్దు ● స్పష్టం చేస్తున్న వ్యవసాయాధికారులు

భీమడోలు, న్యూస్‌టుడే

తెగుళ్లను తట్టుకుంటాయి.. దిగుబడులు బాగుంటాయి.. పంట త్వరగా కోతకొస్తుందన్న ఆశతో డెల్టాలో ఎక్కువ మంది రైతులు పంజాబ్ వెరైటీ పీఆర్ 126 వరి రకం సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని పూళ్ల, ఎ.గోకవరం, కైకరం, భీమడోలు తదితర ప్రాంతాల్లో 15 వేల ఎకరాలకు పైగా ఈ రకం సాగవుతోంది. తద్వారా 60-80 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఈ రకం వరి పంటకు(ధాన్యానికి) మార్కెటింగ్(ఎగుమతులు) లేకపోవడంతో అధికారులు సాగు చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధిక దిగుబడులిచ్చినా.. ప్రస్తుత ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల ఎకరాలకు పైగా వరి సాగైంది. పీఆర్ 126 రకాన్ని 25 వేల ఎకరాలకు పైగా పండిస్తున్నారు. ఈ రకం ఎకరాకు 45 బస్తాలకు పైగా దిగుబడులొస్తోంది. వాస్తవానికి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పండే ధాన్యాన్ని ఎక్కువగా ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తారు. పీఆర్ 126 ధాన్యం ఆహార నాణ్యత తక్కువగా ఉండటం, నూక ఎక్కువగా వస్తుండటంతో ఎగుమతులు నిలిపివేశారు. అధిక దిగుబడులొస్తున్నా.. నాణ్యత లేకపోవడంతో మిల్లర్లు ధాన్యం సేకరణ నిలిపివేశారు.

ఉంగుటూరులో సాగవుతున్న వరి

ప్రత్యామ్నాయమే మార్గం.. 'ఎగుమతుల్లేనప్పుడు అధిక దిగుబడి వచ్చినప్పటికీ పీఆర్-126 రకం సాగు చేయడం రైతులకు నష్టమే. దీన్ని కొనేవారు లేక ధర పతనమవుతుంది. రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. మార్కెటింగ్ లేకపోవడంతోనే ఈ రకం సాగు చేయొద్దని చెబుతున్నాం. రబీ నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పండించొద్దు. ప్రత్యామ్నాయాలైన ఎంటీయూ 1293, ఎంటీయూ 1282, 1426, మార్టేరు వెరైటీ 1121 రకాలు సాగు చేసుకోవాలి' అని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా సూచించారు.

నా పేరు బంగా నిర్వల. మాది పేద కుటుంబం. రోజూ పనికెళ్తేనే కుటుంబం గడుస్తుంది. ఇటీవల డ్వాక్రా సంఘంలో ఉన్నతి ద్వారా రూ.50 వేలు రుణం తీసుకుని చేపల వ్యాపారం పెట్టుకున్నా. కుటుంబ పోషణకు నా వంతు తోడ్పాటునందిస్తున్నా.

ఉన్నతి.. ఆర్థిక ప్రగతి!

అతివలకు రూ.3 లక్షల వరకు రుణాలు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోంది. డ్వాక్రా మహిళలు సొంతంగా యూనిట్లు స్థాపించుకునేందుకు తోడ్పాటునందిస్తోంది. ఇందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. బ్యాంకుల నుంచి విరివిగా అనుసంధాన రుణాలు అందిస్తోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తోంది.

విడుదల ఇలా (రూ.లక్షల్లో)..

మండలం	సభ్యులు	రుణం
నిడమర్రు	62	31
భీమడోలు	68	34
ఉంగుటూరు	36	18
గణపవరం	56	28

120 మందికి మంజూరు.. ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలున్నాయి. ఎంసీపీ ద్వారా 222 మంది రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఇప్పటి వరకు 120 మందికి సుమారు రూ.60 లక్షల మేర రుణాలు అందజేశారు. మిగతా వారికీ త్వరలోనే మంజూరయ్యే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. 'యూనిట్ ఆధారంగా ఒక్కొక్కరికి రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు మంజూరు చేస్తారు. రూ.50 వేలకు 24 నెలలు, రూ.2-3 లక్షలకు 48 నెలలపాటు వాయిదాలు చెల్లించేలా గడువు విధిస్తారు. వడ్డీ లేకపోవడంతో గడువులోపు చెల్లించకుంటే అపరాధ రుసుం విధిస్తారు' అని నిడమర్రు ఏపీఎం రత్నకుమార్ తెలిపారు.

బస్‌షెల్టరు నిర్మాణ పనులు ప్రారంభం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం నారాయణపురంలో గణపవరానికి వెళ్లే రోడ్డు పక్కన బస్‌షెల్టరు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. అక్కిన వెంకట్రావు జ్ఞాపకార్థం ఆయన మనుమడు అక్కిన శేషగిరి(శేషు) దీన్ని నిర్మిస్తున్నారు. సర్పంచి అలకనంద, అక్కిన నాగమణి, బొమ్మిడి అనిల్ తదితరులు పర్యవేక్షించారు.

పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సత్రంపాడులోని పారిశ్రామికవాడలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. థర్మోకోల్ షీట్ల లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్తు తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యింది. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పి వేశారు. మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

పరిశీలకుడిగా పీడీ రమేశ్

దెందులూరు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా నున్న గ్రామంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు జరగనున్నాయి. గోపన్నపాలెం ఉన్నత పాఠశాల పీడీ రమేశ్‌ను పరిశీలకుడిగా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఒత్తిడి అధిగమిస్తే ఆరోగ్యం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పిల్లలు, పెద్దలు ఒత్తిడి అధిగమిస్తేనే ఆరోగ్యంగా జీవించగలరని జిల్లా మానసిక ఆరోగ్య నోడల్ అధికారి కె.హెచ్.కోమలి అన్నారు. జాతీయ మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విచ్చలవిడిగా సెల్‌ఫోన్ చూడటం ద్వారా పిల్లలు మానసిక సమస్యల బారిన పడే ప్రమాదముందని హెచ్చరించారు. వాటిని అధిగమించేందుకు పుస్తకాలు చదవాలని సూచించారు. మానసికంగా ఇబ్బందులుంటే టోల్‌ఫ్రీ నంబరు 14416కు ఫోన్ చేయాలని ఆమె సూచించారు.

జిల్లా మహాసభ విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న శ్రీనివాస్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో ఈ నెల 8న నిర్వహించనున్న ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక అన్నేభవన్‌లో గురువారం ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. సంఘ జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాసభలో రైతుల సమస్యలు చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. సంఘ నూతన కమిటీని ఎన్నుకుంటామని ఆయన పేర్కొన్నారు.

సులభ విధానంలో బోధన

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: విద్యార్థులకు సులభ పద్ధతుల్లో బోధించి, సత్ఫలితాలు సాధించాలని ఎంఈవో-1 ఇ.శ్రీనివాసరావు అన్నారు. గుండుగొలను ప్రాథమిక పాఠశాల-1ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు పాండురంగారావు, ఉపాధ్యాయులు సంధ్య, దీప్తి, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన స్వాగతోత్సవం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన స్వాగతోత్సవం ఆకట్టుకుంది. 2025-26లో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సీనియర్లు ఘన స్వాగతం పలికారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు పి.నిర్మలాకుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానాచార్యుడు జి.గిరిబాబు, ఉప ప్రధానాచార్యుడు అజయ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చైతన్యంతో క్యాన్సర్‌ను జయిద్దాం


నృత్యం చేస్తున్న వైద్య కళాశాల విద్యార్థులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా చైతన్యంతో క్యాన్సర్‌ను జయిద్దామని ఆశ్రం సీఈవో హనుమంతరావు అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా.. స్థానిక కొత్త బస్టాండ్‌లో ఆశ్రం వైద్య కళాశాల విద్యార్థులు గురువారం నృత్యాలు చేస్తూ అవగాహన కల్పించారు. అంతకుముందు నగరంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రదర్శన చేపట్టారు. హనుమంతరావు మాట్లాడుతూ.. ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా సులభంగా నయం చేయొచ్చని తెలిపారు. వైద్యులు సింధూ, సారథి, శైలజ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. చింతలపూడికి చెందిన ఆటో డ్రైవర్ కాజు చినఏసు, ఆయన భార్య బేబీ రోజూ ఏలూరులో కూరగాయలు కొనుగోలు చేసి తమ ప్రాంతానికి తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం దంపతులిద్దరూ ఆటోలో ఏలూరొస్తున్నారు. బుట్టాయిగూడేనికి చెందిన డ్రైవర్ కర్రి ఫ్రాన్సిస్ తన ఆటోలో ఏలూరు నుంచి చింతలపూడి రోడ్డుకెళ్తున్నారు. మార్గం మధ్యలోని వంగూరు వంతెన సమీపాన ఎదురెదురుగా ఆటోలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఫ్రాన్సిస్‌ను విజయవాడ తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

పెదవేగి(పెదపాడు): పెదవేగికి చెందిన కొలికిపాముల రాజేశ్ పొక్లెయిన్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. తన ఇంటి అవసరాలకు ఈ నెల 4న ట్రాక్టరులో మట్టి లోడు చేసి తీసుకొస్తుండగా.. మార్గం మధ్యలో మరో ట్రాక్టరు ఎదురుగా ఢీకొంది. ఈ ఘటనలో రాజేశ్‌కు గాయాలయ్యాయి. అతడిని సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు.

భార్యపై వేధింపులు.. పెదపాడు: రామచంద్రపురానికి చెందిన ఆకుల నరేశ్ తమిళనాడులో ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగం చేస్తుంటారు. ఈయనకు విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం గొల్లపల్లికి చెందిన రాధాల మైత్రితో రెండేళ్ల కిందట వివాహమైంది. ఇటీవల అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్నాడు. దాంతో ఆమె పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.శారదాసతీశ్ తెలిపారు.

కోళ్ల వ్యర్థాల లారీ స్వాధీనం

పెదపాడు: విజయవాడ పరిసరాల నుంచి సేకరించిన కోళ్ల వ్యర్థాలను పెదపాడు మండలంలోని పలు చేపల చెరువులకు లారీలో తరలిస్తున్నారు. మార్గం మధ్యలోని వసంతవాడలో పోలీసులు లారీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.శారదా సతీశ్ తెలిపారు.

జూద స్థావరంపై దాడి

భీమడోలు: ఆగడాలలంకలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై బుధవారం అర్ధరాత్రి పోలీసులు దాడి చేశారు. తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.42,700, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు. జూదమాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పత్రికాప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.No.1011/2025 In O.S.No.46/2025
బిట్వీన్ :
కోదూరి ప్రభాకరరావు ...పిటీషనర్/వాది
మరియు
సున్నం సత్యనారాయణ & 3 అదర్స్
...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు 1 టు 4
పిటీషనర్/వాది తరుపున దాఖలుచేసిన పబ్లికేషన్ టు
3వ ప్రతివాది: సున్నం రామలక్ష్మి,తండ్రి.సత్యనారాయణ, 16వ వార్డ్, అప్పారావుపాలెం గ్రామము, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, భీమడోలు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్ట్ పరిధి.
4వ ప్రతివాది: సున్నం పద్మ,తండ్రి. సత్యనారాయణ, 16వ వార్డ్, అప్పారావుపాలెం గ్రామము, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, భీమడోలు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్ట్ పరిధి.
ఈ పై నెంబరు దావా గ్రంథములో వాది యొక్క రిజిష్టర్ తనఖా బాకీని రాబట్టుకునే నిమిత్తము మీ పై దావా దాఖలు చేసియున్నారు. ఆ గ్రంథములో మీరు ఇరువురూ 3వ,4వ ప్రతివాదులుగా యుండి యున్నారు. వాదిగారు మీ అడ్రస్ కు నోటీసులు పంపగా మీరు ఇరువురు బెంగళూరు వెళ్ళిపోయారని నోటీసులు తిరిగి వచ్చేసినవి.
కావున పై నెంబరులో గ్రంథములో 3వ,4వ ప్రతివాదులు అయిన మీరు ఇరువురు పైన పేర్కొనిన శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరు అగుటకు గాను వాయిదా 28.11.2025వ తేదిన వేసియున్నారు. సదరు తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు ఇరువురు పై కోర్ట్ వారి యెదుట స్వయముగా గాని లేదా మీ తరుపు న్యాయవాది గారి దగ్గర గాని హాజరు అయ్యి మీ అక్షేపణలు తెలియపరచు కోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)
సం/- జి.వి.రవికుమార్
అడ్వకేట్, నోటరి,హైకోర్టు అడ్వకేట్ ,డోర్‌నెం.1-124, శ్రీహరినగర్, భీమడోలు, భీమడోలు మండలం.
సెల్:94401 83345 & 8801119091

ఎన్నాళ్లో ఎదురుచూపులు!

అందని పాసు పుస్తకాలు.. రైతుల ఇక్కట్లు

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోని భూయజమానులు పట్టాదారు పాసు పుస్తకాలకు ఎదురుచూస్తున్నారు. రీ సర్వే చేపట్టి ఏడాదిన్నర దాటినా.. నేటికీ పంపిణీకి నోచుకోలేదని వాపోతున్నారు. పంట, బంగారు ఆభరణాలపై రుణాలు పొందేందుకు పాస్ పుస్తకాలు అవసరముందని.. అవి లేక రుణాలందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సానిగూడెంలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దారు సుమతి

తీవ్ర అభ్యంతరం.. గత ప్రభుత్వ హయాంలో దెందులూరు, ఏలూరు గ్రామీణ, పెదపాడు మండలాల్లో రీ సర్వే పూర్తి చేశారు. అప్పట్లో భూముల పాస్ పుస్తకాలపై రాజముద్రకు బదులు మాజీ సీఎం జగన్ చిత్రం ముద్రించడంపై రైతులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనికితోడు ఒకరి పొలం మరొకరి పేరుతో అడంగల్‌లో నమోదు కావడం, భూముల కొలతల్లో వ్యత్యాసాలు రావడం తదితర సమస్యలపై రైతులు ఆందోళనకు గురయ్యారు.

అనుమతులిచ్చినా.. 2024లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రీ సర్వే జరిగిన గ్రామాల్లో వెబ్‌ల్యాండ్ ఆధారంగా కొత్త పాస్ పుస్తకాలు అందించేందుకు అనుమతులిచ్చింది. కానీ, ఇప్పటి వరకు పంపిణీ చేయలేదు. కూటమి ప్రభుత్వ హయాంలో మొదటి విడతలో మలకచర్ల, రెండో విడతలో రామారావుగూడెం, ముప్పవరం గ్రామాల్లో రీ సర్వే చేశారు. మూడో విడతలో నాగులదేవునిపాడు, శింగవరం, వేగవరం, గోపన్నపాలెంలో ప్రక్రియ సాగుతోంది. 'రీ సర్వే పూర్తయిన గ్రామాల భూములకు సంబంధించి పాస్‌పుస్తకాలు ముద్రణ సాగుతోంది. అవి రాగానే ఈకేవైసీ చేసి పంపిణీ చేస్తాం' అని దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాల తహసీల్దార్లు సుమతి, విజయరాజు తెలిపారు.

పోలవరం

• పోలవరం • చింతలపూడి

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదిక

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: వచ్చే నెల 13న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.మధుబాబు అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ గురించి న్యాయవాదులతో జడ్జి మధుబాబు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదిక అనే విషయాన్ని కక్షిదారులకు తెలియజేయాలని సూచించారు.

లబ్ధిదారులు తక్షణం ఇంటిని నిర్మించుకోండి

లక్కవరంలో మాట్లాడుతున్న స్లీవజోజి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు తక్షణం ఇంటిని నిర్మించుకోవాలని తహసీల్దార్ స్లీవజోజి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హౌసింగ్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

బయ్యనగూడెం: గర్భిణితో మాట్లాడుతున్న అమృతం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం, బయ్యనగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పి.జె.అమృతంజాన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీల్లో అందుతున్న వైద్యసేవలపై రోగులను ప్రశ్నించారు. గర్భిణులకు సంబంధించి ఆరోగ్య పరీక్షల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది తీరుపై ఆరా తీశారు. ఆమె వెంట వైద్యాధికారులు గీతారాణి, తస్లిమ, ఆరోగ్య విస్తరణాధికారి ఎల్.సుబ్రహ్మణ్యం, వైద్యులు ఉమాశంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పాఠశాల వద్దకే బియ్యం అందించాలి: యూటీఎఫ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన బియ్యం తరలించే భారాన్ని ఉపాధ్యాయులకు తప్పించాలని, పాఠశాల వద్దకే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యూటీఎఫ్ మండలశాఖ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహసీల్దారు ఎన్.నాగరాజు, మండల విద్యాధికారి జె.సురేశ్‌బాబుకు వినతిపత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంఘం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.రాంబాబు, ఎస్.రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి ఎ.విక్టర్‌బాబు, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆడేస్తాం.. గెలిచేస్తాం.. రగ్బీలో రాణిస్తున్న విద్యార్థులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రగ్బీలో జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అదరగొట్టారు. జిల్లా స్థాయిలో అండర్ 14, 17 విభాగాల్లో ప్రతిభ చూపిన.. సుమారు పది మంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరంతా శుక్రవారం నుంచి గన్నవరంలో జరగనున్న పోటీల్లో ఆడనున్నారు. ఈ ఏడాది పాఠశాలకు కొత్తగా వచ్చిన పీడీలు ఈ విద్యార్థులకు రగ్బీ ఆటపై తర్ఫీదు ఇచ్చారు.

ఇష్టంతో ఆడా.. నాకు క్రీడలంటే బాగా ఇష్టం. రగ్బీలో అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక వ్వడం ఆనందంగా ఉంది. ఇక్కడ బాగా రాణించి మా పాఠశాలకు గుర్తింపు తెస్తా. రగ్బీ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇష్టంతో ఆడుతున్నాం. **- సీహెచ్ షణ్ముఖ లక్ష్మీజితేంద్ర**

శిక్షణతో.. రగ్బీతోపాటు క్రికెట్, కబడ్డీ పోటీల్లో నేను జిల్లా స్థాయిలో ఆడా. ఈ ఏడాది రాష్ట్ర పోటీలకు అండర్ 17 విభాగంలో ఎంపికయ్యా. మా ఫిజికల్ డైరెక్టర్లు నలుగురు బాగా ఆటలు నేర్పిస్తున్నారు. దీని వల్ల మేమే బాగా ఆడగలుగుతున్నాం. మంచి క్రీడాకారుడిని అవుతా. **- దాసు రాజశేఖర్**

మంచి ఉద్యోగం.. క్రీడల్లో ప్రతిభ చూపి ఆ కోటాలో మంచి ఉద్యోగం సాధిస్తా. క్రీడలతోపాటు చదువులోను నేను ముందుంటా. అండర్ 14లో రాష్ట్ర పోటీలకు వెళ్తున్నా. 7వ తరగతి చదవుతున్నా. 10 పూర్తయ్యే లోపు మరింత బాగా ఆడి గుర్తింపు తెచ్చుకుంటా. **- ఇమ్మన హేమంతకుమార్**

జాతీయ క్రీడాకారులం.. ఆట నేర్చుకున్న కొద్ది నెలల్లోనే రగ్బీలో మేము రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాం. ఈ ఆటపై మరింత సాధన చేస్తే బాగా ఆడగలం. జాతీయ క్రీడాకారులం కావాలని ఆకాంక్షిస్తున్నాం. క్రీడల్లో రాణించి మంచి ఉద్యోగం సాధిస్తాం. **- గుర్రం పీటర్, ఎం.అభిరాంకిరణ్‌కుమార్**

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..

జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? బోసుబొమ్మ కూడలి, పాతబస్టాండ్‌లో సాయంత్ర వేళల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దుకాణాలకు వచ్చిన వారు ద్విచక్ర వాహనాలు రోడ్లపైనే పెడుతున్నారు. **- అబ్దుల్**
✔ సాయంత్రం వేళల్లో రద్దీ క్రమబద్ధీకరిస్తాం. వాహనాలు రహదారులపై నిలుపకుండా అవగాహన కల్పిస్తాం. **- సతీశ్‌కుమార్, ఎస్సై**
జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ? ఏలూరు రోడ్డులో విపరీతంగా దుమ్ము లేస్తోంది. **- సత్యనారాయణ**
✔ రోడ్డుపై దుమ్ము లేవకుండా నీళ్లతో తడిపిస్తాం. **- కె.వి.రమణ, కమిషనర్, జంగారెడ్డిగూడెం**

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, టి.నరసాపురం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో చింతలపూడి, పోలవరం మండలాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ★ జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కంచెర్ల రామ్‌చైతన్య వాలీబాల్‌లో ప్రతిభ చూపి ఉమ్మడి జిల్లా జట్టులో చోటు సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ★ వంగపల్లిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉండ్రాజవరపు మహేందర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హైజంప్ అండర్ 14 విభాగంలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని కౌసల్య తెలిపారు. ★ కొయ్యలగూడెంలోని మేధా పాఠశాలకు చెందిన బి.ధరణి రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో 100 మీ. పరుగు పందెం పోటీలకు ఎంపికైంది. ★ లంకాలపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు కణితి తన్వాస లక్ష్మీప్రవల్లి డిస్కస్ త్రో, పూనెం సంజన షాట్‌పుట్, జావెలిన్ త్రో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నదేవి తెలిపారు. నూతి రామన్నపాలెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థి భవనం కార్తికేయరెడ్డి అండర్-17, 800 మీటర్ల పరుగు పందెం పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ జలగం చిన్న తెలిపారు. ★ మర్కినవారిగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థిని యర్రంశెట్టి అనసూర్యతేజ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు.

అయిదు పంచాయతీ భవనాలు మంజూరు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పంచాయతీరాజ్ డివిజన్ పరిధిలో అయిదు గ్రామ పంచాయతీ భవనాలకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో నిధులు మంజూరైనట్లు పీఆర్ ఈఈ శ్రీను గురువారం తెలిపారు. ఒక్కో పంచాయతీకి రూ.32లక్షలు చొప్పున మంజూరయ్యాయి. ఇందులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.7లక్షలు, ఆర్‌జీఎస్ఏ నిధులు రూ.25లక్షలు చొప్పున వెచ్చిస్తారన్నారు. జంగారెడ్డిగూడెం మండలంలో అమ్మపాలెం, ద్వారకాతిరుమల మండలంలో ఐఎస్ జగన్నాథపురం, మద్దులగూడెం, ఐఎస్ బుట్టాయగూడెం, ఐఎస్ చంద్రకుంట (సత్తాల) గ్రామాలకు ఇవి మంజూరయ్యాయన్నారు.

డిసెంబర్ 26న శతజయంతి ఉత్సవాలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లాలో డిసెంబరు 26న జరిగే సీపీఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. చింతలపూడి సీపీఐ కార్యాలయంలో టి.నరసాపురం, చింతలపూడి, వేలేరుపాడు, ఏలూరు, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల, జీలుగుమిల్లి మండలాల నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

అందించిన సేవలు ఆదర్శనీయం

లింగపాలెంలో రామారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే

లింగపాలెం (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ వ్యక్తి కంఠ రామారావు అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. లింగపాలెంలో ఎంఈవోగా విధులు నిర్వర్తించిన రామారావు ఉద్యోగ విరమణ సన్మానం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా, ఎంఈవోగా రామారావు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పంకజ్‌కుమార్, తహసీల్దార్ నజీర్, ఎంపీడీవో వాణి, ఎంఈవోలు జంగం రవీంద్ర, సబ్బితి నరసింహమూర్తి, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలకు స్థలాలు అవసరం.. చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో దహన సంస్కారాలకు స్థలాలు లేని ప్రాంతాల్లో స్థలసేకరణ చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ గురువారం టెలికాన్ఫరెన్స్‌లో నాలుగు మండలాల తహసీల్దార్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి మజిలీకి స్థలాలు లేక రహదారుల వెంబడి అంతిమ సంస్కారాలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

పాలక మండలి బోర్డుకు ఎంపిక

లింగపాలెం (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: లింగపాలెం మండలం రంగాపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు కొప్పెర్ల నాగరాజును శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి బోర్డు సభ్యునిగా నియమించడంతో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజును పలువురు నాయకులు, సంఘం సభ్యులు సన్మానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం

అలంకరణలో స్వామి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కార్తిక మాసం కృత్తికా నక్షత్రం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారి ఉపాలయమైన శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలు, పల్లిపూలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, అన్నాభిషేకం, లక్షబిల్వార్చన వంటి ప్రత్యేక పూజలు చేశారు.

స్వామివారికి వెండి శఠారి, పళ్లెం సమర్పణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్రపాలకమైన భ్రమరాంబమల్లేశ్వరస్వామికి గ్రామానికి చెందిన పావులూరి వెంకట సత్య కామేశ్వరరావు 780 గ్రాముల వెండి శఠారి, పళ్లెం సమర్పించారు. గురువారం వీటిని ఆలయ ఈవో ఎన్‌వీఎస్‌ఎన్ మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో దాతను ప్రత్యేకంగా అభినందించారు.

అందుబాటులో వ్యవసాయ పరికరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల సొసైటీలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని సొసైటీ ఛైర్మన్ పోలిన శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పలువురు రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేశారు.

గొయ్యి.. ప్రమాదమోయి...!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం మసీదు రోడ్డులో మంచినీటి పైపులైను లీకేజీ కావడంతో మరమ్మతుల నిమిత్తం నెల రోజుల కిందట గొయ్యి తవ్వారు. అయితే నాటి నుంచి నేటి వరకూ పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేయకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రహదారి అంచున ఉన్న గొయ్యి కనిపించకపోవడంతో పాదచారులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

చూడకుంటే.. గోవిందా.. !

జాతీయ రహదారి 516డిలో భాగంగా కొయ్యలగూడెంలో తితిదే కల్యాణ మండపం వద్ద సీసీ డ్రెయిన్‌పై నిర్మించిన కాంక్రీట్ శ్లాబ్ కూలి పెద్ద గొయ్యి పడింది. దీంతో కల్యాణ మండపానికి వెళ్లే దారిలో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శ్లాబ్ కోసం అమర్చిన ఇనుప ఊచలు పైకి వచ్చి ప్రమాదకరంగా మారాయి. దీనిపై జాతీయ రహదారుల విభాగం డీఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలోనే మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ**

మున్సిపల్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ఏపీ మున్సిపల్ ఉద్యోగుల సంఘం జంగారెడ్డిగూడెం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా రేలంగి నాగరాజు, కార్యదర్శిగా కూనపాముల విఘ్నేష్ ఎన్నికయ్యారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్.. కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీని ఇటీవల ఎంపిక చేసినట్లు కమిటీ కార్యదర్శి గొలిశెట్టి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ నెల 9న కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా మోహనరావు, ఉపాధ్యక్షులుగా దుర్గబాబు, జగదీష్, మాటూరు చంటి, కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా సత్యనారాయణ, ఇతర సభ్యులు ఎంపికయ్యారని చెప్పారు.

'దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి'

పాల్గొన్న నియోజకవర్గం కన్వీనర్ రామకృష్ణ, నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని భాజపా నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ పిలుపునిచ్చారు. బుట్టాయగూడెంలో మండల అధ్యక్షుడు కోసూరి నరేశ్ అధ్యక్షతన గురువారం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, భాజపా జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి తోడ్పాటు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని మహిళల స్వయం ఉపాధికి మరింత తోడ్పాటును అందిస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. దర్భగూడెంలో హార్ట్స్ అఫైర్స్, హోప్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు గురువారం ఆయన కుట్టుమిషన్లు పంపిణీ ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం మమత మల్టీ స్పెషాలిటీ, జాగృతి నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజల తరఫున పోరాడి అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు సిరికొండ రామారావు అన్నారు. చాగరపల్లిలో గురువారం నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభల్లో ఆయన మాట్లాడారు. వీరుల స్తూపాల వద్ద జెండా ఎగరేసి నివాళులర్పించారు.

'అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలి'

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మెట్ట ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలంటూ జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మితకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శి జయవరపు శ్రీరామమూర్తి, కొండపల్లి రవి గురువారం జంగారెడ్డిగూడెంలోని ఆమె కార్యాలయంలో కలిసి విన్నపించినట్లు తెలిపారు.

మన్యం నుంచి.. సింగపూర్ అధ్యయనానికి

గుర్రం గంగాధరరావు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో పనిచేస్తున్న జంతుశాస్త్ర అధ్యాపకుడు గుర్రం గంగాధరరావు సింగపూర్‌లో విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు వెళ్లడానికి ఎంపికయ్యారు. ఆయన ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ నెల 27 నుంచి వారం పాటు 78 మందితో కూడిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ పర్యటనకు పంపనుంది. అందులో గంగాధరరావు ఒకరు.

ఎట్టకేలకు పొగాకు రైతులకు ఎరువులు

ఏఎంసీ వద్ద ఎరువులు అందజేస్తున్న అధికారులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు రైతులకు ఎట్టకేలకు గురువారం నుంచి ఎరువుల పంపిణీ ప్రారంభమైంది. జంగారెడ్డిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రైతులకు ఒకటో వేలం కేంద్రం వేలం నిర్వహణాధికారి శ్రీహరి, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు తదితరులు ఎరువుల పంపిణీ ప్రారంభించారు. డీసీఎంఎస్ ద్వారా రైతులకు వీటిని అందిస్తున్నారు. ఈ ఏడాది కొనుగోళ్ల ఆలస్యం కావడం వల్ల గోదాముల సమస్య తలెత్తింది. దీంతో స్థానిక ఏఎంసీలో గోదాములు అద్దెకు తీసుకున్నారు. ఇక్కడ ఎరువులు నిల్వ చేసి ఇక నుంచి జంగారెడ్డిగూడెంలోని ఒకటి, రెండు వేలం కేంద్రాల రైతులకు సరఫరా చేయనున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ప్రశాంత్, రైతు సంఘాల అధ్యక్షులు సత్రం వెంకట్రావు, పరిమి రాంబాబు, నాయకులు కరాటం రెడ్డినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుణె నుంచి పూరీ క్షేత్రానికి సైకిల్ యాత్ర

కొయ్యలగూడెంలో యాత్రికుల బృందం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని పుణెకు చెందిన ప్రైవేటు ఉద్యోగులు 47 ఏళ్ల యువరాజ్ పాటిల్, 46 ఏళ్ల ఆనంద గుంజాల్, 51 ఏళ్ల పోలీసు ఉద్యోగి అజయ్ ధరేకర్‌లతోపాటు ఇరవై ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి రాఘవేంద్ర పాండా ఒడిశాలోని పూరీ జగన్నాథుడి దివ్యక్షేత్రానికి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ నెల రెండో తేదీన పుణెలో ప్రారంభమైన వీరంతా సుమారు వెయ్యి కి.మీలు ప్రయాణించి గురువారం కొయ్యలగూడెం చేరారు. ఈ క్రమంలో తమను కలిసిన 'న్యూస్‌టుడే' తో వారు మాట్లాడారు. రోజుకు సుమారు రెండు వందల కి.మీల దూరం ప్రయాణిస్తున్నామని, 1700కి.మీల తమ యాత్ర ఈ నెల 12న పూరీక్షేత్రానికి చేరనున్నట్లు చెప్పారు. మోర్ రైడ్స్-మోర్ స్మైల్స్ నినాదం యాత్ర లక్ష్యమన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా ఒడిశా చేరుతామని చెప్పారు. ఇప్పటికే పుణె నుంచి కన్యాకుమారి, కేదార్‌నాథ్, జమ్ము తదితర ప్రాంతాలను సైకిల్ యాత్ర ద్వారా సందర్శించినట్లు తెలిపారు.

ఇనుప కంచె ధ్వంసంపై ఫిర్యాదు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: తమ పొలం సరిహద్దులో వేసిన ఇనుప కంచెను ధ్వంసం చేశారని గెడా కృష్ణకిశోర్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. గత జనవరిలో అప్పటి తహసీల్దార్ పొలం సరిహద్దులను నిర్ణయిస్తూ ధ్రువపత్రం ఇచ్చిన వెంటనే ఇనుప కంచె వేసుకున్నామని పేర్కొన్నారు. బుధవారం సిమెంటు దిమ్మెలను పడగొట్టేసి ఇనుప కంచెను ముక్కలుగా చేసేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జూద స్థావరంపై దాడి

లింగపాలెం (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: లింగపాలెం మండలం సింగగూడెం గ్రామశివారులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై ధర్మాజీగూడెం పోలీసులు గురువారం దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.2,050 స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అవసరం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు కోరారు. టి.నరసాపురంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యకాస జిల్లా మహాసభలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూమి, ఉపాధి హామీ, ఇళ్ల స్థలాలు, ఆయిల్‌పాం కార్మికులు సమస్యలపై వ్యకాస నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, నాగేంద్రరావు, జీవరత్నం, ముత్యాలమ్మ, వెంకట్రావు, సుధారాణి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సస్యరక్షణతో అధిక దిగుబడులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని గిరిజన రైతులు మామిడి, జీడిమామిడి తోటల సాగులో అవగాహనతో మెరుగైన సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా నాణ్యతతో అధిక దిగుబడులను సాధించవచ్చని ఐటీడీఏలోని ప్రాజెక్టు ఉద్యానవనాధికారి శ్రీనివాస్ సూచించారు. బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామమైన ఉప్పరిల్లలో నాబార్డ్ మాతోట కార్యక్రమం కింద గురువారం కొండరెడ్డి తెగ గిరిజన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

'పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలి'

నినాదాలు చేస్తున్న నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. సంఘం సమావేశాన్ని బుట్టాయగూడెంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం కృష్ణంరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసి పూరెం సింగరాజుదొర పేరు పెట్టాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాను యథావిధిగా కొనసాగించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం కేంద్రంగా పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లా చేయాలని ఆదివాసీ ఐకాస జిల్లా ఛైర్మన్ మొడియం శ్రీనివాసరావు కోరారు. బుట్టాయగూడెంలో ఆయన మాట్లాడుతూ గోపాలపురం, కొయ్యలగూడెం, టి.నరసాపురం మండలాల్లో ఉన్న 28 ఆదివాసీ గ్రామాలను మన్యం ప్రాంతంలో చేర్చాలన్నారు.

చెకుముకి పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు నవ్యాన్, పి.చేతన, నోయల్ రాబర్ట్స్ విజేతలుగా నిలిచారు. వీరికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

క్రీడా సామగ్రి అందజేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు టీబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గురువారం క్రీడా సామగ్రిని అందజేశారు. అధ్యాపకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆటోలు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొనడంతో పలువురు గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. చింతలపూడికి చెందిన ఆటో డ్రైవర్ కాజు చినఏసు, ఆయన భార్య బేబీ రోజూ ఏలూరులో కూరగాయలు కొనుగోలు చేసి తమ ప్రాంతానికి తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం దంపతులిద్దరూ ఆటోలో ఏలూరొస్తున్నారు. బుట్టాయిగూడేనికి చెందిన డ్రైవర్ కర్రి ఫ్రాన్సిస్ తన ఆటోలో ఏలూరు నుంచి చింతలపూడి రోడ్డుకెళ్తున్నారు. మార్గం మధ్యలోని వంగూరు వంతెన సమీపాన ఎదురెదురుగా ఆటోలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఫ్రాన్సిస్‌ను విజయవాడ తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వందేమాతరం గీతానికి 150 సంవత్సరములు

భారతదేశం గీతం వందేమాతరం
శ్రీ బంకించంద్ర ఛటర్జీ గారు
రచించి నేటికి 150 సంవత్సరములు పూర్తి
అయిన శుభసందర్భముగా ఇవే మా శుభాకాంక్షలు.
బుద్దల రాముడు, M.E.O, జంగారెడ్డిగూడెం

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

కార్తిక దీపం.. దేదీప్యమానం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా సింగరాయపాలెంలోని బావాజీ మఠంలో రాములోరి జన్మ నక్షత్రం కృత్తికను పురస్కరించుకుని గురువారం రాత్రి దీపోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆసూరి రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని శంఖు, చక్ర, నామాల ఆకారంలో దీపాలు వెలిగించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరహాపట్నం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో విద్యుత్తు లైను మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు ఈఈ జీబీ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరహాపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల, అగ్రహారం, రాచపట్నం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

హనుమాన్ జంక్షన్ రోడ్డులో.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** 11కేవీ లైన్ నిర్వహణ నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హనుమాన్ జంక్షన్ రోడ్డులో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైభవంగా ముగిసిన శోభనాచలుడి బ్రహ్మోత్సవాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి శోభనగిరిపై ఉన్న శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, కృత్తిక దీపోత్సవ కార్యక్రమాలు గురువారం రాత్రి పవళింపు సేవతో వైభవంగా ముగిశాయి. కార్తిక బహుళ పాడ్యమి సందర్భంగా ఆలయంలోని యోగాంజనేయ స్వామికి రజత తమల పత్రార్చన, పంచామృత స్నపన, పవళింపు సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు.. **ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే:** మండలంలోని ఆటపాక గ్రామస్థుల ఆరాధ్యదైవం మహాలక్ష్మి అమ్మవారి ఆలయ 17వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకుడు పృథ్వీకుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అమ్మవారికి పలు అభిషేకాలు, మృత్యుంజయ హోమాలు నిర్వహించారు.

హమ్మయ్య.. ముహూర్తం కుదిరింది..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘంలో ప్రజల సమస్యల పరిష్కారంపై పాలకులు ఎట్టకేలకు దృష్టి పెట్టారు. ఒక్కో పనిని చకచకా పూర్తి చేయిస్తున్నారు. ఇందుకోసం మంత్రి కొలుసు పార్థసారథి భారీ కసరత్తే చేశారు. పనులను కౌన్సిలర్లకు, గుత్తేదారులకు పంచేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అలకలు, బెదిరింపుల ధోరణి నుంచి ఒక్కొక్కరికి ఒక్కో రకమైన క్లాస్ ఇస్తూ పనులను అప్పగించారు. నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించి లక్ష్యాలను ఆదివారం నిర్దేశించారు. దీంతో గురువారం నాటికి గుత్తేదారులు, కౌన్సిలర్లు పనులను చకచకా ప్రారంభించారు.

★ బస్టాండ్ సమీపంలో కల్వర్టు పూడిపోవడంతో నీరు పారుదల లేక నెహ్రూపేట వైపు నుంచి వచ్చే మురుగు నీరు బస్టాండ్ ఆవరణలోకి చేరింది. ఈ విషయాన్ని 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. ప్రజాప్రతినిధులు ఇక్కడ నెలకొన్న సమస్యలను మంత్రి పార్థ సారథికి విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. నిధుల విడుదల జాప్యం కావడంతో పనులు నిలిచిపోయాయి. సబ్‌కలెక్టరు తదితరులు ఈ పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టకేలకు పురపాలిక నుంచి రూ.4.50 లక్షలు కేటాయించడంతో డీఈ వెంకటరావు, ఏఈ వంశీ అభిషేక్ ఈ పనులను దగ్గర ఉండి చేయిస్తున్నారు.

ఎంప్లాయిస్ కాలనీలో నిర్మించిన సిమెంటు రహదారి

☛ పట్టణంలోని పలు వార్డుల్లో 8 పనులకు రూ.1.10 కోట్లు ఇప్పటికే కేటాయించగా, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.17 లక్షలతో 3 పనులు, 4 పనులను జనరల్ ఫండ్ నుంచి రూ.16.76 లక్షలతో తాజాగా ప్రారంభించినట్లు డీఈఈ వెంకటరావు తెలిపారు. ఇప్పటికే నందనం తోట, ఎంప్లాయిస్ కాలనీ రహదారుల నిర్మాణం ప్రారంభమైనట్లు తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు: సబ్ కలెక్టర్

కాట్రేనిపాడులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న వినూత్న

ముసునూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేస్తామని సబ్ కలెక్టర్ వినూత్న తెలిపారు. 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో ముసునూరు మండలం కాట్రేనిపాడులో 121 మంది లబ్ధిదారులకు 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన వారికి పొజిషన్ చూపించలేదు. ఈ విషయాన్ని నాయకులు, లబ్ధిదారులు ఇటీవల మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాలతో సబ్ కలెక్టర్ గురువారం విచారణ చేపట్టారు. పట్టాలు మంజూరు చేసిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అర్హుల నివేదికను తయారు చేసి అందజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. తహసీల్దార్ ప్రశాంతి, వీఆర్వో మణీంద్ర, నాయకులు గద్దల మోహనరావు, సూర్యదేవర శ్రీనివాసరావు, గూడపాటి అజయ్‌కుమార్, రాపర్ల ప్రతాప్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక

ముసునూరు, న్యూస్‌టుడే: సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి అన్నారు. ఈ నెల 4న మండల స్థాయిలో ముసునూరులో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల్లో బాలికల గురుకుల పాఠశాలకు చెందిన సీహెచ్ వర్షిణి, కె.చంద్రశ్రీ, జె.హారిక, జి.మోక్షజ్ఞ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి యోగాకు.. ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు జి.నాగమల్లీశ్వరి గురువారం తెలిపారు. అండర్-17 విభాగంలో ఎల్.అను, కె.హాసిని, సీహెచ్ దీపిక, జి.లోహిత, అండర్-14 విభాగంలో జె.హారిక బుధవారం గన్నవరంలో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ఖోఖోకు.. మండవల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండవల్లి మండలం లోకుమూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొత్తూరి మహి ఎంపికైంది. ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-14 ఖోఖో రాష్ట్ర జట్టు ఎంపికకు హాజరైన మహి కృష్ణా జిల్లా నుంచి అర్హత సాధించింది. ఈ క్రమంలో విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావును గురువారం పాఠశాలలో సర్పంచి కోటి నాగమణి, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ బి.సునీత, ప్రధానోపాధ్యాయుడు పుట్టగుంట వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు.

వాలీబాల్‌కు.. కలిదిండి, న్యూస్‌టుడే: భాస్కరరావుపేట జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం ఎస్.సునీల జ్యోతి తెలిపారు. గుడివాడలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ అండర్-14 విభాగంలో తాడి బిందు మాధవి, చాలంటి సుకన్య ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు, పీడీ కుంబా సాంబశివరావును ఎస్ఎంసీ ఛైర్మన్ కోకా సుబ్బారావు, డెవలప్‌మెంట్ ఛైర్మన్ ఎం.సుబ్బరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత తదితరులు

పాఠశాలకు వితరణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఆర్ఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంత్రి పార్థసారథి రూ.35 వేల విలువైన క్రీడా పరికరాలను అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీఎస్ పుష్పలత తెలిపారు. ఇటీవల విద్యార్థులు క్రీడా పరికరాలు కావాలని కోరడంతో వెంటనే ఆయన తన ప్రతినిధుల ద్వారా సదరు క్రీడా పరికరాలను పంపించారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలు ఈ చిన్నారులు

ఎస్ఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీఎస్ పుష్పలత తెలిపారు. జిల్లా స్థాయి బ్యాస్కెట్ బాల్ పోటీల్లో జె.జగదీశ్, వి.కేతన్ సాయి, ఆకాశ్ సాయి, బి.యశ్వంత్, బి.రోహిత్, కె.తంబలు ఎంపికైనట్లు చెప్పారు. ★ అథ్లెటిక్స్‌లో 200 మీటర్ల పరుగు పందెంలో వి.బాలాజీ మొదటి స్థానం సాధించారు. ఈ నెల పలాసలో జరిగే అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు. ★ అండర్ 17 విభాగంలో ఎస్‌జీఎఫ్ ఈవెంట్ వి.కేతన్ సాయి, టి.ఎబినేజర్ మొదటి స్థానం సంపాదించి బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.అన్నామణి, ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ప్రదర్శన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపేందుకు మంత్రి వర్గ ఉపసంఘం సానుకూలత వ్యక్తం చేసినందుకు వారికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నూజివీడు త్రివిధ పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నూజివీడులోని చిన్న గాంధీ బొమ్మ వద్దకు ప్లకార్డులతో వచ్చిన ఉపాధ్యాయులు 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ నినదించారు. కరస్పాండెంట్ ఎస్.శ్రీనివాసరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూజివీడులో ప్లకార్డులతో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సీఎం సహాయనిధితో పేదలకు భరోసా: కామినేని

కైకలూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆరోగ్య భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో గురువారం కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.5,73,272 చెక్కులను కూటమి పార్టీల నాయకులతో కలిసి అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు పి.త్రినాథరావు, డీసీ ఛైర్మన్ కె.వాసుబాబు, నాయకులు పులవర్తి, వలవల రామారావు, బలరామ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి నియామకం

పార్థసారథితో మాట్లాడుతున్న నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం సీతారామపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నాయకులు మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి డీఈవోతో మాట్లాడారు. ఒక ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై పంపినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మంత్రి పార్థసారథికి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణాభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేయూత

స్వదేశీ ప్రతిజ్ఞ చేస్తున్న భాజపా శ్రేణులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం చేస్తున్న పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని భాజపా సీనియర్ నాయకులు రూరల్ మండల పర్యవేక్షకులు ఎం.రాజశేఖర్ తెలిపారు. గురువారం నూజివీడు మండలంలోని దేవరగుంటలో పార్టీ మండల అధ్యక్షుడు నక్కా నాగేశ్వరరావు అధ్యక్షతన ఆత్మనిర్భర్ భారత్ ప్రచార యోజన కార్యక్రమం నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. ●పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ఇన్‌ఛార్జి డి.నాగరాజు మాట్లాడుతూ స్వదేశీ నినాదం కాదు.. మన జీవన విధానం అందువల్ల మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.వసుంధరా దేవి, రవికాంత్, కొండయ్య సత్రం ఛైర్మన్ ఎం.ప్రసాద్, డి. మల్లికార్జున జగదీశ్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి సాయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మానవత్వం చాటుకున్నారు మంత్రి కొలుసు పార్థసారథి. మండలంలోని జంగూడేనికి చెందిన రామిశెట్టి నాగరాజు గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. మృతుడి తండ్రి పెరాలిసిస్‌తో మంచాన పడి ఉండటాన్ని గమనించారు. వారికి 4 సంవత్సరాల బాలిక ఉండటంతో చలించి పోయారు. వెంటనే పట్టణానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు పల్లెనాగరాజు, పొట్లూరి అశోక్, వల్లభనేని భాస్కర్, పాటిమీద హనుమంతరావుల ద్వారా మంత్రి తన సొంత నిధులు రూ.4లక్షలను రామిశెట్టి నాగరాజు కుటుంబానికి అందించాలని తెలిపారు. గురువారం నాయకులు మంత్రి అందించిన నగదును ఆ కుటుంబ సభ్యులకు అందించి భరోసా ఇచ్చారు. నగదును మృతుని కుమార్తె పేరు మీద డిపాజిట్ చేస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులకు సాయం అందిస్తున్న తెదేపా నాయకులు

ముళ్ల చెట్లు.. ప్రయాణికుల అగచాట్లు

మండవల్లి, న్యూస్‌టుడే: కైకలూరు - ఏలూరు ప్రధాన రోడ్డుమార్గంలో మండవల్లి మండలం కొవ్వాడలంక, మణుగునూరు గ్రామాల్లో ముళ్ల చెట్లు ప్రయాణికులను అవస్థలకు గురి చేస్తున్నాయి. కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగి ప్రమాదకరంగా మారాయి. గ్రామ పంచాయతీ, ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో చెట్ల కొమ్మలు రోడ్డుపైకి చొచ్చుకు వస్తున్నాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో వాటిని తప్పించేందుకు కొంచెం రోడ్డు పక్కకు వెళ్తే చాలు ముళ్ల చెట్లు గీసుకుపోతున్నాయని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇక ఆర్టీసీ బస్సుల్లో కిటికీల చెంతనే ఉండే ప్రయాణికుల చేతులకు గాయాలవుతున్నాయని వాపోతున్నారు.

వంతెనలపై రక్షణేది?

గోగులంపాడు - అక్కిరెడ్డిగూడెం నడుమ గోడలు లేక ప్రమాదకరంగా ఇలా..

ముసునూరు, న్యూస్‌టుడే: కాలువలపై వంతెనలు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించ లేదు. లో లెవల్ వంతెనల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గోగులంపాడు-అక్కిరెడ్డిగూడెం వైపు వెళ్లే, ముసునూరు నుంచి వలసపల్లి వైపు వెళ్లే సంధ్యపు వాగు, సింహాద్రిపురం వద్ద రాములేరు వాగు, లోపూడి వద్ద ఉప్పాగు, గుడిపాడు వద్ద కళంగి వాగుపై ఉన్న లోలెవల్ వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు లేవు. వర్షాల సమయంలో వాగులపై నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఆర్అండ్‌బీ డీఈ బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు.

సంపద లేదు.. చెత్తే ఉంది!

మండవల్లి, న్యూస్‌టుడే: కొవ్వాడ లంకలో సంపద కేంద్రం వద్దే చెత్తను గుట్టలుగా పోస్తున్నారు. సంపద కేంద్రంలో చెత్త నుంచి సంపద తీసే కార్యక్రమాన్ని నిర్వహించకపోవడంతో పెద్దఎత్తున చెత్తను మొత్తం సంపద కేంద్రం పరిసరాల్లో డంప్ చేస్తున్నారు. 2 వేల వరకు జనాభా కలిగిన గ్రామంలో 2017లోనే చెత్త సంపద కేంద్రాన్ని నిర్మించారు. కానీ వైకాపా ఐదేళ్ల పాలనలో వీటిని పట్టించుకోవడం మానేశారు. ఎంతో బృహత్తరమైన ఈ కేంద్రాన్ని తిరిగి వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. కార్యదర్శి రామును వివరణ కోరగా.. చెత్తను డంప్ చేయనీయకుండా, సంపద కేంద్రాన్ని వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుట్టలు పోశారు.. సర్దడం మరిచారు..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజ రహదారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రహదారి ధ్వంసమై పెద్ద గుంతలు పడటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వాటిని పూడ్చేందుకు ఆర్ అండ్ బి అధికారులు మూడు రోజుల క్రితం వెట్ మిక్స్ గుట్టలుగా పోసి వదిలేశారు. దీంతో రాత్రివేళ ఆ గుట్టలు కనిపించక పలువురు ప్రమాదాల బారినపడుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ సత్య అరవింద్‌ను సంప్రదించగా వెంటనే వాటిని సర్ద లేదనే విషయం తనకు తెలియదని, పనివారిని పంపి సర్దిస్తానని తెలిపారు.

నిషేధమున్నా.. పట్టించుకోరంతే..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఆర్టీసీలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో కనీస భద్రత చర్యలు అమలుకాకపోవడం గమనార్హం. బస్సుల్లో రవాణాకు నిషేధమున్న వాటిని సైతం యథేచ్ఛగా తీసుకువెళ్తుండటం, వాటికి డ్రైవరు, కండక్టర్ అభ్యంతరాలు చెప్పకపోవడాన్ని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. బస్సుల్లో పెట్రోలు, డీజిల్‌తో పాటు 35 రకాల వస్తువులు తీసుకువెళ్లకూడదు. అయినా ముదినేపల్లి బస్టాండులో గురువారం ఇరువురు వ్యక్తులు పెట్రోలు బాటిళ్లతో బస్సు ఎక్కి ప్రయాణించారు. బహిరంగంగానే వాటిని పట్టుకున్నా ఆర్టీసీ కండక్టర్ అనుమతించడంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

పెట్రోలు సీసా తీసుకువెళ్తున్న ప్రయాణికుడు

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వాడవల్లికి చెందిన వివాహిత అయిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలికి కైకలూరు మండలం వేమవరప్పాడుకు చెందిన ఎన్.శివరామకృష్ణతో ఆర్నెళ్ల క్రితం ఇన్‌స్టాగ్రాంలో పరిచయం ఏర్పడింది. వారం రోజుల క్రితం ఈమె పంట కాలువలో దుస్తులు ఉతుకుతుండగా శివరామకృష్ణ వచ్చి కోరిక తీర్చమని, లేకుంటే అల్లరి చేస్తానని బెదిరించాడు. విషయాన్ని భర్తకు తెలిపి గురువారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ నిందితులకు జైలు, జరిమానా

కైకలూరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితులైన ఇద్దరికి జైలు, జరిమానా విధిస్తూ కైకలూరు సివిల్ కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు వెల్లడించారు. కైకలూరు పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కైకలూరు ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ పోతురాజు ఆదినారాయణరావు ఇంట్లో కొన్ని నెలల కిందట ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూ.35 వేల నగదు దొంగిలించినట్లు పట్టణ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై వెంకట్ కుమార్ దర్యాప్తులో భాగంగా భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన అనుపోజు కృష్ణ వంశీ, కలిదిండి మండలం చిన్నతాడినాడకు చెందిన ఓలేటి దుర్గా మల్లేశ్వరరావు అలియాస్ ప్రదీప్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. నిందితులు నేరాన్ని అంగీకరించడంతో న్యాయమూర్తి ఒక్కొక్కరికీ 7 నెలల 19 రోజుల సాధారణ జైలు జరిమానా రూ.200 చొప్పున విధించారు.

కారు ఢీకొని దివ్యాంగుడికి గాయాలు

కలిదిండి, న్యూస్‌టుడే : కారు ఢీ కొట్టిన ఘటనలో దివ్యాంగుడికి గాయాలు కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. కలిదిండికి చెందిన దివ్యాంగుడు బైలపాటి వాకాలయ్య మూడు చక్రాల వాహనంపై భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈయన ఈ నెల 3న సాయంత్రం కలిదిండి సెంటరుకు చక్రాల వాహనంపై వెళ్తుండగా, పంచాయతీ కార్యాలయం సమీపంలో వెనక నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో ఆయన చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు కైకలూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వివరించారు.

దుబ్బులకోడు డ్రెయిన్ పూడిక తీసి పంటలను కాపాడాలి

పంట పరిశీలిస్తున్న నాగేశ్వరరావు, నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వణుదుర్రు నుంచి వైవాక వరకు దుబ్బులకోడు డ్రెయిన్‌లో పూడిక తీసి పొలాల్లోను మురుగు వెళ్లేలా చేసి, పంటలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వణుదుర్రులో నీట మునిగిన వరి పొలాలను ఆ పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. దుబ్బుల కోడు ఎగదన్నడంతో వణుదుర్రులోనే సుమారు 250 నుంచి 300 ఎకరాల్లోని పంట నీట మునిగిందన్నారు. తుపాను వెళ్లి ఇన్ని రోజులైనా ఇంకా నేటికి పొలాల్లో నీరు ఉండటమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఏవో వేణుమాధవ్‌తో ఫోన్లో మాట్లాడి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా జాబితాలు రూపొందించాలని కోరారు. సర్పంచి చిన్నం సుగుణబాబు, ఉపసర్పంచి ఈడే పూర్ణచంద్రరావు, ఆ పార్టీ మండలాధ్యక్షుడు బోయిన రామరాజు, కట్టా మహేశ్ పాల్గొన్నారు

మైనర్ల వివాహం.. అధికారుల కౌన్సెలింగ్..

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండి మండలానికి చెందిన మైనర్ బాలిక, బాలుడు మూడు రోజుల కిందట వివాహం చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తహసీల్దారు రామకృష్ణ, సీడీపీవో దీప్తి గురువారం తెలిపారు. దీంతో ఐసీడీఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు ఆ మైనర్ల తల్లిదండ్రుల గృహాలకు వెళ్లి విచారించారని చెప్పారు. వారిని కౌన్సెలింగ్ నిమిత్తం జిల్లా బాలల సంరక్షణ అధికారుల వద్దకు పంపించినట్లు వివరించారు.

స్వదేశీ వస్తువులే కొనుగోలు చేయండి

ముసునూరు, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తూ, విదేశీ వస్తువులను బహిష్కరించాలని భాజపా మండలాధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ అన్నారు. గురువారం ముసునూరు భాజపా కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. సంతోష, సుబ్బారావు, సీతమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహం తనిఖీ

ఈనాడు కథనానికి స్పందన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని గురువారం ఏఎస్‌డబ్ల్యూవో బి.వెంకటరత్నమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. అరకొరగా భోజనాలు పెట్టడంపై 'విద్యార్థులు పది మంది.. గుడ్లు నాలుగు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఆమె పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మంచి నీటి క్యాన్లు బాగాలేవని, మార్చమంటే మీరే డబ్బు ఇవ్వండంటున్నారని విద్యార్థులు తెలిపారు. ఎటువంటి సమస్య ఉన్నా నేరుగా ఫోన్ చేయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. తమాషాలు చేస్తే ఊరుకునేది లేదని, విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యంగా ఉండాలని, లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆమె సిబ్బందిని హెచ్చరించారు. వసతి గృహ అధికారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

కొనసాగిన నిరసన.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** జూదంతో యువత భవిత అంధకారంగా మారుతుందని, ప్రశాంత పల్లె వాతావరణంలో జూదం నిర్వహించవద్దని... జూద గృహాల వ్యతిరేక కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. వారు చేస్తున్న ఆందోళన మూడో రోజుకు చేరింది. యువకులు, మహిళలు గురువారం క్లబ్ గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

గాలి పంకాల వితరణ.. **మండవల్లి, న్యూస్‌టుడే:** మండవల్లి 6వ నంబరు అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామ సర్పంచి మెండా ఝాన్సీ దంపతులు గురువారం రెండు గాలి పంకాలు అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో సదుపాయాలను పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. కేంద్రం పరిధిలో గర్భిణులు, బాలింతల వివరాలు, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అంగన్‌వాడీలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులపై పూర్తి శ్రద్ధ చూపి సొంత బిడ్డల్లా చూసుకోవాలని సూచించారు. పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

రింగయ్యారు.. వేలం పాట నిరాకరించారు.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన వేలంపాటలో పాటదారులు రింగై పాట పాడేందుకు నిరాకరించారు. ఇరవై మందికి పైగా హాజరై ధరావత్తు సొమ్ము చెల్లించినా ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించేందుకు నిరాకరించడం గమనార్హం. నూజివీడు కార్యాలయ ఆవరణలో ఉన్న టేకు, వేప ఇతర రకాల చెట్లను ఇటీవల ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్ కొట్టించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో అటవీశాఖ నిర్ణయించిన ధరలకు వేలం పెట్టారు. 1.151 సీఎంటీ ఉన్న టేకుకు రూ.1,17,099, మిశ్రమ చెక్కలు 20 టన్నులకు రూ. 43,199 ధరను నిర్ణయించారు. రూ.20 వేలు ధరావత్తు చెల్లించి వచ్చిన గుత్తేదారులు టేకు, మిశ్రమ చెక్కలకు కలిపి రూ.80వేలు మించి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. దీంతో టెండరు రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఏఈ పీఆర్ విజయ్‌గోపాల్, కార్యాలయ సూపరింటెండెంట్ బేబీ డిప్యూటీ ఎంపీడీవోలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

గుమస్తా కుటుంబానికి ఆర్థిక సాయం.. **మండవల్లి, న్యూస్‌టుడే:** అనారోగ్యంతో మృతి చెందిన పంచాయతీ గుమస్తా కుటుంబానికి మండల పరిషత్తు, సచివాలయాల అధికారులు అండగా నిలిచారు. మండలంలోని పెరికెగూడేనికి చెందిన పరసా బుచ్చంశాస్త్రి చావలిపాడు పంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆరోగ్య సమస్యలతో మృతి చెందడంతో మండల పరిషత్తు కార్యాలయం, పలు గ్రామ సచివాలయాల సిబ్బంది, పలువురు సర్పంచుల సహకారంతో రూ.51,000 సేకరించారు. ఈ క్రమంలో ఎంపీడీవో కె.రమణబాబు, ఇతర ఉద్యోగులు గురువారం బుచ్చంశాస్త్రి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శులు రాధిక, కొండలు, గిరిజ కుమారి పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న రమణబాబు

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నూజివీడు పట్టణంలో మెరుగైన శానిటేషన్ నిర్వహణకు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని నూజివీడు మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య తెలిపారు. గురువారం ఆయన ఛాంబర్‌లో సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు, అసిస్టెంట్ ఇంజినీర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు మెరుగైన శానిటేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సెక్రటరీలు, మేస్త్రీలతో మాట్లాడారు. కార్మికులకు అవసరమైన వస్తువులను సమకూర్చుకోవడం తక్షణమే చర్యలు చేపట్టాలని ఏఈ అభిషేక్ వంశీని ఆదేశించారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ పీరయ్య

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కైకలూరు, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆటపాక పంచాయతీ ఈవో ఎం.రవికిరణ్ అన్నారు. గురువారం ఆటపాక గ్రామ పరిధిలో రోడ్డు వెంబడి డంప్ చేసిన చెత్త వ్యర్థాలను తొలగించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'చెత్త కుప్పలు వద్దు.. చెట్టులెంతో ముద్దు' నినాదంతో చెత్త, వ్యర్థాలు వేస్తున్న చోట మొక్కలు నాటారు. స్వచ్ఛ గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, గ్రామాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండముచ్చులతో కోతుల బెడదకు చెక్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కాకరవాడ శివారు దేవరంలో కోతుల బెడద విపరీతంగా ఉంది. గత వారం రోజుల్లో సుమారు 11 మంది పై దాడి చేసి గాయపరిచాయి. దీంతో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. పంచాయతీ దృష్టికి తీసుకువెళ్లడంతో గురువారం సిబ్బంది కొండముచ్చులను గ్రామంలో తిప్పారు. దీంతో కొంతవరకు కోతుల బెడద తీరింది.

వందేమాతరం గీతానికి 150 సంవత్సరములు
వందే మాతరం 150 సంబరాలు

భారతదేశ గీతం వందేమాతరం రచించి నేటికి 150 సం॥లు పూర్తి అవుతున్న శుభసందర్భమున ఇవే మా శుభాకాంక్షలు.
మాసగిరి శ్రీనివాస్
M.E.O-I, చాట్రాయి మండలం

(c) eenadu

జల.. లింగోద్భవం

గొల్లప్రోలు గాంధీనగర్‌లో ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జల్లు శివలింగం ఇది. నిరంతర గంగాభిషేకం నిర్వహించినట్లుగా జల్లు ఏర్పాటు ఆకట్టుకుంది. దీంతో పాటు 25 అడుగుల దివ్య శివలింగంతో పాటు సహస్ర లింగ దర్శనం (అద్దాల్లో ప్రతిబింబాలతో కలిపి) గురువారం భక్తులకు కల్పించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

జ్వాల.. కళాతోరణం..

పంచారామ క్షేత్రమైన సామర్లకోటలోని కుమారారామా భీమేశ్వరాలయంలో గురువారం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం చేశారు. రాత్రి ఆలయ ఆవరణలో జ్వాలాతోరణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు జగదీష్‌మోహన్, ప్రసాదరావు, అరుణ్‌వంశీ, సత్యనారాయణ, వెంకటపద్మ, బుల్లమ్మ, ఆలయ ఈవో నీలకంఠం ఏర్పాట్లు చేశారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఏర్పాట్లు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు యంత్రాంగం సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా అధికారి షాన్‌మోహన్ సూచించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) వివేక్‌యాదవ్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. విడిది కార్యాలయం నుంచి కలెక్టర్, కలెక్టరేట్ నుంచి నియోజకవర్గాల అధికారులు హాజరయ్యారు. సమగ్ర సవరణపై సీఈవో సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం బూత్‌స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి అధికారి వరకు దీనిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ సత్యనారాయణ, కాకినాడ మున్సిపల్ కమిషనర్ సుధాకర్, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, ఎన్నికల ఉప తహసీల్దారు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఖర్చు రూ.కోట్లు.. మిగిల్చారు పాట్లు

వైకాపా అక్రమాల 'వరద'కు ఇదీ నిదర్శనం

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఎక్కడ: కొమరగిరి

ఏం చేశారు: గత వైకాపా ప్రభుత్వంలో కాకినాడ నగర నియోజకవర్గంలోని పేదల కోసం యు.కొత్తపల్లి మండలం కొమరగిరిలో లేఔట్ వేసి స్థలాలు కేటాయించారు.

మొత్తం ఖర్చు: రూ.500 కోట్లు

ప్రస్తుత పరిస్థితి: ఇప్పటికి ఒక కుటుంబం కూడా ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇటీవల వర్షాలకు గత పది రోజులుగా ముంపులోనే ఉంది. ఇళ్ల మధ్య నీరు బయటకు పోయే దారి కనిపించడం లేదు.

ఇళ్ల తనిఖీకి ముంపులో ట్రాక్టర్‌పై వెళుతున్న అధికారులు

అవినీతి ఇలా.. సముద్రతీరానికి అతి సమీపంలో ఇళ్ల నిర్మాణం శ్రేయస్కరం కాదని నిపుణులు సూచించినా, అప్పటి వైకాపా ప్రభుత్వంలోని పెద్దలు కాసులకు కక్కుర్తిపడి లే-ఔట్ చేశారు. ఏకంగా 350 ఎకరాలు రైతుల నుంచి కొని, 16వేల మంది పేదలకు పట్టాలిచ్చారు. అప్పట్లో ఇక్కడ ప్రభుత్వ మార్కెట్ ధర కొత్త భూసేకరణ చట్టం ప్రకారం రూ.27 లక్షలు కాగా, మధ్యవర్తులను రంగంలోకి దింపి, ఎకరం రూ.47 లక్షలకు కొన్నారు.

- సేకరించిన భూమి- 350 ఎకరాలు
- భూసేకరణ ఖరీదు - రూ.165 కోట్లు
- భూమి చదును ఖర్చు - రూ.200కోట్లు
- ఇతర సౌకర్యాలు వ్యయం - రూ.150కోట్లు

అధికారులు ఏం చేస్తున్నారంటే..

ఈ లేఔట్‌లో ఆప్షన్-3 కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బిల్లులు నిలిపేసింది. ఇప్పటివరకు చెల్లించిన బిల్లులు.. వాటికి సంబంధించి యాప్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయో? లేదో? తనిఖీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇక్కడి ముంపు అందుకు ప్రతిబంధకంగా మారింది. గురువారం జిల్లా గృహ నిర్మాణ అధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ, డీఈ కె.సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీర్ల బృందాలు ఈ ఇళ్ల తనిఖీకి ట్రాక్టర్‌పై వెళ్లాల్సి వచ్చింది. ఇళ్లన్నీ ముంపులో ఉండటంతో జియోట్యాగింగ్‌కు అవకాశం లేక అష్టకష్టాలు పడ్డారు. గత పాలకుల ధనదాహంతో ఈ పరిస్థితి దాపురించింది.

ఇచ్చిన పట్టాలు	మంజూరైన ఇళ్లు	వివిధ దశల్లో	పూర్తయినవి	తనిఖీ చేసినవి
16,000	9890	4,531	1,157	825

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విదేశాల్లో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి(ఇన్‌ఛార్జి) వీడీజీ మురళి తెలియజేశారు. ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో రెండు సంవత్సరాల ఐటీఐ, మూడు సంవత్సరాల డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 30 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలని చెప్పారు. ఎంపికైన వారికి రెండు సంవత్సరాల ఒప్పందం మేరకు నెలకు 2600 నుంచి 2700యూరోలు(రూ.2.60-2.70లక్షలు) వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. వసతి, అరైవల్ సహాయం వంటి సౌకర్యాలు అందిస్తారని, అభ్యర్థులకు జర్మన్ భాషలో 12, 14 వారాల శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ ఫీజు రూ.1.15 లక్షలు మూడు వాయిదాల్లో చెల్లించాలని సూచించారు. ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 99888 53335, 87126 55686 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

పారిశ్రామికోత్సాహం

విశాఖ భాగస్వామ్య సదస్సు వేళ జిల్లాలోనూ కార్యక్రమాలు

ఈనాడు, కాకినాడ: విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో ప్రపంచస్థాయి సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో మిగతా జిల్లాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలతో సందడి తీసుకువస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో ఏపీఐఐసీ, పారిశ్రామిక భాగస్వామ్య డ్రైవ్ చేపడుతున్నారు. ఐలా, స్థానిక పరిశ్రమల యాజమాన్యాలతో కలిసి మౌలిక వసతులు, పారిశుధ్యం, మొక్కల పెంపకం, పెట్టుబడులను ఆకర్షించేలా సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వాకలపూడి సమీప ఏపీఐఐసీ స్థలంలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేస్తున్నారిలా..

పెట్టుబడులను ప్రోత్సహించేలా..

ప్రస్తుతమున్న పరిశ్రమల యాజమన్యాలతో పాటు, కొత్త పారిశ్రామికవేత్తలు స్థానికంగా పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహిస్తారు. ఇందుకోసం ఔత్సాహికులతో 'ఐలా' పరిసరాల్లో పరిశ్రమలు, ఏపీఐఐసీ అధికారులు సమావేశాలు నిర్వహిస్తారు.

రూ.7.80 కోట్లతో మౌలిక వసతులు..

ఐలా నిధులతో పారిశ్రామికవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. వాకలపూడిలో రూ.3.98 కోట్లు, సర్పవరం రూ.3.13 కోట్లు, పెద్దాపురం ఐలా పరిధిలో రూ.87 లక్షలతో అభివృద్ధి పనులు చేపడతారు. రెండుచోట్ల పనులకు టెండర్లు పిలిచారు. రహదారుల మరమ్మతులు, భద్రతా క్యాబిన్లు, ప్రవేశద్వారాల ఆర్చ్‌లను నిర్మించనున్నట్లు ఏపీఐఐసీ జెడ్‌ఎం రమణారెడ్డి తెలిపారు.

ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతూ..

వాకలపూడి, సర్పవరం, పెద్దాపురం పారిశ్రామికవాడలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. జేసీబీలతో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు, కాలువల్లో పేరుకున్న పూడిక తొలగిస్తున్నారు. ఏపీఐఐసీకి చెందిన ఖాళీ స్థలాల్లో అటవీశాఖ నుంచి మొక్కలు తెప్పించి నాటిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో గ్రీన్ బెల్ట్ తగినంత ఉండేలా చూస్తున్నారు.

◆ బస్సుల దారి మళ్లింపు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ-సామర్లకోట రహదారి మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 5 నుంచి 9వ తేదీవరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బస్సులను దారి మళ్లిస్తున్నట్లు కాకినాడ డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ నుంచి బస్సులు సర్పవరం జంక్షన్, ఏపీఎస్పీ, ఏడీబీ రోడ్డు మీదుగా సామర్లకోట వైపు వెళ్తాయన్నారు. తిరుగు ప్రయాణంలోనూ అదే రేటులో నడుస్తాయని, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

◆ ఉప్పాడ బీచ్‌రోడ్డుకు మరమ్మతులు

కాంక్రీటుతో గోతులు పూడ్చుతున్న సిబ్బంది

కొత్తపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను తీవ్రతకు ఉప్పాడ నుంచి నేమాం వరకు బీచ్‌రోడ్డు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారింది. దాంతో పది రోజులుగా అటుగా రాకపోకలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా దారిపై రాళ్లను తొలగించి మరమ్మతులు చేపట్టారు. కెరటాల ప్రభావానికి తారు పెచ్చులుగా ఊడి గోతులు ఏర్పడ్డాయి. వాటిని ఈ సారి కాంక్రీటుతో పూడ్చుతున్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి రాకపోకలు పునరుద్ధరించనున్నట్లు ర.భ.శాఖ డీఈ నరసయ్య తెలిపారు.

ప్రైవేటు ఆలయాలపై గురి

కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ అప్రమత్తం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రైవేటు ఆలయాలపై దేవాదాయ ధర్మాదాయశాఖ ఆరాతీస్తోంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి గుడి వద్ద తొక్కిసలాట ఘటన తర్వాత ఆ శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాలు ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయి? వాటి విశిష్టత, పండగల వేళ రద్దీ, సదుపాయాల కల్పన వంటి వివరాలు సేకరిస్తున్నారు.

ఇటీవల ప్రైవేటు నిర్వహణ నుంచి దేవాదాయశాఖ పరిధిలోకి మారిన వారాహి అమ్మవారి గుడి

జిల్లాల వారీ ప్రైవేటు ఆలయాలు: కాకినాడ 62, తూర్పుగోదావరి 53, అంబేడ్కర్ కోనసీమ 7

వాటిలో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకోదగ్గవి ఉన్నాయా..? పర్వదినాల్లో ఇతర శాఖల సమన్వయంతో పర్యవేక్షణ చేయాల్సిన అవసరముంటుందా అని పరిశీలిస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

దేవాదాయ ధర్మాదాయ శాఖల పరిధిలోనివి

కేటగిరి	కాకినాడ	తూర్పు	కోనసీమ
6ఏ	19	38	11
6బి	32	23	20
6సి	135	107	372

(ఆలయం రాబడి ఏడాదికి రూ.50 లక్షలు దాటినవాటిని 6ఎ కేటగిరి, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల లోపువి 6బి, రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలు ఆదాయం వచ్చేవాటిని 6సి గా విభజించి పర్యవేక్షణ, సదుపాయాలు కల్పిస్తుంటారు.)

వైరల్ చేసి.. వసతులు మరిచి

మారుమూలనున్న చిన్నచిన్న ఆలయాల గురించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. దేవుళ్ల విశిష్టత, ఏయే రోజుల్లో పూజలు చేస్తారు.. అన్నసమారాధనలు వంటి వివరాలన్నీ ప్రచారం చేయడంతో ఎక్కడెక్కడి నుంచో భక్తులు వస్తున్నారు. అందుకు తగ్గ వసతులు కల్పించడం లేదు. కాకినాడ గ్రామీణ మండలంలో వారాహి అమ్మవారి గుడి విశిష్టతపైనా ఇలానే ప్రచారం చేయడంతో రద్దీ పెరిగింది. నిర్వహణపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకుని అదనపు సదుపాయాలు కల్పించారు. భక్తులిచ్చే కానుకలు, అన్నప్రసాద వితరణలోనూ పారదర్శకత తీసుకువచ్చారు. మరిన్ని వసతుల కల్పనకుత చర్యలు తీసుకుంటున్నట్లు ఉప కమిషనర్ రమేశ్‌బాబు తెలిపారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణపై మార్గదర్శకాల కోసమే కమిషనరేట్ నుంచి వివరాలు కోరినట్లు తెలిపారు.

ఆ రోజూ వస్తుందోచ్..

న్యూస్‌టుడే, రాజానగరం

ఉమ్మడి జిల్లా వాసులు ఇక జూ పార్కు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. రాజమహేంద్రవరం శివారులో

త్వరలో ఇటు సఫారీ.. అటు విహారం

దీని ఏర్పాటు కోసం అడుగులు పడుతున్నాయి. వర్చువల్ జూ సఫారీనీ ఏర్పాటు చేయనున్నారు. దివాన్‌చెరువు పరిధిలో ఇప్పటికే మహా పుష్కరవనం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వస్తున్న వారితో మంచి ఆదరణ లభిస్తోంది. దీనికి సమీపంలోనే దివాన్ చెరువు నుంచి రాజానగరం వైపు వెళ్లే దారిలో జాతీయ రహదారికి కుడివైపున 500 ఎకరాలు, ఎడమవైపున 250 ఎకరాల అటవీ భూమి ఉంది. ఈ ప్రకృతి వనరులను ఆహ్లాద భరితంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కార్యాచరణ రూపొందిస్తున్నారు.

జూ విస్తీర్ణం: 500 ● అధునాతన నగరవనం: 250 (ఎకరాల్లో..)

మరో నగరవనం..

250 ఎకరాల్లో సరికొత్త హంగులతో నగరవనం ఏర్పాటు చేయనున్నారు. ఇందులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల ఆటలకు పార్కు, ఫుడ్ కోర్టు, వెదురు ప్లాంటేషన్, జిప్ లైనర్, బర్డ్ ఎన్‌క్లోజర్ తదితరాలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ ఏడాదే పనులు ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

కళ్లముందు కదలాడే అనుభూతి

500 ఎకరాల్లోని తూర్పు అభయారణ్యంలో జంతు ప్రదర్శనశాల, వర్చువల్ జూ సఫారీ ఏర్పాటు చేయనునున్నారు. దీని కోసం ప్రత్యేక కళ్లద్దాలు సిద్ధం చేస్తారు. పర్యాటకులు వాటిని ధరించి వాహనంలో వెళ్తుండగా.. చుట్టూ జంతువులు వెళ్తున్న అనుభూతి కలుగుతుంది. దీనిని వచ్చే ఏడాది ప్రారంభించవచ్చునని చెబుతున్నారు.

పది ఊళ్ల మార్గం.. వానరాలదే రాజ్యం

ప్రత్తిపాడు మండలంలోని పది గ్రామాలకు వెళ్లే రహదారిలో లంపకలోవ, టి.రాయవరం, పి.జగన్నాధపురం తదితర చోట్ల వానరాలు అడ్డంగా సంచరిస్తాయి. వాటంతట అవి వెళ్లే వరకు చోదకులకు నిరీక్షణ తప్పదు. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవు. వీటి నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పూత మారుతోంది.. రుచి పెరుగుతోంది

ట్రెండ్‌కు అనుగుణంగా పూతరేకుల తయారీ

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పూతరేకులంటే పంచదార, బెల్లం డ్రైఫ్రూట్స్‌తో తయారు చేసేవే కాదు.. ఇంకా బోలెడు రకాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు తినేందుకు వీలుగా కాకరకాయ పొడి, కారంపొడి వేసి చుట్టిన పూతరేకులూ ఉన్నాయి. చిన్నపిల్లలు ఇష్టంగా తినడానికి చాక్లెట్ పౌడర్, బూస్ట్, హార్లిక్స్ చల్లినవీ లభిస్తాయి. ఇష్టంగా ఒక్క రోజులో తినేందుకు వీలుగా క్యారెట్, బీట్‌రూట్, తేనె జోడించి మరీ విభిన్న రుచుల్లో అందుబాటులోకి తెస్తున్నారు.

ఎక్కడికైనా ఇక్కడి నుంచే..

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రకరకాల పూతరేకులు అందుబాటులో ఉండటంతో ఇటీవల అమ్మకాలు పెరిగాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో ఫంక్షన్లు జరిగేటప్పుడు వారి ఆహ్వానంపై వెళ్లి అక్కడే తయారు చేసి అందజేస్తున్నారు. శనివారం వచ్చిందంటే చాలు వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చేవారు వేల మంది ఇక్కడ ఆగి పార్శిళ్లు తీసుకెళ్లుతుంటారు.

ఏటా రూ.6కోట్లు

ఒకప్పుడు ఇంటింటా.. ఊరూరా తిరిగి అమ్మకాలు జరిపే స్థాయి నుంచి ఆన్‌లైన్ వరకు వ్యాపారం చేరింది. తయారీ, విక్రయంలో మహిళలదే కీలక పాత్ర. సినీ, ఇతర ప్రముఖులు, వివిధ సంస్థలకు ఇక్కడి నుంచే పూతరేకుల పార్శిళ్లు వెళ్తుంటాయి. ఆర్టీసీ, రైల్వే, విమాన కార్గోల ద్వారా ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఏటా రూ.6 కోట్ల వరకు లావాదేవీలు సాగుతున్నాయి.

1200 మహిళా సంఘాలకు ఉపాధి

ఒక్క ఆత్రేయపురం మండలంలోనే 1200 స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పరిశ్రమపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయి. ఒక్కో మహిళ అమ్మకాల ద్వారా రూ.30వేల నుంచి రూ.40 వేల వరకు ఆదాయం పొందుతున్నారు.

ఏలేరు.. కొల్లగొట్టారు

ఏలేశ్వరంలో యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

అక్రమార్కుల అడ్డగోలు తవ్వకాలకు అడ్డేలేకుండా పోతోంది. స్వార్థపరుల బరితెగింపు పనులతో ఏలేరుకు తూట్లు పడుతున్నాయి. ఇన్నాళ్లు నది, కాలువల్లో ఇసుక తవ్వకాలు సాగించి సొమ్ము చేసుకున్న ప్రబుద్ధులు ఇప్పుడు ఏకంగా రిజర్వాయర్‌కి కూతవేటు దూరంలో ఉన్న ఎర్ర మట్టిపై పడ్డారు. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వుకుంటూ వ్యాపారం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఏలేరు నుంచి వరద నీరు ప్రవహించే ప్రాంతానికి సమీపం నుంచే మట్టి తరలించుకుపోతున్నా.. ఏలేరు, రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. – న్యూస్‌టుడే, ఏలేశ్వరం

ఏలేశ్వరంలో ప్రధాన కాలువకు దగ్గర్లో మట్టి తవ్వకాలు.

ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు సమీపానే ఉన్న ఈ మట్టి కొండలు ఏలేశ్వరానికి భద్రత కల్పిస్తున్నాయి. పెద్ద గట్టులా ఉంటూ రక్షణ గోడ మాదిరి ఉంటుంది. ఇలా తవ్వకుంటూ పోతే రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో వరదలు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

రాబోయే ఇబ్బందులు ఇవీ..

ప్రాజెక్ట్ కట్టడాలు ఇతరత్రా నిర్మాణాలకు 500 మీటర్ల పరిధిలో ఏవిధమైన తవ్వకాలు నిర్వహించకూడదు. ఈ నిబంధనతోనే ఏలేరుకు దగ్గర్లో ఉన్న క్వారీల్లో దశాబ్ద కాలం నుంచి పనులు నిలిపివేశారు. ఇకనైనా సంబంధిత యంత్రాంగం స్పందించాలని, ప్రజలు కోరుతున్నారు.

రూ.లక్షల్లో వ్యాపారం

ఏలేరు జలాశయానికి దారి తీసే మార్గంలో మట్టి దిబ్బలు కృత్రిమ కొండలను తలపిస్తాయి. ప్రాజెక్ట్ నిర్మాణం పోను ఈ భూమి మొత్తం రక్షణ కవచంగా ఉంటుంది. ఎవరి అనుమతి తీసుకునో, ఎవరికి మేత వేసారో తెలియదు కాని, యథేచ్ఛగా ఇక్కడ ఉన్న ఎర్ర మట్టిని యంత్రంతో తవ్వి ట్రాక్టర్లతో తరలించుకుపోతున్నారు. చెంతనే పలు ఇళ్లు నిర్మించుకుని పేదలు జీవనం సాగిస్తున్నారు. ఒక వైపు ఉద్ధృతంగా ప్రవహించే ప్రధాన కాలువ, మరో వైపు ఇళ్లు. ఇవేమీ పట్టని స్వార్థపరులు ఏమైతే మాకేంటంటూ కొల్లగొట్టేస్తున్నారు. ట్రాక్టర్ రూ.1500 నుంచి రూ.2 వేల వరకు విక్రయిస్తున్నారు. ఎదుటి వారి అవసరాన్ని అనుసరించే రేటు నిర్ణయిస్తూ రూ.లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు.

నేడు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ మహా కుంభాభిషేకం
కాకినాడ, భానుగుడి వద్ద గల "అయ్యప్పస్వామి దేవాలయ" మహా కుంభాభిషేకం
కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించబోతున్న మా గురువుగారైన
"శ్రీ వేలు గురుస్వామి" గారు మరియు నాట్యాచార్య
డా॥ కృష్ణకుమార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
ఈ దేవాలయ ఆవరణలో శ్రీ వారాహి అమ్మవారిని, స్పటిక శివలింగాన్ని ప్రతిష్ఠిస్తున్నారు.
ఇట్లు
పిల్లి కృష్ణకళ్యాణ్
శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, అధ్యక్షులు

(c) eenadu

నేడు కాకినాడలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు

మాట్లాడుతున్న భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పి.సురేష్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని జాతికి అందించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కాకినాడ గాంధీనగర్ పార్కు వద్ద శుక్రవారం సంబరాలు నిర్వహిస్తామని భారతీయజనతాపార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పి.సురేష్ తెలిపారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ సాయంత్రం గాంధీనగర్ పార్కు వద్ద జరిగే కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోపాటు, జాతీయ ప్రధాన కార్యదర్శి దారా మోహన్‌దాస్ అగర్వాల్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. దేశభక్తులు, నగరవాసులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రాంకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ర, యేసు, సురేష్, జ్యోతుల రాజేష్, యెనిమిరెడ్డి మాలకొండయ్య, గౌడ దివ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సాంకేతిక సహాయకులు

'ఉపాధి' సాంకేతిక సహాయకుల ఆందోళన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద ఏపీ స్టేట్ ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాంకేతిక సహాయకులు ఆందోళన నిర్వహించారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, పదవీ విరమణ రాయితీలు కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్, డ్వామా పీడీ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డేగల సుధీర్, ఉపాధ్యక్షుడు మంచు మహాలక్ష్మి, కార్యదర్శి ఎం.గణేశ్ తదితరులున్నారు.

కళాత్మకం..మహనీయుడి చిత్రం

సోప్ కార్వింగ్ ద్వారా వందేమాతరం గీత రచయిత బంకిం చంద్ర చటర్జీ చిత్రాన్ని ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు సబ్బుపై చెక్కి ప్రదర్శించారు. వందేమాతరం గీతాన్ని రచించి 150 ఏళ్లవుతున్న సందర్భంగా రచయిత చటర్జీ చిత్రాన్ని సబ్బుపై చెక్కి ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గోవిందరాజులు గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం నరేష్, కృష్ణమూర్తి, వీరబాబు, రామకృష్ణ, విద్యాకమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం 18వ ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్(కాకినాడ) ఆధ్వర్యంలో 2025-26, 2026-27 విద్యాసంవత్సరాలకు ఎన్‌సీసీలో శిక్షణ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరుగు పందెం, శారీరక దారుఢ్యం, వ్యక్తిత్వ వికాసం, వైద్యపరీక్షలు నిర్వహించి 29 మందిని ఎంపిక చేశారు. వీరంతా 2027 ఫిబ్రవరిలో నిర్వహించే ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్ పరీక్షలకు హాజరవుతారని ఎన్‌సీసీ అధికారి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జగన్మోహనరావు, ఎన్‌సీసీ మేజర్ ఎంఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విషాదంలో విలాపం..!

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ పంచాయతీ పరిధిలోని పల్లిపేట, సుబ్బంపేట, రంగాపేట గ్రామాలకు శ్మశానవాటిక లేదు. మృతుల అంత్యక్రియలు బీచ్ రోడ్డు పక్కనే చేస్తున్నారు. అసలే విషాదంలో ఉన్న వారంతా తమకీ కష్టమేంటని కన్నీరు పెట్టుకుంటున్నారు. సమస్యపై గతంలో 'ఈనాడు'లో 'మూడు గ్రామాల.. మరుభూమి కష్టాలు' శీర్షికతో కథనాలు ప్రచురితమయ్యాయి. అప్పటి జాయింట్ కలెక్టర్ స్పందించి 1.60 ఎకరాలు కేటాయించినా.. నేటికీ సమకూరలేదు. తహసీల్దార్ చిన్నారావును వివరణ కోరగా శ్మశానవాటికలో దారి, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పంపించామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

కూరాడలో రూ.కోటి కొట్టేశారు

● డ్వాక్రా సొమ్ము పక్కదారి..
ఇద్దరు సీసీలు సస్పెన్షన్, ఏపీఎం బదిలీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కరప మండలం కూరాడ గ్రామంలో డ్వాక్రా మహిళల పొదుపు, రుణాలు తిరిగి చెల్లించిన సొమ్మును పక్కదారి పట్టించిన వ్యవహారంపై డీఆర్‌డీఏ-సెర్ప్ అధికారులు విచారణ పూర్తి చేశారు. రూ.కోటి వరకు అక్రమాలు జరిగినట్లు తేల్చారు. ఈ గ్రామంలో బ్యాంకు కరస్పాండెంట్‌గా పనిచేసిన చిన్నం ప్రియభారతి, ఆమె తల్లి, యానిమేటర్ చిన్నం మంగ కలిసి డ్వాక్రా మహిళలు బ్యాంకుకు తిరిగి చెల్లించిన రుణాల సొమ్మును జమ చేయకుండా కాజేశారని ఫిర్యాదులు వచ్చాయి. గత నెల రోజులుగా ఈ వ్యవహారంపై అన్నిస్థాయిల్లోనూ విచారించిన అధికారులు రూ.కోటి వరకు పక్కదారి పట్టినట్లు నిర్ధారించారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..: రూ.కోటి వరకు డ్వాక్రా మహిళల సొమ్మును పక్కదారి పట్టించిన ప్రియభారతి, చిన్నం మంగలపై డీఆర్‌డీఏ ఏపీడీ జిలానీ కరప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డ్వాక్రా సొమ్ములు కొట్టేసిన తల్లీకూతుళ్లకు అక్కడి బ్యాంకు మేనేజరు విచారణ సహకరించారని ప్రాథమిక విచారణలో గుర్తించి, ఆయనపై తదుపరి విచారణ చేసి చర్యలు చేపట్టాలని బ్యాంకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు.

కరప పోలీస్‌స్టేషన్‌లో అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్న డీఆర్‌డీఏ ఏపీడీ జిలానీ

ఇవీ చర్యలు..

● ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామానికి చెందిన ముగ్గురు యానిమేటర్లను శాశ్వతంగా తొలగింపునకు డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు ఆ గ్రామైక్య సంఘానికి సిఫార్సు చేశారు.

● గతంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌గా పనిచేసిన సత్యనారాయణ, ప్రస్తుతం పనిచేస్తున్న రమాదేవిలను సస్పెండ్ చేశారు.

● కరప మండలం ఏపీఎం ఎంఎస్‌పీ దేవిని బదిలీ చేశారు. డీఆర్‌డీఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో డ్రగ్స్ దందా

● ఆరుగురి అరెస్టు

పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకుని వారికి డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ శివారులోని రాజేంద్రనగర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసు వివరాలను గురువారం డీసీపీ యోగేశ్‌గౌతం వెల్లడించారు. కాకినాడ నగరంలోని జగన్నాథపురానికి చెందిన సంగడి సంతోష్ (26), రాజమహేంద్రవరం బొమ్మూరు వాసి కంబపల్లి శివకుమార్(23), బెంగళూరుకు చెందిన గాంధీ సందీప్(23) కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పలువురిని పరిచయం చేసుకుని డ్రగ్స్ అవసరమైనవారి వివరాలను తీసుకుని అందిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ఖాజాగూడకు చెందిన కొత్త విశాల్‌రెడ్డి(28), పలక సాయిబాబు(25), కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన పోలిశెట్టి సమీర్(24)లకు డ్రగ్స్ అందించేందుకు ముగ్గురూ రాజేంద్రనగర్‌లోని ఆరాంఘర్ చౌరస్తాకు వచ్చారు. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు నిఘా పెట్టారు. విశాల్‌రెడ్డి, సాయిబాబు, సమీర్‌లకు నిందితులు ఎండీఎం 18గ్రాములు, గంజాయి 130గ్రాములు అందిస్తుండగా పట్టుకున్నారు. ఆరుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం,మెయిన్‌రోడ్,కాకినాడ.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 28.11.2025, మ॥12.00 గం॥ నుండి సా॥05.00 గం॥ వరకు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)ల నిబంధనలలో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానికానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకముగా తెలుపునది ఏమనగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క అధీకృత అధికారిచే లాంఛనంగా స్వాధీనం తీసుకొనబడిన బ్యాంక్ తనఖాలో/ఛార్జీలో ఉన్న దిగువ పేర్కొన్న స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి పడిన దిగువ తెలిపిన బకాయిలు మొత్తం+వడ్డీ,కాస్ట్స్,ఇతర ఖర్చులతో సహ సదరు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏదిఉన్నదో అలాగే" పద్ధతిలో తేది: 28.11.2025 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

మెయిన్ బ్రాంచ్ కాకినాడ - 90008 18526

ఋణగ్రహీత(లు): శ్రీ యం. నాగేశ్వరరావు (మరణించినందున వారి చట్టపరమైన వారసులకు) తండ్రి. రామస్వామి , డి.నెం. 2-83, స్వామి నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, కాకినాడ రూరల్ - 533006 తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతము కాకినాడ జిల్లా) వారు చెల్లించవలిసిన బకాయి మొత్తం తేది.22.08.2024 నాటికి రూ.23,72,198/- (అక్షరాల ఇరవై మూడు లక్షల డబ్బై రెండు వేల నూటతొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు

తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతము కాకినాడ జిల్లా) , కాకినాడ యస్ఆర్ఓ, యస్ అచ్యుతాపురం గ్రామ పంచాయితీ, యస్.నెం. 121, 123/2, 126, ప్లాట్ నెం.63, డి.నెం.1-52/1 లో (దస్తావేజు ప్రకారం 89.57 చ॥గ॥) (కొలతల ప్రకారం 86.65 చ॥గ॥) లేటు యం. నాగేశ్వరరావు తండ్రి. రామస్వామి గారికి చెందిన రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యాపదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు : ప్లాట్ నెం 62 లో స్థలము, పడమర : ప్లాట్ నెం 63 లో స్థలము కొంతమేర మరియు ప్లాట్ నెం 64 లో స్థలము కొంతమేర, ఉత్తరం : ప్లాట్ నెం 57 లో స్థలము, దక్షిణం :18అ॥ వెడల్పు గల రోడ్డు

రిజర్వుధర: 27,00,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల: 27,000/-

రాజేశ్వరినగర్ బ్రాంచి,కాకినాడ - 90146 33217

ఋణగ్రహీత(లు): శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల ,తండ్రి: జె యస్ శర్మ, డి.నెం 1-32, రామేశ్వరం గ్రామం,పెదపూడి మండలం, కాకినాడ-533 006,కోఆప్లికెంట్: శ్రీమతి. జోస్యభట్ల కుమారి, భర్త : శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల ,డి.నెం 1-32,రామేశ్వరం గ్రామం,పెదపూడి మండలం, కాకినాడ-533 006 వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం తేది.30.07.2024 నాటికి బకాయిమొత్తం రూ.28,03,040.93/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల నలభై రూపాయల తొంభై మూడు పైసలు మాత్రమే)+ తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్తుల వివరములు

యజమాని పేరు:శ్రీ సత్యనారాయణ శర్మ జోస్యభట్ల ,తండ్రి: జె యస్ శర్మ
కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, మాధవపట్నం గ్రామం, శివాలయం ఎదురు వీధి, సమీప డో.నెం 3-141/5,ఆర్ యస్ నెం. 6/3యఫ్ యస్ నెం. 78/2 & 6/11ఎ, యల్ పి నెం. 53/86, ప్లాట్ నెం.52 లో 3.05సెంట్ల స్థలంలోని భాగం 60 చ॥గ॥ లలో నిర్మితమైన (జి+ 1) నివాస భవనమునకు హద్దులు: తూర్పు : జనమంచి యజ్ఞం నారాయణ శర్మకు చెందిన ప్లాట్ నెం. 52 లో మిగిలిన స్థలము, పడమర : 7అ॥ వెడల్పుగల నీటిపారుదల కాలువ, ఉత్తరం : ప్లాట్ నెం. 51లోని స్థలము, దక్షిణం : 20అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర: 28,00,000/- ధరావత్తు: రిజర్వుధరలో 10% బిడ్ పెంపుదల: 28,000/-

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 30/15 రోజుల విక్రయ నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6)/రూల్ 9(1) క్రింద పై ఋణం తీసుకొన్న ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు పైన తెలిపిన తేదీన ఇ-వేలం జరుపబడుతుందని జారీ చేయబడుతున్న నోటీసుగా కూడా దీనిని పరిగణించాలి.

అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx (or) www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://baanknet.com లో సందర్శించగలరు.

తేది: 04.11.2025,
ప్రదేశము: కాకినాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పత్రాలు మార్చుకుంటున్న రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, శ్రీకాంత్

విద్యార్థుల నైపుణ్యాల పెంపునకు ఒప్పందం

గాంధీనగర్: జేఎన్‌టీయూకే విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ఇంటర్న్‌షిప్, స్వయం కోర్సులు, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్సులను నిర్వహించేలా జేఎన్‌టీయూకే-హైదరాబాద్‌లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మధ్య గురువారం ఒప్పందం కుదిరింది. జేఎన్‌టీయూకే వీసీ సిఎస్ఆర్‌కే. ప్రసాద్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, స్కిల్ డిజైర్ కంపెనీ కో ఫౌండర్ శ్రీకాంత్ ముప్పాల ఒప్పందాలపై సంతకాలు చేశారు. వర్సిటీ డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

కౌలు రైతులకు కేంద్ర ప్రభుత్వ అభయం

● విశిష్ట గుర్తింపు సంఖ్యకు వ్యవసాయశాఖ కసరత్తు

పెద్దాపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం భూములున్న రైతులకు కార్డులు ఇస్తున్నట్లుగానే కౌలు రైతులకు అభయమిచ్చేలా ప్రత్యేకంగా ఓ విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వబోతుంది. భూములున్న రైతులతో సమానంగా వారికి ప్రయోజనం చేకూరేలా గుర్తింపు సంఖ్య అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోందని పెద్దాపురం ఏడీఏ నల్లి దైవకుమార్ తెలిపారు. కాకినాడ జిల్లాలో పంటల సాగులో కౌలు రైతుల సంఖ్య పెరుగుతోంది. తీరా ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

పేర్లు నమోదు చేసుకుంటున్న కౌలు రైతులు

పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ) ఏటా అందజేస్తున్నా చాలా మంది వాటిని పొందడంలేదు. ఆ పత్రాలపై బ్యాంకుల నుంచి రుణాలు, బీమా ప్రయోజనాలు అందవనే అపోహ ఉంది. క్షేత్రస్థాయిలో కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులున్నాయి.

కాకినాడ జిల్లాలో వ్యవసాయ భూమి విస్తీర్ణం హెక్టార్లలో : 2,42,888 | రైతులు : 2,53,291
కౌలు రైతులు : 96,276 | సీసీఆర్ కార్డుల లక్ష్యం : 69 వేలు | ఇప్పటికి ఇచ్చింది : 56,324

సంక్షేమ పథకాలు పొందొచ్చు..

కేంద్ర ప్రభుత్వం భూమి ఉన్న రైతులకే విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తోంది. కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపునిచ్చి వారికి భరోసా ఇవ్వనున్నారు. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో విశిష్ట గుర్తింపు సంఖ్య అందజేసి కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలు, విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలు, పురుగుమందులపై రాయితీలు, బీమా, నష్టపరిహారం వంటివి అందజేయనున్నారు. భూమి ఉన్న వారితో సమానంగా అన్నదాత సుఖీభవ లాంటి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా వ్యవసాయంలో కౌలు రైతులను ప్రోత్సహించనున్నారు.

పిఠాపురంలో జంతుకొవ్వు నెయ్యి కలకలం

అధికారులు గుర్తించిన జంతు కొవ్వు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో జంతు కొవ్వుతో నెయ్యి తయారు చేస్తున్నారనే ఫిర్యాదు, అధికారుల తనిఖీల్లో కొవ్వును గుర్తించడం కలకలం రేపింది. బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని అన్నపూర్ణా థియేటర్ వెనుక మాధవనగర్‌లోని ఓ ఇంట్లో జంతు కొవ్వు నిల్వను గుర్తించిన హిందూ సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొంతకాలంగా పిఠాపురం కేంద్రంగా కల్తీ నెయ్యి తయారవుతోందని ఆరోపించారు. నియోజకవర్గంలో కల్తీ నెయ్యి స్థావరాలు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల కొవ్వు, కల్తీ నెయ్యి గుర్తించి అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కల్తీ నెయ్యిని ఆలయాలకు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం రాత్రి ఆర్ఐ వెంకటేష్ ఆ ఇంటిని సీజ్ చేశారు. గురువారం సాయంత్రం ఎస్సై మణికుమార్, ఆర్ఐ వెంకటేష్, పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ తనిఖీలు చేశారు. అక్కడ 12 డబ్బాల కొవ్వు, నెయ్యి ఉన్నట్లు గుర్తించారు. నమూనాలను ఆహార నియంత్రణ విభాగం అధికారులకు పంపించారు. మిగిలిన జంతు కొవ్వును పారిశుద్ధ్య కార్మికులతో భూమిలో పూడ్చిస్తామన్నారు. భవన యజమాని మణికంఠపై కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

అధికారుల చొరవతో ఆగిన బాల్య వివాహం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలులోని ఎస్సీపేటలో బాల్య వివాహాన్ని అధికారులు ఆపేశారు. వివరాల ప్రకారం.. సామర్లకోటకు చెందిన 16 ఏళ్ల బాలిక, గొల్లప్రోలుకు చెందిన 20 ఏళ్ల యువకుడికి వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సెలర్ దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మానసాదేవి, ఏఎస్సై త్రినాథరావు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది గురువారం అక్కడికి చేరుకున్నారు. వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను చదివించేందుకు, నిర్ణీత వయసు వచ్చేవరకు వివాహం చేయకుండా ఉండేలా అంగీకరింపజేశారు.

ఎంబీబీఎస్ ఫలితాల్లో ఆర్ఎంసీ విద్యార్థుల సత్తా

సాంబమూర్తినగర్(కాకినాడ): ఎన్టీఆర్ యూనివర్సిటీ ఎంబీబీఎస్ తొలి ఏడాది ఫలితాల్లో ఆర్ఎంసీ విద్యార్థులు 247 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అందులో 19 మంది డిస్టింక్షన్‌లో, 126 మంది ఫస్ట్‌క్లాస్‌లో, 88 మంది సెకెండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్ అభినందించారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

భానుగుడి జంక్షన్ బ్రాంచ్
డి.నెం. 2-1-11, భానుగుడి జంక్షన్, కాకినాడ-533003,
ఫోన్: 0884-2342650/2375943, 89730 93066

సెక్యూరిటైజేషన్ చట్టం నెం.54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, భానుగుడి జంక్షన్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): 1) శ్రీ యెనుగంటి జగన్నాథం, తండ్రి: లక్ష్మణుడు మరియు 2) శ్రీమతి యెనుగంటి సత్య నాగ భవాని, భర్త: యెనుగంటి జగన్నాథం వారు చెల్లించవలసిన బకాయి రూ.19,76,307/- + తేది.30.11.2024 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 09.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది. డిమాండ్ నోటీసు తర్వాత చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడతాయి.

సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ-వేలం పోర్టల్: https://baanknet.com వెబ్‌సైట్ ద్వారా క్రింది పేర్కొన్న తేది, సమయంలో జరుగునని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-మెయిల్ చిరునామా, పాన్ కార్డు మరియు ఇ-వ్యాలట్ కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ, ఇ-వ్యాలట్ ద్వారా ఇఎమ్‌డి సొమ్ము డిపాజిట్ చేసేందుకు మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com. ఇ.ఎం.డి. సొమ్మును చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యుటిఆర్ నెం. తెలియజేస్తూ దిగువ తెలిపిన అధీకృత అధికారికి పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం॥ వరకు
(అమ్మకం ముగిసే వరకు బిడ్డింగ్ కొనసాగితే 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములుకు పొందుపరిచి జమచేయాలి

స్థిరాస్తి వివరములు
(సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.3081/2018 తేది. 31-03-2018):

షెడ్యూల్-ఎ: ఐటమ్ నెం.1: కాకినాడ ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం.8298/2016 తేది.12-08-2016: ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా (మునుపు తూర్పుగోదావరి జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మధురానగర్, యస్.అచ్యుతాపురం గ్రామ పంచాయితీ, సూర్యారావుపేట, ఎస్.నెం. 156/3, 5 (పాత ఎస్.నెం. 144) లోని మొత్తం ఎ. 1.79 సెంట్ల భూమిని ఎల్ పి నెం. 82/96 ద్వారా ప్లాన్ ప్రకారం ఇంటి స్థలాలుగా విభజించబడిన "సాయి ధరణి" అనే పేరు గల లేఅవుట్‌లో ప్లాట్ నెం.401 లోని 531.66 చ॥గ॥ స్థలం. హద్దులు: తూర్పు: 82' 0" లేదా 24.99 మీ. – 60 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: 77' 6" లేదా 23.65 మీ. – ప్లాట్ నెం. 420 భూమి (ఇక్కడ 2వ ఐటమ్ మరియు 3వ ఐటమ్ స్థలం), ఉత్తరం: 60' 0"లేదా 18.29 మీ. – 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 60' 0" లేదా 18.29 మీ. – ప్లాట్ నెం.402 భూమి. ఈ హద్దులలో మరియు కొలతలతో 531.66 చ॥గ॥ లేదా 444.52 చ॥మీ॥ స్థలంతో ఉమ్మడి దారులు, నీటి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

ఐటమ్ నెం.2: కాకినాడ ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం.8376/2016 తేది.16-08-2016: ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా (మునుపు తూర్పుగోదావరి జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మధురానగర్, యస్.అచ్యుతాపురం గ్రామ పంచాయితీ, సూర్యారావుపేట గ్రామం, ఎస్.నెం. 156/3, 5 (పాత ఎస్.నెం. 144) లోని మొత్తం ఎ. 1.79 సెంట్ల భూమిని ఎల్ పి నెం. 82/96 ద్వారా ప్లాన్ ప్రకారం ఇంటి స్థలాలుగా విభజించబడిన "సాయి ధరణి" అనే పేరు గల లేఅవుట్‌లో ప్లాట్ నెం. 420 లోని 504 చ॥గ॥ విస్తీర్ణంలో తూర్పు వైపు 204.66 చ॥గ॥ స్థలం. హద్దులు: తూర్పు: 77' 6" లేదా 23.68 మీ. – ప్లాట్ నెం. 401లో స్థలం, పడమర: 76' 0" లేదా 23.16 మీ. – ఈ ప్లాట్ 299.32 చ॥గ॥ విస్తీర్ణంలో స్థలం (ఇక్కడ 3వ ఐటమ్), ఉత్తరం: 24' 0"లేదా 7.31 మీ. – 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 24' 0" లేదా 7.31 మీ. – ప్లాట్ నెం.419లో స్థలం. ఈ హద్దులలో మరియు కొలతలతో 204.66 చ॥గ॥ లేదా 171.11 చ॥మీ॥ స్థలంతో ఉమ్మడి దారులు, నీటి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

ఐటమ్ నెం.3: కాకినాడ ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం.8656/2016 తేది: 24-08-2016: ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా (మునుపు తూర్పుగోదావరి జిల్లా), కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మధురానగర్, యస్.అచ్యుతాపురం గ్రామ పంచాయితీ, సూర్యారావుపేట గ్రామం, ఎస్.నెం. 156/3, 5 (పాత ఎస్.నెం. 144) లోని మొత్తం ఎ. 1.79 సెంట్ల భూమిని ఎల్ పి నెం. 82/96 ద్వారా ప్లాన్ ప్రకారం ఇంటి స్థలాలుగా విభజించబడిన "సాయి ధరణి" అనే పేరు గల లేఅవుట్‌లో ప్లాట్ నెం. 420 లోని 504 చ॥గ॥ విస్తీర్ణంలో పడమర వైపు 299.32 చ॥గ॥ స్థలం. హద్దులు: తూర్పు: 76' 0" లేదా 23.16 మీ. – 204.66 చ॥గ॥ విస్తీర్ణ స్థలంలో ప్లాట్ నెం. 420 (ఇక్కడ 2వ ఐటమ్), పడమర: 73' 8" లేదా 22.42 మీ. – 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 36' 0"లేదా 10.97 మీ. – 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 36' 0" లేదా 10.97 మీ. – ప్లాట్ నెం. 419లో స్థలం. ఈ హద్దులలో మరియు కొలతలతో 299.32 చ॥గ॥ లేదా 250.26 చ॥మీ॥ స్థలంతో ఉమ్మడి దారులు, నీటి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు. పైన తెలిపిన హద్దులలో మొత్తం 3 ఐటమ్స్ మొత్తం స్థలం 1035.64 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 50 చ॥గ॥ లేదా 41.80 చ॥మీ॥ స్థలం. ఉమ్మడి దారులు, నీటి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో.

షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ స్థలంలో నిర్మించిన స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు గల "తనీషా హోమ్స్" అనే పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తులోని 748 చ॥అ॥ ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియా కలుపుకొని మొత్తం ఏరియా 935 చ॥అ॥లోని రెసిడెన్షియల్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.S-3. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. S-2, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు మెట్లు, దక్షిణం: శూన్యాకాశం. పైన తెలిపిన హద్దులు, కొలతలతో షెడ్యూలు ఎ లోని అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం మరియు షెడ్యూలు బి లోని ఫ్లాట్, ఉమ్మడి దారులు, నీటి దారులు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో శ్రీ యెనుగంటి జగన్నాథం పేరున గలదు.

రిజర్వు ధర: రూ. 27,26,000/- | ధరావత్తు: రూ. 2,72,600/- | బిడ్ పెంపుదల: రూ. 50,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/tenders లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియా, భానుగుడి జంక్షన్ బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 89730 93066.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 06.11.2025, ప్రదేశం: కాకినాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

మద్యం సిండికేట్ కేసులో ఇద్దరిపై చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 2012లో నమోదైన మద్యం సిండికేట్ కేసులో అప్పట్లో పనిచేసిన ఇద్దరు ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకుంటూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి, ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన సీహెచ్.వెంకటేశ్వర్లు పింఛనులో శాశ్వతంగా 3 శాతం కోత విధిస్తూ ఉత్తర్వులిచ్చారు. కాకినాడ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి, ప్రస్తుతం ఈ శాఖలో కొనసాగుతున్న ఎన్.వెంకటరమణకు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్‌ను ఏటా నిలిపివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తుని ఆర్టీసీ డిపోలో 1,250 లీటర్ల డీజిల్ మాయం..?

తుని పట్టణం: తుని ఆర్టీసీ డిపోలో సుమారు 1,250 లీటర్ల డీజిల్ మాయమైనట్లు సమాచారం. గత బుధవారమే దీన్ని అధికారులు గుర్తించినట్లు తెలిసింది. తనిఖీల సమయంలో ట్యాంకులో ఉండాల్సిన నిల్వ కన్నా తక్కువగా ఉందని సమాచారం. డిపో పరిధిలోని 65 బస్సులకు గ్యారేజీలోనే డీజిల్ నింపుతారు. విశాఖపట్నం బీపీసీఎల్ నుంచి డీజిల్ తుని డిపోకు వస్తుంది. గ్యారేజీలో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ట్యాంకులు ఉన్నాయి. రోజూ రాత్రి క్లోజింగ్ స్టాక్, మరుసటి రోజు ఉదయం ఓపెనింగ్ స్టాక్ పరిశీలిస్తారని తెలిసింది. ఇటీవల తనిఖీల సమయంలో డీజిల్ నిల్వ తక్కువగా ఉందని గుర్తించారని దీనిపై అధికారులు విచారణ చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆర్టీసీ డీఎం రమణను వివరణ కోరగా ప్రతి నెల సాధారణ తనిఖీలు చేస్తున్నామన్నారు. నిల్వలో ఉన్న డీజిల్ 0.2 శాతం తగ్గుదల (నష్టం) సాధారణమన్నారు. దీనికి అనుమతి ఉందన్నారు. డీజిల్ నిల్వ ఉండాల్సిన దాని కన్నా తక్కువగా ఉందన్నది అవాస్తవమన్నారు. ఇదిలా ఉండగా 2022 జూన్‌లో డిపోలో ఓ ట్యాంకుకు రంధ్రం పడి వేల లీటర్లు నష్టం వాటిల్లింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	106-00
రిటైల్ లైవ్	133-00
డ్రెస్డ్	193-00
స్కిన్‌లెస్	219-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

హైవేపై కారు దగ్ధం..

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తుని మండలంలోని వి.కొత్తూరు ఎన్‌హెచ్ కూడలి సమీపంలో నడిరోడ్డుపై కారు నుంచి మంటలు చెలరేగడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కారులో గురువారం వి.కొత్తూరు కూడలి మీదుగా పాయకరావుపేట వెళ్తుండగా కారు వెనుకభాగంలో పొగలు వస్తున్నాయని వెనుక వాహనదారుడు చెప్పడంతో తక్షణం నిలిపివేశారు. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు బయటకు దిగేశారు. కారు నుంచి పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా కాలిబూడిదైంది. సమాచారం తెలుసుకున్న హైవే అథారిటీ, గ్రామీణ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులకు, సీనియర్ సిటిజనులకు, గృహిణీలకు ఉద్యోగ అవకాశం. Cont: మోహనరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ ✆ 96035 93843

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబి కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబికేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

TO LET

1BHK, Bommuru Nr. Rajahmundry collector off., 24 hr water, car parking, New vastu, safety grills, Ready 3k pm, employee family. ✆ 9440819527

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516లో మరియు tourtimes.in ను సందర్శించండి.

JOBS

Loral Pumps & Engineers Required Exp Candidates in our Fishery & Dairy Steel Equipments. Autocad - 2 no's, 3-5Yr Exp. Marketing Officers-2 no's 3-6Yr Exp. Dairy Equipment Marketing Officers 2No's. Purchase Officer-1No. Office Assistant (F) - 1No. (Language-Hindi, English), Fitter-1No. & Argon Welder - 1No. Office Add: Pathanamavaram, Rjy. ✆ 96662 23670.

మామిడి తోటలో పనిచేయడానికి కుటుంబం అవసరం-కూరగాయల పెంపకం చేయాలి-కీసరగుట్ట, హైదరాబాద్ దగ్గర భూమి. ఇల్లు/ నీరు/ విద్యుత్ సౌకర్యం ఉంది, 13 వేల జీతం. ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి: 8790469838.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/ వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను. జీ: 18-30వేలు+వసతి. 8106172211

రాజమండ్రి మరియు కాకినాడ ఏథర్ ఎలక్ట్రిక్ టూ వీలర్ షోరూం నందు పనిచేయుటకు సర్వీస్ మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph No: 800 888 4256

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-95 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్లలో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 18, 20, వంకాయలు- 40, 48, 60, బెండకాయలు- 40, పచ్చిమిర్చి- 30, 32, 50, కాకరకాయ- 48, బీర- 50, 60, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 38, క్యారెట్- 58, దొండకాయలు- 50, బంగాళాదుంపలు- 23, 27, ఉల్లి- 22, 28, గోరుచిక్కుళ్లు- 36, దోసకాయలు- 34, చిక్కుళ్లు- 90, చేమదుంపలు- 30, 36, బీట్‌రూట్- 46, కీర దోస- 38, బీన్స్‌కాయలు- 80, అల్లం- 72, క్యాప్సికం- 60, బొబ్బర్లు- 50, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 35, 40, పొట్లకాయ- 18, 20, అరటికాయ- 6, 8, మునగకాడ- 8, 10, మామిడికాయ- 10, 12, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- కృష్ణలీల, ఆర్యన్, ప్రిడియేటర్, బాహుబలి ది ఎపిక్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఫొనెక్స్, మాస్ జాతర, ది గర్ల్ ఫ్రెండ్, కాంతారా 1, లక్ష్మీ- ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో, సత్యగౌరి - ప్రిడియేటర్, తిరుమల - ఆర్యన్, సీఅండ్‌సీ 1- జటాధర, సీఅండ్‌సీ 2- కె.ర్యాంప్, శ్రీప్రియ - మాస్ జాతర, పద్మప్రియ- ది గర్ల్ ఫ్రెండ్, బాహుబలి దిఎపిక్ (మ), సూర్య1(వాకలపూడి) - మాస్ జాతర, సూర్య2 - జటాధర.

మెరుగైన సమాజానికి.. నేను సైతం

నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి..

ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. కళాశాల ఆవరణతోపాటు నగర వీధుల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపడుతున్నాం. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, బాలికలకు చదువు ఆవశ్యకత వంటి పలు అంశాలపై చైతన్యం కల్పిస్తున్నాం. దీంతో నాయకత్వ లక్షణాలు పెరిగాయి. ఇది భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది.

- ఎన్.శ్రావణి, బీఎస్సీ తృతీయ

బాధ్యతలు తెలుస్తాయి..

చిన్నప్పటి నుంచి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నా. ఎన్‌ఎస్‌ఎస్ అంటే ఒక బాధ్యత. ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. జీవితంలో చదువు ఒక్కటే ముఖ్యం కాదు. 'సమాజంలో.. నా బాధ్యత ఏమిటి' అని అందరూ తెలుసుకుంటే ఎంతో అభివృద్ధి సాధించవచ్చు.

- ఎస్.అనసూయ, బీఎస్సీ ద్వితీయ

న్యూస్‌టుడే, సాంబమూర్తి నగర్(కాకినాడ)

శశికాంత్‌నగర్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో విద్యార్థినులు

విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలగడానికి, మానవీయ విలువలు పెంపొందించేందుకు జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) దోహదపడుతోంది. కాకినాడ నగరం శశికాంత్‌నగర్‌లో వీఎస్ లక్ష్మీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు 200 మంది ఎన్‌ఎస్‌ఎస్‌లో సేవలందిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ వి.సంధ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణ సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నగర వీధులతోపాటు గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, పాఠశాలల పిల్లలకు పర్యావరణ పరిరక్షణ, బాలికల విద్య, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. సమాజానికి తమ వంతు సేవలందించడం ఎంతో సంతృప్తినిస్తుందని, భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొంటున్నారు.

సర్వే చేసి.. అవగాహన కల్పించి

ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఏడురోజుల ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నాం. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనశైలి, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై సర్వే చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతోపాటు మొక్కల పెంపకం ఆవశ్యతను తెలియజేస్తున్నాం. పోషకాహారం ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నాం.

-ఎం.లత, బీఎస్సీ ద్వితీయ

భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు

ప్రిన్సిపల్ సంధ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కృష్ణ సహకారంతో భవిష్యత్తులో ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలపై అవగాహన, మహిళల హక్కులు, పాఠశాల విద్యార్థులకు బోధనా కార్యక్రమం, ప్రభుత్వం పథకాలపై సమాచారం అందించడంతోపాటు అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నాం.

- ఎ.సుప్రియ, బీకాం తృతీయ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

కాకినాడ నగరం: 80085 74157

సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210

గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

ఇనుప గ్రిల్ ఏర్పాటు

కాకినాడ వైద్యనగర్ నుంచి రమణయ్యపేట నగరపాలకసంస్థ పాఠశాలకు వెళ్లే రహదారిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద మ్యాన్ హోల్‌పై

ఇనుపచట్రం శిథిలమై ప్రమాదకరంగా దర్శనమిచ్చింది. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. కొత్తది ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

వెలిగిన వీధి దీపం..

కాకినాడ, కొత్తపేట మార్కెట్ వీధిలో రహదారి పక్కన వీధి దీపం వెలగడం లేదు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మరమ్మతులు చేయించి, దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

మరమ్మతులు చేపట్టండి..

మూడో డివిజన్ పరిధిలోని సురేష్‌నగర్‌లోని ఓ వీధిలో మూడు రోడ్ల కూడలి వద్ద చెట్టును తొలగించారు. ఆ ప్రాంతంలో గుంత ఏర్పడడంతో రాకపోకల సమయంలో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అక్కడ విజయం.. 'సోషలిస్టు' వికాసం

కాకినాడ కలెక్టరేట్, గాంధీనగర్, న్యూస్‌టుడే: న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ విజయం అమెరికాలో సోషలిస్టు భావాలు వికసిస్తున్నాయనడానికి నిదర్శనమని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం హర్షం వ్యక్తం చేస్తూ ప్రదర్శన చేశారు. సీపీఎం, న్యూడెమొక్రసీ నాయకులు దువ్వ శేషుబాబ్జీ, జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్ని రకాలుగా ఒత్తిడి చేసినా సోషలిస్టు భావాలున్న మమ్దానీని న్యూయార్క్ ప్రజలు మేయర్‌గా గెలిపించారని పేర్కొన్నారు. న్యూయార్క్ ప్రజల స్ఫూర్తి ప్రపంచమంతా కొనసాగాలని ఆకాంక్షించారు. జి.బేబీరాణి, కె.సత్తిరాజు, గుబ్బల ఆదినారాయణ, ఆర్.రాముడు, పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, చంద్రమళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న వామపక్షాల ప్రతినిధులు

అభిరుచికి రూపం..

పూసలతో వేంకటేశ్వరస్వామి చిత్రాలు

మైదా పిండితో తయారు చేసిన వస్తువులు

కాకినాడ సురేష్‌నగర్‌కు చెందిన కె.దేవిశ్రీ కళల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. భర్త మహా రామారావు టెక్నికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. డిగ్రీ వరకు చదువుకున్న ఈమెకు కళల పట్ల ఆసక్తి ఎక్కువ. చిన్నతనం నుంచి డ్రాయింగ్‌పై ఉన్న మక్కువతో చిన్న చిన్న చిత్రాలను గీయడం ప్రారంభించారు. వాటికి వివిధ రకాల రంగులు అద్ది ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. మైదా పిండితో దేవుళ్ల బొమ్మలు, దీపాలు, కుందెలు, పండ్లు ఇలా పలు రకాల వస్తువులను తయారు చేసి అందమైన ఆకృతులుగా తీర్చిదిద్దుతున్నారు. పూసలు, వ్యర్థాలతో పలు రకాల బొమ్మలు, ఆట వస్తువులు, తాజ్‌మహల్.. ఇలా ఎన్నో అందమైన ఆకృతులు తీర్చిదిద్దారు. ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒకటి తయారు చేయడం హాబీగా ఎంచుకుని, ప్రత్యేక అలంకరణ వస్తువులను రూపొందిస్తున్నానని దేవిశ్రీ పేర్కొన్నారు.

పెయింటింగ్ వేస్తున్న దేవిశ్రీ

–న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఆందోళన కొనసాగిస్తాం

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్‌లో శానిటేషన్ విభాగంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఆందోళన గురువారం కూడా కొనసాగింది. కాంట్రాక్టర్‌తో జరిగిన చర్చలు సఫలీకృతం కాలేదని, పోరాటం కొనసాగిస్తామని యూనియన్ అధ్యక్షుడు విజయ్ మార్ అన్నారు. శనివారం మరో దఫా చర్చల్లో కార్మికులకు అనుకూలమైన వేతనం వస్తే ఆందోళన విరమిస్తామని, లేనిపక్షంలో మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. సీఐటీయూ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ వీరబాబు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప శాస్త్రవేత్త జానకి అమ్మాళ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: వృక్ష శాస్త్రవేత్తగా పద్మశ్రీ ఇకే. జానకి అమ్మాళ్ సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. గురువారం లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో శక్తి జీవవైవిధ్య సృజన సంస్థ ఆధ్వర్యంలో జానకి అమ్మాళ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శక్తి సృజన సంస్థ జాతీయ సమన్వయకర్త పద్మావతి వానపల్లి మాట్లాడుతూ దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కృషి చేసిన మహిళలను గుర్తించి సత్కరించేలా కృషి చేస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పి.విజయనిర్మల పాల్గొన్నారు.

నేటి నుంచి కాకినాడలో బిజినెస్ ఎక్స్‌పో

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లాలో మొదటిసారిగా 60కు పైగా విభిన్న వ్యాపార సంస్థలు పాల్గొనే బిజినెస్ ఎక్స్‌పోను జేసీఐ కాకినాడ యువ ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9తేదీల్లో మెయిన్‌రోడ్డులోని ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వెంకీ రెసిడెన్సీలో జరిగిన సన్నాహక సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తే, కూటమి ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ జేసీఐ బిజినెస్ ఎక్స్‌పో ద్వారా కాకినాడ పరిసర ప్రాంతాల వ్యాపార సంస్థలకు ఒకేచోట ప్రదర్శన అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. సమాజ సేవ దృక్పథంతో, బాలికల విద్యాభివృద్ధికి సహాయం నిధి సేకరణ దీనిని వినియోగిస్తామని పేర్కొన్నారు. జేసీఐఐ కాకినాడ యువ ప్రెసిడెంట్ జాన్ విలియమ్స్, సెక్రటరీ నిజాముద్దీన్, ప్రాజెక్టు డైరెక్టర్ బంగారు సునీల్, జేకాం టేబుల్ 1, 2, 3 చైర్మన్లు శ్రీనివాస్, కేదీశ్వర్‌మూర్తి, అల్లూ రాధా తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టర్ షాన్ మోహన్‌ను గురువారం కలెక్టరేట్‌లో ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.పద్మనాభం ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు కలిశారు. అసోసియేషన్ భవనాన్ని సందర్శించి, విశ్రాంత ఉద్యోగుల సందేశం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కొప్పిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డి.సాల్మన్‌రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌కు సమస్యలు వివరిస్తున్న పద్మనాభం

అధ్యాపకులు, విద్యార్థుల రక్తదానం

బాలాజీచెరువు, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీనారాయణనగర్‌లోని శ్రీచైతన్య కళాశాలలో విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీబాయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏజీఎం హరిప్రసాద్ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంకు సహకారంతో నిర్వహించిన శిబిరంలో 78 మంది అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు రక్తదానం చేశారు. విద్యా సంస్థ ప్రతినిధులు గోపీనాథ్, శ్రీనివాస్, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

కాకినాడ కలెక్టరేట్: వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దని కోరుతూ గురువారం స్థానిక 5వ డివిజన్‌లో వైకాపా నాయకులు, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, మేడిశెట్టి రమణ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్, శేఖర్, దుర్గాప్రసాద్, దేవి తదితరులు పాల్గొన్నారు.

తగిలితే అంతే..

కాకినాడ, రెవెన్యూకాలనీలో ప్రధాన రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి మీటరు బాక్సుకు మూత లేకుండా ప్రమాదకరంగా ఉంది. వాటికున్న తీగలు బయటకు దర్శనమిస్తున్నాయి. చేతికి అందే ఎత్తులో ఉండడంతో మరింత ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్

నిఘా నేత్రాలకు మరమ్మతులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖ కాకినాడ నగరం, తిమ్మాపురం ప్రాంతాల్లో 235 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణను మ్యాట్రిక్స్ స్మార్ట్ టెక్నాలజీ సంస్థకు అప్పగించింది. దీనిలో భాగంగా రోజూ ఇవి సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా? అని పరిశీలిస్తున్నారు. స్థానిక ఇంద్రపాలెం వంతెన కూడలిలో ఉన్న నిఘా కెమెరాలు కొన్ని పనిచేయకపోవడంతో గురువారం మరమ్మతులు చేపట్టారు.

సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. నగరంలో 28 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ.28.52 లక్షల చెక్కులను గురువారం అందజేశారు. నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటోను తొలగించండి..

గాంధీనగర్ రైతుబజార్ వద్ద చేపల మార్కెట్‌లో ఓ ఆటో గత కొన్నేళ్లుగా పడి ఉంది. ఆ శిథిలమైన ఆటోలో రాత్రిళ్లు ఆకతాయిలు చేరి మద్యం తాగడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అధికారులు స్పందించి ఆటో తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

సఫాయి కర్మచారి యువతకు రుణాలు

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల నిమిత్తం రుణాలను రాయితీపై మంజూరు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు జె.సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదుగురు కలిసి ఒక బృందంగా ఏర్పడాలని వీరిలో ఒకరికి హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని చెప్పారు. ఆసక్తి గలవారు ఈనెల 15లోపు స్వయంగా గాని లేదా పోస్ట్ ద్వారా గాని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో పోక్సో యాక్ట్‌పై అవగాహన సదస్సులో భాగంగా మొదటి ఏడాది విద్యార్థినులకు మహిళా సాధికారత సెల్, అంతర్గత ఫిర్యాదుల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా ప్రాజెక్ట్ సమన్వయకర్త శ్రీనివాసరావు హాజరై చట్టపై వివరించారు. కళాశాల ప్రిన్సిపల డా.ఆంజనేయులు, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డా.బుజ్జి, వెన్నెల, పద్మావతి, పావని, రాజమాణిక్యం, భాను, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తం

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పీఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు కళాశాల హెల్త్ క్లబ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జుయాలజీ, ఆక్వాకల్చర్ ఆధ్వర్యంలో అంటువ్యాధులు, టీబీ, హెచ్ఐవీ, ఎయిడ్స్ సంక్రమణ మార్గాలు వాటి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మెడికల్ ఆఫీసర్లు డా.ప్రభాకర్, డా.ప్రత్యూష, డా.రామానాయుడు, డా.కమల్నాద్, ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గాభవాని, వైస్‌ప్రిన్సిపల్ సంజీవకుమార్, అధ్యాపకులు చక్రవర్తి, హరిరామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాన్‌మెరైన్ షిప్ యార్డు పరిశీలన

షిప్ యార్డును పరిశీలిస్తున్న షేక్ ఖలీఫతుల్లా బాషా

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐపీటీడబ్ల్యుఎఫ్) రాష్ట్ర ఛైర్మన్, భారతీయ జనతా మజ్దూర్ సెల్(బీజేఎంసీ) అధ్యక్షుడు షేక్ ఖలీఫతుల్లా బాషా గురువారం కాకినాడలోని శాన్ మెరైన్ షిప్ యార్డును సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోర్టు ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి, నౌక నిర్మాణ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యమన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా ఆత్మ నిర్భర భారత్, స్వదేశీ నౌక నిర్మాణదారులకు రాయితీలు ఇస్తుందని చెప్పారు. కాకినాడలోని శాన్ మెరైన్ షిప్ యార్డు అత్యాధునిక నౌకలు నిర్మిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రధాన ఆకర్షణగా నిలిచేలా చేస్తుందని కొనియాడారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

సర్పవరం: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట ఏపీఎస్పీ ఎంపీపీ పాఠశాల అభివృద్ధికి గురువారం ఐడీబీఐ సీనియర్ రీజినల్ హెడ్ కన్వబ్‌దాస్ చేతుల మీదుగా సామాజిక బాధ్యత నిధులు రూ.1,75,500 అందించారు. ప్రధానోపాధ్యాయుడు మధుకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో పైకప్పు రేకుల ఏర్పాటుకు బ్యాంకు అధికారులతోపాటు ఉపాధ్యాయుడు చలపతి రూ.35,000 అందించారన్నారు. ప్రేమ్ చరణ్, సతీష్, పద్మ, సత్యవతి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

ఆవేదన..

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో ప్రాక్టీస్ చేయకుండా అడ్డుకుంటున్నారని, రుసుము చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపిస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద సీనియర్ జాతీయ అథ్లెట్ పెదపాటి రామకృష్ణ నిరసన తెలిపారు. గత 35 ఏళ్లుగా అంతర్జాతీయ, జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో అనేక పతకాలు సాధించానని, క్రీడా అనుభవంతో అనేక మంది పేదలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నానని, నాలాంటి వెటరన్ క్రీడాకారుడ్ని జిల్లా క్రీడా మైదానంలో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 5 నుంచి 9 వరకు చెన్నైలో జరిగే అథ్లెటిక్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా క్రీడా మైదానంలో ప్రాక్టీసు చేస్తుండగా పి.ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తి అడ్డగించి, అనుమతి ఉందా అని ప్రశ్నించి, నెట్టివేశారని వాపోయారు. దీనిపై కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశానని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా క్రీడా మైదానంలో ప్రాక్టీసుకు అనుమతించాలని కలెక్టర్‌ను కోరారు.

అవగాహన

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ ట్రాఫిక్ సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు అన్నారు. గురువారం కాకినాడ, గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీజింగ్‌పై, ఉమెన్స్ సేఫ్టీ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు, బంధువులకు తెలియజేయాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్, మద్యం తాగి, చరవాణిలో మాట్లాడుతూ నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు రాజకీయాల్లో రాణించాలి

కాకినాడ నగరం: బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే రాజకీయాల్లో రాణించాలని రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఏపీఎంఐడీసీ ఛైర్మన్ యనమదల రవి అన్నారు. కాకినాడ మండల భాజపా అధ్యక్షునిగా నియమితులైన దొడ్డి వీరేంద్రను బీసీ సంఘం తరపున స్థానిక భానుగుడిసెంటర్ కార్యాలయంలో గురువారం సత్కరించారు. రవి మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా బలోపేతం కావాలన్నారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి పెంకే రాజు, నాయకులు కాదా శివరామకృష్ణ, పెంకే శివ, దొడ్డి అప్పలరాజు, పెంకే గోపి, వాసంశెట్టి మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు

పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పోర్టులో పనిచేస్తోన్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అఖిల భారత పోర్టు ట్రస్ట్ వర్కర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ విభాగ అధ్యక్షుడు షేక్ ఖలీఫతుల్లా పేర్కొన్నారు. కాకినాడ పర్యటనలో భాగంగా ఆయన గురువారం స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబును ఆయన నివాసంలో కలిసి సమస్యలపై చర్చించారు.

తప్పులను కప్పిపుచ్చుకునేందుకే వైకాపా కుల రాజకీయాలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ఆ పార్టీ కుల రాజకీయాలకు పాల్పడుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించటం, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటంతో మింగుడుపడని వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు.

నేడు అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ

కలశపూజలు చేస్తున్న శబరిమల అయ్యప్ప ఆలయ తంత్రులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధి చెందిన భానుగుడి రిజర్వుపోలీస్ లైన్‌లో అయ్యప్ప స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవాలను శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ ప్రాంగణంలోనే వారాహి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్భంగా గురువారం విగ్రహానికి శుద్ధి పూజలు, జీవకలశపూజ, ఆదివాస హోమం తదితరాలు నిర్వహించారు. శబరిమల ఆలయ ప్రధాన తంత్రి రాజీవర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ పునఃప్రతిష్ఠ కమిటీ ఛైర్మన్ పిల్లి కృష్ణ కల్యాణ్, నాట్యాచార్య కృష్ణకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తొలిసారి మహా బ్రహ్మ కలశాభిషేకం, మహా కుంభాభిషేకం జరుగుతాయని పేర్కొన్నారు.

13 మందికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనం నడిపిన 13 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. వారిలో 4 మందికి జైలు శిక్ష 9 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ స్పెషల్ మొబైల్ అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి ఉషా లక్ష్మీకుమారి గురువారం తీర్పు చెప్పారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిద్దాం

కిరణ్మయికి మొక్క అందజేస్తున్న డీవైఈవో సత్యనారాయణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: దివ్యాంగ పిల్లలను అన్ని విధాలా తీర్చిదిద్దాలని ఉప విద్యా శాఖ అధికారులు కేవీవీ సత్యనారాయణ, ప్రభాకర శర్మ కోరారు. స్థానిక సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో గురువారం సహిత విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే వారు మరింత అభ్యున్నతికి చేరుకుంటారని పేర్కొన్నారు. పారా ఒలింపిక్ క్రీడల్లో రాణించిన విభిన్న ప్రతిభావంత విద్యార్థులు సత్యదుర్గ పోలరాజు, పెమ్మనబోయిన జీవన్‌కుమార్, చిన్మయిలను డీవైఈవోలు జ్ఞాపికలు అందించి సత్కరించారు. సహిత విద్య సమన్వయకర్త గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ మహిళ మృతి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ఫిషింగ్ హార్బర్‌కి చెందిన బొమ్మిడి మంగ(45) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ గురువారం మృతిచెందారు. ఈ నెల 3న రాత్రి 8గంటల సమయంలో పాము లేదా పురుగు ఆమె కాలి పాదంపై వెళ్లినట్లు అనిపించినా పట్టించుకోలేదు. గురువారం తెల్లవారుజామున పాదంపై వాపు వచ్చి నీరు కారడంతో కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్సపొందుతూ కొద్దిసేపటికే మృతిచెందారు. దీనిపై కాకినాడ పోర్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

వేణుగోపాల స్వామికి శ్రీపుష్పయాగం

పిఠాపురం: పిఠాపురం రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవాలు ముగిశాయని ప్రధాన అర్చకుడు జనార్దనాచార్యులు తెలిపారు. గురువారం విశేష పూజలు జరిగాయి. రాత్రి శ్రీపుష్పయాగం నిర్వహించారు. ఈవో శ్రీరాములు, ఆలయ సేవాసమితి అధ్యక్షుడు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

సేవలకు సత్కారం

గొల్లప్రోలు: అధికారులు, ప్రతినిధులు ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేస్తూ ఏలేరు వరదల వేళ పెనుప్రమాదం తప్పించారని రైతులు కొనియాడారు. ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ నాని బాబు, నీటి సంఘం వైస్‌ఛైర్మన్ శ్రీనివాస్, ఏఈ ప్రసన్నకుమార్‌లను గొల్లప్రోలులో టోల్‌ప్లాజా వద్దనున్న జమ్మి గంగాలమ్మతల్లి గుడి దగ్గర గురువారం సత్కరించారు.

అవసరార్థులకు సాయం



గొల్లప్రోలు: చేబ్రోలులోని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను గురువారం పలువురికి ఓఎస్డీ కిశోర్ తదితరులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 64 మందికి రూ.41,05,187 మేర అందించామని నాయకులు తెలిపారు.

వేతనాలకు పోరాటం

గొల్లప్రోలు: కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు అమలు చేసేవరకు సీఐటీయూ పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జీ అన్నారు. గొల్లప్రోలులో మండల మహాసభ గురువారం పద్మ అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ కమిటీ కన్వీనర్‌గా నందీశ్వరుడు, కోకన్వీనర్లుగా తులసి, సత్యవతి, వెంకటలక్ష్మి, ఇందిర, 16 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

క్షేత్ర సందర్శనం

కొత్తపల్లి: చేనేత రంగ ప్రగతికి కూటమి ప్రభుత్వం కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. చేనేత జౌళిశాఖ అధికారులు రెండు మండలాల్లో వివిధ యూనిట్ల ఏర్పాటుకు రూ.15 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో వీవర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ముత్తుస్వామి ఆధ్వర్యంలో బృందం కొత్తపల్లి మండలంలో గురువారం స్థలాలు పరిశీలించింది.

భవితకు మార్గ నిర్దేశం

పెద్దాపురం: అనుకున్న లక్ష్యం చేరేందుకు పట్టుదలతో చదవాలని ఎస్సై మౌనిక సూచించారు. గురువారం స్థానిక ఎస్‌కేబీఆర్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కొందరి మోసపూరిత మాటల్లో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పైవంతెన.. కలేనా..?

భూసేకరణకు నిధుల్లేక జాప్యంతో యాతన

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురంలో ఆర్‌వోబీ నిర్మాణం ప్రకటనలకే పరిమితమవుతోంది. దాదాపు పదిహేనేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారుల హడావుడి తప్పితే ఇక్కడ పనులు పట్టాలెక్కడం లేదు. రైల్వే గేటు మూతపడిన ప్రతిసారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలతోనూ సతమతమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా రైల్వే పైవంతెన నిర్మాణానికి నిధులు కేటాయించి, రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడల్లా ఆ నిధులు పెంచుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కూడా కేంద్రం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఈ ఏడాది మార్చిలో వంతెన నిర్మాణానికి రూ.59.70 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు నెలలు గడుస్తున్నా ఈ పనుల్లో ఎలాంటి కదలిక కనిపించడం లేదు. దాంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. పలు సందర్భాల్లో గేటు దాటే సమయంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపకుంటే అవస్థలు మరింతగా పెరుగుతాయని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు.

క్షేత్ర స్థాయి వివరాలు ఇవీ..

రైల్వే క్రాసింగ్ నంబరు	: 431
ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్, గూడ్సు రైళ్లు	: 71
కేంద్రం ఇచ్చిన నిధులు	: రూ.59.70 కోట్లు
భూసేకరణకు అవసరమైన నిధులు	: రూ.76 కోట్లు
సేకరించాల్సిన భూమి	: 3.80 ఎకరాలు
రైతులు, స్థలాల యజమానులు	: 30 మంది

700 మీటర్ల మేర అవసరం..

పిఠాపురం నుంచి ఉప్పాడ వెళ్లే మార్గంలో అన్నపూర్ణా థియేటర్ వద్ద రైల్వే గేటు ఉంది. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్మాణానికి రూ.40 కోట్లు కాగా ఇప్పుడు దాని అంచనా రూ.20 కోట్లు పెరిగింది. భూసేకరణకు గతంలో రూ.36 కోట్లు అవసరం. వైకాపా ప్రభుత్వం అప్పట్లో రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయక రూ.40 కోట్లు పెరిగింది. మొత్తం ప్రస్తుతం రూ.76 కోట్లు ఉంటేకానీ భూసేకరణ జరిగేలా లేదు. ఇలా అంచనాలు పెరుగుతున్నాయి తప్పితే వంతెన నిర్మాణానికి అడుగులు పడడం లేదు. దీని గురించి అడిగితే.. ర.భ.శాఖ ఏఈ లోవరాజు భూసేకరణ నిధులు మంజూరైన వెంటనే ఆర్‌వోబీ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని పేర్కొన్నారు.

రైల్వేగేటు మీదుగా రాకపోకలు

ఇబ్బంది ఇదే..

ప్రతిరోజూ పిఠాపురం-ఉప్పాడ ప్రజల రాకపోకలు వేల్లో ఉంటుంటాయి. ఈ గేటు మీదుగా 142 సార్లు రైళ్ల రాకపోకలతో నిత్యం గేటు మూతపడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ఈ ప్రభావంతో ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతుంటుంది. దాంతో పట్టణమంతా రద్దీగా మారి ప్రజలు అవస్థలుపడుతున్నారు. వ్యాపారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉప్పాడలో చేపల వేట, అక్కడి మత్స్య సంపద తరలింపు, హేచరీలు, చేనేత వస్త్రాల కొనుగోలు, బీచ్ చూసేందుకు, నెల్లో పరిశ్రమలకు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గేటు మూత పడినప్పుడల్లా వీరంతా ఇబ్బందులు పడుతున్నారు.

మహారుద్ర యాగ మహోత్సవాలు

తాళ్లరేవు: ఉప్పంగలలోని రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహారుద్ర యాగ మహోత్సవాలు విజయవంతం చేయాలని భక్త మండలి, గ్రామస్థులు కోరారు. గురువారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. వేగేశ్న భాస్కరరాజు, శాఖ శంకరుడు, కె.ఎల్.ఆర్.స్వామి, కె.సత్యనారాయణమూర్తి తెలిపారు.

8న విద్యుత్తు ఉండదు..

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం చొల్లంగి సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తలైను ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 8(శనివారం)న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చొల్లంగి, చొల్లంగిపేట, పటవల, కొత్తూరు, రామన్నపాలెం, మట్లపాలెం, జి.వేమవరం గ్రామాల్లో సరఫరా అంతరాయం కలుగుతుందని కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.ఉదయభాస్కర్ గురువారం తెలిపారు.

ప్రమాదాలు నివారిస్తాం..

కాజులూరు: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో రహదారి ప్రమాదాలు నివారించవచ్చని గొల్లపాలెం ఎస్సై మోహన్‌కుమార్ తెలిపారు. గురువారం కేలంక శివారులో తనిఖీలు నిర్వహించారు. యువత శని, ఆదివారాల్లో రాజమండ్రి, తాడేపల్లిగూడెం ప్రాంతాల నుంచి వచ్చి యానాంలో మద్యం తీసుకువెళ్తున్నారు. ఆ సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటిని నివారించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

పశుదాణా పంపిణీ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పటవల పశువుల వర్ధక శాఖ వైద్యురాలు శిరీష ఆధ్వర్యంలో ఉచిత పశుదాణాను పటవల నీలిపల్లాం అధ్యక్షుడు కొత్తూరు కాశీకుర్రయ్య, తెదేపా మండల టీసెల్ అధ్యక్షుడు దంగేటి అన్నెస్, తెదేపా నాయకుడు మేడిశెట్టి గోపాల్ గురువారం పంపిణీ చేశారు.

నేడు కార్యాలయాలకు విద్యార్థులు

సామర్లకోట: బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సామర్లకోట పట్టణ, మండల పరిధిలో 'అధికారులతో విద్యార్థులు ఒక రోజు' పేరుతో ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేశామని సీడీపీవో ఉష గురువారం తెలిపారు. ప్రజాపాలన, పథకాల అమలు గురించి వారు తెలుసుకుంటారన్నారు.

'ఆ ఉత్తర్వు రద్దు చేయాలి'

పిఠాపురం: రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చేసేలా ఇచ్చిన జీవోను తక్షణం రద్దు చేయాలని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి వంగా గీత అన్నారు. గురువారం పిఠాపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గండేపల్లి బాబీ, రావుల మాధవ తదితరులు పాల్గొన్నారు.

విధానాలపై పోరుబాట

తాళ్లరేవు: ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడతామని అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైకాపా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పిల్లంక, గోవలంక, ఇంజరం, ఉప్పంగల, లచ్చిపాలెం గ్రామాల్లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలల పీపీపీ విధానం నిరసిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యదత్త వ్రతం

పిఠాపురం: పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో సత్యదత్త వ్రతాలు వైభవంగా జరిగాయి. గురువారం ఉదయం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అర్చకులు పూజలు చేయించారు. ఈ సందర్భంగా శ్రీపాద వల్లభుడికి పుష్పాలంకరణ చేశారు. ఈవో సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గొల్లప్రోలు కమిషనర్‌గా శ్రీనివాసులు

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్‌గా పి.శ్రీనివాసులును నియమించారు. ఈ మేరకు పురపాలక, పట్టణ అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నరసరావుపేట పురపాలక సంఘంలో మేనేజరుగా పనిచేస్తున్న శ్రీనివాసులును ఉద్యోగోన్నతిపై కమిషనర్‌గా ఇక్కడికి బదిలీ చేశారు. దీర్ఘకాలంగా గొల్లప్రోలు నగర పంచాయతీలో ఇన్‌ఛార్జి పాలన సాగింది. ఎట్టకేలకు పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమించడం విశేషం.

ఆలయానికి పాలకమండలి సభ్యులు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి పాలకమండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. సభ్యులుగా జల్లూరి వీర్రాజు, పాశీల వెంకట రమణారావు, యర్రమిల్లి సత్యవెంకటరమణ, తమ్మన రమాదేవి, మట్టే ప్రదీప్, పసుపులేటి సత్యవేణి, పసుపులేటి ఉమా, లంక వరలక్ష్మి, పూసపాటి శ్రీనివాసరావు, పెద్దింటి రమేష్(అర్చకుడు, ఎక్స్ అఫీషియో సభ్యుడు)లను నియమిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు: ఎంపీ ఉదయ్

పిఠాపురం: జనసేన పార్టీ, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విజయంకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. గురువారం పిఠాపురంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన సూచనలు, పేర్లు తీసుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ పిఠాపురం అభివృద్ధికి సంబంధించి, గ్రామ లెవెల్ కార్యకర్తలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధం చేసేలా అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి కూడా మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దొరబాబు, నాయకులు మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి

మన మిత్ర యాప్ ద్వారా పౌర సేవలు

గొల్లప్రోలు: మన మిత్ర యాప్ ద్వారా ప్రజలకు అవసరమైన అన్నిరకాల సేవలు పొందవచ్చునని తహసీల్దార్ రామ్‌కుమార్, ఎంపీడీవో సలాట్ రాజు తెలిపారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామసర్వేయర్లతో గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. కాకినాడ డీఎల్‌పీవో అన్నామణి సమావేశంలో పాల్గొని ఇంటి, కుళాయి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీవో కుమార్ పాల్గొన్నారు.

రాకపోకలకు యాతనే..

సామర్లకోట పట్టణంలోని రాజీవ్ గృహకల్ప సముదాయానికి వెళ్లే రోడ్డును 10 రోజుల కిందట పెద్దాపురం పట్టణానికి తాగునీటి పైపులైన్‌కోసం తవ్వి వదిలేశారు. దాంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సివస్తోందని ప్రజలు వాపోతున్నారు. పురపాలిక కమిషనర్ శ్రీవిద్యకు చెప్పగా గుత్తేదారుతో మాట్లాడి సమస్యను పరిష్కరింపచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

కాలువలో నీళ్లు కదలవే..

జి.మామిడాడ, పెద్దాడ మధ్య కంకణాల కోడ్ డ్రెయిన్ గుర్రపుడెక్క, వ్యర్థాలతో మూసుకుపోయింది. దీని ద్వారానే జి.మామిడాడ, పెద్దాడ, గండ్రేడుకు చెందిన పొలాల్లో మురుగునీరు వెళ్లాలి. అధిక వర్షాల సమయంలో ఇబ్బందిగా ఉంది. వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఏఈ కీర్తి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెదపూడి

రక్షణ గోడ బాగోలే..

గొల్లప్రోలు ప్రధాన రహదారిలో పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న వంతెన రక్షణగోడ కొంత భాగం కూలిపోయి, మిగిలింది ఛిద్రమై ప్రమాదకరంగా మారింది. అయిదేళ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో పూర్తిగా కూలిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. నిర్మాణానికి నిధులు కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ లోవరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

దారిపై నీటి వృథా ఆగదే..

పెద్దాపురం-సామర్లకోట ప్రధాన రహదారిలో సుధా పరిశ్రమ, ఖాదర్ వలీ బాబాదర్గా వద్ద రెండుచోట్ల గోదావరి జలాల పైపులైన్లకు లీకేజీలతో కొన్నాళ్లుగా నీరంతా వృథాగాపోతోంది. దీని గురించి అడగ్గా కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి సమాధానమిస్తూ పైపులైన్లు వేసి 42 ఏళ్లు కావడంతో పాడైపోయాయని, లీకేజీలు అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

నిర్మాణం పూర్తి చేయరే..

నడకుదురులో చేపట్టిన ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేయక క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. షటిల్, టెన్నికాయిట్ తదితరాలు ఆడుకునేందుకు గ్రామీణ యువతకోసం ఎస్సీపేట వద్ద రూ.15 లక్షల సీఎస్ఆర్ నిధులతో దీని నిర్మాణం చేపట్టారు. ఏఈ శైలజను అడగ్గా ఉన్నతాధికారులకు తెలిపి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

స్పందనకు వందనం

గొల్లప్రోలు: గొల్లప్రోలులో వీధి కుక్కలను నియంత్రించేందుకు నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 5న 'ఈనాడు'లో శునకాలు భయపెడుతున్నాయ్.. శీర్షికతో ప్రచురితమైన చిత్రకథనానికి అధికారులు స్పందించారు. స్థానిక దేవీనగరం, శివాలయంకాలనీ, గాంధీనగర్ ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకుని వాటికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసేందుకు కాకినాడ తరలించారు. ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: నడకుదురు గ్రామ సచివాలయం ఎదుట రహదారి పక్కన చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. – శ్రీరామ్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి వారిజకు చెప్పగా పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, కరప

సమస్య: ఉప్పాడ పంచాయతీ సుబ్బంపేటలో వీధి కుళాయి వద్ద తుప్పలు పెరిగిపోయాయి. – స్థానికులు

పరిష్కారం: కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని కేటాయించి తుప్పలు తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గొల్లప్రోలులోని ప్రధాన రహదారి పక్కన కాలువ వ్యర్థాలతో నిండి మురుగు కదలక యాతనగా ఉంది. – స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: స్థానిక లెక్చరర్స్‌కాలనీలో రహదారిపై చెత్త పోగులున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి. – సత్యనారాయణ

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: సూర్యారావు పేట పంచాయతీ పర్ర కాలువలో పూడిక తీయడం లేదు. మురుగు సమస్య నెలకొంది. – అప్పన్న

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవికి చెప్పగా.. కార్మికులను కేటాయించి పూడిక తీయించారు. – న్యూస్‌టుడే, సర్పవరం

సమస్య: పిఠాపురం డ్రైవర్స్‌కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. పూడిక తీయడం లేదు. – సుబ్రహ్మణ్యం

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

పాఠశాల అభివృద్ధికి ఐడీబీఐ చేయూత

సర్పవరం: కాకినాడ గ్రామీణం రమణయ్య పేట ఏపీఎస్పీ ఎంపీపీ పాఠశాల అభివృద్ధికి గురువారం ఐడీబీఐ సీనియర్ రీజినల్ హెడ్ కన్వబ్‌దాస్ చేతుల మీదుగా సామాజిక బాధ్యత నిధులు రూ.1,75,500 అందించారు. ప్రధానోపాధ్యాయుడు మధుకుమార్ మాట్లాడుతూ పాఠశాలలో పైకప్పు రేకుల ఏర్పాటుకు బ్యాంకు అధికారులతోపాటు ఉపాధ్యాయుడు చలపతి రూ.35,000 అందించారన్నారు. ప్రేమ్‌చరణ్, సతీష్, పద్మ, సత్యవతి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులు అందిస్తున్న ఐడీబీఐ అధికారులు

● **పెద్దాపురం:** పద్మనాభకాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు గురువారం స్థానిక ఐడీబీఐ రూ.లక్షన్నర విలువైన నిఘా కెమెరాలు, కుర్చీలు ఇతర సామగ్రిని అందజేసింది. బ్యాంకు రీజినల్ మేనేజర్ కన్వదేవ్‌దాస్ చేతుల మీదుగా అందించిన కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ మహేష్, సహాయ మేనేజర్ దుర్గాజీ, ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర పాల్గొన్నారు.

కొత్త బిషప్‌ల నియామకం

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ వైద్యనగర్‌లోని బెరాక బ్లెస్సింగ్ చర్చిలో గురువారం కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు దొమ్మేటి సామ్యూల్‌సాగర్ అధ్యక్షతన ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ప్రతాప్‌సిన్హా, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డేనియర్ పాల్ ముఖ్యఅతిథులుగా అర్హులైన 10 మంది సీనియర్ పాస్టర్లను కొత్త బిషప్‌లుగా నియమించి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు జోసఫ్ బెన్ని, జనరల్ సెక్రటరీ శీరం ఐజాక్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ విక్టర్ శామ్యూల్, ట్రెజరర్ సురేంద్ర, విజయకుమార్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడ బెరాక బ్లెస్సింగ్ చర్చిలో సమావేశం

సత్వరం కాలువ నిర్మించండి

పెద్దాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏడో వార్డు సారా వారివీధిలో నిలిచిన మురుగు కాలువ నిర్మాణానికి పురపాలిక అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ ప్రాంతానికి చెందిన 50 మంది వినతిపత్రంలో సంతకాలు చేశారు. దానిని గురువారం కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డికి కౌన్సిల్ సభ్యుడు విజ్జపు రాజశేఖర్ అందజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.60 లక్షలతో కాలువ నిర్మాణం, దానిపై స్లాబ్ వేయడానికి ఊచలు పరిచి ఆరు వారాలైందన్నారు. ఊచలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటి కారణంగా ఎవరూ ప్రమాదాలకు గురికాకుండా వెంటనే నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందిలేకుండా చేయాలన్నారు.

చేనేతల స్థితిగతులపై పరిశీలన

గొల్లప్రోలు: పిఠాపురం నియోజకవర్గ పరిధిలో 1,600 మంది చేనేత కార్మికుల అభివృద్ధికి ఉద్దేశించిన ప్రయోగిక పథకం ఆమోదం నిమిత్తం, నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసేందుకు కేంద్ర కమిటీ పరిశీలించింది. గొల్లప్రోలు, చేబ్రోలు, తాటిపర్తి, చెందుర్తి, దుర్గాడలలో గురువారం సభ్యులు పర్యటించారు. సౌత్ జోన్ వీవర్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ సి.ముత్తుస్వామి, విజయవాడలోని వీవర్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహూ పర్యటించి చేనేత సొసైటీల స్థితిగతులు తెలుసుకున్నారు. చేనేత రంగం అభివృద్ధికి రూ.15 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర అధికారులు పరిశీలించారు. నైపుణ్య అభివృద్ధి, మెగా షోరూమ్‌లు, డిజైనింగ్ వర్క్, రంగుల అద్దకం యూనిట్ నిర్వహణకు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం చేనేత రంగంలో లభిస్తున్న ఉపాధి తీరును కార్మికులనడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఏడీ వనజ, కాకినాడ జిల్లా ఏడీ పెద్దిరాజు, వీవర్స్ సర్వీస్ సెంటర్ సాంకేతిక పర్యవేక్షకులు ఢిల్లీబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ పాల్గొన్నారు.

నేమాంలో రైతులకు సూచనలు

సర్పవరం: నేమాం గ్రామంలో ఏవో సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పంటల్లో ఎరువులు, పురుగు మందుల వాడకం గురించి వివరించారు.

లారీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఇళ్ల వద్ద పనులు చేసేందుకు వెళ్తున్న వృద్ధుడు లారీ ఢీకొని దుర్మరణం పాలైన ఘటన ఇది. వివరాల ప్రకారం.. పిఠాపురం మండలం గోవిందరాజుపాలేనికి చెందిన సిరికిపిల్లి గొల్లబ్బాయి(65) పనికోసం కాకినాడకు గురువారం ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. సామర్లకోట మండలంలోని వి.కె.రాయపురం వద్ద అతన్ని లారీ ఢీకొట్టింది. శరీర భాగాలు నుజ్జయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎండుతూ.. తడుస్తూ.. బండి పాడవుతోందండీ..!

కరప పోలీస్‌స్టేషన్ ఆవరణలో తుప్పల్లో ..

ఏంటి..: రహదారి ప్రమాదాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు ఆయా పోలీసుస్టేషన్ల ఆవరణల్లోనే శిథిలమవుతున్నాయి. ఎండకు ఎండి, వానకు తడిసి తుప్పుపట్టి పనికిరాకుండా పోతున్నాయి.

ఎక్కడెక్కడ..: కరప, గ్రామీణ మండలంలోని సర్పవరం, తిమ్మాపురం, ఇంద్రపాలెం పోలీసుస్టేషన్ల ఆవరణలు.

ఏం చేయాలి: ఆర్టీవో కార్యాలయంలో అపరాధ రుసుం చెల్లించి.. ఆ రసీదును పోలీసు స్టేషన్‌లో చూపించి వాహనాన్ని విడిపించుకోవాల్సిఉంటుంది.

జరుగుతున్నదేంటి..: కొన్నిసార్లు వాహనం విలువ కంటే.. అపరాధ రుసుం ఎక్కువగా ఉండడం, రహదారి ప్రమాదాలు, అనుమానంతో స్వాధీనం చేసుకున్న వాహనాల విషయంలో కేసులు పరిష్కారం కాకపోవడంతో వాహనాలు తీసుకువెళ్లడం లేదు.

ఏం చేయవచ్చు..: వాహనాలకు వేలం నిర్వహించేందుకు స్థానిక ఎస్సై తొలుత తహసీల్దార్ అనుమతి కోరాలి. లేదంటే కోర్టు అనుమతితో వేలంలో ఆయా వాహనాలను విక్రయించవచ్చు.

చర్యలేం తీసుకుంటారు..: కేసులు పూర్తికాకపోవడంతో వాహనాలు ఉండిపోయాయని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సునీత తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ఇంద్రపాలెంలో తుప్పుపడుతున్న తీరిది..

వ్యక్తి అదృశ్యంపై కేసు

సర్పవరం: సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదైంది. ఏఎస్సై ప్రసన్నకుమార్ గురువారం తెలిపిన వివరాల ప్రకారం... కాకినాడ గ్రామీణం రమణయ్యపేట జ్యూయల్ మెడోస్‌లోని నివాసంలో ఉంటున్న నామాల శ్రీనివాస్ గత నెల 29న ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దాంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెదపూడి గ్రామము, కొంగర వారి వీధి కాపురస్తులు **మార్ని (లేటు) బుచ్చియ్య గారి కుమారుడు మార్ని వీరాంజనేయులు గారి** సంజాయిషీ ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు ది.06-11-2025వ తేదిన పెదపూడి గ్రామము నుండి కాకినాడ వస్తూఉండగా మా క్లయింటు తాలూకు కొంగరవారి వీధిలో ఉన్న వారి ఆస్తి తాలూకు క్రియ దస్తావేజులు ది.28-05-1988, డాక్యుమెంట్ నెం.2659/88 మార్ని బుచ్చియ్య గారి పేరున గల ఒరిజినల్ దస్తావేజు మరియు మార్ని వెంకట్రావు గారి పేరున గల ఒరిజినల్ క్రియ దస్తావేజు ది. 28-05-88, డాక్యుమెంట్ నెం.2660/88 రెండూ పోయినవి. ఎంత వెతికినను దొరకలేదు.

కావున ఎవరికైన సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇవ్వగలరని కోరి ప్రార్థించడమైనది.

అద్దేపల్లి మురళీధర్, అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ, సెల్: 9849170270

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

రైల్వేస్టేషన్ వద్ద ఉంచిన బస్సులు

అన్నవరం, న్యూస్‌టుడే : కార్తికమాసంలో సత్యదేవుని దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు విశేష సేవలందిస్తున్నాయి. శని, ఆది, సోమవారాలు, పర్వదినాల్లో రవాణాకు ఇబ్బందులు లేకుండా శ్రీప్రకాష్, తిరుమల విద్యాసంస్థలు, అరబిందో ఫార్మా కంపెనీలకు సంబంధించిన బస్సులను ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నారు. రైల్వేస్టేషన్ నుంచి కొండపైకి ఉచితంగా భక్తులకు తీసుకువెళ్తున్నారు.

బ్యాంకు అధికారులు సహకరించాలి

తుని: ప్రభుత్వ పథకాల లబ్ధి సకాలంలో అర్హులకు చేర్చేలా బ్యాంకు అధికారులు సహకరించాలని పురపాలక ఛైర్ పర్సన్ నార్ల భువన సుందరి సూచించారు. కార్యాలయంలో గురువారం పట్టణంలోని పలు బ్యాంకుల మేనేజర్లతో మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెప్మా జీవనోపాధి అధికారి పి.రవిశంకర్ మాట్లాడుతూ.. పీఎం స్వానిధి, లైవ్లీహుడ్, బ్యాంకు లింకేజీ గురించి వివరించారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తొండంగి: బెండపూడి ఫీడర్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం, శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ వీరభద్రరావు తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలన్నారు.

దానవాయిపేట బీచ్‌లో ఉద్యోగుల వన భోజనాలు

తొండంగి: దానవాయిపేట బీచ్ వద్ద తుని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీడీవో సాయినవీన్, దానవాయిపేట పంచాయతీ కార్యదర్శి విశ్వాస్ ఆధ్వర్యంలో శనివారం వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. తొండంగి, తుని, కోటనందూరు మండలాల్లోని అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలని కోరారు. దానవాయిపేట బీచ్‌కు వచ్చే సందర్శకులు నర్సిపేట, తాటియాకులపాలెం, అద్దరిపేట తీరాలకు వెళ్లాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

కార్తిక వనసమారాధన నేడు

తుని, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య కార్తిక వన సమారాధన శుక్రవారం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని పెంటకోట రోడ్డులో ఉన్న గెడ్డమూరి వారితోట ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ఆరోగ్య అవగాహన శిబిరం

ఏలేశ్వరం: ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన శిబిరం జరిగింది. 100మందికి పైగా బీపీ, మధుమేహం, హెచ్‌బీ, రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేసినట్లు సమన్వయకర్తలు ప్రగడ ప్రయోగమూర్తి, మదీనా చెప్పారు.

చిత్రాలు గీశారు.. విజేతలుగా నిలిచారు..

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో పోటీలు

విజేతలతో పాఠశాల బృందం

తుని, న్యూస్‌టుడే: జగన్నాథగిరిలో ఉన్న ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ'అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగుల చిత్రాలు వేశారు. ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో జి.సారిక దేవి (ప్రథమ), బి.షర్మిల (ద్వితీయ), కె.ప్రణీత (తృతీయ) స్థానాల్లో నిలిచారు. ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ సీహెచ్ హేమలత, ఏటీపీ సీహెచ్ నాగజ్యోతి, ఎస్ఎంసీ ఛైర్మన్ ఎస్.లోవ నరసింహ గంగునాయుడు విజేతలకు అందజేశారు.

బొమ్మలు వేస్తున్న విద్యార్థినులు

కళాశాలకు వెళ్లాలంటే ఫీట్లు చేయాల్సిందే

జగ్గంపేట గ్రామీణం, కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీనికి తగ్గట్టుగా బస్సుల సంఖ్య లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల్లో పలు గ్రామాలకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యంలేదు. కొన్ని గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉన్నా.. వైకాపా ప్రభుత్వంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో ఆయా మార్గాల్లో బస్సులు నిలిపివేశారు. ఉన్నత చదువులకోసం జగ్గంపేట ఆర్టీసీ బస్టాండు నుంచి పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ, రాజమహేంద్రవరానికి అధిక సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. తరగతులు ప్రారంభమయ్యే సమయానికి కళాశాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో తప్పనిసరి పరిస్థితిల్లో డోర్‌దగ్గరే వేలాడి వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

జగ్గంపేట బస్టాండ్‌లో అప్పటికే నిండిపోయిన బస్సు వద్ద ఇలా..

ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యార్థులు

బస్సు వేయాల్సిన ప్రాంతాలివే..

- గండేపల్లి మండలంలో సుబ్బయ్యమ్మపేట, రామయ్యపాలెం, సింగరంపాలెం, గోపాలపురం గ్రామాలకు బస్సు సౌకర్యంలేదు. ఈ గ్రామాల్లో ప్రజలు, విద్యార్థులు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే మండల కేంద్రానికి చేరుకోవడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిందే.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే చొరవతో జగ్గంపేట మండలంలో ఎనిమిది గ్రామాలను కలుపుతూ బస్సును ఏర్పాటు చేశారు. రోజుకు రెండుసార్లు మాత్రమే నడుస్తోంది. దీంతో బస్సులో రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల పాఠశాల, కళాశాలల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.
- కిర్లంపూడి మండలంలో పలు గ్రామాలకు కాకినాడ, రాజమహేంద్రవరం, ఏలేశ్వరం డిపోల నుంచి బస్సులు అప్పట్లో తిరిగేవి. గత ప్రభుత్వంతో రోడ్లకు మరమ్మతులు చేయక పూర్తిగా ధ్వంసమవ్వడంతో ఆయా మార్గాల్లో బస్సులు నిలిపివేశారు. దీంతో ప్రస్తుతం ఆర్టీసీలో ప్రయాణించాలంటే ఆటోల్లో జగ్గంపేట, కిర్లంపూడి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్తిపాడు నుంచి సామర్లకోట మీదుగా కాకినాడ వెళ్లే బస్సులు నిత్యం రద్దీగా ఉండడంతో కిర్లంపూడి, రాజుపాలెంలో నిలుపుదల చేసే పరిస్థితి ఉండడంలేదు.

కొత్త బస్సులు రావాల్సి ఉంది

ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెరగాల్సివుంది. మహిళాశక్తి పథకంతో బస్సుల్లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం ఒక్కో బస్సులో 120నుంచి 130మంది ప్రయాణికులు ఎక్కుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- సుచరిత మార్గరేట్, డిపో మేనేజర్, గోకవరం

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ. 10 - మ. 1

సమస్య: మండలంలోని పీ.ఈ.చిన్నాయిపాలెంలో కొన్ని వీధి దీపాలు రాత్రి సమయాల్లో వెలగడం లేదు.

- నాని, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి వీధి దీపాలు వేయిస్తాం.

- సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి

-న్యూస్‌టుడే, తొండంగి

వీధి దీపాలు అమర్చాలి

సమస్య: మండలంలోని తిరుమాలి గ్రామంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి వేళ అంధకారం నెలకొంటున్నది. సమస్యపై అధికారులు స్పందించాలి.

- కామేష్, తిరుమాలి

సమాధానం: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు విచారించి వార్డుల్లో వీధి దీపాలు ఏర్పాటుచేస్తాం.

- సూతి కృష్ణ ప్రసాద్, సర్పంచి, తిరుమాలి

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం

తుప్పలు తొలగించాలి

సమస్య: వేళంగి గ్రామం నుంచి ధారక్షేత్రానికి వెళ్లే రహదారి తుప్పలతో నిండి ఉంది. తుప్పలను తొలగించాలి.

- రాంబాబు, భక్తుడు

సమాధానం: సిబ్బంది సహాయంతో తుప్పలను తొలగించి సమస్యను పరిష్కరిస్తాం.

-రమణ, కార్యదర్శి, వేళంగి

–న్యూస్‌టుడే, శంఖవరం

పార్కు నిర్మాణ పనుల పరిశీలన

పార్కు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జ్యోతుల నవీన్

జగ్గంపేట, న్యూస్‌టుడే: స్థానిక కాకినాడ రోడ్డులోని కోనేటి వద్ద నిర్మిస్తున్న పార్కు అభివృద్ధి పనులను తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ గురువారం పరిశీలించారు. చెరువులో పూడికలు తొలగింపు, వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. శెట్టిబలిజ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, కాలువ పనులను పరిశీలించారు. ఎస్‌వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవునికి రూ.1,00,016 విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ దాత రూ. 1,00,016 విరాళాన్ని గురువారం అందించారు. హైదరాబాద్‌కు చెందిన సీహెచ్. భరత్‌కుమార్, సాయి లక్ష్మీ దంపతులు ఈ విరాళాన్ని అందజేశారు. వీరికి ఏఈవో కృష్ణారావు నిత్యాన్నదాన పత్రాన్ని అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందిస్తున్న ఏఈవో కృష్ణారావు

తెదేపాలోకి చేరికలు



పార్టీ కండువాలు వేస్తున్న మాజీమంత్రి యనమల

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తొండంగి మండలంలోని ఎర్రయ్యపేట పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు తెదేపాలోకి చేరారు. కొత్తపేట మాజీ సర్పంచి సురాడ రాంబాబు, సురాడ రామకృష్ణల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వారు గురువారం తేటగుంట పార్టీ కార్యాలయంలో యనమల ఆధ్వర్యంలో తెదేపాలోకి చేరారు. వీరికి యనమల కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలోకి..

పార్టీలోకి చేరినవారితో జనసేన ఇన్‌ఛార్జి రమేష్

కిర్లంపూడి, న్యూస్‌టుడే : కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు దాడి చిన్నబుజ్జి తన అనుచరులు, కార్యకర్తలతో గురువారం జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో చిన్నబుజ్జి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు.

భగవద్గీత శ్లోకాల పోటీలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ యువజనోత్సవాల్లో భాగంగా భగవద్గీత శ్లోకాల పోటీలు గురువారం రాత్రి జరిగాయి. పట్టణంలోని రోటరీహాల్లో జరిగిన కార్యక్రమంలో అనేక పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరై వేదికపై తమ ప్రతిభను చూపారు. శ్లోకాలు చక్కగా చెప్పిన పిల్లలను న్యాయ నిర్ణేతలు విజేతలుగా ఎంపికచేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగిరెడ్డి, ప్రసన్నకుమార్, న్యూజనరేషన్ మంత్ ఛైర్మన్ దండెం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కదలక ఇక్కట్లు

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో పూర్తిస్థాయిలో కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్లపైకి వస్తోంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో మురుగు ఎక్కువగా ప్రవహిస్తోంది. దానిని తొక్కుకుంటూనే ఇంట్లోకి వెళ్లాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అవసరమైన చోట్ల కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గండేపల్లి

ధాన్యం చేర్చే దారేది

కిర్లంపూడి మండలంలో పుంతరోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. ప్రస్తుత ఖరీఫ్ పంట కోతలు జరుగుతుండడంతో ధాన్యం ఒడ్డుకు తెచ్చుకునేందుకు ఇబ్బందులు తప్పడంలేదు. ట్రాక్టర్లు పుంతరోడ్లల్లో ఎక్కడికక్కడ దిగబడిపోతుండడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ముక్కొల్లు, రాజుపాలెం, వీరవరం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఇటీవల తుపానుకు ఏలేరు ప్రధాన కాలువల చెంతన వరద నీటికి పుంతరోడ్లు పూర్తిగా పాడైపోయాయి. అధికారులు స్పందించి గ్రావెల్‌వేసి అభివృద్ధిపరచాలని రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కిర్లంపూడి

రూ.లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రూ.లక్షలు ఖర్చుపెట్టిన నిర్మాణాలు వినియోగంలో లేవు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(ఏఏఎం)లు ఊరూరా ఉదాహరణగా ఉన్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 'ఆరోగ్యమే పరమ ధనం' నినాదంతో సేవలందించాల్సిన ఏఏఎంలు 20కి పైగా నిర్వహణ లేక, వినియోగించక తుప్పల మధ్య అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఒమ్మంగిలోని పంచాయతీ ఎదురుగా ఉన్న భవనం పరిస్థితి ఇదీ.

నేత్ర సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఆరోగ్యపరంగా ఎదురయ్యే సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి చికిత్స పొందాలని ఏలేశ్వరం కౌన్సిలర్ అలమండ చలమయ్య అన్నారు. అలమండ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ తనూజ నాయుడు పర్యవేక్షణలో గురువారం ఏలేశ్వరంలో ఏర్పాటైన ఉచిత చెవి, ముక్కు, నేత్ర సంబంధిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రాజమహేంద్రవరం జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు స్వాతి, ప్రీతి ఈ సందర్భంగా 110 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ అలమండ దుర్గాప్రసాద్ మాట్లాడారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

రౌతులపూడి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. గిడజాం సమీపంలో గురువారం వాహన తనిఖీలు రౌతులపూడి పోలీసులు నిర్వహించారు. నిబంధనలు పాటించని పలు వాహనాలపై జరిమానా విధించారు.

అన్నవరం కేంద్రంగా మండలం ఏర్పాటుచేయాలి

అన్నవరం : ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న అన్నవరం కేంద్రంగా ఓ మండలాన్ని ఏర్పాటు చేయాలని దీనికి ప్రభుత్వం పరిశీలించాలని తుని మండల మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు కోరారు. ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ విషయాన్ని పరిశీలించాలన్నారు. గ్రామానికి ఆనుకుని 5 కిలోమీటర్ల పరిధిలోని కొన్ని గ్రామాలను, శంఖవరం, తొండంగి, రౌతులపూడి, తుని మండలాల నుంచి వేరు చేసి అన్నవరం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు పరిపాలన మరింత దగ్గరకు చేర్చవచ్చన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఉపసంఘంలోని మంత్రులకు లేఖ రాసినట్లు ఆయన వివరించారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

శంఖవరం, న్యూస్‌టుడే: తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి గాంధీ సూచించారు. మండలంలోని అరెంపూడి గ్రామంలో గురువారం ఆయన పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం పంట పూతదశ, పాలుపోసుకునే దశలో ఉందని మానిపుండు తెగులు సోకే ఆవకాశం ఉందన్నారు. దీని నివారణకు ప్రోపికోనజోల్ 1మి.లీ లేదా కర్బండిజం 2గ్రా. చొప్పున లీటరు నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ఏఈవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయంపై అవగాహన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: న్యాయ సహాయం పొందడంలో ఆర్థిక, తదితర కారణాలతో ఎవరూ నిస్సహాయులుగా ఉండకూడదని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ స్పష్టం చేశారు. ప్రత్తిపాడు కోర్టులో గురువారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఉచిత న్యాయ సహాయంపై పొందే విధానాన్ని తెలిపారు. ఈనెల 13న నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా వివిధ కేసుల్లోని కక్షిదారులకు అవగాహన కలిగించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, న్యాయవాదులు బుగత శివ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

రిమ్‌జిమ్ వేడుకలు ప్రారంభం

బృందగానం చేస్తున్న విద్యార్థులు

తుని, న్యూస్‌టుడే: శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో మూడు రోజులు నిర్వహించే రిమ్‌జిమ్ వేడుకలు-2025 గురువారం ప్రారంభమయ్యాయి. తుని, అన్నవరం, పాయకరావుపేటలలోని విద్యాసంస్థల శాఖల నుంచి సుమారు 5,500 మంది విద్యార్థులు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. సంగీతం, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్ వంటి 31 రకాల పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఈనెల 8న ముగింపు కార్యక్రమం ఉంటుంది. సీనియర్ ప్రిన్సిపల్ ఎంవీవీఎస్ మూర్తి, కన్వీనర్ నీళాదేవి, అకడమిక్ ఇన్‌ఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే కొనాలి

కరపత్రాలు అందిస్తున్న భాజపా నాయకులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : స్వదేశీ వస్తువులనే వినియోగిద్దామని భాజపా పట్టణ ప్రవాస్ ఇన్‌ఛార్జి గంటా బాలు దొర, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టెం వెంకటరమణ పిలుపునిచ్చారు. ఏలేశ్వరంలో గురువారం ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించిన వారు మాట్లాడుతూ.. దేశంలో తయారైన వస్తువులను కొనుగోలు చేయడంతోనే ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుదన్నారు. దేశీయ వస్తువుల ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. నాయకులు రెడ్డి లోవరాజు, ఎం.పాపరాజు, గంగాధర్, చినబాబు, గట్టెం సీతారాం పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

శంఖవరంలో పంటల వివరాలను తెలుపుతున్న అధికారులు

శంఖవరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలకు గురువారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. సీడీపీవో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కేజీబీవీ, ఏపీ ఆదర్శపాఠశాల, ఉన్నత పాఠశాలల నుంచి 15 మంది విద్యార్థినులను ఎంపిక చేసి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పంచాయతీ రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల పనితీరు వివరించారు. ఎంపీడీవో కిశోర్, బాలల విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానంతో ఆధ్యాత్మిక శోభ

న్యూస్‌టుడే – తుని పట్టణం

కార్తికమాసంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అనేక దేవస్థానాలు, ఆలయాలు భక్తులతో రద్దీగా ఉంటాయి. పెద్ద సంఖ్యలో జనం వివిధ మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో గడుపుతారు. వీరికి తోచిన సహాయం అందిస్తే పుణ్యఫలం దక్కుతుందని పలువురు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కొందరు ఆలయాలకు సామగ్రిని విరాళంగా అందిస్తుండగా, మరికొందరు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఏళ్లుగా కొనసాగిస్తున్నారు.

రోజూ వేలమందికి..

పట్టణంలోని గవరపేట శ్రీరుద్రాక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20 వరకూ అన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం వేళల్లో నిర్వహిస్తున్నారు. శ్రీ శివదుర్గ, అయ్యప్ప సేవా సంఘం వారి ద్వారా కత్రాళ్లకొండపై అక్టోబరు 17 నుంచి డిసెంబరు 11 వరకు మాలధారులకు అన్నదానం చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వివిధ అవసరాలు, పనులకు పట్టణానికి వచ్చిన మాలధారులు మధ్యాహ్నం వేళ భిక్షకు ఇబ్బంది పడకుండా దాతల సహకారంతో నిరాటంకంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రాంగణాలు అయ్యప్ప, శివ, దుర్గామాత నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి.

తుని గవరపేటలో అన్నపానీయాలు స్వీకరిస్తున్న స్వాములు



(c) eenadu

కుట్లు వేస్తూ.. రూ.కోట్లు మేస్తూ

- ఎన్టీఆర్ వైద్యసేవల నిధుల దుర్వినియోగం
- జీజీహెచ్‌కు ఏటా రూ.15 కోట్లకు పైగా చెల్లింపు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం నిధులు పెద్దఎత్తున దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ ఏటా ఎన్టీఆర్ వైద్య సేవల కింద 32 వేల మందికి వివిధ చికిత్సలు, శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం రూ.కోట్లలో నిధులు ఇస్తోంది. ఆ నిధులు ఏమవుతున్నాయో.. దేనికి ఎంత ఖర్చు చేస్తున్నారన్న లెక్కాపత్రం లేకుండాపోయింది. నిధులకు లెక్కలు చెప్పమని బుధవారం కలెక్టర్ ప్రశ్నిస్తే అధికారులు నీళ్లు నమిలారు.

తొమ్మిది నెలల్లో రూ.52 కోట్లు

సర్వజన వైద్యశాలలో ఎన్టీఆర్ వైద్య సేవల కింద ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకు 28,781 కేసులొచ్చాయి. వాటికి సంబంధించి రూ.52,79,42691 కోట్లు విడుదల చేశారు. గతేడాది నుంచి 16 వేల కేసులకు సంబంధించి సుమారు రూ.36 కోట్లు రావాల్సి ఉంది. రోగులకు అందించిన సేవలకు సంబంధించిన బిల్లులే రూ.10 కోట్లు పెండింగ్ ఉన్నాయి.

లెక్క లేకుండా వాడేశారు

■ సర్వజన వైద్యశాలకు ఎన్టీఆర్ వైద్యసేవల కింద పేషెంట్ కేర్ నిధులు ఈ ఏడాది సుమారు రూ.15.84 కోట్లు వచ్చాయి. ఇందులో డాక్యుమెంటేషన్ కోసం రూ.2.5 కోట్లు, ఔషధాలకు రూ.2 కోట్లు, ఇన్‌ప్లాంట్స్‌కు రూ.కోటి వరకు, వైద్య పరీక్షల కిట్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినా మొత్తం వ్యయం రూ.7.30 కోట్లు దాటదు. రూ.7 కోట్లకు పైగా నిధులు మిగలాల్సి ఉంది. ఈ మిగులు నిధులు ఏమయ్యాయన్నది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. మందుల కొనుగోలు, సివిల్ వర్క్‌ల పేరుతో అధిక మొత్తం దారి మళ్లిస్తున్నట్లు తెలుస్తోంది.

అన్నీ ఉచితంగా చేయాలి..

- ఎన్టీఆర్ వైద్య సేవల కింద రోగులకు వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు, మందులు, ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు ఆహారం ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. రోగులతో రూపాయి కూడా ఖర్చు పెట్టించరాదు.
- శస్త్రచికిత్స చేసిన సమయంలో ఆసుపత్రిలో అందుబాటులో లేని మందులు బయట కొనుగోలు చేసినా.. వైద్య పరీక్షలను బయట చేయించుకున్నా.. అందుకైన ఖర్చులను రోగిని డిశ్చార్జి చేసిన సమయంలో చెల్లించాలి. స్వగ్రామానికి చేరుకునేందుకు రవాణా ఖర్చులకు డబ్బు ఇవ్వాల్సి ఉంటుంది.
- శస్త్రచికిత్స తర్వాత అవసరాన్నిబట్టి 3, 6, 9, 12 నెలలపాటు ఉచితంగా మందులివ్వాల్సి ఉంటుంది.
- ఓర్వకల్లుకు చెందిన 65 ఏళ్ల మరియమ్మ భుజం ఎముకకు దెబ్బ తగలడంతో గతనెల 9వ తేదీన ఆర్థోపెడిక్ విభాగంలో చేరారు. వైద్యులు ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐ స్కానింగ్, టూడీ ఎకో అంటూ రెండుమూడు రోజులు తిప్పారు. తర్వాత శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. ఇన్‌ప్లాంట్స్ కోసమని ఆమె కుటుంబ సభ్యులతో ప్రైవేటు ఏజెన్సీకి రూ.15 వేలు కట్టించారు. ఓటీలో సమస్యతో శస్త్రచికిత్స వాయిదా పడింది. వారు ప్రైవేటు ఏజెన్సీ వారి నుంచి డబ్బులు ఇప్పించుకుని వెళ్లిపోయారు. మళ్లీ అదేనెల 28వ తేదీన శస్త్రచికిత్స చేశారు. ఇన్‌ప్లాంట్స్ కోసం రోగి కుటుంబం నుంచి రూ.7,500 వసూలు చేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచితంగా వేయాల్సి ఉన్నా రోగులతో కట్టిస్తున్నారు.

తరగతులు 3.. గది 1

హొళగుంద మండలం మార్లమడికిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆర్డీటీ భవనంలో కొనసాగుతోంది. వైకాపా హయాంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చారు. నాడు-నేడు పనులు చేపట్టలేదు. దీంతో గ్రామస్థుల సహకారంతో గత రెండేళ్లుగా ఆర్డీటీ భవనంలోనే పాఠశాల కొనసాగుతోంది. ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 103 మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండు గదులు ఉండగా. ఒక దాంట్లో ఒకటి, రెండో తరగతి, మరో గదిలో మూడు, నాలుగు, ఐదు తరగతులు నిర్వహిస్తున్నారు. ఒకే చోట కూర్చొబెట్టి పాఠాలు బోధిస్తుండటంతో ఇబ్బందిగా ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, హొళగుంద

కోసిగి దొరకు కప్పం

- బండిమెట్ట పేరుతో వసూళ్లు

కోసిగి నడిబొడ్డున 'బండిమెట్ట' రుసుం పేరుతో ఏళ్లుగా భారీ దోపిడీ జరుగుతోంది. గ్రామం మీదుగా వెళ్లాలంటే వాహనదారులు కప్పం చెల్లించాల్సిందే. కోసిగి దొరకు కప్పం కట్టకుండా వెళ్లేందుకు వీలులేదంటూ బెదిరిస్తున్నారు. చేసేదిలేక వారడిగిన మొత్తాన్ని సమర్పిస్తున్నారు. దీనికి పంచాయతీ ఆమోదం ఉండడం గమనార్హం. అధికారులు ఏటా వేలం పాటలు నిర్వహించి అక్రమ వసూళ్లకు ఆమోదముద్ర వేస్తున్నారు.

– ఈనాడు, కర్నూలు,
– న్యూస్‌టుడే, కోసిగి

■ గ్రామాల్లో మార్కెట్లు, సంతలు, జాతరలు జరుగుతున్నప్పుడు నిర్వాహకుల నుంచి పంచాయతీ అధికారులు కొంత మొత్తం వసూలు చేస్తుంటారు. ఆయా మార్కెట్లకు సరకు తెచ్చే వాహనదారులు సైతం కొంత రుసుం చెల్లించాలి. వాస్తవానికి వాహనాలు నిలిపే స్థలాన్ని చూపినందుకు వాహనదారుల నుంచి పార్కింగ్ రుసుం వసూలు చేస్తుంటారు.

■ ఇందుకు భిన్నంగా కోసిగిలో రోడ్డుపై ప్రయాణించినందుకు రుసుం వసూలు చేసే సంస్కృతి కొనసాగుతోంది. ఒకప్పుడు రుసుములు నామమాత్రంగా ఉండడంతో చెల్లించేందుకు వాహనదారులు పెద్దగా వెనకాడేవారుకాదు. వసూళ్ల టెండరు దక్కించుకున్నవారికి రూ.లక్షల్లో ఆదాయం లభిస్తుండటంతో పోటీ నెలకొంది. ఈ ఏడాది టెండరు దక్కించుకున్న ఓ వ్యక్తి రూ.27 లక్షలకు పాడుకున్నారు. ఆ మొత్తాన్ని రికవరీ చేసుకునేందుకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి భారీగా రుసుము వసూలు చేస్తున్నారు.

కోసిగి వాల్మీకి సర్కిల్‌లో వాహనాల నుంచి వసూలు చేస్తున్న గుత్తేదారు మనుషులు (బండిమెట్ట రసీదు)

నిత్యం రూ.20 వేలు వసూలు

■ గ్రామం వీదుగా లారీ వెళ్తే రూ.130, మినీ లారీ, ట్రాక్టర్లు రూ.80, జీపు రూ.70, ఆటోకు రూ.30 వసూలు చేస్తున్నారు. టెండరు పాడుకున్న వ్యక్తుల మనుషులు వాల్మీకి సర్కిల్‌లో ఉంటారు. వాహనం రాగానే డబ్బులు వసూలు చేస్తారు.

■ కౌతాళం మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయానికి వెళ్లాలంటే అత్యధికులు కోసిగి మీదుగానే వెళ్తుంటారు. వ్యాపారాలు చేసేవారు భారీగానే వస్తుంటారు. కోసిగి మీదుగా రోజుకు 300 వాహనాలు వెళ్తుంటాయి. నిత్యం రూ.20 వేలకు తక్కువ కాకుండా ఆదాయం ఉంటోంది.

బోర్డు పెట్టాలని సూచించాం..

■ వాహనదారులు చెల్లించాల్సిన రుసుముల వివరాలతో కూడిన బోర్డును వాల్మీకి సర్కిల్ వద్ద ఏర్పాటుచేయాలని సూచించామని కోసిగి ఎస్సై రమేశ్‌రెడ్డి తెలిపారు. డబ్బులు వసూలు చేసేవారికి ఒక డ్రెస్ కోడ్ ఉండాలని చెప్పామన్నారు.

■ వాహనాలు రహదారిపై తిరిగినందుకు డబ్బులు వసూలుచేసే పద్ధతి 70 ఏళ్లుగా జరుగుతోందని.. తాము ఏటా కొనసాగిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

వాహనదారులతో వేలాకోలం

■ పంచాయతీ నిర్వహించిన వేలంలో మధు అనే వ్యక్తి టెండరు దక్కించుకున్నాడు. ఆయన తెదేపాకు చెందిన వ్యక్తి. వసూళ్ల బాధ్యతను మాత్రం వైకాపాకు చెందిన 'కోసిగి దొర' అనే వ్యక్తికి అప్పగించారు. రసీదులో గుత్తేదారు పేరు కోసిగి దొర అనే ముద్రించారు. తెదేపా, వైకాపాకు చెందిన నాయకులిద్దరూ కుమ్మక్కై అక్రమాలకు బరితెగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

■ ఎంత రుసుం వసూలు చేసేందుకు పంచాయతీ అనుమతిచ్చిందన్న వివరాలు తెలిపే బోర్డు కూడా ఏర్పాటుచేయలేదు. పంచాయతీ దస్త్రాల ప్రకారం ఆటోకు రూ.20, టెంపో ట్రాలీ రూ.30, ట్రాక్టరు రూ.60, లారీ రూ.100, వ్యాను, ట్యాక్సీల నుంచి రూ.50 వసూలు చేసుకోవచ్చని ఉంది. అందుకు భిన్నంగా వాల్మీకి సర్కిల్‌లో బండిమెట్ట పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తుండడం గమనార్హం.

బక్కచిక్కింది

నగరంలోని ఐజీ ఎంఎం పాఠశాలకు వచ్చిన ఈ చిక్కీల బరువు పరిశీలిస్తే.. 18 గ్రాములే ఉంది.

ఇటీవల గోనెగండ్లకు గడువు తీరిన చిక్కీలు సరఫరా చేశారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ బడికి వచ్చే ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందివ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికీ భోజనంతో పాటు చిక్కీ ఇస్తున్నారు. ఎలా ఉన్నా పిల్లలు తినేస్తారు.. నాణ్యత అడగరన్న ధీమాతో గుత్తేదారుడు అక్రమాలకు తెరలేపారు. 25 గ్రాముల బరువుండాల్సిన చిక్కీ 18, 20, 22 గ్రాములే ఉండటం గమనార్హం. వీటిని సరఫరా చేస్తున్నందుకు గుత్తేదారుకు నెలకు రూ.1.80 కోటి వరకు ప్రభుత్వం చెల్లిస్తోంది.

చక్కెర శాతం ఎక్కువ

అంశం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు	1,344	1,448
విద్యార్థులు(లక్షలు)	1.33	2.66

చిక్కీల్లో చక్కెర ఎక్కువ శాతం ఉన్నట్లు హెచ్ఎంలు గుర్తించారు. కిలో చిక్కీ తయారీకి 70 శాతం వేరుసెనగ విత్తనాలు, 25 శాతం బెల్లం, రుచి కోసం 5 గ్రా. చింత పండు రసం వాడాలి. ఈ నిబంధనలు పాటించడం లేదు. గత రెండు నెలలుగా 20 గ్రాముల కంటే తక్కువ బరువున్నవే ఇస్తున్నట్లు హెచ్ఎంలు చెబుతున్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

మీ కోసం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లా కోర్టు న్యాయ సేవాధికార సంస్థలోని మీడియేషన్ సెంటర్ కార్యాలయంలో పొరుగు సేవల ప్రాతిపదికన పనిచేసేందుకు స్టెనో-1, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్-1, రికార్డు అసిస్టెంట్-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి గురువారం తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, పూర్తి వివరాలు 3/2025న వెలువడిన నోటిఫికేషన్‌లో ఉన్నాయన్నారు. నోటిఫికేషన్ వివరాలు అన్ని కోర్టుల్లోనూ, జిల్లా కోర్టు వెబ్‌సైట్ kurnool ecourts.com లో లభ్యమవుతాయని వెల్లడించారు. ఈనెల 15వ తేదీలోగా అర్హులు తమ దరఖాస్తును ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా కోర్టు కాంప్లెక్స్, కర్నూలు చిరునామాకు పంపాలన్నారు. రిజిస్టర్ పోస్టు, కొరియర్ లేదా స్వయంగా దరఖాస్తు అందజేయవచ్చని వివరించారు.

టెట్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏపీ టెట్‌కు సిద్ధమయ్యే ఉర్దూ మాధ్యమం మైనారిటీ యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు రీజనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ డిప్యూటీ డైరెక్టర్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్ తెలిపారు. కర్నూలు ఉస్మానియా కళాశాలలో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7 నుంచి 9వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. 10వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు. వివరాలకు 9441761178, 8074421688 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

రాయితీయని ఉపాధి

గ్రామీణ యువకులు, నిరుద్యోగులకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఉద్యానశాఖ ద్వారా సమగ్ర ఉద్యాన మిషన్ (ఎంఐడీహెచ్) కింద విరివిగా రాయితీలు అందిస్తున్నాయి. దీనికి ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని స్వయం ఉపాధి పొందొచ్చు.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

ఎవరు అర్హులు

తేనెటీగల పెంపకంపై శిక్షణతో పాటు ధ్రువీకరణ పత్రం కలిగుండాలి. ఎమ్మిగనూరులోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో వారం రోజుల పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం అందజేస్తారు.

ఈగలు ఎవరిస్తారు

తేనె ఉత్పత్తికి సంబంధించి ఈగలు, పెట్టెలు ఉద్యాన శాఖ రాయితీపై అందిస్తోంది. బాక్సు, స్టాండు, తేనెటీగల తెట్టు కలిపి ఒక యూనిట్. ఒక యూనిట్‌లో 8 తేనెటీగల తెట్టు (రాణి ఈగలు, కూలీ ఈగలు) ఉంటాయి.

ఎంత ఖర్చవుతుంది..

ఒక వ్యక్తికి 50 యూనిట్లు (50 బాక్సులు) వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఒక యూనిట్ పూర్తి ధర రూ.4 వేలు కాగా అందులో 40 శాతం రాయితీ (రూ.1,600) ఇస్తారు. ఒక వ్యక్తి 20 నుంచి 50 వరకు బాక్సులను ఏర్పాటు చేసుకోవచ్చు. తెట్టు నుంచి తేనె తీసే యంత్రం (ఎక్స్‌ట్రాక్టర్) పూర్తి ధర రూ.20 వేలు కాగా.. అందులో 40 శాతం (రూ.8 వేలు) రాయితీ ఇవ్వనున్నారు.

ఎక్కడ పెట్టాలి

సొంత పొలం ఉండాల్సినవసరం లేదు. పూత ఉండే పంటల దగ్గర పెట్టెలను ఏర్పాటు చేయాలి. నువ్వులు, పొద్దుతిరుగుడు, వాము, కంది తదితర పంటల వద్ద పెట్టాలి. ఆయా పంటలకు రసాయనిక మందులు ఎక్కువగా పిచికారీ చేయరు కాబట్టి తేనెటీగల పెంపకానికి అనువుగా ఉంటుంది.

పొలాల వద్ద పెట్టెలు పెట్టిన 20 రోజులకు తేనె ఉత్పత్తి అవుతుంది. 30 రోజుల తర్వాత నాణ్యమైంది వస్తుంది. ఒక బాక్సు నుంచి 3- 4 కిలోల తేనె వస్తుంది. కిలో రూ.200 నుంచి రూ.500 వరకు విక్రయించొచ్చు.



లెక్కలకు ఆటలే సమాధానం

- వినూత్న బోధనపై మంత్రి లోకేశ్ అభినందన

విద్యార్థులు శ్రద్ధగా వింటున్నారు.. కానీ అడిగింది చెప్పడానికి 'లెక్క'లేనంత భయపడుతున్నారు. దీన్ని పోగొట్టడానికి కోటకందుకూరు ఆదర్శ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు (టీజీటీ) తూపల్లె వెంకటచంద్ర ఓ ఉపాయం పన్నారు. సమస్యకు సమాధానం చెబితే చరవాణిలో వీడియో తీస్తానని పిల్లలను ఉత్సాహపరిచారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టి విద్యార్థులకు చూపించేవారు. వాటిని చూసిన వారు శెభాష్ అంటూ ప్రశంసించేవారు. దీంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. కేవలం బోర్డుల మీదే చెప్పడం కాకుండా ఆటపాటలతో చెప్పడం ఆరంభించారు. సంఖ్యారేఖపైన కూడిక, తీసివేతలను గీత గీసి దానిపై గెంతుతూ చెప్పడం, తొమ్మిదో తరగతిలో కోఆర్డినేట్ జామెట్రీలో వర్టికల్, హారిజాంటల్ గీతలు వేసి గమ్యస్థానానికి చేరడాన్ని విద్యార్థులతో గెంతులాట ఆడిస్తూ బోధిస్తున్నారు. ఛార్టుపైన రాయడం, రంగుల బొమ్మలు వేయించడం, వివిధ ఆకారాలను కృత్యాధారంగా చూపించడం, కర్రసాము, చెక్కభజన, కోలాటం ఆడిస్తున్నారు. ఇటీవల 'రఘుకుల తిలక' పాటకు కోలాటం చేస్తూ విద్యార్థులతో ఆయన చేసిన ప్రదర్శన వీడియో సామాజిక మాధ్యమాల్లో 6 లక్షల వ్యూస్ వచ్చాయి. ఇప్పటి వరకు చదువు, ఆటలకు సంబంధించి 500 వరకు వీడియోలు తీశారు. విద్యార్థులకు బోధించే వీడియో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చూసి ఎక్స్ వేదికగా అభినందించారు.

–న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఆకట్టుకొనే జల దృశ్యం

పాణ్యం మండలం సుగాలిమెట్ట వద్దనున్న కొత్త చెరువు (పాణ్యం కొలమాకుల రిజర్వాయర్) ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండింది. దీంతో చెరువు కట్టపై నుంచి నీరు జాలువారుతూ ఆకట్టుకుంటోంది. చుట్టుపక్కల కొండల నుంచి వచ్చే నీరు దీనిలోకి చేరుతోంది. చెరువు నీటి నిల్వ సామర్థ్యం 0.08476 టీఎంసీలు. దీని కింద 200 ఎకరాల ఆయకట్టు ఉంది. చుట్టూ కొండలు.. చెరువు కట్ట నుంచి కిందకు నీరు ప్రవహిస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకుని సందడి చేస్తున్నారు. పలువురు వలలు, చీరల సాయంతో చేపలు పడుతున్నారు. – ఈనాడు, కర్నూలు

ఊపిరి తీసిన ఊయల

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇంట్లో ఊయల బాలుడి ఊపిరి తీసింది.. ఉరికొయ్యలా మారి మృత్యు జోల పాడింది. ఆదోని పట్టణంలో గురువారం జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదం నింపింది. సునీల్‌కుమార్, లక్ష్మి దంపతులకు కుమారుడు అకీరా నందన్ (10), ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు, పెద్ద కుమార్తెను ఇంటి వద్దే ఉంచి తల్లి లక్ష్మి చిన్నకుమార్తెతో కలిసి బంధువుల ఊరికి వెళ్లారు. తండ్రి సునీల్‌కుమార్ సెంట్రింగ్ పనులకెళ్లారు. ఇంట్లో ఉన్న అకీరానందన్ చీరతో కట్టిన ఊయలతో ఆడుకుంటూ టీవీ చూస్తున్నాడు. ఈ క్రమంలో చీర మెడకు చుట్టుకొని వేలాడాడు. గుర్తించిన సోదరి ఇంటి చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చింది. అపస్మారక స్థితిలో ఉన్న బాలుడిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు గంట పాటు చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. బాలుడు ఆరో తరగతి చదువుతున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

అకీరానందన్ (పాత చిత్రం)

రోదిస్తున్న బాలుడి తల్లి

ఆధార్ నవీకరణం

సచివాలయాల్లో అందని సేవలు

సచివాలయాల్లో 'సేవలందక ఆధార్ నవీకరణం' చేయాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. 5, 15 ఏళ్లు దాటిన పిల్లల ఆధార్ బయోమెట్రిక్ నవీకరణను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఆధార్ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఆధార్ నమోదు కేంద్రాల్లో సేవలు సక్రమంగా అందడం లేదు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నత్తనడకన ప్రక్రియ

- ఉమ్మడి జిల్లాలో ఆధార్ నవీకరించుకోవాల్సిన వారు 3,32,546 మంది ఉండగా 22 శాతం ప్రక్రియే పూర్తైంది.
- విద్యార్థుల ఆధార్ తప్పుల సవరణను వెంటనే పూర్తిచేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని సచివాలయాలకు వెళ్తున్నారు. నవీకరణ జరగక ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. వారు రూ.100-రూ.500 వరకు వసూలు చేస్తున్నారు.

కరిమద్దెలలోని ఆధార్ కేంద్రంలో పరికరం పనిచేయక నిరుపయోగంగా మారిన కిట్



అంశం	కర్నూలు	నంద్యాల
కేటాయించిన కిట్లు	165	122
ప్రస్తుతం పని చేస్తున్నవి	85	62

కిట్ల మరమ్మతులకు నిధుల కటకట

- నాలుగు సచివాలయాలకు కలిపి ఒక ఆధార్ నమోదు కిట్టు చొప్పున అందించారు. అవి సరిగా పనిచేయడం లేదు. ప్రస్తుతం ఎనిమిది సచివాలయాలకు గాను ఒక ఆధార్ నమోదు కిట్టు మాత్రమే పనిచేస్తోంది. అక్కడ కూడా నెలలో పక్షం రోజులు మాత్రమే సేవలు అందిస్తున్నారు.
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 147 వరకు పనిచేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.. కానీ వాస్తవంగా వీటిల్లోనూ చాలావరకు పనిచేయడం లేదు.
- సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు నెలలో రెండు వారాలు మాత్రమే ఆధార్ నమోదు పని చేస్తున్నారు. మరో 15 రోజులు తమ రెగ్యులర్ విధుల్లో నిమగ్నమవుతున్నారు.
- ఆధార్ నమోదు కిట్లకు సంబంధించి హార్డ్‌వేర్, ల్యాప్‌టాప్‌లు, యూపీఎస్‌లు ఇతర పరికరాల మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని జీఎస్‌డబ్ల్యూఎస్ శాఖకు నివేదికలు పంపారు. ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు.

వంతెన కూలి 13 ఏళ్లు

మండల సమీపంలోని కొత్తపేట- తెర్నేకల్ రహదారిలో కల్వర్టు శిథిలావస్థకు చేరి 13 ఏళ్లు గడిచింది. ప్రస్తుతం ఇది పూర్తిగా నేలమట్టమైంది. ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరమని తెలిసినా.. వాహనాలు, ద్విచక్రవాహనాలు అలానే రాకపోకలు సాగిస్తున్నారు. ఎమ్మిగనూరు, తెర్నేకల్ ప్రాంతాలకు వెళ్లేవారు ఈ దారి నుంచే వెళ్తుంటారు. రైతులు తమ పంట దిగుబడులను ఇళ్లకు తరలించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, దేవనకొండ

శబరి యాత్ర.. వినిపించని రైలు కూత

, ఆదోని పాతపట్టణం, నంద్యాల రైతు నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో శబరిమల అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 25 వేల మంది దీక్ష స్వీకరించినట్లు సమాచారం. దీనికితోడు సివిల్ దుస్తుల్లో వెళ్లేవారు అధికంగానే ఉంటున్నారు. జిల్లా నుంచి శబరిమలకు సరైన ప్రయాణ సౌకర్యాలు లేక భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. అసలే దూరాభారం.. ఆపై ట్రాఫిక్ సమస్యలు.. పెరుగుతున్న రహదారి ప్రమాదాలతో ప్రయాణమంటేనే ఆందోళన చెందే పరిస్థితి. రైల్వే శాఖ మాత్రం రవాణా సౌకర్యాలు పెంచే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు.

ప్రైవేటులో అధనం

- రైలు సౌకర్యం సరిగా లేకపోవడంతో అయ్యప్ప భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి. ఫలితంగా చాలామందికి ఆర్థిక భారం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా నుంచి శబరిమలకు వెయ్యి కి.మీ. ప్రయాణించాలి.
- ఆర్టీసీ బస్సులో నేరుగా వెళ్లి వచ్చేందుకు ఒక్కొక్కరికి సుమారు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ఛార్జీలు అవుతాయి (నాలుగు రోజుల్లోపు వెళ్లి వచ్చేందుకు). టూరిస్ట్ బస్సు అయితే రూ.5-6 వేలు, భోజనం, అల్పాహారంతో కలిపి రూ.8 వేల వరకు ఖర్చవుతుంది.
- కారు, టెంపో ట్రావెల్స్ తదితర వాటికి రూ.5-6 వేలు చెల్లించాల్సి ఉంటుంది. రహదారి పర్మిట్ కోసం అదనపు భారం తప్పదు. టోల్ ఛార్జీలు రూ.2,500-3 వేలు, పార్కింగ్ కోసం మరో రూ.1,000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది.

ఛార్జీ తక్కువ.. సౌకర్యవంతమైన ప్రయాణం

- దూర ప్రాంతం కావడంతో చాలామంది రైలు ప్రయాణానికే ఆసక్తి చూపుతుంటారు. ఛార్జీ తక్కువగా ఉండటంతో పాటు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది. రైల్లో స్లీపర్ ఛార్జీ రూ.600-700, థర్డ్ ఏసీ రూ.1,600, టూ టైర్ ఏసీ రూ.2,300, జనరల్ టికెట్ రూ.300లోపే ఉంటుంది. అల్పాహారం, టీ, ఇతర ఆహార పదార్థాలు సైతం అందుబాటులో ఉంటాయి. ట్రాఫిక్ సమస్యలు, టోల్ ఛార్జీల బెడద, పార్కింగ్ ఇబ్బందులు వంటివి ఉండవు.
- శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం భక్తుల కోసం ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేస్తే ఆ శాఖకు అదనపు ఆదాయం సమకూరుతుంది. జనం ఇబ్బందులు తొలగుతాయి.

ఉమ్మడి జిల్లా నుంచి ఒకే ఒక్కటి

- నవంబరు 16 నుంచి డిసెంబరు 27వ తేదీ వరకు, డిసెంబరు 30 నుంచి జనవరి 20 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం తెరిచి ఉంటుంది. మకరజ్యోతి దర్శనం కోసం జనవరిలో వేలాదిమంది దీక్షాస్వాములు బయల్దేరుతారు.
- ఉమ్మడి జిల్లాలో కర్నూలు, నంద్యాల, ఆదోని, డోన్, మంత్రాలయం ప్రధాన రైల్వే స్టేషన్లున్నాయి. కర్నూలు 20, డోన్ 30, నంద్యాల 20, ఆదోని, మంత్రాలయం నుంచి సుమారు 50 రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో ఒక్క ఆదోని స్టేషన్ నుంచి మాత్రమే ప్రతిరోజు ఉదయం 8.40 గంటలకు (రైలు నంబరు 16381) అందుబాటులో ఉంది.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు

కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

హాలదారి అవస్థలు

■ 340సీ హైవే వెంట ఇక్కట్లు ■ కి.మీ.ల మేర తిరిగి వెళ్లాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : జాతీయ రహదారి వెంట పొలాలకు వెళ్లేందుకు అవసరమైన బాటలు నిర్మించకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. బాటలు ఇరువైపులా ఉన్న పొలాలకు వెళ్లేందుకు రహదారుల సౌకర్యం లేక రైతులు కి.మీ.ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు దిగితే 10 మీటర్ల దూరంలో ఉన్న పొలానికి 4 నుంచి 6 కి.మీ దూరం చుట్టూ తిరిగి వెళ్తున్నారు.

ఐదు వేల మందికి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా సమీపం నుంచి ఆత్మకూరు వరకు శివారు సుమారు 66.115 కి.మీ. మేర 340సీ నంబరు జాతీయ రహదారిని నిర్మించారు.

కల్లూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, జూపాడు బంగ్లా, పాములపాడు మండలాల పరిధిలోని పొలాల మీదుగా ఏర్పాటుచేశారు.

ఆరు మండలాల పరిధిలో ఎన్‌హెచ్ వెంబడి సుమారు 30 వేల హెక్టార్ల సాగు భూమి ఉంది. జాతీయ రహదారి నిర్మాణంతో దీనిని ఆనుకుని ఉన్న 7,500 హెక్టార్లకు చెందిన సుమారు 5 వేల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

గార్గేయపురం సమీపంలో రైతు సొంతంగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డు

రస్తాలు మాయం

340సీ నంబరు జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా భూములు పోగొట్టుకున్న రైతులకు పరిహారం చెల్లించారు. సుమారు 750 మంది రైతులు తమ భూములను ఇవ్వాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పొలాలకు వెళ్లే రస్తాలు సైతం కనుమరుగయ్యాయి. ఎన్‌హెచ్ నిర్మాణ సమయంలో పొలాలకు వెళ్లేలా రహదారులు నిర్మించాలంటూ రైతులు గుత్తేదారులను నిలదీశారు. పనులను సైతం అడ్డుకున్నారు. తగిన చర్యలు తీసుకుంటామని అప్పట్లో వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిబంధనలు ఒప్పుకోవంటూ అధికారులు చేతులెత్తేశారు.

బెదిరింపులకు దిగుతున్నారు

పొలాలకు మార్గం లేకపోవడంతో ఆరు మండలాల పరిధిలో సుమారు 40 ప్రాంతాల్లో అన్నదాతలు తాత్కాలికంగా రహదారి ఏర్పాటు చేసుకున్నారు. రహదారికి ఇరువైపులా గుత్తేదారులు దిమ్మెలు ఏర్పాటు చేయగా రైతులు వీటిని తొలగించి కంకర, మట్టి వేసి చదును చేసుకుని పొలాల్లోకి రాకపోకలు సాగిస్తున్నారు. దీనిని తొలగించాలని గుత్తేదారులు చెబుతున్నారని అన్నదాతలు వాపోయారు. పొలాలను పోగొట్టుకుని నష్టపోవడమేకాక పొలాలకు వెళ్లేందుకు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అధికారులు, పాలకులు స్పందించాలని వారు విన్నవిస్తున్నారు.

దెబ్బతిన్న వంతెన.. నరక యాతన

సంజామల శివారులోని పాలేరు వాగుపై 20 ఏళ్ల కింద నిర్మించిన లోలెవెల్ వంతెన ప్రమాదకరంగా మారింది. రెండు మూడేళ్లుగా వాగు ఉద్ధృతికి పూర్తిగా దెబ్బతింది. ఈ దారి గుండా కోవెలకుంట్ల, మాయలూరు, అల్లూరు గ్రామాలకు నిత్యం వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇదే మార్గంలో అక్టోబర్ 31న ఆళ్లగడ్డకు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ వాగు ఉద్ధృతికి కొట్టుకుని పోయి మృతి చెందారు. అధికారులు స్పందించి వంతెన స్థాయి పెంచి నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంజామల

వసతిగృహాల్లో ఆరోగ్యకర వాతావరణం ఉండాలి

వసతిగృహ అధికారుల మాట్లాడుతున్న డీడీ రాధిక

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : సాంఘిక సంక్షేమ వసతిగృహాల పరిసరాలు శుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాధిక ఆదేశించారు. నగరంలోని సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో గురువారం ఆమె ఏఎస్‌డబ్ల్యూవోలు, వసతిగృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీడీ రాధిక మాట్లాడుతూ.. ప్రతి వసతిగృహ అధికారి సమయపాలన పాటించాలని చెప్పారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ వేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి చెప్పారు. పదో తరగతిలో వందశాతం ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవోలు మద్దిలేటి, కె.బాబు పాల్గొన్నారు.

త్వరలో ఎన్జీవో సంఘం ఎన్నికలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీవో సంఘం కోడుమూరు, ఆలూరు, ఆదోని, కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు తాలూకా యూనిట్లకు త్వరలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర సంఘం ఆదేశించిందని జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సంఘం సూచించిన విధంగా సంఘం చట్టాల ప్రకారం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్ని తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన సూచించారు.

వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: వందేమాతరం గీతానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం కాకినాడలో తాము ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గురువారం సామాజిక మాధ్యమంగా తెలిపారు. 1923లో అప్పటి కాంగ్రెస్ పార్టీ కాకినాడలో ఏఐసీసీ సమావేశం నిర్వహించింది. సమావేశంలో వందేమాతరం గీతం పూర్తిగా పాడకుండా అవమానించి.. అక్కడి నుంచే విభజన రాజకీయాలు ప్రారంభించిందన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకొంటూ వస్తోందన్నారు. దీంతో అదే కాకినాడలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, ప్రజల మధ్య ఐక్యత, అనురాగాల, ఆప్యాయతను పెంచుతామన్నారు.

ఏడుగురికి ఏవోలుగా పదోన్నతి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఏడుగురు సీనియర్ సహాయకులకు పరిపాలనాధికారులు (ఏవో)గా పదోన్నతులు లభించాయి. వారికి మండలాలు కేటాయిస్తూ జారీ అయిన ఉత్తర్వులను ఛైర్మన్ పాపిరెడ్డి, సీఈవో జి.నాసరరెడ్డి, ఉప సీఈవో వెంకటసుబ్బారెడ్డి గురువారం జడ్పీ కార్యాలయంలో ఉద్యోగులకు అందచేశారు. అబ్దుల్‌హమీద్‌ను బనగానపల్లి, సరళను పాములపాడు, కె.శ్రీధర్‌రెడ్డిని గోనెగండ్ల, మహబూబ్‌బాషాను డోన్, జె.శ్రీనివాసులును కర్నూలు డ్వామా, మాలతిని తుగ్గలి, గోపాలకృష్ణను హొళగుందలో నియమించారు.

9న తైక్వాండో ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలో ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తైక్వాండో సంఘం ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. సబ్ జూనియర్, క్యాడెట్, సీనియర్ విభాగాల్లో జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు 9849971256 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

మిరప రైతులకు అవగాహన కల్పించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : మిరపలో ముడత తెగులు నివారణపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, తహసీల్దార్లతో గురువారం ఆమె ఎన్యూమరేషన్, మిరప పంటలో ముడత తెగులు నివారణ, ఈ-పంట నమోదు తదితర అంశాలపై టెలీ కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఉల్లి పంట విత్తిన తేదీ, పంట పెరుగుదల వివరాలను సర్వే నంబరు వారీగా, రైతుల వారీగా నివేదించాలని చెప్పారు. ఎంత మేరకు నమోదు చేశారన్న వివరాలను సర్టిఫై చేసి ఇవ్వాలని కలెక్టర్ ఉద్యానశాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కర్ర చేతపట్టి.. విజయాలు కొల్లగొట్టి

◆ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: హాకీ స్టిక్ పట్టుకొని మైదానంలో దిగారంటే చాలు.. ప్రత్యర్థులను బోల్తా కొట్టించి, బంతిని గోల్ వైపు పరుగెత్తిస్తారు. తమ జట్టు విజయానికి బాటలు వేస్తారు ఆదోని పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన హాకీ క్రీడాకారులు ప్రత్యేకతను చాటుతున్నారు. ఓ వైపు చదువుతూనే మరో వైపు హాకీ క్రీడలపై ఆసక్తి పెంచుకొని పాఠశాల కోచ్ నర్సన్న వద్ద శిక్షణ పొందుతున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో జరిగిన అండర్-14, అండర్-17 రాష్ట్రస్థాయి ఎంపికలో ఆదోనికి చెందిన హాకీ క్రీడాకారులు ప్రతిభ చాటి పోటీలకు సై అంటున్నారు.

జట్టులో ఉంటే హర్షం

ఆదోని పట్టణంలోని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బి.శేఖన్న, బి.హేమావతి దంపతుల కుమార్తె బి.హర్షప్రియ కష్టపడి చదువుతూనే హాకీ క్రీడపై ఇష్టంతో సాధన చేస్తోంది. హాకీ మైదానంలో లెఫ్ట్ ఇన్ పొజిషన్ క్రీడాకారిణిగా రాణిస్తూ.. తనకు ఎవరూ సాటిలేరని నిరూపిస్తోంది. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రోజూ సాధన చేస్తోంది. అండర్-17 జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొననుంది.

గెలుపు పాటకు చరణం

ఆదోని పట్టణంలో నివాసం ఉంటున్న ఆస్పరి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సి.శ్రీనివాసులు, సుశీల దంపతుల కుమారుడు సి.చరణ్ సాయి హాకీ క్రీడలో తన ప్రత్యేకత చాటుకుంటున్నాడు. మైదానంలో బ్యాక్ ఇన్ పొజిషన్‌లో నిలబడి.. ప్రత్యర్థులకు అడ్డుగోడలా మారుతున్నాడు. ప్రత్యర్థులు బంతిని గోల్‌లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తే.. క్రీడాకారుడు చరణ్‌సాయి బ్యాక్ ఇన్‌లో ప్రత్యర్థి క్రీడాకారులు ముందుకెళ్లకుండా బంతిని అడ్డుకుంటూ జట్టు విజయానికి కృషి చేస్తాడు. తన క్రీడా ప్రతిభతో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. తిరుపతిలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న అండర్-14 హాకీ క్రీడా పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

టీజీవీ కళాక్షేత్రానికి రాష్ట్రస్థాయి గుర్తింపు

ఎంపీ టీజీ వెంకటేష్, ఓబులయ్యకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పత్రాలు అందచేస్తున్న ఛైర్మన్ వెంకటాచారి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలు టీజీవీ కళాక్షేత్రం మూడోసారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుని రాష్ట్రంలో గుర్తింపు పొందడం అభినందనీయమని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఛైర్మన్ వెంకటాచారి గురువారం ప్రశంసాపత్రాలు, బంగారు పతకాలను టీజీ వెంకటేష్, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యకు అందచేశారు. ఈసందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన నృత్య, పౌరాణిక ప్రదర్శనల ద్వారా మొదటిసారి, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 24 గంటల పాటు 80 మంది కళాకారులతో పౌరాణిక నాటకాలు ప్రదర్శించి రెండోసారి రికార్డు సాధించారన్నారు. తాజాగా కర్నూలు ఉత్సవ్ పేరుతో ఆరు రోజుల పాటు పౌరాణిక నాటకాలు ప్రదర్శించడం ద్వారా మూడోసారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారని వివరించారు. కర్నూలు ఉత్సవ్‌లో భాగంగా ఆరు రోజులుగా కళాక్షేత్రంలో కొనసాగుతున్న పౌరాణిక నాటకాల ప్రదర్శన గురువారం ముగిసింది. ఈసందర్భంగా అష్టావధానం నిర్వహించారు. కవులు ఇనాయతుల్లా, సురేష్‌బాబు, శాంతి, పసుపులేటి నీలిమ, కర్నాటి చంద్రమౌళిని, బాల వెంకటేశ్వర్లును సత్కరించారు. ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు వెంకటాచారి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళాక్షేత్రం సభ్యులు యాగంటీశ్వరప్ప, గాండ్ల లక్ష్మన్న, సంగా ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, మహ్మద్‌మియ్యా, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత పొగాకు సాగు కట్టడికి సహకరించాలి

పొగాకు కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయాధికారులతో సమావేశమైన డీఏవో పీఎల్ వరలక్ష్మి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రబీలో హెచ్‌డీబీఆర్‌జీ, హెచ్‌డీ బర్లీ, బ్లాక్ బర్లీ రకాల పొగాకు పంట సాగును పూర్తిగా నిషేధించినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి తెలిపారు. కర్నూలు కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం పొగాకు పంట నియంత్రణ- నియమావళి అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ.. ఈ నిషేధిక రకాల పొగాకు సాగును అరికట్టేందుకు పొగాకు కంపెనీలు, ఎగుమతిదారులు సహకరించాలని కోరారు. వీటిని సాగు చేసేలా రైతులను ప్రోత్సహించరాదన్నారు. రైతులతో ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోరాదని ఆమె ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై క్రిమినల్ చర్యలకు తప్పవని హెచ్చరించారు. అన్ని పొగాకు కంపెనీల వారు ఈనెల 15న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగబోయే జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో అగ్రాణమి ఏడీఏ రాజశేఖర్, కర్నూలు ఏడీఏ సాలురెడ్డి, వీఎస్‌టీ, ఐటీసీ, జీపీఎస్ పొగాకు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పండ్ల తోటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ పీడీ జీఎం శ్రీలత చెప్పారు. జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ, ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు గురువారం క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం సీతారాంపురం గ్రామంలో రైతులు సాగు చేసిన చేమంతి, మామిడి, చీనీ, అరటి, అంజూర తోటలు, కందిపంటను చూపిస్తూ సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దేశీ కార్యక్రమ సమన్వయకర్త జయచంద్ర, ఇన్‌పుట్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో క్షేత్ర సందర్శనలో పాల్గొన్న ఇన్‌పుట్ డీలర్లు

కనకదాసు జయంతిని ఊరూరా నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, తిక్కారెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 8వ తేదీన ఊరూరా వేడుకలు ఘనంగా నిర్వహించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, తెదేపా కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు.

బ్యారేజీ నిర్మాణాలను విరమించుకోవాలి

కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై నిర్మించ తలపెట్టిన చిక్కమందోలి వంతెన, బ్యారేజీ, చిలకలపర్వి బ్రిడ్జి కం బ్యారేజీలను తక్షణమే విరమించుకోవాలని పాలకుర్తి తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్మాణాల వల్ల కర్నూలు జిల్లాకు సాగు, తాగునీటి కష్టాలు తప్పవన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి కర్ణాటక ప్రభుత్వ చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తామని వారు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక వాడ.. రవ్వలకొండ

బనగానపల్లి పట్టణ శివారులోని రవ్వలకొండ అధ్యాత్మిక క్షేత్రంగా పర్యాటకులను, భక్తులను ఆకర్షిస్తోంది. కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడయాడిన కేంద్రమే కాకుండా ఇక్కడి గుహల్లోనే ఆయన కాలజ్ఞానం రచించినట్లు స్థానికులు చెబుతారు. ఇక్కడి గుహలు, గుడులు ఆధ్యాత్మికతకు ఆలవాలంగా నిలుస్తున్నాయి. రోజుకు 300-500 వరకు భక్తులు వస్తుంటారు. యాత్రికులు ఇబ్బందులు పడకుండా నిత్యాన్నదాన సత్రంతో పాటు తాగునీటి వసతి సౌకర్యాలున్నాయి. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, గోశాల తదితరాలు చూడవచ్చు. గుహల పొడవు దాదాపుగా 300 మీటర్లు ఉంటుంది. కార్తిక మాసం నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. రవ్వలకొండను మరింతగా మెరుగుపరిచి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం రచించిన ప్రదేశం

గుహలో స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

ఓటరు దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్ తదితరులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటరు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో గురువారం ఆమె జిల్లాలోని ఈఆర్వోలతో సమావేశమయ్యారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2025పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్, పాణ్యం నియోజకవర్గ ఈఆర్వో, జేసీ నూరుల్ ఖమర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2025 నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈఆర్వోలను ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. డూప్లికేట్ ఓట్లు లేకుండా చూడాలని, క్షేత్రస్థాయిలో విచారించి లోపాలు లేని ఓటరు జాబితాను రూపొందించాలని అధికారులకు సూచించారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి, కర్నూలు, నంద్యాల ఆర్డీవోలు సందీప్‌కుమార్, భరత్‌నాయక్, ఉప కలెక్టర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దహరివాణం మండల సాధనకు పోరాటం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లాగా.. పెద్దహరివాణం మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పెద్దహరివాణం గ్రామ ప్రధాన రహదారిపై మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టారు. సమితి సభ్యులు ఆదినారాయణరెడ్డి, కర్రెప్ప, తిమ్మప్ప తదితరులు మాట్లాడుతూ పెద్దహరివాణం మండలంగా.. ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆందోళనలు చేపడుతున్నా.. మంత్రి వర్గ ఉప సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నాయకులు, గ్రామస్థులు భీష్మించి రహదారిపైనే బైఠాయించారు. వాహనాల రాకపోకలు స్తంభించిపోయింది. ఇస్వీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమించాలని నాయకులకు సూచించారు. ఎవరూ కదలకపోవడంతో పోలీసులు సమితి సభ్యులను అరెస్టు చేసి వాహనంలో ఇస్వీ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీసీ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరినాయుడు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు యు.జి.శ్రీనివాసులు తదితరులు తీవ్రంగా ఖండించారు.

రాస్తారోకో చేస్తున్న సాధన సమితి సభ్యులు

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

సోమశేఖర్ (పాతచిత్రం)

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం సిద్ధాపురం గ్రామంలో గౌరీ నోముల పండగ పూట ఓ బాలుడు మృతిచెందిన విషాద ఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. భీమప్ప, శాంతమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పిల్లలను బాగా చదివించాలని దంపతులిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లారు. గౌరమ్మ పండగ ఉండటంతో కుమారుడు సోమశేఖర్(12) పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తాగునీరు రావడంతో ఇంట్లో నీటి నిల్వ చేయాలనే ఉద్దేశంతో మోటార్ ఆన్ చేసేందుకు విద్యుత్తు తీగ పట్టుకోవడంతో షాక్‌తో స్పృహ కోల్పోయాడు. స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం బళ్లారికి తరలిస్తుండగా.. తీసుకెళ్తుండగా మోకా వద్ద మృతిచెందాడు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు స్వగ్రామానికి బయల్దేరారు. ప్రమాద ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై మారుతి తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

◆ రూ.15 లక్షల మేర నష్టం

కాలిపోయిన వస్తువులను చూపుతున్న బాధితులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో రామాంజనేయులు ఇంట్లో వంట గ్యాస్ సిలిండ్ పేలి ఇల్లు ధ్వంసమైన ఘటన గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.15లక్షల మేర నష్టం వాటిల్లింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. రామాంజనేయులు తల్లి మద్దమ్మ, భార్య లక్ష్మీపార్వతి, ఇద్దరు పిల్లలతో గ్రామంలో నివాసం ఉంటున్నారు. రామాంజనేయులు పండ్ల వ్యాపారం నిమిత్తం తెలంగాణకు వెళ్లారు. భార్య లక్ష్మీపార్వతి, తల్లి మద్దమ్మ పనులకు వెళ్లారు. ఇద్దరు చిన్నారులు సైతం పాఠశాలకు వెళ్లారు. ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ లీకేజీతో అగ్ని ప్రమాదం జరిగింది. పెద్ద శబ్దంతో ఇంట్లో మంటలు వ్యాపించాయి. బీరువా, ఇతర సామగ్రి, కాలిపోయాయి. బీరువాలోని ఆరు తులాల బంగారు, రూ.97వేల నగదు, వెండి వస్తువులు, ఇతర సామగ్రి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. రూ.15లక్షల మేర నష్టం ఉంటుందని జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. డోన్ అగ్నిమాపక వాహనం ఘటనా స్థలానికి చేరుకొని స్టేషన్ ఫైర్ అధికారి రంగస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మంటలను అదుపుచేశారు.

బాలుడికి తీవ్ర గాయాలు

తెగదొడ్డి(కృష్ణగిరి), న్యూస్‌టుడే: తెగదొడ్డి గ్రామంలో గురువారం పొలంలో పత్తి కట్టెను కాలుస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు ఎగిసి పడటంతో 11 ఏళ్ల బాలుడు మహేంద్రకు తీవ్ర గాయాలైనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన నాగరాజు తన కుమారుడిని వెంట బెట్టుకొని పొలానికి వెళ్లారు. అక్కడ పొలంలో పంటపూర్తయిన పత్తిమొక్కలను తొలగించి కుప్పగా వేసి, నిప్పంటించారు. మంటలు బాలుడికి తగలడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. వెంటనే బాలుడిని వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

TO LET

3BHK House for Rent Near NCC Canteen Dinnedevarapadu Road Rent: 12500/month. Ph: 8105084843 Kurnool -2

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes mahesh-pvcpipes@gmail.com.

సుగంధిక ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటీవ్స్ & టెలీకాలర్స్ (F) కావలెను. మంచి జీతం + కమీషన్ కలదు. సంప్ర: 70757 09669.

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

పిండి వంటలలో అనుభవము కలిగిన మహిళలకు మా యొక్క స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అవకాశం కలదు. ✆ 85550 07342, 97006 87058.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హైస్కూల్ నందు ప్రైమరి, మిడిల్, హైస్కూల్ సెక్షన్లకు బోధించుటకు అన్ని సబ్జెక్టులకు రెసిడెన్సియల్ మరియు డే స్కాలర్ స్టాఫ్, రికార్డ్ అసిస్టెంట్, క్లర్కులు, పిఈటిలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు, ఆయాలు, సెక్యూరిటీ, అటెండర్లు కావలెను. ✆ 63020 26495/ 95501 31444, 94410 56875.

SECURITY GUARDS

నంద్యాల పట్టణంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. Ph: 80088 00542 / 99590 78268.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

'ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు'

ఆస్పరి, న్యూస్‌టుడే: గ్రామానికి సరఫరా చేసే నీటి బోరు వైర్లు తెంచేసిన, పైపులను పగలగొట్టిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆట్లేకల్లు గ్రామ సర్పంచి లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. ఆట్లేకల్లు గ్రామ పంచాయతీ కొత్తగా ఏర్పడిన నాటి నుంచి గ్రామ సమస్యలను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఏదో ఒక సమస్య సృష్టిస్తూ.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. అధికారులు దీనిపై స్పందించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా తుగ్గలి మండల అధ్యక్షుడిగా తిరుపాలునాయుడు

తుగ్గలి, న్యూస్‌టుడే: తెదేపా తుగ్గలి మండల అధ్యక్షుడిగా తిరుపాలునాయుడు, ఉపాధ్యక్షుడిగా వెంకటాముడు చౌదరి రెండోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా ప్రసన్న లక్ష్మి, మారెన్న, ఎదవలి తిమ్మప్ప, సోమశేఖర్ గౌడ్, లక్ష్మణ్‌నాయక్, రంగారెడ్డి, శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

కళాకారుడికి సత్కారం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన కళాకారుడు, లలిత కళా సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టరు నల్లారెడ్డిని ఆస్పరి మండలం జోహరాపురం గ్రామానికి చెందిన శ్రీసాయి స్వర నాట్యమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కళల అభివృద్ధికి సేవలందిస్తున్న నల్లారెడ్డికి సరస్వతి పుత్ర లలిత కళానిధి, ఆంధ్ర విఖ్యాత సకల కళా ప్రపూర్ణ, నవరసన నటరత్న, గాన సుధా నిధి, బిరుదులతో సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73622

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: దేవనబండ ఊరి చెరువు సమీపంలో కొందరు పేడదిబ్బలు వేయడం వల్ల సమీపంలోని చెరువులోని నీరు కలుషితమవుతోంది. పశువులు, ఇతర మూగజీవాలు ఆ నీరు తాగి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. **- దేవనబండ గ్రామస్థులు**

✔: పరిసరాలు పరిశీలించి, పేడ దిబ్బలు వేసిన వారికి జరిమానాలు జారీ చేసి, వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని రైల్వే స్టేషన్ రహదారిలో ఏర్పాటు చేసిన పథకం నుంచి నీరు వృథాగా పోతోంది. నీటి వృథాను అడ్డుకట్ట వేయాలి. **- వెంకప్ప, మద్దికెర**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- మయాంక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర**

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: ఖాజీపురం రహదారులపై చెత్తాచెదారం తీసి అడ్డంగానూ మారాయి. పరిసరాలు శుభ్రం చేయాలి. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. **- నాగరాజు, ఖాజీపురం**

✔: గ్రామ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి, రహదారులు శుభ్రం చేయిస్తాం. **- రమాదేవి, సర్పంచి, ఖాజీపురం**

హొళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక సిద్ధేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలోని తిరుమల ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయింది. **- బసవరాజ, హొళగుంద**

✔: పారిశుద్ధ్య సిబ్బందిని సూచించి, శుభ్రం చేయిస్తాం. **- రాజశేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, హొళగుంద**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని పాత గౌరీగోపాల్ ఆస్పత్రి రహదారిలో మురుగు కాలువపై సగ భాగం సీసీ కల్వర్టు లేదు. వాహనదారులు మురుగు కాలువలో పడుతున్నారు. **- నాగరాజు, ఆదోని**

✔: ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్య పరిష్కరిస్తాం. **- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అధికారులను ఆదేశించారు. పత్తికొండ ఆర్‌అండ్‌బీ అతిథిగృహ ప్రాంగణంలో గురువారం నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, ఇతర సమస్యలు ఏవున్నా.. పరిష్కరించాలన్నారు. నిధులకు సంబంధించిన పనులు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఎల్‌డీవో రామచంద్రారెడ్డి, ఎంపీడీవో కవిత, తెదేపా నాయకులు తుగ్గలి నాగేంద్ర, అలంకొండ నబీసాహెబ్, సాంబశివారెడ్డి, మహేష్‌రెడ్డి, వెంకటపతి, తిమ్మయ్యచౌదరి, శ్రీరాములు, నరసింహయ్య చౌదరి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

గేటున్నా.. చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే

☛ భూగర్భ వంతెన నిర్మించాలని వేడుకోలు

పట్టణంలో మూసివేసిన నల్లరైల్వే గేటు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో భూగర్భ వంతెన మార్గం లేక ప్రజలను ఇబ్బందులు పడుతున్నారు. పట్టణం మధ్యలో నుంచి రైల్వే ట్రాక్ వెళ్తుండటంతో రెండు భాగాలుగా విడిపోయినట్లు ఉంటుంది. 200 మీటర్ల దూరం దాటేందుకు చుట్టూ రెండున్నర కి.మీ. తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ప్రమాదకర సమయంలో ఇది ఇబ్బందికరంగా మారింది. ఒకప్పుడు ముప్పాతిక శాతం పట్టణం రైల్వే ట్రాక్ ఇటు వైపే ఉండేది. ప్రస్తుతం విస్తరించింది. దీంతో పాటు ఈ ప్రాంతంలో రైల్వే సింగిల్ లైన్ నుంచి డబ్లింగ్‌గా మార్చడంతో పాటు విద్యుదీకరణ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాత నల్ల రైల్వే గేట్‌ను పూర్తిగా మూసివేసి, పై ప్రాంతంలో 1.5 కి.మీ. దూరం ఆకాశవంతెన నిర్మించారు. ఇక కింది వైపు రహదారి మరో 1.5 కి.మీ. వాహనదారులు మొత్తం 3 కి.మీ. దూరం చుట్టూ తిరిగి వెళ్లాలి. రోజు సుమారు 10వేలకు పైగా వాహనదారులు చుట్టూ తిరిగి వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి వారు అటు వైపు వెళ్లాలంటే కనీసం ఆటో ఖర్చు రూ.50-100 వెచ్చించక తప్పదు. ఇటు పాత ఆకాశవంతెన శిథిలమై, భారీ వాహనాల రాకపోకలు సాగడం లేదు. ఫలితంగా చుట్టూ మూడు కి.మీ. తిరిగి వెళ్లక తప్పడం లేదు.

శిథిలావస్థలో ఉన్న పాత ఆకాశవంతెన మీదుగా వాహనాల రాకపోకలు

పట్టాలకు అటు వైపు

రైల్వే ట్రాక్ అటు వైపు ప్రాంతంలో కీలకమైన వ్యవసాయ మార్కెట్ యార్డు ఉంది. ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు వేల మంది ఉపాధి పొందుతున్నారు. పత్తి జిన్నింగ్, రైస్ మిల్లులు, వేరుశనగ డీగ్రోరిగేటర్లు, వంట నూనె పరిశ్రమలు, టింబర్ డిపోలు, మోటారు యంత్ర పరికరాల మరమ్మతు కేంద్రాలు ఉన్నాయి. దీంతో పాటు దేవీనగర్, రాయనగర్, అమరావతినగర్, న్యూ అమరావతినగర్, బసాపురం, పర్వతాపురం, తదితర ప్రాంతాలున్నాయి. మండల వ్యవసాయ కార్యాలయం, ఆర్టీవో కార్యాలయాలు ఇటువైపే. సుమారు 20-25 వేల మందిపై ఈ ప్రభావం చూపుతోంది. ఆయా అవసరాల నిమిత్తం వెళ్లాలంటే.. రాపుపోం అటు కి.మీ. వెళ్లక తప్పడం లేదు. ఇక పుర రహదారులు విస్తరణ లేక, బైపాస్(167 జాతీయ రహదారి) పూర్తికాక, ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

గతంలో సర్వే చేసి

గతంలో భూగర్భ రైల్వే వంతెన నిర్మాణానికి రైల్వే శాఖాధికారులు సర్వే చేపట్టారు. ఆ ప్రతిపాదన అక్కడితోనే ఆగిపోయింది. సాంకేతిక అంశాలతో ముడిపెట్టి, సాధ్యం కాదంటున్నారు. భూగర్భ వంతెన కింది నుంచి భారీ వాహనాల రాకపోకలు కాకుండా.. కేవలం ఆటోరిక్షా, కారు, ఎద్దుల బండి, సైకిల్, పాదచారులు, చిన్న వాహనదారులు వెళ్లేందుకు మార్గం చేయాలని కోరుతున్నారు.

తలపై మృత్యుపాశాలు

ఆదోని పట్టణంలోని మట్కర్‌వీధి(పాత మద్రాస్ కేఫ్) వాణిజ్య ప్రాంతం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. వీధిలో విద్యుత్తు తీగల రూపంలో ముప్పు పొంచి ఉంది. ఈ ప్రాంతంలో విద్యుత్తు తీగలకు తొడిగిన ప్లాస్టిక్ పైపులు విరిగి, వేలాడుతున్నాయి. చేతికందేంత ఎత్తులో ఉండటంతో ఆ వీధిలో వెళ్లే వారు భయాందోళనకు గురవుతున్నారు. వర్షం కురిసినప్పుడు, గాలులు వీచే సమయంలో ప్రజలకు తాకడం, మీద పడటం జరిగితే.. ప్రాణాలకు ముప్పు తప్పేలా లేదు.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

వాహనాల సంగతి.. అధోగతి

హొళగుంద మండలంలో కొంతమంది అక్రమంగా మద్యం తరలిస్తూ.. సరైన పత్రాలు లేకుండా పట్టుబడిన ద్విచక్రవాహనాలు ఠాణా ఆవరణలోనే ఉండిపోయాయి. సుమారు 45 వాహనాలు రెండేళ్లుగా ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. తుప్పుపట్టిపోతున్నాయి. వీటిని వేలం నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపడితే.. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

– న్యూస్‌టుడే, హొళగుంద

ట్రాక్ తప్పితే.. ముప్పు తప్పదు

రైల్వే ప్రయాణికులు రైల్వే స్టేషన్‌లో కొన్ని భద్రతా నియమాలు పాటిస్తే.. ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చు. ఆదోని పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రయాణికులు ప్లాట్‌ఫారం-2కు వెళ్లేందుకు ఉపరితల వంతెన, లిఫ్ట్ సౌకర్యం ఉన్నా.. కొందరు ప్రయాణికులు వీటిని వినియోగించకుండా ప్రమాదకరంగా రైలు పట్టాలు దాటుతూ వెళ్తున్నారు. ఇలా పట్టాలు దాటి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని రైల్వే పోలీసులు, అధికారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

పచ్చిక తొలగాలి.. నీరు పారాలి

హాలహర్వి మండల పరిధిలో చింతకుంట గ్రామ శివారులోని దిగువ కాల్వ ఇది. ఆధునికీకరణ పనులు పూర్తిస్థాయిలో చేపట్టడంలో అధికారులు, గుత్తేదారులు ఆలస్యం చేయడంతో గట్టుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డి, ఇతర చెట్లు పెరిగాయి. కాల్వ నీరు సాఫీగా ముందుకు సాగడం లేదు. దీనికి తోడు సిబ్బంది వీటి తొలగింపుపై దృష్టి సారించకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. ఇలా మొక్కలు పెరగడంతో విష పురుగులు సంచరిస్తుండటంతో స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, హాలహర్వి

మట్టిదిబ్బ తొలగించారు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం విక్టోరియాపేట సమీపంలోని ఆకాశవంతెనపై మట్టిదిబ్బలను గురువారం తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న మట్టి దిబ్బల సమస్యపై 'ఈనాడు'లో ఈ నెల 6న ప్రచురితమైన 'మట్టి దిబ్బలతో ముప్పు' అనే కథనానికి పురపాలక కమిషనరు కృష్ణ స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి మట్టిదిబ్బలు తొలగించారు.

స్పందనకు వందనం

మురుగు తరలింపునకు చర్యలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ పట్టణం 14వ వార్డులోని శ్రీరాములపేట, ఆంజనేయనగర్ సమీపంలో మురుగు సమస్యపై అధికారులు స్పందించారు. గత నెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన 'శివారు కాలనీలు.. తప్పని అవస్థలు' అనే కథనానికి గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు స్పందించారు. మురుగు రహదారిపై నిల్వ ఉండకుండా ప్రధాన కాల్వకు మళ్లించే పనులు చేపట్టారు. ఆయన సమీప కాలనీ వాసులతో మాట్లాడారు. మురుగు కాల్వలపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు.

క్షయ రహిత భారత్‌గా తీర్చిదిద్దుదాం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: దేశంలో టీబీని పూర్తిగా నిర్మూలించి, టీబీ రహిత భారత్‌గా తీర్చిదిద్దుదామని ఆదోని టీబీ నివారణ కేంద్ర వైద్యాధికారిణి షేకున్‌బాను అన్నారు. అరుణ్‌జ్యోతినగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాబురాజు, సుబ్బమ్మబాయి, తిక్కమ్మ, ఏఎన్ఎంలు, ఆశ, పొదుపు సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీపీపీ విధానం సరికాదు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలల నిర్మాణాల్లో పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని ఆదోని పట్టణంలో వైకాపా ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రైవేటు విధానం అమలు చేయరాదని కోరింది. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫయాజ్‌అహ్మద్, నాయకులు ఉలీంద్ర, యేసేబు, బాలు, సాబీర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

బాలల చేతుల్లో అపురూప చిత్రాలు

☛ ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: బాలల్లో పోటీ తత్వం అలవడేందుకు ఈనాడు నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పాఠశాల డైరెక్టరు కేశవనారాయణరెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలోని కిడ్డిస్ రూట్స్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు విద్యార్థులు పోటాపోటీగా పాల్గొని చిత్రాలు వేసి ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో ఎం.వినయ్‌పాల్ ప్రథమ, సంజనా ద్వితీయ, కె.ఎండీ.అనస్ అమేజ్ తృతీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టరు కేశవనారాయణరెడ్డి బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల డైరెక్టరు కేశవనారాయణరెడ్డి

సాయం చేసే గుణం అలవర్చాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన బాధితుల సహాయార్థం మేము సైతం అంటూ ముందుకొచ్చారు చిన్నారులు. తమ పాకెట్ మనీని ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఏర్పాటు చేసిన హుండీలో డబ్బులు వేశారు. ఆదోని పట్టణంలోని కిడ్డిస్ రూట్స్ ఉన్నత పాఠశాలలో నర్సరీ, యూకేజీ చదువుతున్న చిన్నారులు హుండీలో డబ్బులు వేస్తూ.. ఇలా కనిపించారు.

చెరువు స్థలం పరిశీలన

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ చెరువు కడ గొమ్ము స్థలాన్ని గత వైకాపా హయాంలో ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశించారు. దీంతో రెవెన్యూ, నీటిపారుదల అధికారులు కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో తహసీల్దారు హుసేన్ సాహెబ్, ఇరిగేషన్ డీఈ జిలాన్‌బాషా, ఏఈ వేణుగోపాల్, ఆర్ఐ శ్రీనివాసులు ఆ స్థలాన్ని పరిశీలించారు. ఆరోపణలు ఉన్న స్థలంలో షెడ్లు వేసుకొన్న వారితో అధికారులు మాట్లాడారు. ఈ స్థలం సర్వే చేసి తాఖీదులు జారీ చేస్తామని అధికారులు తెలిపారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: సీసీఐ కేంద్రాలకు వచ్చే రైతులను తేమ శాతం పేరుతో ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదోని మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ విజయ్‌కృష్ణ తెలిపారు. గురువారం రైతుల ఫిర్యాదుల మేరకు ఆదోనిలోని సీసీఐ కేంద్రాలను పరిశీలించారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

తాగునీటి ఇక్కట్లు రానివ్వం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో తాగునీటి సమస్యలు రాకుండా, తగిన ప్రణాళికలు చేస్తున్నామని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అన్నారు. బసాపురం నీటి కుంటలో రూ.

నీటి కుంట పనులు పరిశీలిస్తున్న పురపాలక ఛైర్‌పర్సన్ లోకేశ్వరి

1.25 కోట్లతో జరుగుతున్న తాత్కాలిక పనులను ఆమె గురువారం పరిశీలించి మాట్లాడారు. నెల రోజుల్లో పనులు పూర్తిచేసి, సాధ్యమైనంతగా నీరు నిల్వ చేస్తామన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట డీఈ రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

చరవాణి వద్దు.. చదువే ప్రధానం

ఆలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చరవాణిని పక్కన పెట్టి చదువుపై దృష్టి సారించాలని ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్సై మన్మధ విజయ్ సూచించారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు సైబర్ మోసాలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్సై

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

వెల్దుర్తి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై నరేష్ అన్నారు. వెల్దుర్తి పోలీసు స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. అతి వేగం, పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రహదారిపై ఆటోలు నిలపరాదని సూచించారు.

సూచనలిస్తున్న ఎస్సై నరేష్

పల్లె కబుర్లు

పి.కోటకొండ (దేవనకొండ) న్యూస్‌టుడే: గ్రామ సచివాలయాలను ఎంపీడీవో జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఉద్యోగుల సమయపాలనపై గ్రామస్థులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, లేదంటే చర్యలు తప్పవన్నారు.

గుండ్లకొండ, నెల్లిబండ (దేవనకొండ), న్యూస్‌టుడే: ప్రజల సహాయ సహకారాలతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఎంపీడీవో జ్యోతి అన్నారు. గుండ్లకొండ, నెల్లిబండ గ్రామాల్లో స్వామిత్వ సర్వేను గురువారం తనిఖీ చేశారు.

దౌల్తాపురం (చిప్పగిరి), న్యూస్‌టుడే : పశువులకు సోకే గర్భకోశ వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు ధనుంజయ, చిప్పగిరి వెటర్నరీ డాక్టరు దినకర్‌బాబు అన్నారు. దౌల్తాపురంలో పశువులకు వైద్య పరీక్షలు చేశారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశువుల గర్భకోశ వైద్యులకు ప్రత్యేక ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామదుర్గం వైద్యులు కృష్ణనాయక్, గోపాలమిత్ర సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపురం(వెల్దుర్తి), న్యూస్‌టుడే: నర్సాపురం గ్రామంలో మధు(21) మృతితో అతని తల్లిదండ్రులు కృష్ణవేణి, మాధవస్వామి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది గుర్తించిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు హరిసింహానాయుడు చేయూత అందించారు. పలువురు దాతలు ముందుకొచ్చారు. సేకరించిన రూ.15వేలు, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను తల్లిదండ్రులకు అందించారు.

పల్లె వేదిక.. గౌరమ్మ వేడుక

ఆదోని: నారాయణపురంలో కలశాల ఊరేగింపు

పల్లెలు గౌరమ్మ పండగకు వేడుకకు వేదికలయ్యాయి. చిన్నారులు, యువతులు, ముత్తైదువులు కలశాలతో ఊరేగింపుగా గౌరమ్మను దర్శించుకొని, అమ్మవారికి చక్కెరతో తయారు చేసిన హారతులు ఇచ్చారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో దీపావళి అనంతరం గౌరమ్మ పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లోని మండలాల్లో గౌరమ్మ పండగను నిర్వహించుకున్నారు.

– న్యూస్‌టుడే, బృందం

హాలహర్వి: చక్కెర హారతులతో చిన్నారులు

పాఠాలకు తొలగిన ఆటంకాలు

✳ ఉపాధ్యాయుల నియామకంతో మేలు
✳ ఆలూరు నియోజకవర్గంలో ఖాళీల భర్తీ

ఆలూరు మండలం కురుకుంద గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఇది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 220 మంది విద్యార్థులు ఉన్నారు. గతంలో ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయినితో పాటు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేవారు. ఈ ఏడాది జూన్‌లో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో కొత్తగా కేవలం ప్రధానోపాధ్యాయుడు మాత్రమే బదిలీపై ఇక్కడికి వచ్చారు. దీంతో అంత మంది విద్యార్థులకు ఒక్కరే పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా పాఠశాలకు కొత్తగా నలుగురు ఉపాధ్యాయులను నియమించారు. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడితో పాటు ఐదుగురు ఉన్నారు. దీంతో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువులు కొనసాగిస్తున్నారు.

గతంలో ఇదీ పరిస్థితి

పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చదువులకు ఇబ్బందులు పడేవారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉండేది. విద్యార్థులు ఉన్నా.. అందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు ఉండే వారు కాదు. చాలా పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఒకరిద్దరే పాఠాలు చెప్పే వారు. ఒక్కరు కూడా లేని పాఠశాలలు చాలానే ఉండేవి. దీంతో అక్కడ సీఆర్పీలతో విద్యాబోధన కొనసాగించారు. మరికొన్ని పాఠశాలలకు వేరే ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. దీంతో గతంలో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువులకు ఎన్నో ఆటంకాలు ఎదురయ్యాయి.

ఆలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు చేపట్టింది. వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం అన్నీ చకచకా జరిగిపోయాయి. ప్రస్తుతం కొత్త ఉపాధ్యాయుల నియామకంతో విద్యార్థుల ఇబ్బందులు తొలగిపోయాయి. ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 179 ప్రాథమిక పాఠశాలలు ఉండగా.. అందులో కొత్తగా 363 మంది ఉపాధ్యాయులను నియమించారు. ఇంకా 276 మంది అవసరం ఉన్నారు. గతంతో పోలిస్తే.. చాలా ఖాళీలు భర్తీ అయ్యాయి.

మండలం	ప్రాథమిక పాఠశాలలు	కొత్త ఉపాధ్యాయులు	అవసరమైన వారి సంఖ్య
ఆలూరు	34	59	43
దేవనకొండ	38	85	61
ఆస్పరి	39	72	57
హొళగుంద	26	81	46
హాలహర్వి	25	53	47
చిప్పగిరి	17	13	22

ఆలూరు మండలం కురుకుంద గ్రామంలోని ప్రాథమిక పాఠశాల

ఇబ్బందులు తొలగాయి

- కోమలాదేవి, విద్యాధికారి, ఆలూరు

ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా ఉపాధ్యాయుల నియామకం జరగడంతో ఇబ్బందులు తొలగాయి. గతంలో కొన్ని పాఠశాలలు ఒక్కరిద్దరు ఉపాధ్యాయులతోనే బోధన సాగించే వారు. ఇబ్బందులతోనే చదువులు సాగించారు. ప్రస్తుతం ఒకటి, రెండు మినహాయిస్తే.. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు తగినంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పూర్తిస్థాయిలో పోస్టులు భర్తీ అయితే.. ఇబ్బందులు ఉండవు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కుర్ని కల్యాణ మండపంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి 180 వినతులను స్వీకరించారు. వీటిలో ప్రధానంగా పింఛను మంజూరు, పట్టణంలోని పలు కాలనీలో నెలకొన్న సమస్యలు, తాగునీటి, భూమి సమస్యలు, నూతన రేషన్‌కార్డులు వంటి తదితర సమస్యలు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో వైకాపా

దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.2 కోట్లతో పూర్తి చేసిన పనులకు మూడేళ్లు అవుతున్నా బిల్లులు రావడం లేదని గుత్తేదారులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో తాగునీటి ఇబ్బందుల తీర్చేందుకు రూ.144 కోట్లతో చేపట్టిన పథకాన్ని వైకాపా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, నాగరాజు, మిన్నప్ప, నరసింహులు, మహేష్, రాజు, పార్వతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రాలయం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని

వైష్ణవి తండ్రికి చెక్కు అందజేస్తున్న రామకృష్ణారెడ్డి, తెదేపా నేతలు

మంచాల సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పెద్దకడుబూరు మండలం జాలవడి గ్రామానికి చెందిన ఎద్దుల బాబు, రామలక్ష్మి దంపతులు ఏకైక కుమార్తె వైష్ణవి వెన్నుముక సమస్యతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో మాధవరంలోని ఆయన స్వగృహంలో గురువారం సీఎంఆర్‌ఎఫ్ కింద విడుదలైన రూ.2.50 లక్షల చెక్కును చిన్నారి తండ్రి బాబుకు రామకృష్ణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో తెదేపా జాలవడి అధ్యక్షుడు వెంకన్న, భీమన్న, భీమ, శాంతప్ప, రంగన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.6,290

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.6,290 మధ్యస్థ ధర రూ.5,890 కనిష్ఠ ధర రూ.3,467లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,849 మధ్యస్థ ధర రూ.5,380 కనిష్ఠ ధర రూ.5,186 పలికింది.

కొనుగోళ్లలో కొర్రీలు

★ తక్కువ ధరకే జిన్నింగ్ మిల్లుల్లో విక్రయాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సీసీఐ కొనుగోలు కేంద్రంలో నాణ్యత పేరిట కొర్రీలు వేస్తున్నారు. చేతికొచ్చిన పంటను రైతులు అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడింది. సీసీఐ కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ, స్లాట్ బుకింగ్‌పై రైతులకు అవగాహన లేదు. దాంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వీటన్నింటిని దాటుకొని దిగుబడిని కేంద్రానికి తేస్తే నాణ్యత లేదని కొనుగోలు చేయడం లేదు. చివరికి తక్కువ ధరకే జిన్నింగ్ మిల్లుల్లో విక్రయిస్తున్నారు.

సీసీఐ కేంద్రం వద్ద పత్తి వాహనాలు

రోజూ 4 వేల క్వింటాళ్ల కొనుగోలు

సీసీఐ ద్వారా నాలుగు జిన్నింగ్ మిల్లుల్లో రోజూ 4వేల క్వింటాళ్ల కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్క జిన్నింగ్ మిల్లుకు 2వేల క్వింటాళ్లకు పైగా పత్తిని తెస్తున్నారు. కొనుగోలును మరిన్ని క్వింటాళ్లు పెంచాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నాలుగు కేంద్రాల ఏర్పాటు

ఎమ్మిగనూరు పరిధిలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మూడింటిలో కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు 3వేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు సీసీఐ, మార్కెట్ అధికారులు తెలిపారు. రైతులు మద్దతు ధరకు విక్రయించాలని దిగుబడిని తేస్తున్నారు. కానీ తేమ శాతం, రంగు మారిందని కొర్రీలు వేస్తున్నారు.

స్లాట్ బుకింగ్‌తో అవస్థలు

ఉప విభాగంలో నాలుగు మండలాల్లో లక్ష ఎకరాల్లో పత్తి వేశారు. జిన్నింగ్, మార్కెట్ కమిటీలో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దాంతో రైతులు మద్దతు ధరకు విక్రయించాలని పత్తి నిల్వ ఉంచుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. కొందరు అక్కడే స్లాట్ బుకింగ్ చేస్తున్నారు. మరికొంత మంది సిబ్బంది తమకు సంబంధం లేదంటున్నారు. దాంతో రైతులు 30 నుంచి 40కిలోమీటర్ల సీసీఐ కేంద్రాలలో చేసుకుంటున్నారు.

నాణ్యత లేదని తిరస్కరించారు

- నరసింహులు, ముగతి

ఏడు ఎకరాల్లో పత్తి వేశాను. ఎకరానికి ఆరు క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. సీసీఐ కేంద్రంలో నాణ్యత లేదని తిరస్కరించారు. జిన్నింగ్ మిల్లులో క్వింటా రూ.6,750లకు అమ్ముకున్నా.

పత్తి సరిగా లేదని కొనలేదు

- రంగారెడ్డి, పత్తి రైతు

పది ఎకరాల్లో పత్తి వేశాను. 20క్వింటాళ్లు సీసీఐ కేంద్రానికి తెస్తే పత్తి సరిగా లేదని కొనలేదు. జిన్నింగ్ మిల్లులో క్వింటా రూ.6,600 లకు విక్రయించాను.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794
కోసిగి 9550434095

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: బోదెపాడు గ్రామ శివారులో చేతిపంపు పనిచేయక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. సమస్యను పరిష్కరించాలి. - రామనాయుడు

?: వేముగోడు గ్రామ బస్టాండు శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టాలి -బాషా, వేముగోడు

✔: పంచాయతీ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తాం. - అనంతశయన, ఈవోఆర్డీ, గోనెగండ్ల

?: మండలంలో తిప్పనూరు- బోదెపాడు గ్రామాల మధ్య రహదారి గుంతలమయంగా మారడంతో రాకపోకలకు కష్టతరంగా మారింది. - కౌలుట్లయ్య, తిప్పనూరు.

✔: నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు చేపడతాం. - శంకర్, పంచాయతీరాజ్ ఏఈ, గోనెగండ్ల

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: మంత్రాలయం రామచంద్ర నగర్ వెంకటేశ్వర కాన్వెంటు పక్కన దారిలో చెత్తాచెదారంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

- రాఘవేంద్ర, ఎర్రిస్వామి, కాలనీ వాసులు

✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.- ఉపేంద్రరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, మంత్రాలయం

నందవరం, న్యూస్‌టుడే: ?: మండలంలోని ప్రాథమిక సహకార సొసైటీ సమీపంలో వాటర్ ప్లాంట్ పక్కన చెత్తాచెదారం ఉంది. - వెంకటేశ్, స్థానికుడు

✔: సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - ఈవోఆర్డీ సందీప్, నందవరం మండలం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని జాలవాడిలో మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయాలి.- యేసోబు, జాలవాడి

?: మండల కేంద్రంలోని కురువ గేరిలో అంతర్గత రహదారి అధ్వానంగా తయారైంది. చర్యలు చేపట్టాలి.

- పార్థసారథి, పెద్దకడబూరు

?: మండలంలోని కల్లుకుంట గ్రామంలో మోలీసాబ్ వారి గేరిలో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. మరమ్మతులు చేయాలి.

- బాబు, కల్లుకుంట గ్రామం

✔: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం.

- ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: వీవర్స్ కాలనీలో చెత్తకుండి నిండి రహదారులపైకి వస్తోంది. - వీరన్న, కాలనీవాసి

?: ఎద్దుల మార్కెట్ సమీపంలో మురుగు కాల్వ చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

- రంగన్న, కాలనీవాసి

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.

- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సుంకేసులకు 12,500 క్యూసెక్కుల వరద

సుంకేసుల (గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: సుంకేసుల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి 12,500 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుతుండగా. .గురువారం రెండు గేట్లు మీటరు మేర ఎత్తి దిగువకు 11,584 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కేసీ కాలువకు 2626 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయ ఇంజినీరు మహేంద్రరెడ్డి తెలిపారు.

జలాశయానికి నీటి మళ్లింపు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలో అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండటం, రైతులకు సాగు నీరు అవసరం లేకపోవడంతో తుంగభద్ర దిగువ కాల్వ నీటిని గాజులదిన్నె జలాశయానికి మళ్లించినట్లు ఎల్ఎల్‌సీ ఏఈ పరమేశ్ తెలిపారు. ఎమ్మిగనూరు నుంచి గోనెగండ్ల సెక్షన్‌కు 260 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జలాశయానికి ఎస్కేప్ ఛానల్ ద్వారా 150, కోడుమూరుకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు.

ముళ్లచెట్లలో జగనన్న కాలనీ

గూడూరు పట్టణంలో గత వైకాపా హయాంలో పేదలకు ఇళ్ల నిర్మాణాల కోసం స్థలం కేటాయించారు. ప్రస్తుతం అక్కడ ముళ్లచెట్లు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. ఆ ప్రాంతంలో మౌలిక వసతులు లేక ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలేకపోతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. కొంతమంది నిర్మాణాలు చేపట్టిన బిల్లులు సక్రమంగా అందలేదన్నారు. అక్కడ జన సంచారం లేక కంప చెట్లు ఏపుగా పెరిగాయి. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

గజానికో గుంత.. ప్రజలకు చింత

మండలంలోని పెద్ద నెలటూరు గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. గజానికో గుంత ఏర్పడింది. వంద మీటర్ల దారిలో 50 గుంతలున్నాయి. వర్షం కురిస్తే గొతుల్లో నీరు చేరుతుంది. రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు తాగునీటి పైపు లీకేజీ కారణంగా రోడ్డు అధ్వానంగా మారింది. తాగునీరు కలుషితమవుతోందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

గట్లపై పొదలు... పారని సాగునీరు

ఎమ్మిగనూరు- గోనెగండ్ల తుంగభద్ర దిగువ కాల్వ పరిధిలో దాదాపు 18 కి.మీ నీరు పారాలి. చివరి ఆయకట్టుకు నీరు అందించాలని కాల్వకు నీటిని విడుదల చేశారు. కాల్వ కింద దాదాపు 25వేల ఎకరాలు ఆయకట్టు సాగు అవుతోంది. కాల్వల గట్లుకు సిమెంట్ లైనింగ్ లేదు. ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దాంతో కనీసం 30 శాతం నీరు వృథా అవుతుంది. రైతులకు సక్రమంగా చేరడం లేదు. ప్రభుత్వం సీసీ లైనింగ్ కోసం నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

మురుగు నిలిచి.. ముంపు పెంచి

మండల కేంద్రంలోని షాదీ ఖానా ముందు మురుగు నిలిచి అపరిశుభ్రత నెలకొంది. అక్కడ కాల్వ లేక మురుగు నీరు పారడం లేదు. దాంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ఆ మార్గంలోనే అంగన్‌వాడీ, గ్రామ సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాలకు నిత్యం అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అపరిశుభ్రత వల్ల దుర్వాసన వస్తోందని అధికారులు మురుగు కాల్వ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

అన్నదానానికి రూ.2 లక్షల విరాళం

మంత్రాలయం: అన్నదాన సేవకు కర్ణాటక రాష్ట్రం కార్వార్‌కు చెందిన ఓంకార్ శ్రీనివాస్ అనే భక్తుడు రూ.2 లక్షలు విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. మంత్రాలయానికి గురువారం కుటుంబ సభ్యులతో చేరుకుని గ్రామ దేవత మంచాలమ్మ, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

సక్రమంగా విధులకు హాజరు కావాలి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో సిబ్బంది లేక ప్రజలకు సేవలు దూరం అయ్యాయి. ఈ నెల 5వ తేదీన 'సిబ్బంది లేక.. సేవలు అందక' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో ప్రభావతిదేవి కల్లుకుంట గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. విధులకు సక్రమంగా హాజరు కావాలని సిబ్బందికి సూచించారు. గైర్హాజరైతే ఉన్నతాధికారులకు నివేదించాల్సి వస్తోందని హెచ్చరించారు.

స్పందనకు వందనం

ఎర్రమట్టి తరలిస్తే చర్యలు

సి.బెళగల్ ,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన సి.బెళగల్‌లో కృష్ణదొడ్డి రహదారి మార్గంలో కొండల్లో గత మూడు రోజులుగా ట్రాక్టరు యజమానులు అక్రమంగా ఎర్ర మట్టిని కొల్లగొట్టారు. దీనిపై ఈనెల 5వ తేదీన 'ఈనాడు'లో 'ఎర్రమట్టి కొల్లగొట్టి' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా గనులశాఖ ఏడీఏ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ జియాలజిస్టు రాజశేఖర్ స్పందించారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి కృష్ణదొడ్డి రహదారి మార్గంలోని ఎర్ర మట్టిని గురువారం పరిశీలించారు. అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే ట్రాక్టరులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటలక్ష్మి, మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్వోలు పాల్గొన్నారు.

బొమ్మలు గీశారు.. బహుమతులు పొందారు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకుడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు తోడ్పాడతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో బొమ్మలు గీసి ప్రతిభ చాటారు. వెంకటేశ్వరి, సతీష్, నరసింహులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి అధ్యాపకులు శ్రీనివాసులు, రంగస్వామి, శివన్న బహుమతులు అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత

గోనెగండ్ల, న్యూస్‌టుడే: సైబర్ నేరాల వలలో చిక్కుకొని మోసపోవద్దని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి పేర్కొన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. మండలం, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, కేసులు తదితర అంశాలపై పోలీసులను విచారించారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవన్నారు. సీఐ విజయభాస్కర్, శిక్షణ ఎస్సై అనీల్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందితో చర్చిస్తున్న డీఎస్పీ భార్గవి

స్వదేశీ వస్తువులు వినియోగించాలి

ఎమ్మిగనూరు గ్రామీణం: స్వదేశీ వస్తువులు వినియోగించాలని భాజపా నాయకులు జట్టెప్ప, నరసింహులు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ. . వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పాఠశాలల్లో ఆలపించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు.

కోడుమూరుకు జ్వరం వచ్చింది

◆ పట్టణంలో పెరుగుతున్న కేసులు

కలుషిత నీరు, దోమలే కారణం

మంచంపై చిన్నారి సమీరా

కోడుమూరు, న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం న్యూస్‌టుడే: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నాయి. అందులో చిన్నారులే అధికంగా ఉన్నారు. ఆసుపత్రికి ప్రతి రోజూ ఓపీ ద్వారా 250 నుంచి 300 మంది వస్తున్నారు. గత నెలలో 6332 కేసులు నమోదయ్యాయి. అందులో 600 టైఫాయిడ్ కేసులు ఉండడం గమనార్హం. ప్రతి రోజు 15 నుంచి 20 టైఫాయిడ్ కేసులే కావడం విశేషం. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోనూ చిన్నారులు టైఫాయిడ్ బారిన పడుతున్నారు. కోడుమూరు పట్టణం, గ్రామాల్లో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో నీరు కలుషితం అయ్యింది. పరిసరాల్లో నీరు నిల్వ నిలిచి దోమలకు నిలయంగా మారింది. చిన్నారులు దోమ కాటుకు గురై రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఓ బాలుడు డెంగీ బారిన పడి మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. రోజు రోజుకు పలు రకాల కేసుల పెరుగుతున్నాయి. దాంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

పట్టణంలోని గొల్ల వీధికి చెందిన ఓ చిన్నారి టైఫాయిడ్ బారిన పడింది. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతుంది. తాగునీరు కలుషితం, పరిసరాల్లో నీరు నిలిచి దోమలు పెరిగాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో తన కూమార్తెతో పాటు చాలా మంది పిల్లలు రోగాల బారిన పడుతున్నారని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- నాగరాజు, సీహెచ్‌సీ వైద్యాధికారి, కోడుమూరు

గత కొన్ని రోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుంది. ఎక్కువగా చిన్నారులే టైఫాయిడ్ లక్షణాలతో రావడంతో చికిత్స చేస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. కాచి చల్లార్చిన నీరు వడపోసి తాగాలి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. దోమ తెరలు వాడాలి. చిన్నపాటి నియమాలతో టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారు.

నేత్రపర్వంగా ప్రహ్లాదరాయల రథోత్సవం

మంత్రాలయం, న్యూస్‌టుడే: మంత్రాలయంలో గురువారం ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయల రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. స్వర్ణ రథంపై ఉంచిన ఉత్సవమూర్తికి పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు హారతి ఇచ్చారు. అనంతరం శ్రీమఠం ప్రాకారంలో ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలొచ్చారు.

శ్రీమఠం ప్రాకారంలో స్వర్ణ రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కంబదహల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: కంబదహల్ గ్రామంలో గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవా నిర్వహించారు. పోలకల్‌లో సద్గురు శింగరయ్య ఆలయంలో సర్వజ్యోతి పీఠాధ్యక్షుడు రాజయ్య ఆధ్వర్యంలో నాగదోషనివారణ పూజలు నిర్వహించారు. కొత్తకోటలో రాఘవేంద్ర స్వామి మఠంలో రాఘవేంద్రస్వామికి పురోహితుడు నారాయణ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గుండ్రేవులలో సుబేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

నందవరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భాజపా పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి భాజపా ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కో-కన్వీనర్ దేశాయ్ గురురాజారావు పేర్కొన్నారు. స్థానిక భాజపా కార్యాలయంలో నియోజకవర్గ నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భాజపా జిల్లా కార్యదర్శి దయసాగర్, మాజీ కౌన్సిలర్ శిల్పా భాస్కర్, మాధవీలత, పద్మవతి, రామన్న గౌడ్, రాజశేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

విద్యార్థినులు పోటీ పరీక్షల్లో రాణించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు పోటీల పరీక్షల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పట్టణ ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసులు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణంలో ఎవరైనా యూటీజింగ్‌కు పాల్పడినట్లు తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు నీలకంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పొదుపు గ్రూపులోని ప్రతి మహిళను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మెప్మా పీడీ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో మెప్మా రిసోర్స్ పర్సన్, ఇతర ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..

ప్రసంగిస్తున్న మెప్మా పీడీ శ్రీనివాసులు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జయవర్ధన్, ఎడ్యుకేషన్ ఏపీవో ప్రతాప్, సూపర్‌వైజర్ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రుణాలివ్వండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: బ్యాంకు అధికారులతో మెప్మా పీడీ శ్రీనివాసులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించి స్వానిధి కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలన్నారు. మెప్మా సిబ్బంది జయవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

పొలానికి వద్దు.. పాఠశాలకు పంపాలి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పొలం బాట పడితే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బందితో గురువారం పొలం పనులకు వెళుతున్న 11 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఛైల్డ్ లేబర్‌పై అవగాహన కల్పించారు. పిల్లలను తిరిగి పాఠశాలకు పంపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రైవేటు వాహనదారులు రహదారి నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హనుమంతరెడ్డి హెచ్చరించారు. పట్టణంలో గురువారం కర్నూలు రహదారిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు, వ్యవసాయ కూలీలను తరలించరాదని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రాలయంలో జీపుజాత

మంత్రాలయం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసమే జీపుజాత నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ తెలిపారు. మండల కేంద్రమైన మంత్రాలయంలో గురువారం జీపుజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, మురుగు కాలువలు వంటి కనీస వసతుల్లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 10వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జయరాజు, నాయకులు లక్ష్మన్న, ప్రాణేశ్, అంజి, రాజు, దేవదాసుశివ, ఆశీర్వాదం, బసన్న తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల హక్కులను ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం పేర్కొన్నారు. ఎమ్మిగనూరులోని ఓపెన్‌థియేటర్‌లో గురువారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మూడో జిల్లా మహాసభను నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. నాగభూషణం మాట్లాడుతూ..మున్సిపల్ కార్మికులు 30 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వీరి హక్కుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. కారుణ్య నియామకం కింద కుటుంబానికో ఉద్యోగం, జీతాలు పెంపు, కనీస వసతులను సాధిచాలంటే ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు, గోవిందు, రాముడు, రమేష్, సురేష్, ఖాజా, మునీంద్ర, గోర్బాషా, రంగస్వామి, సల్మాన్, లక్ష్మన్న, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న నాగభూషణం

సంక్షిప్త సమాచారం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలులో ఈనెల 10వ తేదీన ఏపీవీబీఎస్ ఆధ్వర్యంలో మోసపోయిన వాల్మీకి బోయల జాతి కోసం దృఢ సంకల్ప దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీవీబీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతినాయుడు తెలిపారు. పట్టణంలోని వాల్మీకి ఆలయం ఆవరణలో పట్టణ వాల్మీకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ బాబు, వెంకటేష్, ఎల్. వెంకటేశ్వర్లు, చరణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం: అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి రాజు డిమాండు చేశారు.

మంత్రాలయం: స్వామి దర్శనానికి వచ్చి తప్పిపోయిన బెంగళూరుకు చెందిన శ్రీనివాస్, రేఖ దంపతులు కుమారుడు మాన్విక్ తప్పిపోయాడంటూ తల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలుడి గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు.

కోడుమూరు గ్రామీణం: పులకుర్తి, ప్యాలకుర్తి, కోడుమూరులోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

సి.బెళగల్: మండలంలోని పోలకల్, ఎర్రగుంట కొట్టాల గ్రామాల్లో గుర్తు తెలియని మహిళ రాత్రి వేళ సంచరిస్తూ..ఎర్రగుంట కొట్టాలో రాత్రిపూట కత్తి చూపిస్తూ బెదిరింపులకు గురి చేస్తుందని గ్రామస్థులు తెలిపారు.

పెద్దకడబూరు: మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఐదు ఆటోలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్ నిరంజన్‌రెడ్డి గురువారం తెలిపారు.

గూడూరు గ్రామీణం: గూడూరు పోలీస్‌స్టేషన్ ఎస్సైగా హనుమంతరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కోసిగి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై గూడూరుకు వచ్చారు.

కోసిగి: విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి హిందుపురం వరకు తలపెట్టిన బస్సు జాత ఈ నెల 10వ తేదీన కర్నూలు నగరానికి చేరుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ తెలిపారు.

నందవరం: నందవరం పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు గురువారం ఎస్సై తిమ్మారెడ్డి అవగాహన కల్పించారు. అతివేగం ప్రమాదకరం అన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై ఎస్సై రమేష్‌రెడ్డి అవగాహన కల్పించారు. శిక్షణ ఎస్సై ఈశ్వరరావ్, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు
• కర్నూలు • పాణ్యం

మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

చట్టాలపై అవగాహన అవసరం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగియుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సూచించారు. స్థానిక బి.క్యాంపులోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో గురువారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవా పథకాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ఇందిరాశాంతి, వైస్ ప్రిన్సిపల్ హేమంత్, న్యాయసేవా సంస్థ సభ్యుడు రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

8న భక్త కనకదాసు జయంతి వేడుకలు

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఈనెల 8న తేదీ ఉదయం 10.30 గంటలకు భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి ప్రసూన తెలిపారు. జిల్లాలోని కురువ సోదరులు, బీసీ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణ: 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : సమస్య : బి.క్యాంపులోని పలు వీధుల్లో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు**

సమస్య : గురురాఘవేంద్రనగర్‌లో రహదారులు, మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. **- రాజీవ్**

సమాధానం : సమస్యలు పరిష్కరిస్తాం. **- నగరపాలక అధికారులు**

ప్రతిభా పోటీలు.. సృజనకు బాటలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందడంతో పాటు జ్ఞానశక్తి మెరుగుపడుతుందని ప్రిన్సిపల్ పద్మావతి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరిగాయి. విజేతలైన మహేశ్వరి, జెస్సి, దివ్యకు ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మెదడు మరింత పదునెక్కుతుందని ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ పేర్కొన్నారు. నగర పరిధిలోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం చిత్రలేఖనం పోటీలు జరిగాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ప్రసన్నకుమారి, నాగప్రియ, పార్వతికి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న టౌన్ మోడల్ కళాశాల ప్రిన్సిపల్

చిత్రలేఖన పోటీలో విద్యార్థులు

విజేతలతో ఇందిరాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు

చిత్రాలు గీస్తున్న విద్యార్థినులు

సర్వజన.. చోరీలతో హైరానా

■ అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది
■ వైద్యులు, ప్రజల వాహనాలు, వస్తువులకు రక్షణ కరవు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన ఆసుపత్రిలో దొంగలు పేట్రేగిపోతున్నారు. సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది ఉన్నాసరే.. యథేచ్ఛగా చోరీలకు పాల్పడుతున్నారు. వైద్యులతో పాటు రోగుల సహాయకులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలు, చరవాణులు, పర్సులు కొట్టేస్తున్నారు. తాజాగా ప్రసూతి విభాగంలో చోటుచేసుకున్న వరుస దొంగతనాలు వైద్యులను కలవరపెడుతున్నాయి.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. దొంగల కట్టడికి అధికారులు చర్యలు చేపట్టడం లేదని వైద్యులు వాపోతున్నారు.

ప్రసూతి విభాగంలో భద్రత శూన్యం

సర్వజన వైద్యశాలలోని ప్రసూతి విభాగం ఓటీలకు నిత్యం ఎమర్జెన్సీ కేసులు వస్తుంటాయి. దీంతో అక్కడ వైద్యులు, సిబ్బంది అందరు శస్త్రచికిత్సల్లో నిమగ్నమై ఉంటారు. ఆ సమయంలో వారు తమ బ్యాగ్‌లు, పర్సులు, చరవాణులను ఆపరేషన్ థియేటర్‌లోనే పెడుతున్నారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మంగళవారం ముగ్గురు వైద్యుల పర్సులలోని రూ3 వేలు, రూ.5 వేలు, రూ.2 వేలు చోరీ జరిగింది. కొన్నాళ్ల కిందట ఓ వైద్యురాలి చరవాణిని దొంగలు అపహరించారు. గతంలో ఓ వైద్యుడి ద్విచక్ర వాహనం ఎత్తుకెళ్లారు. దీంతో వైద్యులు, సిబ్బంది తమ బ్యాగ్‌లు, చరవాణులను ఆపరేషన్ థియేటర్లలో పెట్టాలంటే భయపడుతున్నారు.

నిద్దరోతున్న నిఘా

గైనిక్ విభాగంతో పాటు అన్ని వార్డుల్లో సీసీ కెమెరాలు ఉన్నా అవి పని చేస్తున్నాయో లేదో తెలియని పరిస్థితి. 120 నిఘా కెమెరాలు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నా.. అవి అలంకారప్రాయంగా మారాయి.

☛ సర్వజన ఆసుపత్రిలో సెక్యూరిటీ నిర్వహణకు ఏటా రూ.6 కోట్ల నుంచి రూ.7 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారు. కానీ ఏజెన్సీ నిర్వాహకులు సరిపడా సిబ్బందిని నియమించుకోలేదు. సిబ్బంది తక్కువగా ఉండటంతో చాలా వార్డుల్లో భద్రత కరవైంది. అధికారుల కార్యాలయాల ఎదుట, పార్కింగ్ వద్ద, ప్రవేశం వద్ద మాత్రమే సెక్యూరిటీ సిబ్బంది ఉంటున్నారని, వార్డులవైపు చూడటం లేదని వైద్యులు, సిబ్బంది చెబుతున్నారు. సెక్యూరిటీ నిర్వహణలో లోపాలున్నా అధికారులు పట్టించుకోకపోవడం దొంగలకు వరంగా మారింది.

చర్యలు కరవు

☛ సర్వజన ఆసుపత్రికి వచ్చే వైద్యులు, పీజీ విద్యార్థులు, రోగుల సహాయకుల ద్విచక్ర వాహనాలు తరచూ చోరీకి గురవుతున్నాయి. వీటిపై ఫిర్యాదు చేస్తున్నా ఇంతవరకు చర్యలు లేవు, రికవరీ కూడా లేదు.

☛ రెండేళ్ల కిందట పాత ప్రసూతి విభాగంలో ఆక్సిజన్ పైపులైన్ కోసేసి ఎత్తుకెళ్లారు. రోగుల ప్రాణాలకే ముప్పు తలపెట్టిన ఈ ఘటనపై కేసు పెట్టినా ఇంత వరకు తేల్చలేదు.

☛ చిన్నపిల్లల విభాగంలో నీటి కుళాయిలు ఎత్తుకెళ్తూ దొంగలు దొరికినా ఆ కేసు ఏమైందో తెలియని పరిస్థితి.

☛ రెండునెలల కిందట తెర్నేకల్లుకు చెందిన రోగి సహాయకుల ద్విచక్ర వాహనం అపహరించారు.

☛ తరచూ రోగుల సహాయకుల చరవాణులు, డబ్బు పర్సులు చోరీకి గురవుతున్నాయి. వీటిపై బాధితులు ఫిర్యాదు చేస్తున్నా ఇంతవరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు.

సచివాలయ ఉద్యోగి ప్రవర్తనపై విచారణ

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : పాతనగరంలో ఇంటి పన్ను మార్పు కోసం దరఖాస్తు చేసుకున్న వారి పట్ల దురుసుగా వ్యవహరించిన ఓ సచివాలయ ఉద్యోగి ప్రవర్తన సంబంధించిన వీడియో నగరపాలక ఉన్నతాధికారులకు అందింది. ఆ వీడియో ఆధారంగా విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పాతనగరంలోని 12వ వార్డు సచివాలయంలో మేనేజర్ చిన్నరామయ్య, సూపరింటెండెంట్ రామకృష్ణ గురువారం విచారణ చేపట్టారు. టైటిల్ ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించి దరఖాస్తును ఎందుకు అప్‌లోడ్ చేయలేదని అధికారులు అడిగారు. అర్బన్ మాడకుండా తామే చేయలేమని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. దరఖాస్తులను పరిశీలించి అప్‌లోడ్ చేసి రెవెన్యూ విభాగానికి పంపాలని విచారణ అధికారులు ఆదేశించారు.

విద్యార్థులను సురక్షితంగా తీసుకెళ్లండి

కర్నూలు నేరవిభాగం: సి.క్యాంపులోని ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ గురువారం విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ఆటోలను జాగ్రత్తగా నడుపుతూ విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలని సూచించారు.

శక్తియాప్ సేవలపై అవగాహన సదస్సు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలు మండలం పంచలింగాలలోని ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీస్ బాలికల పాఠశాలలో శక్తిటీం సభ్యులు హెడ్‌కానిస్టేబుల్ మహబూబ్ ఖాన్, కానిస్టేబుల్ ఆర్కే నాయక్ గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి వాట్సప్ నంబరు 7993485111, డయల్ 112, ఉమెన్ హెల్ప్‌లైన్ నంబరు 181 సేవలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఏఎస్సై శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపల్ సీత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో సమావేశమైన అధికారులు

మెరుగైన విద్య అందించండి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆర్జేడీ కె.శామ్యూల్, డీఈవో ఎస్.శామ్యూల్‌పాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. కాల్వబుగ్గలోని ఏపీ బాలుర గురుకుల పాఠశాలను గురువారం వారు తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. తరగతుల వారీగా ట్రైనీటెస్ట్, విద్యార్థుల హాజరు చూశారు. కార్యక్రమంలో ఎంఈవో ఓంకారాయాదవ్ పాల్గొన్నారు.

కల్లూరు కాలనీల అభివృద్ధికి కృషి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. 19వ వార్డులోని మదర్‌ల్యాండ్, రాంప్రియనగర్‌లో బీటీ రోడ్డు, వెంకటాద్రినగర్‌లో సీసీ రోడ్డు, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో ఉద్యానవనం అభివృద్ధి కోసం రూ.1.14 కోట్లతో చేపట్టిన పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నగరపాలక అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆహార శుద్ధి యూనిట్లకు సహకారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఆహార శుద్ధి యూనిట్లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని డీఆర్డీఏ పీడీ వైపీ రమణారెడ్డి తెలిపారు. బి.తాండ్రపాడు సమీపంలోని టీటీడీసీ సమావేశ భవనంలో గురువారం డీఆర్డీఏ-సెర్ప్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలోని చిరు వ్యాపారులు, ఔత్సాహికులకు వ్యవసాయ,

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ వైపీ రమణారెడ్డి

వ్యవసాయేతర, ఆహార ఉత్పత్తులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి మాధవి, డీపీఎం నర్సిమ్మ, ఏపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు ప్రతి ఉద్యోగి కృషిచేయాలని కర్నూలు జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ సూచించారు. స్థానిక విద్యుత్తు భవన్‌లో గురువారం అధికారులు, ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎన్‌ఏపీ చిన్నారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. నియంత్రికలు వైఫల్యాల్ని తగ్గించాలన్నారు. లోఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో అదనపు నియంత్రికలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ వై.వి. మహేశ్వరరెడ్డి, కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి, డీఈ టెక్నికల్ విజయభాస్కర్, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపేయాలని డిమాండు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : దేశంలోని అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. స్థానిక ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) కార్యాలయం వద్ద ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కరీంబాషా ఆధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్ అమరులై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

జీజీహెచ్‌లో వైద్య సేవల పరిశీలన

శిక్షణ అధికారులతో జీజీహెచ్ పర్యవేక్షకుడు తదితరులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలను తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 15 మంది అఖిల భారత సివిల్ సర్వీసుల శిక్షణ అధికారులు గురువారం సందర్శించారు. న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్, అత్యవసర విభాగం, సూపర్ స్పెషాలిటీ విభాగాలను వారు చూశారు. ఓపీ, ఐపీ సేవల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు వివరించారు.

సప్తవర్ణాల దుప్పట్లతో రోగులకు రక్షణ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలోని వార్డుల్లో సప్తవర్ణ దుప్పట్లను వినియోగించడం ద్వారా ఇన్‌ఫెక్షన్ బారి నుంచి రోగులకు రక్షణ లభిస్తుందని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రతిరోజు దుప్పట్లు మార్చడం వల్ల పడకలు శుభ్రంగా ఉంటాయన్నారు. సర్వజన వైద్యశాలలోని ధన్వంతరి హాలులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ సప్తవర్ణాల దుప్పట్లను సీఎస్ఆర్ఎంవో డాక్టర్ పద్మజ, డాక్టర్ వెంకటరమణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నర్సింగ్ పర్యవేక్షకురాలు సావిత్రిబాయి, గుత్తేదారు ప్రసాదరావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరపాలక సంస్థ కార్యదర్శిగా బి.నాగరాజును నియమిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఈనెల 9న నిర్వహించనున్న జిల్లా తొగటవీర క్షత్రియ సేవా సంఘం కార్తిక వనభోజన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు డ్వామా కార్యాలయంలో గురువారం పీడీ వెంకటరమణయ్య ఇంజినీరింగ్ కన్సల్టెంట్లతో సమీక్షించారు. గ్రామాల్లో గుర్తించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

చెట్లమల్లాపురం (కల్లూరు గ్రామీణ) : డ్వామా అంబుడ్స్ పర్సన్ సురేంద్రకుమార్ గురువారం చెట్లమల్లాపురంలో మునగ సాగును పరిశీలించారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని అవుట్‌డోర్ స్టేడియం వద్ద చిరువ్యాపారులు గురువారం రోడ్డుపై మొబైల్ క్యాంటీన్లు, తోపుడు బండ్లు పెట్టి నిరసన తెలిపారు. కొన్నేళ్లుగా ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటున్న తమను తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

కర్నూలు, గ్రామీణ, న్యూస్‌టుడే : దూపాడు సమీపంలోని అశోక మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు డా.బి.శ్రీదేవి, డా.శివానందరెడ్డి, డా.ఎం.ఎ.శశికాంత్ పీహెచ్‌డీ పట్టాలు పొందారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో వాహనాలు నడిపి పోలీసుల తనిఖీలో పట్టుబడిన 17 మంది చోదకులను గురువారం కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి వారికి జరిమానా విధించారని సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : డిసెంబరు 4న నిర్వహించే ఎస్ఎఫ్ఐ స్వర్ణోత్సవ మహాసభలకు సంబంధించిన లోగోను నగరంలోని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ డా.సురేష్‌బాబు, ఆర్ఐవో లాలప్ప, శ్రీదేవి ఆధ్వర్యంలో ఆవిష్కరించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మొక్కజొన్న దిగుబడిని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పౌర సరఫరాల సంస్థ హమాలీలకు తక్కువ కూలి ఇస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు సీఐటీయూ నగర కార్యదర్శి విజయరామాంజనేయులు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలోని సీఆర్ భవన్‌లో ఈనెల 11న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చాగోష్ఠి నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న వెయిట్ లిఫ్టింగ్ సంఘం నాయకులు

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడాకారులు అన్ని క్రీడల్లో పతకాలు సాధించి జిల్లాకు పేరు తేవాలని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం నాయకుడు శివరాంగౌడ్ పిలుపునిచ్చారు. స్థానిక డీఎస్ఏ స్టేడియంలో గురువారం ఆయన జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి పాపా మాట్లాడుతూ.. జిల్లాలో విజేతలైన క్రీడాకారులు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల బాలికల పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో డీఎస్ఏ వెయిట్ లిఫ్టింగ్ శిక్షకుడు యుసుఫ్‌బాషా, సీనియర్ క్రీడాకారులు నాగరాజు, ఇర్ఫాన్, జగన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాల ప్రదానం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలల ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్, ఎంజీఎం అన్వర్‌బాషా, పాఠశాల సమన్వయకర్త భాగ్యలక్ష్మి గురువారం ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో డిపో మేనేజర్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ కర్నూలు-1వ డిపో కార్యదర్శి ఇషాక్ విమర్శించారు. కర్నూలు-1వ ఆర్టీసీ డిపో కార్మికుల సమస్యల పట్ల డిపో మేనేజర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ గురువారం ఆ సంఘం నాయకులు కర్నూలు డిపో, డీఎం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాయుడు, ఇస్మాయిల్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకంతో ట్రిప్పులు పెంచాలని, ప్రతి బస్సుకు టిమ్ ప్లగ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడా దుస్తుల పంపిణీ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ఐ బాస్కెట్‌బాల్ పోటీల్లో గార్గేయపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-14 బాలుర విభాగంలో నాసిర్ బేగ్, అండర్-17 బాలికల విభాగంలో భువనేశ్వరి, జయలక్ష్మి సత్తా చాటారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరాముడు గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్‌విజయ్‌కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును సంఘం కార్యదర్శి రమణ గురువారం ప్రకటించారు. బాలికల జట్టులో నేహారెడ్డి, దస్తగిరమ్మ, ధరణి, భానును ఎంపిక చేశారు. బాలుర జట్టుకు మహమ్మద్ సాహెబ్, సంజయ్, రామ్, అనాన్, నాగ సంజీవరాయుడును ఎంపిక చేశారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులకు స్థానిక రైల్వేస్టేషన్‌లో గౌతమ్‌రెడ్డి గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిక్షకుడు రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు మహేష్, మేనేజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

విజేతలుగా తిరిగి రావాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడాకారులు పోటీల్లో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి విజేతలుగా తిరిగిరావాలని తెదేపా నాయకుడు కేఈ రుద్రగౌడ్ అభిలషించారు. స్థానిక డీఎస్ఏ స్టేడియంలోని బాస్కెట్‌బాల్ ఎరీనాలో రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు గురువారం ఆయన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి భానుప్రకాశ్, సీనియర్ క్రీడాకారులు మధుబాబు, ముస్తాహీర్, గోపి పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం పట్టివేత

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం పంచలింగాలకు చెందిన ఫరూక్‌అహ్మద్ నుంచి ఆబ్కారీశాఖ కర్నూలు స్టేషన్ అధికారులు గురువారం 27 తెలంగాణ మద్యం సీసాలు పట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా పుల్లూరుకు చెందిన ఇతను కొంతకాలం నుంచి పంచలింగాలలో ఉంటున్నాడు. గద్వాల జిల్లా నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న ఆయన్ను తనిఖీ చేయగా మద్యం సీసాలు దొరికాయి. నిందితుడిని విచారించగా గ్రామంలో అనధికారికంగా అమ్ముతున్నట్లు చెప్పాడు. దీంతో ఆయన్ను అరెస్టు చేసి వాహనంతో సహా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రెహనా, సిబ్బంది పాల్గొన్నారు.

వీధిదీపాల సమస్య పరిష్కరించాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాల్లో వీధిదీపాల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పరిపాలనాధికారి వెంకటరమణయ్యకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మల్లేష్, శేషయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము: కర్నూలు

చిరునామా: 4వ అంతస్తు, K.S.ఐకాన్ షాపే, బెస్ట్ ప్రైస్ వెనుకవైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు-518002.

లీజుపై ఆవరణ కావలెను

కర్నూలు జిల్లాలోని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క **ఓర్వకల్లు శాఖకు** బాగుగా నిర్మించబడి, ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో, ముందు ఖాళీ ప్రదేశంతో, మెయిన్ రోడ్డుకు సులువుగా చేరుకునేలా ఉండి, లిఫ్ట్, తగినంత పార్కింగ్ సౌకర్యం మరియు బ్యాంకుకు అవసరమైన ఇతర సౌకర్యాలను కలిగి, "**స్వాధీనతకు సిద్ధంగా ఉన్న**" లేదా "**నిర్మాణంలో ఉన్న**" వాణిజ్య ఆవరణ లేదా స్వాధీనతకు సిద్ధంగా ఉన్న ఖాళీ ప్లాట్, "**బ్యాంక్ స్పెసిఫికేషన్ల మేరకు వాణిజ్య ఆవరణను నిర్మించుటకు సంసిద్ధత కలిగియున్న యజమానుల నుండి**" కావలెను.

ప్రదేశం	జిల్లా	కార్పెట్ ఏరియా (చ.అ.లలో)
ఓర్వకల్లు	కర్నూలు	1080 చ.అ. నుండి 1320 చ.అ.

ఔత్సాహిక యజమాని/యజమానులు లేదా యజమానుల తరపున బేరసారాలు జరుపగలవారు టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ నమూనాలను దిగువ తెలిపిన చిరునామా వద్ద **07.11.2025** నుండి కార్యాలయవేళల్లో పొందవచ్చును లేదా వెబ్‌సైట్: **www.unionbankofindia.co.in** లేదా **eprocure.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆవరణ యొక్క ఆఫరును రెండు వేర్వేరు సీల్డు కవర్లలో ఉంచి, **1. "కర్నూలు జిల్లా, ఓర్వకల్లు శాఖ కొరకు టెక్నికల్ బిడ్"** మరియు **2. "కర్నూలు జిల్లా, ఓర్వకల్లు శాఖ కొరకు ప్రైస్ బిడ్"** అని కవర్లపై వ్రాసి, ఆ రెండు కవర్లను మూడవ (ప్రధాన) కవరులో ఉంచి, దానిపై "**కర్నూలు జిల్లా, ఓర్వకల్లు శాఖ కొరకు లీజుపై ఆవరణ నిమిత్తం దరఖాస్తు**" అని వ్రాసి, దిగువ తెలిపిన చిరునామా వద్ద దాఖలు చేయవలెను.

చిరునామా: ప్రాంతీయ అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయము, 4వ అంతస్తు, కె ఎస్ ఐకాన్ షాపే, బెస్ట్ ప్రైస్ వెనుకవైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు-518002.
దాఖలుకు చివరి తేది: 28.11.2025, సా. 4.00 గం. లోపు. బిడ్స్ 28.11.2025, సా. 4.30 గం.లకు పైనతెలిపిన చిరునామా వద్ద యజమానులు/వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడతాయి.
టెండరు ప్రకటనలో నిర్దేశించబడిన చివరి తేదీ మరియు సమయం తర్వాత వచ్చిన బిడ్స్ అంగీకరించబడవు. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ఎట్టి కారణములను తెలుపకనే ఏదేని లేదా అన్ని బిడ్స్ / ఆఫర్లను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు బ్యాంకుకు కలదు. ఏదేని తదుపరి సమాచారం, సవరణలు మరియు అమెండ్మెంట్లు బ్యాంక్ వెబ్‌సైట్ సందు మాత్రమే ఉంచబడతాయి.

తేది: 06.11.2025 — ప్రాంతీయ అధికారి

ఎటుచూసినా చెత్త.. ఎన్నాళ్లీ వ్యథ

● నగరంలో గాడితప్పిన పారిశుద్ధ్య పనులు
● డంపర్ బిన్లు లేక రోడ్లపైనే పేరుకుపోతున్న వ్యర్థాలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో పారిశుద్ధ్య లోపం తీవ్ర స్థాయికి చేరింది. వీధులతో పాటు ప్రధాన రహదారుల పైనే చెత్త, వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. సకాలంలో వాటిని తొలగించడం లేదు. చాలా కాలనీల్లో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. కొన్నిచోట్ల కార్మికులు ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను తీసుకెళ్లి వీధుల్లో ఓ చోట పోగేస్తున్నారు. దానిని డంపింగ్ యార్డుకు తరలించకుండా రోజుల తరబడి అక్కడే వదిలేస్తున్నారు. గతంలో వీధుల్లో ఏర్పాటు చేసిన చెత్త కుండీలు ప్రస్తుతం కనిపించడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాలు రోజుల తరబడి పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది.

కుండీలూ కరవయ్యాయి

నగరంలోని కూడళ్లలో చెత్తకుండీలు కూడా కరవయ్యాయి. గతంలో పలు చోట్ల స్టీలు, ప్లాస్టిక్ చెత్తకుండీలు ఏర్పాటు చేసినా అవి మాయమయ్యాయి. ఇనుప డంపర్ బిన్లు కూడా ప్రస్తుతం కనిపించడం లేదు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు తాము సేకరించిన చెత్తను వీధుల్లో రోడ్ల పక్కన పోగేస్తున్నారు. సిబ్బంది వెళ్లని ప్రాంతాల్లో స్థానికులు ఇళ్లలోని చెత్త, వ్యర్థాలను రోడ్ల పక్కన పడేస్తున్నారు. దీంతో రూ.లక్షలు వ్యయం చేస్తున్నా పారిశుద్ధ్యం మెరుగుపడటం లేదని ప్రజలు వాపోతున్నారు.

మద్దూరు నగర్‌లో గురువారం ఉదయం ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను కార్మికులు రహదారి పక్కన వదిలేశారు. సాయంత్రం వరకు దానిని తీసుకెళ్లకపోవడంతో దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

పడకేసిన.. ఇంటింటి సేకరణ

కర్నూలు నగరపాలక సంస్థలో 52 వార్డులు ఉన్నాయి. 1079 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరితో పాటు డీసిల్ట్ వర్కర్లు మరో 200 మంది ఉన్నారు. నగరంలో ప్రతిరోజు 225 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. ఇళ్లలో పోగయ్యే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు గతంలో ప్లాస్టిక్ బుట్టలను ఇచ్చారు. వాటిని పూర్తిస్థాయిలో ప్రజలకు పంపిణీ చేయలేదు. సిబ్బంది కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంపై దృష్టి పెట్టడంలేదు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణ సైతం సక్రమంగా జరగడం లేదని పలు కాలనీల ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించాల్సిన ఉన్నా క్షేత్రస్థాయిలో ఇది పకడ్బందీగా అమలుకావడం లేదు.

దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోవాలని వినతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పాతబస్తీలోని పూల మార్కెట్‌లో పూల రైతుపై దౌర్జన్యానికి పాల్పడిన దళారులపై చర్యలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు చలో పూల మార్కెట్ పేరుతో ఆందోళన చేపట్టారు. పాతబస్టాండులోని చెన్నకేశవస్వామి ఆలయంలో సీఐలు వారితో చర్చలు జరిపారు. దౌర్జన్యానికి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం వారు కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వీహెచ్‌పీ విశేష సంపర్క్ ప్రముఖ్ టి.ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరాజులు, జిల్లా సహ కార్యదర్శి గిరిబాబు, బజరంగ్ దళ్ కోకన్వీనర్లు శివసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము: కర్నూలు

చిరునామా: 4వ అంతస్తు, K.S.ఐకాన్ షాపే, బెస్ట్ ప్రైస్ వెనుకవైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు-518002.

లీజుపై ఆవరణ కావలెను

కర్నూలు జిల్లాలోని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క **కర్నూలు శాఖకు** బాగుగా నిర్మించబడి, ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో, ముందు ఖాళీ ప్రదేశంతో, మెయిన్ రోడ్డుకు సులువుగా చేరుకునేలా ఉండి, లిఫ్ట్, తగినంత పార్కింగ్ సౌకర్యం మరియు బ్యాంకుకు అవసరమైన ఇతర సౌకర్యాలను కలిగి, "**స్వాధీనతకు సిద్ధంగా ఉన్న**" లేదా "**నిర్మాణంలో ఉన్న**" వాణిజ్య ఆవరణ లేదా స్వాధీనతకు సిద్ధంగా ఉన్న ఖాళీ ప్లాట్, "**బ్యాంక్ స్పెసిఫికేషన్ల మేరకు వాణిజ్య ఆవరణను నిర్మించుటకు సంసిద్ధత కలిగియున్న యజమానుల నుండి**" కావలెను.

ప్రదేశం	జిల్లా	కార్పెట్ ఏరియా (చ.అ.లలో)
కర్నూలు	కర్నూలు	4000 ±10%

ఔత్సాహిక యజమాని/యజమానులు లేదా యజమానుల తరపున బేరసారాలు జరుపగలవారు టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ నమూనాలను దిగువ తెలిపిన చిరునామా వద్ద **07.11.2025** నుండి కార్యాలయవేళల్లో పొందవచ్చును లేదా వెబ్‌సైట్: **www.unionbankofindia.co.in** లేదా **eprocure.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆవరణ యొక్క ఆఫరును రెండు వేర్వేరు సీల్డు కవర్లలో ఉంచి, **1. "కరెన్సీ చెస్ట్ శాఖ కొరకు టెక్నికల్ బిడ్"** మరియు **2. "కరెన్సీ చెస్ట్ శాఖ కొరకు ప్రైస్ బిడ్"** అని కవర్లపై వ్రాసి, ఆ రెండు కవర్లను మూడవ (ప్రధాన) కవరులో ఉంచి, దానిపై "**కరెన్సీ చెస్ట్ శాఖ కొరకు లీజుపై ఆవరణ నిమిత్తం దరఖాస్తు**" అని వ్రాసి, దిగువ తెలిపిన చిరునామా వద్ద దాఖలు చేయవలెను.

చిరునామా: ప్రాంతీయ అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయము, 4వ అంతస్తు, కె ఎస్ ఐకాన్ షాపే, బెస్ట్ ప్రైస్ వెనుకవైపు, బిర్లా కాంపౌండ్, కర్నూలు-518002.
దాఖలుకు చివరి తేది: 28.11.2025, సా. 4.00 గం. లోపు. బిడ్స్ 28.11.2025, సా. 4.30 గం.లకు పైనతెలిపిన చిరునామా వద్ద యజమానులు/వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడతాయి.
టెండరు ప్రకటనలో నిర్దేశించబడిన చివరి తేదీ మరియు సమయం తర్వాత వచ్చిన బిడ్స్ అంగీకరించబడవు. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ఎట్టి కారణములను తెలుపకనే ఏదేని లేదా అన్ని బిడ్స్ / ఆఫర్లను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు బ్యాంకుకు కలదు. ఏదేని తదుపరి సమాచారం, సవరణలు మరియు అమెండ్మెంట్లు బ్యాంక్ వెబ్‌సైట్ సందు మాత్రమే ఉంచబడతాయి.

తేది: 06.11.2025 — ప్రాంతీయ అధికారి

(c) eenadu

ఘనులు మాటేసి.. ఖనిజం కాజేసి

బేతంచెర్ల మండలం ముద్దవరం అటవీ ప్రాంతంలో ఐరన్‌ఓర్ తవ్వకాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : అటవీ భూముల్లో అక్రమ మైనింగ్ ఆగడం లేదు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. డోన్ మండలంలోని కొచ్చెరువు, కన్నప్పకుంట, బాయిపల్లి అటవీ ప్రాంతాల్లో డొలమైట్, వైట్‌క్లే, తెల్ల సుద్ద, క్వార్ట్జ్ తవ్వకాలు భారీగా సాగుతున్నాయి. అక్రమార్కులకు రాజకీయ అండదండలు సమృద్ధిగా ఉండటంతో దందా సాగుతోంది.

అటవీ భూముల్లో యథేచ్ఛగా..

- ప్యాపిలి మండలంలోని చంద్రపల్లి ప్రాంతంలో వైట్‌క్లే తవ్వకాలు సాగుతున్నాయి. అక్రమ మైనింగ్‌తో అటవీ ప్రాంతం దెబ్బతింటోంది.
- బేతంచెర్ల మండలంలో ఐరన్‌ఓర్ అక్రమ తవ్వకాలకు అంతే లేకుండా పోయింది. గూటుపల్లె, ముద్దవరం, రంగాపురం, ముసలాయిచెరువు ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయి.
- పాపసానికొట్టాల ప్రాంతంలో ఐరన్‌ఓర్‌ను పెద్దఎత్తున తవ్వి తరలించేస్తున్నారు.
- డోన్ అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా వెలికి తీస్తున్న క్వార్ట్జ్, డోలమైట్, తెల్ల సుద్ద ఇతర ప్రాంతాలకు తరలివెళ్తోంది.

రాత్రి వేళల్లోనే...

ఎంపిక చేసిన కూలీలను లారీలు, టిప్పర్లలో ఎక్కించి అర్ధరాత్రి దాటిన తర్వాత నిర్దేశిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ప్యాపిలి మండలంలోని చంద్రపల్లి నుంచి తీస్తున్న వైట్‌క్లే బలపాల పరిశ్రమలకు తరలివెళ్తుంది. బేతంచెర్ల మండలంలో అక్రమంగా బయటకు తీస్తున్న ఐరన్‌ఓర్.. చిన్న మల్కాపురం వద్ద బళ్లారి నుంచి దిగుమతి అవుతున్న ఇనుప ఖనిజంతో కలిపి ఇటీవలే ఏర్పాటైన పరిశ్రమకు తరలిస్తున్నారు.

పర్మిట్లు లేకుండానే..

జీరో బిల్ (బిల్లులు లేకుండా)తో ఖనిజాల రవాణాకు ఎర్రమల కొండల ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక మాఫియా ఉందన్న ఆరోపణలున్నాయి. ఎలాంటి పర్మిట్లు లేకుండా తరలిస్తున్నప్పటికీ కేసులు నమోదు చేస్తున్న ఘటనలు అంతంతమాత్రమే. ఇటీవల బేతంచెర్ల మండలంలో 1,000 టన్నుల ఐరన్ ఓర్‌ను అధికారులు పట్టుకున్నారు.

వారి 'కనుసన్నల్లో'

ఎవరు అధికారంలో ఉంటే ఆ ప్రాంత నాయకుల కనుసన్నల్లోనే అక్రమ మైనింగ్ సాగుతుంది. పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గద్దెల కొండ అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలు, పేలుళ్లన్నీ ఎవరు 'గద్దె' నెక్కుతారో వారి నేతృత్వంలోనే జరుగుతాయి. ప్యాపిలి మండలం చంద్రపల్లిలో ఓ నాయకుడి ఆధ్వర్యంలోనే పదేళ్లుగా సాగుతోంది. బేతంచెర్ల మండలంలో ఐరన్‌ఓర్ అక్రమ తవ్వకాల సొమ్ము కొందరికి నెల మామూళ్లుగా మారిపోయాయి. డోన్ మండలంలోని మైనింగ్ మాఫియాతో పెట్టుకుంటే 'పీఠాలు' కదులుతాయన్న భావన ఉంది.

పొలంలో నీరు.. రైతు కన్నీరు

ఇటీవల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు కుదేలవుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన మిరప, మొక్కజొన్న పైర్లు వర్షానికి దెబ్బతిన్నాయి. సాగు చేసిన పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో రైతులు మోటార్లు అమర్చుకొని పైపుల ద్వారా నీటిని తోడేస్తున్నారు. ఎకరా విస్తీర్ణంలో మిరప సాగు చేసేందుకు ఇప్పటి వరకు రూ.1.25 లక్షలు ఖర్చు కాగా.. గోరుచుట్టుపై రోకలిపోటులా నీటి మళ్లింపు కోసం రోజుకు రూ.2 వేల ప్రకారం 2.50 ఎకరాలకు రూ.

5 వేల ఖర్చు అదనంగా పెట్టాల్సి వస్తోందని ఉయ్యాలవాడ రైతు సుబ్బరాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణ సాయం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

శబరి యాత్ర.. వినిపించని రైలు కూత

నంద్యాల రైతు నగరం, ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో శబరిమల అయ్యప్ప స్వామి దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 25 వేల మంది దీక్ష స్వీకరించినట్టు సమాచారం. దీనికితోడు సివిల్ దుస్తుల్లో వెళ్లేవారు అధికంగానే ఉంటున్నారు. జిల్లా నుంచి శబరిమలకు సరైన ప్రయాణ సౌకర్యాలు లేక భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. అసలే దూరాభారం.. ఆపై ట్రాఫిక్ సమస్యలు.. పెరుగుతున్న రహదారి ప్రమాదాలతో ప్రయాణమంటేనే ఆందోళన చెందే పరిస్థితి. రైల్వే శాఖ మాత్రం రవాణా సౌకర్యాలు పెంచే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు.

ప్రైవేటులో అధనం

- రైలు సౌకర్యం సరిగా లేకపోవడంతో అయ్యప్ప భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి. ఫలితంగా చాలామందికి ఆర్థిక భారం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా నుంచి శబరిమలకు వెయ్యి కి.మీ. ప్రయాణించాలి.
- ఆర్టీసీ బస్సులో నేరుగా వెళ్లి వచ్చేందుకు ఒక్కొక్కరికి సుమారు రూ. 3 వేల నుంచి రూ.4 వేల వరకు ఛార్జీలు అవుతాయి (నాలుగు రోజుల్లోపు వెళ్లి వచ్చేందుకు). టూరిస్ట్ బస్సు అయితే రూ.5-6 వేలు, భోజనం, అల్పాహారంతో కలిపి రూ.8 వేల వరకు ఖర్చవుతోంది.
- కారు, టెంపో ట్రావెల్స్ తదితర వాటికి రూ.5-6 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇదికాక రహదారి పర్మిట్ కోసం అదనపు భారం తప్పదు. దీంతోపాటు టోల్ ఛార్జీలు రూ.2,500-3 వేలు, పార్కింగ్ కోసం మరో రూ.1,000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది.

ఛార్జీ తక్కువ.. సౌకర్యవంతమైన ప్రయాణం

- దూర ప్రాంతం కావడంతో చాలామంది రైలు ప్రయాణానికే ఆసక్తి చూపుతుంటారు. ఛార్జీ తక్కువగా ఉండటంతో పాటు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది. రైల్లో స్లీపర్ ఛార్జీ రూ.600-700, థర్డ్ ఏసీ రూ.1,600, టూ టైర్ ఏసీ రూ.2,300, జనరల్ టికెట్ రూ.300లోపే ఉంటుంది. అల్పాహారం, టీ, ఇతర ఆహార పదార్థాలు సైతం అందుబాటులో ఉంటాయి. ట్రాఫిక్ సమస్యలు, టోల్ ఛార్జీల బెడద, పార్కింగ్ ఇబ్బందులు వంటివి ఉండవు.
- శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం భక్తుల కోసం ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేస్తే ఆ శాఖకు అదనపు ఆదాయం సమకూరుతుంది. జనం ఇబ్బందులు తొలగుతాయి.

ఉమ్మడి జిల్లా నుంచి ఒకే ఒక్కటి

- నవంబరు 16 నుంచి డిసెంబరు 27వ తేదీ వరకు, డిసెంబరు 30 నుంచి జనవరి 20 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం తెరిచి ఉంటుంది. మకరజ్యోతి దర్శనం కోసం జనవరిలో వేలాదిమంది దీక్షా స్వాములు బయల్దేరుతారు.
- ఉమ్మడి జిల్లాలో కర్నూలు, నంద్యాల, ఆదోని, డోన్, మంత్రాలయం ప్రధాన రైల్వే స్టేషన్లున్నాయి. కర్నూలు 20, డోన్ 30, నంద్యాల 20, ఆదోని, మంత్రాలయం నుంచి సుమారు 50 రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో ఒక్క ఆదోని స్టేషన్ నుంచి మాత్రమే ప్రతిరోజు ఉదయం 8.40 గంటలకు (రైలు నంబరు 16381) అందుబాటులో ఉంది. గతంలో ఈ రైలుకు 13 స్లీపర్ బోగీలు ఉండేవి. ప్రస్తుతం దీనిని ఆరుకు కుదించడం గమనార్హం.

బక్క చిక్కింది

నగరంలోని ఐజీ ఎం పాఠశాలకు వచ్చిన ఈ చిక్కీల బరువు పరిశీలిస్తే.. 18 గ్రాములే ఉంది.

జిల్లాల గోనెగండ్లకు గడువు తీరిన చిక్కీలు సరఫరా చేశారు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడికి వచ్చే ప్రతి విద్యార్థికీ పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి భోజనంతో పాటు చిక్కీ ఇస్తున్నారు. ఎలా ఉన్నా పిల్లలు తినేస్తారు.. నాణ్యత అవసరం లేదనుకుంటూ గుత్తేదారులు దీనిని నాసిరకంగా చేస్తున్నారు. 25 గ్రాముల బరువుండాల్సిన చిక్కీ 18, 20, 22 గ్రాములే ఉండటం గమనార్హం. వీటిని సరఫరా చేస్తున్నందుకు గుత్తేదారుకు నెలకు రూ.1.80 కోటి ప్రభుత్వం చెల్లిస్తోంది.

చిక్కీ శాతం ఎక్కువ

అంశం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు	1,344	1,448
విద్యార్థులు(లక్షల్లో)	1.33	2.66

చిక్కీల్లో చక్కెర ఎక్కువ శాతం ఉన్నట్లు హెచ్‌ఎంలు గుర్తించారు. కిలో చిక్కీ తయారీకి 70 శాతం వేరుసెనగ విత్తనాలు, 25 శాతం బెల్లం, రుచి కోసం 5 గ్రా. చింతపండు రసం వాడాలి. ఈ నిబంధనలు పాటించడం లేదు. గత రెండు నెలలుగా 20 గ్రాముల కంటే తక్కువ బరువున్నవే ఇస్తున్నట్లు హెచ్‌ఎంలు చెబుతున్నారు.

నీట్‌కు ఉచిత శిక్షణ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సాంఘిక, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్, గురుకులాల వసతి గృహాల్లో ఇంటర్మీడియట్ చదివి నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు డీసీవో డా.శ్రీదేవి తెలిపారు. విజయవాడలోని అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత విద్యతోపాటు వసతి, భోజన సదుపాయాలు ప్రారంభమైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆయా గురుకులాల ప్రిన్సిపాళ్లు, డీసీవోలను సంప్రదించాలన్నారు. వివరాలకు 75692 26400, 89782 22576 నంబర్లను సంప్రదించాలని వివరించారు.

రాయితీయని ఉపాధి

గ్రామీణ యువకులు, నిరుద్యోగులకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఉద్యానశాఖ ద్వారా సమగ్ర ఉద్యాన మిషన్ (ఎంఐడీహెచ్) కింద విరివిగా రాయితీలు అందిస్తున్నాయి. దీనికి ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని స్వయం ఉపాధి పొందొచ్చు.

– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

ఎవరు అర్హులు

తేనెటీగల పెంపకంపై శిక్షణతో పాటు ధ్రువీకరణ పత్రం కలిగుండాలి. ఎమ్మిగనూరులోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో వారం రోజుల పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం అందజేస్తారు.

ఈగలు ఎవరిస్తారు

తేనె ఉత్పత్తికి సంబంధించి ఈగలు, పెట్టెలు ఉద్యాన శాఖ రాయితీపై అందిస్తోంది. బాక్సు, స్టాండు, తేనెటీగల తెట్టు కలిపి ఒక యూనిట్. ఒక యూనిట్‌లో 8 తేనెటీగల తెట్లు (రాణి ఈగలు, కూలీ ఈగలు) ఉంటాయి.

ఎంత ఖర్చవుతుంది..

ఒక వ్యక్తికి 50 యూనిట్లు (50 బాక్సులు) వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఒక యూనిట్ పూర్తి ధర రూ.4 వేలు కాగా అందులో 40 శాతం రాయితీ (రూ.1,600) ఇస్తారు. ఒక వ్యక్తి 20 నుంచి 50 వరకు బాక్సులను ఏర్పాటు చేసుకోవచ్చు. తెట్టు నుంచి తేనె తీసే యంత్రం (ఎక్స్‌ట్రాక్టర్) పూర్తి ధర రూ.20 వేలు కాగా.. అందులో 40 శాతం (రూ.8 వేలు) రాయితీ ఇవ్వనున్నారు.

ఎక్కడ పెట్టాలి

సొంత పొలం ఉండాల్సినవసరం లేదు. పూత ఉండే పంటల దగ్గర పెట్టెలను ఏర్పాటు చేయాలి. నువ్వులు, పొద్దుతిరుగుడు, వాము, కంది తదితర పంటల వద్ద పెట్టాలి. ఆయా పంటలకు రసాయనిక మందులు ఎక్కువగా పిచికారీ చేయరు కాబట్టి తేనెటీగల పెంపకానికి అనువుగా ఉంటుంది.

ఒక పెట్టెలో 4 కిలోలు

పొలాల వద్ద పెట్టెలు పెట్టిన 20 రోజులకు తేనె ఉత్పత్తి అవుతుంది. 30 రోజుల తర్వాత నాణ్యమైంది వస్తుంది. ఒక బాక్సు నుంచి 3- 4 కిలోల తేనె వస్తుంది. బయట మార్కెట్లో హోల్‌సేల్ రూపంలో కిలో రూ.200 నుంచి రూ.500 వరకు విక్రయించొచ్చు.

దరఖాస్తు చేసుకోండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏపీ టెట్‌కు సిద్ధమయ్యే ఉర్దూ మాధ్యమం మైనారిటీ యువతకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు రీజనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ డిప్యూటీ డైరెక్టర్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్ తెలిపారు. కర్నూలు ఉస్మానియా కళాశాలలో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 7 నుంచి 9వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. 10వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు. వివరాలకు 9441761178, 8074421688 ఫోన్ నంబర్లకు సంప్రదించాలన్నారు.

11,446.7 హెక్టార్లలో పంట నష్టం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే : మొంథా తుపాను కారణంగా జిల్లాలో 22 మండలాల్లో 11,446.7 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. 22,554 మంది రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న, కంది, మినుము, పెసర, పొగాకు, సోయాబీన్ తదితర పంటలకు నష్టం జరిగిందని అంచనాలు రూపొందించారు.



☛ బండిఆత్మకూరు మండలంలో 1,847.15 హెక్టార్లలో అత్యధికంగా పంట నష్టం జరిగినట్లు గుర్తించారు.

ఆకట్టకొనే జల దృశ్యం

పాణ్యం మండలం సుగాలిమెట్ట వద్దనున్న కొత్త చెరువు (పాణ్యం కొలమాకుల రిజర్వాయర్) ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండింది. దీంతో చెరువు కట్టపై నుంచి నీరు జాలువారుతూ ఆకట్టుకుంటోంది. చుట్టుపక్కల కొండల నుంచి వచ్చే నీరు దీనిలోకి చేరుతోంది. చెరువు నీటి నిల్వ సామర్థ్యం 0.08476 టీఎంసీలు. దీని కింద 200 ఎకరాల ఆయకట్టు ఉంది. చుట్టూ కొండలు.. చెరువు కట్ట నుంచి కిందకు నీరు దుముకుతుండటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకుని సందడి చేస్తున్నారు. పలువురు వలలు, చీరల సాయంతో చేపలు పడుతున్నారు. – ఈనాడు, నంద్యాల

లెక్కలకు ఆటలే సమాధానం!

■ వినూత్న బోధనపై మంత్రి లోకేశ్ అభినందన



విద్యార్థులు శ్రద్ధగా వింటున్నారు.. కానీ అడిగింది చెప్పడానికి 'లెక్క'లేనంత భయపడుతున్నారు. దీన్ని పోగొట్టడానికి కోటకందుకూరు ఆదర్శ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు(టీజీటీ) తూపల్లె వెంకటచంద్ర ఓ ఉపాయం పన్నారు. సమస్యకు సమాధానం చెబితే చరవాణిలో వీడియో తీస్తానని పిల్లలను ఉత్సాహపరిచారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టి విద్యార్థులకు చూపించేవారు. వాటిని చూసిన వారు శెభాష్ అంటూ ప్రశంసించేవారు. దీంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది.

కేవలం బోర్డుల మీదే చెప్పడం కాకుండా ఆటపాటలతో చెప్పడం ఆరంభించారు. సంఖ్యారేఖపైన కూడిక, తీసివేతలను గీత గీసి దానిపై గెంతుతూ చెప్పడం, తొమ్మిదో తరగతిలో కోఆర్డినేట్ జామెట్రీలో వర్టికల్, హారిజాంటల్ గీతలు వేసి గమ్యస్థానానికి చేరడాన్ని విద్యార్థులతో గెంతులాట ఆడిస్తూ బోధిస్తున్నారు. ఛార్టుపైన రాయడం, రంగుల బొమ్మలు వేయించడం, వివిధ ఆకారాలను కృత్యాధారంగా చూపించడం, కర్రసాము, చెక్కభజన, కోలాటం ఆడిస్తున్నారు. ఇటీవల 'రఘుకుల తిలక' పాటకు కోలాటం చేస్తూ విద్యార్థులతో ఆయన చేసిన ప్రదర్శన వీడియో సామాజిక మాధ్యమాల్లో 6 లక్షల వ్యూస్ వచ్చాయి. ఇప్పటి వరకు చదువు, ఆటలకు సంబంధించి 500 వరకు వీడియోలు తీశారు. విద్యార్థులకు బోధించే వీడియో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చూసి ఎక్స్ వేదికగా అభినందించారు.

–న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : జిల్లా కోర్టు న్యాయ సేవాధికార సంస్థలోని మీడియేషన్ సెంటర్ కార్యాలయంలో పొరుగు సేవల ప్రాతిపదికన పనిచేసేందుకు స్టెనో-1, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్-1, రికార్డు అసిస్టెంట్-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి గురువారం తెలిపారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, పూర్తి వివరాలు 3/2025న వెలువడిన నోటిఫికేషన్‌లో ఉన్నాయన్నారు. నోటిఫికేషన్ వివరాలు అన్ని కోర్టుల్లోనూ, జిల్లా కోర్టు వెబ్‌సైట్ //kurnoolecourts.com లో లభ్యమవుతాయని వెల్లడించారు. ఈనెల 15వ తేదీలోగా అర్హులు తమ దరఖాస్తును ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా కోర్టు కాంప్లెక్స్, కర్నూలు చిరునామాకు పంపాలన్నారు. రిజిస్టర్ పోస్టు, కొరియర్ లేదా స్వయంగా వచ్చి దరఖాస్తు అందజేయవచ్చని వివరించారు.

హలదారి అవస్థలు

■ 340సీ హైవే వెంట ఇక్కట్లు
■ కి.మీ.ల మేర తిరిగి వెళ్లాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : జాతీయ రహదారి వెంట పొలాలకు వెళ్లేందుకు అవసరమైన బాటలు నిర్మించకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. బాటకు ఇరువైపులా ఉన్న పొలాలకు వెళ్లేందుకు రహదారుల సౌకర్యం లేక రైతులు కి.మీ.ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు దిగితే 10 మీటర్ల దూరంలో ఉన్న పొలానికి 4 నుంచి 6 కి.మీ దూరం చుట్టూ తిరిగి వెళ్తున్నారు.

గార్గేయపురం సమీపంలో రైతు సొంతంగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డు

ఐదు వేల మందికి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా సమీపం నుంచి ఆత్మకూరు శివారు వరకు సుమారు 66.115 కి.మీ. మేర 340సీ నంబరు జాతీయ రహదారిని నిర్మించారు.

కల్లూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు మండలాల పరిధిలోని పొలాల మీదుగా ఏర్పాటుచేశారు.

ఆరు మండలాల పరిధిలో ఎన్‌హెచ్ వెంబడి సుమారు 30 వేల హెక్టార్ల సాగు భూమి ఉంది. జాతీయ రహదారి నిర్మాణంతో దీనిని ఆనుకుని ఉన్న 7,500 హెక్టార్లకు చెందిన సుమారు 5 వేల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

రస్తాలు మాయం

340సీ నంబరు జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా భూములు పోగొట్టుకున్న రైతులకు పరిహారం చెల్లించారు. సుమారు 750 మంది రైతులు తమ భూములను ఇవ్వాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పొలాలకు వెళ్లే రస్తాలు సైతం కనుమరుగయ్యాయి. ఎన్‌హెచ్ నిర్మాణ సమయంలో పొలాలకు వెళ్లేలా రహదారులు నిర్మించాలంటూ రైతులు గుత్తేదారులను నిలదీశారు. పనులను సైతం అడ్డుకున్నారు. తగిన చర్యలు తీసుకుంటామని అప్పట్లో వారు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిబంధనలు ఒప్పుకోవంటూ అధికారులు చేతులెత్తేశారు.

బెదిరింపులకు దిగుతున్నారు

పొలాలకు మార్గం లేకపోవడంతో ఆరు మండలాల పరిధిలో సుమారు 40 ప్రాంతాల్లో అన్నదాతలు తాత్కాలికంగా రహదారి ఏర్పాటు చేసుకున్నారు. రహదారికి ఇరువైపులా.. పొడవునా గుత్తేదారులు దిమ్మెలు ఏర్పాటు చేయగా రైతులు వీటిని తొలగించి కంకర, మట్టి వేసి చదును చేసుకుని పొలాల్లోకి రాకపోకలు సాగిస్తున్నారు. దీనిని తొలగించాల్సిందేనని గుత్తేదారులు చెబుతున్నారని అన్నదాతలు వాపోయారు. పొలాలను పోగొట్టుకుని నష్టపోవడమేకాక పొలాలకు వెళ్లేందుకు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అధికారులు, పాలకులు స్పందించాలని వారు విన్నవిస్తున్నారు.

లెక్కలేని ఖర్చులు

■ పంచాయతీ నిధులపై పర్యవేక్షణ కరవు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు అందజేస్తున్నాయి. ఈ నిధులను వివిధ అభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉంది. మండల స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోల (ఈవోఆర్డీలు) పర్యవేక్షణ కరవవడంతో పెద్దఎత్తున పక్కదారి పడుతోంది.

దొంగ బిల్లులు సృష్టించి..

రుద్రవరం గ్రామ పంచాయతీలో 2021-25లో సాధారణ నిధుల నుంచి రూ.కోటిపైగా ఖర్చు చేశారు. వాటికి బిల్లులు చూపారు. ఆ బిల్లులను డీఎల్‌పీవో తనిఖీ చేసి దుకాణదారులను విచారించగా తాము వాటిని ఇవ్వలేదని చెప్పినట్లు డీపీవోకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.

అసలైనవేనా?

- గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాల సామగ్రి, బ్లీచింగ్, సున్నం తదితర వస్తువుల కొనుగోలుకు సంబంధించి తప్పనిసరిగా బిల్లులు ఉండాలి. కొన్నింటికి బిల్లులు ఉండటం లేదు.
- కొనుగోళ్లకు సంబంధించి బిల్లులున్నాయా? కొనుగోలు, వినియోగం వివరాలు, వాటిని స్టాకు రిజిస్టరులో నమోదు చేశారా? అని మాత్రమే తాము పరిశీలిస్తామని ఆడిటర్లు నివేదికలో రాస్తున్నారు. ఆ బిల్లులు అసలైనవా, నకిలీవా, దురుద్దేశంగా సృష్టించినవా తాము పరిశీలించమని ఆడిటర్లు పేర్కొంటున్నారు.

రూ.2.13 కోట్ల దుర్వినియోగం

రుద్రవరం గ్రామ పంచాయతీలో పెద్దఎత్తున నిధులు దుర్వినియోగమయ్యాయంటూ 2024లో కొందరు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాలమేరకు తనిఖీ చేయగా రూ.2.13 కోట్ల మేర దుర్వినియోగమైనట్లు తేల్చారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్‌కు జిల్లా పంచాయతీ అధికారి నివేదిక పంపారు.

తెరపైకి బనగానపల్లి రెవెన్యూ డివిజన్

బనగానపల్లి, న్యూస్‌టుడే : బనగానపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఇదే జరిగితే ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. జిల్లాల పునర్విభజన సమయంలోనే బనగానపల్లి రెవెన్యూ డివిజన్ తెరపైకి వచ్చింది. అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చక్రం తిప్పి డోన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నారన్న విమర్శలొచ్చాయి. ప్రస్తుతం కొత్తగా బనగానపల్లి రెవెన్యూ డివిజన్‌ను కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. మంత్రి వర్గం ఉపసంఘంలో ఆయన సభ్యుడిగా ఉండటంతో రెవెన్యూ డివిజన్ తప్పనిసరిగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

స్వరూపమిలా..

బనగానపల్లి రెవెన్యూ డివిజనైతే సమీపంలోని డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల, బనగానపల్లి నియోజకవర్గంలోని అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల, బనగానపల్లి మండలాలను కలిపే అవకాశముంది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలు, పాణ్యం మండలాన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం బనగానపల్లి నియోజకవర్గంలోని అవుకు, బనగానపల్లి మండలాలు డోన్ పరిధిలోకి.. కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలు నంద్యాల ఆర్డీవో పరిధిలో ఉన్నాయి. ఫలితంగా భూ సమస్యలు పరిష్కరించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొలిమిగుండ్ల నుంచి నంద్యాల ఆర్డీవో కార్యాలయానికి 80 కి.మీ. దూరం వెళ్లాల్సి వస్తోంది. అదే బనగానపల్లి పరిధిలోకి వస్తే 40 కి.మీ.లోపే అవుతుంది.

డోన్ ఎటువైపు ఉంటుందో

డోన్ నియోజకవర్గం.. కర్నూలు జిల్లాలో కలిస్తే బనగానపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటవడం ఖాయంగా కనిపిస్తోంది. నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో కలపాలన్న ప్రతిపాదనను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం డోన్ వాసులు నంద్యాల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వ్యయప్రయాసలు పడుతున్నారు. 45 కి.మీ. దూరంలో ఉన్న కర్నూలు కాదని 70 కి.మీ.కుపైగా దూరంలో ఉన్న నంద్యాల వెళ్లాల్సి వస్తోంది. డోన్ వాసులకు మొదటి నుంచి కర్నూలుతోనే అవినాభావ సంబంధాలున్నాయి. నంద్యాల జిల్లాలో కలిపినప్పుడు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో డోన్ కర్నూలులో కలిస్తే బనగానపల్లి రెవెన్యూ డివిజన్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

పుష్కర కాలం దాటినా.. ఏదీ పరిష్కారం

మండల సమీపంలోని కొత్తపేట- తెర్నేకల్ రహదారిలో కల్వర్టు శిథిలావస్థకు చేరి 13 ఏళ్లు గడిచింది. ప్రస్తుతం ఇది పూర్తిగా నేలమట్టమైంది. ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరమని తెలిసినా.. వాహనాలు, ద్విచక్రవాహనాలు అలానే రాకపోకలు సాగిస్తున్నారు. ఎమ్మిగనూరు, తెర్నేకల్ ప్రాంతాలకు వెళ్లేవారు ఈ దారి నుంచే వెళ్తుంటారు. రైతులు తమ పంట దిగుబడులను ఇళ్లకు తరలించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, దేవనకొండ

ఆధ్యాత్మిక వాడ.. రవ్వలకొండ

బనగానపల్లి పట్టణ శివారులోని రవ్వలకొండ ఆధ్యాత్మిక క్షేత్రంగా పర్యాటకులను, భక్తులను ఆకర్షిస్తోంది. కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడయాడిన కేంద్రమే కాకుండా ఇక్కడి గుహల్లో ఆయన కాలజ్ఞానం రచించినట్లు స్థానికులు చెబుతారు. ఇక్కడి గుహలు, గుడులు ఆధ్యాత్మికతకు ఆలవాలంగా నిలుస్తున్నాయి. రోజుకు 300-500 వరకు భక్తులు వస్తుంటారు. యాత్రికులు ఇబ్బందులు పడకుండా నిత్యాన్నదాన సత్రంతో పాటు తాగునీటి వసతి సౌకర్యాలున్నాయి. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, గోశాల తదితరాలు చూడవచ్చు. గుహల పొడవు దాదాపుగా 300 మీటర్లు ఉంటుంది. కార్తిక మాసం నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. రవ్వలకొండను మరింతగా మెరుగుపరిచి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం రచించిన ప్రదేశం

గుహలో స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

దెబ్బతిన్న వంతెన.. నరక యాతన

సంజామల శివారులోని పాలేరు వాగుపై 20 ఏళ్ల కింద నిర్మించిన లోలెవెల్ వంతెన ప్రమాదకరంగా మారింది. రెండు మూడేళ్లుగా వాగు ఉద్ధృతికి పూర్తిగా దెబ్బతింది. ఈ దారి గుండా కోవెలకుంట్ల, మాయలూరు, అల్లూరు గ్రామాలకు నిత్యం వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇదే మార్గంలో అక్టోబరు 31న అక్కంపల్లెకు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ వాగు ఉద్ధృతికి కొట్టుకుని పోయి మృతి చెందారు. అధికారులు స్పందించి వంతెన స్థాయి పెంచి నిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంజామల

విద్యాభివృద్ధిలో నిజాయతీగా పనిచేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి నిజాయతీగా పనిచేయాలని కడప ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జి.శామ్యూల్ పేర్కొన్నారు. స్థానిక నేషనల్ పీజీ కళాశాలలో గురువారం జిల్లాలోని మండల విద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ.. ఎంఈవోలు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరుపై నివేదికలు ఇవ్వాలన్నారు. డీఈవో జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు సమన్వయకర్త ప్రేమంత్‌కుమార్, విలీన విద్య ప్రాజెక్టు డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ డీఈవోలు శంకరప్రసాద్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌జేడీ శామ్యూల్

కర్ర చేతపట్టి.. విజయాలు కొల్లగొట్టి

◆ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: హాకీ స్టిక్ పట్టుకొని మైదానంలో దిగారంటే చాలు.. ప్రత్యర్థులను బోల్తా కొట్టించి, బంతిని గోల్ వైపు పరుగెత్తిస్తారు. తమ జట్టు విజయానికి బాటలు వేస్తారు ఆదోని పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన హాకీ క్రీడాకారులు ప్రత్యేకతను చాటుతున్నారు. ఓ వైపు చదువుతూనే మరో వైపు హాకీ క్రీడలపై ఆసక్తి పెంచుకొని పాఠశాల కోచ్ నర్సన్న వద్ద శిక్షణ పొందుతున్నారు. ఇటీవల కర్నూలు నగరంలో జరిగిన అండర్-14, అండర్-17 రాష్ట్ర స్థాయి ఎంపికలో ఆదోనికి చెందిన హాకీ క్రీడాకారులు ప్రతిభ చాటి పోటీలకు సై అంటున్నారు.

జట్టులో ఉంటే హర్షం

ఆదోని పట్టణంలోని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బి.శేఖన్న, బి.హేమావతి దంపతుల కుమార్తె బి.హర్షప్రియ కష్టపడి చదువుతూనే హాకీ క్రీడపై ఇష్టంతో సాధన చేస్తోంది. హాకీ మైదానంలో లెఫ్ట్ ఇన్ పొజిషన్ క్రీడాకారిణిగా రాణిస్తూ.. తనకు ఎవరూ సాటిలేరని నిరూపిస్తోంది. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రోజూ సాధన చేస్తోంది. అండర్-17 జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొననుంది.

గెలుపు పాటకు చరణం

ఆదోని పట్టణంలో నివాసం ఉంటున్న ఆస్పరి పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సి.శ్రీనివాసులు, సుశీల దంపతుల కుమారుడు సి.చరణ్ సాయి హాకీ క్రీడలో తన ప్రత్యేకత చాటుకుంటున్నాడు. మైదానంలో బ్యాక్ ఇన్ పొజిషన్‌లో నిలబడి.. ప్రత్యర్థులకు అడ్డుగోడలా మారుతున్నాడు. ప్రత్యర్థులు బంతిని గోల్‌లోకి నెట్టేందుకు ప్రయత్నిస్తే.. క్రీడాకారుడు చరణ్‌సాయి బ్యాక్ ఇన్‌లో ప్రత్యర్థి క్రీడాకారులు ముందుకెళ్లకుండా బంతిని అడ్డుకుంటూ జట్టు విజయానికి కృషి చేస్తాడు. తన క్రీడా ప్రతిభతో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. తిరుపతిలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న అండర్-14 హాకీ క్రీడా పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని నంద్యాల జిల్లా భాజపా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు పిలుపునిచ్చారు. పట్టణంలో డోన్ నియోజకవర్గ బాధ్యులు సందు రమణ, జిల్లా కార్యదర్శి నాగమోహన్ అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేయాలని, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కష్టపడి పని చేసే వారికే టిక్కెట్ వచ్చే అవకాశం ఉంటుంది. సమస్యల పట్ల అవగాహన, ప్రజలతో మమేకమై ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. స్వదేశీ వస్తువులను కొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలని, కార్యకర్తల సంఖ్యను పెంచడానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, మధు మోహన్‌రెడ్డి, ధర్మారెడ్డి, కౌశిక్, హరి, విష్ణుమోహన్ పాల్గొన్నారు.

నాయకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అభిరుచి మధు

ఆ సెలవులకు బదులుగా నాలుగు పని దినాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పీఎం కార్యక్రమం, తుపాను నేపథ్యంలో గతనెల 15, 16, 28, 29 తేదీలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆ సెలవులకు బదులుగా ఈనెల 8, డిసెంబరు 13, జనవరి 25, ఫిబ్రవరి 14వ తేదీల్లో పనిదినాలుగా నిర్వహించాల్సి ఉంటుందని ఆయన గురువారం పేర్కొన్నారు. ఈ మేరకు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులకు తెలిపినట్లు వివరించారు.

బాధితుల బ్యాంకు ఖాతాలపై విచారణ

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడులో 'వెల్త్ అండ్ హెల్త్ సొల్యూషన్స్' బాధితుల బ్యాంకు ఖాతాలపై ఆయా బ్యాంకుల్లో పోలీసుల విచారణ మొదలైంది. ఆళ్లగడ్డ సీఐ మురళీధర్‌రెడ్డి, ఎస్సై రామిరెడ్డి గురువారం స్థానిక యూనియన్ బ్యాంకులో బాధితుల ఖాతాల్లో డబ్బులు ఎంత మొత్తం జమ చేశారో వివరాలు సేకరిస్తున్నారు. వ్యక్తిగత ఖాతాల్లో రూ.40 వేల జీతం ఎన్ని నెలలుగా జమ చేశారన్న వివరాలపై ఆరా తీస్తున్నారు. బాధితులు అధిక సంఖ్యలో ఉండటంతో ఎక్కువ రోజులు సమయం పడుతుందని పోలీసులు చెబుతున్నారు.

బ్యాంకు ఖాతాలను పరిశీలిస్తున్న ఎస్సై రామిరెడ్డి, సిబ్బంది

కొనుగోలు కేంద్రాలు నిర్ణీత సమయంలో ఏర్పాటు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్ణీత సమయానికి ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆదేశించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం ధాన్యం కొనుగోలు కార్యకలాపాలపై సమావేశం నిర్వహించారు. గ్రేడ్-ఏ రకం వరికి క్వింటాకు రూ.2389, సాధారణ రకం వరికి రూ.2369 చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, తడిమాపు యంత్రాలు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలన్నారు.

సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్యం అందించాలని నంద్యాల డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ సూచించారు. మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది విధులు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలు, రోగుల ఓపీ వంటి వివరాలు తెలుసుకున్నారు. ఇదే సమయంలో కస్తూరిబా గాంధీ వసతిగృహం విద్యార్థినులు ఆసుపత్రికి రావడంతో వారి ఆరోగ్యం, ఆహారం, విద్యావిషయాలపై ఆరా తీశారు. ఆసుపత్రి వైద్యులు భగవాన్‌దాస్, వేణుకార్తికేయ, ఎంపీహెచ్‌ఈవో బీసీ హుస్సేన్‌రెడ్డి, పీహెచ్‌ఎన్ అమీనాబీ, ఎగువశ్రేణి సహాయకులు శివతో వైద్యసేవలు, ఉద్యోగ విధానాలు అడిగి తెలుసుకున్నారు.

ఆసుపత్రిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

కార్యనిర్వాహక ఇంజినీరు (వ్యవసాయ మార్కెటింగ్) వారి కార్యాలయము, కడప
ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు
టి.నో.నం. 03/ఇఇ(ఎం)/కెడిపి/2025-26 తేదీ: 06.11.2025
కార్యనిర్వాహక ఇంజనీరు (వ్యవసాయ మార్కెటింగ్), కడప డివిజన్ వారు నంద్యాల జిల్లా నందు పాణ్యం మార్కెట్ యార్డ్‌లో అభివృద్ధి పనులకు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైను ద్వారా టెండర్లు కోరుచున్నారు. మిగతా వివరములకు https://tender.apeprocurement.gov.in/ మీద సంప్రదించగలరు. మరియు కార్యాలయ వేళలలో ఫోన్ నెం. 9182361172ని సంప్రదించగలరు.
సం/- (కె.సుబ్బారెడ్డి), కార్యనిర్వాహక ఇంజినీరు, పూ.అ.భా. (వ్యవసాయ మార్కెటింగ్), కడప.

రేషనలైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్వో, ఏఈఆర్వోలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం రేషనలైజేషన్ ప్రక్రియపై ఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధ్రువీకరించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పున:పరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని, 2 కి.మీలకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 1629 కేంద్రాలు ఉండగా శ్రీశైలంలో నాలుగు, బనగానపల్లిలో ఒక కేంద్రాన్ని మార్చడం జరిగిందన్నారు. 36 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదనలు అందాయన్నారు. డీఆర్వో రామునాయక్, ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, వివిధ పార్టీల ప్రతినిధులు రియాజ్‌బాషా, సాయిరాంరెడ్డి, ప్రసాదరెడ్డి, శివరామిరెడ్డి, చంద్రశేఖర్, నరసింహులు, శ్రీనివాసులు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ రాజకుమారి

రెండో రోజు కొనసాగిన తనిఖీలు

☛ రూ.100 విలువైన 103 స్టాంపు పేపర్లు మాయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాలు జరిగాయని అనిశా డీఎస్పీ సోమన్న అన్నారు. కార్యాలయంలో రెండో రోజు కూడా సోదాలు కొనసాగాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 103 స్టాంపు కాగితాలు(ఒక్కోదాని విలువ రూ.100) రికార్డుల్లో నమోదు కాలేదన్నారు. రిజిస్టర్‌లో నమోదు కాని స్టాంపులు భవిష్యత్తులో దుర్వినియోగమయ్యే అవకాశం ఉన్నాయన్నారు. సీనియర్ సహాయకుడు అనిల్, దస్తావేజు లేఖరుల మధ్య ఆన్‌లైన్‌లో డబ్బు మార్పిడి జరిగినట్లు గుర్తించామన్నారు.

తనిఖీలు చేస్తున్న అనిశా అధికారులు

లోతుగా విచారణ

నిషేధిత భూములను రిజిస్టర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీనిపై ఇంకా లోతుగా విచారణ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జరిపిన తనిఖీల్లోని లోపాల, అక్రమాలను బట్టి క్రిమినల్ కేసు నమోదు చేయాలా.. శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలా.. అనే అంశాలను ఒక నిర్ణయానికి వస్తామన్నారు. సబ్ రిజిస్ట్రార్‌పై వస్తున్న ఆరోపణలను సైతం విచారిస్తామన్నారు. అవసరమైతే ఆయన ఇంట్లోనూ తనిఖీ చేస్తామన్నారు. ఆళ్లగడ్డలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అక్రమాలపై లోతుగా విచారిస్తామన్నారు. కొందరు బాధితులు నేరుగా వచ్చి లంచాలు ఇస్తేనే పని చేస్తున్నారన్న ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. కార్యాలయంలో సోదాలు పూర్తి కాలేదని, ఇంకా కొనసాగుతాయని డీఎస్పీ అన్నారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పీజీఆర్‌ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆర్డీవో నాగజ్యోతి అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో గురువారం రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో ప్రజాసేవలను పారదర్శకంగా అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం రామాపురంలో జరుగుతున్న రీసర్వే సమస్యల గురించి తెలుసుకున్నారు. కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. తహసీల్దారు పద్మావతి, ఉప తహసీల్దారు శ్రీనివాసులు, మండల సర్వేయర్ నాగప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

ప్రభుత్వ వైద్య కళాశాలలో పరిశోధనలు జరగాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలో పలు వ్యాధులపై పరిశోధనలు జరగాలని డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.చంద్రశేఖర్ అన్నారు. నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. కళాశాలలో హెచ్‌వోడీలను అడిగి పీజీ సీట్ల, ఎంబీబీఎస్ సీట్లపై ఆరా తీశారు. అనంతరం హెచ్‌వోడీలతో సమావేశం నిర్వహించి, కళాశాలలో వసతుల గురించి తెలుసుకున్నారు. వసతులు, ల్యాబ్‌లు, వైద్య పరికరాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. అకాడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. రాష్ట్రంలో పరిశోధనల్లో ప్రతిభ కనబరిచిన ప్రొఫెసర్లు, మెడికల్ విద్యార్థులకు అత్యుత్తమ పురస్కారాలు ప్రకటించనున్నట్లు చెప్పారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, హెచ్‌వోడీలు డా.మదన్ సూదన్, డా.రాజశేఖర్, డా.జిలానీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపకులపతి డా.చంద్రశేఖర్

ఈవో నియామకంపై దోబూచులాట

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గడిగరేవుల గ్రూపు టెంపుల్ ఈవో నియామకంపై దోబూచులాట జరిగింది. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న రామానుజన్ అక్టోబరు 31న ఉద్యోగ విరమణ చేశారు. ఈ స్థానంలో కోవెలకుంట్ల గ్రూపు టెంపుల్ ఈవో చంద్రుడికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకానికి సంబంధించి నంద్యాలకు చెందిన ఓ నేత సిఫార్సు చేశారు. గడిగరేవుల గ్రూప్ టెంపుల్ కింద భోగేశ్వరం, ప్రథమ నందీశ్వరస్వామి ఆలయం, సూర్యనంది ఆలయాలు ఉన్నాయి. చంద్రుడు కొద్ది రోజుల కిందటే బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంపై ఆశలు పెంచుకున్న కర్నూలు జిల్లా ఓర్వకల్లు గ్రూప్ టెంపుల్ రెగ్యులర్ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తనదైన స్థాయిలో పావులు కదిపారు. గడివేముల మండలానికి చెందిన ఓ నాయకుడితో అమరావతి స్థాయిలో చక్రం తిప్పారు. పాణ్యానికి చెందిన ఓ నేత సిఫార్సు చేయడంతో చంద్రుడును తప్పించి చంద్రశేఖర్‌రెడ్డిని గడిగరేవుల గ్రూప్ టెంపుల గ్రేడ్-2 ఈవోగా నియమిస్తూ దేవాదాయ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ స్థానానికి పోటీపడిన ఇద్దరూ గ్రేడు-2 ఈవోలే కాగా.. వారిద్దరూ అదనపు బాధ్యతల కోసం ఆతృత పడ్డారు. తొలుత నియమించిన చంద్రుడును తప్పించి చంద్రశేఖరరెడ్డిని నియమించడం దేవాదాయ శాఖలో చర్చనీయాంశంగా మారింది. బాధ్యతలు చేపట్టిన మూడు రోజులకే తప్పించడంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

పాణ్యంలో 51.2 మి.మీ. వర్షపాతం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు మోస్తరు వర్షం కురిసింది. పాణ్యంలో అత్యధికంగా 51.2 మి.మీ.గా నమోదైంది. శ్రీశైలం 39.2, బనగానపల్లి 27.0, నంద్యాల అర్బన్ 23, నంద్యాల రూరల్ 19.8, గోస్పాడు 18.4, బండిఆత్మకూరు 9.8, గడివేములలో 8.2 మి.మీ. పడింది.

మల్లన్నసేవలో సినీనటులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారం మాజీ మంత్రి ఆర్.కె.రోజా, నటి రవళి దర్శించుకున్నారు. వారు శ్రీస్వామివారి స్పర్శ దర్శనం చేసుకొని, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. దర్శనం తర్వాత రవళి పర్యాటక శాఖ రోప్‌వేలో వెళ్లి పాతాళగంగను సందర్శించారు.

రవళి

విజయ డెయిరీ ఛైర్మన్‌పై కేసు నమోదు

ఈనాడు, నంద్యాల: నంద్యాలలోని విజయ డెయిరీ ఛైర్మన్, ఎండీ, ఆడిటర్‌పై శిరివెళ్ల పోలీసు స్టేషన్‌లో పలు కేసులు నమోదయ్యాయి. శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన విజయ పాల సేకరణదారుల సహకార సంఘం అధ్యక్షురాలు మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఛైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎండీ ప్రదీప్‌కుమార్, ఆడిటర్ సుబ్రహ్మణ్యంపై భారత న్యాయ సంహిత సెక్షన్ 105(మోసం)తోపాటు మరో రెండు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పాల సంఘం నిధులను గోల్‌మాల్ చేసి అక్రమంగా లబ్ధిపొందారని, వచ్చే డెయిరీ ఎన్నికల్లో ఎస్వీ జగన్ ప్యానెల్‌కే ఓటు వేయాలని, లేకపోతే సభ్యత్వం రద్దు చేస్తామని ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి బెదిరించారని మల్లేశ్వరి శిరివెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శిరివెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

దొర్నిపాడు, చాగలమర్రిలోనూ..

విజయ డెయిరీ ఛైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎండీ ప్రదీప్‌కుమార్, ఆడిటర్ సుబ్రహ్మణ్యంపై దొర్నిపాడు, చాగలమర్రి పోలీసు స్టేషన్లలో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. చాకరాజువేముల గ్రామానికి చెందిన మహమ్మద్‌హుస్సేన్ అనే వ్యక్తి తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తామని రూ.5లక్షలు తీసుకుని మోసం చేశారన్నారు. ఇంట్లోకి ప్రవేశించి గాయపరిచారంటూ ముత్యాలపాడు గ్రామానికి చెందిన రమణారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

టోల్‌గేటు టిక్కెట్ల అక్రమాలపై ఏసీబీ విచారణ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానంలో 2018లో టోల్‌గేటు టిక్కెట్ల అక్రమాలపై ఏసీబీ విచారణ కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా అప్పట్లో టోల్‌గేటులో ఒప్పంద ఉద్యోగిగా పనిచేసిన వ్యక్తి శుక్రవారం కర్నూలులో ఏసీబీ డీఎస్పీ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశాలు వచ్చాయి. కేసుపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం నబీనగర్‌కు చెందిన వివాహిత షేక్.కరీమున్నీసా(27) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. నబీనగర్‌కు చెందిన షేక్.హుసేన్, భార్య షేక్.కరీమున్నీసాలు పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో కరీమున్నీసా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుడిగట్టు జలవిద్యుత్తు కేంద్రంలో స్వల్ప పేలుడు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం డ్యాం కుడిగట్టు జలవిద్యుత్తు కేంద్రంలో గురువారం సాయంత్రం చిన్నపాటి పేలుడు సంభవించింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉండే 'లైటినింగ్ అరెస్టర్(ఎల్ఏ)' పేలడంతో దానికి సమీపంలో ఉన్న ఒప్పంద ఉద్యోగికి గాయాలయ్యాయి. దీంతో విద్యుత్తు కేంద్రం అధికారులు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లగా మూడు కుట్లు వేశారు. ప్రాణాపాయం లేదని చెప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అధిక విద్యుత్తు వచ్చినప్పుడు ఎల్ఏ పేలిపోతుందని, ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదానికి గురికాకుండా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఎల్ఏ పేలిన కారణంగానే ట్రాన్స్‌ఫార్మర్లు సురక్షితంగా ఉన్నాయని, లేకుంటే ఇబ్బందులు తలెత్తేవని వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT (CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏనీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

TO LET

3BHK House for Rent Near NCC Canteen Dinnedevarapadu Road Rent: 12500/month. Ph: 8105084843 Kurnool -2

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes mahesh-pvcpipes@gmail.com.

సుగంధిక ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ & టెలీకాలర్స్ (F) కావలెను. మంచి జీతం + కమీషన్ కలదు. సంప్ర: 70757 09669.

హోటల్ నందు పనిచేయుటకు నాన్ వెజ్ వంట మాస్టర్, సప్లయర్ & క్లీనింగ్ పనివారు కావలెను. మాస్టర్ జీతం: 22 వేలు - 27 వేల వరకు అనుభవాన్ని బట్టి. సెల్: 84980 66082.

పిండి వంటలలో అనుభవము కలిగిన మహిళలకు మా యొక్క స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అవకాశం కలదు. ✆ 85550 07342, 97006 87058.

నంద్యాల జిల్లా బనగానపల్లె సెప్రు హైస్కూల్ నందు ప్రైమరి, మిడిల్, హైస్కూల్ సెక్షన్లకు బోధించుటకు అన్ని సబ్జెక్టులకు రెసిడెన్షియల్ మరియు డే స్కాలర్ స్టాఫ్, రికార్డ్ అసిస్టెంట్, క్లర్కులు, పిఈటిలు, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు, ఆయాలు, సెక్యూరిటీ, అటెండర్లు కావలెను. ✆ 63020 26495/ 95501 31444, 94410 56875.

SECURITY GUARDS

నంద్యాల పట్టణంలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. Ph: 80088 00542 / 99590 78268.

EENADU THE Ec WAY CLASSIFIEDS అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ధాన్యాన్ని పరిశీలిస్తున్న రాజశేఖర్

నందికొట్కూరు (గ్రామీణం): మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. బిజినవేముల గ్రామంలో గురువారం రైతులు ఆరబెట్టిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే ఆందోళనలు చేపడతామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తాం

నంద్యాల పట్టణం: మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సబీహా పర్వీన్ తెలిపారు. డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఈనెల 11న నిర్వహించే వేడుకలపై ఆమె గురువారం తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌తో వివరించారు. ఆజాద్ జీవిత చరిత్రపై మూడు భాషల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90143 09024 నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: నంద్యాల పట్టణంలోని బొగ్గులైన్‌లో కాల్వలు వ్యర్థాలతో నిండిపోయాయి. వెంటనే తొలగించాలి. - భరణి, స్థానికుడు

?: కోటవీధిలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. మురుగుతో ఇబ్బందులు పడుతున్నాం. - శ్రీవాణి, స్థానికురాలు

?: శ్యామనగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. బయటకెళ్లాలంటే భయంగా ఉంది. - రంగా, స్థానికుడు

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేస్తాం. మురుగును తొలగిస్తాం. కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: సంతమార్కెట్ ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో పూడిక, వ్యర్థాలు తొలగించి పక్కనే వేశారు. వ్యర్థాలు తొలగించకపోవడంతో మళ్లీ కాల్వలోకి చేరుతున్నాయి. - రహంతుల్లా, స్థానికుడు.

✔: క్షేత్రస్థాయిలో పరిశీలించి, వ్యర్థాలు తొలగిస్తాం. - జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: గరీబ్‌నగర్‌లో ప్రాథమిక పాఠశాల పక్కన వీధి దీపం వెలగడం లేదు. పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయి. - భాషా, స్థానికుడు.

✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. -సౌరీబాషా, పురపాలక ఏఈ.

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: బీసీ కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నాం. - రమణ.

✔: మరికొన్ని కాలనీల్లోనూ వీధి దీపాలు మరమ్మతులు గుర్తించాం. సర్పంచితో మాట్లాడి కొత్తవి ఏర్పాటు చేస్తాం. - కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి

?: మిడుతూరులో వనరుల కేంద్రం పక్కనే ఉన్న నూతన అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ముళ్లకంపలు అల్లుకున్నాయి. - శేషు, మిడుతూరు

✔: అధికారులతో మాట్లాడి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, కంపచెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చిత్రలేఖనంతో సృజనాత్మకతకు పదును

బహుమతులు అందుకున్న విజేతలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనకు పదును పెడితే భవిష్యత్తులో మంచి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని కళాశాల అధినేత డా. ఎస్. ఇంతియాజ్ అహమ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని నేషనల్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన శ్రావణ్, లిఖితబాయి, సాయియోగ్యశ్రీలకు కళాశాల అధినేతతో పాటు ప్రిన్సిపల్ వేణుగోపాల్ బహుమలు అందజేశారు.

కల్వర్టుల కలవరం

☛ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో కల్వర్టులు, కాల్వలు ప్రమాదకరంగా మారాయి. వాటిపైన కప్పిన సిమెంటు పలకలు కొన్నిచోట్ల లేవు. ఉన్నా.. మధ్యలో విరిగిపోయాయి. మరికొన్ని కుంగిపోయాయి. మరమ్మతులు చేయడం లేదు. వీటిపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

• సాయిబాబానగర్ రోడ్డులో బాబుల్‌రెడ్డి బిల్డింగు కూడలి నుంచి సాధికనగర్ వెళ్లే దారిలో కల్వర్టుపై ఏర్పాటు చేసిన పలకలు కొన్నింటిని తొలగించారు. దీన్ని గమనించకుండా పలువురు గాయపడ్డారు.

• జగజ్జననీనగర్‌లోని దేవాలయం ఎదురుగా సందు చివర కల్వర్టు వద్ద గుంత ఏర్పడింది. వాటిలో పెద్ద పెద్ద కంకర రాళ్లు వేశారు. సిమెంటు వేసి పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

• బొమ్మలసత్రం మార్కెట్ యార్డు కార్యాలయం పక్క సందులో కల్వర్టుపై నుంచి మురుగు పారుతోంది. కల్వర్టు ఎత్తు పెంచి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

• ఎస్పీ కార్యాలయం నుంచి కాంతినగర్‌కు వెళ్లే దారిలో కల్వర్టులు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుపై పూర్తిగా నిర్మించకపోవడంతో మలుపుల్లో కల్వర్టు పక్కన సందులో ఉన్న కాల్వలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

• గోపాల్‌నగర్ నుంచి సాయిబాబానగర్‌కు వెళ్లే దారిలో కల్వర్టుపై సిమెంటు దిమ్మెలు ఒరిగిపోయాయి. ఎప్పుడైనా విరిగిపోయి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సాయిబాబానగర్ నుంచి సాధికనగర్ వెళ్లే దారిలో ప్రమాదకరంగా కల్వర్టు

పరిశీలన

ప్రమాదకరంగా రాకపోకలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పలుచోట్ల కల్వర్టు కష్టాలు ఎదుర్కొంటున్నారు. రెండు సిమెంటు రహదారులు నిర్మించిన తర్వాత కల్వర్టులు నిర్మించకపోవడంతో ఈ మార్గాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అర్బన్‌కాలనీ, వెంగళరెడ్డినగర్, ఎస్సీకాలనీ, ఏకలవ్యనగర్, స్వరాజ్‌నగర్, ఇందిరానగర్, జిల్లా వీధుల్లో ఈ సమస్య అధికంగా ఉంది.

• ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు నుంచి పంచాయతీ బోర్డు కార్యాలయ నివాస ప్రాంతాలకు, స్వరాజ్‌నగర్‌కు వెళ్లే రెండు మార్గాలు ప్రమాదకరంగా ఉన్నాయి. రెండేళ్ల క్రితం నూతనంగా సిమెంటు రహదారి నిర్మించి కల్వర్టు నిర్మించకపోవడంతో వాహనదారులు వెళ్లడం లేదు. రోజూ వందల సంఖ్యలో జనం ప్రయాణిస్తుంటారు. తప్పనిసరిగా వెళ్లాల్సిన వారు చిన్న బండలు ఏర్పాటు చేసుకుని వెళ్తున్నారు.

• ఎస్సీపాలెం మార్గంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పంట పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు వందల సంఖ్యలో వెళ్లాల్సి ఉంది. రోడ్డు వేసే సమయంలో మురుగు వెళ్లేందుకు ఖాళీ స్థలం వదిలేసి కల్వర్టు నిర్మించలేదు. విద్యార్థులు, మహిళలు, ద్విచక్ర వాహనదారులు దీన్ని దాటానికి అవస్థలు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

స్వరాజ్‌నగర్‌లో కల్వర్టుపై వేసిన బండలు

వర్షం నీరు.. కదలక బేజారు

కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నంద్యాల శివారులోని నందమూరినగర్ జడ్పీహైస్కూల్ ఆవరణలో మోకాళ్లలోతు నీరు నిల్వ ఉంటుంది. దుర్వాసన వెదజల్లుతోంది. విషపురుగులు సంచరిస్తున్నాయి. కాలువలు లేకపోవడంతో నీరు అక్కడే నిలిచిపోతుంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సీసీ దారి.. ఇబ్బందిగా మారి

నందికొట్కూరు పురపాలక పరిధిలోని సీసీ రహదారులు వర్షానికి దెబ్బతిన్నాయి. హాజీనగర్, ఆసుపత్రి రహదారుల్లో పగుళ్లు వచ్చాయి. దీంతో ద్విచక్రవాహనాలు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. అధికారులు, పాలకులు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

పాత దిమ్మె శిథిలం.. ప్రమాదకరం

పట్టణంలో వ్యవసాయశాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రిక ఏర్పాటు చేసినా పాత దిమ్మె మురుగు కాల్వను ఆనుకుని ఉండటంతో ఆధారం ప్రాంతం కుంగిపోయి గోడలు శిథిలమయ్యాయి. ఆధారం బలంగా లేకపోవడంతో నియంత్రిక దిమ్మె ఒకవైపునకు ఒరిగింది. వర్షాలకు ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉంది. పాత దిమ్మె స్థానంలో కొత్త దిమ్మె ఏర్పాటు చేసినా నియంత్రికను మార్చడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

ఆటోడ్రైవర్ నిజాయతీ.. 12 తులాల బంగారం అప్పగింత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విలువైన ఆభరణాలున్న సూట్ కేసును బాధితులకు అందజేసి నిజాయతీ చాటిన ఆటోడ్రైవర్‌ను అనంతపురం పోలీసులు సన్మానించారు. నంద్యాల పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం, లక్ష్మి, ఆమె కుమారుడు ఈనెల 1న అనంతపురానికి వచ్చారు. నంద్యాల నుంచి బస్సులో వచ్చి తాడిపత్రి బస్టాపులో దిగారు. ఆటో బాడుగకు మాట్లాడుకుని మారుతీనగర్‌కి వెళ్లారు. ఆటో దిగి సూట్‌కేసు మరిచిపోయి వెళ్లిపోయారు. ఆలస్యంగా గమనించిన బాధితులు గాలించినా ఆచూకీ లభించలేదు. కాసేపటికి ఆటోలో సూట్‌కేసు ఉన్నట్లు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ గమనించాడు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించాడు. సీఐ వెంకటేశ్వర్లు సూటుకేస్ తెరిచి చూడగా 12 తులాల బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. సూటుకేస్ పోగొట్టుకున్న బాధితులు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడి సీఐ సూచనతో తిరిగి వన్‌టౌన్‌కు వెళ్లారు. అక్కడ సూట్‌కేస్‌ను బాధితులకు అందజేశారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలిస్తున్న పరమేశ్వర్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గిరిజన గూడేల్లో చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రోగ్రామింగ్ అధికారి పరమేశ్వర్ అన్నారు. ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు పీహెచ్‌సీ, పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. మందుల స్టాక్, రికార్డులు పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

బుక్కాపురం(మహానంది): ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడిన వడ్డె చలపతి కుటుంబానికి మండల జనసేన నాయకులు గురువారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఆ కుటుంబానికి 2 నెలలకు సరిపడా వస్తువులను అందజేశారు.

గాజులపల్లె(మహానంది): గాజులపల్లె గ్రామంలోని క్రీస్తుజ్యోతి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ సిధిన్ శామ్యూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై 'డ్రగ్స్ వద్దుబ్రో' అని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈగల్ టీమ్ సభ్యులు మనోహర్, ప్రసాద్ పాల్గొన్నారు.

గాజులపల్లెఆర్.ఎస్(మహానంది): గాజులపల్లెఆర్.ఎస్. గ్రామంలోని 100 చెంచు కుటుంబాలకు, మరో 100 నిరుపేద కుటుంబాల వారికి దోమతెరలను పంపిణీ చేశారు. మండల తెదేపా బీసీ సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాసులు సొంత ఖర్చులతో దోమతెరలను పంపిణీ చేశారు.

ఆత్మకూరు: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం పట్టణ మండల కార్యదర్శులు రణధీర్, సుధాకర్, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

పాణ్యం గ్రామీణం: ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాల వద్ద యూటర్న్ తీసుకుంటున్న గ్యాస్ సిలిండర్ల లోడ్ లారీని వెనుక నుంచి నంద్యాల వైపు ఎర్రమట్టి లోడ్‌తో వెళ్తున్న టిప్పరు ఢీ కొట్టింది. గాయపడిన లారీ డ్రైవర్‌ను నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

ఆత్మకూరు: వెలగమాను నుంచి కొత్త రామాపురం వెళ్లే రస్తాలో బ్రిడ్జిని నిర్మించాలని సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు సుధాకర్, రణధీర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తిరుపాలమ్మకు వినతిపత్రం అందజేశారు.

నంద్యాల రైతునగరం: ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన సబ్సిడీ కొందరు లబ్ధిదారులకు జమకావడం లేదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సబ్సిడీ అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి అన్నారు.

నంద్యాల గాంధీచౌక్: పట్టణంలోని ప్రథమనంది ఆలయంలో ప్రథమనందీశ్వరునికి పాణ్యం తహసీల్దారు నరేంద్రకుమార్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా, ఆర్ఐ రాము ప్రత్యేక పూజలు చేశారు. కార్తీమాస ఉత్సవ కమిటీ, దేవస్థాన అన్నదాన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వెలుగోడు: పట్టణంలోని నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారిలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలకు జరిమానాలు వేసినట్లు చెప్పారు.

వెలుగోడు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండులో ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

వెలుగోడు: వెలుగోడు మేజర్ పంచాయతీకి సంబంధించిన ఇంటిపన్నులు, కుళాయి పన్నులను నూతనంగా ప్రవేశపెట్టిన స్వర్ణపంచాయతీలో ఆన్‌లైన్ చెల్లింపులు చేసుకోవచ్చని ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి తెలిపారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తిరుపాలమ్మ అధ్యక్షతన గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఎంపీపీ తిరుపాలమ్మ, అధికారులు

ఎంపీపీ తిరుపాలమ్మ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎంపీడీఓ నాగేంద్రుడు మాట్లాడుతూ..నీటి నిల్వలు, మురుగు కాల్వల్లో దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ఏడీఏ హేమలత మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో రైతులకు సరిపడా మందులు, ఎరువులు సబ్సిడీపై అందజేశామన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ పక్కీరయ్య స్పష్టం చేశారు. బైర్లూటి సర్పంచి గురువమ్మ తమకు విత్తనాలు, మందులు సరఫరా చేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

పాములపాడు, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాల, వసతి గృహాల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయిలో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. పాములపాడులో ఆదర్శ పాఠశాల, వసతి గృహాల్లో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. కరోనా కష్టకాలంలో పని చేసిన సిబ్బంది వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

గడివేముల, న్యూస్‌టుడే: పది పరీక్షల్లో

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న సాజిష్ గంగాధర్ కురుప్

ఉత్తమ ఫలితాలు సాధించాలని జిందాల్ పరిశ్రమ హెడ్ సాజిష్ గంగాధర్ కురుప్ అన్నారు. గడివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. గడివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు గడిగరేవుల, కరిమద్దెల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు చెందిన 560 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించారు. సీఎస్ఆర్ అధికారి వంశీకృష్ణ, సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ శిక్షణ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలికల జట్టుకు పాణ్యం విజయానికేతన్ పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగిసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఎంఈవో 2 సుబ్రహ్మణ్యం తెలిపారు. బాలికల కబడ్డీ జట్టు క్రీడాకారులకు గురువారం నంద్యాలకు చెందిన వసుందరాదేవి క్రీడాదుస్తులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 7నుంచి 9వ తేదీ వరకు పులివెందులలో నిర్వహించే అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. 14 మంది బాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేసుకొని ఐదు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. పాములపాడు ఆదర్శ, కేజీబీవీ, ఎస్సీ బాలికల వసతి గృహాల్లో గురువారం వారు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు

పగిడ్యాల: మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా సెరికల్చర్ అధికారి నాగేష్, ఎంపీడీవో సుమిత్రమ్మ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఏజెన్సీ వాళ్లకు సూచించారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణం శ్రీనవనంది పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.శ్రీధర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలో ప్రతిభ చూపి, రాష్ట్ర స్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన చరణ్, హిమతేజ, అల్తాఫ్‌అలీ ఎంపికయ్యారన్నారు.

పెట్టుబడిదారి సమాజానికి ముగింపు పలకాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కార్మికుల్లో చైతన్యం కల్పించి పెట్టుబడిదారి సమాజానికి ముగింపు పలకాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం పట్టణ మహాసభను పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నుంచి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం కుదింపు చేసి 4 లేబర్ కోడ్‌లుగా చేసి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. నాయకులు ఏసురత్నం, తోట మద్దులు, శ్రీనివాసమూర్తి, నరసింహులు, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగరాజు

ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే ధ్యేయం

వెలుగోడు, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలోని జమ్మినగర్ తాండాలో నూతన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం కోసం

శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రూ.7కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులతో గురువారం పనులకు శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ..వెలుగోడు మండలంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షితమైన తాగునీరు అందజేస్తామన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, వెలుగోడు సొసైటీ ఛైర్మన్ మండ్ల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని శ్రీఆదిజాంబవ సమాజ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దారివేముల శ్రీనివాసు, మరికొందరు జాతీయ ఎస్టీ, ఎస్సీ కమిషన్‌కు లేఖ రాశారు. కమిషన్ నుంచి వచ్చిన లేఖపై రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ స్పందించారు. మూడు రోజుల్లో వాస్తవ నివేదికను పంపాలని శ్రీశైల దేవస్థానం ఈవోను ఆదేశిస్తూ కమిషనర్ కార్యాలయం నుంచి తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి.

పని దినాలు తక్కువ ఉన్న పాఠశాలలే పనిచేయాలి

నంద్యాల పట్టణం, నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: రెండో శనివారం పనిచేయాలని ఆదేశాలు జారీ చేయడంపై వివరణ ఇవ్వాలని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు శివయ్య కోరారు. డీఈవో జనార్దన్‌రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. డీఈవో మాట్లాడుతూ..

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

పని దినాలు 220 రోజుల కంటే తక్కువగా ఉన్న పాఠశాలలు మాత్రమే పనిచేయాలని, మిగితా వాటికి అవసరం లేదని చెప్పారు. నాయకులు వరప్రసాద్, శ్రీనివాసులు, మౌలాలి, రామచంద్రరెడ్డి, దస్తగిరి, లక్ష్మణ్‌నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై దాడి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. ముగ్గురు నిర్వాహకులను అరెస్టు చేసినట్లు సీఐ అస్రర్‌బాషా తెలిపారు. మున్నా, రమేష్‌తోపాటు మరో మహిళ వ్యభిచారం గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో గురువారం దాడులు చేసి, నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినాయి

నేను, కుమ్మరి వెంకటస్వామి S/o కుమ్మరి సుంకన్న, H.No: 1-160, అల్లూరు (గ్రామం), నందికొట్కూరు (మం.), నంద్యాల జిల్లా, A.P. నివాసిని. కర్నూలు రిజిస్ట్రేషన్ మరియు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని నందికొట్కూరు గ్రామంలోని Sy.No. 583 గల 9.08 సెంట్లు భూమి డా.నెం. 1) 3128/2006, 2) 817/2020 డాక్యుమెంట్స్ 19-08-2025 తేదీన నందికొట్కూరు బస్టాండు నుంచి నందికొట్కూరు రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్తుండగా ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దయచేసి ఎవరికైనా దొరికినచో పై తెలిపిన అడ్రస్ లేదా సెల్ నెంబర్‌కు సంప్రదించగలరు.

94402 48468

శుద్ధ జలం.. అందించడంలో విఫలం

☛ 20 శాతం పనులు పూర్తి చేయని వైకాపా

మిడుతూరులో కంపచెట్లలో ఉన్న పథకం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: మిడుతూరు, కొత్తపల్లి మండలాల్లో 80శాతం పూర్తయిన శుద్ధ జలాల పనులను పూర్తి చేయడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, పాలకుల నిర్లక్ష్యం కారణంగా గత తెదేపా ప్రభుత్వం చేపట్టిన పనులు శిథిలావస్థకు చేరుకున్నాయి. 2014-15లో చేపట్టిన పథకం పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో ఆయా మండలాల్లోని గ్రామాల్లో శుద్ధ జలాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

• ఫ్లోరైడ్ పీడిత గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధ జలాలు అందించాలన్న లక్ష్యంతో వేసవి కుంటల నిర్మాణాలను 2014-15లో అప్పటి తెదేపా ప్రభుత్వం చేపట్టింది. తరువాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పథకం పనులను మూలనపడేసింది. 80శాతం పూర్తి చేసిన గుత్తేదారులు 20శాతం పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల ముందు నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే పడకేశాయి.

ఒక్కొక్కటి రూ.14.5 కోట్లతో..

మిడుతూరు మండలం అలగనూరు రిజర్వాయర్ సమీపాన, కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల సమీపాన ఒక్కొక్కటి రూ.14.5కోట్ల అంచనాతో పనులు చేపట్టారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు చేశారు. వీటి మోటార్లు ఎండుతూ, తడుస్తూ తుప్పు పడుతున్నాయి.

• గ్రామీణ ప్రాంతాలకు నీటిని సరఫరా చేసేందుకు పైపులైన్ వేశారు. వర్షాలకు వాగులు, వంకలు ఉన్న ప్రాంతాల్లో వేసిన పైపులు కొట్టుకుపోయాయి.

• 80శాతం వరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిన 20శాతం పూర్తి చేసేందుకు వైకాపా నిధులు విడుదల చేయలేదు. 18 గ్రామాల ప్రజలకు శుద్ధ జలాలు అందించడంలో పూర్తిగా విఫలమైంది.

• ఆరు సంవత్సరాలు గడిచిపోవడంతో పథకాల చుట్టూ పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగాయి. తాజాగా కూటమి ప్రభుత్వం, పాలకులు స్పందించి మిగతా పనులు పూర్తి చేసి శుద్ధ జలాల కలను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముళ్లకంప మధ్య చెక్క పెట్టెలో ఉన్న మోటారు

వైకుంఠ సమారాధన

మంచి మనస్సుకు ప్రతిరూపం...
మమతానురాగాల మణిరూపం... మరువలేము నీ రూపం...
ఆత్మీయ అనురాగాలను పంచిన అమృతమూర్తి మీ మధురస్మృతులు, జ్ఞాపకాలను ఎన్నటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ బాధాతప్త హృదయాలతో...



జననం: 20-05- 1961 మరణం: 23.10.2025

కీ॥శే॥ మాఘం సత్యనారాయణ గారు
టైర్స్ డీలర్, నంద్యాల.

భార్య: శ్రీమతి మాఘం సుజాత గారు

కుమారులు
మాఘం ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని అశ్రీత
మాఘం ప్రమోద్ ధర్మపత్ని సుస్మిత

అన్నగార్లు
మాఘం గురుప్రసాద్ ధర్మపత్ని రేవతి దేవి

బావగార్లు
సకల కృష్ణామూర్తి ధర్మపత్ని వనజ (ATP)
మిట్టా సురేష్ ధర్మపత్ని పద్మావతి (ప్రొద్దుటూరు)
చిత్రల సురేష్ ధర్మపత్ని జయలక్ష్మీ (కర్నూలు)

తమ్ముళ్లు
మాఘం వసంత్ కుమార్ ధర్మపత్ని శైలజ
మాఘం చంద్రమోహన్ ధర్మపత్ని లక్ష్మీ
మాఘం శ్రీనివాసులు ధర్మపత్ని కవిత

మనుమలు - మనువరాలు
మాఘం కుటుంబసభ్యులు

గమనిక: 8-11-2025వ తేది శనివారం మా స్వగృహం RTC బస్టాండ్ దగ్గర, ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా వైకుంఠ సమారాధన జరుగును

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో ఈనెల 5వ తేదీన జరిగిన యువజనోత్సవాల్లో బేతంచెర్ల కేజీబీవీ విద్యార్థినులు జానపద నృత్యం, తెలుగు కవితా రచన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. కరిష్మా బృందం రాష్ట్రస్థాయి జానపద నృత్య పోటీలకు ఎంపికైంది. తెలుగు కవితా రచన పోటీల్లో ఇంటర్ విద్యార్థిని విక్టోరియా ప్రథమ స్థానంలో నిలిచింది. బాలికలను ప్రిన్సిపల్ అబిదా బేగం, ఉపాధ్యాయులు అభినందించారు.

← ప్రతిభ చూపిన బాలికలతో ఉపాధ్యాయినులు

ఇంటి నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

సంజామల, న్యూస్‌టుడే: స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారు ఈ నెల 30వ లోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ బాలచంద్రుడు చెప్పారు. ఆయన మాట్లాడుతూ పీఎంఏవై పథకం కింద గృహ నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులని గుర్తించి రుణాలు మంజూరు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: బెలుంశింగవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో చాలా చోట్ల వీధి దీపాలు వెలగటంలేదు. **- మద్దిలేటి, గ్రామస్థుడు.**

✔: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
- చంద్రమౌళిగౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: అప్పలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. **- ప్రతాప్, అప్పలాపురం.**

✔: గ్రామంలోని సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?:బిజనవేముల గ్రామంలో పలుచోట్ల వీధి దీపాలు పగటి పూట వెలుగుతున్నాయి. **- సుబ్బయ్య, గ్రామస్థుడు.**

✔:విద్యుత్తు అధికారులకు తెలియజేసి చర్యలు చేపడతాం. **- సలీంబాషా, పంచాయతీ కార్యదర్శి.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?:మండలంలోని యర్రగుంట్ల బీసీ కాలనీలో రహదారిపై వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలి. **- కుమారయ్య.**

✔:వేగ నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **- సుభాన్‌అలీ, గ్రామ సర్పంచి, యర్రగుంట్ల.**

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: శెట్టివీడు గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. మురుగు నిలిచి రోగాలు ప్రబలుతున్నాయి. **- రాజు, శెట్టివీడు.**

✔:గ్రామంలో పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటాం. **- ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే:?:కొత్త ఇందిరానగర్‌లో వీధుల్లోని మురుగు కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయింది. **- మాధవి, కొత్త ఇందిరానగర్.**

✔:పారిశుద్ధ్య సిబ్బందితో కాల్వల్లోని వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయిస్తాం.
- సునీల్, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.

?:ఆటోనగర్‌లో రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. **- శ్రీనివాసులు, ఆటోనగర్**

✔:పరిశీలించి మరమ్మతు పనులు చేయిస్తాం.
- సురేష్, మున్సిపల్ ఏఈ

ప్రతిభను గుర్తించేందుకు పోటీలు దోహదం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు పోటీలు దోహదం చేస్తాయని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామలింగారెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రకృతి అందాలు అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు మధు హర్షిణి ప్రథమ స్థానం, సాయిసుచిత్ర ద్వితీయ స్థానం, వెంకటచరణ్ తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిలేటిస్వామి, సుబ్బరాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

బొమ్మలు గీస్తున్న విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలు

కాలువలను కలిపేసుకున్నారు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో ఆక్రమణలకు అంతే లేకుండా పోతోంది. ఎంవీ నగర్, జాతీయ రహదారి బైపాస్ పక్కనున్న లే అవుట్లలో నాలుగు కేసీ పంట కాలువలు ఉన్నాయి. నేడు ఇవన్నీ కబ్జాకు గురయ్యాయి. ఒక్కటంటే ఒక్క పంట కాలువ కూడా కన్పించని స్థితి నెలకొంది. కాలువలను ఆక్రమించుకుని ఇష్టానుసారంగా స్థిరాస్తి వ్యాపారులు అక్రమ లే అవుట్లు వేశారు. ఎంవీ నగర్ పరిధిలో కాలువ స్థలాలను ఆక్రమించి కొందరు ఇళ్లను, వాణిజ్య సముదాయాలను కూడా నిర్మించుకున్నారు. ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని పుర జనులు కోరుతున్నారు.

వైకాపా పాలనలో నిర్లక్ష్యం

గత వైకాపా హయాంలో శిల్పా టౌన్‌షిప్‌లో కూడా కేసీ కాలువలను మూసేసి స్థిరాస్తి వ్యాపారం దర్జాగా చేశారు. ఇందుకోసం కాలువల దారి మార్చి నిర్మించారు. స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కేసీ ఆక్రమణలపై అసెంబ్లీలోని గళం వినిపించారు. రెవెన్యూ అధికారులు కొన్ని చోట్ల ఆక్రమణలను తొలగించారు.

ముంపులో శివారు కాలనీలు

ఈ చిత్రంలో కన్పిస్తున్నది సద్దాం కాలనీ ప్రాంతం. కాలనీలో కేసీ పంట కాలువ ఆక్రమించి ఇళ్లను నిర్మించడంతో నీటి ప్రవాహం అధికమై ఇళ్లు ముంపునకు గురయ్యాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కేసీ కాల్వ ఉద్ధృతంగా పారుతోంది. ఇలా పంట కాలువలు కబ్జాకు గురి కావడంతో నీరంతా పట్టణంలోని శివారు కాలనీలను చుట్టుముట్టేసింది. గత 20 రోజులుగా పలు వీధులు జలదిగ్బంధంలోనే ఉండిపోయాయి.

ప్రజలకు తప్పని ఇబ్బంది

పట్టణంలోని సద్దాం కాలనీ, బుడగ జంగాల కాలనీ, ఏసునాథపురం, రామలక్ష్మికొట్టాల, ఆచారి కాలనీ, గాయత్రీ నగర్, దొమ్మర కాలనీ.. ఇలా పలు చోట్ల ఇళ్లను కేసీ నీరు చుట్టుముట్టింది. దీంతో కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పురపాలక అధికారులు మోటార్లతో నీటిని బయటకు పంపిస్తున్నా పైనుంచి వచ్చే నీటి ప్రవాహంతో సమస్య మళ్లీ మొదటికి వస్తోంది.

● ఇప్పటికైనా కేసీ కాలువ అధికారులు స్పందించి కాలువ ఆక్రమణలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. సద్దాం కాలనీలో ఓ మసీదును గత పది రోజులుగా కేసీ నీరు చుట్టుముట్టడంతో ప్రార్థనలకు వెళ్లేందుకు సైతం ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ రోజులు నీరు ఇళ్లను చుట్టుముడితే పునాదులు దెబ్బతిని ఇళ్లు కూలిపోయే ప్రమాద ముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దారి ఛిద్రం.. ఒళ్లు హూనం

దొర్నిపాడు-ఉయ్యాలవాడ రహదారి గోతులమయంగా మారింది. అడుగుకో గుంతలా ఉన్న ఈ దారిపై రాకపోకలు సాగించడం ప్రజలకు కష్టంగా మారింది. వర్షాలకు గోతులు ఇంకా లోతుగా మారి సమస్యను తీవ్రతరం చేశాయి. దొర్నిపాడు నుంచి ఉయ్యాలవాడ, జమ్ములమడుగుకు వెళ్లాలనుకునే వారు అధికంగా రాకపోకలు సాగించే ఈ దారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, దొర్నిపాడు

పారిశుద్ధ్య లోపం.. ప్రజలకు కష్టం

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే వైద్యాధికారులు ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడంలో పూర్తిగా విఫలమయ్యారు. వర్షపు నీరు నిల్వ ఉన్నా ఏమాత్రం పట్టించుకోవటం లేదు. వైద్యశాల పరిసరాలు ఆకు పచ్చని తివాచీ పరిచినట్లుగా కనిపిస్తోంది. దీంతో దోమల బెడద, విష పురుగులు సంచరించటంతో రోగులు, వైద్య సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

రోడ్డు తవ్వారు.. వదిలేశారు

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె నుంచి అహోబిలానికి రూ.2.85 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పనులు చేజిక్కించుకున్న గుత్తేదారు గత నెలలో రోడ్డును తవ్వి వదిలేశారు. నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ నిర్మాణ పనులు చేపట్టలేదు. ఫలితంగా రాళ్లతో నిండిన రహదారిపై ప్రయాణికులు రాకపోకలు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు త్వరితగతిన రోడ్డు నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బాచేపల్లె (ఆళ్లగడ్డ గ్రామీణం)

వాగు పొంగింది.. ప్రయాణం ఆగింది

బనగానపల్లి మండలం చెర్లోకొత్తూరు గ్రామ సమీపంలో అధిక వర్షాలకు వాగు పారుతోంది. దీంతో గ్రామస్థులు ఇక్కట్లు తప్పడం లేదు. వర్షం ఎక్కువగా పడితే గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. లోతట్టు వంతెనతో సమస్య తీవ్రరూపం దాల్చింది. నీటి ప్రవాహానికి వంతెన పాచి పట్టి ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

పేదలకు వరం.. ముఖ్యమంత్రి సహాయనిధి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు అత్యవసర సమయంలో ఒక వరంలా మారిందని

లబ్ధిదారుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం కార్యాలయంలో 79 మంది లబ్ధిదారులకు రూ.54,14,611 విలువైన చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆమె వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పలు రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడున్న లోపాలను సరిచేయాలన్నారు. పాఠశాల బస్సుల పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దారు జ్యోతిరత్నకుమారి, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్టీవో అధికారులు పాల్గొన్నారు.

రెండో శనివారం పాఠశాలలు నిర్వహించాలి

సంజామల, న్యూస్‌టుడే: ఈ నెల రెండో శనివారంతో పాటు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో వచ్చే రెండో శనివారం రోజుల్లో పాఠశాలలు కొనసాగించాలని ఎంఈవో పీవీ రమణారెడ్డి అన్నారు. ఎంఈవో మాట్లాడుతూ మొంథా తుపానుతో పాటు ప్రధానమంత్రి కర్నూలుకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని మొత్తం నాలుగు రోజులు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వాటిని భర్తీ చేసేందుకు రెండో శనివారాల్లో పాఠశాలలు నిర్వహించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుందన్నారు. విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి పాఠశాలలు నిర్వహించాలని ఆయన సూచించారు.

విద్యార్థి బస్సు లేక ఇబ్బందులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యార్థి బస్సు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు గురువారం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు తగినన్ని విద్యార్థి బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో చాలా గ్రామాలకు బస్సులు లేక అగచాట్లు పడుతున్నారన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి తగినన్ని విద్యార్థి బస్సులను నడపాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లతీఫ్, అర్షద్, సమీర్, విఘ్నేష్, మధు, మోహన్ పాల్గొన్నారు.

డీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సంక్షిప్త సమాచారం

మల్లెవేముల(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని మల్లెవేముల గ్రామ సమీపంలో వైఎస్సార్ కడప జిల్లా వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం చేపట్టారు. నగదు రూపంలో రూ.72,5866 ఆదాయం సమకూరింది.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎద్దుల రాముడుకు చికిత్స నిమిత్తం అతని స్నేహితులు రూ.20 వేల నగదును గురువారం అందజేశారు. ఆర్థికసాయం అందించిన మిత్ర బృందాన్ని పలువురు అభినందించారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు ఎంపీడీవోగా నియమితులైన రామక్రిష్ణవేణి గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బండిఆత్మకూరులో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన ఆమెకు పదోన్నతి కల్పించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: తుపాను తాకిడితో కుందూ తీరం వెంట 597 మంది రైతులు సాగు చేసిన వరి పైరు నష్టపోయినట్లు గురువారం ఏవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా 289 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని సమగ్ర నివేదికను జిల్లా వ్యవసాయ శాఖాధికారులకు పంపామని తెలిపారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: మాయలూరు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. గత నెల 31వ తేదీన రాత్రి దొంగలు హుండీని పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లిన ఘటనపై ఏఎస్సై ప్రతాపరెడ్డి కేసు నమోదు చేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ ఐజీ అరోమా సింగ్ ఠాకూర్ డోన్ రైల్వేస్టేషన్‌ను శుక్రవారం సందర్శించనున్నట్లు రైల్వే ఆర్పీఎఫ్ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఆర్పీఎఫ్ సిబ్బంది బ్యారక్‌లను పరిశీలించి, వీఐపీ గదిలో సురక్ష సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: కర్నూలు నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్రూష్‌బాషా బేతంచెర్ల ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారిగా బదిలీ అయ్యారు. గురువారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

డోన్, న్యూస్‌టుడే: సీపీఐని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. సీపీఐ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలో భాగంగా ఆయనను రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఏకశిల పదునెట్టాంబడి అయ్యప్ప ఆలయ ఆవరణలో వెలిసిన సాయి మందిరంలో గురువారం ప్రత్యేక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిసేవా సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులు నిర్వహించారు. రాత్రి పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

భాజపా బలోపేతమే లక్ష్యం

అభిరుచి మధును సత్కరించిన పార్టీ శ్రేణులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భాజపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు డా.అభిరుచి మధు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గురువారం భాజపా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బద్రి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా ప్రయోజన పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో క్రమశిక్షణ, సామూహిక నిర్ణయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దుబండి కిరణ్, జిల్లా కార్యదర్శి నాగమోహన్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు బొంకూరి రవికుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బనగానపల్లి మార్కెట్ యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని పెద్దగ్రౌండ్‌లో ప్రైవేట్ పాఠశాలల వ్యాయామోపాధ్యాయుల ఆధ్వర్యంలో

పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి మల్లికార్జునరెడ్డితోపాటు అవుకు మండల తెదేపా నాయకుడు ఉగ్రసేనారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులు ఓబులేసు, హర్ష, సుధీర్, అక్బర్, రవి, చౌడయ్య, మహేంద్ర, సుభాష్ పాల్గొన్నారు.

మామిడి తోటల పరిశీలన

డోన్, న్యూస్‌టుడే: మామిడిలో సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి పూతలు వస్తాయని ఉద్యానశాఖ అధికారిణి కల్యాణి అన్నారు. మండలంలోని ఉంగరానిగుండ్ల, ఓబులాపురం తదితర గ్రామాల్లో మామిడి తోటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మామిడిలో పూత వచ్చే దశలు ప్రారంభం అవుతాయని, సరైన సమయంలో తెగుళ్లు, పురుగులు ఆశించకుండా మందులు పిచికారీ చేయటంతో పాటు, సూక్ష్మపోషకాలు అందిస్తే మొక్కలకు నేరుగా అంది ఆశించిన స్థాయిలో పూతలు వస్తాయన్నారు. రైతులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వాల్మీకి సంఘం నాయకులు మురళీకృష్ణ, బ్రహ్మం పిలుపునిచ్చారు. గురువారం బేతంచెర్ల పట్టణంలోని వాల్మీకి దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. ఈనెల 9న నంద్యాల పట్టణంలో జరిగే మౌనదీక్షకు పెద్దఎత్తున వాల్మీకి సోదరులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆకుల రమణ, శ్రీనివాసులు, నర్లస్వామినాయుడు, నిరంజన్, నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డోన్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్యపు బాలరంగయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. పట్టణంలో వాల్మీకి సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్, పెద్దరాజు, నాగరాజు, నరసింహ, సుమన్, వెంకటరాముడు, తిమ్మరాజు పాల్గొన్నారు.

బేతంచెర్ల: నినాదాలు చేస్తున్న సంఘం నాయకులు

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

డోన్ పట్టణం, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలను పాటిస్తే ప్రమాదాలు నియంత్రించవచ్చని పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా పేర్కొన్నారు. గురువారం ఆర్టీసీ డిపో గ్యారేజీ ప్రాంగణంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. బస్సులు కండిషన్‌లో ఉన్నాయో.. లేదో చూసుకుని నడపాలని చోదకులకు సూచించారు. మద్యం సేవించి నడపడం, చరవాణి చూడటం, మాట్లాడుతూ నడపడం, నిద్ర

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లు, మెకానిక్‌లు

లేమి వంటి కారణాలతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రయాణికులను కుటుంబ సభ్యులుగా భావించి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయాల్సిన బాధ్యత చోదకులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్‌వైజర్లు ఆర్ఈఎస్ గౌడ్, శంకర్, గోపాల్, శ్రీనివాసరెడ్డి, ఎన్ఎంయూఏ, ఈయూ నాయకులు బాలమద్దయ్య, పెద్దరాజులు, మాధవస్వామి పాల్గొన్నారు.

రైతులందరికీ న్యాయం చేయాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేసి నష్టపరిహారం అందజేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు

ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షత, ఎంపీడీవో తాహీర్‌హుసేన్ ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన తుపాను ప్రభావంతో ఖరీఫ్‌లో సాగు చేసి దెబ్బతిన్న పంటలకు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామనడం సమంజసం కాదని, రబీలో పంటలు సాగు చేసి తుపానుకు నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారివారి శాఖల్లో జరిగిన పురోగతిని చదివి వినిపించారు. మండల ఉపాధ్యక్షులు రఫి, ఆశీర్వాదమ్మ, మాంసాభివృద్ధి సంస్థ డైరెక్టరు అజీం, సింగిల్ విండో అధ్యక్షులు హుసేన్‌రెడ్డి పాల్గొన్నారు.

మలుపులో నిలిచిన లారీ

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల నుంచి బనగానపల్లికి వెళ్లే మలుపుల్లో ఇసుక లారీ తెల్లవారుజామున నిలిచిపోయింది. దీంతో బనగానపల్లి నుంచి కర్నూలుకు వెళ్లే బస్సులు, లారీలు, నాపరాయి ట్రాక్టర్లు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించి పోయింది. విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్‌బాబు, ఏఎస్సై షేక్ అబ్దుల్ నబీ సిబ్బందితో వెళ్లి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా రహదారిని ఏర్పాటు చేసి వాహనాలు వెళ్లే విధంగా చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు.

ఇసుక టిప్పర్ బోల్తా

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల పట్టణంలో ధరణీ టౌన్‌షిప్‌కు వెళ్లే దారిలో ఇసుక టిప్పర్ గురువారం తెల్లవారుజామున బోల్తా పడింది. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. బేతంచెర్లలో ఇసుక దందా భారీగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వదంతులు నమ్మి.. ప్రమాదాలకు గురికావద్దు

పచ్చర్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: నల్లమల అటవీ ప్రాంతంలోని ఎర్రవాగులో వజ్రాలు లభిస్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి వివిధ జిల్లాల నుంచి ప్రజలు అన్వేషణ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. విషయాన్ని గుర్తించిన ఎస్సై చిన్నపీరయ్యయాదవ్ తన సిబ్బందితో వజ్రాల అన్వేషణకు వచ్చిన వారికి పలు సూచనలిచ్చారు.

వజ్రాన్వేషకులకు సూచనలిస్తున్న ఎస్సై

సామాజిక మాధ్యమాల్లో జరిగే అసత్య ప్రచారాన్ని నమ్మి వజ్రాల కోసం ప్రజలెవరూ రావద్దని హితవు పలికారు. అడవిలో విషపూరిత సర్పాలు, క్రూర మృగాలు సంచరిస్తుంటాయన్నారు. పోలీసు, అటవీశాఖ నిబంధనలు విధిగా పాటించాలని, లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రహదారికి అడ్డుగా గోడ

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న శాంతినగర్ కాలనీలో ఓ వ్యక్తి సీసీ రహదారికి అడ్డంగా నాపరాళ్లతో గోడ కట్టాడు. ఇటీవల రూ.40 లక్షల నిధులతో రహదారి నిర్మించారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారిలో మురుగు కాల్వ ఉండటంతో కాల్వపై సిమెంట్ వంతెన నిర్మించారు. వంతెనకు సమీపంలో ఉన్న ఇంటి యజమాని రహదారిపై ఎవ్వరూ వెళ్లకుండా గోడ కట్టాడు. దీంతో రాకపోకలకు కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందిచి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి గోడను తొలగిస్తామని డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళిగౌడ్ పేర్కొన్నారు.

వంతెన లేక.. యాతన తీరక

కోవెలకుంట్ల, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వాగులపై వంతెనలు ఏర్పాటు చేస్తే ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ కొన్నిచోట్ల వంతెనలు లేకపోవడంతో ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి. వంతెనలు లేని వాగులు దాటేందుకు అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు వాగు దాటే క్రమంలో ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యమైన వాగులపై వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిలిచిపోతున్న రాకపోకలు

కోవెలకుంట్ల పట్టణంలోని గాంధీ సెంటర్ నుంచి నూర్‌షావలి దర్గాకు వెళ్లే మార్గంలో జుర్రేరు వాగు ప్రవహిస్తోంది. ఈ వాగుపై వంతెన లేక ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నూర్‌షావలి దర్గా సమీపంలో వందల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ఈ పొలాల్లో వ్యవసాయ పనులు చేసుకునేందుకు రైతులు, వ్యవసాయ కూలీలు వాగును దాటేందుకు అవస్థలు పడుతున్నారు.

నూర్‌షావలి దర్గా దారిలో ప్రవహిస్తున్న జుర్రేరువాగు

● నూర్‌షావలి దర్గాలో ఉరుసు వేడుకల సమయంలోనూ వేలాదిమంది భక్తులు వాహనాల్లో వెళ్తుంటారు. ఈ సమయంలోనూ వాగు దాటి వెళ్లేందుకు అవస్థలే. గత వైకాపా ప్రభుత్వం వాగుపై వంతెన నిర్మిస్తామని అధికారులు పరిశీలన చేసి పట్టించుకోలేదు. వాగుపై మట్టిదారి ఏర్పాటు చేసుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో వాగులో ఉద్ధృతి పెరిగితే రాకపోకలు నిలిచిపోతాయి.

ఇటీవల ఇద్దరి మృతి

● వల్లంపాడు నుంచి లింగాల వెళ్లే దారిలో చిన్నవంతెన వాగుపై వంతెన లేక ప్రమాదకరంగా మారింది. వర్షాకాలంలో కురిసే భారీ వర్షాలకు కుందూనదిలో వరద ఉద్ధృతి పెరిగి వాగులో వరద చేరుతుంది. ఈ సమయంలో వాగు దాటేందుకు కష్టంగా మారుతోంది. వాగు దాటే క్రమంలో ఇటీవల ఇద్దరు మృత్యువాత పడ్డారు.

● ఆగస్టు 30న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన లవకుశ్ అనే యువకుడు చిన్నకొప్పెర్ల గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తూ వాగు దాటబోయి గల్లంతై చనిపోయాడు. నవంబర్ 30న నంద్యాల దగ్గర బిల్లలాపురం గ్రామానికి చెందిన షేక్ జమాల్‌బాషా స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై సంజామల మండలంలోని ముదిగేడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూ వాగులో కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాడు.

(c) eenadu

జ్యోతి వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్ ఛైర్మన్ రామచంద్రరావు, ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఏపీ ఛాంబర్ ప్రతినిధి మాధవి, వీవీఐటీ ప్రతినిధి వాసిరెడ్డి అరుణప్రియ

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు



మల్లాప్రగడ శ్రీమన్నారాయణ ప్రవచనం

కనకధారాస్తోత్ర విశేషాలు

ఒక పేద మహిళ ఇంటి ముంగిట బంగారు ఉసిరికాయల వర్షం కురిసేలా ఆది శంకరాచార్యులు స్తుతించిన కనకధారాస్తోత్రాన్ని సుప్రసిద్ధ ప్రవచనకర్త మల్లాప్రగడ శ్రీమన్నారాయణ వేదికపై వివరించి చెప్పారు. బంగారు ఉసిరికాయల అదృష్టం నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై కురిసి ఆంధ్ర రాష్ట్రమంతా సుభిక్షంగా వెలుగొందేందుకు కోటి దీపోత్సవం దోహదపడుతుందన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

అఖండ దీపం.. అమర తేజం

వైభవంగా 'ఈటీవీ లైఫ్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ' కార్తిక దీపోత్సవం

దీపాలతో కాంతులీనుతున్న స్టేడియం ప్రాంగణం

పారాయణం చేస్తున్న వేదపండితులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరు నగరం దీప కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. నవ్యాంధ్ర రాజధాని నవనవోన్మేషంగా విరాజిల్లుతూ నవకళతో.. కార్తికదీప కళికల మిలమిలలతో అద్భుతానంద రూపాన్ని సంతరించుకున్నట్లు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన కోటి దీపోత్సవం కళకళలాడింది. గుంటూరు బృందావన గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఐశ్వర్యదాయిని సకల జన ఆర్తి నాశిని శ్రీమహాలక్ష్మి నిలయంగా మారింది. కార్యక్రమానికి మహిళలు, యువతులు, బాలలు సంప్రదాయ వస్త్రధారణతో మహాలక్ష్ముల్లా తరలివచ్చారు.

తొలుత పులుపుల పజిలమారశర్మ బృందం గణపతి పూజ, జ్యోతిప్రకాశనం, కలువ పూలతో లక్ష్మీ పూజ, దీపలక్ష్మీ పూజా సంకల్పం, వేదస్వస్తి కార్యక్రమాలను నిర్వహించారు. శ్వబ్రహ్మణ దీపారాధన చేయించి గురువులకు లక్ష్మీపూజ నిర్వహింపజేశారు. ప్రాంగణంలోని మహిళలందరూ ఏకకాలంలో దీప ప్రకాశనం చేయడంతో దీపోత్సవం కోటి కాంతులతో కళకళలాడింది. మహాలక్ష్మీ నమామ్యహం.. కార్తిక దామోదర నమోస్తు.. తదితర నామ స్మరణలతో ప్రాంగణం మార్మోగింది.

దేదీప్యమానం.. దివ్యజ్యోతి ప్రకాశనం.. కార్తిక దీపోత్సవం జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి, శ్రీభ్రమర టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు గళ్లా రామచంద్రరావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వాసిరెడ్డి అరుణప్రియ (వీవీఐటీ యూనివర్సిటీ), సాయి భాస్కర్ హాస్పిటల్స్ ఎండీ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షురాలు మాధవి, ఏపీటీసీస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపికల ప్రదానం.. కార్తిక దీపోత్సవ కార్యక్రమానికి సహకరించిన పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులకు 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు జ్ఞాపికలు ప్రదానం చేశారు. విజయ డిజిటల్స్ నుంచి ఆయన జయశ్రీ, వేగ జ్యువెలర్స్ ప్రతినిధి, కేవీఆర్ యూనివర్సిటీ నుంచి జేఎస్పీ, సంగం డెయిరీ షెప్పర్డ్, అసోసియేట్ స్పాన్సర్లు ఒమేగా హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఎన్‌వీ నాగకిశోర్, మందిర డెవలపర్స్ జి.వెంకట శేషగిరిరావు, శ్రేష్ఠ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గొట్టిపాటి నాగార్జున, శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు, ఆర్ ఆర్ రియల్టర్స్ అండ్ డెవలపర్స్ ఎండీ నాగేంద్ర.. రాంబాబు, లోటస్ ఇన్‌ఫ్రా పోలిశెట్టి అంకారావు, డిపాజిట్ పార్ట్నర్ పూజ అయిల్స్ టీవీ శ్రీనివాస్ జ్ఞాపికలు అందుకున్నారు.

భక్తి ప్రబోధకాలు ఈటీవీ కార్యక్రమాలు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ఈటీవీ కార్యక్రమాలు సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలను ప్రబోధించేవిగా ఉంటాయన్నారు. తమ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందన్నారు.

దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి, వాసిరెడ్డి అరుణ ప్రియ

జ్ఞాపికలు అందుకున్న స్పాన్సర్లతో ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర

కరెంటు బిల్లులు ట్రూడౌన్

ప్రజలకు ఊరట

సత్తెనపల్లికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి గత నెలలో విద్యుత్తు బిల్లు రూ.980 వచ్చింది. వినియోగంలో తేడా లేకున్నా ట్రూడౌన్ ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గడంతో ఈ నెల రూ.875 వచ్చింది.

నరసరావుపేటకు చెందిన ఓ మధ్యతరగతి కుటుంబానికి గత నెలలో రూ.1,395 బిల్లు రాగా.. ఈ నెలలో రూ.1,170 వచ్చింది.

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

మీటర్ రీడింగ్ తీస్తున్న సిబ్బంది

విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని, తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో మీటర్లు గిర్రున తిరిగేవి. ప్రతినెలా బిల్లులు పెరగడమే కానీ తగ్గింపులు ఉండేవి కావు. వినియోగానికి అదనంగా ట్రూ అప్ ఛార్జీల పేరిట పేద, మధ్యతరగతి వర్గాలపై మోయలేని భారం వేసేవారు. చాన్నాళ్ల తర్వాత బిల్లుల్లో ట్రూడౌన్ కనిపిస్తోంది. బిల్లుల భారం కాస్త తగ్గడంతో వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

❖ విద్యుత్తు కొనుగోలు, సరఫరా ఖర్చు, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ఎఫ్‌ఈపీసీఏ కింద ట్రూఅప్ పేరిట యూనిట్‌కు అదనంగా 40 పైసలు మొన్నటివరకు వసూలు చేసేవారు.

❖ కూటమి ప్రభుత్వం గతేడాది విద్యుత్తు కొనుగోలు, వ్యయాల వాస్తవ లెక్కలపై సమీక్షించి అదనంగా వసూలుచేసే మొత్తంలో కొంత తిరిగి వినియోగదారులకు ఇవ్వాలని నిర్ణయించింది.

జిల్లాలో కనెక్షన్లు ఇలా..	
నివాసాలు	4,71,941
వాణిజ్యం	52,964
పారిశ్రామిక	2,089
వ్యవసాయం	90,592
ఇతరాలు	9,185

❖ యూనిట్‌కు 13 పైసలు చొప్పున ఈ నెల నుంచి బిల్లు తగ్గించి ఇస్తోంది. వచ్చే 11 నెలల పాటు ట్రూడౌన్ ఫలాలు అందనున్నాయి.

❖ జిల్లాలో 2,34,760 విద్యుత్తు కనెక్షన్లకు రూ.17.52 కోట్ల ట్రూడౌన్ లబ్ధి అందుతుందని విద్యుత్తు శాఖాధికారులు అంచనా వేశారు.

❖ ఈ నెల 10వ తేదీతో విద్యుత్తు మీటర్ల రీడింగ్ ప్రక్రియ పూర్తవనుంది. 15వ తేదీ నాటికి ట్రూడౌన్‌తో వినియోగదారులకు తగ్గిన బిల్లుల లెక్క వెల్లడవుతుందని అధికారులు తెలిపారు.

రూ.400 కోట్లతో గురుకులాల అభివృద్ధి

అమరావతి, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రూ.400 కోట్లతో గురుకుల పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. అమరావతిలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతి గృహాన్ని పరిశీలించారు. పారిశుద్ధ్యం లోపంపై సిబ్బందిని ప్రశ్నించారు. పిల్లలకు వైద్య సేవలు అందించే సిక్ రూమ్‌లో మంచాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, సౌకర్యాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల అభివృద్ధి గురించి చర్చించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెదేపా నాయకులు జానీ, జగదీష్, రాజ, వెంకటేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంటు నిర్వహణ గురించి ఆరా తీస్తున్న మంత్రి బాలవీరాంజనేయస్వామి

☛ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మంత్రి డోలాను కోరారు. అమరావతి వచ్చిన ఆయనకు వినతిపత్రం అందజేశారు.

కదలాలంటే.. తోయాలంతే

108 వాహనాన్ని వెనక్కి నెడుతున్న రోగుల బంధువులు, స్థానికులు

అత్యవసర సమయాల్లో సేవలు అందించాల్సిన 108 వాహనం తరచూ మొరాయిస్తోంది. సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రిలో రెండు వాహనాలున్నాయి. ఒకటి తరచూ మరమ్మతులకు గురవుతోంది. టైర్లు అరిగి పంక్చర్లు పడుతున్నాయి. స్టార్టింగ్ సమస్య ఉంది. ఈ క్రమంలో రోగిని ఆసుపత్రి నుంచి బయటకు తీసుకెళ్లే సమయంలో వాహనం స్టార్ట్ అయ్యేందుకు ముందుకు, వెనక్కి నెట్టాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

బ్యాంకు ఖాతా నుంచి రూ.3,84,000 స్వాహా

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతాలో దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు స్వాహా చేసిన ఘటన మండలంలో వెలుగుచూసింది. ఖాతాకు అనుసంధానమైన సెల్‌ఫోన్ నంబరుకు మెసేజ్‌లు రాకుండా నియంత్రించి, డబ్బును ఇతర ఖాతాలకు మళ్లించినట్లు తెలిసింది. వివరాలిలా.. మండాది గ్రామ రైతు పాతకోటి పెదసైదారెడ్డికి మాచర్లలోని ఓ బ్యాంకులో ఖాతా ఉంది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఆయన చరవాణికి సిగ్నల్స్ నిలిచిపోయాయి. మంగళవారం మాచర్లలో సెల్‌కు మరమ్మతులు చేయించగా సిగ్నల్స్ వచ్చాయి. అదేరోజు సాయంత్రం ఫోన్‌పే ద్వారా బ్యాంకు ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించగా రూ.3,84,000 మాయమైనట్లు గుర్తించారు. బ్యాంకుకు వెళ్లి విషయం చెప్పగా.. ఇతర ఖాతాలకు నగదు బదిలీ అయినట్లు సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నానని బాధితుడు గ్రహించి గురువారం పోలీసులను ఆశ్రయించారు.

పిల్లల్లో ఒదిగి.. ఆనందడోలికల్లో మునిగి..

విద్యార్థులతో మమేకమైన జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలంలోని కట్టుబడివారిపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఒకటో తరగతి విద్యార్థులను తెలుగు, ఆంగ్లంలో గేయాలు, పద్యాలు చెప్పాలని కోరారు. చిన్నారులు తడబడకుండా చకచకా సమాధానాలు చెప్పడంతో డీఈవో మంత్రముగ్ధులయ్యారు. వెంటనే చిన్నారుల మధ్యలో కూర్చొని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు ప్రశ్నలు అడగ్గా ఆమె ఆనందంగా సమాధానాలిచ్చారు. అనంతరం 4, 5 తరగతుల్లో విద్యార్థులతో పాఠాలు చదివించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల ప్రగతి నివేదికలు, పరీక్ష ఫలితాలపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం హనుమయ్య, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎనీవేర్ అక్రమాలు

తప్పుడు పత్రాలు సృష్టించి..
సర్వే నంబర్లు మార్చి రిజిస్ట్రేషన్లు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

✦ అమరావతి మండలం మునగోడుకు చెందిన ఉషారాణికి చెందిన ఏడున్నర సెంట్ల భూమికి తప్పుడు పత్రాలు సృష్టించి, సర్వే నంబర్లు మార్చి గ్రామానికే చెందిన అయిదుగురు ఎనీవేర్ విధానంలో సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఉషారాణి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం.. వెంటనే విచారణకు ఆదేశించడంతో తప్పుడుపత్రాల వ్యవహారం బయటపడింది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్.. తప్పుడు పత్రాలు, సర్వే నంబర్లు మార్చి మోసం చేయడంపై సత్తెనపల్లి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 4న అయిదుగురిపై కేసు నమోదైంది.

✦ సత్తెనపల్లి పట్టణంలోని వివిధ సర్వే నంబర్లలో తనకు 3,401.4 చదరపు గజాల ఖాళీ స్థలం ఉందని పట్టణ ప్రణాళికా విభాగం నుంచి ఎండార్స్‌మెంట్ సృష్టించి వెంకట్రావు అనే వ్యక్తి కృష్ణా జిల్లా మైలవరం, విజయవాడ పటమట రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మున్సిపల్ కమిషనర్, సర్వేయర్ సంతకాల్ని ఏకంగా ఫోర్జరీ చేశారు. దీనిపై వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

ప్రజల సౌకర్యార్థం స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో అమలు చేస్తున్న ఎనీవేర్ విధానాన్ని కొందరు ఉద్యోగులతో కలిసి అక్రమార్కులు దుర్వినియోగం చేస్తున్నారు. ఎక్కడి నుంచైనా భూములు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అక్రమాలకు వినియోగిస్తున్నారు. జిల్లాలో ఓ ముఠా ఇందుకు ప్రత్యేకంగా తిరుగుతోంది. ప్రభుత్వానికి చెందిన విలువైన ఖాళీ స్థలాలు, భూముల్ని గుర్తించి వాటికి తప్పుడు పత్రాలు సృష్టించి, అధికారుల ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు వారికి సహకరిస్తున్నట్లు కొన్ని రిజిస్ట్రేషన్ పత్రాల్ని చూస్తే వెల్లడవుతోంది.

✦ గుంటూరు జిల్లా నల్లపాడులో రూ.కోట్ల విలువ చేసే 400 ఎకరాల భూమిని ఎనీవేర్ కింద నరసరావుపేట కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. మంత్రి లోకేశ్‌కు బాధితుడు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మూడు నెలల కిందట జరిగిన ఈ ఘటన సంచలనమైంది.

✦ నరసరావుపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజులుగా ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో ఎనీవేర్ రిజిస్ట్రేషన్ల అంశం జిల్లాలో చర్చనీయాంశమైంది.

☛ పోలీసు శాఖకు చెందిన 10 సెంట్ల స్థలం సత్తెనపల్లిలో ఉంటే ఎనీవేర్ రిజిస్ట్రేషన్‌కు యత్నించారు. సబ్ రిజిస్ట్రార్ ఆమోద ముద్ర వేయకపోవడంతో చివర్లో ఆ ప్రక్రియ ఆగిపోయింది.

☛ సాధారణ రిజిస్ట్రేషన్లతో పోల్చితే వీటికి మామూళ్లు భారీగా ముడుతుండటంతో కొందరు ఎనీవేర్‌కు సై అంటున్నారనే ఆరోపణలున్నాయి. పర్యవేక్షక అధికారులు ఎప్పటికప్పుడు ఇలాంటి రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించి అక్రమాలకు ఆదిలోనే అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

23న తితిదే భగవద్గీత కంఠస్థ పోటీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త రత్నాకరం రాము తెలిపారు. నరసరావుపేటలోని శంకరమఠంలో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు వివరాలకు 99890 23329 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

సాగర్ నీటిమట్టం 589.70 అడుగులు

విజయపురిసౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రం 7 గంటలకు 589.70 అడుగులకు చేరింది. ఇది 311.1486 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి 44,014 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 33,414, కుడికాలువకు 10,000, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 600 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

11 మండలాలు.. 167 హెక్టార్లు

నరసరావుపేట వ్యవసాయం, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఉద్యాన పంటల లెక్క తేలింది. జిల్లావ్యాప్తంగా 11 మండలాల్లో 167 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. అత్యధికంగా మిరప పంటకు నష్టం వాటిల్లింది. బాధిత రైతులు 326 మందికి పెట్టుబడి రాయితీగా రూ.55.41 లక్షలు అందించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జిల్లాలోని బెల్లంకొండ, బొల్లాపల్లి, చిలకలూరిపేట, యడ్లపాడు, మాచవరం, నాదెండ్ల, నరసరావుపేట, నకరికల్లు, రాజుపాలెం, వెల్దుర్తి, వినుకొండ మండలాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు.



పంట	దెబ్బతిన్న విస్తీర్ణం (హెక్టార్లలో)	బాధిత రైతులు	పెట్టుబడి రాయితీ (రూపాయల్లో)
మిరప	129.683	256	45,38,905
అరటి	6.220	11	2,17,700
బొప్పాయి	0.400	1	10,000
ఏనుగు పండు	0.500	1	17,500
కూరగాయలు	28.894	54	7,22,350
పూలు	1.410	3	35,250

అవకాశం వదులుకోవద్దు

సత్తెనపల్లి, నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే

8న ముగియనున్న ఈ-పంట నమోదు గడువు

బీమాతో పాటు విపత్తుల సమయంలో నష్టపరిహారం, పంట ఉత్పత్తుల విక్రయం, రాయితీలు, ప్రోత్సాహకాలు అందుకునేందుకు ప్రామాణికమైన ఈ-పంట నమోదు గడువును కూటమి ప్రభుత్వం పొడిగించింది. గతనెల 30న నమోదు గడువు ముగిసింది. తుపాను ప్రభావంతో నమోదు ప్రక్రియ నెమ్మదించడం, పంట నష్టపోయిన వారిలో ఈ-పంట నమోదు చేయించుకోని వారు ఎక్కువ మంది ఉండటంతో మరో అవకాశాన్ని కల్పించారు. ఈ నెల 8 వరకు నమోదు చేయనున్నారు. రైతులు అవకాశాన్ని వదులుకోకుండా రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి సాగు వివరాల్ని వెంటనే నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉంది.

వివరాలు నమోదు చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకురాలు

జిల్లాలో వ్యవసాయ పంటలకు సంబంధించి సాధారణ సాగు విస్తీర్ణం 1,55,607 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 1,77,496 హెక్టార్లలో వివిధ పంటలు వేశారు. వాటి వివరాలు ఈ-పంటలో నమోదుచేస్తే రైతులకు భరోసా ఉంటుంది. ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో ఈ-పంట నమోదు జాబితాలు ప్రదర్శించనున్నారు. అభ్యంతరాలు, వినతుల్ని పరిష్కరించి 15వ తేదీ తుది జాబితా ప్రకటించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

వసూళ్ల ఫిర్యాదులతోనే తనిఖీలు

☛ ఏసీబీ ఏఎస్పీ మహేంద్ర మథే ☛ రెండోరోజూ సోదాలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చే సామాన్యుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ ఏఎస్పీ మహేంద్ర మథే చెప్పారు. నరసరావుపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు రెండోరోజు గురువారం రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. ఓ ఇద్దరు ఉద్యోగుల ఆర్థిక లావాదేవీలపై నిఘా వేశామని ఏఎస్పీ తెలిపారు. ఫోన్‌పేలో ఇతరుల నుంచి నగదు బదిలీ చేసుకున్నట్లు గుర్తించామన్నారు. ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు, నగదు లావాదేవీలు, రిజిస్ట్రేషన్ భూముల సంఖ్య, వచ్చిన ఆదాయం మధ్య వ్యత్యాసాలు, ఆన్‌లైన్ డాక్యుమెంట్లు తదితరాల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పలు కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు సురేశ్‌బాబు, మన్మథరావు, ఇతర సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. ఏసీబీ సోదాల నేపథ్యంలో కార్యాలయ సమీపంలోని దస్తావేజు లేఖరుల దుకాణాలు రెండో రోజు కూడా తెరుచుకోలేదు.

విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

జాతీయ, రాష్ట్ర రహదారుల వెంట ఏర్పాటు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ఎలక్ట్రాన్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆయిల్ ఖర్చు లేకపోవడం.. ఆదా ఎక్కువగా ఉండటంతో రోజూ తక్కువ దూరం ప్రయాణించేవారు ఈవీ వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఛార్జింగ్ కేంద్రాలు సరిపడా లేనందున వాహనదారులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహక నిధులతో విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఐదు ఉపకేంద్రాలను గుర్తించారు. మరికొన్నింటిల్లో ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలోని 28 మండలాలు, ఆరు పట్టణాలు, రెండు నగర పంచాయతీల పరిధిలో 135 విద్యుత్తు ఉప కేంద్రాలున్నాయి. జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్నవి.. మండల, మున్సిపల్ కేంద్రాల్లో మార్గాలకు 100 మీటర్ల దూరంలోని ఉపకేంద్రాల్ని ఛార్జింగ్ కేంద్రాలకు ఎంపిక చేస్తున్నారు. ఐదు సెంట్ల ఖాళీ స్థలమున్న వాటిని ప్రధానంగా గుర్తిస్తున్నారు.

❖ జిల్లాలో ఇప్పటికే వెల్దుర్తి, శిరిగిరిపాడు, నడికుడి, రెంటచింతల, సత్తెనపల్లి పట్టణంలోని విద్యుత్తు ఉపకేంద్రాలను ఏపీసీపీడీసీఎల్ అధికారులు ఈవీ ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎంపిక చేశారు. మిగిలిన వాటి ఎంపిక ప్రక్రియ చురుగ్గా సాగుతోంది.

త్వరలో పత్తి కొనుగోళ్లు

దాచేపల్లి, న్యూస్‌టుడే: త్వరలో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు తెలిపారు. దాచేపల్లిలోని నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం పత్తి కొనుగోలు కేంద్రాలపై డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో చర్చించారు. జగ్గారావుతోపాటు మార్కెటింగ్ ఏడీ ఉపేంద్ర, ఏడీఏ కృష్ణదేవరాయలు, ఏడీ జగదీష్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పత్తిలో తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎనిమిది శాతం తేమ ఉంటే క్వింటాకు రూ.8110గా ప్రభుత్వం ధర నిర్ణయించినట్లు చెప్పారు. సీసీఐ యాప్ ద్వారా పత్తి కొనుగోలు విధానం, రైతులు అనుసరించాల్సిన ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ బెల్లంకొండ భారతి, యార్డు కార్యదర్శి శ్రీనివాసరావు, ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

(c) eenadu

తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించాలి

జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశం

సీఎం సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు, అధికారులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కలెక్టర్లు దృష్టిసారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ సూచించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనపై వీక్షణ సమావేశం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతికా శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన అధికారి మాట్లాడుతూ 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలను ఓటరు తండ్రి పేరుతో అనుసంధానం చేయాలన్నారు. అలాగే 2002 నాటి ఓటర్ల జాబితా 2025 జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా చేరిన వారు తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. బీఎల్‌వోలు ఇంటింటా సర్వే చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల ధ్రువపత్రాల పరిశీలన తప్పనిసరిగా చేసే అంశంపై అధికారులు శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలను భాగస్వాములను చేయాలన్నారు. కొత్తగా ఓటుహక్కు పొందిన వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ వలస వెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు ఉన్న వారు, మృతి చెందిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై దృష్టిసారిస్తామన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి సూచనలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డీఆర్వో మురళి, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

డేటా ఆధారిత పాలనపై సదస్సు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: అమరావతిలో రాష్ట్ర సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు అధ్యక్షతన డేటా ఆధారిత పాలన అనే అంశంపై వీక్షణ సమావేశం నిర్వహించారు. దీనికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు, అధికారులు హాజరయ్యారు. సమావేశంలో భాగంగా సదస్సు నిర్వహించారు.

ఆటే లోకమై.. గెలుపే లక్ష్యమై

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే

బాలికలకు సూచనలు ఇస్తున్న శిక్షకులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బాలికలు ఆటలపై మక్కువ చూపుతున్నారు. కఠోర సాధన చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కృషి పట్టుదల, సాధించాలనే తపన ఉంటే గమ్యం చేరడం సులువేనని నిరూపిస్తున్నారు. ఒక వైపు చదువులో రాణిస్తూనే మరోవైపు సాఫ్ట్‌బాల్ క్రీడలో సత్తా చాటుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌ల సూచనలు, శిక్షణలో మెలకువలు నేర్చుకుని ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొని పతకాలు కైవసం చేసుకుంటున్నారు. రొంపిచర్లలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-17 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు పశ్చిమగోదావరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిలో కొందరు గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటారు. త్వరలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్న వారి బలాబలాలు ఏంటో చూద్దాం.

పిచ్చర్‌గా కీలకపాత్ర.. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరుకు చెందిన **ప్రసన్న జ్యోతి** పిచ్చర్‌గా చక్కటి ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి సీనియర్ బాలికల జట్టుకు రెండు సార్లు ప్రాతినిధ్యం వహించింది. గతంలో జట్టు విజయంలో తనదైన ముద్ర వేసింది. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నదే ధ్యేయంగా తర్ఫీదు పొందుతుంది.

ఆల్‌రౌండర్‌గా మెరుపులు.. గుంటూరు జిల్లా పల్లపాడుకు చెందిన **కుంచాల చందన**కు సాఫ్ట్‌బాల్ ఆటలో ఆల్‌రౌండర్. బ్యాటర్‌గా, ఫీల్డర్‌గా, పిచ్చర్‌గా చక్కటి ప్రతిభ చూపి జట్టు విజయంలో తనదైన ముద్ర స్పష్టంగా కనిపించేలా ఆటలో మెరుపులు మెరిపిస్తుంది. గతంలో 7 సార్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. గత ఏడాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ప్రభుత్వ ఉద్యోగం తన లక్ష్యమని చెబుతోంది.

పరుగులు చేయటంలో నేర్పరి.. మాచర్లకు చెందిన **ఎం.విజయలక్ష్మి** సాఫ్ట్‌బాల్‌లో బ్యాటర్‌గా చక్కటి ప్రతిభ కనబరిచి పాయింట్ తీసుకు రావడంలో నేర్పరిగా పేరు తెచ్చుకుంది. ఇప్పటి వరకు ఒకసారి జాతీయ స్థాయి, రెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది. క్రీడా కోటాలో ఉన్నత చదువులు చదువుకోవాలన్న లక్ష్యంతో ఈ ఆటను ఎంచుకున్నట్లు చెబుతోంది.

క్యాచర్‌గా గుర్తింపు.. రొంపిచర్లకు చెందిన **పి.చంద్రిక** సాఫ్ట్‌బాల్‌లో క్యాచర్‌గా గుర్తింపు పొందింది. పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక సభ్యురాలిగా పేరు తెచ్చుకుంది. నాలుగు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో సాధించిన విజయాల్లో కీలకంగా వ్యవహరించింది. నర్సీపట్నంలో నిర్వహించిన అండర్-14 సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయానికి ఈమె ఆటతీరు దోహదం చేసింది. క్రీడా కోటాలో డాక్టరు సీటు సాధించాలన్న లక్ష్యంతో ఆటలకు ప్రాధాన్యం ఇస్తుంది.

వినుకొండ సీహెచ్‌సీకి నలుగురు వైద్యులు

డిప్యుటేషన్‌పై నియామకం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రానికి నలుగురు వైద్యులను డిప్యుటేషన్‌పై నియమించగా వారు గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు డీసీహెచ్‌ఎస్ ప్రసూన తెలిపారు. వైద్యశాలలో నలుగురు మహిళా వైద్యులు దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. సమస్యను కలెక్టర్, సెకండరీ హెల్త్ ఉన్నతాధికారులకు తెలియజేయగా రోగుల ఇబ్బందుల దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీప వైద్యశాలల నుంచి కేటాయించిన వారు బాధ్యతలు స్వీకరించారన్నారు. ఈపూరులో విధులు నిర్వహించే అబ్దుల్ రజాక్ (ఎనస్తీషియా), నరసరావుపేట నుండి రాజశేఖర్ (ఎంబీబీఎస్), సౌజన్య (గైనకాలజిస్ట్), సత్తెనపల్లి నుంచి నవ్య (ఎంబీబీఎస్)ను కేటాయించారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వీరు వినుకొండలో విధులు నిర్వహిస్తారన్నారు.

ఒకేసారి సెలవులో ఎందుకు వెళ్లారో..

సీహెచ్‌సీలో మహిళా వైద్యులు, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో మహిళా వైద్యులు, సిబ్బంది ఫిర్యాదుతో రాష్ట్ర సెకండరీ హెల్త్ అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 4న డీసీహెచ్‌ఎస్ ప్రసూన వినుకొండ వైద్యశాలలో విచారణ చేశారు. విచారణ అనంతరం నలుగురు వైద్యులు స్రవంతి (ఎనస్తీషియా), శిరీష (మహిళా వైద్యురాలు), మెర్సీ ప్రియాంక (గైనకాలజిస్ట్), హారిక రెడ్డి (జనరల్ డ్యూటీ) ఒకేసారి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సెలవులో వెళ్లిన నలుగురు వైద్యులు గురువారం కలెక్టర్‌ను కలిసినట్లు తెలిసింది. విచారణ ముగిసిన మరునాడే సెలవులో వెళ్లడం వెంటనే డిప్యుటేషన్‌పై నలుగురిని నియమించడం చకచకా జరిగిపోయాయి. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఎవరిపై ఉంటాయోనని అందరిలో ఆందోళన నెలకొంది.

ఘనంగా కొమ్మాలపాటి పుట్టినరోజు

కేకు కోస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు, నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలను పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అరవిందబాబు, తెదేపా వైద్యవిభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువ నేత డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ తదితరులు కేకు కోసి పంచారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన కృషిని ప్రశంసించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయ్‌కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు మద్దిరాల గంగాధర్, సాతులూరి కుమార్, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్దన్ బాబు, రాపర్ల జగ్గారావు పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఉద్యోగం లేదనే మనస్తాపంతో నవ వరుడు బలవన్మరణం

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ఉద్యోగం లేదనే మనస్తాపంతో యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నరసరావుపేటలో జరిగింది. రెండో పట్టణ ఎస్సై ప్రియాంక తెలిపిన వివరాల మేరకు.. క్రోసూరు మండలం అందుకూరికి చెందిన కుంటా వెంకటేష్ (24)కు మూడు నెలల క్రితం వివాహమైంది. పెళ్లయిన నాటి నుండి భార్యతో కాపురానికి వెళ్లలేదు. నరసరావుపేట పట్టణం బరంపేటలో ఉంటున్నాడు. ఉద్యోగం లేదని బాధపడేవాడు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి నరసరావుపేటలో ఓ వైద్యశాలకు, పరిస్థితి విషమించడంతో గుంటూరు తరలిస్తుండగా మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైకాపాకు మండల ఉపాధ్యక్షుడి రాజీనామా

కట్టుబడివారిపాలెం సర్పంచి పదవికి..

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం సర్పంచి ముత్యాల రామారావు తన పదవికి రాజీనామా చేశారు. మండల వైకాపా ఉపాధ్యక్షుడిగా ఉన్న ఈయన పార్టీని వీడుతున్నట్లు గురువారం రాత్రి వీడియో ద్వారా ప్రకటించారు. వైకాపా పాలనలో తాను పదవిలో ఉన్నప్పటికీ గ్రామంలో అభివృద్ధి పనులేమీ చేయలేకపోయానని ఆవేదన వెలిబుచ్చారు. ఏ పార్టీలో చేరేది త్వరలో నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు.

గల్లా పెట్టె తీసుకెళ్లి.. నగదు వెదజల్లి..

బుద్ధిమాంద్యుడి నిర్వాకం

శావల్యాపురం, న్యూస్‌టుడే : మతిస్థిమితం లేని వ్యక్తి ఓ కూరగాయల దుకాణం నుంచి గల్లా పెట్టె తీసుకెళ్లి నగదు వెదజల్లిన ఘటన శావల్యాపురంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఎన్టీఆర్ కూడలి వద్ద ఓ కూరగాయల దుకాణ నిర్వాహకురాలు గౌరి మార్కెట్ లోపలకు వెళ్లగా ఆ సమయంలో వచ్చిన మతిస్థిమితం లేని వ్యక్తి గల్లా పెట్టె తీసుకెళ్లాడు దానిలో రూ.10వేలుపైగా ఉన్నాయని బాధితురాలు వాపోయింది. ఇంతలో ఎన్టీఆర్ బొమ్మ ఎదురు వీధిలో కరెన్సీ చల్లుతూ ఓ వ్యక్తి వెళుతున్నాడని తెలిసి అక్కడిక వెళ్లి అతని నుంచి గల్లా పెట్టె తీసుకోగా అందులో రూ.2వేలు మాత్రమే ఉండడంతో చేసేదేమీ లేక ఆమె నిట్టూర్చింది. బుద్ధిమాంద్యుడు కావడంతో అతన్ని ఏమీ అనకుండా వదిలేశారు.

భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

బోడేపూడి వెంకట సుబ్బారావును సత్కరిస్తున్న రఘురామకృష్ణరాజు, జీవీ ఆంజనేయులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు బోడేపూడి వెంకట సుబ్బారావు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులైన బోడేపూడి వెంకట సుబ్బారావుకు గుంటూరు జేకేసీ కళాశాలలో గురువారం రాత్రి ఆత్మీయ సత్కారం జరిగింది. రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ జగన్ అరాచక పాలన సాగుతున్నప్పుడు ధైర్యంగా నిలబడి పోరాడారన్నారు. పారిశ్రామికవేత్తగా ఉన్నప్పటికీ భయపడలేదన్నారు. ఆయన రాబోయే రోజుల్లో పారిశ్రామికవేత్తగా, రాజకీయ నేతగా మరింతగా రాణించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుబ్బారావులో మంచితనం, సేవ చేయాలనే తపన ఉందని, దైవసన్నిధిలో భక్తులకు సేవ చేసే అవకాశం దక్కడం అదృష్టమన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన సుబ్బారావు పారిశ్రామికవేత్తగా ఎదిగారన్నారు. ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, యరపతినేని శ్రీనివాసరావు, గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెదేపా నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, నిమ్మల శేషయ్య, భాజపా నేతలు లంకా దినకర్, వల్లూరి జయప్రకాశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్, గడిపూడి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేకున్నా పరీక్ష రాసే యత్నం

చివరి నిమిషంలో అడ్డుకున్న డీఈవో

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : యడ్లపాడు మండలం బోయపాలెంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో డిప్యుటేషన్‌పై ఆంగ్ల అధ్యాపకుల నియామకానికి గుంటూరులో గురువారం రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష రాసేందుకు నిబంధనల ప్రకారం అర్హత లేకున్నా నూజండ్ల మండలం ములకలూరు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఓ ఆంగ్ల ఉపాధ్యాయిని హాజరయ్యారు. ఈ విషయాన్ని గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారి, డైట్ ప్రిన్సిపల్ చంద్రకళ ఆఖరి నిమిషంలో ఆమెను అడ్డుకున్నారు. ఆమెకు అర్హత లేకున్నా కమిషనర్ కార్యాలయంలోని ఇద్దరు ఉన్నతాధికారుల సాయంతో పరీక్షకు వెళ్లేందుకు హాల్‌టిక్కెట్ వచ్చేలా పల్నాడు జిల్లాలోని ఒక ఉప విద్యాశాఖ అధికారి చక్రం తిప్పినట్లు సమాచారం. దీనిపై విచారించి విద్యాశాఖ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని మిగిలిన అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై డీఈవో చంద్రకళను సంప్రదించగా అర్హులైన వారికే పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించామన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం.. మాజీ మంత్రి రజిని అనుచరులపై కేసు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నిరుద్యోగుల నుంచి రూ.లక్షల్లో నగదు వసూలు చేసి మోసం చేశారనే ఆరోపణలపై మాజీ మంత్రి విడదల రజిని అనుచరులు నలుగురిపై చిలకలూరిపేట గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఉద్యోగాలు ఇప్పిస్తానని మాజీ మంత్రి అనుచరులు బత్తుల శ్రీగణేష్, కుమారస్వామి కావూరు, బొప్పూడి గ్రామాల పరిధిలో తమ వద్ద నగదు తీసుకున్నట్లు బాధితులు వెంకటేశ్వరరావు, మాబు సుభాని ఇటీవల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. నగదు తీసుకునే సమయంలో రజిని వ్యక్తిగత పీఏలు రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారని పేర్కొన్నారు. ఈ మేరకు బత్తుల శ్రీ గణేష్, కుమారస్వామి, రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

అసంపూర్తి వసతులపై డీఎల్‌పీవో పరిశీలన

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ప్రైవేట్ వెంచర్‌లో అసంపూర్తి వసతులపై ఫిర్యాదులు రావడంతో డీఎల్‌పీవో లక్ష్మణరావు గురువారం విచారణ చేపట్టారు. చీకటీగలపాలెం పంచాయతీ పరిధిలోని ఈ వెంచర్‌లో తాగునీరు, విద్యుత్తు సదుపాయం లేక అల్లాడిపోతున్నామని ఇక్కడి గృహ యజమానులు డీజీపీ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌కు పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదులు చేశారు. దీంతో డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. తొలుత పంచాయతీ కార్యాలయంలో గృహ యజమానులతో చర్చించారు. వారు సమస్యలను ఏకరువు పెట్టారు. అన్నింటినీ నమోదు చేసుకున్న డీఎల్‌పీవో గృహ సముదాయాన్ని పరిశీలించి బాధితుల నుంచి రాతపూర్వక ఫిర్యాదు తీసుకున్నారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో సుందరరెడ్డి, కార్యదర్శి జిలానీ, గృహ యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మేడా వెంకట అశోక్, బిజ్జం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

యువకులపై లైంగిక వేధింపులు

రాళ్లతో దాడి చేసి హత్య

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కోరిక తీర్చాలని బలవంతం చేసిన వ్యక్తిని మద్యం మత్తులో యువకులు బండరాళ్లతో మోది హత్య చేసిన ఘటన బుధవారం అర్ధరాత్రి పిడుగురాళ్ల శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . పట్టణంలోని లెనిన్‌నగర్ ప్రాంతానికి చెందిన సంతోషరావు (36) సున్నపు బట్టీల్లో కూలీల మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఇతడికి పెళ్లయి ఇద్దరు పిల్లలున్నారు. అతడు ఇద్దరు యువకులతో కలిసి బైపాస్‌రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేట్ లేఔట్ వద్ద ఉన్న పాత భవనం వద్దకు వెళ్లాడు. అక్కడ మద్యం తాగిన తర్వాత యువకులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో యువకులు బండరాళ్లతో సంతోషరావుపై దాడి చేశారు. అనంతరం రక్తపు మరకలు ఉన్న దుస్తులతో యువకులు వెళుతుండగా.. పెట్రోలింగ్ పోలీసులు గుర్తించి, ఆరా తీయగా విషయం బయటపడింది. పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి చూడగా అతడు చనిపోయి ఉన్నాడు. నిందితులు జానపాడు గ్రామానికి చెందిన సుభానీ, సైదావలిగా గుర్తించారు. ఘటనా స్థలాన్ని సీఐ వెంకట్రావు, ఎస్సై మోహన్ పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి విద్యార్థి మృతి

వెంకటనరసయ్య (పాత చిత్రం)

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు గ్రామానికి చెందిన అర్తిమళ్ల వెంకటరావు, మేరి దంపతుల ఏకైక కుమారుడు వెంకట నరసయ్య(24) రైలు కిందపడి మృతి చెందాడు. యువకుడు నంబూరు వీవీఐటీలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం రాత్రి కళాశాల హాస్టల్ నుంచి బయటకు వచ్చాడు. అనంతరం బుడంపాడు సమీపంలో రైలు పట్టాలపై విగతజీవిగా పడి ఉండటాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. దేవుడు కడుపుకోత మిగిల్చాడంటూ వారు విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మేడికొండూరు: గుంటూరు నుంచి మినీలారీలో చౌక బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని గురువారం తెల్లవారుజామున అధికారులకు సమాచారం అందింది. పేరేచర్లలో మినీ లారీ సోదా చేయగా.. అనుమతి లేకుండా తరలిస్తున్న 40 క్వింటాళ్ల (80 బస్తాల్లో) చౌక బియ్యం కనిపించాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడి తీసుకెళ్తున్నట్లు తేలింది. బియ్యం, లారీ స్వాధీనం చేసుకుని మేడికొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. తాడికొండ నియోజకవర్గ సీఎస్‌డీటీ దేవరాజ్ ఫిర్యాదు మేరకు కొమెరపూడికి చెందిన మినీ లారీ చోదకుడు కట్టా ప్రదీప్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

లాభాల ఆశ చూపి రూ.॥ లక్షలకు టోకరా

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: చిలకలూరిపేటకు చెందిన బండారు అశోక్ బాపట్ల జిల్లా మార్టూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తారు. ఆయనకు నరసరావుపేటలోని ఓ బ్యాంకులో ఖాతా ఉంది. గత నెలలో టెలిగ్రామ్ యాప్ ద్వారా కొందరు పరిచయమయ్యారు. రూ.10 వేలు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించారు. తొలుత రూ.10 వేలకు రూ.13 వేలు నగదు ఖాతాలో జమ చూపారు. దీంతో లాభాలు వస్తాయని భావించిన అశోక్ రూ.11 లక్షలు నగదు అప్పుగా తెచ్చి ఖాతాలో జమ చేశారు. అప్పటి నుంచి లాభాలు ఆశ చూపిన వారి నుంచి స్పందన లేకపోవడంతో మోసపోయానని గ్రహించి రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, 129, 140 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 238.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 9553786677/9640496677.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Lakshmi Apartments, 860 Sft, Ground Floor, Flat No.7, Commercial Purpose Flat for Sale. Opp- Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur, AP. Contact Ph: 7662898989.

LAND FOR SALE

GENERAL

మెగా అవకాడో పామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥-40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

GENERAL

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, Telecaller: 11K- 15K+ Incen. @ Vijayawada ✆ 6304056516.

We are hiring! Looking for freshers and expr professionals to join think abroad. 70958 86886/ 89779 11172.

WANTED HDFC BANK కొరకు మంగళగిరి పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్ కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ. ✆9381936093

గుంటూరు, ఆటోనగర్ HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్/ ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ నందు SR Construction Site Inchargesగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 35000/- నుండి 45000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: Civil Diploma మరియు Civil Engineering వయస్సు: 30 సం॥ల పైన ఉండవలెను. వివరములకు సంప్ర. ✆ 89784 80429.

గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ నందు పనిచేయుటకు వెయిటర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. సంప్ర: 81431 98968.

గుంటూరు చౌడవరంలో వెంచర్లకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12H డ్యూటి 14 వేలు వయస్సు: 20-50Y ✆ 85209 77729, 85209 77759.

ఇంటిలో పనిచేయుటకు ఆడపని వారు కావలెను. ఉ 8:30 నుండి మ 1:30 వరకు చందన నర్సింగ్ హోమ్. అరండల్‌పేట 18/1, గుంటూరు. 94908 45700.

OT అసిస్టెంట్స్ & MLTలు వెంటనే కావలెను. శైలజ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, గుంటూరు వారి తోట 7వ లైను, గుంటూరు. ✆ 98490 19069.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, గుంటూరు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 7075476853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా - నరసరావుపేట బ్రాంచ్
డి.నెం.9-9-25, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.
ఫోన్: 08647-220576, Mail: narasa@bankofbaroda.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-4ఎ (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఆసక్తి పత్రం ఇస్తే ఇల్లు కేటాయింపు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలో నిర్మించిన టిడ్కో గృహాలకు 2017-18 సంవత్సరంలో లబ్ధిదారుల వాటా రూ.50వేలు చెల్లించిన వారు సమీప వార్డు సచివాలయాల్లో ఆసక్తి వ్యక్తీకరణ ఫారం అందిస్తే ఇళ్లు మంజూరు చేస్తామని మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు గురువారం తెలిపారు. గతంలో లబ్ధిదారుల వాటా చెల్లించిన వారికి గృహాలు మంజూరు చేశామన్నారు. తదనంతరం పలు కారణాలతో కొంత మంది లబ్ధిదారులకు గృహాల కేటాయింపు రద్దు చేయగా, కొంతమంది కోర్టులో కేసులు వేశారన్నారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పట్లో లబ్ధిదారుల వాటా చెల్లించి గృహాలు రాని వారు సచివాలయాల్లో సంప్రదించి ఈనెల 17లోగా ఇల్లు పొందేందుకు ఆసక్తి తెలుపుతూ పత్రం అందిస్తే ఖాళీల కనుగుణంగా ఇళ్లు కేటాయిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి పనులపై సమీక్ష

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరులో వివిధ శాఖల అధికారులతో డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సిద్దలింగమూర్తి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో వివిధ కార్యక్రమాల పురోగతిపై ఎంపీడీవో, ఏపీవో, టీఏ, క్షేత్ర సహాయకులతో సమీక్ష జరిపారు. అనంతరం సచివాలయ సిబ్బందితో పీ4పై చర్చించారు. మండలంలో బంగారు కుటుంబాల గుర్తింపు పూర్తయిందని, మార్గదర్శులు దత్తత తీసుకోవడమే మిగిలి ఉందన్నారు. అనంతరం గుండేపల్లి గ్రామం వెళ్లి మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఏపీవో పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలో పెదనందిపాడు రోడ్డులోని ఛార్లెస్ కాన్వెంట్ సమీపంలో పైపులైన్ లీకై నీరు వృథాగా పోతుంది. - **ప్రసాదరావు** ✔ పరిశీలించి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. నీటి వృథా అరికడతాం. - **మణికుమార్, పురపాలక సంఘ ఏఈ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? నరసరావుపేట పట్టణ శివారున రావిపాడు నుండి వల్లప్ప చెరువు మీదుగా సత్తెనపల్లి ఔటర్‌రింగ్ రోడ్డు వెళ్లే రహదారి వెంబడి వ్యర్థాలు పారబోస్తున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. - **సాంబశివరావు, వాహనచోదకుడు** ✔ రోడ్డు వెంబడి వ్యర్థాలు పోసే వారికి జరిమానా విధిస్తాం. - **రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి** - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

మాటు వేసి దోచేస్తున్నారు!

రహదారులే అడ్డాగా చెలరేగుతున్న చోరులు

రొంపిచర్ల- వడ్లమూడివారిపాలెం మధ్య ఇటీవల దోపిడీ చేసిన ప్రాంతం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలో పలు ప్రధాన రహదారులపై రోజుల వ్యవధిలో చోటుచేసుకున్న వరుస దోపిడీలతో సాయంత్రమైతే ప్రయాణానికి వాహనదారులు హడలిపోతున్నారు. ఆయా మార్గాల్లో కాలువలపై, రహదారుల మధ్యలో నిర్మించిన కల్వర్టులు, సుబాబుల్ తోటలనే అడ్డాగా చేసుకుని దొంగలు రెచ్చిపోతున్నారు. దీనికి తోడు ఇవే ప్రాంతాలు మందుబాబులకు నిలయాలుగా మారాయి. మద్యం తాగి ఖాళీ సీసాలను పంట పొలాల్లో వేయడంతో సాగు పనుల సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

● మండలంలో విప్పర్లపల్లికి చెందిన ఓ పాల వ్యాపారి సమీప గ్రామాల్లో పాలు సేకరించి వాటిని విక్రయించడానికి ద్విచక్రవాహనంపై పాత మద్రాసు రోడ్డు మీదగా పట్టణానికి బయల్దేరాడు. విప్పర్లపల్లి సమీపంలో ముసుగులు ధరించిన ముగ్గురు యువకులు అడ్డుకొని అతని వద్ద నగదు, సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు.

● కర్లకుంట ఎస్సీ కాలనీకి చెందిన దంపతులు పట్టణం నుంచి గ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా గ్రామం వెలుపల ఈద్గా వద్ద అయిదుగురు యువకులు అడ్డుకొని వారిపై విచక్షణ రహితంగా దాడి చేసి నగదు, ఫోన్ లాక్కెళ్లారు.

● రొంపిచర్లకు చెందిన వ్యక్తి వడ్లమూడివారిపాలెంలో ఓ ప్రైవేటు పాలకేంద్రంలో పనిచేస్తుంటాడు. పని ముగించుకొని ఇంటికి వస్తున్న అతన్ని ముగ్గురు యువకులు అడ్డుకొని సెల్‌ఫోన్ తీసుకున్నారు. చేతికి ఉన్న బంగారు ఉంగరం లాక్కొనే ప్రయత్నం చేస్తుండగా అటుగా ఓ వాహనం రావడంతో పారిపోయారు.

తరచూ దోపిడీలు జరిగే మార్గాలివే..

● విప్పర్లపల్లి- సుబ్బయ్యపాలెం మార్గంలో వాహనదారులను అడ్డుకోవటం వారి వద్ద నగదు దోచుకోవటం పరిపాటిగా మారింది. ● ఇటీవల రొంపిచర్ల- వడ్లమూడివారిపాలెం మార్గంలో కూడా ఈ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ మార్గంలో ఉన్న కల్వర్టులపై రాత్రిళ్లు ఎక్కువగా మద్యం తాగుతూ ఉంటారు. ● రొంపిచర్ల- అన్నవరం, పరగటిచర్ల- సంతగుడిపాడు మార్గంలో దొంగల బెడద ఉంటోంది. ● రొంపిచర్ల నుంచి గ్రామాలకు వెళ్లే అన్ని మార్గాల్లో కాలువ కట్టలు, కల్వర్టులు మందుబాబులకు నిలయంగా మారాయి.

గస్తీ పెంచుతాం

దారి దోపిడీ ఘటనలు జరిగిన తరువాత అనుమానం ఉన్న ప్రతి మార్గంలో నిత్యం గస్తీ ముమ్మరం చేశామని ఎస్సై మణికృష్ణ తెలిపారు. దోపిడీలపై మండల పరిధిలో మూడు ఫిర్యాదులు రాగా విచారించి నిందితులను గుర్తించి అరెస్టు చేశాం. కల్వర్టులపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిని డ్రోన్ల ద్వారా గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తాం. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

ఎంపిక పోటీలో సత్తా చాటుతున్న క్రీడాకారులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని హెచ్‌ఎం సుభాని అన్నారు. రొంపిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేట డివిజన్ అండర్-17 కబడ్డీ బాల బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన 9 పాఠశాలల నుంచి 180 మంది బాల బాలికలు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశామని పీడీ సైదయ్య తెలిపారు. వీరు బాపట్లలో నిర్వహించే ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి అండర్-17 బాల, బాలికల పోటీలకు నరసరావుపేట డివిజన్ నుంచి హాజరవుతారని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. పోటీలను డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పీడీలు పర్యవేక్షించారు.

గుండ్లకమ్మ వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

నూజండ్ల, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ నది నడక రహదారుల వద్ద ఎంపీడీవో ఉమాదేవి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నది పొంగి ప్రవహించడంతో ప్రమాద హెచ్చరిక బోర్డుల అవసరాన్ని గుర్తించారు. గతంలో నడకదారిలో దిగి పలువురు కొట్టుకు పోయిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని అన్నారం, నాగిరెడ్డిపల్లెలు, తంగిరాల, తెల్లబాడు, పువ్వాడ, త్రిపురాపురాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయించారు. పెద్దపెద్ద వాగుల వద్ద బోర్డు పెట్టించారు. గుండ్లకమ్మలో నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహించేటప్పుడు నది దాటరాదని, నిబంధలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కనమర్లపూడి(శావల్యాపురం), న్యూస్‌టుడే : స్థానిక సంసిద్ పాఠశాల విద్యార్థులు డివిజన్, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ సాగర్‌బాబు తెలిపారు. నరసరావుపేట మండలం కోటప్పకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 4న నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో కె.నాసరయ్య (800 మీటర్ల పరుగు ప్రథమ), అండర్-14 విభాగంలో ఎస్.హంసవర్షిత (400 మీటర్ల పరుగు ప్రథమ, 600 మీటర్ల పరుగు ద్వితీయ), ఎం.సాత్విక (200 మీటర్ల పరుగు ప్రథమ), కె.వరుణ్‌కార్తిక్ (400 మీటర్ల పరుగు తృతీయ, 600 మీటర్ల పరుగు ద్వితీయ), ఎం.అవినాష్, జి.షణ్ముఖ (అండర్-14 షాట్‌పుట్‌లో తృతీయ) స్థానాలు సాధించారన్నారు.

★ గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఎస్.హంసవర్షిత 600 మీటర్ల పరుగులో మొదటి స్థానం సాధించి ఈనెల 8న శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రకృతి సాగుతో ఆరోగ్యం బాగు

మాట్లాడుతున్న డీపీఎం అమలకుమారి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు రైతుల ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు దోహదపడుతుందని జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె. అమలకుమారి అన్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం కింద ఎంపికైన గ్రామాల్లోని పీఏసీ ఆర్పీలకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రధాన పంటలైన వరి, మిరప, పత్తి, మొక్కజొన్న, కూరగాయలతో పాటు పలు అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పంటలకు వినియోగించే కషాయాలు గ్రామ స్థాయిలోనే తయారు చేసి రైతులకు సకాలంలో అందించేందుకు కావాల్సిన వస్తువులను అందుబాటులో ఉంచుతామన్నారు. భూమి ఆరోగ్యంగా ఉండాలంటే 365 రోజులు పచ్చని పంటలతో భూమిని కప్పి ఉంచే విధానం పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎఫ్ఏ మల్లేశ్వరి, అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

బొమ్మలేసి.. పండగ వైభవం చాటి..

‘ఈనాడు’ ప్రతిభా పాటవ పోటీల్లో రాణించిన విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ శోభాదేవి, ఉపాధ్యాయులు

బహుమతులు పొందిన విద్యార్థినులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు ‘ఈనాడు’ ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. నరసరావుపేటలో శ్రీచైతన్య ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ‘మీకు ఇష్టమైన పండగ’ అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ ఆలోచలకు రూపమిచ్చి, చక్కని రంగులద్దారు. శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు ఎన్.నరసింహ (9వ తరగతి), జి.జాహ్నవి (7వ తరగతి), ఫణీంద్ర (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ శోభాదేవి బహుమతులను అందించి అభినందించారు. డీన్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

★ ప్రకాశ్‌నగర్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు డి.సింధన (10వ తరగతి), షేక్ ఆఫ్రీ (9వ తరగతి) అంకిత (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు డైరెక్టర్ సిబి అబ్రహం, ప్రధానోపాధ్యాయుడు ఇస్మాయిల్‌ఖాన్ బహుమతులు అందజేసి అభినందించారు.

ఉప్పలపాడు పాఠశాలకు ప్రత్యేక విద్యుత్తు లైన్

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో ఉప్పలపాడు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు ప్రత్యేక విద్యుత్తు లైన్ ఏర్పాటు చేశామని డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ లైన్ ద్వారా త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో పనులు పూర్తయ్యాయన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్‌రాజు తెలిపారు. మోటారుకు వెళ్లే వైరు తెగిపోవడంతో మోటారు పనిచేయలేదని కొత్త తీగ ఏర్పాటు చేసి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అప్పటి వరకు విద్యార్థులకు చాలినన్ని నీళ్లు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయిస్తున్నట్లు వివరించారు.

10 నుంచి యోగా శిక్షణ శిబిరం

నరసరావుపేట అర్బన్: శ్రీ వేంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 190వ ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట శాఖ నిర్వాహకుడు కూనిశెట్టి వెంకట జనార్దన్ తెలిపారు. పట్టణంలో పట్టాభిరామస్వామి ఆలయ ప్రాంగణంలోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో 28 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు 42 యోగాసనాలు, భంగిమలపై శిక్షణ ఉంటుందన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు దుప్పటి తెచ్చుకోవాలని తెలిపారు.

10 నుంచి ఉపాధి హామీ గ్రామసభలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి మొదటి గ్రామ సభలో పనులు గుర్తించిన విషయం తెలిసిందే. వీటికి పంచాయతీ ఆమోదం పొందేందుకు ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. 10న కాకాని, పెట్లూరివారిపాలెం, రెడ్డిపాలెం, దొండపాడు, 11న పమిడిమర్రు, కొండకావూరు, పమిడిపాడు, కేఎం అగ్రహారం, 12న యల్లమంద, గురవాయపాలెం, గోనెపూడి, చింతలపాలెం, 13న కేసానుపల్లి, కొత్తపాలెం, చిన్నతురకపాలెం, పెద్దతురకపాలెం, 14న అల్లూరివారిపాలెం, ఇక్కుర్రు, పాలపాడు, రావిపాడు, 15న ఇస్సపాలెం, ములకలూరు, లింగంగుంట్ల, అర్వపల్లి, 17న జొన్నలగడ్డ, ఉప్పలపాడు గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు.

ఆరేపల్లి దారిలో గుంతల పూడ్చివేత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: మండలంలో ఆరేపల్లికి వెళ్లే మార్గం గుంతలతో నిండి ప్రమాదకరంగా మారింది. దీనికి మరమ్మతులు నిర్వహించాలని గ్రామానికి చెందిన పలువురు గత సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు గుంతలు పడిన చోట డస్ట్ తోలించి గురువారం చదును చేయించారు. మండల తెలుగు యువత నాయకుడు కనిగిరి బాలమురళీకృష్ణ, బత్తుల శ్రీబాబు, తెదేపా నేతలు మరమ్మతు పనులు పర్యవేక్షించారు.

నేడు ప్రజాదర్బార్

వినుకొండ: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు స్వయంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

విద్యుత్తు అంతరాయాలకు ఇక చెల్లుచీటీ

ఏనుగుపాలెం ఫీడర్-2 ప్రారంభం

ఏనుగుపాలెం ఫీడర్ ప్రారంభోత్సవంలో డీఈఈ శ్రీనివాసరావు తదితరులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి విద్యుత్తు సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలకు ఇక కాలం చెల్లింది. వినుకొండలో 132 కేవీ నుంచి ఏనుగుపాలెం 33 కేవీ సబ్‌స్టేషన్‌కు కొత్తగా ఏర్పాటు చేసిన రెండో ఫీడర్‌ను ఏపీ సీపీడీసీఎల్ అధికారులు గురువారం ప్రారంభించారు. దీంతో నియోజకవర్గంలో 40 వేల కనెక్షన్లకు ఇకపై సరఫరా మెరుగుపడనుంది. గతంలో ఒకే ఫీడర్‌పై ఆరు సబ్‌స్టేషన్లకు విద్యుత్తు సరఫరా చేయడం వల్ల లోడ్ పెరిగి ఇబ్బందులు ఎదురయ్యాయి. లోవోల్టేజీతో పాటు లైన్ బ్రేక్ డౌన్ అయితే దానిని గుర్తించి పునరుద్ధరించేందుకు ఎక్కువ సమయం పట్టేది. దీనిని దృష్టిలో ఉంచుకుని రెండేళ్ల క్రితం రెండో ఫీడర్ మంజూరు చేశారు.

దొంగలు తీగలు ఎత్తుకెళ్లడంతో.. రెండో ఫీడర్ ఏర్పాటులో భాగంగా వినుకొండ నుంచి ఏనుగుపాలెం వరకు కొత్త లైన్ వేశారు. ప్రారంభం కాక ముందే దొంగలు కరెంట్ తీగలు అపహరించడంతో అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. ఈ ఏడాది జనవరిలో ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ రామ్‌సింగ్ పర్యటన సందర్భంగా ఈ విషయం వెలుగు చూసింది. ఆతర్వాత చాలా కాలం పురోగతి లేకపోవడంతో ‘తీగలు ఎత్తుకెళ్లినా అతీగతీ లేదు’.. ‘తీగల్లేవోయ్..ఎదురు చూపులే మిగిలాయ్’ శీర్షికలతో ఈ ఏడాది జనవరి 9, మార్చి 11 తేదీల్లో ‘ఈనాడు’లో ప్రత్యేక కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. రూ.26లక్షలు వెచ్చించి స్తంభాలకు తీగలు లాగడంతో పాటు బ్రేకర్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆరు సబ్‌స్టేషన్లలో ఏనుగుపాలెం, కారుమంచి, ములకలూరు ఒక ఫీడర్ పరిధిలోకి చీకటీగలపాలెం, చింతలచెర్వు, నూజండ్ల మరొక దానికి అనుసంధానం చేయడంతో అంతరాయాలు తగ్గడంతో పాటు సరఫరా మెరుగవుతుందని డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

ఈనాడు కథనాలకు స్పందన

చేతి పంపునకు మరమ్మతు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాయిపాలెంలో దొండపాడు వెళ్లే దారి పక్కన చేతిపంపు పాడైంది. గ్రామంలో విద్యుత్తు లేని సమయంలో స్థానికులు దీని నుంచి నీటిని తీసుకెళ్లారు. ఇది కొంత కాలంగా పనిచేయక చుట్టూ పచ్చగడ్డి పెరిగి అపరిశుభ్రంగా తయారైంది. ఈ సమస్యపై ఈ నెల 4న ‘చుక్క నీరివ్వదు’ శీర్షికన ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు. ఎత్తు తక్కువగా ఉండటంతో అదనపు పైపు బిగించి ఎత్తు పెంచారు. దాని చుట్టూ కాంక్రీటు వేసి రింగ్ ఏర్పాటు చేస్తామని కార్యదర్శి వెంకటకృష్ణ తెలిపారు.

తీరనున్న డ్రెయిన్ సమస్య

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు, స్థానికులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రకాశ్‌నగర్‌లోని ప్రధాన రహదారి చివర నివసించే ప్రజలకు ఊరట లభించింది. ఏడేళ్లుగా రహదారులు, డ్రెయిన్లు లేకపోవడంతో స్థానికులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై ‘ఈనాడు’లో పలు కథనాలు వచ్చాయి. దీంతో డ్రెయిన్ల నిర్మాణానికి పుడా రూ.25లక్షలు మంజూరు చేసింది. నిధులు ఇచ్చినా రెండు నెలల పాటు అధికారులు పనులు ప్రారంభించలేదు. దీనిపైనా కథనాలు రావడంతో స్పందించిన అధికారులు డ్రెయిన్లతో పాటు సీసీ రోడ్డు నిర్మాణానికి మొత్తం రూ.52లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే అరవిందబాబు, కమిషనర్ జస్వంత్‌రావు, తెదేపా నేతలు స్థానికులు గురువారం శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఉపాధి పథకం క్షేత్రసహాయకులు, సిబ్బంది, ఇంజినీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఉపాధి పథకం పనుల ప్రణాళికను తయారు చేయాలన్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు ఇస్తే పూర్తి చేయిస్తామన్నారు. బాధ్యతారహితంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీవో ఆంజనేయరాజు సిబ్బంది ఉన్నారు.

కొమ్మాలపాటి పుట్టినరోజు వేడుక

వినుకొండ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలను తెదేపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయన మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జగ్గారావు, సీనియర్ న్యాయవాది సైదారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

వినుకొండ, న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణపై మెప్మా రీసోర్స్ పర్సన్‌కు గురువారం శిక్షణ నిర్వహించారు. తడి, పొడి చెత్త వేరు చేయడం, కంపోస్ట్ తయారు చేయడం, ఇంటిపైన కూరగాయల సాగుపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు వివరించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సమన్వయకర్త శివపార్వతి, మున్సిపల్ కౌన్సిలర్ షకీల తదితరులు పాల్గొన్నారు.

బావుల్లో క్లోరినేషన్ చర్యలు

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్లలో బావుల నీటిని శుద్ధి చేయిస్తున్నట్లు సర్పంచి వెంకటస్వామి తెలిపారు. తాగునీటి పథకాలు, బావులను వారానికోసారి క్లోరినేషన్ చేయించడం ద్వారా ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తామన్నారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నీరు కలుషితమైనట్లు గుర్తించామన్నారు. కార్యదర్శి నాగులాలు సిబ్బంది ఉన్నారు.

రూ.1.65 లక్షల విలువైన సెల్‌ఫోన్ల అందజేత

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట ఒకటో పట్టణ పరిధిలో చోరీకి గురైన, పోగొట్టుకున్న రూ.1.65 లక్షల విలువ చేసే 11 సెల్‌ఫోన్లను బాధితులకు గురువారం అందజేసినట్లు సీఐ ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు సీఈఐఆర్ అనే పోర్టల్‌లో నమోదు చేసుకుంటే సాంకేతికతను వినియోగించి గుర్తించనున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్సైలు వంశీకృష్ణ, అరుణ ఉన్నారు.

ఇంట్లో చోరీకి విఫలయత్నం

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కొండవీడు కోట గ్రామంలో ఓ ఇంట్లో చోరీకి దుండగులు విఫలయత్నం చేశారు. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మొల్లా యాసిన్ ఇటీవల ఇంటికి తాళం వేసి సొంత పనులపై మరో గ్రామానికి వెళ్లారు. బాధితురాలు గురువారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. చోరీ యత్నం చేశారని గుర్తించింది. ఇంట్లో వస్తువులేవీ అపహరణ కాలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, క్లూస్‌టీంతో ఆధారాలు సేకరిస్తామని ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

ఆన్‌లైన్‌లో అసాంఘిక కార్యకలాపాలు - మహిళ అరెస్టు

యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడులో ఆన్‌లైన్ మాధ్యమంగా వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓ మహిళను గుర్తించినట్లు చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు చెప్పారు. నిందితురాలిని చిలకలూరిపేట మండలం పసుమర్రులోని ఆమె నివాసంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని ప్రజలను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వ్యభిచారం, కోడిపందేలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై శివరామకృష్ణ ఆయన వెంట ఉన్నారు.

వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులోని ఓ గృహంలో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం మేరకు ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ నేతృత్వంలో గురువారం దాడి నిర్వహించారు. అయిదుగురు విటులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్సై అరుణ అన్నారు.

కమ్మ సంఘం వారి ఆత్మీయ ఆహ్వానము

కమ్మజన కార్తీక వనసమారాధన

ది.09-11-2025 ఆదివారం ఉ॥ 10 గంటలకు

వేదిక : కమ్మ బాలుర హాస్టల్
రావిపాడు రోడ్, నరసరావుపేట

అత్యంత వైభవంగా నిర్వహించే
కమ్మజన కార్తీక వనసమారాధనకు
నరసరావుపేట మరియు పరిసర ప్రాంత
కమ్మజనులందరూ సకుటుంబ సమేతంగా
విచ్చేసి జయప్రదం చేయప్రార్థన.

నరసరావుపేట పట్టణంలోని ప్రధాన
సెంటర్ల నుండి ఉచిత బస్ సౌకర్యం కలదు.

సాంస్కృతిక, వినోద కార్యక్రమములు కలవు.

ఆహ్వాన కమిటీ
కమ్మసంఘం, నరసరావుపేట



జననం : 1921 మరణం : 7-11-99

26 వ వర్ధంతి

స్వర్గీయ సాదినేని చౌదరయ్య గారు

ఛైర్మన్, శ్రీ ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, గణపవరం, వయా చిలకలూరిపేట, గుంటూరు జిల్లా

మా ఉన్నతికోసం అహర్నిశలు మీరు చేసిన కృషిని మేము ఎన్నటికీ మరువలేము.
మీ కర్తవ్య దీక్ష సదా మాకు స్ఫూర్తిదాయకం. భౌతికంగా మీరు మా మధ్య లేకపోయినా
మీ జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయి. నేడు మీ 26వ వర్ధంతి సందర్భముగా
మీ దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ... నివాళులతో...

సాదినేని చౌదరయ్య కళాశాల & అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, మద్దిరాల చిలకలూరిపేట మండలం

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు, చిలకలూరిపేట

శ్రీ సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ చిలకలూరిపేట

సాదినేని చౌదరయ్య చారిటబుల్ ట్రస్ట్ చిలకలూరిపేట

శ్రీ ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్
గణపవరం, వయా చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

శ్రీ ధనలక్ష్మి ఎడ్యుకేషనల్ డవలప్‌మెంట్ సొసైటీ

(c) eenadu

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

కార్యకర్తలకు ఆర్థిక భరోసా

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధిని మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. కార్యకర్తల కుటుంబాలకు బీమా పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం ఉన్న కార్యకర్త అనుకోని పరిస్థితుల్లో చనిపోతే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక ఆసరా పార్టీ కల్పిస్తోందన్నారు. అనంతరం ఎనిమిది మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.40 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు.

తిరునాళ్లపై సమీక్ష

దుర్గి, న్యూస్‌టుడే: ఉద్యవరంలో ఈనెల 8న నిర్వహించే నాగమయ్య తిరునాళ్లపై సీఐ శ్రీనివాసరావు సమీక్షించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలన్నారు. ఎస్సై సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో పతకాలు

విద్యార్థులతో విద్యాశాఖ అధికారులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. అండర్-14 విభాగం డిస్కస్ త్రోలో ఎస్.ధనిత ప్రథమ, అండర్-14 విభాగం లాంగ్‌జంప్‌లో అఖిలప్రియ ద్వితీయ, అండర్- 17 విభాగం ట్రిపుల్ జంప్‌లో సుహాన ప్రథమ స్థానం సాధించారు. వీరు ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి యేసుబాబు, ఎంఈవోలు ఎ.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు తదితరులు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? కోనంకిపాలెం అగ్రహారం భూములకు అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర వాటా నిధులు మంజూరుకావటం లేదు. - సాంబిరెడ్డి, కేవీ పాలెం. ✔ ఆ భూములు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కానందున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అందేలా చూస్తాం. - వెంకటేశ్వర్లు, ఏవో - న్యూస్‌టుడే, అచ్చంపేట

? శ్రీనివాసపురంలోని ప్రధాన వీధిలో కొన్ని రోజులుగా తాగునీటి పైపు పగిలి రోడ్డుపై నీరు వృథాగా పోతోంది. - రామకృష్ణ, స్థానికుడు. ✔ పరిశీలించి తాగునీటి పైపులకు వెంటనే మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. - మణికుమారి, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, దాచేపల్లి

? పాత అంబాపురంలోని ఎస్సీ కాలనీలో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు. ✔ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - రామిరెడ్డిలు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? రెంటచింతల పెద్దిరాజు బజారులో నివసిస్తున్న వారికి ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ వల్ల ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - నాగిరెడ్డి ✔ స్పీడ్ బ్రేకర్‌ను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం. - శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి - న్యూస్‌టుడే, రెంటచింతల

? గ్రామంలోని నల్లపోల్ల బజారులో వీధి దీపాలు వెలగడం లేదు. - వెంకటేశ్వర్‌రెడ్డి, మిట్టమీదపల్లె ✔ త్వరలో ఏర్పాటు చేయిస్తాం. - మాచర్లయ్య, కార్యదర్శి - న్యూస్‌టుడే, వెల్దుర్తి

పల్నాటి బిడ్డలు.. ఆటల్లో పిడుగులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పల్నాడు ప్రాంతానికి చెందిన క్రీడాకారులు కబడ్డీ ఆటలో రాణిస్తున్నారు. జాతీయస్థాయిలో ఆడాలనే లక్ష్యంతో నిత్యం సాధన చేస్తున్నారు. మండలం, జిల్లాస్థాయిలో తరచూ ప్రతిభ చూపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. అండర్-15 విభాగంలో బాలబాలికల జిల్లా జట్టుకు పట్టణంలోని స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 7,8,9 తేదీల్లో కర్నూలులో జరగనున్నాయి. అక్కడ కూడా సత్తా చాటి జిల్లాకు బహుమతులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ పోటీలే లక్ష్యం

మాది సత్తెనపల్లి. మూడేళ్ల నుంచి కబడ్డీ ఆడుతున్నా. రైడ్ బాగా చేస్తుంటా. గతేడాది జరిగిన పోటీల్లో మా జట్టు ప్రథమ బహుమతి సాధించింది. గుంటూరులోని ఆద్య సీబీఎస్ఈ పాఠశాలలో జరిగిన పోటీల్లో ద్వితీయ బహుమతి దక్కించుకున్నాం. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. జాతీయస్థాయిలో ఆడాలన్నదే లక్ష్యం. - కొక్కెర నాని

కఠోర సాధన

మాది రాయవరం. తొమ్మిదో తరగతి చదువుతున్నా. మూడేళ్ల నుంచి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నా. ఇప్పటికే పలు పోటీల్లో బహుమతులు అందుకున్నా. చదువుల్లోనూ రాణిస్తున్నా. రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడంతో కఠోర సాధన చేస్తున్నా. రాష్ట్ర పోటీల్లో సత్తా చాటి జిల్లాకు బహుమతి తెస్తాం. - తేజ వెంకట నరేంద్రరెడ్డి

తల్లిదండ్రుల ప్రోత్సాహం

చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. రెండేళ్ల నుంచి కబడ్డీ, ఖోఖోలో సాధన చేస్తున్నా. గతేడాది జోనల్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నా. కొద్ది తేడా మా జట్టు ఓడిపోయింది. ఇటీవల జరిగిన మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో జిల్లా స్థాయిలో ఆడే అవకాశం కల్పించారు. అక్కడ కూడా ప్రతిభ చాటడంతో రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆటల్లో రాణిస్తున్నా. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఆడాలన్నదే లక్ష్యం. - రాఘవమ్మ

ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం

'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన

మాట్లాడుతున్న ఎస్సై సమందర్‌వలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దామని ఎస్సై సమందర్‌వలి సూచించారు. గురువారం వెల్దుర్తిలోని కస్తూర్బా పాఠశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ వంటి వాటిపై 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొన్నిచోట్ల విద్యార్థినులు వేధింపులకు గురవుతున్నారన్నారు. అందరూ అప్రమత్తతో ఉండి, వాటిని ఎదుర్కోవాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైన వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నతస్థాయికి వెళ్లాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లులు చెల్లించండి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని శిరిగిరిపాడు, వెల్దుర్తి, మండాది, మాచర్ల మండలం భైరనపాడు గ్రామాల పరిధిలోని జాతీయ రహదారిపై విద్యుత్తు దీపాలకు సంబంధించి రూ.9 లక్షల బకాయి ఉందని ఏడీ రామయ్య తెలిపారు. గురువారం వెల్దుర్తిలోని ఉపకేంద్రం వద్ద ఏడీ మాట్లాడుతూ జాతీయ రహదారుల అధికారులకు నోటీసులు పంపినా స్పందన లేదన్నారు. మరో రెండు రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే సరఫరా నిలిపివేస్తామన్నారు.

బొమ్మలు గీసి.. బహుమతులు పట్టి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో మాకు ఇష్టమైన పండగ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఆకట్టుకునే చిత్రాలు గీసి ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎస్కే అఫ్నా, తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎస్.హేమల్, ఎస్.భవజ్ఞ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు ఎం.నరసింహారావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ప్రతిభావంతులకు బహుమతులు అందజేసిన సెయింట్ ఆన్స్ ఉపాధ్యాయులు

మాచర్ల (కారంపూడి): మాచర్లలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రేణుకాదేవి ప్రథమ, కార్తీక్‌రెడ్డి ద్వితీయ, జెస్సికా తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ మరియ సుజాత, అనూష, మధువాణి, సంతోష్‌కుమార్, లక్ష్మీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలతో నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు

కొమ్మాలపాటి పుట్టినరోజు వేడుక

పెదకూరపాడులో కేకు కోస్తున్న నాయకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా, కొమ్మాలపాటి యూత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బొమ్మ సెంటర్, సాయిబాబా ఆలయం వద్ద, ముస్లిం కాలనీ, ఆనందపేటలో కేకు కోసి, శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, నేతలు గోపాలరావు, అప్పారావు, ఆంజనేయులు, మౌలాలి, సర్పంచి గుడిపూడి రాజు, రఘు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన స్తంభాన్ని సరిచేయరూ..

మండలంలో అడిగొప్పల నుంచి నిదానంపాడు ఆలయం వెళ్లే ప్రధాన రహదారి పక్కన 11 కేవీ విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. గాలి వానకు కూలే అవకాశం ఉంది. ఎప్పుడు ఏ ముప్పు వస్తుందోనని వాహనదారులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు - న్యూస్‌టుడే, దుర్గి

అడుగేయాలంటే భయం

మల్లవోలు ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం పడకేసింది. అక్కడి మురుగు కాలువలు నిండి నీరు సిమెంట్ రోడ్డుపైకి చేరింది. ఇంటి నుంచి కాలు బయటకు పెట్టలేని పరిస్థితి నెలకొంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. రోడ్డు పాచి పట్టింది. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పంచాయతీ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, మాచవరం

వంతెనపై రక్షణ ఏదీ?

అడిగొప్పల వద్ద సాగర్ కుడికాలువపై వంతెన ప్రమాదకరంగా ఉంది. పదేళ్ల కిందట లారీ వంతెన రక్షణ గోడను ఢీకొట్టి కాలువలో పడింది. అప్పట్లో సిమెంటు గోడను నిర్మించారు. దాన్ని పలు వాహనాలు ఢీకొనడంతో దెబ్బతింది. అడిగొప్పల గ్రామ రైతులు పశువులను వంతెన మీదుగా పొలాలకు తోలుకెళుతున్నారు. ఆ సమయంలో వాహనాలు వస్తుండటంతో పశువులు బెదిరి కాలువలో పడిన ఘటనలు ఉన్నాయి. వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అధికారులు స్పందించి రక్షణ గోడను నిర్మించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దుర్గి

మిరపలో పండాకు తెగులు

ఇటీవల కురిసిన అధిక వర్షాలకు మిరపలో పండాకు తెగులు కనిపిస్తోంది. ఆకులన్నీ పసుపు రంగులోకి మారి, రాలిపోతున్నాయి. పత్రహరితం లోపించినట్లు కనపడుతోంది. గంగిరెడ్డిపాలెం, మాచవరం, కొత్తపాలెం, పిల్లుట్ల, మల్లవోలుతోపాటు కొన్నిచోట్ల తెగులు ఉద్ధృతి కనిపిస్తోంది. దీని నివారణకు రైతులు మార్కెట్లో లభిస్తున్న పలు రకాల మందులు పిచికారి చేస్తున్నారు. భూమిలో అధిక తేమ కారణంగా మిరప మొక్కలు వేళ్ల ద్వారా పోషకాలు తీసుకోవడం కష్టతరంగా మారడంతో పండాకు తెగులు వస్తుందని పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి అంజలీబాయి తెలిపారు. కాంప్లెక్స్ ఎరువుల తోపాటు 19-19-19 లేదా ఫార్ములా-4, 6 మందులు విడతల వారీగా పిచికారీ చేయాలని సూచిస్తున్నారు. - న్యూస్‌టుడే, గంగిరెడ్డిపాలెం (మాచవరం)

హోటళ్లలో ప్లాస్టిక్ సంచుల స్వాధీనం

సత్తెనపల్లి: హోటళ్లలో ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ చెప్పారు. పట్టణంలోని హోటళ్లలో గురువారం సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లు, నిల్వ ఆహార సరకుల్ని స్వాధీనం చేసుకున్నారు.

స్వదేశీ వస్తువులు కొనండి

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులను కొనాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గోగినేని వెంకటరమణ ప్రజలను కోరారు. పల్లెగుంత గ్రామంలో గురువారం భాజపా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

దాచేపల్లి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో ఇరికేపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. రూ.11.20 లక్షలతో రోడ్లు, కాలువలు నిర్మించనున్నారు. నాయకులు పున్నారావు, నరసింహారెడ్డి, పుల్లయ్య, నారాయణ, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

క్రోసూరు(అచ్చంపేట): ఎస్టీయూ క్రోసూరు మండల శాఖ నూతన అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా రవికాంత్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా నూరుద్దీన్ బాషా ఎన్నికయ్యారు. వారిని పలువురు అభినందించారు.

జ్వరంతో మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని జానపాడులో జ్వరంతో ఓ వ్యక్తి గురువారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌వలికి మూడు రోజుల నుంచి జ్వరం వస్తోంది. స్థానికంగా వైద్యం పొందాడు. జ్వరం తగ్గకపోవడంతో బుధవారం రాత్రి పట్టణంలోని ఓ ఆసుపత్రికి వచ్చాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

నూతన భవనం ప్రారంభిస్తాం

సమస్యలు తెలియజేస్తున్న కౌన్సిలర్లు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘం కొత్త కార్యాలయ భవనాన్ని ఈ నెలాఖరులో ప్రారంభించటానికి కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ కొత్త చిన సుబ్బారావు చెప్పారు. గురువారం పురపాలక సంఘం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. కోఆప్షన్ సభ్యులు శెట్టిపల్లి పూర్ణ మాట్లాడుతూ ప్రస్తుత కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త భవనం పనులు పూర్తి చేయించి ప్రారంభించాలని కోరారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో చర్చించి భవనాన్ని ఎప్పుడు ప్రారంభించేది నిర్ణయిస్తామని ఛైర్మన్ సమాధానం ఇచ్చారు. 16వ వార్డు కౌన్సిలరు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల వద్ద మాంసం దుకాణాలతో అపరిశుభ్రంగా ఉంది. అక్కడ జంతువుల వధ లేకుండా చేయాలని సూచించారు. 9వ వార్డు కౌన్సిలర్ మాదల కిరణ్ మాట్లాడుతూ రోడ్డు మీద తోపుడు బండ్లు అడ్డదిడ్డంగా పెడుతున్నారు. వాహనదారులకు అసౌకర్యంగా ఉందన్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం చేయకుండా వంతెన పనులు చేపట్టారని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని 27వ వార్డు కౌన్సిలరు నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఆసక్తిగా క్రీడా పోటీలు

మాచర్ల(కారంపూడి): బిగ్‌హెల్ప్ ఎడ్యుకేషన్ మాచర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు గురువారం ప్రారంభించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా డైరెక్టర్ భాస్కరబాబు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

కబడ్డీ జట్టుకు ఎంపిక

రెంటచింతల,: మంచికల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నాగేశ్వరి అండర్-17 డివిజన్ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శిలార్ అహమ్మద్ తెలిపారు. దుర్గి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ చాటినట్లు చెప్పారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: రంగనాయక స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అయ్యప్ప పూజల్లో గురువారం జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

స్వచ్ఛత కరపత్రాలతో అధికారులు, సర్పంచులు

ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అసిస్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యర్థాల వర్గీకరణ, నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. తడి-పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు అందజేయాలని, తడి చెత్తతో ఎరువు తయారు చేయాలని సూచించారు. అసిస్ట్ ట్రైనర్ బొలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛ రథాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో జయరాజు, ఏవో వీరయ్య పాల్గొన్నారు.

ప్రకటన

సత్తెనపల్లి పురకాపురస్థుడు ప్రస్తుతం గుంటూరు నివాసి అయిన తేనేటి సైదులు గారి కుమారుడు తేనేటి అంబశేఖర్ వలన సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నా క్లైయింట్ అన్న గారు అయిన తేనేటి శివకోటి ప్రసాద్‌రావుకు ది.31-12-2004న భాగస్వామ్య రిజిష్టరు ద్వారా వచ్చి ఆయన స్వాధీనములో ఉండి సర్వ హక్కులతో అనుభవిస్తూ ఆయన సోదరుడు అయిన నా క్లైయింట్ అయిన తేనేటి అంబశేఖర్‌కు ది.19-08-2024న ఒక అన్ రిజిస్టర్ వీలునామాను వ్రాయించి ఇస్తూ ఈ దిగువ షెడ్యూలాస్తిని చెందచేసినాడనియూ సదరు వీలునామాలోని అంశములు ఆయన మరణానంతరము నా క్లైయింట్‌కు పూర్తి హక్కులతో ఈ దిగువ షెడ్యూలాస్తి చెందునట్లు వ్రాయించినాడనియు, నా క్లైయింట్ అన్న గారు అయిన తేనేటి శివకోటి ప్రసాదరావు ది.06-05-2025న మరణించినాడనియు, దరిమిళ ఈ దిగువ షెడ్యూలాస్తి నా క్లైయింట్ సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నాడనియు, ఇటీవలన నా క్లైయింట్ వదిన గారు అయిన తేనేటి విజయ ప్రేమ ఈ దిగువ షెడ్యూలాస్తిలో నా క్లైయింట్ స్వాధీనానికి ఆటంక పరుస్తూ ఉండగా నా క్లైయింట్ ఆమెపై సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో, ఓ.యస్. నెం.79/2025 అను దావాను వేసినాడనియు, నా క్లైయింట్‌ను నష్టపరిచే ఉద్దేశముతో సదరు విజయ ప్రేమ ఈ దిగువ షెడ్యూలాస్తిని ఎలాంటి హక్కులు లేకుండా వేరే వారికి అమ్ముచూపుతున్నట్లు తెలిసినది. కావున ఎవ్వరు కూడా ఈ దిగువ షెడ్యూలాస్తిని కొనకుండా ఉండవలసినదిగా కోరటమైనది. నా క్లైయింట్ వదినకు లేని హక్కులు, కొనేవారికి కూడా రావని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: సత్తెనపల్లి పుర పాత 2వ వార్డులో డి.నెం.207-ఎలో 39 చ॥గ॥లలో ఇంటి నెం.18-2-141 గల రెండంతస్తుల డాబా ఇల్లు ఈ హద్దుల మధ్య తూర్పు: మద్దు సాంబశివరావు గారి జాయింట్ గోడ హద్దు, దక్షిణం: బజారు హద్దు, పడమర: బజారు హద్దు, ఉత్తరం: తేనేటి సాంబశివరావు గారి జాయింట్ గోడ హద్దు.

E.Ella Reddy, Advocate
Sattenapalli-522 403
Ph: 08641-233000, Cell: 98854 48956

మీసేవ కేంద్రంపై చర్యలకు వినతి

కారంపూడి: ఒప్పిచర్లకు చెందిన మీసేవ కేంద్రాన్ని కారంపూడిలో ఏర్పాటు చేసి, ప్రజల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్న నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు గురువారం తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్‌కు వినతిపత్రం అందించారు. అదే కేంద్రంలో బీసీ పాయింట్‌ను నిర్వహిస్తున్నారని స్టేట్ బ్యాంకు మేనేజర్ సుధీర్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌యాదవ్, రాము, బాలకృష్ణ, మస్తాన్‌జాని, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై కుక్క దాడి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పోస్టాఫీసు బజారులో గురువారం కుక్క దాడి చేయడంతో వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. అమీనా అనే వృద్ధురాలు పోస్టాఫీసు బజారులో వెళుతుండగా కుక్క దాడి చేసింది. స్థానికులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం మరో వ్యక్తిపై కుక్క దాడి చేసింది. వారం రోజుల వ్యవధిలో ఐదుగురు వ్యక్తులను అదే కుక్క గాయపరిచింది.

పత్తి సాగుపై అవగాహన

మాట్లాడుతున్న ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రమేష్, ఏడీఏ మస్తానమ్మ, ఏవో వెంకటేశ్వర్లు

పెదపాలెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: అధిక సాంద్రతతో సాగు చేస్తే పత్తిలో ఎక్కువ దిగుబడి వస్తుందని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. గురువారం ఆయన పెదపాలెంలో క్షేత్ర దినోత్సవంలో భాగంగా పత్తి రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి, ఏడీఏ మస్తానమ్మ, ఏవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూసారం పెంచాలి.. ముప్పాళ్ల, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతిలో భూసారం పెంపొందించేందుకు పచ్చిరొట్ట పైర్లు సాగు చేయాలని, పంట అవశేషాలను కాల్చకుండా కుళ్లబెట్టాలని జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి అరుణ రైతులకు సూచించారు. మండలంలోని మాదల సచివాలయంలో గురువారం భూసారంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవన ఎరువుల వాడకంతో రసాయన ఎరువుల వినియోగాన్ని 20 శాతానికి పైగా తగ్గించుకోవచ్చన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తి అమ్మకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో శ్రీధర్‌రెడ్డి, జిల్లా శిక్షణ కేంద్రం విస్తరణ అధికారి కరీమూన్, నీలిమా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్ బ్యాంక్)
జంగమహేశ్వరపురం బ్రాంచి, జంగమహేశ్వరపురం (గ్రామము), గురజాల (మండలం), పల్నాడు జిల్లా. ఫోన్: 6281003914, Email: bm0083@apgb.bank.in

Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/61 Date: 03-11-2025

స్వాధీనత ప్రకటన

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(1)]
(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) ప్రకారము **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, జంగమహేశ్వరపురం బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)తో చదువుకునే నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో దిగువ పేర్కొన్న **ఋణగ్రహీత: 1) M/s. శ్రీ లక్ష్మీ నరసింహ ఫెర్టిలైజర్స్ తరుపున యజమాని:** శ్రీ సంకటి శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకట నరసారెడ్డి, డి.నెం.18-80, జంగమహేశ్వరపురం, గురజాల మండలం, పల్నాడు-522415. **2)** శ్రీ సంకటి శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకట నరసారెడ్డి, డి.నెం.18-80, జంగమహేశ్వరపురం, గురజాల మండలం, పల్నాడు-522415. **సహఋణీదారు/హామీదారు: 3) శ్రీమతి ఎనుముల మురళీకృష్ణకుమారి, భర్త: వెంకటరెడ్డి,** డి.నెం. 3-5-75/5, ఫ్లాట్ నెం.583, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. **తనఖాదారు/లు: 2)** శ్రీ సంకటి శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకట నరసారెడ్డి, డి.నెం.18-80, జంగమహేశ్వరపురం, గురజాల మండలం, పల్నాడు-522415. **3) శ్రీమతి ఎనుముల మురళీకృష్ణకుమారి, భర్త: వెంకటరెడ్డి,** డి.నెం. 3-5-75/5, ఫ్లాట్ నెం.583, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072 లకు నోటీసులో ఉదహరించబడిన ఖాతా నంబర్ **70833110000016** క్రింద చెల్లించవలసిన బకాయి **రూ.12,96,936.11 (అక్షరాల పన్నెండు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రమే)** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.24.07.2025న డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

ఋణగ్రహీత బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన చట్టంతో చదువుకునే రూలు 8 ప్రకారము **03 నవంబర్ 2025 తేదీన** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.13,63,209.11 (అక్షరాల పదమూడు లక్షల అరవైమూడు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రమే)** మరియు **ది.31.10.2025 తేదీనుండి వడ్డీ, మరియు ఇతర ఛార్జీలు** మొ॥నవి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్** వారి నిబంధనలకు లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. సదరు చట్టం 13వ విభాగం యొక్క ఉప విభాగం (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అవకాశం కలదని ఋణగ్రహీతలకు విన్నవించడమైనది.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తి యొక్క వివరములు		రెసిడెన్షియల్ ఖాళీ స్థలము
లొకేషన్		పల్నాడు జిల్లా, గురజాల మండలం, జంగమహేశ్వరపురం గ్రామము, డోర్ నెం.16-420 కు సమీపంలో
సర్వే నెం.		డి.నెం.1614/సి
విస్తీర్ణము		786.50 చ॥గ॥
యజమాని పేరు		శ్రీమతి ఎనుముల మురళీకృష్ణకుమారి
హద్దులు	ఉత్తరం:	బజారు – 165 లింకులు
	తూర్పు:	తొండెపు నరసింహారావు యొక్క స్థలము – 100 లింకులు
	దక్షిణం:	షేక్ జానీబాషా యొక్క స్థలము – 160 లింకులు
	పడమర:	$12^1/_2$ లింకుల వెడల్పుగల బజారు – 100 లింకులు

తేది : 03.11.2025
ప్రదేశం : జంగమహేశ్వరపురం
సం/- ఛీఫ్ మేనేజర్ కమ్ అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో మరొకరి మృతి

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం పీసపాడులో దీపావళి రోజు వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యతేంద్ర(21) మృతి చెందినట్లు ఎస్సై రవిబాబు తెలిపారు. గత నెల 20న కంచేటి త్రివేణి వంట చేస్తుండగా సిలిండర్ పేలి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. చిన్ని బాలకోటేశ్వరరావు అదేరోజు మృతి చెందాడు. ప్రస్తుతం సాంబశివరావు, త్రివేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

చికిత్స పొందుతూ..

పిడుగురాళ్ల: అప్పుల బాధతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పట్టణంలోని లెనిన్ నగర్ ప్రాంతానికి చెందిన సంసోన్(45)కు అప్పులు అధికం కావడంతో పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

నిర్లక్ష్యం వహించి.. సేవలు మరిచి!

'రాజుపాలేనికి చెందిన నాగేశ్వరరావు ద్విచక్ర వాహనంపై గుంటూరు వెళుతూ సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం వద్ద బంకులో పెట్రోలు పట్టించాడు. చక్రంలో గాలి తక్కువగా ఉందని గమనించాడు. గాలి పట్టించాలని సిబ్బందిని అడిగితే యంత్రం పనిచేయడం లేదన్నారు. వాహనాన్ని నెట్టుకుంటూ అర కిలో మీటరు వెనక్కు వెళ్లి గాలి పట్టించి గమ్యానికి చేరుకున్నాడు.'

'పెదకూరపాడుకు చెందిన శ్యామ్ బాబు సత్తెనపల్లిలో రద్దీగా ఉండే ఓ బంకులో ద్విచక్ర వాహనానికి పెట్రోలు కొట్టించాడు. అక్కడ మూత్రశాలకు వెళ్లేసరికి తాళాలు వేసి ఉన్నాయి. సిబ్బందిని అడిగితే సరైన జవాబు రాలేదు.'

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో 178 పెట్రోలు బంకులు ఉన్నాయి. ఇందులో 80 శాతానికి పైగా బంకుల్లో కనీస సదుపాయాలు లేవు. అనేక చోట్ల గాలి యంత్రాలు మూలనపడ్డాయి. యంత్రాలు ఉన్న చోట కూడా గాలి నింపేందుకు సిబ్బంది ఉండటం లేదు. కొన్ని బంకుల పక్కనే యంత్రాలు పెట్టి సొమ్ము వసూలు చేస్తున్నారు. తాగు నీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్లకు తాళాలు కనిపిస్తున్నాయి.

☛ ప్రతి పెట్రోల్ బంకులో వాహనాలకు గాలి సౌకర్యం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఉచిత సేవలు ఉండాలి. ఇంధన నాణ్యత కొలిచే అవకాశం, ప్రథమ చికిత్స కిట్లు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక పరికరాలు ఉండాలి. అధికారులు తనిఖీలు చేయకపోవడంతో బంకుల యజమానులు సదుపాయాలపై దృష్టి పెట్టడంలేదు. పౌరసరఫరాలు, తూనికలు, కొలతలు, అగ్నిమాపక శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

రామకృష్ణాపురం వద్ద బంకులో పనిచేయని గాలి యంత్రం

☛ కొన్ని నెలలుగా జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారిగా ఇన్‌ఛార్జులే ఉండటంతో తనిఖీలు జరగడం లేదు. మూడు నెలల కిందట డీఎస్‌వో నరసరావుపేట, మాచవరంలో బంకులను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకున్నారు. దీనిపై డీఎస్‌వో నారదముని మాట్లాడుతూ బంకులను తనిఖీ చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఉచిత సేవలు అందేలా చూస్తామన్నారు.

(c) eenadu

ఈనాడు
పార్వతీపురం మన్యం

శుక్రవారం నవంబరు 7, 2025

వెళ్లక తప్పదు.. ఆగితే ఒప్పదు

ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు

ఉమ్మడి జిల్లాలోని ఘాట్ రోడ్లు భయాందోళనకు గురిచేస్తున్నాయి. మలుపులు, లోయలతో మృత్యు కేంద్రాలుగా మారుతున్నాయి. రెయిలింగులు లేకపోవడం, రక్షణ గోడల నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడం తదితర కారణాలతో ఏ మాత్రం అదుపుతప్పినా వాహనాలు బోల్తా పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా పాచిపెంట మండలంలోని కంకణపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కాలిపోయింది. ఏళ్లనాటి సర్వీసు కావడం, పైగా సామర్థ్యం లేకపోవడంతో ఇంజిన్‌లో పొగలు రేగాయి. దీంతో మంటలు వ్యాపించి, దగ్ధమైంది. - న్యూస్‌టుడే, పాచిపెంట, సీతంపేట, గంట్యాడ

కంకణపల్లి సమీపంలోని ఘాట్‌లో ప్రమాదకరంగా ఉన్న ఓ మలుపు ఇది. ఇక్కడ వాహనాలకో ప్రమాదం జరుగుతోంది

18 కిలోమీటర్లు.. 36 మలుపులు

గంట్యాడ మండలం ఎగువకొండపర్తి గిరిశిఖర గ్రామం. సముద్ర మట్టానికి 3360 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ ఐటీడీఏ నిర్మించిన వైకుంఠగిరి అనంత వెంకటేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. 18 కి.మీ మేర కొండ మీదుగా రోడ్డు ఉంటుంది. అడుగడుగునా మృత్యువు కాసుక్కూర్చుంది. 36 మలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏడుగురు వరకు చనిపోయారు.

అమ్మో.. ఆ రోడ్డా..

పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్ పోస్టు కూడలి నుంచి ఒడిశా సరిహద్దు వరకు ఏడు కిలోమీటర్ల మేర ఉన్న గిరిశిఖర దారులు అడుగడుగునా మృత్యువును తలపిస్తున్నాయి. కంకణపల్లి, రొడ్డవలస ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఏడు చోట్ల బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. అయినా చర్యల్లేవు. లోడ్‌తో వెళ్లేవారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పది నెలల్లో 19 ప్రమాదాలు జరగ్గా.. 8 మంది మరణించారు. మరో 17 మంది క్షతగాత్రులుగా మారారు. చోదకులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు.

వెళితే అంతే..

సీతంపేట మన్యంలోని వనబిర్లి, ఆడలి, రాజన్నగూడ, జగతిపల్లి, చింతాడ, పూతికవలస తదితర ప్రాంతాల్లోని ఘాట్ మార్గాల్లో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కేవలం ఈ ఆరు ప్రాంతాల్లోనే పదుల సంఖ్యలో ప్రమాదాలు నమోదయ్యాయి. రెండేళ్లలోనే 15 మంది వరకు చనిపోయారు. 48 మంది వరకు గాయపడ్డారు. ఇందులో యువత, చిన్నారులే ఎక్కువ.

అప్రమత్తతతో తప్పిన ముప్పు

కలెక్టరేట్ ప్రాంగణం, పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం కంకణపల్లి ఘాట్ రోడ్డు వద్ద ఒడిశా వెళ్లే బస్సు గురువారం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పోలీసుల నుంచి వివరాలు సేకరించారు. ఎత్తు రోడ్డులో ఎక్కలేక వేగం పెంచాల్సి రావడంతో ఉష్ణోగ్రత పెరిగి డ్రైవర్ పక్కన నిలిపి, ఇంజిన్ ఆపారని చెప్పారు. పొగలు వస్తున్నట్లు గమనించి.. అప్రమత్తతతో ప్రయాణికులను దింపేయడంతో ప్రాణనష్టం జరగలేదన్నారు. దర్యాప్తు నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

దగ్ధమైన బస్సును పరిశీలిస్తున్న అధికారులు

ఆట.. అదుర్స్

జిల్లా జాతీయ గౌరవ్ దివస్‌లో భాగంగా సీతంపేటలోని ఎన్టీఆర్ గ్రీన్‌ఫీల్డ్ మైదానంలో క్రీడా పోటీలు గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 19 పాఠశాలల నుంచి 294 మంది విద్యార్థులు పలు ఆటల్లో పోటీపడ్డారు. - న్యూస్‌టుడే, సీతంపేట

పురిట్లోనే పుట్టెడు శోకం

గర్భిణిని తెలియగానే మురిసిపోయింది.. కడుపులో బిడ్డ కదలికలను గుర్తిస్తూ సంబరపడిపోయింది. మరో నెల రోజుల్లో పండంటి బిడ్డకు జన్మనివ్వనున్నట్లు భావించింది. అంతలోనే.. విధి కన్నెర్ర జేసింది. శిశువు ఆయువు తీసింది. ఏమీ చేయలేని ఆ తల్లి వేదన అందరినీ కలచి వేసింది.

సీతంపేట మండలం సీదిగూడ గ్రామానికి చెందిన గర్భిణి కె.సుజాతకు ఎనిమిది నెలలు. సాధారణ ఆరోగ్య తనిఖీల్లో భాగంగా బుధవారం భర్తతో కలిసి సీతంపేట ప్రాంతీయాసుపత్రికి వెళ్లింది. కడుపులో బిడ్డ కదలికలు లేకపోవడంతో స్కానింగ్ తీయించిన వైద్యులు చనిపోయినట్లు గుర్తించి శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ గురువారం రాత్రి ప్రసవమైంది. మృత శిశువు బయటకు రావడంతో బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. - న్యూస్‌టుడే, సీతంపేట

నచ్చినప్పుడు కడతాం.. అడిగితే కొడతాం

రుణాలు చెల్లించని నేతలు

ఉద్యోగులు, సిబ్బందికి బెదిరింపులు

- న్యూస్‌టుడే, గరివిడి/చీపురుపల్లి

'నేనెవరో తెలుసా.. నన్నే అడుగుతారా.. డబ్బులు చేతికందినప్పుడు.. నా దగ్గర ఉన్నప్పుడు కడతా. లేకుంటే లేదు.' సహకార సంఘం నుంచి లబ్ధిదారు తీసుకున్న రుణాలను వసూలు చేసేందుకు వెళ్లిన సిబ్బందితో గుర్ల మండలానికి చెందిన ఓ నేత ఇలా వాగ్వాదానికి దిగారు. దీంతో వారు వెనుదిరిగారు.

..నాకే నోటీసులిస్తారా..

మా ఆస్తులు కుదువపెట్టి మీ దగ్గర రుణం తీసుకున్నాం. ఇప్పుడు చేతిలో డబ్బుల్లేవు. ఉన్నప్పుడు బకాయిలు తీరుస్తాం. అంత వరకు ఆగండి. అని గజపతినగరం మండలంలో ఓ నేత బ్యాంకు ఉద్యోగులపై విరుచుకుపడ్డారు. తన అనుచరులను రంగంలోకి దించి, దుర్భాషలాడించారు.

విజయనగరం కేంద్రంగా నడుస్తున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) గత 30 ఏళ్లుగా కొందరి నేతల చేతుల్లోనే మగ్గిపోయింది. దీంతో కొందరు పెద్దలు, నేతలు, పలుకుబడి ఉన్నవారు బినామీ పేర్లతో రుణాలు కొల్లగొట్టారు. ఏళ్లు గడుస్తున్నా చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. వసూళ్లకు వెళ్లే ఉద్యోగులు, సిబ్బందిపై తిరగబడుతున్నారు. కూటమి రాకతో ఇలాంటి వారిపై చర్యలకు ఉపక్రమించింది. నోటీసులిచ్చినా స్పందించని వారి ఆస్తులను జప్తు చేసేందుకు రంగం సిద్ధం చేసింది.

విజయనగరంలోని డీసీసీబీ కార్యాలయం

పెద్దలు బుక్కేశారు..

డీసీసీబీ పరిధిలో 24 సహకార బ్యాంకులు, 94 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు(పీఏసీఎస్) ఉన్నాయి. వీటి ద్వారా పెద్దఎత్తున రుణాలిచ్చారు. ఈ ఏడాది మార్చి నాటికి రూ.91 కోట్ల వరకు పేరుకుపోయాయి. ఇందుకు సంబంధించిన బకాయిదారుల జాబితాలను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో రాజకీయ పలుకుబడి గల పెద్దలే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. బినామీలు, రైతుల పేర్లతో సొమ్ము తీసుకున్నట్లు తేల్చారు. గజపతినగరం, నెల్లిమర్ల, పూసపాటిరేగ, గుర్ల, తెర్లాంలోనే రూ.45 కోట్ల బకాయిలున్నాయి. ఇప్పటికే మూడుసార్లు నోటీసులు అందించారు. అయినా స్పందన లేదు.

భూములు వేలం వేస్తాం..

రుణాలు తీసుకునే సమయంలో కొందరు భూములను తనఖా పెట్టారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని వారి భూములను వేలం వేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. తొలి విడతగా 24 సహకార బ్యాంకుల నుంచి ఇద్దరు చొప్పున 48 మందిని గుర్తించాం. ఈ చర్యల ద్వారా వసూళ్లు వేగవంతం అవుతాయని భావిస్తున్నాం. పెద్దలైనా, రాజకీయ పలుకుబడి ఉన్నా తప్పనిసరిగా కట్టిస్తాం.

- ఉమామహేశ్వరరావు, సీఈవో, డీసీసీబీ

కొత్తోళ్లొచ్చారు!!

ఏఎస్పీ బాధ్యతల స్వీకరణ

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం సబ్‌డివిజన్ ఏఎస్పీగా నియమితులైన యువ ఐపీఎస్ అధికారిణి వి.మనీషారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్డీపీవో కార్యాలయంలో అధికారికంగా విధుల్లో చేరారు. అనంతరం ఎస్పీ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్క అందజేశారు. సబ్ డివిజనులో శాంతిభద్రతను పరిరక్షించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

ఎస్పీ మాధవరెడ్డితో ఏఎస్పీ మనీషారెడ్డి

పుర కమిషనరుగా కిషోర్‌కుమార్

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పురపాలక కమిషనరుగా విశాఖ మహా నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగానికి చెందిన పర్యవేక్షణ అధికారి కె.కిషోర్‌కుమార్‌ను ఉద్యోగోన్నతిపై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ డీఈ శ్రీనివాసరాజు ఎఫ్ఏసీగా పనిచేస్తున్నారు. ఆయన స్థానంలో కిషోర్‌కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.లక్ష్మి కాకినాడ నగరపాలక సంస్థ గ్రేడ్-3 కమిషనర్‌గా వెళ్లనున్నారు.

పురపాలక శాఖ ఆర్డీగా నల్లనయ్య

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్యకు పురపాలక, పరిపాలనశాఖ విశాఖ రీజియన్ ప్రాంతీయ సంచాలకుడిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆర్డీగా పనిచేస్తున్న రవీంద్ర సెలవులో ఉండడంతో ఈయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.

వేషం.. అక్కడదే విశేషం

సాలూరు పట్టణంలోని వడ్డివీధిలో గురువారం నందెన్న సంబరాలు వైభవంగా జరిగాయి. గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో అలంకరించిన ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించారు. విద్యుత్తు కాంతులు, బళ్ల వేషాల నడుమ ఈ క్రతువు సాగింది. వందలాది మంది భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, సాలూరు

వివిధ వేషధారణల్లో భక్తులు

ఊరేగింపులో నందెన్న →

ఎలా ఉంటున్నారు.. ఏం చేస్తున్నారు

వైద్య సేవలపై ఆరా

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందుతున్న తీరును కేంద్ర వైద్య బృందంలోని సభ్యులు మూడు రోజులుగా పరిశీలిస్తున్నారు. గురువారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. స్థానికంగా అందుతున్న సేవలను భవానీసింగ్, అంకుర్ శర్మతో కూడిన బృంద సభ్యులు పర్యవేక్షించారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాలు అమలు తీరు గురించి సిబ్బందితో మాట్లాడారు. అధికారులకు నేత్ర వైద్యంలో ఉన్న పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. రోగులను కలిసి వైద్యులు వ్యవహరిస్తున్న తీరుపై ఆరా తీశారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన అత్యవసర పరికరాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి వినోద్‌కుమార్, డా.వెంకటేష్, నగేష్‌రెడ్డి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకుంటున్న భవానీసింగ్

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

పార్వతీపురం గ్రామీణం, బెలగాం, న్యూస్‌టుడే: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. పార్వతీపురం మండలంలోని కోటవానివలసలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. పరికరాలు, కొనుగోలు ప్రక్రియ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు దస్త్రాలను తనిఖీ చేశారు. అన్నదాతలు వేచి ఉండకుండా, త్వరితగతిన పంట తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డాపుశీల సమీపంలోని రైసుమిల్లును తనిఖీ చేసి గోనె సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యమైన వాటినే సరఫరా చేయాలని సూచించారు. రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

అడ్డాపుశీలలో మిల్లును పరిశీలిస్తున్న జేసీ

గిరిజనులకు ప్రత్యేకంగా పీజీఆర్ఎస్

పార్వతీపురం, సీతంపేట: జిల్లాలోని పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల్లో గిరిజనుల కోసం శుక్రవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు కలెక్టరు ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈ వారం నుంచే పీవోలు వినతులు స్వీకరిస్తారన్నారు. గిరిజన సంక్షేమం, గృహ నిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

ఏం ఐనా.. ఎలాగైనా

- న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

కోర్సుల్లో పట్టుసాధిస్తే కొలువే

తలుపు తడుతున్న సంస్థలు

రాబోయే రోజుల్లో ప్రపంచానికి 'డేటాసైన్స్' కీలకం కాబోతోంది. సమాచారం సేకరించడం ఎంత ముఖ్యమో, భద్రపర్చడం కూడా అవసరమే. అటువంటి డేటా సెంటర్‌కు ఉత్తరాంధ్ర వేదిక కాబోతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు భారీ ఎత్తున కొలువులు దక్కనున్నాయి. జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం నుంచి ఏటా 30 వేల మంది ఇంజినీరింగ్ పట్టాలతో బయటకు వస్తున్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఇక్కడ ఏఐ ఆధారిత తరగతులు ప్రారంభమయ్యాయి.

అవకాశాలెవరికి?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు కోర్‌డేటా ఆపరేషన్స్, నెట్‌వర్కింగ్, ఫైబర్ ఆప్టిక్స్, ఎనర్జీ, గ్రీన్‌కూలింగ్ టెక్నాలజీస్ రంగాల్లో అవకాశాలు లభిస్తాయి. సీఎస్‌సీ, అనుబంధ కోర్సుల వారే ఎక్కువగా ఉంటున్నారు. ఇందులో డేటాసైన్స్ ఒకటి. సాఫ్ట్‌వేర్ కాకుండా ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ ఇతరత్రా బ్రాంచుల వారినీ ఉద్యోగాలు తలుపు తడతాయి. సీఎస్‌సీ, ఈసీఈ వారు నెట్‌వర్క్ ఇంజినీర్లుగా, మెకానికల్ వారు నిర్వహణ(మెయింటినెన్స్) ఇంజినీర్లుగా చేరవచ్చు. హార్డ్‌వేర్ విభాగంలో కూడా ఉపాధి లభిస్తోంది. జేఎన్‌టీయూజీవీ పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి 23,430 సీట్లు ఉండగా, ఇందులో 13,740 సీట్లు సీఎస్‌సీ, అనుబంధ కోర్సులవే. నాలుగేళ్ల కోర్సుల్లో దాదాపు 60 శాతం మంది వీరే కావడం గమనార్హం.



ఇవి అవసరం..

- ★ డేటా విశ్లేషణ నైపుణ్యాలు
- ★ డేటాకు ఏఐ జోడింపు ★ అల్గారిథమ్స్
- ★ ఏఐ టూల్స్ వినియోగంపై అవగాహన
- ★ డేటాను భద్రపర్చడం, మదింపు సామర్థ్యం

జేఎన్‌టీయూ పరిధిలో..

జిల్లాలు: విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, అనకాపల్లి

ఇంజినీరింగ్ కళాశాలలు: 26

ప్రస్తుతం చదువుతున్నవారు: 93,720

ఏటా డిగ్రీలతో బయటకు వచ్చేవారు: 30 వేలు

కొత్త కరికులం..

'ఇప్పటికే నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రారంభించాం. పరిశ్రమ- అకడమిక్ విభాగాలను అనుసంధానించి, ఏఐ ఆధారిత తరగతుల నిర్వహణకు ప్రణాళిక వేశాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి డేటాసైన్స్‌కు సంబంధించిన అంశాలను కొత్త కరికులంలో చేర్చనున్నాం' అని **గురజాడ విద్యాలయం ఉపకులపతి డా.వీవీ.సుబ్బారావు** తెలిపారు.

సర్టిఫికెట్ కోర్సులు చేయాలి..

'అకడమిక్‌తో పాటు సర్టిఫికెట్ కోర్సులు చేయడం మంచిది. ఏఐఎంఎల్, డేటా సైన్స్, సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ, గూగుల్‌కు చెందిన కోర్సులు వేల సంఖ్యలో ఉన్నాయి. వీటికే అత్యధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇంటర్న్‌షిప్స్‌తో పాటు ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం' అని **జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు** వెల్లడించారు.

రేటింగ్ తీసుకో.. నజరానా అందుకో

వసతుల మెరుగుకు చర్యలు

పార్వతీపురం పట్టణం: ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో ప్రాంగణాలన్నీ పచ్చదనంతో నిండి, పరిశుభ్రంగా ఉండేలా కేంద్ర విద్యాశాఖ స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ్ రేటింగ్(ఎస్‌హెచ్‌వీఆర్)విధానాన్ని తీసుకొచ్చింది. రేటింగ్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైతే నగదు ప్రోత్సాహకాన్ని అందించనుంది. ఆరు అంశాలకు సంబంధించి 60 సూచికల ఆధారంగా స్టార్ రేటింగ్ ఇవ్వనుంది. జిల్లాలో 1761 విద్యాలయాలు ఉండగా.. ఇందులో 1745 వరకు నమోదయ్యాయి.

అన్నింటికీ అవకాశం...

ప్రధానోపాధ్యాయులు ఎస్‌హెచ్‌వీఆర్ పోర్టల్‌లో ప్రతి సూచికకు సంబంధించి వివరాలను, చిత్రాలను అప్‌లోడ్ చేశారు. ఆవరణ, నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, చేతులు శుభ్రం చేసుకొనే సౌకర్యం, ప్రవర్తన మార్పు, సామర్థ్యాల నిర్వహణ తదితర 60 అంశాలను నమోదు చేశారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా 57 పాఠశాలలకు 5 స్టార్ రేటింగ్ ఇచ్చారు. పునఃపరిశీలించి జాతీయస్థాయికి పంపుతారు. అక్కడ మెరిస్తే రూ.లక్ష నజరానా అందనుంది. అంగన్‌వాడీ నుంచి 8వ తరగతి వరకు కేటగిరీ-1, 9 నుంచి ఇంటర్ వరకు కేటగిరీ- 2గా విభజించారు. ఈ రెంటింటి నుంచి ఎనిమిది విద్యా సంస్థలను ఎంపిక చేయనున్నారని ఏపీసీ తేజేశ్వరరావు తెలిపారు.

జిల్లాలో ఇలా..

- నమోదైన పాఠశాలలు: 1745
- ఫైవ్‌స్టార్ రేటింగ్: 57
- నాలుగు స్టార్లు: 466
- మూడు: 755
- రెండు: 288
- ఒక్కటే పొందినవి: 179

కదలవు.. మెదలవు

ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు

ఒకటి రెండు కాదు.. ఉమ్మడి జిల్లాలోని పలు ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయి. ఏళ్ల నుంచి నడుస్తుండడం, నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. అయినప్పటికీ సర్వీసింగ్ లేకుండా తిప్పేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, కొమరాడ

- విశాఖ నుంచి విజయనగరం వచ్చిన నాన్‌స్టాప్‌సర్వీసును పార్సిల్ దించేందుకు నగరంలోని ఆర్టీసీ సముదాయంలో ఆపారు. తరువాత స్టార్ట్ కాలేదు. దీంతో గ్యారేజీకి తరలించారు.
- జిల్లా కేంద్రం నుంచి అనకాపల్లి వెళ్తున్న పల్లె వెలుగు ఎత్తు వంతెన సమీపంలో గోకపేట చెరువు దగ్గర నిలిచి పోయింది. గేర్ రాడ్ సమస్య కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో మరో వాహనాన్ని తీసుకొచ్చారు.
- ఇటీవల సాలూరు డిపోనకు చెందిన పల్లె వెలుగు అశోక్ బంగ్లా సమీపంలో మొరాయించింది.

పార్వతీపురం కాంప్లెక్స్ ఆవరణలో మొరాయించిన బస్సు

70 శాతం అవే..

విజయనగరం జిల్లాలోని ఎస్.కోట, విజయనగరం డిపోల పరిధిలో 170 బస్సులున్నాయి. వీటిల్లో 70 శాతం ఏడేళ్లు దాటినవే. తరచూ ఇవి ఆగిపోతున్నాయి. ప్రస్తుతం వీటి ద్వారా నిత్యం 44 వేల మంది వరకు తిరుగుతున్నాయి. మొరాయిస్తుండడంతో గంటల తరబడి రోడ్లపై ఎదురు చూస్తున్నారు.

15 ఏళ్లు దాటిపోయాయ్..

మన్యంలోని పాలకొండ, పార్వతీపురం, సాలూరు డిపోల పరిధిలో నిత్యం 264 సర్వీసులు తిరుగుతున్నాయి. ఇందులో 12 వాహనాలు 15 ఏళ్లకుపైగా తిరిగేశాయి. మరో 20 శాతం ఏడేళ్లు దాటినవే.

సర్వీసింగ్ ఎక్కడ..

15 లక్షల కిలోమీటర్లు దాటితే రెండు జిల్లాల్లోని ఏ బస్సునైనా విజయనగరం తరలించాలి. అక్కడి గ్యారేజీలో తనిఖీ అనంతరం బయటకు విడిచిపెట్టాలి. అత్యవసరమైతే మరమ్మతులు చేస్తారు. పనికిరాకుంటే విడిభాగాలను వేరే వాహనాలకు అమర్చుతారు. అయితే మన్యం జిల్లా నుంచి విజయనగరం తీసుకెళ్లేందుకు చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అదనంగా వాహనాలు కావాలని కోరామని, వస్తే ఇబ్బంది ఉండదని ప్రజా రవాణాధికారిణి వరలక్ష్మి తెలిపారు. ఉన్న వాటినే సర్దుబాటు చేస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు

ప్రభుత్వ భూముల్లో మొక్కల పెంపకం

పార్వతీపురం: పౌరసరఫరాల శాఖ పేదలకు నిత్యావసరాలు అందించేందుకు వీలుగా జారీచేసిన స్మార్ట్ కార్డుల పంపిణీని మూడు రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆదేశించారు. గురువారం పలు శాఖల అధికారులతో మాట్లాడారు. ఆధునిక సేద్య పద్ధతులను రైతులకు చేరువ చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు.

విద్యా సామర్థ్యాలు మెరుగుపడాలి

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు విద్యా ప్రగతి అనే కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ఈనెల 3న అన్ని పాఠశాలల్లో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించామన్నారు. దీని ద్వారా ప్రతిభను అంచనా వేసి వారిని నాలుగు కేటగిరీలుగా విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, హెచ్‌ఎం వసంతలక్ష్మి, సీఎంవో చిరంజీవులు, వసతి గృహ సంక్షేమాధికారిణి పి.అమల పాల్గొన్నారు.

విద్యా ప్రగతి పత్రం ఇస్తున్న పీవో

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609

(c) eenadu

నేటి నుంచి చదరంగం పోటీలు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలం జోగింపేట గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల ఆవరణలో ఈనెల 7 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.మురళి తెలిపారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సమగ్ర శిక్షా సౌజన్యంతో అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు ఉంటాయని చెప్పారు. సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొననుండడంతో కేజీబీవీ, అంబేడ్కర్ గురుకులాల్లో వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

రేపట్నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు(అండర్-19) ఈ నెల 8, 9, 10 తేదీల్లో విజ్జీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తవిటినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలకు చెందిన 312 మంది క్రీడాకారులు, 54 మంది శిక్షకులు హాజరవుతారన్నారు. ఫెడరేషన్ ఛైర్మన్ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ పోటీలను పర్యవేక్షిస్తుందన్నారు.

క్రికెట్ టోర్నీకి ఏర్పాట్లు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: అండర్-19 బాలుర జట్టుకు ఈ నెల 19 నుంచి డీఎస్ రాజు మెమోరియల్ టీ-20 ట్రోఫీని విజ్జీ క్రికెట్ మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పి.సీతారామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పూర్తిగా ఉచితమన్నారు. పాల్గొనే క్రీడాకారులు 2006 సెప్టెంబర్ 1 తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. పాల్గొనే జట్టు సభ్యులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. ఈనెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 70135 08010, 73824 82535 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

హ్యాండ్‌బాల్ శిక్షణకు వేదికల ఖరారు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న అండర్-19 స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే జిల్లా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.మల్లీశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అబ్బాయిలకు కొప్పెర్ల రెసిడెన్షియల్ పాఠశాల, అమ్మాయిలకు విజయనగరం రాజీవ్ మైదానంలో ఉచిత శిక్షణ, వసతి ఉంటుందన్నారు. ఈ నెల 10 నుంచి 26 వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల మెమో, జనన ధ్రువీకరణ పత్రం పట్టుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

పేదల బియ్యం పక్కదారి

రాజాం, న్యూస్‌టుడే: పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. రాజాం పట్టణంలో అధికారులు గురువారం దాడి చేయడంతో పీడీఎస్ బియ్యం 8.49 క్వింటాళ్లు పట్టుబడ్డాయి. విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులు పట్టణంలోని కాలెపు వీధిలో బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన ఇంటిపై దాడి చేశారు. వ్యాపారి అప్పలరాజుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ అనంత్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేసి మరో డీలర్‌కు అప్పగించామన్నారు.

విన్నాం.. ఆచరణలో పెడతాం

దృశ్యశ్రవణ సమావేశంలో మంత్రి శ్రీనివాస్, ఉభయ జిల్లాల కలెక్టర్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సచివాలయం నుంచి డేటా గవర్నెన్స్‌పై మంత్రులు, కలెక్టర్, ఎస్పీలతో దృశ్యశ్రవణ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఉభయ జిల్లాల కలెక్టర్లు ఎస్.రాంసుందర్‌రెడ్డి, ప్రభాకరరెడ్డి, జేసీ సేధు మాధవన్ పాల్గొన్నారు.

అందరికీ కనిపిస్తోంది.. అధికారులకు తప్ప!

వేగావతి వంతెన వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు

పట్టణంలోని వేగావతి నది వంతెన కింద నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సమీపంలో పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రధాన నీటి సరఫరా కేంద్రం బావులున్నాయి. ఇసుక తవ్వకాలతో నీటి నిల్వలు తగ్గుతున్నాయని పలుమార్లు పుర అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ ఫలితం లేదు. ఇది ఇలానే కొనసాగితే వంతెనకు ప్రమాదం, ప్రజలకు నీటి కష్టాలు తప్పవు. అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసినవారిపై చట్టపరంగా చర్యలు చేపడతామని తహసీల్దారు నీలకంఠరావు తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

మైనర్లూ మాటవినండి

18 ఏళ్లు నిండితేగాని వాహనం నడిపేందుకు రవాణా శాఖ అధికారులు లైసెన్సు ఇవ్వరు.. మీరు 15వ ఏట నుంచే నడుపుతున్నారు. తగిన వయసు, అనుభవం లేకుండా వాహనం తీస్తే.. ప్రమాదాల బారిన పడితే తీరని నష్టం వాటిల్లుతుంది. మైనర్లూ మా మాట వినండి.. అంటూ విజయనగరంలో ట్రాఫిక్ సీఐ సూరినాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఇలా అవగాహన కల్పించారు. – న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

అప్పుడే.. కాదు ఇప్పుడే..

వాగ్వాదాలతో గందరగోళంగా జడ్పీ సమావేశం

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం వైకాపా, కూటమి ప్రజాప్రతినిధుల అరుపులు.. వాగ్వాదాలతో గందరగోళంగా సాగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజోపయోగ విధానాలు కొనసాగించాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. గత 18 నెలలుగా అమలవుతున్న విధానాల వల్లే ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, కలెక్టర్లు ఎస్.రాంసుందర్ రెడ్డి, ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి, జడ్పీటీసీ సభ్యులు, మండలాధ్యక్షులు, ఉభయ జిల్లాల అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసరావు. చిత్రంలో మంత్రులు కొండపల్లి, సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు

ధాన్యం కొనుగోళ్లపై..

ఈ నెల 10 నుంచి ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు బొడ్డేపల్లి శాంతి తెలిపారు. రంగుమారిన ధాన్యం కొనుగోలు చేస్తారా. . గోనె సంచులు సరఫరా చేస్తారా..? అని ఛైర్మన్, పలువురు సభ్యులు ప్రశ్నించారు. మిల్లర్లు సగం కొనుగోలు చేసుకుంటారని, సగం సంస్థ సరఫరా చేస్తుందని జేసీ సేధుమాధవన్ బదులిచ్చారు. జిల్లాలో అయిదు లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం నగదు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేస్తోందని మంత్రి సంధ్యారాణి అన్నారు. దీనిపై బలిజిపేట, బాడంగి జడ్పీటీసీ సభ్యుడు రామారావు, పాచిపెంట, కురుపాం ఎంపీపీలు ప్రమీల, పద్మావతి మాట్లాడుతూ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలవాలని కోరుతున్నామన్నారు. మీరు సంతోషంగా లేకున్నా.. ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి కొండపల్లి వ్యాఖ్యానించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

సుఖీభవ సాయం..

తన మండలంలో 5,413 మందిలో 4,605 రైతులకే సుఖీభవ సాయం అందిందని.. అడిగితే సాంకేతిక సమస్య అని అధికారులు బదులిచ్చారని జడ్పీటీసీ సభ్యుడు మామిడి అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం తంగుడుబిల్లి రైతులు చాలా మందికి సాయం ఎందుకు ఇవ్వలేదని ఎమ్మెల్సీ సురేష్‌బాబు అధికారులను ప్రశ్నించారు. శిస్తు చెల్లించనందున నిలిచినట్లు డీఏవో రామారావు చెప్పారు. రైతులతో చర్చించానని, 1998 నుంచి శిస్తులు చెల్లించడం లేదని అంగీకరించారని ఎమ్మెల్యే నాగమాధవి తెలిపారు. ఈసారికి సాయం వద్దని రైతులు రాతపూర్వకంగా ఇచ్చారా.. అని జడ్పీ ఛైర్మన్ ప్రశ్నించగా మౌఖికంగానే చెప్పారని ఎమ్మెల్యే అన్నారు.

వైద్య కళాశాల నిర్మాణంపై..

వైద్య కళాశాలల నిర్మాణంపై జరిగిన చర్చలో పీపీపీ విధానం వద్దని, ప్రభుత్వమే వాటిని నిర్వహించాలని సభ్యులు కోరారు. పార్వతీపురంలో అసలు స్థలం సేకరించకుండానే వైద్య కళాశాల నిర్మించామని చెబుతున్నారని, దీనిపై చర్చకు తాను సిద్ధమని మంత్రి కొండపల్లి అన్నారు.

తుపాను పరిహారం

మొంథా తుపానుకు ఉభయ జిల్లాల్లో పంట నష్ట పరిహారానికి అర్హత లేకుండా నిర్ధారణ జరిగిందని కొందరు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. 33 శాతం నిబంధన అడ్డంకిగా మారిందన్నారు. గజపతినగరం మండలం కొణిసె గ్రామంలో తుపాను ప్రభావానికి వరి పంట నీట మునిగిందని జడ్పీటీసీ సభ్యుడు తవుడు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట నష్టంపై ఏవోకు చెప్పి చెప్పి విసిగిపోయానని కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు.

ఆదుకోవాలని ధర్నా

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల మృతికి.. సంబంధిత కుటుంబాలకు రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తామని మంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు ప్లకార్డులతో కాసేపు ధర్నా చేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకునే ప్రయత్నం చేస్తామని, పరిహారం చెల్లిస్తానని హామీ ఇవ్వలేదని మంత్రి వివరణ ఇస్తున్న దశలో వాగ్వాదం చోటు చేసుకుంది.

యూరియా విక్రయాలు: బస్తా యూరియా రైతు సేవా కేంద్రంలో రూ.300 లకు, ప్రైవేటు డీలర్లు రూ.350లకు, సొసైటీల్లో రూ.275లకు విక్రయించారని గజపతినగరం జడ్పీటీసీ సభ్యుడు గార తవుడు అన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారు.

విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని నిరసన

కమ్మేస్తోంది క్యాన్సర్

అప్రమత్తత

పట్టణానికి చెందిన పదేళ్ల బాలికకు తరచూ ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. విశాఖలో చూపిస్తే క్యాన్సర్‌గా గుర్తించారు. తొలిదశలోనే ఉన్నట్లుగా నిర్ధారించి వైద్యం అందజేశారు. బాలిక ఏడాదిన్నరకల్లా కోలుకుంది.

నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

అశ్రద్ధ

పార్వతీపురానికి చెందిన 40 ఏళ్ల మహిళకు రొమ్ములో గడ్డలా కనిపించింది. మందులు వాడారు. తగ్గిపోతుందిలే అని అశ్రద్ధ చేశారు. తర్వాత రూ.లక్షలు ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది.

జిల్లాలో ఏటా పదుల సంఖ్యలో క్యాన్సర్ బారిన పడుతున్నారు. త్వరగా గుర్తించగలిగినవారు కోలుకుంటున్నారు. ఆలస్యమై మరికొందరు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నేడు క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనమిది. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జీవన శైలిలో మార్పులు, ఆహారంలో పోషకాల లేమి, వాతావరణ కాలుష్యం వంటి కారణాలతో పలువురు క్యాన్సర్ బారిన పడుతున్నారు. మగవారు నోటి, మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్లకు గురవుతున్నారు. గతేడాది నుంచి ప్రభుత్వం చేపడుతున్న ఎన్‌సీడీ 3 సర్వేతో పలు కేసులు బయటపడుతున్నాయి.

నిర్ధారణే మందు..

వ్యాధి నిర్ధారణ ముందుగా జరిగితే రోగి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంది. బాధితులు, అనుమానితుల మరింత వడపోత కోసం ఎన్‌సీడీ 4 సర్వేకు శ్రీకారం చుట్టారు. అంతా ముందుకొచ్చి పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స పొందే అవకాశం ఉంది. డిశ్చార్జి అయ్యేవరకు భోజనం, మందులు తదితర వాటికి ప్రభుత్వమే సాయం అందిస్తోంది. ఎన్‌సీడీ 3.0 సర్వేలో గుర్తించిన కేసులపై దృష్టిపెట్టాం.. నిర్ధారణ అయిన కేసులకు చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో భాస్కరరావు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు చెప్పారు.

కొనసాగుతున్న సర్వే

ఎన్‌సీడీ సర్వే 3.0లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, ఎన్‌సీడీ విభాగం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది నమూనాలు సేకరిస్తున్నారు. జిల్లాలో 7.69 లక్షల మందికిగాను ఇప్పటి వరకు 5.60 లక్షల మందికి స్క్రీనింగ్ చేశారు.

- వీరిలో రెండు వేల మందికి పైగా నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. 136 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది.
- 907 మందిలో రొమ్ము క్యాన్సర్ అనుమానిత లక్షణాలు గుర్తించారు, 105 మందికి నిర్ధారణ అయింది.
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ 1,148 మందిలో అనుమానిత లక్షణాలు ఉండగా.. 105 మందికి వ్యాధి ఉన్నట్లు తేలింది.

రూ.70 కోట్ల బకాయిలు రాజకీయ నాయకులవే

డీసీసీబీ ఛైర్మన్

బాండ్లు అందజేస్తున్న ఛైర్మన్ నాగార్జున

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో పేరుకుపోయిన మొండి బకాయిలపై ఉక్కుపాదం మోపుతామని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి శాఖలో పలువురు రూ.30 లక్షల మేర డిపాజిట్ చేయగా వారికి గురువారం బాండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీసీసీబీ పరిధిలో రూ.100 కోట్ల మొండి బకాయిల్లో రూ.70 కోట్ల వరకు రాజకీయ నాయకులు తీసుకున్నవేనన్నారు. 300 మంది బడా బకాయిదారులను గుర్తించి మూడు సార్లు నోటీసులు జారీ చేశామన్నారు. రుణం చెల్లించకపోతే న్యాయపరంగాముందుకెళ్తామన్నారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి రూ.335 కోట్లు డిపాజిట్లు ఉండగా నాలుగు నెలల్లో రూ.358 కోట్లకు తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రబంధకురాలు కె.కల్పన, రామలింగాపురం పీఏసీఎస్ ఛైర్మన్ ఇప్పిలి సురేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల కట్టడికి మీరేం చేస్తున్నారు?

వైద్యాధికారులు, సిబ్బందితో డీఎంహెచ్‌వో సమీక్ష

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని గడిచిన సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో సంభవించిన మూడు మాతృ, ఆరు శిశు మరణాలపై డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి గురువారం తన కార్యాలయంలో సమీక్షించారు. వారంతా ఎందుకు చనిపోయారు... మరణాల కట్టడికి తీసుకుంటున్న చర్యలేంటి? తదితర విషయాలను క్షేత్ర స్థాయిలో వైద్య సేవలందించే ఏఎన్‌ఎంలు, ఆశాలు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మరణాలు చోటు చేసుకోరాదన్నారు. మెరుగైన వైద్యం కోసం ఉన్నత శ్రేణి ఆసుపత్రులకు తరలించాల్సిన అవసరం ఉంటే ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డీసీహెచ్‌ఎస్ పద్మశ్రీ, ఇతర వైద్య నిపుణులు పాల్గొన్నారు.

- జిల్లాలో కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఈ నెల 11 నుంచి 30 వరకు సర్వే చేపట్టనున్నట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తెలిపారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం ఆవకాశం మేము ఇస్తాము 9014039992

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

HOSPITALITY

అరకు రిసార్ట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగి ఉన్న హౌస్‌కీపింగ్ బాయ్స్/రెస్టారెంట్ వెయిటర్స్ కావలెను. జీతం: 11,000 + భోజనం + వసతి. Ph: 8639009266

SECURITY GUARDS

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు) కావలెను. వయస్సు: 45 సం॥లోపు. అర్హత: 10 క్లాస్, డ్యూటీ 12గం॥ 30/31 రో॥ జీతం: 16,500/- 9666191108, 9398638065.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అసంపూర్తి వారధి.. వెతలు తీరే దారేది?

ఆర్టీసీకి తీవ్ర నష్టం

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

ఒక్క వంతెన.. ఇటు ప్రయాణికుల అవస్థలు.. అటు ఆర్టీసీకి నష్టం తెస్తోంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి వద్ద రైల్వే వారధి శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మిస్తున్నారు. ఏళ్లుగా పనులు నత్తతో పోటీపడుతుండడంతో పాలకొండ పరిసర ప్రాంతీయులకు ఇబ్బందులు తప్పడం లేదు.

నాలుగేళ్లలో రూ.24 కోట్ల నష్టం..

పాలకొండ నుంచి విశాఖ, విజయనగరం వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి 32 బస్సులను నడిపేవారు. ఇతర ప్రాంతాల నైటుహాల్ట్‌లతో కలిపి 49 వరకు తిరిగేవి. అప్పట్లో రోజూ రూ.14 లక్షలు మేర ఆదాయం సమకూరేది. పనులు జరుగుతుండడంతో ఆర్టీసీ బస్సులు రద్దు చేశారు. ప్రత్యామ్నాయంగా రాజాం, చిలకపాలెం మీదుగా విశాఖకు 18 మాత్రమే నడుపుతున్నారు. విజయనగరం వెళ్లేందుకూ బస్సులు లేవు. వాణిజ్యపరంగా పాలకొండ ప్రాంతం నుంచి విజయనగరం వెళ్లే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణానికి ఆదరణ తగ్గిపోతోంది. రోజుకు రూ.12 లక్షల ఆదాయం వస్తోంది. రూ.2లక్షలు కోల్పోతోంది. ఇలా ఈ నాలుగేళ్లలో రూ.24 కోట్లు మేర ఆదాయం నష్టపోయింది.

చీపురుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైలు వంతెన

సిబ్బంది మిగులు

14 బస్సులు రద్దు చేయడంతో వాటిలో విధులు నిర్వర్తించే సిబ్బంది మిగిలిపోతున్నారు. అత్యవసర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఉన్నవారు సెలవులు పెట్టిన వీరిని విధులకు పంపిస్తున్నారు. మిగిలిన సమయాల్లో ఖాళీయే.

ప్రయాణికుల పాట్లు

విశాఖకు వెళ్లేందుకు గతంలో ప్రతి 15 నిమిషాలకు పాలకొండ నుంచి బస్సులు ఉండేవి. ప్రస్తుతం గంటకు ఒకటి వస్తోంది. దీంతో అనుకున్న సమయానికి గమ్యస్థానం చేరలేకపోతున్నారు. విజయనగరానికి వెళ్లాలన్నా ఇక్కట్లే. ప్రయాణికులు మూడు బస్సులు మారాల్సిన పరిస్థితి. దూరాభారం కావడం, సమయం వృథా అవుతుండడంతో ప్రయాణికులు ఆపసోపాలు పడుతున్నారు.

పూర్తయితే నడుపుతాం..

చీపురుపల్లి వంతెన పైనుంచి ఆర్టీసీ రాకపోకలు నిలిచి పోవడంతో రోజూ రూ.2 లక్షల ఆదాయం కోల్పోతున్నాం. త్వరలో పనులు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఆ వెంటనే యథావిధిగా బస్సులు నడుపుతాం.

– పి.వెంకటేశ్వరరావు, ఆర్టీసీ డిపో మేనేజర్, పాలకొండ

క్యూఆర్ కోడ్‌తో హాల్‌టికెట్

కొత్తవలస, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ, జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ ఎం.సన్యాసిరాజు అన్నారు. గురువారం కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో 119 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 23,815 మంది రాయనున్నారన్నారు. ఇంతవరకు 48 కేంద్రాల పరిశీలన పూర్తయిందన్నారు. పరీక్ష కేంద్రాన్ని వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా హాల్ టికెట్‌పై క్యూఆర్ కోడ్‌ను పెట్టినట్లు చెప్పారు. దీన్ని గూగుల్ మ్యాప్‌కి అనుసంధానం చేశారని, స్కాన్ చేస్తే రూట్ తెలుస్తుందన్నారు. ఈనెల 15లోగా సిలబస్ పూర్తిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

క్వారీ గుంతలో పడి యువకుడి మృతి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: క్వారీ గుంతలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వెంకటరమణపేట శివారు మల్లిపూడి గ్రామానికి చెందిన కిల్లో రాజు(33) బుధవారం రాత్రి గొర్రెలను కాపలా కాసేందుకు వెళ్తుండగా రహదారి పక్కన ఉన్న క్వారీ గుంతలో పడి మృతి చెందాడు. తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

గెడ్డలోపడి వృద్ధురాలు..



గౌరమ్మ (పాత చిత్రం)

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని సారథి గ్రామానికి చెందిన యండమూరి గౌరమ్మ (64) గెడ్డలో పడి గురువారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి గౌరమ్మ ఇంట్లో కార్తిక పౌర్ణమి పూజ నిర్వహించారు. ఉదయం పూజాద్రవ్యాలను గంగలో నిమజ్జనం చేసేందుకు సమీపంలోని గెడ్డకు వెళ్లారు. వాటిని గట్టుపై నుంచి గెడ్డలో వదులుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడి మృతిచెందారు.

ఉపాధ్యాయుడిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు చిక్కారు..

చెన్నైకు చెందిన నలుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ దామోదర్

గజపతినగరం, న్యూస్‌టుడే: సీబీఐ అధికారులమంటూ నమ్మబలికి బొబ్బిలికి చెందిన ఉపాధ్యాయుడు సీహెచ్ రమణ నుంచి దఫదఫాలుగా రూ.22.18 లక్షలు వివిధ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించుకున్న నలుగురు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసినట్లు విజయనగరం ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన గజపతినగరం స్టేషన్‌లో గురువారం వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపుల కారణంగా డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ వీడియో కాల్స్‌లో ఐపీఎస్ అధికారి, న్యాయమూర్తి దుస్తుల్లో ఉపాధ్యాయుడిని నిందితులు భయపెట్టి రూ.లక్షలు కాజేశారు. పది రోజుల కిందట బాధితుడు బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చెన్నైకు చెందిన సునీత్‌సుతార్, సతీష్, రాజేష్ పాల్, మహమ్మద్ ఇర్ఫాన్‌లను నిందితులుగా గుర్తించారు. దీంతో ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మరో వ్యక్తి వినోద్ చౌదరిని త్వరలో పట్టుకుంటామన్నారు. బాధితుడి నుంచి నగదు తీసుకున్న బ్యాంకు ఖాతాలను సీజ్ చేయించామని, నిందితులను కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు ఛేదించిన బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సైలు, సిబ్బందిని అభినందించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్టు అనేది లేదని గమనించాలని ఎస్పీ అన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు చేపడుతున్నట్లు విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం దుమ్మంగి, బొద్దిడి, పి.ఆమిటిలో కొన్నేళ్లుగా మూతపడిన ద్రవ్య సహాయ పాఠశాలలను(ఎయిడెడ్) ప్రభుత్వ బడులుగా మార్చే చర్యల్లో భాగంగా గురువారం సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రస్తుతం నియమించిన ఉపాధ్యాయుల సంఖ్య వంటి వివరాలు తెలుసుకున్నారు. ఉత్తరాంధ్ర పరిధిలో సుమారు 600 వరకు భవనాలు లేని పాఠశాలలున్నాయని, మన బడి-మన భవిష్యత్తులో భాగంగా నిర్మించే అవకాశం ఉందన్నారు. ఎంఈవో చంద్రశేఖర్, ఎస్టీ కమిషన్ సభ్యుడు మల్లీశ్వరరావు, ఎస్టీసెల్ కన్వీనర్ భూషణరావు, సర్పంచి క్రాంతికుమార్, తదితరులు ఉన్నారు.

దుమ్మంగిలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న విజయభాస్కర్ తదితరులు

(c) eenadu

గుంత... చూడకుంటే చింత



పాలకొండ మండలం అరదలి పేట గ్రామం దాటిన తర్వాత ప్రధాన రహదారిపై గుంత ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ఆరు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గుంతలో పడకుండా గుర్తించేందుకు పలువురు చెట్టు కొమ్మ పాతారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామని ఆర్‌అండ్‌బీ జేఈ టి. కిరణ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

మోడు.. కీడు

కురుపాం నుంచి గుమ్మలక్ష్మీపురం మీదుగా కేదారిపురం ప్రధాన రహదారికి ఇరువైపుల కొన్ని ప్రాంతాల్లో ఎండిన చెట్లు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. చిన్న చిన్న గాలులకే అవి ఊగుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఎండిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

చెరువు దుర్గంధం పట్టదా..?

రావాడ కూడలి సమీపంలోని అంకెల చెరువులో కోళ్ల వ్యర్థాలు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీనికితోడు పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో చెరువు ఉనికి కోల్పోయిందని స్థానికులు వాపోతున్నారు. నీరున్నా వినియోగించలేని పరిస్థితి నెలకొందని ఆయకట్టు రైతులు చెబుతున్నారు. దీనికి తోడు ఆక్రమణలతో విస్తీర్ణం తగ్గిపోతోంది. చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కె.జయ చెప్పారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

నిర్మాణం ఆగి.. ఆరేళ్లు

కూర్మరాజుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా సచివాలయ భవన నిర్మాణం ఆరేళ్ల కిందట ప్రారంభించారు. బిల్లుల సమస్యతో గుత్తేదారు పునాదుల స్థాయిలోనే వదిలేశారు. ప్రస్తుతం స్థానికులు పశువుల శాలగా ఈ ప్రాంతాన్ని వినియోగిస్తున్నారు. ఇరుకు పంచాయతీ కార్యాలయంలో సచివాలయాన్ని నిర్వహిస్తున్నారు. భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాల్సి ఉందని పంచాయతీరాజ్ ఏఈ వరలక్ష్మి అన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

శిథిలావస్థలో.. విశ్రాంతి

మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పలు పనుల నిమిత్తం పరిసర గ్రామాల నుంచి ప్రజలతో పాటు సుమారు 600 మంది విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వారు కాసేపు సేద తీరే సమయంలో నిలువ నీడ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ భవనం ఉన్నప్పటికీ అది శిథిలావస్థకు చేరి, పనికిరాని మొక్కలతో నిండి ఉంది. దీనికితోడు ఆక్రమణకు గురైంది. మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని, ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని పాలకొండ ఆర్డీవో డీఎం వెంకటేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, భామిని

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: శివన్నపేట నుంచి మాదలింగి వెళ్లే ప్రధాన రహదారిలో పలుచోట్ల గోతులతో ఇబ్బందులు పడుతున్నాం. - పి.ప్రసాద్, స్థానికుడు ❖ పరిశీలించి, గోతులు పూడుస్తాం. - సునీల, జేఈ, ర.భ.శాఖ – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: పాలకొండలో గాయత్రీనగర్ మూడో వీధిలో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. - చంద్రరావు, ఉద్యోగి ❖ మురుగు సమస్య పరిష్కరిస్తాం. - దేవీ వరప్రసాద్, ఏఈ – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: కాశావేట రాజా కాలనీ కాలువలు పూడికతో నిండి, దుర్గంధం వెదజల్లుతున్నాయి. - రామకృష్ణ, స్థానికుడు ❖ పనులు చేపడతాం. - శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, సీతానగరం

?: బుచ్చింపేట పంచాయతీ వీరభద్రపురం కాలువలు పాడయ్యాయి. - రాజ్యం, వీరభద్రపురం ❖ క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - కె.సత్యం, ఎంపీడీవో – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

తహసీల్దారుగా అప్పారావు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జియ్యమ్మవలస నూతన తహసీల్దారుగా ఎన్. అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మేల్కొంటేనే.. ముప్పు తప్పేది

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం వద్ద తొక్కిసలాటతో భక్తులు మృతిచెందిన ఘటన అందరినీ కలచివేసింది. ఆలయాల్లో ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తల ఆవశ్యకత, భద్రత చర్యల అవసరాన్ని ఎత్తి చూపింది. మన్యం జిల్లాలోనూ పలు ప్రముఖ ఆలయాలు రద్దీగా ఉంటున్నాయి. వీటిపై అధికారులు మరింత దృష్టి సారించాలి. కార్తిక మాసం, మహా శివరాత్రి, శ్రీరామనవమి, భీష్మ ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, రథ సప్తమి తదితర పర్వదినాల్లో ఊహించని విధంగా ఆలయాలకు భక్తులు వస్తున్నారు. ఆ సమయంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా కాశీబుగ్గలాంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంది. దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆలయాలు పురాతన కాలంలో నిర్మించినవి. నేటికీ అభివృద్ధి నోచుకోక.. ఇరుకు సందులు, క్యూలైన్లతో ఒకరినొకరు తోసుకుంటూ దర్శనాలు చేసుకోవాల్సి వస్తోంది.

తోటపల్లి వెంకటేశ్వరస్వామిని కార్తిక ఏకాదశి సందర్భంగా సుమారు 15 వేల మంది దర్శించుకున్నారు. క్యూలైన్లు ఇరుగ్గా ఉండటంతో భక్తులు అసౌకర్యానికి గురయ్యారు

ఎక్కడికక్కడే ఇరుగ్గా భక్తుల క్యూలైన్లు

అప్రమత్తం చేశాం

ప్రత్యేక దినాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎక్కడైనా ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆలయాల అభివృద్ధి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. భక్తులు కూడా జాగ్రత్తలు వహిస్తున్నారు. - రాజారావు, దేవాదాయ శాఖ అధికారి, మన్యం జిల్లా

పోటెత్తుతున్న భక్తులు

జిల్లాలో పార్వతీపురం మండలం అడ్డాపుశీల, కొమరాడ మండలం గుంప శివాలయాలకు ఏటా మహాశివరాత్రి, కార్తిక మాసంలో వేలాది మంది భక్తులు వస్తుంటారు. అడ్డాపుశీలలో కొండ మధ్య లోంచి వెళ్లాలి. శివలింగం ఉన్నచోట్ల వంగి మరీ దర్శనం చేసుకోవాలి. ప్రత్యేక రోజుల్లో 15 వేల మందికిపైగా పూజల్లో పాల్గొంటుంటారు. ఒక వ్యక్తి వెళ్లేందుకే అవకాశం ఉంటుంది. ఏమాత్రం తోపులాట జరిగినా పరిస్థితి ఊహించలేం. గుంప ఆలయం ద్వాపర యుగంలో బలరాముడు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అక్కడ గర్భగుడి ఇరుకుగా ఉంటుంది. దీని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఈ రెండు ఆలయాల తర్వాత గరుగుబిల్లి మండలం తోటపల్లి, పాలకొండ-కోట దుర్గమ్మ, సాలూరు, సీతానగరం, బలిజిపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి, వీరఘట్టం-దుర్గాలయం, బత్తిలి, సీతంపేటలోని శివాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువ. దీనికి తగ్గట్టుగా ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించాలి.

జిల్లాలో మండలాలు: 15 ❖ దేవాదాయ, ప్రైవేటు ఆలయాలు, మందిరాలు: దాదాపు 1,500 ❖ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండేవి: 32 ❖ ప్రముఖ శైవ క్షేత్రాలు: 4

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఆసుపత్రి నిర్మాణం గురించి తెలుసుకుంటున్న జేసీ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గురుకుల, ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి తెలిపారు. భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. నూతన భవనాన్ని పరిశీలించి, పనుల వివరాలు సేకరించారు. అనంతరం భద్రగిరి పీటీజీ బాలికల పాఠశాల, కళాశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌మన్‌లో 6 పాఠశాల భవనాలు మంజూరైనట్లు చెప్పారు. డీడీ డీఈఈ కృత్తిక, ఏఈ అప్పారావు ఉన్నారు. ❖ జియ్యమ్మవలస: రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ, ఆశ్రమ పాఠశాలను జేసీ తనిఖీ చేశారు. పీహెచ్‌సీని పరిశీలించి, రోగులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పనులు వేగవంతం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ ద్వారా చేపడుతున్న రహదారులు, భవనాలు తదితర ఇంజినీరింగ్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. గురువారం గిరిజన సంక్షేమశాఖ, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. పూర్తయిన పనులకు బిల్లులు సకాలంలో చెల్లించేలా చర్యలు చేపడతామన్నారు. పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. ఈఈలు రమాదేవి, డీఈలు లోకేశ్వరరావు, నాగభూషణరావు పాల్గొన్నారు.

అడుగుకో గండం.. దారికో దండం

సీతానగరం-అజ్జాడ రోడ్డు బూర్జ గ్రామం వద్ద చెరువును తలపిస్తోంది. అడుగుకో భారీ గొయ్యి వర్షం నీరు చేరింది. పదేళ్లుగా మరమ్మతులు లేక అధ్వానంగా మారింది. ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు బాగుకు రూ.50 లక్షలు మంజూరైనట్లు ఏఈ విజయ్‌కుమార్ చెప్పారు. – న్యూస్‌టుడే, సీతానగరం

సీఎం సహాయ నిధి అందజేత

పాలకొండ, వీరఘట్టం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు గురువారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అందించారు. నవగాం గ్రామానికి చెందిన సత్యం వెంకటరావు మృతి చెందడంతో ఆయన భార్య స్వాతికి రూ. 29,348 చెక్కు అందించారు. నాయకులు ఉన్నారు.

వేద తరగతులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జియ్యమ్మవలసలో శ్రీ భగవాన్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం నుంచి బాలవికాస్ చిన్నారులకు వేద తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లా బాధ్యుడు పి.గౌరీ శంకరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందడానికి వేదాలు ఉపయోగపడతాయన్నారు. భజన మండలి సభ్యులు ఉన్నారు.

స్వాముల శ్రమదానం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నర్సిపురం మునలినాయుడు చెరువు ఇటీవల వర్షాలకు నిండిపోయి చప్టాపై నుంచి అధిక నీరు దిగువ చెరువుకు వెళ్తోంది. కింద చెత్త చేరడంతో ప్రవాహానికి అడ్డుగా మారింది. దీన్ని సమీప సన్నిధానంలో స్వామి దీక్షలు చేస్తున్న స్వాములు తొలగించారు. సుమారు 25 మీటర్ల మేర కాలువలో పూడిక, వ్యర్థాలు తీసి శుభ్రం చేశారు. స్థానికులు అభినందించారు.

లక్ష్మీనరసింహునికి ముడుపుల పూజ

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీనరసింహునికి గురువారం ముడుపుల పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు ఆధ్వర్యంలో మూల విరాట్‌ను తులసిమాలలతో అలంకరించారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు ఏటీడబ్ల్యూవో కృష్ణవేణి ఆధ్వర్యంలో అయిదు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు గురువారం పలు ఆటల పోటీలు నిర్వహించారు. జన జాతీయ 'గౌరవ్ దివస్' సందర్భంగా కొత్తవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందించారు. ❖ సీతంపేట: గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. సీతంపేటలో క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. ప్రతిభ చూపిన వారికి ఈ నెల 8న ఐటీడీఏ స్థాయి పోటీలు ఉంటాయన్నారు. డీడీ ఎం. అన్నాదొర, క్రీడా అధికారి ఎన్. జాకోబ్ దయానందం, డీడీ కార్యాలయం పర్యవేక్షకుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ❖ గుమ్మలక్ష్మీపురం: జీఎల్‌పురం, కొమరాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు టిక్కబాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, జావెలిన్ త్రోలో ప్రతిభ కనబర్చిన వారిని ఐటీడీఏ పరిధిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేసినట్లు ఏటీడబ్ల్యూవో రజని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

వాలీబాల్ ఆడుతున్న బాలికలు

కబడ్డీ క్రీడలో సత్తా

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: మొండెంఖల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బి. జాహ్నవిక, ఎస్. పార్థు, వి.ఇక్షిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ బి.మాధవరావు తెలిపారు. బుధవారం జిల్లాస్థాయి అండర్-14, 17 విభాగాల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

యువతకు వాలీబాల్ కిట్లు అందిస్తున్న బత్తిలి ఎస్సై తదితరులు

భామిని, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమని బత్తిలి ఎస్సై జి.అప్పారావు తెలిపారు. గురువారం మండలంలోని నల్లరాయిగూడ గిరిజన గ్రామంలోని యువతతో ఫ్రెండ్లీ పోలిసింగ్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని యువత తగాదాలకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. బత్తిలి పోలీసులు ఉన్నారు.

9న ప్రతిభా పోటీలు: పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు సత్యసాయి టాలెంట్ హంట్ పరీక్ష పేరిట ఈనెల 9న పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పోటీలను నిర్వహిస్తున్నట్లు పాలకొండకు చెందిన సరదా చదువులు సంస్థ ప్రతినిధులు ఎం. సంపత్‌కుమార్, ఎన్‌వీ రమణ తెలిపారు. పాలకొండ, వీరఘట్టం, రేగిడి, బూర్జ, వంగర మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అర్హులన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

బలిజిపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని తెదేపా మండల అధ్యక్షుడు పెంకి వేణుగోపాల నాయుడు కోరారు. గురువారం పది గ్రామాల తెదేపా కార్యకర్తలతో కలిసి మండలస్థాయి అధికారులను కలిశారు. మొంథా తుపాను ప్రభావంతో వరి పంటకు నష్టం జరిగిందని, ఎంత మేర పరిహారానికి ప్రతిపాదనలు చేశారని ఏవో శివగణేష్‌ను అడిగారు. వాస్తవంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పలు సమస్యలను ఎంపీడీవో వాణిశ్రీ, ఉపతహసీల్దారు శ్రీనివాస్, ఏపీవో కేశవరావు దృష్టికి తీసుకెళ్లారు. రామ్మోహన్‌నాయుడు, ఎ. ఎల్లంనాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం

కురుపాం గ్రామీణం: పీఎం జన్‌మన్‌లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, ఇన్‌ఛార్జి హౌసింగ్ ఈఈ జి. రవి సూచించారు. ఒబ్బంగిగూడ, లిక్కిడిగూడ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం నీలకంఠాపురం, పెదగొత్తిలి పంచాయతీల్లో పర్యటించి రహదారి నిర్మాణాలను పరిశీలించారు. పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, జేఈ ఎం.పార్థసాయి, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఈఈ రవి

నాలుగు రోజులుగా భామిని రోడ్లపైనే..!

హరియాణా నుంచి ఒడిశా వైపు వెళ్తున్న భారీ వాహనం భామిని మండలం మీదుగా గత మూడు రోజులుగా వెళ్లడంతో ట్రాఫిక్‌తోపాటు విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. సోమవారం కొత్తూరు మీదుగా వచ్చిన వాహనం నేటికీ భామిని మండలం దాటలేదని, దీనివల్ల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నామని మండల ప్రజలు అంటున్నారు. – న్యూస్‌టుడే, భామిని

రూపు మారుతున్నాయి.. రైతును ముంచుతున్నాయి

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: సాగునీటి వనరులే రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. గెడ్డలు, కాలువలు నిర్వహణ లేక అధ్వానంగా మారి పంటలతో కళకళలాడాల్సిన పొలాలు నిరుపయోగంగా తయారవుతున్నాయి. వరదల సమయాల్లో వందలాది ఎకరాలు ముంపు బారిన పడుతున్నాయి. దీంతో అన్నదాత నష్టపోతున్నాడు.

కస్పా వీధి పక్క పొలాలను ముంచిన గెడ్డ నీరు

నిరుపయోగంగా భూములు

పాలకొండ పట్టణంలోని కస్పావీధిని ఆనుకుని పంట భూములున్నాయి. పక్కనే పోతులగెడ్డ కాలువుంది. గారమ్మకాలనీ ఆర్చి వద్ద నుంచి ఇది పూర్తిగా ఆక్రమణలకు గురైంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీరు ప్రవహించే సామర్థ్యం కోల్పోయింది. దీనికితోడు నిర్వహణ లేకపోవడంతో పూడికతో నిండిపోయింది. దీంతో నీరంతా పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్తోంది. నిత్యం నీరు నిలుస్తుండడంతో 150 ఎకరాల వరకు పండించలేని పరిస్థితి ఏర్పడింది. ఎగువ ప్రాంతాల్లోని నీరు నాగావళి నదిలో కలిసేందుకు నిర్మించిన వరద కాలువ సైతం పూడికతో నిండివడమ, అన్నవరం గ్రామాల పరిధిలో పొలాలకు నష్టం ఏర్పడుతోంది. దీనికితోడు కాలువంతా మురుగమయమైంది. ఇదంతా పొలాల్లోకి చేరి.. పండిస్తున్న అరకొర పంటలు కూడా పాడవుతున్నాయి. దీంతో సుమారు 100 ఎకరాల మేర సాగుకు పనికి రాకుండా పోయాయి.

పట్టించుకోని అధికారులు

పాలకొండలో గెడ్డలు, కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నా నగర పంచాయతీ, జలవనరుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ఏళ్లుగా సమస్య ఉన్నా.. కనీస చర్యలు కానరావడం లేదు. రోజురోజుకూ సమస్య తీవ్రం అవుతోంది. ఇప్పటికైనా ఆక్రమణలు తొలగించి పూడికలు తీయించాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

పాలకొండలో గెడ్డల అభివృద్ధికి పాలకవర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. జలవనరుల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పనులు చేస్తాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- రత్నరాజ్, కమిషనర్, నగర పంచాయతీ**

వంద దుప్పట్ల వితరణ

కొమరాడ, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను గిరిజన ప్రాంతమైన బిల్లేసులో నిర్వహించారు. సత్యసాయి భజన మండలి కన్వీనర్ నంగిరెడ్డి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో 100 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. సభ్యులు ఉన్నారు.

సంతకాల సేకరణ జాబితా అందజేత

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఓట్ చోర్.. గద్దీ చోడ్ కార్యక్రమంలో భాగం కురుపాం నియోజకవర్గంలో సేకరించిన సంతకాల జాబితాను విజయవాడలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలకు అందజేసినట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నారావు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని పెద్ద బజారుకి వెళ్లేదారిలో మురుగు కాలువ గట్టు ఆక్రమించి.. ఏర్పాటు చేస్తున్న దుకాణాన్ని గురువారం పుర పారిశుద్ధ్య అధికారులు తొలగించారు. ఎస్సై బాలకృష్ణ ఆదేశాల మేరకు కార్మికులు తొలగించారు.

కార్యదర్శికి షోకాజ్ నోటీసు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: గెడ్డతిరువాడ పంచాయతీ కార్యదర్శి చలపతికి షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంపీడీవో కె.ధర్మారావు గురువారం తెలిపారు. తనిఖీలకు వెళ్లినప్పుడు ఆయన లేకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడం, మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడంతో నోటీసు జారీ చేసినట్లు చెప్పారు.

బెల్లం ఊట ధ్వంసం

సాలూరు గ్రామీణం: గొయ్యిగుడ్డివలస, సుల్లారి గ్రామాల్లో పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. రెండు గ్రామాల సమీపంలో 45 డ్రమ్ములతో ఉన్న 7,200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సీఐ రామకృష్ణ, ఎస్సై నర్సింహమూర్తి, ఎక్సైజ్ సీఐ దాసు ఉన్నారు.

నాటుసారాతో ఇద్దరి అరెస్టు

సీతంపేట, న్యూస్‌టుడే: మండలంలోని అటవీ ప్రాంతంలో నాటుసారాతో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు దోనుబాయి ఎస్సై మస్తాన్ తెలిపారు. తాడిపాయి గ్రామానికి చెందిన కె.దుర్గారావు, కె.రాజారావు నుంచి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు.

వన భోజనాల వేళ జాగ్రత్త

కొమరాడ, న్యూస్‌టుడే: కార్తిక మాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు దరి చేరవని సీఐ లక్ష్మణరావు అన్నారు. కొమరాడ పోలీసు ఠాణాలో విలేకర్లతో మాట్లాడారు. సరదాగా నదులు, గెడ్డల్లో స్నానాలకు దిగినప్పుడు లోతు అంచనా వేయాలన్నారు. హెచ్చరిక బోర్డులు ఉన్న వైపునకు వెళ్లకూడదని పేర్కొన్నారు.

భూ వివాదంపై కేసులు: కొరిశిలలో అరటి, పామాయిల్ పంటల ధ్వంసంపై ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, కేసులు నమోదు చేశామని సీఐ రంగనాథం చెప్పారు. రెండు వర్గాలకు చెందిన రైతులను బైండోవర్ చేశామని, పారదర్శంగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఇందులో రాజకీయ కోణం లేదని వెల్లడించారు. సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

రైలులో తనిఖీలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు గురువారం కురదా స్పెషల్ రైలులో ఎస్సై నీలకంఠం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పార్వతీపురం నుంచి విజయనగరం వరకు సోదాలు సాగాయి. ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్, ఈగల్ టీం సభ్యులు ప్రయాణికుల లగేజీ పరిశీలించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 15/2021 O.S.15/2017

Between:

1) రెడ్డి బాబ్జీ 2) రెడ్డి శంకరరావు
3) లెంక సత్యవతి 4) పతివాడ దేవి
5) ఆవాల మహేశ్వరి .. D.Hrs.

And

1) లావేటి చంద్రశేఖర్
2) లావేటి ఉమ .. J.Drs.

పై నెంబరు అమలులో D.Hrs తమ బాకీ వసూలు నిమిత్తం J.Dr No.2 తా॥ యీ దిగువ సిరాస్తి వేలం కోరగా కోర్టు వారు తే 24-11-2025 దీని పై కోర్టు వారి యెదుట కోర్టు పనికాలంలో వేలం యిస్తియారు షరతులకు లోబడి బహిరంగ వేలం జరుగును. గాన వలయు వారు పాడుకోవచ్చును. యిస్తియారు చూచి తక్కిన భోగట్టాలు తెలుసుకోవలెను.

షెడ్యూలు వివరం

District: Vizianagaram, Now Parvathipuram Manyam, Salur Municipality, Salur, Door No. 7-315, Ward No.7, Nature of the Property: Two Staired RCC Slab house, Street and row, Southern Row of Dabbi Street, Municipal Road, **Measurements: East to West** :15 Feet **North to South** : 9 Feet.
Boundaries: East : Terraced house of JDR2, **South** : Terraced house of padi venkata rao, **West:** Road leading to Dabbi street, **North:** Road leading to Dabbi Street.
DHR Value : Rs. 2,00,000/-
Amine Value : Rs. 10,00,000/-
J.Dr Value : Not Furnished

Lavudi Ekadanteswara Rao,
Advocate Lavudi Street, Salur,
Cell:9440913367, 9912320210

సాలూరు
తేదీ 06-11-2025 DHRs తరఫు న్యాయవాది

చిత్తశుద్ధితో పని చేయండి

మాట్లాడుతున్న డీఎల్‌పీవో నాగభూషణం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పంచాయతీల పరిధి చెత్త నుంచి సంపద తయారీ, సేకరణలో సీఆర్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రాంతీయ పంచాయతీ అధికారి నాగభూషణం సూచించారు. గురువారం పెదబొండపల్లి చెత్తశుద్ధి కేంద్రంలో జీఎల్‌పురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ మండలాల సీఆర్టీలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. పై మండలాల నుంచి 54 మందిని సీఆర్టీలుగా ఎంపిక చేశామని, వీరి నేతృత్వంలో గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్త సేకరణ, గృహస్థులకు అవగాహన, సంపద కేంద్రాల్లో పనులు జరుగుతాయన్నారు ఎంపీడీవో సత్యం, జిల్లా రిసోర్సు పర్సన్లు భీమయ్య, రఫీఖాన్, చందు, భాను తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థిక సాయం

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తూ గత నెల 31వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన ఆరిక సింహాచలం కుటుంబ సభ్యులను పోలీసు అసోసియేషన్ కార్యవర్గ అధ్యక్షుడు ఆర్.కృష్ణం నాయుడు, ట్రెజరర్ భుజంగరావు గురువారం పరామర్శించారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మృతుని స్వగ్రామమైన దేవనాపురంలో డెత్ రిలీఫ్ ఫండ్ కింద రూ.లక్ష చెక్కు అందజేశారు.

అంకితకు సత్కారం

సాలూరు, న్యూస్‌టుడే: బదిలీపై వెళ్తున్న ఏఎస్పీ అంకితా సురానాను గురువారం సాలూరు పట్టణంలోని నవజీవన్ ఆశ్రమంలో విద్యార్థులు, నిర్వాహకురాలు చిన్నమ్మలు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆశ్రమానికి స్వీకరును వితరణగా అందజేశారు. అలాగే మంత్రి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ, గ్రామీణ సీఐలు అప్పలనాయుడు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నిధుల పక్కదారిపై ఫిర్యాదు చేస్తాం

సాలూరు, న్యూస్‌టుడే: ఏకలవ్య పాఠశాలల భవనాల నిర్మాణానికి కేంద్రం మంజూరు చేసిన నిధులు ఇంజినీరింగ్ అధికారులు పక్కదారి పట్టించడంపై కేంద్ర, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రులు, కార్యదర్శులకు ఫిర్యాదు చేయనున్నట్లు రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశరావు, ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు తౌడయ్య గురువారం తెలిపారు. గుత్తేదారుతో ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా రూ.కోట్లు అడ్వాన్సులుగా చెల్లించారని ఆరోపించారు. పనులు జరగకుండానే అదనపు అంచనాలు వేశారని, స్టీలులో కూడా నాణ్యత లేదన్నారు. ఈ విషయాలపై ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఏనుగులు తరలించాలని పవన్‌కు లేఖ

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: మన్యం జిల్లాలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తరలించేలా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సీపీఐ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న కోరారు. గజరాజుల వల్ల ఈ ప్రాంతాల్లో జరుగుతున్న నష్టాలను లేఖ ద్వారా ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. లేఖను గురువారం పోస్టు డబ్బాలో వేశారు. కుంకీ ఏనుగులను తీసుకువచ్చి.. వీటిని జంతువుల సంరక్షణ కేంద్రానికి తరలించాలని కోరినట్లు చెప్పారు.

(c) eenadu

నేడు 'ఈటీవీ' కార్తిక దీపోత్సవం

కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్రవచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదో మార్గమని భక్తుల విశ్వాసం. ఒంగోలు నగరంలోని మినీ స్టేడియంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆతిథ్యంలో డీజేఆర్ ట్రస్ట్ సహకారంతో జరుగుతున్న ఈ వేడుకకు సంబంధించిన ఎంట్రీ పాసులు శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మినీ స్టేడియం వద్ద పంపిణీ చేస్తారు. మహిళలకు మాత్రమే దీపారాధనకు అవకాశం ఉంది. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

పరిమిత సంఖ్యలో నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

ప్రవచనకర్త: జీవీ రామకృష్ణమూర్తి
వేదిక నిర్వహణ: బ్రహ్మశ్రీ పులుపుల వెంకట ఫణికుమార శర్మ బృందం
అష్టోత్తరం : ఆంజనేయ అష్టోత్తరం

సమయం: సాయంత్రం 5 గంటలకు
స్థలం: మినీ స్టేడియం, ఒంగోలు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ లైఫ్

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు

కార్యకర్తలతో కరచాలనం చేస్తున్న మంత్రి లోకేశ్

మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం: నెల్లూరు జిల్లా కావలి పర్యటన నిమిత్తం గురువారం రోడ్డు మార్గంలో వెళ్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు... ఒంగోలు ఉత్తర బైపాస్, టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తదితరులు ఘన స్వాగతం పలికారు. – న్యూస్‌టుడే, టంగుటూరు

సాంకేతిక అద్భుతం... సొరంగాల తవ్వకం!

▶ సంక్లిష్టతలు అధిగమించి వెలిగొండ అడుగులు

ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా నిర్మిస్తున్న పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. మొత్తం పనుల్లో కీలకమైనవి... 18.89 కి.మీ. పొడవైన రెండు సొరంగాల తవ్వకమే. కొద్దిపాటి లైనింగ్ మినహా దాదాపుగా ఇవి పూర్తికావచ్చాయి. అత్యంత సంక్లిష్టమైన ఈ పనులను అత్యాధునిక సాంకేతికతతో ఎలా చేపట్టారో ఓసారి చూసొద్దామా...! –న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

అందుకే విభిన్నం

నల్లమలకు అవతల ఉన్న కృష్ణా నది కొల్లం వాగు జలాలను గ్రావిటీ ద్వారా ఇవతలకు తెచ్చేందుకు... కొండను తొలుస్తూ 18.89 కిలోమీటర్ల మేర సమాంతరంగా రెండు జంట సొరంగాలు తవ్వారు. ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదు. జర్మనీ, అమెరికా సహకారంతో ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా భారీ టన్నెల్ బోరింగ్ యంత్రాలు (టీబీఎం) తయారు చేయించారు. నిత్యం పదుల సంఖ్యలో ఇంజినీర్లు, వందల సంఖ్యలో కూలీలు ప్రతికూల పరిస్థితుల మధ్య విధులు నిర్వహిస్తూ పనులు దాదాపుగా పూర్తి చేశారు.

నేడు మంత్రి పరిశీలన

మొంథా తుపాను ప్రభావంతో నల్లమలలో సహజసిద్ధమైన తీగలేరు పొంగి... ఫీడర్ కాలువ కోతకు గురై ప్రాజెక్టు సొరంగాల్లోకి జలాలు చేరాయి. ఈ నేపథ్యంలో ఫీడర్ కాలువ, సొరంగాల పరిశీలనకు... రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం ఉదయం రానున్నారు.

పనులు చేపట్టారిలా...

మొదటిది...

☛ జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న టన్నెల్ బోరింగ్ యంత్రం (టీబీఎం)తో 2008 ఆగస్టులో ఈ పనులు ప్రారంభించారు.

☛ యంత్రం విలువ రూ.105 కోట్లు. 128 మీటర్ల పొడవుతో వెయ్యి టన్నుల బరువు ఉండడం దీని ప్రత్యేకత.

☛ 11.5 కి.మీ.ల వద్ద బంక మట్టి రావడంతో యంత్రం ముందు భాగం ఇరుక్కుపోయి ఏడాదిన్నర పాటు పనులు నిలిచిపోయాయి. తరువాత.. బురద మట్టిని రసాయనాలతో గట్టిపరిచి ముందుకు సాగేలా చేశారు. మరో ఆరు కి.మీ.లు తవ్వాక పూర్తిగా ఆగిపోయింది. అక్కడ నుంచి మాన్యువల్ తవ్వారు.

☛ మొత్తంగా 8.87 లక్షల క్యూబిక్ మీటర్ల కంకర మట్టిని బయటకు పంపింది. నాలుగేళ్ల క్రితం యంత్రం విడిభాగాలను ఎక్కడికక్కడ కట్ చేసి బయటకు తెచ్చారు.

☛ ఏడు మీటర్ల వ్యాసంతో 17.747 కి.మీ.లు తవ్వింది. మిగిలిన 1.053 కి.మీ.లను డ్రిల్ బ్లాస్ట్ విధానంలో మాన్యువల్‌గా పూర్తి చేశారు. ఈ సొరంగం సామర్థ్యం 85 క్యూమెక్కులు.

రెండోది...

☛ అమెరికా రూపొందించిన యంత్రంతో 2009 సెప్టెంబరులో ఈ తవ్వకం మొదలు పెట్టారు.

☛ దీని విలువ రూ.120 కోట్లు. 150 మీటర్ల పొడవు.. వెయ్యి టన్నులకు పైగా బరువు ఉంది.

☛ మాన్యువల్‌గా ఇప్పటి వరకు 2.5 కి.మీ.లు లైనింగ్ చేశారు. మరో 4 కి.మీ.లు చేస్తే ఈ పనులు పూర్తవుతాయి. యంత్రాన్ని బయటకు తీసుకు రావాల్సి ఉంది.

☛ 9.2 మీటర్ల వ్యాసంతో మొత్తం 11.847 కి.మీ.లు తవ్వింది. మిగిలిన 6.940 కి.మీ.లను డ్రిల్ బ్లాస్ట్ పద్ధతిలో పూర్తి చేశారు. ఈ సొరంగం నీటి ప్రవాహ సామర్థ్యం 243 క్యూమెక్కులు.

ఎన్నో ప్రత్యేకతలు...

● నల్లమల కొండరాయి, మట్టిని పరీక్షించి వాటికి అనుగుణంగా ఈ యంత్రాలను తయారు చేయించారు. కొండను తొలచగా వచ్చిన మట్టి, రాళ్లను కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు పంపి సొరంగం లోపల రక్షణగా సెగ్మెంట్‌లు అమర్చుకుంటూ ముందుకు సాగేవి. వాటి మధ్య ఖాళీలను సిమెంట్, ఇసుక, కంకర మిశ్రమంతో పూడ్చేవి.

రెండో సొరంగం తవ్విన టన్నెల్ బోరింగ్ యంత్రం

● ప్రాజెక్టు ఆరంభంలోని కొల్లం వాగు వద్ద రెండు సొరంగాల మధ్య దూరం 45 మీటర్లు కాగా... పెద్ద దోర్నాల మండలం కొత్తూరులోని ముగిసే చోట వీటి మధ్య దూరం 168 మీటర్లు.

● యంత్రంతో తవ్విన సొరంగం వృత్తాకారంలో; మాన్యువల్‌గా తవ్వినది 'డి' ఆకారంలో ఉంటుంది. ప్రస్తుతం లైనింగ్ పనుల కోసం రెండు సొరంగాల మధ్య ఆరో చోట్ల అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేశారు. పనులు పూర్తయ్యాక వీటిని తిరిగి పూడ్చివేయనున్నారు.

● తొలి సొరంగం అంచనా వ్యయం రూ.627.98 కోట్లు కాగా రెండోది రూ.735.21 కోట్లు. పనుల్లో జాప్యం కారణంగా ఈ మొత్తం భారీగా పెరిగింది.

● కాంగ్రెస్, తెదేపా ప్రభుత్వ హయాంల్లో పనులు చురుగ్గా సాగినా... గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో అయిదేళ్లు పూర్తిగా మందగించాయి. ఇది ప్రాజెక్టు వ్యయంపైనా ప్రభావం చూపింది.

నల్లమలలో రైలు ప్రయాణం

చుట్టూ అభయారణ్యం, మధ్యలో సొరంగాలు... వీటిలోంచి రైల్లో ప్రయాణిస్తే ఆ ఊహే అద్భుతంగా ఉంది కదూ. గిద్దలూరు మండలం దిగువమెట్ట స్టేషన్ నుంచి నంద్యాల జిల్లా గాజులపల్లె వెళ్లే ఈ అనుభూతిని ఆస్వాదించవచ్చు. నల్లమల అటవీ ప్రాంతంలోంచి వెళ్లే ఈ మార్గంలో దిగువ మెట్ట దాటిన తరువాత 1,549 మీటర్ల సొరంగం ఉంది. ఆ తరువాత ఎత్తైన... దాదాపుగా రైలు వెళ్తుంటే ఆ దిగువనే రహదారిపై వాహనాల రాకపోకలు కనువిందు చేస్తాయి. చప్పల్ల స్టేషన్ దాటాక మరో సొరంగంలోంచి రైలు వెళ్తుంది. గుంటూరు- డోన్, విజయవాడ - హుబ్లీ, గుంటూరు - కాచిగూడ, అమరావతి, ప్రశాంతి, ధర్మవరం తదితర రైళ్లు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. బ్రిటిష్ వారు తమ వాణిజ్య అవసరాల కోసం 1887లో గోవా నుంచి హౌరా వరకు రైలు మార్గం నిర్మించారు. ఇది గిద్దలూరు - నంద్యాల మధ్య 54 కిలోమీటర్లు విస్తరించి ఉండగా.. అందులో 28 కిలోమీటర్లు నల్లమల అభయారణ్యంలోంచి వెళ్తుంది. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు... నంద్యాల ఎంపీగా ఉన్న సమయంలో మీటర్ గేజ్‌గా ఉన్న ట్రాక్‌ను బ్రాడ్‌గేజ్‌గా అభివృద్ధి చేశారు. – న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

సమస్యా... ఎస్పీకి చెప్పండి!

ఈనాడు ఆధ్వర్యంలో రేపు 'డయల్ యువర్ ఎస్పీ'

- తేదీ: 08.11.2025
- సమయం: ఉదయం 11.30 నుంచి 12.30 గంటల వరకు
- సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 91211 02105, 91211 02266

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 8న 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పాల్గొంటారు. అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు, రౌడీల ఆగడాలు, గంజాయి ముఠాల ఆరాటాలు, భూముల దురాక్రమణలు, మహిళలు, చిన్నారులపై వేధింపులు, క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బంది అలసత్వం, కేసుల నమోదులో తాత్సారం, ఈవ్‌టీజింగ్, అవినీతి తదితర అంశాలతో పాటు... పోలీసు పరంగా పరిష్కారానికి అవకాశం ఉన్న అంశాలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురావొచ్చు. చట్టపరిధికి లోబడి పరిష్కారం పొందే వీలుంది. మరెందుకాలస్యం.... సద్వినియోగం చేసుకోండి.

పేరు ఆదర్శం... తీరు అధ్వానం

ఒంగోలు బలరాం కాలనీలోని ప్రత్యేక మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల ఇది. అద్దంకి బస్టాండ్ సమీపంలో ఉన్న బడి భవనం శిథిలావస్థకు చేరడంతో ఆరేళ్ల క్రితం అధికారులు తొలగించారు. కాలనీలోని చర్చికి చెందిన చిన్న గదిలో తరగతులు నిర్వహిస్తున్నారు. పైకప్పు ఊడి ప్రమాదకరంగా మారిన ఆ గదిలోనే 60 మందికి పైగా పిల్లలు అవస్థలు పడుతూ పాఠాలు వింటున్నారు. బడి సామగ్రి సైతం అందులోనే ఇరికించారు. – ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

అందాల లోయలో అగస్త్యుడి క్షేత్రం

▶ చారిత్రక విశేషాల సమాహారం

మహాముని విగ్రహం.. ఆయన ప్రతిష్ఠించిన శివలింగం

తాళ్లూరు మండలం గుంటిగంగ కొండ సమీపంలో ప్రకృతి రమణీయత మధ్య శివరాంపురం పరిధిలో కొలువుదీరిన గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయం ఇది. చారిత్రకంగా విశేష ప్రాధాన్యం ఉంది. ఇక్కడి శివలింగాన్ని అగస్త్య మహామునే స్వయంగా ప్రతిష్ఠించారని చరిత్ర.

ఘనంగా కార్తిక వేడుకలు...: రావణ సంహారం తరువాత శ్రీరాముడికి మరింత శుభం కలగాలన్న ఆశయంతో... మహాముని దేశమంతటా పర్యటించి వివిధ ప్రాంతాల్లో స్వయంగా శివలింగాలను ప్రతిష్ఠించారట. ఆ క్రమంలోనే ఇక్కడా ఆలయం నిర్మింపజేసినట్లు స్థల పురాణం. అందువల్లే అగస్థేశ్వరస్వామి క్షేత్రంగా ప్రాచుర్యంలోకి వచ్చిందని స్థానిక పెద్దల మాట. వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం జీర్ణస్థితికి చేరడంతో... దాదాపు రెండు దశాబ్దాల క్రితం స్థానిక పెద్దలు, దాతలు పునరుద్ధరించారు. కార్తిక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ... వివిధ మాలధారులకు ఏటా రెండు నెలల పాటు ఇక్కడ అన్నప్రసాదం అందజేస్తున్నారు.

– న్యూస్‌టుడే, తాళ్లూరు

మాయా మశ్చీంద్ర!

➔ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దళారులదే రాజ్యం
➔ అడిగినంత ఇస్తే చాలు ఏ దస్త్రాలనైనా మార్చేస్తారు

న్యూస్‌టుడే – ఒంగోలు నేరవిభాగం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయి. కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ... అడ్డగోలు వ్యవహారాలతో జేబులు నింపుకొంటున్నారు. తాజాగా ఒంగోలులో అవినీతి నిరోధక శాఖ (అనిశా) దాడులు నిర్వహించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.

మేమింతే... అక్కడకు రామంతే!

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అత్యధికం కలెక్టరేట్‌లోనే ఉన్నాయి. ఆ ఎదురుగా ఉన్న పాత రిమ్స్ ప్రాంగణంలో మరికొన్ని, ప్రగతి భవన్‌లో ఇంకొన్ని కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఒక్క జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం మాత్రమే పెద్దమొత్తంలో అద్దెలు చెల్లిస్తూ ప్రైవేటు భవనంలో కొనసాగుతోంది. పాత రిమ్స్‌లో నిర్వహణకు అవకాశం ఉన్నా, కలెక్టర్లు ఆదేశించినా ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల్లోకి రారు. ఎందుకంటే అంతా బహిరంగ రహస్యమే.

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న అనిశా అధికారులు

సీసీ కెమెరాలు ఏం చెబుతాయో..

ఒంగోలులోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో అనిశా అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తలుపులు మూసి సోదాలు చేపట్టారు. దీంతో లోపలున్న అధికారులు, సిబ్బంది, దళారులు తత్తరపాటుకు గురయ్యారు. ఓ వ్యక్తి రూ.30 వేల నగదును కిటికీలోంచి బయటకు విసిరేస్తే... మరొకరు బాత్‌రూమ్‌లో రూ.18 వేలు వదిలేశారు. ఈ పని ఎవరు చేశారన్న విషయం నిగ్గుతేల్చేందుకు అనిశా అధికారులు అక్కడి సీసీ కెమెరాలతో పాటు మొబైల్ ఫోన్ల ద్వారా జరిగిన వ్యక్తిగత చెల్లింపులను పరిశీలిస్తున్నారు.

ఎన్నో ఉదంతాలు...

డబ్బులు ఇస్తే చాలు ఎంతటి అడ్డగోలు వ్యవహారానికైనా వెనుకాడటం లేదు కొందరు అధికారులు. గ్రామీణ ప్రాంత సర్వే నంబర్లు వేసి ఒంగోలు నగరంలో చేసిన అక్రమ రిజిస్ట్రేషన్లే దీనికి ప్రబల ఉదాహరణ. ఒంగోలులో వక్ఫ్‌బోర్డు భూముల్లో పలువురు భారీ భవంతులు నిర్మించారు. వాస్తవానికి ఈ భూముల రిజిస్ట్రేషన్లు చట్టవిరుద్ధం. దీంతో గంటాపాలెం సర్వేనంబర్లు వేసి కర్నూలు రోడ్డులో ఉన్న స్థలాలను రిజిస్ట్రేషన్ చేసేశారు. పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇటువంటి అక్రమ విన్యాసాలపై ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఒంగోలులో చోటుచేసుకున్న భూదందాలైతే రాష్ట్రస్థాయిలోనే సంచలనం సృష్టించాయి. కబ్జా ముఠాలు పలువురు అధికారుల అండదండలతో యథేచ్ఛగా చెలరేగిపోయాయి. వీరి నిర్వాకం కారణంగా నష్టపోయిన బాధితులు న్యాయం చేయాలంటూ నేటికీ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు.

నిర్దిష్ట చర్యలతోనే కట్టడి

ఫిర్యాదులు అందిన సమయంలో అడపాదడపా విచారణలు, అనిశా దాడుల తర్వాత కాస్తంత అలజడి తప్ప... అక్రమ బాగోతాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. కొందరు అధికారులు వసూళ్ల కోసమే ప్రత్యేకంగా సిబ్బంది నియమించుకున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉన్నతాధికారులు నిర్దిష్ట చర్యలు తీసుకుంటే వీరి ఆగడాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.

మొక్కల పండగకు వేళాయె!

ఒంగోలు నగరంలో పచ్చదనం పెంపునకు నగరపాలక సంస్థ నడుం బిగించింది. అందులో భాగంగా శుక్రవారం అయిదు వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే గుంతలు తవ్వి మొక్కలను ఆయా ప్రాంతాలకు తరలించింది. విద్యార్థులతోనే నాటించి... సంరక్షణ సైతం వారే చూసేలా కార్యచరణ రూపొందించింది. – ఈనాడు, ఒంగోలు

నిర్లక్ష్యానికి గేట్లెత్తారు!

ఇటీవలి వర్షాలతో గిద్దలూరు మండలం వెంకటాపురం సమీపంలోని గుండ్లమోటు ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఇంతవరకు బాగానే ఉన్నా... తూము గేటు సక్రమంగా వేయక జలాలన్నీ ఇలా వృథాగా పోతున్నాయి. వెంటనే కట్టడి చేయకపోతే మొత్తం ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. పరిస్థితి ఇలా ఉన్నా జలవనరులశాఖ అధికారులు ఇటుగా కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

సిండికేట్‌గా నంజుకున్నారు

● ఎస్ఎన్‌పాడు రైతు సంఘంలో రూ.కోటి స్వాహా

● గత ప్రభుత్వ హయాంలో దందా

న్యూస్‌టుడే – ఒంగోలు నగరం

సంతనూతలపాడులోని సిండికేట్ రైతు సేవా సహకార సంఘంలోని అక్రమాల పుట్ట పగిలింది. 2024-25 ఆడిట్ నివేదికలో మొత్తం బండారం బయటపడింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో త్రిమెన్ కమిటీతో సొసైటీ నిర్వహించారు. ఆ సమయంలో బైలాకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుని రూ.కోటి మేర నిధులు పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూకట్ల విజయమ్మ ఛైర్‌పర్సన్‌గా త్రీమెన్ కమిటీని నియమించారు. ఆమె బాధ్యతలు స్వీకరించాక గతంలో చోటుచేసుకున్న అక్రమాలను గుర్తించి అధికారుల దృష్టికి తెచ్చారు. ఉన్నతాధికారులు స్పందించి అసిస్టెంట్ రిజస్ట్రార్ నర్రా సురేంద్రబాబుతో విచారణ జరిపించారు. సమగ్ర పరిశీలన అనంతరం ఆడిట్ నివేదికను డీసీవోకు ఆయన సమర్పించారు. ప్రధానంగా ఆరు అంశాల్లో అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు.

ఇదిగో అక్రమాల చిట్టా...

▶ సంఘం భవనం, గోదాము నిర్మాణానికి టెండర్లు పిలవకుండా నాటి ఛైర్మన్ కనుసన్నల్లో పనులు చేపట్టారు. నిబంధనల ప్రకారం అంచనా వ్యయం రూ.5 లక్షలు దాటితే టెండరు పిలవాలి. దీనికి సంబంధించి ఎంబుక్‌లో లెక్కలకు, బ్యాంకులో డ్రాచేసిన నిధులకు సైతం రూ.లక్షల్లో వ్యత్యాసం ఉంది. ఎంబుక్‌లో రూ.64 లక్షల ఖర్చు చూపగా... బ్యాంకు నుంచి సుమారు రూ.98 లక్షలు డ్రాచేశారు. ▶ సామాజిక, రైతు సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాల్సిన కామన్ గుడ్ ఫండ్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా రూ.40 లక్షలను రిజర్వ్ ఫండ్ ఖాతాకు బదిలీ చేశారు. ▶ మహాజనసభ ఆమోదం లేకుండా కార్యాలయం ఎండీని నియమించి... నెలకు రూ.50 వేలు వేతనంగా చెల్లించారు. నిబంధనలను కాదని విశ్రాంత అధికారిని నియమించారు. ప్రభుత్వం మారాక సదరు ఎండీ ఆ పోస్టు నుంచి తప్పుకున్నారు. ▶ నియామకాలకు సంబంధించి డీసీవో, మహాజన సభ అనుమతి తప్పనిసరి. అటువంటిది... ప్రకటన ఇవ్వకుండా తమకు అనుకూలమైన వ్యక్తిని జూనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. మరో ఉద్యోగిని రెగ్యులర్ చేశారు.

▶ ఇష్టానుసారం నియామకాలు, నిధులు ఖర్చు చేయడంపై సెక్షన్ 51 విచారణ అవసరమని ఆడిట్ నివేదికలో సిఫార్సు చేశారు.

విదేశాల్లో ఉన్నా ఇంటి పన్ను చెల్లించొచ్చు!

▶ పారదర్శకత పెంచేలా పల్లెలకు డిజిటల్ సేవలు

న్యూస్‌టుడే – ఒంగోలు గ్రామీణం

ప్రపంచంలో ఎక్కడ ఉంటున్నా సొంతూరులోని ఇంటితో పాటు, ఇతర భవనాలకు ఆన్‌లైన్‌లోనే ఆస్తిపన్ను చెల్లించొచ్చు. పల్లెలకు డిజిటల్ సేవలు విస్తరించే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన 'స్వర్ణ పంచాయతీ' ద్వారా కూటమి ప్రభుత్వం ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది.

ప్రకాశం భవన్‌లో క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు

దుర్వినియోగానికి అడ్డుకట్ట...

పన్నుల రూపంలో గ్రామ పంచాయతీలకు సమకూరుతున్న నిధుల్లో రూ.లక్షల్లో దుర్వినియోగమవుతున్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఇంటి, నీటి పన్ను వసూళ్ల నుంచే పారదర్శకత తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు క్యూఆర్‌కోడ్ ఆధారంగా చెల్లింపులకు అవకాశం కల్పించారు. ఈ విషయమై అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెల్లోని నివాసాలు, పన్నుల సమాచారం ఇతర వివరాలను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు.

ఇదీ చెల్లింపు విధానం...

క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. జిల్లా, మండలం, గ్రామం ఎంపిక చేసుకుని... చరవాణి నంబరు లేదా పేరుతో సెర్చ్ చేస్తే పన్ను బకాయిల వివరాలు కనిపిస్తాయి. డిజిటల్ విధానంలో చెల్లిస్తే... పంచాయతీ ఖాతాకు ఆ మొత్తం జమ అయి... వాట్సాప్‌లో రసీదు వస్తుంది.

● పన్ను చెల్లింపులే కాదు... వ్యాపార లైసెన్స్‌లు, భవన నిర్మాణ అనుమతులు, వివాహ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు.. ఇలా వివిధ రకాల సేవలను ఇందులో పొందవచ్చు.

▶ జిల్లాలోని పంచాయతీలు	: 729
▶ అసెస్‌మెంట్లు	: 4,75,474
▶ ఏటా ఇంటి పన్ను డిమాండ్	: రూ.31.78 కోట్లు
▶ ప్రస్తుత బకాయిలు	: రూ.14.44 కోట్లు

SHAIDA MOULA LAW COLLEGE
SM NAGAR, KURICHEDU ROAD, DARSI, A.P.- 523247
✆: 9848985128, 9603994212

We are Hiring Faculty Required
The College invites applications for qualified faculty in the following area

OPEN POSITIONS
LAW : • L.L.M • MBA (Economics) • MA (English)
PRE LAW : • Assistant Professor in • English-1, Economics-1, Political-2, History-1 Computers -1, Sociology-1

NON TEACHING STAFF
• Administrative, Supervisor, Accountant Office, Superintendent, Office Superintendent

(c) eenadu

పేరుకే జాతీయం.. దారంతా గుంతలమయం

● పన్ను వసూలుపై శ్రద్ధ, సౌకర్యాలపై అశ్రద్ధ

కోల్‌కతా - చెన్నై 16వ నం.జాతీయ రహదారి టంగుటూరు మీదుగా పోతుంది. దీని మీదుగా వెళ్లే కారుకు రూ.105, బస్సుకు రూ.355, లారీకి రూ.555, భారీ వాహనాలకు రూ.675 మేర టోల్ గేట్ పన్ను వసూలు చేస్తున్న నిర్వాహకులు ఎలాంటి సౌకర్యాలను కల్పించడంలేదు. నిర్వహణ సరిగ్గా లేక రోడ్డంతా గుంతలు పడినా పట్టించుకోవడంలేదు.

- న్యూస్‌టుడే, టంగుటూరు

జిల్లాలో సమారు 60 కి.మీ. దూరం

ప్రకాశం జిల్లాలో 16వ నం.జాతీయ రహదారి సుమారు 60 కి.మీ వెళ్తుంది. ప్రజారవాణా, వాణిజ్యం, వంటి వ్యవహారాల్లో జిల్లాకే మణిహారంలాంటి ఈ మార్గం టోల్‌ప్లాజా నిర్వాహకుల నిర్లక్ష్యానికి అధ్వానంగా మారింది. టంగుటూరు- వల్లూరు - సింగరాయకొండ మార్గం మధ్య 24 కి.మీ మేర పరిశీలిస్తే ఒక్కో గుంత అడుగు నుంచి మూడు అడుగుల వరకు లోతు ఉంటోంది. ఇలా సుమారు 400 గుంతల వరకు దర్శనమిస్తున్నాయి. అలాగే పలు చోట్ల 20 అడుగుల మేర తారు దెబ్బతింది. రాకపోకల సమయంలో ఆయా గుంతలను తప్పించే ప్రయత్నంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నాయి.

తూతూ మంత్రంగా నిర్వహణ

జాతీయ రహదారి రోడ్డు మరమ్మతులు, పారిశుద్ధ్యం, గ్రీనరీ, రోడ్డు భద్రత, సిగ్నల్స్, యాక్సిడెంట్ జోన్ ఎంపిక వంటి బాధ్యతల విషయంలో పన్ను వసూలు చేస్తున్న కంపెనీలదే పూర్తి బాధ్యత. ఆయా పనుల నిర్వహణకు 1 కి.మీ దూరానికి రూ.లక్ష వరకు ఖర్చవుతోంది. కానీ టోల్‌ప్లాజా గుత్తేదారులు ప్రతి 40 కి.మీ ఈ పనులను థర్డ్‌పార్టీ కంపెనీలకు అప్పగిస్తున్నారు. దీంతో ఆయా కంపెనీలు తూతూ మంత్రంగా నెలకోమారు చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం చొరవచూపి ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద తారు లేచి దెబ్బతిన్న జాతీయ రహదారి

నీరు కలుషితం.. విద్యార్థులకు అనారోగ్యం

కనిగిరి, న్యూస్‌టుడే: మండలంలోని బడుగులేరు ఎస్సీ కాలనీలోని విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు, తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. రెండు రోజులుగా అనారోగ్యానికి గురైన వీరంతా గురువారం ఆసుపత్రిలో చేరారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు వి.బ్లెస్సీ, జోనాథన్, బి.రాణి, బి.జయకుమార్, బి.తరుణ్, విక్కీ, పి.షెర్లీ, రేచల్‌లు కనిగిరి సీహెచ్‌సీలో చేరగా.. రుతిక్ అనే బాలుడు ఒంగోలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.సుబ్బయ్య, ఇతర వైద్యులు పరీక్షలు చేసి కామెర్లుగా తేల్చారు. వెంటనే బాధిత విద్యార్థులను ప్రత్యేక వార్డులో చేర్పించి వైద్య సేవలు అందించారు. ఆరోగ్యం కుదుట పడడంలో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రానికి అందరినీ ఇళ్లకు పంపించేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ కవిత ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. తల్లిదండ్రులు, వైద్యులతో మాట్లాడారు. కలుషితమైన నీరు తాగడం వల్లే కామెర్లు వచ్చినట్లు వైద్యులు వివరించారు. జిల్లా వైద్యాధికారి టి.వెంకటేశ్వర్లు, ఇతర వైద్యులు సీహెచ్‌సీకి చేరుకుని వారికి అందుతున్న వైద్యసేవలు గురించి ఆరా తీశారు. ఈ వ్యాధి సోకడానికి కారణాలు తెలుసుకునేందుకు బడుగులేరు వెళ్లి విద్యార్థులు తాగిన బోరు నీటి నమూనా సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. కొత్త నీరు చేరడం, బోరు వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో ఆ ఊట బోరులోకి దిగి నీరు కలుషితమైందన్నారు. అందుకే కామెర్లు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కేవలం ఎస్సీకాలనీకి చెందిన విద్యార్థులకు మాత్రమే ఇలా జరిగిందని, ఉన్నత పాఠశాలలో చదివే ఇతర విద్యార్థులు ఎవరికీ ఇబ్బందులు లేవని తెలిపారు. బోరును ప్రస్తుతానికి ఆపేశామని, రెండు వారాలు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తామన్నారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి తదితరులు గ్రామంలో పర్యటించి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

కనిగిరి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న బడుగులేరు చిన్నారులు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఈఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణపై స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లాలోని ఈఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్షించారు. ప్రతి రోజూ రెండు నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా సాగేలా చూడాలని డీఆర్వోను ఆదేశించారు. ఏఈఆర్వోలు కూడా బీఎల్వోలు, పర్యవేక్షకులతో సమావేశాన్ని నిర్వహించి ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఎస్‌డీసీలు మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ నిర్వహించిన వీక్షణ సమావేశంలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం నేత కేవీవీ ప్రసాద్

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 'మొంథా' తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టనున్న నిరసన ర్యాలీ జయప్రదానికి ఒంగోలులోని నాగిరెడ్డి భవన్‌లో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం నిత్యం రైతాంగాన్ని మోసం చేస్తోందని విమర్శించారు. 2025 విద్యుత్తు సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 13 గంటల పని విధానం జీవోను రద్దు చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘాల నాయకులు చుండూరి రంగారావు, పమిడి వెంకటరావు, వి.హనుమారెడ్డి, సాగర్, ఎస్.లలితకుమారి, కె.వెంకటేశ్వర్లు, ఎల్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒంగోలులో హాకీ శతాబ్ది ఉత్సవాలు

సంతనూతలపాడు: హాకీ ఇండియా శతాబ్ది ఉత్సవాలను ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల్లో నిర్వహిస్తున్నట్లు హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వి.రమణారెడ్డి, ఎ.సుందరరామిరెడ్డి, జిల్లా హాకీ సంఘం జాయింట్ కార్యదర్శి తిరుమలశెట్టి రవికుమార్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు మండలం పరిధిలోని మద్దిపాడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీవారి పవిత్రోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నుంచి ప్రారంభమౌతాయని కార్యనిర్వహణాధికారి బి.అంజిరెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం మొదలయ్యే ఈ ఉత్సవాలు మూడురోజుల పాటు సాగుతాయి. పలు ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం సాయంత్రం 7-00 గంటలకు శ్రీవారి కల్యాణ మహోత్సం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

జిల్లా కబడ్డీ జట్టుకు ముగిసిన శిక్షణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయికి ఎంపికైన జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ జట్టుకు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ గురువారంతో ముగిసింది. ఈ జట్టు ఈ నెల 7,8,9వ తేదీల్లో పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, పీడీలు శ్యామలాదేవి, దామోదర్ రెడ్డి, ఓబులేసు, ప్రత్యేక శిక్షకులు ఎస్.శ్రీనివాసరావు వారిని అభినందించారు.

జిల్లా జట్టుతో పీడీలు, పాఠశాల సిబ్బంది

ONGOLE MUNICIPAL CORPORATION

'E' Procurement Tender Notice No.1229 to1304/2025-26 Dt.06.011.2025

		1229 to 1234/2025-26	1235 to 1304/2025-26
1 Number of Works	:	6	70
2 Total value of works	:	Rs. 489.20 Lakhs	Rs.1094.10 Lakhs
3 Download Start Time	:	07-11-2025 @ 5.00 PM	10-11-2025 @ 5.00 PM
4 Download End Time	:	21-11-2025 @ 5.00 PM	17-11-2025 @ 5.00 PM

For Details - www.apeprocurement.gov.in, Ph : 98499 06600

Sd/- Executive Engineer, Ongole Municipal Corporation.

సమాజాభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర అని డీఆర్‌డీఏ పీడీ నారాయణ అభిప్రాయపడ్డారు. అతివల ఆర్థిక ప్రగతికి సంబంధించి రూపొందించిన స్త్రీ నిధి గోడపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆర్థిక వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వాటిని నారీలోకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారుల ప్రోత్సాహంతో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి డీజీఎం ఉమామహేశ్వరరావు, ఏజీఎం ఉదయకుమార్, ఏపీఎం సుధాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణ, అధికారులు

మంత్రి లోకేశ్ రాకతో టోల్‌ప్లాజా వద్ద సందడి

టంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు తెదేపా నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గురువారం నెల్లూరు జిల్లా వెళ్తున్న ఆయనకు రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, తెదేపా కొండెపి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికారు. ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. నేతలు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు.. ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ పైనుంచి కార్యకర్తలతో కరచాలనం చేస్తూ అభివాదం చేసుకుంటూ మంత్రి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు, జరుగుమల్లి మండలాల తెదేపా అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, పోకూరి రవీంద్ర, నాయకులు రామా గోపి, బెల్లం జయంత్‌బాబు తదితరులు పాల్గొన్నారు. టోల్‌ప్లాజా వద్ద గుమిగూడిన నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా మంత్రి కాన్వాయ్ వైపే వచ్చేశారు. ఈ క్రమంలో ఎంపీ మాగుంట.. మంత్రి కాన్వాయ్, కార్యకర్తల మధ్య చిక్కుకున్నారు. దీంతో లోకేశ్ వద్దకు పంపే క్రమంలో తోపులాట జరిగింది. అదే సమయంలో సింగరాయకొండ సీఐ హజరత్తయ్య కార్యకర్తలను పక్కకు నెట్టడంతో ఏమయ్యా పక్కకు వెళ్లు.. ఎందుకు కార్యకర్తలను నెట్టేస్తున్నావ్ అంటూ పోలీసు వైపు చూపించి లోకేశ్ ఆయనపైన ఆగ్రహం వ్యక్తం చేశారు.

కందుకూరును ప్రకాశంలో కలపాలని: కందుకూరు పట్టణం: కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్‌కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, ఐదు మండలాల తెదేపా అధ్యక్షులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. గురువారం దగదర్తి పర్యటనకు రోడ్డు మార్గాన వచ్చిన మంత్రిని గుడ్లూరు మండలం మోచర్ల వద్ద కలిశారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు.. కందుకూరుకు 120 కి.మీ దూరంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరిగి ప్రకాశంలో కలపడంతోపాటు కందుకూరు రెవెన్యూ డివిజన్‌ను పునరుద్ధరించాలని కోరారు. జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్, జెజివాడ ప్రసాద్, మల్లేశ్వరరావు, మదన్, జి.హరిబాబు, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తెల్లబర్లీ పొగాకు రైతుల జాబితా సిద్ధం చేయండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెల్లబర్లీ పొగాకు సాగు చేసే రైతుల జాబితా సిద్ధం చేయాలని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం జిల్లా వ్యవసాయశాఖ, పొగాకు బోర్డు, కంపెనీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెల్లబర్లీ సాగు చేసిన రైతులు ఏ కంపెనీతో ఎంవోయూ చేసుకున్నారో స్పష్టంగా ఉండాలన్నారు. ప్రతి రైతు నుంచి ఒప్పంద పత్రం ద్వారా తెల్లబర్లీ పొగాకును కొనుగోలు తప్పనిసరిగా చేయాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, పొగాకుబోర్డు ఆర్.ఎం.రామారావు, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ

● బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం : ఒంగోలు గ్రామీణం, ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరుపున న్యాయం జరిగేలా చూస్తామని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదైందని ఒంగోలులోని జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు సహాయం కింద గురువారం చెక్కులు అందజేశారు. కె.ఏసుదాసుకు రూ.50 వేలు, రామయ్య, ఎలీసమ్మ, ఏసేపులకు రూ.25 వేలు చొప్పున చెక్కులు ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, చీమకుర్తి తహసీల్దార్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

8న జిల్లా రంగభూమి కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో రెండో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను ఈనెల 8వ తేదీన నిర్వహిస్తున్నారు. ఆరోజు సాయంత్రం నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని డీవీ సుబ్బారావు విగ్రహం వద్ద జరుగుతాయని జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరిశ్చంద్ర నాటకంలోని కొన్ని సన్నివేశాలు, సభ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నగరంలోని కళాకారులు, కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

● రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక ప్రత్యేక రైలు : ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గూడూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది.

● 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు : ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

● 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు: ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

● అదనపు హాల్ట్ సౌకర్యం : 08335/08336, 08445/08446 సంబల్‌పూర్-బెంగళూరు ప్రత్యేక రైళ్లకు గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం స్టేషన్లలో అదనపు హాల్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

మహిళా పారిశ్రామికవేత్త రావాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం మెప్మా అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 1358 మంది పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. జీవనోపాధుల ద్వారా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి అర్హత కలిగిన వారికి బ్యాంకుల ద్వారా రుణ మంజూరు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి సంఘ సభ్యురాలికి మెప్మా నిర్వహించే వివిధ కార్యక్రమాలను తెలియజేయాలని ఆదేశించారు. బ్యాంకు లింకేజీ ద్వారా జిల్లాలోని 1254 సంఘాలకు రూ.144.56 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు మెప్మా పీడీ పి.శ్రీహరి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఏఎండీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

[illegible]

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

యువకుడి ఆత్మహత్య

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఒంగోలులోని హౌసింగ్‌బోర్డు కాలనీలో జరిగింది. తాలూకా ఎస్సై ఫిరోజ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివసించే జడా జగదీష్ (19) పాలిటెక్నిక్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఇంటివద్దనే ఉంటున్నాడు. బుధవారం రాత్రి కుటుంబీకులు బయటకు వెళ్లిన సమయంలో చీరతో ఫ్యాన్ కొక్కేనికి ఉరివేసుకుని మృతి చెందాడు. యువకుడి తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఫిరోజ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిమెంట్ లారీ బోల్తా ఒకరికి గాయాలు

ముండ్లమూరు:మండలంలోని పోలవరం సమీపంలో అద్దంకి- దర్శి ప్రధాన రహదారిలో సిమెంట్ లారీ బోల్తాపడి చోదకుడుకి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం.. గురువారం తెల్లవారుజామున అద్దంకి వైపు నుంచి వస్తున్న సిమెంట్ లారీ దర్శి వైపు వెళుతున్న క్రమంలో చేపల చెరువుల వద్దకు రాగానే డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా రోడ్డు మార్జిన్‌లో దూసుకు వెళ్లి బోల్తా పడింది. చోదకుడు నరసింహారావు గాయపడ్డాడు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. పమాదవశాత్తు బాలుడు చెరువులో పడి మృతి చెందిన సంఘటన ఈదుమూడిలో గురువారం వెలుగు చూసింది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బాలుడు కఠారి అఖిల్ (10) బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి స్థానిక ఊరచెరువులో ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. సాయంత్రం వరకు బాలుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు బాలుడు ఆచూకీ కోసం గాలించగా ఎటువంటి సమాచారం చిక్కలేదు. గురువారం ఉదయం బాలుడు చెరువులో శవమై తేలాడు. బాలుడి మృతదేహాన్ని వెలికి తీసి అంత్యక్రియలు నిర్వహించారు. కోటేశ్వరరావు నాగలక్ష్మి దంపతులకు అఖిల్ ఏకైక సంతానం. దీంతో ఆ దంపతులు కుమారుడి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరవడం స్థానికులను కలచి వేసింది.

● డ్రైవర్ అజాగ్రత్త.. క్రేన్ ఢీకొని దివ్యాంగుడు : సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ పోలీసు స్టేషన్ సమీపంలోని ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం క్రేన్ ఢీకొని దివ్యాంగుడు మృతి చెందాడు. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. పాతసింగరాయకొండ పరిధిలోని అయ్యప్పనగర్‌కు చెందిన అడకా కోటేశ్వరరావు (40) మండల కేంద్రంలో యాచక వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రహదారి వెంబడి వెళ్లే క్రమంలో భారీ క్రేన్‌ను చోదకుడు అజాగ్రత్తగా నడుపుతూ కోటేశ్వరరావును ఢీకొట్టగా రోడ్డుపై పడిపోయాడు. అతడి కాలిపై నుంచి వాహనం టైరు వెళ్లడంతో నలిగిపోయి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు వెంటనే 108 అంబులెన్సు ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

● వాగులో పడి మానసిక దివ్యాంగురాలు. : కనిగిరి, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు వాగులో పడి మానసిక దివ్యాంగురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని చీర్లదిన్నెలో గురువారం జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కె.రోశయ్య కుమార్తె ధనలక్ష్మి(32), గేదెలను మేపేందుకు పొలానికి వెళ్లింది. సమీపంలోని నేరెళ్లవాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందింది. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

● చికిత్స పొందుతూ మహిళ..: జరుగుమల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ గురువారం ఆసుపత్రిలో మృతిచెందింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన గౌడపేరు జీవరత్నం హైదరాబాద్‌లో నివాసం ఉంటూ సొంత క్యాబ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. స్వగ్రామమైన పాకలలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కుటుంబంతో కలిసి కారులో వచ్చారు. గత సోమవారం సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. జరుగుమల్లి మండలం బిట్రగుంట సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి జాతీయ రహదారి పక్కనున్న ఇనుప కంచెను ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడి భార్య సురేఖ(31) తలకు బలమైన గాయాలయ్యాయి. ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందింది.

టిప్పర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొన్న సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఒంగోలు నుంచి చీమకుర్తి వైపు టిప్పర్ వెళ్తుండగా ఒక్కసారిగా గేదె ఎదురు రావడంతో సడన్ బ్రేక్ వేశారు. అదే సమయంలో ఒంగోలు నుంచి ప్రయాణికులతో కలిసి కొండపి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందు ఒక్కసారిగా ఆగిన టిప్పర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బతింది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు ముందు భాగం

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Cont: 7989476799

WANTED

చీమకుర్తి మండలములో ఒకటి లేదా రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మదలచిన రైతులు (బ్రోకర్లు వద్దు) మాత్రమే సంప్రదించగలరు: 9490314714

TO LET

ఒంగోలు జెడ్‌పీ కాలనీ 4వ లైన్, మంగమూరు డొంకలో 3BHK ఇల్లు 2400 Sqft అద్దెకు ఇవ్వబడును. ✆ 9873172416.

JOBS

HDFC లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్‌గా చేరండి ఆకర్షణీయమైన కమీషన్, జీతం. ప్రతినెల ఫారిన్ టూర్ లేదా క్యాష్ బహుమతులు పొందండి వివరములకు. ✆ 93813 41066.

ఒంగోలు మంగమూరురోడ్డులోని నారాయణ పబ్లిక్‌స్కూలు నందు పనిచేయుటకు Un Married Graduate Male వార్డెన్స్ కావలెను. ✆: 98491 83364

ITC కంపెనీ ఒంగోలులో పని చేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్ వైజర్స్ కావలెను. అ:10th పైన. Age: 20/30. జీతం+ఇన్సెంటివ్ ఇంటర్వ్యూ 6,7,8 ✆ 92478 70111

విజన్ ఆటో మొబైల్స్ ఆపె ఆటోషోరూము ప్రకాశం జిల్లా ఒంగోలు, దర్శి, చీరాల, మార్కాపురం, కందుకూరు నందు పనిచేయుటకు 3వీలర్ మార్కెట్ నందు కనీసము 5 సం॥ల అనుభవము ఉన్న ★ 1. సేల్స్ మేనేజరు -1 (దర్శి) ★ 2.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -10 ★ 3.సేల్స్ టీం లీడర్స్ -5 ★ 4. అకౌంటెంట్లు -5 (ఒంగోలు) టాలి అకౌంటింగ్ రంగములో 4 సం॥ల అనుభవము ఉన్న అకౌంటెంట్‌లు కావలెను. ★ 5. కంప్యూటర్ ఆపరేటర్లు -5 (ఒంగోలు) (పైన తెలిపిన పోస్టులకు అభ్యర్థి అనుభవమును బట్టి జీతము నిర్ణయించబడును) మొబైల్ /వాట్సప్ నెం.7799910114/ 9398201729. Email: visionautojobs@gmail.com

FACULTY/ TEACHERS

HMR స్కూల్ నందు 3,4,5 క్లాస్ ఇంగ్లీషు, సైన్స్ బోధించుటకు టీచర్స్ కావలెను. హాస్టల్ వసతి కలదు. గంగపరం, S.N.పాడు మం. ✆ 9000845433.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు 20 to 45. జీతం : 22,000/- మాజీ సైనికులకు 28,000/-, 30,000/-. 10th పాస్. రూం, భో. ఫ్రీ. ✆ 9052724024

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్ట పరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు

80087 09902

మార్కాపురం

80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500

Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

పొదిలి, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీల్లో పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని **జి.ప్రసన్నలక్ష్మి** ప్రతిభ కనపర్చింది. పౌరహక్కులు - బాధ్యతలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా ప్రథమస్థానం, క్విజ్ పోటీల్లో జిల్లా ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ వాసుదేవరావు తెలిపారు. జోనల్‌స్థాయిలో పోటీలకు ఎంపికైన బాలికను అధ్యాపకులు రమణారెడ్డి, పద్మారావు, షకీనాబీ, సుభానీ తదితరులు అభినందించారు.

స్త్రీనిధి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

పొదిలి: స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి మెరుగుపర్చుకోవాలని స్త్రీనిధి జిల్లా సహాయ మేనేజరు ఉదయకుమార్ చెప్పారు. గురువారం పొదిలిలోని వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి పోస్టర్ విడుదల చేసి అవగాహన కల్పించారు. గ్రూపు సభ్యులకు లక్ష రూపాయల వరకు రుణం ఇవ్వనున్నట్లు చెప్పారు. జీవనోపాధులను పెంచుకునేందుకు వీటిని వినియోగించుకోవాలన్నారు. అనంతరం సీఆర్పీ ఈశ్వరి గ్రామ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. స్త్రీ నిధి గురించి అందరికి తెలిసేలా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లను అమర్చాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజరు దానం, ఏపీఎం గోపాలకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నీసా, కార్యదర్శి అరుణ, సీసీలు పాల్గొన్నారు.

మార్కాపురం గ్రామీణం: బ్యాంకు రుణాలను అందిపుచ్చుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని స్త్రీనిధి జిల్లా ఏజీఎం ఉదయ్‌కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో వెలుగు సిబ్బంది, వీవోఏలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం మండలానికి రూ.10 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. వెలుగు డీపీఎం దానం, ఏపీఎం పిచ్చయ్య, సీసీలు పాల్గొన్నారు.

ఇసుక లేక..నిర్మాణాలు సాగక..

న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం, కంభం :

ఇసుక అందుబాటులో లేకపోవడంతో పలు గ్రామాల్లో గృహ నిర్మాణాలు నిలిచిపోయాయి. గత నెల రోజులుగా ఇసుక కొరత వేధిస్తోందని, దీంతో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నామని మేస్త్రీలు, కూలీలు వాపోతున్నారు. దీంతో గత్యంతరం లేక ఇతర పట్టణాలకు వలస వెళుతున్నారు.

❖ కూలీల వలస బాట

పశ్చిమ ప్రాంతంలోని కొన్ని గ్రామాల్లో మొన్నటి వరకూ చురుగ్గా సాగిన ఇళ్ల నిర్మాణాలు నెల రోజులుగా మందగించాయి. ఇసుక అందుబాటులో లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న మేస్త్రీలు, కూలీలు ఉపాధి వెతుక్కుంటూ బెంగళూరు, హైదరాబాద్ తదితర నగరాలకు వలస వెళుతున్నారు. గతేడాది నుంచి గిద్దలూరు ఇసుక గుత్తేదారు అనుమతితో కొందరు వ్యక్తులు కొమరోలు తదితర ప్రాంతాలకు తీసుకొచ్చి విక్రయించేవారు. దీంతో నిర్మాణాలు సాఫీగా సాగేవి. నెల రోజులుగా గిద్దలూరు ప్రాంత గుత్తేదారు విక్రయాలను నిలిపివేయడంతో గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. స్లాబ్, ఇతర అత్యవసర నిర్మాణం చేయాలనుకునేవారు తప్పనిసరి పరిస్థితుల్లో గిద్దలూరు యార్డు నుంచి ట్రాక్టర్ రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకూ వెచ్చించి కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. అర్ధవీడు మండలంలోనే ఇదే దుస్థితి నెలకొంది. కంభం వెళ్లి ఇసుక తీసుకురావాల్సి వస్తోంది. యార్డుల నుంచి ఇసుక తీసుకురావాల్సి వచ్చినప్పుడు అదనంగా రూ.300 వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని యజమానులు వాపోతున్నారు.

స్థానికంగా యార్డు లేక..

కడప జిల్లా సిద్దవటం, నెల్లూరు జిల్లా సంగం నుంచి వచ్చే ఇసుక లారీలు కొమరోలు మీదుగా వెళుతున్నా.. స్థానికంగా యార్డు లేకపోవడంతో గిద్దలూరు నుంచి అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోందని యజమానులు వాపోతున్నారు. ఇది పేద, మధ్య తరగతి వారికి ఆర్థిక భారంగా మారింది. దీంతో పనులు దొరక్క కూలీలు వలస వెళ్లిపోతున్నారని మేస్త్రీలు తెలిపారు.

కూలీలు అందుబాటులో లేరు

ఇసుక కొరత మూలంగా పనులు దొరక్క చాలా మంది కూలీలు వలస వెళ్లిపోయారు. దీంతో స్థానికంగా ఎవరూ అందుబాటులో లేరు. గతంలో మాదిరి కొమరోలులోనే ఇసుక డిపోను ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

– ఇసుకల దానం, మేస్త్రీ

ఒకేషనల్ విద్యార్థులకు శిక్షణ

రాచర్ల : తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దస్త్రాల నిర్వహణపై డిప్యూటీ తహసీల్దార్ స్వాతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఏటా నవంబర్, డిసెంబర్ నెలల్లో విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకేషనల్ అధ్యాపకులు వి.పూర్ణచంద్రుడు, ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వతో దుంపకుళ్లు తెగులు

కంభం, న్యూస్‌టుడే : పసుపు పంటలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత అన్నారు. చిన్నకంభం వద్ద సాగులో ఉన్న పసుపు పంటను గురువారం పరిశీలించి సూచనలిచ్చారు. దీనివల్ల దుంప కుళ్లు వచ్చే అవకాశముందన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే జనార్దన్ దంపతులు, చిత్రంలో ఎరిక్షన్‌బాబు తదితరులు

త్రిపురాంతకేశ్వరుని సన్నిధిలో దామచర్ల

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, యర్రగొండపాలెం తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబుతో కలిసి గురువారం కుటుంబ సమేతంగా త్రిపురాంతకేశ్వరుడు, బాలా త్రిపురసుందరీదేవి ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. ఈవో అనిల్ కుమార్ శేష వస్త్రాలు అందించారు. ఆలయాల ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ, విశ్వనారాయణ శాస్త్రి వారికి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనం పలికారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, వైపాలెం మార్కెట్ యార్డు ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎన్నెస్పీ డీసీ ఛైర్మన్ చలమయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మార్కాపురంలో..: మార్కాపురం గ్రామీణం: ఒంగోలు శాసనసభ్యుడు జనార్దన్ కుటుంబసమేతంగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా వారిని కందుల ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఒంగోలు మేయరు గంగాడ సుజాత, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డీఈవో కిరణ్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. పెద్దదోర్నాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోట్ల మల్లికార్జునపురంలోని ఏపీ మోడల్ పాఠశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన వారికి సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ సకాలంలో సిలబస్‌ను పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట డీసీఈబీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ఏపీ మోడల్ స్కూల్ ఏడీ గిరి, డిప్యూటీ డీఈవో శ్రీనివాసరెడ్డి, ఎంఈవో మస్తాన్‌నాయక్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ప్రెస్‌క్లబ్ వద్ద సైడు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. గత వారం రోజులుగా ఇబ్బంది పడుతున్నాం. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలి. -జె.శ్రీనివాసులు, పట్టణవాసి

✓:సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కాలువను శుభ్రం చేయిస్తాం. -డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్

అర్ధవీడు, న్యూస్‌టుడే:

?:అయ్యవారిపల్లి రోడ్డు దగ్గర కాలనీలో చిన్నపాటి వర్షానికి దారంతా బురదగా మారుతోంది. సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

✓: నిధుల మంజూరు కొరకూ ప్రతిపాదనలు పంపాం. మంజూరవ్వగానే రోడ్డు నిర్మాణం చేపడతాం. –కాసింపీరా, ఎంపీడీవో, అర్ధవీడు

ఎంపికైన వారితో గజ్జలకొండ జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : గజ్జలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్యామ్ సుందర్ తెలిపారు. జిల్లాలోని ఈతముక్కలలో జరిగిన అండర్ - 17 బాలికల రగ్బీ పోటీల్లో ఎ.తేజశ్రీ, బి.త్రివేణి, నవ్య, వెలి గొండ గురుకుల పాఠశాలలో జరిగిన బాలుర రగ్బీ పోటీల్లో జె.వసంత్, ఎ.మహేష్ సత్తాచాటారు. అండర్ - 14 విభాగంలో ఎం.అమర్‌నాథ్‌రెడ్డి, ఎ.సాయిగణేష్‌రెడ్డి అర్హత సాధించారు.

రాజుపాలెం విద్యార్థులు..

కొమరోలు గ్రామీణం : జిల్లా స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో రాజుపాలెం విద్యార్థులు సత్తా చాటారు. ఒంగోలులో జరిగిన పోటీల్లో రాజుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.రేణుక షాట్‌పుట్‌లో ప్రథమ, డిస్కస్‌త్రోలో తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళ తెలిపారు. స్థానిక కేజీబీవీ విద్యార్థిని ఎన్.అమూల్య డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానం పొందింది.

జిల్లా స్థాయి పోటీలకు..

పెద్దదోర్నాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడాంశాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నతాంజలి తెలిపారు. ఎస్.దావణ్య 100 మీటర్ల పరుగు పందెంలో, సిద్ధార్థ హైజంప్‌లో, దావణ్య, సుశాంత్, స్వాతి 100 మీటర్ల హర్డిల్స్‌లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

పైపు లైన్‌కు మరమ్మతులంటూ సిబ్బంది ఇష్టారాజ్యంగా రోడ్డు తవ్వేసి వదిలేయడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ దుస్థితి తర్లుపాడులోని మసీదు వీధిలో నెలకొంది. రెండు నెలల క్రితం పంచాయతీ సిబ్బంది నీళ్ల పైపు లీకేజీలు అరికట్టే నిమిత్తం మసీదు ఎదురు రోడ్డును పగులగొట్టి రెండు భారీ గుంతలు తవ్వారు. మరమ్మతులు చేపట్టిన తర్వాత గుంత పూడ్చకుండా వదిలిపెట్టారు. ఇటీవల వర్షాలకు అందులో నీరు చేరగా.. ఓ చిన్నారి పడిపోయింది. వెంటనే స్థానికులు కాపాడారు. అటుగా వెళ్లాలంటే వృద్ధులు, మహిళలు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, తర్లుపాడు

పట్టరా పట్టు.. గట్టెక్కేటట్టు

ఇటీవలి వర్షాలకు వరద ముంచెత్తిన వేళ తర్లుపాడు - కలుజువ్వలపాడు రహదారిని కొంతమేర తవ్వి నీరు కిందికి వెళ్లేలా చేశారు. అయితే ప్రవాహ ఉద్ధృతికి రోడ్డు కోతకు గురవ్వడంతో వాహనాలు అందులో దిగబడిపోతున్నాయి. అప్పటి నుంచి పరిసర గ్రామాలకు వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. గురువారం ఓ మినీ వాహనం కోతకు గురైన రోడ్డులో ఇరుక్కుపోయి చాలాసేపు అలానే ఉండిపోయింది. ఎట్టకేలకు స్థానికుల సాయంతో బయటకు తీశారు. అధికారులు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తర్లుపాడు

పర్యవేక్షణ లోపంతో తాగునీరు కలుషితం

సోమవారపేట పశు వైద్యశాల సమీపంలోని మంచినీటి ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. అసలే నీటి కష్టాలు వెంటాడుతున్న వేళ..జలాన్ని వృథాగా వదిలేస్తున్నారు. కొందరు అక్కడే దుస్తులు ఉతుకుతుండటంతో ఆ నీరు మంచినీటిలో చేరి కలుషితమవుతోందని గ్రామస్థులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, బేస్తవారపేట

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited, Giddalur Branch of Prakasam District, I issued the following PUBLIC NOTICE to the General Public.

One, **LOKKU SARATH BABU S/o YESAIAH, Badinenipalle, Komarole Mandal in Prakasam District intended to borrow loan** and create Equitable Mortgage of their schedule properties in favour of my Client for the loan to be borrowed by them. As such if anyone has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days regard.

SCHEDULE: Prakasam District, Giddalur Sub-Registrar Registration, Giddalur Mandal, Giddalur Nagara Panchayat land limits in Sy.No. 138/2, in 8th ward, 12th Block Vacant site in Plot No.s 13 & 14 an extent of 115 Sq.yards or 96.6 Sq.mts bounded by **East:** Plot No.s 11 & 12, **South:** Plots Sold by Syed Ibrahim, **West:** Plot No. 15, **North:** 20 feet width road i.e., admeasuring that East to West, 23 feet, North to South, 45 feet, in total 115 Sq.yards or 96.6 Sq.mts vacant site.

Sd/- **BODDU PRAKASAH**, M.Sc., M.Ed., L.L.B., Advocate, Near Head Post Office, Giddalur - 523 357, Prakasam (Dt), A.P.
GIDDALUR, Date:06.11.2025 Cell: 93934 66730

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited. Giddalur Branch of Prakasam District, I issued the following PUBLIC NOTICE to the General Public.

One, **MATTA VENKATA LAKSHMI GOURYMANI w/o SIVAKUMAR,** Bestavara peta in Prakasam District intended to borrow loan and create Equitable Mortgage of their Schedule Properties in favour of my Client for the loan to be borrowed by them. As such if anyone has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days regard.

SCHEDULE: Prakasam District, Cumbum Sub-Registrar Registration, Bestavara Peta Mandal, Bestavara Peta Grama Panchayat land limits in Sy.No.s 33-1 & 33-2, D.No.8-37(Demolished House) Present Vacant site an extent of 425 Sq. yards or 357 Sq.mts bounded by **East:** Matta Venkata Sesharao Midde, **South:** Panchayat Road, **West:** Joint wall of Vitta Sriram Setty Midde, **North:** Sandu Rastha ie., admeasuring that East to West, 39 feet, North to South, 98 feet, in total 425 Sq. yards or 357 Sq.mts vacant site.

Sd/- **BODDU PRAKASH** Advocate, M.Sc., M.Ed., L.L.B., Near Head Post Office,Giddalur - 523 357, Prakasam (Dt) A.P. Cell: 9393466730
GIDDALUR, Date: 06-11-25

వసతి గృహ నిర్మాణానికి స్థల పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న ప్రత్యేక కలెక్టర్ శివరామిరెడ్డి

పెద్దారవీడు, న్యూస్‌టుడే: ఎస్సీ బాలుర వసతి గృహం ఏర్పాటుకు స్థల సేకరణ కోసం పెద్దారవీడు కేజీబీవీ సమీపంలోని స్థలాన్ని వెలిగొండ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి గురువారం పరిశీలించారు. గత వారంలో అధికారులు, తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సందర్శించగా, ఉన్నత పాఠశాలకు, ప్రస్తుతం ఉన్న అద్దె వసతి గృహానికి కిలో మీటరు దూరం ఉందని విద్యార్థులు సమస్యను వివరించారు. ఆ మేరకు స్థానిక అధికారులతో కలిసి అనువైన స్థలాన్ని పరిశీలించి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. తహసీల్దారు దిలీప్‌కుమార్, వీఆర్వో కృష్ణ, సర్వేయర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెట్టిచర్ల పాఠశాల తనిఖీ

బేస్తవారపేట: చెట్టిచర్ల ప్రాథమిక పాఠశాలను ఎంఈవో-2 సీవీ రమణారెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు అంచనా వేశారు. పాఠశాల దస్త్రాలు, వసతులు పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాల వద్ద పారిశుద్ధ్య పరిస్థితిపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

300 బస్తాల ఎరువుల స్వాధీనం

మార్కాపురం అర్బన్: మార్కాపురంలో అక్రమంగా తరలిస్తున్న అనుమతి లేని ఎరువుల లారీని అధికారులు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న 300 బస్తాల సీఎంఎస్ ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు.

రోడ్డు భద్రతతో ప్రమాదాలు దూరం

మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని మార్కాపురం డీఎస్పీ నాగరాజు పేర్కొన్నారు. లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తులు అజాగ్రత్తగా నడపడం వల్ల తరచూ దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. ముందుగానే వాహన ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున, బేస్తవారపేట, కంభం ఎస్సైలు రవీంద్రారెడ్డి, నరసింహారావు, మండల లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించరూ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎల్ఐసీలో విదేశీ పెట్టుబడుల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఏజెంట్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రా వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మార్కాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏజెంట్లకు పింఛన్, పాత కమిషన్ విధానం కొనసాగించాలని, బీమా సుగమ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఖమ్మంలో నవంబర్ 8,9వ తేదీల్లో జరిగే సౌత్ సెంట్రల్ జోన్ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రూబెన్, సుబ్బారాయుడు, ఏజెంట్లు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందడుగు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని భాజపా రాష్ట్ర మీడియా ప్రతినిధి వై.రామచంద్రారెడ్డి కోరారు. గురువారం పట్టణంలో స్వదేశీ వస్తువుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, నాయకులు పీవీ.కృష్ణారావు, సరోజినిదేవి, చెన్నయ్య, ఆంజనేయులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు వాడి దేశ స్వయం సమృద్ధికి పాటు పడాలని భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు కోరారు. మండలంలోని పలు చెంచు గిరిజన గూడేల్లో గురువారం ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చెంచు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, గిరిజన నాయకుడు దాసరి అంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో భాజపా నేత రామచంద్రారెడ్డి, తదితరులు

తెదేపాలోకి వైకాపా నాయకులు

మార్కాపురం పట్టణం: పట్టణంలోని గొర్లగొడ్డకు చెందిన పలువురు వైకాపా నాయకులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. గురువారం తెదేపా క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైకాపాకు చెందిన సర్దార్‌ఖాన్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు పి.ముషరత్‌ఖాన్, పి.ఫర్హాన్‌ఖాన్, ఎస్‌కె.అఫ్షన్ ఖాన్, ఎస్‌కె. రియాన్ తదితరులు తెదేపాలోకి చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతోందన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కంభం: స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీని ఎంఈవో-2 శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని చెప్పారు. శుచి, శుభ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధురవాణి, సీఆర్పీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

4వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

వెంకటరమణ టైలర్స్ వారి

4వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వెంకటరమణ టైలర్స్ & నావెల్స్

కంభం

కంభం చెరువు బహుముఖ అభివృద్ధి

❖ రూ.8 కోట్లతో జల వనరుల మెరుగు ❖ ఈఈ విజయభాస్కర్‌రెడ్డి

న్యూస్‌టుడే, మార్కాపురం :

మొంథా తుపానుతో పశ్చిమ ప్రాంతం జలచిత్రంలో మార్పు స్పష్టంగా కన్పిస్తోంది. కొన్ని చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారగా.. మరికొన్నింటి కట్టలు తెగిపోయాయి. వీటన్నింటిని గాడిలో పెట్టాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మార్కాపురం జల వనరుల శాఖ ఈఈ (కార్యనిర్వాహక ఇంజినీరు) కె.విజయభాస్కర్ రెడ్డితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఈ సందర్భంగా జల సంరక్షణకు చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. ఆ విశేషాలు.

ముఖాముఖి



412 చెరువులకు జలకళ

పశ్చిమ ప్రకాశం పరిధిలో 412 చెరువులుండగా.. దాదాపు అన్ని చెరువుల్లో దాదాపు 75 శాతం వరకూ నీరు చేరింది. ఆసియాలోనే ఖ్యాతిగాంచిన కంభం చెరువు బహుముఖ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. ఇటు నీటి సంరక్షణతో పాటు అటు బోటింగ్‌ను కూడా ఏర్పాటుచేస్తాం. టూరిజం పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. మార్కాపురం పెద్ద చెరువు నవీకరణపై ఎమ్మెల్యే నారాయణరెడ్డి దృష్టి సారించారు. చెరువు కట్టను పూర్తి స్థాయిలో విస్తరిస్తాం.

కట్టల బలోపేతం.. చిల్లచెట్ల తొలగింపు

గత కొన్నేళ్లుగా తగినన్ని నిధులు లేకపోవడంతో తూములు, కట్టల నిర్వహణ ఇబ్బందిగా మారింది. వాటితో పాటు చిల్ల చెట్ల తొలగింపు, కాలువలు శుభ్రం చేయడం వంటివి నిలిచిపోయాయి. వాటి కోసం రూ.8 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే నిధులు విడుదలయ్యే అవకాశముంది.

తక్షణ మరమ్మతుల నిమిత్తం

గిద్దలూరులోని సోమదేవపల్లిలోని దశమాంబ చెరువు, బేస్తవారపేటలోని ఎర్రచెరువు కట్టలు తెగిపోయి నీరంతా కడలిపాలైంది. వాటి కట్టలు బాగు చేయడానికి తక్షణం రూ.9 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ఇటీవల కాలంలో పశ్చిమంలో రూ.కోటితో పలు పనులు చేపట్టాం.

కబ్జాల కట్టడికి త్రీమెన్ కమిటీ

చెరువులు ఆక్రమణకు గురి కాకుండా ఉండేందుకు ప్రభుత్వం త్రీమెన్ కమిటీని నియమించింది. మండల స్థాయిలో తహసీల్దారు, ఎంపీడీవో, జల వనరుల ఏఈలు ఇందులో ఉంటారు. ఈ నేపథ్యంలో పశ్చిమంలో ఉన్న 412 చెరువులకు హద్దులు చూపించాలని తహసీల్దార్లను కోరాం.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు అయినటువంటి **యంబాడి నాగలక్ష్మిదేవి** భర్త **నాగేశ్వరరావు,** పొదలకొండపల్లి గ్రామం, గిద్దలూరు మండలం మాకు ఇచ్చిన సంజాయిషీ మేర తెలియజేయునది ఏమనగా...

మా క్లయింటుకు తనకు రావలసిన భాగపంపకాల కొరకు ప్రతివాదులైనటువంటి **(1) బొర్రా నాగేశ్వరమ్మ (2) బొర్రా నాగపార్థసారధి (3) బొర్రా కిరణ్**పై మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నది.ఆ దావా నందు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తన రక్తసంబంధీకులు అన్యాక్రాంతం చేయకుండా ఇన్‌జెంక్షన్ దాఖలు చేసియున్నది. **ఐ.ఎ 1072/2025లో ఓ.యస్..నెం. 530/2025** సదరు వ్యాజ్యము పెండింగ్‌లో ఉండగా అందులో గల 4వ ప్రతివాది అయినటువంటి కసిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, 5వ ప్రతివాది అయిన కొణతం క్రిష్ణవేణి ఈ విషయము మభ్యపరచి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించు చున్నారని తెలియవచ్చినది. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరు కొనుగోలు చేసిననూ, అమ్మిననూ అటువంటి దస్తావేజులు మా క్లయింటుపై బద్ధత వహింపచేయవని ఖండితముగా తెలియజేయడమైనది. అట్లు కొనుగోలు చేసిన వారు నష్టపోవుదురని తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, కంభం మండలం, కందులాపురం గ్రామ రెవెన్యూ ఇలాఖాలోని **సర్వే నెం.50-1బి విస్తీర్ణం ఎ. 0.845 సెంట్లు: తూర్పు:** బొర్రా విజయ భూమి, **దక్షిణం:** పిడుగు పుల్లమ్మ భూమి, **పడమర:** తాడువాయి కోటేశ్వరరావు భూమి, **ఉత్తరం:** రస్తా.

సర్వే నెం 663-1సి విస్తీర్ణం ఎ. 2.27 సెంట్లు: తూర్పు: రైల్వేట్రాక్, **దక్షిణం:** కనిగిరి సుబ్బమ్మ భూమి, **పడమర:** మారంరెడ్డి పాండురంగారెడ్డి భూమి, **ఉత్తరం:** బొర్రా విజయ భూమి.

సం/– ఇట్లు: యస్.వి.చలపతిరావు, న్యాయవాది, కంభం, సెల్: 9866408526

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

చిత్రం గీసి.. విజేతగా నిలిచి

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండలోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.షాలినీప్రియ, ఎం.లక్ష్మి భార్గవి, ఎన్.రజనీలు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు ఎం.వాసంతి, వినయశాంతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పొగాకు గరిష్ఠ ధర రూ.362

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో గురువారం కిలో గరిష్ఠ ధర రూ.362 పలికింది. పొందూరుకు చెందిన రైతులు 1,116 పొగాకు బేళ్లను తీసుకురాగా 867 బేళ్లు కొనుగోలు చేశారు. 249 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.60, సరాసరి ధర రూ.185 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి ఆట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ◗ కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో గురువారం 448 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని వెన్నూరు, చిన్నవెంకన్నపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,022 బేళ్లను తీసుకురాగా, అందులో 574 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.362, కనిష్ఠ ధర రూ.60 పలికిందన్నారు.

తెదేపా బలోపేతానికి సమష్టి కృషి

సీఎస్‌పురంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు. సి.ఎస్.పురంలో పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. నాయకులు.. కార్యకర్తలు అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని చెప్పారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి డబుల్ ఇంజిన్‌లా దూసుకుపోతున్నాయని పేర్కొన్నారు. రూపాయలు అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు బి.వెంకటేశ్వర్లు, మండల తెదేపా అధ్యక్షుడు బి.రమేష్, సొసైటీ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సి.ఎస్.పురం బస్టాండ్ కూడలిలో వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.

రైతుబజార్‌లో కూరగాయలు కొనండి..

కనిగిరి: తక్కువ ధరకు రైతు బజారులో దొరికే కూరగాయలు, ఆకు కూరలను కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ కవిత కోరారు. గురువారం పట్టణంలోని తీగలగొందిలో రైతు బజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయలు, ఆకుకూరలను స్వయంగా కొనుగోలు చేశారు. ప్రతి కూరగాయల దుకాణం వద్ద లక్కీడిప్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి వారం ఇక్కడ కూరగాయలు కొనుగోలు చేసినవారికి లాటరీ ద్వారా ఎంపిక చేసి బహుమతులు ఇస్తామన్నారు. తెదేపా నాయకులు షేక్ షరీఫ్, ఫిరోజ్, నజీముద్దీన్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెదేపాలోకి 20 కుటుంబాలు..

వెలిగండ్ల మండలం పులికంట్లకు చెందిన 20 కుటుంబాలు గురువారం అమరావతి మైదానంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి వైకాపా పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, తెదేపా నాయకులు ఇంద్రభూపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొంథా.. ఊడ్చేసింది అంతా!

☛ రాళ్లు తేలిన రహదారులు ☛ నీరు నిలిచి దెబ్బతిన్న పంటలు

న్యూస్‌టుడే, తాళ్లూరు, ముండ్లమూరు, టంగుటూరు

మొంథా తుపాను దెబ్బకు దర్శి, కొండపి నియోజకవర్గాల్లో రోడ్లు, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా శాఖల పరిధిలో ఇప్పటికే నష్టాలపై అంచనాలు వేసి నివేదికలు పంపారు. తమను ఎలాగైనా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

తాళ్లూరు: తారు కొట్టుకుపోయి కంకర తేలిన దోసకాయలపాడు-లక్కవరం రహదారి

రోడ్ల మరమ్మతులకు అంచనాలు ఇలా..

◗ దర్శి-అద్దంకి రహదారిలో ముండ్లమూరు సమీపాన చిలకలేరు కాజ్‌వేతోపాటు మరో అయిదు కాజ్‌వేలు, కల్వర్టులపై రోడ్డు దెబ్బతిన్నాయి. కురిచేడు-వినుకొండ ప్రధాన రహదారితో పాటు దర్శి-అద్దంకిపల్లిపాడు, పసుపుగల్లు-ఈదర రహదారులు గుంతలమయం అయ్యాయి. పదహారు పనులకు రూ.7.65 కోట్ల మేరకు నిధులు కావాల్సిఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ◗ తాళ్లూరు పీఆర్ సబ్ డివిజన్ పరిధిలో 19 రహదారులకు రూ.44.27 కోట్ల మేరకు నష్టాలు సంభవించినట్లు అధికారులు గుర్తించారు. ◗ దర్శి నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో 35 పంచాయతీరాజ్ శాఖ రహదారులు దెబ్బతినడంతో తక్షణం మరమ్మతులకు రూ.2.33 కోట్ల మేరకు నిధులు అవసరమని పేర్కొన్నారు. ◗ తుపాను తీవ్రతకు టంగుటూరు మండలంలోని కొణిజేడు, పొందూరు, ఎం.నిడమానూరు, కారుమంచి, వాసేపల్లిపాడు, ఆలకూరపాడు, అనంతవరంతో పాటు పలు గ్రామాలకు వెళ్లే మార్గాలు కోతకు గురయ్యాయి. ఆయా రోడ్లు తారు లేచి రాళ్లుతేలి దర్శనమిస్తున్నాయి. రాకపోకలు సాగించలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా టంగుటూరు-పాకల, పెళ్లూరు-వాసేపల్లిపాడు, ఒంగోలు-కొణిజేడు, పొందూరు-కొణిజేడు, ఎం.నిడమానూరు-పొందూరు, కె.ఉప్పలపాడు-ఎం.నిడమానూరు, మల్లవరప్పాడు-కారుమంచి, టంగుటూరు-ఆలకూరపాడు-అనంతవరం-వెలగపూడి వంటి గ్రామాల మధ్య రోడ్లు ప్రయాణానికి ఏమాత్రం అనుకూలంగా లేవు. దీనిపై ఇప్పటికే మంత్రి స్వామి ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షించారు. రోడ్ల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆర్అండ్‌బీ పరిధిలో రూ.1 కోటి వరకు నష్టం వాటిల్లినట్లు ఏఈ నాగార్జున తెలిపారు. కల్వర్టులు, వంతెనలు అన్నీ కలిపితే రూ.10 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

టంగుటూరు: కోతకు గురైన కారుమంచి-మల్లవరప్పాడు రోడ్డు

పత్తి, మొక్కజొన్నలపై ఎక్కువ ప్రభావం..

దర్శి నియోజకవర్గంలో మొత్తం 88 గ్రామాల్లో పంటలు వర్షార్పణమయ్యాయి. 6,276 మంది రైతులకు చెందిన వరి 882.53, పత్తి 3,091, మొక్కజొన్న 1,025.90, సజ్జ 86.09, పొగాకు 546 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు లెక్క తేల్చారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి

సీఎం చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

దర్శి, న్యూస్‌టుడే: దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. దర్శి నియోజకవర్గంలోని దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న సీఎంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తుపాను కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, పంటల పరిహారానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని ఆమె కోరారు. దర్శి పట్టణంలో డిగ్రీ కళాశాల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించినట్లు ఆమె తెలిపారు.

వంతెన నిర్మించాలని వినతి

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని పొందూరు-ఎం.నిడమానూరు గ్రామాల మధ్య మంగళివాగుపై వంతెన నిర్మించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు స్థానిక ప్రజలు, గ్రామ తెదేపా అధ్యక్షుడు ఏరువ ఆనంద్ వినతి పత్రాన్ని అందించారు. ఏటా కురుస్తున్న వర్షాలకు గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంటుందని, రాకపోకలు నిలిచిపోయి వైద్యం పొందే పరిస్థితి లేదని వివరించారు. తమ గ్రామానికి వంతెన ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించాలని కోరుతూ గురువారం టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మంత్రిని కలిశారు.

రైతుల భూములపై సమగ్ర నివేదిక

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని రేగులచెలక రెవెన్యూ గ్రామంలో వివాద రిజిస్టర్‌లో నమోదై ఉన్న రైతుల భూములకు సంబంధించి సమగ్ర నివేదికను సంయుక్త కలెక్టర్‌కి పంపడం జరుగుతుందని కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా భూములకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఆర్డీవో గ్రామ సభ నిర్వహించారు. రైతుల నుంచి భూముల ఆధారాలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. 151 మంది రైతులు తమ భూములకు సంబంధించిన హక్కు పత్రాలను అందజేశారు. వాటిని పరిశీలించి జేసీకి నివేదికను పంపిస్తామని ఆర్డీవో చెప్పారు. షేక్ మహమ్మద్ హుస్సేన్, ఆర్ఐ ఎం.సురేష్‌రెడ్డి, వీఆర్వో షేక్ రసూల్, తెదేపా నాయకుడు బి.రమణయ్య, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి

మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి అవసరం

దర్శి, న్యూస్‌టుడే: సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సీఐ రామారావు సూచించారు. దర్శిలోని తన కార్యాలయంలో గురువారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగం, శిరస్త్రాణం ధరించకపోవడం, ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యల తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాల పరిసరాల్లో నిఘా ఉంచి ఆకతాయిలపై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి సమయంలో గస్తీ ముమ్మరం చేసి దొంగతనాలను నిరోధించాలన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు ఎస్సైలు మురళి, కమలాకర్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఇంటిపన్ను చెల్లింపు మరింత సులభతరం

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు, పక్కన జడ్పీ సీఈవో చిరంజీవి, డీడీవో శ్రీనివాసరెడ్డి

కనిగిరి, న్యూస్‌టుడే: ఇంటి నుంచే క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటిపన్ను చెల్లించవచ్చని డీపీవో ముప్పూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక షాదిఖానా మందిరంలో గురువారం డివిజన్ స్థాయి ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నగదు తీసుకుని సచివాలయలకు వెళ్లి ఇంటిపన్ను చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. పేటీఎం, ఫోన్ పే మాదిరిగా క్యూఆర్‌కోడ్ పద్ధతిలో ప్రజలు ఇంటి పన్ను చెల్లించేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో గ్రామాల్లో తిరిగి పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల తాగునీటి వనరుల్లోకి కొత్త నీరు చేరిందని, జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. క్లోరినేషన్ చేయించాలని సూచించారు. బోర్లు, ఇతర మంచినీటి పథకాల వద్ద బ్లీచింగ్ చల్లించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీడీవో కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కురిచేడు పంచాయతీలోని పేరుంబొట్లపాలెం గుట్టమీద పల్లిలో అన్ని వీధుల్లో సిమెంటు రహదారులు నిర్మించి, పక్కా కాలువలు ఏర్పాటు చేయలేదు. దీంతో నివాసాల్లో నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు పక్కన చేరి పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. – వెంకటయ్య, స్థానికుడు

✓: గ్రామంలో పక్కా కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులతోపాటు నిధులు రాగానే పనులు చేపడతాం. – కృష్ణయ్య, సర్పంచి

?: టంగుటూరు మండలం కందులూరు బస్టాండ్ సెంటర్‌లో కాలువలు నిర్మించి చాలా కాలమైంది. దీంతో అవి దెబ్బతిని మురుగునీరు పారడం లేదు. రాత్రివేళ దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. -వెంకటరావు, స్థానికుడు

✓: కాలువల నిర్మాణంపై ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. బస్టాండ్ సెంటర్‌లో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. –శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి

?: మండలం కేంద్రం హెచ్‌ఎంపాడులో డీప్‌బోరు పనిచేయడం లేదు. వెంటనే మరమ్మతులు చేసి ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు పంపింగ్ చేయాలి. – జి.వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు

✓: డీప్‌బోర్ మరమ్మతులు చేస్తుండగా మోటారు లోపల పడిపోయింది. సర్పంచికు సూచనలిచ్చి మళ్లీ బాగుచేయిస్తాం. –శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

-న్యూస్‌టుడే, కురిచేడు, టంగుటూరు, హనుమంతునిపాడు

పిచ్చి మొక్కల తొలగింపు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జరుగుమల్లిలోని పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కల సమస్యపై బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏఈ హర్షిద్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం సిబ్బందిని పిలిపించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగింపజేయించారు. గడ్డి మందు చల్లించారు. అనంతరం ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

స్పందనకు వందనం

దుర్గం దొరువు శుభ్రం

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని దుర్గం దొరువు వ్యర్థాలతో నిండిపోయిన విషయమై 'జలం ఇలా.. పుణ్యస్నానాలు ఎలా?' అనే శీర్షికన ఈ నెల 4న 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ గురువారం దొరువులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సిబ్బందితో తొలగింపజేయించారు.

ఆలయ మార్గంలో వెలిగిన వీధిలైట్లు..

కనిగిరి పట్టణంలోని శివాలయానికి వెళ్లే మార్గంలో వీధి లైట్లు వెలగక భక్తులు చీకట్లో ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగాకు' తెలిపారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి.. వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగించారు.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురం ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యాధికారి సందీప్, సిబ్బంది 58 మందికి సేవలందించారు. షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు సూచనలిచ్చారు. సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటించాలని, క్లోరినేషన్ చేసిన నీటినే తాగేలా ప్రజలకు వివరించాలని ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో రుణం చెల్లిస్తే మేలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: వీవోఏలందరూ బాధ్యతగా పని చేయాలని డీఆర్‌డీఏ పీడీ టి.నారాయణ స్పష్టం చేశారు. వెలుగు కార్యాలయంలో గురువారం ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పొదుపుతోపాటు చెల్లింపులు గురించి తెలియజేసి అక్రమాలకు తావులేకుండా చూడాలన్నారు. మహిళలు సకాలంలో రుణాలకు సంబంధించిన చెల్లింపులు చేయాలని సూచించారు. డీపీఎం కృష్ణారావు పాల్గొన్నారు.

కూరగాయలు.. కొండెక్కిన ధరలు

న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

మొంథా తుపాను తీవ్రతకు మార్కెట్‌లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. తగ నెలతో పోలిస్తే ధరలు రెట్టింపయ్యాయి. కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల నుంచి కూరగాయలు హోల్‌సేల్ వ్యాపారులకు వస్తాయి. వారి వద్ద రేట్లు చూస్తే విక్రయదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇక గ్రామాల్లో ఇళ్ల వద్దకు వచ్చి విక్రయించే తోపుడు బండ్ల వాళ్లు, చిరువ్యాపారుల వద్ద మరింత ఎక్కువగానే రేట్లు ఉంటున్నాయి. తుపాను ప్రభావంతో పంట కొట్టుకుపోవడంతో పాటు, దిగుబడులు తగ్గి ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు నిత్యావసర వస్తువులు, కాయగూరల ధరలు ఆకాశన్నంటడంతో ఇంటి బడ్జెట్ ఎక్కువైందని గృహిణులు వాపోతున్నారు. సింగరాయకొండ మార్కెట్‌లో తుపానుకు ముందు రూ.40 ఉన్న కిలో టమాట ఇప్పుడు రూ.80కి, బీర, కాకర, దొండ, బెండ, గోరుచిక్కుడు, వంకాయల ధరలు రెట్టింపయ్యాయి. అవి ప్రస్తుతం కిలో రూ.70 నుంచి రూ.100 వరకు పలుకుతున్నాయి.

తొలి దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలి

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని అమరావతి మైదానంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జననీ ఛారిటబుల్ ట్రస్ట్, ఒమెగా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఇలాంటి వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వైద్యులు రాజీవ్ మోహన్, సుభశ్రీలు 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్సల ద్వారా నయం చేయవచ్చని వివరించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారిని ఎన్టీఆర్ వైద్యసేవా పథకం ద్వారా ఉచితంగా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓమెగా హాస్పిటల్స్ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం రాత్రి మైనర్ల డ్రైవింగ్‌పై డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలు నడపుతున్న 10 మంది బాలురను గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ.. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ వద్దన్నారు. తెలిసీతెలియని డ్రైవింగ్ వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బాలురకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో వసతులపై ఆరా

తాళ్లూరు, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల నిర్వహణ కోసం అవసరమయ్యే కేంద్రాలను గురువారం ఒంగోలు డివిజన్ విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు పరిశీలించారు. తాళ్లూరు, తూర్పుగంగవరం బొద్దికూరపాడులోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు తగిన వసతులుండే ప్రైవేటు పాఠశాలలను కూడా గమనించారు. అక్కడ కేంద్రాల ఏర్పాటుకు వీలుందా, లేదా అన్న విషయమై ఆరా తీశారు. ఇక్కడి పరిస్థితుల గురించి పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులతో చర్చించి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

సొంతింటి కల.. నెరవేరేదెలా..?

దర్శి పట్టణ పేదలకు సొంత ఇల్లు కలగానే మిగిలింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నా కల నెరవేరని పరిస్థితి కనిపిస్తుంది. 2014లో తెదేపా ప్రభుత్వ హయాంలో కొందరికి పట్టణ పరిధిలో గృహాలు నిర్మించి ఇచ్చారు. టిడ్కో తరహాలో పట్టణానికి సమీపంలో ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి స్థల పరిశీలన చేసినా పలు కారణాలతో అమలు జరగలేదు. అనంతరం ప్రభుత్వం మారడంతో పాత పథకం మూలన పడి జగనన్న కాలనీల పేరుతో అమలు చేసిన విధానం పూర్తి లోపభూయిష్టంగా మారింది. దీంతో పేదల సొంతింటి కల నెరవేరలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిర్మాణ వ్యయం పెంచినా జగనన్న కాలనీకి వెళ్లలేని పరిస్థితి. - న్యూస్‌టుడే, దర్శి

దర్శి పట్టణవాసులకు ఏడు కిలోమీటర్ల దూరంలో కేటాయించిన కాలనీలో ప్రస్తుత పరిస్థితి..

స్థలం చదును పేరుతో రూ.4 కోట్లు లాగేసి..

పట్టణ ప్రజలకు గృహాలు నిర్మించే లక్ష్యంతో వైకాపా ప్రభుత్వ పాలనలో జగనన్న కాలనీ పేరుతో దర్శికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో కొండ ప్రాంతంలో లేఅవుట్ ఏర్పాటు చేశారు. స్థలం చదును పేరుతో రూ.4 కోట్లు, రోడ్లు, విద్యుత్తు స్తంభాలు, తాగునీటి ట్యాంకుల ఏర్పాటు వంటి మౌలిక అవసరాల కోసం మరో రూ.2 కోట్లు ఖర్చు చేశారు. రెండు వేల మంది లబ్ధిదారులకు ఇక్కడ ప్లాట్లు కేటాయించారు. తొలి విడతగా వెయ్యి గృహాల నిర్మాణానికి అనుమతులు తెచ్చారు. దర్శికి దూరంగా ఉండటం, తక్కువ స్థలం కేటాయింపు, గృహ నిర్మాణానికి డబ్బులు సరిపోక గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రాలేదు. కేవలం 755 మందికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయగా.. నిర్మాణాలు ప్రారంభించారు. అధికారుల లెక్క ప్రకారం 200 వరకు గృహాలు పూర్తయ్యాయని చెబుతున్నా కాలనీలో చూస్తే పరిస్థితి భిన్నంగా కనిపిస్తుంది. కేవలం 5 నుంచి 8 గృహాల్లోనే లబ్ధిదారులు ఉంటున్నారు. మిగిలిన వాటిలో చేరలేదు. కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి రోడ్లకు ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగి రూపురేఖలు మారిపోయాయి. నీటి కోసం ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ట్యాంకులు దొంగలపాలయ్యాయి. విషపురుగులు, చోరీలకు నిలయంగా కాలనీ మారింది. దీంతో అధికశాతం గృహాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. విద్యుత్తు సామగ్రి, నీటి పరికరాలు మాయమవుతున్నాయి. ఉన్నవారు కూడా బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. అధిక వర్షాలు పడితే కొండపైనుంచి వస్తున్న నీటితో రోడ్లు కోతకు గురి అవుతున్నాయి. దీనిపై గృహ నిర్మాణ అధికారులను వివరణ కోరగా.. కూటమి ప్రభుత్వం అర్హత ఉన్న లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఇటీవల ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

రూ. 20 లక్షల ప్రమాద బీమా మంజూరు

రాజేష్ తల్లికి చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ రీజనల్ మేనేజరు అప్పలరాజు, సిబ్బంది

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాకల ఎస్‌బీఐలో ఖాతాదారుడు రేవు రాజేష్ (18), రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బ్యాంకు మేనేజర్ వై.చిన్నసోమయ్య ఆధ్వర్యంలో అతడి తల్లిదండ్రులు నాగేంద్ర, కృష్ణమ్మలకు బీమా నగదు రూ.20 లక్షల చెక్కును బ్యాంకు కందుకూరు రీజనల్ మేనేజరు అప్పలరాజు అందజేశారు. ఆర్ఎం మాట్లాడుతూ ఆ యువకుడు ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. స్థానిక బ్యాంకులో ఖాతాదారుడిగా ఉంటూ ప్రమాద బీమా రూ.1000 చెల్లించి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. దీంతో అతడికి సొమ్ము మంజూరైందని తెలిపారు. ప్రతి ఒక్క ఖాతాదారుడూ ప్రమాద బీమా నమోదు చేసుకోవాలని కోరారు. సిబ్బంది శ్రీకాంత్, హారిక పాల్గొన్నారు.

లీప్ యాప్‌లో కొత్తవారికీ అవకాశం కల్పించాలి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులకు ప్రస్తుతం సెలవు సౌకర్యం లీప్ యాప్‌లో అందుబాటులో లేకపోవడం వల్ల వారు దరఖాస్తు చేసుకునే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాసులు, జె.ఎస్.ఆనంద్‌బాబు తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సెలవులను వినియోగించుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని యాప్‌లో అందుబాటులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు.

పొగాకు ఉత్పత్తుల పరిశీలన

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విదేశాలకు పొగాకు ఎగుమతి చేస్తున్న ప్రముఖ సంస్థలు ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్, జీపీఐల భాగస్వామ్యం భవిష్యత్తులో మరింత మెరుగుపడాలని పీఎంఐ వైస్ ప్రెసిడెంట్ మేరిన్‌జాన్సన్ సూచించారు. మండలంలోని బీకేటీ పొగాకు పరిశ్రమను గురువారం ఆయా ప్రతినిధులు సందర్శించి ఎగుమతులకు సిద్ధంగా ఉన్న ఉత్పత్తులు పరిశీలించారు. పొగాకు ఉత్పత్తులను తయారు చేసే పరికరాలు, యంత్రాలు అధునాతనంగా ఏర్పాటు చేయాలని, కార్మికుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. నాణ్యమైన పొగాకును పండించే విధంగా రైతులతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం బీకేటీ పరిశ్రమ ఎండీ మనోజ్‌కుమార్, రవిచంద్ర, వాసుబాబు ఆయా సంస్థల భాగస్వాములను సత్కరించారు.

దుకాణంలో చోరీ

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతూరు మెయిన్ రోడ్డులో రసూల్ అనే వ్యక్తికి చెందిన ఎలక్ట్రికల్ దుకాణంలో గురువారం దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి లోపల ఉన్న ఫ్యాన్లు, విద్యుత్తు వైర్లు, ఇన్వర్టర్ బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులను అపహరించినట్లు బాధితుడు వాపోయారు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-1 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Telagamsetty Pullaiah, S/o Venkateswarlu,** R/o, Indira Colony, Near FCI, Koppolu Road, Ongole, Prakasam District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 7 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Ongole Sub Registration, Ongole Municipal Corporation, Mukthinuthalapadu Village Sy.153/3A, out of an extent of Ac.12.48cents an extent of Ac.3.37cents, as per plan Plot No.42 covering an extent of 1800 sq.feet or 25 gadies or 200 sq.yards or 168 sq.meters of vacant site bounded by:- **East :** 30feet wide road-this side 36 feet. **South :** Site in plot no.43 - this side 50 feet **West :** Site in plot no.35 - this side 36 feet **North :** Site sold to Mukthinuthalapati Venkata Subbarao and others - this side 50 feet.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor,
Shriram Finance Ltd., Ongole

(c) eenadu

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

చిత్రలేఖనంలో సత్తాచాటారు

• 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డ్రీమ్స్ స్కూలు కరస్పాండెంట్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా గురువారం స్థానిక డ్రీమ్స్ స్కూలులో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 'మీకు నచ్చిన పండగ' అంశంపై జరిగిన పోటీలో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థిని ఎ.తేజశ్విని ప్రథమ, అదే తరగతికి చెందిన కె.లాస్య ద్వితీయ, టి.రేణుకారెడ్డి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీదేవి, ప్రిన్సిపల్ త్రివేణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పేద కుటుంబాలకు చేయూత

మహిళకు కుట్టు యంత్రం పంపిణీ చేస్తున్న సినీ నటుడు అజయ్ ఘోష్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గురువారం పేద కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించారు. సీహెచ్.రమణమ్మకు ఉపాధి నిమిత్తం కుట్టు యంత్రం,దివ్యాంగుడు సత్యనారాయణకు మూడు చక్రాల సైకిల్, మరో ఇద్దరు మహిళలకు వివాహ, వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు సినీ నటులు అజయ్ ఘోష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒంగోలు నగరంలో శివం ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో దామచర్ల

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని మల్లికార్జున భ్రమరాంబ దేవస్థానంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బండారు మదన్, బెజవాడ మురళి, నిడమనూరి పావని తదితరులు పాల్గొన్నారు.

ఏం కొనాలి.. ఏం తినాలి?

• కొండెక్కిన కూరగాయల ధరలు • వినియోగదారులు బెంబేలు

న్యూస్‌టుడే, చీమకుర్తి

చీమకుర్తిలో కూరగాయల దుకాణం

మొంథా తుపాను ప్రభావంతో పండ్ల తోటలు, ఆకు కూరల పంటలు దెబ్బతిని కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. దీంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు.

ఏది పట్టుకున్నా కిలో రూ.60 పైమాటే..

టమాటా, పచ్చి మిరపకాయలు తప్పిస్తే అన్ని కూరగాయల ధర కిలో రూ.60కి పైగానే పలుకుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తుపానుకు ముందు చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో సాగయ్యే బెండ, వంగ, దొండ, దోస, కాకర తదితర కూరగాయలు కిలో రూ.40 లోపునే పలికేవి. ప్రస్తుతం కిలో రూ.60కి పైగానే పలుకుతున్నాయి. వర్షాలకు ముందు రూ.20పలికిన సొర కాయ ప్రస్తుతం రూ.50కి పైగా ఉంటోంది. క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, చామ దుంపల ధరలు రమారమి కిలో రూ.80 వరకు ఉన్నాయి. ఇక ఆకు కూరల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

సరైన మార్కెట్ వసతి లేక..

చీమకుర్తి మండలంలోని బండ్లమూడి, నాయుడుపాలెం, పాటిమీదపాలెం తదితర గ్రామాల్లో బెండ, దొండ, చిక్కుళ్లు, దోస, మిరప తదితర కూరగాయలు సాగుచేస్తుంటారు. ఇక్కడ సరైన మార్కెట్ వసతి లేక పోవడంతో ఒంగోలు మార్కెట్‌కి కూరగాయలు తరలించాల్సి వస్తోంది. అక్కడ నుంచి మళ్లీ చీమకుర్తిలో దుకాణాలకు కూరగాయలు చేరే సరికి రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాల్లో రైతు బజార్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అదే రీతిలో గెలాక్సీపురి చీమకుర్తిలో కూడా రైతు బజారు ఏర్పాటు చేస్తే తాజా కూరగాయలు తక్కువ ధరలకే వినియోగ దారులకు అందుతాయి. ఆ మేరకు రైతులకు మెరుగైన గిట్టు బాటు ధరలు లభిస్తాయి. రైతు బజారు ఏర్పాటు దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

జల జీవన్ పనుల్లో కదలిక

మద్దిపాడు, న్యూస్‌టుడే: మరుగున పడిపోయాయనుకున్న జలజీవన్ పనులకు గురువారం మండల కేంద్రంలో కదలిక కనిపించింది. రెండు సంవత్సరాలుగా కాలువలు తీయడం, పైపులు వేయడం, సంపులు నిర్మించడం అప్పుడప్పుడూ చేస్తూ వస్తున్నారు. ఈ సాగదీతతో నీళ్లు వచ్చేది ఎప్పటికోనని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో గురువారం మద్దిపాడు మండల కేంద్రం పడమర పాలెం వద్ద నిర్మించిన సంపు నుంచి గత ప్రభుత్వంలో నిర్మించిన నూతన కాలనీకి కాలువలు తీసి పైపులు వేసే పనులు చేపట్టారు. త్వరలోనే గుండ్లకమ్మ స్కీమ్ నుంచి సంపులోకి నీరు తెచ్చి నీరందిస్తామని గుత్తేదారు సుబ్బారెడ్డి తెలిపారు

జేసీబీతో కాలువతీసి పైపులు వేస్తున్న సిబ్బంది

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

పొదిలి: స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి మెరుగు పర్చుకోవాలని స్త్రీనిధి జిల్లా సహాయ మేనేజరు ఉదయకుమార్ చెప్పారు. గురువారం పొదిలిలోని వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి పోస్టర్ విడుదల చేసి అవగాహన కల్పించారు. గ్రూపు సభ్యులకు లక్ష రూపాయల వరకు రుణం ఇవ్వనున్నట్లు చెప్పారు. జీవనోపాధులను పెంచుకునేందుకు వీటిని వినియోగించుకోవాలన్నారు. అనంతరం సీఆర్పీ ఈశ్వరి గ్రామ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. స్త్రీ నిధి గురించి అందరికి తెలిసేలా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లను అమర్చాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజరు దానం, ఏపీఎం గోపాలకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నీసాసీసీలు పాల్గొన్నారు.

• మార్కాపురం గ్రామీణం: బ్యాంకు రుణాలను అందిపుచ్చుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని స్త్రీనిధి జిల్లా ఏజీఎం ఉదయ్‌కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో వెలుగు సిబ్బంది, వీవోఏలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం మండలానికి రూ.10 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. వెలుగు డీపీఎం దానం, ఏపీఎం పిచ్చయ్య, సీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్‌ను పరామర్శించిన మాగుంట

ఎమ్మెల్యే బీఎన్‌తో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురైన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పరామర్శించారు. గురువారం ఎమ్మెల్యే బీఎన్ నివాసానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. తెదేపా నాయకులు అయినాబత్తిన ఘనశ్యాం, బెల్లం సత్యం, ఖండే శ్రీనివాసులు, కుప్పా రంగసాయి, అయ్యన్న, తదితరులు మాగుంట వెంట ఉన్నారు.

మూడు నెలలైనా.. మూతలు వేయలే..

మద్దిపాడు గ్రామ పంచాయతీలో మూడు నెలల క్రితం గంగమ్మ గుడి నుంచి తూర్పు వైపు వెళ్లే మార్గంలో కాలువలు పూడికలు తీశారు. ఆ సమయంలో ఎదురుగా పోయే మరో రోడ్‌ను కలిపే కాలువపై మూతలు తీసి మూయడం విస్మరించారు. మూడు నెలల నుంచి ఇబ్బందులు పడిన ప్రజలు కార్తిక మాసంలో కూడా మూతలు మూయక పోయే సరికి ఆ మార్గంలో గుడికి వచ్చే భక్తులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మద్దిపాడు

ఎంపీ మాగుంటను కలిసిన ఐటీసీ ప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని స్థానిక రామనగర్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం ఐటీసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఐటీసీ నూతన సీఈవో రాహుల్, పూర్వ సీఈవో శ్రీరామ్ ప్రసాద్, లీఫ్ మేనేజర్ రాజ్ దొరయ్ తదితరులు ఎంపీ మాగుంటను కలిశారు.

సమస్యలు పరిష్కరించాలి

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్ట 40వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నీరు నిలవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని భాజపా నాయకులు పేర్కొన్నారు. గురువారం ఇందిరా నగర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఇందిరానగర్ మూడో లైనులో చర్చికి పోయే రోడ్డు మొత్తం నీటితో నిండిందన్నారు. నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకొని నీటిని బయటకు తరలించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. భాజపా మండలాధ్యక్షుడు బాలినేని కల్యాణ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకె సుబ్బారావు, జిల్లా నాయకులు బాలినేని చెంచిరెడ్డి పాల్గొన్నారు.

నీటితో నిలిచిన రోడ్డును పరిశీలిస్తున్న భాజపా నాయకులు

జోహ్రాన్ గెలుపు... ప్రత్యామ్నాయానికి మలుపు

ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు

ఒంగోలు గ్రామీణం: జోహ్రాన్ మమ్దాని గెలుపు... ప్రత్యామ్నాయ విధానానికి మలుపు అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. న్యూయార్క్ నగర మేయర్‌గా ఎన్నికైన జోహ్రాన్ మమ్దానీకి సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక కర్నూలు రోడ్డులోని సాగర్ సెంటర్ వద్ద గురువారం అభినందన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మమ్దాని గెలుపు ప్రపంచంలో అభ్యుదయ, ప్రగతి శీల శక్తులకు నైతిక బలం ఇస్తుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ, ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకు ఇది చెంప పెట్టన్నారు. ప్రపంచంపై భారాలు మోపడం, భారతీయులను నిందించడం వంటి సంఘటనలకు వ్యతిరేకంగా ఇది ప్రజలిచ్చిన తీర్పుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.రమేష్, కంకణాల ఆంజనేయులు, పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, బి.రఘురామ్, బాలకోటయ్య, రమాదేవి పాల్గొన్నారు.

ముగిసిన ధార్మిక ఉపన్యాసాలు

ఎంవీఎస్ శాస్త్రిని సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపట్నం అల్లూరులోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 30వ తేదీ ప్రారంభమైన కార్తిక మాస ప్రవచన సప్తమ కార్యక్రమాలు బుధవారం రాత్రి ఘనంగా ముగిశాయి. భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎంవీఎస్ శాస్త్రి వారం రోజుల పాటు పలు ఆధ్యాత్మిక అంశాలతో పాటు భక్తి మార్గానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి, జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు ప్రవచన కర్త ఎంవీఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు.

'మిడసల' సేవలు మరువలేనివి

వెంకటసుబ్బయ్య విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న సీపీఐ నాయకులు

పేర్నమిట్ట (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: కమ్యూనిస్టు నేత మిడసల వెంకటసుబ్బయ్యకు ఘన నివాళులర్పించారు. గురువారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పేర్నమిట్టలోని శాంతినగర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి వెంకట సుబ్బయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఎన్నో ఒడిదుడుకులకు ఎదురెళ్లి శాంతినగర్ కాలనీ నిర్మాణాన్ని చేపట్టిన నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి పైడి రమేష్, సహాయ కార్యదర్శి మిడసల ఫణీంద్ర, సరళాదేవి, నగర్ కార్యదర్శి కైలా అజయ్, నాగినేని నరసింహారావు మెమోరియల్ అసోసియేషన్ కార్యదర్శి మిడసల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

'ప్రగతిశీల శక్తులకు నైతిక బలం'

మద్దిపాడు, న్యూస్‌టుడే: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సవాల్ విసిరి న్యూయార్క్ మేయర్‌గా గెలిచిన భారతీయ సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ గెలుపు ప్రత్యామ్నాయ గళానికి నిదర్శనం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు గురువారం అన్నారు. మండల కేంద్రం నటరాజ కళాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న ప్రగతిశీల శక్తులకు నైతిక బలం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కనపర్తి సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, కాకుమాను సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నియామక పత్రాల పంపిణీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలో చౌతన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రెండో బ్రాంచి నూతన కార్యాలయాన్ని సంస్థ ఎండీ ప్రదీప్ మామిడి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని 12 మంది విభిన్న ప్రతిభావంతులను ఎంహెచ్‌వోలుగా ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ క్యాథలిక్ ఫాదర్ భాస్కర్ మలపోలు, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, చక్రవర్తి, తిరుపతిరెడ్డి, నరసింహరావు పాల్గొన్నారు.

తెదేపా బలోపేతానికి విశేష కృషి

శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచులు, అధికారులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెల్లంపల్లి ఆవాస్ హోటల్‌లో ఏపీ పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య ఛైర్మన్ మండవ జయంత్ బాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బొమ్మాజీ అనిల్, మద్దిపాడు ఏఎంసీ మాజీ ఛైర్మన్ మండవ రంగారావులు హాజరై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి మండల పార్టీ అధ్యక్షుడుగా జయంత్ బాబు విశేష సేవలందించారన్నారు. ముందుగా మండల కేంద్రంలో ఎన్టీయార్ విగ్రహానికి పూలమాల వేసి ఆవాస్ హోటల్‌కు ర్యాలీగా వచ్చి కేకు కట్ చేశారు. సర్పంచ్‌లు కాకర్ల విజయ్, రావిపాటి అంజమ్మ శేషయ్య, మండవ శివానందరావు, ఎంపీటీసీలతో పాటు నాయకులు గోరంట్ల చిరంజీవి, దేవ భక్తిని ప్రసాద్, కడియాల రఘుబాబు పాల్గొన్నారు.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.363

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని వేలం కేంద్రాల్లో గురువారం జరిగిన వేలంలో పలు కారణాలతో 2,655 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు మొత్తం 5,414 బేళ్లు వేలానికి తీసుకురాగా, అందులో 1,496 బేళ్లు; ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 3,527 బేళ్లురాగా, అందులో 1,159 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. వెల్లంపల్లి వేలం కేంద్రంలో పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.363, మిగతా కేంద్రాల్లో రూ.362 చొప్పున పలికింది.

'గ్రీన్ ఒంగోలు' విజయవంతం చేద్దాం

• కళాశాల యాజమాన్యాలతో కమిషనర్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'మునుపెన్నడూ లేని విధంగా నగరంలో ఏక కాలంలో 5 వేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థుల భాగస్వామ్యంతో శుక్రవారం ఉదయం 9.30 నుంచి 11 గంటల మధ్య చేపట్టే మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. గురువారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో కళాశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ 8 ప్రధాన రహదారుల వెంట 5 వేల మొక్కలు నాటడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అంజయ్యరోడ్డులో ఎమ్మెల్యే దామచర్ల అధ్యక్షతన ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ బాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. రూట్ మ్యాప్ ప్రకారం కళాశాల యాజమాన్యాలు బస్సుల్లో విద్యార్థులను వారికి నిర్ణయించిన ప్రదేశాలకు తీసుకొని రావాలన్నారు. విద్యార్థి పేరును ట్యాగ్‌పై రాసి మొక్కవద్ద ఉంచడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలకు ఇక సెలవు

• రూ.50 లక్షల వ్యయంతో కొత్తలైన్ నిర్మాణం
• అయిదు కాలనీలకు ప్రయోజనం

మంగమూరురోడ్డులో కాలువకట్ట వద్ద విద్యుత్తు లైన్ నిర్మాణ పనులు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

నగరంలోని మంగమూరురోడ్డులో గల అయిదు కాలనీల విద్యుత్తు సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. మంగమూరు రోడ్డులోని కాలనీలు విస్తరించడం, అపార్ట్‌మెంట్లు సంఖ్య పెరగటంతో విద్యుత్తు పరివర్తకాల సామర్థ్యం సరిపోవడంలేదు. తరచూ ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్తు పరివర్తకాలు దెబ్బతింటున్నాయి.

లోడ్ ఎక్కువై తరచూ సమస్య

మంగమూరురోడ్డు కాలనీలు, సంతనూతలపాడు ఫీడర్ పరిధిలో ఉండటం వల్ల లోడ్ ఎక్కువై తరచూ సమస్య ఏర్పడుతోంది. ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో కరెంటు పోవడం, లోవోల్టేజీ రావడం వల్ల ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు మాడిపోతున్నాయి. దీనిపై అనేకసార్లు స్థానికులు విద్యుత్తు సమస్యపై ఫిర్యాదులు చేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాలతో ఎట్టకేలకు విద్యుత్తు శాఖ కొత్త లైన్ ఏర్పాటు పనులు చేపట్టింది.

కాలనీలను వేరుచేశారు

గాంధీనగర్, శివప్రసాద్ కాలనీ, విలేకర్ల కాలనీ, మర్రిచెట్టుపాలెం, జెడ్పీకాలనీ ప్రాంతాలను వేరుచేసి కొత్త ఫీడర్ ఏర్పాటుకు రూ.50 లక్షలతో టెండర్లు పిలిచి గురువారం పనులు మొదలు పెట్టారు. మూడు రోజులపాటు పనులు కొనసాగనున్నాయి. ఏఈ శివప్రసాద్ పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహిస్తున్నారు. దీనివల్ల గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా కాలనీలకు సరఫరా నిలిపివేశారు. ఈ పనులు పూర్తయితే విద్యుత్తు సమస్య తొలగిపోతుందని అధికారులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామ పంచాయతీలో బీసీ కాలనీలో విద్యుత్ వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టి ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలి.
- పులి సుబ్బారావు, మద్దిపాడు

✓: మా సిబ్బందిని పంపించి పూర్తిగా పరిశీలిస్తాం. విద్యుత్ వీధి దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం.
- చెన్నారెడ్డి, ఏఈ, మద్దిపాడు విద్యుత్ శాఖ

?: మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో తుపానుకు ముందు మురుగు కాలువల పూడికలు తీసి కుప్పలుగా రోడ్లపై వేశారు. వాటిని తొలగించడం మాత్రం విస్మరించారు. ప్రస్తుతం కుప్పలు ఎండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీన్ని భరించలేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే కుప్పలు తొలగించండి. **- అరబోలు శ్రీనివాసరావు, సుబ్బారావు, మద్దిపాడు**

✓: మా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి రోడ్ల మీద ఉన్న మురుగు కుప్పలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
- నూరుల్లా, గ్రామ కార్యదర్శి, మద్దిపాడు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే

?: నిడమానూరు గ్రామంలోని రామాలయం వద్ద మురుగు కాలువలో నీరు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. దీంతో మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తోంది. దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. రోగాలు పెరుగుతాయని ఆందోళన పడాల్సి వస్తోంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోగలరు. **- వెంకట్రావు, నిడమానూరు**

✓: సిబ్బందిని పంపి పరిశీలిస్తాం. సమస్య పరిష్కారానికి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. దోమల నివారణకు కృషి చేస్తాం.
- నాయక్, పంచాయతీ కార్యదర్శి

చీమకుర్తి, న్యూస్‌టుడే

?: చీమకుర్తి ప్రధాన రహదారి ఇసుకవాగు శివాలయం ముందు వీధి దీపం కొద్ది రోజులుగా వెలగడం లేదు. కార్తిక మాసం నేపథ్యంలో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీపానికి వెంటనే మరమ్మతులు చేసి వెలిగేలా చూడగలరు. **- జి.శ్రీనివాసరావు, చీమకుర్తి.**

✓: వీధి దీపానికి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. రాత్రివేళల్లో వెలుగు ఉండేలా చేసి ఇబ్బందులు పడకుండా చూస్తాం.
- వై.రామకృష్ణయ్య. కమిషనర్, చీమకుర్తి పురపాలక సంఘం.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన 1. నారా శ్రీనివాసులు S/o శివన్నారాయణ, సూరారెడ్డిపాలెం గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా మరియు 2. పొన్నగంటి సురేష్ S/o వెంకటేశ్వర్లు, కందుకూరు టౌన్, S.P.S.R. నెల్లూరు జిల్లా అను వారి సంజాయిషీ మేరకు.

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు అయిన 1. నారా శ్రీనివాసులు మరియు 2. పొన్నగంటి సురేష్ అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలమును 1. టంగుటూరు గ్రామ వాస్తవ్యుడైన జలదంకి రంగంశెట్టి గారి భార్య అయిన వెంకట సుభాషిణి 2. కొండెపి మండలం వెన్నూరు గ్రామ కాపురస్తుడు అయిన ఏలూరి లక్ష్మీనారాయణ 3. బోయపాటి వెంకట రమణయ్యా గారి భార్య శ్రీలక్ష్మీ, 4. సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామ కాపురస్తుడైన చీదెళ్ళ వెంకట సుబ్బారావు గారి కుమారుడు అయిన నాగేశ్వరరావు, 5. కందుకూరు టౌను వాస్తవ్యుడైన కొత్త సుబ్బారావు గారి కుమారుడు అయిన వెంకట సురేష్ మరియు 6. కొండేపి గ్రామ కాపురస్తుడైన పబ్బిశెట్టి వేణుగోపాల్ గారి కుమారుడు అయిన సీతారామయ్యా అనువార్ల వద్ద నుంచి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని సదరు వ్యక్తులతో నా క్లయింట్లు అయిన 1. నారా శ్రీనివాసులు 2. పొన్నగంటి సురేష్ అనువారు తేది 24.10.25న కొనుగోలు ఒప్పందం చేసుకొనినారు. అయితే సదరు అమ్మకందారులు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలమును తేది. 13.7.2011న దస్తావేజు No. 3631/11 of SRO S.N. పాడు ద్వారా మరియు తేది 21.3.19న దస్తావేజు నెం. 812/19 of SRO S.N. పాడు ద్వారా కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ హక్కులు కలిగి ఉన్నారని నా క్లయింట్లుకు చెప్పి సదరు కొనుగోలు ఒప్పందము చేసుకొనినారు. కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థలమునకు సంబంధించి ఎవైనా వివాదములు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు మరియు ఏవిధమైన ఇతరత్రా హక్కులు ఎవ్వరికైనను ఉన్న ఎడల తేది 15.11.2025 లోపల నా క్లయింట్లకు గాని, నాకు గాని వ్రాత పూర్వకముగా మీ యొక్క అభ్యంతరములు తెలియజేయగలరు. లేనిచో ఎట్టి ఆక్షేపణలు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలమునకు సంబంధించి లేవని మరియు సదరు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలము నిర్వివాదమైన ఆస్తి అని నా క్లయింట్లు భావించి ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థలమును వారిపేర్ల మీదగాని లేదా వారి యొక్క నామినీల పేరిటగాని క్రమమైన విక్రయ పత్రము నా క్లయింట్లు సదరు 1. జలదంకి వెంకట సుభాషిణి 2. ఏలూరి లక్ష్మీనారాయణ 3. బోయపాటి శ్రీలక్ష్మి 4. చీదెళ్ళ నాగేశ్వరరావు 5. కొత్త వెంకట సురేష్ మరియు 6. పబ్బిశెట్టి సీతారామయ్యగార్ల నుంచి పొందెదరు. ఆ తరువాత ఆక్షేపణలు అంగీకరించబడవు మరియు సదరు స్థలముపై నా క్లయింట్ల యొక్క చట్టబద్ధమైన హక్కులను బద్ధపరచవు. కావున భవిష్యత్తు చిక్కులు లేదా వివాదములను నివారించుటకు ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

షెడ్యూలు:- ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ - సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్ - సంతనూతలపాడు మండలం - సంతనూతలపాడు గ్రామ పంచాయితి, గంగవరం శివారు, సంతనూతలపాడు గ్రామ S.No. 958/1 - ప్లాటు నెం. 7లో గల విస్తీర్ణం 10800 చ॥అడుగులు లేక 1200 చదరపు గజములు లేక 1000 చ.మీ.లు లేక 150 గదుల ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** 30 అడుగుల వెడల్పుగల రోడ్డు - ఈ దిశ 120 అ.లు, **దక్షిణం:** ప్లాటు నెం.8రు స్థలం - ఈ దిశ 90 అ.లు, **పడమర:** గ్రంధి శరత్‌బాబు వగైరాల భూమి - ఈ దిశ 120 అ.లు, **ఉత్తరము:** కర్నూలు టు ఒంగోలు రోడ్డు - ఈ దిశ 90 అ.లు.

ఇట్లు **పెండ్యాల శివహరి**, B.A.L., B.L., అడ్వకేట్,
చెరువుకొమ్ముపాలెం, ఒంగోలు టౌన్. ఫోన్: 98498 62259.

(c) eenadu

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్, పక్కనే ఇన్‌ఛార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

కార్యకర్తలకు అండగా నిలిచేది తెదేపానే

సుబ్బానాయుడు కుటుంబానికి మంత్రి లోకేశ్ పరామర్శ

ఈనాడు, నెల్లూరు: దగదర్తి, న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలెపాటి సుబ్బానాయుడు మృతి పార్టీకి తీరని లోటని, కష్టకాలంలో ఉన్న ఆయన కుటుంబానికి తామంతా అండగా ఉంటామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువారం ఆయన మాలెపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. నాడు, నేడు, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ఇటీవల కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడుకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని.. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించానన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పానన్నారు. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు సుబ్బానాయుడు అనేక సేవలు అందించారన్నారు. జిల్లాలో తాను ఎక్కడ పాదయాత్ర చేసినా.. కలిసి నడిచారని గుర్తు చేశారు. అంతకు ముందు కావలి పర్యటనకు బయలుదేరిన లోకేశ్‌కు నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు. కాగా, పార్టీ ఆదేశాలతో తెదేపా జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి దగదర్తిలో ఇటీవల జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కావలి, దగదర్తి నాయకులతో చర్చించి.. సమన్వయం చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్‌కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, దామచర్ల సత్య, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

దగదర్తిలో మహిళలకు అభివాదం చేస్తూ..

నాన్నతో పాటు పరుగెత్తలేకున్నా

మహిళ: అయ్యా.. నాన్న గారు బాగున్నారా!

లోకేశ్: ఆయనకేమమ్మా.. కుర్రాడిలా పరుగెడుతున్నాడు. నేనే ఆయనతో పరుగెత్తలేకపోతున్నా..

- ఈ ఆసక్తికర సంభాషణ దగదర్తిలో చోటు చేసుకుంది. గురువారం జిల్లాకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు దారి పొడవునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆ క్రమంలో ఈ ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. మరో చిన్న పాప కనిపించగా చాక్లెట్ ఇచ్చారు. నాకు పనులు ఉన్నాయ్ తల్లీ.. త్వరగా వెళ్లాలని చెప్పి ముద్దాడారు. కావలి శివారులో టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి.. ఆయన అనుచరులు, కార్యకర్తలు లోకేశ్‌ను కలుసుకున్నారు. గజమాల వేయబోగా.. సున్నితంగా తిరస్కరించారు.

గుంతలు.. ఏమారితే అంతే సంగతులు

సోమశిల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండగా- దాని ఎదుట మార్గాన్ని మూసివేశారు. మరోవైపు జలాశయం మీదుగా నెల్లూరు నుంచి సోమశిల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గోతులతో నిండిపోయింది. దీనిపై భారీ వాహనాలకు అనుమతి లేకపోయినా.. పర్యాటకుల కార్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆ క్రమంలో వారితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బాగు చేయించాలని కోరుతున్నారు. దీనిపై ప్రాజెక్టు డీఈఈ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

– న్యూస్‌టుడే, అనంతసాగరం

తరుణీ తరుణమిది!

జీవనోపాధుల కల్పనకు ప్రభుత్వం చర్యలు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్వయం సహాయ సంఘాల్లోని మహిళలకు జీవనోపాధులు కల్పించేందుకు. . వారిని లక్షాధికారులను చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. పలు రకాల రాయితీ రుణాలతో చేయూతను అందిస్తున్నాయి. ఇందు కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వెలుగు-2.0 ద్వారా సూక్ష్మరుణ ప్రణాళికలు రూపొందించడంతో పాటు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు.

పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ

ప్రైమినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ), ప్రైమినిస్టర్ ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) కింద రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు రుణం ఇస్తారు. ఆరు నెలల వరకు సక్రమంగా చెల్లిస్తే రూ. లక్షకు రూ. 35వేల రాయితీ వర్తిస్తుంది. లబ్ధిదారులు కనీసం ఎనిమిదో తరగతి చదివి ఉండాలి. జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్‌లో వారం రోజులు ఆన్‌లైన్ శిక్షణ తీసుకుని.. పరీక్ష కూడా ఆన్‌లైన్‌లోనే రాయాలి. ధ్రువపత్రం వస్తే బ్యాంకును సంప్రదించాలి. అనంతరం పీఎంఈజీపీ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే.. దరఖాస్తులు కేంద్ర ఖాదీ సంస్థల(కేవీఐసీ, కేవీఐబీ)కి వెళతాయి. ఈ సంస్థలే రాయితీ రుణం ఇస్తుండగా.. పశువులు, గొర్రెలు, మేకల పెంపకం, జిరాక్స్ మెషిన్, నెట్ సెంటర్, కోత మిషన్, తినుబండారాల తయారీ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

ఉన్నతి

ఒక్కొక్కరికి రూ. పది వేల నుంచి రూ. 75వేల వరకు వడ్డీలేని రుణం ఇస్తారు. 36 నెలల్లో తిరిగి చెల్లించాలి. సక్రమంగా చెల్లించకపోతే అపరాధ రుసుం పడుతుంది. పేదలైన ఎస్సీ ఎస్టీ మహిళలు అర్హులు. గ్రామ సంఘంతో పాటు మండల సమాఖ్య తీర్మానం అవసరం. సీజన్‌లో పండ్ల తోటల కొనుగోళ్లు, సీజనల్ వ్యాపారాలు చేసేవారికి ప్రాధాన్యమిస్తారు.

స్త్రీనిధి

ఒక్కొక్కరికి రూ. పది వేల మొదలు రూ. లక్ష రుణం ఇస్తారు. వడ్డీ 9 శాతం. సంఘానికైతే రూ. అయిదు లక్షల వరకు ఇస్తారు. వడ్డీ 11 శాతం. 48 గంటల్లో మంజూరు చేస్తారు. 36 వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్(సీఐఎస్) రుణాలను గతంలో మండల సమాఖ్య పెట్టుబడి నిధి నుంచి ఇచ్చేవారు. ప్రస్తుతం స్త్రీనిధి నుంచి ఇస్తున్నారు. సభ్యులు ఉన్న సంఘంతో పాటు గ్రామ సంఘం తీర్మానం అవసరం. తప్పనిసరిగా జీవనోపాధుల యూనిట్ ఏర్పాటు చేయాలి.

అవగాహన కల్పిస్తున్నాం

పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ఉన్నతి, స్త్రీనిధి పథకాలపై సభ్యులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. మహిళలను లక్షాధికారులను చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.

– నాగరాజకుమారి, డీఆర్‌డీఏ పీడీ

వందేమాతరం

జిల్లాలో జన నినాదమై ఎగసిన గీతం

సంగం, న్యూస్‌టుడే: దేశాన్ని ఏకం చేసి.. పర పీడనను తరిమికొట్టిన తారక మంత్రం వందేమాతరం గీతం. ఆవిర్భవించి నేటికి 150 ఏళ్లు. అంతే కాదండోయ్! వందేళ్ల నుంచే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో మార్మోగింది. ఇందుకు పొణకా కనకమ్మ వంటి నారీమణులు ఆద్యులు కాగా- మరెందరో స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని ఆలపించి నాటి నుంచి నేటి వరకు దేశభక్తిని చాటుకున్నారు. బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన ఈ గేయం.. స్వదేశీ ఉద్యమానికి ఊపిరిగానూ నిలిచింది.

ప్రభాత భేరి పేరుతో..

సత్యాగ్రహులు ప్రభాతభేరి పేరుతో ఉదయం వేళల్లో నెల్లూరు నగర వీధుల్లో వందేమాతరం గీతం ఆలపిస్తుంటే.. ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యేవారు. 1930లో ఇదే రీతిన 45 రోజుల పాటు సాగించిన ఉద్యమ తీవ్రతకు తాళలేక ఆంగ్ల ప్రభుత్వం నాటి జూన్ ఏడో తేదీన పొణకా కనకమ్మను అరెస్టు చేసి.. నాలుగు రోజుల పాటు కారాగారంలో వేసినా.. తర్వాత కూడా ఆమె ఆలపించడం మానలేదు. దాంతో 1932, మే 26వ తేదీ మరో సారి అరెస్టు అయ్యారు. 16 నెలలు జైలు శిక్షకు గురయ్యారు. నెల్లూరు నగరంలో ఒక వీరుడు తన కుమారైతో సహా ఈ గీతాన్ని ఆలపిస్తూ.. నాడు బ్రిటిష్‌వారి లాఠీ దెబ్బలకు గురయ్యారు.

పొణకా కనకమ్మ ఇంట

వందేమాతరాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు బిపిన్ చంద్రపాల్ దేశవ్యాప్తంగా పర్యటించారు. ఆ క్రమంలో ఆయన తోటపల్లి గూడూరు మండలం పొట్లపూడికి వచ్చారు. పొణకా కనకమ్మ ఇంట రెండు రోజులు ఆతిథ్యం స్వీకరించి.. గీతం ప్రాముఖ్యాన్ని చాటి చెప్పారు. అలా జిల్లాలో వినుతికెక్కింది. పలువురు స్వాతంత్ర్య వీరులు వందేమాతరం ఆలపిస్తూ ఉద్యమాలు నిర్వహించారు. విదేశీ దుస్తుల బహిష్కరణ, మైపాడులో జరిగిన తొలి ఉప్పు సత్యాగ్రహ శిబిరంలోనూ పరపాలకులకు నిద్రలేకుండా చేశారు.

వందేమాతరం అంటూ నినదిస్తున్న బాలలు

నేడు జిల్లా వ్యాప్తంగా...

నేడు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలందరూ ఉదయం పది గంటలకు గ్రామాలు, పట్టణ కూడళ్ల వద్ద సమావేశమై వందేమాతరం గీతాన్ని ఆలపించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు.

దీపం.. మంగళప్రదం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: కలియుగం పాపాల యుగంగా మారిపోతోంది. ఇలాంటి యుగంలో నామం, ధ్యానం, దానం వంటి మహోన్నత లక్షణాలు అలవరుచుకోవాలని ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రబోధించారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు వీఆర్సీ మైదానంలో గురువారం లక్ష దీపోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. విశాఖపట్టణం నుంచి వచ్చిన సౌభాగ్య భువనేశ్వరీ మాత పీఠాధిపతులు పరమహంస శ్రీరామానందభారతి స్వామి దీపోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం చాగంటి మాట్లాడుతూ.. ఈ నెలలో అత్యంత పుణ్య ఫలాలు సాధించవచ్చన్నారు. దీపం మంగళప్రదమంటూ.. కార్తిక మాసంలో వెలిగిస్తే కలిగే పుణ్య ఫలాలను, దాన ఫలాల విశిష్టతను వివరిస్తూ వేమిరెడ్డి దంపతుల సేవా నిరతిని కొనియాడారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్తిక దీపాలు వెలిగించారు.

కార్తిక దీపం వెలిగిస్తున్న ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. చిత్రంలో చాగంటి కోటేశ్వరరావు.. పూజల్లో పాల్గొన్న మహిళలు

ఆటల్లో.. మాస్టార్లు

నెల్లూరు(విద్య), తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం- బోధనతో తీరిక లేకుండా ఉండే ఉపాధ్యాయులకు ఆటవిడుపు కల్పిస్తూ విద్యాశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు గురువుల్లో శారీరక దృఢత్వం పెరిగేలా.. ఒత్తిడిని అధిగమించేలా.. బృంద స్ఫూర్తి పెంపొందేలా ఆటల పోటీలు నిర్వహించనుంది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఇందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేశారు. దాంతో జిల్లాలోనూ ప్రక్రియ ప్రారంభించారు.

ఏయే క్రీడలంటే...

ఉపాధ్యాయుల్లో పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో మండల క్రీడా సమన్వయ కర్త, ఎంఈవో-1, 2, డివిజన్ స్థాయిలో డివిజన్ కోఆర్డినేటర్, డీవైఈవో, జిల్లా స్థాయిలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి, డీఈవో, రాష్ట్ర స్థాయిలో పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, ఏడీ జేడీ (కోఆర్డినేషన్), జేడీ (ఎస్ఈఆర్-1,2) నిర్వహణ బాధ్యతలు చేపడతారు.

15, 16 తేదీల్లో మండల స్థాయిలో...

మండల స్థాయిలో ఈ నెల 15, 16, డివిజన్ స్థాయిలో 22, 23, జిల్లా స్థాయిలో 28, 29, 30, రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 6, 7 తేదీల్లో గానీ, 13, 14, 15 తేదీల్లోగానీ పోటీలు నిర్వహిస్తారు. జిల్లాలో 15వేల మందికిపైగా ఉపాధ్యాయులు ఉండగా.. వీరంతా ఆట విడుపుగా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. ఆ దిశగా బృందం పేర్ల నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీరావు తెలిపారు.

అరుణ కస్టడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయండి

డిఫెన్స్ న్యాయవాదికి న్యాయస్థానం ఆదేశం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎయిమ్స్, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ గురువారం విజయవాడలోని కోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని డిఫెన్స్ న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిడిగుంట అరుణపై గత నెల 13న సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. నిందితురాలైన అరుణ.. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉండగా, విజయవాడ పోలీసులు పీటీ వారెంట్ వేసి ఆమెను విజయవాడ న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం నెల్లూరు కేంద్రగారానికి తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం నిమిత్తం 4 రోజులు తమ కస్టడీకి ఇవ్వాలంటూ సూర్యారావుపేట పోలీసులు 1వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 4వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. గురువారం న్యాయస్థానంలో విచారణకు వచ్చింది. ఈ కేసులో 10వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలంటూ డిఫెన్స్ న్యాయవాదిని ఆదేశిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

రిజిస్ట్రేషన్లు, లావాదేవీలపై ఆరా

కొనసాగుతున్న అనిశా సోదాలు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల నుంచి అనిశా డీఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో అధికారులు కార్యాలయంలోనే మకాం వేసి కూపీ లాగుతున్నారు. కార్యాలయంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాలంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, లావాదేవీలపై ఆరా తీస్తున్నారు. దస్త్రాలన్నీ పరిశీలిస్తున్నారు. తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పలువురు అధికారులు సెలవుపై వెళ్లగా... సిబ్బంది కొందరు కనిపించడం లేదు.

రూ. కోట్ల దందా.. గుట్టు తేల్చేదుందా!

భగత్‌సింగ్ కాలనీలో తాత్కాలిక పనుల కోసం నాడు తీసుకొచ్చిన ట్యాంకులు, పైపులు

ఈనాడు, నెల్లూరు: జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం ఏమో గానీ.. వైకాపా నాయకులకు రూ. కోట్లు తెచ్చిపెట్టింది. స్థలాల సేకరణ మొదలు వాటిని లేఅవుట్లుగా మార్చడం.. ఇళ్ల నిర్మాణం.. ఇలా అన్నింటిలోనూ దోచుకోవడమే ధ్యేయంగా ప్రక్రియ సాగింది. ఇప్పటి వరకు ఇళ్ల నిర్మాణాలపైనే విచారణ జరుపుతున్న యంత్రాంగం.. తాత్కాలిక పనుల పేరుతో చేసిన దోపిడీపైనా దృష్టిసారించాలని పలువురు లబ్ధిదారులు, ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో 49 లేఅవుట్లు వేయగా.. వాటిలో 20,342 మందికి ఇళ్లు మంజూరు చేశారు. 5,544 మాత్రమే పూర్తి చేయగా.. వీటిలోనూ లబ్ధిదారులు సొంతంగా పూర్తి చేసుకున్నవే అధికం. మొత్తంగా రూ. 254.75 కోట్లు బిల్లులుగా తీసుకున్నారు. ఈ క్రమంలో అసలు నిర్మాణాలు ప్రారంభం కాకముందే వైకాపా నాయకులు దోపిడీకి తెరదీశారు. నీటి సౌకర్యం పేరిట కాలనీల్లో దిమ్మెలు, వాటిపై ప్లాస్టిక్ ట్యాంకుల ఏర్పాటు, అక్కడికి నీటి సరఫరాకు బోర్లు వేయడం తదితరాలు చేశారు. ఇందుకోసం బుచ్చిరెడ్డిపాళెం మినహా.. మిగిలిన పట్టణ ప్రాంతాల్లో 49 పనులకు రూ. 13.91 కోట్లు ఖర్చు చేశారు. వాస్తవంలో ఇందులో సగం కూడా ఖర్చు చేయకుండానే దొంగ బిల్లులతో ప్రజాధనం కాజేశారనే ఆరోపణలు ఉన్నాయి. నగర పరిధిలోని వెంకటేశ్వరపురం, భగత్‌సింగ్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో పనులను ఓ వైకాపా నాయకుడి అనుచరుడికి కట్టబెట్టారు. రూ. అయిదు కోట్ల విలువైన పనులు చేసినట్లు చూపించగా.. ఇందులో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.

తాత్కాలిక పనుల పేరుతో చేసిన ఖర్చు

నగర/ పురపాలికలు	పనులు	ఖర్చు మొత్తం (రూ.లక్షల్లో)
నెల్లూరు	14	587.57
ఆత్మకూరు	3	39
కందుకూరు	7	81.10
కావలి	22	633.98
బుచ్చిరెడ్డిపాళెం	3	49.90

- నెల్లూరు నగరంలో వైకాపాకు చెందిన ఓ కీలక ప్రజాప్రతినిధి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అవసరం లేకపోయినా రూ. కోట్ల విలువైన పనులను అప్పగించగా.. వారు చేయకుండానే నిధులు కాజేశారు. అప్పట్లో దీనిపై ప్రశ్నించిన వారిని బెదిరించడం, దాడులు చేయించడం, కేసులు పెడతామనడంతో అటువైపు వెళ్లేందుకే భయపడ్డారు.

- దీనిపై ప్రజారోగ్యశాఖ ఎస్ఈ మోహన్ వివరణ కోరగా.. కాలనీల్లో తాత్కాలిక పనులు చేసిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో తాను లేనన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడి. . లోపాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు.

కాలువ మాటున కన్నీళ్లు

25 వేల ఎకరాల ఆయకట్టుపై నిర్లక్ష్యం

అభివృద్ధికి నోచుకోని బండేపల్లి-దేగపూడి కాలువ

ఈనాడు, నెల్లూరు: సుమారు 25 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే కాలువ అది. ఆ ప్రాంత రైతుల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష. వాటిని నెరవేర్చేలా గత తెదేపా ప్రభుత్వంలోనే అడుగులు పడినా.. అనంతర పరిణామాల్లో సాకారం మాత్రం కాలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు పనులు చేయించకపోగా.. ప్రజాప్రతినిధుల తాజా ఫిర్యాదుతో నోటీసులు ఇచ్చి సరిపెట్టడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదీ బండేపల్లి- దేగపూడి కాలువ పనుల దుస్థితి.

ప్రాజెక్టు: బండేపల్లి-దేగపూడి కాలువ అభివృద్ధి
అంచనా: రూ.26 కోట్లు
అభివృద్ధి చేయాల్సిన పొడవు: 9.27 కి.మీ
ఇప్పటివరకు చేసింది: 5.35కి.మీ (కాలువను తవ్వారు)
పని విలువ: రూ.7.8 కోట్లు
చేయాల్సిన భూసేకరణ: 148 ఎకరాలు
చేసింది: 94
ఇంకా చేయాల్సింది: 40(14 ఎకరాలు డీకేటీ)

11.7 శాతం లెస్‌కు దక్కించుకుని..

మనుబోలు, పొదలకూరు మండలాల్లోని కనుపూరు కాలువ చివరి ఆయకట్టు నీరందించేందుకు కండలేరు కాలువ నుంచి కనుపూరు కాలువకు లింక్ కెనాల్ నిర్మించాలని ఎప్పటి నుంచో ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. వారి ఆకాంక్షను సాకారం చేసేందుకు 2018లో నాటి తెదేపా ప్రభుత్వం రూ. 30 కోట్లు మంజూరు చేసింది. టెండర్లు పిలిచి 2019 ప్రారంభంలో పనులు కూడా మొదలు పెట్టారు. కొంత మేర పనులు జరిగాక.. ఎన్నికలు వచ్చాయి.. వైకాపా అధికారంలోకి వచ్చింది. దాంతో ఆ పనులు ఆగిపోయాయి. రూ. 26 కోట్ల అంచనాతో టెండర్లు పిలవగా.. 11.7 శాతం లెస్‌కు దక్కించుకున్న గుత్తేదారు. . ఈ కాలువపై పలుచోట్ల స్ట్రక్చర్లు నిర్మించాలి. కొన్నిచోట్ల లైనింగ్ చేయాలి. ఇప్పటి వరకు 5.35 కి.మీ. మేర కాలువ తవ్వారు. కాంక్రీట్ పనులు చేయలేదు. గత ప్రభుత్వంలో దీనిపై రాజకీయ జోక్యం పెరగడంతో చాలా కాలం పనులు చేసేందుకు ముందుకు రాలేదు. ప్రస్తుతం అధికారులు చెబుతున్నా.. పనులు ప్రారంభించడం లేదు. అలాగని నోటీసులు ఇచ్చే సాహసం కూడా చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పనులు చేయాలని కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తున్న పక్కా గృహాల లబ్ధిదారులు

గుత్తేదారులపై పోలీసులకు ఫిర్యాదు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పక్కా ఇళ్లు నిర్మించకుండా నిధులు స్వాహా చేసిన గుత్తేదారులపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి గురువారం పోలీసులకు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగిరెడ్డిపల్లి లేఅవుట్‌లో పక్కా ఇళ్ల నిర్మాణాల బాధ్యతలను 2023లో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దేవండ్ల పిచ్చయ్యకు ప్రభుత్వం అప్పగించిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు మంజూరైన నిధులను వారి ఖాతాల్లో వేసుకొని నాసిరకంగా నిర్మించి లబ్ధిదారులను మోసగించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి డీఈఈ, ఏఈలు పీరాన్, షరీఫ్, ఇంజినీరింగ్ సహాయకుడు ఆదితదితరులు పాల్గొన్నారు.

WANTED

We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.

LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No.46, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

మురుగు తటాకం.. రోగాలకు ఆవాసం

వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం గ్రామంలో ఇళ్ల మధ్యలోని నీటి మడుగులో తటాకం పేరుకుపోయింది. మురుగు నీరు చేరి దుర్వాసన వస్తుండటంతో పాటు దోమలు ఉధృతి పెరిగిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని నెలలుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, మండల అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వెంకటాచలం

గుంపుగా వస్తాం.. కనపడితే కరిచేస్తాం

పట్టణంలోని సబ్‌కలెక్టర్ బంగ్లా ఎదుట వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. స్థానికులు వాటిని చూసి బెంబేలెత్తుతున్నారు. అటుగా రాకపోకలు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. వీధికుక్కల సమస్యపై ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

మళ్లీ అదే సమస్య

నెల్లూరు నగరం పొదలకూరురోడ్డులోని వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద మళ్లీ వాల్వ్ లీకేజీ ఏర్పడింది. గతంలోనూ ఇక్కడ ఇదే సమస్య తలెత్తగా సిబ్బంది మరమ్మతులు చేశారు. రోజుల వ్యవధిలోనే లీకేజీ కావడంతో తాగునీరు వృథాగా పోవడమే కాదు.. నీరు కలుషితమవుతోంది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

పెంచలరావు గొప్ప ఉద్యోగ సంఘ నాయకుడు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పెంచలరావు గొప్ప ఉద్యోగ సంఘ నాయకుడని, ఆయన్ని కోల్పోవడం బాధాకరమని పలువురు ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. నెల్లూరులోని ఎన్జీవో హోమ్‌లో గురువారం ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు సంతాప సభ నిర్వహించారు. హంస జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రావు, కమల్‌కిరణ్ నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రెజరర్ శేషగిరిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జలీల్ అహ్మద్, మజహర్, గౌస్ బాషా పాల్గొన్నారు. ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్‌రావు, డీవీ రమణ, ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్ పాల్గొని నివాళులర్పించారు.

మాట్లాడుతున్న ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

14 నుంచి కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో ప్రతిభా పరీక్షను ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆ వర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రవేశ పరీక్షపై గురువారం నెల్లూరు దర్గామిట్ట(?)లోని శ్రీచైతన్య కళాశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు క్యాంపస్‌ల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి రూ.100కోట్ల మేర మెరిట్ స్కాలర్‌షిప్స్ అందజేయనున్నట్లు వివరించారు. శ్రీచైతన్య కళాశాల డీన్ శ్రీరామ్, ప్రిన్సిపల్, కేఎల్ వర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వర్సిటీ ప్రతినిధులు

జల సవ్వడి వినిపించదేమి?

జల్‌జీవన్ పనులు ఒక్కో చోట ఒక్కో కారణంతో నిలిచిపోయాయి. ఏళ్ల తరబడి చేస్తున్నారు. అయినా కొలిక్కి రావడం లేదు. సుదీర్ఘకాలంగా సాగుతుండడంతో ఇప్పటివరకు చేసిన పనులు వృథా అవుతున్నాయి. మరో వైపు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ప్రతి ఇంటికీ రక్షిత నీరు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు నత్తను మరిపిస్తున్నాయి. జిల్లాలో ఈ పథకం ప్రగతిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

–న్యూస్‌టుడే, విడవలూరు, కావలి, గుడ్లూరు, వలేటివారిపాలెం

వీధుల్లో కుళాయిలతో సరి

జల్‌జీవన్ పథకంతో దప్పిక తీరుతుందని బోగోలు మండలంలోని గ్రామాల ప్రజలు ఎంతో ఆశపడ్డారు. రూ.60 లక్షలతో చేపట్టిన పనులు రెండేళ్లుగా నత్తతో పోటీ పడుతున్నాయి. చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి ప్రారంభించడంలో అధికారులు చొరవ చూపడం లేదు. అరవపాలెం, కమ్మపాలెం, ఎరుకలపాలెం శివారులో గతంలో ఉన్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన పథకాలు కూడా మూత పెట్టారు. ఇంటింటికీ కుళాయి బదులు వీధుల అంచుల్లో వేసి మమ అనిపించారు.

బోగోలు: నిరుపయోగంగా సంపు

ట్యాంకు నిర్మించారు.. నీరు మరిచారు

గుడ్లూరు మండలంలోని ఎంఎస్‌ఆర్ కళాశాల కాలనీలో 2024 జూన్‌లో సుమారు రూ.36 లక్షలతో ట్యాంకు నిర్మించారు. ఒక్క రోజు నీరు వదిలి పరీక్షించారు. ఆ తర్వాత నీరు నింపలేదు. దీనిద్వారా కాలనీలోని 150 ఇళ్లు, పక్కనే ఉన్న జగనన్న లేఅవుట్‌లో 100 గృహాలకు నీరు సరఫరా చేయాలని నిర్మాణం చేశారు. ఈట్యాంకు నుంచి మాత్రం నీరు సరఫరా కావడం లేదని ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిరుపయోగంగా ఉన్న జేజేఎం ట్యాంకు

సగం సగం పనులు

కావలి మండలంలో జలజీవన్ మిషన్‌లో గత ప్రభుత్వంలో 116 పనులు మంజూరయ్యాయి. అప్పట్లో 38 మాత్రమే ప్రారంభించారు. ప్రారంభించిన వాటిని కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అనెమడుగులో రూ.18 లక్షలతో చేయాల్సిన ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులు ప్రారంభం కాలేదు. గౌరవరంలో రూ.95 లక్షలతో చేపట్టిన వాటిలో సగం పూర్తయ్యాయి. తుమ్మలపెంట పంచాయతీ చిన్నపట్టపుపాలెంలో రూ.38 లక్షలు, కొత్తసత్రంలో రూ.32 లక్షలతో చేపట్టగా నాలుగో వంతు కూడా కాలేదు.

కావలి మండలం కొత్తసత్రం గ్రామంలో పునాది దశ దాటని సంపు

పర్రె రామచంద్రయ్య స్థానికుడు

ఇంటింటికీ జలం ఏదీ?

ప్రతి ఇంటికీ నీరందించడమే లక్ష్యంగా జలజీవన్ మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. గత వైకాపా పాలనలో పని పూర్తి చేసి బిల్లులు చెల్లించినా కుళాయిల నుంచి చుక్క నీరు రాని దుస్థితి వలేటివారిపాలెం మండలంలోని లింగపాలెంలో నెలకొంది. రూ.50 లక్షలతో గ్రామంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. సీడబ్ల్యూఎస్ పథకానికి అనుసంధానం చేయకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలోని ప్రజలకు బోరు నీరే దిక్కుగా మారింది. వేసవిలో భూగర్భ జలమట్టం పడిపోయి వీటి నుంచి నీరురాకపోతే వీరు పడే కష్టాలు అన్నీఇన్నీ కావు.

మాజీ సైనికుల పిల్లల ఉన్నత విద్యకు ఆర్థికసాయం

నెల్లూరు(కలెక్టరేట్): మాజీ సైనికులు, మాజీ కోస్ట్‌గార్డ్ సిబ్బంది, వారి వితంతువుల పిల్లలకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించేందుకు ఉన్న ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. గురువారం జిల్లా సైనిక సంక్షేమాధికారి జి.హరికృష్ణ ఆధ్వర్యంలో సైనిక్ బోర్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించే మాజీ సైనికుల పిల్లలకు పీఎంఎస్‌ఎస్‌లో భాగంగా బాలురకు నెలకు రూ.2,500, బాలికలకు రూ.3వేలు అందిస్తారన్నారు. నవంబరు 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు శ్యాంప్రసాద్, కళాధర్, రత్నయ్య, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సత్కరిస్తున్న సైనిక్‌బోర్డు సభ్యులు

హౌసింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

నెల్లూరు(బృందావనం), న్యూస్‌టుడే: గృహనిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్‌ను హౌసింగ్ ఉద్యోగులు కోరారు. గురువారం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ఆయన్ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలయ్యేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, గోపీనాథ్, మురళీమోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కడలి పుత్రుల జీవనోపాధికి భరోసా

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, విడవలూరు

మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందించేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. జిల్లాలో వారి కుటుంబాల సంఖ్య నిర్ధారణకు ప్రత్యేక గణనను ప్రారంభించింది. సెంట్రల్ మెరైన్ ఫిషరీస్, సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే ఈ సర్వే వివరాలను సీఎంఎఫ్‌ఆర్‌ఐ రూపొందించిన ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తారు. వీటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల రూపకల్పన, అమలు చేపడుతాయి.

ఇంటింటికి వెళ్లి..

ఈ ప్రక్రియకు ప్రత్యేక బృందాలతో పాటు స్థానికంగా చదువుకున్న మత్స్యకార యువతను నియమించుకుంటారు. ఒక్కొక్కరికి 500 ఇళ్లను కేటాయించి.. కుటుంబానికి రూ.50 చొప్పున చెల్లిస్తారు. వీరు మత్స్యకార గ్రామాలకు వెళ్లి ఆయా ప్రాంతాల స్థితిగతులు, భౌగోళిక అంశాలతో పాటు వారి ఆర్థిక, మౌలిక, విద్య, జీవనోపాధి తదితర అంశాలను పరిశీలించి వివరాలను నమోదు చేస్తారు. వాటిని డిజిటలైజ్ చేసి గ్రామాల వారీగా జాబితా తయారు చేస్తారు. ఈ డేటా ఆధారంగా చర్యలు తీసుకుంటారు. ఈ సర్వే నవంబరు 3 నుంచి డిసెంబరు 18వ తేదీ వరకు జరుగుతుంది.

● జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ శాంతి మాట్లాడుతూ.. ప్రతి పదేళ్లకు ఈ సర్వే చేస్తారని. దీని ఆధారంగా వారికి కావల్సిన సంక్షేమ పథకాలు అమలుకు దోహదపడతాయన్నారు.

జిల్లా వివరాలిలా..	
తీర ప్రాంతం	110 కి.మీ
మండలాలు	9
మత్స్యకార గ్రామాలు	98
మత్స్యకార ఆవాసాలు	70
జనాభా	1.35 లక్షలు

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఫోను నంబరు చెప్పలేదని హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడు కుందా ప్రేమ్‌కుమార్‌ను నెల్లూరుగ్రామీణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వివరాలను స్థానిక ఇన్‌స్పెక్టర్ జి.వేణు వెల్లడించారు. నగరంలోని బీవీ నగర్ నక్కలగుంటకు చెందిన బచ్చు అనిల్ కుమార్, నెల్లూరుగ్రామీణ మండలం ములుమూడికి చెందిన కుందా ప్రేమ్‌కుమార్ స్నేహితులు. సోమవారం రాత్రి ఫోన్ నంబరు చెప్పే విషయమై వివాదం జరిగింది. ప్రేమ్‌కుమార్ అకస్మాత్తుగా తన వద్ద కత్తి తీసుకుని అనిల్‌కుమార్‌పై దాడికి పాల్పడటంతో ఎడమ ఛాతీ కింద, కుడి పక్కన నడుమ పైభాగంలో గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదుతో హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు.

నెల్లూరు వాసి అనుమానాస్పద మృతి

సంగం, న్యూస్‌టుడే: గాంధీజనసంఘం సమీపంలోని కనిగిరి జలాశయం ప్రధాన కాలువలో మృతదేహం, స్కూటీని గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. నెల్లూరులోని వేదాయపాళెం చైతన్యపురి కాలనీకి చెందిన **ఇనుకుర్తి మనోజ్‌కుమార్** (57) ప్రభుత్వ విభాగాల్లో గుత్తేదారుగా ఉన్నారు. సంగం మండల పరిధిలో కాంట్రాక్టు పని పరిశీలనకని గత ఆదివారం.. గతంలో తన కారు డ్రైవరుగా పనిచేసిన మనోజ్‌కుమార్‌తో కలిసి స్కూటీపై వచ్చారు. గాంధీజనసంఘం నుంచి పల్లిపాళేనికి వెళ్లే మార్గంలో తిరిగారు. కాసేపు ఆగి స్కూటీ మీద వస్తానంటూ డ్రైవరును నెల్లూరుకు వెళ్లే బస్సు ఎక్కించారు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ లేదు. భార్య మాధవి, తమ్ముడు మౌనీష్‌కుమార్ ఫోన్ చేసినా పనిచేయలేదు. డ్రైవరు మనోజ్‌కుమార్‌తో వారు మాట్లాడగా తనను బస్సు ఎక్కించినట్లు తెలిపారు. మృతిచెందిన విషయాన్ని పోలీసుల తెలపడంతో వారు వచ్చారు. ఎస్సై పి.రాజేష్ ఆధ్వర్యంలో స్కూటీ, మృతదేహాన్ని కాలువ నుంచి వెలికి తీయించారు. మౌనీష్ ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అందరి సహకారంతో క్రీడాభివృద్ధికి కృషి

నెల్లూరు(క్రీడా విభాగం): సమష్టి సహకారంతో జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు పేర్కొన్నారు. ఆయన ఇటీవల బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గురువారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో శిక్షకుడిగా 12 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించిన అనుభవం ఉందని, 2023 నుంచి ఏసీ మైదానంలో సీనియర్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. డీఎస్‌డీవోగా బాధ్యతలు తీసుకున్నా.. క్రీడాకారులకు శిక్షణ ఇస్తానన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను సత్వరం పూర్తిచేసి ఉపయోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మైదానంలోని క్రీడా సంఘాలకు ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని కోరారు.



12వ వర్ధంతి

మంచికి, మానవత్వానికి, ప్రేమానురాగాలకు మారుపేరైన మా తండ్రి గారు

కీ॥శే॥ గూడల తిరుపతిస్వామి గారు

మమ్ములను వదలి నేటికి 12 సం॥లు గడిచినా వారి జ్ఞాపకాలను తలచుకుంటూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు
గూడల బాబా - ప్రమీల
గూడల సాయిరాం - రమాదేవి
కుమార్తెలు - అల్లుళ్ళు
మందా మంగళగౌరి - శ్రీనివాసులు
బార్లపూడి విజయ - చంద్రశేఖర్
మనుమలు - మనుమరాండ్రు

కీ॥శే॥ గూడల తిరుపతిస్వామి గారు
భుజంగరాయశర్మవీధి, కావలి. మరణం : 7-11-2013

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED

APIIC The Future Is Here

O/o. Zonal Manager, APIIC Ltd., Tirupathi Special Projects Zone, Nellore, SPSR Nellore District -524004.

'e' PROCUREMENT NOTICE

Notice Nos.10,11,12 & 13/ZM/APIIC/NLR/2025-26, Dt:06.11.2025

Tender Notice No.10 : Conducting Preliminary Survey fixing the Boundary pillars and demarcation stones at Auto Nagar West Gudur, Gudur(M), Tirupathi District **ECV Rs.3,89,381/-**

Tender Notice No.11 : Removal and Construction of Damaged Drains opp. to shed Nos 9 to 16, and construction of 1.20x 1.20m Box Culverts at Shed No 9, 8 and another at Plot No 189 in Auto Nagar Phase-I- Nellore, SPSR Nellore District **ECV Rs.12,18,915/-**

Tender Notice No.12 : Construction of 0.60 x 0.60M (L/S) RCC Storm Water drain from Andhra Engineering to Sulab Complex, At Auto Nagar Phase-I, SPSR Nellore District under IALA for the year 2025-26 **ECV Rs.14,25,143/-**

Tender Notice No.13 : Construction of 0.90 x 0.90M (R/S) RCC Storm Water drain from Andhra Engineering to Sulab Complex, At Auto Nagar Phase-I, SPSR Nellore District with IALA funds for the year 2025-26 **ECV Rs.28,31,486/-**

Date of Publication : 07.11.2025 at 05:00 PM
Last date submission of bids : 24.11.2025 upto 3:00 PM.

Sd/- Zonal Manager

The details of tender notice and bid document can be downloaded from website: **https://tender.apeprocurement.gov.in**

Note: Zonal Manager have all the rights to cancel/modify the tender at any time without any notice

ర.భ శాఖలో అధికారులు × సిబ్బంది

● ఆరు రోజులుగా ఆందోళన
● పట్టించుకోని రాష్ట్ర అధికారులు

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

న్యూస్‌టుడే నెల్లూరు(జడ్పీ)

ర.భ శాఖలో బదిలీలు, ఉద్యోగోన్నతుల సమస్య తలెత్తి.. అధికారులు, కొందరు సిబ్బంది మధ్య వివాదం తలెత్తింది. ఆరు రోజులుగా ఎస్ఈ కార్యాలయంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసనకు దిగుతున్నారు. ఇంత జరుగుతున్నా.. రాష్ట్ర స్థాయి అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

సమస్య ఇలా..

అక్టోబరు 31న ఇక్కడ పనిచేసిన ఎస్ఈ గంగాధర ఉద్యోగ విరమణ చేశారు. రెండు రోజుల ముందు నుంచే ఉద్యోగ సంఘాల నాయకులు పలు సమస్యలను తెలిపారు. అందులో ప్రధానమైనవి గ్రేడ్-4 సిబ్బందిలో ఉద్యోగోన్నతులు రాని వారుంటే, అలాంటి సిబ్బందికి ఆటోమేటిక్ అడ్వాన్స్ కింద 6, 12, 18 సంవత్సరాల వారీగా పేస్కేల్ ఇచ్చే అధికారం ఎస్ఈ స్థాయి అధికారులకు ఉందని, ఇందుకు సంబంధించిన దస్త్రంపై సంతకం పెట్టాలని ఉద్యోగ సంఘ నాయకులు పాత ఎస్ఈ గంగాధర దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలిస్తానని, కింది స్థాయి వారి నుంచి దస్త్రాలు రావాల్సి ఉంటుందని చెప్పారు. దాంతో అధికారులు తమ కింది స్థాయి ఉద్యోగుల నుంచి సంతకాలు పెట్టించుకుంటూ డిప్యూటీ ఎస్ఈ వద్దకు తీసుకెళ్లారు. ఆయన జీవో ప్రకారం పరిశీలించి తమ పై అధికారి అయిన ఎస్ఈ నిర్ణయం తీసుకోవాలంటూ రాస్తూ సంతకం పెట్టినట్లు తెలిసింది. ఆ ఎస్ఈ తాను ఉద్యోగ విరమణ చేసే చివరి క్షణాల్లో ఫైల్ రావడంతో సంతకం చేయకనే వెళ్లిపోయారు. ఆ తరువాత ఎస్ఈ బాధ్యతలను డిప్యూటీ ఎస్ఈకే అప్పగించారు. ఈ విషయమై ప్రస్తుతం ఇన్‌ఛార్జి ఎస్ఈ ఇరకాటంలో పడ్డారు. జీవో ప్రకారం పరిశీలిస్తే పేస్కేలు, ఉద్యోగోన్నతుల ఫైల్‌పై నిబంధనల ప్రకారం సంతకాలు పెట్టలేమని, ఈలోగా రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఇన్‌ఛార్జి ఎస్ఈ ఆయన వంతు వాదన వినిపిస్తున్నారు.

కొత్తగా బాధ్యతలు చేపట్టా

రామకృష్ణప్రసాద్, ఇన్‌ఛార్జి ఎస్ఈ

ఇన్‌ఛార్జి ఎస్.ఈగా ఆరురోజుల క్రితం బాధ్యతలు అప్పగించారు. కొన్ని అంశాలు నిబంధనల ప్రకారం లేనందున తదుపరి నిర్ణయం తీసుకోలేకపోతున్నాం. ఉద్యోగ సంఘ నాయకులు మంచి మనసుతో అర్థం చేసుకోవాలి. వారి సమస్యలను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహాతో సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తా.

జీవో ప్రకారమే ఇవ్వమంటున్నాం

శరత్, ఉద్యోగ జేఏసీ నాయకులు

ప్రస్తుతం ఉద్యోగోన్నతుల సమస్యను డిమాండ్ చేయడం లేదు. పేస్కేల్ విషయంలో కొందరు ఉద్యోగులకు న్యాయం జరగడం లేదు. జీవో ప్రకారం అన్ని అర్హతలు ఉంటేనే పేస్కేల్ ఇవ్వండి. శాఖాపరంగా కొందరు అధికారులు తమ హోదాలను అడ్డుగా పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. వారిపై విచారణకు డిమాండ్ చేస్తున్నాం.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

MSME బ్రాంచ్-21228, RVS రెసిడెన్సీ, లక్ష్మీపురం, నెల్లూరు, SPSR నెల్లూరు జిల్లా

అధీకృత అధికారి: కె.అమర్, మొబైల్: 99498 65463, బ్రాంచ్ ఈ-మెయిల్ ఐడి: sbi.21228@sbi.co.in

స్వాధీనం చేసుకున్న బస్సులు యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంక్ నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యంను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమముగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనము చేసుకొని **"యథాతథ స్థితిలో"** ఈ వేలం ద్వారా **తేది.15.11.2025**న అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోను తాలూకా అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఈ క్రింది తెలిపిన వాహనములను ఇ-వేలమునకు బిడ్స్ ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	బస్సుల నెం./ రిజిస్ట్రేషన్ నెం./ మోడల్ వివరాలు	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల	ఈ-వేలం తేది &సమయం
శ్రీమతి కొండపాకు హరిప్రియ, డోర్ నెం.26-2-126, 1వ వీధి, చంద్రమౌళి నగర్, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. లోన్ ఖాతా నెం.: 41325217896	EICHER BUS AP 39 UJ 7520 / 2022	రూ.17,55,675/- + 18% GST ధరావత్తు రూ.1,75,567/- బిడ్ పెంపుదల రూ.10,000/-	తేది. 15.11.2025 మ.12.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు
	EICHER BUS AP 39 UJ 5237 / 2022	రూ.17,55,675/- + 18% GST ధరావత్తు రూ.1,75,567/- బిడ్ పెంపుదల రూ.10,000/-	

నియమ నిబంధనలు : 1) వాహనములు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. 2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 15% శాతాన్ని వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన 75% మొత్తాన్ని విక్రయ తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. ఆసక్తి గల బిడ్డర్లు బిడ్స్‌ను తేది.14.11.2025 లోగా సమర్పించవలెను. 3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. 4) గెలుపొందిన బిడ్డరు వాహనముల రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాలను గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును. 5) వాహనాల పార్కింగ్ యార్డ్ అద్దెను గెలుపొందిన బిడ్డరు తప్పనిసరిగా చెల్లించవలెను. 6) ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి మూడు రోజుల ముందుగా పైన తెలిపిన బ్రౌజర్‌లో https://ebkray.in/baankenet.com నందు లేదా URL: https: //ebkray.in/baankenet.com/eauction-psb/x-login నందు ఎవరికి వారే రిజిస్ట్రేషన్ లేదా నమోదు చేసుకొనవలెను. 7) ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్‌లోని "Buyer / Guide for Login & Registration" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొని చూడవలసినదిగా సూచించడమైనది. 8) అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన URL: https://ebkray.in లేదా baanknet.com నందు వేలం తేదిని పరిశీలించి, యస్‌బిఐ బ్యాంకు ఎంచుకుని, నియమ నిబంధనలు అనుమతించి పాల్గొనవలెను. 9) తదుపరి వివరముల కొరకు 1) బి.వేణు అమిత్ కుమార్, డిప్యూటీ మేనేజర్: మొబైల్: 9885833550, 2) పి.రవీంద్ర రెడ్డి, రిసొల్యూషన్ ఏజెంట్: మొబైల్: 9948226336.

తేది: 05.11.2025, ప్రదేశం: MSME బ్రాంచ్, నెల్లూరు — సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

ఎదురొచ్చిన ప్రమాదం.. 18 మందికి గాయాలు

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా, 16 మంది స్వల్పంగా గాయపడ్డారు. గురువారం ఉలవపాడు సమీపంలో జాతీయరహదారిపై ఈ సంఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం దగదర్తి పర్యటనకు వచ్చిన మంత్రి లోకేశ్‌ను చూడటానికి మండలంలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు ఆటోలో గుడ్లూరు మండలంమోచర్ల వద్దకు వెళ్లారు. అనంతరం తిరిగి గ్రామానికి వెళుతుండగా.. ఉలవపాడు సమీపంలో పెట్రోల్ బంకులో ఆయిల్ కొట్టించుకుని రహదారిపైకి వచ్చిన ఆటోను కారు ఢీకొట్టింది. దీంతో ఆటో నుజ్జునుజ్జు కాగా రావి నూతల బేబీ, లక్ష్మమ్మ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ హరితో సహా మరో తొమ్మిదిమంది మహిళలకు స్వల్పగాయాలయ్యాయి.

● గుంటూరులో కార్యక్రమానికి కారులో బయల్దేరిన నెల్లూరుకు చెందిన షేక్ మస్తాన్‌బాషా, శివశంకర్, వెంకటేశ్వర్లు, మరోఇద్దరు మహిళలతోపాటు, చోదకుడు కరీం స్వల్పంగా గాయపడ్డారు. వీరందరూ ఆర్ఎంపీలుగా తెలిసింది. ఘటనా స్థలాన్ని డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సీఐ అన్వర్‌బాషా ఎస్సై అంకమ్మలు పరిశీలించారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో మొదట ఉలవపాడు ఆసుపత్రికి అక్కడనుంచి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పలువురు కావలిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రిమ్స్‌లో క్షతగాత్రులను పరామర్శించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అంకమ్మ తెలిపారు.



నుజ్జయిన ఆటో, రోడ్డుపై క్షతగాత్రులు

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ.11,566
సవర ధర:	రూ.92,528
వెండి గ్రాము :	రూ.154.80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	122
లేయర్	120
బ్రాయిలర్స్	220
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	244
లేయర్ మాంసం	204

EENADU e Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE OF NAME
I, SAKAMURI ANANDA RAO (Old Name) has changed my name to SAKAMURI ANAND (New Name) S/o Venkataswamy working as Secondary Grade Teacher (SGT), MPP School, Chayappa Nagar, Kodavalur Mandal, SPSR Nellore Distrct. Andhra Pradesh 524316

REAL ESTATE

LAND FOR SALE

మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ 11సెంట్లు 6లక్షలు. 5వ సం॥- 40 సం॥వరకు ఏటా 2-5 లక్షల ఆదాయం. 5ఎకరాల క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్ ✆ 9398621767.

PLOT FOR SALE

వినుకొండ 133 గజాలు ఇంటి స్థలం కేవలం 99,999/- మాత్రమే. (2.75 సెంట్లు) Spot Registration. Contact Number : 7989476799

TO LET

COMMERCIAL

5000Sq.ft Office Space with lift for rent, Padmavathi Green City NH-16, Opp. Balajinagar, (Vishnu Maruti Car) ✆ 9849048366

JOBS

Wanted Sales Executives for Kurnool & Nellore for Mahesh Extruions (P) Ltd., Bellari. Send your Resumes maheshpvcpipes@gmail.com.

లాజిస్టిక్స్ సంస్థనందు పని చేయుటకు హెవీలైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. 5 సం॥ల కనీస అనుభవం కలిగిఉండాలి. జీతం 27,000/-& నివాసవసతి+ భోజనం కలదు. Cont: వాట్సాప్ లేక కాల్‌చేయండి. Cont: ✆ 94400 13262, 94408 29015.

శ్రీ దుర్గ హోటల్ నందు పనిచేయుటకు సప్లయర్, స్టాల్ ప్యాకింగ్, ఫైర్ మెన్ కావలెను. సంప్రదించండి. Contact ✆ 89857 17076, 97013 35689

FACULTY/ TEACHERS

Wanted Teachers Nursery, 1-5 English, VI to X Biology, SS Sadhana School, Nellore. Contact Number 8143000001

ACCOUNTING

ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు అకౌంటెంట్ కావలెను. Tally 3 Years అనుభవం కలిగి ఉండవలెను. Contact ✆ 8985717076, 7981540612

SECURITY GUARDS

నెల్లూరు సిటీ పరిసర ప్రాంతాలలో (వెంకటేశ్వరపురం) మరియు గొలగమూడిలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు 10th ఆపై చదివి, సెక్యూరిటీ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. జీతం: 11,000, 8 hrs డ్యూటీ, 17000, 12 hrs డ్యూటీ, PF, ESI కలదు. బయోడేటాతో నేరుగా Contact Number ✆ 9491109939, 9491479949

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

కందుకూరును ప్రకాశంలో కలపాలని మంత్రి లోకేశ్‌కు వినతి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్‌కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, అయిదు మండలాల తెదేపా అధ్యక్షులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. గురువారం దగదర్తి పర్యటనకు రోడ్డు మార్గాన వచ్చిన మంత్రిని గుడ్లూరు మండలం మోచర్ల వద్ద కలిశారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు.. కందుకూరుకు 120 కి.మీ దూరంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరిగి ప్రకాశంలో కలపడంతో పాటు కందుకూరు రెవెన్యూ డివిజన్‌ను పునరుద్ధరించాలని కోరారు. జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దివిశివరామ్, బెజవాడ ప్రసాద్, మల్లేశ్వరరావు, మదన్, జి.హరిబాబు, పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు మండలంలోని మోచర్ల వద్ద గురువారం ఘన స్వాగతం లభించింది. జిల్లాలోని దగదర్తి పర్యటనకు వస్తున్న మంత్రికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కరచాలనం చేసేందుకు పోటీ పడ్డారు.

కార్యకర్తలకు కరచాలనం చేస్తున్న లోకేశ్

రెవెన్యూ డివిజన్ చేయాలని..

ఉదయగిరి : మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గాన్ని ఉదయగిరి కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని మంత్రి నారా లోకేశ్‌కు ఉదయగిరి అభివృద్ధి ఫోరం ప్రతినిధులు శ్రీరామచంద్రమూర్తి, ఎండీ ఖాజా, శ్రీను వినతిపత్రం అందజేశారు. దగదర్తికి వచ్చిన సందర్భంగా వారు కలిశారు. 100 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలను కలిపి ఒక రెవెన్యూ డివిజన్ చేసేందుకు ఉదయగిరికి అన్ని అర్హతలున్నాయన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి ఆయన ద్వారా మంత్రికి మరో వినతిపత్రం అందజేశారు.

వీఎస్‌యూని గాడిలో పెట్టండి

కావలి : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని గాడిలో పెట్టాలని పలువురు మంత్రి లోకేశ్‌ను కోరారు. ఈమేరకు దగదర్తిలో వినతిపత్రమిచ్చారు. పీజీ తొలి సెమిస్టర్ పరీక్షలు జరిగి 11 నెలలు దాటినా ఇంతవరకు ఫలితాలు వెల్లడి కాలేదన్నారు. 48 సమస్యలపై వినతిపత్రం అందజేశారు. విచారణ చేయిస్తామని వారికి హామీ ఇచ్చారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ఉదయగిరి, న్యూస్‌టుడే : పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈవో వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులను ఆదేశించారు. పట్టణంలోని ఎన్‌బీ పాఠశాలను గురువారం సందర్శించారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసే బోధన చేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని గండిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీఎంకే ట్రస్టు అధినేత, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి వితరణ చేసిన నోటు పుస్తకాలను గురువారం ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, ట్రస్టు ప్రతినిధులు పంపిణీ చేశారు. మరింత సాయం చేస్తామని దాతలు ప్రకటించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు రెడ్‌క్రాస్ సాయం

కందుకూరు పట్టణం : మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న వారికి విప్పగుంటరోడ్డు ఎమ్‌సీ కాంపౌండ్ పక్కన రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గురువారం వంటసామగ్రి, దుప్పట్లు, దోమతెరలు, టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కె.అనూష నిర్వాహకులను అభినందించారు. డాక్టర్ మల్లికార్జున ఇద్దరికి వినికిడి యంత్రాలు అందజేశారు. స్థానిక బ్రాంచ్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ రామాంజనేయులు, డాక్టర్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

దగ్గర దారి నిర్మించేవారేరీ?

న్యూస్‌టుడే, కలిగిరి

దశాబ్దాలు గడుస్తున్నా వివిధ గ్రామాలకు అనువైన రహదారి సౌకర్యం సమకూరడం లేదు. పక్కనే ఉన్న గ్రామాలకు దగ్గర దారులు ఉన్నా.. సక్రమంగా లేకపోవడంతో దూరప్రాంతాల మీదుగా వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని పెద్దపాడు- శిద్ధనకొండూరు గ్రామాల మధ్య మూడు కి.మీ దూరం ఉంది. సరైన రహదారి సౌకర్యం లేదు. ఎన్నో ఏళ్లుగా ఉన్న గ్రావెల్ రహదారి మెరుగుపడలేదు. దీనికిరువైపులా ముళ్ల చెట్లు పెరిగాయి. ఈమార్గంలో రెండు వాగులపై వంతెనలు నిర్మించాల్సి ఉంది. వేసవిలో ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు తిరుగుతుంటాయి. వర్షాల సమయంలో అవి కూడా వెళ్లలేవు. దాంతో ఆయా గ్రామాల ప్రజలు 14 కి.మీ దూరం తిరిగి ప్రయాణం చేస్తున్నారు. పెద్దపాడు- కొత్తూరు గ్రామాల మధ్య 2018లో తారు రోడ్డు నిర్మాణానికి తెదేపా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ సమయంలో పనులు ప్రారంభించి ఆపేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో విస్తరణ చేపట్టి, గ్రావెల్ తోలి తారు వేయకుండా వదిలేశారు. ఇది పూర్తయితే కలిగిరి- సంగం రోడ్డు నుంచి కొత్తూరు మీదుగా కావలి రోడ్డుకు ప్రయాణం దగ్గర మార్గంలో వెళ్లొచ్చు. అలాగే కొత్తూరు నుంచి శిద్ధనకొండూరు- అనంతపురం ప్రధాన రోడ్డును కలిపే లింకు రోడ్డు దారుణంగా తయారైంది.

అధ్వానంగా పెద్దపాడు-శిద్ధనకొండూరు రహదారి

ఈమార్గంలో రెండు అడుగుల గోతులు ఉన్నాయి. వర్షాలొస్తే బైకులు సైతం వెళ్ల లేని పరిస్థితి. మూడు కి.మీ పొడవున్న ఈ రోడ్డును అభివృద్ధి చేస్తే దగ్గర మార్గంలో మండల కేంద్రానికి చేరుకోవచ్చు. శిద్ధనకొండూరు, అనంతపురం, లక్ష్మీపురం, పడమరగుడ్డదొన, తూర్పుగుడ్డదొన, ఎరుకులరెడ్డిపాలెం పంచాయతీలకు రాకపోకలు సాగించేందుకు ఉపయోగంగా ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. మరోవైపు కృష్ణారెడ్డిపాలెం, రాజుపాలెం గ్రామాల నుంచి తెల్లపాడుకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రెండు కి.మీ రోడ్డు ఏర్పాటుచేస్తే రెండు పంచాయతీల ప్రజలకు అనుకూలం. ఈ దారి సరిగా లేనందున ఎనిమిది కి.మీ తిరిగి ప్రయాణం చేస్తున్నారు.

అభివృద్ధి చేస్తే ఇక్కట్లు దూరం

రాజుపాలెం నుంచి మార్తులవారిపాలెం మీదుగా వింజమూరు వెళ్లేందుకు మధ్యలో మూడు కి.మీ రోడ్డు అభివృద్ధి చేస్తే 20 కి.మీ తిరిగి పోవాల్సిన భారం ఆయా గ్రామాల ప్రజలకు తప్పుతుంది. వీర్లగొల్ల నుంచి గంగిరెడ్డిపాలెం వెళ్లేందుకు రెండు కి.మీ దూరం బాగు చేస్తే 14 కి.మీ తిరిగి వెళ్లే ఇబ్బందులు తప్పుతాయి. పోలంపాడు- ఏపినాపి, క్రాకుటూరు, పెదకొండూరు-క్రాకుటూరు గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు మెరుగుపరిస్తే సుదూరం తిరిగి వెళ్లే బాధలు తీరుతాయి. వీటిని అభివృద్ధి చేయాలని ఎన్నో ఏళ్లుగా పాలకులను వేడుకుంటున్నా ప్రయోజనం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మార్గమధ్యంలో వాగు

త్వరలో పూర్తి చేస్తాం..

పెద్దపాడు-కొత్తూరు రోడ్డు త్వరలో పూర్తయ్యేలా చూస్తాం. మిగిలిన రహదారుల అభివృద్ధి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు చేయిస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **రవీంద్ర, ఏఈ పీఆర్**

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80080 73944

సమస్య: మండలంలోని పెదపాడు శ్మశాన వాటికలో కంప చెట్లు ఏపుగా పెరిగాయి. మృతి చెందిన వారిని అక్కడికి తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. - **మనోహర్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతాం. - **మనోహర్, ఏఈ, పంచాయతీరాజ్ - న్యూస్‌టుడే, వరికుంటపాడు**

? మా గ్రామంలోని ప్రధాన వీధిలో మురుగు కాలువ పూడిపోవడంతో దోమలు పెరుగుతున్నాయి. - **ఆనందరావు, గుడ్లూరు**

✓ పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - **నరేశ్, పంచాయతీ కార్యదర్శి, గుడ్లూరు**

? మా గ్రామంలోని ఎస్సీకాలనీలో అంతర్గత రోడ్ల పక్క కాలువలు పూడుకుపోవడంతో నివాసాల ముందు మురుగునీరు నిల్వ కావడంతో దుర్వాసన వస్తుంది. -**తిరుపతి, చామదల**

✓ కాలువల్లో పూడిక తీయిస్తాం. మురుగు నీరు సజావుగా పారేలా చర్యలు తీసుకుంటాం. - **బి.బుజ్జమ్మ, పంచాయతీ కార్యదర్శి, చామదల - జలదంకి, న్యూస్‌టుడే**

? లింగసముద్రం ఎస్టీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. అంధకారంలో ఇబ్బందులు పడుతున్నాం. - **అంకయ్య, గ్రామస్థుడు**

✓ పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, లింగసముద్రం - న్యూస్‌టుడే, లింగసముద్రం**

? పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డు నుంచి పాపిరెడ్డి చెరువుకు కచ్చా కాలువ తవ్వారు. అంతా పూడిపోతుంది. పక్కా కాలువ నిర్మించాలి. - **పి.వెంకటేశ్వర్లు, రైతు, కావలి**

✓ కాలువ నిర్మాణానికి కృషి చేస్తాం. - **జంపాని కిరణ్, ఏఈ, కావలి - కావలి, న్యూస్‌టుడే**

? మా గ్రామంలోని బీసీ కాలనీలో కాలువ పొంగడంతో మురుగునీరు ప్రధాన రోడ్డులోకి వస్తోంది. దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. - **కిరణ్, అల్లూరు**

✓ పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **ఉమామహేశ్వరరావు, కమిషనర్, నగర పంచాయతీ కమిషనర్, అల్లూరు**

వసతిగృహాల్లో పరిశుభ్రత తప్పనిసరి

ఉదయగిరి, న్యూస్‌టుడే : వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏపీఎస్‌డబ్ల్యూఓ రమణారెడ్డి ఆదేశించారు. గ్రామంలోని తన కార్యాలయంలో ఉదయగిరి పరిధిలోని వసతిగృహ సంక్షేమాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వేడి నీరు, తాజా ఆహార పదార్థాలను అందించాలన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. పదోతరగతిలో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మ నిర్భర్ భారత్‌పై ప్రచారం

వింజమూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రచారం చేయాలని భాజపా జిల్లా కార్యదర్శి మారెళ్ల బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని భాజపా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, భాజపా నాయకులు నాగేశ్వరరావు, కొండారెడ్డి, ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి : గ్రామంలోని భాజపా కార్యాలయంలో పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వహించి ప్రతిఒక్కరూ ప్రచారం చేయాలని తీర్మానించారు. అనంతరం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల ఇన్‌ఛార్జి హరిగోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, కార్తీక్, శ్రీరాములు, సూర్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

జలదంకి, న్యూస్‌టుడే: యూరియా కొరత రాకుండా ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేస్తుందని సోమశిల ప్రాజెక్టు ఆయకట్టు కమిటీ వైస్ ఛైర్మన్ పి.మధురెడ్డి పేర్కొన్నారు. గురువారం జలదంకి రైతు సేవా కేంద్రంలో ఏఈవో జి.చరణ్‌తో కలసి రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కె.మాలకొండారెడ్డి, పి.మహేంద్రరెడ్డి, ఎం.నారాయణ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పలుకూరులో గ్రామోత్సవం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలుకూరులో గురువారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. దీక్షాపరులు, గ్రామస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

సిమెంటు రోడ్డు.. మురుగుమయం

మండలంలోని జమ్మలపాలెం సుబ్బమ్మ బావి మీదుగా గ్రామంలోకి వెళ్లే సిమెంట్ రోడ్డు అధ్వానంగా తయారైంది. గతంలో దీన్ని సిమెంట్ రోడ్డుగా మార్చారు. కానీ కాలువలు మరిచారు. దీంతో మురుగునీరు నివాసాల ముందు నిలిచి పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఎంపీడీవో ఎం.బ్రహ్మయ్య మాట్లాడుతూ కాలువలు ఏర్పాటు చేసి మురుగు రోడ్డు మీద చేరకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. - **జలదంకి, న్యూస్‌టుడే**

ఆకట్టుకునేలా !

ఇవి పట్టణంలోని అటవీ రేంజ్ అధికారి కార్యాలయ ఆవరణలో వృక్షసంపదతో రూపొందించిన కుర్చీలు, బల్లల నమూనా. ఇది ఆకర్షణీయంగా ఉంది. అధికారులను కలిసేందుకు వచ్చిన వారు వీటిపైనే ఆశీనులవుతున్నారు. - **కావలి, న్యూస్‌టుడే**

కాలువ సమస్య పరిష్కారం

ఎన్నో ఏళ్లుగా ఇళ్ల ముందు మురుగు సమస్యకు గురువారం విముక్తి కలిగింది. మండలంలోని మర్రిగుంటలో కాలువలు పూడికతో నిండి మురుగునీరు ఎక్కడిదక్కడ నిలిచిపోతుంది. ఈ క్రమంలో సర్పంచి దార్ల గోపి కాలువలు శుభ్రం చేయించే పని ప్రారంభించారు. కొందరు ఫిర్యాదు చేయగా.. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శి మహేంద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పూడిక తీయించారు. - **కొండాపురం, న్యూస్‌టుడే**

వైకుంఠధామం.. కష్టాల నిలయం

పోకూరులోని వైకుంఠధామం ఆవరణలో వర్షపునీరు, ఏపుగా పెరిగిన చిల్లకంప చెట్లతో చిట్టడవిని తలపిస్తోంది. గతంలో ఉపాధి హామీ పథకం కింద రూ.లక్షలు వెచ్చించి ముఖద్వారం, గది తదితర వాటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నిర్వహణ లేకపోవడంతో ఈ దుస్థితి వచ్చింది. ఈవోపీఆర్డీ వెంకటనారాయణను వివరణ కోరగా.. పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తానని తెలిపారు. - **న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

గోతులు పూడ్చినా సంతోషమే !

167 బీజీ జాతీయరహదారిపై ఉన్న 14వ మైలు క్రాస్ రోడ్డు నుంచి అనంతపురం మీదుగా కలిగిరి- సంగం మార్గంలోని పాతనాపురం క్రాస్ రోడ్డుకు చేరుకునే రహదారి గోతులమయంగా మారింది. అనంతపురం నుంచి పరికోట వరకు అధ్వానంగా ఉంది. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **న్యూస్‌టుడే, కలిగిరి**

కంపకర్ర చెట్లు తొలగింపు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: గ్రామంలో 565 జాతీయ రహదారి నుంచి రామదేవులపాడుకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపకర్ర చెట్లు పెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనిపై సోమవారం 'ఈనాడులో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన వెలువడిన కథనానికి పంచాయతీరాజ్ ఏఈ మనోహర్ సర్పంచి కొండిపోగు దిలీప్‌కుమార్‌తో మాట్లాడారు. పొక్లెయిన్‌తో కంపచెట్లను గురువారం తొలగించారు.

నియంత్రిక ఏర్పాటు

స్పందనకు వందనం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో రద్దీగా ఉండే రైల్వే రోడ్డులో కూలిపోయే దశలో ఉన్న నియంత్రిక స్థానంలో కొత్తదాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. గత నెల 22వ తేదీ 'ఈనాడు'లో ప్రచురితమైన 'నియంత్రికలు - మృత్యుఘంటికలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించి ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ వసంతరావు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వింజమూరు : మండలంలోని బొమ్మరాజు చెరువులో గురువారం నాబార్డ్, డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకొని కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ద్వారా అమలయ్యే పథకాల గురించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు మేనేజర్ సీహెచ్‌వీ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ వి.హరీష్, సొసైటీ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, సీఈవో మేకల రమణయ్య, శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కలిగిస్తున్న కళాకారులు

అనుమతి లేకుండా పొగాకు సాగు చేస్తే చర్యలు

కలిగిరి, న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్ పొందిన రైతులు మాత్రమే పొగాకు సాగు చేయాలని, అనుమతి లేకుండా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ హెచ్చరించారు. బోర్డు పరిధిలోని పాతనాపురం, అక్బరాబాద్, కావలిముస్తాపురం, కావలియడవల్లి గ్రామాల్లో పొగాకు నారుమడులను గురువారం పరిశీలించారు. యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నారును బోర్డులో అనుమతించిన రైతులకు మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారుల బృందం తనిఖీ చేస్తుందని, రిజిస్ట్రేషన్ లేకుండా ఎక్కడైనా నారుమడులు పెంచితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో క్షేత్రాధికారి సంతోష్‌కుమార్, సిబ్బంది వి.వెంకటేష్, బి.రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నారుమడులను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

కొత్తపల్లిలో పశువైద్యశిబిరం

కావలి గ్రామీణం : మండలంలోని కొత్తపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో గురువారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి 90 శాతం పైగా ఆడ దూడలను పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో కావలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మల్లారెడ్డి, కావలి ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు కామేశ్వరరావు, వైద్యాధికారి బీవీఆర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

రేపు రూ.5.50 కోట్లతో ప్రసన్నుడి ఆలయంలో పనులకు శంకుస్థాపన

బిట్రగుంట, న్యూస్‌టుడే: కొండబిట్రగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో రూ.5.50 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ నెల 8న శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈక్షేత్రంలో జరుగుతున్న పుష్కరిణి సుందరీకరణ, మహాప్రాకార నిర్మాణ పనులను పర్యవేక్షించారు. దాత అమర ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు చేపట్టబోయే కల్యాణ మండపం, అంకినపల్లి రమేష్‌రెడ్డి, ప్రశాంతి దంపతులు రూ.80 లక్షలతో నిర్మించే తూర్పు మెట్లు, గరుత్మంతుడి విగ్రహ నిర్మాణ ప్రాంతాన్ని ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. దాత బచ్చు వీరాస్వామి, లక్ష్మమ్మ దంపతులు రూ.35 లక్షలతో చేపట్టే కల్యాణ కట్ట సముదాయం, సీజీఎఫ్ నిధులు రూ.23 లక్షలతో నిర్మించే రథశాల ప్రాంతాలను సందర్శించి సూచనలు చేశారు. ఆయన వెంట ఈవో రాధాకృష్ణ, జిల్లా సహాయ స్థపతి సురేంద్ర, బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్, తెదేపా నాయకులు కె.మధుబాబునాయుడు, రవికుమార్‌చౌదరి, రాయి విజయ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

విత్తనశుద్ధితో అధిక ప్రయోజనాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పంటలు సాగు చేసే రైతులు విత్తన శుద్ధి చేస్తే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఏఆర్ఎస్ పొదలకూరు శాస్త్రవేత్త సురేఖాదేవి పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి అధ్యక్షతన గురువారం ఉదయగిరి వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ప్రోగ్రెస్ ఛాంపియన్ రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల సాగుకు ముందు మట్టి పరీక్షలు చేసి అందుకనుగుణంగా అనువైన పంటలు సాగు చేయాలన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వేయాలన్నారు. ప్రభుత్వ రాయితీ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో రామ్మోహన్, ఉద్యాన అధికారిణి జయశ్రీ, ఏవోలు విజయభాస్కర్, సునీల్, మదన్‌మోహన్, కవిత, ఏఈవో సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త సురేఖాదేవి

తెదేపా నాయకుల సేవా కార్యక్రమాలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోదరుడు, నియోజకవర్గ తెదేపా నాయకుడు కాకర్ల సునీల్ జన్మదిన వేడుకలను గురువారం ఉదయగిరిలో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెదేపా కన్వీనరు బయ్యన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు కాకర్ల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు రాజావీధిలోని సాయిబాబా మందిరంలో గురువారం శ్రీసత్యనారాయణస్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. పూజారి వేదగిరి నరసింహాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మందిర పెద్దలు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

వ్రతంలో పాల్గొన్న మహిళలు

ట్రాక్టరు బోల్తా.. తప్పిన ప్రమాదం

గుడ్లూరు, న్యూస్‌టుడే: బస్సును తప్పించే క్రమంలో ట్రాక్టరు బోల్తా పడిన సంఘటన ఇది. స్థానికుల వివరాల ప్రకారం గురువారం రాత్రి గుడ్లూరు నుంచి కావలి వెళుతున్న ట్రాక్టరు మండలంలోని చెమిడిదిపాడు ఎలికేరు వద్ద ఎదురుగా వస్తున్న బస్సును తప్పించే క్రమంలో పక్కకు తిప్పడంతో అదుపుతప్పి బోల్తాపడింది. చోదకుడు ఎగిరిదూకడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వెంటనే బస్సును ఆపిన ప్రయాణికులు పరిశీలించారు. ఎవరికీ గాయాలు కాలేదు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ట్రంకురోడ్డులో ఓ హోటల్‌లో పని చేస్తున్న యువతి అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆమెది బోగోలు మండలంలోని ఓ గ్రామమని పోలీసులు తెలిపారు. గురువారం యువతి తల్లి ఫిర్యాదు చేయగా.. కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

రైలు నుంచి పడి తమిళనాడు వాసి మృతి

కావలి, న్యూస్‌టుడే: రైలులో నుంచి జారిపడి తమిళనాడుకు చెందిన యువకుడు శంకర్ (29) అనే యువకుడు దుర్మరణం చెందారు. గురువారం తాడేపల్లిగూడెం నుంచి తమిళనాడులోని తన సొంత ఊరికి వెళుతున్నారు. కావలి ప్రాంతంలోకి వచ్చాక రైలులో నుంచి జారిపడిపోయాడు. ఇతను గోదావరి జిల్లాలో వరి కోత మిషన్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు జీఆర్పీ ఎస్సై వెంకటరావు తెలిపారు.

ఆటోలు ఢీ.. బాలుడికి గాయాలు

సీతారామపురం, న్యూస్‌టుడే : జాతీయరహదారిపై ఆటోలు ఢీకొన్న ఘటనలో బాలుడికి గాయాలైన సంఘటన సీతారామపురం సమీపంలో గురువారం రాత్రి 167బి జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీలోని నారాయణప్పపేట నుంచి పాలక్యాన్లతో సీతారామపురానికి ఆటో వెళుతోంది. ఇదేమార్గంలో వెనుకగా వస్తున్న మరో ఆటో ఢీకొట్టింది. దీంతో పాల ఆటోలో ఉన్న బాలుడు తలారి విజయ్‌కుమార్‌కు కాలు విరగ్గా.. 108 వాహనంలో ఉదయగిరికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు పంపించారు. పోలీసులు రెండు ఆటోలను పోలీసు స్టేషన్‌కు తరలించారు.

నిరుపేద బిడ్డలు.. ఆటల్లో రత్నాలు



వాలీబాల్‌లో సాధన చేస్తున్న విద్యార్థులు

కావలి, న్యూస్‌టుడే

పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణిస్తున్నారు. పాఠశాల నుంచి జాతీయ స్థాయి వరకు పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చూపుతున్నారు. పోటీల్లో విజేతలుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. కావలికి గుర్తింపు తీసుకొస్తున్నారు. వీరిని ఉన్నత క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఫిజికల్ డైరెక్టర్ చిరంజీవి కృషి చేస్తున్నారు.

తండ్రి లేకున్నా..

పట్టణంలోని అంబేడ్కర్ నగర్ ఎస్సీ కాలనీకి చెందిన పదో తరగతి విద్యార్థి **పచ్చా హర్షవర్ధన్** తండ్రి క్యాన్సర్‌తో గత ఏడాది మృతి చెందారు. అప్పటినుంచి అతని తల్లి తిరుపతమ్మ భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తూ కుమారుడ్ని చదివిస్తున్నారు. ఆ బాలుడి దీనస్థితిని చూసి పీడీ చిరంజీవి చేరదీశారు. అతనికి అవసరమైన ఖర్చులు భరిస్తూ క్రీడాకారుడిగా తీర్చిదిద్దుతున్నారు. దీంతో ఆటల్లో ఆరితేరాడు. పోటీల్లో సత్తా చాటుతున్నాడు. ఇతను ఇటీవల జరిగిన పోటీల్లో జిల్లా స్థాయిలో లాంగ్ జంప్‌లో ప్రథమం, హైజంప్‌లో ద్వితీయ స్థానాల్లో నిలిచాడు. గత ఏడాది జిల్లా స్థాయిలో లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం సాధించాడు.

కుటుంబానికి భారం కాకుండా

పట్టణంలో పాతూరుకు చెందిన **లక్కిపోగు విశ్వక్** పదో తరగతి చదువుతూ క్రీడా పోటీల్లో జాతీయస్థాయి వరకు ప్రతిభ చూపుతున్నాడు. తల్లిదండ్రులు మాధవి, రమేశ్ కూలీలు. పేదరికంతో ఖాళీ సమయాల్లో కేటరింగ్ పనులకు వెళుతూ చదువుకుంటున్నాడు. గత ఏడాది నరసరావుపేటలో ఫ్లోర్‌బాల్ నేషనల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచాడు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లోనూ ద్వితీయస్థానం దక్కించుకున్నాడు. షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమస్థానం, వాలీబాల్‌లో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు.



కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

బుచ్చిలో ఏసీబీ దాడుల కలకలం?

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి..! గురువారం మధ్యాహ్నం ఇద్దరు అధికారులు కార్యాలయంలోకి వచ్చారు. బయట అనుమానాస్పదంగా కొందరు తిరుగుతున్నారు. కార్యాలయం లోపల ఉనన రైటర్లు, మధ్యవర్తులపై నిఘా పెట్టారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరిగిన నేపథ్యంలో అక్కడ ఉన్న కొందరు ముందుగానే అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎలాంటి లావాదేవీలు జరగకపోవడంతో అధికారులు వెనుదిరిగినట్లు సమాచారం. దీనిపై సబ్ రిజిస్ట్రార్ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ.. విజిలెన్స్ అధికారులు వచ్చి వారికి అవసరమైన వ్యక్తిగత సమాచారం తీసుకున్నారన్నారు. ఏసీబీ దాడులు జరగలేదని పేర్కొన్నారు.

వసతి గృహాల్లో మెరుగైన వసతులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించామని, సిబ్బంది అందుబాటులో ఉండాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి అన్నారు. గురువారం బుచ్చిలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో పిల్లలు అల్పాహారం తీసుకునే సమయంలో పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇక్కడ రూ.20 లక్షలకు పైగా వెచ్చించి వసతులు కల్పించామన్నారు. పిల్లలను ఎలా చదివిస్తున్నారని ఆరా తీశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు మండలం విరువూరు సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు భారీగా గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - రవీంద్ర, స్థానికుడు

సమాధానం : పరిశీలించి గుంతలు పూడుస్తాం. - శ్రీనివాసులు, ఆ.భ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని బి.చెర్లోపల్లిలో పలు విద్యుత్తు దీపాలు నెల రోజులుగా వెలగడం లేదు. - సతీష్, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - నరసింహారావు, ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచాయతీ రావూరివారి కండ్రిగ ప్రాథమిక పాఠశాల సమీపంలో పేడదిబ్బల మధ్య నీటి కుళాయి ఉంది. -సుజాతమ్మ, స్థానికురాలు

✓ పరిశీలించి కుళాయి వద్ద వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - లక్ష్మీనారాయణ డిప్యూటీ ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం వరకవిపూడి నుంచి అనంతపురం గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. - సుధాకర్

✓ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాం. మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? అనంతసాగరం మండలం సోమశిల హిల్ కాలనీలోని పలు వీధుల్లో ముళ్ల చెట్లు పెరిగి అధ్వానంగా ఉంది. - నాగయ్య, గ్రామస్థుడు

✓ తొలగింపునకు చర్యలు చేపడతాం. - తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని గుళ్లమిట్ట ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. - వెంకటేశ్వర్లు

✓ పరిశీలించి కొత్తవి వేయిస్తాం. - ప్రకాశ్‌రావు, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండల పరిధిలోని పడమటిపాళేనికి వెళ్లే రహదారిలో గండవరపు కాలువపై కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. - సురేశ్, గ్రామస్థుడు

✓ మరమ్మతులకు చర్యలు చేపడతాం. -వినయ్‌కుమార్, జలవనరుల శాఖ ఏఈ

దివ్యాంగుల ప్రతిభను వెలికితీద్దాం

ఉపకరణాలు అందజేస్తున్న అధికారులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: కృత్రిమ అవయవాలతో దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపడడంతో పాటు స్వతంత్రంగా మారి సమాజంలో వారికి తగిన గుర్తింపు పొందుతారని పారా అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి యాదగిరి తెలిపారు. సీఆర్సీలో గురువారం జరిగిన అంతర్జాతీయ ప్రొసెటిక్స్, ఆర్థోటిక్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. యాదగిరి మాట్లాడుతూ... దివ్యాంగులకు మెరుగైన చికిత్సలు, సేవలందిస్తున్నారని తెలిపారు. సీఆర్సీ సంచాలకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ... దివ్యాంగులకు పలు అంశాల్లో శిక్షణ ఇస్తూ.. వారిలోని ప్రతిభను వెలికితీసి వారు సకలాంగులతో సమానంగా రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పలువురికి ఉపకరణాలు అందజేశారు.

పెండింగ్ కేసుల్లో జాప్యం తగదు

పోలీసు స్టేషన్‌లో పరిశీలిస్తున్న ఎస్పీ అజిత

కోవూరు, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల్లో జాప్యం తగదని, త్వరగా పరిష్కరించాలని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. కోవూరు పట్టణ పోలీసు స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల నమోదైన కేసులు, వాటి పురోగతితో పాటు జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. వివాదాలకు తావివ్వకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పలు దస్త్రాలు పరిశీలించారు. ఆమె వెంట సీఐ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పర్యవేక్షణ లోపం.. సేవలు నామమాత్రం

■ న్యూస్‌టుడే, కలువాయి, విడవలూరు

జిల్లాకు మారుమూల ప్రాంతాల్లోని కలువాయి, కుల్లూరు, సైదాపురం, వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు అధ్వానంగా ఉన్నాయి.. డివిజన్, జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోగులు నరకయాతన పడుతున్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉన్నా ఎక్కడా జరగడం లేదు.. ఉపకేంద్రాలు తెరవడం లేదు.. కొన్ని చోట్ల తీసినా సిబ్బంది ఉండటం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదు. ● మహిళల ఆరోగ్య స్థితులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యసేవలందించి కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని పీహెచ్‌సీల పరిధిలోని సచివాలయాల్లో సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇనమడుగు, జొన్నవాడ, రామతీర్థం, విడవలూరు, కొడవలూరు, గండవరం, మైపాడు, జగదేవిపేట, ఇస్కపాళెం, కసుమూరు, మనుబోలు, తోటపల్లిగూడూరు, వరిగొండ, పొదలకూరు పీహెచ్‌సీల్లో మహిళలందరికీ చేయాల్సి ఉన్నా 30 శాతం కూడా మించలేదంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది.

కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

● కలువాయి పరిధిలో ఎనిమిది శిబిరాలు నిర్వహించగా 900 మందికి వైద్య పరీక్షలు చేశారు. కుల్లూరు పరిధిలో ఎనిమిది శిబిరాలు నిర్వహించగా 1006 మందికి వైద్య పరీక్షలు చేశారు. కలువాయి మండలంలో 18 నుంచి 45 సంవత్సరాలు ఉన్న మహిళలు 11,150 మంది ఉండగా అందులో 1800 మందికి మాత్రమే వైద్య సేవలందించారు. క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది మహిళలకు సరిగా అవగాహన కల్పించలేదనే విమర్శలున్నాయి.

● పది రోజుల క్రితం జిల్లా వైద్యాధికారిణి కలువాయి మండలంలో రెండు పీహెచ్‌సీలను సందర్శించి విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, చర్యలు తీసుకుంటామని చెప్పినా ఎలాంటి మార్పు లేదు. ఉన్నతాధికారులు తరచూ తనిఖీలు చేస్తూ పీహెచ్‌సీల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పునరావృతమైతే చర్యలు తప్పవు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సామగ్రి బయటకు తీసుకెళ్లడంపై గురువారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎస్వీ నాయక్ విచారణ చేపట్టారు. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు ఉన్న చోట సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతమైతే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోండి

మనుబోలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా ప్రభుత్వం అందిస్తున్న సాయం నేతన్నలకు అందలేదని ఆ సంఘం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో మగ్గం గుంతల్లోకి నీరు చేరి ఉపాధి కోల్పోయారని తెలిపారు. వారికి ప్రభుత్వం 50 కిలోల బియ్యం, నిత్యావసరాలను మనుబోలు, చెర్లోపల్లిలో మినహా అన్ని గ్రామాల్లో పంపిణీ చేశారని పేర్కొన్నారు. నాయకులు దేవదానం, మురళి, శేషయ్య, శ్రీహరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పాలనలో దేశ ప్రగతి

అనుమసముద్రంపేట, ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తోందని భాజపా రాష్ట్ర నాయకురాలు విజయలక్ష్మీ అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులుగా వీరబ్రహ్మాన్ని ఎన్నుకున్నారు. ప్రతి ఒక్కరూ విదేశీ వస్తువుల బదులుగా స్వదేశీ వస్తువులు వినియోగించాలని భాజపా ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు కైలాసం శ్రీనివాసులు అన్నారు. నాయకులు, కార్యకర్తలతో పలువురికి అవగాహన కల్పించారు.

మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవకతవకలపై విచారణ

సైదాపురం, న్యూస్‌టుడే: మండలంలోని రామసాగరంలో 2016-17 సంవత్సరంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదు మేరకు విచారిస్తున్నామని డీఈ రామకృష్ణ తెలిపారు. సైదాపురం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అప్పట్లో జరిగిన నిర్మాణాలకు సంబంధించిన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర జలశక్తి అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు విచారిస్తున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించరూ

కోవూరు పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డు నుంచి పంచాయతీ కార్యాలయం వెళ్లే మార్గంలో అభయాంజనేయ స్వామి ఆలయ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా ఉంది. నిత్యం భక్తులు వచ్చే ప్రాంతంలో వాటిని తొలగించి శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

రాజ గోపురం.. వెలుగుల ఛత్రం

కార్తిక పౌర్ణమి సందర్భంగా సంగంలోని కామాక్షి దేవి సమేత సంగమేశ్వరాలయంలో బుధవారం రాత్రి బాణసంచా కాల్చిన సందర్భంలో రాజగోపురంపై వెండి వెలుగులు ఛత్రం మాదిరిగా ఆవరించడంతో భక్తులను కనువిందు చేసింది. –న్యూస్‌టుడే, సంగం

వేగ నిరోధకాలతోనే ప్రమాదాలకు చెక్..!

పొదలకూరు మండలం నందివాయ గ్రామం ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న భారీ మలుపుతో ప్రమాదం పొంచి ఉంది. అమ్మవారిపాలెం, నావూరు, చెన్నారెడ్డిపల్లి, బత్తులపల్లి, భోగసముద్రం గ్రామాల మధ్య వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పాఠశాలకు వెళ్లొచ్చే సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

దుర్గంధమయం

కోవూరు మండలం ఇనమడుగు కూడలిలో ఇటీవల మురుగు కాలువలు నిర్మించారు. చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు నీరు ముందుకెళ్లక పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడిక తీయించాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

వెంకటాచలం బ్రాంచ్

డి.నెం.ఎ-2-51, జియన్‌టి రోడ్డు, వెంకటాచలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524320.

లాకరు నోటీసు

ఈ క్రింది తెలుపబడిన వ్యక్తి మా బ్రాంచి నందు లాకరు సౌకర్యము వినియోగించుకుని అద్దె బకాయిలు చెల్లించలేదు మరియు పలుమార్లు ఇచ్చిన నోటీసులకు స్పందించలేదు. మీరు చిరునామాలో లేనందున తపాలా శాఖ వారిచే బ్యాంకునకు తిరిగి వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేదీ.07.02.2026 లోపు అద్దె బకాయిలు చెల్లించి తగు రశీదు పొందవలెను. లేనిచో, బ్యాంకు వారు అట్టి లాకర్లను పగులకొట్టి (Break Open) బ్యాంకు బకాయిలు మరియు బ్రేక్ ఓపెన్ ఛార్జీలు నిమిత్తము తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

లాకర్ నెం.	లాకర్ అద్దెదారు పేరు & చిరునామా	బకాయి మొత్తం తేది.05-11-2025 నాటికి
1340AX0026	శ్రీ రాజేంద్ర బాబు దబ్బుగుంట, తండ్రి : దబ్బుగుంట కొండయ్య, వెంకటాచలం, నెల్లూరు-524320	రూ.11,351/-

తేది : 07.11.2025 సం/-అధీకృత అధికారి,

ప్రదేశం : నెల్లూరు బ్యాంక్ ఆఫ్ బరోడా, వెంకటాచలం బ్రాంచ్

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించండి

కొడవలూరు : పీజీఆర్ఎస్ వినతులు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఎస్‌డీవో వసుమతి తెలిపారు. కొడవలూరు మండల పరిషత్తు సమావేశ మందిరంలో గురువారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలు విని సామరస్యంగా పరిష్కరించాలన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

ముత్తుకూరు : విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండి..కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను చేరతారని ముత్తుకూరు ఎస్సై ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆవాజ్ డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ముత్తుకూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అనంతసాగరం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వివరాల మేరకు అక్టోబర్ 29వ తేదీ ప్రొద్దుటూరుకు చెందిన ఓ కుటుంబం వివాహ నిమిత్తం కారులో పెంచలకోన క్షేత్రానికి బయలుదేరారు. అనంతసాగరం మండలం ఉప్పలపాడు జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్నారు. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మస్తాన్ బాషా(24)ను తిరుపతిలోని రుయా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పాత కక్షల నేపథ్యంలో దాడి

పొదలకూరు: సత్యనారాయణ లేఅవుట్‌కు చెందిన గిరిబాబును ఆయన బావ శ్రీనివాసులు పాతకక్షలతో గురువారం రాయితో దాడి చేయగా గాయాలయ్యాయని ఎస్సై హనీఫ్ తెలిపారు. ఆసుపత్రిలో చేర్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంగంలో జ్వాలాతోరణ ఉత్సవం

సంగం, న్యూస్‌టుడే: కార్తిక పౌర్ణమి సందర్భంగా సంగంలో జ్వాలాతోరణ ఉత్సవం వైభవంగా జరిగింది. అభయాంజనేయస్వామి ఆలయం వద్ద కార్యక్రమం జరగగా.. అగ్నికి ఆహుతైన ఎండు గ్రాసాన్ని భక్తులు ప్రసాదంగా స్వీకరించారు.

పెంచలకోన రహదారిని బాగుచేయాలంటూ ఫిర్యాదు

చేజర్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనకు వెళ్లే రహదారి అధ్వాన స్థితికి చేరిందంటూ ఇటీవల వర్షాలకు సమస్య మరింత తీవ్రమైందని దాచూరుకు చెందిన యువకులు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఆదూరుపల్లి నుంచి 32 కి.మీ నిడివి ఉన్న ఈ మార్గంలో 15 కి.మీ దూరం బాగా దెబ్బతిందంటూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

తెలుగు భాష, సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాసరావు

వెంకటాచలం, న్యూస్‌టుడే: తెలుగు భాష, సంస్కృతి విశాలమైనవని.. అందులోని విలువైన అంశాలను వెలికితీసి భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో 'తెలుగు భాష పరిరక్షణ- పరిశోధన, పరివ్యాప్తి' అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు గురువారం ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న వీసీ మాట్లాడుతూ... కేవలం అక్షరాల పరిరక్షణ కాదని, భాషలోని ఆత్మను, సంస్కృతిని కాపాడాలన్నారు. విద్యార్థులు, పరిశోధకులు భాషాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో భాష పరిణామం, సాంకేతికత, సాహిత్య వైవిధ్యం, ప్రజా సంస్కృతి, బోధనలో సవాళ్లు వంటి అంశాలపై చర్చించారు. దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం జిల్లా కార్యదర్శి పూర్ణచందు, ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్ర సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్, పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

CANCER AWARENESS DAY

SheSafe Breast & Piles Clinic

ADVANCED LASER CENTER

పైల్స్ ఫిజర్ ఫిస్టులా బ్రెస్ట్ డిసీజస్

లేజర్ ట్రీట్‌మెంట్‌తో ఒకే ఒక్క రోజులో పరిష్కారం మన నెల్లూరులో

డా॥ శైలజ ఏకాంబరం M.B.B.S., M.S (Gen Surgery). Consultant Surgeon & Coloproctologist

VRC సెంటర్, నెల్లూరు. 9666888980

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేలా కృషి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలని ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు డివిజన్ స్థాయిలో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో రఫీఖాన్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

అనంతసాగరం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు మొలక శాతం నిర్ధారించుకుని శుద్ధిచేసిన విత్తనాలను చల్లుకోవాలని మండల వ్యవసాయాధికారి శైలజా కుమారి సూచించారు. గురువారం మండల పరిధిలోని సోమశిల, పడమటి కంభంపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణవేణి, వీఏఏలు జ్యోత్స్న, వెంకట సుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.

భాజపా సీనియర్ నాయకుడి మృతికి నివాళి

ఎమ్మెల్యే సోమిరెడ్డితో పాటు భాజపా నాయకులు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: తోటపల్లిగూడూరు మండలం నరుకూరులో భాజపా సీనియర్ నాయకులు అన్నం శ్రీనివాసులు గుండెపోటుతో గురువారం మృతి చెందారు. ఆయన భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1994 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం ఆయన సతీమణి ప్రస్తుతం నరుకూరు సర్పంచిగా ఉన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, సురేంద్ర, ఆంజనేయరెడ్డి తదితరులు ఆయన నివాసంలో శ్రీనివాసులు మృతదేహానికి నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ముదివర్తిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17, 14, విభాగాల్లో బేస్ బాల్, రన్నింగ్, జావెలిన్‌త్రో పోటీల్లో చరిత, హరవర్ధన్, సాబిక్ అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయుడు సదానందరావు అన్నారు. వీరంతా త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి పాల్గొంటారన్నారు. గురువారం ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : ఆఫీస్ నెం. 123, అంగప్ప నైకిన్ వీధి, చెన్నై - 600 001

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : నెం. 3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. Website: www.shriramcity.in

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) తుమ్మల రాజేష్, తండ్రి : వెంకటేశ్వర్లు, ... ఇందుకూరుపేట (మం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524313. ...	30-09-2021 / Rs. 8,00,000/-	21-10-2025 / రూ. 24,51,222/-

ప్రదేశం : నెల్లూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

రోడ్లు అధ్వానం.. నిలిచిన బస్సు సేవలు

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి మెట్ట ప్రాంతంలోని పొదలకూరు, సైదాపురం, రాపూరు, కలువాయి, మర్రిపాడు మండలాల్లో అంతర్గత రోడ్లు దారుణంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఛిద్రమయ్యాయి.

న్యూస్‌టుడే, మర్రిపాడు

మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం సెంటర్ నుంచి కంపసముద్రం, బ్రాహ్మణపల్లి వెళ్లే రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడి, రాళ్లు తేలాయి. తారు ఆనవాళ్లు లేకుండా పోయినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ నుంచి ఉదయగిరి వెళ్లే రెండు బస్సులు బ్రాహ్మణపల్లి, కంపసముద్రం మీదుగా రాకపోకలు సాగించేవి. ప్రజలు, విద్యార్థులకు రవాణా సౌకర్యం సులువుగా ఉండేది. ప్రస్తుతం రహదారి అధ్వానంగా ఉండడంతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో వివిధ పనులపై బయటకెళ్లే ప్రజలు, పాఠశాలలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి, బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

గుంతలు పడి రాళ్లు తేలిన రోడ్డు

ఎట్టకేలకు తొలగించారు

స్పందనకు వందనం

కోవూరు పంచాయతీ రైల్వే కూడలి పరిసరాల్లో విద్యుత్తు నియంత్రిక, స్తంభాలకు తీగజాతి మొక్కలను డిస్కం అధికారులు గురువారం తొలగించారు. స్తంభాలకు పిచ్చిమొక్కలు అల్లుకొని తరచూ అంతరాయం ఏర్పడుతుండడంతో 5న 'ఈనాడు'లో 'విద్యుత్తు సరఫరాకు అంతరాయం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. అధికారులు పిచ్చి మొక్కలు తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని చిల్డ్రన్స్‌పార్క్ రాంజీనగర్ మూడో వీధిలో ఆర్‌జే4పీ2-1 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. 15 రోజులుగా చీకటి నెలకొంది. – శ్రీనివాస్, స్థానికుడు

? నగరంలోని ఏకేనగర్ గాయత్రినగర్ 4వ వీధి శ్రీ యశస్వి సాయి నివాస్ హౌస్ ఎదురుగా జీఎన్6/బీ4-2 స్తంభానికి విద్యుత్తు దీపం వెలగడం లేదు. – చంద్రయ్య, విశ్రాంత ఉద్యోగి

సమాధానం: విద్యుద్దీపాల్ని ఏర్పాటు చేస్తాం. – ముజాహిద్దీన్, నగరపాలక సంస్థ డీఈ

? ఇస్కాన్‌సిటీ అయిదో వీధిలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్లలోకి వచ్చి వస్తువులను తీసుకెళుతున్నాయి. చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. – సుబ్బయ్యగౌడ్, స్థానికుడు

✓ కోతులను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

-న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ, నవాబుపేట)

ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం దృష్టి

నెల్లూరు(నగరపాలకసంస్థ) : స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం దృష్టి సారించిందని మెప్మా పీడీ లీలారాణి తెలిపారు. గురువారం మెప్మా కార్యాలయంలోని ఛాంబరులో హెచ్‌ఆర్‌పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖి సురక్ష పథకం ద్వారా సంఘాల్లో 35 ఏళ్లు పైబడిన సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు.

వేడుకగా సత్యదేవుని వ్రతం

వ్రతంలో పాల్గొన్న దంపతులు. పర్యవేక్షిస్తున్న దీపా వెంకట్

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం సామూహిక సత్యదేవుని వ్రతం నిర్వహించారు. అన్నవరం రత్నగిరి కొండ నుంచి శ్రీసత్యనారాయణస్వామి ఉత్సవమూర్తులతో పాటు ప్రత్యేక బృందం ఇక్కడకు చేరుకుంది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన దాదాపుగా 150 మంది గిరిజన దంపతులు మొదట వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం ఇతర దంపతులు వ్రతంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను స్వర్ణభారత్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ పర్యవేక్షించారు. ఆనం శుభకర్‌రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్ర రెడ్డి దంపతులు, పలువురు ప్రముఖులు స్వయంగా వ్రతాన్ని నిర్వహించారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వెన్నెల, బయ్యా మల్లిక, జయప్రద, సరిత, వ్యాసప్రసాద్, జయరాం, సత్య నాగేశ్వరరావు, హర్షవర్ధన్, మధుసూదన్‌రెడ్డి, కామేశ్వరరావు, శ్రీనివాసులు, మనోహర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

లక్ష మందే లక్ష్యం

పురమిత్ర యాప్ డౌన్‌లోడ్‌కు నగరపాలక సంస్థ చర్యలు

విద్యార్థులతో యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్న ఉద్యోగులు

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ప్రజల సమస్యలను సులువుగా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. నగరంలో ప్రజారోగ్యం, నీటి సరఫరా, ఇంజినీరింగ్ ఇలా అన్ని విభాగాలకు చెందిన సేవలకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండానే పరిష్కరించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఇప్పటి వరకు అధికారులు యాప్‌ను పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఆదేశాలు జారీ చేయడంతో నగరపాలకసంస్థ, వారు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ వెళ్లి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, అవగాహన కల్పిస్తున్నారు.

పలు సమస్యలు పరిష్కారం

పురమిత్ర యాప్ ద్వారా పలు సేవలను ఆన్‌లైన్ చేయడంతో పాటు రాయితీలు కూడా నేరుగా లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటోంది. ఇంటి, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నులు చెల్లించవచ్చు. ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకునేందుకు సమర్పించాల్సిన పత్రాలు, ఇతర వివరాలను తెలుసుకోవచ్చు. జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు పొందవచ్చు. పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు తదితర సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చు.

ఫొటో తీసి పంపితే..

నగరంలో 1.50 లక్షల గృహాలు ఉన్నాయి. వాటిలో లక్ష మందికైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని నగరపాలకసంస్థ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. సమస్యను ఫోన్‌లో ఫొటో తీసి యాప్‌లో నిక్షిప్తం చేస్తే చాలు సంబంధిత అధికారులకు వెళ్తుంది. నిబ్బంది సాయంతో క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కరిస్తారు. ఫొటో తీయలేని సందర్భంలో చెబితే చాట్‌బాట్ ద్వారా వాయిస్ మెసేజ్ చేయవచ్చు.

సకాలంలో ఫిర్యాదులకు పరిష్కారం

పురమిత్ర యాప్ ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. యాప్‌ను వినియోగించుకోవాలి. వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

– వైవో నందన్, నగరపాలకసంస్థ కమిషనర్

పూర్తిస్థాయిలో అందని తుపాను సాయం

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: నిజమైన మగ్గం కలిగిన చేనేత కార్మికులకు తుపాను సాయం అందించాలని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ డిమాండ్ చేశారు. జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యంను నగరంలోని రేబాల వీధి ప్రాంతంలోని ఆ శాఖ కార్యాలయంలో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రెండో డివిజన్ నారాయణరెడ్డి పేటలో 600 చేనేత కుటుంబాలు చేనేత వృత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ఇప్పుడు మీద మరో 500 కుటుంబాలు ఆకాల పద్మాయని తెలిపారు. ఈ ప్రాంతంలో 160 చేనేత కుటుంబాలకే ప్రభుత్వ సాయం అందిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల నరసింహ స్వామి, నాగేశ్వరరావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో నర్సింగ్ సేవలు కీలకం

ప్రారంభ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్ శ్రీనివాసులురెడ్డి తదితరులు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్య రంగంలో నర్సింగ్ సేవలు కీలకమని నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు జరిగే నావిగేటింగ్ ఆఫ్ నర్సింగ్ ఇన్నోవేషన్స్, చాలెంజెస్, ఫ్యూచర్ డైరెక్షన్స్ అనే అంశంపై జాతీయ స్థాయి నర్సింగ్ సదస్సును నెల్లూరు రూరల్ నారాయణ మెడికల్ కళాశాలలో గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 75శాతం రోగులకు నర్సింగ్ సేవల ద్వారానే వ్యాధులు నయమవుతున్నాయని తెలిపారు. నారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వనజకుమారి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం– 428 / 2023

యద్దల భవాని ..వాది
Vs
కావలి వరప్రసాద్ ..ప్రతివాది

సాకిన్:–

కావలి వరప్రసాద్, తండ్రి లేట్ వెంకయ్య, హిందూ, వయస్సు 55 సంIIలు, సమృద్ధి నిలయం, త్యాగరాజనగర్, వేదాయపాళెం రైల్వేస్టేషన్ రోడ్, నెల్లూరు సిటి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున వాది తన బాకీ వసూలు నిమిత్తము మీ మీద పై నంబరు గల దావా దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం పై కోర్టు వారు తే: 13–11–2025దికి వాయిదా వేసియున్నారు. ఆ దినం మీరు ఉదయం: గంII 10–30 నిIIలకు మీరు స్వయంగా గానీ మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకేమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

సి.హెచ్.వెంకట కృష్ణ, బి.కాం., బి.యల్.,
సి.హెచ్.చంద్రమోహన్, బి.యల్.,
అడ్వొకేట్స్, కోవూరు.

CANCER AWARENESS DAY
SheSafe
Breast & Piles Clinic
ADVANCED LASER CENTER
పైల్స్ ఫిజర్ ఫిస్టులా బ్రెస్ట్ డిసీజస్

లేజర్ ట్రీట్‌మెంట్‌తో ఒకే ఒక్క రోజులో పరిష్కారం మన నెల్లూరులో

డా॥ శైలజ ఏకాంబరం
M.B.B.S., M.S (Gen Surgery).
Consultant Surgeon & Coloproctologist
VRC సెంటర్, నెల్లూరు. 9666888980

ఆక్రమణల తొలగింపు

నెల్లూరు నగరం 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలోని రోడ్డు ఆక్రమణలను గురువారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. దుకాణాలను తొలగించడాన్ని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు అడ్డుకున్నారు. అలాగే లీలామహల్ రోడ్డు ప్రాంతంలో అనుమతులు అతిక్రమించి చేపట్టిన భవనం అదనపు అంతస్తును తొలగించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సచివాలయ వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శి హుస్సేన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. **న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)**

మలుపులో రోడ్డు ఛిద్రం

నగరంలోని మూలాపేట గేటు మలుపులో రోడ్డు ఛిద్రంగా మారింది. ఐరుగామ్మగుడి, జొన్నవాడ, నరసింహకొండ క్షేత్రాలు, గ్రామీణ ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపులో రోడ్డు కారణంగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)**

రహదారులపై పశువుల సంచారం

నగరంలోని బోసు బొమ్మ సెంటర్‌లో నడిరోడ్డుపై ఆవులు ఆధ్వాన పడుకుంటున్నాయి. వీటి వల్ల రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమస్య నగరంలో పలుచోట్ల నెలకొంది. అధికారులు స్పందించి రహదారులపై పశువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)**

ఇన్‌ఛార్జి డీఎస్వోగా లీలారాణి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌ఛార్జి అధికారిగా మెప్మా పీడీ లీలారాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. డీఎస్వోగా పని చేస్తున్న విజయకుమారిను ప్రభుత్వం జిల్లా రెవెన్యూ అధికారిగా నియమించింది. దీంతో మెప్మా పీడీకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

సిబ్బంది రక్తదానం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: దనలక్ష్మీపురంలోని శ్రీచైతన్య స్కూల్లో ఆ విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ రావు జయంతి సందర్భంగా గురువారం సిబ్బంది రక్తదానం చేశారు. నోవా బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో వైద్యులు పోకల రవి, ఏజీఎంలు శ్రీకాంత్, శ్రీరామ్, కొండారెడ్డి, వినయ్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బంగారు కుటుంబాలతో అధికారి ముఖాముఖి

నెల్లూరు(గ్రామీణం) : నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి పీ4 ప్రాంతంలో 10 బంగారు కుటుంబాలతో ముఖాముఖి వర్చువల్ ఆఫీసర్ అనూష గురువారం పాల్గొన్నారు. తమకు రేషన్, ఆధార్ కార్డులు, పిల్లల చదువులకు సంబంధించి పలు సమస్యలను ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కరించాలని ఆఫీసర్ అధికారులను ఆదేశించారు.

కార్యదర్శికి నోటీసు జారీ

నెల్లూరు(నగరపాలకసంస్థ) : నగరంలోని 9/3 సచివాలయం వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శి బీ.తిరుపాలు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందున నగరపాలకసంస్థ కమిషనర్ నందన్ ఆదేశాల మేరకు గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాలతో పర్యటనలో భాగంగా సచివాలయం పరిధిలోని ఏసీనగర్ కాలనీ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్డును గమనించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని సంజాయిషీ కోరారు.

కార్మికుల ఆందోళన

నెల్లూరు(నగరపాలకసంస్థ) : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ సుజాతమ్మ, దేశమ్మ తెలిపారు. మూడో రోజు గురువారం నగరపాలకసంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికులకు 60 ఏళ్ల పదవీ విరమణ అర్హతలుగా ఇక్కడ పంపడం దారుణమన్నారు.

ట్రేడ్ లైసెన్సులు గుర్తించాలి

మాట్లాడుతున్న కమిషనర్ వైవో నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: శానిటరీ మేస్త్రీలు, సెక్రటరీలు, ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు దుకాణాల ట్రేడ్ లైసెన్సులను గుర్తించి నగదు జమ చేయించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుపాను సమయంలో విశేషంగా కృషి చేసి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా సేవలు అందించిన పారిశుద్ధ్య విభాగం పనితీరును ప్రశంసించారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ పాల్గొన్నారు.

ప్రైవేటు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం

నెల్లూరు(టౌన్) : నగరపాలకసంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లకు వివిధ కారణాలతో రుణాలు మంజూరు కాలేదని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ప్రైవేటు బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేసి టిడ్కో గృహాలు అందించాలని సూచించిందన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.

అనాథ చిన్నారులకు నగదు వితరణ

నగదును అందిస్తున్న అవెన్యూస్ స్కూల్ నిర్వాహకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: కృష్ణస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి అవెన్యూస్ సీనియర్ సెకండరీ సీబీఎస్ఈ స్కూల్ అకడమిక్ డీన్ కళా కృష్ణస్వామి గురువారం నగరంలోని ప్రగతి ఛారిటీస్ సంస్థకు వెళ్లి రూ.50వేలు వితరణగా అందించారు. అక్కడి అనాథ పిల్లలకు భోజనం పెట్టారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య, సూరిశెట్టి ఉమా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర చరిత్రాత్మకం

నెల్లూరు(టౌన్) : జగన్ ఎనిమిదేళ్ల క్రితం చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర చరిత్రాత్మక ఘట్టమని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో సంబరాలను నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని బంగ్లాతోటలో రఫీ కుటుంబం నివాసం ఉంటోంది. ఆయన పై అంతస్తులో, కుటుంబ సభ్యులు కింది పోర్షన్‌లో ఉంటున్నారు. బుధవారం మనుమరాలికి అనారోగ్యంగా ఉండటంతో ఆయన ఆసుపత్రికి తీసుకెళ్లారు. రాత్రి ఇంటికి వచ్చారు. కింద పోర్షన్‌లో నిద్రపోయారు. గుర్తుతెలియని దుండగులు పై అంతస్తు గది తాళాలు తెరచి డబ్బాలో దాచి పెట్టిన ఆరు సవర్ల బంగారు ఆభరణాలు అపహరించుకెళ్లారు. బాధితుడు గురువారం నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎం.ఐ సినిమాస్.: స్క్రీన్. I. జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్క్రీన్.2.** ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు) **స్క్రీన్..3.** ప్రెడేటర్ 3డి (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్పైస్.సినిమాస్: స్క్రీన్ I..** ఫీనిక్స్ (తెలుగు), జటాధర (తెలుగు), హఖ్ (హిందీ) **స్క్రీన్ 2...** ఆర్యన్ (తెలుగు), ప్రి వెడ్డింగ్ షో, (తెలుగు), హఖ్ (హిందీ) **స్క్రీన్ 3..** ప్రేమిస్తున్నా (తెలుగు), కృష్ణ లీల (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్క్రీన్.4..** ప్రెడేటర్ 3డి (తెలుగు, ఇంగ్లిష్) **స్క్రీన్.5** ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **రెయిన్ సినిమా : స్క్రీన్..I.** ప్రెడేటర్ 3డి (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్క్రీన్..2..** ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు), ఆర్యన్ (తెలుగు) **స్క్రీన్..3..** జటాధర (తెలుగు), మాస్ జాతర (తెలుగు) **స్క్రీన్..4.** . ప్రి వెడ్డింగ్ షో(తెలుగు), కృష్ణ లీల (తెలుగు)

భాజపా నేత మృతికి సంతాపం

నెల్లూరు(బృందావనం) : టీపీ గూడూరు మండలం నరుకూరుకు చెందిన సీనియర్ భాజపా నేత అన్నం శ్రీనివాసులు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి నివాళులు అర్పించారు.

ఓపెన్ ఫోరం నేడు

నెల్లూరు(టౌన్) : నగరంలో వివిధ సమస్యలు పరిష్కరించేందుకు శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు నగరపాలకసంస్థ సిటీప్లానర్ హిమబిందు ప్రకటనలో తెలిపారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : ఆఫీస్ నెం. 123, అంగప్ప నైకిన్ వీధి, చెన్నై - 600 001
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : నెం. 3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. Website: www.shriramcity.in
ఆఫీస్ చిరునామా : డి.నెం. 26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు జిల్లా - 524004.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 మరియు నెల్లూరు -3 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) సరిపల్లి గీతారెడ్డి, భర్త : లక్ష్మారెడ్డి, ప్లాట్ నెం. 109, మురళీ కృష్ణ అవెన్యూ, 4వ లైన్, హరనాథపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524002. 2) సరిపల్లి లక్ష్మారెడ్డి, వయస్సు : 62 సంIIలు, తండ్రి : సూర్య ప్రకాశ్‌రెడ్డి, ప్లాట్ నెం. 109, మురళీ కృష్ణ అవెన్యూ, 4వ లైన్, హరనాథపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524002. 3) సరిపల్లి అభిరామ్ రెడ్డి, తండ్రి : లక్ష్మారెడ్డి, ప్లాట్ నెం. 109, మురళీ కృష్ణ అవెన్యూ, 4వ లైన్, హరనాథపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524002.	30-04-2020 / Rs. 15,00,000/-	21-10-2025 / రూ. 60,33,416/- (అక్షరాలా అరవై లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల పదహారు రూపాయలు మాత్రమే
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. NELL4TF1901050001		
	స్థిరాస్తికి చెందిన వివరములు : షెడ్యూల్ ఆస్తి సరిపల్లి గీతారెడ్డి, భర్త : లక్ష్మారెడ్డి గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 126/2019, తేది: 07-01-2019. ఆస్తి వివరాలు : ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ డిస్ట్రిక్ట్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, కొండాయపాలెం ఏరియా, సర్వే నెంబర్లు 72, 73, 77/ఎ1, 77/ఎ2, 94/2 మరియు 94/3 వద్ద గల భూమిని ఇంటి ప్లాట్స్‌గా మార్చగా అందలి లేఅవుట్ ప్లాట్ నెం. 229కి చెందిన 33 అంకణాల 24 చ॥గ॥లు లేదా 222.969 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. హద్దులు :తూర్పు : లేఅవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 258, ఉత్తరం : ప్లాట్ నెం. 230, దక్షిణం : ఇతరుల స్థలము. పై సరిహద్దుల మధ్య 33 అంకణాల 24 చ॥అ॥లు లేదా 222.969 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు దానికి చెందిన అన్నీ ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : నెల్లూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : ఆఫీస్ నెం. 123, అంగప్ప నైకిన్ వీధి, చెన్నై - 600 001
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : నెం. 3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. Website: www.shriramcity.in
ఆఫీస్ చిరునామా : డి.నెం. 26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు జిల్లా - 524004.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 మరియు నెల్లూరు -2 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) దుగ్గిరెడ్డి పృధ్వీరాజ్ కుమార్, తండ్రి : శ్యామ్‌సుందర్ రెడ్డి, డి.నెం. 25-5-8, 1వ వీధి, సంజయ్ గాంధీ నగర్, నిప్పో వెనుక, పొదలకూరు రోడ్డు, నెల్లూరు – 524004, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. 2) లంకా శోభ, భర్త : దుగ్గిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, డి.నెం. 25-5-8, 1వ వీధి, సంజయ్ గాంధీ నగర్, నిప్పో వెనుక, పొదలకూరు రోడ్డు, నెల్లూరు – 524004, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. 3) ముల్లా మొహమ్మద్ మొహియిద్దీన్, తండ్రి : ముల్లా మొహమ్మద్ ఖాదిర్ మొహిద్దీన్, డి.నెం. 25/3/1611, 9వ వీధి, పొదలకూరు రోడ్డు, ప్రగతి నగర్, ఎ.కె. నగర్, నెల్లూరు – 524004, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.	07-06-2024 / Rs. 17,00,000/-	23-10-2025 / రూ. 25,38,148/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. NELL3TF2303300002		
	స్థిరాస్తికి చెందిన వివరములు : షెడ్యూల్ ఆస్తి లంకా శోభ, భర్త : దుగ్గిరెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 4306/2023, తేది: 01-04-2023. ఆస్తి వివరాలు : ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1 ఏరియా, ఎస్.నెం. 584/2, నెల్లూరు సిటీ, దర్గామిట్ట, ఎక్స్-ఆర్మీ కాలనీ, పాత వార్డు నెం. 24, పాత డి.నెం. 386/5, పాత అసిస్ట్ నెం. 21754, ప్రజెంట్ మిలటరీ కాలనీ ఏరియా వద్ద 37 అంకణాల ఆస్తి లో 18 అంకణాలు లేదా 144 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మరియు ఇల్లు, ఆ ఇంటికి చెందిన కొత్త డి.నెం. 24/2/1071, కొత్త అసిస్ట్ నెం. 1031034001 మరియు ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : డి. సుబ్బిరెడ్డి గారి ఇంటి స్థలము మరియు ఈ ఇంటికి చెందిన జాయింట్ కాంపౌండ్ గోడ, పడమర : మున్సిపల్ స్థలము, ఉత్తరం : పి. జనార్దన రెడ్డి గారి కాంపౌండ్ గోడ మరియు సొంత జాయింట్ కాంపౌండ్ గోడ. పై సరిహద్దుల మధ్య 18 అంకణాలు లేదా 144 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము దానికి చెందిన అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో మరియు అనుబంధాలతో సహా.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : నెల్లూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : ఆఫీస్ నెం. 123, అంగప్ప నైకిన్ వీధి, చెన్నై - 600 001
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : నెం. 3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. Website: www.shriramcity.in
ఆఫీస్ చిరునామా : డి.నెం. 26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఎ.కె. నగర్, నెల్లూరు జిల్లా - 524004.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) నందిమండలం సరిత, తండ్రి : నందిమండలం సుబ్బరాజు, డి.నెం. 25-1-1863, 11వ వీధి, సంజీవ్ గాంధీ నగర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524004. 2) నందిమండలం భూదేవమ్మ, భర్త : నందిమండలం సుబ్బరాజు, డి.నెం. 25-1-1863, 11వ వీధి, సంజీవ్ గాంధీ నగర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524004. 3) కొండూరు పవన్ కుమార్, కేరాఫ్ : కొండూరు నారాయణ రాజు, డి.నెం. 25-1-1863, 11వ వీధి, సంజీవ్ గాంధీ నగర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా– 524004.	08-03-2024 / Rs. 15,00,000/-	23-10-2025 / రూ. 25,65,654/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. NELL3TF2305090005		
	స్థిరాస్తికి చెందిన వివరములు : షెడ్యూల్ ఆస్తి నందిమండలం సరిత, తండ్రి : నందిమండలం సుబ్బరాజు గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 7226/2023, తేది: 31-05-2023. ఆస్తి వివరాలు : ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్‌కి చెందిన భూమి, ఎస్.నెం. 1950 వద్ద ఇంటి ప్లాట్స్ మరియు అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాన్‌కి చెందిన ప్లాట్ నెం. 1, సంజయ్ గాంధీ నగర్, మున్సిపల్ వార్డు నెం. 25-1, పాత డి.నెం. 2038, కొత్త డి.నెం. 1862, ప్రజెంట్ డి.నెం. 25-1/2036/3, పాత అసిస్ట్ నెం. 38035, కొత్త అసిస్ట్ నెం. 1031040581 వద్ద గల స్థలము మరియు ఇల్లు. హద్దులు : తూర్పు : నందిమండలం సరిత గారికి చెందిన ఇల్లు మరియు స్థలము, దక్షిణం : రఘునాథరెడ్డి గారి ఇల్లు మరియు స్థలము, పడమర : కె. గంగిరెడ్డి గారి ఇల్లు మరియు స్థలము, ఉత్తరం : రోడ్డు. పై సరిహద్దుల మధ్య 12 అంకణాలు లేదా 80.268 చ॥మీ॥లు లేదా 96 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి 432 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఎసిసి రూఫ్డ్ ఇల్లు మరియు దానికి చెందిన అన్ని ఫిక్చర్స్ & ఫిట్టింగ్స్ మరియు హెచ్.ఎస్.సి. నెం. 052187తో సహా అన్నీ ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధ హక్కులతో సహా.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : నెల్లూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

(c) eenadu

మడుగు.. ఎలా వేసేది అడుగు

అమరాపురం నుంచి తమ్మడేపల్లి మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డుపై గుంతలు ఏర్పడి కొద్దిపాటి వర్షం వచ్చినా రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి గుంతల్లో నీరు నిలబడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈవిషయమై ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, అమరాపురం

ముగిసిన ఏసీబీ సోదాలు

హిందూపురం, చిలమత్తూరు, న్యూస్‌టుడే : చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండు రోజులు కొనసాగిన ఏసీబీ అధికారుల సోదాలు గురువారం ఉదయం ముగిశాయి. అనిశా సీఐలు జయమ్మ, హమీద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆరుగురు అధికారుల బృందంతో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ప్రారంభమైన తనిఖీలు గురువారం ఉదయం 9 గంటల వరకు కొనసాగాయి. సోదాలపై ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పి తర్వాత సమావేశాన్ని రద్దు చేసుకొని అనంతపురం వెళ్లారు. తనిఖీలో కార్యాలయంలోని కీలక దస్త్రాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్, రూ.4,060 నగదు తమ వెంట తీసుకెళ్లినట్లు తెలిసింది. కార్యాలయంలో పని చేస్తున్న అధికారి కారు చోదకుడికి ప్రైవేట్ వ్యక్తుల నుంచి రోజూ ఫోన్‌పే ద్వారా డబ్బు చేరినట్లు సమాచారం. ఆయన కుటుంబ సభ్యుల చరవాణులకు ఫోన్‌పే ద్వారా కొంత నగదు లావాదేవీలు సాగినట్లు తనిఖీలో బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం.

కాసులిస్తేనే కదలిక!

■ పోలీస్ శాఖలో అక్రమార్కులు

ఈనాడు, పుట్టపర్తి: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణపై ఎస్పీ సతీశ్‌కుమార్ దృష్టి సారించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నెలన్నర వ్యవధిలోనే జూదం, చోరీల నియంత్రణకు తగు చర్యలు తీసుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కొందరు పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

“ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఓ మండలంలో ప్రతి పనికీ సీఐ చేయి తడపాల్సిందేనన్న ఆరోపణలున్నాయి. ఈయన ఈ ప్రాంతంలో వద్దని. . ఇటీవల మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు డీఎస్పీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

“ ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాద ఘటనలో వాహనం వెనక్కి ఇచ్చేందుకు ఓ సీఐ రూ.25 వేలు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి.

వైకాపా నాయకులతో కలిసి..

పెనుకొండకు చెందిన ఓ ఉపాధ్యాయుడు 2017లో కొంత మందితో కలిసి సర్వే నం.693లో 2.93 ఎకరాలు కొని వాటా ప్రకారం పంచుకున్నారు. మిగులును అగ్రిమెంట్లు, ప్రామిసరీ నోట్లుగా మార్చుకున్నారు. వైకాపా ప్రభుత్వం రావడంతో ఆ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి తనకు సదరు స్థలం కావాలని అడగ్గా.. ఇవ్వకపోవడంతో కబ్జా చేయాలని చూశారు. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని అప్పటి ఎస్ఐ, సీఐలు వేధింపులకు గురిచేశారు. ఈ క్రమంలో కొందరు నాయకులు, అనుచరులతో కలిసి ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి నగదు, అగ్రిమెంట్లు, ప్రామిసరీ నోట్లు ఎత్తుకెళ్లారు. ఈక్రమంలో నాయకులకు సహకారం అందించిన ఎస్ఐ, సీఐలను వీఆర్‌కు పంపించారు. తర్వాత ఎస్ఐకు సీఐగా పదోన్నతి కల్పించి ఉమ్మడి జిల్లాలోనే మరో ప్రాంతానికి బదిలీ చేశారు. సీఐను కడప జిల్లాకు పంపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరినా.. స్పందన లేకపోవడంతో సదరు ఉపాధ్యాయుడు గతేడాది డిసెంబరు 12న అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి ఫిర్యాదు చేశారు. తక్షణమే కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో అప్పటి ఎస్పీ పూర్తి విచారణ చేసి.. నివేదికను డీఐజీకి పంపించారు. వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు.

ఇసుక తరలిపోతున్నా..

ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాల నుంచి యథేచ్ఛగా ఇసుక రవాణా అవుతోంది. ముదిగుబ్బలోని పీసీ రేవు, తాడిమర్రిలోని సీసీరేవు నుంచి పొక్లెయిన్లతో తవ్వి టిప్పర్ల ద్వారా రాత్రివేళల్లో బెంగళూరుకు తరలిస్తున్నారు. ముదిగుబ్బ మీదుగా కదిరి, బత్తలపల్లి మీదుగా అనంతపురానికి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక తరలిపోతోన్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నెల నెలా మామూళ్లు అందుతుండటంతోనే దందా జరుగుతోందన్నది బహిరంగ రహస్యమే.

కేసు నమోదు చేయక..

ముదిగుబ్బకు చెందిన ఇర్ఫాన్ బేల్దారి పనులు చేయిస్తుంటాడు. పెనుకొండకు చెందిన షరీఫ్ గతంలో అతనివద్ద బేల్దారి పనులు చేసేవాడు. బెంగళూరులో తెలిసినవారి వద్ద బంగారం ఎక్కువ ఉందని, సగం ధరకే ఇప్పిస్తానని ఇర్ఫాన్‌కు ఆశ చూపాడు. షరీఫ్, అతని స్నేహితుడు బాబాకు రూ.2 లక్షలు ఇచ్చాడు. బంగారం నకిలీదని తేలడంతో ఇర్ఫాన్ ముదిగుబ్బలో ఫిర్యాదు చేశాడు. వారు పెనుకొండకు వెళ్లమన్నారు. సంఘటన జరిగింది సోమందేపల్లి పరిధిలో అక్కడికే వెళ్లాలని సూచించారు. వారు మళ్లీ తిరిగి పెనుకొండకు వచ్చారు. అయినా ఎక్కడా కేసు నమోదు కాలేదు.

బతుకుబండి నడుస్తోంది

ఈయన పేరు మడకశిర నాగరాజు. వయసు 70 ఏళ్లు. స్వస్థలం మడకశిర. ప్రస్తుతం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమీపాన నివాసం ఉంటున్నారు. గతంలో పలు వ్యాపారాలు చేసి.. నష్టాలపాలయ్యారు. దొరికిన చోటల్లా అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకుంటూ వచ్చారు. జీవన గమనం సాగించడం గగనంగా మారింది. దీంతో రూడ్‌సెట్ అనే సంస్థలో ఉచితంగా హౌస్ వైరింగ్‌పై తర్ఫీదు పొందారు. ఇదొక్కటే బతకడానికి సరిపోదని.. ప్లంబింగ్, పెయింటింగ్, టైల్స్ వేయడం తదితర పనులను నేర్చుకున్నారు. ఏడాది క్రితం ఆయా కంపెనీల విడిభాగాలతో స్థానికంగా ప్రత్యేకంగా తయారుచేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని కొనుగోలు చేశారు. వాటిపై ఇళ్ల వద్దకే వెళుతూ కరెంటు పనులు అవసరమైన వారికి చేస్తుంటారు. భారీ మోటార్లు మరమ్మతుకు వస్తే తన వాహనంలోనే అనంత నగరానికి తీసుకెళ్లి.. సిద్ధం చేయించి ఇళ్ల వద్దకు చేరుస్తున్నారు. 'ఏ రూపంలో ఎంత నష్టపోయినా కుంగిపోద్దు.. కష్టపడితే ఏదైనా సాధిస్తాం.. నిలుదొక్కుకుంటాం' అని ఎంతో హుషారుగా చెప్పారు నాగరాజు. - ఈనాడు, అనంతపురం

ముడిపట్టు ధర పైపైకి

చీరల తయారీదారులు, నేతన్నపై భారం

“ **ధర్మవరం, న్యూస్‌టుడే:** నేతన్నకు కొత్త సమస్య ఎదురైంది. ముడిపట్టు ధర పెరగడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పట్టుచీరల తయారీకి ఉపయోగించే వార్పు, సర్నూరి ధరలు ఆరు నెలల వ్యవధిలో కిలోకు రూ.1,200 పెరిగాయి. పట్టుగూళ్ల ఉత్పత్తి తగ్గడంతో ముడిపట్టుకు డిమాండ్ ఏర్పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేనేత మగ్గాలు, మరమగ్గాలకు ప్రతినెలా 3.25 లక్షల కిలోల ముడిపట్టు వినియోగిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ధర్మవరం, హిందూపురంలోని పట్టుగూళ్ల మార్కెట్ నుంచి స్థానిక రీలర్లు పట్టుగూళ్లు కొనుగోలు చేసి దారం తీస్తున్నారు. వీరు ఉత్పత్తి చేసే ముడిపట్టు 20 శాతం మగ్గాలకు మాత్రమే సరిపోతోంది. దీంతో కర్ణాటకపై ఆధారపడాల్సి వస్తోంది. కర్ణాటకలోనూ ఆరు నెలలుగా పట్టుగూళ్ల ఉత్పత్తి తగ్గడంతో ముడిపట్టు ధరలు పెరిగాయి. ఫలితంగా ఒక్కో పట్టు చీరపై రూ.800 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు. ”

తగ్గిన పట్టుపురుగుల పెంపకం

శ్రీసత్యసాయి జిల్లాలో 18 వేల ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పట్టుగూళ్లను హిందూపురం, ధర్మవరం మార్కెట్‌లలో విక్రయిస్తారు. వర్షాకాలంలో పట్టుపురుగుల పెంపకం తగ్గింది. దీంతో మార్కెట్‌కు తక్కువ స్థాయిలో గూళ్లు వస్తున్నాయి. ఇవి జిల్లాలోని రీలింగ్ పరిశ్రమలకు ఏమాత్రం సరిపడటం లేదు. కిలో పట్టుగూళ్ల ధర రూ.750 వరకు పలుకుతోంది.

పట్టుచీరల తయారీలో ఉపయోగించే ముడిపట్టు

ఉమ్మడి జిల్లాలో చేనేత మగ్గాలు: 20 వేలు
మరవి..: 25 వేలు
కేంద్రాలు: ధర్మవరం, ముదిరెడ్డిపల్లి, యాడికి, ఉరవకొండ, సోమందేపల్లి, గోరంట్ల
నెలకు అవసరమైన ముడిపట్టు: 80,000 కిలోలు
మరమగ్గాలకు.. : 2,25,000 కిలోలు
ముడిపట్టు ప్రస్తుతం కిలో: రూ.6,400
ఆరు నెలల కిందట : రూ.5,200

రాయితీ ఇస్తేనే ఊరట - చిప్పల మార్కండేయ

రెండు మగ్గాలు ఏర్పాటు చేసుకొని పట్టుచీరలు, పావడాలు నేస్తున్నాను. ముడిపట్టు ధర పెరగడంతో ఒక్కో పట్టు చీర తయారీపై రూ.800కుపైగా అదనపు భారం పడుతోంది. అందుకు అనుగుణంగా పట్టుచీరల ధరలు పెరగడం లేదు. తయారీదారులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలాగే ధర పెరిగితే మగ్గాలు నడపడం కష్టమవుతుంది.

ఇసుక అక్రమ రవాణా కట్టడికి టాస్క్‌ఫోర్సు బృందాలు

పరిగి, న్యూస్‌టుడే : ఎట్టకేలకు ఇసుక అక్రమ రవాణా కట్టడికి రెవెన్యూ, పోలీసులు అధికారులు నడుం బిగించారు. గత నెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన 'అక్రమార్కుల చేతిలో పెన్నా, జయమంగళి విలవిల' అనే శీర్షికతో వచ్చిన కథనానికి రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిగి మండలంలో ఉన్న పెన్నా, జయమంగళి నదుల నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేసినట్లు పరిగి తహసీల్దార్ హసీనాసుల్తానా తెలిపారు. టాస్క్ ఫోర్సు బృందంలో పర్యవేక్షకులుగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిద్దేశ్వర్, ఏఎస్సై బాలరాజు వ్యవహరిస్తారు. శాసనకోట హైవే, బాలిరెడ్డిపల్లి గ్రామాల పరిధిలో వీఆర్వో మద్దిలేటి, కానిస్టేబుల్ శివకుమార్, నేతులపల్లి హైవే వీర్వో సుధాకర్, కానిస్టేబుల్ సురేష్ బాబు, పైడేటి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద వీఆర్వో శ్రీనివాసులు, కానిస్టేబుల్ ధనుంజయలు, సంగమేశ్వర ఆలయం ఊటుకూరు వద్ద వీఆర్వో రామాంజినేయులు, జమేదార్ శ్రీనివాసులు, ముళ్లమోతుకపల్లి మడకశిర సరిహద్దు వద్ద వీఆర్వో రాఘవేంద్రరావు, కానిస్టేబుల్ రాము, కాలువపల్లి బ్రిడ్జి జయమంగళి నది వద్ద వీఆర్వో కృష్ణమూర్తి, కానిస్టేబుల్ శ్రీనివాసులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు టాస్క్‌ఫోర్సు బృందాలు పైన పేర్కొన్న మార్గాల్లో పటిష్ఠ నిఘా కొనసాగిస్తారని తహసీల్దార్ తెలిపారు.

WANTED

We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.

LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No.46, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

ప్రముఖ ఆర్థోపెడిక్ & రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ ఇప్పుడు మన అనంతపురంలో

ఉచితంగా చూడబడును
08-11-2025 శనివారం (ప్రతి నెల రెండవ శనివారం)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు

Dr.R Kartheek
MBBS, MS (Ortho),
Fellowship in Joint Replacement Surgery,
Fellowship in Knee Surgery (Netherlands),
Fellowship in Hip Preservation and Tumor Surgery (Switzerland)
Consultant Joint Replacement, Arthroscopy and deformity Correction Surgeon

ఎవరు సంప్రదించాలంటే?
మోకాళ్ళు, తుంటి నొప్పులు మరియు మోకాళ్ల మార్పిడి చికిత్స
కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్ మరియు చీము పట్టినవాళ్ళు
కీళ్ల మార్పిడి చికిత్స తర్వాత ఎముకలు విరిగిన వాళ్ళు
వంకరగా & దీర్ఘకాలికంగా ఎముకలు అతకని (Non-union) వాళ్ళు

కార్తీక్ ఆర్థో క్లీనిక్,
మహా డయాగ్నొస్టిక్ ప్రక్కన, సాయినగర్ 3వ క్రాస్, అనంతపురం.
అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి సెల్: 7075202551

కంటి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

కొత్తచెరువులో పరీక్ష చేయించుకుంటున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో కంటి ఆరోగ్యాన్ని పెంపొందించడం, అంధత్వాన్ని తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి స్క్రీనింగ్ శిబిరాన్ని కలెక్టర్‌తో పాటు డీఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, డీసీహెచ్ఎస్ మధుసూదన్, శంకర నేత్రాలయ వైద్య నిపుణులు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలు, సలహాల మేరకు కంటి చూపును కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. తరువాత ఆయన కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి శిబిరానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ అనూరాధ, డాక్టర్ అశ్వర్థకుమార్, డీఐఓ డాక్టర్ సురేష్‌బాబు, శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర విద్యా అమలును బలోపేతం చేయాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, జిల్లాలో సమగ్ర విద్యా అమలును బలోపేతం చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఎంఈవోలు, ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని జగరాజుపల్లిలోని మంగళకర ఆంగ్ల పాఠశాలలో సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ఎంఈవోలు, లైన్ విభాగాల అధికారులకు, ఐఈ కార్యకలాపాలపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజకీయాలకు దూరంగా ఉండాలని, పాఠశాలలకు సమయపాలన పాటించాలని సూచించారు. పిల్లల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, లీవ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో వ్యవహరించాలన్నారు.

రైల్వే ఉపరితల వంతెనకు మోక్షం

పనులు పునఃప్రారంభం

అనంతపురం (ఉమానగర్), న్యూస్‌టుడే: అర్ధాంతరంగా ఆగిన రైల్వే ఉపరితల వంతెనకు మోక్షం కలుగుతోంది. రాప్తాడు సమీపంలో వంతెన నిర్మాణ పనులు వైకాపా ప్రభుత్వ హయాంలో ఆగిపోయాయి. అప్పట్లో తమిళనాడుకు చెందిన గుత్తేదారు టెండరు దక్కించుకుని నాలుగు వరుసల రహదారి, వంతెన పనులు చేపట్టింది. హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారి 44, అనంతపురం నుంచి చెన్నైకి వెళ్లే 544డి రహదారిని అనుసంధానం చేయడానికి రాప్తాడు నుంచి సమతాగ్రాం వరకు రోడ్డు.... మధ్యలో వంతెన పనులు చేపట్టారు. పలు కారణాలతో గుత్తేదారు రహదారి నిర్మించినా.. వంతెన నిర్మాణం ఆపేశారు.

కొనసాగుతున్న వంతెన పనులు

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యాయి. రూ.24.96 కోట్లతో పనులు తాజాగా ప్రారంభించారు. ఇందులో భాగంగా అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్లు, వర్షం నీరు వెళ్లడానికి కాలువలు నిర్మిస్తారు.
- ఎన్‌హెచ్44 నుంచి వాహనాలు అనంత మీదుగా తిరుపతి, చెన్నై వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. నగరంలో నుంచి రావాల్సి వస్తుంది. ఉపరితల వంతెన పూర్తయితే ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగిపోవచ్చు. 'వంతెన పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తాం. 15 రోజుల్లో వాహనాల రాకపోకలకు అనుమతిస్తాం' అని ఎన్‌హెచ్ఐ ఈఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఓఎంసీలో సర్వేకు అంతరాయం

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలం పరిధిలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వేకు అంతరాయం ఏర్పడింది. విజయవాడ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డీడీ జయరాజ్ ఆధ్వర్యంలో సర్వే అధికారులు గురువారం ఓఎంసీ పరిధిలో ఉన్న బీఐఓపీ, అనంతపురం మైనింగ్ కంపెనీ లీజు ప్రాంతాల్లో పరిశీలించి సరిహద్దుల గుర్తింపునకు డ్రోన్ లైడర్ సర్వే కొనసాగించారు. సాంకేతిక సమస్య వల్ల లైడర్ సర్వే పూర్తిగా జరగలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ కారణంగా సర్వే పనులు శుక్రవారం నిర్వహిస్తామని వారు వివరించారు. డీడీ హరికృష్ణ, ఏడీ రూప్లనాయక్, మైన్ అండ్ జియాలజీ, అటవీశాఖ అధికారులు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, తదితర సర్వే అధికారులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు: 8008709784

నడిరోడ్డుపై ఆపేస్తా.. నన్నడిగేదెవరు?

అనంతపురం నగరంలోని పాతూరు నుంచి సంగమేష్ కూడలికి వెళ్లే దారి అసలే ఇరుకు ప్రాంతం. పైగా వ్యాపార కూడలి. నిత్యం రద్దీతో సతమతమయ్యే ప్రాంతంలో ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపై ఆపేసి ఎటో వెళ్లిపోయాడు. ఏకంగా 20 నిమిషాలపాటు ఇతర వాహనదారులు నరకం చూశారు. ఆ ద్విచక్ర వాహనాన్ని దాటించలేక దారి పొడవునా వాహనాలు నిలిపారు. చాలాసేపటికి ఓ దుకాణదారుడు వచ్చి వాహనాన్ని పక్కకు జరిపి పెట్టడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. - ఈనాడు, అనంతపురం

సత్యసాయి స్ఫూర్తిని చాటేలా ఉత్సవాలు నిర్వహించాలి : జేసీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి స్ఫూర్తిని చాటేలా శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలని, అందుకు ముందస్తు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జేసీ మౌర్యభరద్వాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ఉత్సవాల నిర్వహణపై అధికారులు, ట్రస్టు వర్గాలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వేడుకలకు వచ్చే ప్రముఖులు, భక్తుల సౌకర్యార్థం ఇప్పటి వరకు చేపట్టిన పనులు, వాటి ప్రగతి, పూర్తి చేసినవి, ఇంకా పూర్తి చేయాల్సినవి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. తదితర వాటిపై అధికారులతో ఆరా తీశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తర్వాత శాఖల వారీగా ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో డీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, వివిధ శాఖల అధికారులు, ట్రస్టు వర్గాలు పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు

కీ॥శే॥ శ్రీ గాలివేటి శ్రీరాములు నాయుడు గారు
చిన్నయల్లంపల్లి గ్రామం, నల్లచెరువు మండలం
జననం: 29-10-1943 మరణం: 06-11-2025

మా జీవిత గమ్యాలకు మార్గదర్శకులుగా, జన్మజన్మలకు మరపురాని మహోన్నతమూర్తి, మా ఆరాధ్యులు కీ॥శే॥ శ్రీ గాలివేటి శ్రీరాములు నాయుడు గారు తేది: 06-11-2025న సాయంత్రం స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు దైవ సన్నిధిలో శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో.. మీ..

భార్య: శ్రీమతి గాలివేటి లక్ష్మీదేవి, కుమార్తె: పి.నాగభూషణమ్మ
కుమారులు: గాలివేటి వెంకటరమణ నాయుడు, కీ॥శే॥ శ్రీ గాలివేటి చంద్రశేఖర్ నాయుడు

గాలివేటి కృష్ణమోహన్ నాయుడు,
తెలుగుదేశం పార్టీ నాయకులు, కదిరి. సెల్: 9490180055
సమస్త బంధుమిత్రులు మరియు గాలివేటి కుటుంబ సభ్యులు

అంత్యక్రియలు: 07-11-2025వ తేది శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి శ్రీ సత్యసాయి జిల్లా, నల్లచెరువు మండలం మా స్వగ్రామం "చిన్నయల్లంపల్లి" నందు జరుపబడును.

విన్నపము: సకాలంలో సమాచారం అందనివారు ఇదే మా మనవిగా భావించగలరు.

(c) eenadu

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(శుక్రవారం) ఉదయం ఏడు గంటలకు అమృతవల్లి అమ్మవారికి అభిషేక పూజలు ఉంటాయి. శ్రీవారికి ఉదయం 10 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం చేస్తారు. దైనందిన పూజల్లో ఉదయం ఆరు గంటలకు సాధారణ దర్శనం. ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య స్వర్ణకవచ, అభిషేకం నిర్వహిస్తారు. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

గుత్తి రైల్వేగేట్ మూసివేత

గుత్తి, న్యూస్‌టుడే : రైల్వేట్రాక్ మరమ్మతుల నేపథ్యంలో గుత్తి పట్టణం మీదుగా కర్నూలు మార్గంలో ఉన్న రైల్వేగేట్‌ను అధికారులు గురువారం నుంచి మూసివేశారు. పాత హైవేలోని ఈ గేట్‌ను మూడురోజుల పాటు మూత వేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో వాహనాల మళ్లింపు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ గేట్ మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ప్రస్తుతం కొత్తపేట మీదుగా కర్నూలు, అనంతపురానికి వాహనాలను మళ్లించారు. గేట్ మూసివేసిన విషయం తెలియని వాహనచోదకులు గుత్తిలోకి వచ్చి వెనుదిరిగి వెళుతున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం ✆ 7382114647.

EDUCATION

DMLT 2 సం||ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏ గ్రూపైన) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు ఇప్పించబడును వాయిదా & తిరిగి చెల్లింపుల సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెల్లె.

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన KVR రియల్టీ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 37 ఎకరాల డబుల్ రూమ్ హౌసెస్ కలవు. సంప్ర: 6281824204.

TO LET

COMMERCIAL

ATP టౌన్, గుత్తి రోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా 25x100, 20x100 సైజు గల కళ్యాణమండపాలు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9440093337.

JOBS

Required Sales exicutives for Tanishq Jewellery Store, Inter Pass with Retail Experieance. Tanishq Jewellery, R.F. Road, ATP. 9441719143.

ప్రముఖ ప్రైవేట్ సంస్థ యందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ అర్జెంటుగా కావలెను. వివరాలకు సంప్రదించండి. Contact: 8500604597.

శ్రీ శివ రాఘవేంద్ర ఎంటర్‌ప్రైజెస్, ధర్మవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆: 9866040489, 8499083707.

అనంతపురంలో హోటల్లో పనిచేయుటకు టిఫిన్, భోజనం మాస్టర్ మరియు ఫాస్ట్ ఫుడ్ మాస్టర్ అర్జెంటుగా కావలెను. 8885532257.

HUMAN RESOURCES

Job: IT Recruiter (night shift) - 4 Openings - degree qualification - Interview timings: 10AM to 2:00PM. Cab dropping facility for female employees. Ph: 9951993996. Location: Anantapur. Walk-in: Nov 9, 2025.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అనర్థమని చెప్పరు.. అవగాహన కల్పించరు!

బాల్య వివాహాల నియంత్రణలో అధికారుల వైఫల్యం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేనివిధంగా అనంతలో బాల్యవివాహాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, యాడికి, గార్లదిన్నె, శింగనమల ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. తాజాగా మరొక ఘటన తెరపైకి వచ్చింది. ఇవన్నీ నెల వ్యవధిలోనే బహిర్గతం కావడం ప్రస్తావనార్హం. విద్యాసంస్థల్లో సమావేశాలు ఏర్పాటు చేసి బాల్యవివాహాల అనర్థాలు, నియంత్రణపై అవగాహన కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారు.

చాపకింద నీరులా..

- సెప్టెంబరు, అక్టోబరులో ఏకంగా 13 బాల్యవివాహాలు జరిగినట్లు ఇటీవల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ ఆనంద్ ఆవేదన వెలిబుచ్చారు. సంబంధిత యంత్రాంగం తూతూ మంత్ర సమీక్ష.. ప్రచార పత్రాల విడుదలతోనే సరిపుచ్చుతున్నారు. నిధులు పుష్కలంగా ఉన్నా అవగాహన శిబిరాలు నిర్వహించలేక పోవడంపై విమర్శలు వస్తున్నాయి.

540 మంది.!

- అంగన్‌వాడీ కేంద్రాల్లో 23,596 మంది గర్భిణి, బాలింతలు లబ్ధిదారులుగా ఉన్నారు.
- 540 మంది 19 ఏళ్లలోపు వారు ఉండటం విశేషం. వీరిలోనూ 257 మంది గర్భిణులు, 283 మంది బాలింతలు ఉన్నట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. 540 మందికి పెళ్లిళ్లు అయినట్లు తెలుస్తోంది.
- వారంతా ఉరవకొండ, శింగనమల, కంబదూరు, కణేకల్లు, గుత్తి, తాడిపత్రి వంటి ప్రాజెక్టుల పరిధిలో ఉన్నారు. యుక్త వయసులోనే పెళ్లి అయినా యంత్రాంగం పసిగట్టలేదు. కనీసం అడ్డుకునే ప్రయత్నాలు చేయలేదు.

ముందుగా గుర్తించక..

జిల్లాలో బాల్యవివాహాలు జరగడం, మోసానికి గురై గర్భం దాల్చడం.. వంటి ఘటనలు ఈ మధ్యనే ఎక్కువ తెరపైకి వచ్చాయి. యాడికి, గార్లదిన్నె, శింగనమల ప్రాంతాల్లో బాలికలు గర్భం దాల్చిన తర్వాతే వెలుగుచూశాయి.

- కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం ప్రాంతాల్లో వివాదాలు తలెత్తడంతో బాల్యవివాహాలను ఆపారు. తాజాగా.. శింగనమలలో తన బిడ్డ కనపించలేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సదరు బాలిక పెళ్లి చేసుకొని వచ్చింది. అంతా అయ్యాక. . బుధవారం ఆ బాలిక, తల్లిదండ్రులతో అధికారులు సమావేశమయ్యారు.
- ఘటనలు జరుగుతున్నా ముందస్తు సమాచారం అందడం లేదు. సంబంధిత ప్రాంతాల్లో అవగాహన సమావేశాలను నిర్వహించకనే ఇలాంటి దుష్పరిణామాలు తలెత్తుతున్నాయి.

'ట్రాన్స్‌ఫార్మర్ తొలగించకపోతే చెట్టుకు కట్టేస్తా'

హిందూపురం, న్యూస్‌టుడే: తెదేపా చిలమత్తూరు మండల మాజీ కన్వీనర్ రంగారెడ్డి విద్యుత్తు జేఎల్‌ఎం ఇజాజ్‌పై పరుష పదజాలంతో విరుచుకుపడ్డాడు. చరవాణిలో మాట్లాడిన బూతుపురాణం గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. చిలమత్తూరులో చాంద్‌బాషా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా.. ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు స్తంభాలు మంజూరయ్యాయి. వీటిని విద్యుత్తు సిబ్బంది ఏర్పాటు చేయిస్తున్నారు. మసీదు వెనుక భాగంలో ఉన్న రెండు ఎకరాల మామిడితోటలో తనకు తెలియకుండా విద్యుత్తు స్తంభాలు ఎలా ఏర్పాటు చేశారంటూ రంగారెడ్డి లైన్‌మెన్‌పై పత్రికల్లో రాయలేని పదజాలంతో దూషించాడు. రెండ్రోజుల్లో వాటన్నిటిని తొలగించకపోతే చెట్టుకు కట్టేస్తానని బెదిరించాడు. కాగా.. అది వంకపోరంబోకు భూమి అని చాంద్‌బాషా చెప్పడంతోనే తాము స్తంభాలు పాతామని, తన తప్పులేకపోయినా.. ఇలా బూతులు తిట్టడం సరికాదని లైన్‌మెన్ వాపోయారు. చరవాణిలో జేఎల్‌ఎంను పరుష పదజాలంతో దూషిస్తున్నా.. ఏఈ ఏ మాత్రం అడ్డుచెప్పకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆగ్రో ఫారెస్ట్ క్షేత్రాల సందర్శన

రైతులతో మాట్లాడుతున్న నెదర్లాండ్ ప్రతినిధులు

గుడిబండ, న్యూస్‌టుడే : మండలంలోని తిమ్మలాపురంలో గురువారం అకార్న్ నెదర్లాండ్ ప్రాజెక్టు అధికార ప్రతినిధులు హర్స్, మీలాలు ఆగ్రో ఫారెస్ట్ క్షేత్రాలను సందర్శించారు. ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వీరభద్రారెడ్డి, ఫీల్డ్ కో- ఆర్డినేటర్ శంకర్, సూపర్‌వైజర్ రమేష్ సమక్షంలో రైతులతో వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగ్రో ఫారెస్ట్ విధానంలోకి రైతులు మారాలని మోనో క్రాప్ నుంచి ఏదో రకమైన చింత చెట్ల మొక్కలు నాటుకోవాలన్నారు. రైతులు మాట్లాడుతూ చింత చెట్లకు నీటి వసతి లేపోవడంతో తక్కువనీరు, వర్షపాతం ఆధారపడి మొక్కలైన మహాగని, సీతాఫలం, పనస వంటి మొక్కలు నాటుకుంటామన్నారు. సాయం చేయాలని కోరగా, ఆర్డీటీ ద్వారా సహకారమందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ గోరమ్మ, జయన్న, మారెన్న, ప్రకాశ్, హేమరాజు, మల్లికార్జున పాల్గొన్నారు.

'సురక్ష' యాప్‌తో మద్యం దుకాణాలపై చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఈఎస్ రామమోహన్‌రెడ్డి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలు, బార్లలో ప్రతి మద్యం సీసా ఎక్సైజ్ 'సురక్ష' యాప్ ద్వారానే విక్రయాలు జరపాలని.. లేకుంటే ఆయా దుకాణాలపై చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. ఆయన గురువారం ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మద్యం నాణ్యతను ప్రజలు తామే తమ ఫోన్ ద్వారా కనుగొనేటట్లు రూపొందించిన 'సురక్ష' యాప్‌ను ప్రతి వినియోగదారునికి చేరే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గొలుసు దుకాణాలను నియంత్రించాలని, అధికారికంగా ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గొలుసు దుకాణాల నిర్వాహకులను బైండోవర్ చేయాలన్నారు. నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించిన గ్రామాల్లో మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రామమోహన్‌రెడ్డి, గోవింద్‌నాయక్, ఏఈఎస్‌లు రేవతి, నరసింహులు, శ్రీరామ్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలకు సర్వం సిద్ధం

మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్‌ను పర్యవేక్షిస్తున్న జేసీ శివనారాయణ శర్మ, కమిటీల సభ్యులు

సీసీఎల్ఏ జట్టు సభ్యులు

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రెవెన్యూ ఉద్యోగుల క్రీడ సందడి మొదలైంది. విధుల్లో సతమతమవుతున్న రెవెన్యూ ఉద్యోగులంతా ఆటల్లో సత్తాచాటడానికి ఉద్యుక్తులయ్యారు. గురువారం అన్ని జిల్లాల క్రీడాకారులు అనంతపురం చేరుకున్నారు. ఆర్డీటీ మైదానంలో 26 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికారు. ఆర్డీటీ మైదానం రెవెన్యూ ఉద్యోగులతో కళకళలాడింది. ఉద్యోగుల్లో భిన్నత్వంలో ఏకత్వం వికసించింది. రాష్ట్రస్థాయి ఏదో రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలకు తొలిసారిగా జిల్లా ఆతిథ్యం ఇచ్చింది. జిల్లా అధికారులు, రెవెన్యూ ఉద్యోగుల క్రీడ సాంస్కృతిక సంఘం సభ్యులు నిర్వహణను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 3 వేలమంది ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. డిప్యూటీ కలెక్టర్ల నేతృత్వంలో కమిటీలు నియమించారు. గురువారం మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్ నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, క్రీడల కార్యదర్శి చంద్రశేఖర్‌లు పర్యవేక్షించారు. శుక్రవారం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, గౌరవ అతిథులుగా భూపరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి, క్రీడల కోటాలో డిప్యూటీ కలెక్టర్లుగా ఉన్న పీవీ సింధు, జ్యోతిసురేఖ, కిదాంబి శ్రీకాంత్‌లు హాజరు కానున్నారు.

గుంతలో ఇరుక్కున్న ఆర్టీసీ బస్సు

బస్సు వద్ద గుమికూడిన గ్రామస్థులు

పుట్లూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులు తరచు ప్రమాదాలకు గురవుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. మండలంలో బుధవారం విద్యార్థులతో బయలుదేరిన బస్సు రోడ్డు పక్క కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన జరిగి 24 గంటలు గడవకముందే మరో బస్సు గుంతల్లో ఇరుక్కున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. తాడిపత్రి నుంచి వచ్చిన బస్సు తక్కళ్లపల్లికి చేరింది. అక్కడ 32 మంది విద్యార్థులు పుట్లూరులోని ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కారు. చోదకుడు వాహనాన్ని వెనుకకు తీస్తుండగా రోడ్డు పైపడిన గుంతలో టైరు దిగింది. చోదకుడు ఎంత ప్రయత్నించినా బస్సు అందులోంచి బయటకు రాలేకపోయింది. చివరికి గ్రామస్థులు ఓ ట్రాక్టరు సాయంతో బస్సును బయటకు లాగారు. పిల్లలందరూ క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

సమర్థంగా విధులు నిర్వహించండి: ఆర్పీఎఫ్ ఐజీ

ఆరోమసింగ్‌కు మొక్కతో స్వాగతం పలుకుతున్న ఆకాశ్‌కుమార్ జైస్వాల్

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వేతో పాటు ప్రయాణికుల ఆస్తులను కాపాడడానికి రక్షణ దళం సమర్థంగా విధులు నిర్వహించాలని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాదు జోనల్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూర్టీ కమిషనర్ అరోమసింగ్ ఠాకూర్ సూచించారు. ఆమె గురువారం గుంతకల్లులో రైల్వే అధికారుల రిక్రియేషన్ కేంద్రంలో నిర్వహించిన డివిజన్ సెక్యూర్టీ సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సిబ్బంది సమస్యలు తీర్చడానికి తాము ఉన్నామన్నారు. ఆర్పీఎఫ్‌లు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే నేరాలను అరికట్టగలరన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో దొంగల ఆట కట్టించాలన్నారు. అనంతరం డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తతో సమావేశమై రైల్వే డివిజన్‌లో జరుగుతున్న నేరాలపై చర్చించారు. రైళ్లలో చోరీలు జరగకుండా సిబ్బంది మరింత అప్రమత్తతతో పనిచేసేలా చూడాలని డీఆర్‌ఎంను కోరారు. అక్కడి నుంచి ఆర్పీఎఫ్ బ్యారెక్స్, సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రాత్రి కసాపురం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆమె వెంట డివిజనల్ సెక్యూర్టీ కమిషనర్ ఆకాశ్‌కుమార్ జైస్వాల్, సహాయ కమిషనర్ అనిల్‌కుమార్ సింగ్, ఎస్ఐ సాయికిరణ్ తదితరులున్నారు.

పాల, మాంస ఆధారిత ఉత్పత్తులతో జీవనోపాధి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద పాలు, మాంస ఆధారిత ఉత్పత్తుల ద్వారా జీవనోపాధి పొందవచ్చని పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ తెలిపారు. ఈ పథకం ద్వారా 10శాతం లబ్ధిదారుని వాటా, 90 శాతం బ్యాంకు రుణం అన్నారు. ఐదేళ్ల తర్వాత 35 శాతం రాయితీ నేరుగా లబ్ధిదారుని ఖాతాకు జమ అవుతోందన్నారు. పాల ఆధారిత ఉత్పత్తులైన పెరుగు, మజ్జిగ, వెన్న, నెయ్యి, పన్నీరు, కోవా తీపి పదార్థాలు, మాంసాహార ఉత్పత్తులైన మాంసం ఊరగాయలు, ఇతర మాంస ప్రాసెసింగ్ తయారీ యూనిట్ ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, మరిన్ని వివరాల కోసం జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో సంప్రదించాలని జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమ్‌చంద్ తెలిపారు.

రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించండి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : రాప్తాడు నియోజకవర్గంలోని రెండు రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూశాఖ యోచిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గం మండలాల పరిస్థితులపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ విజయలక్ష్మి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఆనంద, శ్యామ్‌ప్రసాద్‌లకు వేర్వేరుగా ఆమె లేఖలు రాశారు. రాప్తాడు నియోజకవర్గం నియోజకవర్గంలో మొత్తం 6 మండలాలు ఉండగా మూడు మండలాలు అనంతపురం జిల్లాలోను, మరో మూడు మండలాలు శ్రీసత్యసాయి జిల్లాలోను ఉన్నాయన్నారు. అన్ని మండలాలను ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనంతపురం రెవెన్యూ డివిజన్ ఆత్మకూరు మండలంలోని గ్రామాల నుంచి అనంతపురం మీదుగా శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్‌కు వెళ్లాలంటే 80 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ధర్మవరం రెవెన్యూ డివిజన్ రామగిరి మండలంలోని గ్రామాలు, చెన్నేకొత్తపల్లి మండలంలోని కొన్ని గ్రామాల నుంచి వయా ధర్మవరం మీదుగా అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు రావాలన్నా రూ. 85 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు.

గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలకు ఎన్నికలు

డిసెంబరు 5, 12 తేదీల్లో నిర్వహణ

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో 215 ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 215 సంఘాలకు ఎన్నికల జరిగాయి. ఇంకా 85 సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు పశుసంవర్ధక శాఖ కసరత్తు ప్రారంభించింది. అనంతపురం జిల్లాలో 46 సంఘాలకు ఎన్నికల జరగాల్సి ఉండగా ఆత్మకూరు మండలం ముదిగుబ్బ సహకార సంఘం సభ్యులు కోర్టుకు వెళ్లారు. ముదిగుబ్బ మినహా.. మిగిలిన 45 సంఘాలకు, శ్రీసత్యసాయి జిల్లాలో 40 సంఘాలకు ఎన్నికల నిర్వహించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపారు. అనంతపురం జిల్లాలో గొర్రెల పెంపకందార్ల సహకారం సంఘాల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద ఎన్నికల షెడ్యూల్ జారీ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉందని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమచంద్, సీఎప్ విభాగం ఏడీ శ్రీలక్ష్మి తెలిపారు. అన్ని సంఘాలకు డిసెంబరు 5, 12వ తేదీల్లో ఏకకాలంలో ఎన్నికలు జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు వివరించారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

అర్జీ స్వీకరిస్తున్న అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్మన్ శివనారాయణశర్మ

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తామని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ ఛైర్‌పర్సన్, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. గురువారం అహుడా కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలను అహుడా గ్రీవెన్స్‌లో ఇవ్వొద్దంటూ అర్జీదారులకు సూచించారు. అనంతరం అధికారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఐజీ లేఅవుట్లు, పింక్ టాయిలెట్ల నిర్మాణం, పెనుకొండ సెంట్రల్ లైటింగ్, అనంతపురంలో స్విమ్మింగ్ పూల్ వివిధ అంశాలపై అధికారులతో చర్చించారు. పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఖోఖో విజేతలుగా అనంతపురం, గుంతకల్లు డివిజన్ జట్లు

విజేత అనంతపురం డివిజన్ జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల అంతర్ డివిజన్ స్థాయి అండర్-14 ఖోఖో పోటీలు గురువారం ముగిశాయి. కొత్తవూరు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ల జట్లు పాల్గొన్నాయి. బాలబాలికలకు నిర్వహించిన ఈ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, పీడీలు శ్రీధర్, రమేష్, ప్రభాకర్, సురేష్, లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. బాలుర విభాగంలో అనంతపురం డివిజన్ జట్టు విజేతగా, పెనుకొండ డివిజన్ జట్టు రెండోస్థానం సాధించింది. బాలికల విభాగంలో గుంతకల్లు జట్టు ప్రథమస్థానం, ధర్మవరం జట్టు రెండోస్థానం సాధించాయి. ఈ పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్లను ఎంపిక చేశారు.

బాలుర జట్టు: బి.వంశీ, బాలాజీ, బస్సురుద్దీన్, జశ్వంత్, మోహిత్‌నాయక్, ఉపేంద్ర, తిరుమలేష్, వినయ్, గణేష్, రిత్విక్, మురారి, శశిధర్, నగేష్, రామ్‌చరణ్

బాలికల జట్టు: అనిత, వీణ, మనీషా, శిల్పా, నిత్యశ్రీ, అనన్య, హర్షిని, ఉష, గీత, పూజ, హేమలత, వర్షిత, రుషిత, సుదీప్, దీప్తి, సుమిత్ర.

ఆటోడ్రైవర్ నిజాయతీ

12 తులాల బంగారు నగల అప్పగింత

ఆటోడ్రైవర్‌ను సన్మానిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకటేశ్వర్లు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: విలువైన ఆభరణాలున్న సూట్ కేసును బాధితులకు అందజేసి ఆటోడ్రైవర్ నిజాయతి చాటాడు. నంద్యాల పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యం, లక్ష్మీ కుమారుడితో కలిసి ఈనెల 1న అనంతపురంలో వివాహానికి వచ్చారు. నంద్యాల నుంచి బస్సులో వచ్చి తాడిపత్రి బస్టాపులో దిగారు. ఆటో బాడుగకు మాట్లాడుకుని మారుతీనగర్‌లోని పెళ్లి కుమార్తె ఇంటికి వెళ్లారు. ఆటో దిగి సూట్‌కేసు మరిచిపోయి వెళ్లిపోయారు. ఆలస్యంగా గమనించిన బాధితులు ఆటో దిగిన ప్రాంతంలో గాలించినా ఆచూకీ లభించలేదు. కాసేపటికి ఆటోలో సూట్‌కేసు ఉన్నట్లు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ గమనించాడు. బాధితులు దిగిన చోటకు వెళ్లి ఆరా తీశాడు. చిరునామా తెలియక నేరుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు అప్పగించాడు. సీఐ వెంకటేశ్వర్లు సూటుకేస్ తెరిచి చూడగా 12 తులాల బంగారు నగలు ఉన్నట్లు గుర్తించారు. సీఐ నగరంలోని అన్నిస్టేషన్లకు సమాచారం అందజేశారు. సూటుకేస్ పోగొట్టుకున్న బాధితులు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, అక్కడి సీఐ సూచనతో తిరిగి వన్‌టౌన్‌కు వెళ్లారు. అక్కడ నగలతో కూడిన సూట్‌కేస్‌ను బాధితులకు సీఐ అందజేశారు. బాధ్యతగా వ్యవహరించిన ఆటోడ్రైవర్ చంద్రశేఖర్‌ను అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.

నేడు జిల్లాస్థాయి నైపుణ్య పోటీలు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: కొత్తచెరువు ఉన్నత పాఠశాలలో నేడు(శుక్రవారం) జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సమగ్రశిక్షా ఏపీసీ దేవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ఈనెల 3న వివిధ గ్రేడ్ల (ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఆటోమోటివ్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, రిటైల్, హెల్త్‌కేర్, ఫుడ్‌ప్రాసెసింగ్, బ్యూటీషియన్)లో పోటీలు జరిపి జిల్లాస్థాయికి ఎంపిక చేశారన్నారు.

తాడిపత్రిలో గంజాయి కలకలం

ఖాళీ స్థలంలో పెరిగిన గంజాయి మొక్కలు ఇవే..

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలో గురువారం రాత్రి గంజాయి మొక్కలు కనపడడంతో కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని టైలర్స్ కాలనీలో రంగనాథ అనే వ్యక్తికి చెందిన ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కల నడుమ గంజాయి మొక్కలు బయటపడ్డాయి. రంగనాథ ఉద్యోగ నిమిత్తం కొన్నేళ్లుగా హిందూపురంలో ఉంటున్నారు. ఆయనకు చెందిన ఖాళీ ప్లాట్‌లో సుమారు అయిదడుగుల ఎత్తులో పెరిగిన 8 గంజాయి మొక్కలున్నాయి. గుర్తించిన స్థానికులు ఏఎస్పీ రోహిత్‌కుమార్‌కు చౌదరికి సమాచారం అందించారు. ఆయన వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని వాటిని పరిశీలించారు. తదుపరి పంచనామాకు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తెచ్చినట్లు సీఐ ఆరోహనరావు తెలిపారు. ప్లాట్ యజమాని స్థలంలో ఇతరులెవరైనా వాటిని సాగు చేశారా లేదా మరేదైనా మతలబు ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

గుప్తనిధుల ముఠా పట్టివేత



పట్టుబడిన ముఠా సభ్యులు

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే: నంబులపూలకుంట మండలంలోని దనియానిచెరువు సమీపంలో ఉన్న నరసింహస్వామి ఆలయ పరిసరాల్లో గుప్త నిధుల కోసం వచ్చిన ముఠాను గ్రామస్థులు పట్టుకున్నారు. గురువారం రాత్రి ఆలయం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని గ్రామస్థులు గమనించారు. ఆలయాన్ని చుట్టిముట్టి ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న పూజా సామగ్రి, ధాన్యాలు చూసి విచారించగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పెద్దమండెంకు చెందిన రేవతితో పాటు మదనపల్లికి చెందిన మరో ఆరుగురు వచ్చినట్లు చెప్పారు. ఇద్దరిని పోలీసులకు అప్పగించారు. ఆతర్వాత గ్రామ శివారులో గాలించగా మరొక వ్యక్తి కనిపించడంతో వెంబడించి పట్టుకున్నారు. మరో ముగ్గురు పురుషులతోపాటు మహిళ పరారయ్యారు. ఆలయం వద్ద గ్రామస్థులు, పోలీసులు కాపలా ఉన్నారు. పట్టుబడిన ముగ్గురిని పోలీసులు విచారిస్తున్నారు.

మట్కా డబ్బు కోసమే హత్య

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలో గత నెల 23న రాజు అనే వ్యక్తి హత్యకు మట్కా డబ్బే కారణమని పోలీసుల విచారణలో బయటపడింది. పెయింటర్ పనులు చేస్తున్న రాజు మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో భార్య అతడితో గొడవపడి పదేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి రాజు వచ్చిన కూలి మొత్తంతో మద్యం తాగుతూ, మట్కా ఆడేవాడు. గత నెల 22న అతడు రూ.50తో మట్కా ఆడగా రూ.4వేలు తగిలింది. ఈ విషయం తెలుసుకున్న అతడి స్నేహితుడు మోహన్ ఖర్చులకు కొంత డబ్బు ఇవ్వాలని అడిగారు. రాజు నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాజుపై కక్ష పెంచుకున్న మోహన్ 23న రాత్రి పోలీస్ క్వార్టర్స్ వద్ద మద్యం మత్తులో ఉన్న రాజు తలపై రాయితో మోది హత్య చేసి పారిపోయాడు. నిందితుడు ఇంకా పరారీలోనే ఉన్నాడని, దొరికిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ ఆరోహనరావు తెలిపారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

వెంకటేశులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గొర్రెల పోషణ, వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగించే రైతు అప్పుల పాలై బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన వెంకటేశులు (30) తండ్రితో పాటు గొర్రెలు మేపుతూ, వ్యవసాయం చేసుకొనేవారు. ఐదెకరాల పొలంలో పదేళ్లలో 24 వరకు బోరుబావులు తవ్వించగా ఒక్క దాంట్లో మాత్రమే నీరు పడ్డాయి. చాలీచాలని నీటితో టమాటా సాగు చేసి నష్టాలు చవిచూశారు. రూ.15 లక్షల అప్పు ఎలా తీర్చాలోనని మనస్తాపం చెంది బుధవారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకొన్నాడు. గురువారం అటుగా వెళ్తున్న వారు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. శవాన్ని పంచనామా నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. మృతుడికి తల్లిదండ్రులు కుందుర్పయ్య, యశోదమ్మ, భార్య తేజస్విని, కుమారులు రిత్విక్, గగన్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ప్రహ్లాద

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ శివారులో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గుమ్మఘట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు ప్రహ్లాద(28) గురువారం సాయంత్రం తోటలో పంటకు యూరియా చల్లి చెట్టు కింద కూర్చున్నాడు. చెట్టు కొమ్మ విరిగి మీద పడటంతో తీగల ద్వారా విద్యుత్ ప్రవహించి అపస్మారక స్థితికి వెళ్లాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పారు.

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వరిలో సస్యరక్షణతో ఆకుముడత తెగులు నివారణ

రొద్దం, న్యూస్‌టుడే : వరిలో ఆశించిందని వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో రాజేష్ తెలిపారు. మండలంలోని కోగిర గ్రామ పొలాల్లో 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమంలో భాగంగా వరి పొలాలు పరిశీలించారు. ఆకుముడత నివారణకు (కార్టాప్ హైడ్రోక్లోరైడ్) రెండు గ్రాములకు లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలని ఆయన రైతులకు సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ, కందిలో ఆకుముడత నివారణ కోసం ఎమామెక్టిన్ బెంజోయేట 1.5 ఎంఎల్‌కి లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం తురకలాపట్నం రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉన్న జిప్సం .. పండ్ల తోటల, వేరుసెనగ, ఉద్యాన పంటలకు వినియోగించాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారులు నవీన్, భానుశ్రీలతో పాటు రైతులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

విజేతలతో అధ్యాపకులు

రొద్దం, న్యూస్‌టుడే : సత్య సాయి జిల్లాలో గురువారం వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీల్లో రొద్దం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అక్షిత, అలియా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయిలో ప్రతిభ సాధించారని ప్రిన్సిపల్ మద్దిలేటి తెలిపారు. ఆ విద్యార్థులను గురువారం స్థానిక కళాశాల అధ్యాపకులు చాంద్‌బాషా, భాగ్యలక్ష్మిలతో పాటు పలువురు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య : మైనగానపల్లి బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం.
- గంగాధర్, స్థానికుడు
సమాధానం : రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం.
- లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి

సమస్య: భైరేపల్లి రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. **- ఈరన్న**
సమాధానం: హరితరాయబారుల సహకారంతో సమస్యను పరిష్కరిస్తాం.
-ఎంజారేగౌడు, సర్పంచి, సీసీ గిరి
- న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: హిందూపురంలోని దశరథరామయ్య కాలనీలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వెనుకభాగంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. **-విజయ్‌కుమార్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. **- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
-న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

తాగునీటి సమస్య రానివ్వం

ఫోన్ ఇన్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ సహాయక ఇంజినీర్

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే : హిందూపురం డివిజన్ పరిధి గ్రామాల్లోని తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని గ్రామీణ నీటిసరఫరా విభాగం సహాయక ఇన్‌ఛార్జి **చైతన్యకుమార్‌రెడ్డి** పేర్కొన్నారు. 'ఈనాడు- మీతోడు' లో భాగంగా తాగునీటి సమస్యలపై స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించిన 'ఫోన్ ఇన్'కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ప్రజల నుంచి వచ్చిన నీటి సమస్యలకు ఆయన ఓపికగా సమాధానాలిచ్చారు.

సమస్య : లేపాక్షిలో నంది విగ్రహం వెనుక తాగునీటి కోసం బోరు వేయించారు. దీన్ని వినియోగించడం లేదు. **-వంశీ, లేపాక్షి.**
సమాధానం: బోరుకు విద్యుత్తు సరఫరా ఇవ్వాలని అధికారికి దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తాం.

?: కోడికొండ చెక్‌పోస్టులో దాబా పక్కన 15 నివాసగృహాలు ఉన్న వీధిలో తాగునీరు సరఫరా లేదు. **- వెంకటేష్, కోడికొండ**
✓: రెండు రోజుల్లో కోడూరులో ఉన్న మదర్‌ప్లాంటు ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

?: హిందూపురం మండలంలోని ఊడుగులపల్లిలో తాగునీరు వనరులున్నాయి. శుద్ధ జలం కేంద్రం ఏర్పాటుచేస్తే స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుంది.
- ఇంద్రకుమార్, బేవనహళ్లి
✓: వెంటనే పరిశీలించి గ్రామంలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయిస్తాం.

?: హిందూపురం మండలం కిరికెర గ్రామ కూడిలిలో ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రం కొన్నినెలలుగా పని చేయడం లేదు. **- రాజశేఖర్, బసవనపల్లి**
✓: సమస్యను మండల ఏఈ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

?: హిందూపురంలోని 13వ వార్డులో వారానికోసారి తాగునీరు సరఫరా జరుగుతోంది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- ఇన్నారెడ్డి, హిందూపురం**
✓: మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్యను పరిష్కరిస్తాం.

?: లేపాక్షి మండలంలోని కోడిపల్లిలో మూడు బోర్ల నుంచి వచ్చే నీరు సరఫరా అవుతోంది. ఈ నీరు కలుషితమవుతోంది. **-రఘునాథరెడ్డి**
✓: మండల ఏఈ ద్వారా పరిశీలించి స్వచ్ఛమైన నీరు అందేలా చూస్తాం.

?: చిలమత్తూరు మండలంలోని ఆరు మాకులపల్లిలో ఆర్వోప్లాంటు పని చేయకపోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. **– గ్రామస్థుడు**
✓: వెంటనే పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే : పట్టణంలోని శ్రీకంఠపురంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మి, తెదేపా సీనియర్ నాయకుడు నాగరాజులు రూ.80వేలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, ఆలయ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

మడకశిర, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తారని తెదేపా మండల కన్వీనర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతారన్నారు. నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఫిర్యాదు అందిస్తే పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

వసతిగృహంలో సౌకర్యాలు కల్పించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు

హిందూపురం, న్యూస్‌టుడే : ఇందిరానగర్‌లోని కళాశాల బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు కనీస వసతులు అందుబాటులోకి తీసుకురావాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వసతిగృహం విద్యార్థులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. వసతిగృహం ఇన్‌ఛార్జి వార్డెన్‌తో కొనసాగుతోందని, వెంటనే శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలన్నారు. మెనూ మేరకు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వసతిగృహంలో గదులు శుభ్రంగా లేక గదులపై కప్పు నుంచి తరచూ పెచ్చులూడిపడుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నీటి ట్యాంకుపై మూత ఏర్పాటు

స్పందనకు వందనం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజారోగ్య యూనిట్ (ల్యాబ్ టెక్నీషియన్ భవనం)వద్ద నీటి ట్యాంకుపై ఎట్టకేలకు అధికారులు మూత ఏర్పాటు చేయించారు. భవనం నిర్మాణ పనులు పూర్తయి.. మంత్రి సవిత ప్రారంభోత్సవం చేసినా నీటి ట్యాంకుపై మూత ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన విషయంపై గతనెల 27న 'నీటి ట్యాంకుపై మూత మరిచారు' అనే చిత్ర కథనం 'ఈనాడు'లో ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన ర.భ.శా ఏఈ శ్రీనివాసులు వెంటనే గుత్తేదారుతో నీటి ట్యాంకుపై మూత ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

అల్లుకుపోతున్న నిర్లక్ష్యం

పరిగిలో రెవెన్యూ కాంప్లెక్స్ ఆవరణలో వాతావరణ శాఖ ఏర్పాటు చేసిన వెదర్‌స్టేషన్ చుట్టూ తీగలు అల్లుకున్నాయి. దీంతో ఆ స్టేషన్ అమర్చిన యంత్రపరికరాలు దెబ్బతినే అవకాశముంది. ఈ విషయాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిద్ధేశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా అల్లుకున్న తీగలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. –న్యూస్‌టుడే, పరిగి

'దళారుల చేతుల్లో మోసపోకండి'

రొద్దం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ద్వారా సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు కోసం ఆయా రైతుల వద్ద ఉన్న భూముల వివరాలను దళారులకు అందించి మోసపోవద్దని తెదేపా సీనియర్ నాయకులు మాదవనాయుడు, వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కంబాలపల్లి, శ్యాపురం, బొక్సంపల్లి, కోగిర తదితర గ్రామాల్లో సౌర విద్యుత్తు ఏర్పాటు కోసం ఆయా రైతుల భూములను కేటాయించడానికి ముందుకు వచ్చారన్నారు. ఈమేరకు ఆయా రైతుల వద్ద ముందస్తుగా దళారులు చేరి, వివరాల సేకరణకు వారిని నమ్మబలికి మోసాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఈక్రమంలో నేరుగా సౌర విద్యుత్తు సంస్థ ప్రతినిధులకే ఆయా రైతుల భూముల వివరాలు అందించాల్సి ఉంటుందన్నారు. ఆయా రైతుల ఖాతాల్లోకి ఎకరానికి రూ.35 వేల చొప్పున నగదు జమ అవుతుందని నాయకులు పేర్కొన్నారు. జిల్లా అధికారప్రతినిధి నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, డీలర్ల సంఘం అధ్యక్షుడు సిద్దన్న, మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ, పంచాయతీ కన్వీనర్ చిరంజీవి, నాయకులు ఉమాశంకర్, రుద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేయరూ!

మెళవాయి గ్రామ సచివాలయం సమీపంలో విద్యుత్తుస్తంభం అడుగు భాగం ఇనుప కడ్డీలు తేలి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందోనని ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు లైన్‌మెన్ బాలకృష్ణ మాట్లాడుతూ కొత్త విద్యుత్తు స్తంభం ఏర్పాటు విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

రేపు 'పురం'లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పర్యటన

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 8వ తేదీన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హిందూపురంలో పర్యటిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ తెలిపారు. 8న ఉదయం 9:30 గంటలకు ఛైర్మన్ స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం చేరుకొని కొంత సమయం తర్వాత పట్టణంలో యార్డు పరిశీలిస్తారన్నారు. అనంతరం ఛైర్మన్ మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పట్టణం, గ్రామీణ ప్రాంతంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. తర్వాత రోడ్డు మార్గంలో బెంగళూరు వెళ్తారన్నారు.

కనకదాసు జయంతిని జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 16వ తేదీన పట్టణంలో నిర్వహించే కనకదాసు జయంతిని విజయవంతం చేయాలని కురుబ సంఘం అధ్యక్షుడు అంజలప్ప తెలిపారు. గురువారం స్థానిక కనకదాసు కల్యాణమండలంలో జయంతి కరపత్రాలను సంఘం ప్రతినిధులు విడుదల చేశారు. సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ జయంతి రోజు స్థానిక కనకదాసు కల్యాణ మండపం నుంచి ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న కనకదాసు విగ్రహం వరకు మహిళలు కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి బాలాజి, సంఘం కోశాధికారి జగదీష్, ప్రతినిధులు భారతి, మల్లికార్జున, నటరాజ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి ఆరోగ్యకరంగా ఉంటేనే జీవితం ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవితం ముందుకు వెళ్తుతుందని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని నింకంపల్లి రోడ్డు లోని సరస్వతి విద్యా మందిరంలో గురువారం హిందూ సురక్షా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆస్తమా, అలర్జీ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్, ఆచార్య రామానుజానంద అవధూతలు పాల్గొన్నారు. విద్యారణ్య ఆవాస కార్యదర్శి రత్నయ్య, సభ్యులు చారుకీర్తి, మణికంఠ, సుబ్రహ్మణ్యం రవీంద్ర పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న తెదేపా నాయకులు

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక నాలుగో వార్డు పులేరు రహదారిలో పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి మంజూరు చేసిన రూ.10లక్షలతో చేపట్టిన సిమెంట్ రహదారి నిర్మాణానికి గురువారం స్థానిక తెదేపా నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. శివారు ప్రాంతం కావడంతో రహదారులు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నిధులు మంజూరుచేశారని నాయకులు పేర్కొన్నారు. కూటమి పార్టీల నాయకులు అశ్వర్థరెడ్డి, నీలకంఠారెడ్డి, నరసింహులు, ఫైరోజ్, కార్తీక్, లక్ష్మీనారాయణ, సంతోష్, కావేరి, బాలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

సుమన్

అగళి, న్యూస్‌టుడే : అగళి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వై.సుమన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మడకశిర నుంచి బదిలీపై అగళికి వచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వీరేశ్ బదిలీపై రొళ్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధురాలిని కుటుంబసభ్యులకు అప్పగింత

వృద్ధురాలిని తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లిలో జాతీయ రహదారిపై వృద్ధురాలు హనుమక్క కర్రసాయంతో చీకట్లో వాహనాలు రద్దీ మధ్య నడిచి వెళ్తుండగా పోలీసులు గుర్తించారు. సుమారు 70 ఏళ్ల వృద్ధురాలిని ఏఆర్, స్థానిక పోలీస్ కానిస్టేబుళ్లు సదానంద, నరేశ్, రవిచంద్ర చేరదీశారు. సరిగా మాట్లాడలేని ఆమె తన పేరు హనుమక్క, స్వగ్రామం పావగడ అని మాత్రమే చెప్పిందని ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. చివరకు రాత్రి 9 గంటలకు కుమార్తె కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని వృద్ధురాలిని క్షేమంగా అప్పగించారు.

పశుగ్రాసం పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పాడిపశువులున్న రైతులు గడ్డి పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ ఏడీ అమర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 సెంట్లలో గడ్డి పెంపకానికి ఏడాదికి రూ.32వేలు చెల్లిస్తారన్నారు. ఇప్పటి వరకు 480 మంది దరఖాస్తులు చేసుకున్నారని, అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

'ప్రభుత్వ అధికారుల జోలికొస్తే ఊరుకోం'

మడకశిర, న్యూస్‌టుడే : జగన్ పాలనలో మాదిరి ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు హెచ్చరించారు. గురువారం రొళ్ల ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రిపై మాజీ ఎంపీపీ కవిత భర్త, వైకాపా నాయకుడు విజయరంగేగౌడ్ చేసిన దాడిని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఈఅరాచకాలను చూసే వైకాపాను సాగనంపారని గుర్తు చేశారు.

ఇరువర్గాల ఘర్షణ

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీ సోమరాసుకుంట గ్రామంలో ఉపాధిహామీ కూలీలు, క్షేత్రసహాయకుడి కుటుంబ సభ్యులైన కుమారనాయుడు, పాలకొండయ్యనాయుడు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో దాడులు చేసుకొని పరస్పరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారనాయుడితో పాటు మరో ఇద్దరు, పాలకొండయ్యతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు.

సోమఘట్ట వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా బయపరెడ్డి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: సోమఘట్ట వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా బయపరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. వారికి కావాల్సిన వస్తువులను అందజేస్తామన్నారు. సభ్యులుగా రామప్ప, హుస్సేన్ సాబ్‌లు బాధ్యతలను స్వీకరించారు.

ప్రమాద రహిత ప్రయాణంపై దృష్టిపెట్టాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మోటారు వాహన తనిఖీ అధికారుల సూచనలు, రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ప్రమాద రహిత ప్రయాణంపై దృష్టిపెట్టాలని కదిరి ఆర్టీఓ శ్రీనివాసులు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లకు సూచించారు. ఆర్టీఓ కార్యాలయంలో గురువారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఇటీవల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న దృష్ట్యా వాహన యజమానులు, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నివారించే పరికరాలను బస్సులలో అందుబాటులో ఉంచుకోవడం, అత్యవసర ద్వారం వద్ద సీటు ఏర్పాటు చేయవద్దని, వాహనాలు కండిషన్‌లో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం కరస్పాండెంట్‌లు తమ సమస్యలపై ఆర్టీఓకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో ఎంవీఐ వరప్రసాద్, కరస్పాండెంట్‌లు అనిల్‌కుమార్‌రెడ్డి, శివశంకర్, కిరణ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల సత్తా

విజేతలతో పీఈటీ అంబికా

విద్యార్థినితో ఎస్‌వో నీలిమ, తదితరులు

గోరంట్ల, న్యూస్‌టుడే : కొత్తచెరువులో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి పోటీల్లో గోరంట్ల మండలంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు అండర్-14లోని పలు విభాగాల్లో ప్రతిభచూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌వో శిరీష, పీఈటీ అంబికా తెలిపారు. విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. చదరంగంలో తరణి, యోగాలో ఇందుమతి, డిస్క్‌త్రోలో స్వాతి, బ్యాడ్మింటన్ హేమ, హైజంప్ దివ్య, లాంగ్‌జంప్‌లో రుక్మిణీ జిల్లాస్థాయికి ఎంపికైన వారిలో ఉన్నట్లు వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పదోతరగతి చదువుతున్న నందిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రత్యేకాధికారిణి నీలిమ, పీఈటీ శ్రీవాణి తెలిపారు. అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో విద్యార్థిని పాల్గొని ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వారు వివరించారు.

భర్తతో గొడవపడి వివాహిత అదృశ్యం

నాంపల్లి: భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన ఉదంతం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శాంతికుమార్ తెలిపిన కథనం ప్రకారం.. పుట్టపర్తికి చెందిన దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త దినసరి కూలీ పనులు చేస్తున్నాడు. కుటుంబంతోపాటు ఏడాది క్రితం నగరానికి వలసొచ్చి నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని అండాళమ్మ బస్తీలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇదిలా ఉండగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. గత నెల 23న ఇంట్లోంచి బయటికి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. గతంలో కూడా గొడవ జరిగితే చెప్పాపెట్టకుండా పుట్టింటికి వెళ్లి వచ్చేది. ఈసారి కూడా అలాగే వస్తుందని అనుకున్నా ఆమె ఆచూకీ లేకపోడంతో భర్త నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మూడు ఇసుక ట్రాక్టర్ల జప్తు

కొడిగెనహళ్లి (పరిగి): మండల పరిధిలోని శానకోట, నేతులపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం జయమంగళి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను జప్తు చేశామని ఎస్సై తెలిపారు. నది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసు సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, పట్టుబడిన ట్రాక్టర్లకు జరిమానా విధించేందుకు రెవెన్యూ అధికారులకు సిఫారసు చేశామని ఎస్సై వివరించారు.

బేవనహళ్లిలో తెదేపా పల్లెబాట

హిందూపురం గ్రామీణం: బేవనహళ్లి పంచాయతీ గ్రామంలో గురువారం తెదేపా నిర్వహించిన పల్లెబాటలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనందకుమార్, నాగరాజు, తెదేపా మాజీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మూర్తి, గోపాల్, అంజనరెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌లతో కలిసి ఆయన గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, న్యూస్‌టుడే : మండలంలోని గంగంపల్లి పంచాయతీకి చెందిన యువకుడు గురువారం విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్సలు చేసి హిందూపురానికి తీసుకెళ్లారు.

చికిత్స పొందుతూ సర్పంచి మృతి

పెనుకొండ, న్యూస్‌టుడే : విషద్రావకం తాగి అనంతపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సర్పంచి నాగరాజు(50) బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు గోనిపేటకు చెందిన నాగరాజు కొంతకాలంగా టీబీ, చక్కెర వ్యాధితో బాధపడుతున్నాడు. మంగళవారం ఇంటదెవరూ లేని సమయంలో విషద్రావకం తాగాడు. అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఐకమత్యమే మహాబలం

లేపాక్షి: పరుగులో పాల్గొన్న గ్రామీణ మండల సీఐ జనార్దన్, తదితరులు

లేపాక్షి, న్యూస్‌టుడే: ఐకమత్యమే మహాబలమని గ్రామీణ మండల సీఐ జనార్దన్ అన్నారు. గురువారం లేపాక్షిలో పోలీస్ సిబ్బంది జ్యోతిబా పులె బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. భారతదేశం ఐక్యతకు ప్రతీకని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా మారథాన్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

అగళి: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండలంలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏక్తా దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రన్ ఫర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి జిల్లా ఉన్నత పాఠశాల నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేశారు. ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుళ్లు రాజన్న, శివన్న, ఉమాశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు, యువకులు

గోరంట్ల: కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు స్థానిక పోలీసులు గోరంట్లలో గురువారం రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్సైలు షేక్షావలి, రామాంజనేయులు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు, పలువురు యువకులు మదనీ డిఫెన్స్ అకాడమీ వద్ద నుంచి గోరంట్ల వరకు పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సామాజిక సేవ అందరి బాధ్యత

ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి కళాశాలలో అధ్యాపకులు బోధించిన పాఠాలతో పాటు సామాజిక బాధ్యత, సేవాభావం అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాళ్లు ఎస్‌వీ ప్రసాద్, నాగేంద్ర పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సౌజన్యంతో ఎస్‌డీజీఎస్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథం యూనిట్-1 ఆధ్వర్యంలో గురువారం పూలకుంట గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కళాశాల కమిటీ కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ పీఓ రాజన్న, పీడీ హేమంత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్యారెట్ హల్వా తయారీ పోటీలకు ఎంపిక

క్యారెట్ హల్వా వండుతున్న విద్యార్థినులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : వృత్తి విద్యా కోర్సుల్లో(ఒకేషనల్) భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులు గురువారం క్యారెట్ హల్వాను చక్కగా వండటంతో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఒకేషనల్ కోర్సు శిక్షకులు రవికిరణ్, శిల్ప ఆధ్వర్యంలో విద్యార్థినులు సింధు, చైత్ర, హేమ, స్వాతి, రీతు, పావని తదితరులు మండల స్థాయి పోటీల్లో క్యారెట్ హల్వా మంచి రుచితో కూడిన నాణ్యతగా వండారు. దీంతో శుక్రవారం కొత్తచెరువులో జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థినులు వెళ్లనున్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

కలశ స్థాపనకు సామగ్రితో అయ్యప్ప కమిటీ సభ్యులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నమిట్ట వద్ద నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు కలశ స్థాపన సామగ్రిని సంప్రదాయబద్ధంగా తీసుకొచ్చారు. అర్చకులు గోపూజ, గంగపూజ, గణపతి పూజలు చేశారు. సాయంత్రం గణపతి హోమం జరిపారు. అన్నదానం చేశారు. శుక్రవారం దేవతామూర్తుల మంత్ర హోమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 10న అయ్యప్ప స్వామి పంచలోహ ప్రతిష్ఠ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఏర్పాట్లు పరిశీలన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ శుక్రవారం పుట్టపర్తికి రానున్నారు. ఈ సందర్భంగా గురువారం సత్య సాయి విమానాశ్రయంలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ సతీశ్‌కుమార్ డీఎస్పీ విజయకుమార్‌తో కలిసి పరిశీలించారు.

విద్యార్థుల్లో విలువలు పెంపొందాలి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దేశభక్తి, సేవాగుణం, క్రమశిక్షణ విలువలు పెంపొందాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఉద్బోధించారు. భారత స్కౌట్స్‌అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్లో ఏపీ మోడల్ స్కూల్ స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు కలెక్టర్, జేసీ మౌర్య భరద్వాజ్‌ను కలిసి స్టిక్కర్లు అందించారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ నడపాలని డీఈవో క్రిష్టప్పను కలెక్టర్ ఆదేశించారు. ఉమ్మడి జిల్లా స్కౌట్స్ సమన్వయ అధికారి నాగరాజు, గైడ్ కెప్టెన్ శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: నసనకోట ఎస్సీ కాలనీలో పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతుంది. - **నరసింహ**

సమాధానం: నసనకోటలోని ఎస్సీ బీసీ కాలనీల్లో నూతన పైపులైన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం.. త్వరలో అనుమతులు రానున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. - **రామోజీ, నసనకోట పంచాయతీ కార్యదర్శి**

- న్యూస్‌టుడే, రామగిరి

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కదిరి, న్యూస్‌టుడే: కదిరిలో శుక్రవారం ఉదయం మూడు గంటల పాటు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చెన్నకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ కుటాగుళ్ల సబ్‌స్టేషన్‌లో కెపాసిటర్ అమర్చే పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దీంతె ఉదయం 6 నుంచి 9 గంటల వరకు కుటాగుళ్ల, చిప్పలమడుగు, సైదాపురం, కోటన్నగారిపల్లి, చలమకుంట్లపల్లి ఫీడర్లకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

అంధుల వృద్ధాశ్రమానికి విరాళం

కదిరి: హైదరాబాద్‌లోని ఐటీఆర్ఆర్‌డీడీ సోచ్ అంధుల వృద్ధాశ్రమానికి కదిరి శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీం బాషా రూ.24 వేలు విరాళంగా ఇచ్చారు.

8న జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

కదిరి, న్యూస్‌టుడే: జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక ఈ నెల 8న నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు విజయ్‌కుమార్, మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఉదయం 9 గంటలకు సబ్ జూనియర్ బాలికలు, బాలురకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. క్రీడాకారులు 83176 73593, 94900 60424 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

కరుణించండి.. కొలువులు చూపండి

ఏళ్లుగా బాధిత కుటుంబాల ఎదురుచూపులు

కదిరి, న్యూస్‌టుడే: కరుణ చూపండి.. కారుణ్య నియామకాల కింద ఆదుకోండి అంటూ ఆర్టీసీలో పని చేస్తూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు వేడుకొంటున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులోని ఉద్యోగులు మృతిచెందితే మూడేళ్లలోపు దరఖాస్తు చేసుకుంటే కారుణ్య నియామకం చేసేవారు. అర్హతను బట్టి కండక్టర్, డ్రైవర్, శ్రామిక్, కానిస్టేబుల్ పోస్టుల్లో నియమించేవారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తర్వాత మూడేళ్ల వరకు ఎలాంటి కారుణ్యం కల్పించలేదు. కదిరి డిపో పరిధిలో 11 కుటుంబాలు కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్నాయి.

ఇబ్బంది పెడుతున్నారు

మా నాన్న ఆదినారాయణ. పుట్టపర్తి డిపోలో ఏడీసీగా పని చేస్తూ 2019లో మృతిచెందారు. అప్పటికే వయోపరిమితి దాటిన అమ్మకు కారుణ్య ఉద్యోగం కోసం దరఖాస్తు తీసుకున్నారు. తర్వాత వయసు మీరిందన్నారు. కుమార్తెగా నాకు ఉద్యోగం అడుగుతుంటే దీనికి మీ అమ్మ దరఖాస్తు చేసింది.. ఇప్పుడు నీ దరఖాస్తు తీసుకోలేమని అధికారులు అంటున్నారు. అర్హత ఉన్నా నాకు కండెక్టరు పోస్టు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం కరుణ చూపి ఆదుకోవాలి. - **రేవతి, ఓడీసీ**

ఇంటర్వ్యూకు పిలిచినా..

మా నాన్న విశ్వనాథ్ డ్రైవరుగా పనిచేసేవారు. 2020 అక్టోబరులో మృతి చెందారు. కారుణ్యం కింద ఉద్యోగానికి అమ్మకు చదువు లేదు. కుమార్తెగా నేను కండెక్టరు పోస్టుకు దరఖాస్తు చేశాను. ఇంటర్వ్యూకు సైతం పిలిచారు. ఏళ్లు గడుస్తున్నా ఉద్యోగం ఇవ్వక పోగా, తిరుగు సమాధానమూ లేదు. అధికారులు, మంత్రులకు పలుమార్లు వినతులు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనమూ చేకూరలేదు. - **స్రవంతి, కదిరి**

కలెక్టరు, మంత్రులను కలిసినా..

మానాన్న బాలవీరుడు కదిరి డిపోలో డ్రైవరుగా పనిచేసేవారు. 2023 అక్టోబరులో సర్వీసులో ఉండగా గుండెపోటుతో మృతి చెందారు. పెద్ద కొడుకుగా మా అన్న తిమ్మరాజు ప్రత్యామ్నాయ ఉద్యోగానికి దరఖాస్తు చేశారు. ఇంటర్వ్యూకు రమ్మని ఉత్తరం వచ్చింది. వైద్య పరీక్షల్లో అన్‌ఫిట్ అయ్యాడు. దీంతో ఉద్యోగం నాకివ్వమని అడిగాం. ఇప్పటికే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చాం, రెండోవాడికి ఇవ్వలేమంటున్నారు. అధికారులు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జిల్లా కలెక్టరు, మంత్రులను సైతం కలిసినా ప్రయోజనం లేకపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

- నవీన్ బాధిత కుటుంబసభ్యుడు

ప్రమాద రహిత ప్రయాణం లక్ష్యం

ఆర్టీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం ఇస్తున్న కరస్పాండెంట్లు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మోటారు వాహన తనిఖీ అధికారుల సూచనలు, రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తూ ప్రమాద రహిత ప్రయాణంపై దృష్టిపెట్టాలని కదిరి ఆర్టీఓ శ్రీనివాసులు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లకు సూచించారు. ఆర్టీఓ కార్యాలయంలో గురువారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఇటీవల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న దృష్ట్యా వాహన యజమానులు, డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నివారించే పరికరాలను బస్సులలో అందుబాటులో ఉంచుకోవడం, అత్యవసర ద్వారం వద్ద సీటు ఏర్పాటు చేయవద్దని, వాహనాలు కండీషన్‌లో ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం కరస్పాండెంట్‌లు తమ సమస్యలపై ఆర్టీఓకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో ఎంవీఐ వరప్రసాద్, కరస్పాండెంట్‌లు అనిల్‌కుమార్ రెడ్డి, శివశంకర్, కిరణ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోండి

ఎస్సై సత్యనారాయణకు వినతిపత్రం అందిస్తున్న డ్వాక్రా సంఘాల మహిళలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపేటలో డ్వాక్రా రుణాల రికవరీ నగదు కాజేసిన బిజినెస్ కరస్పాండెంట్ (బీసీ)పై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా సంఘాల మహిళలు డిమాండ్ చేశారు. చెన్నేకొత్తపల్లి ఠాణాకు తరలి వచ్చిన సంఘ సభ్యులు ఎస్సై సత్యనారాయణకు గురువారం ఫిర్యాదు చేశారు. కనుముక్కల బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి గ్రామంలో సైతం యానిమేటర్‌గా ఉన్నాడన్నారు. గ్రామంలో పది సంఘాల సభ్యులు చెల్లించిన రూ.33 లక్షల సొమ్ము కాజేసినట్లు అధికారులు నిగ్గు తేల్చారన్నారు. సదరు వ్యక్తి నుంచి రికవరీ చేసి తీసుకున్న రుణాలకు జమ చేయాలని ఎస్సై సత్యనారాయణకు విన్నవించారు. తాము తీసుకున్న రుణాలకు క్రమం తప్పకుండా నగదు చెల్లించామని, కృష్ణారెడ్డి బ్యాంకునకు సక్రమంగా చెల్లించలేదన్నారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

తలుపుల, న్యూస్‌టుడే: ఈదులకుంట్లపల్లి పంచాయతీ మంగివాండ్లపల్లిలో కడపకు చెందిన ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు గురువారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 75 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 21 మందికి అక్కడే కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరో 21 మందిని శస్త్రచికిత్సల కోసం కడప ఆసుపత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి స్నేహితుల సంస్థ అధ్యక్షుడు మన్సూర్, తలుపుల హోమియోపతి వైద్యులు లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై దృష్టి సారించండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు సూచించారు. గురువారం పుట్టపర్తి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఫార్మర్ కమ్యూనిటీ గ్రూప్ ద్వారా పంట ఉత్పత్తుల అమ్మకాలు కొనసాగించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీపీలు విజయ్‌కుమార్, శ్రీరాం రెడ్డి, పుల్లప్ప, ఎంపీటీసీ సభ్యురాలు మధురిమ, అధికారులు, స్థానిక సర్పంచులు, గ్రామకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలతో ప్రయాణికులకు చేరువ

కదిరి, న్యూస్‌టుడే: మెరుగైన సేవలతో ప్రయాణికులను ఆర్టీసీకి చేరువ చేయాలని కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. కదిరి డిపోను గురువారం ఆయన తనిఖీ చేశారు. డీఎం ఛాంబర్‌లో ప్రయాణికులకు సౌకర్యాలపై డీఎం మైనొద్దీన్, ఇతర సిబ్బందితో సమీక్షించారు. ఉమ్మడి అనంత జిల్లాలో కదిరి డిపో ఆదాయం పెరిగినట్లు పేర్కొన్నారు. ఇందుకు కృషి చేస్తున్న కండెక్టర్లు, డ్రైవర్ల పాత్ర, డీఎం కృషిని ప్రశంసించారు. ఏఈ రామకృష్ణ, కార్గో సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సిబ్బంది అశ్వత్థమయ్య, కృష్ణయ్య, చంద్రశేఖర్, బాలునాయక్, శ్రీనివాసులు, రియాజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడి మృతికి నివాళి

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నయల్లంపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు శ్రీరాములనాయుడు(77) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయన మృతదేహానికి నివాళి అర్పించారు.

దిష్టిబొమ్మలా చేతిపంపు

నల్లచెరువు మండలం పెద్దయల్లంపల్లి గ్రామంలో 42వ జాతీయ రహదారికి ఆనుకొని చేతిపంపు దిష్టిబొమ్మలా మారింది. మరమ్మతులకు గురై ఐదేళ్లవుతున్నా బాగు చేయడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. దాన్ని వినియోగంలోకి తెస్తే పంచాయతీ బోరుమోటారు మరమ్మతుకు గురైనప్పుడు అవసరాలు తాగునీరు తీసుకెళ్లడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, నల్లచెరువు

అంగన్‌వాడీ భవనానికి గ్రహణం

కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ బాలప్పగారిపల్లి గ్రామంలో ఏడేళ్ల కిందట అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టారు. రూ.7 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టి, సుమారు 70 శాతం పూర్తి చేశారు. గత ప్రభుత్వంలో పురోగతి లేకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఈ భవనాన్ని స్థానికులు పశువుల పాకలా వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గురురాజగుప్తా దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసింది. టెండర్ పిలిచి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

కంకర కష్టాలు తీరేదెన్నడో?

తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి నుంచి దేవలానాయక్‌తండా వరకు తారురోడ్డు ఏర్పాటు కలగా మిగిలింది. ఈ గ్రామాల మధ్య 4.80 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణాన్ని రూ.3.40 కోట్ల అంచనాలతో ప్రారంభించారు. కంకర సైతం పరిచారు. ఏడాది కావస్తున్న పనులు పూర్తి చేయలేదు. ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై పీఐయూ ఇంజినీర్ రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించినందున పనులు ఆగిపోయాయన్నారు. ప్రస్తుతం హైకోర్టులో కేసు విచారణలో ఉంది. న్యాయస్థానంలో సమస్య పరిష్కారం కాగానే పనులు పూర్తి చేస్తామన్నారు. – **న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే..

ధర్మవరం మార్కెట్‌లో ఉన్న కొందరు దుకాణదారులు కుళ్లిపోయిన కూరగాయలను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం మెట్ల వద్ద పడేస్తున్నారు. దాన్ని సకాలంలో తొలగించడం లేదు. దీనికితోడు పశువులు అక్కడే పేడ వేస్తున్నాయి. దాన్ని తొక్కుకుంటూనే ప్రజలు వెళ్తున్నారు. భరించలేని కంపు వస్తుండటంతో ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. సమస్యను పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తీసుకెళ్లగా మార్కెట్‌లో చెత్త వేసేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాం. అక్కడ వేసేలా దుకాణదారులను ఆదేశిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

‘వందేమాతరం ఉత్సవాలు నిర్వహించాలి’

పుట్టపర్తి, న్యూస్‌టుడే: వందేమాతరం జాతీయ గీతం ఆవిష్కరించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సూచనల మేరకు వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు భాగస్వాములు అయ్యేలా ఉత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించాలని పేర్కొన్నారు.

నేత్రాలు దానం

ధర్మవరం: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నాగయ్య(80) గురువారం మృతి చెందారు. యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించడంతో నాగయ్య నేత్రాలను దానం చేసేందుకు భార్య లక్ష్మీదేవి, కుమారులు విశ్వనాథ్, నాగేష్ అంగీకరించారు. డా.బీవీ సుబ్బారావు, టెక్నీషియన్ రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. ఫౌండేషన్ ప్రతినిధులు వైకే శ్రీనివాసులు, కేతా లోకేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ఉపాధ్యాయులతో విద్యార్థిని పూజ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పూజ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రమాదేవి తెలిపారు. ఇటీవల అనంతపురంలో జరిగిన పోటీల్లో 70 కిలోల క్యాటగిరిలో పూజ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. గురువారం విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పూజ పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీడీలు చామంతి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

శాంతి

హిమబిందు

ధర్మవరం పట్టణం: పట్టణానికి చెందిన శాంతి, హిమబిందు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని కోచ్ పృథ్వీ తెలిపారు. అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-17 విభాగంలో శాంతి, అండర్-14 విభాగంలో హిమబిందు ఉత్తమ ప్రదర్శన చేశారు. కర్నూలులో జరిగే పోటీల్లో శాంతి, బాపట్లలో నిర్వహించే పోటీల్లో హిమబిందు పాల్గొంటారని కోచ్ తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, సిబ్బంది

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని హరీష్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎమ్మెస్ కిరణ్ తెలిపారు. అండర్-14 పోటీలకు పవిత్ర, ప్రీతం సింగ్, అండర్-17 పోటీలకు హృతిక, హిమబిందు, శైలజ ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి అండర్-14 పోటీలు చిత్తూరు జిల్లా కలికిరిలో, అండర్-17 పోటీలు విజయవాడలో జరుగుతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఖాదర్‌వలి, ప్రసన్నకుమార్, సిబ్బంది అభినందించారు.

వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్‌తో రిత్విక్

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రిత్విక్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం గోపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్ తెలిపారు. అనంతపురం జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా ఖోఖో అండర్-14 విభాగంలో రిత్విక్ ప్రతిభ కనబరిచాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని వారు అభినందించారు.

క్రీడాకారిణికి ప్రోత్సాహం

కదిరి, న్యూస్‌టుడే: కదిరి నుంచి అండర్-19 రాష్ట్ర మహిళా జట్టుకు స్టాండ్‌బైగా తేజశ్విని రాణిస్తోంది. ఆమెకు డోన్‌లో డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాసులు జత రన్నింగ్ షూస్, అసిక్స్ స్పైక్ షూస్‌కు అవసరమైన ప్రోత్సాహకాన్ని గురువారం అందించారు. కోచ్ నజీర్, సీనియర్ క్రీడాకారులు జగన్, మాబు, ఉదయ్, శామీర్, షకీల్ పాల్గొన్నారు.

స్పందించారు.. సరిచేశారు

నల్లమాడ, న్యూస్‌టుడే: కుటాలపల్లి లక్ష్మీపతిరెడ్డి పొలం గుండా ఎస్సీ కాలనీకి వెళ్లే విద్యుత్తు లైన్ కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. గ్రామస్థులు లైన్‌మెన్ సుబ్బారెడ్డికి ఫోన్ ద్వారా విషయం తెలిపారు. ఆయన వెంటనే స్పందించి తీగలను సరిచేశారు.

క్రైం కార్నర్

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని మహబూబ్‌షరీఫ్‌కు చెందిన బంగారు తయారీ దుకాణంలో ఈ ఏడాది ఆగస్టు 28న, మహేష్‌కు చెందిన దుకాణంలో ఈ నెల 1న జరిగిన దొంగతనం కేసులో నిందితుడు హరీష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సీకేపల్లికి చెందిన హరీష్ కొన్నేళ్లుగా కడపలోని చిన్నచౌక్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. దొంగతనానికి పాల్పడి 2022లో జైలుకెళ్లాడు. బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ చోరీలు చేస్తున్నాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా ఈ రెండు చోరీలు హరీష్ చేసినట్లు గుర్తించి, స్థానిక మైదుకూరు రోడ్డులో అతడిని అరెస్టు చేసి 18.01 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి కోటి కాలనీలో నివాసం ఉంటున్న రాజు భార్య పూజిత అదృశ్యంపై స్థానిక పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. నెల కిందట ఆమె డ్వాక్రా సంఘంలో భర్తకు తెలియకుండా రూ.9 వేలు రుణం తీసుకొని ఖర్చు చేసింది. విషయం తెలుసుకున్న భర్త, తల్లిదండ్రులు పూజితను మందలించారు. తన భార్య కుమార్తెను తీసుకొని వెళ్లిపోయిందని రాజు గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

ముగ్గురికి గాయాలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉన్న బాలన్న, లక్ష్మీదేవి గురువారం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన వెంకటగారిపల్లి గ్రామానికి చెందిన రమణయ్య ఢీకొన్నాడు. ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కాగా ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు.

భర్తతో గొడవపడి..

నాంపల్లి, న్యూస్‌టుడే: భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన ఉదంతం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శాంతికుమార్ తెలిపిన కథనం ప్రకారం.. పుట్టపర్తికి చెందిన దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త దినసరి కూలీ పనులు చేస్తున్నాడు. కుటుంబంతోపాటు ఏడాది క్రితం నగరానికి వలసొచ్చి నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని అండాళమ్మ బస్తీలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇదిలా ఉండగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. గత నెల 23న ఇంట్లోంచి బయటికి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సిగరెట్ డబ్బు విషయంలో గొడవ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి రైల్వేస్టేషన్ రోడ్డులోని దుకాణంలో విజయభాస్కర్ అనే వ్యక్తి సిగరెట్ కొని ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు దుకాణదారు షంషాద్‌కు చెప్పారు. డబ్బులు రాలేదని ఆమె విజయభాస్కర్‌తో వాగ్వాదానికి దిగింది. మాటామాట పెరిగి రెండు కుటుంబాలు ఘర్షణకు దిగి పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ

నంబులపూలకుంట, గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీ సోమరాసుకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, క్షేత్రసహాయకుడి కుటుంబ సభ్యులైన కుమారనాయుడు, పాలకొండయ్యనాయుడు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో దాడులు చేసుకొని పరస్పరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారనాయుడితో పాటు మరో ఇద్దరు, పాలకొండయ్యతో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు.

వ్యవసాయ తోటలో నియంత్రిక ధ్వంసం

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారంపల్లిలో రైతులు నారపరెడ్డి, హనుమంతరెడ్డి వ్యవసాయ తోటలో విద్యుత్తు నియంత్రికను దొంగలు పగులగొట్టి అందులోని ఆయిల్, కాపర్, సిల్వర్ తీగలను ఎత్తుకెళ్లారు. బాధిత రైతులు గురువారం గుర్తించి ధర్మవరం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురు గాయపడ్డారు. మండల కేంద్రానికి సమీపంలోని 44వ జాతీయ రహదారి కూడలిలో ఓ దాబా వద్ద చోటు చేసుకుంది. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన సూరి, సీకేపల్లి మండలం హర్యాన్‌చెరువు గ్రామానికి చెందిన కేశవయ్య ద్విచక్ర వాహనంపై చెన్నేకొత్తపల్లికి వెళుతున్నారు. న్యామద్దల గ్రామానికి చెందిన విశ్వనాథ్, బాషా ఇద్దరు మిత్రులు ధర్మవరం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. చెన్నేకొత్తపల్లి కూడలి వైపు వచ్చే క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీ కొన్నాయి. వాటిపై ఉన్న నలుగురూ గాయపడ్డారు. ప్రైవేట్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సూరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పల్లెలు.. మురుగు కూపాలు

● డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే వర్షంనీరు ● రాకపోకలకు తప్పని ఇబ్బందులు

నాయనపల్లి గ్రామంలోకి వెళ్లే దారిలో బురద

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలంలోని దాడితోట, శివంపల్లి, నాయనపల్లి, పిన్నదరి, నార్సింపల్లి, సీసీరేవు గ్రామాల్లో అడుగు పెట్టాలంటే.. బురద దాటాల్సి వస్తోంది. వర్షంనీరు రోడ్లపై నిల్వ చేరి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలోని మురుగును రోడ్లపైనే వదులుతున్నారు. దీంతో ఆ నీరు పాచిపట్టి దుర్వాసన వస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే దారుల్లో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా.. అధికారులు వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాకపోకలకు రోజూ బురద కష్టాలు తప్పడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. కొందరు ద్విచక్ర వాహనదారులు బురదలో కిందపడుతున్నారు.

దోమల దండయాత్ర

● బురద నిల్వ ఉన్న చోట వాటి పక్కనే నివాసాలు ఉన్న ప్రజలకు కంటిమీద కునుకు ఉండదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమలు దండయాత్ర చేస్తున్నాయని దాడితోట గ్రామానికి చెందిన విజయ్ వాపోతున్నారు.

● శివంపల్లి, ఆత్మకూరు గ్రామాల ప్రజలు తాడిమర్రికి రావాలంటే గుంతలు పడిన దారిని దాటి రావాలి. గుంతల్లో బురద పేరుకుని వాహనదారులు దాన్ని అంచనా వేయలేక కిందపడుతున్నారు. సమస్యను ర.భ.శా డీఈ నాగపుల్లంరావు దృష్టికి తీసుకెళ్లగా దాడితోట గ్రామంలో రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. అధికారులతో మాట్లాడి నీరు ఎక్కడ నిలబడకుండా శాశ్వత పరిష్కారం చూపించే పనులు చేయిస్తాం. మరికొన్ని దారులకు కూడా నిధులు వచ్చినట్లు ఆయన చెప్పారు.

● నాయనపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ప్రభుత్వ పాఠశాల ముందు భాగంలో వర్షపు నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుంది. నీరంతా పాచిపట్టి దానిపై విద్యార్థులు పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి.

(c) eenadu

పసిగట్టాలి.. పని పట్టాలి..!

నిద్రావస్థలో పోలీసుల నిఘా వ్యవస్థ

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన విధి. దాన్ని సక్రమంగా నిర్వర్తించాలంటే ముందస్తు ప్రణాళిక, సమాచార సేకరణ, పరిస్థితుల అంచనా వంటివి చాలా కీలకం. ఆ విషయంలో జిల్లా పోలీసుశాఖ వెనకబడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. తరచూ ఎదురవుతున్న లా అండ్ ఆర్డర్ సమస్యలే అందుకు నిదర్శనం. చాలా స్టేషన్ల పరిధిలో నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉంది. అసలు ఏం జరుగుతుందనేది కూడా అక్కడి పోలీసులకు తెలియని పరిస్థితి నెలకొంది.

★ శ్రీకాకుళం నగరంలోని బలగ వద్ద గతేడాది అక్టోబరు 16న సనపల సురేష్ అనే వ్యక్తిని కొందరు అడ్డగించి రోడ్డుపైనే దాడి చేశారు. దాదాపు గంట పాటు హడావుడి జరిగినా పోలీసులకు విషయం తెలియలేదు.

★ ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. అక్కడి వివాదాల సంగతి పోలీసులు పసిగట్టలేకపోవడంతో అది ఓ హత్యకు దారి తీసింది.

★ ఇటీవల కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన విషయంలోనూ అంతే. ఏకంగా 20 వేల మంది భక్తులు పోటెత్తి.. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినా స్థానిక పోలీసులకు విషయం తెలియలేదు. జిల్లా అధికారులు సమాచారం తెలిపాక అప్రమత్తమయ్యారు.

తీరు మారకే ఇబ్బందులు..

ఎస్పీ కె.వి మహేశ్వరరెడ్డి నిత్యం పోలీసు అధికారులు, సిబ్బందితో కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఆయా పరిధిలోని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ఆ సమయంలో కొందరు మాత్రమే అప్రమత్తంగా ఉంటూ స్పందిస్తున్నారు. మరికొందరు ఎంత చెప్పినా అలసత్వం వీడకపోవడంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. నిఘా వ్యవస్థ నిద్ర వీడితేనే జిల్లాలో నేర నియంత్రణతో పాటు దుర్ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని అంతా భావిస్తున్నారు.

కలపకు కాళ్లు.. పలకరు వాళ్లు..!



జిల్లాలో కలప అక్రమ రవాణా ఏ విధంగా సాగుతోందనేందుకు పోలాకి మండల పరిధిలోని చల్లాయవలసలో గురువారం కనిపించిన ఈ దృశ్యమే సాక్ష్యం. మండలంలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఉన్న మూడు సామిల్లులకు టన్నుల కొద్దీ సరుగుడు, మామిడి కలప చేరుతోంది. అధికారులకు విషయం తెలిసినా కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాసరావు, అటవీశాఖ సెక్షన్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ చెట్లు కొట్టేందుకు ఎవరికీ అనుమతులివ్వలేదని, నిఘా ఉంచి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పోలాకి

కిలకిలా రావాలు.. వినిపిస్తాం రండి..!

పెయింటెడ్ స్టార్క్ పక్షులు

పెలికాన్ విహంగాలు

'సిక్కోలు వాసులారా.. మేమండీ పెలికాన్, పెయింటెడ్ స్టార్క్ పక్షులం. మమ్మల్ని చూడాలన్నా.. మా కిలకిలారావాలు వినాలన్నా.. ఆలస్యం చేయకుండా వచ్చేయండి' అంటూ విహంగాలు ఆహ్వానం పలుకుతున్నాయి. గత నెలలోనే ఇవి టెక్కలి మండలంలోని తేలినీలాపురానికి వచ్చాయి. ఏప్రిల్ వరకు ఇక్కడే ఉంటాయి. ఈ సమయంలో గుడ్లు పెట్టి.. ఆ తర్వాత తిరిగి వెళ్లిపోతాయి. వీటితో ఈ ప్రాంత ప్రజలది విడదీయరాని అనుబంధం. వీటికి సంరక్షణకు స్థానికులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ విదేశీ పక్షులు తేలినీలాపురానికి వస్తున్నాయి. పర్యాటకుల్ని ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమూ చర్యలు తీసుకుంటోంది. సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో వాచ్ టవర్ నిర్మాణంతో పాటు ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. ఏటా నవంబరు, డిసెంబరు నెలల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.
– న్యూస్‌టుడే, టెక్కలి

బాలియాత్ర.. తెలుసా చరిత్ర..!

నరసన్నపేట నియోజకవర్గం శ్రీముఖలింగంలో మధుకేశ్వర స్వామి ఆలయం నుంచి ఈ నెల 9న బాలియాత్ర జరగనుంది. ఈ కార్యక్రమానికి కార్తిక పౌర్ణమి రోజున అంకురార్పణ సైతం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా ఉత్సవ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతకీ ఈ యాత్ర వెనకున్న చరిత్ర ఏంటో తెలుసుకుందాం రండి.

కళింగ ప్రాభవాన్ని చాటి చెప్పే బాలియాత్ర ఈనాటిది కాదు. ఒకప్పుడు కళింగ రాజ్యానికి శ్రీముఖలింగం రాజధానిగా ఉండేది. మగధ సైన్యం పలుమార్లు కళింగ రాజ్యంపై దండయాత్రలు చేసింది. ఆ సమయంలో ఎంతో మంది సైనికులు వీర మరణం పొందారు. వారిని తలచుకుంటూ ఏటా కార్తిక పౌర్ణమి రోజున వంశధార నదికి వెళ్లి పితృతర్పణాలు విడిచిపెట్టేవారు. కాలక్రమేణా రాజ్య విస్తరణలో భాగంగా రాజధానిని కటక్‌కు తరలించిన తర్వాత ఈ యాత్ర ప్రాభవం తగ్గిపోయింది. గతేడాది పునఃప్రారంభించారు. ఇదే కాకుండా అప్పట్లో బాలి ద్వీపానికి వ్యాపార నిమిత్తం వెళ్లిన వ్యాపారులు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ పౌర్ణమి నాడు నదిలో తెప్పలు వదిలేవారని తామ్ర పత్రాల్లో ఉందని అర్చకులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు, నరసన్నపేట

మాకెందుకు ఈ-కేవైసీ..!

వివరాల నమోదుకు ఆసక్తి చూపని వేతనదారులు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, సక్రమంగా పనులు కల్పించేందుకు, సకాలంలో బిల్లులు చెల్లించేందుకు కేంద్రం ప్రభుత్వ ఈ-కేవైసీని తప్పనిసరి చేసింది. జిల్లావ్యాప్తంగా కొన్ని రోజుల నుంచి వేతనదారుల వివరాల నమోదు ప్రక్రియ జరుగుతోంది. అధికారులు అవగాహన కల్పిస్తున్నా కొందరు వివరాలు తెలిపేందుకు ఆసక్తి చూపట్లేదు.

★ సిబ్బంది వేతనదారులకు దీనిపై అవగాహన కల్పించినా చాలా మంది పట్టించుకోలేదు. చేసేదేమీ లేక చాలా చోట్ల ఇళ్లకు వెళ్లి మరీ ప్రక్రియ పూర్తి చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

★ గతంలో కొందరు పనులకు రాకుండానే సిబ్బందికి ఎంతో కొంత ముట్టజెప్పి మస్తర్లు వేయించుకొని వేతనాలు పొందేవారు. దానికి అడ్డుకట్ట వేయడంతో పాటు వలసల నివారణకు ఈ-కేవైసీ దోహదపడుతుందని అధికారులు చెబుతున్నారు.

★ 'ఇంకా 14 శాతం మంది ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉంది. అది కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనంతరం నూతన విధానం అమల్లోకి వస్తుంది' అని డ్వామా పీడీ బి.సుధాకరరావు తెలిపారు.

జిల్లాలో మండలాలు: 30 వేతనదారులు: 5,83,904 ఈ-కేవైసీ చేయాల్సింది: 82,177

మాస్టారూ మీకోసమే..!

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ప్రకటన విడుదల చేసింది. సర్వీసులో ఉన్న టీచర్లు సైతం రాసేందుకు అవకాశం కల్పించింది. జిల్లాలో డీఎస్సీ ద్వారా నేరుగా నియమితులై.. టెట్ అర్హత సాధించని ఉపాధ్యాయులంతా పరీక్ష రాసేందుకు సన్నద్ధమవుతున్నారు.

విధి విధానాలు ఇవేనండి..

★ పరీక్ష 150 మార్కులకు ఉంటుంది. 150 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఇస్తారు.

గతంలో పేపర్ 2ఏ రాసేందుకు డిగ్రీలో ఓసీలు 45 శాతం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 40 శాతం మార్కులు సాధించవారే అర్హులు. ఈసారి ఆ శాతాలను 50, 45కి పెంచారు.

★ ఎస్జీటీకి పేపర్ 1ఏ, ప్రత్యేక టీచర్ పోస్టుకు 1బీ, స్కూల్ అసిస్టెంట్లు(ఆరు నుంచి 8 తరగతులు) పోస్టులకు పేపర్ 2బీ రాయాలి.

★ మూడేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ, ఎంఈడీ చేసిన ఓసీ అభ్యర్థుల్లో పీజీలో 55 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 50 శాతం మార్కులు సాధిస్తేనే టెట్ రాసేందుకు అర్హులు.

★ 2011కు ముందు బీఈడీ, డీఈడీ కోర్సుల్లో అప్పటికే ప్రవేశం పొంది ఉంటే వారికి డిగ్రీలో కనీస అర్హత మార్కులు వర్తించవు.

★ టెట్ అర్హత సాధించాలంటే ఓసీలు 60 శాతం, బీసీలు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 40 శాతం మార్కులు సాధించాలి.

జిల్లాలో పాఠశాలలు: 2,653 ఉపాధ్యాయులు: 11,468 మంది టెట్ రాయాల్సినవారు: 9,200 మంది (సుమారుగా)

జేజేఎం పనులపై దృష్టి పెట్టండి

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చిత్రంలో సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో జల్‌జీవన్ మిషన్(జేజేఎం) పనుల వేగవంతంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం డిప్యూటీ ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో 15 మందితో కూడిన విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. అందులో సగం మంది మహిళలు ఉండాలని, సర్పంచి కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారన్నారు. నీటి నాణ్యతను పరీక్షించే టెస్టింగ్ కిట్లను తక్షణం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. హర్ ఘర్ జల్ డిక్లరేషన్ పనికి సంబంధించిన పనుల పురోగతి ఒక్క నిమిషం నిడివితో వీడియో రికార్డు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతీసౌజన్య పాల్గొన్నారు.

మార్చాలని.. చేర్చాలని..!

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, టెక్కలి

జిల్లాల పునర్విభజన ప్రక్రియను వైకాపా పాలకులు శాస్త్రీయత పాటించకుండా ఇష్టారీతిన చేపట్టారు. రెవెన్యూ డివిజన్లు, నియోజకవర్గాలు, మండలాలకు సంబంధం లేకుండా నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిని అధిగమించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పుచేర్పులపై కసరత్తు చేస్తోంది. సిక్కోలులోనూ వివిధ ప్రాంతాల్లో మార్పులు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

★ మెళియాపుట్టి మండల కేంద్రానికి 25 కి.మీ. దూరంలోని గొప్పిలి గ్రామం పలాసకు దగ్గరగా ఉన్న నేపథ్యంలో ఆ ఊరిని టెక్కలి నుంచి పలాస డివిజన్‌లో చేర్చండి.

★ పాతపట్నం నియోజకవర్గం అంతా టెక్కలి రెవెన్యూ డివిజన్‌లోనే ఉన్నా దూరమవుతుందనే ఉద్దేశంతో శ్రీకాకుళంలోకి మార్చాలని ఎల్ఎన్‌పేట ప్రజలు కోరుతున్నారు.



ఇలా.. గందరగోళంగా..

★ టెక్కలి నియోజకవర్గంలోని మూడు మండలాలు టెక్కలి డివిజన్‌లో ఉండగా నందిగాం మాత్రం పలాస డివిజన్‌లో కలిపారు. దీంతో ఆ మండల ప్రజలు రెవెన్యూ అవసరాలకు వ్యయప్రయాసలకోర్చి పలాస రావాల్సిన పరిస్థితి నెలకొంది.

★ నరసన్నపేట నియోజకవర్గంలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు మండలాలు శ్రీకాకుళం డివిజన్‌లో ఉన్నాయి. సారవకోటను మాత్రం టెక్కలి డివిజన్‌లో చేరడంతో గందరగోళం ఏర్పడింది.

★ పాతపట్నం, సారవకోట, టెక్కలి మండలాల్లోని కొన్ని పంచాయతీలను కలిపి 'తెంబూరు ఫిర్కా' మండలం ఏర్పాటు చేయాలి.

★ కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, పోలాకి మండలాలకు కూడలిగా ఉన్న బోరుభద్ర లేదా పిన్నింటిపేట ప్రాంతాలు కేంద్రంగా మండలాన్ని ప్రకటించాలి.

★ మెట్టూరు, బారువ, మురపాక, మండవకురిటి తదితర ప్రాంతాలను మండల కేంద్రాలుగా చేయాలి.

★ పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట మండలాన్ని శ్రీకాకుళం జిల్లాలోకి బదిలీ.

★ మూలపేట పోర్టు నేపథ్యంలో నౌపడాను మండల కేంద్రంగా చేయండి.

★ ఇచ్ఛాపురం నుంచి జిల్లా కేంద్రానికి రావాలంటే 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. దీంతో పలాసను జిల్లా కేంద్రంగా చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది.

విభజిస్తే మేలని కొన్ని..

మండలం	గ్రామం	ఎక్కడి నుంచి
వజ్రపుకొత్తూరు	డోకులపాడు	చిన్నవంక
కంచిలి	కట్టివరం	పెద్దశ్రీరామపురం
లావేరు	గుర్రాలపాలెం	అదపాక
పొందూరు	తుంగపేట	రాపాక
ఆమదాలవలస	చీమలవలస	కొర్లకోట
జి.సిగడాం	దవళపేట	సంతవురిటి

నివేదిక రూపొందిస్తాం..

జిల్లాలోని రెవెన్యూ గ్రామాలు, మండలాల పరిధిలో మార్పులు కోరుతూ వినతులు వస్తున్నాయి. వాటిని పరిశీలిస్తున్నాం. అన్ని ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.
– ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

పెద్దపాడు దారిలో ఇరకాటం

జిల్లా కేంద్రంలోని కీలక మార్గాల్లో ఒకటైన పెద్దపాడు రహదారిలో రాకపోకలకు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. నగరంలోని రామలక్ష్మణ కూడలి నుంచి పెద్దపాడు వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండటమే అందుకు కారణం. శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ(సుడా) నిధులు రూ.4 కోట్లతో నగరపాలక సంస్థ, ఆర్‌అండ్‌బీశాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా బీటీ రహదారి ఏర్పాటుకు ఇరువైపులా గోతులు తవ్వారు. మరోవైపు విభాగిని నిర్మాణం జరుగుతోంది. దీంతో రోడ్డంతా ఇరుకుగా మారి, రాళ్లు తేలిపోవడం, పశువుల సంచారంతో వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు మాట్లాడుతూ పనులు వేగవంతం చేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

అనాలోచిత నిర్ణయానికి ఆనవాళ్లు..!

వైకాపా హయాంలో రీసర్వే పనులు ప్రారంభం కాకముందే పలు రెవెన్యూ గ్రామాల్లో పెద్ద ఎత్తున రాళ్లను తీసుకొచ్చారు. ముందు కొన్ని సాధారణ రాళ్లు రాగా.. ఆ తర్వాత జగనన్న భూసర్వే పేరుతో ఉన్నవి వచ్చాయి. మొదటి విడతలో కొన్నింటిని పాతిపెట్టి.. మిగిలినవి వదిలేశారు. వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజాధనం వృథా అయ్యింది. వజ్రపుకొత్తూరు మండలం తాడివాడ ప్రాథమిక పాఠశాలలోని అసంపూర్తి భవనంలో ఉన్న వందల సర్వే రాళ్లను చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

జ్వరాలతో జాగ్రత్తమ్మా..!

గార మండలం శాలిహుండం కేజీబీవీలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. విద్యాలయంలో మొత్తం 287 మంది విద్యార్థులుండగా 39 మంది జ్వరంతో బాధపడుతూ ఇళ్లకు వెళ్లిపోయారు. మరో 20 మంది దగ్గు, తలనొప్పి, జ్వరంతో సతమతమవుతుండగా వారికి సెలైన్లు ఎక్కిస్తున్నారు. గురువారం తహసీల్దారు ఎం.చక్రవర్తి, ఎంపీడీవో రఘు కేజీబీవీని సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వంటశాలకు వెళ్లి సాంబారు నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకాధికారిణి రజనికి సూచించారు. – న్యూస్‌టుడే, గార(శాలిహుండం)

నౌపడలో స్థిరాస్తి వ్యాపారులకు శ్రీముఖాలు

ఈనాడు కథనానికి స్పందన

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం నౌపడలో అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్లపై అధికారులు దృష్టి సారించారు. ఈ నెల 3వ తేదీన 'అక్రమాలకు సపోర్టు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. పలువురు స్థిరాస్తి వ్యాపారులకు ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి గురువారం శ్రీముఖాలు జారీ చేశారు. అనుమతుల్లేని లేఅవుట్లను తొలగిస్తామని అందులో పేర్కొన్నారు.

వేతనాలు వారివి.. వాటాలు వీరికి..!

భద్రతా సిబ్బంది పొట్టకొడుతున్న వైనం

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న భద్రతా సిబ్బంది పేరుతో కొందరు కాసులు దండుకుంటున్నారు. కమీషన్ల కక్కుర్తితో కష్టపడిన వారి చేతికి వేతనాలందకుండా చేస్తున్నారు. ఇవ్వాల్సిన దాంట్లో కోతలు విధిస్తూ వారి పొట్టకొడుతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇటీవల 'పీజీఆర్ఎస్'లోనూ ఫిర్యాదు చేశారు.

★ **మొత్తం భద్రతా సిబ్బంది:** 300 మంది

★ **పని ప్రదేశాలు:** శ్రీకాకుళం సర్వజనాసుపత్రి, వైద్య, నర్సింగ్ కళాశాలలు, పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం, టెక్కలి జిల్లా ఆసుపత్రి, టెక్కలి, నరసన్నపేట, సోంపేట సీహెచ్‌సీలు

జరుగుతోంది ఇదీ..

ప్రభుత్వం జూన్‌లో ఓ ప్రైవేట్ సంస్థకు భద్రతా సిబ్బంది నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ ఒప్పందం కుదుర్చుకుంది. దాని ప్రకారం సిబ్బందికి రూ.18,600 చొప్పున వేతనం ఇవ్వాలి. అందులో పీఎఫ్, ఈఎస్ఐ పోనూ ఖాతాల్లో రూ.13,960 జమ కావాలి. కేవలం రూ.12,099 మాత్రమే జీతం వేస్తున్నారు. మిగిలిన మొత్తం ఏమైందని అడిగితే ఎవరూ సమాధానం చెప్పట్లేదు. ఇంకా సెప్టెంబరు, అక్టోబరు వేతనాలు చెల్లించాల్సి ఉంది.

బాధితుల ఆరోపణలు ఇలా..

★ విషయాన్ని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే సిబ్బందిపై ఏజెన్సీ ప్రతినిధులు ఆంక్షలు విధిస్తున్నారు. బదిలీ చేయడం, విధుల నుంచి తొలగించడం, హాజరు వేయకుండా జీతాల్లో కోతలు పెట్టడం చేస్తున్నారు.

★ పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ములు కూడా సకాలంలో జమ చేయట్లేదు.

★ ఆసుపత్రి వర్గాలు సైతం సంబంధిత సంస్థలతో చేతులు కలిపి గత తొమ్మిది నెలల కాలంలో సుమారు రూ.1.33 కోట్లు వాటాలు పంచుకున్నారు.

★ 'భద్రతా సిబ్బందిని ఏజెన్సీ నిర్వహిస్తోంది జీతాలు వారే చెల్లిస్తారు. సిబ్బంది పనితీరు నివేదికను మాత్రమే ఆసుపత్రి తరఫున అందజేస్తాం. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం' అని శ్రీకాకుళం సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు.

(c) eenadu

ఈ రాకెట్‌లు పతకాలు కొల్లగొడతాయ్

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాకెట్ ఝుళిపిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపుతూ పతకాల పంట పండిస్తున్నారు. వీరి ప్రతిభకు మెచ్చి తమిళనాడుకు చెందిన ఎస్ఆర్ఎం వర్సిటీ క్రీడాకోటాలో ఇంజినీరింగ్ సీట్లను ఉచితంగా అందజేసింది. ఇటీవల రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటారు.

–న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

స్టార్ ఆఫ్ ఆంధ్ర

ఎచ్చెర్లకు చెందిన **ముంత గాయత్రి** ఏడు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. గతేడాది సబ్‌జూనియర్స్ జాతీయ స్థాయి పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన గాయత్రి రజతపతకం సాధించడంతో పాటు 'స్టార్ ఆఫ్ ఇండియా', 'స్టార్ ఆఫ్ ఆంధ్ర' పురస్కారాలు సొంతం చేసుకుంది. క్రీడాకోటాలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉచితంగా ఇంజినీరింగ్ సీటు సాధించింది. ఎచ్చెర్ల పోలీసు క్వార్టర్స్‌లో శిక్షకుడు ఎస్సై తారకేశ్వరరావు, మధుసూదనరావు శిక్షణలో మెలకువలు నేర్చుకున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారతదేశం తరపున ఆడటమే లక్ష్యమని గాయత్రి తెలిపింది.

ప్రభుత్వ కొలువు సాధించాలని

రెండుసార్లు జాతీయస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకుంది శ్రీకాకుళం మండలం సానివాడ గ్రామానికి చెందిన **బెండు జ్యోత్స్న**. సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్, స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, నాలుగు కాంస్య పతకాలు ఖాతాల్లో వేసుకుంది. క్రీడాకోటాలో ప్రభుత్వ కొలువు సాధించడమే ధ్యేయమని తెలిపింది.

12 సార్లు విజేత

అవాంతరాలు ఎదురైనా.. లక్ష్య ఛేదనలో వెనకడుగు వేయలేదు ఎచ్చెర్లకు చెందిన **సింగూరు నందిని.** నాన్న ఇటీవల మరణించగా తల్లి లక్ష్మి ఇంటి వద్ద ఇస్త్రీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాలుగేళ్లుగా ఎచ్చెర్లలోని వైఎల్ఆర్ బాల్‌బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో పోటీల్లో నాలుగు రజత, డబుల్స్‌లో కాంస్య పతకాలు కొల్లగొట్టింది. 12 సార్లు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి ఎస్ఆర్ఎం వర్సిటీలో క్రీడాకోటాలో ఉచితంగా ఇంజినీరింగ్ సీటు సాధించింది.

తొలి మ్యాచ్‌లోనే పతకం

ఆరుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న శ్రీకాకుళం మండలం సానివాడకు చెందిన **చల్ల శ్రావణి** రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్య పతకాలు సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లో రజతంతో పాటు స్టార్ ఆఫ్ ఆంధ్ర అవార్డు, తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని సబ్‌జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో కాంస్యం సాధించింది.

'బాల్‌బ్యాడ్మింటన్ క్రీడల్లో గత నాలుగేళ్లుగా వరుస విజయాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది ఏడుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలో ప్రతి మండలంలో బాల్‌బ్యాడ్మింటన్ క్లబ్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం' అని శ్రీకాకుళం జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీవీజీ కృష్ణంరాజు తెలిపారు.

తాళాలు తీస్తారు.. గొళ్లెం వేసి కనిపించరు

సంతబొమ్మాళి మండలం తోటాడ అంగన్‌వాడీ కేంద్రం గురువారం ఉదయం 11.20 దాటిన తలుపులు తెరుచుకోలేదు. రోజూ తలుపులు తీసి గొళ్లెం వేసి ఉంచడంతో 12 మంది చిన్నారులు 12 మంది గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందట్లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆధునాతన హంగులతో పక్కా భవనం ఉన్నా సిబ్బంది నిర్లక్ష్యంతో లబ్ధిదారులు సేవలకు దూరమవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. తలుపులు తెరిచి గొళ్లెం పెట్టి వెళ్లిపోవడమే తప్పా పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పే పరిస్థితి లేదని చెబుతున్నారు. ఈ విషయమై సీడీపీవో హైమావతి మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

అయ్యప్పకు ఆరట్టు పూజలు

నగరంలోని బలగ ఆదివారంపేట సమీపంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో పది రోజులపాటు నిర్వహించనున్న ఆరట్టు బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అభిషేకం, విఘ్నేశ్వరపూజ, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. 15 వరకు వేడుకలు జరుగుతాయి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళంసాంస్కృతికం

పశువులకు ప్రొటీన్..!

రాయితీపై పోషకాల దాణా అందించనున్న ప్రభుత్వం

–న్యూస్‌టుడే, పొందూరు

మొంథా తపాను పాడి రైతుల నడ్డి విరిచింది. ఎక్కడికక్కడ పొలాలు నీట మునగడంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. కూటమి ప్రభుత్వం 50 శాతం రాయితీపై ప్రొటీన్‌తో కూడిన దాణాను పంపిణీ చేయనుంది. ఏప్రిల్‌లో 430 టన్నులు పశు దాణా జిల్లాకు అందించగా, రెండో విడతగా ఈ ఏడాది మే, జూన్‌లో 816 మెట్రిక్ టన్నుల దాణా అందించారు. తాజాగా మూడో విడత కింద జిల్లాకు 430 మెట్రిక్ టన్నులు దాణాను కేటాయించింది. జిల్లాలో 30 మండలాల్లో ఒక్కో మండలానికి 285 బస్తాలు చొప్పున కేటాయించారు.

పాడి రైతులకు ప్రయోజనం

తుపాను ప్రభావంతో పశువుల మేతకు సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో పశుసంవర్ధకశాఖ ద్వారా దాణా సరఫరా చేయాలని నిర్ణయించింది. పోషకాలున్న దాణా 50 కిలోల బస్తా రూ.1,110 ఉండగా 50 శాతం రాయితీపై రూ.555కే సరఫరా చేస్తుంది. ఒక్కో యజమానికి 150 కిలోల చొప్పున మూడు నెలలకు సరిపడా సుకును విడతల వారీగా అందిస్తోంది.

❖ పోషకాలు కలిగిన దాణా కావడంతో పాల దిగుబడి పెరగడంతోపాటు అందులో వెన్న శాతం పెరిగి పాడి రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది.

❖ 'త్వరలో దాణా ఆయా మండలాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాయితీపై అందిస్తున్న పశు దాణాను పాడి రైతులు వినియోగించుకోవాలి. పశువైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.' అని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ రాజగోపాలరావు తెలిపారు.

★ జిల్లాలో ఆవులు: 456291 ★ జిల్లాలో గేదెలు: 40477

సెమీస్‌కు అనంతపురం, తూర్పుగోదావరి జట్లు

బ్యాటింగ్ చేస్తున్న అనంతపురం జట్టు క్రీడాకారిణి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల్లో అండర్-19 బాలికల క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఎచ్చెర్ల, శ్రీకాకుళంలోని ఐదు క్రీడా మైదానాల్లో ఉత్సాహంగా ప్రారంభమైంది. పది జిల్లా జట్లు పాల్గొన్న ఈ మ్యాచ్‌లను ఏబీసీడీ పూల్స్‌గా విభజించి లీగ్ పద్ధతిలో నిర్వహించారు. ప్రతి పూల్ నుంచి రెండేసి జట్లు పాల్గొనగా... తొలిరోజు తూర్పుగోదావరి, అనంతపురం జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో శ్రీకాకుళం-విజయనగరం, విశాఖపట్నం-పశ్చిమగోదావరి తలపడనున్నాయి. విజయం సాధించిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తారు.. ప్రతి పూల్ నుంచి రెండు స్థానాలు సాధించాల్సి ఉండగా... కర్నూలు, ప్రకాశం జిల్లా జట్లు ఓటమి కారణంగా లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాయి. జరిగిన మ్యాచ్‌లకు రాష్ట్ర పర్యవేక్షకులుగా... రాజేష్ గోల, కార్యదర్శి బి.వి.రమణ, స్వాతి, నిర్వహణ అధికారులుగా ఎం.వి.రమణ, ఎం.ఆనంద్ కిరణ్, ఏ.డిల్లేశ్వరరావు, బి.లోకేశ్వరరావు, బి.మల్లేశ్వరరావులు వ్యవహరించారు.

సుపరిపాలనకు సహకరించాలి

సదస్సులో పాల్గొన్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన 'డేటా ఆధారిత పాలన' అనే అంశంపై ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు కలెక్టర్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. సుపరిపాలన అందించే లక్ష్యంగా రూపొందించిన విజన్- 2047 డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలతో పనిచేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

సెప్టిక్ ట్యాంకులో దిగి ఇద్దరికి అస్వస్థత

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలం నేతాజీనగర్‌కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇంటి సెప్టిక్ ట్యాంకులో పడి ఇద్దరు వ్యక్తులు అస్వస్థతకు గురయ్యారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని, సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నేతాజీనగర్‌కాలనీలో గుడ్ల వెంకట్రావు అనే వ్యక్తి ఇంటి నిర్మాణంలో భాగంగా సెప్టిక్ ట్యాంకు పనులు చేపడుతున్నారు. పి.సూర్యనారాయణ అనే మరో వ్యక్తి ట్యాంకు లోపల రంగులు వేసేందుకు దిగారు. దాని నుంచి రసాయన వ్యర్థాల వాసనలకు ఊపిరాడక ఇద్దరూ అపస్మారక స్థితికి చేరుకున్నారు. కొంతసేపటి తరువాత వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ అధికారి, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, వారిని బయటకు తీశారు. బాధితులకు సీపీఆర్ చేసి, ప్రాణాపాయం లేకుండా చూశారు. అనంతరం కొత్తూరు సామాజిక ఆసుపత్రిలో చేర్పించి, వైద్యం అందించారు.

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేస్తున్న అగ్నిమాపక అధికారి, సిబ్బంది

పొందర కుల ధ్రువ పత్రాలు మంజూరు చేయాలి

నరసన్నపేట, న్యూస్‌టుడే: పొందర సామాజిక వర్గానికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని కూరాకుల, పొందర కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. విజయవాడలో కలిసి మంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లగా మంత్రి దీనిపై స్పందించారు.

వ్యాపారి కిడ్నాప్

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాసకు చెందిన వ్యాపారి వీఎల్ఎన్‌రాజు గురువారం కిడ్నాప్‌నకు గురయ్యారు. చివరకు నాటకీయ పరిణామాల మధ్య క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. రాజుకు ఆమదాలవలసలోని మార్కెట్‌లో దుకాణాలు ఉండగా వాటిని అద్దెకు ఇచ్చారు. ఇటీవల విక్రయించేందుకు సిద్ధమయ్యారు. అవి సొంతం చేసుకోవాలని అద్దెకు తీసుకున్న వ్యాపారి ఆమదాలవలసలోని కొంతమందితో కలిసి రెండు కార్లలో పలాస వచ్చారు. రాజును కిడ్నాప్ చేసి రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న రాజు భార్య కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సమాచారం తెలియడంతో రాజును నరసన్నపేటలో విడిచిపెట్టారు. అక్కడి నుంచి రాజు పలాస చేరుకుని విషయం పోలీసులకు వివరించారు. దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు.

విద్యుత్తు స్తంభం పడి వ్యక్తి మృతి

బాణాల రాము (పాతచిత్రం)

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేస్తుండగా వాహనం ఒరిగి స్తంభం మీద పడటంతో గోతిలో చిక్కి వ్యక్తి మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన నరసన్నపేట మండలం రెల్లివలసలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నడగాంకు చెందిన బాణాల రాము(37), జోగి రాంబాబు రెల్లివలస సమీపంలో గత కొన్ని రోజులుగా ఆర్డీఎస్ఎస్ విద్యుత్తు పనులు చేస్తున్నారు. గురువారం సాయంత్రం వీధిలో గోతి తవ్విన తరువాత విద్యుత్తు స్తంభాన్ని గోతిలో అమర్చేందుకు ఓ యంత్రంతో తరలిస్తున్నారు. ఈ క్రమంలో రహదారి పక్కన ఆ యంత్రం ఒరిగిపోవడంతో స్తంభం పక్కనే ఉన్న ఇద్దరిపై పడింది. ఈ ఘటనలో రాము సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. రాంబాబు తీవ్రంగా గాయపడ్డాడు. రాముకు భార్య డిల్లేశ్వరి, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో నడగాంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంబంధిత గుత్తేదారు ఫిర్యాదు మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

WALK-IN-INTERVIEW

MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES ASSISTANTS FOR DEVELOPMENT, RECOVERIES (FOR TEKKALI, PALASA, ICHAPURAM, PATHAPATNAM, RAJAM & PALAKONDA AREAS), SUIT FILE, & BID PAYABLE FOR OUR SRIKAKULAM BRANCH

Development, Recoveries, Bid Payable & Suit File Assistants: Male graduates with pleasing personality below 30 years of age with 2/3 years of experience in relevant fields. Candidates having valid two (2) wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Preference will be given to the candidates having experience in Chit Fund Companies/Financial Institutions.

Fresh Graduates also can attend for Trainee Position

Interested Candidates may please attend **WALK-IN-INTERVIEW ON 8th NOVEMBER, 2025 (SATURDAY) AT OUR SRIKAKULAM BRANCH from 10.00 A.M. to 4.00 P.M.** alongwith latest Resume, xerox copies of certificates/testimonials, PAN Card, Aadhaar Card, Bank Passbook First Page and Recent Colour Passport Size Photograph at the following address:

The Senior Branch Manager
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED.
2nd Floor, R.S.Devi Complex, G.T.Road, Opp: Durga Temple, Ramalaxmana Junction, SRIKAKULAM- 532 001, A.P.
☎ Ph.No. 08942- 280430/ 280435

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ప్రకటనలో తెలిపారు. ❖ రైలు నంబరు 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు. ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది. ❖ 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు. ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దా రోడ్, ఛత్రాపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

వైద్యుల వాక్‌థాన్

మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యాల మధ్య సమతుల్యం కాపాడే లక్ష్యంతోనే 'ఒకే ప్రపంచం- ఒకే ఆరోగ్యం' నినాదంతో వాక్‌థాన్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్.అప్పలనాయుడు అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాల సామాజిక ఆరోగ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 80 అడుగుల రోడ్డులో వాక్‌థాన్ ర్యాలీ ప్రారంభించారు. మానవులు, జంతువులు, పర్యావరణం పరస్పరంగా అనుసంధానమై ఉన్నాయని అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. అనంతరం దీపాలు వెలిగించారు. -న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

బాలియాత్ర ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో ఈ నెల 9న జరిగే బాలియాత్ర కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు తెలిపారు. శ్రీముఖలింగంలోని వంశధార నదిలో రేవులను గురువారం పరిశీలించారు. బారికేడ్ల ఏర్పాటు పక్కాగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కింగ్ ఎక్కడ చేపట్టాలి అనే దానిపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు జె.రామారావు, సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సై అశోక్‌బాబు, సర్పంచి టి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

8న జిల్లా స్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఈ నెల 8న జిల్లా స్థాయి సీనియర్ ఫెన్సింగ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని రాజా గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం టౌన్‌హాల్ వేదికగా జరిగే ఈ పోటీల్లో 18 ఏళ్లు పైబడిన క్రీడాకారులంతా పాల్గొనవచ్చన్నారు. ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ గుర్తింపు కార్డుతో పాటు గతంలో క్రీడానుభవం తప్పక ఉండాలని స్పష్టం చేశారు. ఈ పోటీల్లో ఎంపికైన వారు 11 నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని... అక్కడ ప్రతిభ చూపితే 15న దిల్లీలో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. మరింత సమాచారానికి 76608 74844 నంబరుకు సంప్రదించాలన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

RESIDENTIAL PLOTS FOR SALE

శ్రీకాకుళం కింతలిమిల్లు వద్ద శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్ నందు ఈ దిగువ ఖాళీ స్థలములు ఇల్లు కట్టుకొనుటకు అనువైనవి అమ్మకమునకు కలదు.

ప్లాట్ విస్తీర్ణంలు: 195 చ॥గ॥, 354.66, 347చ॥గ॥, 240, 254 చ॥గ॥, 238, 404 చ॥గ॥, 251.44 & 383 చ॥గ॥, 234.66 చ॥గ॥ కావలసినవారు ఈ క్రింది నెంబరులో సంప్ర:

Ph:6302219484

JOBS

Wanted Business Associate leaders TATA AIA Life Insurance company Age 25Y above Qly:10th to Degree, Con:9441813850.

బెల్జియన్ వాఫెల్ ఫుడ్ ఫ్రాంచైజీకి శ్రీకాకుళంలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మినిమమ్ ఇంగ్లీష్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను ✆:8978561621.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమా పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రముఖ School/ కాలేజ్‌కు అర్హత కలిగిన అభ్యర్థులు తక్షణం అవసరం: వార్డెన్లు/ PETs - M/F. M.Sc (గణితం, Physics, Chemistry, Biology)- Women- Hostel Tutors జీతం:12-15k. Computer Operators- Maths, Telugu, English typing, Photoshop, Mails ఆసక్తిగలవారు సంప్ర. ✆ 9515600257, 9440822639, 9989964503, 6301951603

FACULTY/ TEACHERS

Wanted Primary, Pre-Primary Teachers @ Sklm: Qua: B.Ed/D.Ed/PG/Degree. Salary according to performance ✆ 7093774050, 7075755060.

HOSPITALITY

అరకు రిసార్ట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగి ఉన్న హౌస్‌కీపింగ్ బాయ్స్/రెస్టారెంట్ వెయిటర్స్ కావలెను. జీతం: 11,000+భోజనం+వసతి. Ph: 8639009266

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ప్రిన్సిపల్ వేధింపులతోనే దూకేశా

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కళాశాల ప్రిన్సిపల్ వేధింపులతోనే భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించానని పొందూరు కేజీబీవీ కళాశాల వసతిగృహ విద్యార్థి చిత్తారపు వందన వీడియో విడుదల చేసింది. సెప్టెంబరు 19న ఆమె అర్ధరాత్రి కళాశాల వసతి భవనం పైనుంచి దూకి తీవ్ర గాయాలపాలైన విషయం తెలిసిందే. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న వందన గురువారం విలేకరులకు వివరాలు తెలిపింది. ప్రిన్సిపల్ లలితకుమారి తనను, తన తల్లి లక్ష్మిని కులం పేరిట దూషించడం, అసభ్యకరమైన పదజాలంతో తరచూ వేధింపులకు గురిచేయడంతో మానసిక ఒత్తిడికి లోనైనట్లు తెలిపారు. బాధితురాలి తల్లి లక్ష్మి మాట్లాడుతూ కుమార్తెను బెదిరించి ప్రమాదవశాత్తు పడిపోయినట్లు పోలీసుల వద్ద తప్పుడు వాంగ్మూలం ఇప్పించారన్నారు. కుడికాలికి ఆరు శస్త్ర చికిత్సలు, ఎడమకాలి గాయానికి చికిత్స జరిగిందని తెలిపింది. ఆరు నెలల పాటు మంచం నుంచి దిగొద్దని వైద్యులు సూచించినట్లు వివరించింది. తన బిడ్డకు న్యాయం చేయాలని, ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వందన

వీఆర్‌లోకి ట్రాఫిక్ సీఐ నాగరాజు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజును వేకెన్సీ రిజర్వులోకి పంపించారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి నుంచి గురువారం ఉత్తర్వులు అందాయి. ఇతడిపై రెండోపట్టణ పోలీసుస్టేషన్, డీజీపీ కార్యాలయంలో ఓ మహిళ నుంచి ఫిర్యాదులు అందడంతో చర్యలు తీసుకున్నారు.

13న 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ రాక

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 13న 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ ఎల్.దినకర్ పర్యటించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఆరోజు ఉదయం 10.30 గంటలకు సమీక్ష నిర్వహిస్తారని, ఉపాధి హామీ పథకం, పీఎం గ్రామీణ సడక్ యోజన ఇతర పథకాలపై సమీక్ష ఉంటుందని చెప్పారు.

పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో 50 మంది గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతులు కల్పించారు. వీరికి కౌన్సెలింగ్ ద్వారా పలు పంచాయతీలు కేటాయిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.భారతీ సౌజన్య గురువారం కార్యాలయంలో ఉత్తర్వులు అందించారు.

ఆటకు టాటా..!

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

కళాశాల విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. చరవాణులపై సమయం వెచ్చిస్తుండటం, ప్రభుత్వ కళాశాలల్లో పీడీల కొరతతో ఆసక్తి సన్నగిల్లుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపితే. భావితరాలకు క్రీడాకారులను అందించడం కష్టమవుతుంది.

● పీడీల కొరత వల్ల విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. భర్తీ చేసి ఉంటే వారి ప్రోత్సాహంతో అయినా అడుగు పెట్టేవారు. ఖాళీలను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నా.. ఇప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. అధికారులు త్వరితగతిన పీడీలను నియమించి, విద్యార్థులను మైదానంలో దిగి ఆడుకునే విధంగా ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

● జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా 34 కళాశాలల్లో మైదానాలు ఉన్నా.. అందులో పాఠాలు చెబుతున్నారే తప్ప.. ఆడుకునేందుకు సమయం ఇవ్వడం లేదు.

● కళాశాలలు క్రీడలకూ సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని, ఆటల ద్వారా శారీరక ధృడత్వం, ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్యకరంగా ఉంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 'పది' వరకు క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులు మరింత రాటుదేలేందుకు దోహదపడుతుందన్నారు.

● 'జూనియర్ కళాశాలలకు మైదానాలు ఉన్నా.. పీడీలు లేని మాట వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్తాం' అని డీవీఈవో సురేష్‌కుమార్ అన్నారు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	విద్యార్థులు (ప్రథమ)	ద్వితీయ సంవత్సరం	మైదానాలు ఉన్నవి	పీడీలు
38	6491	5895	34	0

జెవీవీ ఆధ్వర్యంలో మ్యాజిక్ కార్యశాల

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర స్థాయి మ్యాజిక్ కార్యశాల యూటీఎఫ్ కార్యాలయంలో ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరుగుతుందని జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు జి.గిరిధర్, కామేశ్వరరావులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ మూడు రోజులు జె.వి.వి. రాష్ట్ర నాయకులు బాలబాయన్న కార్యశాలను నిర్వహిస్తారన్నారు. ఔత్సాహిక సైన్సు ఉద్యమ కార్యకర్తలు ఈ వర్క్‌షాపులో పాల్గొనేందుకు 9493044470 నంబరుకు ఫోన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

క్షేత్రస్థాయిలో పొలాల పరిశీలన

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: రెంటికోటలోని వరి పొలాలను జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ త్రినాథస్వామి గురువారం రెంటికోటలో నాలుగు వైపులా సుమారు 40 మంది రైతుల పొలాలు పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదించనున్నట్లు పేర్కొన్నారు. పలాస, సోంపేట ఏడీఏలు రామారావు, భవానీ శంకర్, ఏవో పోలారావు, ఇన్‌ఛార్జి వీఏఏ చందన పాల్గొన్నారు.

రెంటికోటలో పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ త్రినాథస్వామి

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

అలరించిన శాస్త్రీయ నృత్యాలు

కార్తిక పౌర్ణమి వేడుకల్లో భాగంగా స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సాగాయి. దీపోత్సవాలు తిలకించేందుకు, పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన వారిని బుధవారం రాత్రి కూచిపూడి, భరతనాట్య కళాకారులు అలరించారు. వెంకటేశ్వర డాన్స్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నాగురుస్వామి, జయలక్ష్మి పర్యవేక్షణలో 30 మంది కళాకారులు నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. వీరిని ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వైభవంగా జలయాత్ర

కవిటిలో అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో నిర్మించిన కాళీమాత విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, సింహద్వార ప్రతిష్ఠను శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గురువారం జలయాత్రను వైభవంగా నిర్వహించారు. కలశాలతో సముద్రతీరం నుంచి నీటిని తీసుకొచ్చి ఆలయ పరిసరాలను శుద్ధి చేసి అనంతరం ఇంటి ముంగిట కుంభాలుగా ఉంచి పూజలు చేశారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రతిభ చూపారు

విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభ చూపి ఆకట్టుకున్నారని కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.చిన్నంనాయుడు అన్నారు. పాఠశాల ఆవరణలో గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ'పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో 70 విద్యార్థులు పాల్గొనగా.. జి.దివ్య(10వ తరగతి), బి.మనీష(10వ తరగతి), పి.మనోజ్ఞ(7వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయుడు పి.లక్ష్మణరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

14న మండలస్థాయి ప్రతిభా పరీక్ష.. వజ్రపుకొత్తూరు గ్రామీణం: కంబాలరాయుడుపేటలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక మాతృభూమి అభివృద్ధి సంఘాల సమాఖ్య నేతృత్వంలో మండలస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష ఉంటుందన్నారు.

నీరు వృథా.. అరికట్టకుంటే ఆపద

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ, పలాస, ఇచ్ఛాపురం

పురపాలక సంఘాల్లో పైపులైన్లు, కుళాయిలు లీకేజీలు, మరమ్మతులకు గురవ్వడంతో తాగునీరు వృథాగా పోతోంది. దీన్ని అరికట్టకుంటే ఆపద ముంచుకొచ్చే ప్రమాదముందని పుర వాసులు ఆందోళన చెందుతున్నారు. పురపాలక సంఘాల్లో నీటి లభ్యతను బట్టి రోజు వారీగా, లేకుంటే రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేస్తారు. అవి కూడా సక్రమంగా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

▶ఎన్నో ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులైన్లు తరచూ పాడవ్వడం, ఒక చోట మరమ్మతులు చేస్తుంటే వేరే చోట మరమ్మతులకు గురవ్వడంతో సమస్య తీవ్రమవుతోంది. పలు వార్డుల పరిధిలో వీధి, ఇంటింటి కుళాయిలకు మూతలు లేక నీరు వృథాగా పోతోంది. కాలువల్లో, వాటి మీదుగా ఉండే పైపు లైన్లు లీకవుతుండటంతో నీరు కలుషితమయ్యే సందర్భాలున్నాయి.

▶ఇచ్ఛాపురం పురపాలకసంఘంలో ప్రధాన, అనుబంధ గొట్టాలన్నీ శిథిలమై గాంధీపార్కు, బస్టాండు, పాతబజారువీధి, డబ్బూరివీధి, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో నీరు వృథాగా పోతోంది. ప్రజా కుళాయిలకు మూతలు అమర్చకపోవడంతో కంద్రవీధి, జగన్నాథస్వామి కోవెలవీధి, బలరాంపేట, వీకేపేట, చక్రపాణివీధి, గొల్లవీధి, లాలాపేట, గాంధీనగర్, ముత్యాలమ్మపేట, బెల్లుపడ, దానంపేట, మంగళవారంపేట ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది.

▶పలాస-కాశీబుగ్గ పురపాలికలో కాశీబుగ్గ మసీదు సమీప వీధిలోని పైపులైన్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. శ్రీనివాసనగర్, న్యూకాలనీ, తిలక్‌నగర్, ఎంపీడీవో కార్యాలయం తదితర ప్రాంతాల్లో వీధి కుళాయిలు ద్వారా నీరు వృథాగా పోతోంది. పలాసలో పురుషోత్తపురం, ఉదయపురం, చేపలమార్కెట్(కొత్తవీధి), గోరువీధి తదితర వీధుల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

ఇబ్బందులు తొలగిస్తున్నాం..

గతంలో కన్నా కుళాయిలు, ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా పెరిగింది. పాత పథకంతో తరచూ లీకుల ఇబ్బందులు వస్తున్నాయి. వెంటనే వాటిని పరిష్కరిస్తున్నాం. ప్రజా కుళాయిలకు గతంలో మూతలు ఉండేవి. వాటిని ఎవరో తస్కరించడంతో కొన్ని చోట్ల నీరు వృథా అవుతోంది. జనాన్ని చైతన్య పరుస్తున్నాం. నీరు వృథా కాకుండా చర్యలు చేపడతాం.

– ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం – కనకరాజు, పుర డీఈ, పలాస

పురపాలక సంఘాల వివరాలు

పురపాలక సంఘం	వార్డులు	జనాభా	కుళాయిలు	రోజూ సరఫరా అవుతున్న నీరు (ఎంఎల్‌డీ)
పలాస	31	64,000	3,400	3.0
ఇచ్ఛాపురం	23	46,000	2,496	1.80

పక్షుల రక్షణకు చర్యలు తీసుకోండి

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తేలుకుంచి గ్రామానికి వస్తున్న విదేశీ పక్షుల సంరక్షణకు చెట్లు నాటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో డి.సత్యనారాయణ అన్నారు. గురువారం గ్రామాన్ని సందర్శించి పక్షుల సంరక్షణకు చెట్లు కింద వలలు ఏర్పాటు చేయకపోవడం, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పక్షులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సర్పంచి పి.రాజశేఖర్, మాజీ సర్పంచి డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పలాస, కంచిలి, ఇచ్ఛాపురం: పలాసలో సూదికొండ, మొగిలిపాడు, సోంపేట, ఫీడర్, ఇచ్ఛాపురం పుర, మండల పరిధిలో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.యజ్ఞేశ్వరావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చిదంబరపేటకు దారిదే...

ఎం.తోటూరు చిదంబరేశ్వర ఆలయం ఎదురుగా ఉన్న చిదంబరపేటకు వెళ్లే దారిలో గుంతతో మురుగు నిండిన కాలువ దర్శనమిస్తోంది. దీంతో గ్రామస్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. కాలువ నిర్మాణం చేపట్టడానికి కొద్ది నెలల కింద గోతులు తీసి ఇలా వదిలేశారు. ఈ విషయమై ఎంపీడీవో వై.ప్రభాకర్‌రావును వివరణ కోరగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అదుపుతప్పితే అంతే..

కొర్రాయిగేటు నుంచి మధ్య మీదుగా ఎంఎం రోడ్డుకు వెళ్లే రహదారి ఇది. దేవపురం చెరువు వద్ద బెర్మ్ కోతకు గురవ్వడంతో రహదారి ఇరుకుగా మారింది. చెరువు వైపు వాహనం ఏ మాత్రం దిగినా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారిపై ఆర్టీసీ బస్సులతోపాటు ఇతర వాహనాలు తిరుగుతాయి. ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే రక్షణ గోడ నిర్మిస్తామని ఆర్‌అండ్‌బీ జేఈ విక్రమ్ తెలిపారు. –న్యూస్‌టుడే, మందస

ప్రమాద సంకేతం.. విద్యుత్తు స్తంభం

ఇచ్ఛాపురం వీకేపేట శివారులో రైలు పట్టాల దిగువ ఉన్న వరదనీటి తూము వద్ద విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. పనికిరాని చెట్లు, పొదల నుంచి పెరుగుతున్న మొక్కలు ఏపుగా పెరిగి స్తంభం మీదుగా ఎగబాకి తీగలను అల్లుకుంటున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై విద్యుత్తు ఉపకేంద్ర ఏఈ కేవీ గోవిందరావు స్పందిస్తూ నిర్వహణ పనుల్లో భాగంగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఎక్కడికైనా ఇలానే వెళ్లాలి..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో అన్నపూర్ణ ఆశ్రమం వాసులకు వరద నీటిలో రాకపోకలు తప్పడం లేదు. మొంథా తుపాను ప్రభావంతో వర్షాలు కురిసి వారం రోజులు దాటుతున్నా తిప్పలు తప్పడం లేదు. రాత్రివేళ ప్రమాదాలకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదనలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో 10 పనులు జరిగేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

వీరీ వీరీ గుమ్మడిపండు ఈ ఊరు పేరేంటి..!

ఎం.తోటూరు, బాలకృష్ణాపురానికి వెళ్లే కూడలి వద్ద సూచిక బోర్డు పొదలు, పనికిరాని మొక్కలతో మూసుకుపోయింది. ఆ ప్రాంతాలకు వెళ్లే కొత్త వారు ఎటు వెళ్లాలో తెలియక గజిబిజి అవుతున్నారు. సూచిక బోర్డును అందరికీ కనిపించేలా పొదలు, పనికిరాని మొక్కలు తొలగించాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కామేష్‌ను వివరణ కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

విద్యార్థులకు లోకజ్ఞానం అవసరం

కాశీబుగ్గ: బహుమతులు అందజేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

ఇచ్ఛాపురం, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: విద్యార్థులకు పుస్తకాల చదువులే కాకుండా, సమకాలీన అంశాలు, లోకజ్ఞానం, చట్టాలు, రాజ్యాంగంపై పరిజ్ఞానం అవసరమని ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీస్ కమిటీ అధ్యక్షుడు పి.పరేష్‌కుమార్ అన్నారు. మండల లీగల్ సర్వీస్ డే ఉత్సవాల్లో భాగంగా ఇటీవల జ్ఞానభారతిలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడంతోపాటు, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులు-విధులు' అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలు కాళ్ల వైష్ణవి, అహిల్ అక్బర్‌ఖాన్, సౌమ్య సుహానా, బత్తిన గ్రీష్మితలకు గురువారం పాఠశాల ఆవరణలో న్యాయమూర్తి జ్ఞాపికలు అందించి, అభినందించారు. ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ట్రస్టీ సభ్యులు వి.రమణమూర్తి, ప్రిన్సిపల్ ఐబీ పండా పాల్గొన్నారు. ★ రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: విజేతలతో న్యాయమూర్తి పరేష్‌కుమార్

రాష్ట్రస్థాయికి క్రీడాకారుల ఎంపిక

ఇచ్ఛాపురం/గ్రామీణం, పలాస క్రీడలు: విశాఖ ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఇచ్ఛాపురం నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 9, 10వ తేదీల్లో జరగబోయే పోటీలకు ఇచ్ఛాపురం నుంచి ఎంపికైన ఎం.ధనలక్ష్మి, జి.తేజ, ఎస్.కార్తీక్, జి.బలరాం, సీహెచ్.తేజలకు ప్రముఖ వ్యాపారవేత్త, క్రీడా ప్రోత్సాహకులు బత్తుల వెంకటరమణ పోటీలకు వెళ్లి వచ్చేందుకు అయ్యే ఖర్చులు వితరణ చేశారు. రాజావారి మైదానంలో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఎలియన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్ఎన్ మూర్తి, కోచ్‌లు మదీనా, రామారావు, పీఈటీ భారతి పాల్గొన్నారు. ★ రాష్ట్ర స్థాయి కుడో పోటీలకు దొంకూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు హేమసుందర్ తెలిపారు. శ్రీకాకుళంలో ఈ నెల 2న జరిగిన జిల్లా స్థాయి కుడో అసోసియేషన్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో జె.అను, ఎస్.హేమలత ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 7 నుంచి 9 వరకు కడప జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ★ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు గురువారం జిల్లా బాలబాలికల జట్లు పలాస నుంచి బాపట్ల జిల్లా చీరాల పయనమయ్యాయి. వీరికి పలాస మైదానంలో జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడాకారుడు సిద్ధార్థ తల్లి బొమ్మాళి రోహిణి క్రీడా దుస్తులు వితరణగా అందించారు. రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు తవిటయ్య, సంతోష్ కుమార్, జోగారావు, గజేంద్రరావు పాల్గొన్నారు.

అను, హేమలత

ఈత పోటీలకు ఎంపికైన వారితో వెంకటరమణ, ఉపాధ్యాయులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: బెజ్జిపుట్టుగలో వెలసిన నీలమణి దుర్గ ఆలయం 21వ వార్షికోత్సవాన్ని గురువారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం భజన ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, తెదేపా మండలాధ్యక్షుడు పొందర కృష్ణారావు, కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలి మండలం మకరాంపురం సాయిబాబా ఆలయంలో కార్తిక గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి బాబాను దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన చేపట్టారు. భజన సంకీర్తనలతో ఆలయ పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

ఉత్సాహంగా రాజ్యాంగ దినోత్సవ పోటీలు

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ శరత్‌బాబు, ఇతర అధ్యాపకులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయి పోటీలను ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో గురువారం నిర్వహించినట్లు జిల్లా ప్రిన్సిపల్స్ సంఘ అధ్యక్షుడు, ఇచ్ఛాపురం ప్రిన్సిపల్ చింతాడ శరత్‌బాబు తెలిపారు. ఇచ్ఛాపురం బాలురు, బాలికల కళాశాలల విద్యార్థులతోపాటు కవిటి, సోంపేట, కంచిలి, బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల స్థాయి విజేతలతో నిర్వహించిన ఈ పోటీల్లో తొలుత వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పెట్టారు. ఈ రెండు విభాగాల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఆరుగురితో క్విజ్ పోటీలు నిర్వహించగా.. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సోనాలి సాహు ప్రథమంలో నిలిచారు. తర్వాత స్థానాల్లో కంచిలి విద్యార్థి ఎస్.లక్ష్మణ్, ఇచ్ఛాపురం బాలికల కళాశాల విద్యార్థిని అంజలి బెహరా నిలిచారు. వీరితోపాటు కళాశాల స్థాయి విజేతలందరికీ శరత్‌బాబు ప్రశంసా పత్రాలు అందించారు. వివిధ కళాశాలల అధ్యాపకులు రమేష్, సురేష్, కుమార్, సురేష్‌కుమార్, రాజశేఖర్, పాపారావు, నారాయణరావు, శరత్ పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకుందాం

సంతకాల సేకరణలో పాల్గొన్న జడ్పీ అధ్యక్షురాలు విజయ, నాయకులు

కంచిలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తీసుకొన్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అంతా కలిసికట్టుగా అడ్డుకుందామని జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బూరగాం, జలంత్రకోట, గోకర్ణపురం, శాసనాం, బోగాబెణి, పురుషోత్తపురం, ఎస్ఆర్‌సీపురం పంచాయతీల పరిధి గ్రామాల్లో చేపట్టారు. ఎంపీపీ దేవదాసు రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వైకాపా మండలాధ్యక్షుడు మృత్యుంజయం, కృష్ణారావు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా మత్స్యకారులు వేటకు దూరం కావడంతో ఆ కుటుంబాలను ప్రభుత్వం నిత్యావసర సరకులు అందించి ఆదుకుంటోందని తెదేపా నాయకుడు రామారావు అన్నారు. గురువారం ఇద్దివానిపాలెంలో మత్స్యకారులకు 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, నూనె, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు అందజేశారు. నాయకులు పురుషోత్తం, నెహ్రూ, ఆనంద్, హరికృష్ణ, కృష్ణారావు పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే జీవితం నాశనం

సోంపేట, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేదంటే జీవితం నాశనమవుతుందని బారువ ఎస్సై ఎస్.హరిబాబు నాయుడు అన్నారు. గురువారం కొర్లాంలోని బాలకృష్ణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతున్న తరుణంలో ఆకర్షణలకు దూరంగా ఉండాలని, ప్రేమ పేరుతో మోసపోవద్దని, అంతర్జాలం మాయలో పడి అప్పులు పాలై జీవితం పాడు చేసుకోవద్దని హితవు పలికారు. కళాశాల డైరెక్టర్ రాంబుడ్డి గణపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కంచిలి గ్రామీణం: జమ్మూ కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన గార మండలం బైరి గ్రామానికి చెందిన సైనికుడు వై.రాజు కుటుంబసభ్యులకు 2010 బ్యాచ్‌కు చెందిన తోటి సైనికులు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.43,600 నగదు అందించారు. తోటి సైనికులు ఎల్.అనిల్, ఎస్.ప్రసాద్, బి.భాస్కరరావు, శివగోవిందరావు, రమణ పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు నీరందించాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ నీరందించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ పథకంలో ఏ ఏ గ్రామాలకు నీరందిస్తున్నారు?, ఇంకా ఏ గ్రామాలకు అందించాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అన్ని గ్రామాలకు మెగా స్కీమ్ ద్వారా నీరందుతుందని, పైపు లైన్లు మరమ్మతులతో కొన్ని గ్రామాలకు ఇంటింటికీ నీరు అందించలేకపోయామని, వాటిని బాగు చేసి అందరికీ నీరందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శంకర్‌బాబు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మురళీమోహన్, నాలుగు మండలాల ఏఈలు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

క్షతగాత్రులకు పరిహారం అందజేత

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని వేంకటేశ్వరాలయం వద్ద శనివారం జరిగిన తొక్కిసలాటలో గాయపడిన వారికి గురువారం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం చెక్కులను తహసీల్దార్ సీతారామయ్య, కూటమి నాయకులు పంపిణీ చేశారు. వజ్రపుకొత్తూరు మండలం శివరాంపురం, సీతాపురం గ్రామాలకు చెందిన దట్టి ఆదమ్మ, దుంప భారతికి ఇంటికి వెళ్లి రూ. లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. నాయకులు మోహనరావు, వసంతస్వామి, ఈశ్వరరావు, సాంబమూర్తి, సురేష్, ఉమామహేశ్వరరావు, రామకృష్ణ, రమణ, శశిభూషణ్ పాల్గొన్నారు.

పరిశీలించారు.. పరిష్కరించారు..

స్పందనకు వందనం

దారి మారింది

బైపల్లి బీటీ రోడ్డు వంతెన నుంచి గ్రామంలోకి వెళ్లే మట్టి దారితో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల 'మట్టిదారి మారదా మరి' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ పర్యవేక్షణలో పక్కా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

స్తంభాల తొలగింపు

బెండి వద్ద ప్రధాన రహదారిపై విద్యుత్తు స్తంభాలు అడ్డంగా ఉండటంతో ఇబ్బందులు నెలకొన్నాయి. దీనిపై 'ఈనాడు'లో పలు మార్లు వచ్చిన కథనాలకు విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. రూ.40లక్షలతో అంచనావేసి ఆర్‌అండ్‌బీ శాఖకు పంపగా. . నిధులు మంజూరవడంతో పనులు చేపట్టారు. మొత్తం 46 స్తంభాలు రోడ్డుకు ఇరువైపులా ఉండటంతో శరవేగంగా వీటి పనులు చేపడుతున్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తిచేసినట్లు ఏఈ జీవీ రమణ చెప్పారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

గుంత పూడ్చారు

అరకభద్ర సమీపంలో రెండేళ్ల కిందట నిర్మించిన వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మించి, రక్షణ గోడ కట్టకపోవడంతో కురిసిన భారీ వర్షాలకు ఆ ప్రాంతంలో మట్టి కొట్టుకుపోయి పెద్ద గుంత ఏర్పడింది. ఈ విషయమై 'న్యూస్‌టుడే' ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. సోమవారం గుంతలో మట్టిని నింపి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సమస్య తీరింది..

కొళిగాం ఆరోగ్య కేంద్రం చుట్టూ పొదలు, పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో అక్కడికి వెళ్లేవారు భయ భ్రాంతులకు గురయ్యేవారు. ఈ విషయమై ఇటీవల ఈనాడులో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. పనికిరాని చెట్లు తొలగించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పూండి ప్రాంతంలో పలు ఉద్దానం, తీరప్రాంత గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లపై ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికల చుట్టూ పొదలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. పూండి లైన్‌మ్యాన్ విశ్వేశ్వరరావు నేతృత్వంలో నారాయణరావుపేట వద్ద విద్యుత్తు స్తంభాలపై, నియంత్రిక చుట్టూ అల్లుకున్న పొదలు, తీగజాతి మొక్కలను తొలగించారు. బెజ్జివానిపేట వద్ద కూడా చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎంఈవో-2 ఎస్.రామకృష్ణ అన్నారు. బొరివంక ఉన్నత పాఠశాలలో సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు బి.క్రాంతిని గురువారం పాఠశాల వద్ద సత్కరించారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గృహోపకరణాల దగ్ధం

కాశీబుగ్గ, పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గ అంబేడ్కర్ నగర్‌లో అంగన్వాడీ కార్యకర్త లీలావతి ఇంట్లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. కార్యకర్త గురువారం ఇంటికి తాళం వేసి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లగా. . ఇంటి నుంచి పొగలు రావడాన్ని స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనలో ఫ్రిజ్, పంకా తదితర గృహోపకరణాలు కాలిపోయాయి. అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి మండలంలో లారీ ఢీకొని ఓ వ్యక్తి గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే దాకరాపల్లికి చెందిన బడాయి పెద్ద బొల్లబొ తన ఇంటి నుంచి సమీపంలోని పురుషోత్తపురానికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న సమయంలో పలాస నుంచి ఇచ్ఛాపురం వైపునకు వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ఘటనలో బొల్లబొ తలకు తీవ్ర గాయాలవ్వగా.. ఆయనను సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు కంచిలి ఎస్సై పారినాయుడు తెలిపారు. బాధితుడి తమ్ముడు భగీరథి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

12 మందిపై బైండోవర్ కేసులు

కవిటి గ్రామీణం: మండలంలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్‌కు వివరాలు సమర్పించినట్లు ఇచ్ఛాపురం ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు. నాటుసారా, కల్తీ మద్యం, గంజాయి వంటి వాటి గురించి సమాచారం ఉంటే 14405కు సమాచారమివ్వాలని కోరారు. ఎస్సై ఎన్.కృష్ణారావు పాల్గొన్నారు.

తల్లి, కుమార్తె అదృశ్యం

కాశీబుగ్గ: కాశీబుగ్గలో నివసిస్తున్న ఓ వివాహిత తన నాలుగేళ్ల కుమార్తెతో కనిపించడం లేదని గురువారం ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. మహిళ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి.. వజ్రపుకొత్తూరు: డోకులపాడులో లవ్ గాడ్, లవ్ పీపుల్స్ చర్చ్ ఆధ్వర్యంలో కబోడ్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విదేశీ వైద్యులు పర్యవేక్షణలో 205 మంది రోగులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ గారికి అభినందనలు
"వందేమాతరం" గేయం రచయిత బంకించంద్ర ఛటర్జీ గారు ఈ గేయాన్ని రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు.
కళ్యాణి జూనియర్ కాలేజ్- కవిటి
ప్రిన్సిపల్: బైపల్లి శంకరరావు
మేనేజ్‌మెంట్ మెంబర్స్: కె.ఉమాపతి, బి.హేమారావు, ఎన్.సంగీతరావు, బి.దాలయ్య మరియు అధ్యాపక సిబ్బంది & విద్యార్థులు

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

బొమ్మలు గీసి.. ప్రతిభ చూపి

టెక్కలి విశ్వజ్యోతి జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం ఇంటరు విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి అందాలు (పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు)' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఇందులో టి.జెసిక (ప్రథమ బైపీసీ), బి.నీలకంఠం (ప్రథమ ఎంపీసీ), ఎం.భావన (ప్రథమ ఎంపీసీ) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ఎం.ప్రమీల, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

కుంచె పట్టి..సత్తా చాటి

పోటీలతోనే ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. వైకుంఠరావు అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అన్న అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఇందులో కె.జీవన్‌కుమార్(10వ తరగతి), కె.భావన(7వ తరగతి), సీహెచ్. రాణి(7వ తరగతి) వరుస మూడు స్థానాల్లో ప్రతిభను కనబరిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తేజేశ్వరరావు, పవిత్ర బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

సృజనకు పదును..

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ఇందులో ఎం.రమ్య (10వ తరగతి), కె.రుత్విక (9వ తరగతి), ఎన్.సాయినితిన్ (7వ తరగతి) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

నేడు జలుమూరులో ఉద్యోగ మేళా

జలుమూరు: జలుమూరు మండలంలోని వంశధార డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగే ఉద్యోగ మేళాను యువత సద్వినియోగపరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి యు.సాయికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 11 సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని, 500 పోస్టులు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

పంచాయతీల అభివృద్ధి పరుగు

– న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట, హిరమండలం

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు. వాటిని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న పంచాయతీ క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి స్వతంత్ర పరిపాలన యూనిట్లుగా ప్రకటించింది. పురపాలిక తరహాలో గ్రామ పంచాయతీల్లోనూ పలు విభాగాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపడుతోంది.

★ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 156 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో గ్రేడు-1 విభాగంలో 2, గ్రేడు-2లో 2, గ్రేడు-3లో 14, గ్రేడు-4లో 65, గ్రేడు-5లో 73 పంచాయతీలు ఉన్నాయి.

ఎల్‌ఎన్‌పేట పంచాయతీ భవనం

★ ఒప్పంద ఉద్యోగులను నియమించి ఆ సేవలు ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేశారు. పంచాయతీల్లో ప్రత్యేకమైన ఐటీ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసి అదనంగా ఉన్న డిజిటల్ సహాయకుడు ఇతర సిబ్బందిని వినియోగించుకొని డిజిటల్ విభాగాన్ని అభివృద్ధి చేయనున్నారు.

క్లస్టర్ వ్యవస్థ రద్దు, పరిపాలన విభాగాల ఏర్పాటుతో సేవలు సులభతరం

★ మున్సిపాలిటీల తరహాలో గ్రామ పంచాయతీల్లో పలు విభాగాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. గ్రామీణ ప్రణాళికలు, వీధిలైట్లు, ఇంజినీరింగు, రెవెన్యూ విభాగం, పారిశుద్ధ్యం, తాగునీరు సరఫరా తదితర విభాగాలు ఏర్పాటు చేయనున్నారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు

మండలం	పంచాయతీలు	గ్రేడు-1	గ్రేడు-2	గ్రేడు-3	గ్రేడు-4	గ్రేడు-5
ఎల్‌ఎన్‌పేట	22	-	-	02	09	12
కొత్తూరు	42	0	02	03	21	15
పాతపట్నం	32	01	0	01	18	12
హిరమండలం	23	01	0	03	09	10
మెళియాపుట్టి	37	0	0	5	8	24

వివరాలు పంపించాం.. గ్రామ పంచాయతీల వివరాలు, జనాభా తదితర వివరాలు ప్రభుత్వానికి పంపించాం. డిజిటల్, పురపాలిక తరహాలో పంచాయతీల్లో పాలన చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు సాగుతాం. – ఐవీరమణ, డీఎల్‌పీవో, టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్ ద్వారా వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: నందిగాం మండలం కణితివూరు సమీపంలో వంశధార ప్రధాన ఎడమ కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. కొత్త వారధి నిర్మించాలి. – కవిటి ప్రతాప్, కణితివూరు, **సమాధానం:** ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే వంతెన నిర్మిస్తాం. – శేఖరరావు, ఈఈ, వంశధార శాఖ, టెక్కలి – న్యూస్‌టుడే, నందిగాం

పరాయి పంచన ఇంకెన్నాళ్లో?

లక్ష్మీనర్సుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) కార్యాలయం భవనం ఏళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతుంది. సొంత భవనం నిర్మాణం చేసేందుకు స్థలం ఉన్నప్పటికీ చేపట్టలేదు. దీని పరిధిలో సుమారు 4,050 మంది రైతులు ఉన్నారు. ఏటా రూ. 15 కోట్లు వరకు లావాదేవీలు జరుగుతుంటాయని, సొంత భవనం నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు. సీఈవో సింహాచలం వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. –న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

అడుకో మడుగు..

లక్ష్మీనర్సుపేటలో ప్రధాన వీధిలో గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉంటోంది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఆ రహదారిలోనే పాఠశాల, కళాశాలలకు విద్యార్థులు వెళ్తుంటారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా సంబంధిత అధికారులు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. –న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

రోగులకు సేవలందేనా..!

జలుమూరు మండలం తాగోడు పంచాయతీ పరిధిలో హెల్త్ వెల్‌నెస్ కేంద్రం నిర్మాణాన్ని గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. సకాలంలో గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో భవనం అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. దానిని వేగంగా పూర్తిచేసి రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ శాఖ జేఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం దృష్టిలో ఉందని అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

రంగు మారుతోంది..

మెళియాపుట్టి మండలం చాపర గ్రామంలో వీధి కుళాయిల నుంచి వచ్చే నీరు రంగు మారడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా ఎస్సీ వీధిలో కుళాయిల నుంచి నీరు బురదమయమై.. వినియోగించేందుకు సైతం అవకాశం లేక ఇక్కట్లు పడుతున్నామని వాపోతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్వేత దృష్టికి తీసుకువెళ్లగా ఇటీవల ట్యాంక్‌ను శుభ్రం చేయించడం జరిగిందని, మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

రోడ్లను కప్పేస్తున్నాయ్..

నందిగాం మండలం తురకలకోట - బడగాం పంచాయతీ పరిధిలోని 1.3 కి.మీ బీటీ రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ముళ్లపొదల తొలగింపు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ ఏఈ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా నియామకం

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా సీనియర్ ఉపన్యాసకుడు, అర్థశాస్త్ర విభాగాధిపతి **కొండాల చక్రపతి** నియమితులయ్యారు. డైరెక్టర్ ఆఫ్ కాలిగేట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చక్రపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఉపన్యాసక, ఉపన్యాసకేతర సిబ్బంది అభినందించారు.

టవర్ల ఏర్పాటుకు స్థల పరిశీలన

సారవకోట: మండలంలోని గిరిజన గ్రామాలకు అంతర్జాల సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో ప్రభుత్వం పనసలోవ, శింగంవలస, బొంతుగూడ, చోడసముద్రం గ్రామాల పరిధిలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను మంజూరు చేసింది. ఈ మేరకు తహసీల్దార్ విజయలక్ష్మి, పాతపట్నం బీఎస్ఎన్ఎల్ ఏఈ, మండల సర్వేయర్ ఆయా గ్రామాల్లో స్థల పరిశీలన చేశారు.

హైవోల్టేజీతో పాడైన గృహోపకరణాలు

టెక్కలి పట్టణం: శ్రీనివాసనగర్ ప్రధాన మార్గంలో గురువారం తెల్లవారు జామున విద్యుత్తు హైవోల్టేజీతో గృహోపకరణాలు మరమ్మతులకు గురయ్యాయి. స్థానికులు వినియోగిస్తున్న ఏసీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌లతోపాటు ఇతర ఉపకరణాలు నుంచి పొగలు రావడంతో ఆందోళన చెందారు. విద్యుత్తుశాఖ అధికారులు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పోటీపరీక్షల పుస్తకాల వితరణ

కోటబొమ్మాళి: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోటీపరీక్షలకు అవసరమైన రూ. 35 వేల విలువైన పుస్తకాలను జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి వితరణగా అందజేశారని ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న తెలిపారు. ఇక్కడ నూతనంగా ఏర్పాటైన గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.

పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

నరసన్నపేట: యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకట కృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఎల్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం.ప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ జగన్నాథరావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జాగ్రత్తలు పాటించండి

హిరమండలం: కార్తిక మాసంలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సీఐ సీహెచ్.ప్రసాదరావు అన్నారు. హిరమండలంలో ఆయన పర్యటించారు. శుక్రవారం జగన్నాథస్వామి ఆలయం ఆవరణలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ జరుగుతున్నందున అక్కడ ఏర్పాట్లను తహసీల్దారు జోగారావుతో కలిసి పరిశీలించారు. ఎస్సై వెంకటేశ్ పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

ఎల్‌ఎన్‌పేట: ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఏడాది కాలంలో ఎల్‌ఎన్‌పేట మండలానికి రూ.6 కోట్లతో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైకాపా హయాంలో కనీసం రూ.6 అయినా మంజూరు చేశారా అని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని ప్రశ్నించారు. స్థానికంగా జరిగిన సమావేశంలో నాయకులు ఆనందరావు, పోలినాయుడు, చిరంజీవి, తేజ, గోవిందరావు, తిరుపతిరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానుల కార్యవర్గం ఎన్నిక

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : టెక్కలిలో కనకదుర్గ లారీ యజమానుల సంక్షేమ సంఘం పేరున నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, మెళియాపుట్టి మండలాల పరిధిలో గౌరవాధ్యక్షుడిగా కోళ్ల వసంతరావు, అధ్యక్షుడిగా గొర్లె శంకరరావు, ఉపాధ్యక్షుడిగా డి.రమణ, కార్యదర్శిగా ఎల్.బాలరాజులు ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సంఘ ప్రతినిధులు అభినందించారు.

కాశీబుగ్గ క్షతగాత్రులకు పరిహారం అందజేత

క్షతగాత్రులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ శేషగిరిరావు

టెక్కలి, న్యూస్‌టుడే : కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో క్షతగాత్రులకు ప్రభుత్వ సాయాన్ని పంపిణీ చేశారు. బూరగాం పంచాయతీ రామేశ్వరంలో పిన్నింటి సూరమ్మ, పిన్నింటి గౌరికి చెరో రూ.లక్ష చొప్పున చెక్కులను ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు అందజేశారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి ఆశయాలు కొనసాగిద్దాం

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణపై సత్యసాయి బాబా ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో భాగంగా స్థానిక మారుతీనగర్ బాబా మందిరంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే వస్త్రాలను పంపిణీ చేశారు. తెదేపా కన్వీనర్ బగ్గు అర్చన, జిల్లా సత్యసాయి సేవాదళ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మందిరం కన్వీనర్ ఎంఎల్ నాయుడు పాల్గొన్నారు.

వ్యాను ఢీకొని ఒకరికి గాయాలు

నందిగాం, న్యూస్‌టుడే: మండలం దేవుపురం పంచాయతీ కొండతెంబూరు సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై వ్యాను ఢీకొని వంజంగి సీతమ్మ అనే వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. హెచ్‌సీ ఎం.కృష్ణారావు తెలిపిన వివరాల మేరకు.. సీతమ్మ తన బంధువును బస్సు ఎక్కించి రోడ్డు దాటుతుండగా పలాస నుంచి టెక్కలి వైపు వెళ్తున్న ఓ వ్యాను బలంగా ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో తల్లీకుమార్తెకు..

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక తెంబూరు రోడ్డులో జిల్లా ఆసుపత్రి సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయిచంద్రనగర్‌కు చెందిన తల్లీకుమార్తెలు కదంబాల రాజేశ్వరి, జ్యోతి గాయపడ్డారు. వంశధార కాలనీలో బంధువుల ఇంట్లో కార్తిక పౌర్ణమి పూజ అనంతరం ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా ఎదురుగా మరో ద్విచక్రవాహనం వీరిని ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. వారి ఫిర్యాదు మేరకు టెక్కలి పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నరసన్నపేట: రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నరసన్నపేట, మెళియాపుట్టి, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు రాష్ట్ర స్థాయి పోటీలకు నరసన్నపేట పీఎంశ్రీ పాఠశాల నుంచి 34 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటరావు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. ★ మెళియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హారిక, రమ్య, సంజన, ★ కోటబొమ్మాళి మండలం నీలంపేట ఉన్నతపాఠశాల నుంచి విద్యార్థిని గీతాంజలి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

అన్ని రంగాల్లో రాణించండి

చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని కొత్తూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కందికట్ల రాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలు జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. ప్రతిభ కనబరిన విద్యార్థులు బహుమతులందజేస్తామన్నారు. హెచ్ఎం ఎ.గోవిందరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కొత్తూరు

కేంద్రమంత్రి అభినందన



ఎల్‌ఎన్‌పేట మండలం శ్రీనివాస్‌నగర్‌కు చెందిన నారంనాదు సుస్మిత అనే విద్యార్థిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడి చిత్రం గీసి ఆయనకు బహుమతిగా అందజేశారు. బీటెక్ చదువు పూర్తి చేసిన సుస్మిత చిత్రాలు గీస్తూ పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రిని కలిసి చిత్రం అందజేయడంతో యువతిని అభినందించారు. ఆమెతోపాటు పంచాయతీ మాజీ సర్పంచి లావేటి మల్లేశ్వరరావు ఉన్నారు. –న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోండి

విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో రవిబాబు

జలుమూరు, న్యూస్‌టుడే: ఇంటరు విద్య ఎంతో కీలకమని, విద్యార్థులు తమ లక్ష్యాలను ఇప్పుడే నిర్దేశించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు అన్నారు. జలుమూరు మండలం కరవంజ ఆదర్శ, బాలుర ఉన్నత పాఠశాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వసతి గృహాలను పరిశీలించారు. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎంఈవోలు మాధవరావు, ప్రసాదరావు, ప్రధానాచార్యుడు రఘుపాత్రుని శివకుమార్ పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రకు ఎనిమిదేళ్లు

కేకు కోస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

కోటబొమ్మాళి, కొత్తూరు, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర చేసి ఎనిమిదేళ్లు పూర్తికావడంతో నీలంపేటలో పార్టీ శ్రేణులు గురువారం వేడుకలు నిర్వహించాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్‌తో కలిసి కేక్‌ను కోసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు తాటిపర్తి, మాసాహెబ్‌పేట పంచాయతీల్లో ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రైవేటీకరణపై కోటిసంతకాల సేకరణ నిర్వహించారు. * కొత్తూరు మండలం మెట్టూరు బిట్-3, గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ పంచాయతీల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, సంతకాలు సేకరణ చేశారు.

వృత్తివిద్యతో ఉపాధి అవకాశాలు

వృత్తివిద్యతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అప్పలరాము, అధ్యాపకుడు బుచ్చిబ్బాయి అన్నారు. మెకానిక్, ఆటోమొబైల్ విద్యార్థులకు గురువారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఆటోమొబైల్ వాహనాల మరమ్మతులపై అవగాహన కల్పించారు. – న్యూస్‌టుడే, హిరమండలం

భవనం ఉన్నా.. ట్రెజరీ లేదు

మండలం: నందిగాం ప్రస్తుత జనాభా: 62,183

లబ్ధిపొందే కార్యాలయాలు: తహసీల్దారు, మండల పరిషత్, ఎమ్మార్సీ, వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాలలు, వసతి గృహాలు ఇతర కార్యాలయాలు

– న్యూస్‌టుడే, నందిగాం

నందిగాం మండల కేంద్రంలో ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు కోసం అధికార యంత్రాంగం ఎదురు చూస్తోంది. మండల వ్యవస్థ ఏర్పాటైన సమయంలో ఇక్కడ సబ్ ట్రెజరీ ఏర్పాటు చేస్తామని అప్పట్లో స్థానిక తహసీల్దారు కార్యాలయానికి సమీపంలో భవనం నిర్మించారు. ఇప్పటి వరకు ట్రెజరీ ఏర్పాటు చేయకపోవడంతో దానిని వీఆర్వోలు తమ కార్యాలయంగా మార్చుకొని వినియోగించుకుంటున్నారు. దీంతో ఏ చిన్న విషయానికైనా అధికారులు టెక్కలి సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది.

★ మండల కేంద్రంలో సబ్ ట్రెజరీ లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది జీతాల బిల్లులు సమర్పించడానికి ప్రతి నెల టెక్కలి సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఒక రోజు సమయం వృథా అవుతోంది. ఆర్థిక పరమైన ఏ పనులకైనా అక్కడికే పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొందని అధికారులు పేర్కొంటున్నారు.

వీఆర్వోల కార్యాలయంగా మారిన సబ్‌ట్రెజరీ భవనం

మాకు ఇబ్బందిగా ఉంది..

మా కార్యాలయానికి సంబంధించి ఎక్కువ ఇబ్బంది ఉంది. మండలంలోని 78 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయుల జీతాల కోసం ట్రెజరీలో బిల్లులు పెట్టాల్సి ఉంది. ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు, ఈఎల్, ఏఏఎస్ (ఆటోమెటిక్ అడ్వాన్స్‌డ్ స్కీమ్స్), ఫెస్టివల్ అడ్వాన్స్‌డ్, పీఎఫ్, లోన్లు తదితర పనుల కోసం టెక్కలి సబ్ ట్రెజరీ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. –జి.నరసింహులు, ఎంఈవో, నందిగాం

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

నందిగాంలో సబ్‌ట్రెజరీ కోసం భవనం అందుబాటులో ఉంది. పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కార్యాలయ సిబ్బంది జీతాల కోసం టెక్కలి వెళ్లాల్సి వస్తోంది. ట్రెజరీ ఏర్పాటుకు ఎదురు చూస్తున్నాం. – కుమార్‌పట్నాయక్, ఎంపీడీవో, నందిగాం

రేషన్ డిపో వద్ద ఘర్షణ

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : రావివలసలోని రేషన్‌డిపో వద్ద గురువారం ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. బియ్యం కోసం కార్డుదారులు ఒకేసారి రావడం డీలరు డిపోను మూసి పోలీసులకు సమాచారం అందించారు. కాసేపటి తర్వాత అధికారుల జోక్యంతో డిపో తెరచి బియ్యం పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ డిపో సమయపాలన లేకుండా మూసివేయడంతో పడిగాపులు కాస్తున్నామని మండిపడ్డారు.

ఘనంగా కార్తిక దీపోత్సవం

కొత్తూరు వరప్రద వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపోత్సవాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. అర్చకుడు వెంకటకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించారు. కొత్తూరు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

అధికారులు సమాచారం ఇవ్వడం లేదు

గార, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ప్రజాప్రతినిధులుగా ఉన్న తమకు అధికారులు నుంచి ఎలాంటి సమాచారం రావడం లేదని, తీర్మానాల్లో చేసిన పనులకు బిల్లు చెల్లింపులో తాత్సారం చేస్తున్నారని కొర్లాం, అంపోలు, రామచంద్రాపురం, గార పంచాయతీల సర్పంచులు పీస శ్రీహరిరావు, గొండు జయరాం, గొలివి వెంకట రమణమూర్తి, మార్పు పృథ్వీరాజ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. గార మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గొండు రఘురాం అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో వాపోయారు.

తెరపై ఈనాడు

● **మారుతి:** ఆర్యన్ ● **కిన్నెర :** కె-ర్యాంప్ ● **కీర్తన :** ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ● **కీర్తిక:** ఫోనిక్స్, ప్రేమిస్తున్నా.. ● **ఎస్‌వీసీ(రామలక్ష్మణ):** ద గర్ల్‌ఫ్రెండ్ ● **సూర్యమహల్:** జటాధర ● **సన్‌మ్యాక్స్ :** ప్రిడేటర్: బ్యాడ్ ల్యాండ్స్ ● **సరస్వతి :** మాస్ జాతర

–న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ఘనంగా విజయ గణపతి ఆలయ వార్షికోత్సవం

నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయ 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, స్వర్ణ పుష్పార్చన జరిపించారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

బొమ్మ అదిరింది

చిత్రలేఖన పోటీలో పాల్గొన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు

'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. ద్వితీయ ఇంటర్ విద్యార్థులు డి.హారిక, పి.లీలారాణి, బి.థెరెసా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. ★ సాయికృష్ణ జూనియర్ కళాశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రకృతి అందాలపై నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ సంవత్సర ఇంటర్ విద్యార్థి కె. ఝాన్సీ, రెండో ఏడాది విద్యార్థి బి.శ్రీవాణి, ప్రథమ ఇంటర్ విద్యార్థి మాధవి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ డి.రఘు తదితరులు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

విజేతలుగా నిలిచిన సాయికృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు

పోటీలో ప్రతిభ చూపిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు జెమ్స్ ఆసుపత్రిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సూరిబాబు గురువారం సందర్శించారు. కాశీబుగ్గ తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. –న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

శిథిలావస్థలో వంతెన...

యరగాం-పురుషోత్తపురం ఓపెన్‌హెడ్ ఛానల్‌పై అగ్రహారం గ్రామ సమీపంలోని వంతెన శిథిలావస్థకు చేరుకుంది. కాలువకు ఇరువైపులా వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వంతెన ఇనుప గజాలు, రేకులు తుప్పు పట్టి పాడైపోయాయి. వంతెనపై నడిచి వెళ్లే వారికి రక్షణ లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. ఈ విషయాన్ని వంశధార జేఈ శోభనబాబు వద్ద ప్రస్తావించగా పరిశీలించి వంతెనకు మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఎన్నాళ్లో అసంపూర్తి భవనం..

రణస్థలం ప్రాథమికోన్నత పాఠశాలలో వసతి సమస్య వల్ల పాఠశాల భవనంపైనే అదనపు భవనం నిర్మించారు. ఇది అసంపూర్తిగా వదిలేయడంతో ఇబ్బందులు తప్పలేదు. పాఠశాల భవనాల్లో ఒక భవనంలో గ్రామ సచివాలయం నిర్వహిస్తున్నారు. భవనాన్ని పూర్తి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈవో త్రినాథరావు వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తారన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

ఆవాస్ యోజన నమోదు గడువు పెంపు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద అర్హత కలిగిన గ్రామీణ కుటుంబాలను గుర్తించేందుకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పెంచిందని శ్రీకాకుళం గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకుడు రమాకాంత్ గురువారం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సచివాలయాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లను కలిసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.



మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, శ్రీకాకుళం వారి కోర్టులో

E.P. 233/2025 in MVOP 285/2019

Between:

దువ్వారపు రాములమ్మ మరియు వగైరాలు - డిక్రీ హోల్డర్స్

And

1) మూకళ్ల చిన్నారావు

2) సురవరపు రామినాయుడు

3) M/s ICICI Lombard General Insurance Co. Ltd., Rep. Divisional Manager, Dwaraka Plaza, Dwaraka Nagar, VSP. - జడ్జిమెంట్ డెటార్స్

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని, శ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, శ్రీకాకుళం వారి ఉత్తర్వులు మేరకు తే. 24-11-2025దిన ఉదయం గం॥ 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టువారి సమక్షంలో బహిరంగ వేలం జరుపబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు బహిరంగ వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

బహిరంగ వేలం కొరకు ఉన్న ఆస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా సరుబుజ్జిలి మండలం, అవతారబాద్ రెవెన్యూ గ్రామము పరిధిలో గల షెడ్యూలు ఆస్తి వివరములు: సర్వే నెంబరు: 20-11, 21-12, L.P. No. 240, ఖాతా నెంబరు 15లో గల య. 0-79 సెంట్లు విస్తీర్ణం పల్లం భూమికి హద్దులు: తూర్పు: సురవరపు అచ్చయ్య మరియు వగైరాలు భూమి, దక్షిణం: బూరాడ చిరంజీవులు తాలూకా భూమి, పశ్చిమ: సురవరపు ఆనందరావు తాలూకా భూమి, ఉత్తర: గందివలస శ్రీరామమూర్తి తాలూకా భూమి. గమనిక: ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ, కొత్తకోట బ్రాంచ్‌లో గల మార్ట్‌గేజ్ లోన్ (Doc No. 5741/2024 Dt. 04-09-2024)కు లోబడి అమీన్ విలువ: Rs. 5,00,000/- మార్కెట్ విలువ: Rs. 5,92,500/- DHR విలువ: Nil.

(గౌరవశ్రీ శ్రీకాకుళం జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సువ్వారి గడ్డెయ్య, డిక్రీ హోల్డర్ తరుపు న్యాయవాది

శ్రీకాకుళం, ఫోన్: నెం. 94413 20595

వసుంధర

vasundhara@eenadu.in

ఆటను సరదాగా నేర్చుకుంది... ఆపై దాన్ని ఇష్టంగా మార్చుకుని కఠోర సాధన చేసింది. ఆర్చరీ క్రీడాకారిణిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. అది మొదలు ఆమె ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలను కొల్లగొడుతూనే ఉంది. తాజాగా ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించిన కొండపావులూరి యుక్తశ్రీ గురించే ఇదంతా...

ఆమె గురి ఒలింపిక్స్

యుక్తశ్రీది కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మడిచర్ల. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె... 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేర్చారట. రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీలక్ష్మి, సాయి వెంకటగిరి ఆమెకు ప్రోత్సాహాన్నందిస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త... ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించుకోవడం ఆరంభించింది.

పతకాలెన్నో...

14 ఏళ్ల వయసులోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు 20 సంవత్సరాల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగమ్మాయి యుక్తనే కావడం విశేషం. దీంతో ఈమెలోని ప్రతిభను గుర్తించిన జంషెడ్‌పూర్‌లోని 'టాటా' ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్(స్టేజ్-3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది. హరియాణాలోని సోనిపట్‌లో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై బరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది. అంతేకాదు. గత పదేళ్లలో రికర్వ్ విభాగంలో అమ్మాయిల తరఫున ఈ వేదికపై మనదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారిణి కూడా ఈమే.

- మేడేపూడి వెంకటేశ్వరరావు, హనుమాన్ జంక్షన్

యుక్తశ్రీ

తల్లి కాబోతున్న, మాతృత్వ సెలవులు తీసుకున్నవాళ్లను పనిలో కొనసాగేందుకు సంస్థలు చేయగలిగినంత సాయం చేయాలి. వారంలో కొన్ని రోజులు ఇంటి నుంచే పనిచేసేలా, పిల్లల్ని ఆఫీసుకు తీసుకొచ్చేలా అవకాశం ఇవ్వాలి. మేం వీటిని పాటిస్తున్నాం. కొద్ది నెలలు వాళ్లకి అవకాశం ఇస్తే, జీవిత కాలం వృత్తిలో కొనసాగుతారు. లేదంటే పెద్దమొత్తంలో మేధో సంపత్తిని వృథా చేసిన వాళ్లమవుతాం.

- రాధికా అగర్వాల్, వ్యవస్థాపకురాలు, షాప్‌క్లూస్, క్రైండ్ లైఫ్

జట్టు ముందర... వెనక మందిర

మందిరా బేడీ

అమ్మాయిల వరల్డ్ కప్ ఫైనల్... ఎంతోమంది ఉత్కంఠతో చూశారు. మన వాళ్ల విజయాన్ని ఆస్వాదించారు. ఆ ఆనందం తాలూకు చిహ్నాలు ఇప్పటికీ కనిపిస్తూనే ఉన్నాయి. ఈ మరపురాని విజయం... ఎన్నో ఏళ్ల కష్టం. అంత త్వరగా ఎవరు మాత్రం మర్చిపోగలరు! ఇక్కడ కష్టం ఆడేవాళ్లదేనా? వాళ్లని కన్నవాళ్లు, ప్రోత్సహించినవాళ్లు, వెనకుండి నడిపినవాళ్లది కూడా! అలాంటి జాబితాలోకి మందిరా బేడీ కూడా వస్తారు. మన అమ్మాయిల్ని నమ్మి, నడిపిన వాళ్లలో ఆమెదీ ప్రధాన పాత్రే మరి!

'మీరు సాధించగలరు. మీపై నాకు నమ్మకముంది...' నిరాశలో ఉన్నవారికి ఈ మాత్రం వెన్నుతట్టేవారు ఉన్నా చాలు... తిరిగి వాళ్లు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి. ఇప్పుడంటే విమెన్ ప్రీమియర్ లీగ్, స్పాన్సర్‌షిప్‌లు ఉన్నాయి కానీ... ఒకప్పుడు క్రికెట్ అంటే అబ్బాయిల ఆటే. అమ్మాయిల టీమ్‌లో సభ్యులను గుర్తించడమూ కష్టమే అన్నట్లు ఉండేది పరిస్థితి. అయినా ఆట మీద ప్రేమ, నిరూపించుకోవాలన్న కసితో కొనసాగింది భారత అమ్మాయిల క్రికెట్ టీమ్. వాళ్లలో ఆ కసిని గుర్తించారు మందిరా బేడీ. 2000వ సంవత్సరం నాటికీ విదేశీ పోటీల్లో పాల్గొనాలంటే మన అమ్మాయిలకు పెద్ద కష్టమే. విమాన టికెట్లు, హోటల్ గదులకు చెల్లించడానికీ వాళ్ల వద్ద డబ్బులుండేవి కాదు. చందాలు వేసుకునేవారు, ఎన్ఆర్ఐల ఇళ్లలో ఆశ్రయం పొందేవారు. వాళ్ల పరిస్థితి గుర్తించి సాయానికి ముందుకొచ్చారు మందిర. ఓ యాడ్‌కి పనిచేయగా వచ్చిన మొత్తాన్ని మన అమ్మాయిల బృందం ఇంగ్లండ్ టూర్‌కి వెళ్లడానికి ఇచ్చేశారు. ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్‌కి హోస్ట్‌గా చేసిన తొలి మహిళగా మందిర అందరికీ పరిచయమే. కానీ ఆమె ప్రయాణమేమీ సులువుగా సాగలేదు. పురుషాధిక్య రంగమైన క్రికెట్‌లోకి అడుగు పెట్టడమే సవాలు. దీనికితోడు 'క్రికెట్ గురించే తెలియదు', 'ఈమేం చేయగలదు' అన్న మాటలు, చిన్నచూపు. అన్నింటినీ దాటి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారామె. కామెంటేటర్‌గా తనదైన ముద్ర వేశారు. నటిగానూ పేరు తెచ్చుకున్నారు. ఆ కష్టం విలువ తెలుసు కాబట్టే, అమ్మాయిల క్రికెట్ బృందాన్ని ప్రోత్సహించారు. వాళ్లకీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలంటూ పలు వేదికలపైన మాట్లాడారు. కేవలం నాలుగు మాటలు, ఓసారి డబ్బు సాయానికే పరిమితం కాలేదు మందిర. కొన్నేళ్లపాటు వాళ్లకి స్పాన్సర్ చేసేలా బ్రాండ్‌లను ఒప్పించారు. విమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూసీఏఐ)కి నిధులు సమకూరేలా చేశారు. ఇదంతా ఆమె ఎలాంటి ఆర్భాటం, ప్రచారం లేకుండానే చేసుకుంటూ వెళ్లారు. తన తోడ్పాటు నాటి అమ్మాయిల బృందానికి కావాల్సిన భరోసా, భవిష్యత్‌పై ఆశ కల్పించాయన్నది మాత్రం వాస్తవం.

ఎంతోమంది స్పాన్సర్లలో దేశంలో అమ్మాయిల క్రికెట్‌పైనా నమ్మకం పెరగడానికీ కారణమయ్యారు. ఆ నమ్మకానికి గుర్తే నేడు మన అమ్మాయిలు సాధించిన విజయం. ఆ గెలుపుని నేడు దేశమంతా సంబరాలు చేసుకుంటోంది. కొందరు మాత్రం నాడు వెన్ను తట్టిన వారిని గుర్తు చేసుకుంటున్నారు. ప్రపంచం దృష్టే పడని సమయంలో మన బృందాన్ని నమ్మిన మందిరా బేడీనీ పొగుడుతున్నారు. 'ప్రతి ఒక్క విజయం వెనకా తెర మాటున ఉంటూ... కన్నీళ్లను పంచుకుంటూ ప్రోత్సహించే ఓ వ్యక్తి ఉంటారు. అలాంటి 'అన్‌సంగ్ హీరో' మందిర' అంటూ ఆమె ప్రయత్నాన్ని సోషల్ మీడియాలో గుర్తు చేసుకుంటున్నారు. నిజమే... ఆమె నేరుగా దేశం తరఫున ఆడలేదు. కానీ దేశం గర్వించ దగ్గ పని చేసింది... కాదనగలరా ఎవరైనా?!

బంగారం - వెండి

06న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,26,380	1,12,150	1,52,190
విజయవాడ	1,20,120	1,11,750	1,51,500
ప్రొద్దుటూరు	1,20,400	1,10,770	1,51,300
రాజమహేంద్రవరం	1,21,910	1,11,750	1,64,000
విశాఖపట్నం	1,21,460	1,11,750	1,50,000
తమిళనాడు	-----	1,11,320	1,65,000

మీకు తెలుసా



భారత మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ యుక్తవయసులో కాలనీలో క్రికెట్ ఆడుతున్నప్పుడు ముందు దంతాలు నాలుగు విరిగిపోయాయి. అయినా ఆమె క్రికెట్ ఆడటం మానలేదు.

ప్రాణాన్ని నిలబెట్టిన పతకం..!

వైరల్

మరియా

కష్టపడి సాధించుకున్న దేన్నైనా... ముక్కూ ముఖం తెలియని వాళ్లకి ఇవ్వగలమా. అదీ మన చిరకాలస్వప్నం అయితే అస్సలు ఇవ్వలేం కదా! కానీ మరియా మాగ్దలీనా ఆండ్రెజెక్ దాన్ని ఇచ్చేసింది. ఈమె ఎవరు? ఏం చేసిందో తెలియాలంటే...

ఛాంపియన్‌షిప్... ప్రతి క్రీడాకారిణి కల. దానికోసం ఎన్నో కష్టాల్ని అధిగమిస్తారు. మరియా కథ కూడా ఇందుకు అతీతం కాదు. ఈమెది పోలండ్. చిన్నప్పట్నుంచీ ఆటలంటే ఇష్టం. ఆ ఆసక్తితోనే అథ్లెట్ కావాలనుకుంది. జావెలిన్ త్రో మీద పట్టు సాధించి... జావెలిన్ స్టార్‌గా పేరుతెచ్చుకుంది. 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొని, 2 సెంటీమీటర్ల తేడాతో పతకానికి దూరమైంది. తర్వాత ప్రాక్టీస్‌లో తన భుజానికి గాయమైంది. దాంతో ఏడాది ఆటకు దూరమైంది మరియా. దాన్నుంచి కోలుకుంటోంది అని సంతోషించేలోపే ఎముక క్యాన్సర్ అని తేలింది. నిరాశ దరిచేరనివ్వకుండా... పరిస్థితుల్ని ఎదుర్కొని అధిగమించింది. 2018లో కోలుకుని అతి కొద్ది కాలంలోనే టోక్యో ఒలింపిక్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఈసారి మరింత కసితో ఆడి, రజతమూ గెలుచుకుంది. ఆ రజతాన్ని తన ఆత్మవిశ్వాసానికి గుర్తుగా భావించారంతా. మరి అలాంటి పతకం... ఎంతో పదిలంగా దాచుకోవాలి అనుకుంటారు కదా. కానీ మరియా దాన్ని వేలం వేసింది. కారణం... పత్రికలో చదివిన ఓ వార్త. '8 నెలల బాలుడు తీవ్ర గుండె జబ్బుతో సహాయం కోసం ఎదురుచూస్తున్నాడని చదివా. ఆ పిల్లాడికి సహాయం చేయాలి అనుకున్నా. సర్జరీకి రూ.కోటి అవుతుందన్నారు. నా దగ్గర అంత డబ్బు లేదు. అందుకే పతకాన్ని వేలం వేయించా' అంటారు మరియా. దాన్ని జాబ్కా అనే సంస్థ దక్కించుకుంది. కానీ, పతకం హక్కుల్ని మాత్రమే తీసుకుని, దాన్ని ఆమె దగ్గరే ఉండనివ్వమని ఇచ్చేసిందట. ఇది 2021లో జరిగినా... ఇటీవల సామాజిక మాధ్యమాల్లో మళ్లీ వైరలవుతోంది. తన విజయాన్ని మరొకరి ప్రాణం రక్షించేందుకు ఉపయోగించిన మరియా కథ స్ఫూర్తిదాయకమే కదూ!

హాస్టల్‌లో చేర్చాకే సమస్య!

మా పాపకి 17 ఏళ్లు. మొదట్నుంచీ నెలసరి మామూలుగానే వచ్చేది. హాస్టల్‌లో చేర్చినప్పట్నుంచీ ఇబ్బందులు మొదలయ్యాయి. క్రమంగా రావాలంటే తన విషయంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? - ఓ సోదరి

తొలిరోజుల్లో బాగానే ఉండి... హాస్టల్‌లో చేర్చాకే నెలసరి సమస్యలు వచ్చాయంటే జీవనశైలిలో తేడా వచ్చిందని అర్థం. శరీరంలో హార్మోనుల విడుదల మన రోజువారీ అలవాట్ల మీదే ఆధారపడి ఉంటుంది. ఎన్నింటికి లేచాం? శరీరానికి ఎంత శ్రమ ఇస్తున్నాం? ఎండ తగులుతోందా? ఏ రకమైన ఆహారం తింటున్నాం? నిద్ర వేళలు... ఇలాంటివన్నీ ప్రభావం చూపేవే. జీవగడియారం సక్రమంగా పనిచేస్తే... నెలసరి కూడా వేళకి వస్తూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పింది అంటే... మన రోజువారీ కార్యక్రమాల్లోనూ తేడా వచ్చిందని అర్థం. అమ్మాయి హాస్టల్‌కి వెళ్లింది కాబట్టి... ఇంటి దగ్గర దొరికే ఆరోగ్యకరమైన ఆహారం ఉండకపోవచ్చు. ఒత్తిడి, అర్ధరాత్రి వరకూ చదవడం వంటివాటి వల్ల తిండి, నిద్ర వేళల్లోనూ మార్పు వచ్చుండొచ్చు. ఆడుకోవడానికీ సమయం ఉండదు. ఇవన్నీ హార్మోన్ల విడుదలపై ప్రతికూల ప్రభావం చూపేవే. అలాగని వాళ్లని భవిష్యత్తు నిర్మించుకోకుండా ఆపలేం. కాబట్టి, అమ్మాయిని ఆహారం, నిద్రకి వేళలు పాటించమనండి. ఒత్తిడి, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండమనండి. ఆహారం నచ్చకపోతే పండ్లు, ఆరోగ్యకర చిరుతిళ్లు తన వద్ద ఉండేలా చూడండి. పరుగు వంటివాటికీ సమయం కేటాయించమనండి. చాలావరకూ సమస్య తీరుతుంది. కొన్నిసార్లు ఇతర అంశాలూ కారణం కావొచ్చు. సాధారణంగా 17 ఏళ్ల వయసులో కొందరిలో హార్మోనుల్లో హెచ్చుతగ్గులు విపరీతంగా వస్తుంటాయి. అవాంఛితరోమాలు, పీసీఓడీ, వంశపారంపర్యంగా హార్మోనుల పరంగా సమస్యలు వంటివీ ఉండొచ్చు. కాబట్టి, ముందు నిపుణుల సాయంతో కారణమేంటో తెలుసుకోండి. దానికి తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకుంటే సమస్య అదుపులోకి వస్తుంది.

డియర్ వసుంధర

డా. చీపురుపల్లి వసుంధర
గైనకాలజిస్ట్

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

అధికారులు, గ్రామ పెద్దలకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అరసవల్లిలోని అమ్మవారి పండగను వైభవంగా నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ అధికారులను ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశించారు. గురువారం అసిరితల్లి అమ్మవారిని దర్శించుకుని అరసవల్లిలోని పలు ప్రధాన ప్రాంతాల్లో పర్యటించారు. గ్రామంలో పాడైన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి: ఎన్ఈఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ముద్దాడ గ్రామంలో గురువారం 'నమస్తే ఎచ్చెర్ల' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ఐదేళ్ల పాలనలో నారాయణపురం, తోటపల్లి కాలువల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయటంతో రైతాంగం ఇబ్బందులు పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే నారాయణపురం కుడికాలువ పూడిక తీత, షట్టర్లు నిర్మించి శివారు గ్రామాలకు సాగునీరు అందించగలిందన్నారు. అనంతరం గ్రామంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, మండల పార్టీ అధ్యక్షుడు బెండు మల్లేసు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ★ తోటపాలెం నుంచి కొత్తపేట మీదుగా అంబేడ్కర్‌నగర్ వరకూ నాబార్డు నిధులు రూ. 3 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

గిరిజన ఉత్పత్తుల వినియోగంతో ఆరోగ్యం

గిరిజన సహకార సంస్థ అవుట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన ఉత్పత్తుల వినియోగిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం సీతంపేట గిరిజన కార్పొరేషన్‌కు చెందిన జీసీసీ అవుట్‌లెట్‌ను ఆమదాలవలస పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో వివిధ రకాల రంగులు, రసాయనాలు కలిపిన పదార్థాలు తిని రోగాల బారిన పడుతున్నారన్నారు. స్వచ్ఛమైన గిరిజన ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ, కూన దుర్గాప్రసాద్, తెదేపా నాయకులు తమ్మినేని గీతాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కాలువల ఆధునికీకరణకు కృషి

లొద్దలకాకితాపల్లి వద్ద కాలువను పరిశీలిస్తున్న వంశధార అధికారులు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: యరగాం-పురుషోత్తపురం, భైరి ఓపెన్‌హెడ్ ఛానల్ ఆధునికీకరణకు కృషి చేయనున్నట్లు వంశధార ఎస్ఈ జి.రామచంద్రరావు అన్నారు. లొద్దలకాకితాపల్లి వద్ద యరగాం-పురుషోత్తపురం ఓపెన్‌హెడ్ ఛానల్‌ను పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు సమస్యలు గుర్తిస్తున్నామన్నారు. ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

తుపాను నష్టాల గుర్తింపు పూర్తి చేయండి

రణస్థలం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని తుపాను నష్టాల గుర్తింపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్లు పాల్గొన్నారు.

పేరుకే కాలనీలు.. అవస్థలే ఇంటింటా..!

– న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

కనీస సౌకర్యాలు లేక లబ్ధిదారుల అవస్థలు

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కాలనీల అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేసినా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకున్న వారంతా అవస్థలు పడుతున్నారు. రహదారి, తాగునీరు, విద్యుత్తు సరఫరా కనీస వసతులు కల్పించలేదు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శివారుల్లో కాలనీలు..

సరుబుజ్జిలి మండలం నందికొండ జగనన్న కాలనీ పరిస్థితి

ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో పొందూరు, ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో ఎక్కువగా గ్రామాలకు దూరంగా, శివారు ప్రాంతాల్లో కాలనీలు ఏర్పాటు చేశారు. దీంతో కొంతమంది లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకు రాలేదు. వచ్చినవారు నానా కష్టాలు పడుతూ వాటిలో చేరినా సమస్యలతో సహవాసం చేయాల్సి వస్తోంది. గ్రామాలకు దూరంగా ఉండటం, కనీసం రహదారి సౌకర్యం కూడా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

నియోజకవర్గంలో ఇళ్ల పరిస్థితి

మండలం	మంజూరు	పూర్తయినవి
పొందూరు	614	170
సరుబుజ్జిలి	52	36
ఆమదాలవలస	1600	30
బూర్జ	183	77

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..: కాలనీల్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు చేపడతాం. **- సన్యాసిరావు, గృహనిర్మాణశాఖ డీఈ, ఆమదాలవలస**

నియోజకవర్గంలో పరిస్థితి..

◆ **పొందూరు:** ఏడుచోట్ల కాలనీలు ఏర్పాటు చేశారు. పొందూరు, తోలాపి, బాణాం, పుల్లాజీపేట, కనిమెట్ట, నందివాడ, లయిదాం గ్రామాల్లో సరైన రహదారులు సైతం లేవు. తాగునీటి సమస్య వెంటాడుతోంది.

◆ **సరుబుజ్జిలి:** నందికొండ కాలనీలో సరుబుజ్జిలి వాసులకు ఇళ్లు మంజూరు చేశారు. ఇక్కడ రహదారులు, వీధి కాలువలు, తాగునీటి కుళాయిలు కల్పించలేదు. వీధి దీపాలు లేక రాత్రివేళల్లో విషసర్పాలతో ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

◆ **ఆమదాలవలస:** తిమ్మయ్యపురం, గాజులకొల్లివలస, చింతాడ కాలనీల్లో రహదారులు, తాగునీటి వసతి లేదు. తాళ్లవలస, జొన్నవలస, సీపాన చంద్రయ్యపేటలో కాలనీలు మంజూరు చేసినప్పటికీ కొండలు కావడంతో లబ్ధిదారుల నిర్మాణాలకు ఆసక్తి చూపలేదు.

◆ **బూర్జ:** ఏపీపేట, బొడ్డపాడు, గుత్తావిల్లి, కొల్లివలస, లాబాం కాలనీల్లో సరైన సౌకర్యాలు కల్పించలేదు.

ద్విచక్ర వాహనాల ఢీ.. వ్యక్తికి గాయాలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: అరసవల్లి రోడ్డులో కొయ్యాన కన్నయ్య కాలనీ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. బాలకృష్ణా రెడ్డి గురువారం సాయంత్రం మిల్లు జంక్షన్ నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా అరసవల్లి నుంచి వస్తున్న సూరాడ తేజేశ్వరరావు బైకుతో ఢీకొట్టగా ప్రమాదం జరిగింది. గాయపడిన బాలకృష్ణారెడ్డిని స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేశారు.

మందుబాబుకు 30 రోజుల జైలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని అరసవల్లి రోడ్డులోని మిల్లు జంక్షన్ వద్ద బహిరంగ ప్రదేశంలో బుధవారం సాయంత్రం మద్యం తాగి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన గణేష్ (55)కు 30 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శివరామకృష్ణ తీర్పు వెల్లడించారు. మండలవీధికి చెందిన గణేష్‌పై ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఏఎస్సై కుటుంబానికి ఆర్థిక చేయూత

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల పోలీస్‌క్వార్టర్స్ సమీపంలో నివాసముంటూ మెళియాపుట్టి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్సై బగాది అప్పన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన కుటుంబసభ్యులకు గురువారం జిల్లా పోలీసు అసోసియేషన్ ఆర్థిక సాయం అందజేసింది. పోలీసు సహాయ నిధి నుంచి రూ.లక్ష చెక్కు. సంఘ కార్యవర్గ అధ్యక్షుడు ఆర్.కృష్ణంనాయుడు, కోశాధికారి భుజంగరావు అందజేశారు.

మహా సమ్మేళన ఏర్పాట్లపై ఆరా

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం కృష్ణాపురం(గారపేట) ఆనందాశ్రమంలో 16న నిర్వహించే హిందూ ధార్మిక మహా సమ్మేళనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని సీఐ సత్యనారాయణ అన్నారు. ఆనందాశ్రమంలో ఏర్పాట్లపై రాష్ట్ర సాధుపరిషత్తు అధ్యక్షులు శ్రీనివాసనంద సరస్వతితో ఆయన గురువారం మాట్లాడారు. ఎస్.ఐ. సత్యనారాయణ ఉన్నారు. ★ అదేరోజున రాపాక కొండపై వెంకటేశ్వర స్వామి కల్యాణం జరగనున్న నేపథ్యంలో అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

క్యాన్సర్ రహిత సమాజమే ధ్యేయం

పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు టి.విక్టర్‌పాల్ అన్నారు. కుశాలపురం మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, జ్యోత్స్న క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. బీహెచ్ఆర్సీ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ మహిళలు, బాలికల్లో ఎక్కువగా క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నాయని, ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వారిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. బీహెచ్ఆర్సీ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు కె.వేణుగోపాల్, మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు పి.మణిశర్మ, జిల్లా అధ్యక్షురాలు అంధవరపు జ్యోతిర్మయి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సుశాంత్‌కుమార్

ఆమదాలవలస పట్టణం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సుశాంత్‌కుమార్ అన్నారు. గురువారం ఆమదాలవలస పట్టణంలో ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు ఫోన్లను పిల్లలకు ఇవ్వకూడదన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబరు 1930 వెంటనే తెలియజేయాలని కోరారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్టేట్‌బ్యాంకు మేనేజర్ వెంకట శివప్రసాద్ పాల్గొని అవగాహన కల్పించారు

చైతన్యకు సత్కారం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ నాయకుడు గేదెల చైతన్యను శ్రీకాకుళం, పాలకొండ ఎమ్మెల్యేలు గొండు శంకర్, నిమ్మక జయకృష్ణ, జనసేన పార్టీ నాయకులు గురువారం సత్కరించారు. శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో చైతన్య అభినందన సభ నిర్వహించారు. జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ చైతన్య పార్టీకి అందించిన సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు శంకర్, నిమ్మక జయకృష్ణ

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

లావేరు: బుడుమూరులో గత నెల 31న జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు గురువారం పాతపట్నం సబ్‌రిజిస్ట్రారు రాజు దుప్పట్లు, వంటసామగ్రి, నగదును అందజేశారు. 2010 నుంచి జిల్లాలో ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా బాధితులకు తనవంతుగా సాయం చేస్తున్నానని తెలిపారు. లావేరు పీఏసీఎస్ డైరెక్టర్ గోపాలరావు పాల్గొన్నారు.

(c) eenadu

రాష్ట్రానికి భారీ వర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆ మేరకు శుక్రవారం రామనాథపురం, శివగంగై, విరుదునగర్, మదురై, దిండుక్కల్, తేనిలో కురవనున్నాయి. శనివారం కన్నియాకుమారి, తిరునెల్వేలి, తెన్‌కాశి, తూత్తుకుడి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ తమిళనాడులో కొన్నిచోట్ల, ఉత్తర తమిళనాడులో ఒకటి రెండు చోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. చెన్నైలో శుక్రవారం ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

డీఎంకే, టీవీకే మధ్యే పోటీ: టీటీవీ

సైదాపేట, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యే పోటీ ఉంటుందని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తెలిపారు. చెన్నై అడయార్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే మూడో స్థానానికి పరిమితమవుతుందని పేర్కొన్నారు. విజయ్ నేతృత్వంలో బలమైన కూటమి ఏర్పడి పోటీ తీవ్రంగా ఉంటుందని చెప్పారు. మనోజ్ పాండియన్ డీఎంకేలో చేరడం బాధగా ఉందన్నారు. ఇందుకు కారణం ఎడప్పాడి పళనిసామి ఎవరో ఆలోచించాలన్నారు. కొడనాడు హత్య, దోపిడీ గురించి స్పందిస్తూ... ఆ సమయంలో శశికళ జైలులో ఉన్నారని, తాను ఢిల్లీలో విచారణలో ఉన్నానని తెలిపారు. ఈపీఎస్ కొడనాడు భవంతికి వెళ్లి పైపై వెతికారని పేర్కొన్నారు. మాజీ మంత్రులకు సంబంధించిన పత్రాలు పోయెస్ గార్డెన్‌లో ఉండగా తానే చించేశానని తెలిపారు. కొడనాడు ఘటన సమయంలో ఎవరు అధికారంలో ఉన్నారని ప్రశ్నించారు.

ఎరువుల కొరత రాకూడదు

● మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సాంబ సాగుకు రైతులు సిద్ధమవుతున్నారని, ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం అధికారులను ఆదేశించారు. శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం సమీక్ష జరిగింది. అక్టోబరు, నవంబరు నెలల్లో కురుస్తున్న ఈశాన్య రుతుపవన వర్షాల కారణంగా జలాశయాల్లో నీటిమట్టం పెరిగిందని, రైతులు వరి, మొక్కజొన్న, మినుములు, పెసలు, వేరుశనగ, చెరకు, కూరగాయల సాగు వేగవంతం చేశారని మంత్రి తెలిపారు. నవంబరు నెల పంపిణీ ప్రణాళిక ప్రకారం ఎరువులు కొనుగోలు చేసి సహకార విక్రయ కేంద్రాల్లో సరిపడా నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు దక్షిణామూర్తి, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

వచ్చేస్తోంది.. ఏఐ వైద్యం

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాంకేతికత అమలుకు ఏర్పాట్లు
- ప్రయోగాత్మకంగా రెండుచోట్ల అమలు
- సాధ్యాసాధ్యాలపై నిపుణుల బృందం అధ్యయనం

ఈనాడు-చెన్నై

చెన్నైలోని రాయపేట, పెరియార్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వివిధ విభాగాల్లో ఏఐ ఆధారిత సాంకేతికత ప్రవేశపెట్టారు. ఈ రెండు ఆసుపత్రుల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నారు. రోగులకు తీసిన ఎక్స్‌రేలు, సీటీ స్కాన్‌లను ప్రయోగాత్మకంగా ఏఐతో విశ్లేషిస్తున్నారు.

లోతైన పరిశోధన

రాష్ట్రవ్యాప్తంగా వైద్యపరంగా ఏఐ సాంకేతికత ఎలా వినియోగించాలనే కోణంలో ప్రత్యేక పరిశోధనలు చేసేందుకు 20 మందితో నిపుణుల బృందాన్ని తాజాగా ఏర్పాటుచేశారు. ఇందులో వైద్యులు, సాంకేతిక నిపుణులు ఉన్నారు. ప్రస్తుతం వారు విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో వైద్యంలో ఏఐను ఎలా వినియోగిస్తున్నారో గమనిస్తున్నారు. కొన్నినెలలపాటు లోతుగా పరిశోధించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ విభాగాలకు చెందినవారితో పాటు ఐఐటీ మద్రాస్, అన్నా యూనివర్సిటీ పరిశోధకులు సైతం వారితో కలిసి పనిచేస్తున్నారు.

తద్వారా జబ్బులకు మెరుగైన చికిత్స ఇవ్వొచ్చని వైద్యులు భావిస్తున్నారు. ఏఐ సాంకేతికతను సరైన రీతిలో నడిపించే బాధ్యతను ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. రోజువారీ ఈ సాంకేతికత పనితీరును అధ్యయనం చేస్తున్నారు.

అందిపుచ్చుకోవాలనే ఆరాటం

ఇతర రాష్ట్రాలకన్నా ప్రభావమంతంగా వైద్యరంగంలోకి ఏఐని తేవాలని తమిళనాడు ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. తద్వారా వైద్యసేవల్ని వేగవంతం చేయాలని, వ్యాధుల గుర్తింపు సులభతరం చేయాలని చూస్తోంది. మరోవైపు మెడికల్ టూరిజం కూడా పెంచాలని భావిస్తోంది. ఇప్పటికే పలు ప్రైవేటు ఆసుపత్రులు ఏఐతో ప్రయోగాలు చేస్తున్నాయి. వాటి ఫలితంగా తమిళనాడు వైద్య రంగం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విదేశాల నుంచి ఏటా 15 లక్షల మంది వైద్యం కోసం తమిళనాడుకు వస్తున్నారు. ఇక్కడున్న వనరులు, జరుగుతున్న పరిశోధనల దృష్ట్యా ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని ఆరోగ్యశాఖ భావిస్తోంది.

తాజాగా జరిగిన కొన్ని పరిశోధనల ప్రకారం.. ఎక్స్‌రేలను చూసి ఊపిరితిత్తుల పరిస్థితిని ఏఐ సాంకేతికత విశ్లేషిస్తోంది. వాటిలో వచ్చే తేడాల్ని సైతం గుర్తిస్తోంది. ఇదే తరహాలో ఎక్స్‌రే ద్వారా టీబీ లక్షణాల్ని చాలా ముందుగానే పసిగట్టే సామర్థ్యం ఏఐకి ఉంది. ఇందుకు సంబంధించి ఇదివరకే తమిళనాడు మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ పలురకాల ప్రయోగాలు చేసింది. ఏఐ బాగానే పని చేస్తున్నట్లు అధికార యంత్రాంగం అభిప్రాయానికి వచ్చింది. వివిధ శరీరభాగాల క్యాన్సర్ లక్షణాల్ని సైతం ఇది చాలా ముందుగానే గుర్తించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇదివరకే పలుచోట్ల ఇందుకు సంబంధించిన పరిశోధనలు జరగ్గా.. ఏఐకి ఆ సామర్థ్యం ఉందని తేల్చారు. ఈ ఫలితాల్ని అందుకుని మరో అడుగు ముందుకేయాలని తమిళనాడు ఆలోచిస్తోంది. మరోవైపు వైద్యపరంగా చేపట్టే వివిధరకాల స్క్రీనింగ్ పరికరాలకు ఏఐను అనుసంధానించి వాడటం ద్వారా కచ్చిత ఫలితాలు రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

అన్బుమణిని మంత్రిని చేయడం నా తప్పు

మాట్లాడుతున్న రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: అన్బుమణిని కేంద్ర మంత్రిని చేయడం తాను చేసిన అతిపెద్ద తప్పని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ తెలిపారు. తండ్రి, కుమారుల మధ్య విభేదాలు ముదురుతున్న నేపథ్యంలో గురువారం రామదాస్ తైలాపురం తోటలోని నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. రాజకీయంలో తాను కొన్ని తప్పులు చేశానని, అందులో అన్బుమణిని కేంద్ర మంత్రిని చేయడం అతిపెద్ద తప్పన్నారు. అన్బుమణి కార్యకలాపాలు అసహ్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. పీఎంకేని శాంతియుతంగా తాను నిర్వహిస్తుండగా అందులో ప్రస్తుతం చీలిక ఏర్పడిందని చెప్పారు. తనతో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురిని అన్బుమణి వశపరుచుకున్నారని తెలిపారు. అయ్యా అని మర్యాదగా పిలిచిన వారంతా ప్రస్తుతం అన్బుమణితో కలిసి సామాజిక మాధ్యమాల్లో తనను దూషిస్తున్నారని అన్నారు. తనను వ్యతిరేకించే వారికి నాగరికంగా తగిన బదులిస్తానని తెలిపారు. అన్బుమణి వర్గం ఇంకా తుపాకీ ఒక్కటే ఉపయోగించలేదని, అధికారంలోకి వస్తే దాన్ని కూడా చేస్తారని ఆగ్రహించారు.

విజయ్‌ను అరెస్టు చేయాలనే ఆలోచన స్టాలిన్‌కు లేదు

● శాసనసభాపతి అప్పావు

టీనగర్, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా తొక్కిసలాట వ్యవహారంలో తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధ్యక్షుడు విజయ్‌ను అరెస్టు చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి స్టాలిన్‌కు లేదని శాసనసభాపతి అప్పావు పేర్కొన్నారు. గురువారం తిరునెల్వేలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశం స్టాలిన్‌కు ఉంటే విజయ్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టేవారన్నారు. ముఖ్యమంత్రి చూపించిన ఈ పెద్ద మనసును సాధారణ ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. కరూర్ విషయంలో ముఖ్యమంత్రిని కించపరచాలని ప్రయత్నించే వారే చిన్నబుచ్చుకుంటారని విజయ్‌ను పరోక్షంగా విమర్శించారు.

జనవరి తర్వాత పొత్తుపై స్పష్టత: ఆర్బీ ఉదయకుమార్

ప్యారిస్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది కూటమిపై ప్రశ్నించాలని మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ తెలిపారు. మదురైలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో అన్నాడీఎంకే ప్రధాన ప్రతిపక్షమని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎడప్పాడి పళనిసామి ఉన్నారని, 43 నియోజకవర్గాల్లో 1.92 లక్షల ఓట్లతో మాత్రమే వెనకబడినట్లు పేర్కొన్నారు. ఆ ఓట్లు అన్నాడీఎంకే కూటమికి లభించి ఉంటే గెలిచేవారమని చెప్పారు. ఇది వర్షాకాలమని, ప్రజలను రక్షించే కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఫిబ్రవరి, మార్చి తర్వాత కూటమిపై స్పష్టత వస్తుందని తెలిపారు.

కూటమి గెలవకుంటే పార్టీ పదవి ఉండదు

❖ నిర్వాహకులకు స్టాలిన్ హెచ్చరిక

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి గెలవకుంటే పార్టీ పదవుల నుంచి తొలగించనున్నట్లు నిర్వాహకులను ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరించారు. అన్నా అరివాలయంలో 'ఉడన్‌పిరప్పే వా' పేరిట శాసనసభ నియోజకవర్గాలవారీగా వన్ టు వన్ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. గురువారం శంకరన్‌కోవిల్, తిరునెల్వేలి శాసనసభ నియోజకవర్గాల నిర్వాహకులతో నిర్వహించారు. శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి గెలుపు కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. వెంట పార్టీ దక్షిణ జోన్ బాధ్యులు ఎంపీ కనిమొళి ఉన్నారు.

వన్ టు వన్ నిర్వహిస్తున్న స్టాలిన్

● సభలకు మార్గదర్శకాల ముసాయిదా నివేదికపై పార్టీల అభ్యంతరం

ఆంక్షలతో అనుమతి తగదు

చెన్నై, న్యూస్‌టుడే: బహిరంగ సభలు, ప్రచారసభల మార్గదర్శకాలకు రూపొందించిన ముసాయిదా నివేదికపై డీఎంకే కూటమిలోని పార్టీలు సహా పలు రాజకీయ పార్టీల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కరూర్ తొక్కిసలాట దుర్ఘటన నేపథ్యంలో రాజకీయ పార్టీ నేతల రోడ్‌షోలు, ప్రచార సభలకు అనుమతిచ్చే విషయమై మార్గదర్శకాలను 10 రోజుల్లోపు రూపొందించి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మద్రాసు హైకోర్టు గతనెల 27న ఆదేశించింది. ఆ మేరకు సీనియర్ మంత్రులు కేఎన్ నెహ్రూ, రఘుపతి, ఎం.సుబ్రమణియన్‌ల నేతృత్వంలో గురువారం సచివాలయంలో ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం జరిగింది.

ముసాయిదా నివేదికలో..

సభలకు కనిష్ఠంగా 5 రోజులకు ముందు అనుమతివ్వాలి. 5వేల మందికిపైగా హాజరయ్యే సభలకు ధరావతు నిర్ణయించింది. ఆ మేరకు 5వేలు-10వేలు మంది హాజరయ్యే సభలకు రూ.లక్ష, 10వేలు-20వేలు మంది సభలకు రూ.3లక్షలు, 20వేలు-50వేలు మంది సభలకు రూ.5లక్షలు, 50వేల మందికిపైగా హాజరయ్యే సభలకు రూ.20 లక్షలు ధరావతు చెల్లించాలి. బహిరంగ సభలు, రోడ్‌షోలను 3 గంటల్లోపు ముగించాలి. రోడ్ షోకు జాతీయ రహదారి లేక రాష్ట్ర రహదారి లేక పురపాలక సంస్థల వద్ద అనుమతి పొందాలి.

అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నేతలు, అధికారులు

నేతల అభిప్రాయాలు

● ముఖ్యమంత్రి సమక్షంలోనే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడం సంప్రదాయమని, ఆయన ఎందుకు పాల్గొనలేదు? సభా నిర్వహణకు స్థలం కేటాయింపుల్లో అధికార పార్టీకి ఒకలా, ప్రతిపక్షాలకు మరోలా పోలీసుశాఖ వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాల సభలకు పోలీసు భద్రత నామమాత్రమే ఉంటోంది.
- జయకుమార్, మాజీ మంత్రి

● ముసాయిదా నివేదికను పూర్తిగా నిరాకరిస్తున్నాం. ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి ఆంక్షల్లేవు. 50వేల మందికిపైగా హాజరయ్యే సభకు ధరావతుగా రూ.20లక్షలు చెల్లించాలని ప్రతిపాదించడం ఆమోదయోగ్యం కాదు.
-బాలకృష్ణన్, సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి

● ధరావతు చెల్లించే విధానాన్ని తొలగించాలి. చిన్న సంస్థలు, పార్టీలు పోరాటాలు, ఆందోళనలు నిర్వహించడానికి ఇది అడ్డుకట్టలా ఉంటుంది. ఏ పార్టీ సభల్లో జరిగే అనర్థాలకు నిర్వాహకులే బాధ్యత వహించాలనే నిబంధన ఉండాలి. **-సెల్వ పెరుంతగై, టీఎన్‌సీసీ అధ్యక్షుడు**

● ప్రజాస్వామ్య విధానాలను అడ్డుకునేలా, పోలీసుశాఖ చేతిలో సర్వాధికారాలు ఉండేలా మార్గదర్శకాలు ఉండకూడదు. జనరద్దీని నియంత్రించాలనే విషయంలో భిన్నాభిప్రాయం లేదు. సామాన్యులు తమ అభిప్రాయాలను ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లే హక్కును హరించకూడదు. **- తిరుమావళవన్, అధ్యక్షుడు, వీసీకే**

● సభ, మహానాడు నిర్వహించడానికి ధరావతు చెల్లించాలనే నిబంధన ప్రజాస్వామ్యాన్ని చీకట్లోకి నెట్టే చర్య.
- వీరపాండియన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

● డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి **ఆర్.ఎస్.భారతి** మాట్లాడుతూ... మార్గదర్శకాలు రూపొందించిన తర్వాత వాటిని కోర్టుకు సమర్పించనున్నట్లు వెల్లడించారు.

అత్యాచార ఘటనపై భాజపా ఆందోళన

సైదాపేట, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో విద్యార్థినిపై అత్యాచార ఘటనను ఖండిస్తూ భాజపా మహిళా విభాగం తరఫున గురువారం రాష్ట్రంలో పలు చోట్ల ఆందోళన నిర్వహించారు. చెన్నై కలెక్టరేట్ వద్ద తమిళిసై సౌందరరాజన్, ఖుష్బూ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు. మహిళలకు భద్రత లేని రాష్ట్రంగా తమిళనాడును మార్చింది డీఎంకే ప్రభుత్వమేనన్న బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేశారు. మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న తమిళిసై, ఖుష్బూ తదితరులు

అరియలూరులో వాగ్వాదం

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న పోలీసులు

ట్రిప్లికేన్: అరియలూరులో బస్టాండు ముందు నిరసన జరిగింది. ఇందులో జిల్లా పార్టీ అధ్యక్షురాలు పరమేశ్వరి, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రాకపోకలకు అంతరాయం కలిగించొద్దని, పక్కనే కోర్టు భవనం ఉన్నందున దూరంగా నిరసన చేయమని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరన్ చెప్పారు. భాజపా నాయకులు నిరాకరించి ఆయనతో వాగ్వివాదానికి దిగారు. నిరసనకారులు మాట్లాడుతున్న మైక్‌ను ఇన్‌స్పెక్టర్ తీసుకుని ఆఫ్ చేసేశారు. అనంతరం పోలీసులు చర్చ జరపడంతో కేటాయించిన ప్రాంతంలో నిరసన కొనసాగించారు.

సామూహిక అత్యాచారం కేసు నిందితులకు

19 వరకు జ్యుడిషియల్ కస్టడీ

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం కేసులో నిందితులను జ్యుడిషియల్ కస్టడీకి తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. నిందితులు తవసి, సతీశ్, కాళీశ్వరన్‌పై కాల్పులు జరిపి పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కోయంబత్తూరు క్రిమినల్ కోర్టు జేఎం-2 న్యాయమూర్తి అబ్దుల్ రెహమాన్ బుధవారం రాత్రి ఆస్పత్రిలో ముగ్గురిని విచారించారు. దాదాపు గంటసేపు కొనసాగింది. 19 వరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపాలని ఆదేశించారు.

ఆస్పత్రిలో విచారణకు వెళ్తున్న న్యాయమూర్తి అబ్దుల్ రెహమాన్

ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో కళాశాల విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ఎమ్మెల్యే ఈశ్వరన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రాత్రిపూట ఆమె బయటకు ఎందుకు వెళ్లిందని ప్రశ్నించారు. అర్ధరాత్రి పురుషుడితో కలిసి బయటకు వెళ్లడాన్ని సామాజిక పతనంగా ఈశ్వరన్ అభివర్ణించారు. ఈ ఘటనలు నివారించడంలో సమాజం, తల్లిదండ్రుల పెంపకం కీలకపాత్ర పోషిస్తాయన్నారు. డీఎంకే మిత్ర పక్షానికి చెందిన ఎమ్మెల్యే తీరును భాజపా ఖండించింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అతని దిగజారుడుతనానికి నిదర్శనమంటూ రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడిన దృశ్యాలను షేర్ చేశారు. అధికార పార్టీ డీఎంకే తన మిత్ర పక్షాలను ఉపయోగించుకొని బాధితురాలిపై విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. ఈశ్వరన్ కొంగునాడు మక్కల్ దేశియ కట్చి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

'సర్'ను ఆపేయాలి

● జిల్లా కేంద్రాల్లో 11న భారీ ఆందోళన ● ఎస్‌పీఏ పార్టీ నేతల వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) ఆపేయాలంటూ అన్ని జిల్లా కేంద్రాల్లో మంగళవారం భారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు లౌకికవాద ప్రగతిశీల కూటమి(ఎస్‌పీఏ) ప్రకటించింది. కూటమి పార్టీల ప్రతినిధులు డీఎంకే కోశాధికారి ఎంపీ టీఆర్ బాలు, ద్రావిడర్ కళగం అధ్యక్షుడు కె.వీరమణి, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై, ఎండీఎంకే ప్రధానకార్యదర్శి వైగో, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ తదితరులు గురువారం ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. అందులో... దేశంలోని అత్యధిక రాజకీయ పార్టీలు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నా రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగేందుకు కొద్ది నెలలే ఉన్న నేపథ్యంలో ఎస్ఐఆర్‌ను ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిందన్నారు. మైనారిటీల ఓట్లు, భాజపా వ్యతిరేక ఓట్లను తొలగించే ఉద్దేశంతో, అనర్హులను చేర్చే కుట్రతో అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించిన పలు ప్రాంతాల్లో బూత్‌స్థాయి అధికారులు నేటివరకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించలేదని తెలిపారు. తిరుప్పూర్ జిల్లా తదితర పలుచోట్ల ఒకేరోజులో ఈ ఫారాలను పూర్తిచేసి ఇవ్వాలని ఒత్తిడి చేశారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌ను వెంటనే ఆపేయాలని, ఎన్నికల కమిషన్ వైఖరిని ఖండిస్తూ లౌకికవాద ప్రగతిశీల కూటమి తరఫున ఈనెల 11న ఉదయం 10 గంటలకు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ భారీ ఆందోళనలు జరగనున్నాయని తెలిపారు.

ప్రత్యేక ముమ్మర సవరణ పరిశీలన

టీనగర్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) గురువారం సేలం నగరపాలక సంస్థ 42వ డివిజన్ పరిధిలోని నారాయణనగర్, చిన్న మారియమ్మన్ కోవిల్‌వీధి తదితర ప్రాంతాల్లో జరిగింది. ఓటరు ఫారాల పంపిణీ పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్ అక్కడ పరిశీలించారు. జాగ్రత్తగా పూర్తి చేయాలని ఎన్నికల సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ డీఎంకే పర్యవేక్షకుడు పార్ ఇళంగోవన్, మాజీ ఎంపి సుగవనం తదితరులు ఉన్నారు.


ఓటరు ఫారాల పంపిణీని పరిశీలిస్తున్న మంత్రి రాజేంద్రన్

అక్రమాలకు అవకాశం: ఎంపీ జ్యోతిమణి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: హరియాణాలా రాష్ట్రంలోనూ ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ప్రక్రియలో అక్రమాలకు అవకాశం ఉంటుందని కరూర్ ఎంపీ జ్యోతిమణి అభిప్రాయపడ్డారు. ఆమె బుధవారం రాత్రి కరూర్‌లో విలేకరులతో మాట్లాడారు. హరియాణాలో 12.5 శాతం నకిలీ ఓట్లను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో రెండుసార్లు పేర్లు నమోదైతే ఎన్నికల కమిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా తొలగించవచ్చన్నారు. ఎన్నికల ముందుకు ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగించలేదని ఆరోపించారు.

ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

సైదాపేట, న్యూస్‌టుడే: ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారం చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ప్రారంభించారు. మంత్రులు మా.సుబ్రమణియన్, శేఖర్‌బాబు, నటుడు ఆర్య, అథ్లెటిక్ సంఘ నిర్వాహకులు పాల్గొన్నారు. మొత్తం 30 దేశాల నుంచి 4 వేల మంది అథ్లెట్లు(35 ఏళ్లకు పైబడిన వారు) పాల్గొననున్నారు. గురువారం జరిగిన పోటీల్లో 70 ఏళ్లకు పైబడినవారు పాల్గొన్నారు. 9 వరకు పోటీలు జరగనున్నాయి.

హర్డిల్స్ పోటీలో క్రీడాకారులు

అసెంబ్లీ ఎదుట శంకరలింగనార్ విగ్రహం ఏర్పాటుకు పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: అసెంబ్లీ ఎదుట స్వాతంత్ర సమరయోధుడు శంకరలింగనార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న పిటిషన్‌ను ప్రభుత్వం పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తెలిపింది. తూత్తుకుడికి చెందిన సెల్వకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. సచివాలయం లేదా అసెంబ్లీలోని ఏదైనా భవనానికి స్వాతంత్ర్య శంకరలింగనార్ పేరు పెట్టాలని, శాసనసభ ఎదుట ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, విరుదునగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న జిల్లా కలెక్టరు కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకరలింగనార్ పేరు పెట్టాలని కోరారు. తగిన చర్యలు చేపట్టాలని పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ అనితా సుమంత్, జస్టిస్ కుమరప్పన్ ధర్మాసనం ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చారు.

గిరిజన గ్రామాలకు వాహనాలు

● పాఠశాలల్లో తగ్గిన డ్రాపౌట్లు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కొండ ప్రాంతాలు, గిరిజన గ్రామాల్లో విద్యార్థుల డ్రాపౌట్లు తగ్గించడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకం తీసుకొచ్చింది. గిరిజన సంక్షేమశాఖ గిరిజనుల కోసం 17 జిల్లాల్లో 320 గురుకుల పాఠశాలలు ప్రారంభించింది. ఇక్కడ ప్లస్‌టూ వరకు చదివేందుకు బస, వసతి కల్పించారు. నిత్యం పాఠశాలకు చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు లేకపోవడంతో డ్రాపౌట్ రేట్లు అనివార్యంగా కొనసాగాయి. కొండప్రాంతాల నుంచి విద్యార్థులను సురక్షితంగా తరలించడానికి ప్రైవేట్ వాహనాలను కాంట్రాక్టు ప్రాతిపదికన నడిపారు. ప్రభుత్వం ప్రతినెలా నిధులు కేటాయించింది. వివిధ అడ్డంకుల కారణంగా ఆ ప్రాజెక్ట్ సఫలం కాలేదు. విషయాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచన మేరకు సేలం, ధర్మపురి, తిరుచ్చి, కళ్లకురిచ్చి, ఈరోడ్, నీలగిరి జిల్లాల్లోని 74 గిరిజన గురుకుల పాఠశాలలకు సీఎస్ఆర్ నిధి నుంచి మొత్తం 26 వాహనాలను రూ.3.62 కోట్లతో అందించారు. ఈ సేవలను ముఖ్యమంత్రి స్టాలిన్ అక్టోబరు 6న ప్రారంభించారు.

విద్యార్థులను తీసుకెళ్తున్న సుదర్ సంస్థ వ్యవస్థాపకుడు నటరాజన్

ప్రభుత్వం అందించిన వాహనాలు

వాహనంలో విద్యార్థులు

3వేల మంది విద్యార్థులకు లబ్ధి

ఒక వాహనంలో డ్రైవర్, కేర్ టేకర్ ఉంటారు. వారు అదే ప్రాంతంలో నివసించే గిరిజనులు కావడంతో వాహనాలను సురక్షితంగా నడుపుతారు. జిల్లాకో స్వచ్ఛంద సంస్థను ఎంపిక చేసి వాహన నిర్వహణను వారికే అప్పగించారు. సుమారు 3వేల మంది విద్యార్థులు ఈ వాహనాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. వాహనాలలో తరచూ నీతి కథలు, పాటలు వినిపిస్తుంటాయి. ఇవి పిల్లలను అలరిస్తున్నాయని గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ అన్నాదురై తెలిపారు.

పిల్లలకు నచ్చడంతో..

ఈరోడ్ జిల్లాలో వాహనాల నిర్వహణ బాధ్యతలు తీసుకున్న 'సుదర్' సంస్థ వ్యవస్థాపకుడు నటరాజన్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 5వేల మంది పిల్లలు ఉన్నారన్నారు. తల్లిదండ్రులు పనికెళితే పిల్లలూ వారివెంట వెళ్లాల్సిన పరిస్థితి. దట్టమైన అడవులు, లోయలతో కూడిన మార్గాలను దాటడం ద్వారా పిల్లలు బాహ్య ప్రపంచాన్ని చేరుకోవడం పెద్ద సాహసం. అందుకే పిల్లలు పాఠశాలలకు రావడం మానేశారు. మా సొంత ప్రయత్నంతో వాహనాలు నడిపాము. పిల్లలకు నచ్చడంతో క్రమం తప్పక బడికి వస్తున్నారని తెలిపారు.

(c) eenadu

మహాబలిపురంలో విదేశీయుల సందడి

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మహాబలిపురంలోని శిల్ప సౌందర్యాన్ని తిలకించడానికి విదేశీయుల రాక మొదలైంది. దీంతో ఎక్కడ చూసినా విదేశీయులే కనిపిస్తూ సందడి చేస్తున్నారు. ఏటా విదేశీయుల రాక అక్టోబరులో ప్రారంభమై మార్చి వరకు ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మహాబలిపురాన్ని సందర్శించిన తర్వాత ఇక్కడికి విదేశీ పర్యాటకుల రాక అధికమైంది. అమెరికా, ఐరోపా దేశాల్లో చలి ఎక్కువగా ఉండటంతో ఏడాది చివరిలో భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో పర్యటిస్తుంటారు. ఆ క్రమంలో ప్రస్తుతం మహాబలిపురానికి రావడం ప్రారంభించారు.

నీలగిరిలో పుష్పాల కనువిందు

అడవి డేలియా పుష్పాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి కొండప్రాంతాల్లో అడవి డేలియా పుష్పాలు విరబూశాయి. ఎరుపు, పసుపు, తెలుపు, ఊదా తదితర పలు రంగుల్లో కనువిందు చేస్తున్నాయి. ఊటీ రోడ్డు పక్కన, కేథరిన్ జలపాతం రోడ్డు, కొండ దిగువన ఆ పుష్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వాటిని పర్యాటకులు ఫొటోలు తీసుకుంటున్నారు. ఈ మొక్కలు నేల స్థిరత్వాన్ని పెంచడంతోపాటు కొండచరియలు విరిగిపడకుండా నియంత్రించడంలో తోడ్పడుతాయని స్థానికులు తెలిపారు. అడవి పొద్దుతిరుగుడు పుష్పాలు మేట్టుపాలయం-కున్నూర్ రహదారి వెంబడి ఆకర్షణీయమైన రంగుతో కనిపిస్తున్నాయి.

బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తా: ఎంపీ

వేలూరు, న్యూస్‌టుడే: తనకు పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని డీఎంకే ఉత్తర జిల్లా ఇన్‌ఛార్జిగా నియమితులైన వేలూరు ఎంపీ కదిర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఆయన చెన్నై నుంచి రైల్లో కాట్పాడి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్‌లో ఆయనకు డీఎంకే శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కాట్పాడిలోని అన్నా విగ్రహం, విరుదంపట్టులోని పెరియార్ విగ్రహం, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు.

పురాతన శిలాశాసనాలు లభ్యం

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా దేవకోట్టై తాలూకా కొట్టూర్ నైనర్వయల్ ప్రాంతంలో అగస్త్యేశ్వర ఆలయం ఉంది. ఇక్కడి సౌందరనాయకి అమ్మవారి మందిరంలోని రాతి గోడలపై రెండు శాసనాలను కారైక్కుడి అళగప్పా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసరు వేలాయుదరాజా, పుదుక్కోట్టై తొల్లియల్ ఆయ్వుకళగ అధ్యక్షుడు రాజేంద్రన్ గుర్తించారు. ఈ శాసనాలు క్రీ.శ. 1229లో పాండ్య రాజు మొదటి మారవర్మన్ సుందర పాండియన్ కాలానికి చెందినవని తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుముడివాక్కం, అలందూర్, అంబత్తూరులోని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

కొడైకెనాల్‌లోని మదర్ థెరిసా మహిళా వర్సిటీ 32వ స్నాతకోత్సవం గురువారం ఘనంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి పాల్గొని విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఒడిశా రాష్ట్రంలోని బెర్హంపూర్ వర్సిటీ ఉప కులపతి గీతాంజలి దాస్, మదర్ థెరిస్సా మహిళా వర్సిటీ ఉపకులపతి డాక్టర్ కె. కళ తదితరులు పాల్గొన్నారు. - సైదాపేట, న్యూస్‌టుడే

టోల్‌ప్లాజా వద్ద ప్రత్యేక ర్యాంపులు

❖ వాహనాల రాకపోకలకు వీలుగా ఏర్పాటు ❖ తిరునీర్‌మలై ప్రాంతంలో నిర్మాణానికి సన్నాహాలు

- న్యూస్‌టుడే, వడపళని

తిరునీర్‌మలై టోల్‌ప్లాజా

చెన్నై మహానగరం ఉత్తరం, పశ్చిమ ప్రాంతాల నుంచి వచ్చే వాహన చోదకులు విమానాశ్రయం, ఐటీ కారిడార్ ఉన్న ప్రాంతాలకు త్వరగా వెళ్లడానికి చెన్నై బైపాస్‌లోని తిరునీర్‌మలై టోల్‌ప్లాజా వద్ద ప్రవేశ, బయటకు వెళ్లేందుకు ప్రత్యేక ర్యాంపుల నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ప్రతిపాదనలు చేసింది. ప్రతిపాదించిన కొత్త టోల్‌ప్లాజా వానగరానికి ప్రత్యామ్నాయంగా ఉండనుంది. నిత్యం వాహన రద్దీతో ఉండే చెన్నై బైపాస్‌లో రోడ్డు భద్రతకు అనుగుణంగా డిజైన్ చేసినట్టు ఆ విభాగ అధికారులు పేర్కొన్నారు. దీంతో వాహన చోదకులు మద్రాస్ ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ (ఎంఈపీజెడ్), నగర దక్షిణ ప్రాంతాలకు వెళ్లేందుకు సులువు కానుందని వివరించారు.

2023లోనే ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే ఈ కారిడార్‌లో కనెక్టివిటీని పెంచే ప్రణాళికలను ప్రకటించింది. 2023 ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర రహదారులశాఖ మంత్రి ఈవీ వేలు మాట్లాడుతూ.. జీఎస్టీ రోడ్డులోని పల్లావరం గ్రేడ్ సెపరేటర్‌ను, తిరునీర్‌మలై ద్వారా చెన్నై బైపాస్‌తో అనుసంధానించే 3.2 కిలోమీటర్ల మార్గం కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీకి రూ.కోటి కేటాయించినట్టు తెలిపారు. దీంతో పల్లావరం-తిరుముడివాక్కం రోడ్డు నుంచి వాహన చోదకులు నేరుగా బైపాస్‌లోకి చేరుతారని చెప్పారు. ఆ తర్వాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు.

రూ.63.23 కోట్లతో ప్రాజెక్టు

ప్రాజెక్టు వ్యయ అంచనా రూ.63.23 కోట్లు. వానగరం జంక్షన్ వద్ద ఆరు వరుసలతో కూడిన అండర్ పాస్, తిరునీర్‌మలై వద్ద కొత్తగా ఆరు వరుసల టోల్‌ప్లాజా, తిరునీర్‌మలై సమీపం ప్రవేశ, బయటకు వెళ్లేందుకు ర్యాంప్‌లు, మధురవోయల్ సమీపంలోని కూవం నది మీదుగా కాజ్‌వే, అంబత్తూరులోని డెక్లథాన్ సమీపంలో పాదచారులకు పైనడక దారి వంతెన, ఇప్పటికే అమల్లో ఉన్న సూరపట్టు టోల్‌ప్లాజాకు మెరుగులు దిద్దనున్నారు. టోల్‌ను మార్చడంతో బైపాస్‌లోని ప్రమాదాలకు నిలయంగా ఉన్న వానగరం వద్ద అడ్డంకులు తొలగిపోనున్నాయని ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. వానగరం వద్ద ఉన్న నాలుగు లేన్లతో పోలిస్తే, తిరునీర్‌మలై వద్ద కొత్తగా ఆరులేన్లు రానుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండదని, ఛార్జీల వసూళ్లకు కూడా జాప్యం అయ్యే అవకాశాలుండవని తెలిపారు. ఎంఈపీజెడ్‌కి అనుసంధానించే ప్రవేశ, బయటికి వెళ్లే ర్యాంపులు జీఎస్టీ రోడ్డుకు లింకు కానున్నాయి. అంబత్తూరు, మాధవరం, పుళల్, పోరూరు, మధురవోయల్ లాంటి ప్రాంతాల నుంచి వచ్చే వాహన చోదకులకు విమానాశ్రయం, ఐటీ కారిడార్ వెళ్లే వారికి సమయం కలిసొస్తుంది. తిరునీర్‌మలై వద్ద బయటికి వెళ్లే మార్గం ఏర్పాటు చేయడం వల్ల పల్లావరం మీదుగా వేళచ్చేరి, పల్లికరనై, ఓఎమ్మార్, ఈసీఆర్ సహా విమానాశ్రయం లేదా నగరంలోని దక్షిణ ప్రాంతానికి వెళ్లే వాహనచోదకులకు ఉపయోగకరంగా ఉండనుంది.

సిలంబంలో విద్యార్థిని ప్రతిభ

ట్రోఫీలతో రోషిణి

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట పట్టణంలోని వేదవల్లి విద్యాలయ పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న రోషిణి సిలంబం, విలువిద్యలో రాణిస్తోంది. ఇదిలా ఉండగా అక్టోబరు 25వ తేదీ సేలం జిల్లా సేలం పట్టణం సమీపంలో ఉన్న జయరాణి ఆర్ట్స్, సైన్సు కళాశాలలో జరిగిన జాతీయస్థాయి సిలంబం, విల్లు పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈ క్రమంలో బాలికకు అభినందన కార్యక్రమం గురువారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. పాఠశాల వ్యవస్థాపకుడు విద్యా సంపత్ రోషిణిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదంపట్టి రంగరాజ్ కేసును సీబీసీఐడీకి బదిలీ చేయాలి: జాయ్ క్రిజిల్డా

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రముఖ చెఫ్ మాదంపట్టి రంగరాజ్ కేసును సీబీసీఐడీకి బదిలీ చేయాలని ఫ్యాషన్ డిజైనర్ జాయ్ క్రిజిల్డా దాఖలు చేసిన పిటిషన్‌పై పోలీసులు జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మాదంపట్టి రంగరాజ్‌పై బెయిల్‌పై బయటికొచ్చే సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు, మోసం, బెదిరింపులు, హింసించడం, అబార్షన్ చేయించడం, ఎలక్ట్రానిక్ రికార్డులను నాశనం చేయడంలాంటి సెక్షన్లు పెట్టలేదని పిటిషన్లో పేర్కొన్నారు. పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేయకపోవడంతో మహిళా కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాదంపట్టి రంగరాజ్ ప్రముఖ చెఫ్ కావడంతో ముఖ్య ప్రముఖులు, రాజకీయ నేతలు, సీనియర్ అధికారుల కుటుంబాలతో పరిచయం ఉందని, అందుకే పోలీసులు పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ జగదీష్ చంద్ర గురువారం విచారించారు. తదుపరి విచారణను 12కి వాయిదా వేశారు.

జనావాసాల్లో అడవి దున్న సంచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ, పరిసర ప్రాంతాలలోని జనావాసాల్లో ఇటీవలి కాలంలో చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి దున్నల సంచారం పెరిగింది. ఈ నేపథ్యంలో ఊటీ-గూడలూర్ జాతీయ రహదారిలో ఉన్న ఫింగర్‌పోస్టు ప్రాంతంలో బుధవారం ఓ అడవి దున్న సంచరించింది. పాఠశాలలు, ఆస్పత్రులు, అదనపు కలెక్టర్ కార్యాలయం, గృహాలతో కూడిన ప్రాంతంలో అడవి దున్న సంచరించడంతో ప్రజలు, వాహన చోదకులు భయాందోళన చెందారు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న వేట నియంత్రణ విభాగ పోలీసులు దున్నని అడవిలోకి తరిమారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలి

తిరుమా

సైదాపేట, న్యూస్‌టుడే: సంపూర్ణ మద్యపాన నిషేధానికి ప్రభుత్వం ముందుకు రావాలని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కోయంబత్తూరు కళాశాల విద్యార్థిని అత్యాచార ఘటనలో నేరస్థులను పోలీసులు త్వరగా అరెస్టు చేశారని తెలిపారు. రాష్ట్రంలో లైంగిక నేరాలు పెరుగుతుండటం వేదనగా ఉందన్నారు. 2024లో పోక్సో కేసుల సంఖ్య 3407 నుంచి 5,319కి, లైంగిక నేరాల సంఖ్య 406 నుంచి 471కి పెరిగాయని చెప్పారు. ఇది మహిళల భద్రతపై ప్రభుత్వం అదనపు దృష్టి సారించాలనడానికి సంకేతమని పేర్కొన్నారు. మద్యం మత్తులోనే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో దాదాపు అన్ని పార్టీలు మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చాయని, ఇకనైనా ఆలస్యం చేయకుండా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని తెలిపారు.

6 నుంచి పలు 'మెము' సర్వీసుల్లో మార్పులు

వడపళని, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి తిరుచానూరు మార్గంలో తిరిగే కొన్ని మెము సర్వీసులకు నవంబరు 6 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు తాత్కాలికంగా టెర్మినల్‌లో మార్పు జరిగిందని దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● **66043** అరక్కోణం-తిరుపతి మెము 09.15 రైలు తిరుచానూరుకు 11.45కు చేరుతుంది. ● **66044** తిరుపతి-అరక్కోణం 15.40 రైలు తిరుచానూరులో 15.50కి బయలుదేరుతుంది. ● **66070** తిరుపతి-ఎంఎంసీ 13.25 రైలు తిరుచానూరులో 13.30కి బయలుదేరుతుంది. ● **66069** ఎంఎంసీ-తిరుపతి 09.50 రైలు తిరుచానూరు 13.45 గంటలకు చేరుకుంటుంది.

సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం చెన్నైలో అత్యవసర ల్యాండింగ్

సైదాపేట, న్యూస్‌టుడే: సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం బుధవారం చెన్నై విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం సౌదీలోని జడ్డా నుంచి ఇండోనేషియాలోని జకార్తా నగరానికి వెళ్తుండగా అందులో ఉన్న మహిళకు గుండెపోటు వచ్చింది. అప్పుడు విమానం భారత గగనతలంలో చెన్నై సమీపంలో ఉండటంతో పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ని సంప్రదించారు. చెన్నైలో దిగడానికి అనుమతి రావడంతో పైలట్ విమానాన్ని ల్యాండ్ చేశారు. వెంటనే వైద్య బృందం విమానంలోకి వెళ్లి సదరు ప్రయాణికురాలిని పరీక్షించగా మృతి చెందినట్లు తెలిసింది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టానికి తాంబరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీని గురించి దిల్లీలోని ఇండోనేషియా రాయబార కార్యాలయానికి సమాచారం అందించి మృతదేహాన్ని ఇండోనేషియా పంపేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

కంచిలో బంగారు, వెండి బల్లుల తాపడాలు మార్చినట్లు ఫిర్యాదు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బంగారు, వెండి బల్లుల విగ్రహాల తాపడాలు మార్చి ఏర్పాటు చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 108 దివ్యదేశాల్లో ఒకటైన కాంచీపురంలో ఉన్న ప్రసిద్ధ వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బంగారు, వెండి బల్లులు, సూర్యుడు, చంద్రుడి ప్రతిమలు ఉన్నాయి. బల్లి దోషం ఉన్నవారు నివారణకు ఇక్కడికొచ్చి ప్రతిమలు తాకి వెళుతుంటారు. అవి ఎత్తైన ప్రాంతంలో పైకప్పునకు ఉన్నందున మెట్లు ఏర్పాటు చేసి తాకేందుకు అనుమతించారు. భక్తుల ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆ ప్రతిమలను కొంచెం కిందకు దించారు. పునరుద్ధరణ తర్వాత పురాతన తాపడాలు మార్చేసి కొత్తవి ఏర్పాటు చేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహన్ విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ పోలీసు విభాగానికి ఫిర్యాదు చేశారు. డీఎస్పీ సంపత్ నేతృత్వంలోని పోలీసులు బుధవారం ఆలయంలో తనిఖీలు చేపట్టింది. ఆలయ ఈఓ, సహాయ కమిషనర్ రాజలక్ష్మి, ఆలయ భట్టాచార్యుల వద్ద, ఆలయ సిబ్బందితో సుమారు 8గంటల పాటు విచారణ జరిపారు. అవసరమైనప్పుడు విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసినట్లు తెలిసింది.


కొత్తగా అమర్చిన బంగారు, వెండి బల్లుల తాపడాలు

నరువి హాస్పిటల్స్‌లో కాలేయమార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

వైద్యుడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జి.వి.సంపత్

వడపళని, న్యూస్‌టుడే: కాలేయం పూర్తిగా పని చేయక ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ నెల్లూరుకు చెందిన శివ(64)కి వేలూరులోని నరువి హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఇది మైలురాయి లాంటిదని ఆసుపత్రుల ఛైర్మన్ జీవీ సంపత్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరుకు చెందిన శివ కాలేయ సమస్యతో నరువి హాస్పిటల్స్‌లో చికిత్స కోసం చేరారు. గ్యాస్ట్రోఇంటెస్టినల్ విభాగ వైద్యులు పరీక్షలు జరిపిన తర్వాత కాలేయం పని చేయడం లేదని గుర్తించి, శస్త్రచికిత్స చేయాలని సూచించారు. రాష్ట్రంలోని 'ట్రాన్స్‌టాన్' ప్రభుత్వ అవయవదాన నియంత్రణ సంస్థలో అవయవ మార్పిడి శస్త్రచికిత్స చేయడానికి నరువి హాస్పిటల్స్ లైసెన్సు కోసం నమోదు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన 24 ఏళ్ల యువకుడి అవయవాలను కుటుంబం సభ్యులు దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. ఆ యువకుడి కాలేయాన్ని ట్రాన్స్‌టాన్ ద్వారా నరువి హాస్పిటల్స్‌కు తరలించగా, డాక్టర్ సునీల్ భరత్ ఆధ్వర్యంలోని 12 మందితో కూడిన బృందం శస్త్రచికిత్స ద్వారా వృద్ధుడికి అమర్చారు. అనంతరం 21 రోజుల పాటు ఐసీయూలో చికిత్స అందించారు. ఆరు నెలల తర్వాత రోజువారీ పనులు చేసుకోవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

గవర్నర్ పర్యటనకు భద్రత ఇలాగేనా?

మద్యం మత్తులో కుర్చీలో కూర్చుని ఉన్న కానిస్టేబుల్

అరక్కోణం, న్యూస్‌టుడే: దిండిగల్ జిల్లా కొడైకెనాల్ సమీపంలోని మదర్ థెరిసా మహిళా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గవర్నర్ ఆర్ఎన్ రవి బుధవారం సాయంత్రం చెన్నై నుంచి విమానంలో మదురై చేరుకున్నారు. వాడిపట్టి మీదుగా రోడ్డు మార్గంలో కొడైరోడ్డు టూరిస్టు హాస్టల్ చేరుకుని కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని కొడైకెనాల్ బయలుదేరారు. ఆ మార్గంలో భద్రత కోసం భారీగా పోలీసులను మోహరింపచేశారు. అమ్మోయనాయకనూరు ప్రభుత్వ ఆస్పత్రి, హయ్యర్ సెకండరీ స్కూలు సమీపంలో భద్రతా విధుల్లో రోడ్డు పక్కనే నిల్చుని ఉన్న ఓ కానిస్టేబుల్ మద్యంమత్తులో తడబడుతూ కింద పడ్డాడు. ఇతర పోలీసులు గమనించి ఆయన్ను పక్కకు తీసుకెళ్లి కుర్చీలో కూర్చోపెట్టారు. ఆ కానిస్టేబుల్ మత్తులో తూలుతూనే ఉండటాన్ని స్థానికులు గమనించి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

కూటమి విషయంలో తప్పు చేయను: సీమాన్

చెన్నై, న్యూస్‌టుడే: కూటమి విషయంలో విజయకాంత్ చేసిన తప్పును కచ్చితంగా తాను చేయనని నామ్ తమిళర్ కట్చి చీఫ్ కన్వీనర్ సీమాన్ తెలిపారు. ఒంటరిగా పోటీ చేసి 10శాతం ఓట్లను పొందిన డీఎండీకే.. కూటమి ఏర్పాటు చేసిన తర్వాత ఎలా దిగజారిందనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. వడపళనిలో ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం గురువారం సీమాన్ అధ్యక్షతన జరిగింది. శాసనసభ ఎన్నికలు సమర్థవంతంగా ఎదుర్కోవడంపై ప్రధానంగా చర్చించారు. అనంతరం విలేకర్లతో సీమాన్ మాట్లాడుతూ.. కూటమి కోసం నిరీక్షించకుండా 234 శాసనసభ నియోజకవర్గాల్లోనూ ఒంటరిగా పోటీ చేస్తున్నామని తెలిపారు. మంచి రాజకీయాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఓటుకు నోటు ఇచ్చే పార్టీల మధ్య ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా 35 లక్షల మంది తమకు ఓటు వేశారన్నారు. ఈ సంఖ్య కోటికి చేరుతుందనే నమ్మకం తనకుందని చెప్పారు. మార్పు నెమ్మదిగానే వస్తుందని, తొందరపడకూడదని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా చెప్పుకొని వారితోనే కూటమి ఏర్పాటు చేస్తే మార్పు ఎలా తీసుకురాగలమని ప్రశ్నించారు. ఏ ఎన్నికల్లోనూ ఎవరితోనూ పొత్తు లేదన్నారు. ఒంటరిగా పోటీ చేసి బలం పుంజుకుంటామని, అధికార పీఠాన్ని అధిరోహిస్తామనే నమ్మకం తమకుందని ధీమా వ్యక్తం చేశారు.

'సమతా ఇష్టి' మహాయజ్ఞం ప్రారంభం



అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్న చినజీయర్ స్వామి

టీనగర్, న్యూస్‌టుడే: శాంతి, సౌఖ్యాల అభివృద్ధి లక్ష్యంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో చేపట్టిన సాప్తాహ్నిక సంచకుండాత్మక సమతా ఇష్టి మహాయజ్ఞం గురువారం ప్రారంభమైంది. సాయంత్రం చెన్నై పెరంబూరు ఎస్పీఆర్ సిటీలో అంకురార్పణ కార్యక్రమం జరిగింది. చినజీయర్ స్వామి హాజరై పనులను పర్యవేక్షించారు. **నేటి కార్యక్రమాలు..** శుక్రవారం శ్రీ సుదర్శన నృసింహ ఇష్టి, శనివారం శ్రీ వైనతేయ ఇష్టి, ఆదివారం శ్రీ హయగ్రీవ ఇష్టి, 10వ తేదీ శ్రీ పరమేష్టి (శ్రీ ధన్వంతరి హోమం), 11న విష్వక్సేన ఇష్టి, 12వ తేదీ శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి పూజలు జరుగనున్నాయి. నవంబరు 13న మహాపూర్ణాహుతి, శ్రీనివాస కల్యాణం జరుగుతాయి.

EENADU Classifieds
FINANCIAL SERVICES
ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమిషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

ఏకాంబరనాథర్ ఆలయానికి స్వర్ణ రథం తయారీ

రథాన్ని తయారు చేస్తున్న కళాకారులు ❖ బంగారు పూత రేకులను అమరుస్తున్న దృశ్యం ❖ ఆలయం ఎదుట కెనడా దేశస్థులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలోని ప్రసిద్ధ ఏకాంబరనాథర్ ఆలయానికి కొత్తగా స్వర్ణ రథం తయారు చేసే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆలయంలో రూ.29 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. వచ్చే నెల 8వ తేదీ మహా కుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా ఆలయానికి స్వర్ణ రథం లేకపోవడంతో 12ఏళ్ల క్రితం తయారీ పనులను ప్రారంభించారు. కానీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ప్రయత్నంతో ప్రస్తుతం ఆలయానికి కొత్తగా 23 అడుగుల ఎత్తు, 15 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పుతో 23 కిలోల బంగారాన్ని ఉపయోగించి స్వర్ణ రథం తయారు చేయడానికి అడుగులు పడ్డాయి. రథాన్ని భద్రపరచడానికి ఆలయ ప్రాంగణంలో రూ.18 లక్షల వ్యయంతో మండపాన్ని నిర్మించారు. టేకుతో తయారు చేసిన రథానికి బంగారు పూత రేకులను అమరుస్తున్నారు. పనులు పూర్తి కాగానే ప్రయోగాత్మకంగా నడపడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆలయాలను దర్శించుకున్న కెనడా భక్తులు

కాంచీపురం: కెనడా దేశానికి చెందిన 18 మంది భక్తులు గురువారం కాంచీపురంలోని అనేక ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏకాంబరనాథర్ ఆలయం, కైలాసనాథర్ ఆలయం తదితర ఆలయాలను సందర్శించారు. వీరికి ఆలయాల వద్ద ఉన్న గైడ్లు ఆలయాల చరిత్ర, విశిష్టత, ప్రత్యేకతల గురించి వివరించారు.

శివలింగాలకు అన్నాభిషేకం నిర్వహించిన దృశ్యం

వైభవంగా అన్నాభిషేక ఉత్సవం

కాంచీపురం, న్యూస్‌టుడే: ఐప్పసి మాస పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కాంచీపురం నగరం, పరిసర ప్రాంతాల్లోని శివాలయాల్లో అన్నాభిషేక ఉత్సవాలను నిర్వహించారు. ఆ మేరకు పనాముడీశ్వర ఆలయం, కాంచీపురం సర్వ తీర్థకొలను ప్రాంతంలో ఉన్న హనుమంతీశ్వరుడు, అరంవలర్తనాథర్ మొదలైన ఆలయాల్లో శివలింగాలకు అన్నంతో అభిషేకం చేశారు. అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

బౌద్ధ ఆలయంలో ప్రత్యేక పూజలు

భక్తురాలికి బుద్ధుని చిత్రపటం అందిస్తున్న ఆనంద్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పాడియనల్లూరులో ఇండోబర్మా బౌద్ధ ఆలయం ఉంది. ఐప్పసి పౌర్ణమి సందర్భంగా గురువారం మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు పంచాయతీ మాజీ అధ్యక్షుడు ఆనంద్ బుద్ధుని చిత్రపటాలను అందజేశారు. కర్రసాము జాతీయ శిక్షకుడు మురుగని తదితరులు పాల్గొన్నారు.

మురుగన్ ఆలయాల్లో ఐప్పసి కృత్తిక వేడుకలు

తిరుత్తణి: అలంకరణలో శ్రీ వల్లీ దేవసేన సమేత మురుగన్. ఆలయ ప్రాంగణంలో భక్తులు

పళ్లిపట్టు: నెల్లికుండ్రం ఆలయంలో...

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం ఐప్పసి మాస కృత్తిక సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంగారు కవచం, వజ్ర కిరీటం, మణిహారం తదితర ఆభరణాలతో అలంకరించారు. భక్తులు సుమారు మూడు గంటలపాటు క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు.

నెల్లికుండ్రం క్షేత్రంలో...

పళ్లిపట్టు: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా అత్తిమాంజేరిపేట నెల్లికుండ్రం కొండపై శ్రీ వల్లీ దేవసేన సమేత ఆర్ముగస్వామి ఆలయం ఉంది. ఈ క్షేత్రంలో గురువారం కృత్తిక సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక అలంకరణ చేసి దీపారాధనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

సాయిబాబా మందిరంలో...

పాదుకలకు పూజ చేసిన దృశ్యం

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట రెడ్డి వీధిలోని సాయిబాబా ఆలయంలో ఏటా ఐప్పసి మాసంలో వచ్చే కృత్తిక రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువారం సాయిబాబా పాదుకలకు ప్రత్యేక పూజలు, అభిషేకం, ఆరాధనలు నిర్వహించారు. ఓ భక్తుడు ఆలయానికి గోమాతను దానం చేయగా భక్తులు దానికి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

కాగితపు ఓడలో విజయ్ సముద్రం దాటాలని యత్నిస్తున్నారు: వైగో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు విజయ్ కాగితపు ఓడలో సముద్రాన్ని దాటాలని యత్నిస్తున్నాడని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో ఎద్దేవా చేశారు. ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో.. ప్రజాసేవలో ఓనమాలు తెలియని వ్యక్తి విజయ్ అన్నారు. దుర్ఘటనకు బాధపడకుండా ఏమీ జరగనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆకాశంలో కోట కట్టాలని చూస్తున్న ఆయన కలలు ఫలించవని పేర్కొన్నారు. రాజకీయ మర్యాద కాపాడుకోవాలని హితవు పలికారు.

ఎడప్పాడి ఆస్పత్రిలో మంత్రి తనిఖీ

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ బుధవారం సేలం జిల్లా ఎడప్పాడి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడి వైద్య సేవలు, మౌలిక వసతులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ సీటీ స్కాన్ సౌకర్యం లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన ఆయన త్వరలో సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

దిల్లీలో గురువారం ఎస్‌కే హాల్దార్ నేతృత్వంలో నిర్వహించిన 45వ కావేరి జలాల మేనేజ్‌మెంట్ ట్రైబ్యునల్ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర సభ్యుడు, జలవనరుల శాఖ కార్యదర్శి జయకాంతన్, ఇతర ఉన్నతాధికారులు - విల్లివాక్కం, న్యూస్‌టుడే

(c) eenadu

చిత్రపరిశ్రమలోనూ జూదం ఉంది: పేరరసు

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: 'సూదాట్టం' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం సాలిగ్రామంలోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. ఇందులో చిత్రబృందంతో పాటు ప్రత్యేక అతిథులుగా భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు.నాగరాజన్, దర్శకులు పేరరసు, ఆర్వీ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు. కరు.నాగరాజన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో లాటరీ, గంజాయి వంటి మత్తుపదార్థాల చలామణి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోలేకపోయిందన్నారు. దీంతో పలువురు బాలలు వ్యసనాలకు బానిసయ్యారని తెలిపారు. దీనికి అద్దం పట్టేలా ఈ చిత్రం ఉంటుందని నమ్ముతున్నట్టు చెప్పారు. నిర్మాత కె. రాజన్ మాట్లాడుతూ... జూదం, మద్యం, లాటరీ వంటివి కుటుంబాలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం రూ.లక్షల కోట్లను విరాళంగా ఇస్తున్నారంటే అది ఎవరి డబ్బు? అని ప్రశ్నించారు. నేడు ఆన్‌లైన్ రమ్మీతో పలు కుటుంబాలు నాశనమవుతున్నాయని తెలిపారు. జూదం, చంచం వంటివాటిని వదిలేసి నిజాయతీగా శ్రమించి సంపాదించాలని హితవు పలికారు. దర్శకుడు పేరరసు మాట్లాడుతూ.. రాజకీయాలు కూడా ఓ రకంగా జూదమేనన్నారు. కూటమి అనేది జూదమని తెలిపారు. సినిమాలోనూ జూదం ఉందన్నారు. నిర్మాతను దాటుకుని పలువురు సంపాదిస్తున్నారని తెలిపారు. కోయంబత్తూరు అత్యాచార ఘటన అతిపెద్ద ప్రకంపనలు సృష్టించిందని పేర్కొన్నారు. అన్నా వర్సిటీ వ్యవహారంలో ఇదే ఆఖరి ఘటనగా ఉంటుందని చెప్పారని, ప్రస్తుతం కోయంబత్తూరు ఘటనలోనూ అదే చెబుతున్నారని పేర్కొన్నారు. పరువు హత్యలకు ప్రత్యేక చట్టాన్ని డిమాండ్ చేసినట్లే లైంగిక దాడులకు కూడా ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరారు.

'జననాయగన్' కొత్త పోస్టరు విడుదల

చెన్నై: హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'జననాయగన్'. ఇందులో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమిత బైజు, ప్రియమణి తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. ఇది విజయ్ నటించే ఆఖరి చిత్రమంటూ ప్రచారం జరగడంతో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వచ్చే ఏడాది పొంగల్ పర్వదినాన్ని పురస్కరించుకొని జనవరి 9న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కొత్త పోస్టరును చిత్ర బృందం విడుదల చేసింది.

'పరాశక్తి' ఫస్ట్ సింగిల్...

చెన్నై: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటిస్తున్న 'పరాశక్తి' చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 14న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్రంలోని తొలి పాట 'అడి అలైయే'ను గురువారం సాయంత్రం విడుదల చేశారు. షాన్ రోల్డన్, తీ పాడిన ఈ పాటకు జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించారు.

పాటలోని ఓ సన్నివేశం

మా అందరికీ కీలక చిత్రం కాంత

దుల్కర్ సల్మాన్

కార్యక్రమంలో దుల్కర్ సల్మాన్, రానా తదితరులు

చెన్నై: తమిళ సినీపరిశ్రమ తొలి సూపర్‌స్టార్‌గా గుర్తింపు పొందిన ఎం.కె. త్యాగరాజ భాగవతర్ జీవితచరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్, రానా దగ్గుపాటి, సముద్రకని, భాగ్యశ్రీ బోర్సే తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో ఈ నెల 14న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చెన్నై నగరంలో గురువారం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ... ఇది 2019లో విన్న కథ అని, ఇందులో నటించాలనే ఆశతో నిరీక్షించానని తెలిపారు. తమ అందరికీ ఇది తమిళంలో కీలకమైన చిత్రంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుమారి కథాపాత్ర కోసం తమిళం నేర్చుకుని పూర్తి అంకితభావంతో భాగ్యశ్రీ నటించారని తెలిపారు. రానాతో కలిసి ఈ చిత్రంలో నటించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో రానా దగ్గుపాటి, భాగ్యశ్రీ, దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్, కళాదర్శకుడు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ట్రైలర్‌లో.. 'ఊదితళ్ల నాన్ ఒన్నుం మణ్ణు ఇల్ల.. మలై' (ఊది పారేయడానికి నేనేమీ మట్టి కాదు. కొండ) అనే డైలాగ్ చోటుచేసుకుంది.

డీఎంకే బూత్ కమిటీ సమావేశం

సభ్యులకు ఓటర్ల జాబితా అందిస్తున్న మూర్తి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఎల్లాపురం యూనియన్ డీఎంకే బూత్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. యూనియన్ కార్యదర్శి మూర్తి అధ్యక్షత వహించి ఓటర్ల జాబితాను బూత్ కమిటీ సభ్యులకు అందజేసి మాట్లాడారు. 'సర్'పై ప్రజల్లో అవగాహన కల్పించాలని శ్రేణులను సూచించారు. ప్రతి బూత్‌లో అధిక ఓట్లు రాబట్టే సభ్యులకు నజరానా అందజేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర సర్వసభ్య సభ్యుడు రామమూర్తి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసన్, అపున్, విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువుల సంచారంతో ప్రమాదాలు

తిరువళ్లూరు రోడ్డులో తిరుగుతున్న ఆవులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు-ఊత్తుకోట మధ్య సుమారు 35 గ్రామాలు ఉన్నాయి. అధికంగా రైతులు నివసిస్తున్నారు. ఇందులో కొందరు వారు పెంచుతున్న పశువులను ఇళ్ల వద్ద కట్టేయకుండా వదిలేస్తున్నారు. దీంతో అవి రోడ్లపై సంచరిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 2023 జనవరి నుంచి 2025 అక్టోబరు వరకు జరిగిన 35 ప్రమాదాల్లో 12 మంది మృతిచెందారు. 56మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇలా సంచరిస్తున్న పశువులను గోశాలలకు తరలిస్తామని జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తున్నా రైతులు పట్టించుకోవడం లేదు.

మృతురాలి నేత్రాలు దానం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తిరువేర్కాడు సుందరచోళపురానికి చెందిన జైగణేష్-సుమతి దంపతుల కుమార్తె హరిణి(17) ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతోంది. ఈమె కుటుంబ గొడవల కారణంగా రెండ్రోజుల క్రితం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై తిరువేర్కాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మృతురాలి అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చారు. ఆలస్యం కావడంతో వైద్యులు ఆమె నేత్రాలను మాత్రమే బుధవారం రాత్రి తొలగించారు.

ఆస్పత్రికి ఉపకరణాల అందజేత

వైద్యుడికి ఉపకరణాలు అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. పరిసరాల్లోని 40 గ్రామాలకు చెందిన ప్రజలు ఇక్కడ చికిత్స పొందుతుంటారు. స్థానిక ఆపిల్ స్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో రూ.90 వేల విలువైన వైద్య పరికరాలను ఆరోగ్య కేంద్రానికి అందజేసే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పరకరాలను వైద్యులకు అందజేశారు. గుమ్మిడిపూండి యూనియన్ డీఎంకే కార్యదర్శి మణిబాలన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అభివృద్ధి పనులపై సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారిణి మరియం పల్లవి బల్దేవ్

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా కలెక్టరు కార్యాలయంలో గురువారం జిల్లా పర్యవేక్షణ అధికారిణి మరియం పల్లవి బల్దేవ్ నేతృత్వంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ చంద్రకళ, డీఆర్వో ధనలింగం, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి శరణ్యాదేవి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తిరువళ్లూరు జిల్లా సీఈవోగా కర్పగం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ప్రధాన విద్యాధికారిణిగా (సీఈవో)గా కర్పగం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమె చెంగల్పట్టు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆమెకు డీఈవోలు, సదరుశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

భాజపా ఆందోళన

వేలూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటనను ఖండిస్తూ వేలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో భాజపా మహిళా విభాగం తరఫున గురువారం ఆందోళన జరిగింది. రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి కాత్యాయని నేతృత్వం వహించారు. అలాగే రాణిపేట జిల్లా రాణిపేట పట్టణంలోని ముత్తుకడ వద్ద పార్టీ నేత వేలూరు ఇబ్రహీం నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు.

శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 12 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటలు పట్టనుంది. బుధవారం స్వామివారిని 63,239 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.78 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

12వేల టోకెన్లు జారీ

శ్రీవారి సర్వదర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు గురువారం 12 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. అదేవిధంగా శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

'సర్' పనుల పర్యవేక్షణ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తిరువళ్లూరు జిల్లా పూందమల్లి తదితర ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పనులు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల విభాగ డిప్యూటీ కమిషనర్ భానుప్రకాష్ ఎత్తు, డైరెక్టర్ కేకే తివారీ, జిల్లా కలెక్టర్ ప్రతాప్ ప్రక్రియను గురువారం పర్యవేక్షించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాంచన, కమిషనర్ శరవణ కుమార్ వెంట ఉన్నారు.

పాట హక్కు నాకు మాత్రమే

ఇళయరాజా

ప్యారిస్, న్యూస్‌టుడే: పాట హక్కు తనకు మాత్రమే అని, నిర్మాతలకు ఇవ్వలేదని మద్రాసు హైకోర్టులో సంగీత దర్శకుడు ఇళయరాజా తరఫున వాదనలు వినిపించారు. నటుడు అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలోని పాటల హక్కు వ్యవహారమైన కేసుపై తుది విచారణ న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ ముందు గురువారం జరిగింది. ఇళయరాజా తరఫున.. నిర్మాతల నుంచి పాట హక్కు తీసుకున్నట్లు చెబుతున్నారని, ఇళయరాజా నిర్మాతలకు పాట హక్కు ఎప్పుడూ ఇచ్చిందే లేదని స్పష్టం చేశారు. కాపీరైట్ చట్టం ప్రకారం సంగీత దర్శకుల వద్దనే పాట హక్కు ఉందని తెలిపారు. నిర్మాతకు మొత్తం సినిమాపై హక్కు ఉన్నా పాటలను విడిగా తీసుకొని మూడో వ్యక్తికి విక్రయించేందుకు హక్కు లేదని వాదించారు. కాపీరైట్ చట్టానికి వ్యతిరేకంగా ఓ పాటను మార్చడం లేదా రూపాంతరం చేయడమో సంగీత దర్శకుడి అనుమతి లేకుండా విడుదల చేయడం అతని ప్రతిష్టకు భంగం కలిగించే చర్య అని వాదించారు. ఈ మూడు పాటలను రూపాంతరం చేసినట్లు వాదించారు. నిర్మాత వద్దే పూర్తి హక్కు ఉందని నిర్మాణ సంస్థ తరఫున తెలిపారు. ఇళయరాజా వద్ద సంగీత హక్కు ఉన్నా అది ఆయన నిరూపించుకోవాలని వాదించారు. అన్ని తరఫు వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పుని తేదీ తెలపకుండా వాయిదా వేశారు.

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను న్యూదిల్లీలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పాండిచ్చేరి వర్సిటీ ఉపకులపతి పి. ప్రకాశ్‌బాబు

- న్యూస్‌టుడే, వడపళని

తిరుచ్చిలో సీఎం పర్యటన 9న

అరక్కోణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ 9న తిరుచ్చి, పుదుక్కోట్టై జిల్లాల్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తయిన పథకాలను ప్రారంభించనున్నారు.

బైక్ రేసు ప్రమాదంలో ఇద్దరి మృతి

ప్యారిస్, న్యూస్‌టుడే: బైక్ రేసులో పాల్గొన్న ఇద్దరు యువకులు ప్రమాదానికి గురై మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై రాయపేటకి చెందిన సుహైల్(19) కళాశాల విద్యార్థి. బుధవారం రాత్రి సుహైల్, అతని స్నేహితుడు సోహైల్ రాయపేట పీటర్స్ వంతెనపై బైక్ రేసు పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరి ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి ఒకదానికొకటి ఢీకొన్నాయి. కిందపడిన సుహైల్ ఘటనాస్థలిలోనే మృతిచెందాడు. అదే సమయం ఎదురుగా వస్తున్న కుమరన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అతనూ కిందపడి తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన సోహైల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని ఐటీ ఉద్యోగి...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా ఆవడి సమీపం పట్టాభిరామ్‌కు చెందిన శరత్(34) ఐటీ ఉద్యోగి. ఫుట్‌బాల్ ఆటగాడు కూడా. ఈయన బుధవారం రాత్రి ఆవడి సీటీహెచ్ రోడ్డు వద్ద పట్టాలు దాటుతుండగా చెన్నై నుంచి అరక్కోణం వైపు వెళ్తున్న సబర్బన్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆవడి రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల బస్సు కిందపడి బాలిక...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా గుడియాత్తం సమీపం వరదరెడ్డిపల్లికి చెందిన జయచంద్రన్ రైతు. ఇతని కుమార్తె కీర్తిష(4) పరదరామి సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాల్లో ఎల్‌కేజీ చదువుతోంది. బుధవారం సాయంత్రం పాఠశాల ముసిగిన తర్వాత స్కూల్ బస్సులో ఇంటి వద్దకు చేరుకున్న బాలిక కిందికి దిగిన వెంటనే డ్రైవర్ బస్సును వేగంగా ముందుకు పోనివ్వడంతో చక్రం కిందపడిన కీర్తిష అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాగులో పడి బాలుడు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా జగన్నాథపురం కాలనీకి చెందిన చక్రవర్తి-చంద్రకుమారి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, సంజయ్(5) అనే కుమారుడున్నాడు. ఒకటో తరగతి చదివే సంజయ్‌కు సెలవు కావడంతో అతనితోపాటు ఇద్దరు కుమార్తెలను తల్లిదండ్రులు బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో వదిలి బయటికెళ్లారు. మూత్రవిసర్జనకు బయటికొచ్చిన సంజయ్ తిరిగి అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకోలేదు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు పలు ప్రాంతాలలో వెతికినా కనిపించకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంగన్‌వాడీ సమీపంలో వాగు ఉన్నందున నీటిలో ఆడుకోవడానికి వెళ్లి ఉండొచ్చని భావించిన పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం చేరవేశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి బాలుడు వాగులో దిగిన ప్రాంతానికి కి.మీ దూరంలో మృతదేహాన్ని గుర్తించి బయటికి తీశారు.

తోలు పరిశ్రమలో విధుల్లో ఉన్న కార్మికుడు...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం దేవులపురం పంచాయతీ బంగి నగర్‌కి చెందిన మునుసామి(44) తుత్తిపట్టు పంచాయతీ అంబేడ్కర్ నగర్‌లో ఉన్న తోలు శుద్ధి పరిశ్రమలో పనిచేస్తున్నాడు. గురువారం విధుల్లో ఉండగా ఉన్నట్టుండి స్పృహకోల్పోయాడు. తోటి కార్మికులు వెంటనే ఆంబూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

కోర్టు ఆవరణలో మహిళ ఆత్మహత్యాయత్నం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి కోర్టు ఆవరణలో గురువారం ఓ మహిళ అకస్మాత్తుగా తన ఒంటిపై పెట్రోల్ పోసుకుంది. వెంటనే అక్కడ ఉన్న న్యాయవాదులు ఆమె చేతిలోని పెట్రోల్ సీసాను లాక్కున్నారు. భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె తిరుత్తణిలోని కాశీనాథపురానికి చెందిన పొను(45) అని, తన కుమారుడు ఇప్పటికే పలు కేసుల్లో పలుమార్లు అరెస్టయ్యాడని, ఇటీవల పోలీసులు అన్యాయంగా అరెస్టు చేసి తీసుకెళ్లారన్నారు. తన కుమారుడిని విడిచిపెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

విమానాశ్రయంలో రూ.1.4 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

వడపళని, న్యూస్‌టుడే: థాయ్‌లాండ్ నుంచి మంగళవారం అర్ధరాత్రి చెన్నై విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఉత్తరాది రాష్ట్రానికి చెందిన 28ఏళ్ల యువకుడిపై అనుమానంతో విచారించారు. పర్యాటక వీసాపై థాయ్‌లాండ్ వెళ్లి తిరిగి తన సొంతూరు వెళ్లకుండా చెన్నైకి రావడాన్ని నిలదీశారు. లగేజీని క్షుణ్ణంగా పరిశీలించి రూ.1.4 కోట్ల విలువైన 1.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కోవైలో 22 కిలోలు... ట్రిప్లికేన్: కోయంబత్తూరు నగరంలోని తొండాముత్తూరు వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు పోలీసులు మాదంపట్టి రోడ్డులో గస్తీ నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకొని విచారించారు. వారి వద్ద సోదా చేసి 10కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకి చెందిన చరణ్ ప్రధాన్, నహూ ప్రధాన్‌ని అరెస్టు చేశారు. అదేవిధంగా పెరియనాయక్కన్ పాళ్యం ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్ పోలీసులు రైల్వే పోలీసు స్టేషన్ ప్రాంతంలో గస్తీ నిర్వహించారు. అక్కడ గంజాయి విక్రయిస్తున్న ఒడిశాకి చెందిన ఐషోబందా ప్రధాన్, కైసర్ ప్రధాన్, బాబులు ప్రధాన్‌ను అరెస్టు చేశారు. వారి నుంచి 12కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తర్వాత ఐదుగురిని కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి

ఇసుక టిప్పర్... వేలూరు: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట పోలీసులు తిరుయాళం రోడ్డులో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వచ్చిన టిప్పర్‌ను ఆపి సోదా చేశారు. అందులో అక్రమంగా తరలిస్తున్న ఐదు యూనిట్ల ఇసుకను గుర్తించారు. ఇసుక సహా టిప్పరును స్వాధీనం చేసుకున్నారు. డ్రైవరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా కుప్పం సమీపం మల్లనూరు గ్రామానికి చెందిన కార్తిక్(25)ను అరెస్టు చేశారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై సేలవాయల్‌కి చెందిన కణ్ణన్ అనే వ్యక్తి కొడుంగైయూర్‌లోని టాస్మాక్ మద్యం దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ నెల 3వ తేదీ రాత్రి అతను దుకాణంలో ఉండగా అక్కడికి వచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు ఇవ్వకుండా మద్యం కావాలని అడిగారు. కణ్ణన్ ఇవ్వకపోవడంతో గొడపడి బీరు సీసాతో దాడిచేశారు. బెదిరించి అక్కడి నుంచి పారిపోయారు. గాయపడిన కణ్ణన్ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పోలీసులకి ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి దాడిచేసి హత్యకు యత్నించిన అనీష్, డేవిడ్‌లను అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

లైంగిక వేధింపుల కేసులో 24ఏళ్ల తర్వాత నిందితుడు...

ప్యారిస్: బాలికను లైంగిక వేధింపులకి గురిచేసిన కేసులో 24ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. 2001లో కేరళ రాష్ట్రం వాంజియూర్ ప్రాంతంలో బాలికను లైంగికంగా వేధించిన కేసులో ట్యూషన్ ఉపాధ్యాయుడు ముత్తుకుమార్‌ని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన అతను పారిపోయాడు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై పోలీసులు మళ్లీ దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ముత్తుకుమార్ చెన్నైలో తన పేరును శ్యామ్‌గా మార్చుకొని క్రైస్తవ మతబోధకుడిగా మారినట్లు గుర్తించారు. అంతేకాకుండా చెన్నైలో రెండుసార్లు పెళ్లి చేసుకున్నాడని, కేరళలో ఉన్న తన బంధువులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో చెన్నై వచ్చిన కేరళ పోలీసులు 24ఏళ్ల తర్వాత నిందితుడిని అరెస్టు చేశారు.

క్రైం కార్నర్

మత్తుపదార్థాల కేసులో 8మంది...

ప్యారిస్: చెన్నై ఎస్ప్లనేడు పోలీసులకి అందిన సమాచారం మేరకు బుధవారం మన్నడి మెట్రో రైల్వేస్టేషన్ వద్ద గస్తీ చేపట్టారు. అక్కడున్న ఇద్దరు మహిళలు సహా ఎనిమిది మందిపై అనుమానంతో తనిఖీ చేశారు. వారి వద్ద మెథాంఫెటమైన్ అనే మత్తుపదార్థం ఉన్నట్లు గుర్తించి 22 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. మహమ్మద్ సాలిక్, అస్రఫ్ అలీ, లైలాత్ పదావియా, సమీనా రక్షిత్, ఇర్ఫాన్ మొదలైన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

మత్తుమాత్రలు విక్రయిస్తున్న ముఠా...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీప పుళల్ ఆంథోని యార్ ఆలయ వీధిలో కొందరు మత్తుమాత్రలు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు సీఐ శరవణన్ నేతృత్వంలో పోలీసులు ఓ ఇంట్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి మత్తుమాత్రలు విక్రయిస్తున్న విజయ్, జాస్మిన్, రహ్మతుల్లా, కార్తిక్, మణికంఠన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి 250 మత్తుమాత్రలను స్వాధీనం చేసుకున్నారు.

మాదకద్రవ్యాల కేసులో మరొకరు...

వేలూరు: తిరుపత్తూరు జిల్లా గుడియాత్తం సమీపం ముల్లైనగర్ వద్ద పోలీసులు సెప్టెంబరు 10వ తేదీ మాదకద్రవ్యాలు వాడుతున్న 13మందిని అరెస్టు చేసి వారి నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి వేలూరు జిల్లా వ్యాప్తంగా మత్తుమాత్రలు, ఇంజక్షన్లను సరఫరా చేస్తున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందం పోలీసులు రాజస్థాన్ వెళ్లి ప్రతాప్ చౌదరి(36)అనే వ్యక్తిని గురువారం అరెస్టు చేశారు. అతని నుంచి మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసిన యువకుడు...

సంతోష్

వేళచ్చేరి: విళుపురం జిల్లా దిండివనం సమీపం ముప్పిలి గ్రామానికి చెందిన సంతోష్ (30) దిండివనం పురపాలక సంఘం డీఎంకే కౌన్సిలర్ రమ్య తమ్ముడు. ఇతను రెండు నెలల క్రితం దిండివనం-తిరుచ్చి జాతీయ రహదారిలో ఉన్న ఓ పెట్రోలు బంక్‌కు వెళ్లాడు. అక్కడ సలావతి ప్రాంతానికి చెందిన రాము అనే వ్యక్తిని ఢీకొట్టేలా ద్విచక్ర వాహనాన్ని నడిపాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. సంతోష్.. రామును తీవ్రంగా కొట్టాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సంతోష్‌ను అరెస్టు చేయడానికి వెళ్లగా ఇన్‌స్పెకర్‌పై దాడి చేసి పారిపోయాడు. సంతోష్‌పై సారా, గంజాయి విక్రయం తదితర కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో దిండివనం డీఎస్పీ ప్రకాష్ నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేక పోలీస్ బృందం దిండివనంలో తిరుగుతున్న సంతోష్‌ను గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

గంజాయి తరలిస్తున్న ఐదుగురు...

శ్రీపెరుంబుదూర్: కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్ సమీపం ఇరండాంకట్టలై ప్రాంతంలో కుండ్రత్తూర్ పోలీసులు బుధవారం గస్తీ నిర్వహించారు. ఓ ఆటోలోంచి పార్సిల్‌ను కారులో ఉన్న వ్యక్తులకు అందజేస్తుండటాన్ని గుర్తించారు. వారు పారిపోతుండగా వెంబడించి ఒకరిని పట్టుకున్నారు. పార్సిల్‌లో ఉన్న 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో ఇరండాంకట్టలై ప్రాంతానికి చెందిన యాఫేస్ విల్సన్ (39) ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడని, అతని వద్ద పనిచేస్తున్న నలుగురు డ్రైవర్ల ద్వారా ఒడిశా నుంచి గంజాయి తెప్పించి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడ్డ నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు యాఫేస్ విల్సన్, డ్రైవర్లు మహమ్మద్ అబ్దుల్లా(29), తవమణి(28), రాజేష్(32), సుకుమార్(32)ను అరెస్టు చేశారు.

పెళ్లి పేరుతో 50మందికి పైగా యువతులను మోసగించిన కేటుగాడు

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి పట్టణానికి చెందిన సూర్య(28).. వధువు కావాలని మ్యాట్రిమోనిలో వివరాలు నమోదు చేసుకున్నారు. అందులో అతను పారిశ్రామికవేత్తగా పేర్కొన్నాడు. వివరాలు చూసి అతన్ని సంప్రదించే యువతులను పెళ్లి చేసుకుంటాడని చెప్పి సన్నిహితంగా మెలిగి నగదు, నగలు కాజేసేవాడు. ఈ క్రమంలో అతని చేతిలో మోసపోయిన చెన్నై అన్నానగర్‌కి చెందిన ఓ యువతి అన్నానగర్ ఆల్ ఉమెన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేసి రెండు నెలల క్రితం సూర్యను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో అతనిపై పలువురు యువతులు ఫిర్యాదు చేయడంతో కస్టడీకి తీసుకుని దర్యాప్తు చేశారు. అతను మ్యాట్రిమోని ద్వారా సుమారు 50మంది యువతులను పరిచయం చేసుకున్నాడని, లగ్జరీ కార్లు, బంగ్లాను అద్దెకు తీసుకుని, అవి అతనివే అన్నట్లు నటించాడని తెలిసింది.

ప్రియురాలు మోసం చేసిందని యువకుడి ఫిర్యాదు

ప్యారిస్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి జిల్లా పుదుక్కడై సమీపంలోని జాలరి గ్రామానికి చెందిన సుజిన్, క్యాథరిన్ బ్లెస్సీ అనే యువతి ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. యువతి ఇంజినీరింగ్ చదువుతోంది. ఆమె చదువు ఖర్చులను ఖతార్ దేశంలో చేపలు పట్టే పనిచేస్తున్న ప్రియుడు తీరుస్తున్నాడు. 2023లో ఇద్దరూ ఓ ఆలయంలో రహస్యంగా వివాహం చేసుకున్నారు. తన అక్కకు ఇంకా పెళ్లి కాలేదని, కావున వారి పెళ్లి విషయాన్ని ఎవరితోనూ చెప్పవద్దంటూ యువతి సుజిన్‌కి చెప్పింది. సరేనన్న అతను మళ్లీ ఖతార్ వెళ్లిపోయాడు. తర్వాత క్యాథరిన్‌కు బెంగళూరులో ఉద్యోగం వచ్చింది. అదేవిధంగా ఆమె అక్కకు కూడా వివాహం జరిగింది. దీంతో వారికి మార్గం సుగమం అయింది అనుకున్న సుజిన్ కన్నియాకుమరి వచ్చాడు. ప్రేయసి క్యాథరిన్ బ్లెస్సీ ప్రవర్తనలో మార్పు గమనించాడు. ఆమెపై నిఘా ఉంచి బెంగళూరులో మరో యువకుడితో మాట్లాడుతున్నట్లు తెలుసుకున్నాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించి ప్రేయసికి పంపిన నగదుకి సంబంధించిన వివరాలు, వారిద్దరు వివాహం చేసుకున్నప్పుడు తీసుకున్న ఫొటోలు మొదలైన వాటితో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహంతో రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కడవూర్ సమీపంలోని దేవర్‌మలై పట్టణ పంచాయతీ పరిధిలోని సీత్తప్పట్టికి చెందిన రామన్(30) కూలీ. స్నేహితుడు మనోజ్‌తో గతనెల 30న ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మళ్వార్ మంగళం సమీపంలోని తన్నీర్‌పందల్ ప్రాంతంలో వెనుక నుంచి కారు ఢీకొంది. కారులో కడవూర్ జోనల్ సబ్-కలెక్టర్‌గా పని చేస్తున్న ఉదయకుమార్ ఉన్నారు. తీవ్ర గాయాలపాలైన ఇద్దరినీ చుట్టుపక్కల వారు తిరుచ్చి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స ఫలించక బుధవారం సాయంత్రం రామన్ మృతి చెందాడు. సబ్-కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రాస్తారోకోకు దిగారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న కడవూర్ తహసీల్దార్ రాజామణి, చింతామణి పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఆందోళనకారులతో చర్చలు జరిపి సమాధానపరిచారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన మార్గంపై వరద

ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

కళత్తూరులో మృతిచెందిన పశువులు

కళ్లెదుటే బీభత్సం

- రాయలచెరువు గండితో ముంపు గుప్పిట్లో ఐదు గ్రామాలు
- కొట్టుకెళ్లిన వందలాది మూగజీవాలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండితో రైతుల ఆశలన్నీ జలసమాధయ్యాయి. వరద ఉద్ధృతికి గురువారం చెరువు కట్ట తెగిపోవడంతో భీతావహ పరిస్థితి నెలకొంది. ఐదు గ్రామాల ప్రజలు ముంపులో చిక్కుకున్నారు. ఉదయం నిమిషాల వ్యవధిలోనే పాతపాళెం, కళత్తూరు ఎస్సీ కాలనీలు, పాతపాళెం అరుంధతివాడ, కళత్తూరు గ్రామంలో కొంతమేర ఇళ్లలోకి వరద నీరు చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఆవులు, గేదెలు వరదలో కొట్టుకుపోయాయి. 900కు పైగా పశువులు మృతిచెంది ఉంటాయని ప్రాథమిక అంచనా.

సహాయ చర్యల్లో ఉన్నతాధికారులు

గురువారం రాత్రవుతున్నా యంత్రాంగం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. 25 స్తంభాలు నేలకూలి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎస్పీ సుబ్బరాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్ బాధితులతో మాట్లాడి సహాయ చర్యలను పర్యవేక్షించారు.

శెభాష్ సుందరయ్య

గిరిజన వ్యక్తి సుందరయ్య చొరవ రాయలచెరువు గండి ఘటనలో వందల మంది ప్రజల ప్రాణాలను నిలబెట్టింది. ఓళ్లూరు గిరిజనకాలనీకి చెందిన ఆయన చెరువులో నిత్యం చేపల వేటకు వెళ్తుంటాడు. అలా కట్టకు బొగడ ఏర్పడటాన్ని గుర్తించారు. హుటాహుటిన రెండు కిలోమీటర్లు నడిచి ఉప సర్పంచి మస్తాన్‌కు తెలియజేశారు. ఆయన పరిశీలించి.. సర్పంచి సురేష్‌చౌదరికి చరవాణిలో సమాచారం ఇచ్చారు. ఆయన సీఐ రవీంద్ర, ఎస్ఐ నరేష్‌లతో కలిసి కళత్తూరు, పాతపాళెం ఎస్సీ కాలనీలతో పాటు అరుంధతివాడ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆపై ఎంఏరాజులకండ్రిగ, ఎగువపూడి, జయలక్ష్మీపురం కాజ్‌వేల వద్ద రాకపోకలు తహసీల్దార్, ఎంపీడీవోలు నిలిపివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

ఎప్పుడు.. ఎలా..

- **5.00** ఉదయం రాయల చెరువుకు పడిన బొగడను గుర్తించిన సుందరయ్య.
- **6.00** ఉప సర్పంచి మస్తాన్ గండి పడుతుందని సర్పంచి సురేష్‌చౌదరికి చరవాణిలో సమాచారం.
- **6.10** సీఐ రవీంద్రకు సర్పంచి నుంచి సమాచారం
- **6.40** కళత్తూరు, పాతపాళెం ఎస్సీకాలనీ, అరుంధతివాడ ప్రజలను అప్రమత్తం చేసిన యంత్రాంగం.
- **7.00** ఎంఏరాజుల కండ్రిగ, ఎగువపూడి, జయలక్ష్మీపురం కాజ్‌వేల వద్ద రాకపోకల నిలిపివేత.
- **7.30** బాధిత గ్రామాలను చుట్టుముట్టిన వరద.
- **8.00** వరద ప్రభావిత గ్రామాల్లో సహాయ చర్యలు
- **10.00** ప్రత్యేక దళాలతో ఎస్పీ సుబ్బరాయుడు బాధితులకు భరోసా.
- **2.00** మధ్యాహ్నం అనంతరం వరద తగ్గుముఖం. సాయంత్రం కలెక్టర్ వెంకటేశ్వర్ పర్యటన. తక్షణ సాయానికి ఆదేశం.
- **10.00** రాత్రి కూడా కొనసాగిన సహాయ చర్యలు.

బెడిసికొట్టిన అత్యుత్సాహం

వడమాలపేట ఎంపీపీ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతున్న ఎంపీటీసీ సభ్యులు (పాతచిత్రం)

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరిలో వైకాపా వర్గవిభేదాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అధికార బలంతో మాజీ మంత్రి రోజా నిండ్ర ఎంపీపీ పీఠంపై దీపను కూర్చోబెట్టారు. ఈ సీటుకు శ్రీశైలం దేవస్థానం మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి తమ్ముడు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి పోటీ పడినా చివరకు దీపను ఎంపీపీని చేశారు. ఈ మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాల్లో.. చక్రపాణిరెడ్డి వర్గీయులు ఐదుగురు గెలిచారు. ఇటీవల దీప రాజీనామా చేయగా వైస్ ఎంపీపీ దుర్గాదేవి ఎన్నికయ్యేలా రోజా చూశారు. అయితే ఆమె ఆ మరుసటిరోజే ఎమ్మెల్యేను కలవడం చర్చనీయాంశమైంది.

ఇది మరువకముందే.. వడమాలపేట మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలను గత ఎన్నికల్లో వైకాపా కైవసం చేసుకుని ఎంపీపీగా విజయలక్ష్మిని ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. దీంతో ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని మాజీమంత్రి రోజా ఆదేశంతో ఆర్డీవో రామ్మోహన్‌కు ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు వినతి అందజేశారు. గురువారం వారిలో ఇద్దరే హాజరయ్యారు. నిండ్ర, వడమాలపేట ఎంపీపీ విషయంలో రోజా తలదూర్చి పార్టీ దృష్టిలో పలుచన అయినట్లు వైకాపా వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ప్రతిభ చాటి.. హస్తినకు ఎంపికై

గురువారం రాత్రి దిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నుంచి జ్ఞాపికలు అందుకుంటున్న వర్ణిక శ్రుతిశర్మ, దత్తసాయి చరిష్మా

తిరుపతి (విద్య): విద్యార్థినులు జిల్లా ఖ్యాతిని హస్తినలో చాటారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు పోటీల్లో రాణించి న్యూదిల్లీలో జరుగుతున్న సైన్స్ ఎక్స్‌పోజర్ ఎడ్యుకేషనల్ టూర్‌కు ఎంపికై గురువారం నుంచి మూడురోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో పాల్గొన్నున్నారు. రాష్ట్రం నుంచి ఎంపికైన 52 మందిలో తితిదే ఎస్‌జీఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని దత్తసాయి చరిష్మా, నాయుడుపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వనం వర్ణిక శ్రుతిశర్మ ఉన్నారు.

నిధుల్లేక.. నిలువెల్లా గండ్లు

- ప్రజలను వణికిస్తున్న చెరువులు
- శాశ్వత మరమ్మతులకు చెల్లుచీటీ

జంగాలపల్లి చెరువు

ఇది ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి చెరువు. మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతింది. వెంటనే స్పందించి మరమ్మతులు చేయడంతో నష్టం తగ్గింది. తాజాగా గురువారం కేవీబీపురం మండలంలోని పాతపాలెం రాయలచెరువు కట్ట తెగిపోవడంతో గ్రామాల్లోకి వరద పోటెత్తింది. ఎక్కడికక్కడ పశువులు కొట్టుకుపోయాయి.

ఈనాడు- తిరుపతి- న్యూస్‌టుడే, ఏర్పేడు: ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతాంగాన్ని చెరువులే ఆదుకుంటున్నాయి. ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీరుస్తున్నాయి. అయితే శతాబ్దాలనాటి చెరువులను ఏటా తుపాన్లు, భారీ వర్షాలు దెబ్బతీస్తున్నాయి. దీంతో ఎప్పుడు కట్ట తెగుతుందోనన్న ఆందోళనలో ప్రజలు బతుకుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చెరువులు **5,871**
ఆయకట్టు **1.13** లక్షల ఎకరాలు
మొంథా ప్రభావంతో దెబ్బతిన్న చెరువులు **680**
మరమ్మతులకయ్యే వ్యయం రూ.**71.49** కోట్లు

వణికించిన నివర్ తుపాను

ఐదేళ్ల కిందట నివర్ తుపాను జిల్లాను వణికించింది. దాదాపు 25 శాతం చెరువులకు తీవ్రనష్టం జరిగింది. మరో 15 శాతం జలవనరులు దెబ్బతిన్నాయి. దాదాపు రూ.450 కోట్లతో శాశ్వత మరమ్మతులకు అధికారులు ప్రతిపాదించినా వైకాపా ప్రభుత్వం చిల్లిగవ్వ ఇవ్వలేదు. రూ.21 కోట్లతో పైపైన బాగుచేసి మమ అనిపించారు. అనంతరం నాలుగైదు సార్లు జలవనరుల శాఖ నివేదించినా పట్టించుకోలేదు.

శాశ్వత పనులకు ప్రతిపాదనలు : రూ.450 కోట్లు,
వైకాపా ప్రభుత్వం ఇచ్చింది : రూ.21 కోట్లు

19 గ్రామాలకు కునుకులేదు..

- 2021 నవంబరులో కురిసిన వర్షాలతో 500 ఏళ్ల కిందట నిర్మించిన రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్టకు లీకేజీలు ఏర్పడ్డాయి.
- 0.50 టీఎంసీల సామర్థ్యమున్న చెరువుకు 0.90 టీఎంసీల నీరు రావడంతో ఏ క్షణమైనా కట్ట తెగుతుందనే భయం ఏర్పడింది. దాంతో 19 గ్రామాల్లోని 20వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.
- 50వేల సంచుల ఇసుక బస్తాలు వేసి భారీ ప్రమాదం జరగకుండా చూశారు. తాజాగా గండి పడినా ప్రాణనష్టం జరగలేదు.

‘టీసీలు ఇస్తే వెళ్లిపోతాం’

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో ర్యాగింగ్ భూతాన్ని ఎదుర్కొన్న నలుగురు పీజీ సైకాలజీ మొదటి సంవత్సరం విద్యార్థినులు తమ తల్లిదండ్రులు, విద్యార్థి నేతలతో కలిసి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు గురువారం వెళ్లారు. తమకు రక్షణ కల్పించాలని, తక్షణమే ప్రొఫెసర్ విశ్వనాథ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు అందజేసి మీడియాతో మాట్లాడారు. తాము వర్సిటీలో చదవలేమని, ఇక్కడ కొన్ని సంఘవిద్రోహశక్తులు ప్రేరేపించే రీతిలో ఉన్నాయని, కావాలనే అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తున్నారంటూ ఆరోపించారు. ర్యాగింగ్ అంశంలో వెనక్కి తగ్గాలంటూ తమను బెదిరిస్తున్నారంటూ వాపోయారు. తమకు టీసీలు ఇస్తే వెళ్లిపోతామంటూ స్పష్టం చేశారు. మరోవైపు ఈనెల మూడో తేదీన జరిగిన ఘటనపై 8 మంది విద్యార్థి నేతలపై ఎస్వీయూ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

విహంగ సోయగం

అందం.. పక్షుల బంధం

తలకిందులుగా విన్యాసం

రెక్కలు విప్పి..

వానలకు కళకళలాడుతున్న పులికాట్ సరస్సులో విదేశీ వలస పక్షులు సందడి చేస్తున్నాయి. సముద్రపు రామ చిలుకలు (ఫ్లెమింగోలు), ఇతర పక్షులు కనువిందు చేస్తున్నాయి. వాటి బంధం, ఆహారాన్వేషణ, విన్యాసాలతో ఆకట్టుకుంటున్నాయి. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

ఫ్లెమింగోల రాజసం

అతిథ్య.. ఆతిథ్యం

మూడు రకాలుగా

- 300 హోంస్టేల ఏర్పాటుకు సన్నాహాలు
- మహిళా సంఘాల సభ్యుల ఇళ్ల పరిశీలన

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతికి వచ్చామంటే మూడు, నాలుగు రోజులు ఉన్నా ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి రమణీయ పర్యాటక ప్రాంతాలను పూర్తిస్థాయిలో చుట్టి రాలేం. సరైన బస లేకపోవడం.. రుచికర భోజనం దొరక్కపోవడం ఇలా అనేక కారణాలతో చాలామంది స్వామివారిని దర్శించుకొని వెనుదిరుగుతుంటారు. ఇది పర్యాటకపరంగా అవరోధంగా మారుతోంది. దీన్ని అధిగమించడానికి. . పర్యాటకులకు సొంతింటికి వచ్చిన అనుభూతి కల్పించడానికి హోంస్టేలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

హోంస్టేలు పర్యాటకులకు స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలి పరిచయం చేస్తూ తాము ఉంటున్న ఇంట్లోనే కొంతభాగాన్ని అతిథుల కోసం కేటాయించడం.

బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ యజమాని లేకపోయినా ఏజెంట్ ద్వారా నిర్వహించడం.

ఎన్‌ఆర్‌ఐ హోమ్స్ ఎన్‌ఆర్‌ఐలు తమ ఇళ్లను ఆధునికీకరించి హోంస్టేలు, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లుగా మార్చుకునే అవకాశం.

అర్హతలు వివాదాలు లేని ఆరు గదుల వరకు ఇల్లు ఉండాలి.

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం.
- ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ పునఃచెల్లింపు.
- విద్యుత్, నీటి, చెత్త, ఆస్తిపన్నులు గృహ విభాగంలో చెల్లించవచ్చు.

నిబంధనలకు విరుద్ధంగా..

నగరంలో ప్రస్తుతం 530 హోంస్టేలున్నాయి. వీటిని లాడ్జీలు, సర్వీస్ అపార్ట్‌మెంట్లలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

ప్రోత్సాహకాలు..

- కేంద్రం స్వదేశ దర్శన్ ద్వారా హోంస్టేల ఏర్పాటుకు రూ.5 లక్షలు, పునరుద్ధరణకు రూ.3 లక్షలు ఇస్తుంది.
- అర్హులకు ముద్రా రుణాల మంజూరులో తోడ్పాటు.

మమేకమయ్యేలా..

ప్రభుత్వం దృష్టిలో హోంస్టేలు అంటే అతిథులతో మమేకమై వారికి కావాల్సిన స్థానిక ఆహారం, సొంతింటి ఆతిథ్యం ఇవ్వడమే. ప్రస్తుతం ఆ పరిస్థితులు లేకపోవడంతో మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహిస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో కొత్తగా 300 వరకు ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మహిళా సంఘాల సభ్యుల ఇళ్లను పరిశీలిస్తున్న మెప్మా అధికారులు

సభ్యులకు శిక్షణ ఇస్తాం

హోంస్టే ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు పర్యాటక శాఖ, మెప్మా సంయుక్త సహకారం ఉంటుంది. అతిథులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన బస అందించాల్సి ఉంటుంది. స్థానికంగా ప్రఖ్యాత వంటకాలు, ప్రత్యేక వంట గదులతోపాటు ఇంటికి వచ్చినవారిని సొంత అతిథిగా, బంధువుగా చూసుకునేలా అవసరమైన శిక్షణ ఇస్తాం. వారి స్థిరమైన ఉపాధికి భరోసా కల్పిస్తాం. **- ఎఫ్రాయిమ్, పీడీ, మెప్మా, తిరుపతి జిల్లా**

సింగపూర్ అధ్యయన యాత్రకు ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు

తిరుపతి (విద్య): రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలను కూటమి ప్రభుత్వం సింగపూర్ అధ్యయన యాత్రకు ఎంపిక చేసింది. ఈనెల 27 నుంచి డిసెంబర్ రెండో తేదీవరకు వారంరోజులపాటు అక్కడి విద్యావ్యవస్థ అధ్యయనం నిమిత్తం వారు వెళ్లనున్నారు. జిల్లా నుంచి తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయుడు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జడ్పీ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఎస్ఏ డా.ఎన్.సుబ్రహ్మణ్య శర్మ, ఎగువవీధి జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ ఎంపికయ్యారు. వీరు ఇతర జిల్లాల ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. పర్యటన అనంతరం నివేదిక అందిస్తారు.

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali
Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

మా వైద్యనిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థరైటిస్ మరియు రుమటాలజి క్లినిక్ చిత్తూరు వద్ద
Apollo HOSPITALS CHENNAI
అవస్థలు/ లక్షణాలు
• రుమటాయిడ్ ఆర్థరైటిస్ • లూపస్ (ఎస్ఎల్ఇ)
• స్పాండిలో ఆర్థరైటిస్ • గౌట్
• ఎముకలు, కీళ్ళవాపు • ఎర్రని పొలుసులు, దద్దుర్లతో కీళ్ళవాపు
• బోలు ఎముకల వ్యాధి • సిఓపిడి- ఊపిరి తిత్తుల వ్యాధి
డా. రమేశ్ రామమూర్తి
M.D., D.M. (రుమటాలజి)
సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్
కీళ్ళవాతం, రుమాటిజం, మెడ నొప్పి, వెన్ను నొప్పి మరియు కీళ్ళ నొప్పులకు కన్సల్టెంట్
(కీళ్ళు, కండరాలు మరియు సంబంధిత కణజాల స్పెషలిస్ట్)
శనివారం, 8 సెప్టెంబర్ 2025 | ఉ.9.00 గం. నుండి మ.2.00 గం.
అపోలో క్లినిక్
నెం.17-111, సుందరయ్యర్ వీధి, చిత్తూరు- 517001
అపాయింట్‌మెంట్ల కొరకు కాల్ చేయండి: 91006 81066/ 98854 15915

మనమిత్రతో డిజిటల్ గవర్నెన్స్ బలోపేతం

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌తో డిజిటల్ గవర్నెన్స్ బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి శుక్రవారం లేదా సెలవు రోజుల్లో ప్రజల వద్దకు వెళ్లి మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ (9552300009)పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జీవీ నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా 709 సేవలను ప్రజలు ఇంటి వద్దనుంచే పొందవచ్చన్నారు. ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్లు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారన్నారు.

104FM Tirupati ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

కార్మికులకు కార్డు.. భద్రతకు రివార్డు!



తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ - శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ - పోర్టల్‌లో నమోదుకు అవకాశం కల్పిస్తోంది. ఈ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నా.. చాలామంది ఇంకా పోర్టల్‌లో నమోదు చేసుకోలేదు.

ఆర్థిక ప్రయోజనం:
- ఈ - శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగ వైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది.
- వలస కార్మికులు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు.
- కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ.ఐదు లక్షల సాయం చేస్తారు.
- కార్మికురాలు, కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందిస్తారు.

అర్హులు ఎవరు:

- 18- 59 ఏళ్లలోపు వారు అర్హులు. ఈ- శ్రమ్ కార్డులతో అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుంది.
- ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ - శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా..: ఈ - శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు. తిరుపతి, చిత్తూరు కార్మిక శాఖ కార్యాలయాలలో ప్రత్యేకంగా సెంటర్లు ఏర్పాటు చేశారు. సీఎస్ఈ కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఫొటో గుర్తింపు కార్డుతోపాటు వివరాలు నింపి కార్డులు పొందవచ్చు. ఒకసారి తీసుకుంటే ఐదేళ్లు అమలులో ఉంటుంది. జిల్లా కార్మిక శాఖ అధికారులు అవగాహన సదస్సులు.. ప్రత్యేక శిబిరాల ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టారు.

మాన్‌ధనం: పీఎం - శ్రమయోగి మాన్ ధన్ (ఎస్‌వైఎం) పథకానికి 18 - 40 ఏళ్ల వయస్సున్న కార్మికులు అర్హులు. కార్మికులు వయస్సు ఆధారంగా కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వం చెల్లిస్తాయి. 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వర్తిస్తుంది. కనిష్ఠంగా రూ.55. . గరిష్ఠంగా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

ఉమ్మడి జిల్లాలో కార్మికులు: 9 లక్షల మంది
ఇందులో భవన నిర్మాణ కార్మికులు: 1,45,341 మంది
ఈ శ్రమ్‌లో నమోదైన కార్మికులు
చిత్తూరు: 4,66,831
తిరుపతి: 78,912
మదనపల్లి: 1,08,117

అరుణ కస్టడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు ఆదేశం

విజయవాడ నేరవార్తలు : ఎస్సై, అంగన్‌వాడీ పోస్టులు ఇప్పిస్తానంటూ వృద్ధుడిని మోసం చేసిన కేసులో నిందితురాలు నిడిగుంట అరుణ కస్టడీ కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ గురువారం విజయవాడలోని కోర్టులో విచారణకు వచ్చింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని డిఫెన్స్ న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిడిగుంట అరుణపై గతనెల 13న సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. నెల్లూరు కేంద్రగారంలో నిందితురాలు ఉండగా మరింత సమాచారం నిమిత్తం నాలుగు రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ సూర్యారావుపేట పోలీసులు ఒకటో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 4న పిటిషన్ దాఖలు చేశారు. గురువారం విచారణకు రాగా కౌంటర్ దాఖలకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

కాళ్లూచేతులు కట్టేసి.. సంపులో పడేసి

రేణిగుంటలో వ్యక్తి దారుణ హత్య

విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు. చిత్రంలో సీఐ జయచంద్ర, ఎస్సై సుధాకర్

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట పంచాయతీలోని లక్ష్మీ నివాసం ప్రాంతంలో అసంపూర్తి అపార్ట్‌మెంట్ నుంచి ఒకటే దుర్వాసన. సంపులో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు గాజులమండ్యం పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులే విస్తుపోయేలా హత్యోదంతం వెలుగుచూసింది.

■ రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, గాజులమండ్యం ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతదేహంపై చుట్టిన కవర్‌ను తొలగించడంతో యువకుడి కాళ్లు, చేతులు కట్టి, నోటికి గుడ్డ చుట్టి అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు తెలిసింది. మృతుడి వయసు 40 ఏళ్లు ఉంటుందని, ఎటువంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాల సేకరణ చేపట్టారు. మూడు బృందాలతో విచారణ చేపట్టామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. పథకం ప్రకారం దురుద్దేశపూర్వకంగా జరిగిన హత్యగా భావిస్తున్నామని, సాంకేతిక ఆధారాలతో కేసును త్వరలోనే ఛేదించి హంతకులను అదుపులోకి తీసుకుంటామని వివరించారు. మృతుడి వివరాలు, హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఎస్సై సుధాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

తెలుగు అకాడమీ

తిరుపతి కేంద్రంగా కాగితాల్లోనే కార్యకలాపాలు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి రాష్ట్రస్థాయి ప్రభుత్వ సంస్థ కేటాయించాలని నిర్ణయించారు. తిరుపతి కేంద్రంగా ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీని తిరుపతికి 2020 జూన్ 16న నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధి బాధ్యతల్ని తెలుగు అకాడమీకి అప్పగిస్తూ తిరుపతిలో తెలుగు, సంస్కృత అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతర్గత సమస్యలతో అకాడమీ ఏర్పాటులో జాప్యం చోటు చేసుకోగా.. 2022 జూన్ 1 ఎట్టకేలకు తిరుపతిలోని తుమ్మలగుంట మార్గంలో తితిదే గోశాలకు చెందిన భవనంలో ప్రారంభమైంది. వైకాపా ప్రభుత్వ పాలనలో అకాడమీని విజయవాడ నుంచి తరలింపు ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదు. దీంతో తిరుపతిలో అకాడమీ కాగితాలకే పరిమితమైంది.

ఉద్యోగులు విజయవాడలో..

అకాడమీని అధికారికంగా తిరుపతిలో ఏర్పాటు చేసినప్పటికీ అనధికారికంగా ఇప్పటికీ విజయవాడ నుంచే కార్యకలాపాలు జరుగుతున్నాయి.

స్థలాన్వేషణతో సరి

విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ఛైర్‌పర్సన్‌గా లక్ష్మీపార్వతిని గత ప్రభుత్వం నియమించగా ఆమె అకాడమీ భవన నిర్మాణ స్థలాన్వేషణకే పరిమితమయ్యారు.

వారు తిరుపతి వస్తే ఒట్టు

తెలుగు అకాడమీ కార్యాలయ నిర్వహణ కోసం కేటాయించిన రీసెర్చ్, సేల్స్, పరిపాలనాధికారులతో సహా 14 మంది ఉద్యోగులు తిరుపతిలోని కార్యాలయంలో ఇప్పటి వరకు అడుగు పెట్టిన దాఖలాలు లేవు.

అక్కడి నుంచి అటే..

విజయవాడలో పుస్తకాలను ముద్రించి వాటిని అక్కడి నుంచే రాష్ట్రంలోని అనంతపురం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు ప్రాంతీయ కేంద్రాలకు చేరవేసి విక్రయాలు సాగిస్తున్నారు. తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్‌గా నియమితులైన ఆర్.డి.విల్సన్ సైతం తిరుపతిలోని అకాడమీ ప్రధాన కార్యాలయాన్ని కన్నెత్తి చూడలేదు.

ఇంటర్ పాఠ్యపుస్తకాలకే పరిమితం

ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఇంటర్, డిగ్రీ, పీజీ, డీఎడ్, బీఎడ్, ఆధునిక తెలుగుబోధన, ఎంసెట్ పుస్తకాలతో పాటు వివిధ అనువాదాలు, మోనోగ్రాఫులు, జనరంజక గ్రంథాలు, వ్యాసావళి, పోటీ పరీక్షల పుస్తకాలతో పాటు నిఘంటువులు, పరిపాలన న్యాయ పదకోశం వంటి 158కి పైగా ప్రచురణలు ముద్రించేది. ప్రస్తుతం కేవలం ఇంటర్, డీఎడ్, బీఎడ్, పాఠ్యపుస్తకాలు, పరిమిత సంఖ్యలో టెట్, డీఎస్సీ స్టడీ మెటీరియల్ మాత్రమే ముద్రించి సరఫరా చేస్తోంది.

● ప్రస్తుతం తిరుపతి ప్రాంతీయ కేంద్రం తరహాలో పనిచేసే అసిస్టెంట్ మేనేజర్, పొరుగుసేవల విధానంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్, ముగ్గురు సహాయకులే తిరుపతి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

భాషాభిమానుల ఆకాంక్షలివీ..

ఉమ్మడి రాష్ట్రంలో ఏటా రూ.250 కోట్లకు పైగా లావాదేవీలు జరిగే తెలుగు అకాడమీ, ప్రస్తుతం రూ.15 కోట్లకు మించలేదని అంటున్నారు. త్వరలో పాఠశాలల పాఠ్యపుస్తకాలు, డిగ్రీ, పోటీ పరీక్షల పుస్తకాలు, సివిల్స్‌కు సిద్ధం అవుతున్న వారికి అకాడమీ పుస్తకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో తెలుగు, సంస్కృత అకాడమీ వ్యవహారంపై స్పష్టతను భాషాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

టిక్ టిక్‌మని 30 ఏళ్లైంది

1975లో సర్పంచి పెసల గురప్పశెట్టి పాలకవర్గం, అధికారులు నాయుడుపేట నాలుగు రోడ్ల కూడలిలో గడియారం స్తంభం కట్టించారు. సమయం తెలిసేలా గడియారంతో పాటు కార్మికులు, ప్రజల పనులకు అనువుగా సైరన్ అమర్చారు. రోజూ తెల్లవారుజామున 5 గంటలకు, ఉదయం 8, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 5, రాత్రి 8 గంటలకు సైరన్ మోగేది. చుట్టుపక్కల 10 కి.మీ పైగానే వినిపించేది. కూలీలు గడియారం వద్దకు చేరుకుని సైరన్ శబ్దంతో పనులకు వెళ్లేవారు. ఇంతటి వైభవమున్న గడియారం, సైరన్ సరిగ్గా 30 ఏళ్ల క్రితం మధ్యాహ్నం 12 గంటలకు ఆగాయి. అప్పటి నుంచి ఇలా నిరుపయోగంగా మారింది. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

ఐఐటీ కూడళ్లు.. ఆహ్లాదకర లోగిళ్లు

ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు ఆహ్లాదకరంగా కనువిందు చేస్తున్నాయి. 500 ఎకరాల విస్తీర్ణంలో భవన సముదాయాలు ఉండటంతో వాటిని అనుసంధానం చేస్తూ నిర్మించిన కూడళ్లు ఆకట్టుకుంటున్నాయి. దక్షిణ, ఉత్తర ప్రాంగణాలకు మధ్యలో డైరెక్టర్, ఆచార్యుల నివాస సముదాయం, వ్యాయామశాలలు, తరగతి గదులు, వసతిగృహాలు ఉండటంతో ఇలా అందమైన రహదారులు ఏర్పాటు చేశారు. రోడ్లుకు ఇరువైపులా, కూడలి వివిధ రకాల డిజైన్లు, పచ్చదనంతో ఐఐటీ ఆనంద నిలయంగా దర్శనమిస్తోంది. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

మేనకూరుకు సౌరభం

✷ ఫలకాల పరిశ్రమ పనులు కొలిక్కి ✷ జూన్ నాటికి ఉత్పత్తుల ప్రారంభం

కంపెనీ	ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్
తయారీ	సౌర ఫలకాలు
పెట్టుబడులు	రూ.17,343 కోట్లు
కేటాయించిన భూమి	260 ఎకరాలు
ఉద్యోగ, ఉపాధి	2200 మందికి

నాయుడుపేట, న్యూస్‌టుడే: మేనకూరు పారిశ్రామికవాడలో ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ చేపడుతున్న సౌర ఫలకాల తయారీ పరిశ్రమ పనులు కొలిక్కొచ్చాయి. ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ప్రీమియర్ ఎనర్జీ ఇక్కడ పరిశ్రమ ఏర్పాటుకు భారీ పెట్టుబడులు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 8 నెలల కాలంలో అవసరమైన భూములు కేటాయింపు, అనుమతులు జారీ చేసి ఒప్పందం చేసుకోవడంతో ఈ ప్రాంతంలో పరిశ్రమ నిర్మాణ పనులు చేపట్టింది.

జరుగుతున్న సౌర ఫలకాల తయారీ పరిశ్రమ పనులు

కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో..

సౌరశక్తి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సౌర ఫలకాలు దేశీయంగా తయారీ చేసుకునేందుకు ఈ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సహించింది. సోలార్ సెల్స్ మాడ్యూల్స్ తయారీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీకి అవసరమైన 5ఎన్ గ్రేడ్ నైట్రోజన్, గ్యాస్, 6ఎన్ గ్రేడ్ అల్ట్రా గ్రేడ్ అల్ట్రా-హై ప్యూరిటీ గ్యాస్ ఆక్సిజన్ అదనపు ద్రవ ఉత్పత్తుల సరఫరాకు కూడా ఇటీవల ఒప్పందం చేసుంది వీటికి అనుబంధంగా క్రయోజనిక్, ఎయిర్ సెపరేషన్ యూనిట్‌ను కూడా మేనకూరులో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

పెరగనున్న ఉపాధి

ఈ పరిశ్రమ ద్వారా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ మోకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో డిప్లొమా, బీటెక్ కోర్సులు పూర్తి చేసిన యువతకు మేనకూరు కేంద్రంగా ఉపాధి కలిగే అవకాశాలున్నాయి. నైపుణ్యం కలిగిన యువతకు వేల సంఖ్యలో ఉద్యోగాలు రానున్నాయి.

అరణియార్‌కు జలకళ

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: అరణియార్ జలాశయ నీటిమట్టం గురువారం సాయంత్రానికి 29.5 అడుగులకు చేరినట్లు డీఈ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మొంథా తుపాను సమయంలో నీటిమట్టాన్ని 29 అడుగులకు దిగువన నిలకడగా ఉంచామన్నారు. జలాశయంలో 31 అడుగుల మేర నీటిని నిల్వ చేసే అవకాశం ఉన్నా.. 30 అడుగుల మేర నీరు నిల్వ ఉంచేందుకు ఎప్పటికప్పుడు వరదను దిగువకు పంపుతున్నారు.

వాకాడు బ్యారేజీకి వరద.. రెండు గేట్లు ఎత్తివేత

వాకాడు, న్యూస్‌టుడే: వర్షాలకు వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి వరద చేరుతుండటంతో గురువారం 2 గేట్లు ఎత్తి 2500 క్యూసెక్కుల నీటిని వదిలారు. ప్రస్తుతం 9 మీటర్ల ఎత్తులో నీటిమట్టం ఉంచుతున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

స్కూల్‌గేమ్స్ బ్యాడ్మింటన్ జట్లకు ఎంపిక

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాష్ట్ర జట్టు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీశ్రీనివాస సముదాయంలో రెండురోజుల పాటు జరిగిన అండర్-17 స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి కిషోర్ తెలిపారు. ఎస్.హేమంత్ (పశ్చిమగోదావరి), జి.సాయి వేదవ్యాస్‌వర్మ (అన్నమయ్య), వి.హరికృష్ణ (కాకినాడ), బి.అభిషేక్, వై.గౌతమ్ కుమార్ (అంబేడ్కర్ కోనసీమ), డి.తేజస్విని, ఐ.తన్వి, కే.తనుజ, ఆర్.యశ్విత సాయి (కృష్ణ), సుష్మారెడ్డి (నెల్లూరు) ఎంపికైన వారిలో ఉన్నారు.

10న విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

చిత్తూరు విద్య: సీపీ బ్రౌన్ జయంతి పురస్కరించుకుని ఈ నెల 10న విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నామని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు తెలిపారు. 'సీపీ బ్రౌన్-తెలుగు భాషా సేవ' అంశంపై పలమనేరులోని కళామందిరంలో పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఇనాం డీటీ పోస్టు తిరుపతికి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఇనాం డిప్యూటీ తహసీల్దార్ పోస్టును పరిపాలనా సౌలభ్యం నిమిత్తం తిరుపతి జిల్లాకు మార్చినట్లు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

'ఆయనది అసమర్థ పాలన'

తిరుపతి(జీవకోన): తితిదే ఛైర్మన్‌గా బి.ఆర్.నాయుడు ఏడాదిలో చేసింది ఏమీలేదని, ఆయనది అసమర్థ పాలన అని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. తిరుపతిలో గురువారం ఆయన మాట్లాడారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం వీఐపీ బ్రేక్‌లో ఏపీ మాజీ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, తెలంగాణ హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దర్శించుకున్నారు.

అడ్డదారులే ఆనందం.. అక్రమాలు అనంతం

వివాదాలకు కేంద్రంగా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, రేణిగుంట: రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం.. రాష్ట్రంలోనే వివాదాస్పద కేంద్రం. రిజిస్ట్రేషన్ల శాఖలో నిజాయతీగా ఉండే వ్యక్తులు ఇక్కడకు రావడానికి ఇష్టపడరు. ఎంత ఖర్చుచేసైనా వస్తామని అవినీతిపరులు పట్టుబడతారు. . అనుకున్నది సాధించి పోస్టింగ్ తెచ్చుకుంటారు. ఆవెంటనే ప్రతి రిజిస్ట్రేషన్‌కు ధర నిర్ణయించి దళారులైన దస్తావేజు లేఖరుల నుంచి డబ్బులు వసూలు చేస్తారు. సాయంత్రమైతే ఆ మొత్తంతో ఇంటిబాట పడతారు. ప్రజల సౌలభ్యం కోసం తీసుకొచ్చిన 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్ వ్యవస్థను సైతం ఇక్కడి సబ్‌రిజిస్ట్రార్లు భ్రష్టుపట్టించారు. తిరుపతి నగరంలో కలిసిపోయిన తిరుచానూరు, మంగళంలోని వివాదాస్పద భూములనూ రిజిస్ట్రేషన్ చేసి ప్రైవేటు వ్యక్తులకు హక్కులు కట్టబెట్టడంలో రేణిగుంటలోని అధికారులు, సిబ్బంది ఆరితేరిపోయారు. ఈ ఏడాది సబ్‌రిజిస్ట్రార్‌గా ఆనందరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యాలయంలో వివాదాలు మరింత ముదిరాయి. దళారులకు కాసుల వర్షం కురుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే రెండురోజులుగా ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.

కార్యాలయం ప్రధాన తలుపులు వేసి సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

నాయకులూ అదే తరహాలో

ఏటా ప్రభుత్వ ఖజానాకు రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి రూ.160 కోట్ల ఆదాయం వస్తోంది. దాదాపు ఇంతే మొత్తంలో రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వ్యక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు ఇంతలా బరితెగించడానికి ఒకరకంగా అధికార పార్టీ నాయకులూ కారణమేనని చెప్పవచ్చు. గత పాలన తరహాలోనే ఇదే జరుగుతోంది. పోస్టింగ్ కావాలంటే నేతలకు రూ.లక్షల్లో ముట్టజెబుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అనధికార వ్యక్తులు, దళారులతో నిండి

తాజాగా రెండురోజులపాటు జరిగిన తనిఖీల్లో నిషేధిత భూములనూ రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ అంకణం స్థలం రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం రూ.2వేలు ఇవ్వాల్సిందే. కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్‌కు పరిమితం అవుతుండగా మిగిలిన తంతు మొత్తం లేఖరులే పూర్తిచేస్తున్నారు. కార్యాలయ పరిధిలో వారిని ఉండనివ్వవద్దన్న ఆదేశాలకు భిన్నంగా ఇక్కడ వ్యవహరిస్తున్నారు.

రెండో రోజూ అనిశా సోదాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (అనిశా) దాడులు రెండో రోజు కూడా కొనసాగాయి. బుధవారం అర్ధరాత్రి రెండు గంటలకు ఇక్కడ సోదరులు నిర్వహించిన అధికారులు తర్వాత కార్యాలయానికి తాళాలు వేసి కొంతమంది సిబ్బందిని ఇక్కడే కాపలా ఉంచారు. తిరిగి గురువారం ఉదయం నుంచి ఇక్కడ అనిశా అధికారులు తమ సిబ్బందితో సోదాలు నిర్వహించారు. వివాదాస్పదంగా మారిన పలు డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కొందరు బాధితుల నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేసుకున్నట్లు సమాచారం.

రిజిస్ట్రేషన్లు ఎలా చేశారు?

వివాదాస్పద డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడానికి కారణమైన డాక్యుమెంట్ రైటర్లను ఇక్కడికి పిలిపించి ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేయించారని కూడా ఆరా తీశారు. దీంతోపాటు ఎనీ వేర్ రిజిస్ట్రేషన్లపై ప్రధానంగా సోదాలు చేపట్టారు. ఇదిలా ఉండగా సబ్ రిజిస్ట్రార్ ఆనంద్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఇక్కడ డాక్యుమెంట్లు పరిశీలించే విశ్రాంత ఉద్యోగి, డాక్యుమెంట్ రైటర్లు పలువురిని పలు అంశాలపై విచారించారు. ఎవరూ సక్రమంగా సమాధానం చెప్పలేదని సమాచారం. కార్యాలయంలో లెక్క తేలని రూ.6 వేల నగదు దొరికినట్లు తెలిసింది. ఇక్కడ సేకరించిన రికార్డులను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, వారు మీడియాకు వివరాలు వెల్లడిస్తారని చెప్పారు.

లైట్ మోటారు వెహికల్ డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థలో పురుషులు, మహిళలకు 'లైట్ మోటారు వెహికల్ కార్ డ్రైవింగ్'పై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, భోజనం, బస ఏర్పాట్లు సంస్థ ఉచితంగా కల్పిస్తోందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదో తరగతి చదివి 19-50 సంవత్సరాల లోపువారు అర్హులన్నారు. వివరాలకు 79896 80587, 94949 51289, 63071 17672లో సంప్రదించాలని కోరారు.

కల్తీ దీపాలు విక్రయిస్తే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ దర్శనార్థం వచ్చే భక్తులకు కల్తీ నేతి దీపాలు ఇచ్చి మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవంటూ ఆలయ భద్రతా సిబ్బంది దుకాణదారులకు సూచనలు చేశారు. కార్తిక మాసం సందర్భంగా కల్తీ నేతి దీపాలతో భక్తులను మోసాలకు గురిచేయడంపై 'నెయ్యి దీపం.. కల్తీ పాపం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఈవో బాపిరెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్‌వో సుదర్శన్‌రెడ్డి సూచనలతో భద్రతా సిబ్బంది గురువారం రంగుల గోపురం సమీపంలో దుకాణాలు తనిఖీ చేశారు. కల్తీ దీపాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అమరరాజ | ఎనర్జీ & మొబిలిటీ

AMARA RAJA Gotta be a better way

అమర రాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN: L31402AP1985PLC005305
రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట- కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 517520
కార్పొరేట్ ఆఫీసు: టెర్మినల్ ఎ, 1-18/1/AMR/NR, నానక్‌రామ్ గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032
ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com
వెబ్‌సైట్: www.amararajaeandm.com
ఫోన్: 91 (40) 23139000, ఫ్యాక్స్: 91 (40) 23139001

మధ్యంతర డివిడెండ్ కొరకు రికార్డు డేట్ ప్రకటన

కంపెనీల చట్టం 2013 సెక్షను 91 మరియు దాని కింద గల నిబంధనలు మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 42 ప్రకారం నోటీసు ఇవ్వబడేదేమంటే, నవంబరు 6 2025న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ జరిపిన తమ సమావేశంలో, ఆర్థిక సంవత్సరం 2025-26 కొరకు ఈక్విటీ షేర్ ఒక్కింటికి రూ5.40 (540%) మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు. సదరు మధ్యంతర డివిడెండ్‌ను స్వీకరించుటకు అర్హులైన వాటాదారులను నిర్ణయించుటకు అనగా రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్ ఆఫ్ కంపెనీలో తమ పేర్లున్న వారు లేదా వాటాల లబ్ధిదారు యజమానులుగా డిపాజిటరీస్ రికార్డులలో చేర్చుటకు రికార్డు తేది గురువారం, నవంబర్ 13, 2025.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

హైదరాబాద్ — సం/- వికాస్ సభర్వాల్
నవంబరు 6, 2025. — కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెండ్-లీగల్.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN: L31402AP1985PLC005305
నమోదిత కార్యాలయం: రేణిగుంట – కడప రోడ్, కరకంబాడి, తిరుపతి– 517520, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 91 (877) 2265000, ఫ్యాక్స్: 91 (877) 2285600.
ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com వెబ్‌సైట్: www.amararajaeandm.com

AMARA RAJA Gotta be a better way

30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధవార్షిక కాలానికి స్వతంత్ర మరియు ఏకీకృత ఫలితాల నివేదిక నుండి సంగ్రహం రూ.కోట్లలో

వివరాలు	స్వతంత్ర ఫలితాలు						ఏకీకృత ఫలితాలు					
	ఈ తేదీలతో ముగిసిన త్రైమాసిక కాలం			ఈ తేదీలతో ముగిసిన అర్ధ వార్షిక కాలం		ఈ తేదీలతో ముగిసిన వార్షిక కాలం	ఈ తేదీతో ముగిసిన త్రైమాసిక కాలం			ఈ తేదీలతో ముగిసిన అర్ధ వార్షిక కాలం		ఈ తేదీలతో ముగిసిన వార్షిక కాలం
	30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.09.2024	31.03.2025	30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.09.2024	31.03.2025
	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ అయినవి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ కానివి	ఆడిట్ అయినవి
కార్యకలాపాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం	3,388.18	3,349.92	3,135.83	6,738.10	6,267.02	12,404.89	3,467.02	3,401.08	3,250.73	6,868.10	6,513.78	12,846.32
సదరు వ్యవధికి నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	283.76	261.01	323.97	544.77	652.63	1,188.08	243.03	228.92	317.07	471.95	651.78	1,162.10
పన్నుకు ముందు వ్యవధికి నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత)	405.55	261.01	323.97	666.56	652.63	1,299.15	364.82	228.92	317.07	593.74	651.78	1,273.17
పన్ను తర్వాత వ్యవధికి నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత)	302.40	194.01	240.71	496.41	485.26	963.90	276.49	164.80	235.61	441.29	484.73	944.67
సదరు వ్యవధికి మొత్తము సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత లాభంతోపాటు మరియు పన్ను తర్వాత ఇతర సమగ్ర ఆదాయం)	305.14	193.37	260.76	498.51	561.37	799.97	279.10	164.16	255.25	443.26	560.44	780.75
చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ. 1/- ఒక్కింటికి)	18.30	18.30	17.08	18.30	17.08	18.30	18.30	18.30	17.08	18.30	17.08	18.30
గత సంవత్సరం ఆడిట్ చేసిన ఆస్తి అప్పులపట్టీలో చూపిన విధంగా రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు మినహా)	-	-	-	-	-	7,359.97	-	-	-	-	-	7,370.83
ప్రతి వాటాకు వచ్చిన ఆర్జనలు (రూ. 1/- ఒక్కింటికి) (సదరు కాలానికి -వార్షీకరించబడలేదు) -బేసిక్ /డైల్యూటెడ్	16.52	10.60	13.15	27.12	26.51	52.66	15.11	9.00	12.87	24.11	26.48	51.61

గమనిక: 1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజిలకు దాఖలు చేసిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల నివేదిక సంగ్రహమే పైన పేర్కొనబడినది. త్రైమాసిక/అర్ధ వార్షిక ఆర్థిక ఫలితాల మరియు ఆపై నోట్స్ యొక్క సమగ్ర నమూనా స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్స్ (www.nseindia.com మరియు www.bseindia.com) నందు మరియు కంపెనీ వెబ్‌సైట్ అనగా www.amararajaeandm.com నందు లభ్యమగును.
2. 06 నవంబర్ 2025న జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 42 మరియు అందులో రూపొందించబడిన నిబంధనలు మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91ని అనుగుణంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ వాటా ఒక్కింటికి రూ.5.40/- (540%) మధ్యంతర డివిడెండ్‌ను సిఫారసు చేశారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు మధ్యంతర డివిడెండ్‌ను అందుకొనుటకు హక్కుగల వాటాదార్లను నిర్ణయించుటకు రికార్డు తేది గురువారము, 13 నవంబర్ 2025.
3. ఇప్పటికీ తమ ఇమెయిల్ చిరునామా రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోని కంపెనీ వాటాదారులు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో వారి ఇమెయిల్ చిరునామాను రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవల్సిందిగా లేదా రిజిస్ట్రేషన్ / అప్‌డేషన్ కొరకు వారి ఫోలియో నెం./ DPID CL ID మరియు చెల్లుబాటులో ఉన్న ఇమెయిల్ చిరునామాతోపాటు investor@cameoindia.com లేదా investorservices@amararaja.comకు తమ సమ్మతిని పంపవల్సిందిగా విజ్ఞప్తి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06 నవంబర్ 2025

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
సం/– జయదేవ్ గల్లా
DIN: 00143610
ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ & CEO

'అభివృద్ధి చెందింది ప్రజలు కాదు.. రోజా కుటుంబం'

వడమాలపేట, న్యూస్‌టుడే: నగరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా రోజా చేసిందేమీ లేదని, ఆమె కుటుంబం మాత్రం పదేళ్లలో బాగా అభివృద్ధి చెందారని వడమాలపేట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వడమాలపేట చాలా ప్రశాంతమైన మండలమని, ఇక్కడి ప్రజలు రోజాను రెండుసార్లు మంచి మెజార్టీతో గెలిపించారన్నారు. రోజా పదేళ్లలో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. పార్టీ కార్యకర్తలు అనారోగ్యం పాలైతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చే డబ్బుల్లో 10శాతం కమీషన్ తీసుకొన్న చరిత్ర ఆమె కుటుంబానిదని విమర్శించారు.

శ్రీసిటీ ఉత్పత్తులపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్నికి వివరిస్తున్న ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

శ్రీసిటీని సందర్శించిన ఎన్నికల సంఘం కమిషనర్

వరదయ్యపాలెం: రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్ని.. తన భర్త కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాశ్ సాహ్నితో కలిసి గురువారం శ్రీసిటీని సందర్శించారు. ఎండీ రవీంద్ర సన్నారెడ్డి వీరికి శ్రీసిటీ విశేషాలను వివరించారు. గతంలో కేంద్ర కార్యదర్శిగా అజయ్ ప్రకాశ్ సాహ్ని శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతికి అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నందు 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory వారికి మార్కెట్ చేయుటకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు డీలర్స్ కావలెను. సంప్ర: 93918 21488, 91580 80444.

తిరుపతి- చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర 9505502346.

రంగంపేట, మోహన్‌బాబు కాలేజ్ ఎదురుగా, తిరుపతి మదనపల్లి హైవేకి 15 అ॥. దూరంలో 66 అంకణాల ప్లాట్ కలదు. వివరాలకు సం॥. 8008685569.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

నేడు వినతుల స్వీకరణ

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నగరంలోని తన నివాసంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. అర్జీదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

23న వార్షిక సర్వసభ్య సమావేశం

తిరుపతి(భవానీనగర్‌), న్యూస్‌టుడే: ఈ నెల 23న తిరుపతి కురుబగిర్ అభ్యుదయ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని స్థానిక కేటీ రోడ్డులోని ఓ ప్రైవేట్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సీతాపతి తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఘాట్ రోడ్లలో నిబంధనలు పాటించాలి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల ఘాట్ రోడ్లలో ట్యాక్సీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణికుల రక్షణ, ట్రాఫిక్ నిబంధనల అమలుపై వారికి స్థానిక ఆస్థాన మండపంలో అవగాహన కల్పించారు. ఘాట్‌రోడ్లలో ఓవర్‌టేకింగ్ చేయరాదని, యజమానులు డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారికే వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నాని

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా నాయకులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని భారీ ఎత్తున భూములు ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు.

నరసింహారెడ్డి మృతి బాధాకరం: ఎమ్మెల్యే

చంద్రగిరి: గంగుడుపల్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు బి.వాసు తండ్రి బండి నరసింహారెడ్డి(76) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే నాని స్థానిక నాయకులతో కలిసి గురువారం మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రణాళికతోనే పదిలో మెరుగైన ఫలితాలు

పాకాల: సరైన ప్రణాళికతోనే పదోతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో బాబ్జీ పేర్కొన్నారు. దామలచెరువు, మొగరాల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు.

రూర్బన్ రూపు

గ్రేడ్ మారనున్న పంచాయతీలు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పదిహేను మేజర్ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా ప్రకటించింది. ఒకప్పటి ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ నుంచి విభజింపబడి కొత్త పంచాయతీలుగా మారిన మంగళం, తిరుమలనగర్, రణధీర్‌పురం, సప్తగిరికాలనీ పంచాయతీల్లో ఐదోదైన న్యూ మంగళం పంచాయతీని ప్రభుత్వం రూర్బన్ పంచాయతీగా ఎంపిక చేసింది.

ఆదాయంలో ముందుంటంతో..

శెట్టిపల్లె పంచాయతీని నగరపాలక సంస్థలోకి విలీనం చేశాక, అందులోని చెన్నాయగుంట, మంగళం గ్రామం, మిట్టగాంధీపురం, మిట్టగాంధీపురం హరిజనవాడలను కలిపి న్యూమంగళం పంచాయతీగా ఏర్పాటు చేశారు. నిజానికి 2011 జనాబా లెక్కల ప్రకారం ఈ పంచాయతీలో జనాభా కేవలం 1500 మంది మాత్రమే. అయితే ఆదాయం పరంగా రూ.1.25 కోట్లతో నాలుగు పంచాయతీల కంటే ముందువరసలో ఉంది. దీంతో ఈ పంచాయతీకి ప్రత్యేక గుర్తింపు దక్కింది.

అందరిదృష్టి ఆ నాలుగింటిపైనే

పాలనా సౌలభ్యం పేరుతో ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ నుంచి కొత్తగా ఏర్పాటు చేసిన మంగళం, తిరుమలనగర్, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం పంచాయతీలపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. జనాభా పరంగా గ్రేడ్-1 కిందకు వస్తున్నా, ఆదాయం పరంగా మాత్రం గ్రేడ్-4 పరిధిలో ఉన్నాయి. విభజన అనంతరం నాలుగు పంచాయతీలను గేడ్-4ఏ కిందకు చేర్చారు. కొత్త నిర్ణయం ప్రకారం గ్రేడ్ 4, 5లను రద్దు చేసి, గ్రేడ్-1, 2, 3ల్లో చేర్చాల్సి ఉంటుంది. గ్రేడ్-4ఏగా ఉన్న 4 పంచాయతీలను విలీనం చేసి గ్రేడ్-1 కిందకు తీసుకుని వస్తారా, లేక రెండింటిని కలిపి ఒక పంచాయతీగా చేసి మిగిలిన గ్రేడ్ల కిందకు తీసుకుని వస్తారా అన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఆదాయ పరంగా తక్కువగా ఉన్న పంచాయతీలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది.

పాకాల పంచాయతీ జనాభా	10,398 మంది	ఏటా ఆదాయం	50 లక్షలకు పైగా
దామలచెరువులో	10,344 మంది	ఏటా ఆదాయం	రూ.25-30 లక్షలు

న్యూమంగళం పంచాయతీ కార్యాలయం

పాకాల, దామలచెరువు కూడా..

పాకాల, న్యూస్‌టుడే: పాకాల, దామలచెరువు మేజర్ పంచాయతీలు ఇకపై రూర్బన్ పంచాయతీలుగా మారనున్నాయి. ఇప్పుడున్నట్లే పాకాల టౌన్‌తో పాటు భారతంమిట్ట, రైల్వే జంక్షన్ పరాసరాల్లోని కాలనీలు పంచాయతీలో అంతర్భాగంగా ఉంటాయి. దామలచెరువులో సుమారు 50 పల్లెలు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నాయి. గ్రేడ్-1 కేటగిరీలోని మొగరాల పంచాయతీని సైతం రూర్బన్ పంచాయతీగా ఏర్పాటు చేసే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీలోని 29 గ్రామాల పరిధిలో 5 వేలకు పైగా జనాభా ఉన్నారు. కొన్ని పంచాయతీల్లో కోర్టు వివాదాల కారణంగా ప్రక్షాళనకు అవరోధాలు కొనసాగుతున్నాయి.

ఎస్ఎంసీ కూడలిలో వాలిన స్తంభం

తిరుమలలోని ఎస్ఎంసీ కూడలిలో ప్రమాదం పొంచి ఉంది. భక్తులు నిత్యం సంచరించే ప్రాంతంలో కాంక్రీట్ దిమ్మె పగుళ్లు ఇచ్చి స్తంభం ఓవైపు ఒరిగింది. విద్యుత్ శాఖ అధికారులు దిమ్మెను పునఃనిర్మించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

విద్యార్థులతో హెచ్ఎం సంధ్యారాణి తదితరులు

చిత్రలేఖనంలో బంగారు పతకాలు

తిరుపతి (జీవకోన, విద్య), న్యూస్‌టుడే: పుణెలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ ఆధ్వర్యంలో సెప్టెంబరులో నిర్వహించిన అంతర్జాతీయ చిత్రలేఖన పోటీల్లో సత్యనారాయణపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు హెచ్ఎం డి.సంధ్యారాణి తెలిపారు. గురువారం విద్యార్థులు ఆర్.సహీనా, వి.జ్యోతిప్రియ, బి.జ్ఞానప్రకాష్‌నాయక్, ఎం.స్పందన, పొందూరు నవ్యను అభినందించారు. ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసులు, అశోక్, విద్యాలత పాల్గొన్నారు.

చేతిబోరుకు మరమ్మతు

స్పందనకు వందనం

తిరుపతి (గ్రామీణం),న్యూస్‌టుడే: చిగురువాడ దిగువపల్లె వద్ద ఉన్న చేతిబోరు మరమ్మతుకు గురికావడంతో 'ఈనాడు' 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త వెలువడింది. స్పందించిన ఇన్‌ఛార్జి ఎంపీడీవో దయాసాగర్ సిబ్బందిని పంపించి చేతిబోరు మరమ్మతు చేయించారు.

స్థానికులకు అవకాశం కల్పించండి

తిరుపతి(భవానీనగర్): తితిదే వేద పండితుల కోసం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని.. తితిదే విద్యాసంస్థల ద్వారా పట్టా పొంది, స్థానికంగా ఉన్నవారికి అవకాశాలు కల్పించాలని తిరుపతి బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ తితిదేకి విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. స్థానికేతరులకు అవకాశాలు కల్పిస్తే వారి స్వస్థలాలకు బదిలీ చేయించుకొని వెళ్లే అవకాశాలు ఉన్నాయని, వీటన్నింటినీ తితిదే పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మహిళా వర్సిటీ ఉద్యోగినికి డాక్టరేట్

నీరజ

తిరుపతి(మహిళా వర్సిటీ) : మహిళా వర్సిటీలోని కంప్యూటర్ సెంటర్‌లో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగిని నీరజకు డాక్టరేట్ లభించింది. ద్రవిడ వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'ఇంపాక్ట్ ఆన్ సెక్యూరిటీస్ ఇన్ డిజిటల్ లైఫ్' అనే అంశంపై ఆచార్య ఆర్.జె.రమాశ్రీ మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథం సమర్పించారు.

దీపం.. లింగ రూపం

కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని లక్కీస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన వైభవంగా జరిగింది. భక్తులు అగ్నిజ్వాలలతో చేసిన దీపోత్సవం, బిల్వదళాలతో జరిగిన లక్ష బిల్వార్చన, జ్వాలాతోరణ దర్శనాలు భగవంతుని అనుగ్రహాన్ని అందించేలా ఆధ్యాత్మికంగా నిండుగా సాగాయి. జాయింట్ మేనేజింగ్ ట్రస్టీలు త్రిపుర, మూర్తి, ఛైర్మన్ సాయిరాం పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, తిరుపతి (గాంధీరోడ్డు)**

శివపార్వతుల కల్యాణం

కార్తిక పౌర్ణమి, రుద్రపాదాల ముక్కోటి మహోత్సవంలో భాగంగా అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. **-న్యూస్‌టుడే, చంద్రగిరి**

శ్రీకాల భైరవస్వామి ఉత్సవాలు

రాయలచెరువు సమీపంలో గల శ్రీశక్తి పీఠంలో శ్రీకాలభైరవస్వామి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **-న్యూస్‌టుడే, రామచంద్రాపురం**

శ్రీవారి సారె ట్రయల్ రన్

తిరుచానూరు: తిరుపతి నుంచి తిరుచానూరుకు శ్రీవారి సారె ట్రయల్ రన్‌ను అధికారులు విజయవంతంగా నిర్వహించారు. ఏటా శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పంచమీతీర్థానికి తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారెను తిరుచానూరుకు ఏనుగులపై తీసుకురావడం ఆనవాయితీ.

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం

హిందూ రిలీజియస్ & ఛారిటబుల్ ఎండోమెంట్స్ శాఖ

నెం.KSC ACT.CR/01/24-25 తేది: 06.11.2025

స్పెషల్ ఆఫీసర్ వారి కార్యాలయం,
కర్ణాటక రాజ్య సత్రములు, తిరుమల
ఈమెయిల్: sokptirumala@gmail.com

పడితర మరియు నెయ్యి సరఫరా చేయుటకు కొటేషన్లు ఆహ్వానం

కర్ణాటక రాజ్యసత్రములు, తిరుమల మరియు తిరుచానూరు వారికి పడితర మరియు నెయ్యి దిగువ తెలిపిన వివరాల మేరకు సరఫరా చేయుటకు సీలు వేసిన కొటేషన్లు దిగువ సంతకందారుచే ఆహ్వానించడమైనది.

వ. నెం.	సరుకుల వివరము	పరిమాణం	యూనిట్
1.	సోనా మసూరి బియ్యం	320.00	కేజీలు
2.	పెసరపప్పు(పిడి1)	32.00	కేజీలు
3.	ఉద్దిపప్పు (మొత్తం)	8.00	కేజీలు
4.	రాతి ఉప్పు	20.00	కేజీలు
5.	చింతపండు	15.00	కేజీలు
6.	ఆవాలు	4.00	కేజీలు
7.	నల్ల మిరియాలు	1.50	కేజీలు
8.	పసుపు పొడి	0.70	కేజీలు
9.	జీలకర్ర (మొత్తం)	1.00	కేజీలు
10.	మెంతులు	0.70	కేజీలు
11.	జి.జి. నూనె	2.00	లీటర్లు
12.	మృదువైన సుపారి	2.50	కేజీలు
13.	బెల్లం	10.00	కేజీలు
14.	జీడిపప్పు(మొత్తం)	3.50	కేజీలు
15.	ఏలకులు	0.20	కేజీలు
16.	ఎల్.జి. ఇంగువ	6.00	ప్యాకెట్లు
17.	పచ్చ కర్పూరం	1.50	కేజీలు
18.	కర్పూరం 500 గ్రా.	3.00	ప్యాకెట్లు
19.	చక్కెర 1	3.00	కేజీలు
20.	పచ్చి శెనగపప్పు1	1.00	కేజీ
21.	డైమండ్ చక్కెర	2.00	కేజీలు
22.	ఎండు ద్రాక్ష	2.00	కేజీలు
23.	ఎండు కర్జూరం	0.50	కేజీలు
24.	బాదంపప్పు	2.00	కేజీలు
25.	వెన్న	3.00	కేజీలు
26.	నందిని /హెరిటేజ్ నెయ్యి	202	లీటర్లు

పైన తెలిపిన వ.నెం.1 నుండి 26 వరకు ఉన్న సరుకులు దిగువ చిరునామాకు సరఫరా చేయవలెను.
ప్రత్యేకాధికారి, కర్ణాటక రాజ్య సత్రములు, తిరుమల

వ. నెం.	సరుకుల వివరము	పరిమాణం	యూనిట్
1.	సోనా మసూరి బియ్యం	100.00	కేజీలు
2.	పెసరపప్పు(పిడి1)	2.75	కేజీలు
3.	ఉద్దిపప్పు (మొత్తం)	2.75	కేజీలు
4.	రాతి ఉప్పు	8.00	కేజీలు
5.	ఆవాలు	2.75	కేజీలు
6.	మెంతులు	0.10	కేజీలు
7.	నల్ల మిరియాలు	0.10	కేజీలు
8.	జీలకర్ర (మొత్తం)	0.10	కేజీలు
9.	బెల్లం	8.00	కేజీలు
10.	ఎల్.జి. ఇంగువ	1.00	ప్యాకెట్లు
11.	శొంఠి	0.70	కేజీలు
12.	ఎండు మిర్చి మొత్తం	0.13	కేజీలు
13.	నెయ్యి (నందిని బ్రాండ్‌మాత్రమే)	1.50	లీటర్లు
14.	ఏలకులు	0.07	కేజీలు
15.	జీడిపప్పు (మొత్తం)	0.75	కేజీలు

పైన తెలిపిన వ.నెం.1 నుండి 15 వరకు ఉన్న సరుకులు దిగువ చిరునామాకు సరఫరా చేయవలెను.
ప్రత్యేకాధికారి,
కర్ణాటక రాజ్య సత్రములు
తిరుచానూరు

నియమ నిబంధనలు:- 1) ఒక్కొక్క బిడ్డరు ఒక్క కొటేషన్‌ను మాత్రమే సమర్పించవలెను. 2)ఎవరైతే తక్కువ ధరకు కొటేషన్ ఇస్తారో ఆ కొనుగోలుదారుకు మాత్రమే కాంట్రాక్ట్ ఇవ్వబడును. **3)కొటేషన్ల సమర్పణకు ఆఖరు తేది: 22.11.2025** 4) సరుకు సరఫరా యొక్క కాలపరిమితి సరఫరా ఆర్డరు జారీచేసిన తేది నుండి ఏడాది కాలం అమలులో ఉంటుంది. 5)సరుకులకు సంబంధించిన మొత్తము సరుకు సరఫరా చేసిన మరియు వారి స్వీకరణ తరువాత 15 రోజులలోపు ఇవ్వబడును. 6) పైవి కాక కొనుగోలుదారుకు బిడ్డును స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు హక్కు కలదు.

ప్రత్యేకాధికారి, కర్ణాటక రాజ్య సత్రములు, తిరుమల

మహారాజశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో)
ఐ.ఎ.నెం.116/2023
ఓ.యస్.నెం.16 ఆఫ్ 2008
పిటీషనర్స్/వాదులు: శ్రీ ఆర్.రెడ్డిక్రిష్ణ మరియు ఇంకొకరు
వర్సెస్
రెస్పాండెంట్లు /ప్రతివాదులు: శ్రీ కె.లక్ష్మన్న మరియు వగైరాలు
30& 31వ రెస్పాండెంట్లకు పిటీషన్ నోటీసులు
30) ఎ.పెద్ద వెంగమ్మ భర్త ఎ.శ్రీరాములు, నివాసము: అవిలాల పంచాయతీ ముత్యాలరెడ్డి పల్లి పోస్ట్, తిరుపతి, తిరుపతి జిల్లా
పై పిటీషనర్స్/ వాదులు దాఖలు చేసిన పై దావాలో ఇంప్లీడ్ పిటీషన్ సందు మీ హాజరు నిమిత్తము **21-11-2025వ** తేదీన వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పైకోర్టులో **21.11.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** హాజరై మీ వాదనలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.
"BY ORDER OF COURT"
కె.సుధాకరరెడ్డి, న్యాయవాది, పీలేరు

IN THE COURT OF THE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: TIRUPATI
O.S. No.956 OF 2022
Sree Babu Dhanalakshmi Finance, Rep. by its Managing Partner, B.Ganesh, S/o Shanmuga Babu, Hindu, aged about 26 years ...Plaintiff
Vs.
T.Thulasamma & another ...Defendants
SUIT SUMMONS TO THE DEFENDANT No.1
To
1. T.Thulasamma, W/o T.Jayachandra Reddy, Working as Attendar, Pharmacology Department, S.V.Medical College, Employee No.1141278, Tirupati, Tirupati District.
Please take notice in the above suit, it is posted to 18.12.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 18.12.2025
M.VANI,
P.MURALIKRISHNA REDDY,
Advocates, Tirupati.

అంధుల శరణాలయంలో కేకు కోస్తున్న ఆర్.సి.మునికృష్ణ తదితరులు

ఏడాది పాలనలో మార్పు స్పష్టం

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: తితిదే ఛైర్మన్‌గా బి.ఆర్.నాయుడు ఏడాదిపాలనలో ఎన్నో మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చి తిరుమల ప్రతిష్ఠను కాపాడుతున్నారని నగరపాలక ఉపమేయర్ ఆర్.సి.మునికృష్ణ అన్నారు. శివజ్యోతినగర్‌లోని ప్రభుత్వ అంధుల శరణాలయంలో బి.ఆర్.నాయుడు ఏడాది పాలనను పురస్కరించుకుని కేకు కోసి, పండ్లు పంపిణీ చేశారు. ఊట్లసురేంద్రనాయుడు, ఎస్.వి.ఎమ్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో రక్తదాన శిబిరం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ డా.ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా గురువారం తిరుపతిలోని ఆ విద్యాసంస్థల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఏజీఎం బీవీ ప్రసాద్, సురేష్, డీన్లు పాల్గొన్నారు.

అస్టర్ నారాయణాద్రిలో అరుదైన శస్త్రచికిత్స

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

తిరుపతి(వైద్య విభాగం), న్యూస్‌టుడే: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళ (72)కు అధునాతన వైద్యపద్ధతుల్లో శస్త్రచికిత్స నిర్వహించి సంరక్షించినట్లు అస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుడు డా.సాయికృష్ణారెడ్డి, ఎండీ డా.సునంద కుమార్ రెడ్డి, సీవోవో డా.శ్రీధర్‌ముని పేర్కొన్నారు. గురువారం రోగితో కలసి వివరాలు వెల్లడించారు.

శుభ్రతతో వ్యాధుల నివారణ

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: చేతులు శుభ్రంగా ఉంటే.. సాధ్యమైనంత వరకు వ్యాధులు నివారించవచ్చని మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, 13 పీవోలు సుజాత, నీరజ పేర్కొన్నారు. మండలంలోని తుమ్మలగుంట ఉన్నత పాఠశాలలో గురువారం చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీవోలు మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన పద్ధతుల్లో చేతులు శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మంచి అలవాట్లు చిన్నప్పటి నుంచే అలవాటు కావాలని, తద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ప్రతిభ

ప్రతిభ చాటిన విద్యార్థినులతో ప్రిన్సిపల్ నారాయణమ్మ

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఎస్వీ వర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించిన అంతర కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీల్లో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారని ప్రిన్సిపల్ నారాయణమ్మ తెలిపారు. గురువారం విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు. హర్డిల్స్, లాంగ్ జంప్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రో, షాట్‌పుట్ పోటీల్లో పాల్గొని ఛాంపియన్‌షిప్‌తో పాటు నగదు బహుమతి అందుకున్నారని తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: తొండవాడ సర్కిల్ పరిధిలో గత నెల 29న వర్షంలో తడుస్తూ రోడ్డుపక్కన పడుకుని ఉన్న గుర్తు తెలియని వ్యక్తి(60)ని స్థానికులు 108లో రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన మృతిచెందాడు.

ద్విచక్ర వాహనాల ఢీ

చంద్రగిరి గ్రామీణ: నాగయ్యగారిపల్లి సమీపంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నగొట్టిగల్లు నుంచి మిట్టపాలెం వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తిరుపతి నుంచి పీలేరు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు.

'గత పాలకులు గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు'

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా హయాంలో అన్నపూర్ణలాంటి రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని, కూటమి ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంజాయి నిర్మూలనపై పటిష్ఠ చర్యలు చేపడుతోందని శాప్ ఛైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ దందా నడిపిస్తూ యువత భవిత నాశనం చేస్తున్న వైకాపా విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో కూర్చోబెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర యువతకు ఏమి సందేశం ఇస్తున్నారో చెప్పాలని ఆయన ఎద్దేవా చేశారు. కొట్టే హేమంత్, వెంకటేష్ నాయుడు, కుసుమ స్వరాజ్, తోట వాసు, శ్రీనుయాదవ్, రఫీ, లోకేష్ పాల్గొన్నారు.

వైద్యుల గొడవ

తిరుపతి (వైద్య విభాగం), న్యూస్‌టుడే: రుయా చర్మవ్యాధుల విభాగాధిపతి డా.శ్రీనివాసులుతో అపోలో వైద్యుడు డా.శ్రీనివాసులురెడ్డి గొడవకు దిగారు. నాలుగురోజులుగా జిల్లాలోని పలు వైద్య కళాశాలల పీజీ విద్యార్థుల పరీక్షలు స్థానిక ఎస్వీ వైద్య కళాశాలలో జరుగుతున్నాయి. తమ విద్యార్థులు పరీక్షలు ఎలా రాశారో తెలుసుకునేందుకు అపోలో వైద్య కళాశాల తరఫున ఎగ్జామినర్‌గా వచ్చిన డా.శ్రీనివాసులురెడ్డి యత్నించారు. ఈ విషయమై గురువారం ఉదయం రుయాలోని డాక్టర్ శ్రీనివాసులు ఛాంబర్ వద్ద ఎదురు చూసినా పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన ఆయన లోపలకు వెళ్లి గొడవపడ్డారు. సహచర వైద్యులు వారిని అక్కడి నుంచి పంపివేశారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ రవి ప్రభు, ఎంఎస్ రాధ విచారణకు ఆదేశించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన మేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సంకల్ప పూజలు అయ్యాక గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో విశేష అభిషేకాలు చేశారు.

బంగారు ఉడుపులతో మేధా దక్షిణామూర్తికి విశేష అలంకరణ

12న హుండీ లెక్కింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 12న స్వామి, అమ్మవార్ల హుండీలను లెక్కించనున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఆలయంలోని రూ.500 రాహు, కేతు పూజల అదనపు మండపంలో ఉదయం ఏడు గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) శ్రీకాళహస్తి: 80085 74555 నాగలాపురం: 98854 43308

శ్రీకాళహస్తి గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: వేలవేడులో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తుండటంతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. **- రాధాకృష్ణ, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. **- పద్మజ, ఈవోపీఆర్డీ**

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న బొజ్జల బృందమ్మ, తెదేపా నేతలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలో అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ గురువారం పంగూరు, చిందేపల్లి, సీతారాంపేట, ఇసుకతాగేలి, పాతవీరాపురం, గుడిమల్లంతో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించి పది మంది లబ్ధిదారులకు రూ.13,12,731 విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు నాగరాజు నాయుడు, చెంచయ్య నాయుడు, మహేష్‌రెడ్డి, రవినాయుడు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించాలని వినతి

హోంమంత్రికి స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు

నాగలాపురం, న్యూస్‌టుడే: హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలను పల్లికొండేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు గురువారం కలిశారు. పల్లికొండేశ్వరుని కార్తిక పౌర్ణమి ప్రసాదాలతో పాటు జ్ఞాపికలు అందించారు. ఆలయంలో దక్షిణం వైపు అరణియార్ కాలువను ఆనుకుని ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ జయచంద్రనాయుడు, ప్రధానార్చకులు కార్తికేశన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినులతో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

యోగా పోటీల్లో ప్రతిభ

తొట్టంబేడు: స్థానిక రాజీవ్‌నగర్ గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థులు యోగా పోటీల్లో జిల్లా స్థాయిలో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపల్ నాగేశ్వరరావుతో పాటు అధ్యాపకులు గురువారం అభినందించారు. బంగారుపాళెంలో నిర్వహించిన పోటీల్లో అండర్-17 విభాగంలో అమృత ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. అండర్-17 విభాగంలో రాజసాహితి, అమూల్య, సరస్వతిలు ద్వితీయ స్థానంలో నిలిచారు.

వణికిస్తున్న వరద భయం

● వెంటాడుతున్న రాయల చెరువు ఘటన
● లోతట్టు గ్రామాల ప్రజల ఆందోళన

జలకళతో ఊరందూరు గ్రామ చెరువు

శ్రీకాళహస్తి, వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వర్షాలు ప్రజానీకాన్ని వణికిస్తున్నాయి. మొంథా తుపాను నేపథ్యంలో జిల్లాలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఎక్కువ వర్షపాతం సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పరిధిలో నమోదు కావడంతో స్థానిక చెరువులు జలసిరితో కళకళలాడుతున్నాయి. సాగునీటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్న తరుణంలో కేవీబీపురం మండలంలోని రాయలచెరువు గండి గ్రామాన్ని అతలాకుతలం చేసిన నేపథ్యంలో చెరువులకు లోతట్టులో ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వైకాపా పాపాలే

వైకాపా అధికారంలోకి వచ్చాక చెరువుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. చెరువులకు గండ్లు పడినప్పుడు తాత్కాలిక పనులు చేసి చేతులు దులుపుకొంది. చెరువుల్లో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా చేపట్టడం, కట్టలను ఆనుకుని మట్టిని తీసేయడంతో వాటి పటిష్ఠత ప్రశ్నార్థకంగా మారింది.

పొంచి ఉన్న ప్రమాదం

సాధారణంగా ఆయా గ్రామాలకు సమీపంలో చెరువులు ఏర్పాటయ్యాయి. చెరువులోని నీటి నిల్వలు ఆయకట్టు రైతులందరూ ఉపయోగించుకునేలా అభివృద్ధి పరిచారు. అయితే కేవీబీపురం మండలంలోని ఒళ్లూరు సమీపంలోని రాయల చెరువుకు గండి పడటంతో నివాస గృహాలను వరద చుట్టుముట్టింది. మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. పలువురు గృహస్థులు ఆశ్రయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మండలాల వారీగా పెద్ద చెరువులను ఆనుకుని ఉన్న గ్రామాలు పరిశీలిస్తే..

- **శ్రీకాళహస్తి:** తొండమనాడు, బీవీపురం, ముచ్చివోలు ● **ఏర్పేడు:** మేర్లపాక, మన్నసముద్రం, పంగూరు, చింతలపాళెం, చెల్లూరు
- **తొట్టంబేడు:** ఎగువ, దిగువ కొణతనేరి, చిన్న కనపర్తి, రాంబట్లపల్లి, కాసరం, పెద్దకన్నలి
- **రేణిగుంట:** గాజులమండ్యం, వెంకటాపురం, తూకివాకం ● **నారాయణవనం:** కీలగరం, పాలమంగళం దక్షిణం, తిరువట్యం
- **నాగలాపురం:** వేంబాకం, ఎస్ఎస్‌పురం, కొత్తకాడు ● **పిచ్చాటూరు:** శేషంబేడు, వేలూరు, వెంగవత్తూరు ● **బీఎన్‌కండ్రిగ:** గాజులపెళ్లూరు, కంచనపుత్తూరు, నీర్పాకోట
- **సత్యవేడు:** ఓబుళరాజులకండ్రిగ, కాదిరివేడు, సిరనంబూదూరు
- **వరదయ్యపాళెం:** అంబూరు, అరుదూరు

అప్రమత్తమైతేనే.. వర్ష తీవ్రత ఇలాగే కొనసాగితే శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల పరిధిలోని పలు చెరువుల సమీపంలోని గ్రామాలకు ముప్పు తప్పదు. వర్షం దృష్ట్యా అధికారులు, సాగునీటి సంఘ సభ్యులు అప్రమత్తం కావాల్సి ఉంది.

బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

కన్నీటి వేదన

కేవీబీపురం, న్యూస్‌టుడే: కేవీబీపురం మండలంలోని రాయల చెరువు గండి ఐదు గ్రామాల ప్రజలకు కన్నీటి వేదన మిగిల్చింది. కలెక్టర్ వెంకటేశ్వర్ వరద ఉద్ధృతికి జరిగిన నష్టాన్ని బాధితులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు.

వరదకు కొట్టుకుపోయిన ఆటో

పశువుల కళేబరాలను ట్రాక్టర్‌లో తరలిస్తూ..

గండి పడటంతో ఖాళీ అయిన రాయలచెరువు

సృజనాత్మకత అలవర్చుకోవాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మూస పద్ధతులు కాకుండా సృజనాత్మక ఆలోచనలతో విద్యార్థులు ముందుకెళ్లాలని విక్రం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ కోరారు. కళాశాల ఆవరణలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో ప్రకృతి అందాలు (పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు) అంశంపై చిత్రలేఖన పోటీలు జరిగాయి. విద్యార్థులు తమదైన నైపుణ్యంతో ఆకట్టుకునే చిత్రాలకు జీవం పోశారు. విద్యార్థులు సందీప్, యశ్విని, జగన్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ మల్లికార్జున బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.

చిత్రలేఖన పోటీల్లో విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున

విజేతలతో ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సత్యవతి

పోటీతత్వంతో సత్ఫలితాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సత్యవతి అన్నారు. పాఠశాల ఆవరణలో గురువారం 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగలు' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు షణ్ముఖప్రియ, వైశాలి, చరితశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సత్యవతి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషబాబు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక వనరులు పెంపొందించుకోవాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: పంచాయతీలో అభివృద్ధి పనులకు ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకునేలా ఎదగాలని ఎంపీడీవో ప్రతిమారెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి సూచీ, పరివర్తన వ్యాప్తిపై గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడారు. పంచాయతీలు స్వావలంబనకు గృహ నిర్మాణాల అనుమతులు, పన్నుల వసూలు చేపట్టి తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఈవోపీఆర్డీ చంద్రశేఖర్ కోరారు. పలు పంచాయతీల్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న గృహాలు, భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కోఆప్షన్ సభ్యుడు మస్తాన్‌మయ్య, పాలనాధికారి త్రివిక్రమరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గుంత.. ప్రమాదాల చింత

ఏర్పేడు మండలం పంగూరు సమీపంలో శ్రీకాళహస్తి ప్రధాన రహదారి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు తారురోడ్డు గుంతలమయమైంది. ఈ మార్గంలో పరిశ్రమలకు చేరుకునే భారీ వాహనాలు రోడ్డుపై కుంగిపోతుండటంతో వాహన చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కళ్లెదుటే సమస్య కనబడుతున్నా యంత్రాంగం గుంతల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయకపోవడాన్ని ప్రజలు తప్పుబడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

రైతులకు పథకాలు చేరువ చేస్తాం

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు పథకాలను మరింత చేరువ చేస్తామని ఏఎంసీ ఛైర్‌పర్సన్ జ్యోతి తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో పదవీ ప్రమాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీఎన్‌కండ్రిగ మార్కెట్ కమిటీ పరిధిలోని మండలాల్లో రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అనంతరం వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన భాస్కర్ నాయుడు, డైరెక్టర్లుగా ఎన్నికైన రమేష్‌బాబు, శ్రీనివాసులు, శ్యామలమ్మ, మాధవి, వెంకటరత్నం, రమణమ్మ, బాబు, థామస్, మునికృష్ణ, నీరజ, నాగరాజు, సురేష్‌లు ఛైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, మధునాయుడు, చెంచురామానాయుడు పాల్గొన్నారు.

ఏఎంసీ ఛైర్‌పర్సన్ జ్యోతిని సన్మానిస్తున్న సిబ్బంది, నాయకులు

'ఆలయ పవిత్రతపై నాటకాలు తగవు'

తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న అర్ధనారీశ్వరాలయం పవిత్రతను దెబ్బతీసేలా మాట్లాడి భక్తులను వెళ్లనీయకుండా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుట్ర చేయడం దారుణమని కూటమి నేతలు మండిపడ్డారు. ఆలయానికి బుధవారం మధుసూదన్‌రెడ్డి వెళ్లిన సందర్భంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటం, రోడ్డు బురదగా ఉండటం చూసి విచారం వ్యక్తం చేసినట్లు నాటకాలు ఆడారని తెదేపా నాయకులు ఆరోపించారు. అనంతరం కూటమి నేతలు అర్ధనారీశ్వరాలయంలో గోమూత్రం, పసుపు నీటితో శుద్ధి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

పసుపునీటితో ఆలయ పరిసరాలను శుద్ధి చేస్తున్న కూటమి నేతలు

సంపద సృష్టించే ఘన వ్యర్థాలు.. **శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** మన వ్యర్థాలు.. సంపద సృష్టిలో మనమే వ్యర్థాలని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఇన్‌ఛార్జి శానిటరీ తనిఖీ అధికారి దామోదర కృష్ణమూర్తి నేతృత్వంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ, తడి, పొడి చెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలతో సంపదను పెంచుకునే విధివిధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జయమధురిమతో పాటు శానిటరీ అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలిస్తున్న మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు

విధిగా నిబంధనలు పాటించాల్సిందే

శ్రీకాళహస్తి గ్రామీణ (ఏర్పేడు), న్యూస్‌టుడే: పాఠశాల, కళాశాల బస్సుల్లో విధిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు తెలిపారు. విద్యాసంస్థల నిర్వహణ అధికారులతో గురువారం ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు. అన్ని బస్సులకు విధిగా భద్రతా పరమైన తనిఖీలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. బస్సులకు ఫైర్ అలారం, అత్యవసర ద్వారం, అగ్నిమాపక యంత్రాలు అమర్చుకోవాలని వివరించారు. ఊహించని ప్రమాదాలు ఏర్పడిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించకుంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య ప్రభుత్వానికి విన్నవించారు. గురువారం ఎస్టీయూ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు-సమస్యల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సంతవేలూరు పాఠశాలలో జరిగిన ఎస్టీయూ సమావేశంలో మండల అధ్యక్షుడు పిట్టి చెంగయ్య మాట్లాడారు. 12వ వేతన సవరణ సంఘం ఛైర్మన్‌ను నియమించి మధ్యంతర భృతిని కనీసం 30 ఇవ్వాలని, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు సూరిబాబు, వెంకటేశ్వర్లు, మూగల వెంకటేశ్వర్లు, సురేఖ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపడుతున్న ఎస్టీయూ నాయకులు

కళత్తూరు ప్రజలకు చేయూత

నాగలాపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండితో అతలాకుతలమైన కళత్తూరులో సేవా కార్యక్రమాలు చేయడానికి నాగలాపురం సీఎస్ఐ చర్చి రెవరెండ్ రాజ్‌కుమార్, పాస్టర్ అభిషేక్, మండల కార్యాలయం, పంచాయతీ సిబ్బంది గురువారం కదిలారు. ఇంటింటికీ తిరిగి భోజన పదార్థాలు, తినుబండారాలు వితరణ చేశారు. గ్రామంలోనే వంటావార్పు నిర్వహించి అన్నదానం చేశారు. ఎంపీడీవో బాలాజీనాయక్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

నడిరోడ్డుపై మృతదేహం.. ఇంట్లోకి అనుమతించని కోడలు

సీఐ చొరవతో సమసిన వివాదం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పోయిన ప్రాణం కంటే పంతమే ముఖ్యం అంటూ ఓ కోడలు మృతి చెందిన అత్త మృతదేహాన్ని ఇంట్లోకి అనుమతించని హృదయ విదారక ఘటన శ్రీకాళహస్తిలో చోటుచేసుకుంది. నడి రోడ్డుపైనే మృతదేహాన్ని ఉంచి కుమారుడు, మనవరాలు నిరీక్షించడం, కోడలు ఆమె ఉంటున్న నివాస గృహానికి తాళాలు వేసుకుని వెళ్లిపోవడం గురువారం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని పెళ్లిమండపం సమీపంలోని రిలయన్స్ మార్ట్ ఎదురుగా నివాసముంటున్న సురేష్, అతని భార్య ఆదిలక్ష్మిల మధ్య మనస్పర్థలున్నాయి. ఈ కారణంగా వాళ్లు ఏళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. ఆదిలక్ష్మి రిలయన్స్ మార్టు ఎదురుగా నివాసముంటున్నారు. సురేష్ తల్లి రమాదేవి, కుమార్తె రేష్మాతో కలసి వేరుగా ఉంటున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన రమాదేవి(77) మృతి చెందడంతో ఆమె సొంతింట్లో ఉంచి అనంతరం అంత్యక్రియలు నిర్వహించాలని కుమారుడు సురేష్ భావించారు. ఇందుకు ఆదిలక్ష్మి అంగీకరించకపోవడంతో మృతదేహాన్ని నడివీధిలోనే ఉంచి నిరీక్షించసాగారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ ఆదిలక్ష్మితోపాటు వారి కుటుంబీకులతో మాట్లాడి మృతదేహాన్ని లోపల ఉంచేలా చర్యలు చేపట్టారు.

తల్లి మృతదేహాన్ని రోడ్డుపై ఉంచుకుని నిరీక్షిస్తున్న సురేష్, అతని కుమార్తె రేష్మా

ఇరువర్గాల ఘర్షణ: నలుగురికి గాయాలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మాతమ్మ కొలుపు సందర్భంగా తలెత్తిన వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాలకు చెందిన నలుగురు గాయపడ్డ ఈ ఘటన తొట్టంబేడు మండలం చిట్టత్తూరు అరుంధతివాడలో బుధవారం చోటుచేసుకుంది. మాతమ్మ కొలుపు నేపథ్యంలో ఓ వర్గం వారు చందాల వసూలు ప్రారంభించారు. మరో వర్గంలోని కొందరు వ్యతిరేకించారు. పెద్దలందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న వివాదం ఘర్షణకు దారి తీయడంతో ఇరువర్గాల్లోని నలుగురు గాయపడ్డారు. పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు చేసుకోగా రెండు కేసులు నమోదు చేసినట్లు పట్టణ డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా వ్యవహరించాలని ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

ముక్కంటి సేవలో హైడ్రా డైరెక్టర్

ఆలయంలో హైడ్రా డైరెక్టర్ రంగనాథ్‌తో అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం హైడ్రా డైరెక్టర్ రంగనాథ్ కుటుంబ సభ్యులతో వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ముక్కంటి దర్శనార్థం గురువారం వచ్చిన వీరికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శనానంతరం వేదాశీర్వాదం అయ్యాక ఆలయం తరఫున జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం, తనిఖీ అధికారి వెంకటస్వామి, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

● భాజపా రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ, ప్రోటోకాల్ ఇన్‌ఛార్జి పి.నాగభూషణం వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఈయనకు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శనానంతరం ఆలయం తరఫున తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు.

పరిహారమిచ్చాకే పనులు చేసుకోండి

అధికారులకు అభ్యంతరం చెబుతున్న రైతులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పరిహారం చెల్లించిన తర్వాతే మేర్లపాక చెరువు నుంచి మల్లిమడుగు రిజర్వాయర్‌కు పైపులైను పనులు చేపట్టాలని ఏర్పేడు మండలం సీతారాంపేట రైతులు అధికారులను అడ్డుకున్నారు. సోమశిల- స్వర్ణముఖి కాలువ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో ఎనిమిది కి.మీ. మేర రెండు పైపులైన్లతో మల్లిమడుగు రిజర్వాయర్‌కు నీటిని తరలించే పనులు ప్రారంభించేందుకు గురువారం అధికారులు పరిశీలించారు. రైతులు పొలాల వద్ద వారికి అభ్యంతరం తెలిపారు. భూసేకరణ చేపట్టి ఏళ్లు గడుస్తున్నా పరిహారం అందలేదని చెప్పారు. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి భూములు కోల్పోయే రైతులకు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఇళ్లు.. చిత్తడి లోగిళ్లు

ఊరందూరు వద్ద జగనన్న కాలనీలో అంతర్గత రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఇళ్లు.. కష్టాల లోగిళ్లుగా మారాయి. గత ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టింది. జగనన్న కాలనీలుగా ఆయా మండలాల్లో గూడు లేని లబ్ధిదారులకు ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ప్రణాళిక లోపంతో ప్రదేశాలు ఎంపిక చేయడంతో ఆయా ప్రాంతాల్లోని లబ్ధిదారులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు కొన్ని కాలనీల్లో నీళ్లు ఏరులా పాతున్నాయి. మరికొన్ని కాలనీలు చెరువులను తలపిస్తుండటంతో గృహప్రవేశాలు చేయకనే పెదవి విరుస్తున్నారు. ఇళ్లు లేని పేదలకు కాలనీలు కాకుండా ఊళ్లుగా వీటిని నిర్మిస్తున్నట్లు గత ప్రభుత్వం బీరాలు పలికింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఊరందూరు జగనన్న కాలనీని అప్పటి ముఖ్యమంత్రి హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఏర్పేడు మండలం చిందేపల్లి వద్ద భారీ లేఔట్ ఏర్పాటు చేశారు. ఆయా మండలాల్లో మంజూరైన ఇళ్లల్లో ఇప్పటికీ 45 శాతం మేర పూర్తికాకపోవడం గమనార్హం.

తప్పని పాట్లు..: చాలా వరకు గుంటలు, చెరువులను ఆనుకుని ఉన్న భూముల్లో లేఔట్లు ఏర్పాటు చేశారు. అంతర్గత రోడ్లన్నీ మట్టితో ఏర్పాటు చేయడంతో చినుకు పడితే రోడ్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. గుంతలను పూడ్చేందుకు అధికారులు పడుతున్న ప్రయాస అంతా ఇంతా కాదు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన కాలనీలో వర్షాకాలంలో నీళ్లు ఏరులా నివాసగృహాల మధ్య నుంచి పారుతాయి. ఇక చిందేపల్లి, ఊరందూరు కాలనీల్లోనూ అంతర్గత రోడ్లు చిత్తడిగా మారిపోయాయి.

నవరత్నాల ఆలయం సమీపంలో కాలనీలో వరద ప్రవాహం

రెవెన్యూ డివిజన్ పరిధిలో..

మండలం	మంజూరైన ఇళ్లు
శ్రీకాళహస్తి టౌన్	5,122
శ్రీకాళహస్తి గ్రామీణ	1,686
తొట్టంబేడు	1,002
ఏర్పేడు	2,139
రేణిగుంట	1,752
సత్యవేడు	2,159
వరదయ్యపాళెం	1,529
బీఎన్ కండ్రిగ	1,013
కేవీబీ పురం	2,182,
నాగలాపురం	1,808
నారాయణవనం	1,923
పిచ్చాటూరు	1,199

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని కాళంగి నది పరివాహక ప్రాంతాలైన బురదమడుగు, వేటగిరిపాళెం, తనయాలి తదితర ముంపు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు అన్నారు. గురువారం తనయాలి వద్ద ఉన్న కాళంగి నది ప్రవాహాన్ని పరిశీలించారు. ఎస్‌ఐ అజయ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

తనయాలి వద్ద కాళంగి నదిని పరిశీలిస్తున్న డీఎస్పీ చెంచుబాబు, సిబ్బంది

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (లైవ్ ధర)	122
లేయర్	120
బ్రాయిలర్	220
బ్రాయిలర్ స్కిన్‌లెస్	244
లేయర్ మాంసం	204

ఆర్థిక సాయం అందజేత

గూడూరు పట్టణం: అయ్యవారిపాలెం గ్రామానికి చెందిన సందీప్ అనే విద్యార్థికి బ్రెయిన్ ట్యూమర్ రావడంతో బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. విద్యార్థి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 30వేలు ఆసుపత్రికి వెళ్లి అందజేశారు.

కార్యాలయాలు జలమయం

జలమయమైన కోట పంచాయతీ కార్యాలయ ప్రాంగణమిది. కోటలో గురువారం భారీ వర్షం కురిసింది. కోట పంచాయతీ కార్యాలయం, ప్రాంతీయ పశువైద్యశాల చుట్టూ వర్షపునీరు చేరింది. ఆకుతోట దిబ్బలోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ పొలాల్లో నీరు చేరింది. -న్యూస్‌టుడే, కోట

బస్టాండుకు అడ్డంగా లారీలు

చేనిగుంట గ్రామంలో బస్సెక్కాలంటేనే ప్రజలు, కార్మికులు నరకయాతన పడుతున్నారు. పక్కనే దాబా ఉండడంతో లారీలను జాతీయ రహదారిపైనే బస్టాండుకు అడ్డంగా నిలిపేస్తున్నారు. దాంతో ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డుపై మండుటెండలో నిలబడాల్సి వస్తోంది. పోలీసులు సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తడ

కానరాని పచ్చదనం

నాయుడుపేట ఎల్‌ఏసాగరం నుంచి పిచ్చిరెడ్డితోపు వరకు రూ.5 కోట్లతో ఏపీఐఐసీ అధికారులు సిమెంటు రోడ్డు నిర్మించారు. మధ్యలో డివైడర్ వేశారు. పూల మొక్కల పెంపకం చేపట్టలేదు. కనీసం మట్టితో పూడ్చకుండా అలాగే వదిలేశారు. పురపాలక, ర.భ.శాఖల అధికారులు మొక్కలు నాటితే బాగుంటుందని పట్టణవాసులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

పక్కనే ఉన్నా పట్టించుకోరు

నిండలి సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద పంచాయతీ తాగునీటి కుళాయి పరిస్థితిదీ. తాగు నీరొదిలితే కుళాయిలకు బిరడాలు సక్రమంగా లేక ఇలా నీటి వృథా కావడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. పక్కనే సచివాలయ కేంద్రం ఉన్నా పట్టించుకునే వారు లేరు. ఎంపీడీవో నారాయణను వివరణ కోరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, బాలాయపల్లి

అపరిశుభ్రంగా బస్టాప్

కాపులూరు వద్ద మూడు గ్రామాల ప్రయాణికులకు అనుకూలంగా ఉన్న బస్టాప్ మందుబాబులకు నిలయంగా మారింది. దీంతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా నెలకొంది. మందుబాబుల తాకిడికి సాయంత్రం వేళ ఇక్కడికి వచ్చేందుకు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచి, మందుబాబులు రాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నాయుడుపేట

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య.. గూడూరు పట్టణం: గూడూరు మండలం గొల్లపలి గ్రామ సమీపంలోని నిమ్మతోటలో నిమ్మచెట్టుకు ఉరివేసుకొని గురువారం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు.. గొల్లపల్లి సమీపంలోని వెంకటరమణయ్యకి చెందిన నిమ్మతోటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని చూసి వీఆర్‌వోకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా, మృతుడు ఐదు రోజుల క్రితమే లుంగీతో చెట్టుకు ఉరివేసుకున్నట్లు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందెం స్థావరంపై దాడులు.. కోట, న్యూస్‌టుడే: గోవిందపల్లి సమీపంలో గురువారం ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి కోడిపందెం స్థావరంపై దాడులు చేశారు. ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. మూడు కోళ్లు, ఐదు బైకులు, రూ.1,850 స్వాధీనం చేసుకున్నారు.

తప్పిన ప్రమాదం.. చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని కోట-అడ్డరోడ్డు జాతీయ రహదారి కూడలి వద్ద గురువారం కారు అదుపుతప్పి బస్సును ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన మినీ వ్యాను కూడా కారును ఢీకొనడంతో పూర్తిగా దెబ్బతింది. తిరుపతి నుంచి నెల్లూరుకు వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది.

12వ వర్ధంతి
మంచికి, మానవత్వానికి, ప్రేమానురాగాలకు మారుపేరైన మా తండ్రి గారు
కీ॥శే॥ గూడల తిరుపతిస్వామి గారు
మమ్ములను వదలి నేటికి 12 సం॥లు గడిచినా వారి జ్ఞాపకాలను తలచుకుంటూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారులు - కోడళ్ళు
గూడల బాబా - ప్రమీల
గూడల సాయిరాం - రమాదేవి
కుమార్తెలు - అల్లుళ్ళు
మందా మంగళగౌరి - శ్రీనివాసులు
బార్లపూడి విజయ - చంద్రశేఖర్
మనుమలు - మనుమరాండ్రు
కీ॥శే॥ గూడల తిరుపతిస్వామి గారు
భుజంగరాయశర్మవీధి, కావలి. మరణం : 7-11-2013

భవనాలు చూస్తే భయాందోళనే

▸ శిథిలావస్థలో పశువైద్యశాలలు ▸ చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్న వైనం

కోట, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న పశువైద్యశాలల భవనాలు లోతట్టులో ఉండటంతోపాటు దశాబ్దాల కాలం నాటివి కావడంతో ప్రమాదకరంగా ఉన్నాయి. దెబ్బతిన్న భవనాలు చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. దీంతో పాడి రైతులు, పని చేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

తడుస్తున్న రికార్డులు, మందులు

కోట మండలంలో కోట ప్రాంతీయ పశువైద్యశాల కింద విద్యానగర్, చిట్టేడు, నెల్లూరుపల్లి, కొక్కుపాడు డిస్పెన్సరీలు పని చేస్తున్నాయి. కోట ప్రాంతీయ వైద్యశాల భవనం, నెల్లూరుపల్లి, కొక్కుపాడు విద్యానగర్‌లోని భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. వర్షం వస్తే మందులు తడిసి పనికి రాకుండా పోతున్నాయి.

ప్రతిపాదనలున్నా ఫలితం లేదు

20 ఏళ్లుగా అధికారులు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నా నిధులు మాత్రం మంజూరు కాలేదు. ప్రస్తుతం నాడు-నేడు, ఆర్‌ఐడీఎఫ్ కింద ప్రతిపాదనలున్నా పట్టించుకోలేదు. ఇటీవల కూటమి ప్రభుత్వం పాత భవనాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల ద్వారా అయిన మరమ్మతులు చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.

మండలం	ఆసుపత్రులు	దెబ్బతిన్నవి
కోట	04	03
వాకాడు	05	02
చిల్లకూరు	08	06
చిట్టమూరు	05	01
గూడూరు	03	02
మొత్తం	25	14

అంతా తడిసి ముద్దవుతోంది. రికార్డులు, మందులు తడిసి పనికి రాకుండా పోతున్నాయి.

దుస్థితిలో కోట ప్రాంతీయ వైద్యశాల

విలువైన కంప్యూటర్లు పనిచేయడం లేదు. ఎక్కడ భవనాలు కూలిపోతాయోనని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. వైద్యం కోసం మూగజీవాలను తీసుకొచ్చే పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిధులు మంజూరు కావాలి

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. – బీవీ సుబ్రహ్మణ్యం, కోట ప్రాంతీయ వైద్యశాల ఏడీ

ఒకే ఒక్క రిజిస్ట్రేషన్

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అనిశా అధికారులు కొన్నిరోజులుగా జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దాడులు నిర్వహిస్తున్నారు. దీంతో దస్తావేజు లేఖర్లు, అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో కార్యాలయాలు బోసిపోతున్నాయి. గురువారం సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే ఒక్క రిజిస్ట్రేషన్ అయిందని సబ్ రిజిస్ట్రార్ రోహిణి తెలిపారు. భూముల కొనుగోలు చేసుకునేవారు ఎవరైనా వచ్చి నేరుగా తమను సంప్రదించాలని, మధ్యవర్తులని ఆశ్రయించవద్దని కోరారు.

బోసిపోతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

బహుమతులు అందుకున్న ఆదిశంకర విద్యార్థులతో ఉపాధ్యాయులు

విజేతలతో నారాయణ పాఠశాల ప్రతినిధులు

బొమ్మ గీసి.. బహుమతి పొంది

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక గోగినేనిపురంలోని ఆదిశంకర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన ఎ.హేమతేజస్విని, ఎం.హర్షిత, డి.హసినికి ప్రిన్సిపల్ రూపవతి, ఉపాధ్యాయులు శ్రీహరి, శివ, రామచంద్ర, షంషున్నీసా, విజిత్, కృష్ణయ్య, రఫీ బహుమతులు అందజేశారు. ✦ పట్టణంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జరిగిన పోటీల్లో సహస్ర, చర్విత, హర్షిత గెలుపొందారు. వీరికి ప్రిన్సిపల్ తులసి, ఉపాధ్యాయులు రియాజ్, భవాని, సునీల్, ప్రవీణ, పద్మయ్య, అనీల్, మల్లికార్జున్, సుధారాణి బహుమతులిచ్చారు.

ప్రభుత్వ భూముల్ని పరిరక్షించాలి

డక్కిలి, న్యూస్‌టుడే: ఆల్తూరుపాడు పంచాయతీ నమశ్శివాయపురం రెవెన్యూ పరిధిలోని మేత పోరంబోకు భూముల్ని కొందరికి పట్టాలు ఇచ్చే విషయంలో అధికారులు అడ్డుకట్ట వేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గద్దల మునెయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో ఈ అంశంపై వినతిపత్రమిచ్చారు. మోపూరు, లింగసముద్రం గ్రామాలకు చెందిన కొందరు ఓ వీఆర్వో సహకారంతో పట్టాలు చేయించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజన్‌తో అభివృద్ధి

వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ చేయడం వల్ల మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నవజీవన్ సంస్థ ఛైర్మన్ సహదేవయ్య అన్నారు. గురువారం తెలుగుగంగ అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, వైకాపా నేత రామ్‌కుమార్‌రెడ్డి కూడా తమవంతుగా వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ చేసేలా కృషి చేయాలన్నారు.

మంత్రి లోకేశ్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్. చిత్రంలో ఎమ్మెల్యే విజయశ్రీ

మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా దగదర్తి పర్యటనకి విచ్చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ని గురువారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గూడూరుని నెల్లూరు జిల్లాలో కలిపే ప్రతిపాదనలను మంత్రివర్గ సమావేశానికి సిఫార్సు చేసిన మంత్రి లోకేశ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పలు అంశాలపై చర్చించారు.

నేడు ఉచిత దంత వైద్యశిబిరం

కోట, న్యూస్‌టుడే: కోటలోని ఏపీఎస్‌డబ్ల్యూ గురుకుల కళాశాలలో నెల్లూరులోని చాణక్య మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాల వైద్య నిపుణులతో శుక్రవారం విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంవీరావ్ ఫౌండేషన్ ఛైర్మన్ లీలామోహన్‌కృష్ణ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966

బాలాయపల్లి, న్యూస్‌టుడే: సమస్య: వెంకటగిరి-గూడూరు మార్గమధ్యలోని యాచవరం వద్ద రాత్రిపూట రోడ్డుపై ఆవులు సంచరిస్తున్నాయి.– వెంకటేశ్, చోదకుడు
సమాధానం: సచివాలయ సిబ్బంది ద్వారా యజమానులకు అవగాహన కల్పిస్తాం. –రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో
వెంకటగిరి: సమస్య: తూర్పువీధిలో నుంచి కచేరీ వీధికి వెళ్లే మార్గంలో రోడ్డుపైనే చెత్త వేస్తున్నారు. – మురళీ, స్థానికుడు
సమాధానం: కౌన్సిల్‌కు సమస్య వివరిస్తాం. నిత్యం తొలగించేలా చూస్తాం.–రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట సత్యసాయి కృపా మందిరం నుంచి రాజగోపాలపురానికి వెళ్లే రోడ్డు దెబ్బతింది. – రవి, స్థానికుడు
సమాధానం: గుంతలు పూడుస్తాం. –ఫజులుల్లా, కమిషనర్
సమస్య: నాయుడుపేట పార్కు పక్కన చెత్త ఎక్కువగా వేస్తున్నారు. దుర్వాసనగా ఉంది.– పద్మమ్మ, స్థానికురాలు
సమాధానం: తొలగిస్తాం. – ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్
సమస్య: నాయుడుపేట బజారు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. భయాందోళనగా ఉంది.– శీను,స్థానికుడు
సమాధానం: మరమ్మతులు చేస్తాం. –ఫజులుల్లా, కమిషనర్
కోట: సమస్య: పుచ్చలపల్లి సమీపంలోని స్వర్ణముఖి నది కరకట్టలు దెబ్బతిన్నాయి. – హరిప్రసాద్‌రెడ్డి, రైతు
సమాధానం: సమస్యను పరిశీలిస్తాం. త్వరలోనే పనులు చేపడతాం. – శ్రీనివాసరావు, బ్యారేజీ ఏఈ
గూడూరు పట్టణం: వేములపాలెం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. – అమరేంద్ర, గూడూరు
సమాధానం: పనిచేయని వీధిదీపాలను వెంటనే సిబ్బందితో మరమ్మతు చేయిస్తాం.–వెంకటేశ్వర్లు, కమిషనర్

పరిశీలించారు.. పరిష్కరించారు

స్పందనకు వందనం

కోట: ఇటీవల ఈనాడులో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. కోట కొత్తచెరువు సమీపంలో విద్యుత్తు తీగలకు అడ్డంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఆ శాఖాధికారులు తొలగించారు. ✦ **సూళ్లూరుపేట:** సుగ్గుపల్లి నుంచి పట్టణం వెళ్లే మార్గంలో ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభాన్ని అధికారులు సరిచేశారు. ✦ **వాకాడు:** ఆర్టీసీ బస్టాండు వద్ద గుంతలను డీఏం పెంచలయ్య మరమ్మతు చేయించారు.

రెవెన్యూ అధికారుల స్పందన కరవు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని రెవెన్యూ అధికారులు ఫోను చేసినా స్పందించడం లేదని, ఏ సమస్య చెప్పినా పరిష్కరించడం లేదని గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నెల్లూరుపల్లి సర్పంచి గోపికృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో నెలకొన్న భూ సమస్య పరిష్కారం కోసం పలు మార్లు తహసీల్దారుకు ఫోన్ చేసినా స్పందించలేదన్నారు. రైతులు యూరియా కోసం చెన్నైకి వెళ్లి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని అక్రపాక సర్పంచి ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ, ఉప ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో గోవర్ధన్ పాల్గొన్నారు.

సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచి గోపికృష్ణారెడ్డి

150 వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎందరో పోరాట వీరుల ఆధ్యాత్మిక & దేశభక్తి నినాదమైన వందేమాతరం గేయాన్ని రచించి 150సం॥లు పూర్తి చేసుకున్న శుభసందర్భమున అందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు
సి.హెచ్.చంద్రబోస్, సూళ్ళూరుపేట



మూడు విడతల్లో యూరియా పొందొచ్చు

వాకాడు, న్యూస్‌టుడే: రైతులకు ఎకరాకు మూడు బస్తాల యూరియా ఇస్తారని, వాటిని కార్డుల ద్వారా మూడు విడతల్లో పొందవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. వాకాడు సచివాలయం-1లోని రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియాను గురువారం ఆయన పంపిణీ చేశారు.

కొండదొరగా అయ్యప్పస్వామి

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కుమ్మరిగుంట అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం స్వామికి చేసిన కొండదొర అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి పడిమెట్ల పూజ చేపట్టారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, రాత్రి భిక్ష కార్యక్రమం నిర్వహించారు.

అక్కడ గండి.. ఇక్కడ భయపడి

కాళంగి జలాశయం ఆరు గేట్లు ఎత్తివేత ✦ ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వర్షాలు లేనప్పటికీ కేవీబీపురం మండలం పాతపాలెం వద్ద రాయల చెరువు తెగిన నేపథ్యంలో సూళ్లూరుపేట పరిధిలోని నది పరివాహక గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అధికారులు కాళంగి జలాశయం 6 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. వరద పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందస్తు చర్యలు చేపట్టారు.

సూళ్లూరుపేటలో కాళంగి నది ప్రవాహం

ఆక్రమణలు తొలగించాలి

● కాళంగి నది అంచున ఎక్కువమంది ఆక్రమణలతో శాశ్వత భవనాలు నిర్మించుకున్నారు. ఇవి పొర్లుకట్ట నిర్మాణానికి ఇబ్బందిగా మారాయి. మన్నారుపోలూరు, నాదేండ్లవారికండ్రిగ తదితర ప్రాంతాలలో స్థిరాస్తి వ్యాపారులు చదును చేసే భాగంలో అధికంగా గ్రావెల్ తోలి పొలాలు ఎత్తు చేసేశారు. దీంతో నీరు సాఫీగా పారే అవకాశం లేదు. అంతా పట్టణం మీదికే వస్తుంది.

● ఏటా కాళంగి ఉగ్రరూపం దాల్చితే సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలు నాదెండ్లవారికండ్రిగ, మన్నారుపోలూరు, వట్రపాళెం, సాయినగర్ నీట మునుగుతున్నాయి. జాతీయ రహదారి పైకి కూడా ప్రవాహం వస్తుంది.

● గతేడాది కాళంగి పొంగడం వల్ల తడ మండలం కాదులూరు, కొండూరు, గ్రద్ధగుంట, చేనిగుంట తదితర ప్రాంతాలలోని పంట పొలాలన్నీ ముంపునకు గురయ్యాయి. ఎక్కడా కరకట్టలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.

నదీ పరివాహక గ్రామాలు: నాదెండ్లవారి కండ్రిగ, మన్నారుపోలూరు, వట్రపాళెం, సాయినగర్ తదితర ప్రాంతాలు

పొర్లుకట్టలు పటిష్ఠం చేస్తేనే

కాళంగి నది, నెర్రికాలువకు మరమ్మతులు చేసి పొర్లుకట్టలు పటిష్ఠ చేయాలి. అప్పుడే వరదలొచ్చినా చాలా వరకు ప్రమాదం తప్పే అవకాశం ఉంది.

సర్వే జరుగుతోంది

పొర్లుకట్టల నిర్మాణానికి సర్వే జరుగుతోంది. గత ప్రభుత్వంలో నెర్రికాలువ కోసం రూ.21 కోట్లు మంజురైనా గుత్తేదారులు సక్రమంగా పనులు చేయలేదు. కొంతవరకు చేసి మధ్యలో వదిలేశారు.

-కస్తూరయ్య, డీఈ, నీటిపారుదల శాఖ

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : ఆఫీస్ నెం. 123, అంగప్ప నైకిన్ వీధి, చెన్నై - 600 001
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : నెం. 3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్, లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. Website: www.shriramcity.in
ఆఫీస్ చిరునామా : డి.నెం. 3/10, 1వ అంతస్తు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు జిల్లా - 524002.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 మరియు నెల్లూరు -3 నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్ట్యువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) తుమ్మా చందన, కేరాఫ్ : కొరుటూరు హేమంత్ కుమార్, డి.నెం. 101, క్రాస్ రోడ్డు, వీరారెడ్డి సత్రం దగ్గర, వెంకనపాలెం కోటా – 524411, తిరుపతి జిల్లా. 2) కొరుటూరు సులోచనమ్మ, కేరాఫ్ : కొరుటూరు కోటయ్య ఆచారి, డి.నెం. 101, క్రాస్ రోడ్డు, వీరారెడ్డి సత్రం దగ్గర, వెంకనపాలెం కోటా – 524411, తిరుపతి జిల్లా. 3) కొరుటూరు హేమంత్ కుమార్, కేరాఫ్ : కొరుటూరు కోటయ్య ఆచారి, డి.నెం. 101, క్రాస్ రోడ్డు, వీరారెడ్డి సత్రం దగ్గర, వెంకనపాలెం కోటా – 524411, తిరుపతి జిల్లా. 4) ఉప్పలమర్తి శివయ్య, తండ్రి : రమణయ్య, ప్రకాశం కాలనీ, విద్యా నగర్ పోస్టు, గూడలి, కోటా – 524413, తిరుపతి జిల్లా.	08-12-2021 / Rs. 10,00,000/-	21-10-2025 / రూ. 25,11,576/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల పదకొండు వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. NELL4TF2012310002		
	స్థిరాస్తికి చెందిన వివరములు : షెడ్యూల్ ఆస్తి కొరుటూరు సులోచనమ్మ, కేరాఫ్ : కొరుటూరు కోటయ్య ఆచారి గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 26/2021, తేది: 06-01-2021. ఆస్తి వివరాలు : ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్ డిస్ట్రిక్ట్, కోట మండలం, వెంకటపాలెం గ్రామ పంచాయితీ, కోట బిట్-1, కోట గ్రామ అకౌంట్స్, డ్రై సర్వే నెం. 1217 వద్ద ఎకరా 1.18 సెంట్లు గూడూరు ఆర్‌డిఓ ద్వారా సబ్ డివిజన్ సర్వే నెం. 1217/2 వద్ద ఎకరా 1.18 సెంట్లు అందలి తూర్పు పార్ట్ ఎకరా 0.29 సెంట్లు లేదా 8936 చ॥అ॥లు లేదా 124 అంకణాలు మరియు 8 చ॥అ॥లు ప్లాన్ ప్రకారం స్థలము కొలతలు తూర్పు నుండి పడమరకు 22 అ॥ మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 66 అ॥ మొత్తం కలుపగా 1452 చ॥అ॥లు లేదా 20.166 అంకణాలు లేదా 161.328 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలము. హద్దులు : తూర్పు : 9 అ॥ వెడల్పు దారి స్థలము, పడమర : పాలూరు శివకుమార్ గారి స్థలము, ఉత్తరం : జోనర్ కొరుటూరు కోటయ్య ఆచారి గారి స్థలము, దక్షిణం : కొరుటూరు హేమంత్ కుమార్ గారి బహుమతిగా ఇచ్చిన స్థలము.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : నెల్లూరు అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

(c) eenadu

'అనిశా' జల్లెడ.. అక్రమార్కులు గడగడ..!

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొనసాగుతున్న సోదాలు

పలువురి సెల్‌ఫోన్లలో కీలక సమాచారం లభ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే : జిల్లాలోని మధురవాడ, పెదగంట్యాడ, సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ(అనిశా) అధికారుల తనిఖీలు రెండో రోజు గురువారం కొనసాగాయి. ఆయా కార్యాలయాల్లోని కంప్యూటర్లను స్వాధీనం చేసుకొని గత కొద్ది రోజులుగా జరిగిన క్రయవిక్రయాలను పరిశీలించారు. అదే విధంగా సబ్‌రిజిస్ట్రార్లు, కార్యాలయ ఉద్యోగుల ఫోన్లు స్వాధీనం చేసుకుని అనుమానాస్పద కాల్స్, ఇతర డేటాను సేకరించారు. మధురవాడ, సూపర్‌బజార్ కార్యాలయాల్లోని సీజ్ చేసిన రికార్డు గదులను తెరిచి మళ్లీ తనిఖీలు చేపట్టారు. దీంతో అక్రమార్కుల్లో వణుకు మొదలైంది.

చరవాణులు స్వాధీనం: సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణితో పాటు మిగిలిన అధికారులకు చెందిన ఆరు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రార్ చరవాణిలోని కాల్స్, యూపీఐ ద్వారా జరిగిన నగదు లావాదేవీలు తదితరాలను పరిశీలించి డేటా సేకరించారు. ఇందులో అధికారులకు ముఖ్యమైన సమాచారం లభించినట్లు తెలిసింది.

ఆ నలుగురు ఎవరు: అనిశా అధికారులు తనిఖీల కోసం కార్యాలయంలోకి వెళ్లినప్పుడు నలుగురు అనధికార వ్యక్తులను లోపల గుర్తించారు. వారి చరవాణులు సైతం తీసుకుని కాల్ డేటా పరిశీలించారు. ఈ నలుగురు వ్యక్తులతోపాటు మరొకరు సబ్‌రిజిస్ట్రార్ ఆర్థిక వ్యవహారాల్లో భాగస్వాములై ఉండొచ్చనే అనుమానంతో అధికారులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

మధురవాడ కార్యాలయంలో అధికారుల తనిఖీలు

రూ.22 లక్షలు ఏమైనట్లు: గతంలో ఇక్కడ పని చేసిన సబ్‌రిజిస్ట్రార్‌లు కొన్ని రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వానికి అధికారికంగా చెల్లించాల్సిన నగదు విషయంలో వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు రూ.22 లక్షల నగదు లెక్కలు తేలాల్సి ఉందని సమాచారం

ఆ భూమి రిజిస్ట్రేషన్‌పై లోతుగా దర్యాప్తు: మధురవాడలో ఓ దేవస్థానం భూ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారినట్లు ఓ వ్యక్తి అనిశా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అలాగే మధురవాడ టీచర్స్ లేఅవుట్‌లో 900 గజాల స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై గతంలో పోలీసు కేసు నమోదైన విషయం విదితమే. ఈ రిజిస్ట్రేషన్ కె.కోటపాడులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగింది. మధురవాడ కార్యాలయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండానే అనుమతి పత్రం విడుదల చేశారు. దీనిపై నార్త్ సబ్‌డిజన్ ఏసీపీ అప్పలరాజు ఇటీవల స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్‌శాఖ ఐజీకి ఫిర్యాదు చేశారు. ఆయన ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

68 డాక్యుమెంట్లు ఎందుకున్నాయి..: మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అనిశా సీఐ మహేశ్వరరావు ఆధ్వర్యంలో ముందురోజు రాత్రి సీజ్ చేసిన రికార్డుల గదిని తెరిచి మళ్లీ తనిఖీలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ జరిగి రోజులైనా ఇంకా వినియోగదారులకు అందించని 68 డాక్యుమెంట్లకు సంబంధించిన నకళ్లను స్వాధీన పర్చుకున్నారు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన లావాదేవీల రికార్డులు, ఆడిట్ డేటాను నిశితంగా పరిశీలించారు. మరో రెండు రోజులపాటు ఈ కార్యాలయంలో సోదాలు జరుగుతాయని సమాచారం.

'అర్బన్' సదస్సుకు వీఎంఆర్డీఏ ఛైర్మన్‌కు ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేంద్ర అర్బన్ మొబిలిటీ ఇండియా పేరిట ఈనెల 7వ తేదీ నుంచి దిల్లీలో జరగనున్న సదస్సుకు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, జాయింట్ కమిషనర్ కె.రమేష్‌కు ఆహ్వానం వచ్చింది. కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో పాల్గొనేందుకు వీరిద్దరూ గురువారం దిల్లీకి పయనమైనట్లు కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. విశాఖ నగరాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను ఈ సదస్సులో వివరిస్తారన్నారు.

జర్మన్ హ్యాంగర్లతో టెంట్లు.. ఆధునిక వసతులు

భాగస్వామ్య సదస్సుకు చురుగ్గా ఏర్పాట్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 14, 15వ తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా జర్మన్ హ్యాంగర్‌లతో టెంట్లు వేస్తున్నారు. వర్షం కురిసినా ప్రాంగణంలోకి నీళ్లు రాకుండా కింద భాగంలో అడుగు ఎత్తులో చెక్కతో బేస్ ఏర్పాటు చేస్తున్నారు. భారీ ఎత్తున ఏసీలు అమరుస్తున్నారు. కళాశాల మైదానంలోని పాతరోడ్డును బాగు చేశారు. అదే విధంగా రోడ్డు నుంచి ప్రాంగణంలోకి వాహనాలు వెళ్లడానికి నూతనంగా రహదార్లు నిర్మిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సదస్సుకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. – ఈనాడు, విశాఖపట్నం

ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న టెంట్లు

టెంట్ల ముందు భాగంలో రహదారుల నిర్మాణం

ఉక్కు ఉత్పత్తులు వెనక్కి?

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3) న్యూస్‌టుడే : నాణ్యతలో విశాఖ ఉక్కు అంతర్జాతీయ ఖ్యాతినార్జించింది. దీనికో బ్రాండ్ ఉంది. అయితే ఇదంతా గతం అంటున్నారు కొందరు పారిశ్రామిక వేత్తలు. అనటమే కాదు.. నాణ్యత సరిగా లేదని టన్నుల కొద్దీ ఇనుమును ఇటీవల వెనక్కు పంపారు. వివరాలు ఇలా ఉన్నాయి.

★ ఓ వ్యాపారి ఎంతోకాలంగా విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ఇనుప దిమ్మెలు (బిల్లెట్స్) కొంటున్నారు. కొన్న దిమ్మెలతో తన కర్మాగారంలో రైలు పట్టాలను పట్టి ఉంచే క్లిప్పులను తయారు చేసి రైల్వే శాఖకు సరఫరా చేస్తుంటారు. నెల రోజుల క్రితం విశాఖ ఉక్కుతో తయారు చేసిన క్లిప్పులు రైల్వేకు సరఫరా చేయగా.. అక్కడి క్వాలిటీ తనిఖీ విభాగం పరిశీలించి నాణ్యత లేదని నిర్ధారించి వ్యాపారికి తిప్పి పంపింది. దీంతో ఆ వ్యాపారి తన వద్ద ఉన్న 18,500 టన్నుల ఉక్కు దిమ్మెలు (5000 బిల్లెట్స్) విశాఖ ఉక్కు కర్మాగారానికి తిప్పి పంపారని సమాచారం.

★ నాణ్యమైన ముడి సరకు ఉపయోగించకపోవడంతోనే నాసిరకం ఉత్పత్తులు తయారవుతున్నాయని పలువురు పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. ముడిసరకు కొనుగోలులో యాజమాన్యం సక్రమంగా వ్యవహరించడం లేదంటున్నారు. నాలుగు నెలల క్రితమే కిందిస్థాయి అధికారులు దీన్ని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా.. యాజమాన్యం పట్టించుకోలేదని ఉద్యోగ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే 40 విభాగాల ప్రైవేటీకరణకు ఈవోఐ (ఆసక్తి వ్యక్తీకరణ) ప్రకటన ఇచ్చారు. అదే గనక జరిగితే నాణ్యత మరింత తగ్గి కర్మాగారం తీవ్రంగా నష్టపోతుందని కార్మిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అంధకారంలో కేజీహెచ్



కొవ్వొత్తుల వెలుగులో విధులు నిర్వహిస్తున్న నర్సులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర వరప్రదాయినిగా పేరుగాంచిన కింగ్‌జార్జి ఆసుపత్రి(కేజీహెచ్)లో గురువారం చీకట్లు అలముకున్నాయి. ఆసుపత్రి శవాగారం వద్ద మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భూగర్భ విద్యుత్తు కేబుల్ నిర్మాణ పనులు జరుగుతుండగా తీగలు తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. పలు వార్డుల్లో రోగులకు వైద్యసేవలు అందించడంలో ఆటంకాలు ఎదురయ్యాయి. జనరేటర్ల సహాయంతో కీలక విభాగాలకు విద్యుత్తు సరఫరా చేశారు. నర్సులు కొవ్వొత్తుల వెలుగుల్లో విధులు నిర్వహించాల్సి వచ్చింది. స్పందించిన అధికారులు యుద్ధప్రాతిపదికన విద్యుత్తు సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వైద్యాధికారులతో మాట్లాడి సమస్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల ఇబ్బందులపై ఆరా తీశారు. వెంటనే మరమ్మతులు చేయించి విద్యుత్తు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

8, 9 తేదీల్లో జూనియర్ లిటరరీ ఫెస్ట్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సంధ్యా గోదె, ప్రియ ఉప్పలపాటి, సోనల్ శారద, కంకటాల మల్లిక్, తదితరులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చరవాణులు, టీవీలకు అతుక్కుపోతున్న చిన్నారుల కోసం 'వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్' వేదికగా నిలుస్తుందని 'లిట్ లాంటర్న్ కల్చర్ అండ్ లిటరేచర్ సొసైటీ' డైరెక్టర్ సంధ్యా గోదె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫెస్ట్‌లో పాల్గొనే అవకాశంతోపాటు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. సిరిపురంలోని ఓ హోటల్లో గురువారం ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీచ్ రోడ్డులోని హవా మహల్‌లో ఈనెల 8, 9 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 100కు పైగా ఆకట్టుకునే సెషన్స్ ఉంటాయని, ఇందులో 4 నుంచి 16 ఏళ్ల చిన్నారులే ఎక్కువగా పాల్గొంటారన్నారు. ఇప్పటివరకు 2 వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారని, వాకిన్ రిజిస్ట్రేషన్ల ద్వారా మరింత మంది స్లాట్లు బుక్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ ఫెస్ట్‌కు సంబంధించిన గోడపత్రికను సొసైటీ డైరెక్టర్లు సోనల్ శారద, ప్రియ ఉప్పలపాటి, కంకటాల షాపింగ్‌మాల్ సీఎండీ కంకటాల మల్లిక్, పేజెస్ బుక్ స్టోర్ అధినేత సునీల్ నెవాటియా ఆవిష్కరించారు.

'రాశా' కుటిల వ్యూహం..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే

గాజువాకలో సీసీఎస్ (క్లోజ్డ్ కాంపాక్షన్ సిస్టం) ప్రాజెక్టులో భాగంగా రూ.17 కోట్లతో చేపట్టే భారీ షెడ్డు నిర్మాణం టెండర్ 'రాశా' సంస్థకు దక్కేలా జీవీఎంసీ మెకానికల్ ఇంజినీరింగ్ అధికారులు పావులు కదుపుతున్నారు. దీని వెనుక 'రాశా' కుటిల వ్యూహం దాగి ఉందని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

టెండర్ దక్కేలా ఇంజినీరింగ్ అధికారుల ప్రయత్నాలు

గాజువాక చెత్త తరలింపు కేంద్రంలో నిల్వ ఉన్న వ్యర్థాలు

నోటీసు జారీ చేసినా..! : గాజువాక చెత్త తరలింపు కేంద్రం నుంచి కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు చెత్తను తరలించే 'రాశా' సంస్థ గుత్తేదారు సరిగా పని చేయకపోవడంతో టన్నుల కొద్దీ వ్యర్థాలు యార్డులోనే నిల్వ ఉండిపోతున్నాయి. దీంతో గుత్తేదారు సంస్థను రద్దు చేసి, బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇటీవల జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇంజినీరింగ్ అధికారులు గుత్త సంస్థకు నోటీసు జారీ చేశారు. అయితే నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా మెకానికల్ ఇంజినీర్లు మద్దతుగా నిలుస్తున్నారు. భారీగా లబ్ధి పొందడమే దీనికి కారణమని తెలుస్తోంది.

'చెత్త కేంద్రం' సందర్శన

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచన మేరకు విశాఖ వచ్చిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గురువారం గాజువాక చెత్త తరలింపు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చెత్త నిల్వలను పరిశీలించి, తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే 'రాశా' గుత్త సంస్థపై ఇటీవల తీసుకున్న చర్యలను ఇంజినీరింగ్ అధికారులు దాచి పెట్టారు. జీవీఎంసీ పరిధిలో సీసీఎస్ ప్రాజెక్టులు 'రాశా' మాత్రమే నిర్మించిందని మద్దతుగా మాట్లాడారు. దీంతో టెండర్‌కు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు రాశా ప్రతినిధులు, జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు సోమవారం విజయవాడ రావాలని పట్టాభిరామ్ సూచించారు. ఈ పరిణామాలపై ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

'పాఠశాలలకు ప్రహరీలు.. అర్హులకు పింఛన్లు..'

జడ్పీ స్థాయీ సమావేశంలో సభ్యుల విన్నపాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల స్థలాల చుట్టూ ప్రహరీలు నిర్మించాలని, శీతాకాలం నేపథ్యంలో వసతి గృహాల్లో విద్యార్థులకు వేడి నీళ్లు సమకూర్చాలని, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు జడ్పీటీసీలు కోరారు. జడ్పీ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 1 నుంచి 7 వరకు జిల్లా పరిషత్ స్థాయీ కమిటీ సమావేశాలు జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా పలు అంశాలపై జడ్పీటీసీలు మాట్లాడారు.

★ గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, వసతి గృహాల్లో పిల్లల్ని బయటకు పంపకుండా భద్రత చర్యలు చేపట్టాలని అరకు జడ్పీటీసీ రోషిణి కోరారు. ★ దివ్యాంగుల పింఛన్ల విచారణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వితంతువుల పింఛన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని గొలుగొండ జడ్పీటీసీ గిరిబాబు అన్నారు. ఎల్‌పీసీ (ల్యాండ్ పొజిషన్ సర్టిఫికేట్) ఉన్న వారు ఇళ్లు నిర్మించుకుంటున్నారని, వారికి వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు ఆరోపించారు. వెంటనే మండలాల వారీగా మంజూరైన ఇళ్ల వివరాలు తెలియజేయాలని కోరారు. ★ అల్లూరి జిల్లాలో రేషన్ సరకుల పంపిణీ సజావుగా సాగడం లేదని పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కోటవురట్ల ప్రాంతంలో గ్యాస్ సిలిండర్‌కు రూ.920 చొప్పున వసూలు చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపించాలని పలువురు కోరారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, చిత్రంలో జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

హాజరైన జడ్పీటీసీలు, జిల్లా అధికారులు

★ తల్లికి వందనం డబ్బులు నేటికీ పూర్తిస్థాయిలో తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ కాలేదని కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ ఆరోపించారు. సామాజిక ఆసుపత్రుల్లో మందుల కొరత ఉందని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

★ సభ్యులు లేవనెత్తిన అంశాలపై జిల్లా స్థాయి అధికారులు పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ నారాయణమూర్తి, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు. ★ ఇటీవల హత్యకు గురైన కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు చిత్రపటానికి సభ్యులు నివాళి అర్పించారు.

నేటి నుంచి అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు విశాలాక్షినగర్‌లోని బీవీకే కళాశాలలో శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు సునీల్‌మహంతి పేర్కొన్నారు. పోటీల్లో 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు హాజరు కానున్నారన్నారు. ఈ మేరకు భోజన, వసతి తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇతర వివరాల కోసం 99667 53209 నంబరుకు ఫోను చేసి విశాఖ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.భుజంగరావును సంప్రదించవచ్చునన్నారు.

ఏయూ సమగ్రాభివృద్ధికి పటిష్ఠ కార్యాచరణ: వీసీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. ఏయూ సెనేట్ సమావేశ మందిరంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

★ దీర్ఘకాలికంగా పరీక్షలు రాయని వారికి 'వన్‌టైమ్ సెటిల్‌మెంట్' కింద పరీక్షలు నిర్వహించనున్నాం. విద్యార్థులు సర్టిఫికెట్లు పొందే విషయంలో తత్కాల్ విధానం రద్దు చేసి మరింత సులభతరం చేస్తున్నాం. టీడీఆర్ హబ్‌లో ప్రవేశం పొందిన 735 మంది పీహెచ్‌డీ విద్యార్థుల సమస్యను సెనేట్‌లో చర్చించి పరిష్కరించాం. ★ ఏయూ ఆరోగ్య కేంద్రాలు 24గంటలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. శతాబ్ది వేడుకల గురించి పూర్వ విద్యార్థులకు తెలియజేయగా కొందరు విరాళాలిచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు రానున్న ఆదివారం విశాఖలోని పూర్వవిద్యార్థులతో ఓ సమావేశం నిర్వహిస్తాం.

మాట్లాడుతున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

★ గ్రామీణ విద్యార్థులకు చేరువగా ఈనెల 11వ తేదీన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. 'నా విభాగం-నా కుటుంబం' అనే నినాదంతో విభాగాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు 'సంధ్య' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

★ సీ4ఐ4 ల్యాబ్‌ను త్వరలో ప్రారంభించి పరికరాలపై శిక్షణ అందించడానికి 8మంది మాస్టర్ ట్రైనర్లను నియమిస్తున్నాం. ఎలిమెంట్ భవనంలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీకి పరికరాలు సమకూరుస్తాం. క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులో త్వరలో ఇద్దరు నిపుణులను నియమిస్తాం. పూర్వోదయ పథకంలో భాగంగా వసతి గృహ భవనాల నిర్మాణానికి రూ.170 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాం.' అని వీసీ వివరించారు.

★ అనంతరం గ్రామీణ విద్యార్థుల కోసం రూపొందించిన కార్యక్రమాల ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, డీన్‌లు ఆచార్య శ్రీనివాసరావు, ఆచార్య సాల్మన్ బెన్నీ పాల్గొన్నారు.

వంతెనపై భారీగా నిలిచిన వాహనాలు

రోడ్డుపై గుంతలో నెమ్మదిగా వెళ్తున్న చోదకులు

పనులు సాగవు.. వాహనాలు కదలవు..!

షీలానగర్-కాన్వెంట్ కూడలి మార్గంలో వంతెనపై ఉన్న రహదారికి మరమ్మతులు చేయడానికి వారం రోజుల కిందట అక్కడక్కడా గుంతలు పెట్టి వదిలేశారు. ఇప్పటి వరకు ఎటువంటి పనులు చేపట్టలేదు. కదుపుల కారణంగా వాహనాలు నెమ్మదిగా వెళ్తుండటంతో నిత్యం వంతెనపై ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ మార్గంలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటువంటి రద్దీ దారుల్లో పనులు వేగవంతం చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. - ఈనాడు, విశాఖపట్నం

భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లపై ఆరా..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలిక వసతుల ఏర్పాటుపై ఆరా తీసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి వస్తున్న ప్రతినిధులు, అతిథులు తిరిగి వెళ్లే వరకు అన్ని విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రులు వివిధ దేశాలు పర్యటించి ఉత్తమ కంపెనీలను స్వయంగా ఆహ్వానించారని, ఈ సదస్సులో సుమారు 93వేల మంది అతిథులు, ప్రతినిధులు రానున్నారని పేర్కొన్నారు.

సదస్సు ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలిస్తున్న పట్టాభిరామ్

దేవస్థానంలో వేలం పాటల నిర్వహణ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం వివిధ హక్కులకు సంబంధించి గురువారం వేలం పాటలు జరిగాయి. కొండ దిగువన కార్యాలయ భవనంలో జరిగిన వేలాన్ని ఏఈవోలు వి.రమణమూర్తి, పిల్లా శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. భైరవవాక కలొని భైరవుడి సన్నిధిలో కొబ్బరి చెక్కలు పోగుచేసుకొనేందుకు రూ.2,02,419, శ్రీనివాసనగర్‌లోని దుకాణం నంబర్ 4 నెలకు రూ.9 వేలు, ఆనందపురం మండలం గంగసాని ఆగ్రహారంలోని ఫలసాయం తోట రూ.1.26 లక్షలు, పుష్కరిణి చెరువు గట్టుపై కొబ్బరి చెట్ల ఫలసాయం అనుభవానికి రూ.1.80 లక్షలు, గోపాలపట్నంలోని బుధవారం సంత ప్రాంతంలో ఆశీలు వసూలుకు రూ.2 లక్షలు, పూలతోట ఫలసాయం అనుభవానికి రూ.12,800, పెందుర్తిలోని వ్యవసాయ భూమికి రూ.7,200 చొప్పున వివిధ కాల వ్యవధులకు పాటదారులు వేలంలో దక్కించుకున్నారు. ఈవో ఆమోదం అనంతరం హక్కులు ఖరారవుతాయని అధికారులు పేర్కొన్నారు. సింహగిరిపై క్యాంటీన్, చెప్పులు భద్రపరిచే కేంద్రం, కొండ దిగువన ఒక దుకాణం వేలం నిర్వహణ వాయిదా వేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రతినిధి శ్రీధర్, పర్యవేక్షకులు జీవీఎస్‌కే ప్రసాద్, సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

నేడు ఎంఏ షరీఫ్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు ఎం.ఏ.షరీఫ్ శుక్రవారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో నగరానికి చేరుకుని, గవర్నర్ బంగ్లాలో కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని, సాయంత్రం కలెక్టర్ హరేందిరప్రసాద్‌తో కలిసి మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారు. 8న అనకాపల్లి జిల్లాలో పర్యటించి, అదే రోజు సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడకు వెళ్తారు.

డిఫెన్స్ అకాడమీ విద్యార్థి బలవన్మరణం

సబ్బవరం, న్యూస్‌టుడే: ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన సబ్బవరం మండలంలోని బీటీఆర్ డిఫెన్స్ అకాడమీలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. సీఐ రామచంద్రరావు తెలిపిన వివరాల మేరకు.. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన తుర్పాటి వీరబాబు(19) బీటీఆర్ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ప్రస్తుతం కళాశాలలోనే ఉంటూ ఉద్యోగానికి సన్నద్ధమవుతున్నారు. స్వగ్రామం వెళ్లాలని బుధవారం సాయంత్రం ప్రిన్సిపల్ బలిరెడ్డి ఉమామహేశ్‌కు వాట్సప్ ద్వారా సమాచారం అందించారు. ప్రిన్సిపల్ ఓకే అని తిరిగి సమాధానమివ్వడంతో మరుసటి రోజు ఉదయం కళాశాలలో నిర్వహించే పీటీ క్లాసుకు వెళ్లలేదు. తోటి విద్యార్థులంతా పీటీకి ముగించుకొని వచ్చేసరికి వీరబాబు తన గదిలో ఉరేసుకొని ఉండడాన్ని గమనించి ప్రిన్సిపల్‌కు తెలియజేశారు. ఆయన సబ్బవరం పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారమందించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి దుర్గ కువైట్‌లో ఉంటున్నారు.

డిసెంబరు 9 నుంచి 'విశాఖ బాలోత్సవం'

అల్లిపురం, న్యూస్‌టుడే : డిసెంబరు 9, 10, 11 తేదీల్లో 'విశాఖ బాలోత్సవం' నిర్వహిస్తామని సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.ఎస్.రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం డాబాగార్డెన్స్ సమీప అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెయింట్ ఆంథోని పాఠశాలలో విశాఖ వ్యాలీ రోటరీ ట్రస్ట్ సహకారంతో బాలోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు 76 విభాగాల్లో పోటీలు జరుగుతాయని, ఈ మేరకు నగరంలోని అన్ని పాఠశాలలకు ఆహ్వానం పంపుతామన్నారు. అనంతరం సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రతినిధులు నాగేశ్వరరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our NAD KOTHA ROAD BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT P	50	4,000	2,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager **Mr.S.SRINIVASA RAO,** for further details., **Mobile No. 80083-13115, Landline: 0891-2572015, 2572735**

16 నెలల్లో రూ.150 కోట్ల అభివృద్ధి పనులు

మధురవాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 నెలల్లో జీవీఎంసీ పరిధిలోని 8 వార్డుల్లో రూ.150 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఏడోవార్డు ఎన్‌జీఓస్ కాలనీలో రూ.7.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 18 అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. మధురవాడ ప్రాంతానికి మంచినీటి సరఫరా కోసం రూ.500 కోట్లు, భూగర్భ మురుగునీటి వ్యవస్థకు రూ.465 కోట్లు వెచ్చించేందుకు ఆమోదం లభించిందన్నారు. తెదేపా హయాంలో మొదలుపెట్టిన మాస్టర్‌ప్లాన్ రోడ్లను వైకాపా అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. భోగాపురం విమానాశ్రయం వచ్చే ఏడాది జులైకి సిద్ధం కానుండటంతో సంబంధిత రోడ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జోన్-2 జెడ్సీ కె.కనక మహాలక్ష్మి, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, కాళింగ, నగరాల కార్పొరేషన్ల డైరెక్టర్లు మామిడి దుర్గారావు, నాగోతి సూర్యప్రకాష్, గరే గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

ప్రతి శుక్రవారం గంటా గ్రీవెన్స్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతి శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మధురవాడ జీవీఎంసీ జోన్-2 కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్‌లో పాల్గొంటారన్నారు. ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో తీసుకొస్తే పరిష్కారం చూపుతారన్నారు.

నిండుకున్న సామగ్రి.. నిలిచిన గృహ నిర్మాణాలు..!

ఈనాడు, విశాఖపట్నం

జిల్లాలోని గృహనిర్మాణాల ప్రగతి తీసికట్టుగా మారింది. కొద్ది రోజులుగా లేఅవుట్లలో పనులు నిలిచిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికి ముప్పావు శాతానికిపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాల్సి ఉండగా ఆ దిశగా అడుగులు పడటం లేదు. ప్రస్తుతం నిర్మాణ సామగ్రి కొరత కనిపిస్తోంది. ఈ డిసెంబరు నాటికి నిర్మాణాలను పూర్తి చేయాలనేది లక్ష్యంగా పెట్టుకోగా అప్పటికైనా దాన్ని చేరుకుంటారా అనేది అనుమానమే.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న సంస్థ ఎండీ అరుణ్‌బాబు తదితరులు

జిల్లాకు మంజూరైన ఇళ్లు	1,00,000
పూర్తయినవి	54,000
వివిధ దశల్లో ఉన్నవి	26,000
పనులు ప్రారంభం కానివి	20,000

➤ గుత్తేదారులకు రూ.25కోట్ల బకాయిలు

➤ డిసెంబరుకు లక్ష్యం చేరుకోవడం కష్టమే

విడుదల కాని బకాయిలు: జిల్లా పరిధిలోని గృహ నిర్మాణాలు జరుగుతున్న లేఅవుట్లలో నిర్మాణ సామగ్రి దాదాపు అయిపోయింది. ఇసుక, సిమెంటు, ఐరన్ నిల్వలు నిండుకున్నాయి. ప్రస్తుతం పనులు ఆగిపోవడంతో నిల్వల గురించి అధికారులు పట్టించుకోవడంలేదు. గుత్తేదారులకు కొద్ది రోజులుగా బకాయిలు విడుదల చేయలేదు. జిల్లాలో ఇప్పటి వరకు నిర్మించిన గృహాలకు రూ.25 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో వారంతా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. కొన్ని ఇళ్లకు సంబంధించి బిల్లులు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. నిర్మాణాలను జియోట్యాగ్ చేయడంతోపాటు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. 40వేల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఆయా ప్రక్రియలు ప్రారంభం కాలేదు.

క్షేత్రస్థాయిలో పరిశీలన: రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ అరుణ్‌బాబు గురువారం జిల్లాలో పర్యటించారు. సబ్బవరం మండలంలోని గంగవరం లేఅవుట్, ఆనందపురం మండలం రామవరం లేఅవుట్‌లలోని గృహాలను సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబుతో కలిసి పరిశీలించారు. జిల్లాలో పూర్తి చేయాల్సిన ఇళ్ల గురించి ఆరా తీసి డిసెంబరు చివరి కల్లా లక్ష్యం చేరుకోవాలని ఆదేశించారు. చివరి దశలో, మిగిలిన దశల్లో ఉన్నవాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పూర్తయిన వాటికి బిల్లులు అప్‌లోడ్ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. సంస్థ ఎస్‌ఈ కృష్ణయ్య, పీడీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసం.. ఇద్దరి అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసగించి దోచుకున్న నగదును మ్యూల్ ఖాతాలతో బయటకు తెచ్చి క్రిప్టో కరెన్సీగా మార్చి సైబర్ నేరగాళ్లకు అందిస్తున్న ఇద్దరు వ్యక్తులను గురువారం సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. కూర్మన్నపాలేనికి చెందిన ఉక్కు పరిశ్రమ విశ్రాంత ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు ఉద్యోగం పేరుతో మోసగించి రూ.15.51 లక్షలు దఫదఫాలుగా కాజేశారు. దీనిపై 'నేషనల్ సైబర్ క్రైం పోర్టల్'కు ఆయన ఫిర్యాదు చేయడంతో సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేశారు. ప్రస్తుతం నల్గొండ జిల్లా నండిగూడెంకు చెందిన కొప్పెర విష్ణువర్ధన్ (21), సరగండ్ల కృష్ణయ్య (45)లను నేరస్థులుగా గుర్తించారు. వీరు తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకుల్లో పదుల సంఖ్యలో ఖాతాలు తెరిచి అక్రమంగా ఆర్థిక లావాదేవీలు చేస్తున్నట్లు కనుగొన్నామని పోలీసులు పేర్కొన్నారు. వీరిరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సైబర్ క్రైం సీఐ పేర్కొన్నారు.

కొప్పెర విష్ణువర్ధన్

సరగండ్ల కృష్ణయ్య

ముట్టడికి వస్తే కండువాలతో ఆహ్వానిస్తాం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భాజపా కార్యాలయాలు ముట్టడించాలని కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో వారిపై ఎదురుదాడికి దిగడం కంటే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడానికి సిద్ధమైనట్లు భాజపా నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో నాయకులు భాజపా జెండాలు, కండువాలు పట్టుకొని కాంగ్రెస్ నాయకుల కోసం ఎదురు చూశారు. వారెవరూ రాకపోవడంపై ఎద్దేవా చేశారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి సుజాత రాజ్, పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌ఛార్జి ప్రకాష్‌రెడ్డి, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి బొండాడ నరేంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం వద్ద కండువాలతో భాజపా శ్రేణులు

వ్యక్తిపై ముగ్గురు కత్తితో దాడి

అక్కిరెడ్డిపాలెం (నాతయ్యపాలెం), న్యూస్‌టుడే : నాతయ్యపాలెంలో ఓ వ్యక్తిపై ముగ్గురు కత్తితో దాడి చేసి గాయపర్చడం కలకలం రేపింది. వివరాలు ఇలా.. నాతయ్యపాలెం రైల్వే ట్రాక్ సమీపంలో దొడ్డి వెంకటరమణ(60) రాత్రి సమయంలో మద్యం బాటిళ్లు అమ్ముతుంటాడు. అదే ప్రాంతానికి చెందిన రాజు, జనతా, సురేశ్‌లు బుధవారం అర్ధరాత్రి మద్యం కావాలని అడిగారు. డబ్బులివ్వాలని కోరగా వారు ఘర్షణపడి వెళ్లిపోయారు. గురువారం తెల్లవారుజామున మళ్లీ వచ్చి దుర్భాషలాడి కత్తితో వెంకటరమణను గాయపరిచారు. క్షతగాత్రుడిని గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న గాజువాక పోలీసులు ఆసుపత్రి వద్ద బాధితుడి నుంచి వివరాలు సేకరించారు.

చికెన్ ధరలు
(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	108	105
లైవ్	135	125
డ్రెస్డ్	196	220
స్కిన్‌లెస్	223	230

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్, సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 93969 99669.

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+ G+1) Very Good Rental Property. Immediate Sale. Good Location ✆ 9885824528.

SUJATHANAGAR

వేపగుంట BRTS రోడ్డుకి అతి చేరువలో తక్కువ ధరకే Indp. హౌస్ & గ్రూప్ హౌస్‌లు 2BHK, 3BHK ఇళ్ల అమ్మకమునకు కలదు. ✆ 8374373299.

PLOT FOR SALE

BHOGAPURAM

200 Sq.Yards N/E Corner Vuda Plot at Savaravalli 500 Mts From Highway Nr. Bhoghapuram Airport. ✆ 9704910838

TAGARAPUVALASA

Tagarapuvalasa Opp. International School & Nr. Beach Coastal Corridor Villa Project & VUDA Plots. 90% Loan. ✆ 9182716948.

JOBS

WANTED Male marketing vice principals, computer operators and female telecallers qualification any Degree, Age limit: 25 to 45 years. Salary:12000/- to 20000/-, Working location: MasterMinds College Vizag, Contact: 8008557071, 92487 22267.

WANTED Male marketing vice Principals, Computer operators and female telecallers qualification any Degree: Age limit: 25 to 45 years. Salary: 12000/- to 20000/-, working location: Master Minds College Vizag. Contact: 8008557071, 9248722267.

Wanted Receptionsit (F) Age 30 above, Any Degree, English & Hindi Must, Field Executives @ Akkayyapalem. Ph: 9348738659

Need Teaching Staff for ITI Electrician / Fitter Trades Anakapalli / Atchutapuram Salary: 15K Contact: 7032015042.

We Req. Male / Female Executives & Technicians, Acnts Asst. Int. Walk. into: Godrej Interio 3rd Lane, Dwarakanagar, VSP.

ఉద్యోగ అవకాశం
ప్రముఖ సంస్థలో వైజాగ్‌లో మా బ్రాంచీలయందు ఈ క్రింది ఉద్యోగముల కొరకు అభ్యర్థులను ఎంపిక చేయబడును.
❖ మేనేజర్స్ / మేనేజర్ ట్రైనీస్ : M/F
❖ కో-ఆర్డినేటర్స్ : M/F
అర్హత: ప్రైవేట్/ప్రభుత్వ సంస్థలలో పనిచేయువారు & పదవీ విరమణ చేయువారు.
MONTHLY PACKAGE: 40 వేలు నుండి లక్షా పది వేలు వరకు నిర్ణయించబడినది.
గమనిక: 1. పైన పేర్కొన్న ఉద్యోగము, మంత్లీ ప్యాకేజ్ ఇంటర్వ్యూ సమయంలో తెలియజేయబడును. 2. వెంటనే అపాయింట్ చేయబడును.
ఇంటర్వ్యూ జరుగు తేది: 7,8 నవంబర్ - 26
Con: K.B.S. SEKHAR DOCTORS COLONY, VSP
✆ 9290060887 9177296835

ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లోపు గల ఫిమేల్ అసిస్టెంట్స్ కావలెను. జీతం 18K. వసతి సౌకర్యం కలదు. Ph: 9347168811.

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమో పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

స్కూల్, కాలేజ్‌స్, వర్క్ ఫ్రం హోమ్ వర్క్ చేయుటకు 10th/ ఇంటర్/ డిగ్రీ విద్యార్హత కలిగిన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. వయస్సు 20-40 సం॥ SSR సర్వీసెస్, పెందుర్తి ✆ 9666340321.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను. జీ: 18-30వేలు+వసతి.8106172211

నూతనంగా ప్రారంభించే మాసంస్థ టీం లీడర్స్, గృహిణులు, రిటైర్డ్‌పర్సన్స్ కావలెను. ఆకర్షణీయమైన 5 అంకెల జీతం. Ph: 8885832227, 9032838397.

వైజాగ్ జోనల్ ఆఫీసులో మేనేజర్స్‌గా పనిచేయుటకు 25 సం॥ నిండిన M/F కావలెను. గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్‌కి ట్రైనింగ్ ఇచ్చి వర్క్ ఫ్రం హోమ్ ఇవ్వబడును. 20 మందికి మాత్రమే. 9848889021, 9701014777

వాంటెడ్ ఆఫీస్ అసిస్టెంట్ (M) జీ॥ 15వేలు, 2 వీలర్ ఉండాలి, ★ **రిసెప్షనిస్ట్ F** & No పార్కింగ్ బోర్డ్స్ పెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 8978726685.

20మంది, గాజువాక, గంట్యాడ, షీలానగర్ టీటైమ్‌లో పనిచేయుటకు హెల్పర్స్, క్యాషియర్స్, సూపర్‌వైజర్స్, బజ్జీ మాస్టర్స్ కావలెను. జీతం: 12K- 15K, 9963934934.

BPOవాయిస్, నాన్‌వాయిస్ నెట్ వర్కింగ్, టెలికాలింగ్ కౌన్సిలర్, చాట్‌ప్రోసస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, సెక్యూరిటీస్, 10th, డిగ్రీ, MBA, బీటెక్, డిప్లమో 8341177761

గురుద్వారా జం. హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M/F) కావలెను. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాట్లాడగలగాలి. అర్హత: 10th/ ఇంటర్/ డిగ్రీ. ✆ 7801065222.

FACULTY/ TEACHERS

స్కూల్ స్థాపించాలని ఆశయం ఉన్న 25-45సం॥ మహిళలకు స్కూల్లో వర్కింగ్ పార్టనర్‌షిప్ ఇవ్వబడును నోఇన్వెస్ట్‌మెంట్, నోరిస్క్, నోటెన్షన్ గాజువాక 8096767935.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మదురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

K.S.N. శర్మ టూర్స్ పంచారామాలు, అన్నవరం యాత్రా స్పెషల్. ఏ.సి. స్లీపర్ బస్: టికెట్ వెల: 2200/- - 3300/-. బస్సు బయలుదేరు తేది: 7-11-25, మధ్యాహ్నం. Con: K.S.N.: 9440367464, P.S.N.: 9948715355.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 మాస్ జాతర
స్క్రీన్-2 గర్ల్‌ఫ్రెండ్

బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండు

పరవాడ, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. గురువారం వాడచీపురుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు, జీతాలు సకాలంలో చెల్లించాలన్నారు. గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సీఐటీయూ ప్రతినిధులు ఆదిలక్ష్మి, రత్నకుమారి, సత్యవతి, పార్వతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

పెందుర్తి, న్యూస్‌టుడే : మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ఆవరణలో రెండో రోజు జరిగిన జనవాణి కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాడి మోహన్‌కుమార్, పోతిరెడ్డి అనిత, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెంలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. - కిలాడునాయుడు
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సీహెచ్ త్రిమూర్తులు, గ్రామ కార్యదర్శి.
?: సబ్బవరం కొత్తకాలనీ కాలనీలో అంతర్గత రహదారులు లేవు. -ఎం.భాస్కరరావు
✓: రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - టి.రాజేశ్వరరావు, గ్రామకార్యదర్శి.
పెందుర్తి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి వెలంపేటలోని 15/2 స్తంభంపై వీధి దీపం వారం రోజులుగా వెలగడం లేదు. - నర్సేశ్వరరావు
✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - సోమేశ్, వీధి దీపాల నిర్వహణ ఏఈ.
పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. రాత్రుళ్లు చీకటిగా ఉంటుంది. -శ్రీనివాస్
✓: వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - రమేశ్‌నాయుడు, ఎండీఓ, పరవాడ
వేపగుంట, న్యూస్‌టుడే : ?: వేపగుంట 484 సచివాలయం ఎదుట కాలువపై ఉన్న మ్యాన్‌హోల్ మూత పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. -అప్పారావు
✓: కొత్త మూత వేయిస్తాం. - దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం ఈఈ, జోన్-8

స్పందనకు వందనం

మురుగు తొలగించారు

శాంతివాని పాలెం(వేప గుంట), న్యూస్‌టుడే: శాంతివానిపాలెం ప్రధాన రహదారిలో నిలిచిపోయిన మురుగు నీటిని పారిశుద్ధ్య కార్మికులు గురువారం శుభ్రం చేశారు. 'ఈనాడు'లో 'మురుగు నీటితో అవస్థలు' శీర్షికతో ఈ నెల 6న ప్రచురితమైన వార్తకు ప్రజారోగ్య విభాగం వైద్యాధికారి అప్పలనాయుడు స్పందించారు. సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఆహ్లాదం.. ఆరోగ్యం..!

సమష్టి కృషితో ఎన్ఏడీ లేఅవుట్ ఉద్యానవనం అభివృద్ధి

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే

ప్రజల సమష్టి కృషితో ప్రజాదరణ సర్వసాధారణం. సామాజిక అవసరాలు తీరి, సదుపాయాల సమకూర్చడం నిరూపిస్తున్నారు జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెం పరిధి ఎన్ఏడీ లేఅవుట్, ఎల్ఐసీనగర్ వాసులు. జీవీఎంసీ నిధులతో స్థానికంగా నిర్మించిన ఉద్యానవనాన్ని మెరుగ్గా నిర్వహిస్తున్నారు.

ఆకట్టుకునేలా పార్కు ప్రాంగణం

ఇదీ పరిస్థితి..!

★ ఈ పార్కు నిర్మాణానికి 2020లో శంకుస్థాపన జరిగింది. నిధుల సమస్యతో మూడేళ్ల పాటు ఆగుతూ సాగిన పనులు ఎట్టకేలకు 2023లో పూర్తవడంతో, పార్కును ప్రారంభించారు. అప్పటి నుంచి కాలనీవాసులు అసోసియేషన్‌గా ఏర్పడి పార్కు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నాటిన మొక్కల్ని సంరక్షిస్తూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

★ బహిరంగ వ్యాయామ పరికరాలు, నడక మార్గాలు, బెంచీలు, ఇతర పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా శుభ్రం చేస్తున్నారు. రోజూ పిల్లలు, పెద్దలు పార్కులో వ్యాయామం చేస్తూ ఆటపాటలతో గడుపుతున్నారు.

చేయూత ఇస్తే..

ఇప్పటి వరకు పార్కులో సగం స్థలాన్ని మాత్రమే అభివృద్ధి చేశారు. మిగిలిన స్థలాన్ని తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ నిధులు మంజూరు చేస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ అంశంపై అధికారులు దృష్టిసారించాలని వారు కోరుతున్నారు.

అదేకు దుకాణాలు

పార్కుకు ఆనుకొని రెండు దుకాణాలు నిర్మించారు. వాటిపై వచ్చే అద్దెతో డబ్బులతో పార్కుకు వాచ్‌మెన్‌ను నియమించారు. ఆయనకు పార్కులోనే నివాస సదుపాయం కల్పించారు. పార్కు కమిటీ కొంత సొమ్ము సేకరించి నిర్వహణ పనులు కొనసాగిస్తున్నారు. అందరి సమన్వయంతోనే నిర్వహణ కొనసాగిస్తున్నామని కమిటీ కార్యదర్శి నాగేంద్రకుమార్ పేర్కొన్నారు.

పెందుర్తి అభివృద్ధికి ఎన్ఆర్ఏఎస్ విశేష కృషి

పెందుర్తి కూడలిలో అప్పలనాయుడు విగ్రహానికి పూలమాల వేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాంత అభివృద్ధికి పార్లమెంటు మాజీ సభ్యుడు మాజీ మంత్రి ఎన్.ఆర్.ఎ.ఎస్.అప్పలనాయుడు చేసిన కృషి మరువలేనిదని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. అప్పలనాయుడు మనుమడు, పీసీసీ సభ్యుడు ఆదారి రమేశ్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం పెందుర్తి కూడలిలో అప్పలనాయుడు శతజయంతి వేడుకలు బండారు పాల్గొని మాట్లాడారు. పెందుర్తిలో జూనియర్ కళాశాల, గ్రంథాలయం ఏర్పాటుతో పాటు అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలోని ఏదైనా ప్రభుత్వ భవనం, రోడ్డుకు ఆయన పేరు పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తొలుత ఆయన పెందుర్తి కూడలిలోని అప్పలనాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వేదికపై కేక్ కోశారు. వేడుకల్లో పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ మంత్రులు పి.బాలరాజు, గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద్, అదీప్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు. ● పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 1972 స్థల దానం చేసి నిధులు సమకూర్చిన ఎన్ఆర్ఏఎస్ అప్పలనాయుడు చిరస్మరణీయులని కళాశాల ప్రిన్సిపల్ డి.లలితకుమారి అన్నారు. ఆయన శతజయంతి సందర్భంగా కళాశాలలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ కళాశాలల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు బిట్టి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెందుర్తి జూనియర్ కళాశాలలో అప్పలనాయుడు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

విద్యార్థినికి అభినందనలు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ చదువుతున్న విద్యార్థిని ఎం.శ్రీజ ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగ అర్హత సాధించింది. ఆమెను గురువారం కళాశాల యాజమాన్యం సత్కరించింది. విజయనగరం లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జేవీల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఆమె ప్రతిభ చూపించింది. కళాశాల ఛైర్మన్ జి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ, నీతిస్ విభాగం అధిపతి కె.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా బాలికా శిశు అభివృద్ధి అధికారి జమీనా

ఆత్మరక్షణలో బాలికలకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే : బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని జిల్లా బాలికా శిశు అభివృద్ధి అధికారి జమీనా అన్నారు. గురువారం సబ్బవరం కేజీబీవీలో ఏర్పాటు చేసిన ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో, జూనియర్ కళాశాలల్లో రెండు నెలల పాటు తైక్వాండో, కరాటే, కుంగ్‌ఫూల్లో నైపుణ్యాలు నేర్పిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ వ్యవస్థాపకులు లక్ష్మీ స్వరాజ్యం, ఎంఈఓ ఎంజే.రవీంద్రబాబు, కేజీబీవీ ప్రిన్సిపల్ ఎ.మృదుల, ఉమ్మడి జిల్లా తైక్వాండో సంఘం ఉపాధ్యక్షుడు పి.మురళీకృష్ణ, సభ్యులు రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట సూరి.. అలరిస్తుంది

సబ్బవరం, న్యూస్‌టుడే : తపస్వీ ఆర్ట్స్ బ్యానర్‌పై పల్లా చాందిని నిర్మించిన 'రోలుగుంట సూరి' చిత్రం ఈనెల 14న విడుదల అవుతుందని, ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని డైరెక్టర్ పల్లా అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం సబ్బవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అగ్ర వర్ణాలు, బలహీన వర్గాల మధ్య జరిగే సంఘర్షణను ఇతివృత్తంగా తీసుకుని చిత్రాన్ని రూపొందించామన్నారు. చిత్రం మొత్తాన్ని ఉమ్మడి విశాఖ జిల్లాలోనే చిత్రీకరించామన్నారు. నటీనటులు నాగదుర్గ, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ అనిల్‌కుమార్

రక్తదానం చేస్తున్న ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు

రక్తదాన శిబిరానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ బీఎస్ రావు సతీమణి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా గురువారం పెందుర్తి శ్రీచైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో పెందుర్తి, ఎన్ఏడీ-1, 2 శాఖల నుంచి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్టీఆర్ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు హాజరై రక్తాన్ని సేకరించారు.

దేవానంద స్వామికి స్వాగతం

రాంపురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం గొరపల్లి పంచాయతీ పరిధి గంగమ్మపేట గ్రామానికి చెందిన శివానంద ఆశ్రమం వ్యవస్థాపకులు విష్ణు దేవానంద సరస్వతీ స్వామికి గురువారం రాంపురం గ్రామంలో ఘన స్వాగతం లభించింది. ఆయన దేవానంద సరస్వతీ స్వామి ఆశ్రమంలో చాతుర్మాస దీక్ష పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, డాక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

దేవానంద స్వామిని సత్కరిస్తున్న స్థానికులు

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం హోటల్ దసపల్లాలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ డాక్టర్ జితేంద్రశర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు పి.భాస్కరరావు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయండి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని విశాఖ జిల్లా డీఎల్‌డీవో ఉషారాణి ఆదేశించారు. పెందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పన్ను వసూళ్లు త్వరితం చేయడంతో పాటు పాత బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆన్‌లైన్ చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కౌశలం సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, తదితర సదుపాయాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయం పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న డీఎల్‌డీవో ఉషారాణి

వ్యాపార భాగస్వాముల సమావేశం

పరవాడ, న్యూస్‌టుడే : పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లోని శకుంతల ఆడిటోరియంలో గురువారం ఏర్పాటు చేసిన వెండర్ మీట్ కార్యక్రమాన్ని ఈడీ సమీర్‌శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు నెలల పాటు జరిగే ప్రివెంటివ్ విజిలెన్స్ ప్రచారంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో విశాఖ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 110 మంది గుత్తేదారులు, విక్రయదారులు, ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విక్రయదారులతో ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ

ఉక్కులో ఛార్జింగ్ వద్దు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, గుత్తేదారులు, సరఫరాదారులు, సందర్శకులు ఎవరూ కర్మాగారంలో విద్యుత్తు వాహనాలకు ఛార్జింగ్ పెట్టకూడదని అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా ఛార్జింగ్ పెట్టినట్లు తెలిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. దీనిపై ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

శిథిల రహదారితో అవస్థలు

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం వాడచీపురుపల్లి నుంచి వెంకటాపురం వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోతున్నారు. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి, రాళ్లు తేలడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటోందని వారు ఆవేదన చెందుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం రెండు నెలల కిందట రహదారి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినా, నేటికీ పనులు ప్రారంభించలేదు. సంబంధిత అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇలా ఉంటే వ్యాధులు రావా ....?

ఫోకస్

వేపగుంట, న్యూస్‌టుడే : 94వ వార్డు గంగిరెడ్లకాలనీ ప్రాథమిక పాఠశాల ముందు ఖాళీ స్థలం అధ్వానంగా ఉంది. కాలనీ వాసులు చెత్తను తీసుకువచ్చి ఇక్కడ పడేస్తున్నారు. దీంతో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయింది. సచివాలయ కార్యదర్శులు ఇంటింటి సర్వే చేపట్టి తడి, పొడి చెత్త డబ్బాలు వాడుతున్నారా లేదా అన్నది పరిశీలించకపోవడం, నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించకపోవడంతో ఇక్కడి కాలనీవాసులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. సచివాలయ సిబ్బంది దీనిపై దృష్టిసారించకపోతే కాలనీలు, పాఠశాల పరిసరాలు అపరిశుభ్రమై విద్యార్థులు, కాలనీవాసులు రోగాల బారిన పడే ప్రమాదముందని పలువురు వాపోతున్నారు.

'బిలాస్‌పూర్- తిరుపతి' రైలు సమయాల మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : బిలాస్‌పూర్- తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్టుల సమయాలను మార్పు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ రైలు 8వ తేదీ నుంచి తెల్లవారుజాము 4 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 4.02 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 7.23 గంటలకు రాజమహేంద్రవరం, 11.50 గంటలకు విజయవాడ జంక్షన్, సాయంత్రం 6.53 గంటలకు రేణుగుంట, రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుతుంది.

గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

భక్తులు సమర్పించిన నైవేద్యం

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే : చినముషిడివాడ గౌరీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా గురువారం రాత్రి సారె ఊరేగింపు జరిగింది. మహిళలు వివిధ రకాల పిండి వంటలు, మిఠాయిలు, పండ్లతో చినముషిడివాడ పాత గ్రామం నుంచి సప్తగిరి నగర్‌లోని సంఘం భవనం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌరీపరమేశ్వరుల సన్నిధిలో సారె సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

వైభవంగా మరిడిమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలోని మరిడిమాంబ అమ్మవారి పండగను గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ మండల ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాదు, సర్పంచి వెన్నెల అప్పారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిరావు, స్థానిక నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి ఫొటోతో కూడిన క్యాలెండర్‌ను వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను వీధుల్లో మేళతాళాలు, బాణసంచా వెలుగుల నడుమ ఊరేగించి అనుపోత్సవం చేశారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మరిడిమాంబ సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు, గ్రామపెద్దలు

ఆయుర్వేద ఔషధాల పంపిణీ

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి పర్వతంపై కొలువైన కల్యాణ వేంకటేశ్వరుడి ఆలయంలో గురువారం భక్తులకు ఉచితంగా ఆయుర్వేద ఔషధాలను పంపిణీ చేశారు. త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో తయారు చేయించిన ఔషధాలను అందజేసినట్లు అర్చకులు శ్రీనివాసస్వామి తెలిపారు. ఆస్తమా, సైనసైటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ఈ ఔషధాలు నియంత్రిస్తాయని స్వామీజీ భక్త బృందం, అప్పన్నపాలెం వికాస తరంగణి సభ్యులు తెలిపారు. దీనికి ముందు ఆలయ ప్రాంగణంలో 108 పర్యాయాలు గోవింద, విష్ణుసహస్ర నామాలను భక్తులు పఠించారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ

వేపగుంట, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని గురువారం పలు ఆలయాల్లో ఘనంగా పూజలు జరిపారు. శివాలయాలు, పీఠాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. నాయుడుతోట సమీప రవినగర్‌లో బాలాత్రిపురేశ్వరి పీఠంలో నిర్వాహకులు బ్రహ్మర్షి వేదమూర్తి దివాకరుణి శ్రీరామచంద్రశేఖర్ ఆధ్వర్యంలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన దీపాలంకరణ ఆకట్టుకుంది. సత్తివానిపాలెం సమీప సీతారామగార్డెన్స్‌లోని సీతారామాలయంలో ఉత్సవమూర్తులకు పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు కె.నూకరాజు, ఎస్.చిరంజీవి, విద్యాసాగర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శివలింగాకారంలో దీపారాధన

అపరిచితులతో బాలికలు జాగ్రత్త

పెందుర్తి, న్యూస్‌టుడే : విద్యార్థినులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి... ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ సూచించారు. గురువారం మేహాద్రిగెడ్డ అంబేడ్కర్ బాలికల గురుకులంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా... తక్షణమే పోలీసులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. వ్యక్తిగత విషయాలను అపరిచితులు, ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

విద్యార్థినులకు సూచనలిస్తున్న సీఐ సతీశ్‌కుమార్

'ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

అల్లిపురం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కేంద్ర మంత్రి వర్గంలో చర్చించి, డిసెంబరు 31వ తేదీలోపు ప్రైవేటీకరణ రద్దు నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ ప్రక్రియ ఆపలేని పక్షంలో సీఎం చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు రావాలన్నారు. గూగుల్ సంస్థకు రూ.22 వేల కోట్ల ప్రజాధనాన్ని రాయితీగా ఇవ్వడం సరైంది కాదన్నారు. తుపాను బాధితులకు అరకొర నష్టపరిహారమే చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జి.సూర్యారావు, మహిళా నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

యువకుడి అదృశ్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలికి చెందిన బి.దిలీప్(29) జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలో డెలివరీ కార్యాలయాన్ని నడిపిస్తున్నారు. సంస్థలో పనిచేస్తున్న ఓ యువతితో సన్నిహితంగా ఉన్న ఆ యువకుడు ఇటీవల సెలవులపై ఊరు వెళ్లి తిరిగొచ్చాడు. ఈలోగా వ్యాపార లావాదేవీల విషయంలో యువతి, యువకుడి మధ్య వివాదం జరిగింది. మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యాడు. సోదరుడు ఉదయ్ గురువారం గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు నిర్వహించనున్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కశింకోట డీఈఈ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పురస్కారానికి ఎంపిక

సింధియా, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా కొనసాగుతున్న **ఎస్.వి.రమణ**(78) గవర్నర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురానికి చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే హిందుస్థాన్ షిప్‌యార్డు రోవర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడిగా ప్రాచుర్యం పొందారు. ఇప్పటికీ చురుగ్గా ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. త్వరలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు.

కర్మాగారంలో భద్రతా చర్యలు చేపట్టాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: కర్మాగారంలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించాలని కోరుతూ స్టీల్ ఇంటక్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకర్‌రెడ్డిని బుధవారం కలసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎం.రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, కె.వెంకటరమణ, మధు, ఎం.ఈశ్వరరావు, జి.సత్యారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

జె.శివశంకర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న ఇంటక్ నాయకులు

జాగృతి గీతం... 150 వందే మాతరం!
వందేమాతరం! జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణం!
ఈ యొక్క వందేమాతరం గీతం ప్రతిరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ శుభాకాంక్షలు
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Estd:1996
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✣ With or without AP PGCET Rank ✣ Hostel Facility available
✣ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- బైసన్ కాలామదన్
రాములమ్మ- బాహుబలి ది ఎపిక్
తాతా- కె-ర్యాంప్
సప్తగిరి- మాస్ జాతర

10న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10న భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. వివిధ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు డిగ్రీతో పాటు ఇతర విద్యార్హతలు ఉన్న వారు అర్హులన్నారు. 35 ఏళ్లలోపు వయసు ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, ధ్రువపత్రాలతో కళాశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 8555868681, 9948768778 నంబర్లలో సంప్రదించాలని ప్రధానాచార్యులు డా.పి.సురేఖ వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: రాజీవ్‌నగర్(ఎండాడ) కొండవాలు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. – అనీల్, స్థానికుడు ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేపడతాం. – సాయిరాం, ఏఈ

?: పీఎంపాలెం ఆఖరి బస్‌స్టాప్ దగ్గర ఆకాశ దీపాలు వెలగక అంధకారం నెలకొంటోంది. – పీఎంపాలెం వాసులు ✓: పరిశీలించి మరమ్మతులు చేపడతాం.–గాయత్రీ, విద్యుత్ ఏఈ

?: గాయత్రీనగర్ (పీఎంపాలెం)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – అరుణ్‌కుమార్ ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: మధురవాడ పరిధి మిథిలాపురిలో ఉన్న ఖుషీ షాపింగ్‌మాల్ పరిసరాల్లో రోడ్డు గతుకులమయంగా ఉంది. – బి.రాజు, మధురవాడ ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: తారకరామాలేఅవుట్ (రుషికొండ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – చలపతి రావు, రుషికొండ ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: అల్లూరి కూడలి (సాగర్‌నగర్) నుంచి బీచ్‌కు వెళ్లే దారిలో వాహనాలు ఎక్కడికక్కడ పార్కు చేయడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – ప్రయాణికులు ✓: అనధికార పార్కింగ్ వాహనాలపై కేసులు నమోదు చేస్తాం. – కె.వి.ఎస్.ఎన్. ప్రసాద్, ఆరిలోవ సీఐ

స్పందనకు వందన

వీధి దీపాలు వెలిగాయి

ఎండాడ, న్యూస్‌టుడే: బీసీకాలనీ (ఎండాడ)లో కొండవాలు ప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగక స్థానికులు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఏఈ సాయిరాం తమ సిబ్బందితో విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చారు.

పందుల నివారణకు చర్యలు

ఎండాడ, న్యూస్‌టుడే: అయోధ్యనగర్ (మధురవాడ) ప్రాంతంలో పదుల సంఖ్యలో పందులు గుంపులుగా చేరి పరిసరాలను పాడు చేస్తున్నాయని 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఆరోగ్య అధికారి రాజా రవికుమార్ తమ సిబ్బందితో పందుల నివారణకు చర్యలు తీసుకున్నారు.

పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

ఆనందపురం, న్యూస్‌టుడే: బంటుబిల్లి వారి కళ్లాలు పంచాయతీ దొంతలవారి కళ్లాల్లో ప్రాథమికోన్నత పాఠశాల భవనాలు శిథిలం కావడంతో వేరే చోట ఏర్పాటు చేయడానికి గురువారం రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో సర్వేనంబరు 39-5లో 50 సెంట్లు భూమిని పాఠశాల సముదాయం కోసం ఇచ్చేందుకు సర్వే నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ శ్రీనుబాబు వెల్లడించారు. బంటుబిల్లి గోవిందరావు, దొంతల అప్పలరాజు, వేములవలస పీఏసీఎస్ ఛైర్మన్ రౌతు నాగరాజు, వీఆర్వో పుష్పలత, సర్వేయర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వీరగాథలు తెలుసుకుందాం.. విజేతగా నిలుద్దాం

మధురవాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దేశభక్తిని నింపి వారిలో సృజనాత్మకతకు పదును పెట్టేందుకు కేంద్ర మానవ వనరులు, రక్షణ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా 'వీరగాథ ప్రాజెక్టు 5.0' పేరిట పోటీలు నిర్వహించనున్నాయి. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మూడో తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు అర్హులు. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలు జరగనున్నాయి. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు గడువు విధించారు.

ఈ నెల 10వ తేదీ వరకు గడువు

అంశాలు ఇలా..

వీరగాథ 5.0 పోటీల్లో పాల్గొనే విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికుల వీరగాథలు, వారి నుంచి నేర్చుకున్న విలువలను ప్రస్తావించాల్సి ఉంటుంది. వీటిని చిత్రలేఖనం, వక్తృత్వం, పద్యాలు, మల్టీమీడియా, వీడియోల రూపంలో తెలియజేయాలి.

★ విద్యార్థులు చిరునామాతో కూడిన తమ ప్రాజెక్టును https:/// www.mygov.in/ campaigns/veer-gatha// వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. వాటిని పరిశీలించిన తర్వాత ఉత్తమమైన వాటిలో 90 ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. ఎంపికైన జిల్లా ప్రాజెక్టుకు రూ. 5 వేలు, రాష్ట్ర ప్రాజెక్టుకు రూ.20 వేలు, జాతీయ ప్రాజెక్టుకు రూ.1.20 లక్షలు నగదు బహుమతులు అందజేస్తారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరముంది. పోటీలకు అన్ని పాఠశాలల నుంచి ఎంట్రీలు వెళ్లేలా కృషి చేయాలి.

చిత్రాలు గీసి.. ప్రతిభ చాటి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మధురవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రతిభాపాటవ పోటీలు ఎంతగానో దోహదపడతాయని మధురవాడ (దుర్గానగర్) నారాయణ జూనియర్ కళాశాల (డే క్యాంపస్) ఏజీఎం జి.మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. సంబంధిత కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'ప్రకృతి అందాలు' శీర్షికన గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జి.కార్తీక్ (ప్రథమ), ఎస్.తరుణ్(ద్వితీయ), ఎం.సూర్యతేజ్‌కౌశిక్ (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి ఏజీఎం జి.మనోజ్‌కుమార్, ప్రిన్సిపల్ ఎం.రాజేష్, అధ్యాపకుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందిస్తున్న ఏజీఎం, ప్రిన్సిపల్

సీఆర్‌జెడ్ ఉల్లంఘనలపై చర్యలకు ఆదేశం

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: సీఆర్‌జెడ్ ఉల్లంఘనలపై భీమిలి ఎగువపేట గ్రామాభివృద్ధి సంఘం, తదితరులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో గురువారం వాదనలు జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. భీమిలి తీరం వెంబడి నిబంధనలకు విరుద్ధంగా భీమిలి, తిమ్మాపురం, మంగమారిపేట ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టిన పలు బార్ అండ్ రెస్టారెంట్లపై రెండు వారాల్లో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని న్యాయంస్థానం ఆదేశిస్తూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసినట్లు వెల్లడించారు.

'సీపీఆర్'పై అవగాహన

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గీతం ఆసుపత్రి వైద్యనిపుణుల సహకారంతో గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడటంపై యువతకు గురువారం అవగాహన కల్పించారు. గుండె కొట్టుకోవడం, ఆగిపోయిన సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ప్రసారం చేసి ప్రాణాలు రక్షించడంలో సీపీఆర్ ప్రయోజనాలను వివరించారు. ఆయా అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీజీ రెడ్డి, ఆఫీసర్ డాక్టర్ వేదుల భరద్వాజ్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సెంటినీయల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శాంతి అంశంపైన స్థానిక సాయిసదనం భవనంలో గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 10 పాఠశాలల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ విజేతలను జిల్లాస్థాయి పోటీలకు పంపుతామని నిర్వాహకులు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.వి.ఎస్.నాయుడు, జి.శ్రీనివాసరావు, నిర్వాహకులు కె.మల్లికార్జునరావు, కె.ఎస్.ఎన్.మూర్తి పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆగని బస్సులు.. తప్పని నిరీక్షణ

మారికవలస కూడలిలో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

కొమ్మాది, న్యూస్‌టుడే: ప్రయాణికులకు ప్రభుత్వం అందించే ఆర్టీసీ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. మహిళలు, పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత సౌకర్యం కల్పించారు. అయితే బస్సులు రద్దీగా ఉండటంతో ఆయా బస్సు డ్రైవర్లు చాలా చోట్ల బస్‌స్టాపుల్లో నిలపకుండా వెళ్లిపోతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మారికవలస, కొమ్మాది, మధురవాడ కూడళ్లలో ఉన్న బస్‌స్టాపుల వద్ద పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. ఉదయం వేళ విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కూలీలు గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఒక్కోసారి బస్సుల వెనుక పరుగులు తీయాల్సిన పరిస్థితి రావడంతో ప్రమాదాలబారిన పడుతున్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులకు సైతం ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ప్రతి బస్‌స్టాపులో ఆర్టీసీ బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కమ్మేసిన పొగ మంచు

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ ప్రాంతాన్ని గురువారం ఉదయం పొగమంచు దుప్పటిలా కప్పేసింది. తెల్లవారుజాము నుంచే పొగ మంచు ప్రారంభమైంది. ఐదారు అడుగుల దూరంలో ఉన్న వారు కూడా కనిపించని పరిస్థితి. కొమ్మాది, మధురవాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉదయం 8 గంటల వరకూ మంచు పొరలు వీడలేదు. దీంతో జనం ఒక వైపు ఆహ్లాదకర సుందర దృశ్యాలను ఆస్వాదిస్తూనే మరో వైపు రహదారులపై ప్రయాణించే వాహనచోదకులు, పాదచారులు అప్రమత్తంగా ప్రయాణాలు సాగించారు.

శివశక్తినగర్‌లో పొగమంచు ఇలా..

హోరాహోరీగా రగ్బీ పోటీలు

విజేత క్రీడాకారులతో నిర్వాహకులు

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాది శాప్ క్రీడా మైదానం వేదికగా గురువారం ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి రగ్బీ పోటీలు హోరాహోరీగా సాగాయి. అండర్-17 విభాగంలో బాలబాలికలకు పోటీలు నిర్వహించగా ఆరు బాలుర జట్లు, నాలుగు బాలికల జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. 70 మందికి పైగా ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల, దిబ్బిడి ఉన్నత పాఠశాల ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించాయి. విజేతలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్‌గ్యాలియట్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగేశ్వరరావు, యామిని, రగ్బీ ఇన్‌ఛార్జి ఎన్.లలిత్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటరెడ్డి, సత్యం, తదితరులు అభినందించారు. వీరంతా నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు.

ముగిసిన కార్యశాల

ఈడీ డాక్టర్ ఎం.రాణి తదితర అధికారులతో వైద్య సిబ్బంది

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన అండ్ శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్) కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాల్లో భాగంగా 'ఏపీలో గిరిజన సంప్రదాయ వైద్య విధానాలు వంటి అంశాల'పై నిర్వహించిన రెండురోజుల కార్యశాల గురువారంతో ముగిసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) డాక్టర్ ఎం.రాణి, డాక్టర్ అక్కమ్మ, ఆర్‌వీ శాంతికుమారి, వేణుగోపాల్, బుల్లయ్య మాట్లాడారు. దాదాపు 30 రకాల గిరిజన ప్రాంతాల్లోని ఔషధ మొక్కల సంబంధిత పరిశోధనల గురించి చర్చించారు. రాష్ట్రంలోని పలు ఐటీడీఏల వైద్య సిబ్బంది, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

సింహాద్రినాథుడికి వైభవంగా స్వర్ణ పుష్పార్చన

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో దేవతామూర్తులకు అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

'బిలాస్‌పూర్- తిరుపతి' రైలు సమయాల మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : బిలాస్‌పూర్- తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్టల సమయాలను మార్పు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ రైలు 8వ తేదీ నుంచి తెల్లవారుజాము 4 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 4.02 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 7.23 గంటలకు రాజమహేంద్రవరం, 11.50 గంటలకు విజయవాడ జంక్షన్, సాయంత్రం 6.53 గంటలకు రేణిగుంట, రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుతుంది.

బీచ్‌రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నేర నియంత్రణ దిశగా బీచ్‌రోడ్డులో పలు ప్రధాన కూడళ్లలో పోలీసుల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సాగర్‌నగర్ పరిసర రహదారిలో గురువారం ఈ ప్రక్రియ చేపట్టారు. గతంలో ఆయా ప్రాంతాల్లో స్తంభాలకు అమర్చిన సీసీ కెమెరాలు పలుచోట్ల ఉప్పుగాలులకు దెబ్బతిని నిరుపయోగంగా మారాయి. పర్యాటకంగా బీచ్‌రోడ్డు ప్రాధాన్యం దృష్ట్యా వాటి స్థానే మరమ్మతుల నిర్వహణ, అవసరం మేరకు కొత్తవి ఏర్పాటు చేసే పనులు చురుగ్గా నిర్వర్తిస్తున్నారు.

దోపిడీకి పాల్పడిన నిందితుల అరెస్టు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీ డ్రైవర్‌పై దాడి చేసి నగదు దోపిడీ చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని భీమిలి క్రైం ఎస్సై ఎస్.సూర్యప్రకాశరావు తెలిపారు. చిట్టివలస-రాయ్‌పూర్ 26వ నంబరు జాతీయ రహదారిపై గతనెల 15వ తేదీ అర్ధరాత్రి దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఈ ఘటన జరిగిందన్నారు. పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చెందిన కచ్చల విష్ణుమూర్తి (42) సాలూరు నుంచి రాజమహేంద్రవరానికి మొక్కజొన్న లోడ్‌ను తీసుకెళ్తూ విశ్రాంతి కోసం రోడ్డు పక్కన ఆపారు. తగరపువలస ప్రాంతానికి చెందిన బొట్ట అప్పన్న (24), షేక్‌హుస్సేన్(23) లారీ డ్రైవరు వద్ద నున్న రూ.8 వేలు దోపిడీ చేసి సమీప ఆటోలో ఉన్న కొప్ప చిట్టిబాబు (19)తో కలిసి పారిపోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: బోని విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో పద్మనాభం స్వామి దీపోత్సవం ఏర్పాట్ల కారణంగా శుక్రవారం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ తెలిపారు. అనంతవరం, పెంట, గొల్లలపాలెం, గంధవరం, కొత్తకోవ్వాడ, పాతకోవ్వాడ, తిమ్మాపురం, పద్మనాభం ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు.

ఎండాడలో అగ్నిప్రమాదం

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధి ఎండాడలోని ఎంవీవీ గ్రీన్ ఫీల్డ్ గేటెడ్ కమ్యూనిటీలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దట్టమైన పొగలు వ్యాపించడంతో నివాసితులు అప్రమత్తమై బయటకు పరుగులు తీశారు. పది అంతస్తులు ఉన్న ఈ అపార్ట్‌మెంట్‌లో వందలాది కుటుంబాలు నివాసముంటున్నాయి. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

రేషన్ బియ్యం పట్టివేత

మిల్లును సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలోని శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లులో 13.2 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తహసీల్దార్ శ్రీనుబాబు గురువారం వెల్లడించారు. ఆ వివరాలిలా.. భీమిలి ఆర్డీవో అందించిన ఫిర్యాదు మేరకు పెద్దిపాలెం శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లుల్లో బుధవారం రాత్రి తనిఖీలు చేయగా అందులో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసిన 264 బస్తాల్లో 13.2 మెట్రిక్ టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించి మిల్లు యజమాని వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని మిల్లును సీజ్ చేశామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.

ఉచిత వైద్య శిబిరాలకు స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాదిలో గురువారం విజ్డిస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సంస్థ వ్యవస్థాపకులు తలశిల విజయమోహన్ ఆధ్వర్యంలో వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సంస్థ సేవకులు ఫణి, ఉప్పరయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) చర్మ వ్యాధుల చికిత్సా విభాగం (డెర్మటాలజీ) ఆధ్వర్యంలో సోరియాసిస్ వ్యాధికి గల కారణాలు, లక్షణాలపై అవగాహన కల్పిస్తూ గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని విభాగాధిపతి డాక్టర్ రాహుల్ రాయ్ ప్రారంభించారు. ప్రాథమిక దశలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడొచ్చన్నారు. పలువురికి రక్తపరీక్షలు, స్కిన్‌బయాప్సీ వంటి పరీక్షలు చేశారు. జిమ్‌సర్ ప్రో-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు తదితర వైద్య నిపుణులు పాల్గొన్నారు.

జిమ్‌సర్‌లో అవగాహన కల్పిస్తున్న వైద్య నిపుణులు

బ్లూఫ్లాగ్ బీచ్ కార్మికుల ఆందోళన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: తమను వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ టూరిజం బ్లూఫ్లాగ్ బీచ్ నిర్వహణ కాంట్రాక్టు కార్మికులు గురువారం ఆందోళన చేశారు. ఈ మేరకు రుషికొండ తీరంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఇక్కడ బీచ్‌లో దీర్ఘకాలంగా పని చేస్తున్న 31 మందిని కొత్తగా కాంట్రాక్టు పొందిన సంస్థ మూడు రోజుల క్రితం ఉద్యోగాల నుంచి అన్యాయంగా తొలగించిందని ఆరోపించారు. తక్షణమే తమను విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఆరిలోవ ఎస్సై వై.కృష్ణ సిబ్బందితో విచ్చేసి పరిస్థితిని సమీక్షించారు. తాము ఎవరినీ తొలగించలేదని కొందరు కార్మికులను వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతోనే ఇలా ఆందోళనకు దిగారని సదరు ప్రైవేటు సంస్థ మేనేజర్ శంకర్ చెప్పారు.

రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న కార్మికులు

ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఆధునిక వసతులతో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలిలో 50 ఏళ్ల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర వసతిగృహం స్థానే రూ.4.50 కోట్ల వ్యయంతో కొత్త భవనానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడకుండా భవనాన్ని పటిష్ఠంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.కృష్ణారావు, వార్డెన్ బి.సత్యనారాయణ, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

'సమ్మేటివ్-I పరీక్ష వాయిదా వేయాలి'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ నిర్వహించనున్న సమ్మేటివ్-1 పరీక్షలను బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాత్కాలికంగా కొద్దిరోజులు వాయిదా వేయాలని ఛైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 14వ తేదీ నుంచి వారం రోజులపాటు బాలల ఉత్సవాలు, గ్రంథాలయ వారోత్సవాలు జరగనున్నందున ఈ విషయంలో సర్కారు సానుకూలంగా ఆలోచించాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెం బీచ్‌రోడ్డులో భూగర్భ పనుల కోసం గోతులు తవ్వి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –ఉమ్మిడి భాస్కరరావు, జోడుగుళ్లపాలెం ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీనివాస్, ఏఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు పరిధి ఆదర్శనగర్‌లో మూడు వీధి దీపాలు వెలగడం లేదు. –ఎం.బి.నాగేశ్వరరావు, ఆదర్శనగర్ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. –గాయత్రి, ఏఈ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 22వ వార్డు న్యూరేసపువానిపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సమీప రహదారిపై వ్యర్థాలు తరలించక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -సూర్యనారాయణ, న్యూరేసపువానిపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీనివాస్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: 19వ వార్డు దళావారి వీధిలో చెత్త పేరుకుపోయి దోమల బెడద, దుర్వాసన వెంటాడుతోంది. –రాముడు, వెంకట్, స్థానికులు ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. –శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు శివాజీనగర్ ప్రధాన మురుగు కాలువలో చెత్త పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద వెంటాడుతోంది. –సత్యనారాయణ, శివాజీనగర్ ✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రత చర్యలు చేపడతాం. –ఆర్.రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులెప్పుడో?

కేఆర్ఎంకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గతంలో నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సామాజిక మరుగుదొడ్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. తూర్పు నియోజకవర్గంలోని పలు వార్డులలో గతంలో పలుచోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి అందుబాటులో ఉన్నప్పటికీ కనీస వసతులు లేకపోవడంతో వినియోగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. ★ ప్రధానంగా 23వ వార్డు ప్రియదర్శిని కాలనీలోని సామాజిక మరుగుదొడ్ల తలుపులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. నిర్వాహకులు తాత్కాలికంగా వాటికి తాళ్లు కట్టారు. శౌచాలయం లోపల టైల్స్ అధ్వానంగా ఉన్నాయి.

మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వెనుక మరుగుదొడ్డి నీళ్ల కుండీ పరిస్థితి

★ మద్దిలపాలెం ఆర్టీసీ సిటీ డిపో కాంప్లెక్సు వెనుక ప్రాంతంలో ఉన్న మరుగుదొడ్లకు నీటి సదుపాయం ఉన్నా లేనట్లే. ఇక్కడి సింటెక్సు ట్యాంకునకు రంధ్రాలు పడడంతో నీరంతా వృథాగా పోతోంది. ★ కృష్ణా కళాశాల-హెచ్‌బికాలనీ మార్గంలో ఉన్న శౌచాలయ భవనం వర్షం పడితే లోపల నీరు కారుతోంది. * 15వ వార్డు దుర్గానగర్ ప్రాంతానికి వెళ్లే మార్గంలోని మరుగుదొడ్డి పరిస్థితి అధ్వానంగా ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రియదర్శిని కాలనీ శౌచాలయంలో ఓ గది తలుపు దుస్థితి

విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జోన్-1 పరిధిలోని పెదవాల్తేరు సెక్షన్‌లో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈఈ పి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. దీనదయాళ్ డ్వార్ఫ్ కాలనీ, మంగాపురం, నౌకానగర్, విశాఖ ఐ ఆసుపత్రి, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో ఆయా సమయాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ★ సిరిపురం సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు. న్యూకాలనీ, నిపాలెం, సర్వభారతి స్టేడియం పరిసరాలు, మసీదు ప్రాంతం, వీఐపీ రోడ్డు, అమర్‌నగర్, సీబీఐ కాంపౌండ్, టింపనీ స్కూల్, సంపత్ వినాయక ఆలయం, రామాటాకీస్ రోడ్డు, సిద్ధార్థనగర్, బాలాజీనగర్, విద్యానగర్‌కాలనీ, పోలీస్ క్వార్టర్స్, ఏయూలోని సౌత్, నార్త్ క్యాంపస్‌లు, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఆయా సమయాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్3 ఈఈ బి.సింహాచలం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపల్లి శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్, ఫైనాపిల్ కాలనీ, కేంద్ర కారాగారం, ముడసర్లోవ, సంతపాలెం తదితర ప్రాంతాల్లో ఆయా సమయాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు వాహనాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం సమకూర్చే మూడు చక్రాల మోటారు వాహనాల కోసం శారీరక దివ్యాంగుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత తెలిపారు. ఈనెల 25వ తేదీ నాటికి 18 నుంచి 45 ఏళ్లలోపు వయసు ఉండి, 70 శాతం వైకల్యం గలవారు అర్హులన్నారు. వార్షికాదాయం రూ.3 లక్షలకు మించి ఉండకూడదని, ఉద్యోగులైతే వారి వేతన వివరాలు తెలియజేయాలన్నారు. అర్హులైన వారు ఈనెల 25వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు కోరారు.

ఏయూ విద్యార్థుల అధ్యయన యాత్ర

మానసిక వైద్యశాల వద్ద ఏయూ సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు గురువారం అధ్యయన యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి సెమిస్టర్ విద్యార్థులు ప్రభుత్వ మానసిక వైద్యశాల, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి, లెబెన్ సెల్ఫ్‌హెల్ప్ కేంద్రాలను సందర్శించారు. సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల నిర్వాహక పద్ధతులు, చికిత్సా విధానం, కమ్యూనిటీ కేసెస్ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి, సమాజ సంక్షేమం కోసం పలు సంస్థలు అందించే సేవల గురించి అధ్యయనం చేయడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలోని శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లులో 13.2 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తహసీల్దార్ శ్రీనుబాబు గురువారం వెల్లడించారు. ఆ వివరాలిలా.. భీమిలి ఆర్డీవో అందించిన ఫిర్యాదు మేరకు పెద్దిపాలెం శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లులో బుధవారం రాత్రి తనిఖీలు చేయగా అందులో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసిన 264 బస్తాల్లో 13.2 మెట్రిక్ టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించి మిల్లు యజమాని వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని మిల్లును సీజ్ చేశామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.

మిల్లును సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ప్రతాప్‌రుద్ర తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, మంజూరు పత్రాలను ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద గురువారం పంపిణీ చేశారు. ఆరిలోవ బాలాజీనగర్‌కు చెందిన రోజాకు రూ.7,35,528, శ్రీహరినగర్ పాతడెయిరీఫారం ప్రాంతానికి చెందిన ఎ.సత్యవతికి రూ. 55,308 మంజూరైంది. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సంబంధిత వ్యక్తులకు వాటిని పంపిణీ చేశారు. నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, ముగడ.రాజారావు, రాగతి అచ్యుతరావు, నాయుడు, ఎం.అప్పారావు, మంగరాజు, ఎల్.అప్పారావు, చందక లలిత తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఉచిత వైద్య సాయం

ఆరిలోవ, న్యూస్‌టుడే: దినదయాళ్ నార్త్ శిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో పాటు, స్థానికులు వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ శిబిరంలో సుమారు వంద మంది పేదలకు ఉచిత వైద్య సేవలతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వానపల్లి అప్పారావు పేర్కొన్నారు.

శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

స్పందనకు వందనం

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వవార్డు ప్రియదర్శిని కాలనీలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి సంబంధిత వార్డు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. సిబ్బందితో పూడిక తీయించి పరిసరాలను శుభ్రపర్చారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మానసిక ఆసుపత్రి కూడలి నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో వెలువడిన కథనానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ స్పందించారు. సంబంధిత ప్రాంతంలో గురువారం ఉదయం సిబ్బందితో శుభ్రత చర్యలు చేపట్టారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతడెయిరీ ఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ వరకు ప్రధాన రహదారిలో పశు సంచారం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు-మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకురావడంతో జీవీఎంసీ పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజా రవికుమార్ స్పందించారు. సంబంధిత ప్రాంతానికి గురువారం సిబ్బందిని పంపించి నియంత్రణ చర్యలు చేపట్టారు.

రాకపోకలకు మార్గం సుగమం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఆరిలోవ సూర్యతేజ నగర్ కల్వర్టు వద్ద భూగర్భ విద్యుత్ కేబుళ్ల కోసం మూడు నెలల క్రితం గోతులు తవ్వి పనులు పూర్తయ్యాక వాటిని పూడ్చలేదు. దీనిపై 'అడ్డుగా గుంతలు.. తప్పని పాట్లు' శీర్షికన ఈనెల 2వ తేదీన 'ఈనాడు'లో వెలువడిన కథనానికి సంబంధిత విభాగాధికారి స్పందించారు. సంబంధిత మార్గంలోని గుంతలను గురువారం పూడ్పించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జీతాలు సక్రమంగా చెల్లించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అతిథి అధ్యాపకులకు ప్రతి నెలా జీతాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధ్యాపకులు అన్నారు. ఈ పరిస్థితిలో ఇక మీదట ఇతర ఉద్యోగుల మాదిరిగా సక్రమంగా జీతాలు చెల్లించాలని కోరారు. ఈ మేరకు వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్‌కు గురువారం వారంతా విన్నవించారు.

'బిలాస్‌పూర్- తిరుపతి' రైలు సమయాల మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : బిలాస్‌పూర్-తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్ట్‌ల సమయాలను మార్పు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ రైలు 8వ తేదీ నుంచి తెల్లవారుజాము 4 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 4.02 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 7.23 గంటలకు రాజమహేంద్రవరం, 11.50 గంటలకు విజయవాడ జంక్షన్, సాయంత్రం 6.53 గంటలకు రేణిగుంట, రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుతుంది.

కబడ్డీ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ శిక్షణ పొందుతున్న బి.హాసిని జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు శాప్ కోచ్ పి.చైతన్య తెలిపారు. తోటగరువు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నప్పటి నుంచి శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలో ఈమె పాల్గొంటుందన్నారు. గత నెల 28 నుంచి ఈనెల 3వ తేదీ వరకు చెన్నైలో జరిగిన అంతర్ కళాశాలల పోటీల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తరఫున ఏయూ జట్టులో సభ్యురాలిగా ప్రతిభ కనబరిచి అంతర్ విశ్వవిద్యాలయాల జాతీయ జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా శిక్షకులు, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

సాధించిన పతకంతో హాసిని

సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పురస్కారానికి ఎంపిక

సింధియా, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా కొనసాగుతున్న ఎస్.వి.రమణ(78) గవర్నర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురానికి చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే హిందుస్థాన్ షిప్‌యార్డు రోవర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడిగా ప్రాచుర్యం పొందారు. ఇప్పటికీ చురుగ్గా ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. త్వరలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు.

ఎస్.వి.రమణ

ఎండాడలో అగ్నిప్రమాదం

ఎండాడ, న్యూస్‌టుడే: 8వ వార్డు పరిధి ఎండాడలోని ఎంవీవీ గ్రీన్ ఫీల్డ్ గేటెడ్ కమ్యూనిటీలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దట్టమైన పొగలు వ్యాపించడంతో నివాసితులు అప్రమత్తమై బయటకు పరుగులు తీశారు. పది అంతస్తులు ఉన్న ఈ అపార్ట్‌మెంట్‌లో వందలాది కుటుంబాలు నివాసముంటున్నాయి. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

'ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

అల్లిపురం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కేంద్ర మంత్రివర్గంలో చర్చించి, డిసెంబరు 31వ తేదీలోపు ప్రైవేటీకరణ రద్దు నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. గురువారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ ప్రక్రియ ఆపలేని పక్షంలో సీఎం చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు రావాలన్నారు. గూగుల్ సంస్థకు రూ.22 వేల కోట్ల ప్రజాధనాన్ని రాయితీగా ఇవ్వడం సరైంది కాదన్నారు. తుపాను బాధితులకు అరకొర నష్టపరిహారమే చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జి.సూర్యారావు, మహిళా నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

సింహాద్రినాథుడికి వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో దేవతామూర్తులకు అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.



స్వామి, అమ్మవార్లు

ఆకట్టుకున్న కార్తిక దీపారాధన

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ సమీప రాధాకృష్ణనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి నామాలు, శంఖు చక్రాల ఆకృతిలో భక్తులు దీపారాధన చేశారు. పీవీ నరసింహాచార్యులు, ఉప్పిలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆత్మరక్షణలో శిక్షణ ప్రారంభం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు ఆత్మ రక్షణ శిక్షణ ఇస్తున్నారు. జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ సహకారంతో ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అదనపు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆడపిల్లల రక్షణ కోసం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అత్యవసర సమయాల్లో ఏ విధంగా స్పందించాలో అకాడమీ డైరెక్టర్ లక్ష్మీసామ్రాజ్యం, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి టి.సాయికుమార్ విద్యార్థినులకు వివరించారు. సీతమ్మధార ఎంఈవో బాలమణి మాట్లాడుతూ దిశ, నిర్భయ వంటి చట్టాలు ఉన్నప్పటికీ నేరాలు జరుగుతూనే ఉన్నాయని బాలికలు ఈ శిక్షణలో పాల్గొని స్వీయరక్షణ అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, చీఫ్ కోచ్ కె.యోగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ అదనపు కోఆర్డినేటర్ చంద్రశేఖర్, చిత్రంలో ఎంఈవో బాలమణి, ప్రధానోపాధ్యాయురాలు రాధాకుమారి తదితరులు

నగరంలో కూడళ్లకు కొత్తశోభ

మద్దిలపాలెం, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: భాగస్వామ్య సదస్సు జరగనున్న నేపథ్యంలో నగరంలోని పలు కూడళ్లతో పాటు బీచ్ రోడ్డులోని పలు ప్రాంతాలను యంత్రాంగం సుందరంగా తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగా సంపత్ వినాయక ఆలయ సమీప కూడలి వద్ద కొత్తగా గుర్రాల బొమ్మలు ఏర్పాటు చేశారు. అలాగే సిరిపురం కూడలి, హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో, వీఎంఆర్డీఏ కార్యాలయం, చిల్డ్రన్ థియేటర్ సమీప కూడలి వద్ద పుష్పాకృతులను ఏర్పాటు చేశారు. ఫౌంటెయిన్లు, విద్యుత్తు కాంతులు ఇవి మధ్య చూపరులకు కనువిందు చేయనున్నాయి.

సిరిపురం కూడలి వద్ద..

బీచ్ రోడ్‌లో.., సంపత్ వినాయక ఆలయ సమీపంలో ఇలా..

ఈ మ్యాన్‌హోల్‌ను పట్టించుకోరూ..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 23వ వార్డు పరిధిలోని మద్దిలపాలెం గాయత్రి స్కూల్‌కు వెళ్లే మార్గంలో రహదారి మధ్యలో ఉన్న యూజీడీ మ్యాన్‌హోల్ అధ్వానంగా ఉంది. దీని వల్ల సంబంధిత మార్గంలో రాకపోకలు సాగించే వాహన చోదకులు, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. రద్దీ వేళల్లో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

దర్పణం



బీచ్‌రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: నేర నియంత్రణ దిశగా బీచ్‌రోడ్డులో పలు ప్రధాన కూడళ్లలో పోలీసుల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సాగర్‌నగర్ పరిసర రహదారిలో గురువారం ఈ ప్రక్రియ చేపట్టారు. గతంలో ఆయా ప్రాంతాల్లో స్తంభాలకు అమర్చిన సీసీ కెమెరాలు పలుచోట్ల ఉప్పుగాలులకు దెబ్బతిని నిరుపయోగంగా మారాయి. పర్యాటకంగా బీచ్‌రోడ్డు ప్రాధాన్యం దృష్ట్యా వాటి స్థానే మరమ్మతుల నిర్వహణ, అవసరం మేరకు కొత్తవి ఏర్పాటు చేసే పనులు చురుగ్గా నిర్వర్తిస్తున్నారు.

గీతంలో 'సీపీఆర్'పై అవగాహన

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ వర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గీతం ఆసుపత్రి వైద్యనిపుణుల సహకారంతో గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడటంపై యువతకు గురువారం అవగాహన కల్పించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం హోటల్ దసపల్లాలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ డాక్టర్ జితేంద్రశర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు పి.భాస్కరరావు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను సత్కరిస్తున్న ప్రతినిధులు

బ్లూఫ్లాగ్ బీచ్ కార్మికుల ఆందోళన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: తమను వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ టూరిజం బ్లూఫ్లాగ్ బీచ్ నిర్వహణ కాంట్రాక్టు కార్మికులు గురువారం ఆందోళన చేశారు. ఈ మేరకు రుషికొండ తీరంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఇక్కడ బీచ్‌లో దీర్ఘకాలంగా పని చేస్తున్న 31 మందిని కొత్తగా కాంట్రాక్టు పొందిన సంస్థ మూడు రోజుల క్రితం ఉద్యోగాల నుంచి అన్యాయంగా తొలగించిందని ఆరోపించారు. తక్షణమే తమను విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఆరిలోవ ఎస్సై వై.కృష్ణ సిబ్బందితో విచ్చేసి పరిస్థితిని సమీక్షించారు. తాము ఎవరినీ తొలగించలేదని కొందరు కార్మికులను వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతోనే ఇలా ఆందోళనకు దిగారని సదరు ప్రైవేటు సంస్థ మేనేజర్ శంకర్ చెప్పారు.

రుషికొండలో ముగిసిన కార్యశాల

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన అండ్ శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్) కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంత్యుత్సవాల్లో భాగంగా 'ఏపీలో గిరిజన సంప్రదాయ వైద్య విధానాలు వంటి అంశాల'పై నిర్వహించిన రెండురోజుల కార్యశాల గురువారంతో ముగిసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) డాక్టర్ ఎం.రాణి, డాక్టర్ అక్కమ్మ, ఆర్‌వీ శాంతికుమారి, వేణుగోపాల్, బుల్లయ్య మాట్లాడారు. దాదాపు 30 రకాల గిరిజన ప్రాంతాల్లోని ఔషధ మొక్కల సంబంధిత పరిశోధనల గురించి చర్చించారు. రాష్ట్రంలోని పలు ఐటీడీఏల వైద్య సిబ్బంది, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

★ రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక ప్రత్యేక రైలు ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25 తేదీల్లో నడుస్తుంది. అరకు, బొర్రా గుహలు, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, యలహంక స్టేషన్లలో ఆగుతుంది.

★ 08553/08554 శ్రీకాకుళం రోడ్-బెంగళూరు ప్రత్యేక రైలు ఈ నెల 21, 24 తేదీల్లో నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

★ 08463/08464 భువనేశ్వర్-బెంగళూరు ప్రత్యేక రైలు ఈ నెల 16, 20 తేదీల్లో నడుస్తుంది. భువనేశ్వర్, ఖుర్దారోడ్, ఛత్రపూర్, బరంపురం, ఇచ్ఛాపురం, సోంపేట, పలాస, నౌపడ, శ్రీకాకుళం రోడ్, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, నంద్యాల, గుత్తి, ధర్మవరం, శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం, బెంగళూరు స్టేషన్లలో ఆగుతుంది.

★ **అదనపు హాల్ట్ సౌకర్యం:** 08335/08336, 08445/08446 సంబల్‌పూర్-బెంగళూరు ప్రత్యేక రైలుకు అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం స్టేషన్లలో అదనపు హాల్ట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్, అవనిగడ్డ వారి కోర్టులో

I.P.NO. 14/2025

Between:
Yarlagadda Venkata Nagamalli Koteswara Rao & 2 Others.
...Petitioners/Creditors
And
Jagarlamudi Chandra Sivansh & 2 others.
....Respondents

Respondents: (1) Jagarlamudi Chandra Sivansh S/o. J. Kalyan Chandra, Hindu, aged about 8 years, Student being Minor, Rep by his mother Yarlagadda Divya / Natural Guardian, Residing at Dasapalle Hills, Plot No. 36, D. No. 11-9-42/1. Maharanipeta, Visakhapatnam, Visakhapatnam District.
2) Yarlagadda Nagaratnamma W/o. (late) Gopala Krishnayya, Hindu, aged 83 years, residing at Yarlgadda, D.No. 1-32, Yarlagadda (PO) Challapalli (Mandal) Krishna District.
3) Yarlagadda Venkata Brahmendra Vara Prasad S/o. (late) Gopala Krishnayya, Hindu, aged 65 years, D. No. 59-8-2/1, Flat No. 201, Trendset Harmony, 3rd Line, Pinnamaneni Poly Clinic Road, Gayathri Nagar, Vijayawada, NTR District.

పై నెంబరు గల Creditor IP ని Yarlagadda Venkata Nagamalli Koteswara Rao, Yarlaadda Nagamani and Yarlagadda Jagadeesh వగైరాలు రెస్పాండెంట్లుపై అవనిగడ్డ సివిల్ జడ్జి, సీనియర్ డివిజన్ వారి కోర్టులో దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు IPని రిజిస్టర్ చేస్తూ General Notice నిమిత్తం ది 17/11/2025 వ తేదీన వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజున పై కోర్టు వారి యెదుట ఉదయం గం.10.30లకు హాజరై ఎవ్వరికైనా ఏట్టి అభ్యంతరములు ఉన్న యెడల స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పరోక్షముగా పరిష్కరించబడునని, ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు: వాయిదా తేది: 17–11–2025

YARLAGADDA PURNA MALLIKHARJUNA PRASAD
ADVOCATE, AVANIGADDA-521 121 Cell No. 99853 48385

(c) eenadu

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత

కార్పొరేషన్, న్యూస్‌టుడే : వీధి దీపాల నిర్వహణ విధుల్లో ఉంటూ, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సూరిబాబు కుటుంబానికి ఎలక్ట్రికల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అండగా నిలిచారు. వారంతా కలిసి సేకరించిన రూ.లక్ష సాయాన్ని గురువారం మేయర్ పీలా శ్రీనివాసరావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. త్వరలో తన వంతు సాయం అందిస్తానని మేయర్ పేర్కొన్నారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

రాజ్యాంగ వేడుకలకు జీవీఎంసీ విద్యార్థిని

సీతంపేట, న్యూస్‌టుడే : అమరావతిలో ఈనెల 26న నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొనేందుకు మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎ.అఖిల ఎంపికైంది. ఈ మేరకు రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వివిధ పోటీ పరీక్షలు పెట్టి ఉత్తీర్ణులైన ఒక్కొక్క విద్యార్థిని ఎంపిక చేసి ఇందులో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. తమ పాఠశాల నుంచి అఖిల ఎంపిక కావడంపై ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనరస, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గురుద్వారా కూడలి అమ్మవారి దేవాలయం రహదారిలో మెకానిక్‌లు ఆటోలకు మరమ్మతులు చేయడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. – సురేశ్, ✓: పరిశీలించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. – రామారావు, ద్వారకా ట్రాఫిక్ ఎస్సై

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: నగరంలోని లీలామహల్ పెట్రోల్ బంకు నుంచి జగదాంబకూడలి వెళ్లే మార్గమధ్యలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు. -ప్రశాంత్ ✓: పరిశీలించి, ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయిస్తాం. – శ్రీను, ట్రాఫిక్ సీఐ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-3లోని 58ఏ211ఆర్-1 స్తంభానికి ఉన్న దీపం గత నెలరోజులుగా వెలగడం లేదు. కాలనీవాసులు రాత్రుళ్లు ఇబ్బందులు పడుతున్నారు. – శ్రీనివాసరావు, ✓: సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధిదీపాల ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్‌లో 756ఎ/6 స్తంభానికి ఉన్న వీధి దీపం మరమ్మతులకు గురయింది. అంధకారం నెలకొనడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.లక్ష్మణరావు, స్థానికుడు, ✓: క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరమ్మతులు నిర్వహిస్తాం. – సాయి, వీధి దీపాల నిర్వాహకుడు

స్పందనకు వందన

వీధి దీపాలు వెలిగాయ్

– న్యూస్‌టుడే, జగదాంబకూడలి

జీవీఎంసీ 37వ వార్డు చెంగళరావుపేటలో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తమ సిబ్బందితో పనులు చేయించారు.

అప్రమత్తతే శ్రీరామరక్ష

వర్షాల సమయంలో విద్యుత్తు జాగ్రత్తలు తప్పనిసరి

గురుద్వారా, న్యూస్‌టుడే: వర్షాల సమయంలో గాలి ప్రభావానికి విద్యుత్తు తీగలు తెగిపడి విద్యుదాఘాతం ఏర్పడే అవకాశం లేకపోలేదు. అప్రమత్తతోనే విద్యుత్తు ప్రమాదాలను నివారించడం సాధ్యపడుతుందని ఏపీఈపీడీసీఎల్ అధికారులు చెబుతున్నారు. ఇళ్ల వద్ద మహిళలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండే విద్యుత్తు ఉపకరణాలను తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఈ శ్యాంబాబు పలు సూచనలిచ్చారు. అవి ఏంటంటే..



» వర్షాలు కురుస్తున్న సమయంలో ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇనుప తీగలపై దుస్తులు ఆరబెట్టే సమయంలో వాటికి విద్యుత్తు సరఫరా అయి ప్రమాదానికి గురవుతారు. ఆ సమయంలో వాటిని తాకకుండా ఉండటమే ఉత్తమం.

» వ్యవసాయం చేసే రైతులు వర్షాల సమయంలో పంపుసెట్లు ఆన్ చేసేందుకు స్విచ్ బాక్స్‌లను, పొలాల్లో తెగిపడిన విద్యుత్తు సర్వీస్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదు. ఏపీఈపీడీసీఎల్ అధికారులకు సమాచారం అందిస్తే వాటిని తొలగిస్తారు.

» బహిరంగ ప్రదేశాలు భవనాల పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాలను తాకడం, వాటిపై చేరబడటం వంటి పనులు మానుకోవాలి.

» తడి చేతులతో ఇంట్లో స్విచ్ బోర్డులను ఎట్టిపరిస్థితుల్లో ముట్టుకోవడం చేయకూడదు. అలానే ఇంట్లో విద్యుత్తు ఆధారిత సామగ్రి తాలూకా తీగలు అతుకులమయంగా ఉంటే వాటిని మార్చాలి. లేకుంటే విద్యుత్తు సరఫరా జరిగి విద్యుదాఘాతం ఏర్పడుతుంది.

» చలికాలంలో చాలా మంది ఇళ్లల్లో వాటర్ హీటర్ వాడుతుంటారు. స్విచ్ ఆఫ్ చేసినప్పటికీ లోపల నీరు వేడిగా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి లోపల చేయి పెట్టడం చేయకూడదు. అలా చేస్తే ప్రమాదకరం.

» ఇంటికి విద్యుత్తు కనెక్షన్ ఇచ్చే సమయంలో తప్పనిసరిగా ఎర్త్ ఉండేలా చూసుకోవాలి.

» ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సమయంలో ఇంట్లో ఉండే టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్లు, ఏసీ స్విచ్‌లు ఆఫ్‌లో ఉండేలా చూసుకోవాలి. ఆన్ చేసి ఉంటే ఉపకరణాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది.

భూ సమస్యకు త్వరలో పరిష్కారం

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట దేవస్థానం భూ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. గురువారం నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలోని మహాత్మా గాంధీ కల్యాణ మండపంలో 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సర్వే నెంబరు 126/1450లో భూముల్ని '22ఏ'లో చేర్చడంతో వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు విల్లూరి చక్రవర్తి, స్థానికులు వినతులు అందించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారు. జెడ్పీ ఎం.మల్లయ్యనాయుడు, కార్పొరేటర్లు వసంతలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

వీధి దీపాలు వెలిగించాలని వినతి

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు అల్లూరి సీతారామరాజునగర్‌లో వీధి దీపాలు వెలిగించి, గెడ్డలకు ఆనుకుని ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని స్థానిక జనసేన నాయకుడు బోడసింగి శ్రీధర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు శ్రీధర్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో భక్తులకు, ప్రయాణికులకు వాసన్ ఐకేర్, ఎం.జి.ఎం. సెవెన్ హిల్స్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, సలహాలు అందజేశారు. మందిరం కమిటీ సభ్యులు, వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ చంటి, టెక్నీషియన్ గోవింద్, ఆప్తమాలజిస్ట్ వసంత, ఎం.జి.ఎం. సెవెన్ హిల్స్ ఆసుపత్రి నర్సింగ్ తరుణ్, అనిషా తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, నిర్వాహకులు

9న అమ్మవారి ఉత్సవం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం యాతపాలెంలో కొలువైన భువనేశ్వరి అమ్మవారికి ఈనెల 9న ఆదివాస మహోత్సవాన్ని నిర్వహిస్తామని దేవి ఆరాధన పీఠం నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. భక్తులు పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

వరప్రసాద్‌ను అభినందిస్తున్న సంస్థ సభ్యులు

ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పూడి వరప్రసాద్‌ను గురువారం స్వామి వివేకానంద సంస్థ సభ్యులు సత్కరించి, అభినందనలు తెలిపారు. తమ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు సహకారం అందించాలని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు విజ్ఞప్తి చేశారు.

ప్రమాదం అంచున ప్రయాణం

అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఒక్కోసారి ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతుంటాయి. రైల్వేన్యూకాలనీ నుంచి అక్కయ్యపాలెం వెళ్లే ప్రాంతంలో నిర్మించిన వంతెనే ఇందుకు నిదర్శనం. ఇక్కడున్న గెడ్డపై స్థానికులు రాకపోకలు సాగించేందుకు గతంలో జీవీఎంసీ అధికారులు వంతెన నిర్మించారు. దానికి ఇరువైపుల రక్షణ గోడలు లేకపోవడంతో వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తాటిచెట్లపాలెం

శరవేగంగా రోడ్డు నిర్మాణం

రైల్వేన్యూకాలనీ నుంచి దొండపర్తికి వెళ్లే ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులను జీవీఎంసీ అధికారులు శరవేగంగా చేపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు సరైన నిర్వహణ లేకపోవడంతో గోతులు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి మరింత దారుణంగా తయారైంది. మరమ్మతులు నిర్వహించాలని స్థానిక నాయకులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు స్పందించి నూతనంగా రోడ్డు నిర్మిస్తున్నారు.

– న్యూస్‌టుడే, తాటిచెట్లపాలెం

రాకపోకలకు ఇబ్బందులు

నగరంలోని చిత్రాలయ షాపింగ్ మాల్ నుంచి జగదాంబకూడలికి వెళ్లే రహదారిలో మలుపులో ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ భూగర్భ విద్యుత్తు వ్యవస్థకు సంబంధించిన మ్యాన్‌హోల్‌పై ఏర్పాటు చేసిన ఇనుప జాలీల మూత లోతుకు దిగిపోయింది. దీంతో వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, జగదాంబకూడలి

తొలగించి.. రహదారిపై ఉంచేసి..

మొంథా తుపాను నేపథ్యంలో పలుచోట్ల విద్యుత్తు శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి విద్యుత్తు తీగలకు అనుకొని, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అయితే వాటిని సకాలంలో తరలించకుండా రోజులు తరబడి అక్కడే వదిలేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్, మురళీనగర్, పంజాబు హోటల్ సేవా రహదార్లలో చెట్ల వ్యర్థాలు నిల్వ ఉండటంతో రాకపోకలు సాగించే చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మాధవధార

■ 16న విద్యార్థులకు పోటీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం రాజప్పనాయుడు వీధిలోని శ్రీ గీతాభవన్‌లో 16న విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామని సమితి అధ్యక్షులు సీహెచ్. విశ్వేశ్వరరావు తెలిపారు. శ్రీ గీతా జయంతిని పురస్కరించుకుని భగవద్గీతలోని 15వ అధ్యాయంపై మౌఖిక పోటీలు ఉంటాయన్నారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు నిర్వహించే పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు హాజరుకావొచ్చని సూచించారు. ఆసక్తి గలవారు 10వ తేదీలోపు సంస్థ కార్యదర్శి ఎం.వనజాదేవిని నేరుగా గాని, 70326 62344 నంబరులో గాని సంప్రదించాలన్నారు.

■ విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలోని ఆశీల్‌మెట్ట సెక్షన్ పరిధిలో హెచ్‌టీ విద్యుత్తు తీగలకు మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 డీఈఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్ఈలేఅవుట్, అభయాంజనేయస్వామి ఆలయం, రాకెట్ పార్కు, ఏపీఎస్ఈబీకాలనీ, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని పేర్కొన్నారు.

■ తెదేపా మాజీ కార్పొరేటర్ కన్నుమూత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం ఏవీఎన్ కళాశాల సమీప రెల్లివీధిలో నివాసం ఉంటున్న తెదేపా మాజీ కార్పొరేటర్ చెన్నా రామారావు (75) బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. రెల్లికుల ప్రతినిధిగా ఉంటూ, 1987 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. పార్టీ అభివృద్ధికి, రెల్లికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. ఆయన మృతికి పలువురు సంతాపం ప్రకటించారు.

■ బాధితులకు పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ద్వారా గురువారం పలువురి బాధితులకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ పరిహారం అందజేశారు. సీతమ్మధారకు చెందిన కనపర్తి వీరేందర్, మర్రిపాలేనికి చెందిన సత్యనారాయణకు రూ.50 వేల చొప్పున అందించారు.

అమ్మవారికి సారె తెస్తున్న మహిళలు

వైభవం.. గౌరీపరమేశ్వరుల వార్షికోత్సవం

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు బర్మాక్యాంపు ఏఎస్ఆర్‌నగర్‌లో గౌరీపరమేశ్వరుల నవరాత్రి మహోత్సవాలు శ్రీగౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి సారె సమర్పించారు. ఊర్వశి కూడలి నుంచి ఏఎస్ఆర్‌నగర్ వరకు మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం మహా అన్నసమారాధన, శనివారం అనుపోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రామలింగేశ్వరుడికి కోలాటంతో ఆరాధన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: శంకరమఠం రోడ్డు రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వర ఆలయంలో కార్తిక మాసోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం స్వామివారిని కోలాటంతో ఆరాధించారు. అధికసంఖ్యలో మహిళలు పాల్గొని భక్తి పాటలకు కోలాటం ప్రదర్శించారు.

కోలాటంలో పాల్గొన్న మహిళలు

పూజలో పాల్గొన్న అయ్యప్పస్వామి భక్తులు

ఘనంగా అంబలం పూజ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : శ్రీ రామ అయ్యప్పస్వామి అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్.నరేష్ స్వామి సహకారంతో గురువారం లలితాకాలనీలో నిర్వహించిన అంబలం పూజ వైభవంగా సాగింది. పెద్దఎత్తున మాలధారణ భక్తులు పాల్గొని.. అయ్యప్ప నామస్మరణ చేశారు. ట్రస్టు ప్రతినిధులు గురుస్వామి బి.సోమేశ్, స్వాములు దుర్గాప్రసాద్, గోపి, వెంకటరమణ, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమి ధ్యానంతో సత్ఫలితాలు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-3 వ్యాసం శ్రీరామ్మూర్తి ప్రశాంతి ఆధ్యాత్మిక ఉద్యానవనంలో గురువారం పౌర్ణమి ధ్యానం, గురు సాంగత్యం నిర్వహించారు. పిరమిడ్ యూత్ ఫర్ మెడిటేషన్ అహింస(పైమా) ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కాలనీవాసులంతా పాల్గొని ధ్యానం చేశారు. ధ్యాన గురువు సీఎంఆర్ రాజు మాట్లాడుతూ పౌర్ణమి రోజున వచ్చే శక్తి మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కొత్త ప్రణాళికలు వేయాలన్నా, మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నా ధ్యానంతో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో గురువులు రమనేశ్, వెంకట్రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధ్యాన గురువు సీఎంఆర్ రాజు

భాగస్వామ్య సదస్సుకు ముస్తాబు

మాధవధార, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఎయిర్‌పోర్టు నుంచి మద్దిలపాలెం వరకు ఉన్న జాతీయ రహదారిని ముస్తాబు చేస్తున్నారు. రహదారికి ఇరువైపులా ఉన్న డివైడర్లకు రంగులు వేస్తున్నారు. డివైడర్ మధ్య చెట్లను అందంగా కత్తిరించి, నూతనంగా మొక్కలను నాటుతున్నారు. వీధి దీపాలకు మరమ్మతులను నిర్వహించి, అన్ని కూడళ్ల వద్ద నూతనంగా మార్కింగ్ వేసి ముస్తాబు చేస్తున్నారు.

జాతీయ రహదారికి మార్కింగ్ వేస్తున్న సిబ్బంది

మహిళల్ని కాపాడిన మెరైన్ పోలీసులు

మహిళలను ఒడ్డుకు తీసుకొచ్చిన పోలీసులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సముద్ర అలలకు కొట్టుకుపోతున్న ఇద్దరు మహిళలను మెరైన్ పోలీసులు రక్షించారు. ఆ వివరాలు.. గురువారం ఉదయం మహారాణిపేటకు చెందిన ఉషారాణి(65), సునీత(58) గోకుల్‌పార్క్ సమీప బీచ్‌లో పూజలు చేస్తుండగా పెద్ద కెరటం వచ్చి, లాక్కెళ్లిపోయింది. వారితో పాటు వచ్చిన బంధువులు గట్టిగా కేకలు వేయడంతో హోంగార్డు కుమార్, లైఫ్‌గార్డులు ఆనంద్, రాజు స్పందించి వారిని రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేశారు. కాసేపటి తర్వాత వారు తేరుకుని ఇంటికి వెళ్లారు.

'ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'

అల్లిపురం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కేంద్ర మంత్రి వర్గంలో చర్చించి, డిసెంబరు 31వ తేదీలోపు ప్రైవేటీకరణ రద్దు నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం డాబాగార్డెన్స్ సమీప వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటీకరణ ప్రక్రియ ఆపలేని పక్షంలో సీఎం చంద్రబాబు ఎన్‌డీఏ నుంచి బయటకు రావాలన్నారు. గూగుల్ సంస్థకు రూ.22 వేల కోట్ల ప్రజాధనాన్ని రాయితీగా ఇవ్వడం సరైంది కాదన్నారు. తుపాను బాధితులకు అరకొర నష్టపరిహారమే చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జి.సూర్యారావు, మహిళా నాయకురాలు అబిదా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

సీతంపేట, న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్‌పర్సన్ బి.ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం సందర్భంగా నగరంలోని పాఠశాలలు, కళాశాలల్లో గురువారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. కళాశాలల ఏజీఎం కె.వి.రమణ, పాఠశాలల ఏజీఎం ఎం.బి.సురేశ్ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సిబ్బందిని అభినందించారు.

రక్తదానం చేస్తున్న ఏజీఎంలు కె.వి.రమణ, ఎం.బి.సురేశ్ తదితరులు

విద్యార్థినులకు ఆత్మరక్షణలో శిక్షణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు ఆత్మ రక్షణ శిక్షణ ఇస్తున్నారు. జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ సహకారంతో ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ అదనపు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆడపిల్లల రక్షణ కోసం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అత్యవసర సమయాల్లో ఏ విధంగా స్పందించాలో అకాడమీ డైరెక్టర్ లక్ష్మీసామ్రాజ్యం, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి టి.సాయికుమార్ విద్యార్థినులకు వివరించారు. సీతమ్మధార ఎంఈవో బాలమణి మాట్లాడుతూ దిశ, నిర్భయ వంటి చట్టాలు ఉన్నప్పటికీ నేరాలు జరుగుతూనే ఉన్నాయని బాలికలు ఈ శిక్షణలో పాల్గొని స్వీయరక్షణ అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, చీఫ్ కోచ్ కె.యోగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ అదనపు కోఆర్డినేటర్ చంద్రశేఖర్, చిత్రంలో ఎంఈవో బాలమణి, ప్రధానోపాధ్యాయురాలు రాధాకుమారి తదితరులు

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం హోటల్ దసపల్లాలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ డాక్టర్ జితేంద్ర శర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు పి.భాస్కరరావు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను సత్కరిస్తున్న ప్రతినిధులు

గుంత.. పూడ్చితే నిశ్చింత..



మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు శ్రీనివాసనగర్‌లో ప్రధాన రహదారి గుంతలు పడటంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని గుంతలను పూడ్చేలా చూడాలని కోరుతున్నారు.

'బిలాస్‌పూర్- తిరుపతి' రైలు సమయాల మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : బిలాస్‌పూర్- తిరుపతి (17481) రైలుకు సంబంధించి కొన్ని హాల్టుల సమయాలను మార్పు చేస్తున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈ రైలు 8వ తేదీ నుంచి తెల్లవారుజాము 4 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 4.02 గంటలకు బయలుదేరుతుంది. ఉదయం 7.23 గంటలకు రాజమహేంద్రవరం, రాత్రి 8.05 గంటలకు తిరుపతికి చేరుతుంది.

150 జాగృతి గీతం.. వందే మాతరం!
వందేమాతరం! జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణం!
ఈ యొక్క వందేమాతరం గీతం ప్రతిరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ శుభాకాంక్షలు
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Estd:1996
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✤ With or without AP PGCET Rank ✤ Hostel Facility available
✤ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

కర్మాగారంలో భద్రతా చర్యలు చేపట్టాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: కర్మాగారంలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచించాలని కోరుతూ స్టీల్ ఇంటక్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకర్‌రెడ్డిని బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎం.రాజశేఖర్, పి.వి.రమణమూర్తి, కె.వెంకటరమణ, మధు, ఎం.ఈశ్వరరావు, జి.సత్యారావు, జ.రాము తదితరులు పాల్గొన్నారు.

శివశంకర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఇంటక్ నాయకులు

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. పాఠశాలలో ఇటీవల శంకర్ ఫౌండేషన్, ఎల్ అండ్‌టీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో అవసరమైన వారిని గుర్తించి కళ్లద్దాలు తెచ్చి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు యెడ్విర్ సింగ్, ఆర్కే రావు, హెచ్ఎం పీవీఎస్ఎస్ఎస్ ఆంజనేయ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు అందజేస్తున్న దృశ్యం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే:

?: హౌసింగ్‌బోర్డు నుంచి నడుపూరు వెళ్లే గెడ్డపక్క దారిలో తరచూ మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. ఇదే పరిస్థితి బీసీరోడ్డు సీతారాంనగర్‌లో మూడు వీధుల్లో ఉంది. -సంతోష్, 76వ వార్డు, -కనకరాజు, బీసీరోడ్డు. ✔: సిబ్బందిని పంపి సరిచేస్తాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: గోపాలపట్నం రైతుబజార్ గేటు వద్ద చిరువ్యాపారులతో ఇబ్బందులు పడుతున్నాం. - సాయి, గోపాలపట్నం. ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్, ఎస్టేట్ అధికారి

?: జీవీఎంసీ 89వ వార్డు రజకవీధి ధోబీఖానాల వద్ద వీధిదీపాలు వెలగడం లేదు. - అప్పారావు, రజకవీధి. ✔: వీధిదీపాల మరమ్మతులు చేపడతాం. - గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

గెడ్డ పునరుద్ధరణ పనులు షురూ...

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : మండల శివార్లలో గెడ్డల సమస్యలపై 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు జీవీఎంసీ జోన్-6 ప్రజారోగ్య విభాగం అధికారులు స్పందించారు. మురుగు చినపపాలెం, పెదపాలెంలో పెద్దగెడ్డల్లో వ్యర్థాలు తొలగించి మురుగు పారే ఏర్పాట్లు చేశారు.

దొరకునా ఇటువంటి సేవ..

పారిశ్రామిక ప్రాంతాల్లో మాలధారులకు నిత్యాన్నదానాలు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : విశాఖ నగరంలో ఎక్కడ చూసిన అయ్యప్ప భక్తులు వేలాదిగా కనిపిస్తున్నారు. గతంలో అయ్యప్ప భక్తులకు అరకొర వసతులు ఉండటంతో ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం నగరంలో పలు సేవా సంఘాలు అయ్యప్ప భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాయి. ఉచిత నిత్యాన్నదానాలు కూడా నిర్వహిస్తున్నాయి.

★ నగరంలో అయ్యప్ప దేవాలయాలు షీలానగర్, వుడాకాలనీ, స్టీల్‌ప్లాంట్, 104 ఏరియా, కైలాసపురం తదితర ప్రాంతాల్లో ఉన్నాయి. షీలానగర్, స్టీల్‌ప్లాంట్, కైలాసపురం ఆలయాల్లో అయ్యప్ప మాలధారణకు అవసరమైన పూజా సామాన్లు అందుబాటులో ఉంచుతున్నారు.

★ నిష్ఠతో కూడిన అల్పాహారం, భిక్ష, సద్ది భక్తులకు అవసరం కావడంతో పలు ప్రాంతాల్లో ఉచిత అన్న సమారాధనలు జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇప్పటికే ప్రారంభం కాగా, మరి కొన్ని ప్రాంతాల్లో సమారాధనలు ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు. సుమారు 50 రోజులు పాటు దాతల సాయంతో ఉచితంగా భిక్షలు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు చెప్పారు.

అందుబాటులో ఉన్న సమారాధన ప్రాంతాలు...

షీలానగర్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నిత్యం సుమారు 600మంది భక్తులకు భిక్షను గత నెల 20 నుంచి శ్రీఅయ్యప్ప భక్త సేవాసంఘం ఏర్పాటు చేస్తోంది. ప్రతీ బుధవారం మధ్యాహ్నం మాత్రం సుమారు 2 వేల మందికి శ్రీ మణికంఠ జ్యోతి భక్త సేవాసంఘం అందిస్తుంది. శనివారం మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరుగుతుంది. బుధవారం, శనివారం అయ్యప్ప భక్తులతో పాటు సామాన్య భక్తులు సమారాధనలో పాల్గొనవచ్చు.

• వినాయకనగర్ వుడాకాలనీలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నిత్యం సుమారు 100 మందికి భిక్షను పెడుతున్నారు.

• స్టీల్‌ప్లాంట్ అయ్యప్ప ఆలయం ప్రాంగణంలో నిత్యం సుమారు 500 మంది భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు.

• సింహగిరి కాలనీలో గురుస్వామి ఆధ్వర్యంలో నిత్యం సుమారు 500 మందికి భిక్ష పెడుతున్నారు.

• చట్టివానిపాలెం శ్రీ బాలత్రిపుర సుందరి, అమృత లింగేశ్వర ఆలయంలో నిత్యం సుమారు 400 మంది భిక్ష చేపడుతున్నారు.

షీలానగర్ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన

'పుణ్యమే' చేద్దాం..

నాతయ్యపాలెం కృష్ణమహంతి చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

అక్కిరెడ్డిపాలెం (నాతయ్యపాలెం), న్యూస్‌టుడే : కార్తిక మాసం వచ్చిందంటే భక్తులు ఉదయాన్నే చెరువులో స్నానం ఆచరించి తెప్ప దీపం వెలిగించి పూజలు చేస్తుంటారు. నాతయ్యపాలెం పరిసర ప్రాంతాలకు నాతయ్యపాలెంలోని కృష్ణమహంతి చెరువు దీనికి అనువుగా ఉంటుంది. అయితే ఇటీవల పూజలకు వచ్చిన భక్తులు దీపాలతో పాటు ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలను చెరువులోనే వదిలేస్తున్నారు. చెరువులో చేపలు చనిపోవడంతో పాటు మురుగు, చెత్త చేరుతోంది. దీన్ని అరికట్టాలనే ఉద్దేశంతో 'పుణ్యమా.. పాపమా' శీర్షికతో చిన్న బ్యానర్ కట్టారు. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు వేయకుండా భక్తుల్లో చిన్నపాటి మార్పు రావాలనే ప్రయత్నంతోనే ఇలా చేశామని చెరువు నిర్వాహకులు చెప్తున్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం

డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న పట్టాభిరామ్, కార్పొరేటర్లు, అధికారులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: స్వతంత్రనగర్‌లోని చెత్త డంపింగ్ యార్డు దుర్వాసన సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం కనుగొంటున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. గురువారం 76, 67 కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాస్‌తో కలిసి ఆయన డంపింగ్ యార్డును పరిశీలించారు. శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణ జరగాలని జీవీఎంసీ అధికారులను సూచించారు. ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్, జెడ్పీ శేషాద్రి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

'నా కార్యకర్త' గోడపత్రిక ఆవిష్కరణ

చైతన్యనగర్(గాజువాక), న్యూస్‌టుడే: తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన ఆదేశాల గాజువాక తెదేపా కార్యాలయంలో గురువారం 'నా కర్యకర్త..' పేరుతో గోడపత్రికను ఆవిష్కరించారు. గాజువాక సమన్వయకర్త ప్రసాద్ శ్రీనివాస్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, రఘన్ కాంత్, లేళ్ల రామ్మోహన్, ఎ.లక్ష్మణరావు, గోమడ వాసు, కొవిరి హరికృష్ణ, ముఖకలపల్లి పెంటయ్య, నమ్మి అప్పారావు, తమిరె శివప్రసాద్, సరోజినీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తెదేపా, తెలుగుయువత నాయకులు

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సింధియా, న్యూస్‌టుడే: భారత నౌకాదళం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన 'థింక్-25' క్విజ్ పోటీల్లో జైపూర్‌కు చెందిన జేకే హైస్కూల్ ఛాంపియన్‌గా నిలిచిందని గురువారం నేవీ వర్గాలు తెలిపాయి. ఈ ముగింపు వేడుకలను కేరళలోని ఎజిమల ఎన్‌డీఏ(నేవల్)లో నిర్వహించారు.. భారత నేవీ అధికారి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ద్వితీయ స్థానాన్ని సమిస్టిపూర్‌కు చెందిన పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు దక్కించుకున్నట్లు వెల్లడించారు.

విజేతలైన జైపూర్ జేకే హైస్కూల్ విద్యార్థులు

చురుగ్గా అనుబంధ కమిటీల నియామకం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: కార్యకర్తలే పార్టీకి బలమని, కష్టపడిన ప్రతికార్యకర్తకి సముచిత స్థానం కల్పించే విధంగా తెదేపా కృషి చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. గురువారం గోపాలపట్నంలోని పశ్చిమ తెదేపా కార్యాలయంలో తెదేపా అనుబంధ కమిటీల నియామకాల వివరాలను వార్డుల వారీగా పరిశీలించారు. వార్డుల వారీగా ఎంపిక చేసిన వారి వివరాలను తెదేపా అధిష్ఠానానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఈలోగా టిడ్కో లబ్ధిదారులను గుర్తించాలని, త్వరలోనే గృహాలను కేటాయిస్తామని తెలిపారు.

కమిటీ సభ్యుల వివరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ముంగిట్లో మురుగు కూపం

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే : చినగంట్యాడ సబ్‌స్టేషన్ వెనుక శ్రీనగర్ కాలనీలకు వెళ్లేదారి చెంత ఇళ్ల మధ్య ఖాళీస్థలం చెరువును తలపిస్తోంది. ఇటీవల తుపానుకు ఎగువ నుంచి వచ్చిన వరదనీరు ఈ జాగాలో నిలిచిపోయి మురికి కాసారంగా మిగిలింది. నిల్వనీరు వల్ల విపరీతమైన దోమలు, దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని, తగిన చర్యలు తీసుకోవాలని పలువురు జీవీఎంసీ అధికారులను కోరారు. నీరు వెళ్లే మార్గంలేక ఖాళీ ప్లాట్లు చెరువుగా మారాయి.

ఖాళీ స్థలంలో వరదనీరు

ఫోకస్

రహదారి భద్రతపై చిత్రలేఖన పోటీలు

కరస, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేలా 56వ వార్డు, జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గురువారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహన ప్రమాదాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరించారు. పోటీల్లో ఉత్తమ చిత్రాలకు బహుమతులను ప్రదానం చేశారు.

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న ఆర్పీపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు

నిత్యావసర సరకులు, వీల్‌ఛైర్ అందజేత

సరకులు, వీల్‌ఛైర్ అందజేస్తున్న కార్పొరేటర్ రమేశ్

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు చంద్రనగర్‌కి చెందిన దివ్యాంగురాలు పావనికి.. గురువారం స్థానిక వార్డు తెదేపా ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, ప్రభుత్వం అందజేసిన వీల్‌ఛైర్‌ను వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్, దాడి సురేశ్ పాల్గొన్నారు.

● **కమనీయం శివపార్వతుల కల్యాణం**

బీసీగేటు(పెదగంట్యాడ): స్టీల్‌ప్లాంటు బీసీగేటు రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచీ భక్తులు ఆలయాన్ని సందర్శించి పూజాధికాలు జరిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బద్రీనాయక్, యెల్లేటి శ్రీనివాసరావు, నాగభూషణ్, కిరణ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● **వైభవంగా దుర్గాంబిక ఉత్సవం**

గోపాలరెడ్డినగర్ (గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక 76వ వార్డు గోపాలరెడ్డినగర్లో స్వయంభు దుర్గాంబిక అమ్మవారి 22వ వార్షికోత్సవం గురువారం కనుల పండువగా జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. సామూహిక కుంకుమార్చనలు, విశేష పూజలు, అర్చనలు జరిగాయి. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

● **కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు**

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం రెండో రోజు ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. దీంతో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. సిబ్బంది రికార్డులు, కొన్ని డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. కార్యాలయంలోకి ఎవరినీ రాకుండా కట్టడి చేస్తున్నారు. వివరాలను బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టారు.

● **ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక మార్కెట్ రోడ్డులో అస్తవ్యస్త ట్రాఫిక్‌పై గురువారం గాజువాక ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. కొత్త గాజువాక నుంచి పాత గాజువాక వెళ్లే మార్గంలో అనధికార దుకాణాలను తొలగించారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించరాదని సూచించారు. డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ శాంతారావు, సిబ్బంది పాలుపంచుకున్నారు.

● **యువకుడి అదృశ్యం**

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఎన్ఏడీకూడలికి చెందిన బి.దిలీప్(29) జీవీఎంసీ 91వ వార్డు పాత గోపాలపట్నంలో డెలివరీ కార్యాలయాన్ని నడిపిస్తున్నారు. సంస్థలో పనిచేస్తున్న ఓ యువతితో సన్నిహితంగా ఉన్న ఆ యువకుడు ఇటీవల సెలవులపై ఊరు వెళ్లి తిరిగొచ్చాడు. ఈలోగా వ్యాపార లావాదేవీల విషయంలో యువతి, యువకుడి మధ్య వివాదం జరిగింది. మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యాడు. సోదరుడు ఉదయ్ గురువారం గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

● **రేషన్ బియ్యం పట్టివేత**

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం పెద్దిపాలెంలో శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లులో 13.2 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తహసీల్దార్ శ్రీనుబాబు గురువారం వెల్లడించారు. భీమిలి ఆర్డీవో అందించిన ఫిర్యాదు మేరకు పెద్దిపాలెం శ్రీబాలాజీ మోడరన్ రైస్ మిల్లుల్లో బుధవారం రాత్రి తనిఖీలు చేయగా అందులో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసిన 264 బస్తాల్లో 13.2 మెట్రిక్ టన్నుల పత్రాల్లేని బియ్యం ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నామన్నారు.

● **గోపాలపట్నంలో సినిమాలు**

శ్రీనరసింహ : బాహుబలి ఎపిక్, నరసింహం : మాస్ జాతర, మౌర్య : ది గర్ల్‌ఫ్రెండ్ **ఎస్టీబీఎల్‌లో...:** స్క్రీన్-1లో : కాంతార, స్క్రీన్-2లో: మాస్ జాతర, స్క్రీన్-3లో : **కె-ర్యాంప్,** స్క్రీన్-4లో: బాహుబలి ఎపిక్

ఉక్కులో ఛార్జింగ్ వద్దు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, గుత్తేదారులు, సరఫరాదారులు, సందర్శకులు ఎవరూ కర్మాగారంలో విద్యుత్తు వాహనాలకు ఛార్జింగ్ పెట్టకూడదని అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరైనా ఛార్జింగ్ పెట్టినట్లు తెలిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. దీనిపై ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పురస్కారానికి ఎంపిక

సింధియా, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా కొనసాగుతున్న ఎస్.వి.రమణ(78) గవర్నర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురానికి చెందినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే హిందుస్థాన్ షిప్‌యార్డు రోవర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడిగా ప్రాచుర్యం పొందారు. ఇప్పటికీ చురుగ్గా ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. త్వరలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు.

'కాశీబుగ్గ' కానీయొద్దు..

క్యూలైన్లలో ఆపసోపాలు పడుతున్న భక్తులు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: ఇటీవల శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో పలువురు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన తర్వాత మన వద్ద ఉన్న ఆలయాల పరిస్థితి గమనిస్తే.. చిన్న చిన్న ఆలయాల వద్ద పర్వాలేదు కానీ.. పెద్ద ఆలయాలు.. ముఖ్యంగా ప్రముఖ ఆలయాల వద్ద కాస్త ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఎన్ఏడీకూడలి దరిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కొన్ని ప్రత్యేక రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూలైన్లు కిక్కిరిసి ఉంటాయి. అవి కూడా సన్నంగా ఉంటాయి. ఎండల సమయంలో ఆ క్యూలైన్లలో భక్తుల ఇబ్బంది అంతా ఇంతా కాదు. సంబంధిత అధికారులు ఇలాంటి ఆలయాలపై దృష్టిసారించి అక్కడి పరిస్థితులు.. భక్తుల తాకిడి గమనించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఏడాదికే పగుళ్లు.. నాసిరకం ఆనవాళ్లు..

కొత్తగా వేసిన రోడ్డుకు పగుళ్లు

యారాడ (మల్కాపురం) న్యూస్‌టుడే: యారాడ ఘాట్‌రోడ్డు వేసి ఏడాది పూర్తికాకుండానే పగుళ్లు వచ్చేశాయి. 40వ వార్డు పరిధిలోనున్న ఈ ఘాట్ రోడ్డు మార్గంలో నేవల్ వసతి గృహాలు దాటిన తర్వాత కొంత భాగం రోడ్డుమీద పగుళ్లు ఏర్పడ్డాయి. పగుళ్లిచ్చిన చోట రాకపోకలు సాగించకుండా వాహనదారులే తాత్కాలికంగా చెట్ల కొమ్మలను అడ్డుపెట్టారు. సంవత్సరం కాకుండానే ఇలా పగుళ్లు ఇవ్వడంపై దీని నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న డీఈ రామసుబ్బారావు పగుళ్లిచ్చిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఘాట్‌రోడ్డు అడుగుభాగంలో పైపులైన్ పగిలిపోవడం వల్లే రోడ్డు పగుళ్లిచ్చిందన్నారు. పైపులైన్లకు మరమ్మతులు చేశాక పగుళ్లిచ్చిన ఘాట్‌రోడ్డు పనులు కూడా చేస్తామన్నారు. పరిశీలనలో ఇన్‌ఛార్జి వర్క్స్ విభాగం ఏఈ ప్రవీణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టరు రమేష్ పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డును పరిశీలిస్తున్న వర్క్స్ విభాగం డీఈ రామసుబ్బారావు

ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు

ప్రభుత్వ భూమిలో ప్రహరీ నిర్మించిన అధికారులు

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ 89వ వార్డు వైఎస్సార్‌కాలనీ సమీపంలోని ప్రభుత్వభూమిలో రక్షణగోడ నిర్మాణం చేపట్టారు. గోపాలపట్నం మండల తహసీల్దార్ సీహెచ్‌వీ రమేశ్ ఆధ్వర్యంలో ఆర్.ఐ కోమలి, వీఆర్వో పర్యవేక్షణలో ప్రభుత్వభూమి చుట్టూ రక్షణగోడ నిర్మించి గురువారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని ఈనెల 14న మల్కాపురం శాఖా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని గ్రంథాలయ అధికారి అజయ్‌కుమార్ తెలిపారు. కార్యాచరణ రూపకల్పనలో జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

వారోత్సవాలపై ప్రణాళిక రూపొందిస్తున్న అధికారి అజయ్‌కుమార్, జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో భాగ్యలక్ష్మి

శిర్డీసాయి పాదుకలకు పూజ

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతంలో గురువారం పలు సాయిబాబా మందిరాల్లో పాదుకల పూజలు జరిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు చేపట్టి ధుని వద్ద హోమాలు నిర్వహించారు. అనంతరం పాత చెక్‌పోస్టు, గుల్లలపాలెం మార్కెట్ వద్ద భక్తులకు అన్న సమారాధన జరిగింది.

అలంకరణలో శిర్డీసాయిబాబా విగ్రహం

రహదారుల ముస్తాబు

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే: నగరంలో ఈనెల భాగస్వామ్య సదస్సు జరగనున్నందున ఎయిర్‌పోర్టు నుంచి నగరంలోకి వెళ్లే జాతీయరహదారిపై సుందరీకరణ పనులు చేపడుతున్నారు. రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్నారు. విద్యుత్తు స్తంభాలకు రంగులు వేస్తూ.. మరమ్మతులు చేపడుతున్నారు. గ్రీన్‌బెల్ట్‌ను ఆనుకుని ఉన్న రక్షణ గోడలు, విభాగినిలకు, ఎన్ఏడీకూడలి పైవంతెన నలువైపులా పసుపు, నలుపు రంగులు వేశారు.

పైవంతెనకు వేసిన రంగులు

జాతీయ రహదారిపై స్తంభాలకు వేస్తున్న రంగులు

డివైడర్‌పై మకాం.. పచ్చదనానికి రాంరాం..!

దర్పణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పోర్టు వై.జంక్షన్ నుంచి బీసీరోడ్డు వెళ్లే అప్రోచ్‌రోడ్డులో డివైడరు పచ్చదనం లేక వెలవెల బోతోంది. పశువులు, పందులు అక్కడే గుంపులుగా తిష్ఠ వేసి మొక్కల్లేకుండా చేస్తున్నాయి. అసలే గంగవరం పోర్టుకు ఉత్పత్తుల లోడుతో వెళ్తున్న భారీ వాహనాలు దుమ్మూధూళితో ఇబ్బంది కలిగిస్తుండగా పచ్చదనంతో కళకళలాడాల్సిన డివైడర్ అధ్వానంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

వైద్య శిబిరంలో ఉచిత సేవలు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం రెడ్డి వీధిలో గురువారం ఉచిత శిబిరం ద్వారా రోగులకు వైద్య సేవలను అందించారు. స్థానిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆర్కేపురం సెయింట్ ఆన్స్ ఆసుపత్రి వైద్య టీమ్ సభ్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ ప్రతినిధులు సహకారం అందజేశారు.

ఉచిత శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

150 జాగృతి గీతం వందేమాతరం!
వందేమాతరం జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణంగా భావిస్తూ ఈ వందేమాతరం జాగృతగీతం ప్రతిరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ శుభాకాంక్షలు.
Smt & Sri P.M. KONDAIAH Founder of Tirumala Education Society Prop. SAILAJA INDUSTRIES, Cell: 98488 42019
Cell : 8463906708
ABS Public School
Recognised by Govt. of A.P.
Nursery to X Std. English Medium
(Sri Tirumala Educational Society)
Panga's Tirumala Estate, Edumetla Marripalem Road, AGANAMPUDI, Visakhapatnam-53.

"వందేమాతరం గీతానికి" 150 ఏళ్ళు
భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా యావన్మందికీ శుభాకాంక్షలు.
GIRISH VIDYANIKETAN
Recognised by Govt.of AP
NURSERY TO X CLASS
Phase -II, VUDA Colony, Gandhi Nagar, Gajuwaka, VISAKHAPATNAM - 44. Ph: 9030245813
B. SRINIVASA RAO కరస్పాండెంట్ / ప్రిన్సిపాల్

150 జాగృతి గీతం... వందే మాతరం!
వందేమాతరం! జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణం!
ఈ యొక్క వందేమాతరం గీతం ప్రతిరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ శుభాకాంక్షలు
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN Affiliated to Andhra University Estd:1996
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✤ With or without AP PGCET Rank ✤ Hostel Facility available
✤ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

150 జాగృతి గీతం వందేమాతరం!
వందేమాతరం జాగృతి గీతం 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయులకు గర్వకారణం.
ఈయొక్క వందేమాతరం గీతం ప్రతీరోజు ఆలపిస్తున్న భారతీయులందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
విద్యావికాస్ జూనియర్ కాలేజ్
IIT-JEE & NEET (MEDICAL) ACADEMY
చైతన్య నగర్, పాతగాజువాక, విశాఖపట్నం
Ph: 9347694989, 8884992255

(c) eenadu

వెళ్లక తప్పదు.. ఆగితే ఒప్పదు

ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు

ఉమ్మడి జిల్లాలోని ఘాట్ రోడ్లు భయాందోళనకు గురిచేస్తున్నాయి. మలుపులు, లోయలతో మృత్యు కేంద్రాలుగా మారుతున్నాయి. రెయిలింగులు లేకపోవడం, రక్షణ గోడల నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడం తదితర కారణాలతో ఏ మాత్రం అదుపుతప్పినా వాహనాలు బోల్తా పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా పాచిపెంట మండలంలోని కంకణాపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కాలిపోయింది. ఏళ్లనాటి సర్వీసు కావడం, పైకెక్కే సామర్థ్యం లేకపోవడంతో ఇంజిన్‌లో పొగలు రేగాయి. దీంతో మంటలు వ్యాపించి, దగ్ధమైంది. – న్యూస్‌టుడే, పాచిపెంట, సీతంపేట, గంట్యాడ

కంకణాపల్లి సమీపంలోని ఘాట్‌లో ప్రమాదకరంగా ఉన్న ఓ మలుపు ఇది. ఇక్కడ వారానికో ప్రమాదం జరుగుతోంది

అమ్మో ఆ రోడ్డా..

పాచిపెంట మండలంలోని పి.కోనవలస చెక్ పోస్టు కూడలి నుంచి ఒడిశా సరిహద్దు వరకు ఏడు కిలోమీటర్ల మేర ఉన్న గిరిశిఖర దారులు అడుగడుగునా మృత్యువును తలపిస్తున్నాయి. కంకణాపల్లి, రొడ్డవలస ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఏడు చోట్ల బ్లాక్‌స్పాట్లను గుర్తించారు. అయినా చర్యల్లేవు. లోడ్లతో వెళ్లేవారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పది నెలల్లో 19 ప్రమాదాలు జరగ్గా.. 8 మంది మరణించారు. మరో 17 మంది క్షతగాత్రులుగా మారారు. చోదకులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు.

18 కిలోమీటర్లు.. 36 మలుపులు

గంట్యాడ మండలం ఎగువకొండపర్తి గిరిశిఖర గ్రామం. సముద్ర మట్టానికి 3360 అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ ఇటీవల నిర్మించిన వైకుంఠగిరి అనంత వేంకటేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు. 18 కి.మీల మేర కొండల మీదుగా రోడ్డు ఉంటుంది. అడుగడుగునా మృత్యువు కాసుక్కూర్చుంది. 36 మలుపుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏడుగురు వరకు చనిపోయారు.

వెళితే అంతే..

సీతంపేట మన్యంలోని వంబరిల్లి, ఆడలి, రాజన్నగూడ, జగతిపల్లి, చింతాడ, పూతికవలస తదితర ప్రాంతాల్లోని ఘాట్ మార్గాల్లో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కేవలం ఈ ఆరు ప్రాంతాల్లోనే పదుల సంఖ్యలో ప్రమాదాలు నమోదయ్యాయి. రెండేళ్లలోనే 15 మంది వరకు చనిపోయారు. 48 మంది వరకు గాయపడ్డారు. ఇందులో యువత, చిన్నారులే ఎక్కువ.

చెరకు గడ రూ.4,500

చెరకు గడ ధర రూ.4,500, భగవద్గీత పుస్తకం రూ.4,100, అయోధ్య రాముడు చిత్రపటం రూ.3 వేలు, అద్దం ధర రూ.2,500. ఇవేం ధరలురా బాబూ అనుకుంటున్నారా? కొత్తవలస మండలం మంగళపాలెంలో ఏటా కార్తిక పౌర్ణమికి రాములోరి పండగ నిర్వహించడం సంప్రదాయం. భజనచెట్టును ఊరేగించి పూజలు చేస్తారు. ఈ సందర్భంగా పలు రకాల వస్తువుల్ని స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం వేలం పాట వేస్తారు. వచ్చే సొమ్మును గౌరీ సేవా సంఘం ఖాతాలో ఉంచుతారు. బుధవారం రాత్రి జరిగిన పాటలో 42 రకాల వస్తువులను భక్తులు కొనుగోలు చేశారు. రూ.60 వేలు వచ్చినట్లు గ్రామపెద్దలు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

చెరకు గడతో గ్రామ పెద్దలు

తీగలే ఆధారం.. తెగితే ప్రమాదం

భోగాపురం ప్రాంతంలో విమానాశ్రయం నిర్మాణ పనులు జోరందుకున్నాయి. ఈక్రమంలో సమీపంలోని పెద్దఎత్తున లేఅవుట్లు వెలుస్తున్నాయి. నిత్యం భారీ వాహనాలు తిరుగుతున్నాయి. గూడెపువలస నుంచి కంచేరుకు వెళ్లే రహదారి పక్కనున్న మూడు స్తంభాలను 20 రోజుల కిందట ఓ టిప్పర్ ఢీకొనడంతో దెబ్బతిన్నాయి. పైనుంచి తీగలు వేలాడుతుండడంతో.. వాటి ఆధారంగా ఇంకా నిలబడ్డాయి. ఏ మాత్రం గాలులు వీచినా కుప్పకూలే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, విజయనగరం

విరిగిపోయిన స్తంభాలు

నచ్చినప్పుడు కడతాం.. అడిగితే కొడతాం

రుణాలు చెల్లించని నేతలు

ఉద్యోగులు, సిబ్బందికి బెదిరింపులు

– న్యూస్‌టుడే, గరివిడి/చీపురుపల్లి

'నేనెవరో తెలుసా.. నన్నే అడుగుతారా..

డబ్బులు చేతికందినప్పుడు.. నా దగ్గర ఉన్నప్పుడు కడతా. లేకుంటే లేదు.' సహకార సంఘం నుంచి లబ్ధిదారు తీసుకున్న రుణాలను వసూలు చేసేందుకు వెళ్లిన సిబ్బందితో గుర్ల మండలానికి చెందిన ఓ నేత ఇలా వాగ్వాదానికి దిగారు. దీంతో వారు వెనుదిరిగారు.

..నాకే నోటీసులిస్తారా..

మా ఆస్తులు కుదువపెట్టి మీ దగ్గర రుణం తీసుకున్నాం. ఇప్పుడు చేతిలో డబ్బుల్లేవ్.. ఉన్నప్పుడు బకాయిలు తీరుస్తాం. అంత వరకు ఆగండి. అని గజపతినగరం మండలంలోని ఓ నేత బ్యాంకు ఉద్యోగులపై విరుచుకుపడ్డారు. తన అనుచరులను రంగంలోకి దింపి, దుర్భాషలాడించారు.

విజయనగరం కేంద్రంగా నడుస్తున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) గత 30 ఏళ్లుగా కొందరి నేతల చేతుల్లోనే మగ్గిపోయింది. దీంతో కొందరు పెద్దలు, నేతలు, పలుకుబడి ఉన్నవారు బినామీ పేర్లతో రుణాలు కొల్లగొట్టారు. ఏళ్లు గడుస్తున్నా చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. వసూళ్లకు వెళ్లే ఉద్యోగులు, సిబ్బందిపై తిరగబడుతున్నారు. కూటమి రాకతో ఇలాంటి వారిపై చర్యలకు ఉపక్రమించింది. నోటీసులిచ్చినా స్పందించని వారి ఆస్తులను జప్తు చేసేందుకు రంగం సిద్ధం చేసింది.

విజయనగరంలోని డీసీసీబీ కార్యాలయం

పెద్దలు బుక్కేశారు..

డీసీసీబీ పరిధిలో 24 సహకార బ్యాంకులు, 94 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు(పీఏసీఎస్) ఉన్నాయి. వీటి ద్వారా పెద్దఎత్తున రుణాలిచ్చారు. ఈ ఏడాది మార్చి నాటికి రూ.91 కోట్ల వరకు పేరుకుపోయాయి. ఇందుకు సంబంధించిన బకాయిదారుల జాబితాలను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో రాజకీయ పలుకుబడి గల పెద్దలే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. బినామీలు, రైతుల పేర్లతో సొమ్ము తీసుకున్నట్లు తేల్చారు. గజపతినగరం, నెల్లిమర్ల, పూసపాటిరేగ, గుర్ల, తెర్లాంలోనే రూ.45 కోట్ల బకాయిలున్నాయి. ఇప్పటికే మూడుసార్లు నోటీసులు అందించారు. అయినా స్పందన లేదు.

భూములు వేలం వేస్తాం..

రుణాలు తీసుకునే సమయంలో కొందరు భూములను తనఖా పెట్టారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని వారి భూములను వేలం వేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. తొలి విడతగా 24 సహకార బ్యాంకుల నుంచి ఇద్దరు చొప్పున 48 మందిని గుర్తించాం. ఈ చర్యల ద్వారా వసూళ్లు వేగవంతం అవుతాయని భావిస్తున్నాం. పెద్దలైనా, రాజకీయ పలుకుబడి ఉన్నా తప్పనిసరిగా కట్టిస్తాం.
– ఉమామహేశ్వరరావు, సీఈవో, డీసీసీబీ

10 నుంచి ధాన్యం కొనుగోళ్లు

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సేధు మాధవన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈనెల 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు జేసీ ఎస్.సేధు మాధవన్ తెలిపారు. విజయనగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం రైస్ మిల్లర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లక్ష్యాల మేరకు గోనె సంచులు సిద్ధం చేయాలని చెప్పారు. 4,600 వాహనాలకు జీపీఎస్ పరికరాలు పెడుతున్నామన్నారు. పౌర సరఫరాల జిల్లా అధికారి జి.మురళీనాథ్, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నౌకాదళ ఆయుధ డిపోనకు భూసేకరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బాడంగిలోని పురాతన విమానాశ్రయ భూముల్లో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు భారీగా భూములు సేకరించాల్సి ఉందని ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. బొబ్బిలి ప్రాంతంలో శుక్రవారం పర్యటించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. విమానాశ్రయానికి చెందిన భూములు 183 ఎకరాలున్నట్లు గుర్తించామని, మరో 1,560 ఎకరాలు అవసరమన్నారు. ముగడ గ్రామ పరిధిలో 602 ఎకరాలు, కోడూరులో 90, రామచంద్రపురంలో 5, మల్లంపేట- 60, పాల్తేరు- 782, పూడివలస సమీపంలో 72 ఎకరాల చొప్పున సేకరించాల్సి ఉందని నివేదికలు ఇచ్చామన్నారు. ఇందుకు రూ.600 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాక రైతులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

ఇష్టపడి కట్టారు.. కష్టమని వదిలేశారు

కార్యాలయ ప్రవేశ ద్వారం వద్ద దుస్థితి

విజయనగరంలోని రవాణాశాఖ కార్యాలయం అధ్వానంగా దర్శనమిస్తోంది. ఇక్కడకు రోజూ 500 మంది వరకు వస్తుంటారు. చుట్టూ ఉన్న వాతావరణంతో ఇబ్బంది పడుతున్నారు. గతంలో సుందరీకరణలో భాగంగా నీటి కొలను తవ్వించారు. చుట్టూ అందంగా తీర్చిదిద్దారు. గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాసేపు కూర్చునేందుకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. జెండాను ఉంచే ప్రాంతాన్ని బాగు చేసి, రంగులేశారు. అనంతరం నిర్వహణ కానరాకపోవడంతో రూపు కోల్పోయింది. పచ్చదనమంతా మాయమైంది. పనికిరాని మొక్కలు పెరిగాయి. విష పురుగులు సంచరిస్తున్నాయి. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా తిరిగిన వాహనాలను సీజ్ చేసి, ఇక్కడున్న చెత్తకుప్పల మధ్య వదిలేశారు. అవన్నీ పాడయ్యాయి. దీనిపై శాఖ ఉప కమిషనర్ మణికుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, రింగురోడ్డు

వర్షపు నీటితో నిండి, నాచుపట్టిన కొలను

పురుషోత్తమం.. పుష్పశోభితం

విజయనగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి గురువారం పూలంగి సేవ జరిగింది. భక్తులు సమర్పించిన వివిధ రకాల పుష్పాలతో విగ్రహాన్ని ఆలయ ప్రధాన అర్చకులు పి.వి.నర్సింహాచార్యులు సుందరంగా అలంకరించారు. దర్శనాలకు భక్తులు తరలివచ్చారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మణికంఠుడికి.. మహాపడిపూజ

విజయనగరం మండలం చెల్లూరులో అయ్యప్పస్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. పార్వతీపరమేశ్వరులు, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామిని స్మరిస్తూ మాలధారులు భజనలు నిర్వహించారు. శబరిమల ఆలయం నమూనా ఆకట్టుకుంది. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

ఏం ఐనా.. ఎలాగైనా

కోర్సుల్లో పట్టుసాధిస్తే కొలువే

తలుపు తడుతున్న సంస్థలు

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

రాబోయే రోజుల్లో ప్రపంచానికి 'డేటాసైన్స్' కీలకం కాబోతోంది. సమాచారం సేకరించడం ఎంత ముఖ్యమో, భద్రపర్చడం కూడా అవసరమే. అటువంటి డేటా సెంటర్‌కు ఉత్తరాంధ్ర వేదిక కాబోతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు భారీ ఎత్తున కొలువులు దక్కనున్నాయి. జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం నుంచి ఏటా 30 వేల మంది ఇంజినీరింగ్ పట్టాలతో బయటకు వస్తున్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఇక్కడ ఏఐ ఆధారిత తరగతులు ప్రారంభమయ్యాయి.

అవకాశాలెవరికి?

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు కోర్‌డేటా ఆపరేషన్స్, నెట్‌వర్కింగ్, ఫైబర్ ఆప్టిక్స్, ఎనర్జీ, గ్రీన్‌కూలింగ్ టెక్నాలజీస్ రంగాల్లో అవకాశాలు లభిస్తాయి. సీఎస్‌సీ, అనుబంధ కోర్సుల వారే ఎక్కువగా ఉంటున్నారు. ఇందులో డేటాసైన్స్ ఒకటి. సాఫ్ట్‌వేర్ కాకుండా ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ ఇతర బ్రాంచుల వారినీ ఉద్యోగాలు తలుపు తడతాయి. సీఎస్‌సీ, ఈసీఈ వారు నెట్‌వర్క్ ఇంజినీర్లుగా, మెకానికల్ వారు నిర్వహణ(మెయింటెనెన్స్) ఇంజినీర్లుగా చేరవచ్చు. హార్డ్‌వేర్ విభాగంలో కూడా ఉపాధి లభిస్తోంది. జేఎన్‌టీయూజీవీ పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి 23,430 సీట్లు ఉండగా, ఇందులో 13,740 సీట్లు సీఎస్‌సీ, అనుబంధ కోర్సులవే. నాలుగేళ్ల కోర్సుల్లో దాదాపు 60 శాతం మంది వీరే కావడం గమనార్హం.

ఇవి అవసరం..

- ★ డేటా విశ్లేషణ నైపుణ్యాలు
- ★ డేటాకు ఏఐ జోడింపు ★ అల్గారిథమ్స్
- ★ ఏఐ టూల్స్ వినియోగంపై అవగాహన
- ★ డేటాను భద్రపర్చడం, మదింపు సామర్థ్యం

జేఎన్‌టీయూ పరిధిలో..

జిల్లాలు: విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, అనకాపల్లి
ఇంజినీరింగ్ కళాశాలలు: 26
ప్రస్తుతం చదువుతున్నవారు: 93,720
ఏటా డిగ్రీలతో బయటకు వచ్చేవారు: 30 వేలు

కొత్త కరికులం..

'ఇప్పటికే నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రారంభించాం. పరిశ్రమ- అకడమిక్ విభాగాలను అనుసంధానించి, ఏఐ ఆధారిత తరగతుల నిర్వహణకు ప్రణాళిక వేశాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి డేటాసైన్స్‌కు సంబంధించిన అంశాలను కొత్త కరికులంలో చేర్చనున్నాం' అని **గురజాడ విద్యాలయం ఉపకులపతి డా.వీవీ.సుబ్బారావు** తెలిపారు.

సర్టిఫికెట్ కోర్సులు చేయాలి..

'అకడమిక్‌తో పాటు సర్టిఫికెట్ కోర్సులు చేయడం మంచిది. ఏఐఎంఎల్, డేటా సైన్స్, సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ, గూగుల్‌కు చెందిన కోర్సులు వేల సంఖ్యలో ఉన్నాయి. వీటికే అత్యధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇంటర్న్‌షిప్స్‌తో పాటు ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం' అని **జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు ఆర్.రాజేశ్వరరావు** వెల్లడించారు.

ఆటల్లో అవరోధాలను "విసిరేద్దాం"

విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం బొండపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం అండర్-14 పరుగుల పందేనికి జెండా ఊపారు. షాట్‌పుట్ విసిరి, బాలల్లో ఉత్సాహాన్ని నింపారు. హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, సర్పంచి బి.ఈశ్వరరావు, ఉప ఎంపీపీ జి.ఈశ్వరరావు, డీఈవో వి.మాణిక్యంనాయుడు, ఎస్ఎస్ ఏపీసీ ఎ.రామారావు తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

షాట్‌పుట్ విసురుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రెండో రోజూ "అనిశా సోదాలు"

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజు గురువారం అనిశా అధికారులు దాడులు కొనసాగించారు. కీలకమైన దస్త్రాలు, రిజిస్ట్రేషన్లు, కంప్యూటర్‌లో రికార్డులు, కార్యాలయంలో పనిచేస్తున్న అధికారుల చరవాణుల్లో ఆర్థిక లావాదేవీలు తనిఖీ చేసినట్లు సమాచారం. ఇతరులు లోనికి రాకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని అనిశా డీఎస్పీ రమ్య తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బయట అధికారులు

కదలవు.. మెదలవు

ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు

- విశాఖ నుంచి విజయనగరం వచ్చిన నాన్‌స్టాప్‌సర్వీసును పార్సిల్ దించేందుకు నగరంలోని ఆర్టీసీ సముదాయంలో ఆపారు. తరువాత స్టార్ట్ కాలేదు. దీంతో గ్యారేజీకి తరలించారు.
- జిల్లా కేంద్రం నుంచి అనకాపల్లి వెళ్తున్న పల్లె వెలుగు ఎత్తు వంతెన సమీపంలో గోకపేట చెరువు దగ్గర నిలిచి పోయింది. గేర్ రాడ్ సమస్య కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో మరో వాహనాన్ని తీసుకొచ్చారు.
- ఇటీవల సాలూరు డిపోనకు చెందిన పల్లె వెలుగు అశోక్ బంగ్లా సమీపంలో మొరాయించింది.

ఒకటి రెండు కాదు.. ఉమ్మడి జిల్లాలోని పలు ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయి. ఏళ్ల నుంచి నడుస్తుండడం, నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. అయినప్పటికీ సర్వీసింగ్ లేకుండా తిప్పేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, కొమరాడ

పార్వతీపురం కాంప్లెక్స్ ఆవరణలో మొరాయించిన బస్సు

70 శాతం అవే..

విజయనగరం జిల్లాలోని ఎస్.కోట, విజయనగరం డిపోల పరిధిలో 170 బస్సులున్నాయి. వీటిల్లో 70 శాతం ఏడేళ్లు దాటినవే. తరచూ ఇవి ఆగిపోతున్నాయి. ప్రస్తుతం వీటి ద్వారా నిత్యం 44 వేల మంది వరకు తిరుగుతున్నాయి. మొరాయిస్తుండడంతో గంటల తరబడి రోడ్లపై ఎదురు చూస్తున్నారు.

15 ఏళ్లు దాటిపోయాయ్..

మన్యంలోని పాలకొండ, పార్వతీపురం, సాలూరు డిపోల పరిధిలో నిత్యం 264 సర్వీసులు తిరుగుతున్నాయి. ఇందులో 12 వాహనాలు 15 ఏళ్లకుపైగా తిరిగేశాయి. మరో 20 శాతం ఏడేళ్లు దాటినవే.

సర్వీసింగ్ ఎక్కడ..

15 లక్షల కిలోమీటర్లు దాటితే రెండు జిల్లాల్లోని ఏ బస్సునైనా విజయనగరం తరలించాలి. అక్కడి గ్యారేజీలో తనిఖీ అనంతరం బయటకు విడిచిపెట్టాలి. అత్యవసరమైతే మరమ్మతులు చేస్తారు. పనికిరాకుంటే విడిభాగాలను వేరే వాహనాలకు అమర్చుతారు. అయితే మన్యం జిల్లా నుంచి విజయనగరం తీసుకెళ్లేందుకు చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అదనంగా వాహనాలు కావాలని కోరామని, వస్తే ఇబ్బంది ఉండదని ప్రజా రవాణాధికారిణి వరలక్ష్మి తెలిపారు. ఉన్న వాటినే సర్దుబాటు చేస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు

ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రద్దీ దృష్ట్యా విజయవాడ మీదగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ★ రైలు నంబరు 08551/08552, 08555/08556 అరకు-యలహంక. ఈ నెల 13, 14, 17, 18, 23, 24 25వ తేదీల్లో కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి తదితర స్టేషన్లలో ఆగుతుంది. ★ 08553/08554 శ్రీకాకుళం రోడ్- బెంగళూరు ప్రత్యేక రైలు ఈ నెల 21, 24న నడుస్తుంది. చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి మీదుగా.. ★ 08463/08464 భువనేశ్వర్- బెంగళూరు రైలు ఈ నెల 16, 20వ తేదీల్లో చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస స్టేషన్ల మీదుగా వెళ్తాయన్నారు.

(c) eenadu

నేటి నుంచి చదరంగం పోటీలు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండలం జోగింపేట గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల ఆవరణలో ఈనెల 7 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.ఉమ తెలిపారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సమగ్ర శిక్షా సౌజన్యంతో అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు ఉంటాయని చెప్పారు. సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొననుండటంతో కేజీబీవీ, అంబేడ్కర్ గురుకులాల్లో వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

రేపట్నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు(అండర్-19) ఈ నెల 8, 9, 10 తేదీల్లో విజ్జీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తవిటినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలకు చెందిన 312 మంది క్రీడాకారులు, 54 మంది శిక్షకులు హాజరవుతున్నారు. ఫెడరేషన్ చైర్మన్ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ పోటీలను పర్యవేక్షిస్తుందన్నారు.

క్రికెట్ టోర్నీకి ఏర్పాట్లు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: అండర్-19 బాలుర జట్టుకు ఈ నెల 19 నుంచి డీవీఎస్ రాజు మెమోరియల్ టీ-20 ట్రోఫీని విజ్జీ క్రికెట్ మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వి.సీతారామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పూర్తిగా ఉచితమన్నారు. పాల్గొనే క్రీడాకారులు 2006 సెప్టెంబర్ 1 తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. పాల్గొనే జట్టు సభ్యులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. ఈనెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 70135 08010, 73824 82535 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విన్నాం.. ఆచరణలో పెడతాం

దృశ్యశ్రవణ సమావేశంలో మంత్రి శ్రీనివాస్, ఉభయ జిల్లాల కలెక్టర్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సచివాలయం నుంచి డేటా గవర్నెన్స్‌పై మంత్రులు, కలెక్టర్, ఎస్పీలతో దృశ్యశ్రవణ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఉభయ జిల్లాల కలెక్టర్లు ఎస్.రాంసుందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జేసీ సేదు మాధవన్ పాల్గొన్నారు.

అందరికీ కనిపిస్తాయి.. అధికారులకు తప్ప!

వేగావతి వంతెన వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు

పట్టణంలోని వేగావతి నది వంతెన కింద నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సమీపంలో పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రధాన నీటి సరఫరా కేంద్రం బావులున్నాయి. ఇసుక తవ్వకాలతో నీటి నిల్వలు తగ్గుతున్నాయని పలుమార్లు పుర అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ ఫలితం లేదు. ఇది ఇలానే కొనసాగితే వంతెనకు ప్రమాదం, ప్రజలకు నీటి కష్టాలు తప్పవు. అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసినవారిపై చట్టపరంగా చర్యలు చేపడతామని తహసీల్దార్ నీలకంఠరావు తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

మైనర్లూ మాటవినండి

18 ఏళ్లు నిండితేగాని వాహనం నడిపేందుకు రవాణా శాఖ అధికారులు లైసెన్సు ఇవ్వరు. అయినా మీరు 15ఏళ్ల వయసు నుంచే నడుపుతున్నారు. తగిన వయసు, అనుభవం లేకుండా వాహనం తీస్తే.. ప్రమాదాల బారిన పడితే తీరని నష్టం వాటిల్లుతుంది. మైనర్లూ మా మాట వినండి అని విజయనగరంలో ట్రాఫిక్ సీఐ సూరినాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఇలా అవగాహన కల్పించారు. - న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

అప్పుడే.. కాదు ఇప్పుడే..

వాగ్వాదాలతో గందరగోళంగా జడ్పీ సమావేశం

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వైకాపా, కూటమి ప్రజాప్రతినిధుల ఆరోపణలు.. వాగ్వాదాలతో గందరగోళంగా సాగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కూటమి పార్టీ సభ్యులు కోరారు. గత 18 నెలలుగా అమలవుతున్న విధానాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్సీ తోయక జగదీశ్వరి, కలెక్టర్లు ఎస్.రాంసుందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి, జడ్పీటీసీ సభ్యులు, మండల అధ్యక్షులు, ఉభయ జిల్లాల అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసరావు. చిత్రంలో మంత్రులు కొండపల్లి, సంధ్యారాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు

ధాన్యం కొనుగోళ్లపై..

ఈ నెల 10 నుంచి ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు బొడ్డేపల్లి శాంతి తెలిపారు. రంగుమారిన ధాన్యం కొనుగోలు చేస్తారా.. గోనె సంచులు సరఫరా చేస్తారా..? అని ఛైర్మన్, పలువురు సభ్యులు ప్రశ్నించారు. మిల్లర్లు సగం కొనుగోలు చేసుకుంటారని, సగం సంస్థ సరఫరా చేస్తుందని జేసీ సేదుమాధవన్ బదులిచ్చారు. జిల్లాలో అయిదు లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం నగదు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేస్తోందని మంత్రి సంధ్యారాణి అన్నారు. దీనిపై బలిజిపేట, బాడంగి జడ్పీటీసీ సభ్యులు రామారావు, పాచిపెంట, కురుపాం ఎంపీపీలు ప్రమీల, పద్మావతి మాట్లాడుతూ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలవాలని కోరుతున్నామన్నారు. మీరు సంతోషంగా లేకున్నా.. ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి కొండపల్లి వ్యాఖ్యానించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

సుఖీభవ సాయం..

తన మండలంలో 5,413 మందిలో 4,605 రైతులకే సుఖీభవ సాయం అందింది.. అడిగితే సాంకేతిక సమస్య అని అధికారులు బదులిస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు మామిడి అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో జరిగిన దానిపై సభ్యులు కోరారు. ఈసారికి సాయం వర్తింపజేయాలని ఎమ్మెల్సీ సురేష్‌బాబు అధికారులను ప్రశ్నించారు. శిస్తు చెల్లించనందున నిలిచినట్లు డీపీవో రామారావు చెప్పారు. రైతులతో చర్చించాం, 1998 నుంచి శిస్తులు చెల్లించడం లేదని అంగీకరించారని ఎమ్మెల్యే నాగమాధవి తెలిపారు. ఈసారికి సాయం వర్తింపజేయాలని రైతులు రాతపూర్వకంగా ఇచ్చారు. జడ్పీ ఛైర్మన్ ప్రభుత్వ పరంగా మౌఖికంగానే చెప్పారని ఎమ్మెల్యే అన్నారు.

తుపాను పరిహారం

మొంథా తుపానుకు ఉభయ జిల్లాల్లో పంట నష్ట పరిహారానికి అర్హత లేకుండా నిర్ధారణ జరిగిందని కొందరు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. 33 శాతం నిబంధన అడ్డంకిగా మారిందన్నారు. గజపతినగరం మండలం కొణిసె గ్రామంలో తుపాను ప్రభావానికి వరి పంట నీట మునిగిందని జడ్పీటీసీ సభ్యుడు తవుడు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట నష్టంపై ఏవోకు చెప్పి చెప్పి విసిగిపోయానని కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు.

ఆదుకోవాలని ధర్నా

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల మృతికి సంబంధిత కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం చెల్లిస్తామని అప్పటి మంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు ప్లకార్డులతో కాసేపు ధర్నా చేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకునే ప్రయత్నం చేస్తామని, పరిహారం చెల్లిస్తానని హామీ ఇవ్వలేదని మంత్రి వివరణ ఇస్తున్న దశలో వాగ్వాదం చోటు చేసుకుంది.

వైద్య కళాశాల నిర్మాణంపై..

వైద్య కళాశాల నిర్మాణంపై జరిగిన చర్చలో పీపీపీ విధానం వద్దని, ప్రభుత్వమే వాటిని నిర్వహించాలని సభ్యులు కోరారు. పార్వతీపురంలో అసలు స్థలం సేకరించకుండానే వైద్య కళాశాల నిర్మించామని చెబుతున్నారని, దీనిపై విచారణకు తాను సిద్ధమని మంత్రి కొండపల్లి అన్నారు.

యూరియా విక్రయాలు: బస్తా యూరియా రైతు సేవా కేంద్రంలో రూ.300 ఉంటే, ప్రైవేటు డీలర్లు రూ.350కు, సొసైటీల్లో రూ.275కు విక్రయించారని గజపతినగరం జడ్పీటీసీ సభ్యుడు గార తవుడు అన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజాప్రతినిధులు

హ్యాండ్‌బాల్ శిక్షణకు వేదికల ఖరారు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న అండర్-19 స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే జిల్లా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.మల్లీశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అబ్బాయిలకు కొప్పెర్ల రెసిడెన్షియల్ పాఠశాల, అమ్మాయిలకు విజయనగరం రాజీవ్ మైదానంలో ఉచిత శిక్షణ, వసతి ఉంటుందన్నారు. ఈ నెల 10 నుంచి 26 వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల మెమో, జనన ధ్రువీకరణ పత్రం పట్టుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు

గుమ్మలక్ష్మీపురం: విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు చేపడుతున్నట్లు విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం దుమ్మంగి, బొద్దిడి, పి.ఆమిటిలో కొన్నేళ్లుగా మూతపడిన ద్రవ్య సహాయ పాఠశాలలను(ఎయిడెడ్) ప్రభుత్వ బడులుగా మార్చే చర్యల్లో భాగంగా గురువారం సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ప్రస్తుతం నియమించిన ఉపాధ్యాయుల సంఖ్య వంటి వివరాలు తెలుసుకున్నారు. ఉత్తరాంధ్ర పరిధిలో సుమారు 600 వరకు భవనాలు లేని పాఠశాలలున్నాయని, మన బడి-మన భవిష్యత్తులో భాగంగా నిర్మించే అవకాశం ఉందన్నారు.

క్యూఆర్ కోడ్‌తో హాల్‌టికెట్

కొత్తవలస: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ, జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ ఎం.సన్యాసిరాజు అన్నారు. గురువారం కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో 119 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 23,815 మంది రాయనున్నారన్నారు. ఇంతవరకు 48 కేంద్రాల పరిశీలన పూర్తయిందన్నారు. స్కాన్ చేస్తే రూట్ తెలుస్తుందన్నారు.

రూ.70 కోట్ల బకాయిలు రాజకీయ నాయకులవే

డీసీసీబీ ఛైర్మన్

బాండ్లు అందజేస్తున్న ఛైర్మన్ నాగార్జున

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో పేరుకుపోయిన మొండి బకాయిలపై ఉక్కుపాదం మోపుతామని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి శాఖలో పలువురు రూ.30 లక్షల మేర డిపాజిట్ చేయగా వారికి గురువారం బాండ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీసీసీబీ పరిధిలో రూ.100 కోట్ల మొండి బకాయిల్లో రూ.70 కోట్ల వరకు రాజకీయ నాయకులు తీసుకున్నవేనన్నారు. 300 మంది బడా బకాయిదారులను గుర్తించి మూడు సార్లు నోటీసులు జారీ చేశామన్నారు. రుణం చెల్లించకపోతే న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. అత్యధికంగా ఆరు శాఖల పరిధిలో మొండి బకాయిలు ఉన్నాయన్నారు. తాను ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి రూ.335 కోట్లు డిపాజిట్లు ఉండగా నాలుగు నెలల్లో రూ.358 కోట్లకు తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రబంధకురాలు కె.కల్పన, రామలింగాపురం పీఏసీఎస్ ఛైర్మన్ ఇప్పిలి సురేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల కట్టడికి మీరేం చేస్తున్నారు?: డీఎంహెచ్‌వో

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని గడిచిన సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో సంభవించిన మూడు మాతృ, ఆరు శిశు మరణాలపై డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి గురువారం తన కార్యాలయంలో సమీక్షించారు. వారంతా ఎందుకు చనిపోయారు... మరణాల కట్టడికి తీసుకుంటున్న చర్యలేంటి? తదితర విషయాలను క్షేత్ర స్థాయిలో వైద్య సేవలందించే ఎఎన్ఎంలు, ఆశాలు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మరణాలు చోటు చేసుకోరాదన్నారు. మెరుగైన వైద్యం కోసం ఉన్నత శ్రేణి ఆసుపత్రులకు తరలించాల్సిన అవసరం ఉంటే ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. డీసీహెచ్‌ఎస్ పద్మశ్రీ, ఇతర వైద్య నిపుణులు పాల్గొన్నారు. ● జిల్లాలో కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఈ నెల 11 నుంచి 30 వరకు సర్వే చేపట్టనున్నట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తెలిపారు.

సిగరెట్లకని వెళ్లి.. బంగారం చోరీ!

విజయనగరం నేరవార్తా విభాగం: చెడు అలవాట్లకు బానిసైన ఆ యువకుడు సిగరెట్ల దొంగతనానికి ఓ కిరాణా దుకాణంలో దూరాడు. దాన్ని ఆనుకుని ఉన్న ఇంట్లో బీరువా కనిపించేసరికి తెరిచి చూశాడు. అందులో బంగారం ఆభరణాలు తీసుకుని పరారయ్యాడు. విక్రయించేందుకు హైవే రోడ్డులో తిరుగుతుండగా.. గ్రామీణ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. మండలంలోని రాకోడు గ్రామానికి చెందిన ఎన్.పార్వతి ఇటీవల కుటుంబ సభ్యులతో ఊరెళ్లి ఈ నెల 5 వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో దొంగలు పడి నాలుగు తులాలకు పైగా బంగారు ఆభరణాలు అపహరించినట్లు ఫిర్యాదు చేశారు. అదే ప్రాంతానికి చెందిన ఎర్నిబాబు మీద గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేశారు. జొన్నవలస హైవేలో తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టుచేశారు.

ఉపాధ్యాయుడిని బెదిరించిన సైబర్ చోరులు చిక్కారు..

చెన్నైకు చెందిన నలుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ దామోదర్

గజపతినగరం, న్యూస్‌టుడే: సీబీఐ అధికారులమంటూ నమ్మబలికి బొబ్బిలికి చెందిన ఉపాధ్యాయుడు సీహెచ్ రమణ నుంచి దఫదఫాలుగా రూ.22.18 లక్షలు వివిధ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించుకున్న నలుగురు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసినట్లు విజయనగరం ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన గజపతినగరం స్టేషన్‌లో గురువారం వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపుల కారణంగా డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ వీడియో కాల్స్‌లో ఐపీఎస్ అధికారి, న్యాయమూర్తి దుస్తుల్లో ఉపాధ్యాయుడిని నిందితులు భయపెట్టి రూ.లక్షలు కాజేశారు. పది రోజుల కిందట బాధితుడు బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చెన్నైకు చెందిన సునీత్‌సుతార్, సతీష్, రాజేష్ పాల్, మహమ్మద్ ఇర్ఫాన్‌లను నిందితులుగా గుర్తించారు. దీంతో ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మరో వ్యక్తి వినోద్ చౌదరిని త్వరలో పట్టుకుంటామన్నారు. బాధితుడి నుంచి నగదు తీసుకున్న బ్యాంకు ఖాతాలను సీజ్ చేయించామని, నిందితులను కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు చేధించిన బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై, సిబ్బందిని అభినందించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్టు అనేది లేదని గమనించాలని ఎస్పీ అన్నారు.

పేదల బియ్యం పక్కదారి

8.49 క్వింటాళ్ల పట్టివేత

పట్టుకున్న బియ్యాన్ని తూకం వేయిస్తున్న అధికారులు

రాజాం, న్యూస్‌టుడే: పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. రాజాం పట్టణంలో అధికారులు గురువారం దాడి చేయడంతో పీడీఎస్ బియ్యం 8.49 క్వింటాళ్లు పట్టుబడ్డాయి. విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులు పట్టణంలోని కాలెపు వీధిలో బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన ఇంటిపై దాడి చేశారు. వ్యాపారి అప్పలరాజుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ అనంత్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేసి మరో డీలర్‌కు అప్పగించామన్నారు. విజిలెన్స్ ఎస్సై రామారావు, వీఆర్‌వో అబ్బాస్ పాల్గొన్నారు.

గెడ్డలోపడి వృద్ధురాలి దుర్మరణం

యండమూరి గౌరమ్మ (పాత చిత్రం)

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని సారధి గ్రామానికి చెందిన యండమూరి గౌరమ్మ (64) గెడ్డలో పడి గురువారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి గౌరమ్మ ఇంట్లో కార్తిక పౌర్ణమి పూజ నిర్వహించారు. ఉదయం పూజాద్రవ్యాలను గంగలో నిమజ్జనం చేసేందుకు సమీపంలోని గెడ్డకు వెళ్లారు. వాటిని గట్టుపై నుంచి గెడ్డలో వదులుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయారు. పొలం పనులకు వెళ్లిన కూలీలు ఆమెను బయటకు తీసి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఆమె మృతి చెందడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.

క్వారీ గుంతలో పడి యువకుడి మృతి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: క్వారీ గుంతలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వెంకటరమణపేట శివారు మల్లిపూడి గ్రామానికి చెందిన కిల్లో రాజు(33) బుధవారం రాత్రి గొర్రెలను కాపలా కాసేందుకు వెళ్తుండగా రహదారి పక్కన ఉన్న క్వారీ గుంతలో పడి మృతి చెందాడు. తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	125	220	230

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం. బ్రాంచ్ ఆఫీస్ : విజయనగరం - |

శ్రీ పొగరు జానకి రామ సప్తస్వ మహారధి గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

తేది.30.10.2025 వాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన 30 రోజుల గడువు ముగిసినందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకనెక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇప్పుడు జారీచేయడమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) తో చదువబడు సదరు చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఇ-వేలం విక్రయానికి ఈ నోటీసు జారీ చేయబడింది. ఇది ఋణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు/ సహ-దరఖాస్తుదారులు/ సహ-ఋణగ్రహీతలకు తెలియజేయడమైనది.

1. పొగరు జానకి రామ సప్తస్వ మహారధి తండ్రి పీఎం జయరావు, వయస్సు సుమారు 54 సంవత్సరాలు, నివాసం. ఫ్లాట్ నంబర్ 304, నాలుగవ అంతస్తు అగ్రిగోల్డ్ ఫార్చ్యూన్ గజపతి అపార్ట్మెంట్, సన్ స్కూల్ ఎదురుగా, 100 అడుగుల రింగ్ రోడ్డు విజయనగరం 535002. ఫోన్.9440 313333 (ఋణ గ్రహీత).
2. కల్యాణి పొగరు భర్త పొగరు జానకి రామ సప్తేశ్వర మహారధి, డోర్ నెంబర్:13-5-43, కూరెల్లవారి వీధి, కొత్తపేట వాటర్ ట్యాంకు దగ్గర, విజయనగరం.535001. ఫోన్ 7658908995.(హామీదారు)
3. పిన్నింటి వెంకటరమణ తండ్రి పి రాము నాయుడు, వెంపడం పూసపాటిరేగ ఫోన్ నెం.9440527536.విజయనగరం జిల్లా,(హామీదారు).
4. కుమార్ పిన్నింటి తండ్రి పి వెంకటరమణ వెంపడం, పూసపాటిరేగ విజయనగరం జిల్లా535204,ఫోన్. 8500904622. (హామీదారు).

1. మేము M/s.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతం లో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది, (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి. చెన్నై ఆదేశాల మేరకు 09-11-20228 సి.పి.నెం.69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనం చేశారు. తదనంతరం ది. 30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడింది. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి అడ్రెస్ లో నమోదు చేయబడింది. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, మొదటి అంతస్తు సరస్వతి కాంప్లెక్స్, రామలక్ష్మణ జంక్షన్ దగ్గర శ్రీకాకుళం 532001 మరియు శాఖ కార్యాలయం: విజయనగరం (ఇకపై కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) వద్ద కలిగి ఉన్న మేము దిగువ తెలిపిన విధంగా నోటీసు మీకు జారీచేస్తున్నాము.
2. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చే మంజూరు చేయబడిన ఋణ ఖాతా నెం. VZNGRTF1803300001 & VZNGRTF1902110001 లోని బకాయి రూ.2,34,66,975/- (అక్షరాల రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఆరువేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) వర్తించు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఖర్చులుతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని మిమ్ములను కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "SARFAESI చట్టం"గా సూచిస్తారు) లోని సెక్షన్ 13(2) క్రింద 03.03.2023 తేదీ గల డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడంలో మీరు నిర్లక్ష్యం చేసి యున్నారు మరియు విఫలమయ్యారు.
3. దాని పర్యవసానంగా, సెక్యూర్డ్ క్రెడిటార్ SARFAESI చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13(4) క్రింద తేది 31.05.2023 గల నోటీసును జారీచేసినారు తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తులను విజయనగరం లోని గౌరవనీయ చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్-కమ్-ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయనగరం ద్వారా నియమించబడిన అడ్వకేట్ కమిషనర్ సహాయంతో 21.09.2024 తేదీన స్వాధీనం చేసుకున్నారు. దిగువ వివరించిన హామీ గల స్థిరాస్తులను బహిరంగ వేలం మరియు/లేదా చట్టం మరియు రూల్స్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం సూచించిన ఇతర పద్ధతుల ద్వారా విక్రయించాలని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రతిపాదిస్తుంది. తేది. 03.03.2023.నాటి డిమాండ్ నోటీసులో సూచించిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావల్సిన బకాయి రూ.2,34,66,975/-(అక్షరాల రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ, వ్యయాణ, ఛార్జీలు, న్యాయపరమైన మరియు ఇతర యాదృచ్ఛిక ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు చట్టం మరియు రూల్స్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఈ నోటీసు పత్రికా ప్రచురణ తేది నుండి 30 రోజుల వ్యవధితో"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే "అక్కడ ఏముందో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ బహిరంగ ఇ-వేలం ద్వారా దిగువ ఆస్తిని విక్రయించబడును.

ఋణగ్రహీతల యొక్కపేరు/ సహ ఋణ గ్రహీతలు/ హామీదారులు/ తనాఖా దారులు వివరాలు	తేది & డిమాండ్ నోటీసు 13(2) ప్రకారం రూ.	శ్రీ పొగరు జానకి రామ సప్తస్వ మహారధి గారికి చెందిన ఆస్థి వివరాలు	ధరావత్తు (EMD) జమచేయు వివరములు	వేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. పొగరు జానకి రామ సప్తస్వ మహారధి 2. కళ్యాణి పొగరు 3. పిన్నింటి వెంకటరమణ 4. కుమార్ పిన్నింటి	చెల్లించాల్సిన మొత్తము అక్షరాల రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే. వడ్డీ,వ్యయాలు, ఖర్చులు చట్టబద్ధ మరియు అన్ని యాదృచ్ఛిక ఖర్చులు,రుణ ఒప్పందం నెంబర్ VZNGRTF1803300001 & VZNGRTF1902110001 మరియుడిమాండ్ నోటీస్ తేదీ 03.03.2023	డాక్యుమెంట్ నెంబర్:3733/2017 మరియు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 682/2019 పొగరు జానకి రామసప్తశ్వ మహారధి గారికి చెందిన స్థిరాస్తి. ఐటెమ్ నెంబర్.01: విజయనగరం జిల్లా, భోగాపురం ఉప జిల్లా, పూసపాటిరేగ మండలం పేరాపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 53-1-A-1, ఖాళీ స్థలం విస్తీర్ణం సుమారు 250 చ.గజాలు లేదా 209 చదరపు మీటర్లు కొలతలు గల ఆస్తికి సరిహద్దులు : తూర్పు: కొనుగోలుదారు యొక్క ఖాళీ భూమి 50 అడుగులు, దక్షిణ: కొనుగోలుదారు యొక్క ఖాళీ భూమి 40 అడుగుల పడమర: దుర్గా ఆలయం 50 అడుగులు, ఉత్తరం: రహదారి 40 అడుగులు. ఐటెమ్ నెంబర్.02: (డాక్యుమెంట్ నెం .3735/2017 ప్రకారం ఉన్న ఆస్తి) విజయనగరం జిల్లా, భోగపురం ఉప -జిల్లా, పూసపాటి రేగ మండలం, పేరాపురం గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్క ధాఖలాలో గల సర్వే నంబర్ సర్వే నెంబర్:.53-1-ఎ -1 ఖాళీ స్థలం విస్తీర్ణం 814.8 చదరపు గజాల లేదా 681.276 భూమి ఆస్తికి సరిహద్దులు: తూర్పు: కొనుగోలు దారు యొక్క ఖాళీ భూమి, దక్షిణం : వాలిరెడ్డి అప్పన్న మరియు ఇతరులకు చెందిన మెట్టు భూమి,పడమర: నడుపూరి అప్పల సరసమ్మ గారికి చెందిన మెట్టు భూమి , ఉత్తరం : రహదారి. ఐటెమ్ నెంబర్.03: (డాక్యుమెంట్ నెం.3734/2017 ప్రకారం ఉన్న ఆస్తి) విజయనగరం జిల్లా, భోగపురం ఉప జిల్లా పేరాపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వే నంబర్ 53-1-A-2 నంబరు గల ఖాళీ స్థలం విస్తీర్ణము1129.29 చదరపు గజాలు లేదా 944.204 చదరపు మీటర్లు కొలతలు గల ఆస్తికి సరిహద్దులు : తూర్పు: పోలిశెట్టి గాంధీ గారికి చెందిన మెట్టు భూమి, దక్షిణం : వాలిరెడ్డి అప్పన్న మరియు ఇతరులకు చెందిన మెట్టు భూమి, పడమర : అమ్మే వారి భూమి, ఉత్తరం : రహదారి.	EMD ని డి.డి.ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమచేయవలెను. బ్యాంకు పేరు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : బాంద్రాకుర్ల కాంప్లెక్స్, ముంబై-400710, అకౌంట్ నెం. 2300102 00005265 IFSC Code : UTIB0000230	10.12.2025 సమయం ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ వరకు	జి.సురేష్ సంప్రదించవలసిన నెం. 9849824246, కస్టమర్ కేర్ 022 - 40081572 ఆస్తి తనిఖీ చేయు తేదీ & సమయం 08.12.2025 ఉదయం 10.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 వరకు
		రిజర్వ్ ధర : రూ.1,09,70,000/- అక్షరాల ఒక కోటి తొమ్మిది లక్షల డెబ్బై వేలు రూపాయలు మాత్రమే EMD అమౌంట్ : రూ.10,09,700/- అక్షరాల పది లక్షల తొమ్మిది వేల ఏడు వందల రూపాయలు మాత్రమే బిడ్ పెంపుదల : రూ.50,000/-లు మరియు అలాంటి గుణిజాలలో గల పెంపుదల EMD సమర్పించుటకు చివరి తేది : 09-12-2025 ఉదయం 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల లోపు			

ఇ-వేలం తేది అనగా 10.12.2025 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి అగు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేనియెడల సదరు ఆస్తి వేలం వేయబడునని/ విక్రయించబడునని మరియు బకాయి శేషం విడిని ఉన్నచో అది వడ్డీ మరియు వ్యయంతో రాబట్టుకోబడునని ఋణగ్రహీత, హామీదారు/ తనఖాదారులకు ఇందుమూలంగా ప్రకటించడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్లు సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిర్, ఫోన్ నెం. 9833922941, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి జి.సురేష్ గారిని ఫోన్: 989824246 నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https:/leauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ https://eauctions Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinhance.in/ఆక్షన్ ను చూడగలరు

స్థలం : శ్రీకాకుళం. తేది : 05-11-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీకు మీరే బాస్! ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ లేకుండా ఖాళీ సమయంలో వెల్‌నెస్ ఇండస్ట్రీలో బిజినెస్ చేస్తూ మంచి ఆదాయం అవకాశం మేము ఇస్తాము 9014039992

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి, సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం& వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో, అర్హత: ITI, డిప్లొమా పాస్ (పురుషులు మాత్రమే) ✆ 9573366611, 9959617457.

Tea Juices Soda చేయుటకు Boys కావలెను. వసతి, భోజనము, మంచి జీతము కలదు. ద్వారకానగర్. Ct: 8500711637.

HOSPITALITY

అరకు రిసార్ట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగి ఉన్న హౌస్‌కీపింగ్ బాయ్స్/రెస్టారెంట్ వెయిటర్స్ కావలెను. జీతం: 11,000 + భోజనం + వసతి. Ph: 8639009266

SECURITY GUARDS

విజయనగరంలో ప్రముఖ షాపింగ్‌మాల్ కొరకు సెక్యూరిటీ గార్డ్స్ (పురుషులు/స్త్రీలు) కావలెను. వయస్సు: 45 సం॥లోపు. అర్హత: 10 క్లాస్, డ్యూటీ 12గం॥ 30/31 రో॥ జీతం: 16,500/- 9666191108, 9398638065.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

బొబ్బిలి, న్యూస్‌టుడే: అంతకు ముందు ఆయన రైల్వేస్టేషన్ సమీపం

పెట్రోల్‌బంకు తనిఖీ

లోని ఓ పెట్రోల్ బంకు నిర్వహణ తీరుపై వచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీ చేశారు. ఆయిల్ అమ్మకాలు చేయకుండా వాహన పార్కింగ్‌లా బంకును ఎందుకు మార్చారని నిర్వాహకులను ప్రశ్నించారు. ఇలాగైతే చర్యలు తప్పవన్నారు. తహసీల్దారు శ్రీను, డీటీ సాయికృష్ణ ఉన్నారు.

నెలాఖరున మెగా ఉద్యోగ మేళా: రాజాం: పట్టణంలో ఈనెలాఖరున మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్‌కుమార్, ఉద్యోగ కల్పన అధికారిణి వహీర, జిల్లా ప్రాంగణ నియామక అధికారి భాస్కర్‌తో రాజాంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం దీనిపై సమావేశం నిర్వహించారు.



వసుంధర

vasundhara@eenadu.in

ఆటను సరదాగా నేర్చుకుంది... ఆపై దాన్ని ఇష్టంగా మార్చుకుని కఠోర సాధన చేసింది. ఆర్చరీ క్రీడాకారిణిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. అది మొదలు ఆమె ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలను కొల్లగొడుతూనే ఉంది. తాజాగా ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించిన కొండపావులూరి యుక్తశ్రీ గురించే ఇదంతా...

ఆమె గురి ఒలింపిక్స్

యుక్తశ్రీ

యుక్తశ్రీది కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మడిచర్ల. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె... 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేర్చారట. రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీలక్ష్మి, సాయి వెంకటగిరి ఆమెకు ప్రోత్సాహాన్నందిస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త... ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించుకోవడం ఆరంభించింది.

పతకాలెన్నో...

14 ఏళ్ల వయసులోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు 20 సంవత్సరాల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగమ్మాయి యుక్తనే కావడం విశేషం. దీంతో ఈమెలోని ప్రతిభను గుర్తించిన జంషెడ్‌పూర్‌లోని 'టాటా' ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్(స్టేజ్-3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది. హరియాణాలోని సోనిపట్‌లో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై బరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది. అంతేకాదు. గత పదేళ్లలో రికర్వ్ విభాగంలో అమ్మాయిల తరఫున ఈ వేదికపై మనదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారిణి కూడా ఈమే.

-మేడేపూడి వెంకటేశ్వరరావు, హనుమాన్ జంక్షన్

తల్లి కాబోతున్న, మాతృత్వ సెలవులు తీసుకున్నవాళ్లను పనిలో కొనసాగేందుకు సంస్థలు చేయగలిగినంత సాయం చేయాలి. వారంలో కొన్ని రోజులు ఇంటి నుంచే పనిచేసేలా, పిల్లల్ని ఆఫీసుకు తీసుకొచ్చేలా అవకాశం ఇవ్వాలి. మేం వీటిని పాటిస్తున్నాం. కొద్ది నెలలు వాళ్లకి అవకాశం ఇస్తే, జీవిత కాలం వృత్తిలో కొనసాగుతారు. లేదంటే పెద్దమొత్తంలో మేధో సంపత్తిని వృథా చేసినవాళ్లమవుతాం.

- రాధికా అగర్వాల్, వ్యవస్థాపకురాలు, షాప్‌క్లూస్, క్రైండ్ లైఫ్

జట్టు ముందర... వెనక మందిర

మందిరా బేడీ

అమ్మాయిల వరల్డ్ కప్ ఫైనల్... ఎంతోమంది ఉత్కంఠతో చూశారు. మన వాళ్ల విజయాన్ని ఆస్వాదించారు. ఆ ఆనందం తాలూకు చిహ్నాలు ఇప్పటికీ కనిపిస్తూనే ఉన్నాయి. ఈ మరపురాని విజయం... ఎన్నో ఏళ్ల కష్టం. అంత త్వరగా ఎవరు మాత్రం మర్చిపోగలరు! ఇక్కడ కష్టం ఆడేవాళ్లదేనా? వాళ్లని కన్నవాళ్లు, ప్రోత్సహించినవాళ్లు, వెనకుండి నడిపినవాళ్లది కూడా! అలాంటి జాబితాలోకి మందిరా బేడీ కూడా వస్తారు. మన అమ్మాయిల్ని నమ్మి, నడిపిన వాళ్లలో ఆమెదీ ప్రధాన పాత్రే మరి!

'మీరు సాధించగలరు. మీపై నాకు నమ్మకముంది...' నిరాశలో ఉన్నవారికి ఈ మాత్రం వెన్నుతట్టేవారు ఉన్నా చాలు... తిరిగి వాళ్లు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి. ఇప్పుడంటే విమెన్ ప్రీమియర్ లీగ్, స్పాన్సర్‌షిప్‌లు ఉన్నాయి కానీ... ఒకప్పుడు క్రికెట్ అంటే అబ్బాయిల ఆటే. అమ్మాయిల టీమ్‌లో సభ్యులను గుర్తించడమూ కష్టమే అన్నట్లు ఉండేది పరిస్థితి. అయినా ఆట మీద ప్రేమ, నిరూపించుకోవాలన్న కసితో కొనసాగింది భారత అమ్మాయిల క్రికెట్ టీమ్. వాళ్లలో ఆ కసిని గుర్తించారు మందిరా బేడీ. 2000వ సంవత్సరం నాటికీ విదేశీ పోటీల్లో పాల్గొనాలంటే మన అమ్మాయిలకు పెద్ద కష్టమే. విమాన టికెట్లు, హోటల్ గదులకు చెల్లించడానికీ వాళ్ల వద్ద డబ్బులుండేవి కాదు. చందాలు వేసుకునేవారు, ఎవరికివారు ఇళ్లలో ఆశ్రయం పొందేవారు. వాళ్ల పరిస్థితి గుర్తించి సాయానికి ముందుకొచ్చారు మందిర. ఓ యాడ్‌కి పనిచేయాల్సి వచ్చిన మొత్తాన్ని మన అమ్మాయిల బృందం ఇంగ్లండ్ టూర్‌కి వెళ్లడానికి ఇచ్చేశారు. ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్‌కి హోస్ట్‌గా చేసిన తొలి మహిళగా మందిర అందరికీ పరిచయమే. కానీ ఆమె ప్రయాణమేమీ సులువుగా సాగలేదు. పురుషాధిక్య రంగమైన క్రికెట్‌లోకి అడుగు పెట్టడమే సవాలు. దీనికితోడు 'క్రికెట్ గురించే తెలియదు', 'ఈమేం చేయగలదు' అన్న మాటలు, చిన్నచూపు. అన్నింటినీ దాటి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారామె. కామెంటేటర్‌గా తనదైన ముద్ర వేశారు. నటిగానూ పేరు తెచ్చుకున్నారు. ఆ కష్టం విలువ తెలుసు కాబట్టే, అమ్మాయిల క్రికెట్ బృందాన్ని ప్రోత్సహించారు. వాళ్లకీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలంటూ పలు వేదికలపైన మాట్లాడారు. కేవలం నాలుగు మాటలు, ఓసారి డబ్బు సాయానికే పరిమితం కాలేదు మందిర. కొన్నేళ్లపాటు వాళ్లకి స్పాన్సర్ చేసేలా బ్రాండ్‌లను ఒప్పించారు. విమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూసీఏఐ)కి నిధులు సమకూరేలా చేశారు. ఇదంతా ఆమె ఎలాంటి ఆర్భాటం, ప్రచారం లేకుండానే చేసుకుంటూ వెళ్లారు. తన తోడ్పాటు నాటి అమ్మాయిల బృందానికి కాన్ఫిడెన్స్, భరోసా, భవిష్యత్తుపై ఆశ కల్పించిందన్నది మాత్రం వాస్తవం.

ఎంతోమంది స్పాన్సర్లలో దేశంలో అమ్మాయిల క్రికెట్‌పైనా నమ్మకం పెరగడానికి కారణమయ్యారు. ఆ నమ్మకానికి గుర్తే నేడు మన అమ్మాయిలు సాధించిన విజయం. ఆ గెలుపును నేడు దేశమంతా సంబరాలు చేసుకుంటోంది. కొందరు మాత్రం నాడు వెన్ను తట్టిన వారినీ గుర్తు చేసుకుంటున్నారు. ప్రపంచం దృష్టి పడని సమయంలో మన బృందాన్ని నమ్మిన మందిరా బేడీని పొగుడుతున్నారు. 'ప్రతి ఒక్కరి విజయం వెనక తెర మాటున ఉంటూ... కష్టాలను పంచుకుంటూ ప్రోత్సహించే ఓ వ్యక్తి ఉంటారు. అలాంటి 'అన్‌సంగ్ హీరో' మందిర' అంటూ ఆమె ప్రయత్నాన్ని సోషల్ మీడియాలో గుర్తు చేసుకుంటున్నారు. నిజమే... ఆమె నేరుగా దేశం తరఫున ఆడలేదు. కానీ దేశం గర్వించదగ్గ పని చేసింది... కాదనగలరా ఎవరైనా?!

ప్రాణాన్ని నిలబెట్టిన పతకం..!

వైరల్

కష్టపడి సాధించుకున్న దేన్నైనా... ముక్కూ ముఖం తెలియని వాళ్లకి ఇవ్వగలమా. అదీ మన చిరకాలస్వప్నం అయితే అస్సలు ఇవ్వలేం కదా! కానీ మరియా మాగ్దలీనా ఆండ్రెజిక్ దాన్ని ఇచ్చేసింది. ఈమె ఎవరు? ఏం చేసిందో తెలియాలంటే...

మరియా

ఛాంపియన్‌షిప్... ప్రతి క్రీడాకారిణి కల. దానికోసం ఎన్నో కష్టాల్ని అధిగమిస్తారు. మరియా కథ కూడా ఇందుకు అతీతం కాదు. ఈమెది పోలాండ్. చిన్నప్పట్నుంచీ ఆటలంటే ఇష్టం. ఆ ఆసక్తితోనే అథ్లెట్ కావాలనుకుంది. జావలిన్ త్రో మీద పట్టు సాధించి... జావెలిన్ స్టార్‌గా పేరుతెచ్చుకుంది. 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొని, 2 సెంటీమీటర్ల తేడాతో పతకానికి దూరమైంది. తర్వాత ప్రాక్టీస్‌లో తన భుజానికి గాయమైంది. దాంతో ఏడాది ఆటకు దూరమైంది మరియా. దాన్నుంచి కోలుకుంటోంది అని సంతోషించేలోపే ఎముక క్యాన్సర్ అని తెలిసింది. నిరాశ దరిచేరనివ్వకుండా... పరిస్థితిని పట్టుదలతో అధిగమించింది. 2018లో కోలుకుని ఆనతి కాలంలోనే టోక్యో ఒలింపిక్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఈసారి మరింత కసితో ఆడి, రజతమూ గెలుచుకుంది. ఆ రజతాన్ని తన ఆత్మవిశ్వాసానికి గుర్తుగా భావించారంతా. మరి అలాంటి పతకం... ఎంతో పదిలంగా దాచుకోవాలి అనుకుంటారు కదా. కానీ మరియా దాన్ని వేలం వేసింది. కారణం... పత్రికలో చదివిన ఓ వార్త. '8 నెలల బాలుడు తీవ్ర గుండె జబ్బుతో సహాయం కోసం వేచి చూస్తున్నాడని చదివా. ఆ పిల్లాడికి సహాయం చేయాలి అనుకున్నా. సర్జరీకి రూ.కోటి అవుతుందన్నారు. నా దగ్గర అంత డబ్బు లేదు. అందుకే పతకాన్ని వేలం వేయించా' అంటారు మరియా. దాన్ని జాబ్కా అనే సంస్థ దక్కించుకుంది. కానీ, పతకం హక్కుల్ని మాత్రమే తీసుకుని, దాన్ని ఆమె దగ్గరే ఉండనివ్వమని ఇచ్చేసిందట. ఇది 2021లో జరిగినా... ఇటీవల సామాజిక మాధ్యమాల్లో మళ్లీ వైరలవుతోంది. తన విజయాన్ని మరొకరి ప్రాణం రక్షించేందుకు ఉపయోగించిన మరియా కథ స్ఫూర్తిదాయకమే కదూ!

మీకు తెలుసా

భారత మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ యుక్తవయసులో కాలనీలో క్రికెట్ ఆడుతున్నప్పుడు ముందు దంతాలు నాలుగు విరిగిపోయాయి. అయినా ఆమె క్రికెట్ ఆడటం మానలేదు.

బంగారం - వెండి

06న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,26,380	1,12,150	1,52,190
విజయవాడ	1,20,120	1,11,750	1,51,500
ప్రొద్దుటూరు	1,20,400	1,10,770	1,51,300
రాజమహేంద్రవరం	1,21,910	1,11,750	1,64,000
విశాఖపట్నం	1,21,460	1,11,750	1,50,000
తమిళనాడు	-----	1,11,320	1,65,000

హాస్టల్‌లో చేర్చాకే సమస్య!

మా పాపకి 17 ఏళ్లు. మొదట్నుంచీ నెలసరి మామూలుగానే వచ్చేది. హాస్టల్‌లో చేర్చినప్పట్నుంచీ ఇబ్బందులు మొదలయ్యాయి. క్రమంగా రావాలంటే తన విషయంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? – ఓ సోదరి

తొలిరోజుల్లో బాగానే ఉండి... హాస్టల్‌లో చేర్చాకే నెలసరి సమస్యలు వచ్చాయంటే జీవనశైలిలో తేడా వచ్చిందని అర్థం. శరీరంలో హార్మోనుల విడుదల మన రోజువారీ అలవాట్ల మీదే ఆధారపడి ఉంటుంది. ఎన్నింటికి లేచాం? శరీరానికి ఎంత శ్రమ ఇస్తున్నాం? ఎండ తగులుతోందా? ఏ రకమైన ఆహారం తింటున్నాం? నిద్ర వేళలు... ఇలాంటివన్నీ ప్రభావం చూపేవే. జీవగడియారం సక్రమంగా పనిచేస్తే... నెలసరి కూడా వేళకి వస్తూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పింది అంటే... మన రోజువారీ కార్యక్రమాల్లోనూ తేడా వచ్చిందని అర్థం. అమ్మాయి హాస్టల్‌కి వెళ్లింది కాబట్టి... ఇంటి దగ్గర దొరికే ఆరోగ్యకరమైన ఆహారం ఉండకపోవచ్చు. ఒత్తిడి, అర్ధరాత్రి వరకూ చదవడం వంటివాటి వల్ల తిండి, నిద్ర వేళల్లోనూ మార్పు వచ్చుండొచ్చు. ఆడుకోవడానికీ సమయం ఉండదు. ఇవన్నీ హార్మోన్ల విడుదలపై ప్రతికూల ప్రభావం చూపేవే. అలాగని వాళ్లని భవిష్యత్తు నిర్మించుకుండా ఆపలేం. కాబట్టి, అమ్మాయిని ఆహారం, నిద్ర వేళలు పాటించమనండి. ఒత్తిడి, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండమనండి. ఆహారం నచ్చకపోతే పండ్లు, ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తన వద్ద ఉండేలా చూడండి. నడక, పరుగు వంటివాటికీ సమయం కేటాయించమనండి. చాలావరకూ సమస్య తీరుతుంది. కొన్నిసార్లు ఇతర అంశాలూ కారణమవ్వొచ్చు. సాధారణంగా 17 ఏళ్ల వయసులో కొందరిలో హార్మోనుల్లో హెచ్చుతగ్గులు విపరీతంగా వస్తుంటాయి. అవాంఛితరోమాలు, పీసీఓడీ, వంశపారంపర్యంగా హార్మోనుల పరంగా సమస్యలు వంటివీ ఉండొచ్చు. కాబట్టి, ముందు నిపుణుల సాయంతో కారణమేంటో తెలుసుకోండి. దానికి తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకుంటే సమస్య అదుపులోకి వస్తుంది.

డియర్ వసుంధర

డా. చీపురుపల్లి వసుంధర
గైనకాలజిస్ట్

పారదర్శకతకే కొత్త యాప్

మాట్లాడుతున్న ఏపీఎం భాగ్యలక్ష్మి

వంగర, బొబ్బిలి గ్రామీణం: పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాల్లో ఎలాంటి అక్రమాలకూ తావులేకుండా పారదర్శకత, జవాబుదారీతనం కోసమే మనడబ్బులు- మన లెక్కల పేరుతో ప్రభుత్వం కొత్తగా యాప్ రూపొందించిందని వెలుగు ఏపీడీ డి.రత్నాకర్ అన్నారు. గురువారం వంగర కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చిరంజీవి. స్త్రీనిధి మేనేజర్ వి.సుధాకర్ పాల్గొన్నారు. ★ బొబ్బిలి కార్యాలయంలో వీవోఏ, మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం భాగ్యలక్ష్మి మాట్లాడారు. ఎంపీడీవో రవికుమార్, సీసీలు పాల్గొన్నారు.

న్యాయవాది మృతి బాధాకరం

దత్తిరాజేరు: పెదమానాపురానికి చెందిన మానాపురం సాయి రమేష్ మృతి బాధాకరమని గజపతినగరం మొదటి తరగతి న్యాయస్థాన న్యాయమూర్తి విజయరాజ్‌కుమార్ అన్నారు. గురువారం వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని

దత్తిరాజేరు: రాజుల రామచంద్రపురం జడ్పీ పాఠశాలకు చెందిన గీతామాధురి అండర్-14 కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కృష్ణమూర్తి తెలిపి అభినందించారు.

మాజీ సైనికుడి దాతృత్వం

గుర్ల: మండలంలోని కెల్ల ఉన్నత పాఠశాలలో మరమ్మతులకు గురైన వాటర్ ప్యూరిఫైర్‌కు మాజీ సైనికుడు సారిక అప్పారావు సొంత డబ్బులతో మరమ్మతులు చేయించినట్లు ప్రధానోపాధ్యాయిని లీలావతి తెలిపారు.

జయంత్యుత్సవాలు

బొబ్బిలి గ్రామీణం: సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పిరిడిలో భక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. బొత్స శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగాయి. ★ **వంగర:** కొప్పరవలస మందిరంలో ఎస్.వెంకటరమణ 13 మందికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. నవజీవన్ ట్రస్టు సహకారంతో ప్రతినెలా ఇస్తున్నామన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

రామభద్రపురం: సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని ప్రత్యేకాధికారి ప్రశాంత్‌కుమార్ అన్నారు. రామభద్రపురం, కొట్టక్కి సచివాలయాలను సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు. నిర్లక్ష్యంగా పనిచేస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు. తహసీల్దారు రఫీజాన్ ఉన్నారు

గోశాలలు నిర్మించాలి

మెరకముడిదాం: కొత్తగా మంజూరైన గోశాలలు వెంటనే నిర్మించాలని ఏపీడీ చంద్రకుమారి ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు.

52 మందిపై బైండోవర్ కేసులు

రేగిడి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మండలంలోని పలు గ్రామాలకు చెంది 52 మందిపై గురువారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ సీఐ మహేష్, సిబ్బంది వీరిని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు.

11న నిరసన ర్యాలీకి బొత్స పిలుపు

గరివిడి: తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నియోజకవర్గంలోని వైకాపా నేతలతో గురువారం సమావేశమయ్యారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11న పార్టీ తలపెట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రైతులకు తుపాను నష్ట పరిహారంపై నేతలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయడంలేదన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నాలుగు మండలాల జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పాల్గొన్నారు.

10,443.. రీసర్వేకు గుర్తించిన భూములివి

పర్లలో మూడో విడత రీసర్వేలో అధికారులు, రైతులు

న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతమైంది. గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన గ్రామాల్లో చేపట్టిన వీటి రీసర్వేతో పాటు భూముల సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ సక్రమంగా కొనసాగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. రెవెన్యూ గ్రామసభల్లో దీనిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు. ప్రస్తుత ప్రభుత్వం విడతల వారీగా చేస్తోంది.

ఇదీ పరిస్థితి..: భూముల రీసర్వేలో ఉన్నతాధికారుల సూచనల మేరకు చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో అధికారులు దశలవారీగా గ్రామా ల సంఖ్యను, సర్వే చేయాల్సిన భూ విస్తీర్ణాన్ని పెంచుకుంటూ వస్తున్నారు. ★ ఆరు నెలల కిందట తొలుత గుర్తించిన గ్రామాల్లో రెవెన్యూ అధికారుల బృందం సర్వే చేపట్టింది. ★ తొలి విడతలో 8 గ్రామాల్లో 4,810.754 ఎకరాలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి అన్ని వివరాలను అంతర్జాలంలో నమోదు చేశారు. ★ ఈ ప్రక్రియ సజావుగా ముగియడంతో రెండో విడతలో 16 గ్రామాల పరిధిలో 4,408.86 ఎకరాల్లో సర్వే పూర్తి చేశారు. ★ ప్రస్తుతం రైతుల భూ వివరాలు అంతర్జాలంలో నమోదు చేసే పనిలో సిబ్బంది ఉన్నారు. ★ మూడో విడత రీసర్వే గత నెలలో ప్రారంభించారు. ఈ దశలో డివిజన్‌లోని రాజాం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని 12 గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. వీటి పరిధిలో 10,443.81 ఎకరాలను సర్వే చేయడానికి గుర్తించారు. ప్రస్తుతం ఇది చురుగ్గా సాగుతోంది.

డిసెంబరు నాటికి పూర్తి

రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడో విడత భూముల రీసర్వే కొనసాగుతోంది. వచ్చే డిసెంబరు నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక చేశాం. రీసర్వే సమయంలో ముందుగానే రైతులకు సమాచారాన్ని అందించి వారిని పొలాలకు రప్పించి వారి సమక్షంలోనే జరిగేలా క్షేత్రసిబ్బందితో కలిసి ముందుకు వెళుతున్నాం.

–పి.శ్రీనివాసరావు, డీఐఎస్, చీపురుపల్లి డివిజన్

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

బొబ్బిలి, గ్రామీణం, న్యూస్‌టుడే: 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు లైన్ల నిర్వహణ పనుల కారణంగా మండలంలోని పిరిడి, బాడంగి మండలం పినపెంకి, తెర్లాం మండలం తెర్లాం, నెమలాంతో పాటు బలిజిపేట మండలంలోని కొన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రఘు తెలిపారు.

బాడంగి: బాడంగి మండలంలో 33 కేవీ గజరాయునివలస సబ్‌స్టేషన్ పరిధిలోని గజరాయునివలస, కామన్నవలస, గొల్లాది, బాడంగి, ముగడ కాలనీ, ఎరుకలుపాకలు, పెద్దపల్లి, తెంటువలస, వీరసాగరం, డొంకినవలస, పిన్నవలస, కోడూరు, అచ్చియ్యపేట, గొల్లపేట, ఏజీపేట, గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

శంకుస్థాపన చేస్తున్న రామ్‌మల్లిక్‌నాయుడు

చీపురుపల్లి, గ్రామీణం: జి.అగ్రహారంలో రూ.9 లక్షల ఉపాధి నిధులతో సిమెంటు రహదారి నిర్మాణానికి తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు గురువారం భూమిపూజ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించారు. రావివలసలో రూ.13.05 లక్షల నిధులతో పాఠశాల అదనపు భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

ఉద్యానం మూడురోజుల మూసివేత

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాణిమల్లమ్మదేవి పార్కులో పర్యాటకుల సందర్శనను ఈనెల 7 నుంచి 9 వరకు నిలిపివేస్తున్నట్లు పుర కమిషనర్ రామలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యానంలో ఫ్లోర్ పెయింటింగ్ పనులు చేయనున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. GULLA SANKARA RAO** S/o G Satyanarayana by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Parvathipuram Manyam District, Bobbili Sub-District, Sitanagaram Mandalam, Khasapeta Gram panchayat and village accounts covered by S.Nos. 56-14, 56-13 & 56-12 in which Plot no.6 southern part site measuring East to West 100 feet or 30.500 meters and North to South 20 feet or 6.100 meters totaling 222.22 Sq. yards or 186.66 Sq. meters of vacant site is bounded by: **East:** Road leading from Bobbili to Parvathipuram; **South:** Plot no.5 site; **West:** Plot no.6 A site; **North:** Plot no 6 northern part.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Seethammadhara,
Visakhapatnam-13.
Visakhapatnam
Dt.05.11.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

ప్రభుత్వ పథకాలకు రుణాలివ్వండి

ప్రసంగిస్తున్న రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

రాజాం, వంగర: పథకాలను వినియోగించుకునేలా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ బ్యాంకర్లను కోరారు. నైరడ్‌లో గురువారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ లక్ష్యాల మేరకు రుణాలిచ్చి సహకరించాలని కోరారు. ఎల్‌డీఎం రమణమూర్తి, నాబార్డు డీడీఎం నాగార్జున, డీఏవో రామారావు, ఎస్‌బీఐ ప్రబంధకుడు రమణమూర్తి పాల్గొన్నారు. ★ తుపాను సమయంలో ప్రజలకు అందించిన సేవలకు గానూ వంగరలో తహసీల్దారు రామారావును ఎమ్మెల్యే సన్మానించారు.

ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుంటే ఎలా?

రాజాం గ్రామీణం: గ్రామాల్లో ఎరువుల పంపిణీ, ఇతర కార్యక్రమాలకు సంబంధించి వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం లేదని అంతకాపల్లి, ఇతర గ్రామాల సర్పంచులు అధికారులను ప్రశ్నించారు. మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం ఎంపీపీ సులోచన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సర్పంచులు మాట్లాడారు. గ్రామాల్లో ఎరువులు ఎన్ని వచ్చాయి, నిల్వ వివరాలు వ్యవసాయాధికారులు చెప్పడం లేదన్నారు. విద్యుత్తుశాఖ, పంచాయతీల్లో సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు నర్సింహులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సులోచన

అయ్యప్ప దేవాయ నమః

పూజలో మంత్రి దంపతులు, కుటుంబసభ్యులు

గజపతినగరం: మార్కెట్ కమిటీ అవరణలో అయ్యప్ప మాలధారులతో నిండిపోయింది. గురువారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు మార్కెట్ కమిటీ ఆవరణలో గురుస్వామి తాటిపాక కృష్ణ చేతుల మీదుగా అయ్యప్పస్వామి పడిపూజ చేశారు. వేలాది మంది మాలధారులు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, లలితకుమారి, ఏపీ మార్క్‌ఫైడ్ అధ్యక్షుడు కర్రోతు బంగార్రాజు, కలెక్టరు రాంసుందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

రోడ్లు డొల్ల.. ఒళ్లు గుల్ల

నెల్లిమర్ల నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు దారుణంగా తయారయ్యాయి. ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడటంతో జీవాల వర్షాలకు వాటిల్లో నీరు చేరి రాకపోకలు సాగించలేని పరిస్థితి. ప్రధానంగా విజయనగరం నుంచి గుషిపూడి రుపేట, ముంగినాపల్లి మీదుగా కుమిలి, పూసపాటిరేగ, రెల్లివలసకు, కుమిలి నుంచి దన్నానపేట మీదుగా రామతీర్థం, తంగుడుబిల్లి, సరిపాడు, భోగాపురం నుంచి ముంజేరు, రామచంద్రపేటకు వెళ్లే రహదారులు దారుణంగా ఉన్నాయి. దీనిపై ఆర్.అండ్.బి. శాఖ డీఈఈ కె.ఎస్. ప్రభు మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను గుర్తించామని, మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ/నెల్లిమర్ల

కుమిలి నుంచి రామతీర్థం వెళ్లే మార్గంలో ఛిద్రమైన రోడ్డు

ముంగినాపల్లి దారిలో ఊడికలపేట వద్ద దుస్థితి..

నాటిక పోటీలు ప్రారంభం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అభినయ, నాటకకళా సంయుక్త నిర్వహణలో మూడు రోజుల అఖిల భారత నాటిక పోటీలు గురువారం గురజాడ కళాభారతిలో ప్రారంభమయ్యాయి. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ప్రారంభించారు. తొలుత విశాఖపట్నం చైతన్య కళాస్రవంతి ‘అసత్యం’ నాటికను ప్రదర్శించారు. సామాజిక హితంతో సాగే ఈ నాటిక ఆలోచింపజేసింది. మండపేట మేక విశ్వ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయనగరం నాటకకళా బృందం ‘సూత్రం’ నాటికను ప్రదర్శించింది. ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకరాజు నృత్య కళామందిర్ చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

‘అసత్యం’ నాటికలో ఓ సన్నివేశం

వీధుల్లో చీకట్లు.. జనానికి ఇక్కట్లు!

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నగరంలో కొన్నిచోట్ల మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని 15 రోజుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. మరోవైపు ప్రధాన దారుల్లో రాత్రి వేళల్లో దీపాలు వెలగక అంధకారం అలుముకుంటోంది.

నగరంలో అన్ని రకాల దీపాలు కలిపి 20,412 ఉన్నాయి. ఓ ప్రైవేట్ సంస్థకు నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఏడాదికి రూ.1.41 కోట్లు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. కొన్నిచోట్ల దీపాలు వేసిన మరుసటిరోజే వెలగడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి.

★ నగరంలో కలెక్టరేట్, గంజిపేట రోడ్డు, ఎస్పీఎస్ రోడ్, బొగ్గులదిబ్బ, గూడ్స్ షెడ్ రోడ్డు, కన్యకాపరమేశ్వరి ఆలయ మార్గం, రామారావునగర్ రోడ్డు తదితర చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉందని స్థానికులు చెబుతున్నారు.

★ గుమ్చీ, అంబేడ్కర్ కూడలి నుంచి సెంటర్ డివైడర్ డబుల్ ఆర్మ్ పోల్స్‌కు ఒకదానికి దీపం వెలిగితే మరొకటి వెలగని దుస్థితి. రామారాయుడు దారి, రింగ్ రోడ్డు, కల్కిభగవాన్ ఆలయ దారి తదితర చోట్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది.

బొండాడ వీధిలో వెలగని దీపాలు

రింగ్‌రోడ్ మీదుగా దాసన్నపేట దారిలో చెట్లు పెరిగి వెలుతురు రోడ్డుపై పడటం లేదు. దీంతో వాహనదారులు, పాదచారులు ఇక్కట్లు పడుతున్నారు.

పర్యవేక్షణ పెంచుతాం..

‘నగరంలో వీధి దీపాల విషయంలో పర్యవేక్షణ పెంచుతాం. ఇటీవల వర్షాల కారణంగా వెలగని చోట్ల కపోవచ్చు. కొత్త స్తంభాలు వేసినచోట డివిజన్‌కు ఏడు చొప్పున 360 వరకు వేయిస్తున్నాం. చెట్ల కొమ్మల వల్ల వెలుతురు పడకుంటే అటువంటి చోట్ల తొలగించేందుకు చర్యలు చేపడతాం.’ అని సంబంధిత అధికారులు చెప్పారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ: జటాధర ★ శ్రీకృష్ణ: ప్రిడేటర్ ★ ఆదిత్య: కర్మన్యే వాధికారస్తే ★ లీలామహల్: ద గర్ల్‌ఫ్రెండ్ ★ రంజని డ్రీమ్స్-1: ద గర్ల్‌ఫ్రెండ్ ★ శివరంజని డ్రీమ్స్-2: ఆర్యన్, ప్రిడేటర్ ★ హిమగిరి: మాస్ జాతర ★ సప్తగిరి: మాస్ జాతర – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ముట్టొద్దు.. మాదకద్రవ్యం!

న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం: మత్తు పదార్థాల జోలికి పోతే జీవితం నాశనమవుతుందని ఈగల్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై గురువారం విజయనగరం సంస్కృత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే 1972 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలకు నిధుల మంజూరు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో భవనాల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు సమగ్ర శిక్షా డీఈఈ బి. సన్యాసయ్య తెలిపారు. ఎల్.కోట కేజీబీవీకి రూ.68లక్షలు మంజూరయ్యాయని, 3 భవనాలు నిర్మిస్తామన్నారు. గురువారం స్థలం పరిశీలించారు. కొత్తవలస ఆదర్శ పాఠశాల/కళాశాలకు కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణానికి రూ.23 లక్షలు, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస వసతి గృహాల మరమ్మతులకు రూ.15 లక్షలు చొప్పున మంజూరైనట్లు వివరించారు. సహాయ ఇంజినీరు రామచంద్రరావు, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ప్రభ ఉన్నారు.

స్థలం పరిశీలిస్తున్న సమగ్ర శిక్షా డీఈఈ, ఏఈ, ఎస్వో

కబడ్డీ కోచ్‌గా శ్రీనివాస్

విజయనగరం క్రీడా విభాగం, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కురుక్షేత్రలో ఈ నెల 10 నుంచి 14 వరకు జరగనున్న 36వ అఖిల భారత పోలీసు కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోచ్‌గా విజయనగరం హెడ్ పోస్టు ఆఫీస్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈయన పలుమార్లు ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయపథంలో నడిపించారు. పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్ తదితరులు అభినందించారు.

దుర్గంధం భరిస్తేనే మంచినీరు!

విజయనగరం మండలం దుప్పాడ శివారు ప్రాంతాల్లో కాలువల మధ్యలో, పక్కన పబ్లిక్ కుళాయిలు ఉండటంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన మధ్య నీటిని పట్టుకుంటున్నామని, ప్లాటుఫాంలు సక్రమంగా లేకపోవడంతో బిందెలు మురుగు నీటిలో పెట్టాల్సిన దుస్థితి ఏర్పడుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సమస్యను ఈవోపీఆర్డీ శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా కాలువలను శుభ్రం చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

భవనం కూలింది.. భయం పెడుతోంది..!

నెల్లిమర్ల మండలం పారసాంలో నిరుపయోగంగా ఉన్న బీసీ వసతిగృహం ప్రమాదకరంగా మారింది. శిథిలావస్థకు చేరడంతో ఇటీవల వర్షాలకు తడిసి కొంతమేర కూలింది. చిన్నారులు ఆటలాడేందుకు వెళ్లే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, భవనాన్ని పూర్తిగా కూల్చేయాలని కోరుతున్నారు. ఎంపీడీవో కె.రామకృష్ణరాజు మాట్లాడుతూ దీనిపై సంబంధిత అధికారులకు తెలియజేశామని, చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

శిథిలావస్థలో కల్వర్టు

డెంకాడలోని రాజుల ముంగినాపల్లి కూడలి నుంచి దేవుని కొల్లాం, కొత్త కొల్లాం, రెడ్డిక పేట వైపు వెళ్లే దారిలో కాలువపై నిర్మించిన రహదారి కల్వర్టు శిథిల స్థితికి చేరుకుంది. వర్షాలకు సమస్య తీవ్రమై ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని చోదకులు ఆందోళన చెందుతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎంపీడీవో భవానీ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ.

శాఖ పాడైంది.. నీరు కారుతోంది..!

జామిలోని పురాతన శాఖా గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం ఇక్కడికి వంద మందికిపైగా పాఠకులు వస్తుంటారు. భవనం శ్లాబ్ పూర్తిగా పాడైంది. వర్షమొస్తే నీరు కారుతోంది. దీంతో విలువైన పుస్తకాలు, కంప్యూటర్, ఇతరాలు తడిసిపోతున్నాయి. గోనె సంచులు కప్పుకోవాల్సిన పరిస్థితి. పాఠకులకు ఇక్కట్లే. గ్రంథాలయాధికారి సోమునాయుడు మాట్లాడుతూ సమస్యను జిల్లా అధికారికి విన్నవించామని, నిధులొస్తే మరమ్మతులు చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, జామి

సమస్యల తాండవం.. అవస్థలే నిత్యం

డెంకాడ మండలం పెద తాడివాడ పంచాయతీ అల్లూరి సీతారామరాజు నగర్‌లో సమస్యలు తాండవిస్తున్నాయి. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉండటంతో చాలామంది ఉద్యోగులు ఇక్కడే ఉంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచి ఎన్నిక జరగక ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో పంచాయతీకి పూర్తి స్థాయిలో నిధులు సమకూరడం లేదు. ఫలితంగా అభివృద్ధి జరగడం లేదు. కార్యదర్శి సీహెచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ రోడ్డు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

ఇకపై భూములు ఇచ్చే ప్రసక్తే లేదు

రైతులతో మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ సర్వేయరు, వీఆర్వో

భోగాపురం/డెంకాడ, న్యూస్‌టుడే: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి గతంలో భూములు ఇచ్చామని, ఇకపై ఇచ్చే ప్రసక్తే లేదని గూడెపువలస, ముగడపేట, చాకివలస, భోగాపురం గ్రామాలకు చెందిన రైతులు తేల్చిచెప్పారు. గురువారం భూముల సర్వే కోసం వచ్చిన వీఎంఆర్‌డీఏ సర్వేయరు కాజా బాబా, వీఆర్వో వాగ్దేవిని అడ్డుకున్నారు. ఐటీ పార్కు ఏర్పాటుకు మండలంలో సుమారు రెండు వేల ఎకరాల భూమిని తీసుకునేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. గూడెపువలస సర్పంచి మట్టా అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో ఒక్క సెంటు భూమి కూడా మళ్లీ ఇవ్వబోమన్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా సర్వేకు రావడం సరి కాదన్నారు.

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: కూటమి అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. గురువారం తెదేపా మండల సమావేశం నిర్వహించారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.ప్రసాదరావు, మండలాధ్యక్షుడు ఎం.శంకరరావు పాల్గొన్నారు. ★ **వేపాడ:** భాజపా మండల సమావేశం జరిగింది. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని తీర్మానించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రసాద్, మండలాధ్యక్షుడు ఎల్.పవన్‌శర్మ, జిల్లా కార్యదర్శి డి.రమణమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు

అంత్యక్రియలైనా కాలేదు.. డెత్ సర్టిఫికెట్ ఇచ్చేశారు!

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి అంత్యక్రియలు ఇంకా శ్మశాన వాటికలో జరుగుతున్నాయి. కార్యక్రమం కోసం వెళ్లిన వారు ఇంటికి చేరలేదు. ఇంతలో గ్రామ తలారి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల చేతిలో డెత్ సర్టిఫికెట్ పెట్టి వెళ్లిపోయాడు. ఈ విషయం తెలిసి గ్రామ ప్రజలు ఆశ్చర్యపోయారు. వేరే ఎవరికైనా రోజుల తరబడి తిరిగినా పత్రం ఇవ్వడానికి ముప్పుతిప్పలు పెడతారు.. అలాంటిది కనీసం వాళ్ల కుటుంబ సభ్యులు సచివాలయానికి వెళ్లి వివరాలు ఏవీ ఇవ్వకుండానే.. ఇంటికి తీసుకువెళ్లి మరీ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని సదరు సచివాలయం ఉద్యోగిని గ్రామస్థులు నిలదీసేసరికి నీళ్లు నమిలాడు. ఈ ఘటన నెల్లిమర్ల మండలంలో ఓ గ్రామంలో ఈ నెల 5న చోటుచేసుకుంది. వైకాపాకు చెందిన ఓ నాయకుడు చనిపోతే అత్యుత్సాహం ప్రదర్శిస్తూ గ్రామ ఉద్యోగి సర్టిఫికెట్ తయారు చేసి తలారికి ఇచ్చి పంపించాడు. ఈ విషయం కూటమి నాయకులు, కొందరు గ్రామస్థులకు తెలిసింది. అందరూ సచివాలయానికి చేరుకుని గొడవపెట్టారు. అంతకంటే ముందు చనిపోయిన వ్యక్తులకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

ట్రంప్ విధానాలకు చెంపపెట్టు : సీపీఎం

మయూరికూడలి: న్యూయార్క్ మేయర్ సోషలిస్టు అభ్యర్థి గెలుపు ట్రంప్ విధానాలకు చెంపపెట్టు అని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. మేయర్‌గా గెలిచిన జోహ్రాన్ మమ్దానీకి అభినందనలు తెలుపుతూ విజయనగరం ఆర్టీసీ కూడలి వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ దేశాల మీద ఆధిపత్యం కోసం నిరంకుశ విధానాలు అవలంబిస్తున్న ట్రంప్ ఇప్పటికైనా పునరాలోచన చేయాలన్నారు. నాయకులు శంకరరావు, జగన్‌మోహన్‌రావు, బి.రమణ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

ఎస్.కోట, ఎల్.కోట, న్యూస్‌టుడే: పట్టణాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు. శివాలయం వీధిలో రూ.16లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, కాలువల పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్ నాయుడు, పట్టణాధ్యక్షుడు రమణాజీ, నాయకులు పాల్గొన్నారు. * పోతనాపల్లికి చెందిన తెదేపా మహిళా కార్యకర్త ముత్యాలమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంజూరైన ప్రమాద బీమా రూ.5లక్షలు భర్త పైడిరాజుకు ఎమ్మెల్యే అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

విజయనగరం పట్టణం, డెంకాడ, నెల్లిమర్ల: విద్యుత్తు నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేయనున్నట్టు ఈఈ పి.త్రినాథరావు, ఏఈ పి.అప్పలరావు ఓ ప్రకటనలో తెలిపారు.

★ **సమయం:** ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు **ప్రాంతం:** గాజులరేగ పరిసరాలు

★ **సమయం:** ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు **ప్రాంతాలు:** బ్యాంక్ కాలనీ, శ్రీరామ్‌నగర్, గోపాల్‌నగర్, ఇందిరానగర్, నాగోజీపేట, రైల్వేస్టేషన్ రోడ్, వీటీ అగ్రహారం, బీసీ కాలనీ, మహిళా ప్రాంగణం.

★ **సమయం:** ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు **ప్రాంతాలు:** కొండరాజుపేట, బంగార్రాజుపేట, మోపాడ ★ **సమయం:** ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు **ప్రాంతాలు:** సతివాడ విద్యుత్తు ఉప కేంద్రం అలుగోలు ఫీడర్ పరిధిలో

క్యాంటీన్ సదుపాయానికి వినతి

విజయనగరం రింగ్ రోడ్డు, న్యూస్‌టుడే: పోలీసులకు మాదిరిగా అగ్నిమాపక శాఖ ఉద్యోగులకూ క్యాంటీన్ సరకులు అందజేసి సంక్షేమానికి శ్రీకారం చుట్టాలని అగ్నిమాపక శాఖ జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రమేష్, కృష్ణమోహన్ ప్రతినిధుల విజ్ఞప్తికి ఎస్పీ సానుకూలంగా స్పందించారు. త్వరలో కార్డులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఎస్పీకి విన్నవిస్తున్న సంఘం నాయకులు

అవగాహన ర్యాలీ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ, శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శివరామరాజుపేట, నడబంద గ్రామాల్లో గురువారం డ్రగ్స్, మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఎమ్మెల్యే లలితకుమారి, పీవో చల్ల శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కేశవరావు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరి, ఎస్సై సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

15న పరిష్కార వేదిక

విజయనగరం పట్టణం: ఈపీడీసీఎల్ విజయనగరం రూరల్ డివిజన్‌లో ఈనెల 15న విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక జరగనుందని పర్యవేక్షణ ఇంజినీర్ ఎం.లక్ష్మణరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పూసపాటిరేగ సెక్షన్ ఆఫీసులో కార్యక్రమం జరుగుతుందన్నారు.

గంజాయి తాగుతున్న ముగ్గురి అరెస్టు

ఎస్.కోట: బొడ్డవర రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో బుధవారం సాయంత్రం గంజాయి తాగుతున్న ముగ్గురు యువకుల్ని పట్టుకొని కేసు నమోదు చేశామని సీఐ వి.నారాయణ మూర్తి తెలిపారు.

మండల బడ్జెట్ ఆమోదం

ఎస్.కోట: మండల 2025-26 సవరణ బడ్జెట్, 2026-27 అంచనా బడ్జెట్‌ను గురువారం మండల పరిషత్తు సభ్యులు ఆమోదించారు. ఎంపీపీ సోమేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఈవోపీఆర్డీ ఐవీ లక్ష్మిని ఘనంగా సత్కరించారు.

పురపాలక శాఖ ఆర్డీగా నల్లనయ్య

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్యకు పురపాలక, పరిపాలనశాఖ విశాఖ రీజియన్ ప్రాంతీయ సంచాలకుడిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆర్డీగా పనిచేస్తున్న రవీంద్ర సెలవులో ఉండడంతో ఈయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.

8న రైతు సమ్మేళనం

నెల్లిమర్ల: సెంచూరియన్ వర్సిటీలో ఈనెల 8న రైతు సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్.రావు తెలిపారు.

టవర్‌లైన్ ఆపాలని ఆందోళన

కొత్తవలస: కంటకాపల్లిలో నిర్మిస్తున్న అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమకు వేస్తున్న విద్యుత్తు టవర్‌లైన్ ఆపాలని దత్తి గ్రామస్థులు ఆందోళనకు దిగారు. తమతో చెప్పకుండా పనులు చేయడం సరికాదన్నారు. గుత్తేదారుతో మాట్లాడి న్యాయం చేస్తామని తహసీల్దారు అప్పలరాజు, ఎంఆర్ఐ షణ్ముఖరావు అన్నారు.

శిక్షణ తరగతులు

విజయనగరం పట్టణం: మెప్మా ఆధ్వర్యంలో జిల్లాకొకటి డీజీ లక్ష్మి కియోస్కో కేంద్రం ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మాస్టర్ డీజీ లక్ష్మిల ద్వారా మిగిలిన వారికి గురువారం నగర పాలక సంస్థ కార్యాలయ అవగాహన కల్పించారు.

తొలగిన వివాదం

శృంగవరపుకోట: పట్టణ శివారు రేగ పుణ్యగిరికి రహదారి నిర్మాణానికి తలెత్తిన స్థల వివాదం పరిష్కారమైంది. దీని నిర్మాణానికి గతంలో రూ.4కోట్లు మంజూరయ్యాయి. దీనిలో ఓ పోడు రైతు భూమి పోతుండడంతో అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ డి.శ్రీనివాసరావు పరిశీలించి రైతుతో మాట్లాడారు. దానికి బదులు మరో స్థలం ఇస్తామనడంతో ఆయన అంగీకారం తెలిపారు. దీంతో వివాదం తొలగింది.

ఇరువర్గాల కొట్లాట.. యువకుడికి గాయాలు

డెంకాడ, న్యూస్‌టుడే: ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవలో ఓ యువకుడిపై కర్రతో దాడి చేయడంతో తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. విజయనగరం పట్టణానికి చెందిన ఎస్.రాంబాబు పుట్టిన రోజు సందర్భంగా ఆయన స్నేహితులు ఎ.అశోక్, వికాస్‌సింగ్, ఇ.ఆశీర్వాద్, ఎస్.లోహిత్, బి.సంతోష్‌లతో కలిసి బుధవారం రాత్రి డెంకాడ మండలం మోదవలస అల్లుపేట సమీపంలోని ఓ రెస్టారెంట్‌లో పార్టీ చేసుకున్నారు. అక్కడ పక్క టేబుల్‌లో కూర్చొన్న వారికి, వీరికి గొడవ జరిగింది. వారు వెళ్లిపోయిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఈ యువకులు రెస్టారెంట్ పక్కనున్న టీ దుకాణం ఎదుట నిల్చుని ఉండడంతో అక్కడి నుంచి వెళ్లిపోవాలని యజమాని సత్యనారాయణ సూచించారు. వినకపోవడంతో గొడవ జరిగింది. దీంతో సత్యనారాయణ మిత్రుడు జనా కర్రతో వికాస్‌సింగ్ తలపై కొట్టాడు. తీవ్ర గాయమవడంతో విశాఖకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. గురువారం దీనిపై బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సన్యాసినాయుడు తెలిపారు.

తైక్వాండోలో విద్యార్థిని ప్రతిభ

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థిని వి.హిమశ్రీ అర్హత సాధించింది. ఇటీవల కోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకుంది. జిల్లా స్థాయి పోటీల్లోనూ బంగారు పతకం సొంతం చేసుకుంది. ఈ నెల 15 నుంచి 19 వరకు జమ్ము కశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని గురువారం ప్రధానాచార్యులు యు.వేణుగోపాల్ వర్మ, అధ్యాపకులు అభినందించారు.

హిమశ్రీని అభినందిస్తున్న ప్రధానాచార్యులు, అధ్యాపకులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

జరజాపుపేట(నెల్లిమర్ల): ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.తిరుపతిరావు తెలిపారు. జిల్లా స్థాయిలో అండర్-17లో ఎం.కృష్ణమోహన్, ఎన్.గీత, అండర్-14లో ఎం.వికాస్, కె.వెన్నెల ప్రతిభ కనబర్చారన్నారు. హెచ్ఎం ఎస్.కామేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు. ★ **జామి:** భీమసింగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలు అండర్-14లో ఎ.ఉదయ్ మణికంఠ, ఎ.భవ్యశ్రీ, బి.దివ్య, అండర్-17లో జి.శిరీష, అండర్-19లో పి.భూమిక ఎంపికైనట్లు హెచ్ఎం చంద్రశేఖర్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీను తెలిపారు. ★ **భోగాపురం:** రగ్బీ పోటీలకు రావాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14లో కె.హేమంత్, సీహెచ్.హేమలత, అండర్ -17లో పి.సత్యవతి, డి.జశ్వంత్, అండర్-19లో బి.దిలిప్‌కుమార్ ఎంపికయ్యారని హెచ్ఎం సూర్యనారాయణ తెలిపారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరి

ఫెన్సింగ్‌లో సత్తా..

విద్యావిభాగం: ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర కళాశాలల ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయనగరానికి చెందిన డిగ్రీ విద్యార్థులు డి.వి.శ్రీరూప్య(బీఏ తృతీయ సంవత్సరం), కె.పవన్‌కుమార్(బీఎస్సీ ద్వితీయ), ఎం.రేణుక శ్రీకరణి(బీఎస్సీ ప్రథమ) జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

క్రికెట్ జట్టుకు బాలుడు..

విజయనగరం గ్రామీణం: రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెటు జట్టుకు కోరుకొండ ది వైజాగ్ ఇంటర్నేషనల్ పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న డి.జోయల్‌లావిన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.లక్ష్మణమూర్తి తెలిపారు. పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు.

(c) eenadu

అమ్మా.. ఇక ఆరోగ్యమేనమ్మా

నేటి నుంచి సఖి సురక్ష శిబిరాలు

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, సమాజం బాగుంటుంది. అందుకే ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం 'సఖి సురక్ష' కింద జిల్లాలో మెప్మాలో 35 ఏళ్లు నిండిన 90,000 మంది అబలల కోసం శనివారం నుంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు చేస్తారు.

పరీక్షలు ఎక్కడంటే.. 7న తాడేపల్లిగూడెంలోని కౌన్సిల్ భవనం, మెప్మా విభాగం; 8న భీమవరంలోని పురపాలక కార్యాలయం, రెండో పట్టణంలోని 37వ వార్డు మున్సిపల్ కమ్యూనిటీ హాలు, పురపాలక పాఠశాల, తణుకులోని రైల్వే స్టేషన్ దగ్గర రోటరీ క్లబ్‌లో, 9న పాలకొల్లులోని మెప్మా విభాగం, 22వ వార్డులోని (కొత్తపేట) అర్బన్ కమ్యూనిటీ హాలులో, 11న నరసాపురంలోని మెప్మా భవనంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు.

ఏం చేస్తారు.. దీర్ఘకాలిక వ్యాధులు, రక్తపోటు, చక్కెర వ్యాధి, థైరాయిడ్, కొలెస్ట్రాల్, హృదయ సంబంధిత వ్యాధులు, రక్తహీనత, విటమిన్ లోపం, క్యాన్సర్ పరీక్షలు చేస్తారు. అవసరమైతే ల్యాబ్‌లో పరీక్షలు చేస్తారు.

ప్రయోజనాలు ఇవీ.. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఆరోగ్య కార్డు ఇస్తారు. రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా, ఏడాదికి నాలుగు సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు, వైద్య సేవలకు ఆయా ఆసుపత్రులకు సిఫార్సు చేస్తారు.

- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

క్లిక్.. టిక్

క్షణాల్లో జీవన ప్రమాణ పత్రం

ఏటా పింఛన్‌దారులు 'జీవన ప్రమాణ పత్రం' పొందాలి. ఇకపై మీ సేవ, నెట్ సెంటర్ల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన అవసరం లేదు. ఇంట్లో చరవాణిలో ముఖ ఆధారిత ద్వారా పొందేందుకు కేంద్రం 'జీవన్ ప్రమాణ్ యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

యాప్ రిజిస్ట్రేషన్ విధానం

- గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి జీవన్ ప్రమాణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- యాప్ రాగానే ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈమెయిల్ ఐడీ నమోదు చేసి సబ్మిట్ చేయాలి.
- ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయగానే, రౌండ్ సర్కిల్ వచ్చి ముఖ ఆధారిత నిర్ధారణ అడుగుతుంది.
- రౌండ్ సర్కిల్‌లో స్పష్టంగా ముఖం కనిపించే విధంగా చరవాణి కెమెరాను ఉంచాలి. పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ సందేశం వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.

నమోదు ఇలా ➤ రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం యాప్‌ను క్లోజ్ చేసి మళ్లీ తెరవాలి. తర్వాత పెన్షనర్ ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ అడుగుతుంది. మూడింటి వివరాలు నమోదు చేసి సబ్మిట్ కొట్టగానే పెన్షనర్ వివరాలు వస్తాయి.

➤ గతంలో జీవన పత్రం పొందని వారు తమ వివరాలను కొత్తగా నమోదు చేయాల్సి ఉంటుంది. పేరు, పీపీవో నంబరు, బ్యాంకు, డిపార్టుమెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ, మిగిలిన వివరాలను సరిచూసుకుని సబ్మిట్ కొట్టాలి. తర్వాత రౌండ్ సర్కిల్‌లో ముఖం స్పష్టంగా కనిపించే విధంగా ఫొటో తీసుకుంటే ప్రక్రియ పూర్తయినట్లు సందేశం వస్తుంది.

జిల్లాలో పింఛన్‌దారుల సంఖ్య
13,344

- న్యూస్‌టుడే, పాలకోడేరు, భీమవరం అర్బన్

తగ్గుతుంది గు'బిల్లు'

యూనిట్‌కు 13 పైసలు తగ్గనున్న భారం

బాబోయ్ విద్యుత్తు బిల్లు తలుచుకుంటేనే భయమేస్తోంది. ఇది మొన్నటి వరకు వినిపించిన మాట. కానీ ఈ నెల నుంచి ఏడాది పాటు కాస్త తగ్గుతోంది. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట విద్యుత్తు బిల్లుల బాదుడు గురించే వినియోగదారులకు తెలుసు. తొలిసారిగా ట్రూడౌన్ పేరిట ఈ నెల నుంచి యూనిట్‌పై 13 పైసల చొప్పున భారం తగ్గనుంది. జిల్లాలో రూ.31.89 కోట్ల మేర ఉపశమనం కలుగుతుంది.

జిల్లాలోని భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డివిజన్లలో 7.50 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 243 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది.

(2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు బిల్లుల ఆధారంగా ఈ ఏడాది నవంబరు నుంచి 2026 అక్టోబరు వరకు యూనిట్‌కు 13 పైసలు తగ్గుతుంది. కనిష్ఠంగా 150 యూనిట్లు చూసుకున్నా రూ.19.50 వరకు తగ్గుతోంది.)

ఎందుకంటే.. విద్యుత్తు కొనుగోళ్లు, సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలు కలిపి ట్రూఅప్ పేరిట యూనిట్‌కు 40 పైసల చొప్పున అదనంగా వసూలు చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన కొనుగోళ్లు, వాస్తవ లెక్కలపై సమీక్షించిన ప్రభుత్వం, అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదారులకు తిరిగివ్వాలని నిర్ణయించింది.

కేటగిరీల వారీగా కనెక్షన్లు

వ్యవసాయం	15,173
పరిశ్రమలు	1,806
గృహావసరాలు	6,27,828
వాణిజ్యం	82,682
ఆక్వా	22,560

ఈనాడు డిజిటల్, భీమవరం, గునుపూడి, న్యూస్‌టుడే

భోజనం రుచి ఎలా ఉంది?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకుంటే మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరంలోని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను రుచి చూశారు. 936 మంది ఉన్న పాఠశాలలో అందరూ వరుస క్రమంలో వచ్చి ఆహార పదార్థాలను తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గుడ్డు రోజూ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వారిని అడిగి తెలుసుకున్నారు.

బతకాలా.. గోదావరి దాటి పొండి

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందుతున్నా కార్మికుల నాడి పట్టుకునేవారు లేరు. ఉద్యోగుల బీమా (ఈఎస్ఐ) ద్వారా మెరుగైన చికిత్స అందక ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీని వల్ల ఆర్థికంగా చితికిపోతున్నారు.

"కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తణుకు డిస్పెన్సరీకి వస్తున్నా. ఇక్కడ ఔషధాలే ఇస్తున్నారు. వైద్యం కోసం రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తోంది. దీనికి సెలవు పెట్టుకోవాలి. దాని వల్ల జీతం పోతుంది. రవాణా ఛార్జీలు అవుతున్నాయి. - సత్యనారాయణ, తణుకు"

"పిత్తాశయంలో రాళ్లతో బాధపడుతున్నా. ప్రతి నెలా రాజమహేంద్రవరం వెళ్లాలంటే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా. - తణుకుకు చెందిన ఓ మహిళ"

సూక్ష్మ, చిన్నతరహా, మధ్య, పెద్ద కంపెనీల్లో పనిచేస్తున్న వారు 1,79,874
మొత్తం యూనిట్లు 39,591

జిల్లాలో వేంద్ర, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకులో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నాయి. ఇక్కడ కార్మికులతో పాటు వారి కుటుంబాలకు వైద్య సేవలు అందించాలి. ఏళ్లు గడుస్తున్నా ఇవి డిస్పెన్సరీల స్థాయిలోనే ఉండిపోయాయి. ఇక్కడ ప్రాథమిక చికిత్సలే అందుతాయి. ప్రతి నెలా అత్యవసర, గుండె సంబంధిత, ఆర్థోపెడిక్, ఇతర దీర్ఘకాలిక రోగులను రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రికి తణుకు నుంచి 120, భీమవరం 45, తాడేపల్లిగూడెంలో 30 వరకు రిఫర్ చేస్తున్నారు. సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు.

రాజమహేంద్రవరం వెళ్తేనే మెరుగైన ఈఎస్ఐ వైద్యం

తణుకు డిస్పెన్సరీలో మందులు తీసుకుంటున్న కార్మికులు

ఒక్కొక్కరే.. తణుకు ఈఎస్ఐ ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో ఒక వైద్యుడు అందుబాటులో ఉండగా, రెగ్యులర్ వైద్యుడు మూడు రోజులే అందుబాటులో ఉంటున్నారు. మిగిలిన రోజులు రాజమహేంద్రవరంలో సేవలందిస్తున్నారు. మహిళా వైద్యులు లేక పరీక్షల సమయంలో స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు.

➤ భీమవరం, వేంద్ర డిస్పెన్సరీలకు కలిపి ఒక్కరు, తాడేపల్లిగూడెంలో ఒకే వైద్యుడు ఉన్నారు. వారు సెలవు పెట్టినప్పుడు సిబ్బంది ఔషధాలిస్తున్నా రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

డిస్పెన్సరీ	నమోదైనవారు	నిత్యం ఓపీ
భీమవరం	27,000	40-50
తాడేపల్లిగూడెం	2,500	20-30
తణుకు	15,246	120-140
వేంద్ర	350	20-30

30 వేల మంది కార్మికులు ఉన్నా..

➤ గతంలో భీమవరంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టినా పట్టాలెక్కలేదు. 30 వేల మంది కార్మికులు ఈ పథకంలో నమోదై ఉంటే జిల్లాస్థాయిలో ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకొస్తుంది. దీని గురించి గత అయిదేళ్లు వైకాపా పట్టించుకోలేదు.

➤ భీమవరంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చిందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ తెలిపారు.

ఈ దారి.. జాతీయ జలదారి

ఇటీవల వర్షాల నేపథ్యంలో నరసాపురం కాలువకు గోదావరి నీటి సరఫరా నిలిపివేశారు. అప్పటి నుంచి ప్రవాహం లేకపోవడంతో ఉన్న నీరు రంగుమారి కలుషితమైంది. రక్షిత చెరువులకు నీటిని తోడేందుకు అవకాశం లేకపోవడంతో బుధవారం గోదావరి నుంచి వదిలారు. దాని ఉప కాలువలకు నీరు వెళ్లకుండా నిలుపుదల చేశారు. దీంతో నరసాపురం కాలువలో తూడు, గుర్రపుడెక్కతో ప్రవాహం ముందుకు కదలక పట్టణ పొలిమేరలో 216 జాతీయ రహదారిపైకి చేరి అక్కడి నుంచి పక్కనే ఉన్న డ్రైనేజీలోకి ప్రవహించింది. జలవనరుల శాఖాధికారులు వెంటనే స్పందించి లాకులు తెరచి గోదావరిలోకి నీటిని వదిలారు. కాలువలో తూడు తొలగింపు చేపట్టామని జల వనరుల శాఖ డీఈ కె.వెంకటనారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, నరసాపురం, గ్రామీణ, పట్టణం, మొగల్తూరు

ఇది జగనన్న కాలనీళ్ల చెరువు

ఇది చెరువు అనుకునేరు.. కాదండి.. నరసాపురం మండలం పాత నవరసపురంలో గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన జగనన్న లేఅవుట్. అరుంధతీపేట సమీపంలో ఎకరం ఇరవై సెంట్ల స్థలంలో 26 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు దీనిని వేశారు. పల్లంగా ఉన్న భూమిని కొనుగోలు చేయడంతో చిన్నపాటి వర్షానికే చెరువులా మారిపోతుంది. దీంతో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు అవకాశం లేక.. ఖాళీగా వదిలేశారు. మెరక చేయించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ

మావుళ్లమ్మ పాద మండల దీక్షల స్వీకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ మండల దీక్షను గురువారం ఉదయం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ప్రధానార్చకుడు, గురుమాత మద్దిరాల మల్లికార్జునశర్మ ఆలయ కళా వేదిక ఎదుట 255 మంది భక్తులకు దీక్షధారణ మాలలువేసి వారితో సామూహికంగా పూజలు చేయించారు. ఈ నెల 7న దీక్షధారణ భక్తుల ఆధ్వర్యంలో లక్ష ఒత్తుల దీపాలంకరణ, 9న అమ్మవారి పడి పూజ, 16న మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు.

నరసాపురానికి వందేభారత్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం-చెన్నై తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దక్షిణ మధ్య రైల్వేకు ఆదేశాలు ఇచ్చారని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. నరసాపురం, భీమవరం, గుడివాడ స్టేషన్లో హాల్ట్ ఇచ్చారని ప్రకటనలో తెలిపారు. వందేభారత్‌ను నరసాపురం వరకు పొడిగించడానికి ఉన్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి సహకరించిన దక్షిణ మధ్య రైల్వే, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చకచకా అవుతోంది ఆర్వోబీ

ఉపసభాపతి చొరవతో వేగంగా పనులు

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో రైల్వే పైవంతెన (ఆర్వోబీ) నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ పనులు 60 శాతం జరిగాక మధ్యలో రెండున్నరేళ్ల పాటు నిలిచిపోయాయి. ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్ర స్థాయిలో తీసుకొచ్చిన ఒత్తిడితో పెరిగిన అంచనాలకు ఆమోదం లభించింది. ఈ ఏడాది ప్రారంభంలో కొత్త గుత్తేదారుకు పనులు అప్పగించారు. వచ్చే ఏడాది మార్చి వరకూ గడువిచ్చారు. నిర్దేశిత వ్యవధి లోపు నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు గట్టి ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఆర్వోబీకి ఇరువైపులా (ఆర్ఈ వాల్స్) బలవర్ధకమైన మట్టి (ఇసుక, కంకరతో) గోడల నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. ఆకివీడు వెళ్లే మార్గంలో ఇవి దాదాపు పూర్తి కాగా.. ఉండి వచ్చే ప్రాంతంలో సగానికి పైగా పూర్తయ్యాయి. మిగిలినవి పురోభివృద్ధిలో ఉన్నాయి.

తుది దశకు..

పూర్తైన పిల్లర్లు, భీములపై డెక్ స్లాబ్ (కాంక్రీటు పలకల) నిర్మాణాలు చేపట్టారు. ట్రాక్‌కు సమీపంలో పిల్లర్లపై ఇనుప గడ్డర్ల బిగింపు పనులు జరగాల్సి ఉంది. 46 మీటర్లకు మించి పొడవుండే ఈ గడ్డర్ల తయారీ ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్క్‌షాపులో నిపుణుల పర్యవేక్షణలో చేపట్టారు. వాటిని ఈ నెలలోనే తీసుకొచ్చి బిగించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

ఆఖరి పిల్లర్ పునాదులపై..

రైల్వేట్రాక్ దగ్గర ఆఖరి పిల్లర్ నిర్మాణం సెప్టెంబరు 28న చేపట్టారు. భూమి 40 మీటర్ల లోతులో బోర్లు తీసి, ఇనుము, కాంక్రీట్‌తో 8 చోట్ల పైల్స్ వేశారు. ఈ పునాదుల బలాన్ని, సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు బరువు పరీక్షలు(లోడ్ టెస్ట్స్) ఇటీవల నిర్వహించి అమరావతికి పంపించారు. ఆ నివేదిక వచ్చిన వెంటనే పైల్ క్యాప్ ఏర్పాటుకు ఉండి వైపు రైల్వే ట్రాక్‌కు చేర్చి రహదారిని సగం వరకూ తవ్వి అవసరమైన పనులు చేపడతామని ఐపీఆర్‌సీఎల్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు.

ఇన్‌ఛార్జి ఆబ్కారీ అధికారిగా ప్రసాద్‌రెడ్డి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఆబ్కారీ ఇన్‌ఛార్జి అధికారిగా ఆర్వి.ప్రసాద్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం ఆయన కలెక్టర్ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఆబ్కారీ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిగా పనిచేసిన ఏలూరు అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ప్రభుకుమార్ నుంచి ప్రసాద్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు.

గడువులోగా.. గుర్తిస్తారా..

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ (పీఎంఏవైజీ) పథకాన్ని ప్రారంభించింది. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే నిరుపేదలకు ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.1.59 లక్షలు సాయం అందించనుంది. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 5వ తేదీ వరకూ గడువు విధించింది. మొంథా తుపాను కారణంగా సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో పాల్గొనడం, తర్వాత సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం ఈ నెల 30 వరకూ గడువు పెంచడంతో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.

పనిచేయని యాప్.. ఇల్లు నిర్మించుకుందామనుకునే వారి వివరాలను గృహ నిర్మాణ, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆవాస్ యోజన ప్లస్ సర్వే యాప్‌లో నమోదు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకూ నలుగురి పేర్లు మాత్రమే యాప్‌లో అప్‌లోడ్ చేశారు. సర్వే ప్రారంభమైనప్పటి నుంచి రోజూ సర్వర్ మొరాయిస్తూనే ఉండటంతో ఇటు సిబ్బంది అటు కార్యాలయాలకు వెళ్లిన వారు ఆందోళన చెందుతున్నారు. పథకం లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు సమీపిస్తుండటంతో యాప్ పూర్తిస్థాయిలో ఎప్పుడు పనిచేస్తుందో తెలియక లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చయ్య మాట్లాడుతూ శుక్రవారం నుంచి యాప్ అందుబాటులోకి వస్తుందన్నారు.

భీమవరం డీఎస్పీపై విచారణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: డీఎస్పీ ఆర్‌జీ జయసూర్యపై వచ్చిన ఆరోపణలపై విచారణకు అధికారుల బృందం గురువారం భీమవరం వచ్చినట్లు తెలిసింది. ఆరోపణలున్న చోటకు వెళ్లి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. జూద శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో సదరు అధికారి జోక్యం చేసుకుంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారనే ఫిర్యాదులు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి వెళ్లాయి. ఈ విషయాలపై ఎస్పీ అద్నాన్ నయిం అస్మితో అక్టోబరు 21న ఆయన మాట్లాడారు. ఈ మేరకు వచ్చిన ప్రత్యేక అధికారుల బృందం విచారణను గోప్యంగా చేస్తున్నట్లు తెలిసింది.

పాలకొల్లు

భీమవరం

నేత్రపర్వం.. జ్వాలా తోరణం

పంచారామ క్షేత్రాలు క్షీరారామలింగేశ్వరస్వామి, గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయాల ఎదుట గురువారం రాత్రి జ్వాలాతోరణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు.

- న్యూస్‌టుడే, పాలకొల్లు ఆధ్యాత్మికం, భీమవరం ఆధ్యాత్మికం

మారుస్తారా.. దగ్గరకు చేరుస్తారా

ఈనాడు-ఏలూరు

జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు.. చేర్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం తన నివేదికను 2-3 రోజుల్లో సీఎం చంద్రబాబుకు ఇవ్వనుండటంతో జిల్లా ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

చింతలపూడి, లింగపాలెం మండలాలు 54 కి.మీ దూరంలో ఉన్న నూజివీడులో ఉన్నాయి. జిల్లా కేంద్రం ఏలూరుకు 40 కి.మీ. ఒకప్పుడు ఇవి ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో ఉండేవి. ఈ మండలాల ప్రజలు అధికారులను కలవడానికి నూజివీడుకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం సరిగా లేదు. ఆపై సింగిల్ రహదారి. రెండు గంటల ప్రయాణం చేయాలి. ఖర్చు రూ.400 వరకు అవుతుంది. ప్రస్తుతం వీటిని జంగారెడ్డిగూడెంలో కలపాలనే ప్రతిపాదన ఉంది.



కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో ఉంది. అక్కడి మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాలను ఏలూరు డివిజన్‌లో కలిపారు. కైకలూరు తప్ప మిగిలిన మండలాల నుంచి నేరుగా బస్సు సౌకర్యం లేదు. రెండు మారాలి. 30-40 కి.మీ ప్రయాణించాలి. తాజాగా ఈ నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో, మండలాలను గుడివాడ డివిజన్‌లో కలిపేలా ప్రతిపాదన ఉంది. ఏలూరు కన్నా గుడివాడ సులభంగా చేరుకోవడానికి బస్సు సౌకర్యం బాగుందని చెబుతున్నారు. నియోజకవర్గానికి ప్రధాన నీటి వనరు కృష్ణా జలాలు. కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు లాకుల నుంచి రావాలి. దీంతో సాగు, తాగునీటికి ఇబ్బందిగా ఉంది. అదే కృష్ణాలో ఉంటే ఈ సమస్యలు తప్పుతాయంటున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు కృష్ణా జిల్లాతోనే ఇప్పటికీ ముడిపడి ఉండటంతో ఇటు ఏలూరు, అటు కృష్ణా జిల్లాకు వెళ్లాల్సి ఉంటోంది. విద్యుత్తు సరఫరా గుడివాడ నుంచే జరుగుతోంది.

నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రజల నుంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి, ఆగిరిపల్లి, ముసునూరు మండలాలవాసులు ఏలూరుకు చేరుకోవటానికి నేరుగా బస్సు సౌకర్యం లేదు. విజయవాడకు 20 కి.మీ దూరంలోనే ఆగిరిపల్లి ఉంటుంది. ఏలూరుకు 20-25 కి.మీ దూరంలో ఉండే పెదపాడు, పెదవేగి, దెందులూరు మండలాలు నూజివీడు పోలీస్ సబ్‌డివిజన్‌లోకి వెళ్లాయి. వీరు 50 కిలోమీటర్లు వ్యయ, ప్రయాసలకోర్చి వెళ్లాల్సి వస్తోంది. నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే యథావిధిగా తాము ఏలూరు సబ్‌డివిజన్‌లోకి వస్తామనే ఆశాభావంతో ఉన్నారు.

సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్‌కు పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీరు ఆ దేశంలోని విద్యావిధానం, సంస్కరణలను పరిశీలించనున్నారు. ఇందులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా నుంచి భీమవరంలోని చింతలపాటి బాపిరాజు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జీవీసీ శేఖర్‌రాజు, పాలకోడేరు మండలం వేంద్ర పాఠశాల ఉపాధ్యాయుడు పంపన సాయిబాబు వెళ్లనున్నారు. ఈ నెల 27 నుంచి డిసెంబరు 2 వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు.

(c) eenadu

చేనేత కార్మికుల ధర్నా

కలెక్టర్ నాగరాణికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక సంఘాల నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు, ఉప వృత్తులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన విధంగా చేనేత కార్మిక కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, కార్మికులకు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలు, ఆప్కో, సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణికి అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జోగేశ్వరరావు, అధ్యక్షుడు సీహెచ్. వీరభద్రుడు, టి.కుమారస్వామి, గుడిమెట్ల మల్లేశ్వరరావు, కాసా కోటేశ్వరరావు, వాసా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రక్షాళనపై శిక్షణకు సమాయత్తం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రక్షాళన, తయారీపై త్వరలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, డీఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి వివరాల చేయాలని సూచించారు. 2002 ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 2004 తరువాత ఓటర్లుగా నమోదైన వారికి తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలనపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియ చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందే వారికి ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.

అటు ప్రయాణం.. గాలిలో ప్రాణం..

దెందులూరు పైవంతెన గోతుల్లో తారుకు బదులుగా వేసిన కంకర

ఒరిగిపోతున్న రక్షణగోడ మధ్యన ఖాళీల్లో సిమెంట్ ఊడిపోతూ...

ఏలూరు నుంచి తణుకు వెళ్లే జాతీయ రహదారి గోతులమయమై అధ్వానంగా మారింది. ప్రధానంగా పైవంతెనల చెంత రహదారి కుంగిపోవడంతో ఎత్తుపల్లంగా మారింది. రాత్రివేళ సమయంలో ఎగిరిపడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తరచూ మరమ్మతులు చేస్తున్నా.. గోతులు పునరావృతమవుతూనే ఉన్నాయి. దెందులూరు సమీపంలోని పైవంతెనపై ఏర్పడిన గొయ్యిలో తారుకు బదులుగా కంకర పోశారు. ఒరిగిపోతున్న రక్షణ గోడల మధ్య రాసిన సిమెంట్ ఊడిపోతోంది. కైకరం సమీపంలో గోతులు ఏర్పడ్డాయి. మరమ్మతుల్లో నాణ్యత కొరవడటంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. దీనిపై ఎన్‌హెచ్ఏఐ పీడీ విద్యాసాగర్ మాట్లాడుతూ గుత్తేదారుతో మాట్లాడి ఏలూరు నుంచి గుండుగొలను వరకు అధ్వానంగా ఉన్న జాతీయ రహదారిలో పైవంతెనల చెంత పాడైన చోట మరమ్మతులు చేపడతామన్నారు. గుండుగొలను నుంచి తణుకు వెళ్లే జాతీయ రహదారి పీడీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటీవల తుపాను ప్రభావంతో పాడైన చోట బాగుచేయిస్తామన్నారు. – ఈనాడు, ఏలూరు

ఉంగుటూరు మండలం కైకరంలో గోతులమయమైన రహదారి

ఎగిరేస్తూ.. ఎగరేస్తూ..

బాస్కెట్‌బాల్‌లో పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే

వీరు పాఠశాల నుంచే బాస్కెట్‌బాల్‌తో దోస్తీ కట్టారు. లక్ష్యమే శ్వాసగా.. బాస్కెట్‌బాలే ఊపిరిగా నిత్య శ్రమిస్తూ. . జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో విజయాలు సాధించి. . పతకాలతో దేశ వ్యాప్తంగా జిల్లా ఖ్యాతిని మారు మోగిస్తున్నారు. శిక్షకుడు మురళీకృష్ణ శిక్షణలో రోజూ తర్ఫీదు కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువతులు ప్రభుత్వ కొలువులే మణి కిరీటంగా.. జీవిత లక్ష్యంగా చదువుతో పాటు బాస్కెట్‌బాల్ క్రీడలో నిత్య సాధన చేస్తున్న క్రీడాకారిణులపై కథనం..

ఎనిమిదేళ్లుగా..



నా పేరు జయశ్రీ. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నా. ఎనిమిదేళ్లుగా శిక్షణ పొందుతున్నా. ఉమ్మడి జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. 2024లో పంజాబ్, 2025 మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. రాష్ట్ర స్థాయిలో 2022లో గుడివాడలో ద్వితీయ, విశాఖలో తృతీయ స్థానంలో నిలిచాం. 2025లో అండర్-22 విభాగంలో శాప్ ఆధ్వర్యాన తిరుపతి, విజయవాడలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానాల్లో పతకాలు సాధించా. ప్రభుత్వ కొలువే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా.

జాతీయ స్థాయిలో స్వర్ణం

నా పేరు నాగ వినయశ్రీ. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నా. బాస్కెట్‌బాల్‌పై ఉన్న ఆసక్తితో తొమ్మిదో తరగతి నుంచి శిక్షణ కొనసాగిస్తున్నా. జాతీయ స్థాయిలో స్వర్ణం, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించా. 2022 దిల్లీ, 2023 మధ్యప్రదేశ్, 2024 ఒడిశా, 2025 గౌహతిలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించా. జిల్లా జట్టు కెప్టెన్‌గా వ్యవహరించా. యూనివర్సిటీ స్థాయిలో కేరళ, బెంగళూరులో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచా. క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యం.

దృఢ సంకల్పం

నా పేరు లీలావతి. బీ.పీఈడీ పూర్తి చేశా. ప్రభుత్వ ఉద్యోగ కోసం సన్నద్ధమవుతున్నా. నోయిడా, లూథియానా, పట్నా వివిధ నగరాల్లో జాతీయ స్థాయిలో నిర్వహించిన బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొని పతకాలు అందుకున్నా. మూడు సార్లు యూనివర్సిటీ, ఎనిమిది సార్లకు పైగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాం. క్రీడలు మానసిక ఒత్తిడిని జయించడానికి దోహదపడతాయి. ప్రభుత్వ ఉద్యోగం పొందాలనేది నా కల.

జస్టిస్ రవినాథ్ తిల్హారికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో మూర్తి

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి సతీసమేతంగా గురువారం సందర్శించారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి శ్రీవారి చిత్ర పటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి పాల్గొన్నారు.

సత్కారం పొందిన కార్పొరేషన్ సభ్యులతో అతిథులు

పౌరోహిత్యం కోర్సులలో ప్రవేశాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పౌరోహిత్యంపై ఇంటర్, డిగ్రీ, స్నాతకోత్తర కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయని ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవాధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి, అధ్యక్షుడు పాదిల నారాయణమూర్తి తెలిపారు. గురువారం భీమవరం గునుపూడి సమాఖ్య కార్యాలయంలో జరిగిన పురోహిత దూర విద్య అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. 6 నెలలు, సంవత్సరం, మూడు సంవత్సరాలకు వివిధ కోర్సులకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో ఈ విద్యా విధానం అందుబాటులోకి వచ్చిందన్నారు. పురోహితులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్య డైరెక్టర్ యల్లాప్రగడ కృష్ణమోహన్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఒరుగంటి కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ఏపీ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ సభ్యులుగా నియమితులైన చెరుకుపల్లి సంతోష్(భీమవరం), ఎస్.కృష్ణమోహన్ (తాడేపల్లిగూడెం), ఎ.వి.నారాయణమూర్తి(అమలాపురం), కె.పద్మావతి(నరసాపురం)లను సత్కరించారు. అమరావతి నారాయణ గురుకుల వేద పాఠశాల ప్రిన్సిపల్ మంగిపూడి వెంకటశాస్త్రి, అయిభీమవరం వేద పాఠశాల ప్రిన్సిపల్ వారణాసి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఏపీ బ్రాహ్మణ సమాఖ్య గౌరవ సలహాదారు ఈమని రామచంద్రసోమయాజి, కార్యదర్శి ఎస్.దుర్గబాబు, భీమవరం సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
6న రాత్రి 10గంటల సమయానికి	7న	8న
ధర్మప్పారాయ నిలయం	97	120
టి.టి.డి.సత్రం	8	16
రాణి చిన్నమ్మారావు సత్రం	31	31
కాటేజీలు	20	30
బాలాజీ	3	6

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం: www.aptemples.ap.gov.in

ఆంధ్రప్రదేశ్ అండర్-19 జట్టులో
పాలకొల్లు యువకుడు

షేక్ సమీరుద్దీన్

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: అండర్-19 రాష్ట్ర క్రికెట్ జట్టుకు పాలకొల్లుకు చెందిన షేక్ సమీరుద్దీన్ ఎంపికైనట్లు కోచ్ రామకృష్ణ గురువారం తెలిపారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. డిసెంబర్ 5న హర్యానాలో జరగబోయే అండర్-19 69వ జాతీయ క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడనున్నారన్నారు. గతంలో పశ్చిమగోదావరి జిల్లా అండర్-17 క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేసినట్లు తెలిపారు. సమీరుద్దీన్‌కు రామకృష్ణ, జయరాజు, షేక్ రఫీ శిక్షణ ఇచ్చారని చెప్పారు.

ఆసుపత్రులకు ఏమేం కావాలి?

అత్యాధునిక పరికరాలకు ప్రణాళిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రాంతీయ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య పరికరాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలు, ఇంకా ఏమి కావాలి అనేదానిపై సమగ్ర నివేదికను ఆసుపత్రుల పర్యవేక్షక అధికారుల నుంచి తీసుకుంటున్నారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ద్వారా ప్రత్యేకం నిధులు ఇందుకు సమకూరుస్తున్నట్లు తెలిసింది.

డీఎస్పీకి చెక్కు ఇస్తున్న దాత శ్రీనివాస్

బీచ్‌లో రక్షణ ఏర్పాట్లకు విరాళం

నరసాపురం, న్యూస్‌టుడే: పేరుపాలెం బీచ్‌లో పర్యాటకుల రక్షణ ఏర్పాట్లకు ఓ దాత రూ.లక్ష విరాళం అందించారు. బీచ్‌లో సముద్ర స్నానాలు చేస్తూ.. ప్రమాదాల బారిన పడుతున్న వారి రక్షణకు పోలీసు అధికారులు డ్రోన్ కొనుగోలు, ఇతర రక్షణ చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కొప్పర్రు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు, వ్యాపారవేత్త పోలిశెట్టి శ్రీనివాస్ రూ.లక్ష విరాళాన్ని డీఎస్పీ జి.శ్రీవేదఅరవిందకు గురువారం అందించారు. శ్రీనివాస్ ఇటీవల పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.50 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ, మొగల్తూరు ఎస్సై జి.వాసు దాతను అభినందించారు.

భక్తవత్సలుడు మద్ది హనుమ

క్షేత్రంలో కార్తిక మాసోత్సవాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయం కార్తికశోభను సంతరించుకుంది. కార్తిక మాసోత్సవాలు జరుగుతుండటంతో క్షేత్రానికి భక్తుల తాకిడి గణనీయంగా పెరిగింది.

మద్ది చెట్టే శిఖరంగా.. మద్ది వృక్షమే శిఖరంగా ఉన్న ఏకైక ఆలయం ఇదే. 7 మంగళవారాలు 108 ప్రదక్షిణలు చేస్తే తమ కోర్కెలు తీరతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో హనుమద్ దీక్షలకు ఎంతో ప్రాధాన్యముంది. ఈ క్షేత్రానికి సినీ, రాజకీయ ప్రముఖులు తాకిడి కూడా ఎక్కువే. ఆలయానికి వచ్చే భక్తులకు నిత్యాన్నదానం నిర్విరామంగా కొనసాగుతోంది.

కార్తికం.. దర్శనీయం

లక్షలాది మంది వస్తున్నారు.. ప్రకృతి అందాల నడుమ ఎర్రకాలువ ఒడ్డున స్వయంభూగా వెలసిన ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు ఆలయానికి వస్తుంటారు. 'ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7.30 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తాం. ఆలయంలో సువర్చల హనుమద్ కల్యాణం, హనుమద్ హోమం, లక్ష తమలపాకుల పూజ నిర్వహిస్తున్నాం.' అని ఆలయ ఈవో ఆర్వీ చందన వివరించారు.

ఇలా చేరుకోవాలి.. ఏలూరు- జంగారెడ్డిగూడెం వెళ్లే మార్గంలో 50 కి.మీ. దూరంలో గురవాయిగూడెం గ్రామంలో కొలువైన మద్ది క్షేత్రానికి చేరుకోవచ్చు. తాడేపల్లిగూడెం నుంచి నల్లజర్ల, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మీదుగా 50 కి.మీ. కొవ్వూరు నుంచి గోపాలపురం, కొయ్యలగూడెం మీదుగా 60 కి.మీ. ప్రయాణించి స్వామి దర్శించవచ్చు. ద్వారకాతిరుమల నుంచి 25 కి.మీ. ప్రయాణించి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

సీసీఎల్ మంజూరుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గత విద్యా సంవత్సరం వంద రోజుల ప్రణాళికలో పని చేసిన ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్టీఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో వెంకట లక్ష్మమ్మను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 220 రోజుల పని దినాలు సరిపోతున్నందున రెండో శనివారం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

అఖండం.. అమోఘం..

పోలవరం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గురువారం లక్షపత్రి పూజ చేశారు. అనంతరం వీరేశ్వరస్వామికి పట్టు వస్త్రాలతో పాటు పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు చేసిన అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

పూలు, వస్త్రాలతో వీరేశ్వరస్వామికి అలంకరణ

వాసుదేవా.. కొలనులో కొలువయ్యావా!

కార్తికమాసం సందర్భంగా ఆలయాల్లో ఏర్పాటు చేస్తున్న విశిష్ట ఆకృతులు ఆకట్టుకుంటున్నాయి. యలమంచిలి ఉమాసోమేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ అడబాల శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో రూపొందించిన కొలను, అందులో కొలువైన కృష్ణుడి ప్రతిమ ఆకట్టుకుంటున్నాయి. గుడి లోపల ఉన్న మండపంపై ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలనులో కలువలు, తామరాకులు ఉంచి.. వాటి మధ్యన ఉన్న శ్రీకృష్ణుడిపై మోటారు సాయంతో జలధారలు పడేలా చేశారు. కార్తికదీపాల మధ్య నయనానందంగా ఉన్న సెట్టింగును చూడటానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. **- న్యూస్‌టుడే, యలమంచిలి**

పుణె నుంచి పూరీ క్షేత్రానికి సైకిల్ యాత్ర

కొయ్యలగూడెం శివారులో.. యాత్రికుల చిత్రం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని పుణెకు చెందిన ప్రైవేటు ఉద్యోగులు 47 ఏళ్ల యువరాజ్ పాటిల్, 46 ఏళ్ల ఆనంద గుంజాల్, 51 ఏళ్ల పోలీసు ఉద్యోగి అజయ్ ధరేకర్‌లతోపాటు ఇరవై ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి రాఘవేంద్ర పాండా ఒడిశాలోని పూరీ జగన్నాథుడి దివ్యక్షేత్రానికి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ నెల రెండో తేదీన పుణెలో ప్రారంభమైన వీరంతా సుమారు వెయ్యి కి.మీలు ప్రయాణించి గురువారం కొయ్యలగూడెం చేరారు. ఈ క్రమంలో తమను కలిసిన 'న్యూస్‌టుడే' తో వారు మాట్లాడారు. రోజుకు సుమారు రెండు వందల కి.మీల దూరం ప్రయాణిస్తున్నామని, 1700కి.మీల తమ యాత్ర ఈ నెల 12న పూరీక్షేత్రానికి చేరనున్నట్లు చెప్పారు. పర్యటక ప్రాంతాలను సందర్శించడం, సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం, మోర్ రైడ్స్-మోర్ స్మైల్స్ నినాదం యాత్ర లక్ష్యమన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మీదుగా ఒడిశా చేరుతామని చెప్పారు. ఇప్పటికే పుణె నుంచి కన్యాకుమారి, కేదార్‌నాథ్, జమ్ము తదితర ప్రాంతాలను సైకిల్ యాత్ర ద్వారా సందర్శించినట్లు తెలిపారు.

కాటేసిన తీగ!

- విద్యుదాఘాతంతో పాడి రైతు దుర్మరణం
- ఏడాదిన్నర వ్యవధిలోనే తండ్రీకుమారుల మృతి

పెదపాడు, న్యూస్‌టుడే: ఆ కుటుంబంపై విద్యుత్తు తీగలు పగ పట్టాయి. ఏడాదిన్నర వ్యవధిలో తండ్రీకుమారుడిని ఒకే తరహాలో బలిగొన్నాయి. ఎస్సై కె.శారదా సతీశ్ కథనం మేరకు.. కొనికి గ్రామానికి చెందిన పండు వెంకటేశ్వరరావు(54) పశువులకు పచ్చగడ్డి కోసుకొచ్చేందుకు కొనికి-గోగుంట పంట కాలువ వద్దకెళ్లారు. అక్కడ తెగిపడి ఉన్న విద్యుత్తు తీగను గమనించకుండా కాలు పెట్టారు. విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్లి చూడగా మృతదేహమై కనిపించారు. సుమారు 18 నెలల కిందట వెంకటేశ్వరరావు కుమారుడు 22 ఏళ్ల చైతన్యబాబు సైతం పొలానికెళ్లి విద్యుదాఘాతంతోనే మృతి చెందారు. ఏడాదిన్నర వ్యవధిలోనే తండ్రీకుమారులిద్దరూ మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

వైకాపా నాయకుడు ఆత్మహత్య



ఫణీంద్ర (పాత చిత్రం)

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు వీరమల్లు ఫణీంద్ర కుమార్ (45) గురువారం రాత్రి ఆయన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయం బయటకు వెళ్లిన ఫణీంద్ర మధ్యాహ్నం ఇంటికి వచ్చి గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారని, ఎంతకూ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో బలవంతంగా తలుపు తెరవగా ఉరివేసుకుని వేలాడుతూ కనిపించారని పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో ఉరి వేసుకున్నారా లేక ఇతర కారణాలు ఉన్నాయా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఫణీంద్ర కుమార్ గతంలో వైకాపా తణుకు నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా పని చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫణీంద్ర కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరామర్శించారు.

చోరీ నిందితులకు జైలు

కైకలూరు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితులైన ఇద్దరికి జైలు, జరిమానా విధిస్తూ కైకలూరు సివిల్ కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పు వెల్లడించారు. కైకలూరు పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కైకలూరు ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ పోతురాజు ఆదినారాయణరావు ఇంట్లో కొన్ని నెలల కిందట ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రూ.35 వేల నగదు దొంగిలించినట్లు పట్టణ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై వెంకట్ కుమార్ దర్యాప్తులో భాగంగా భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన అనుపోజు కృష్ణ వంశీ, కలిదిండి మండలం చిన్నతాడినాడకు చెందిన ఒలేటి దుర్గా మల్లేశ్వరరావు అలియాస్ ప్రదీప్‌కుమార్‌లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. నిందితులు నేరాన్ని అంగీకరించడంతో న్యాయమూర్తి ఒక్కొక్కరికీ 7 నెలల 19 రోజుల సాధారణ జైలు జరిమానా రూ.200 చొప్పున విధించారు.

బహిరంగ వేలం

తేదీ: 07-11-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39UT5262	SWARAJ 735FE E	2023
AP40DH8240	BALENO DELTA BS6 PETROL 5 SEATER	2024
AP39TJ1444	TATA ACE GOLD	2019
AP07DK0061	I20 I GEN MAGNA (O) PETROL 5 SEATER	2017
AP31TV6465	MARUTI SWIFT DIESEL-P	2015
AP35AC5670	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2015
AP16DC8487	ETIOSVXDDIESEL5SEATER	2015
AP39NT7666	SWIFTZXIPLUSBS6	2021
AP16TG3607	AL3118ILFBT	2015
AP05TC3070	TATA ACE	2013
AP37TE0984	ALDOST	2015
AP39TT9884	MAHINDRAALFABS6-P	2021
AP31TG9414	TATALPK2518FBT	2016
AP39TX9977	TATALPK2518FBT	2017
AP16DM6597	VITARA BREZZA VDI O DIESEL	2016
AP16TY4175	TATA LPT 3118 CUMMINS FBT	2010
AP27Y5925	TATA LPT 909 FBT	2009
AP36TA1599	AL 3116 IL FBT	2011
AP39UQ4443	TATA LPT 712 BS6 FBT	2023
AP40FE0847	MAHINDRA 275 DI XP PLUS	2024
AP37CV5676	VITARA BREZZA 1.2L VDI MT DIESEL 5 SEATER	2018
AP37TD7941	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2017
AP16TG6089	BOLERO MAXI TRUCK PLUS BS 3	2014
AP39NS4724	LODGY DCI RXE/U92 HP E185PSRXE 8 STR DIESEL	2015
AP39LM2096	JOHN DEERE 5310 HARVESTER	2021
AP16TK0545	MAHINDRA BOLERO MAXI TRUCK +	2017
AP37CQ9272	HYUNDAI I20 ELITE	2017
AP16TJ1122	TATA LPK 2518 FBT	2016
AP39TP9966	TATA SIGNA 2823.TK FBT	2020
AP37TB6129	TATA SE 1616 FBT-T	2011
AP37DN4242	DZIRE VXI AMT PETROL	2018
AP27BA0111	MAHINDRA XUV 500 W6 FWD	2014
AP39TY5949	TATA SIGNA 2823.TK BS6 FBT	2021
AP39TG3333	TATA LPK 2518 FBT	2019
AP39TQ1239	BHARAT BENZ 2823C BS6 FBT-T	2020
AP39VB3663	EICHER PRO 2110 BS6 FBT	2023
AP39UM3696	EICHER PRO 2114XP BS6 FBT	2022
AP05DS9892	SCROSS 1.5L ZETA DIESEL 5 SEATER	2017
AP37TK3338	TATA LPK 2518 FBT	2018
AP07TG1999	TATA SK 1613 TURBO FBT	2015
AP05TM4656	TATA LPK 2518 FBT	2018
AP16TA4799	AL TUSKER SUPER 2214 FBT	2010
AP40DF1827	VITARA BREZZA LXI BS6 PETROL 5 SEATER	2024
AP39US3814	SWIFT DZIRE VXI	2023
AP39TG7956	MAHINDRA ALFA-P	2019
AP37TE2522	TATA SUPER ACE MINT	2015
AP07TD9731	MAHINDRA BOLERO MAXI TRUCK +	2014
AP39UF0555	AL 3118 IL FBT	2014
AP37TA4668	TATA SE 1613 TURBO FBT-T	2011
AP31TV6771	HYUNDAI XCENT-P	2015
AP39TF8115	DZIREVDI DIESEL	2019
AP37TF3989	AL3718FBT	2018
AP37TF3839	AL3718FBT	2018
AP16CW7272	CIAZ1.3LZDIDIESEL5SEATER	2014
AP39KG0126	SWIFTVXIBS6PETROL5SEATER	2021
AP31CM4858	TOYOTAINNOVA-P	2008
AP39NS3556	MARUTIVITARABREZZABS6-P	2020
AP27UB1618	AL3118FBT (VIZAG YARD)	2018
AP07TG0144	AL3116ILFBT	2015
AP39X2114	TATALPK2518FBT	2019
AP37TD8046	TATAACEMEGA	2017
AP07TN1832	TATALPT3118CUMMINSFBT	2018
AP28TD0972	TATALPT1109FBT	2012
AP39NR3219	POLO1.5LHIGHLINEDIESEL5SEATER	2014
AP07TG7752	TATAACEMEGA	2016
AP39UK9899	MARUTIERTIGABS6-P	2020
AP39Y9599	ALECOMET1212FBT	2019
AP40BC7203	PUNCH-ADVENTUREBS6PETROL5SEATER	2023

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 22C-7-2, పాతబస్టాండ్ దగ్గర, పడమటివారి వీధి, పవర్‌పేట, ఏలూరు - 534002

08812-223388, 98499 81384

బాబూరావు మృతి పార్టీకి తీరని లోటు

బాబూరావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాఘవులు తదితరులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఎం నేత చింతకాయల బాబూరావు మృతి పార్టీకి తీరని లోటని పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. తాడేపల్లిగూడెం కాపు కల్యాణ మండపంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్వీ గోపాలన్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన బాబూరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఉద్యోగం, ఉపాధిని వదులుకుని కార్మికులు, సోషలిజం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన వ్యక్తి బాబూరావు అని కొనియాడారు. దేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలాడుతుందన్నారు. ముందుగా బాబూరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు సీహెచ్ నరసింహారావు, వి.ఉమామహేశ్వరరావు, సీపీఎం నాయకుడు మంతెన సీతారాం, మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, డీవీఎస్ వర్మ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి నాయకులు ఈతకోట తాతాజీ, మార్నీడి బాబ్జీ, కర్రి నాగేశ్వరరావు, రవి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో కమ్యూనిస్టులకు సానుకూల వాతావరణం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రానున్న కాలంలో కమ్యూనిస్టులకు సానుకూల వాతావరణం ఏర్పడబోతోందని సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ధీమా వ్యక్తం చేశారు. నగరంలో 'ప్రపంచ పరిణామాలు సోషలిజం అనివార్యం'పై గురువారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. తొలుత జూట్ మిల్లు కూడలి నుంచి సీతారామ భర్తియా కల్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -106 రిటైల్ ధర 133 చికెన్ విత్ స్కిన్ - 193, చికెన్ స్కిన్‌లెస్ - 219. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

భీమవరం పట్టణం, భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మెంటేవారితోట సమీపంలో బియ్యం అక్రమ రవాణాపై తహసీల్దారు ఆర్.రాంబాబుకు అందిన సమాచారంతో తనిఖీ చేయించారు. లారీలో 235 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ రూ.9.40 లక్షలు ఉంటుంది. లారీని 2వ తేదీ రాత్రి స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం ఎం.వెంకటసుబ్బయ్య, ఆర్.లక్ష్మీనరేంద్రనాయుడు, ఎ.శివపై ఎస్సై బి.వై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ బియ్యాన్ని నల్లబజారులో విక్రయించడానికి సిద్ధం చేసినట్లు విచారణలో తేలింది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన సూత్రధారిని తప్పించేందుకు పెద్ద మొత్తంలో ఆశ చూపినట్లు తెలిసింది.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్ మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

భీమవరం పెదఅమిరంలో అబ్యాస్ స్కూల్ ఎదురుగా రోడ్డుకి ఆనుకుని రెండవ బిట్టు 66 సెం॥ కమర్షియల్ బిట్టు అమ్మకమునకు కలదు. సం॥ప్ర: 90305 26489.

JOBS

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీయందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ Male జీ: 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు, ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16- 18K ✆ 9705297788, 9515108830.

శృతి హోం. 24 గం.ఇంట్లో ఉండి ఇంటి/వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు 20-40 సం. M/F&నర్సులు కావలెను.జీ: 18-30వేలు+వసతి.8106172211

శ్రీనివాస గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీ కేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+జీతం ✆ 92814 52843, 92814 52827

మామిడి తోటలో పనిచేయడానికి కుటుంబం అవసరం-కూరగాయల పెంపకం చేయాలి- కీసరగుట్ట, హైదరాబాద్ దగ్గర భూమి. ఇల్లు/ నీరు/ విద్యుత్ సౌకర్యం ఉంది, 13 వేల జీతం. ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి: 8790469838.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల మందుల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, కైకలూరు,అమలాపురం,ఆకివీడు,గణపవరం హెడ్‌క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం & అలవెన్సులు కలవు. 2వీలర్ తప్పనిసరి. సంప్ర॥ - అల్ట్రాటెక్ మినరల్స్ గుంటూరు, మెయిల్: ultratechminerals@gmail.com Ph:9573308158. గమనిక: ఆక్వారంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్ర.

TOURS AND TRAVELS

ఇండియన్ రైల్వేస్- తమిళనాడు & కేరళలో పవిత్ర ఆలయాలైన అరుణాచలం, తిరుచ్చి, తంజావూర్, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరువనంతపురం, గురువాయూర్, కొచ్చిన్‌కు ప్రత్యేక పర్యాటక రైలు. నవంబర్ 16 న, Rs. 19,950/- నుండి మొదలు. మరిన్ని వివరాలకు 9355021516 లో మరియు tourtimes.in ను సందర్శించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.95 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

(c) eenadu

పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుజాత

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'భారతదేశం అభివృద్ధిలో గ్రామాల పాత్ర'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు దారి తీసిన పరిస్థితులను ప్రిన్సిపల్ సుజాత, సర్పంచి విశ్వేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఓగిశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం
•భీమవరం •ఉండి

మత్స్యపురిలో కార్తిక వనసమారాధన

విగ్రహ దాతను సత్కరిస్తున్న గ్రామస్థులు

మత్స్యపురి(వీరవాసరం), న్యూస్‌టుడే: మత్స్యపురిలో శ్రీరామ్ పార్కులో గురువారం కార్తిక వనసమారాధనలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్కు అభివృద్ధికి కృషి చేసిన దాత కలిదిండి రామచంద్రరాజు, గురు స్వామి సాధనాల రామారావు, శిల్పి మంతు సుమంతలను సత్కరించారు. మత్స్యపురి దుర్గ భూమిలో ఏర్పాటు చేసిన శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ దాత చింతా నరసింహారావును గ్రామస్థులు సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

భీమవరం పట్టణం:	80085 74471	ఆకివీడు:	800085 74525
భీమవరం మండలం:	80085 74533	ఉండి:	80085 74526
పాలకోడేరు:	80085 74467	కాళ్ల:	94401 04042
వీరవాసరం:	80085 74475		

ఉండి, న్యూస్‌టుడే: ? పెద్ద వంతెన కూడలి నుంచి బాలాజీరావుపేట వరకు జాతీయ రహదారిలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. - శ్రీలేఖ, ఉండి

✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - అప్పారావు, పంచాయతీ కార్యదర్శి

జువ్వలపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: ? జువ్వలపాలెం నుంచి కాళ్లకూరు వెళ్లే రహదారిలో చెత్త డంపింగ్ చేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. - సత్యనారాయణ

✔ ప్రాంతంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. - సునీల్‌రాజు, కార్యదర్శి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? రెస్టారెంట్లలో వేసిన చెత్తతో ఇబ్బంది పడుతున్నాం. సంచుల్లోని చెత్తను పందులు ఈడ్చుకెళ్తున్నాయి, కాకులు ఎత్తుకెళ్తున్నాయి. - సుబ్రహ్మణ్యం, ప్రైవేటు ఉద్యోగి

? రెండోపట్టణంలోని జలుసుమాండ్లో కూడళ్లలో చెత్త వేస్తున్నారు. ఎప్పటికప్పుడు తరలించాలి. - రాజేంద్ర, స్థానికుడు

✔ చెత్తను వెంటనే తరలించాలని సిబ్బందిని ఆదేశించాం. - ఎ.రాంబాబు, పురపాలక సహాయ కమిషనర్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? పట్టణంలో జంక్షన్ రైల్వే స్టేషన్, శ్రీనివాస కూడలి వెళ్లే ప్రాంతంలో ఉన్న కల్వర్టు వద్ద భారీ గుంతలు ఏర్పడి నిత్యం వాహనదారులు, రైల్వే స్టేషన్ వెళ్లే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. - కె.వెంకట్రావు, నివాసితుడు.

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వి.మణి, పురపాలక, ఏఈ

సాధనే ఆయుధం.. సత్తా చాటుతాం

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

వీరవాసరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, నెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటి జిల్లా జట్టుకు ఎంపికైన రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో నిరంతర సాధన చేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించి తాము చదువుతున్న ఉన్నత పాఠశాలలకు మంచి పేరు తీసుకువస్తామని చెబుతున్నారు.

చాలా కష్టపడ్డా..

బేస్‌బాల్ క్రీడలో నాకు పెద్దగా అనుభవం లేదు. మా వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు ప్రోత్సాహంతో పాఠశాలలో నిత్యం సాధన చేశా. పెదవేగిలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో సత్తాచాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యా. ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు పులివెందులలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్నా. - బంటు అవినాష్, అండలూరు

గుర్తింపు పొందుతా..

నా తల్లిదండ్రులు చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారికి నేను సహాయం చేస్తుంటా. దీంతో క్రీడల కోసం సమయం కేటాయించలేకపోతున్నా. ఇది గుర్తించిన నా తల్లిదండ్రులు నన్ను ప్రోత్సహించారు. సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యా. క్రీడాకారిణిగా మంచి గుర్తింపు తెచ్చుకుని ప్రభుత్వ కొలువు సాధిస్తా. - షేక్ షిలారి బీబీ, అండలూరు

పోలీసు శాఖలో చేరతా

ఇటీవల గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన నెట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో సత్తాచాటి 17 సంవత్సరాల విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యా. క్రీడల్లో రాణించి ఎప్పటికైనా పోలీసు శాఖలో కొలువు సాధించాలన్నదే నా లక్ష్యం. - కడలి దుర్గా గణేష్ పవన్, తోలేరు

రెండేళ్ల నుంచి ఆడుతున్నా..

నెట్‌బాల్ రెండేళ్ల నుంచి ఆడుతున్నా. గతంలో అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా స్థాయిలో ఆడిన అనుభవం నాకు ఉంది. ఎప్పటికైనా జాతీయ స్థాయి పోటీల్లో ఆడి నన్ను నేను నిరూపించుకుంటా. మా పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువస్తా. - వేండ్ర రమ్యశ్రీ, తోలేరు

భీమవరం సహాయ కమిషనర్‌గా రాంబాబు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం సహాయ కమిషనర్‌గా ఎ.రాంబాబు పూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. డిప్యుటేషన్‌పై గుంటూరు నుంచి వచ్చిన ఆయనకు గ్రేడ్-3 కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు ఇటీవల వెలువడ్డాయి. విధులను ఇక్కడే నిర్వహించేలా తాజాగా ఉత్తర్వులు వచ్చాయని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

నేడు వేంకన్న ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు గురువారం తెలిపారు.

ఉండి విద్యార్థి ఎమ్మెల్యేగా సత్య

విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా పెన్నాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని గుత్తుల సత్య ఎంపికైనట్లు ఎంఈవో హరి ఆనంద ప్రసాద్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న అమరావతిలో విద్యార్థులతో నిర్వహించే మాక్ అసెంబ్లీకి నియోజకవర్గానికి ఒకరిని చొప్పున ఎంపిక విధానంలో మాక్ ఎమ్మెల్యేగా సత్య ఎంపికయ్యారన్నారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన 12 మందికి గురువారం ఉండి ఉన్నత పాఠశాలలో తుది పోటీలు నిర్వహించగా సత్య ఎంపికయ్యారు. ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ, ప్రజా ప్రతినిధులు సత్యను అభినందించారు.

చదువుకోండి... సహకారం అందిస్తా

మాట్లాడుతున్న పాండురంగరాజు

ఆకివీడు, న్యూస్‌టుడే: చినకాపవరంలో సుమారు 70 ఏళ్ల క్రితం జడ్పీ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. దీని అభివృద్ధి, విద్యార్థుల వసతుల కల్పనకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, అయ్యప్ప ఇన్‌ఫాటెక్ (హైదరాబాద్) మేనేజింగ్ డైరెక్టర్ కొత్తపల్లి పాండురంగరాజు కృషి చేస్తున్నారు. రూ.20 లక్షలతో తరగతి గదులపై రేకులు, చుట్టూ ప్రహరీ గోడ ఎత్తు పెంచి నిర్మించారు. క్రీడా మైదానంలో మట్టి పూడికతో పాటు పలు క్రీడా ప్రాంగణాలను (కోర్టులు) ఏర్పాటు చేయించారు. గురువారం ఆయన పాఠశాలను సందర్శించి పూర్తయిన అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడారు. పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాటు స్థిర పడే వరకు వారి చదువుకయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని పాండురంగరాజు భరోసా ఇచ్చారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఆయన కుమారుడు నాగవెంకట రామకృష్ణంరాజు, వేగేశ్న వెంకట రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఛైర్మన్లు, కార్యదర్శులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గంలోని సహకార సంఘాల త్రిసభ్య కమిటీ ఛైర్మన్లు, కార్యదర్శులు గురువారం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. పౌర సరఫరాల శాఖ నుంచి సహకార సంఘాలకు రావాల్సిన ధాన్యం కొనుగోలు కమీషన్ బకాయిలు, గోనె సంచుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కోసం సహకార సంఘాలకు పౌర సరఫరాల శాఖ నుంచి అడ్వాన్సులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సహకార సంఘాల ఛైర్మన్లు వీరవల్లి శ్రీనివాసరావు, పుప్పాల బాలాజీ, తోట విజయ కుమార్, కొట్టు సురేష్, రాట్నాల సత్యనారాయణ, ఈవో లింగం శ్రీనివాసరావు, ఉద్యోగుల యూనియన్ నాయకుడు వివిఎస్.నందమూరి ఉన్నారు.

అవగాహన ప్రదర్శనలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ అధికారులు తదితరులు

అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత అని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా భీమవరం ప్రాంతీయ అధికారి ఎల్.వి.వి.ఆర్.కె.ఎం.ఎస్.మణ్యం తెలిపారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా అవినీతి నిరోధక అవగాహన ప్రదర్శనను భీమవరంలో గురువారం నిర్వహించారు. బ్యాంకు ప్రాంతీయ ఉప అధికారి వెంకన్నబాబు, విజిలెన్స్ అధికారి కె.గంగాధర్, యూనియన్ నాయకులు అమరేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖ ఉద్యోగుల రక్తదానం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: తపాలాశాఖ ప్రధాన కార్యాలయంలో రెడ్ క్రాస్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తపాలాశాఖ సీనియర్ సూపరింటెండెంట్ హరికృష్ణప్రసాద్, రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.కనకరాజు ప్రారంభించారు. పలువురు ఉద్యోగులు రక్తదానం చేసినట్లు నిర్వాహక ప్రతినిధులు జి.ఎం.మురళీకృష్ణారావు, మల్లేశ్వరరావు తెలిపారు.

వైభవంగా రథోత్సవం

స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ఆకివీడు, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా స్థానిక పిల్లల మర్రి అగ్రహారం వీధిలోని పార్వతీ సమేత వెంకట లింగేశ్వర స్వామి రథోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలకరించి విశేష పూజలు చేశారు. అనంతరం రథంపై ఊరేగించారు. తెదేపా మండల అధ్యక్షుడు రామవరప్రసాద్, పెద్దింట్లమ్మ ఆలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ గణపతి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

శ్రీనివాసుని సన్నిధిలో అఖండ దీపోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా హౌసింగ్‌బోర్డు కాలనీలోని పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గురువారం రాత్రి అఖండ కార్తిక దీపోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. దీపోత్సవాన్ని కమిటీ ప్రతినిధులు ప్రారంభించారు. ఆలయం నుంచి కాలనీ వీధుల్లో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. అధ్యక్షుడు కె.వెంకట్రాజు, కార్యదర్శి కె.బాలవెంకటరత్నం, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

14 నుంచి ధ్యాన శిక్షణ తరగతులు

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు వీరవాసరం సీతారామస్వామివారి ఆలయంలో శాకాహారం ప్రాముఖ్యత, ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ కార్యదర్శి కేవీడీ. ప్రసాద్ తెలిపారు. గురువారం రాయకుదురు యోగానంద పిరమిడ్‌లో ఇందుకు సంబంధించిన పోస్టరును జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు పెద్దివర్మ ఆవిష్కరించారు.

మమ్మల్నే ఆపుతావా అంటూ వాగ్వాదం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మాజీ కౌన్సిలర్, జనసేన నాయకుడు వానపల్లి సూర్యప్రకాశరావు గునుపూడి సోమేశ్వర జనార్దన స్వామి ఆలయ ఈవో డి.రామకృష్ణంరాజుతో వాగ్వాదానికి దిగిన ఘటన భీమవరంలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. వీఐపీల కోసం ప్రత్యేక లైను ఏర్పాటుచేశారు. ఒక్కసారిగా భక్తుల తాకిడి పెరగడంతో అదుపు చేసేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో స్వామి దర్శనం కోసం వచ్చిన సూర్యప్రకాశరావు తమవారితో కలిసి బారులు తీరిన క్యూలైన్ల ద్వారా కాకుండా నేరుగా ఆలయం లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా, భక్తులు అభ్యంతరం తెలుపుతూ ఆలయ ఈవోకు ఫిర్యాదు చేశారు. ఇది సమంజసం కాదంటూ ఈవో వారించగా మమ్మల్నే ఆపుతావా అంటూ సూర్యప్రకాశరావు ఆయనపై వాగ్వాదానికి దిగారని, తోపులాట జరిగిందని భక్తులు చెబుతున్నారు. విషయం స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు దగ్గరకు చేరడంతో గురువారం సర్దుబాటు చేశారు.

అక్రమ రిజిస్ట్రేషన్ల అభియోగాలపై ప్రత్యేక ఆడిట్

సమగ్ర నివేదిక కోరిన ఉన్నతాధికారులు

ఉండి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న ప్రత్యేక బృందం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయంటూ గత కొంతకాలంగా వస్తున్న అభియోగాలపై ప్రత్యేక ఆడిట్ జరిపి సమగ్ర నివేదిక అందించాలని ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని నియమించారని తెలుస్తోంది. అత్తిలి సబ్ రిజిస్ట్రార్ ఎంవీవీ సత్యనారాయణ, భీమవరం, ఆకివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సీనియర్ అసిస్టెంట్లు షేక్ ఆలీ, కిరణ్‌కుమార్‌లతో కూడిన ప్రత్యేక బృందానికి ఈ బాధ్యతలు అప్పగించారని సమాచారం. సీనియర్ అసిస్టెంట్లు షేక్ ఆలీ, కిరణ్‌కుమార్‌లు గురువారం ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ప్రత్యేక ఆడిట్‌ను ప్రారంభించారు. ఏలూరు జిల్లా కలిదిండి మండలం పడమటిపాలెం బర్రిలంక గరువునకు చెందిన కురెళ్ల రాజ్‌కుమార్ తన ఆధీనంలోని 9 సెంట్ల భూమిపై నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, ముగ్గురు అధికారుల సహకారంతో ఉండిలో అక్రమ సవరణ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ కొన్ని నెలల నుంచి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. డీఐజీ, డీఆర్‌లను కలిసి తనకు న్యాయం చేయాలని కోరుతూ విజ్ఞప్తిచేశానని రాజ్‌కుమార్ గురువారం మీడియాకు వివరించారు. కృష్ణా జిల్లా కృతివెన్ను మండలం చినగొల్లపాలేనికి చెందిన రంగబాబు అనే మరో బాధితుడు తమ ప్రాంతంలో వివిధ సర్వే నంబర్లలోని సుమారు 40 ఎకరాల భూమిని ఉండిలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసేందుకు కొందరు రాత్రిళ్లు ప్రయత్నిస్తున్నారంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈఅంశాలపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు వేడుకున్నామని రాజ్‌కుమార్, రంగబాబు విజ్ఞప్తి చేశారు.

అన్ని కోణాల్లో.. గతేడాది సెప్టెంబరు 28 నుంచి ఈఏడాది సెప్టెంబరు 11వ తేదీ వరకూ ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లపై అన్నికోణాల్లో ప్రత్యేక ఆడిట్ జరుగుతోందని చెబుతున్నారు. ఆడిట్ అధికారుల బృందం సమగ్ర నివేదికను నాలుగు రోజుల్లో ఉన్నతాధికారులకు అందించాల్సి ఉందని చెబుతున్నారు. గునుపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న తనకు ఉండి ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్‌గా ఉన్నతాధికారులు నియమించారని వీరవల్లి సురేశ్ తెలిపారు.

లారీ, కారు ఢీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: లారీ, కారు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన పాలకొల్లులో గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. యలమంచిలికి చెందిన ఎస్.కిరణ్‌కుమార్ కుటుంబసభ్యులు ఐదుగురితో కలిసి కారులో భీమవరం షాపింగ్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా.. పాలకొల్లు పట్టణంలోని లాకుల సమీపంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ వద్దకు వచ్చేసరికి మార్టేరు నుంచి నరసాపురం వైపు వెళ్తున్న లారీ, వీరి కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న కిరణ్‌కు గాయలయ్యాయి.

పాస్‌పోర్టు పోయినది

బొడ్డుల సురేష్ S/o. భూషణం డోర్‌నెం. 2-70, రామారావుగూడెం, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా., నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు U1858127 ది.10.10.2025 సం॥రం తేదిన రామారావుగూడెంలో జిరాక్స్ తీయించుకుని ఉండి వెళ్ళుచుండగా ఉండి ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ జారిపడి పోయినది. ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

బొడ్డుల సురేష్ S/o. భూషణం
సెల్ :99496 75371

సర్టిఫికేట్ పోయినది

ప॥గో॥ జిల్లా, భీమవరం మండలం, వెంప గ్రా॥, డోర్ నెం.2-166 కాపురస్తులు కలిదిండి వర్మ గారి కుమారుడు కలిదిండి రాజేంద్రవర్మ అను నేను పెదగరువు గీతాంజలి EM స్కూల్ నందు 2023-24 సం॥ SSC చదివియున్నాను. నా SSC Regd No.2410120479 అయి ఉన్నది. నేను 28-10-25 తేదిన మా ఇంటి నుండి ఒరిజినల్ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ కవరులో పెట్టుకొని మొగల్తూరు ఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో కవరు జారిపడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావునా నా యొక్క ఒరిజినల్ సెకండరీ స్కూల్ మార్క్స్ మెమో లభించిన యెడల పై అడ్రస్సులో ఇప్పించమనవి.

- కలిదిండి రాజేంద్రవర్మ

అందుబాటులో మందులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పశువులు చూలు కట్టేందుకు పశు వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉన్నాయని పశు గణాభివృద్ధి సంస్థ ఈవో సుధాకర్ తెలిపారు. గురువారం మోగల్లు పశువైద్యశాల ఆవరణలో గర్భకోశ పశువైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. నట్టల నివారణ చికిత్సలు, రక్త పరీక్షలు నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారిణి హేమ తెలిపారు. పశుసంవర్ధకశాఖ పథకాలపై జిల్లా పశు వైద్యాధికారి హుస్సేన్ అవగాహన కల్పించారు. సర్పంచి కృష్ణకుమారి, రైతుసంఘం అధ్యక్షుడు బాబు, పశు వైద్యాధికారిణి లలిత తదితరులు పాల్గొన్నారు.

చికిత్సకొచ్చి మృతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ప్రాంతీయ ఆసుపత్రికి ఈ నెల 3న చికిత్సకు వచ్చిన వ్యక్తి మృతి చెందినట్లు ఒకటోపట్టణ పోలీసులు తెలిపారు. సుమారు 30-35 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి ఛాతిలో నొప్పి వస్తుందని వచ్చాడని, వైద్యులు పరీక్ష చేసేలోపు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. అతని దగ్గర ఉన్న చరవాణి నంబర్లకు సమాచారం ఇచ్చినా ఫలితం లేదన్నారు. వివరాలు తెలిస్తే ఒకటోపట్టణ పోలీసులను సంప్రదించాలని సీఐ నాగరాజు కోరారు.

కారు దొంగిలించారని ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో కోర్టు ఆవరణలో ఉంచిన కారును గుర్తుతెలియని వారు దొంగిలించారని న్యాయవాది వి.మురళి ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. కోర్టు పక్కన ఉన్న గోడ దగ్గర ఉంచి సాయంత్రం వచ్చి చూసేసరికి కారు లేదన్నారు. గత ఏడాది జూన్ 20న దొంగిలించారన్నారు. అప్పట్నుంచి వెతికినా ఎలాంటి ఆచూకీ లేదన్నారు. గురువారం అందిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.వి.వి.ఎస్ కృష్ణాజీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటలొద్దు

విచారిస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ

కాళ్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటలాడొద్దని ఎంపీడీవో స్వాతి, ఎంఈవో శ్రీనివాసరావు, ఎంపీపీ శిరీషవిశ్వనాథ్ అన్నారు. 'కుళ్లిన గుడ్డుతో మధ్యాహ్న భోజనం వంట' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి గురువారం పాఠశాలలో విచారణ చేపట్టారు. తుపాను కారణంగా పాఠశాలకు సెలవు రావడంతో గుడ్లు ఉండటంతో మొదటి వారంలో ఏజెన్సీ నుంచి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి తీసుకోకుండా వెనక్కి పంపారు. సెకండ్ ఇన్‌ఛార్జి నిల్వ ఉంచిన గుడ్లు నిర్వాహకులకు ఇవ్వడంతో వాటిని ఉడకబెట్టేప్పుడు పాడైనట్లు ఎంఈవో తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలితో పాటు 18 మంది ఉపాధ్యాయులు, నిర్వాహకులు, ఏజెన్సీకి నోటీసులు అందజేశామన్నారు.

ముంపు నివారణకు ముందస్తు చర్యలు

డ్రెయిన్ల షట్టర్ల ఏర్పాటుకు నిధుల మంజూరు

ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానంగా డెల్టా, కొల్లేరు తీర ప్రాంత గ్రామాలకు భారీ వర్షాలు కురిసినప్పుడు పంట కాలువల్లో నీటిని డ్రెయిన్లలోకి మళ్లిస్తున్నారు. దీంతో ముంపు సమస్య ఉత్పన్నమవుతోంది. అధిక శాతం ఉప్పుటేరులో నీరు హెచ్చుదశలో ప్రవహిస్తుండటంతో.. ఇందులో కలిసే డ్రెయిన్ల షట్టర్లు పాడై నీరు ఎగదన్ని వరిచేలు, నివాసాలు ముంపునకు గురవుతోంటాయి. ఇటీవల వీటిని పరిశీలించిన కలెక్టర్ నాగరాణి షట్టర్ల ఏర్పాటుకు అంచనాలను పంపాలని అధికారులను ఆదేశించారు. దీంతో తొలి విడతలో పలు డ్రెయిన్ల షట్టర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఆకివీడు, కాళ్ల సెక్షన్ పరిధిలో ఉప్పుటేరులో కలిసే మూడు డ్రెయిన్లకు రూ.52 లక్షలు మంజూరయ్యాయని జేఈలు జయప్రకాశ్, ఫణిశంకర్ తెలిపారు. దీంతో ఏళ్ల సమస్య పరిష్కారానికి నిధుల మంజూరవడం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, కలెక్టర్ నాగరాణి కృషి ఫలితమేనని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆకివీడు సమతానగర్, మందపాడు, చెరుకుమిల్లి, అయిభీమవరం గ్రామాల పరిధిలోని డ్రెయిన్ల గేట్ల ఏర్పాటుకు వ్యయం అంచనాలు పంపిస్తామని జయప్రకాష్ చెప్పారు.

నాణ్యత లోపిస్తే చర్యలు

విద్యార్థులతో భోజనం చేస్తున్న శ్యామ్‌సుందర్

పాలకోడేరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని సమగ్ర శిక్షా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. గురువారం ఆయన పాలకోడేరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుడు మహేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో కృష్ణమోహన్ తదితరులు..

ఆకివీడు, న్యూస్‌టుడే: పాఠశాలలో విద్యార్థులు ఇష్టంగా తినేలా భోజనాలు రుచిగా వండి.. వడ్డించాలని కమిషనర్ కృష్ణమోహన్ ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. గురువారం ఆయన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయుడు నాయుడు ఉన్నారు.

వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు
స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాటస్ఫూర్తిని రగిలించిన గీతం..
వందేమాతరం నవంబర్ 7- 2025 నాటికి 150 సం॥లు పూర్తి చేసుకున్న
సందర్భంగా మనమంతా కలిసి దేశభక్తిని గర్వంగా చాటుదాం.. వందే మాతరం..
శ్రీ వాసవి శారద EM స్కూల్ & కాలేజి
ఆకివీడు, ప॥గో॥ జిల్లా

వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు
స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాటస్ఫూర్తిని రగిలించిన గీతం... వందేమాతరం
నవంబర్ 7 - 2025 నాటికి 150 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా
మనమంతా కలిసి దేశభక్తిని గర్వంగా చాటుదాం.. వందే మాతరం..
శ్రీ గాయత్రి జ్యోతిర్నిలయం - భీమవరం
వాస్తు, జాతకములు చెప్పబడును. యంత్రములు తయారు చేసి ఇవ్వగలము
సిద్ధాంతి: పూడి బ్రహ్మం, సెల్: 99089 16016, 91820 95855
స్వర్ణకార బజార్, రూపాంతర దేవాలయం ఎదురుగా- భీమవరం

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India
వార్షికోత్సవ శుభాకాంక్షలు
తటవర్తి వారి వీధి, భీమవరం శాఖ
80 YEARS
ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు విశిష్ట సేవలందిస్తూ.. 80 వసంతాలు పూర్తి చేసుకున్న శుభతరుణంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ శ్రీ చీకటి వివేక్ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ చీకటి వివేక్ గారు
చీఫ్ మేనేజర్
లోకేష్ ట్రేడర్స్
ప్రొ॥ ఇన్నమూరి శ్రీనివాసరావు
భీమవరం

यूनियन बैंक Union Bank of India
వార్షికోత్సవ శుభాకాంక్షలు
తటవర్తి వారి వీధి, భీమవరం శాఖ
80 Years
ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు విశిష్ట సేవలందిస్తూ 80 సం॥లు పూర్తి చేసుకున్న శుభతరుణంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ శ్రీ చీకటి వివేక్ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ చీకటి వివేక్ గారు
చీఫ్ మేనేజర్
N.ఉదయ్‌కుమార్‌రాజు
భీమవరం

यूनियन बैंक Union Bank of India
వార్షికోత్సవ శుభాకాంక్షలు
తటవర్తి వారి వీధి, భీమవరం శాఖ
80 Years
ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు విశిష్ట సేవలందిస్తూ నేడు 80 సం॥లు పూర్తి చేసుకున్న శుభతరుణంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ శ్రీ చీకటి వివేక్ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ చీకటి వివేక్ గారు
చీఫ్ మేనేజర్
శ్రీ రాధాకృష్ణ రైస్ మిల్స్, భీమవరం
కొత్త శ్రీనివాస్
సెక్రటరీ: ప॥గో॥జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్
కొత్త రాధాకృష్ణమూర్తి
మాజీ కోశాధికారి: ప॥గో॥జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నిత్యావసర సరకుల పంపిణీ

కొప్పర్రు: సరుకులు ఇస్తున్న కూటమి నాయకులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులకు కొప్పర్రు, దర్భరేవు తదితర గ్రామాల్లో గురువారం బియ్యం, నిత్యావసర సరకులను కూటమి నాయకులు పంపిణీ చేశారు. బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మేకల సతీశ్, బొమ్మిడి సునీల్, పోలిశెట్టి శ్రీనివాస్, మత్స్యకార సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మైల వసంతరావు, వాతాడి కనకరాజు, రావూరి సురేశ్, పిప్పళ్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

నరసాపురం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన చోదకులపై చర్యలు తప్పవని పట్టణ సీఐ బి.యాదగిరి హెచ్చరించారు. పట్టణంలో ప్రధాన కూడళ్లలో వాహన తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించని 17 మంది చోదకులకు రూ.17,745 అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. తనిఖీల్లో పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై వినతి

నరసాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు గురువారం ఆ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. అమరావతి సచివాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందించినట్లు పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న సూర్యావతి

పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మొగల్తూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ ఆండె సూర్యావతి సూచించారు. గురువారం నిర్వహించిన మండల పరిషత్తు సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. కేపీపాలెం సౌత్, పేరుపాలెం సౌత్‌లలోని బీచ్‌ల అభివృద్ధికి మండల పరిషత్తు నిధులు రూ.2 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల మృతి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు అయితం ధనలక్ష్మి, సెర్ప్ ఏపీఎం జి.ప్రభుదాసుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం ఆయా శాఖల వారీగా గ్రామాల్లో చేపట్టిన, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేశారు. సమావేశంలో ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి, తహసీల్దార్ కె.రాజకిశోర్, వైస్ ఎంపీపీ కవురు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కష్టాల ఖననమెప్పుడు?

శ్మశాన వాటికల్లో అంతులేని వేదన

పెనుగొండ గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: శ్మశానవాటికల్లో పరిస్థితులు దయనీయంగా మారాయి. అంత్యక్రియలు నిర్వహించేందుకు వచ్చే ప్రజలు చెప్పలేనన్ని ఇబ్బందులు పడుతున్నారు. అంత్యక్రియలు చేసే ప్రదేశంలో గ్రామంలో సేకరించిన చెత్తను వేయడంతో ఇక్కట్లు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. మట్టిలో ఖననం చేసే ప్రాంతంలో తుప్పలు, ముళ్ల పొదలు పెరిగిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడం కష్టంగా మారిందని పేర్కొంటున్నారు. చెట్లు, తుప్పలు పెరిగి.. పాత సమాధులు కూడా కనిపించకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పెనుగొండ ఉప ఎంపీడీవో సూర్యప్రకాశరావు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందన్నారు.

పెనుగొండ మండలం సిద్ధాంతం వశిష్ఠ గోదావరి కేదార్ ఘాట్‌లోని శ్మశాన వాటికను గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.5కోట్లతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పనులు కూడా ప్రారంభించారు. కానీ నేటికీ పునాదుల స్థాయిలోనే దర్శనమిస్తున్నాయి. ఫలితంగా వర్షాలు వస్తే.. దహన సంస్కారాలు, ఖననం చేసేందుకు బంధువులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పాటు గోదావరి గట్టున ఉన్న.. పైకప్పు లేని పరిస్థితి. కూర్చోవడానికి భవనం ఉన్నా.. అధ్వానంగా మారడంతో అందులోకి వెళ్లడానికి కుదరడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడకు పెనుగొండ మండలంతో కాకుండా ఇతర మండలాల నుంచి శవాలను తీసుకువస్తుంటారు. ఎన్నో గ్రామాలకు ఉపయోగపడే శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

అధ్వానంగా భవనం

పాలకొల్లు మండలం దగ్గులూరులోని శ్మశానవాటికలో గ్రామంలోని చెత్తను తీసుకొచ్చి.. పడేస్తున్నారు. చెత్తచెదారంతో అంత్యక్రియలకు ఇబ్బందికరంగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిలో ఖననం చేయడానికి గుంత తవ్వడానికి కూడా అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. వర్షాలు వస్తే.. నీరు నిలిచి.. కార్యక్రమాలు చేయడానికి కూడా నరకం అనుభవిస్తున్నామని బంధువులు చెబుతున్నారు. కనీసం శ్మశానంలోకి వెళ్లేందుకు దారి కూడా సరిగా ఉండటంలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఖననం చేయడానికి బంధువుల ఇబ్బందులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం: 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు: 80085 74510	పెనుగొండ: 80085 74469
పోడూరు: 90631 44741	పెనుమంట్ర: 91212 29087

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? ఐశ్వర్యనగర్‌లోని డ్రెయినేజీలో పూడిక తీయడంలేదు. మురుగు రహదారిపై నిలిచి దుర్వాసన, దోమల బెడద భరించలేకపోతున్నాం. **- బాజి, స్థానికుడు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని కూనపరెడ్డి వారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- ఎం.కోటేశ్వరరావు**

✔ చర్యలు తీసుకుంటాం. **- ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? వడలి పేరుపల్లవారి వీధిలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- నాగశ్రీను**

✔ చెత్తను తొలగింపజేస్తాం. **- శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

ఆచంట, న్యూస్‌టుడే: ? ఆచంట మండలం పెనుమంచిలి జార్జిపేటలో కచ్చా డ్రెయిన్ పూడిపోయింది. దుర్వాసన వస్తోంది. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- సాకా సన్నీ**

✔ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. గ్రామ కార్యదర్శికి ఆదేశాలిస్తాం. **- కె.బులిసూరన్న, ఉప ఎంపీడీవో**

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు గత కొంత కాలంగా వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి రూ.30 విలువైన నిత్యావసర సరకులను గురువారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. షేక్ ఖాసీంసాహెబ్, మానం బసవరాజు, జవ్వాజి కళ్యాణ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణానికి చెందిన డి.రాముకి ఇటీవల ఓ ప్రమాదంలో కాలు గాయమై జీవనోపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలిసిన వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆయనకు రూ.10 వేలు అందించారు. సదరు చెక్కును కన్వీనర్ పి.బుద్ధరాజు గురువారం ఇచ్చారు.

మమ్దానీ గెలుపుపై హర్షం

తణుకు, న్యూస్‌టుడే: న్యూయార్క్ మేయర్‌గా భారత సంతతికి చెందిన మమ్దానీ ఎన్నికవ్వడం సామ్యవాదం గెలుపని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. ఈ మేరకు గురువారం తణుకు కోర్టు ఆవరణలో న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థిక లోటులోనూ హామీల అమలు: పితాని

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం ఇలపర్రులో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల, ఇందిరమ్మ కాలనీల్లో విద్యుత్తు, మురుగు నీరు, డ్రెయిన్, రోడ్, కమ్యూనిటీ హాలు, ఇతర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పితాని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా.. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, సర్పంచి దండు పద్మావతి, సొసైటీ ఛైర్మన్ శేఖా సత్తిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇలపర్రు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. డంపింగ్ యార్డుల ఏర్పాటుకు మండలంలోని వెలగలేరు, సత్యవరం, నెగ్గిపూడి, మార్టేరు గ్రామాల్లో ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. సత్యవరం పెద్దచెరువు గట్టుపై రామాలయాన్ని పరిశీలించి స్థానిక పెద్దలతో మాట్లాడారు. ఆలయ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.

సిమెంట్ బస్తాల వితరణ

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక సిమెంట్ ట్రేడర్స్ అసోసియేషన్ నిర్మిస్తున్న భవన నిర్మాణానికి ధర్మారావు ఫౌండేషన్ తరఫున 100 సిమెంట్ బస్తాలను గురువారం అందించారు. గతంలో అసోసియేషన్ సభ్యులు మంత్రి నిమ్మల రామానాయుడికి చేసిన విజ్ఞప్తి మేరకు బస్తాలు అందించినట్లు సంస్థ సభ్యులు రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్ తెలిపారు.

గ్రేడ్-2 ఈవోగా ఉద్యోగోన్నతి

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని అమరేశ్వరస్వామి ఆలయ ఈవోగా పనిచేస్తున్న ఆర్.వీ.వీ.ఎస్. రామచంద్ర కుమార్ గ్రేడ్-2 ఈవోగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చినట్లు ఆయన తెలిపారు.

విరిసిన సృజన

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడానికే ప్రతిభ పాటవ పోటీలని ఉపాధ్యాయులు అన్నారు. 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీలను పాలకొల్లు ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ఎస్.ఎల్.అస్మిత(10వ తరగతి), డి.హేత్వికదేవి(9వ తరగతి), ఆర్.రేష్మసాయి(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు ఎన్.అయ్యప్పరాజు, ఉపాధ్యాయులు సిహెచ్.నాగసత్యలక్ష్మి, ఉమా కృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

● 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభ పాటవ పోటీలను పాలకొల్లు సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు జరిగాయి. అందులో బి.కీర్తన(8వ తరగతి), జి.వర్షిక(9వ తరగతి), బి.సుమ(10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు పి.ఎం.ఎల్సి, ఉపాధ్యాయులు జె.వీరమ్స్‌రాజు, జి.భారతి, ఎం.విజయకుమార్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బాబాకు పూజలు, అభిషేకాలు



నరసాపురంలో..

పెనుగొండ, నరసాపురం పట్టణం, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: వడలి శిర్డీ సాయి బాబా ఆలయంలో అర్చకుడు పి.రాంబాబు గురువారం ఉదయం బాబాకు పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. ● నరసాపురం పట్టణంలో స్వరాజ్య రామం వీధి, పార్కు రోడ్డు షిర్డీ సాయిబాబా ఆలయాల్లో, పాలకొల్లు మండలం దగ్గులూరు, లంకలకోడేరు సాయిబాబా ఆలయంలో క్షీరాభిషేకాలు, అర్చనలు, హోమాలు, పూజలు చేసి అలంకరణ చేశారు.

మట్టి శివలింగం ఊరేగింపు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు కెనాల్ రోడ్డులో ఉన్న కనక దుర్గమ్మ ఆలయం వద్ద కార్తిక మాసంలో పలువురు భక్తులు శివ దీక్ష తీసుకున్నారు. దీక్షలో భాగంగా గురువారం గురుస్వామి కర్రి పెద్దిరాజు ఆధ్వర్యంలో మట్టితో చేసిన శివలింగాన్ని పాలకొల్లు పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు చేసి గంగలో నిమర్జనం చేశారు.

నరసాపురం పట్టణం: నరసాపురం పట్టణంలోని కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర, కపిల మల్లేశ్వర, అమరేశ్వర, పార్వతి బసవేశ్వర, పార్వతి విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో రుద్రాభిషేకం నిర్వహించారు.

మురుగులో అడుగు.. రోగాల దరువు

పాలకొల్లు మండలం భగ్గేశ్వరం అంబేడ్కర్ కాలనీలో చిన్నపాటి వర్షం వచ్చినా.. రహదారులపై మురుగు పరుగులు పెడుతోంది. రోజుల తరబడి నిల్వ ఉండి.. స్థానికులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. మురుగు వెళ్లే మార్గం లేక అందులో నుంచే కాలనీ వాసులు రాకపోకలు సాగిస్తున్నారు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. తరచూ రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఉప ఎంపీడీవో మూర్తిబాబు మాట్లాడుతూ.. కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో పూడిక తీసే అవకాశం లేకుండా ఉందన్నారు. పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, పాలకొల్లు గ్రామీణ**

దారుణంగా.. దారులు

మండలంలోని పలు ప్రధాన రహదారులు చిన్న వర్షానికే ఛిద్రమవుతున్నాయి. గోతులు పడి వాహన చోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. మల్లవరం వంగలదిబ్బ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి, కొప్పర్రు-మంగలగుంటపాలెం ప్రధాన మార్గంతో పాటు సీతారాంపురం నార్త్-రాజుగారితోట ప్రధాన రహదారి గోతులతో దర్శనమిస్తున్నాయి. వీటితో పాటు సరిపల్లి గ్రామ పరిధిలోని చినమామిడిపల్లి పంట కాలువ గట్టు రహదారి పొడవునా గోతులు పడ్డాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వైవీఆర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. **- న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

రహదారికి మరమ్మతులు

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు నుంచి జగన్నాథపురం వరకు గల రహదారి సుమారు రూ.23 కోట్లతో విస్తరణ పనులు చేసి అభివృద్ధి పరిచారు. రహదారి విస్తరణలో భాగంగా కొన్ని చోట్ల దిగిపోయింది. దిగిపోయిన ప్రాంతంలో గుంతలు పడ్డాయి. అకాల వర్షాల కారణంగా గుంతలు పెద్దవి కావడంతో గురువారం వాటిని పూడ్చారు. కవిటం సెంటరులోనూ.. పలు చోట్ల పడిన గుంతలకు మరమ్మతులు చేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

జిన్నూరు: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఫాజిల్

పెనుగొండ గ్రామీణ, పోడూరు, న్యూస్‌టుడే: సిద్ధాంతం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని తహసీల్దారు జి.అనితకుమారి పరిశీలించారు. భోజన నాణ్యత, వంటగది శుభ్రత, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, లేదా అని తెలుసుకున్నారు.

● విద్యార్థులకు భోజనాలు సిద్ధం చేసే వంట నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని తహసీల్దార్ ఎస్ఎం ఫాజిల్ కోరారు. జిన్నూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు.

మొగల్తూరు, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లిలోని బండిముత్యాలమ్మ, పేరుపాలెం కొమ్మూరి సతీష్ మెమోరియల్, కేపీపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలను ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి, తహసీల్దారు కె.రాజకిశోర్, ఆర్ఐ ముచ్చర్ల నిరంజనకృష్ణ సందర్శించి మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. నరసాపురం పట్టణంలోని లెనిన్ పురపాలక పాఠశాలను తహసీల్దారు ఐవీవీ సత్యనారాయణ సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

పెనుగొండ, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి మెరుగ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి తెలిపారు. వడలి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు.

లారీ, కారు ఢీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: లారీ, కారు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన పాలకొల్లులో గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. యలమంచిలికి చెందిన ఎస్.కిరణ్‌కుమార్ కుటుంబసభ్యులు ఐదుగురితో కలిసి కారులో భీమవరం షాపింగ్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా.. పాలకొల్లు పట్టణంలోని లాకుల సమీపంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ వద్దకు వచ్చేసరికి మార్టేరు నుంచి నరసాపురం వైపు వెళ్తున్న లారీ, వీరి కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న కిరణ్‌కు గాయలయ్యాయి. స్థానికులు వెంటనే కారులోని మహిళలు, పిల్లలను బయటకు తీసి, గాయపడిన కిరణ్‌ను పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నాలుగేళ్లుగా బంకుకొడుతున్నారు!

గోడ నిర్మించి.. వదిలేసి..

వేసిన శంకుస్థాపన రాయి, వెనుక కనిపిస్తున్న గోడ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మృత్యుంజయ సహకార పరపతి సంఘం పలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దీని పరిధిలో ఆచంట-మార్టేరు రోడ్డు పక్కన రూ.కోట్ల విలువైన సొంత రైసు మిల్లు, విశాలమైన స్థలాలున్నాయి. 2019లో సంఘం ఆధ్వర్యంలో అప్పటి వైకాపా ప్రభుత్వం ఐవోసీఎల్ పెట్రోల్ బంక్ మంజూరు చేసింది. 2021లో శంకుస్థాపన చేశారు. రూ.18 లక్షలతో బంక్‌కు అవసరమైన గోడ సైతం నిర్మించారు. కానీ నేటికీ బంక్ ఏర్పాటు కాలేదు. ఖర్చు చేసిన సొమ్ముకు ఉపయోగం లేకుండా పోయింది.

అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు.. ఆచంటలో బంక్ కోసం గత వైకాపా ప్రభుత్వం సమయంలో అవకతవకలు జరిగాయని, పెట్రోల్ బంక్ నిర్మించకుండా సొమ్ము వృథా చేశారని సర్వసభ్య సమావేశంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. అధికారులకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. సొసైటీ పరిధిలో నాలుగు గ్రామాలకు చెందిన 2753 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఇక్కడ గతంలో కన్స్యూమర్ బంక్ మంజూరయింది. అప్పటి ప్రభుత్వం రిటైల్ బంక్ మార్చే ప్రయత్నం సఫలం కాలేదని చెబుతున్నారు. బంక్ మార్పు అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సొసైటీ త్రిసభ్య కమిటీ ఆచంటకు మంజూరైన బంక్‌ను రిటైల్‌గా మార్చాలని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ దృష్టికి తీసుకుని వెళ్లారు. తాజాగా స్థానికులు సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు సైతం వినతిపత్రం పంపించారు. తక్షణమే బంక్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై సొసైటీ కార్యదర్శి వి.విష్ణుమూర్తి మాట్లాడుతూ.. ఈ అంశం అధికారుల దృష్టిలో ఉందన్నారు.

మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ అధికారి ఎస్.కొండరావు తెలిపారు. మండల పరిధిలోని మాధవరం మాజీ సైనికుల జీవన ధ్రువీకరణ పత్రాలను సేకరించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. దండగర్ర, మోదుగగుంట, అప్పారావుపేట, కంసాలిపాలెం తదితర గ్రామాల మాజీ సైనికులు పాల్గొన్నారు. సైనికులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వీరయ్య, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు సుందరరావు, కార్యదర్శి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఇంటికో పారిశ్రామికవేత్త రావాలి

పాలకొల్లు: మాట్లాడుతున్న లోక్‌మాన్‌బాబు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఇంటికో పారిశ్రామికవేత్త సిద్ధం కావాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి లోక్‌మాన్‌బాబు అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో మంచి పారిశ్రామిక వేత్తలు కావడం ఎలా అనేదానిపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు తగిన నైపుణ్యాలు సంపాదించుకుని భవిష్యత్తులో వ్యాపారవేత్తలు కావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్, కె.మహాలక్ష్మి, ఎ.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంస్థల ద్వారా శిక్షణ పొందిన మహిళలు, యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.లోకమాన్, ఆచంట ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ ఐవీ.సత్యనారాయణరాజు సూచించారు. గురువారం ఐటీఐలో ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడారు. ట్రైనర్ వి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

యోగా పోటీల్లో సత్తా

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పాలకొల్లుకు చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు గురువారం తెలిపారు. ఇటీవల పూళ్ల జడ్పీ పాఠశాలలో జరిగిన పోటీల్లో అండర్-14 విభాగంలో శృతిక (8వ తరగతి), షణ్ముక ప్రియ (8వ), అండర్-17 విభాగంలో ఎన్.నిఖిల్ కుమార్ (8వ), కె.చేతన హర్ష పాల్గొని ప్రతిభ చాటి.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

ప్రతిభ కనబరిచిన వారితో గురువులు

రాష్ట్రస్థాయికి ఎంపిక

మొగల్తూరు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జంగారెడ్డిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో 17 ఏళ్ల లోపు విభాగంలో నిర్వహించిన రగ్బీ క్రీడా పోటీల్లో పాల్గొన్న కేపీపాలెం జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు బి.నాగేంద్ర, జి.డేనియల్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులు, పీడీ గుత్తుల జయకుమార్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిర, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ ఛైర్మన్ బొక్కా ఇందిర అభినందించారు.

కొంతేరు విద్యార్థి ప్రతిభ

యలమంచిలి, న్యూస్‌టుడే: కొంతేరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పెదపూడి అరుణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీలకు ఎంపికయ్యాడు. పెదవేగిలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో బాలుర విభాగంలో ఉమ్మడి పశ్చిమ నుంచి అరుణ్ మొదటి స్థానంలో నిలవడంతో ఈ అవకాశం దక్కిందని వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు తెలిపారు. ఈ నెల 22 నుంచి పల్నాడు జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అరుణ్ సాధన చేస్తున్నాడన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

సంపద తయారీ కేంద్రం పరిశీలన

సిబ్బందితో మాట్లాడుతున్న హరి ప్రసాద్

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం తేతలి గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని గురువారం జిల్లా పరిషత్తు సీఈవో హరి ప్రసాద్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందించేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏ విధంగా చెత్త సేకరిస్తున్నారని పారిశుద్ధ్య కార్మికులను ప్రశ్నించారు.

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై తనిఖీలు

ఇరగవరం: నాణ్యత పరిశీలిస్తున్న నాగ రాజారావు

ఇరగవరం, తణుకు గ్రామీణం, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరగవరం మండల ప్రత్యేక అధికారి వీవీ నాగ రాజారావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు గురువారం ఆరు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. రుచి, నాణ్యత, ఇతర సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇరగవరం ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అధికారి నాగరాజారావు, రేలంగి ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ ఎం.సుందరరాజు, ఇరగవరం ప్రాథమిక పాఠశాలల్లో ఇన్‌ఛార్జి ఎంపీడీవో రంగమ్మరెడ్డి తనిఖీలు చేశారు. ఈవోపీఆర్డీ పీవీ నరసింహమూర్తి కంతేరు ఉన్నత పాఠశాలలో, ఎంఈవో -1 ఎస్ శ్రీనివాసరావు గోటేరు, ఎంఈవో-2 జీబీవీ ప్రసాదరావు రేలంగి రెగ్యులర్ పాఠశాలల్లో పరిశీలించారు. ● తణుకు మండలం దువ్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తణుకు ఎంపీడీవో ఆర్ లోహిత్ సాగర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కొమరవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల పరిపాలన అధికారి వి.కృష్ణ చంద్రరావు పరిశీలించారు. ● అత్తిలి మండలం కొమ్మర జడ్పీ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో శామ్యూల్ ఆకస్మిక తనిఖీ చేశారు.

భాజపా బలోపేతానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవి

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: మండలంలో భాజపా బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాలను అనుసరించి గృహసంపర్క కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

అడిగితే చూద్దాం.. అప్పటి వరకు తోడేద్దాం

అక్రమ మోటార్లతో తాగునీటికి ఇక్కట్లు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

తణుకు పురపాలక సంఘం సరఫరా చేసే తాగునీరు శివారు ప్రాంతాలకు చేరకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. కొందరు కుళాయిలకు అక్రమంగా మోటార్లను అమర్చుకుని తాగునీటి అవసరాలతోపాటు ఇతర పనులకు వినియోగిస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పైడిపర్రు, వీకర్స్ కాలనీ, ఎన్జీవోల కాలనీ, ఇరగవరం, అర్జరం పుంతరోడ్డు తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఉంది. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

ఇదీ పరిస్థితి

పురపాలక సంఘ నిబంధనల ప్రకారం వ్యక్తిగత కుళాయి కనెక్షన్ కలిగినవారు కుళాయి ద్వారా వచ్చిన నీటిని సంపులోకి తరలించి తర్వాత విద్యుత్తు మోటారు ద్వారా ట్యాంకులోకి తోడుకోవాలి. ఇలా చేస్తే అందరికీ సమానంగా నీటి సరఫరా అవుతుంది. కానీ ఈ పరిస్థితి తణుకు నియోజకవర్గంలో ఎక్కడా కనిపించడం లేదు. హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తదితర వాటిని నిర్వహించే వ్యాపారులు నీటిని ఇష్టారీతిలో తమ హక్కుగా తోడేస్తున్నారు. తణుకు పట్టణంలో సుమారు 5,550 వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు ఉండగా.. దాదాపు సగం మందికి పైగా మోటార్లను వినియోగిస్తున్నారు. సుమారు 230 పబ్లిక్ కుళాయిలపై వేల మంది ఆధారపడి ఉన్నారు. వీరిలో అనేక మంది నీటి సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌ను సంప్రదించగా.. తనిఖీలు నిర్వహించి కుళాయిలకు అక్రమంగా అమర్చిన మోటార్లను తొలగిస్తామని తెలిపారు.

కుళాయి పైపునకు మోటారు అమర్చారు ఇలా..

ప్రైవేటు ప్లాంట్లను ఆశ్రయిస్తున్నాం

పట్టణంలో అనేక మంది కుళాయిలకు విద్యుత్తు మోటార్లు అమర్చుకోవడం వల్ల తాగు నీరు సక్రమంగా అందడం లేదు. గత్యంతరం లేక ప్రైవేటు వాటర్ ప్లాంట్ల నుంచి నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. **-సత్య వరలక్ష్మి, పైడిపర్రు**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీలో కుక్కల సంచారంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. **-నాగరాజు, స్థానికుడు**

✔ శునకాలకు కు.ని. శస్త్ర చికిత్స చేయించాం. క్రమంగా వృద్ధి నియంత్రణ జరుగుతుంది. **-ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? లక్ష్మీనారాయణ సినిమా హాలు పక్కన రోడ్డులో చెత్త రహదారిపైకి వస్తోంది. **-రమణ, స్థానికుడు**

✔ చర్యలు చేపడతాం. **-సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

తణుకు, న్యూస్‌టుడే: ? బ్యాంక్ కాలనీలోని డ్రెయినేజీలో మురుగు పారక దుర్వాసన వస్తోంది. **-రాజు, స్థానికుడు**

✔ మురుగు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. **-శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? తేతలి నుంచి కొండాయపాలెం వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. **-పవిత్ర, స్థానికురాలు**

✔ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. **-సత్యరుషి, ఏఈ**

నూరుశాతం పన్నులు వసూళ్లు చేయండి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: నూరు శాతం పన్నులు వసూలు చేయాలని తాడేపల్లిగూడెం డీఎల్‌డీవో మధుసూదన్ గ్రామకార్యదర్శులకు సూచించారు. గురువారం తణుకు మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. పన్నుల వసూళ్లు, ప్రభుత్వ సర్వేలపై తగు సూచనలు చేశారు.

రేపు సఖి సురక్ష వైద్య శిబిరం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు రోటరీ క్లబ్‌లో ఈ నెల 8న సఖి సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో గుండె, దీర్ఘకాలిక, మానసిక వ్యాధులతో పాటు క్యాన్సర్ పరీక్షలు ఆధునిక యంత్రాల సాయంతో పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. 35 ఏళ్లు నిండిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు శంకుస్థాపన

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగిలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సూర్యనారాయణ గురువారం తెలిపారు.

వైద్య ఖర్చులకు సాయం

నగదు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆరో వార్డుకు చెందిన దాసరి నాగేశ్వరరావుకు మధుమేహ వ్యాధి కారణంగా కాలు తొలగించారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో ఆదుకోవాలని జనసేన నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్‌ను కోరారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో పాటు పైబోయిన వెంకటరామయ్య, మద్దాల నరసింహారావుతో కలిసి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న ఏడుకొండలు

తణుకు, న్యూస్‌టుడే: స్కిల్‌హబ్ ద్వారా ఇచ్చే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.ఏడుకొండలు పేర్కొన్నారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐఎంఎస్ఎంఈ) ఆధ్వర్యంలో 'మంచి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలుగా ఎలా తయారు కావాలి' అనే అంశంపై అవగాహన కార్యక్రమంతో పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో లభించే అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సాధించాలన్నారు. స్కిల్ హబ్ ఇన్‌ఛార్జి కె.నాగభూషణ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నీషియన్ కోర్సు శిక్షణ పొందే విద్యార్థులు తమ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.కిశోర్ రెడ్డి, ఎన్.అంజనేయులు, బి.విజయకుమార్, జె.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మమ్దానీ గెలుపుపై హర్షం

తణుకు, న్యూస్‌టుడే: న్యూయార్క్ మేయర్‌గా భారత సంతతికి చెందిన మమ్దానీ ఎన్నికవ్వడం సామ్యవాదం గెలుపని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. ఈ మేరకు గురువారం తణుకు కోర్టు ఆవరణలో న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి.అంబేడ్కర్, చింతపల్లి నాగేశ్వరరావు, డి.భాస్కరరావు, ముప్పిడి సుబ్బయ్య, షేక్ బాజీ, గూడూరి సూర్యనారాయణ, డి.అప్పారావు, పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లకు అనుమతులు పొందండి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీ పరిధిలోని నాన్ లేఅవుట్లలో ఖాళీ స్థలాలు కలిగినవారు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్)లో వచ్చే ఏడాది జనవరి 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని అత్తిలి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి జి.భాస్కర్ తెలిపారు. అనుమతులు పొందిన లేఅవుట్లలో మాత్రమే విద్యుత్తు, కుళాయి కనెక్షన్లు, ఇంటి నిర్మాణ పనులకు అనుమతులు ఇస్తామని చెప్పారు.

నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న గిరిధర్‌కుమార్

తణుకు, న్యూస్‌టుడే: 'ఆర్టీసీ బస్సు రక్షణ తుస్సు' ప్రధమ చికిత్స కిట్లు మందులుండే ఒట్టి శీర్షికతో బుధ, గురువారాల్లో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిధర్‌కుమార్ స్పందించారు. సాంకేతిక సమస్యలతో బస్సుల్లో సమస్యలు తలెత్తకుండా పక్కాగా నిర్వహణ చేపట్టాలని, ఏదైనా సమస్య ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్వహణ లోపంగా ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిపోలోని 70 బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఘనంగా అన్న సమారాధన

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని జగన్నాథపురంలోని సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొత్తూరు, నవాబ్‌పాలెం, ఆరుగొలను, మారంపల్లి, జగన్నాథపురం తదితర గ్రామాల ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

తాడేపల్లిగూడెం టూటౌన్: మండల పరిధిలోని దండగర్రలో అనంత పద్మనాభ స్వామి ఆలయంలో కార్తీకమాస సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచి పిల్లా రాంబాబు తెలిపారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు వృద్ధులపై దయ కలిగి ఉండాలని తాడేపల్లిగూడెం తెదేపా పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు అన్నారు. తన తల్లి జ్ఞాపకార్థం పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు.

సహస్ర దీపాలంకరణ

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: స్థానిక శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తాడేపల్లిగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల వికాస తరంగిణి కో ఆర్డినేటర్ కె.కుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ దూసనపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ.. విస్మరణ

గణపవరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. దుకాణాలు రహదారిపైకి చొచ్చుకురావడం, వ్యాపార సముదాయాల ముందు వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పోలీసులు విస్మరించడంతో.. వాహనదారులు నరకం చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

గాడిలో పడితే ప్రమాదమే

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం కొమరవరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లేదారిలో సీసీ రహదారి బీటలువారి ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ దారిలో పంట బోదె ఉండటంతో సైకిళ్లు గాడిలో పడి అందులో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి చిష్టి తెలిపారు.

బీటలు వారిన సీసీ రహదారి

ఎండైనా.. వానైనా.. అక్కడే

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలోని పలు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సైకిళ్లకు రక్షణ కరవైంది. నీడ లేక ఎండకు ఎండి, వానకు తడిసి పాడవుతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సైకిళ్లపైనే రాకపోకలు సాగిస్తుంటారు. కానీ సైకిళ్లు ఉంచడానికి పాఠశాలల్లో షెడ్లు లేకపోవడంతో ఎండ వేడికి గాలి తగ్గిపోవడం, పంక్చర్లు పడుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. వాటికి మరమ్మతులు చేయించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

మండలాల వారీగా వివరాలు..

	పాఠశాలలు	విద్యార్థులు
అత్తిలి	10	1950
ఇరగవరం	7	3503
తణుకు రూరల్	7	1732
తణుకు అర్బన్	4	1725

షెడ్లు లేకపోవడంతో..

అత్తిలి మండలంలో అత్తిలి జడ్పీబాలికోన్నత, మంచిలి, కంచుమర్రు, ఆరవల్లి, బల్లిపాడు కొమ్మర ఉన్నత పాఠశాలల్లో సైకిల్ షెడ్లు లేకపోవడంతో కొన్ని చోట్ల శిథిలం కావడంతో విద్యార్థుల సైకిళ్లు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అత్తిలి బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో సైకిళ్లు

తణుకు నియోజకవర్గంలో..

అత్తిలి, ఇరగవరం, తణుకు మండలాల్లో మొత్తం 28 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 8,900 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయా పాఠశాలలకు వెళ్లేందుకు ఆటో లేదా బస్సు సౌకర్యం లేకపోవడంతో సమీప గ్రామాలైన ఉరదాళ్లపాలెం, గుమ్మంపాడు, పాలూరు, స్కిన్నెరపురం, పాలి గ్రామాల నుంచి విద్యార్థులు సైకిళ్లపై ఉన్నత పాఠశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు. కొన్నింటిలో షెడ్లు ఉన్నా సైకిళ్ల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందని తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

బహుమతి అందిస్తున్న సభ్యులు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భారతీయ పర్యావరణ పరిరక్షణ సంఘం కార్యదర్శి చిక్కాల రామకృష్ణ అన్నారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. గుండెపోటుతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి మనం ఏవిధంగా సహాయం చేయాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి సాహిత్య కార్యక్రమాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరితనం భరించలేక..

పురుగు మందు తాగి యువకుడి ఆత్మహత్య

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఒంటరి తనం భరించలేక ఓ యువకుడు పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై డి.రవికుమార్ వివరాల ప్రకారం తాడేపల్లిగూడేనికి చెందిన దువ్వాపు జయరామ్(23) తల్లిదండ్రులు గతంలో మృతి చెందారు. దీంతో కొంతకాలంగా సోదరితో కలిసి ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. తణుకులోని ఓ ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నారు. నెల కిందట సోదరికి వివాహం చేశారు. ఒంటరితనాన్ని భరించలేక మనస్తాపానికి గురై గురువారం పురుగుల మందు తాగి, తాడేపల్లిగూడెంలో ఉంటున్న చిన్నాన్నకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు. మృతుడి మేనమామ నందమూరు బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కాలువలో కోర్టు ఉద్యోగి మృతదేహం

ఉండ్రాజవరం, పెరవలి : పెరవలి మండలం కాకరపర్రు కాలువలో కోర్టు ఉద్యోగి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై డి.రవికుమార్ గురువారం తెలిపారు. వివరాల ప్రకారం పాలంగికి చెందిన ఇళ్ల రమావెంకటరాంబాబు(46) తణుకు కోర్టులో ఉద్యోగం చేస్తున్నారు. ఆయన కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో సెలవులో ఉన్నారు. ఆయన మృతదేహాన్ని గురువారం కాకరపర్రు కాలువలో గుర్తించారు. అనారోగ్య కారణంగా కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి

పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ అధికారి ఎస్.కొండరావు తెలిపారు. మండల పరిధిలోని మాధవరం మాజీ సైనికుల జీవన ధ్రువీకరణ పత్రాలను సేకరించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. దండగర్ర, మోదుగగుంట, అప్పారావుపేట, కంసాలిపాలెం తదితర గ్రామాల మాజీ సైనికులు పాల్గొన్నారు. సైనికులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొల్లం వీరయ్య, గౌరవ అధ్యక్షులు ప్రత్తి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు జి.సుందరరావు, కార్యదర్శి కలగాని ప్రభాకరరావు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మండలంలోని పెదతాడేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని లాల్‌బీబీ గురువారం తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్‌గేమ్స్‌లో అండర్-17, 14 పోటీల్లో డిస్కస్ త్రోలో బొల్లం శైలజ ద్వితీయ, పల్లంట్ల మేరీ ప్రథమ, కొమ్మర రిషి మొదటి స్థానంలో నిలిచారని వివరించారు. వీరంతా నవంబరు 8, 9 తేదీల్లో శ్రీకాకుళంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు అనుచూరి నాగార్జునరావుని ప్రత్యేకంగా అభినందించారు.

ఇంటికో పారిశ్రామికవేత్త రావాలి

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఇంటికో పారిశ్రామికవేత్త సిద్ధం కావాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి లోకమాన్‌బాబు అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో మంచి పారిశ్రామిక వేత్తలు కావడం ఎలా అనేదానిపై అవగాహన కల్పించారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత

నార సంచులను అందజేస్తున్న బాజ్జీ

కొమ్ముగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాజ్జీ అన్నారు. మండలంలోని కొమ్ముగూడెంలో శశి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహిస్తున్న వృక్షారోహణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటి, పర్యావరణ రహిత ప్లాస్టిక్ వాడకంలో భాగంగా స్థానికులకు నార సంచులను అందించారు. అనంతరం సర్పంచి తాడేపల్లి బేబీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి షేక్ సల్మాన్ బాషా, తెదేపా మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No. 94/2016 in O.S.No. 303/2010

DHR: కొవ్వూరి కృపా వెంకటలక్ష్మి, W/o. రామకృష్ణ

And

JDR: జవ్వాది స్వామినాయుడు, S/o. వెంకట్రావు

వేలం ప్రకటన

పై నెంబరు EP గ్రంథములో JDRకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల ఈ దిగువ చూపబడిన షెడ్యూల్ దాఖల ఆస్తిన్ని పై నెంబరు EP బాకీ వసూలు చేయు నిమిత్తంన్నూ మరియు JDR వద్ద నుండి షెడ్యూల్ దాఖల ఆస్తిపై గల తనఖా బాకీ వసూలు నిమిత్తం దాఖల కాబడిన EP No. 86/2017 in O.S.No. 314/2010 తాలూకు బాకీ వసూలు నిమిత్తం ది. 27-11-2025 తేదీన ఉ. 11 గం.లకు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుట కొరకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కనుక ఆసక్తి కలవారు శ్రీ కోర్టు వారు విధించే వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొని పాడుకొనవచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

వేలం వేయబడు షెడ్యూల్ ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిష్టర్, అత్తిలి సబ్-డి, అత్తిలి గ్రామ పంచాయతీ తాలూకు రి.స.నెం. 778/1రులో డోరు నెం. 15-53 సమీప డోర్ నెంబరుకు గల చ.గ. 224.5 ఖాళీ స్థలమునకు హద్దులు:
తూర్పు: అడ్డగర్ల తాతారావు గారి గోడ 36'-00", **పడమర:** పంచాయతీ రోడ్ 36'-00",
దక్షిణం: పంచాయతీ రోడ్ 56'-00", **ఉత్తరం:** బండి పురుషోత్తం గారి స్థలం 57'-00",
ఈ హద్దుల మధ్య చ.గ. 224.5 స్థలము.

డిక్రీ హోల్డర్ అంచనా: రూ. 10,00,000/-, JDR విలువ: ఇచ్చి యుండలేదు.

అమీనా విలువ: రూ. 2,50,000/-, MVC ప్రకారం అంచనా: రూ. 15,96,000/-

Note: వేలం షెడ్యూల్ దాఖల ఆస్తిపై JDR / జవ్వాది స్వామినాయుడు గారు, తాటిపాక రాజేశ్వరరావు / DHR, అత్తిలి వారికి ది. 22-12-2004 సం. తేదీన రిజిష్టర్ అస్వాధీనపు తనఖా పెట్టి రూ. 75,000/- తీసుకొనియున్నారు. సదరు తనఖా దస్తావేజున్నూ బట్టి సదరు తాటిపాక రాజేశ్వరరావు గారు జవ్వాది స్వామినాయుడు గారు / JDR పై OS No. 314/2010 నెంబరున పై కోర్టులో దావా చేసి డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీని అనుసరించి సదరు డిక్రీ హోల్డర్ తాటిపాక రాజేశ్వరరావు గారు EP No. 86/2017 నెంబరున దాఖలుచేసియున్నారు. సదరు EP ప్రకారము డిక్రీ బాకీ ఖర్చులు క్రింద రూ. 3,11,155/- మరియు దరిమిలా అసలు రూ. 75,000/-లపై ది. 20-10-2017 నుండి 6% వడ్డీతో వసూలు కావలసి ఉన్నది. పై షెడ్యూల్ దాఖల ఆస్తి సదరు EP No. 86/2017 నెంబరు దాఖల బాకీ వసూలు నిమిత్తం కూడా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వేలం వేయబడుచున్నది.

తణుకు
ది. 06-11-2025

సం/- **M.బాలాజీరావు,** B.A., B.L.
DHR తరపు అడ్వకేటు, తణుకు

రాష్ట్రస్థాయికి ఎంపిక

మొగల్తూరు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జంగారెడ్డిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో 17 ఏళ్ల లోపు విభాగంలో నిర్వహించిన రగ్బీ క్రీడా పోటీల్లో పాల్గొన్న కేపీపాలెం జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు బి.నాగేంద్ర, జి.డేనియల్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులు, పీడీ గుత్తుల జయకుమార్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిర, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ ఛైర్మన్ బొక్కా ఇందిర అభినందించారు.

వర్షాల వేళ.. పంట రక్షణ ఇలా

తణుకు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం తణుకు నియోజకవర్గంలో వరి రైతులను కుదిపేసింది. పంటలు నేలమట్టం కాగా, మిగిలిన చోట్ల పంటల్లో వ్యాధులు, పురుగుల ఉద్ధృతి పెరిగింది. ఈ పరిస్థితుల్లో రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు సస్యరక్షణ చర్యల్లో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు రైతులకు పలు సూచనలు చేస్తున్నారు.

తెగుళ్లు, దోమల వ్యాప్తి

ప్రస్తుతం అధికశాతం పంట పాలుపోసుకుని గింజ తయారు దశలో ఉంది. తుపాను కారణంగా నేలకొరిగిన పంటపొలాల్లో గింజలు నేలను తాకి శిలీంద్రాల పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. మొక్క బలహీనపడి తెగుళ్లు, పురుగులు ఆశించడానికి ఆస్కారం ఉంటుంది. ఈ కారణంగా కింద కాండం కుళ్లిపోయి దిగుబడిపై ప్రభావం చూపుతుంది. సాధారణంగా ఉన్న పొలాలకు సైతం వర్షాల కారణంగా మానుపండు తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. వీటన్నిటి నుంచి రక్షించుకునేందుకు పొలంలో నీటిని బయటకు మళ్లించి ప్రోపికొనజోల్ మందును పిచికారీ చేస్తే కొంత మేర ఉపశమనం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

డ్రోన్‌తో పిచికారీ మేలు

ప్రస్తుతం పంట తయారీ దశలో ఉండటంతో పొలంలోకి రైతులు దిగితే నష్టం వాటిల్లుతుంది. ఈ పరిస్థితుల్లో వ్యవసాయాధికారుల సూచనలతో రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. డ్రోన్‌ను వినియోగిస్తే నూరుశాతం మందు పిచికారీ అవుతుంది. ఎకరం విస్తీర్ణం 5 నుంచి 7 నిమిషాల్లో పూర్తి చేయడంతో పాటు రూ.350 మాత్రమే ఖర్చు అవుతుండటంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు.

3,321 ఎకరాల్లో నష్టం

తణుకు నియోజకవర్గంలో తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో మొత్తం 39,976 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా మొంథా తుపాను కారణంగా 3,321 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు లెక్క తేల్చారు. సుమారు 1500 మంది రైతులు నష్టపోయారని అధికారులు చెబుతున్నారు.

మత సామరస్యానికి ప్రతీక పెద్ద దర్గా

మత సామరస్యానికి కడప పెద్ద దర్గా ప్రతీక అని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మైనార్టీ శాఖ తరఫున కలెక్టర్ శ్రీధర్, తెదేపా నేత శ్రీనివాసరెడ్డి, మైనార్టీ మంత్రి తనయుడు ఫిరోజ్ గురువారం పూలచాదర్‌ను పెద్ద దర్గాలో సమర్పించారు. తొలుత ఒకటో గాంధీ విగ్రహం కూడలి వద్ద నుంచి ప్రదర్శనగా వచ్చారు. ప్రభుత్వ లాంఛనాలతో సమర్పించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రాత్రి వేళ నిర్వహించిన ఖవ్వాలి ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు

కడప గడపకు నేడు శ్రీచరణి

ప్రపంచ కప్ అందుకున్న తర్వాత అంతర్జాతీయ మహిళా క్రికెటర్ శ్రీచరణి మొదటిసారిగా శుక్రవారం కడప వస్తున్నారు. తొలుత విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడును కలుస్తారు. రోడ్డు మార్గాన కడప చేరుకుంటారు. ఇర్కాన్ సర్కిల్ వద్ద జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు ఆమెకు ఆహ్వానం పలుకుతారు. ఏడురోడ్ల కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి కూడలి, ఎర్రముక్కపల్లె, రాజీవ్ మార్గ్(గాంధీనగర్ పాఠశాల) వరకు ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం వైఎస్సార్-ఏసీఏ క్రికెట్ స్టేడియంలో శ్రీచరణిని జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. - న్యూస్‌టుడే, కడప క్రీడలు

వెళ్లి రావమ్మా.. గౌరమ్మా...

పల్లకీ మోస్తున్న నిర్వాహకులులు

నిమజ్జనోత్సవానికి హాజరైన భక్తజనం

వేంపల్లె, న్యూస్‌టుడే: గౌరీదేవి నిమజ్జనోత్సవం భారీ భక్తజన సందోహం మధ్య వేంపల్లెలో గురువారం వేడుకగా సాగింది. కార్తిక మహోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 1 నుంచి గురువారం వరకు అమ్మవారికి పూజలు చేశారు. చివరి రోజు అమ్మవారి ప్రతిమను పల్లకీలో కొలువుదీర్చి పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తజన సందోహం మధ్య పాపఘ్ని నదిలో నిమజ్జనం చేశారు.

జాతీయ క్రీడకు వందనం

నేడు జిల్లాలో హాకీ ఇండియా ఉత్సవాలు

హాకీ సాధన చేస్తున్న క్రీడాకారులు

జాతీయ క్రీడ హాకీ.. ఈ ఆట దేశంలో ఉద్భవించి శుక్రవారానికి సరిగ్గా వందేళ్లు కానుంది. ఈ నేపథ్యంలో ఏడో తేదీ నుంచి హాకీ ఇండియా ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన వద్దా ఈ ఉత్సవాలకు హాకీ కడప అసోసియేషన్‌తో పాటు డీఎస్ఏ, క్రీడా పాఠశాల, జిల్లాలోని పలువురు క్రీడాకారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. - కడప క్రీడలు, న్యూస్‌టుడే

మదనపల్లెకు మెలకువలు నేర్పారు

భారత హాకీ మాంత్రికుడిగా మేజర్ ధ్యాన్‌చంద్‌కు పేరు. 1928, 1932, 1936లలో ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు ధ్యాన్‌చంద్ సారథ్యంలోనే భారత్‌కు దక్కాయి. ఆయన్ను స్మరించుకుంటూ ఉత్సవాలను నిర్వహించనున్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు ధ్యాన్‌చంద్ 1957, 1958లో రెండుసార్లు విచ్చేశారు. తన తమ్ముడు రూప్‌చంద్ వైద్య చికిత్సకు ఆయన వచ్చారు. ఆ సందర్భంలో మదనపల్లె క్రీడాకారులకు జినరాజదాస హాకీ స్టేడియంలో 15 రోజుల పాటు ఆటలో మెలకువలు నేర్పడం విశేషం.

నైపుణ్యం.. మన సొంతం

జిల్లాలో నైపుణ్యం ఉన్న హాకీ క్రీడాకారులకు కొదవ లేదు. కడప క్రీడా పాఠశాల, డీఎస్ఏ క్రీడాకారులతో పాటు కడప, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, వేముల, చెన్నూరులోని కొండపేట, చింతకొమ్మదిన్నెలోని బయనపల్లె ప్రాంతాల్లో ఎక్కువ మంది ఈ క్రీడలో రాణిస్తున్నారు. పులివెందులలో ఆస్ట్రో టర్ఫ్ ఉండగా.. కడప డీఎస్ఏ స్టేడియంలో ఆస్ట్రో టర్ఫ్ ఏర్పాటు చేసిన ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.

● **ఉత్సవాలకు సిద్ధం:** ఈ నెల 7న హాకీ ఇండియా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ కూడలి నుంచి మహావీర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ చేపడతాం. క్రీడా పాఠశాలలో సీనియర్, జూనియర్, వెటరన్స్ క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహిస్తాం. సీనియర్ క్రీడాకారులను సన్మానిస్తాం. - శేఖర్, కార్యదర్శి, హాకీ కడప అసోసియేషన్

● **మరింత ప్రోత్సాహం అవసరం:** జిల్లా నుంచి అంతర్జాతీయ హాకీ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలంటే మరింత ప్రోత్సాహం అవసరం. చిన్ననాటి నుంచి ఆస్ట్రో టర్ఫ్‌లలో సాధన చేయించాలి. అలాగే జోన్‌కు ఒక సాయ్ సెంటర్(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)ను ఏర్పాటు చేయాలి. దీంతో పాటు హాకీ అకాడమీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. - అనిల్, హాకీ శిక్షకుడు, క్రీడా పాఠశాల

విద్యార్థుల జేజేలు

హాకీ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జినరాజదాస హాకీ క్లబ్ ఆధ్వర్యంలో మదనపల్లెలో గురువారం ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులు వంద సంఖ్య రూపంలో కూర్చుని వందేళ్ల హాకీకి జేజేలు పలికారు. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

అయిదున్నరేళ్లు.. రూ. 140.04 కోట్లు

కడప, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి వర్గాలు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడుతున్నారు. వైద్యం ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. బాధితులకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. జిల్లాలో 2019 ఏప్రిల్ 1 నుంచి 2025 అక్టోబరు 31 వరకు 61,621 మంది వైద్యం పొందారు. ఇందుకోసం అన్ని ఆసుపత్రులకు కలిపి రూ. 140.04 కోట్లు ఖర్చు చేశాయి. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని ఎంతోమంది తిరుపతి, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లి చికిత్స అందుకుంటున్నారు.

విభాగం	బాధితులు	వ్యయం(రూ.లలో)
శస్త్రచికిత్సలు	2,755	21,71,54,661
రేడియేషన్	7,903	53,97,86,142
వైద్యం అంకాలజీ	50,963	64,35,27,992

కాస్త అవగాహనతో రాకాసిని జయిద్దాం

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

నేడు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: క్యాన్సర్.. ఈ ప్రాణాంతక జబ్బు ఎందరికో మరణ శాసనం రాస్తోంది. ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కుదేలు చేస్తోంది. మానసిక వేదన మిగిలిస్తోంది. ఈ వ్యాధి వచ్చిందని బెంగపడాల్సిన పన్లేదని.. పోరాడి జయించొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకు కావాల్సిందల్లా కాస్త అవగాహన అని వివరిస్తున్నారు.

● ఈ ఏడాది సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 1 వరకు స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్(ఎస్ఎన్ఎస్‌పీఏ) కార్యక్రమాన్ని చేపట్టారు. ● వైద్య, ఆరోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేకంగా వైద్యాధికారులు, సిబ్బంది శిబిరాలను నిర్వహించారు. ● మహిళల్లో 15,848 మంది గర్భాశయం, 21,724 మంది రొమ్ము, 23,490 మందికి నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్నట్లు గుర్తించారు. ● ఎన్‌సీడీ సర్వే ద్వారా గర్భాశయం(353), రొమ్ము(200), నోటి(726) క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు నిర్ధారించారు.

ఆందోళన వద్దే వద్దు

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో కూడా క్యాన్సర్ సోకే ప్రమాదం ఉంది. రసాయనాలు వాడకుండా సహజ సాగుతో పండించిన దిగుబడులను ఆహారంగా తీసుకుంటే మంచిది. కల్తీ నూనెలు, రంగులు వాడిన తినుబండారాలను తీసుకోకపోవడం ఉత్తమం. క్యాన్సర్‌కు అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చింది. భయపడాల్సిన పనిలేదు. అనుమానిత లక్షణాలుంటే వెంటనే అప్రమత్తమై వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. పాజిటివ్‌గా తేలితే చికిత్స పొందాలి. క్రమం తప్పకుండా మందులు వాడాలి. సమతుల్య పోషకాహారం తీసుకోవాలి. - కె.నాగరాజు, డీఎంహెచ్‌వో, వైఎస్సార్ కడప జిల్లా

చూసి రండి.. విద్యా వ్యవస్థను మార్చండి

సింగపూర్ పర్యటనకు జిల్లా ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా ప్రోత్సాహంతో పాటు అనేక చర్యలు చేపడుతోంది. తాజాగా విద్యా విధానంపై అధ్యయనానికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్ పంపించాలని నిర్ణయించింది. వీరిలో మన జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులున్నారు. ఈ నెల 27న సింగపూర్‌కు బయలుదేరి వెళ్తారు. అక్కడి ప్రముఖ పాఠశాలలను సందర్శిస్తారు. అనుసరిస్తున్న సాంకేతిక, బోధన పద్ధతులు తెలుసుకుంటారు. తరగతి గదుల్లో వాతావరణాన్ని పరిశీలిస్తారు. ఉత్తమ ఫలితాల సాధనపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తారు.

నూతన ఒరవడికి నిదర్శనం

ప్రభుత్వ నిర్ణయం నూతన ఒరవడికి నిదర్శనం. ఉపాధ్యాయుల్లో మరింత ఉత్సాహం, అంకితభావం పెరుగుతుంది. అధ్యయనం అనంతరం సమర్పించే నివేదికలోని మంచి అంశాలు రాష్ట్రంలోనూ ప్రవేశపెడతామనడం గొప్ప విషయం. - ఎస్ఎంఎస్ ఖాదర్, జడ్పీహెచ్ఎస్, ఎగువపల్లి, పెండ్లిమర్రి

ఆనందం.. గొప్ప అవకాశం

సింగపూర్ పర్యటన రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన గొప్ప అవకాశం. అక్కడి విద్యా వ్యవస్థ తీరుతెన్నులు, పిల్లల సామర్థ్యం, చదువుల నాణ్యత, లభిస్తున్న ఫలితాలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. అటువంటి పాఠశాలలను సందర్శించడం ఆనందంగా ఉంది. - బండి పరిమళ జ్యోతి, జడ్పీహెచ్ఎస్, రెడ్డికొట్టాల, కాశినాయన

ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

రాష్ట్ర విద్యావ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. సింగపూర్ పర్యటనకు తాము ఎంపిక కావడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం విద్యా వ్యవస్థ మరింత బలోపేతానికి దోహదపడుతుందని భావిస్తున్నాను. - జవహర్ మున్నీర్, ఎంపీపీఎస్, లింగారెడ్డి నగర్, ప్రొద్దుటూరు

పట్టపగలే బరితెగించిన అక్రమం

ఆక్రమణదారులు యంత్రంతో చదును చేసిన డీకేటీ భూమి

సిద్దవటం, న్యూస్‌టుడే: ఆ భూమి చేనేత క్లస్టర్‌కు చెందినది. అక్రమార్కుల కళ్లు ఖాళీ స్థలంపై పడ్డాయి. అంతే పట్టపగలే బరితెగించారు. యంత్రాలతో చదును చేయించి కబ్జా చేసే ప్రయత్నం చేశారు. సిద్దవటం మండలం మాధవరం-1 పరిధిలో చోటుచేసుకున్న ఈ ఉదంతంపై చర్చనీయాంశంగా మారింది.

● **అడ్డుకోబోతే వాగ్వాదం:** మాధవరం-1 పరిధిలోని ఎస్‌కేఆర్‌నగర్‌లో గతంలో రూ.1.50 కోట్లతో చేనేత క్లస్టర్ కేంద్రం ఏర్పాటుచేశారు. క్లస్టర్‌కు సంబంధించి మరికొన్ని రకాల పనుల కోసం పక్కనే ఉన్న సర్వే సంఖ్యలు 1069/3, 1069/5, 905లో కలిపి 2.69 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఆ భూమికి ఎలాంటి రక్షణ నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో ఖాళీగా దర్శనమిస్తోంది. ఈ భూమిపై కొందరు కన్నేశారు. సర్వే సంఖ్య 1069/3, 1069/5 పరిధిలో అర ఎకరా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేశారు. జేసీబీతో ఆ భూమిని చదును చేసే పనులు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న స్థానిక చేనేత కార్మికులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా అక్రమార్కులు తగ్గకుండా వాగ్వాదానికి దిగారు. సమాచారం అందుకున్న కడప హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ విభాగం ఏడీ పిచ్చేశ్వరరావు భూమి వద్దకు వచ్చి పరిశీలించారు. క్లస్టర్ పేరుపై అనుమతి పత్రాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు.

ఆ అధికారులే కాపాడుకోవాలి

ఈ విషయమై సిద్దవటం తహసీల్దార్ తిరుమల బాబు మాట్లాడుతూ.. క్లస్టర్‌కు కేటాయించిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గతంలోనే క్లస్టర్‌కు కేటాయించినందున సంబంధిత అధికారులు ఆ భూమిని కాపాడుకునే పనులు చేపట్టాలని సూచించారు.

మడుగులోనే అడుగు

ఈ చిత్రం కడప నగరంలోని అస్తవ్యస్త మురుగు నీటి పారుదల పరిస్థితికి నిదర్శనం. చిన్నపాటి వర్షం వచ్చినా ప్రధాన రహదారులు, కాలనీలు జలమయం అవుతున్నాయి. మడుగులను తలపించేలా నీళ్లు రోజుల తరబడి నిలుస్తున్నాయి. ఇదే సమయంలో కొన్నిచోట్ల కాలువలపై ఎలాంటి మూతలు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో నగర వాసులు అడుగు బయట పెట్టాలంటే భయ పడుతున్నారు. చిత్రంలో కనిపిస్తున్నది వినాయక నగర్ కూడలిలో నిలిచిన వర్షపు నీరు. - న్యూస్‌టుడే, మారుతీనగర్

మెరుగైన సేవలే ప్రాధాన్యం

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విశ్వనాథ్, డీఎఫ్‌వో వినీత్ కుమార్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన సేవలందించడమే అధికారులకు ప్రాధాన్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ నచికేత్, డీఎఫ్‌వో వినీత్‌కుమార్‌లతో ఆయన దృశ్య మాధ్యమంలో గురువారం సమీక్షించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సీఎంకు కలెక్టర్ శ్రీధర్ వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ● జిల్లాలో అర్హత కల్గిన ప్రతి పౌరుడినీ ఓటరుగా నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ సూచించారు. అమరావతి నుంచి ఆయన దృశ్యమాధ్యమంలో జిల్లా ఉన్నతాధికారులతో గురువారం మాట్లాడారు. జిల్లా నుంచి కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత

కొండాపురం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల(రెట్రోఫిటెడ్ మోటారు) వాహనాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గానికి పది చొప్పున జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు 73 వాహనాలు ఇవ్వనుంది. వీటిలో 50 శాతం మహిళలకు కేటాయించారు. యూనిట్ విలువ రూ.1.07 లక్షలు.. అర్హులైనవారు ఈ నెల 25వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం గడువు కల్పించింది. జిల్లాలోని దివ్యాంగులకు వంద శాతం రాయితీతో కూటమి ప్రభుత్వం ఈ వాహనాలు అందించనుంది.

● **ఇవీ అర్హతలు:** ● పదో తరగతి.. ఆపై విద్య అభ్యసించే వారు అర్హులు. ● దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం(సదరం) ఉండాలి. ● ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్ పొందుపర్చాలి. ● కుల ధ్రువీకరణ పత్రం(ఎస్సీ, ఎస్టీ, బీసీ) జత చేయాలి. ● కనీసం ఏడాదికి పైగా స్వయం ఉపాధి రంగంలో ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యం ఉంటుంది. ● 70 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం, 18-45 ఏళ్ల వయస్సు, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం రూ. 3 లక్షల్లోపు ఉండాలి.

మూడు చక్రాల వాహనాల మంజూరుకు శ్రీకారం

దళారులను నమ్మొద్దు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల వాహనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అర్హులకు మాత్రమే అందజేస్తాం. ఎవరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దు. 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారు ఈ నెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్స్ కానీ ఎల్ఎల్ఆర్ కలిగి ఉండాలి. ఆసక్తి గల అభ్యర్థులు www.apdascac.ap.gov.inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు అందజేయాలి. - కృష్ణకిశోర్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ

ఆర్టీసీలో ఉద్యోగోన్నతులు!

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో అధికార, పర్యవేక్షక, సిబ్బందికి చెందిన ఉద్యోగోన్నతుల విషయంలో కొంత కదలిక వచ్చింది. తొలి విడతలో రాష్ట్రంలోని ఆయా జోన్లలో ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా బాధ్యతలు నిర్వరిస్తున్న ఆరుగురు ఈడీలతో సహా ఆయా రీజినల్ కార్యాలయాల్లో ఇన్‌ఛార్జి ఆర్ఎంలుగా పనిచేస్తున్న 15 మందిని తాత్కాలికంగా రెగ్యులరైజ్ చేస్తూ యాజమాన్యం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. మలి విడతలో సిబ్బంది, పర్యవేక్షకులకు ఉద్యోగోన్నతి కల్పించేందుకు కసరత్తు సాగుతోంది.

WANTED

We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.

LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

ఇటు నమ్మకం.. అటు ఆదాయం

ఆర్టీసీ కార్గో కార్యాలయం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ సంస్థ కార్గో ఆదాయంలో ముందుకు వెళ్తోంది. వస్తువులను సురక్షితంగా.. భద్రంగా గమ్యస్థానాలకు చేర్చుతారనే నమ్మకం ప్రజల్లో పెరగడంతో సేవలు విస్తరిస్తున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలో అన్ని కీలకమైన బస్టాండ్లలో కార్గో కార్యాలయాలున్నాయి. కడప డిపోకు రోజుకు రూ. లక్ష ఆదాయం వస్తోంది. ఏపీతో పాటు అంతర్ రాష్ట్రాలకు వస్తువులను బుకింగ్ చేస్తే కేవలం 12 గంటల వ్యవధిలోనే గమ్యస్థానానికి చేరుస్తున్నారు. జిల్లాలో అయితే కేవలం ఒకటిన్నర గంట కల్లా వస్తువులు చేరుతున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ. 10.68 కోట్ల ఆదాయం వచ్చింది. గడిచిన రెండేళ్ల కాలంలో పోల్చుకుంటే 2024-25లో రూ. కోటి అధికం.

● **వస్తువులు చేరకుంటేనో!:** కార్గోలో వస్తువులను బుక్ చేసిన తర్వాత అవి గమ్యస్థానం చేరకుంటే ఆ ఖరీదును ఆర్టీసీ అధికారులు చెల్లిస్తారు. ఇందుకుగాను బుకింగ్ చేసేటప్పుడు ఆ వస్తువు విలువ ఎంత అనేది కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుంది. వస్తువు విలువ రూ. 50 వేలు పైబడితే ఇన్‌వాయిస్ పొందుపరచాలి.

38 రకాలు నిషేధం

● కార్గో ద్వారా వెయ్యి కిలోల బరువున్న వస్తువులు మాత్రమే తీసుకెళ్తారు. ● పేలుడు పదార్థాలు, రత్నములు, ఒరిజనల్ పత్రాలు, కిరోసిన్, పెట్రోల్, యాసిడ్, సల్ఫర్, తుపాకులు, గన్ పౌడర్, ఎండు, పచ్చి చేపలు, అన్ని రకాల స్పిరిట్ వంటి 38 రకాల వస్తువులు రవాణా చెయ్యరు.

● ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు కడప జిల్లాలో 3,95,743 వస్తువులు, అన్నమయ్య జిల్లాలో 1,14,585 వస్తువులను గమ్యస్థానాలకు చేర్చారు.

● ఉమ్మడి కడప జిల్లాలో కడప, మైదుకూరు, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, మదనపల్లె, పీలేరు, రాయచోటి రాజంపేట డిపోలున్నాయి. వీటన్నింటిలో కార్గో కార్యాలయాలున్నాయి.

● కడప జిల్లాలో 35 మంది కార్గో ప్రైవేట్ ఏజెంట్లు, అన్నమయ్య జిల్లాలో 17 మంది ఉన్నారు.

● ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కార్గో కార్యాలయాలు పని చేస్తున్నాయి.

● కడప జిల్లాలో అక్టోబరు నెలలో 56,686, అన్నమయ్య జిల్లాలో 18,352 వస్తువులు పార్శిళ్లు చేశారు.

● జిల్లా కేంద్రం నుంచి ఏపీ మొత్తానికి ఆర్టీసీ బస్సుల ద్వారా వస్తువులను సరఫరా చేస్తున్నారు. బెంగళూరు, బళ్లారి, చెన్నై, వేలూరు, హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం ప్రాంతాలకూ పంపుతున్నారు.

పంచాయతీ భవనాలకు రూ. 17.92 కోట్లు

స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఎస్ఈ మదన్న, అధికారులు

వేంపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలో 56 గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద రూ. 17.92 కోట్లు మంజూరు చేసిందని పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) మదన్న తెలిపారు. వేంపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. అందరికీ కేంద్రంగా ఉన్న పాఠశాలలోనే స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 32 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో చేపట్టిన 45 విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను తాజాగా పూర్తి చేసేందుకు నేషనల్ హెల్త్ మిషన్ నిధులిచ్చినట్లు చెప్పారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : 99899 97626

(c) eenadu

అక్రమాలు వెలికితీసేందుకే సర్వే

మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే : బ్రహ్మంగారిమఠంలో చేపట్టిన భూ ప్రక్షాళన చరిత్రలో నిలిచి పోతుందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. భూసర్వే సందర్భంగా నాయకుల మాటలకు లొంగితే ఉద్యోగాలు పోతాయని రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. బ్రహ్మంగారిమఠంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, దొంగ పట్టాలు, ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించడంపై నిగ్గు తేల్చేందుకు ఎంపీపీ కార్యాలయంలో స్పెషల్ కలెక్టరు శిరీష, ఆర్డీవో చంద్రమోహన్, జిల్లా సర్వేయరు మురళీకృష్ణ, తహసీల్దారు కార్తీక్, ఎంపీడీవో రామచంద్రారెడ్డితో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. మండలంలో 1,03,450 ఎకరాలు భూమి ఉండగా మొదటి దశలో 7512 మంది 9646 ఎకరాలు ఆక్రమించినట్లు సమాచారం వచ్చిందని తాజాగా 14660 ఎకరాలు ఆక్రమించినట్లుగా తెలుస్తోందన్నారు. కలెక్టరు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి బ్రహ్మంగారిమఠం మండలానికి ప్రత్యేకంగా అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన పేదలకు భూములు అందేలా చేస్తానన్నారు. భూములు పోతాయని కొందరు రైతులను రెచ్చగొడుతున్నారని అలాంటి వారిని గుర్తించి జైలు పంపిస్తానని హెచ్చరించారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా భూములు అప్పగిస్తే వారిపై ఎలాంటి చర్యలు ఉండవన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, స్పెషల్ కలెక్టరు శిరీష, ఆర్డీవో చంద్రమోహన్, జిల్లా సర్వేయరు మురళీకృష్ణ

పరిశోధన పత్రాలు.. జాతీయ స్థాయి పురస్కారాలు

● ప్రొద్దుటూరు ప్రభుత్వ పశువైద్య పీజీ విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు ప్రభుత్వ పశు వైద్య కళాశాలలో పీజీ చదువుతున్న విద్యార్థులు సమర్పిస్తున్న పరిశోధన పత్రాలకు జాతీయ సదస్సుల్లో పురస్కారాలు లభిస్తున్నాయి. శాస్త్రీయ పద్ధతుల్లో మెరుగైన వైద్యం, చికిత్సలు అందించేలా అధ్యయనం చేస్తున్నారు. దీంతో జాతీయ సెమినార్లు, సదస్సుల్లో సమర్పించిన పరిశోధన అంశాలు జర్నల్స్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో ప్రచురితమయ్యాయి. ఐకార్ ఆధ్వర్యంలోని రాత పరీక్షల్లో ఉత్తీర్ణత ఆధారంగా వివిధ విభాగాల్లో 22 మంది పరిశోధన విద్యార్థులున్నారు. రెండేళ్ల పాటు పీజీ కోర్సులో నెలకు రూ.13,500 చొప్పున ఉపకార వేతనం మంజూరవుతోంది. పరిశోధనలపై అధ్యయనం, కళాశాలలో బోధన, పశువులకు మెరుగైన వైద్యం, చికిత్సలను అందజేస్తున్నారు.

పశు సంపద పరిరక్షణకు కృషి

మా స్వస్థలం శ్రీకాకుళం. ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. తిరుపతి ప్రభుత్వ పశువైద్య కళాశాలలో 2025 అక్టోబరులో జరిగిన జాతీయ సదస్సులో 'లేగ దూడలకు వచ్చే జబ్బులు, శస్త్ర చికిత్సలతో నివారణ పద్ధతులు' అనే అంశంపై సమర్పించిన పరిశోధన అంశానికి ప్రశంసాపత్రం అందుకున్నాను. తిరుపతిలో గతేడాది డిసెంబరులో నిర్వహించిన జాతీయ సదస్సులో ఒంగోలు జాతి పశువుల ఎముకలకు సంబంధించి శస్త్ర చికిత్స అంశంపై సమర్పించిన పత్రం రెండో స్థానంలో నిలిచింది. పశు సంపద మనుగడ, పరిరక్షణకు కృషి చేస్తున్నాం. **కుసుమ లత**

ముద్దచర్మ వ్యాధి నివారణపై..

మా స్వస్థలం అనంతపురం. ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. తిరుపతిలో 2024 మే నెలలో జరిగిన జాతీయ సదస్సులో పశు జాతిలోని ఆవులు, దూడలకు లక్షణాలు, నివారణ పద్ధతులపై సమర్పించిన అంశం ఉత్తమంగా నిలిచింది. పాడి ఆవులు, దూడలు చనిపోకుండా వైద్య చికిత్సలతో ఏవిధంగా సంరక్షించుకోవాలో సమర్పించిన పరిశోధన పత్రం 'ది సైన్స్ వరల్డ్' అనే ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌లో ప్రచురితమైంది. **- కృష్ణ స్వరూప్**

శాస్త్రీయ అంశాలపై అధ్యయనం

ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాలలో పీజీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. మా స్వస్థలం నెల్లూరు. మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో 2025 అక్టోబరులో జరిగిన జాతీయ సదస్సులో గొర్రెల్లో రక్తమూత్ర వ్యాధి నివారణ పద్ధతులపై సమర్పించిన పరిశోధన పత్రం రెండో స్థానంలో నిలిచింది. పశువుల సంతతిని కాపాడుకోవడానికి శాస్త్రీయ అంశాలపై అధ్యయనం చేస్తున్నాం. **- పి.మనీషా**

ప్రథమ స్థానంలో నిలిచింది

కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. మా స్వస్థలం రాజమహేంద్రవరం. తిరుపతిలో 2025 అక్టోబరులో జరిగిన జాతీయ పశువైద్య సదస్సులో 'చూడి పశువుల కాన్పు సమయంలో వచ్చే ఇబ్బందులు, మెరుగైన వైద్యం' అనే అంశం సమర్పించాను. ఇది రెండో స్థానంలో నిలిచింది. తమిళనాడు వెటర్నరీ, యానిమల్ సైన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో జన్యుపరమైన లోపాలతో జన్మించే లేగ దూడలకు వచ్చే వ్యాధుల నివారణపై సమర్పించిన పరిశోధన పత్రం ఉత్తమంగా ఎంపికై ప్రథమ స్థానంలో నిలిచింది. **- సతీష్ చంద్ర**

అనుమతుల్లేని ముగ్గురాయి గనులపై దాడులు

వేముల, న్యూస్‌టుడే : వేముల పరిసర ప్రాంతంలో అనుమతులు లేకుండా ముగ్గురాయి తవ్వకాలు చేపడుతున్న గనులపై గనుల శాఖ ఏడీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గురువారం అధికారుల బృందం దాడులు చేశారు. అక్రమంగా ముగ్గురాయి తవ్వకాలు చేపడుతున్న గనులపై మధ్యాహ్నం నుంచి రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు దాడులు చేశారు. ఈ దాడుల్లో మూడు గనులకు సంబంధించిన నాలుగు క్రెయిన్లను స్వాధీనం చేసుకున్నారు. మరోగని వద్ద తవ్వకాల కోసం ఏర్పాటు చేసిన ప్లాట్ ఫారమ్‌ను పొక్లెయిన్‌తో తొలగించారు. గనుల శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలతో రావడంతో దాడులు చేపట్టామని ఏడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. దాడుల్లో ఏజీ కృష్ణమూర్తి, ఆర్ఐలు రామసుబ్రహ్మణ్యం, విమలమ్మ, రాధా, పోలీసులు పాల్గొన్నారు.

అనుమతులు లేని గని పరిశీలిస్తున్న ఏడీ సుబ్రహ్మణ్యం, అధికారులు

సురక్షిత తాగునీరందించండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో లేకుండా సురక్షిత తాగు నీరందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. గురువారం కడప కలెక్టరేట్‌లో జిల్లాలో అమలువుతున్న శుద్ధి జల సరఫరా, పారిశుద్ధ్య పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీల్లోని అన్ని ప్రాంతాలకు కొరత లేకుండా నీరందించాలన్నారు. వాటర్ గ్రిడ్‌తో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమృద్ధిగా నీరందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీపీవో రాజ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఏడుకొండలు, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ ఆదేశించారు. గురువారం ఆమె మండల పరిధిలోని ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాపై ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పక్కాగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌రెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో వీరాంజనేయులు, ఎంపీడీవో సయ్యద్‌ఉన్నిసా, డిప్యూటీ ఎంపీడీవో శివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్ కేంద్రం పూర్తి చేయాలి

ప్రొద్దుటూరు గ్రామీణ : మండల పరిధిలోని ఖాదరాబాదు జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.38 లక్షలతో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ కేంద్రాన్ని ఈ ఏడాది డిసెంబరులోగా పూర్తి చేయాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ పీఆర్ ఏఈ గణేష్‌ను ఆదేశించారు. ఈ మేరకు గురువారం నిర్మాణాలను పరిశీలించి పురోగతిపై ఆరా తీశారు. అనంతరం చౌటపల్లె పంచాయతీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. పలు వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి నాగేంద్రను ఆదేశించారు. సంపద సృష్టి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంపీడీవో సభాభవనంలో పీ-4 అమలుతీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఉప్పలపాడులో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

రిమ్స్‌కు సిటీ బస్సు ఏర్పాటు

స్పందనకు వందనం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : కడప పాతబస్టాండు నుంచి రిమ్స్ ఆసుపత్రికి ఎట్టకేలకు ఆర్టీసీ అధికారులు ఒక సిటీ బస్సును ఏర్పాటు చేశారు. రిమ్స్‌కు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై అక్టోబరు 17వ తేదీన 'ఈనాడు'లో 'రిమ్స్ వైద్యం దూరం.. భారం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఎమ్మెల్యే మాధవి, ఆర్టీసీ అధికారులు స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఒక సిటీ బస్సు సర్వీసును అధికారులు ప్రారంభించారు. ఈ బస్సు రోజూ ఉదయం 8 గంటలకు పాతబస్టాండు నుంచి బయలుదేరి కోటిరెడ్డి కూడలి, సంధ్యా కూడలి, ఎర్రముక్కపల్లె, కలెక్టరేట్, శిల్పారామం మీదుగా రిమ్స్‌కు బయలుదేరుతుంది. పాతబస్టాండు నుంచి రిమ్స్ వరకు టిక్కెట్టు రూ.20 వసూలు చేస్తున్నారు. సాయంత్రం 5.30 వరకు బస్సు నడుస్తుంది. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

పాతబస్టాండు నుంచి రిమ్స్ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన సిటీ బస్సు

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం..

రెండో శనివారం పనిదినాలే..!

కడప విద్య, న్యూస్‌టుడే : మొంథా తుపాను సందర్భంగా విద్యాసంస్థలకు ప్రకటించిన సెలవులకుగానూ ప్రత్యామ్నాయంగా నవంబరు, డిసెంబరు, 2026 ఫిబ్రవరి మాసాలలో రెండో శనివారం పనిదినాలుగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా తేదీల్లో పాఠశాలలు నిర్వహించేలా ఉప, మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించాలని అందులో పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

దువ్వూరు, న్యూస్‌టుడే : ప్రజల సంతృప్తి స్థాయి పెంచే విధంగా ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలందించాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ రమణ సిబ్బందిని ఆదేశించారు. దువ్వూరు విద్యుత్తు శాఖ కార్యాలయంలో గురువారం స్థానిక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. లోవోల్టేజీ, సరఫరాలో అంతరాయం వంటి విద్యుత్తు సేవలపై వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త నియంత్రికల మంజూరులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

మైలవరం జలాశయానికి నీటి నిలుపుదల

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట జలాశయం నుంచి మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్న నీటిని నిలుపుదల చేసినట్లు జలవనరులశాఖ ఈఈ ఉమామహేశ్వర్లు గురువారం తెలిపారు. అవుకు జలాశయం నుంచి గండికోట ప్రాజెక్టుకు వచ్చే నీటి ప్రవాహం ప్రస్తుతం నిలిచిపోయినట్లు వెల్లడించారు. గండికోట జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 26.50 నిల్వ ఉంది. పెన్నానది ద్వారా సుమారు 300 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరుతోంది.

జిల్లాలో సీఐలు, ఎస్సైల బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో అయిదుగురు సీఐలను, ఆరుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయప్రవీణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారందరూ వారికి కేటాయించిన ఠాణాల్లో వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు.

పేరు	ప్రస్తుతం	బదిలీ
వి. చిన్న పెద్దయ్య	తిరుపతి	వన్‌టౌన్ ఠాణా కడప
బి. రామకృష్ణ	ఒకటో పట్టణ ఠాణా	వీఆర్ కడప
డి. భాస్కర్‌రెడ్డి	ఎస్‌బీ-1 కడప	ఏహెచ్‌టీయూ కడప
ఎస్‌డీ. శివశంకర్ నాయక్	ఎస్‌బీ-2 కడప	ఎస్‌బీ-1 కడప
జి. ఈదురుబాషా	ఏహెచ్‌టీయూ, కడప	ఎస్‌బీ-2
ఆరుగురు ఎస్సైలు బదిలీ		
బి. శ్రీనివాసులు	వీఆర్ కడప	డీఎస్‌బీ, కడప
ఎ. అబ్రహాం	వీఆర్ కడప	మహిళా ఠాణా, కడప
జేవీ సుబ్బరాయుడు	వీఆర్ కడప	సీసీఎస్ కడప
ఎస్ఎండీ షరీఫ్	వీఆర్ కడప	మహిళా ఠాణా
వి. ధనుంజయుడు	ప్రొద్దుటూరు టూటౌన్	దువ్వూరు
వి. శ్రీనివాసులు	వీఆర్ కడప	ఒంటిమిట్ట

కానుకల హుండీలు కావు.. సెలవు చీటీ డబ్బాలు..

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : మీరు చూస్తున్నవి ఏదో ఆలయంలోని కానుకల వేసేందుకు ఉంచిన హుండీ డబ్బాలు అనుకుంటారేమో.. కాదు ఆర్టీసీ ఉద్యోగుల సెలవు చీటీ డబ్బాలు.. గతంలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు సెలవు కావాలంటే నేరుగా డిపోలోని సంబంధిత అధికారి వద్దకు వెళ్లి చీటీ రాసిస్తే మంజూరు చేసేవారు. కానీ కడప డిపోలోని అధికారులు భిన్నంగా బస్టాండులోని విచారణ కేంద్రంలో రెండు డబ్బాలు ఏర్పాటు చేశారు. డ్రైవర్లు, కండక్టర్లకు సెలవులు కావాలంటే సెలవు చీటీలను అందులో వేయాలి. సంబంధిత ఉద్యోగి డబ్బా తెరిచి సెలవు చీటీలను అధికారి వద్దకు తీసుకెళ్తారు. పరిశీలించి సెలవు ఇచ్చే అవకాశం ఉంటే వెంటనే అధికారి సంబంధిత డ్రైవర్, కండక్టరు చరవాణికి సమాచారం పంపుతారు. సెలవులు లేకపోతే ఇవ్వరు. ఒక వేళ అత్యవసరమైతే ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. సెలవు చీటీని తీసుకెళ్లి ఇస్తే మంజూరు చేయడం లేదు.. డబ్బాలో వేయమని చెబుతున్నారని ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒక కడప డిపోలో ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కడప ఆర్టీసీ బస్టాండులోని విచారణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల సెలవు చీటీలకు సంబంధించిన డబ్బాలు

ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ సుబ్బిరెడ్డిని డిపో మేనేజర్ అక్రమ సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ డిపో గేటు ఎదుట గురువారం ఎర్ర పట్టీలను ధరించి ఆర్టీసీ ఉద్యోగులు నిరసన తెలిపారు. డిపో సెక్రటరీ చంద్రయ్య మాట్లాడుతూ.. అక్రమ సస్పెండ్ రద్దు చేసి డ్రైవర్ సుబ్బిరెడ్డిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తిపథకం కారణంగా ఇబ్బందులు పడుతున్న డ్రైవర్లు, కండక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు శివశంకర్‌రెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే : చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు జరుగుతున్న ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025కు కడప నగరవాసి బొగ్గేటి శివశంకర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో 22 ఆసియా దేశాల నుంచి 2,246 మంది మెన్ క్రీడాకారులు పోటీపడ్డారు. భారత మాస్టర్స్ జట్టు తరపున ఈ నెల 6న హైజంప్, ట్రిబుల్ జంప్ విభాగాల్లో శివశంకర్‌రెడ్డి పోటీపడ్డారు. ట్రిబుల్ జంప్ విభాగంలో ఆయన తొమ్మిదో స్థానాన్ని దక్కించుకున్నారు. గత ఏడాది హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో హైజంప్, ట్రిబుల్‌జంప్ విభాగాల్లో బంగారు పతకాలను, లాంగ్‌జంప్‌లో రజత పతకాన్ని ఆయన సొంతం చేసుకోవడంతో.. ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌లో భారత మాస్టర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది.

జాతీయ స్థాయి రెజ్లింగ్‌కు వెంకట నవీన్

మైదుకూరు, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు మైదుకూరు ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి పాశం వెంకట నవీన్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రాంనాయక్ తెలిపారు. గుంటూరులో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో వెంకట నవీన్ ప్రతిభ చాటినట్లు పేర్కొన్నారు. త్వరలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారని వివరించారు.

8న వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు

కడప క్రీడలు : వైఎస్సార్ క్రీడా పాఠశాలలో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు వెయిట్ లిఫ్టింగ్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నారాయణరావు తెలిపారు. సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయన్నారు. మెన్, ఉమెన్ విభాగాలకు వేర్వేరుగా ఎంపికలు చేపడతామన్నారు. ఎంపికైన వారు ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

నేడు జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు

కడప విద్య, న్యూస్‌టుడే : వివిధ రంగాల్లో విద్యార్థులకున్న నైపుణ్యాన్ని గుర్తించడానికి, ప్రోత్సహించడానికి కడపలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్, జిల్లా సమగ్ర శిక్షా అదనపు పథక సమన్వయకర్త నిత్యానంద రాజులు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

నారాయణరెడ్డి (పాతచిత్రం)

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం మండలం దత్తాపురం గ్రామ సమీపంలోని కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఎస్సై శివనాగిరెడ్డి కథనం మేరకు.. తాళ్లప్రొద్దుటూరుకు చెందిన బోరు నారాయణరెడ్డి (75) ద్విచక్రవాహనంపై తాడిపత్రికి వెళ్తుండగా దత్తాపురం వద్ద కారు ఢీకొంది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. నారాయణరెడ్డి కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. మృతుడి భార్య లక్ష్మీరంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని చోదకుడి మృతి

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జాతీయ రహదారి పత్తూరు క్రాస్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సీతానగరం గ్రామానికి చెందిన భీమరాజు (35) దుర్మరణం చెందారు. సొంతపని నిమిత్తం ఖాజీపేటకు ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రియుడు మోసం చేశాడని యువతి ఫిర్యాదు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంటానని నమ్మించి ప్రియుడి మోసం చేశాడనే ఓ యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన లక్కినేని దేవరాజ్ ఓ యువతిని ప్రేమించాడు. వివాహం చేసుకుంటానని నమ్మబలికాడు. యువతి గర్భం దాల్చడంతో దేవరాజ్ వివాహానికి నిరాకరించి యువతికి గర్భస్రావం చేయించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

వేర్వేరు దొంగతనం కేసుల్లో నిందితుల అరెస్టు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: వేర్వేరు చోరీ ఘటనల్లో నిందితులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ భావన కథనం మేరకు.. ప్రొద్దుటూరులోని మహబూబ్‌షరీఫ్‌కు చెందిన బంగారు తయారీ దుకాణంలో ఈ ఏడాది ఆగస్టు 28న, మహేష్‌కు చెందిన దుకాణంలో ఈ నెల 1న జరిగిన దొంగతనం కేసులో నిందితుడు హరీష్‌ను అరెస్టు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లెకు చెందిన హరీష్ కొన్నేళ్లుగా కడపలోని చిన్నచౌక్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అక్కడి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడి 2022లో జైలుకెళ్లాడు. కొన్ని రోజుల క్రితం బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ చోరీలు చేస్తున్నాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా ఈ రెండు చోరీలు హరీష్ చేసినట్లు గుర్తించి, స్థానిక మైదుకూరురోడ్డులో అతడిని అరెస్టు చేసి 18.01 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో సీఐ తిమ్మారెడ్డి, ఎస్ఐలు సంజీవరెడ్డి, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

★ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన కేసులో నిందితుడిని మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ భావన కథనం మేరకు.. ప్రొద్దుటూరు మండల పరిధిలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన వృద్ధురాలు లక్ష్మీదేవి బుధవారం రాత్రి తన ఇంటి వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా హోమస్‌పేటకు చెందిన షేక్ మౌలాలి ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. గురువారం సాయంత్రం నిందితుడిని అరెస్టు చేసి 3 తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న బంగారం ఆభరణాలు చూపుతున్న డీఎస్పీ భావన, పోలీసులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : కడప

I.P. No. 67/2025

బొలుగాని గంగయ్య, తండ్రి పి.గంగన్న, వయస్సు 64 సం॥లు, హిందూ, డోర్ నెం : 2/227-3, అక్కాయపల్లె, కడప. -పిటీషనరు

వర్సెస్

1) గగ్గటూరు కలందర్‌రాజా, తండ్రి జి.సిద్ధయ్య, వయస్సు 45 సం॥, నివాసం : బొలతాపురం, గ్రామం, రహలోపల్లి పంచాయతీ, సి.కె.దిన్నె మండలం, కడప జిల్లా.
2) ఎస్.రమేష్, వయస్సు 55 సం॥లు, హిందూ, డోర్ నెం : 57/227-5-1, శాస్త్రీనగర్, అక్కాయపల్లె, కడప.
3) లావనూరు వెంకటసుబ్బయ్య, తండ్రి ఎల్.రాసయ్య, వయస్సు 45 సం॥లు, టైలర్, నివాసం ఎన్.యర్రబల్లి గ్రామం, మైదుకూరు మండలం, ఉప్పుగుంటపల్లె పోస్టు, కడప.
4) చిన్నమాసం సీబమ్మ, భర్త సి.క్రిష్ణయ్య, వయస్సు 60 సం॥లు, వ్యాపారం, నివాసం రవీంద్రనగర్, అక్కాయపల్లె, కడప.
5) ఎద్దుల చంద్ర, తండ్రి సుబ్బారాయుడు, వయస్సు 47 సం॥లు, హిందూ, డోర్ నెం : 20/157, నెహ్రూనగర్, చిన్నచౌకు మజరా, కడప సిటీ.
6) యం.బి.నాగముస్సెయ్య, తండ్రి యం.బి.చిన్న కొండయ్య, వయస్సు 59 సం॥లు, హిందూ, డోర్ నెం: 92/115, బలిజపల్లె, సి.కె.దిన్నె మండలం, కడప జిల్లా. -రెస్పాండెంట్స్

పబ్లిక్ నోటీసు

పై కనిన పిటీషనరు పై కనిన రెస్పాండెంట్స్ దగ్గర అప్పులు చేసి కట్టలేక పై కనిన రాజశ్రీ కోర్టులో దివాళాదారుడుగా డిక్లేర్ చేయమని పై Debtor IP ని సలుపగా సదరు IP లో నోటీసు రీత్యాయున్న మరియు Tom-Tom రీత్యా మెప్పుల విషయములు తెలియపరచడమైనది. ఈ పిటీషనరుకు వి.పెద్దూల రీత్యా 3 పందలు, 4 పొక్కాలు రూ.3800/- మినహా మరే ఇతర స్థిర, చరాస్తులు ఏమియు లేవని పెద్దూలు కనిన మొత్తం రూ. 25,86,450/- చెల్లింపుటలో విఫలయత్నం చేసినందున పై IP ని పిటీషనరు పై కనిన రెస్పాండెంట్సుపైన దాఖలు చేసినారు. సదరు IP కి యొక్క హాజరుకు గాను 13.11.2025న ఉదయం 10.30 గంటలకు వాయిదా ఉన్నది.

అప్పుల వివరాలు : 1) గగ్గటూరు కలందర్ రాజా డిక్రీ OS No. 1008/2021 (3ADM, కడప) రూ. 6,36,450/-, 2) ఎస్.రమేష్ ప్రోనోటు రూ. 5,00,000/-, 3) లావనూరు వెంకటసుబ్బయ్య ప్రోనోటు రూ. 4,00,000/-, 4) చిన్నమాసం సీబమ్మ ప్రోనోటు రూ. 3,00,000/-, 5) ఎద్దుల చంద్ర ప్రోనోటు రూ. 3,50,000/-, 6) యం.బి.నాగముస్సెయ్య రూ. 4,00,000/-, **మొత్తం : రూ. 25,86,450/-**

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

సం/- యం.సుధాకర్ బాబ్జీ, అడ్వకేట్, కడప.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT JUDGE :: KADAPA

G.O.P. No. 34/2025

1) Shaik Rubeena, W/o Shaik Abdul Sarkar, Door No. 2/392, R.S.Road, Nagarajupeta, Kadapa City, Rep. by Petitioner No. 2, 2) Shaik Mahammed Rayan (minor), S/o Shaik Abdul Sardhar, aged 6 years, Door No. 2/392, R.S.Road, Nagarajupeta, Kadapa City, Rep. by its younger sister of mother by name Shaik Rubeena, W/o Shaik Abdul Sarkar, Door No. 2/392, R.S.Road, Nagarajupeta, Kadapa City. - Petitioners

Vs

Nil - Respondent

General Notice

పై దావాలో పిటీషనరు మైనరు బాలుడు యొక్క క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని ఆ పిటీషనరు యొక్క సంక్షేమము కోసం అమ్మడలచి పైన తెలిపిన బాలుడు పినతల్లి అయిన షేక్ రుబీనా గారు పై కోర్టులో జి.ఓ.పి.ని వేయడం జరిగినది. ఇందులో ఏవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి 17.11.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఐద్దున గానీ, వకీలు ద్వారా గానీ మనవి చేసుకొనవలెయును. అలా కాని యెడల మీ పరోక్షముగా తీర్పు ఇవ్వడం జరుగుతుంది.

SCHEDULE

Item No. 1: Kadapa District-Kadapa Sub-District, Chinthakommadenne Mandal, Eppenta Village Panchayath, Eppenta Village fields, Circar D.No. 65/B1 an extent of Ac. 0.02 cents and 913 Sq. links out of Ac. 0.13 1/2 cents out of Ac. 2.61 cents measuring East-West both sides 27 feet (8.23 meters), North-South both sides 47 feet (14.33 meters). Total an extent of Ac. 0.02 cents 913 Sq. links.

Bounded by: East: The land of Patan Nayamatulla, West: Item No. 2 of property, North: Road, South: The house of Patan Habibulla Khan.

Item No. 2: Kadapa District-Kadapa Sub-District, Chinthakommadinne Mandal, Eppenta Village Panchayath, Eppenta Village, Door No. 9-111, Old demolished building at present vacant site in the Eppenta Village fields, Circar D.No. 65/B1 an extent of Ac. 0.03 cents and 0.57 Sq. links out of Ac. 0.13 1/2 cents out of Ac. 2.61 cents measuring East-West both sides 27 3/4 feet (8.46 meters), North-South both sides 48 feet (14.64 meters). Total an extent of Ac. 0.03 cents 57 Sq. links.

Bounded by: East: Item No. 1 property, West: The House of Kuwait Alli, North: Road, South: The house of P.Mazid Khan.

//By Order of the Court//

Y.SRINIVASULU, ADVOCATE, KADAPA.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తిరుపతి నందు 22 సంవత్సరాల అనుభవం కలిగిన BIO-Aqua Water Bottling Factory వారికి మార్కెట్ చేయుటకు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు డీలర్స్ కావలెను. సంప్ర: 93918 21488, 91580 80444.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏనీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

FINANCIAL SERVICES

ఆస్తి, వ్యాపారం, ప్రాజెక్ట్, మొత్తంలో రుణాలు సులభమైన వాయిదా & తిరిగి చెల్లింపుకై సంప్రదించండి. సబ్ ఏజెంట్లకు మంచి కమీషన్ ఇవ్వబడును. 9092692403 చెన్నై.

REAL ESTATE

PLOT FOR SALE

రంగంపేట, మోహన్‌బాబు కాలేజ్ ఎదురుగా, తిరుపతి మదనపల్లి హైవేకి 15 అ॥. దూరంలో 66 అంకణాల ప్లాట్ కలదు. వివరాలకు సం॥. 8008685569.

TO LET

3BHK - నార్త్‌ఫేస్ - 14000/-, D.No. 20/663-5-9,10 - సెల్ టవర్ వీధి, బాలాజి నగర్ -2, సినీహబ్ - మోడంపల్లె రోడ్డు, ప్రొద్దుటూరు. సెల్ : 8121779667.

JOBS

కడప NGO, 7 రోడ్స్, క్లినిక్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, Spcl. B.Ed చదివిన లేడీ రిసెప్షనిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, Spl Educators కావలెను. Timing: 9 -2 & 4.30-8.30. జీతం: 5000-9000, సంప్ర: 9032269123.

కడప మురళీశారీ మందిర్‌లో పనిచేయుటకు ఫుల్‌టైమ్ & పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. అకౌంటెంట్(Tally)-2, సేల్స్‌మెన్ & ఉమెన్-10, స్టోర్ మేనేజర్-1, ఆన్‌లైన్ మార్కెటింగ్ & సేల్స్ కొరకు-3, జీతం:15000 నుండి 30000/- వరకు. అనుభవం తప్పనిసరి. 9246941444.

ప్రొద్దుటూరు, అమ్మవారి ఇండేన్ గ్యాస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు (పురుషులు / స్త్రీలు) ఆసక్తి గల వారు సం॥. 9030057777, 7842604346.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

విజేతలతో సీడీపీవో శ్రీదేవి, అమీర్‌బాషా

బాలికలకు బహుమతుల అందజేత

మైదుకూరు, న్యూస్‌టుడే : అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గత నెలలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు గురువారం మైదుకూరు మండలం వనిపెంట ఉన్నత పాఠశాలలో సీడీపీవో శ్రీదేవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వనిపెంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురయ్య, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రమాదేవి, షెడ్ సంస్థ అధ్యక్షుడు ఎస్.అమీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మట్టి పరీక్ష ఆధారిత ఎరువులే మేలు

మాట్లాడుతున్న ఆర్డీవో సాయిశ్రీ

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: మట్టి పరీక్ష ఆధారిత ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగంతో పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆర్డీవో సాయిశ్రీ రైతులకు సూచించారు. ప్రొద్దుటూరు ఏడీఏ అనిత అధ్యక్షతన గురువారం ఏఎంసీ సభా భవనంలో డివిజనల్ స్థాయిలో భూమాత సంరక్షణ, ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు వి.గంగయ్య, అధికారులు వరహరికుమార్, గురుభాస్కర్, జాకీర్ షరీఫ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం... మీకు తోడుగా... (10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9000409516
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

నీటి వృథాకు అడ్డుకట్ట

ప్రొద్దుటూరు- మైదుకూరు మార్గం (67వ జాతీయ రహదారి)లోని లింగాపురం చర్చి పక్కన ఆర్టీపీపీ గొట్టానికి ఏర్పడిన లీకేజీ నుంచి కృష్ణా జలాలు వృథాకాకుండా అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. దీనిపై గత నెల 19న 'లీకేజీతో ఆర్టీపీపీ జలాలు వృథా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏఈ శైలేంద్రనాథ్ కుమార్ తమ సిబ్బందితో రంధ్రంపడిన ఇనుప గొట్టానికి వెల్డింగ్ ద్వారా మరమ్మతులు చేయించారు.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

?: ముద్దనూరు ఎస్వీగిరి కాలనీలో మురుగు రోడ్డుపై పారుతోంది. చెత్త పేరుకుపోయింది. కాలనీలో దోమల బెడద ఎక్కువైంది.
- వెంకటరమణ, స్థానికుడు

✓: కార్మికులను పంపించి రోడ్డుపై పారుతున్న మురుగును తొలగించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
- నరసింహులు, పంచాయతీ కార్యదర్శి

?: ముద్దనూరు మండలం చింతకుంటలో ఇళ్ల ముందు ఉన్న చెట్టుకొమ్మలకు విద్యుత్ తీగలు తగులుతున్నాయి. వర్షాలకు గాలి ఎక్కువగా వీస్తున్న సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. **- ఓబులేశు, గ్రామస్థుడు**

✓: కాలనీలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్టుకొమ్మలు కత్తిరించి, తీగలు వేలాడకుండా స్తంభాలను సరిజేసి చర్యలు తీసుకుంటాం.
- యోగానందరెడ్డి, లైన్‌మెన్, విద్యుత్ శాఖ

?: ముద్దనూరు పంచాయితీ డియస్‌పల్లెలో వీధిదీపాలు పగలే వెలుగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సి ఉంది.**- నాగరాజు, డియస్‌పల్లె**

✓: పగలే వెలుగుతున్న వీధి దీపాలను పరిశీలించి విద్యుత్ స్తంభానికి స్విచ్‌ను అమర్చి చర్యలు తీసుకుంటాం
- నరసింహులు, పంచాయితీ కార్యదర్శి

?: ముద్దనూరు మండలం చెన్నారెడ్డిపల్లెలో మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో దోమలు అధికంగా ఉన్నాయి. దీంతో ప్రజలకు వ్యాధులు వస్తున్నాయి.
- సుబ్బరాయుడు, చెన్నారెడ్డిపల్లె

✓: వెంటనే పారిశుద్ధ్య పనులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. **- నరసింహులు, పంచాయితీ కార్యదర్శి - న్యూస్‌టుడే, ముద్దనూరు**

పేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి

వైద్య ఖర్చుతో ఆర్థికంగా చితికిన కుటుంబాలకు భరోసా

లబ్ధిదారుకు సీఎంఆర్‌ఎఫ్ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి (పాతచిత్రం)

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కుటుంబంలో ఎవరికైనా తీవ్ర అనారోగ్యం చేసి శస్త్రచికిత్సలు, వైద్యం అందించాల్సి వచ్చినప్పుడు ఆ వ్యక్తికి నయం చేసుకునేందుకు ఆ కుటుంబ సభ్యులు ఎంతైన ఖర్చు చేస్తారు. ఊహించని ఆపద వస్తే వైద్య ఖర్చుల కోసం ఇళ్లు, ఆస్తులు తాకట్టు పెట్టి.. అప్పులు చేసైనా చికిత్స చేయించి వారి ప్రాణాలు కాపాడుకుంటారు. అనంతరం చేసిన అప్పులతో చితికిపోయి ఆర్థికంగా బలహీనపడుతారు. అలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సీఎం సహాయనిధి కింద గతంలో లేని విధంగా పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందిస్తోంది. దరఖాస్తులు అందిన కొద్ది రోజుల్లోనే పరిశీలించి సంబంధించిన చెక్కు సకాలంలో బాధితులకు అందేలా చేస్తోంది. పేదరికమే అర్హతగా పార్టీలకతీతంగా ఆర్థికసాయం చేస్తోంది. ఇందుకు తగ్గట్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి పెద్ద సంఖ్యలో పేదలకు ఈ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అర్హులతై చాలు ఎవరు వచ్చినా వారి దరఖాస్తు సీఎం కార్యాలయానికి సిఫార్సు చేస్తున్నారు. తిరిగి సకాలంలో వారికి చెక్కులు అందజేస్తూ ఆపద నుంచి బాధితులను ఆదుకుంటున్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 17 విడతలుగా 658 లబ్ధిదారులకు రూ.5,77,96,805 సాయమందింది.

దరఖాస్తు విధానం ఇలా..

ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలంటే సంబంధిత దరఖాస్తుతో పాటు బాధితుడి ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఫోన్‌నంబరు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆసుపత్రి రిపోర్టు, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డిశ్చార్జ్ పత్రం, బిల్లు చెల్లించిన పత్రాలు, బ్యాంకు ఖాతా నకలును జతచేసి స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందిస్తే పరిశీలించి సుమారు నెల రోజుల్లో చెక్కు రూపంలో బాధితులకు అందజేస్తారు.

బాధితులకు అండగా ఉంటాం

కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున సీఎంఆర్‌ఎఫ్ కింద ఆర్థికసాయం అందించి అనుకోని ఆపద సమయాల్లో ఇబ్బందులు పడే కుటుంబాలకు భరోసా ఇస్తోంది. గతంలో లేని విధంగా సులువు పద్ధతిలో సకాలంలో చెక్కులు అందిస్తున్నాం. పేదలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంది. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. **- వరదరాజులురెడ్డి, ఎమ్మెల్యే, ప్రొద్దుటూరు**

చిత్రలేఖనంలో అద్భుత ప్రతిభ

ఖాజీపేట, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీల్లో బాగంగా ఈనాడు ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎ.నిహ్రా (7వ తరగతి), కె.మైత్రి (8వ తరగతి) ఎన్.వి సాకేత్ రెడ్డి (7వ తరగతి) విద్యార్థులు సత్తా చాటారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, ఉపాధ్యాయుడు గంగాధర్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

దువ్వూరు : గుడిపాడు శంకరాచార్య హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు మహితభైరవి, ఎ.అయేషా సిద్దిక, కె.బాబాఫక్రుద్దీన్‌లు ఉత్తమ ప్రతిభ చాటారు. విద్యార్థులకు కరస్పాండెంట్ మూలె రామ్మోహన్‌రెడ్డి ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఖాజీపేట రెయిన్‌బో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ హెచ్‌ఎం సుహాసిని, ఉపాధ్యాయుడు గంగాధర్

బహుమతులు అందుకున్న విద్యార్థులతో గుడిపాడు శంకరాచార్య హైస్కూల్ కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి

పంచాయతీల ఆదాయ వనరులపై దృష్టి

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యదర్శులు సక్రమంగా విధులు చేపట్టాలని ఎంపీడీవో రామనాథరెడ్డి కోరారు. గురువారం రాజుపాళెంలో మండల పరిషత్ సభా భవనంలో డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీఖాన్ అధ్యక్షతన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల ఆదాయ వనరులపై దృష్టి సారించాలని సూచించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పక్కన ఛైర్మన్ మాచనూరు చంద్ర

సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు, అధికారులు

మైదుకూరు, న్యూస్‌టుడే : పురపాలక పరిధిలోని కార్మికులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. పురపాలక సభా భవనంలో ఛైర్మన్ మాచనూరు చంద్ర అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పురపాలకలో కార్మికులు విధుల్లో నిర్లక్ష్యం వహించడంపై వైస్ ఛైర్మన్ షరీఫ్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారుల పర్యవేక్షణే కాకుండా కౌన్సిల్ సభ్యులు సిబ్బంది పనితీరును గమనించి ఫిర్యాదు చేయాలని సూచించారు. అజెండాలో పేర్కొన్న అభివృద్ధి పనులను 3 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటికి సంబంధించి రూ.99 కోట్ల విలువైన పనులకు త్వరలో టెండర్లు రానున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

✶ పురపాలకలో పనిచేస్తున్న 60 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఎల్లంపల్లె సమీప తిరుమలనాథస్వామి ఆలయ ధర్మకర్త మూలె హజరత్‌రెడ్డి కౌన్సిల్ సమావేశం సందర్భంగా సిబ్బందికి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా రెయిన్‌కోట్లను పంపిణీ చేయించారు.

సీసీ రహదారి పనులకు భూమిపూజ

మైదుకూరు : మైదుకూరు అనుకుంటలో సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ చేశారు. పనులు నాణ్యతగా చేయించాలని ఇంజినీరింగ్ అధికారి నిరంజన్‌రెడ్డికి సూచించారు. నాయకులు రవి, జగన్, దాసరిబాబు, శ్రీనివాసులు, శ్రీనివాసులు, చిన్న, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

'జగన్ మాయమాటలు ప్రజలు నమ్మరు'

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి చిత్రంలో నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని. మాజీ సీఎం జగన్ మాయ మాటలు ప్రజలు నమ్మరని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక ఆయన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. తుపానులు సీఎం చంద్రబాబు సృష్టించారనే విధంగా మాట్లాడటం జగన్ అవివేకానికి నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌లను అసభ్య పదజాలంతో తిట్టడం తగదన్నారు. సమావేశంలో నాయకులు కామిశెట్టి బాబు, రాము నాయుడు, షామీర్ బాషా, బాషా తదితురులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం అధికారులకు ఉద్యోగోన్నతి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో ఇద్దరికి గ్రేడ్-3 కమిషనర్లుగా ఉద్యోగోన్నతి లభించింది. గురువారం వారికి పోస్టింగ్‌లు కేటాయించారు. రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న డాన్యుయల్ జోసెఫ్‌కు పురపాలక పట్టణాభివృద్ధిశాఖ అమరావతిలో రిపోర్టు చేసుకోవాలని, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సునీతకు అనంతపురం నగరపాలక సంస్థలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టాలన్నారు.

✤ ప్రొద్దుటూరు పుర కమిషనర్ రవిచంద్రారెడ్డి గురు, శుక్రవారాల్లో సెలవుపై వెళ్లారు. ఇన్‌ఛార్జి కమిషనర్‌గా పురపాలక ఇంజినీరు శ్రీనివాసులుకు అప్పగించారు.

'వైకాపా నాయకులే బెట్టింగ్ నిందితులు'

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి చిత్రంలో నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు క్రికెట్ బెట్టింగ్ కేసులో పట్టుబడిన వారంతా వైకాపాకు చెందిన వారేనని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి విమర్శించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. గత వైకాపా హయాంలో జూదాలు విచ్చవిడిగా నిర్వహించారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక అరికట్టమని ఎస్పీకి విన్నవించామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి దీనిపై అసెంబ్లీలో మాట్లాడారని గుర్తు చేశారు. రాచమల్లు తమపై చేస్తున్న ఆరోపణలను తిప్పిగొట్టారు. గత వైకాపా హయాంలో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన బకాయిలపై రాచమల్లు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, నాయకులు తలారి పుల్లయ్య, శంకర్, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

వెల్లాల హుండీ ఆదాయం లెక్కింపు

హుండీ లెక్కింపులో అధికారులు

రాజుపాళెం,న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాల చెన్నకేశవ, సంజీవరాయుని, భీమలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఈవో రమణ, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించగా.. మొత్తం రూ.7,66,466 ఆదాయం వచ్చింది.

కొర్రపాడులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

రాజుపాళెం, న్యూస్‌టుడే: రాజుపాళెం మండలంలోని కొర్రపాడులో గురువారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం

బద్వేలులో బాధితులకు ప్రమాద బీమా చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రమాద బీమా తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు.

అట్లూరు : పేదలకు సీఎం సహాయ నిధి వరమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. అట్లూరు, కొండూరు పంచాయతీలకు చెందిన యల్లారెడ్డి, చంద్రారెడ్డిలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గురువారం బాధితులకు రూ.లక్ష సహాయ నిధి పత్రాలను అందజేశారు. నాయకులు మల్లికార్జునరెడ్డి, జయకృష్ణారెడ్డి, అమర్‌నాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోపవరం: గోపవరం మండలం మడకవారిపల్లెలోని శివానంద స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

బద్వేలులో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. కడపలో జరిగిన పోటీల్లో షేక్ జాస్మిన్ పరుగు పందెం, హైజంప్‌లో మొదటి స్థానం, లాంగ్‌జంప్‌లో ద్వితీయస్థానం సాధించారు. షేక్ దాదాపీర్ డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానంలో నిలిచారు. దీంతో వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు సుబ్బారావు, వెంకటరమణ, బాలయ్య, కొండయ్య, నాగరాజారెడ్డి విద్యార్థులను అభినందించారు.

పోరుమామిళ్ల : పరుగుపందెం పోటీలో శ్రీవైష్ణవి పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ కళ్యాణి తెలిపారు. జిల్లాస్థాయి పరుగు పందెంలో వెంకటరమణారెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచాడు. విద్యార్థిని కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ కల్యాణి అభినందించారు.

రసవత్తరంగా బండ లాగుడు ప్రదర్శన

ఎడ్ల పోటీలు ప్రారంభిస్తున్న కొండయ్యస్వామి

మైదుకూరు, న్యూస్‌టుడే : అవధూత కొండయ్యస్వామి పుట్టినరోజు సందర్భంగా గురువారం మైదుకూరు ధరణి తిమ్మాయపల్లెలో సీనియర్ విభాగంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో తెలంగాణా రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేందర్ రెడ్డి ఎద్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. ప్రొద్దుటూరు మండలం చౌటపల్లెకు చెందిన మార్తల చంద్ర ఓబులరెడ్డి ఎద్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. వరుసగా రూ.3 లక్షలు, రూ.2లక్షలు ఎడ్ల యాజమానులకు అందజేశారు.

రాయితీపై విత్తన శనగల పంపిణీ

ముద్దనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతులకు రాయితీపై శనగ విత్తనలను గురువారం పంపిణీ చేసినట్లు ఏవో మారెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం, రైతు సేవా కేంద్రంలో 168 మంది రైతులకు విత్తనాలు అందజేశారు. పెనికలపాడు రైతు సేవా కేంద్రంలో 94 మంది రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా మండల నాయకులు శివరామిరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

ఆదిశేషారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు బయన ఆదిశేషారెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఎంఈవో కొండిశెట్టి అన్నారు. స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో ఉపాధ్యాయుడు ఆదిశేషారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి, రంగసముద్రం సర్పంచి చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఎస్టీయూ, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్

బద్వేలు ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఐ నాయకులు

జమ్మలమడుగు గ్రామీణ, బద్వేలు గ్రామీణ, మైదుకూరు, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల, కలసపాడు, న్యూస్‌టుడే : తుపాన్ ప్రభావంతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. మినుము, శనగ, వరి, పత్తి, పసుపు, మొక్కజొన్న తదితర పంటలను నష్టపోయినట్లు తెలిపారు. నష్టపరిహారం వెంటనే అందించాలన్నారు.

ఒరిగిన స్తంభం.. కూలితే ప్రమాదం

స్థానిక గోపవరం ఎస్సీ కాలనీలోని ప్రధాన తారు రోడ్డు పక్కన నాలుగైదు స్తంభాలు ప్రమాదకరంగా ఒరిగాయి. వర్షం ధాటికి నల్లరేగడి భూముల్లో చిత్తడి అధికంగా ఉన్నందున కూలితే పశువులు, మనుషుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రొద్దుటూరు- జమ్మలమడుగు మార్గంలోని పెద్దశెట్టిపల్లె, చౌడూరు రోడ్డు పక్కన, అమృతానగర్, కాకిరేనిపల్లెలోని వ్యవసాయ భూముల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఎస్పీడీసీఎల్ గ్రామీణ ఏఈ నరసింహరెడ్డి మాట్లాడుతూ.. ఒరిగిపోతున్న స్తంభాలకు మరమ్మతులు చేయిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

మాజీ సీఎంపై అసత్య ప్రచారం తగదు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విమర్శించారు. జగన్ దంపతుల గురించి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వై.ఎస్.జగన్, భారతీలపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో వైకాపా నాయకులు గిరిధర్‌రెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, ధన్నవాడ మహేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మాలెపాడు సమీపంలో రెండు దిచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడినట్లు గురువారం స్థానికులు తెలిపారు. చిలమకూరు గ్రామానికి గోచిగండ్ల నరసమ్మ, వెంకటసుబ్బయ్య దంపతులు నిడిజివ్వి నుంచి దిచక్రవాహనంపై ప్రొద్దుటూరుకు బయలుదేరారు. వారిని మరో బైకులో వస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ఢీకొన్నాడు. ప్రమాదంలో దంపతులు గాయపడ్డారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని సుందరయ్య కాలనీ సమీపంలో జూదం ఆడుతున్న ఏడుగురుని అరెస్టు చేశామని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. వీరి వద్ద రూ.7,200 నగదును స్వాధీనం చేసుకున్నారు.

నేరాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదు

ముద్దనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని దుకాణాల వద్ద గురువారం ఎస్సై మైనుద్దీన్ యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ నేరాలకు పాల్పడితే కఠిన శిక్ష తప్పదని జైలుకు పంపుతామని హెచ్చరించారు.

నడక దారి.. ఆక్రమించేసి..!

పాండురంగస్వామి దేవాలయం నుంచి జిన్నా రోడ్డు వెళ్లే నడకదారి

ఉన్నత పాఠశాల వద్ద ఫుట్‌పాత్‌ను ఆక్రమించారిలా..

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.54 లక్షలతో నిర్మించిన ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురయ్యాయి. ప్రధాన రహదారులపై వాహనాల రద్దీతో పాదచారుల రాకపోకలకు అనువుగా ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. మైదుకూరు రోడ్డు ప్రారంభంలో ఉన్న జెండా చెట్టుకు సమీపం నుంచి కొశెట్టి ఉన్నత పాఠశాల వరకు, పాండురంగస్వామిదేవాలయం నుంచి జిన్నా రోడ్డు వరకు వీటిని నిర్మించారు. దుకాణదారులు ఫుట్‌పాత్‌పై వస్తువులను అడ్డుగా ఉంచారు. దీంతో పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు.

✤ చాంద్ థియేటర్ నుంచి పాఠశాల వరకు దుకాణాలు నడకదారిపైనే నిర్వహిస్తున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడంతో వెనుక వైపు ఉన్న దుకాణాలు కనపించలేదని కొందరు పురపాలక అధికారులకు ఫిర్యాదు చేశారు. పురపాలకలోని పట్టణ ప్రణాళికా విభాగాధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని వ్యాపారులు చెబుతున్నారు.

✤ ఈ విషయమై టౌన్ ప్లానింగ్ విభాగాధికారి నాగరాజు, టీపీవోబీ చంద్రమోహన్‌లు మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చామని చర్యలు తీసుకుంటామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

నేటి నుంచి ప్రజా నాట్యమండలి శిక్షణ తరగతులు

మారుతీనగర్ : స్థానిక నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగే ప్రజా నాట్య మండలి రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళ కల కోసం కాదు ప్రజల కోసం, ప్రగతి కోసం అనే లక్ష్యంతో ప్రజా నాట్యమండలి ప్రజలందరినీ చైతన్య పరిచే కార్యక్రమమని, ఇది నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర నలు మూలల నుంచి రెండు వందల మంది ఈ తరగతులకు హాజరవుతున్నారని, ఈ నెల 8న ఐటీఐ కూడలిలో ప్రజా కళాకారుల ఆట, పాట, మాట కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజా రచయిత బాలచెన్నయ్య, జిల్లా నాయకులు రమణ, హరికృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, కేవీపీఎస్ నగర కన్వీనర్ నరసింహ పాల్గొన్నారు.

8న బీసీ రాజకీయ చైతన్య సభ

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : బీసీల కుల గణన జరగాలని, రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన కడపలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ చైతన్య మహాసభను జయప్రదం చేయాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేశు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కడపలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో సగభాగం ఉంటూ రాజకీయంగా వెనుకబడిన వైనంపై చర్చ ఉంటుందన్నారు. బీసీల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రాజకీయ కుట్రలతో ఆటాడుకుంటున్నారన్నారు. తక్షణమే కుల గణన చేపట్టాలని కోరుతూ మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు విధిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు మల్లేశ్, రమణ, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతు బజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా.. బంగాళ దుంప - 45, క్యాబేజి - 20, క్యారెట్ - 75, బీన్స్ - 70, బీట్‌రూట్ - 55, కీర - 30, దోస - 40, దొండకాయలు - 45, ముల్లంగి - 50, అల్లం - 60, 80, క్యాలీఫ్లవర్ - 55, క్యాప్సికం - 70, టమాట - 18, 20, మిరపకాయలు - 25, వంకాయలు - 55, బెండకాయలు - 40, బీర - 50, కాకర - 55, మటిక్కాయ - 50, చిక్కుడు - 50, అలసందకాయలు - 50, అనపకాయలు - 55, ఉల్లిపాయలు - 20, 25, మునగకాయలు - 60.

రహదారి ఛిద్రం.. ప్రయాణం నరకం

కడప నగరం నుంచి కమలాపురం నియోజకవర్గం చెన్నూరుకు వెళ్లే రామనపల్లి రోడ్డు ఇది. నిత్యం చెన్నూరు నుంచి రాచయనపల్లె, రామనపల్లి మీదుగా కడప నగరానికి చేరుకుంటారు చెన్నూరు ప్రజలు. కడపకు రావాలంటే జాతీయ రహదారి గుండా చుట్టూ తిరగాల్సి ఉంటుంది. అదే ఈ పల్లెల మీదుగా వస్తే నేరుగా పాత కడపకు చేరుకోవచ్చు. మూడు కిలోమీటర్ల నిడివి ఉన్న ఈ దారి అక్కడి ప్రజలకు నరకం చూపిస్తోంది. గుంతల దారి వాహనదారుల నడ్డి విరుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- ఈనాడు, కడప**

అల్లుకున్న నిర్లక్ష్యం

సిద్దవటం మండలం గొల్లపల్లి శివారులో కరెంటు స్తంభం చుట్టూ అల్లుకున్న తీగలు

సిద్దవటం మండలం గొల్లపల్లి ఎస్సీకాలనీలో విద్యుత్తు నియంత్రికను చుట్టేసిన తీగలు

సిద్దవటం మండలం గొల్లపల్లి శివారు, ఎస్సీ కాలనీలో విద్యుత్తు తీగలను చెట్లతీగలు అల్లుకున్నాయి. ఇటీవల వర్షాలు కురవడంతో చెట్ల తీగలు పెరిగి కరెంటు స్తంభం కనిపించకుండా అల్లుకున్నాయి. విద్యుత్తు నియంత్రికలో ఎల్‌టీ ఫ్యూజులు, బుష్‌రాడ్లను చుట్టేశాయి. ప్రతి రెండో శనివారం లైన్ల నిర్వహణ పనుల్లో భాగంగా చెట్ల కొమ్మలు తొలగించాలి. ఇక్కడ మాత్రం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఫలితంగా వర్షం కురిసినప్పుడల్లా చెట్ల వల్ల విద్యుత్తు సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. విద్యుత్తు శాఖాధికారులు నిర్వహణ పనులు చేపట్టి సరఫరాలో అంతరాయాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట, సిద్దవటం**

అవకాశాలు అందిపుచ్చుకుంటేనే ప్రగతి

స్వనిధి సంకల్ప అభియాన్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను, ఆర్థిక భరోసాను అందిపుచ్చుకుంటే ఆర్థిక ప్రగతి సాధించే అవకాశాలుంటాయని కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురువారం కడపలోని తన నివాసంలో మెప్మా పీడీ కిరణ్‌కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి కడపలోని 2,112 మంది విక్రయదారులకు పీఎం స్వనిధి పథకంలో స్టేట్ బ్యాంకు నుంచి మంజూరైన రూ. 5.02 కోట్లు విలువ చేసే చెక్కు, యూనియన్ బ్యాంకు నుంచి 570 మందికి రూ.1.35 కోట్లు, కెనరా బ్యాంకు నుంచి 171 మందికి రూ.33.50 లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం స్వనిధి పథకం చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఆర్థికంగా సహకారం అందిస్తూ వారి జీవనోపాధి మెరుగుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

వేంపల్లె, న్యూస్‌టుడే : విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని రాస్ స్వచ్ఛంద సంస్థ మత్తు వ్యసన పునరావాస కేంద్రం కౌన్సిలర్ నాగరాజు (చిత్తూరు) అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో మత్తు పదార్థాలతో జీవితం నాశనం చేసుకోవద్దు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి జీవితం చాలా విలువైనదని, మత్తు పదార్థాలతో జీవితం దుర్భరం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఓబుల్‌రెడ్డి, మల్లీశ్వరమ్మ, మురళి, నాగరాజు, మాధవరావు, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ తప్పిదం..

పులివెందుల, న్యూస్‌టుడే : కదిలే బస్సు నుంచి దిగుతూ ప్రయాణికుడు కిందపడిపోయి ప్రాణాలను దక్కించుకున్న ఘటన పులివెందులలో చోటుచేసుకుంది. గురువారం పులివెందులలోని ముద్దనూరు బస్టాండు వద్ద పులివెందుల నుంచి తాడిపత్రి వెళ్లే బస్సు ప్రయాణికులను ఎక్కించుకుని బయలుదేరింది. ఓ వ్యక్తి కదిలే బస్సు నుంచి కిందికి దిగడం గమనించిన బస్సు డ్రైవర్ అలాగే పోనివ్వడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. అదృష్టవశాత్తు బస్సు టైరు కింద పడకుండా తప్పించుకున్నాడు. ఈ విషయమై పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజరును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పులివెందుల డిపోకు చెందిన అద్దె బస్సు డ్రైవర్ శివనాథరెడ్డి నిర్వాకం వల్ల జరిగిందని, ఆయన్ను ప్రస్తుతం పక్కన పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లందరికీ సమావేశం ఏర్పరచి చెప్పామన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కడప నగరం నాగరాజుపేటలో స్థానిక ప్రజానీకానికి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

కడప విద్య, న్యూస్‌టుడే : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. గురువారం స్థానిక నాగరాజుపేటలో ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం అధికారి శిరీష ఆధ్వర్యంలో విద్యార్థినులు సైబర్ సెక్యూరిటీపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాదచారులు, ఆటోడ్రైవర్లు, ఇళ్లలో ఉన్న వారికి కరపత్రాలను పంపిణీ చేశారు. పలువురు దుకాణదారులకు సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలను వివరించారు. సైబర్ క్రైమ్ జరిగినపుడు వెంటనే సంప్రదించాల్సిన నంబర్లను తెలియజేశారు. స్థానిక నాగరాజుపేట నగరపాలక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పోలీసు చట్టాలపై అవగాహన ఉండాలి

చక్రాయపేట, న్యూస్‌టుడే : పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని ఆంజనేయపురంలో గురువారం ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జూదం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అతిక్రమించిన వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు.

వాహనాలపై కన్నేస్తారు.. కొట్టేస్తారు..!

● కడప రవీంద్రనగర్‌కు చెందిన వెంకటసుబ్బయ్య పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై బీకేఎం వీధికి వెళ్లాడు. వాహనాన్ని దుకాణం వద్ద పార్కింగ్ చేశాడు. కొద్ది సేపటి తరువాత వాహనం కనిపించలేదు. దొంగలు తాళాన్ని పగులగొట్టి దొంగిలించారు. బాధితుడు రెండో పట్టణ ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

● పులివెందులకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల దసరాకు రూ.1.50 లక్షలు వెచ్చించి కొత్త ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. దొంగ ఆ వాహనాన్ని అపహరించి కడప రైల్వేస్టేషన్‌లో పెట్టేసి వెళ్లిపోయాడు. కడప రక్షక్-1 పోలీసులు వాహనాన్ని జప్తు చేసి ఠాణాకు తరలించారు.

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప నగరంలో వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే చోదకులే నష్టపోతారు. ఎందుకంటే కొంత మంది దొంగలు ద్విచక్ర వాహనాలను అపహరించాలనే పనిలో నిమగ్నమై ఉంటున్నారు. నిమిషాల్లో వాహనాలను దొంగిలిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బస్టాండు, రైల్వేస్టేషన్, పాత మార్కెట్, రైతు బజార్, నగరంలోని పార్కింగ్ ఉన్న చోట్ల ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనాలు అధిక సంఖ్యలో చోరీకి గురయ్యాయి. కొంత మంది సంబంధిత పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. కొందరు ఠాణాల చుట్టూ తిరగడం ఎందుకని భావించి ఫిర్యాదు చేయడంలేదు. నెలలో 15 వాహనాలు చోరీకి గురవుతున్నాయి. రోజూ ఏదో ఒక పోలీసు స్టేషన్లలో వాహనాల చోరీపై ఫిర్యాదులు అందుతున్నాయి. ● కొంత మంది జల్సాలకు అలవాటు పడి, గంజాయి, డ్రగ్స్‌కు బానిసలై, చెడు స్నేహంతో సులువైన మార్గంలో డబ్బులు సంపాదించాలని వాహనాలు చోరీ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో నివాసాల ఎదుట ఉన్న వాహనాలను సైతం దొంగిలిస్తున్నారు. చోరీ చేసిన వాహనం తీసుకెళ్లే క్రమంలో పెట్రోలు అయిపోతే ఎక్కడ పడితే అక్కడ వదిలేసి వెళ్తున్నారు.

జిల్లాలో గత మూడేళ్ల కాలంలో చోరీకి గురైన వాహనాల వివరాలు.

ఏడాది	వాహనాలు
2022	112
2023	129
2024	105
2025	65

(సెప్టెంబరు 15 వరకు)

పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

ఉద్దిమడుగు రిజర్వాయరు భూముల పరిశీలన

సిద్దవటం, న్యూస్‌టుడే : పెద్దపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో ఉద్దిమడుగు రిజర్వాయరుకు కేటాయించిన భూములను గురువారం తహసీల్దారు తిరుమలబాబు పరిశీలించారు. భూములు, పరిహారం విషయాలపై రైతులతో తహసీల్దారు మాట్లాడారు. ఉద్దిమడుగు రిజర్వాయరు నిర్మాణానికి గతంలో పెద్దపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలోని పట్టా, అసైన్డ్ భూములు సేకరించారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కొందరికి పరిహారం మంజూరు కాగా మరికొందరికి ఇంకా రాలేదన్నారు. పరిహారం మంజూరు కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దపల్లె పరిధిలోని మందపల్లె గ్రామం, ఆ గ్రామ పరిధిలో బండ్‌కు కేటాయించిన పట్టా భూములు పరిశీలించామన్నారు. తర్వాత అసైన్డ్ భూములు కూడా పరిశీలిస్తామన్నారు. రైతుల పేర్లు, భూముల వివరాలను సమగ్రంగా సేకరించి నివేదికను జిల్లా కలెక్టరుకు పంపుతామని ఆయన తెలిపారు.

ఆలయ అసంపూర్తి పనులు సత్వరం పూర్తి చేయాలి

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె పాపఘ్ని నది తీరాన ఎద్దుల కొండపై వెలిసిన వృషభాచలేశ్వర ఆలయ అసంపూర్తి పనులను సత్వరం పూర్తి చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ పీవీ రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని ఆలయ కార్యాలయంలో ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దులకొండపై రాజగోపురం, బండలచప్పట, ఇతర అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. వీటిని సత్వరం పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో హనుమంతరావు, ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్, పాలకమండలి సభ్యులు నాగిశెట్టి సునీల్‌కుమార్, వెలవలి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెకు నిధులు కేటాయించండి

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె మండలంలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న పలు పనుల పూర్తికి నిధులు కేటాయించాలని మండల తెదేపా కన్వీనర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రామమునిరెడ్డి రాష్ట్రమంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన విజయవాడకు వెళ్లి మంత్రి లోకేశ్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన మంత్రి వేంపల్లె అసంపూర్తి పనుల పూర్తికి నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బుగ్గవంక వంతెనలపై కంచె ఏర్పాటు

బుగ్గవంక వంతెనకు ఇనుప కంచె వేస్తున్న సిబ్బంది

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : కడప నగరంలో ప్రవహిస్తున్న బుగ్గవంకపై సుమారు పది హైలెవెల్ వంతెనలున్నాయి. ఇటీవల బుగ్గవంకను కడప ఎమ్మెల్యే మాధవి పొక్లెయిన్‌తో శుభ్రం చేయించారు. కానీ చాలా మంది వంతెన వైపు నుంచి బుగ్గవంకలోకి చెత్తాచెదారం, వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది. ఈ మేరకు ఎమ్మెల్యే చొరవ చూపి వంకలో చెత్తాచెదారం, వ్యర్థాలు వేయకుండా వంతెనలన్నింటికీ రెండు వైపులా ప్రభుత్వ నిధులతో ఇనుప కంచెలు ఏర్పాటు చేయిస్తున్నారు. జడ్పీ వద్ద ఉన్న వంతెనలకు పూర్తి చేశారు. మిగిలిన వంతెలనకు కూడా కంచె ఏర్పాటు చేస్తారు. కంచె ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అడుగు బయట పెడితే అవస్థలే..!

మారుతీనగర్, న్యూస్‌టుడే : చిన్న పాటి వర్షం వస్తే చాలు అడుగు బయట పెట్టాలంటే నగర ప్రజలు భయంతో వణికిపోతున్నారని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ అన్నారు. గురువారం స్థానిక 46, 48 డివిజన్లలో సీపీఐ బృందం పర్యటించి వర్షం నీటితో మునిగి ఉన్న ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అక్కాయపల్లె శాస్త్రీనగర్‌లో డ్రైనేజీ కాలువలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిల్లో చిన్నారులు పడే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి వాటిపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పాటి వర్షం పడితే కాలనీల్లోని ప్రధాన రోడ్లు, వీధులు చెరువులను తలపిస్తున్నాయి. కాలు బయట పెడితే గుంతల్లో, కాలువల్లో ఎక్కడ పడుతామోనని భయాందోళన చెందుతున్నారని, అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లికార్జున, శివనాగేంద్ర, రెడ్డిబాషా, స్థానికులు పాల్గొన్నారు.

శాస్త్రీనగర్‌లో మురుగు కాలువలు లేక ఇళ్ల ముందు నిలిచిఉన్న వర్షపునీటిని చూపుతున్న సీపీఐ నాయకులు

మహిళా రైతులు వ్యాపారం చేసేలా ప్రోత్సాహం

కమలాపురం, న్యూస్‌టుడే : పండించిన వరి, మినుము, శనగ తదితర పంటలను కొనుగోలు చేయడంతోపాటు ఎరువుల దుకాణాలను ఏర్పాటు చేస్తామని వెలుగు ఏపీఎం గంగాధర్ అన్నారు. ఒక గోదామును ఏర్పాటు చేయించి మహిళా రైతులు వ్యాపారం చేసేలా ప్రోత్సహిస్తామన్నారు. గురువారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారులు(ఎఫ్‌పీవో) ద్వితీయ వార్షిక మహాసభ అధ్యక్షురాలు మనోహరిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు నెలలో వ్యాపార లావాదేవీలు చేసేలా చూస్తామన్నారు. దీనిపై వెలుగు లీడర్లకు మూడు దశల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఏవో సరస్వతి పంటల బీమా, పెట్టుబడి రాయితీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి మల్లికార్జునరెడ్డి మాట్లాడారు. అనంతరం నూతనంగా 15 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌ను ఎన్నుకున్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సునంద, కార్యదర్శి కృష్ణవేణి, కోశాధికారి అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీసీలు కుమార్‌బాబు, సుజాత, ఓబయ్య, ఓబులేసు, శ్రీనివాసరెడ్డి, రవి, చంద్రకుమార, బుజ్జమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం గంగాధర్

బాధిత కుటుంబానికి సాయం అందజేత

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీ వాసి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి తెదేపా తరఫున రూ. 5 లక్షలు సాయమందింది. ఈ మేరకు తెదేపా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ కార్యదర్శి షబ్బీర్, తెదేపా కన్వీనర్ రామమునిరెడ్డి తదితరులు గురువారం అతని భార్య గంగాదేవిని కలిశారు. తెదేపా సభ్యత్వం తీసుకున్న ఆంజనేయులు కుటుంబానికి పార్టీ ద్వారా అందిన రూ. 5 లక్షల చెక్కును వారు అందించారు. కార్యక్రమంలో వేంపల్లె పట్టణ తెదేపా అధ్యక్షుడు నామా వేమకుమార్, మండల శాఖ ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు రమేష్, జబీవుల్లా, తక్కెళ్ల షరీఫ్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల సాయమందుకున్న మహిళతో రాష్ట్ర తెదేపా మైనార్టీ నేత షబ్బీర్, వేమకుమార్, తదితరులు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో మేలు

పులివెందుల, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు ఎస్.వి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం పులివెందులలోని ప్రకృతి వ్యవసాయ కళాశాలలో కొత్తగా ఎన్నికైన టీఐసీఆర్పీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలు, ధాన్యం, తదితర ఉత్పత్తుల ద్వారా మానవునికి కలిగే లాభాల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో ఏయే పంటలకు ఏయే కషాయాలు ఎలా తయారు చేసుకుని వాడాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, శిక్షకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కళాశాలలో టీఐసీఆర్పీలకు శిక్షణ ఇస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజరు ఎస్వీ ప్రవీణ్‌కుమార్

పులివెందులపై కక్షగట్టడం తగదు : మాజీ ఎంపీ

వేంపల్లె, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం పులివెందులపై కక్ష గట్టడం దురదృష్టకరమని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేషనల్ మెడికల్ కమిషన్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను పులివెందుల వైద్య కళాశాలకు 50 ఎంబీబీఎస్ సీట్లు కేటాయిస్తూ 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇచ్చిందన్నారు. అయితే ఆ 50 ఎంబీబీఎస్ సీట్లు వద్దని చంద్రబాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 10న నేషనల్ మెడికల్ కమిషన్‌కు లేఖ రాసిందన్నారు. ఈ కారణంగా పులివెందులకు వచ్చిన 50 ఎంబీబీఎస్ సీట్లను సదరు కమిషన్ ఉపసంహరించుకుందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్లే నష్టం వాటిల్లిందన్నారు. పులివెందుల ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో ఉన్న వైద్య పరికరాలన్నింటినీ గుంటూరు, కర్నూలు, విజయవాడ ఆసుపత్రికి తరలించడం దారుణమన్నారు. పులివెందులపై ముఖ్యమంత్రికి ఎందుకో అంత కక్ష అని తులసిరెడ్డి ప్రశ్నించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

అవీ.. ఇవీ..

ఆలయ నిర్మాణానికి చేయూత

సిద్దవటం, న్యూస్‌టుడే : మాధవరం-1 పరిధిలోని ఎస్‌కేఆర్ నగర్ ఎస్సీ కాలనీలో శ్రీకోదండరామాలయం గాలిగోపురం నిర్మాణానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త అతికారి కృష్ణ రూ.50 వేల నగదు విరాళం గురువారం ఇచ్చారు. మాధవరం చెందిన జనసేన పార్టీ నాయకులు చలపాటి చంద్ర, శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్ గ్రామస్థులకు ఆ సొమ్మును అందజేశారు. జనసేన పార్టీ నాయకులు మురళి, మరికొందరు పాల్గొన్నారు

రాజకీయాలకు విద్యాసంస్థలు వేదిక కావొద్దు

కడప విద్య, న్యూస్‌టుడే : రాజకీయ పార్టీలు చేపట్టిన కోటి సంతకాల సేకరణకు విద్యాసంస్థలు వేదికలు కావొద్దని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ ప్రకటనలో సూచించారు. అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని ఆవరణలో ఎటువంటి బ్యానర్లు, పోస్టర్లు ఉండకూడదన్నారు. ఎవరైనా ఇలాంటివి ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు.

అండర్-14 క్రికెట్ మ్యాచ్‌లు వాయిదా

కడప క్రీడలు, న్యూస్‌టుడే : ఏసీఏ సౌత్‌జోన్ అండర్-14 అంతర్ జిల్లాల మూడో రౌండ్ క్రికెట్ పోటీలు ఒక రోజు వాయిదా పడ్డాయి. అంతర్జాతీయ మహిళ క్రికెటర్ శ్రీచరణి వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియానికి శుక్రవారం రానుండటంతో వాయిదా వేశారు. ఈ నెల 7 నుంచి ప్రారంభం కావాల్సిన క్రికెట్ పోటీలు ఈ నెల 8, 9న నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రెడ్డిప్రసాద్ తెలిపారు. మిగతా షెడ్యూలు యథాతథంగా జరుగుతుందన్నారు.

భూ సర్వేపై నిలదీత

కమలాపురం: రైతులకు నోటీసులు ఇవ్వకుండా పట్టా భూముల్లో ఎలా సర్వే చేస్తారని వైకాపా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ తహసీల్దార్ శివరామిరెడ్డిని నిలదీశారు. మండలంలోని చదిపిరాళ్లకు చెందిన వైకాపా కార్యకర్త వెంకటేశ్ భార్య సారమ్మ పేరుతో ఉన్న పట్టా భూమిలో ఆమెకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేసి.. సారమ్మ ప్రత్యర్థులకు అనుకూలంగా ఎండార్స్‌మెంట్ ఎలా ఇచ్చారో చెప్పాలన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగాలి

చింతకొమ్మదిన్నె : విద్యార్థుల్లో నైతిక విలువలు పెరగాలని ఏపీయూఎస్ మీడియా ఇన్‌ఛార్జి పగడాల బాలకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సీకేదిన్నె జడ్పీ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి రూ.20 వేల విలువ గల పుస్తకాలను ఇస్కాన్ సంస్థ అందించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు.

మౌలిక వసతుల కల్పనపై చర్చ

పులివెందుల, న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని పులివెందుల ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామాంజనేయరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఇ.కొత్తపల్లె, యర్రబల్లె, అచ్చవెల్లి గ్రామాల్లో మురుగు కాలువల సమస్యపై చర్చించారు.

వంతెన పనులు పునరుద్ధరించాలని వినతి

చక్రాయపేట, న్యూస్‌టుడే : మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాలని భాజపా మండల శాఖ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో భాజపా మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భాజపా జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ హాజరై మాట్లాడారు. అనంతరం సమస్యలపై స్థానిక తహసీల్దారు విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. భాజపా జాతీయ కౌన్సిల్ మెంబర్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో నిలిచిపోయిన కాలేటివాగు, కుప్పం - కె.రాజుపల్లెపై వంతెన పనులు పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగల చోరీ

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందుల పురపాలక పరిధిలోని కె.వెలమవారిపల్లె వ్యవసాయ పొలాల్లో బోరు మోటార్లకు సంబంధించిన విద్యుత్తు తీగలను దొంగలు ఎత్తుకెళ్లారని రైతు మధుసూదన్‌రెడ్డి గురువారం పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన బోరు మోటారుకు ఉన్న విద్యుత్తు తీగలను తీసుకెళ్లారని తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు తీసుకుని విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పులివెందుల పోలీసులు తెలిపారు.

150 Years
VANDE MATARAM
The National Song Of India
వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు సందర్భంగా

యస్.ఎలియాస్‌రెడ్డి, ఫౌండర్, ప్రెసిడెంట్ & కరస్పాండెంట్. Cell: 8555944388, 8374290230
శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
శంకరాపురం - ఎన్.జి.ఓ. కాలనీ, కడప.

150
వందేమాతరం గీతం
150 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎందరోపోరాట వీరుల
అధ్యాత్మిక & దేశభక్తి నినాదమైన
వందేమాతరం గేయాన్ని
రచించి 150 సంవత్సరాలు
పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అందరికీ
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం
మరియు సిబ్బంది, కడప జిల్లా.